శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

ఏడవ సంపుటము

వ - వైరి

పునర్ముద్రణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు.

Cr

శ్రీ

సూర్యరాయాంధ్ర నిఘంటువు

వ

వ ఉభ. ఒక యక్షరము.

వ సం. వి. అ. పుం. 1. సాంత్వనము, ఓదార్చుట.
2. వాయువు.
పుం. న. వరుణుఁడు. (మే. ని.)
అవ్య. ఇవార్థకము.
(దీనికిఁ దెనుఁగున వ్యస్తప్రయోగము లేదు.)

వంక[1] – **వంకర** (√ వంగు. సం. వక్రః. వంకః ప్రా. వంకో. క. వంక. త. వంగమ్.)

1. వక్రత

గీ. కొరగించిన కడకంటి కొలికిఁ జూచి, వాఁడి వాలిక పూఁదూపు వంకఁదీర్చు, చొరగి రతిదేవి పాలిండ్ల నొత్తిగిలిన, యించువిలుకాని వ్రాసినారిదుపునందు. నైష. 7. 150.

సీ. ఇవ్విధంబునఁ గుబ్జ యిచ్చిన లేపంబు లన్నయుఁ దాను దేహమున నలఁది, కొని ప్రసన్నత నొంది కుబ్జమువ్వంకల యొడలు సక్కఁగ నొత్తి యుమపఁదలచి... భాగ. 10. పూ. 1277.

ఉ. ... దిద్దు నెవ్వఁడిల నేఱులవంకలు వారి డొంక లున్... ఆము. 6. 117.

2. వంపు

ఉ. దిగ్గియ నంచదూఁడు గొని తీరవనేతువు వంక మీఁదుగా, నగ్గడ ఫుల్ల కేసరమునందు వసింపఁగ నెక్కునూలి ను,న్నగ్గము నందఁగాఁ దరుమరంద సరోమకరంద గోష్ఠికిన్, వెగ్గల మాడుతేంట్లు మరువింటికిఁ బూనె గుణద్వయత్వమున్. ఆము. 5. 122.

3. వంకరపని, కుత్సితపు పని.

గీ. కవు లెటులు నిన్ను వర్ణింపఁ గడఁగిరొక్కొ, రహిఁ గళల్ గుల్కు చక్కని రాజ వనుచుఁ వంక జనియించె నీ వంక శంకలేదొ, వంక లిఁక నైన మానలేవా శశాంక. ఇందు. 4. 43.

4. తప్పు,

వ. ...అవ్వెంగలివిత్తు లఱచు పిఱిఁడి యలపులకు వంకలొత్తి మాఱు సెప్పుటయు ... భార. ఉద్యో. 3. 235.

(వంకలొత్తు – అన్యథానయనము చేయు.)

ద్వి. బాడిగ నీకిచ్చి పతిభక్తి సేయ, జాడలన్నియు నీదు సంగడి నేర్చి, నీవు వంకలు దీర్ప నీ వంపు పనులు, గావించుచుండెదఁగాక వేగిరమె. ద్వి. హరిశ్చ. ఉ. 1192.

ఉ. ....అగమశాస్త్రపురాణము ల్విరా,తంకమునం బఠించునెడఁ దాపసపుత్రులకుం గవుళ్ళొగిఁ ... హరిశ్చ. 2. 53.

5. నెలయేఱు.

సీ. ఈ వంక నే వంక నెనసిన తుహినాంబు లీ వంకఁ బూఁదెప్ప నీఁదవలయు... వసు. 2. 58.

సీ. ...తలఁప మీఁగతులు తమ్ముల వేరువిత్తులు వర్ణింప మీరొక వంకవార...గీ. లు..., పొంచి యుండక చనుఁడు రాయంచబార ... చంద్రా. 4. 61.

సీ. ఒక మాట చాలదే యుల్లోలకల్లోలముగఁ దేనె వంకలు నిగుడఁజేయ ... వాల్మీ. 3. 127.

గీ. వలుఁదరాయంచగమియు వంకల నణంగె, మధుపకుల మెల్లఁ దమ్ముల మఱుపు సొచ్చె. చిత్రభా. 3. 103.

విశ. వంకరకలది, వక్రమైనది.

చ. మడవక ముష్టియోగ్యమగుమధ్యములో నెల వంకయైన యప్పడఁతుక భ్రూలతాధనువు పట్టి మనోభవుఁడు ... నైష. 5. 12.

క. ఆ ముఖలక్ష్మికిఁ బెట్టెడు, చామరలన దృఙ్మరీచి జలనిధిలహరీ, స్తోమమనఁ బొలుచు నగజకుఁ, గామధనుఃఖండభాతిఁ గటివంక బొమల్. కు. సం. 3. 68.

వ. ... సుమకోదండవల్లీమతల్లులగు కటివంక బొమలును ... ఒప్ప ... హర. 3. 23.

వంక². వి. ప్రక్క, వైపు; దిక్కు.

ఉ. .... బాల్యాంకవిచేష్టఁ దుండమున నవ్వలి చన్గఁబలింపఁబోయి యా, వంకఁ గుచంబుఁగాన కహివల్లభహారముఁ గాంచి మనుచ. 1. 4.

ఉ. పొంకములోడ విస్ఫురదపూర్వవలాహక భంగిఁ బొంగి యే, వంకలఁ జీకటుల్ గవియ వచ్చె యదూర్వహుపై రయంబునన్ ... హరి. పూ. 8. 45.

సీ. తలచూపె నొకవంక దరదళ త్సేమంతికా గంధి సీహారకణభరములు ... పారి. 3. 46.

గీ. ఏనొకఁడఁ బోయి యొక వంక నెత్తికొంటి, నాతఁ డొకవంక నెత్తె మో పద్రితనయ...హర. 2. 11.

క. ఇరువంకలఁ దన్నుఁ బొదవి, గొరవంకలుఁ దుమ్మెదలును గోయిలలుం డ, క్కరిచిలుకలుఁ బరిపులుఁగులు, గొరగొర రా మరుఁడు వెడలెఁ గొమ్ముఁ గలంపన్. నీలా. 3. 11.

ఉ. బాలురు వీర లిద్ధరణిభాగము క్రిందను మీఁదు దిక్కులున్, మూలలు నెంతయక్కొలఁది ముందర నిక్క మెఱింగి కాక యుక్కీలయి యిట్లు సృష్టిపనికిం దమకింపఁగఁజన్నె యున్న వా, రోలిన యన్ని వంకలకు నొక్కటి వారయ నేఁగి రందఱున్. హరి. పూ. 1. 72.

ద్వి. వారిజాప్తుఁడు దూర్పువంకఁ గ్రుంకినను. ద్వి. హరిశ్చ. పూ. 332. పం.

క. కేవలసూతుల తోడన, పోవుటగని వారిఁ జేరఁ బోవక యదియుఁ, కే వంకఁ బోవునొకొయను, భావనఁ బోయితిమి ... భార. విరా. 3. 84.

2, పక్షము, ఎడ.

గీ. ఎదురుగా నేఁగుదెంచుచో నింద్రమయ్యెఁ, బెండ్లి యిరువంక చుట్టంపుఁ బెద్దలకును ... నైష. 6. 84.

ఉ. పంకజనాభ మాపడినపాటులు రాజ్యము గోలు పోకయుం, గింకకు మూలమైకడఁగి గెల్చు కిరీటికి నీఁ దలంచి యీ, వంకకు వ్రాలి భక్తజనవత్స లతన్ రథచోదకుండవై, తింకిట మమ్ముఁ గావు మని యేటికిఁ జెప్పఁగ మాటిమాటికిన్. భార. ద్రో. 2. 13.

మ. ...నీ కిప్పు డా, సుడివాల్దాలుపుకన్న వేలు కలరే చుట్టంబు లేవంకలన్ .... నీలా. 1. 95.

3. స్థలము, చోటు.

ఉ. వారక కాశియందు నలువంకలఁబుట్టెడు దుర్నిమిత్తముల్ ... కాశీ. 6. 63.

ఉ. ... ఆ, వంకఁ దపోధనుల్ హృదయవత్సలతం బ్రియమంది చూడఁగన్ .... హర. 3. 61.

4. కారణము, నిమిత్తము.

శా. .... తథ్యంబు నావంకకై, తా డస్పెన్ వవలా యటంచు నొఱగెన్ దల్పప్రఘూణంబువన్ ... వసు. 4. 94

ఉ. ఏము పతివ్రతాత్వము వహించిన వారల మేని నిన్నినా, శ్లేమికొఱంతలేక చరియించితిమేని మదీయమానముల్, కామవశాత్ముఁడై చెఱుపఁ గాఁ బనిఁ బూనిన యీ దశాస్యుడున్, గామిని వంకనే యడఁగుఁగాక సుతానుజబంధుకోటి తోన్. ఉ. రా. 4. 95.

ఉ. ... ఆ, దోసము వంక మేదిని నధోభువనం
బునందు రాకు పై, లాసముఁ జూడనన్న
వికలత్వము నొందుచుఁ గాళనాగమున్ ... కాళ.
4. 161.

సీ ఖరకరుం డతిశీతకరలీల దనయందు వహియించె
నీతని వంకఁగాదె, మును దిస్సమొలసామియును
రాజశేఖరత్వము దాల్చె నీతని వంకగాదె· ...
విప్ర. 3. 35.

5. నెపము, వ్యాజము.

(వ్యవ.) అతిథుల కన్నము పెట్టకుండుటకు కలవు
వంక దొరికినది.

(వ్యవ.) కట్నముచాలదని వంకపెట్టి అత్తవారి
యింటికి వెళ్లుట మానివేసినాఁడు.

6. విషయము, ఎడ.

ఉ. గాసిలి భర్తవంకఁ గొలఁగాములు పల్కి యిదేమి
సిద్ది యా, భానునకేల చొప్పడుఁ దపఃఫలసంచిత
భాగ్యసంపదల్ ... విక్ర. 3. 7.

7. విధము.

శా. ....పరకాంతం దెచ్చితీకార్య మే, వంకం గీడిది
యేల పుచ్చు మరలన్ వై దేహి .... భా. రా.
యు 427.

గీ. .... ఒంట రెంటను జెలిచినాఁడె, యెల్ల వంకలఁ
జెలిచెఁగా నింద్రు నజుఁడు ... దశా. 7. 110.

8. ఒద్ద, సన్నిధి.

గీ. దర్పితేల్వలవాతాపిదమన మీఁరు, పెక్కు
కాలాలు గడపిన పెద్ద లగుటఁ, గ్రొత్తలేమైన
మీ వంకఁ గొన్నిగలుగ, వలయు నవి నాకుఁ
జెప్పుడు తెలియ ననిన. వరాహ. 9. 132.

ఉ వాసనఁ గేతకీదళము వంకఁ గళంకములేని
పైఁడి యు, భ్యాసము చేసెనేని యగునప్డు సమా
నము గంధసారచ, ర్చాసురభీకృతం బగుచుఁ
జారుతటిల్లతికామతల్లి కా, భాసురవర్ణమైన నర
పాలతనూభవదేహయష్టితోన్. నైష. 6. 43.

వంక^{3} వి. కష్టము, ఇబ్బంది.

ఆ. కొంకులేనివెతలఁ గుందెడిముగుదల, డంకతనము
మీర జంకులేక, బింకమునఁ గలంచె దింకనెన్నఁడు
నీకు, వంక గల్గ దోటు జింకశాల్ప. నీలా. 3. 21.

(ఇట 'వక్రత' అని రెండవ యర్థము.)

వంకదార వి. (√ వంక^{1}.) కోటవాకిటికి ముందుండు
వంకరదారి.

సీ. పుంజీభవించినభువనగోళముభంగి సంకులాంగణ
మైన వంకదార ... క్రీడా. 112.

స్వాగతవృత్తము. శంకలేక శరచాపధరుండై,
యంకుశాహత మహాకరితోడన్, వంకదారకడ
వాకిట నిల్చెన్, బింక మొప్ప సురభేదివిభుండున్.
సుద. 6. 85,

సీ. వంకదారకుఁజేరి వాకిటి దద్దడంబులు సేర్చి
కొమ్మల మ్రోఁకువైచి .... ఉ. హరి. 3. 34.

ద్వి. కోటయుఁ గొమ్మలుఁ గొత్తడంబులుఁ గ,
వాటంబులును దగువంకదారలును, బెట్టించి ...
బస. పు. 3. 501. పం.

వంకము^{1} వి అశ్వశిక్షా భేదము.

సీ. వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి
ప్రకటించి శేవఁజూపి. పి. శకుం. 1. 112.

వంకము^{2} వి. (సం. వక్రః.) నులుచునపుడు కసవును
క్రిందు మీఁదుగా త్రిప్పివేసెడు వంకర కొయ్య,
కొంకికట్టె. (శ.ర.)

వంకము సం. వి. అ. పుం. 1. ఏటివంపు, వంపు, వంకర.
2. ఏటి రెండుదరుల నడుము, పాత్రము. 3. గుజ్జ
మునకు జీనుకట్టెడు చోటు.

వంకర – వంక^{1}. వి. (√ వంగు). 1. వక్రత, వంపు.

(వ్యవ.) ఆ వీథి యెక్కడను వంకరలేక నిబ్బరముగా
నున్నది.

2. వక్రోక్తి, వంకర మాట.

ఉ. బోఁటి ప్రియంబుచే నిపుడువోఁ బనిలేదు భుజఁగ
భీతిచే, వాటముదప్పెనో ప్రియుఁడు వంకర
లాడుచు నల్కఁ బూనెనో; యేటికి రాకపోయెనని
యింతికుచంబున నున్న గేదఁగిన్, బాటిలు
పుప్పొడుల్ వడిన భంగిని గన్నులనించె బాష్ప
ముల్. గంధ, 1. 122.

వంకరకొంకర విశ. (వంకర - కొంకర) మిక్కిలి
వంకరయైనది.

గీ. వైపు దప్పిన చేతులవాఁడు మొద్దు, వ్రేళ్ళ వంకర
కొంకర కాళ్లవాడు ... వరాహ. 2. 45.

వంకరకొంకరల్వోవు అ. క్రి. (√ వంకర కొంకర.)
మిక్కిలి వంకరయగు

ద్వి. కుఱుచలై వంకర కొంకరల్ వోక, సల్లలై చక్కనై సవరనై పెరిగి, వెల్లవోవని పండు వెదురులు చూచి ... ద్వి. పరమ. 2. 66. పొ.

వంకరటింకర విశ. (√ వంకర) పలువిధముల వంకరయైనది, నానావిధవక్రము. (శ.ర., వా.)

వంకరబోను వి. (√ వంకర) మృగాదులనుబట్టు వల.
క. మఱితెరలుఁ జిక్కములు వం,కర బోనులు త్రాళ్ళు నురులుకాలురులును జే,గురు గండెలు తలముళ్లన్, గఱిచిలుకులు విండ్లు లోనుగాఁ గొంచు వెసన్. యయా. 1. 43.

వంకరవోవు అ. క్రి. (√ వంకర) వక్రమగు. (శ. ర. వా.)

వంకలుదిద్దు అ. క్రి. (√ వంక¹) వంకలు తీర్చు. ఆక్షేపించు.
సీ. ఈ సాధ్వి వర్తన కిట్టట్టు వంకలు దిద్దఁ జూడకుము ... కళా. 4. 143.

వంకలుదీర్చు స. క్రి. (వంకలు¹ - తీర్చు) చక్కదిద్దు
శా. పంకేజాతములన్ దిసంతులడఁచున్ బాలామణీ పాదముల్, వంకల్ దీర్చు మనోజసాయకములన్ వాల్చూపు లేణాంకునిన్, శంకల్ సేయు మొగంబు జక్కవకవన్ జక్కట్లు దిద్దుం గుచా, హంకారంబు మదాళి మాలికల నూటాడించు వేణీరుచుల్. విజ. వి. 2. 16.
(ఇట సాదృశ్య వాచకము.)

వంకలునొక్కు అ. క్రి. (√ వంక¹) వంకరలు తీర్చు.
ఉ. .... పే,రుక్కున నేఱు నిక్కిచన నొక్కఁడు వంకలు నొక్క శక్తుఁడే ... పాండు. 5. 218.

వంకవంక విశ. (√ వంక¹) మిక్కిలి వంకరయైనది.
గీ. స్తుతియు నభయంబుగా మున్ను దోఁచి పిదపఁ, దోడుతో వంకవంకయై దొరుకు పలుకు, కవులు వక్రోక్తి యన నొప్పుఁ గబ్బములను, కల్పనీయార్థవశమునఁ గానవలయు. కావ్యా. 5. 99.

వంకసన్నములు. వి. బ. (√ వంక¹). శాలిధాన్య విశేషము. (శ. ర., వా.)

వంకాము – వంకము. (శ. ర.)

వంకాయ వి. (వంగ + కాయ) వార్తాకము, వంగ కాయ.
క. వంకాయవంటి కూరయు, లంకాధిపవైరివంటి రాజుం గలఁడే. (చాటువు.)
పీ. తచ్ఛులాటువుఁ బల్కఁ దగును వంకాయన .... ఆం. భా. 2. 59.

వంకి¹ – **వంకిణి¹** వి. వక్రశస్త్రము, వంకకత్తి.
చ. కదసి వెడందబల్లెములఁ గైదువులన్ జముదాళ్ళ వంకులన్, గుదియల నీఁటెలన్ సురెల గోలల గొడ్డళులన్ బోరింబోరి, నెమ్మదడును బన్కలెమ్ములును నెత్తురు నంజుడు క్రొవ్వు ప్రేవులున్, బ్రిదిలి కడిందిగాఁ బుడమిఁ బేర్కొన మోఁదిరి కోఁతిబంటులన్. అచ్చ. రా. యు 127.
సీ. ఈవంకి నే వంక నే వంక వోకుండఁ గోటానఁ గోటులు కుమ్మినాను ... ష. చ. 2. 29.
గీ. జిలుగుచెంగావి దట్టిపైఁ జెక్కికొన్న, వంకి దుల కించఁ బసిఁడి దుప్పులువల్లె,వాటు నెఱినీటు గులుక బావాలు మెట్టి, రాజదేవేంద్రుఁ డంతఃపురంబు వెడలె. ఉ రా. 7. 395.
జః వంకుటుంగరము.

వంకి² – **వంకిణి²** వి. 1. (జవాది) క్రోవి.
చ. బొగడలసాన రా చిలుక పుత్తడిపావలుతావి దూపపుం, బొగలు జవాదివంకి తెలిముత్తెపుఁ జిప్ప పసిండిగిండియుం, బగడపుఁగోళ్ల మంచము జమల్బఱపుం గపురంపుఁ జిన్నికెం,పుగములజాల వల్లికయుఁ బువ్వుల మించుల నిల్వుటద్దమున్. యయా. 5. 12.
గీ. చూచె నొక దివ్యరత్ననిస్తులగృహంబు,నందు హేమావతీకన్య నలరు ధన్య, వరలు సొంపుల సెంకి జవాదివంకి, జాతి రతిలీల నారాజదూతి హేల. హంస. 1. 81.
వ. ... పింగాణి గిన్నియలు పన్నీరు చెంబులు గందపు మ్రాఁకులు జవాది వంకులు .... ప్రబంధ. 605.
2. సెంకి, ఉనికిపట్టు.
ద్వి చలువలవంకి వాసనల పూసెంకి, చెలియలి మేల్బంతి చిత్తజుదంతి ... ద్వి. నల. 1. 575,

వంకి³(కీ) వి. స్త్రీలు సందిట ధరించెడి భూషావిశేషము.
గీ. పార్వతికి నొక్క నెచ్చెలి బాహుపురులు, తాయెతులు వంకులుంగరాల్ తనరఁజేసెఁ, గాని యది

రత్నమయములౌ కటకములను, దాల్పఁజేసితి
నేనంట తంటగాదె. పార్వ. 5. 137.

సీ. బంగరు కడియముల్ పచ్చలచేకట్లు రత్నాల
వంకీల్కరముల వెలయ... వేం. మా. 1. 120

వంకిణి[1] – **వంకి[1]** వి. బాకు.

సీ. కరము గోకిలభటోత్కరముచేఁ జిగురుఁ గ్రొం
బదను వంకిణి మొక్కపడఁగఁ జూచి ....
చంద్రా. 3. 117.

చ. వెడ విలుకాఁడు నెమ్మనము వేములు గేదఁగి రేకు
వంకిణిన్, బొడువఁగ మేనుపానుపునఁ బొందక
నిన్నభయప్రదానమే, నడిగెద .... రామా.
6. 149.

వ ... లౌడి వంకిణి సబళ యీఁటె సెలకట్టె సిళ్ళను
ద్వాత్రింశాయుధంబులు ... ప్రబంధ. 78.

వంకిణి2 – **వంకి2** వి. పరిమళద్రవ్యము లుంచు
కొనెడి పాత్ర విశేషము.

ద్వి. వలపారు గోవజవాది వంకిణులు, గల వంపు
గోర నున్గస్తురి పెట్టె ...ద్వి. తి. సా. 1. 11. పా.

వంకియ వి. ఏనుఁగును శిక్షించు సాధన విశేషము.
అంకుశము.

వ. ... అఁడ యేనుంగు నాము వలపుగల చదలేటి
యొడ్డున కేగ నడరి మావటీంద్ర లెక్కఁగొనక
నాటిన నెఱవాఁడి వంకియలు తలలు దులిపి దొ
లఁగమీటిన మేటిగారులును... అచ్చ. భా. 3. 38.

వ. ఓరల దారుల నాము లేనుఁగు గాలిం గనలి
మావటీంద్రుడు నాఁటు వంకియలఁ గొంకక బాఁటి
యెదలఁ జిక్కిన మక్కువ పెక్కువ నెట్టకేని
నెట్టినడచు నేనికలును. అచ్చ. భా. 3. 38. పా.

(ఈ పద మీగ్రంథమందే కనవచ్చు చున్నది.)

వంకిలము నం. వి. అ. పుం. ముల్లు, కంటకము.

వంకుటుంగరము వి. (వంకి[1] - ఉంగరము. వృత్తిని
వర్ణవికారము.) అంగుళీయక విశేషము. ఒక విధ
మైన యుంగరము.

ఉ. నల్లనికమ్మిపచ్చడము నామపుబొట్టును గుచ్చు
టద్దముల్, తెల్లరుమాలువల్లె మొలఁ దిత్తికరం
బునఁ గోలవ్రేళ్ళ సందిల్లిన వంకుటుంగరము
తీరగుపూజల జంటగుండ్లు రం,జిల్లఁగ రెడ్డివచ్చి
తనచెల్వను వాఁకిలి దీయఁ బిల్చినన్. హంస.
4, 163.

వంకె(కియ) వి. 1. చిలుకకొయ్య. 2. సస్య విశేషము.
(శ. ర.) 3. భూషణవిశేషము. (బ్రౌ. ని.)
ఉదా : పులిగోళ్ల వంకెలు.

వంకెలు విబ. ధాన్యవిశేషము.

సీ. పదుకట్టులు వంకె లిసుకరాజనములు పులిగోళ్ల
వంకెలు బొగడసరులు ... హంస. 4. 128.

వంక్యము నం. వి. అ. న. పాగ మొ. తగిలించెడు
చిలుకకొయ్య. (శ ర.)

వంక్రి నం. వి. ఇ. పుం (స్త్రీ. అని కొందఱు.) 1.
ప్రక్కయెముక, పర్శువు. 2 ఇంటి వాసము. సంగీత
సాధనవిశేషము.

వంక్షణము నం. వి. అ. పుం. పొత్తికడుపునకును
తొడకును నడిమిసంధి, గజ్జ.

వంగ వి. వంగయనంగను వార్తాక నామమౌ ... ఆం.
భా 2. 59.

ద్వి. దొంగల చీరల కొంగులనున్న, వంగకాయలు
ప్రాణలింగంబు లయ్యె ... పండితా. పురా.
104. పా.

సీ. తనయిల్లు దోఁచవచ్చిన తస్కరులు గాల్చు వంగ
కాయలొనర్చె లింగములుగ ... చెన్న. 5. 310.

జ: వంకాయ, వంగపండు, వంగవరులు, వంగాకు
బుడమలు,

వంగఁదీయు స. క్రి. (వంగన్ - తీయు.) వంచు,
వంగఁజేయు.

వంగజము నం. వి. అ. న. 1. సింధూరము.
2. ఇత్తడి.

వంగజీవనము సం. వి. అ. న. వెండి.

వంగడము వి. వంశము, వంగసము.

లయగ్రాహి. ... జహ్ను మునిపుంగవ విశాలో,
త్సంగ శిశువుం గపిలునిం గలపుఁ జూపుసెకలం
గలయు నాసగరు వంగడము మోక్షోత్తుంగమణి
సౌధమునకుం గడపు తాప ... పారి. 2. 93.

క. అంగజహారుని ప్రసాదము,నం గలుగుచు వచ్చె
సుతుఁడు వాఁడాదిగ మా, వంగడమున నది
యిప్పుడు, వెంగడమై కూఁతు రుద్భవించె న్నా
క్షున్. విజ. వి. 2. 8,

క. ... వలనుగ నత్తమ్మిచూలివంగడవుం జా, బలియలఁ జేనిం గని ... నీలా. 1. 86,

సీ. సంతు కోలము వంగసము వంగడము పదుగన వంశ సంజ్ఞయై యలరుచుండు ... ఆం. భా. 2. 170.

2. (వ్యాక.) వర్గము.

క. తుదనున్న జ ఞ ణ న మ ములు, వదలిన యా క చ ట త ప ల వర్గాక్షరముల్, వొదిఁ దన వంగడములలో, నదికిన నవ్వళులు వర్గజాఖ్యము లయ్యెన్. కావ్య. 7. 36.

విశే. సంబంధి.

చ. అని తన వంగడంబగు ధరాధిపమంత్రిపదాతి వర్గమున్, బనిపడి కూడఁ బెట్టి శతభారసువర్ణము దండ మెవ్వఁడై, నను దగ వాసుదేవుఁడనునామమున న్ననుఁ బిల్వకున్నఁ బా, యనిపగ వాసుదేవుఁడని యాదవు బిల్చినఁ జాటిచెప్పితిన్. ఉ. హరి. 3. 5.

వ. ... చిచ్చఅపిడుగులంబోని యమ్ములు దబ్బు ఖమ్ముల దీటుకొల్పుచు మేటిజోదులు కన్నాకు లయి తమతమ వంగడంబులఁ బురికొలిపిన నిరువాగు నద్భుత సంప్రహారం బొనర్ప నందు. హరి. ఉ. 6. 124.

వంగపండు వి. (√ వంగ.). 1. వార్తాకఫలము. 2. పక్షి విశేషము.

సీ. కౌజు బెగ్గురు నీరుకాకి కంకణమును గొంగడాబయు గువ్వ వంగపండు .... యయా. 2. 24.

సీ. జిట్టువ మునుగ పూజిట్టువ గిజిగాడు వల్లడ పొడిపిట్ట వంగపండు ... గీ. ... ఆదియైన పతులతఁడు దీర్చు ... హంస. 3. 12.

వంగము నం. వి. అ. పుం. 1. ప్రత్తి. 2. ఒక జాతి వంగ. (వృ. వి.)

న. 1. సీసము. 2. తగరము 3. దేశవిశేషము.

వంగరేడుకూర వి. సముద్రతీరమున నిసుక తిన్నెల మొలచు నొకవిధమగు మొక్క (వృ.వి.) (శ్రౌ. ని)

వంగవరులు వి. బ. (√ వంగ) ధాన్యవిశేషము.

వ. ... ఏడాకు మొలకలు గుజ్జరులు బిరుసులు జున్నుఁద్రాలు చిన్నిచుక్కలు కళింగలు వంగవరులు జగన్నాథప్రియములు ... ప్రబంధ. 112.

వంగశుల్బజము నం. వి. అ. న. కాంశ్యము, కంచు.

వంగసము వి. వంశము, వంగడము.

ద్వి. మీవంగసములోన మేదినియందు, నీవన్న బుద్ది నెన్నికకన్న దొరవు. ద్వి. శ. సా. 1. 819. పం.

సీ. ఇసుమంత మాని వంగసము శాలల కిన్నెరల మ్రోఁతలకు మారువలుకు గవులు ... ప్రబంధ. 115.

సీ. సంతు కోలము వంగసము వంగడము పదుగన వంశ సంజ్ఞయై యలరుచుండు ... ఆం. భా. 2. 170.

వంగాకుబుడమలు వి. బ. (వంగ - ఆకు - బుడమలు) ధాన్య విశేషము.

సీ. చంద్రవంకలు జీనిసరులు కాంభోజులు వంగాకు బుడమలు బొంగుఁద్రాలు .... హంస. 4. 128.

వ. .... ఈశ్వరప్రియములు యేలకిరాజనాలు పిచ్చుకగోళ్ళు వంగాకుబుడమలు ప్రయాగలు పసపుగన్నేర్లు .... ప్రబంధ. 112

వంగారి నం. వి. ఇ. పుం. హరిదలము.

వంగు అ. క్రి. (నం. వక్.) వక్రమగు. వ్రమమగు.

చ. వలవలనై నదంతములు వంగినమేను వణంకు మస్తమున్ ... విక్ర. 3. 155.

ఉ. ... కుసుమకార్ముకశృంగము వంగఁజేయు నీ, యీ కరపంకజాతము రతీశ్వర ... నైష. 1. 137.

చ. బలసినహల్లకచ్ఛటలపైఁ దమ జుంజురు ముండ్లు రాయఁగాఁ, గలమములుండుఁ బండి యెఱుగం బడి నీరెడలింపఁ దృప్తలోఁ, దలకొన వంగి ముజ్జలము ద్రావెడు క్రిందటి వేళ్లు మీఁదట, న్నిలిపి మరంద మానుకరణి న్నికటోపవనానిలాహతిన్. ఆము. 1. 67.

క. పనుల కొడ ల్వంగక కాఁమిను లిద్దఱుఁగూడి గోళ్ళు మీఁటుచు ... శుక. 2. 333.

(ఒడలు వంగక — శరీరము స్వాధీనముగాక.)

జ; వంక, వంకదార, వంకరకొంకర, వంకరకొంకరల్ పోవు, వంకలుదిద్దు, వంకలుదీర్చు, వంకలు

నొక్కు, వంకవంక, వంకనన్నములు, వంగఁ దీయు, వంచు, వంచుకొను, వంపు, వాంచు.

వంగుడు వి. రోగమువలన దేహమునందుఁ గలుగు పగులు.

సీ. ... పగులుడు బీఁటిక వంగు డనఁగ, గీ. స్ఫోటము దనర్చు ... ఆం. భా. 2. 130,

వంగులు వి బ. పడవలో అడ్డవాసములు. (బ్రౌ. ని)

వంగుళ్లు వి. బ నట్టొట్టు, జలధారలోనగునవి నిరంతరముగాఁ బడి యుడిగిన వెనుక నచ్చోట నిలిచి నిలిచి పడెడు బొట్లు.

గీ. దవులఁ జల్లని తూఱ నంతకు మునుపటి, జల్లు నీరానివచ్చు నా జల్లు, మొదలి, గాలి యెల గోలుచేఁ గొమ్మగదలి జల్లు దలపడక మున్న వంగుళ్ళఁ దడిసెఁ దరులు. ఆము 4. 130.

సీ. గొబ్బున జల్లు పైఁకొన్నఁ జెట్లను జేరి వఁగుళ్లు ఘనమైన వణఁకువారు. చంద్ర. 5. 39.

గీ. వానవెలిసియుఁ జారునఁ బడిన నీరు, బొట్టు వంగుళ్ళు నాఁగ నట్టొట్లు నాఁగఁ, బేరులు వహించు...ఆం. భా. 1. 75,

వంచే[1] **న.** ఒకటి, ఏకము.

క. అత్తీవంచయు తిగ దుగ, సత్తావచ్చొకవంచే చౌవంచీరై,దిత్తిగ యిద్దుగ బద్రలు, చిత్తంబున దలఁచినట్లు చేతికిఁ దెచ్చున్. ఉ. హరి. 3. 121.

వంచే(ము)[2] **విబ.** ముఖ్యము.

ఉదా : గరువంచ పొలము. (శ. ర.)

వంచే[3] **వి.** కోణము.

చూ. ముప్వంచ, ముప్వంచాకు

వంచే[4] వి. ఒక ప్రదేశము (బ్రౌ. ని)

వంచకము నం వి. అ. పుం. 1. గుంటనక్క. 2. చుంచు. 3. పెంపుడుముంగిస.

వంచకుఁడు నం విబ (అ. ఆ. అ.) 1. మోసము చేయువాఁడు. మాయ చేయువాఁడు. వంచించువాఁడు. 2. ఖలుఁడు, చెడ్డవాఁడు.

వంచథము నం. వి. అ. పుం. 1. పికము. కోకిల· వంచనము, మోసము.

వంచథుఁడు నం. **విబ.** వంచకుఁడు, మోసకాఁడు.

వంచేన వి. (నం. వంచనా.) మోసము.

రగడ. అలసగమనముఁ జూపి చెలి నీ వంచ వంచన నేసి పట్టితి. పారి. 4. 16.

వంచన నం. వి. అ. స్త్రీ 1. మోసము. 2. కుట్ర, ప్రతారణము 3 భ్రాంతి, భ్రమ. 4. నాశము, నష్టి.

వంచాడించే అ. క్రి. లక్ష్యపెట్టు. (చి. ని. 'బెదరు' అని శ. ర.)

క. వంచాడించక తాలిమి, డించక బిగువెడలి తల్లడించక మదిలో, నించుక రైనను దాఁ జలి, యించక యాగట్టివాయి యిట్లని పలికెన్. సారంగ. 3. 206.

వంచి న. వంచే, ఒకటి.

ద్వి. వనిత మెచ్చవు వంచి వైచిన ననుచు, నన ఘుఁడు చౌవంచి యను దాయమాడు...పండితా పురా. 1. 15. పా.

వంచించే నం. న. క్రి. వంచనచేయు, మోసపుచ్చు·

వ...ఆ సురియగు మాయెడం బ్రయోగించి వంచించి యపహసించితివి...మనుచ. 5. 19.

వంచితము నం. విబ. (అ. ఆ. అ.) 1. మోసపుచ్చఁబడినది, వంచింపఁబడినది. 2. నశింపఁజేయఁబడినది.

వంచే (√వంగు). వంగఁజేయు.

చ. అనుపమదివ్యవిక్రమసమగ్రుడు రామవిభుండు జిష్ణుఁ డా, యనితరభేద్య రౌద్రధను వక్రము భంగిగ వంచి బాహుబీ,ల నెరపె...రాఘవ. 2. 55.

సీ. కల్యాణగోత్రంబు గరిమ వంచినదూరు సరసులనింకించు పరుసఁదనము.... వసు. 1. 107.

సీ బటువు పెందొడలు రంభల వంచులే చిత్రమిథహస్తములరీతి నేపు చూప...దశా. 2. 268.

(ఇట నౌపమ్య ద్యోతకము.)

2. వశపఱచే, లొంగఁదీయు.

ఆ ..యోగి ముహూర్తార్థ, మింద్రియానుషంగమింతలేక, ప్రాణములను వంచి బ్రహ్మరంధ్రము చించి, బ్రహ్మమందుఁ గలయుఁ బౌరవేంద్ర. భాగ. 2. 29.

3. క్రుమ్మరించు,

చ. పతియభిషేకవేళఁ గరభావిత కుంభకురం
గభృన్మణి, ప్రతిమలు నిర్జరీసుముఖభావము
గన్గొని నీరువంచి య,య్యతివలు సిగ్గునంగనలి
యాస్యము వంచిన నూరకుండె.. వసు. 1. 78.

సీ. తరుణులు వెలి పట్టు తెరవట్టఁగా నళ్వతరుఁడు
దేవి పసిండి తలుకు గిండిఁ, బన్నీరువంప
భూపాలు పాదాబ్జముల్గడిగి...కువల. 5. 96.

తే. నెలఁతఁ గుచకుంభయుగళ ముండియు
వియోగ,జలధి యీఁదింప లేదయ్యె సఖులు
వంచు,చున్న పన్నీటివెల్లి లోఁగొన్నకతన.
ఆము. 5. 151.

4 నశింపఁజేయు, పోఁగొట్టు.

క. సంపద నెడియును దైన్యముఁ, గంపంబును
లేక తొంటికంటెను బెంపుం, దెంపును నెఱు
కయు ధైర్యము, వంపని సురవైరిఁ జూచి
వటుఁ డిట్లనియెన్. భాగ. 8. 640.

5. వడ్డించు.

క. పులిచారు వంచె నొక్కతె, పులిచాఱల చీరఁగట్టి
భోక్తలకేకా,వళి చారు చంచరీకా,వళిచారు
లసత్కచాళివహిమఁహిబొగడన్. బహు. 4. 25.

క. జిడ్డుగడలిదొరయల్లుం, డొడ్డుకొనం దొడఁగెఁ
గేలియొద్దున్నవలా,లిడ్డ తెలినిగ్గుటిడ్డెన, వడ్డనకుం
దొడ్డలడ్డువా ల్వంచుటకున్. బహు. 4. 31.

వంచుకము సం. విణ. (అ. ఈ. అ.) మోసము చేయు
నది, వంచించునది.

వి. అ. పుం. గుంటనక్క.

వంచే(చి)కొను స. క్రి. (వంచు + కొను-స్వార్థమున).

1. వంగఁజేయు.

గీ. ప్రాణమై నన్ను రమ్మను పొమ్మను నృపాలు,
నెదురఁ దలవంచికొని యుండ నెట్లు నేర్తు....
నైష. 2. 69.

(తలవంచుకొనుట మానభంగసూచకముగాన నట్లు
ప్రయోగింపఁబడెను.)

సీ. భుజమూల మీక్షింపఁ బొదలు సిగ్గున నీకు
వడ్డింపనని కేలువంచికొనుచు...దశా. 2. 358

2. వశపఱచుకొను, స్వాధీనముచేసికొను

సీ. అలిని వంచుకోఁ జాలక తగవర్ల బ్రతిమాలు
కొనువాని బ్రతుకు రోఁత... వేఘ. 18.

వంచె(చియ) వి. అట్టెడ, తూమెడు గింజలు పట్టెడు
గోనె.

(కసవులోనగునవి కోయువారు వాని నుంచుటకు
వెనుక పిఱుఁదుల మీఁద జారఁగట్టుకొనెడి యొడి.
శ. ర.)

సీ...వంచె యనంగ నట్టెడ యంచన సాధకమిత
గోణి తగు....ఆం. భా. 2. 266.

వంజ[1] వి. (సం. వంధ్యా ప్రా. వంఝా.) 1. గొడ్డు
టావు, వశ.

సీ. వంజెలనైనను వల నేర్పడఁగ నొక భంగిఁజేపఁ
గఁ జేసి పాడిగొనఁగ...భార. విరా. 1. 101.

2. గొడ్రాలు.

ద్వి వంజెలై తిరిగెడు వారకాంతలకు,.. (Pal.
337. బ్రౌ. ని.)

వంజ[2] వి. గొడుగులోపలి శలాక కూఁతగా
నేర్పఱచిన కమ్ములు.

చ. గొడుగుగఁ జేసె గోవులకు గోపకుమారులకు
న్నగంబు ని.ట్లొడఁబడ వచ్చుఁ బొమ్మనఁగ
నొప్పెడు వ్రేళులు వంజెమాడ్కియై, యడరిన
మీఁద మేఘతతి యావృతియై శిఖరంబు
గుబ్బయై, కడుఁ బెడఁగొందు హస్తమును కామ
దిరంబుగఁ దాల్చి పోల్చుటన్. హరి. పూ.
7. 178.

వంజరము — వంజు వి. ఒకవిధమగు చేఁప (శ. ర.,
బ్రౌ. ని)

వంజుల సం. వి. ఆ. స్త్రీ. ఎక్కువగా పాలిచ్చెడియావు.

వంజులప్రియము సం. వి అ. పుం. పేము.

వంజులము సం. వి. అ. పుం 1. అశోకము (వృ వి)
2. తినిశము (వృ.వి). 3. వేతసము, ప్రబ్బ
(వృ వి.) 4. స్థలపద్మము (వృ వి). 5. పక్షి
విశేషము. విణ. (అ. ఆ. అ.) వక్రము, వంకరయై
నది.

వంజువాఱు అ. క్రి. (క. వంజె.) బలహీనుఁడగు

ద్వి. కరములు నొచ్చి యంగములు నొచ్చియును,
శరవహ్నిఁ జొచ్చియు శరణు జొచ్చియును
వడిఁగూడఁ జాఱియు వంజు వాఱియును, ...డ

బుద్ధి మీఱియు సఖులఁ జేరియును. ద్వి. భార.
విరా. 4. 59. పొ.

వంట వి. (√ వండు²). పాకము, వండుట (చూ. వంటయిల్లు.)

వంటకట్టె (ట్టియ) వి. (√ వంట). వంటకై పొయ్యి మండుటకు వేసెడు కట్టె, వంటచెఱకు.

గీ. వంటకట్టెల కని తెచ్చి వాము లిడిన, యగరు మ్రాఁకులపై నిండ వారఁబెట్టు, కప్పురంపు టనంటులు గలిగి మెఱయు, నెఱకుపల్లియ లోక కొన్ని యెదుటఁ గాంచి. యయా. 1. 47.

ఆ. బియ్యములును నేయుఁ బెరుగును గూరగా. యలును వంటకట్టియలును గడ్డి, కవణములును బెల్లుగా నొడఁగూర్చి ని,గూఢవృత్తిఁ దాను గూడ నిలిచె. భార. ఉద్యో. 1. 93.

క. ఉరులింగము బోధించిన, కరణిన్ గ్రుమ్మరుచు వంటకట్టియ లోక మో,పరుదుగ వారల గేహా, వరణములో బయలనుండి వైచుచునుండెన్. చెన్న. 5 224.

గీ. గంధపారాగురుద్రుమ కాష్ఠఖండ, చయము దమయింటి వంటకట్టియలు గాఁగఁ, జేయుదురు కాపురంబులు సేయ నపుడు, చెంచెతలు చెంచు లనుగూడి చిత్రలీల. కాళ 3. 4.

వంటక (త్తె) త్తియ విశే. (వంట - కత్తియ) వంట చేయునది, పాచకురాలు. (శ. ర.)

వంటకము వి. (√ వండు²). 1. పాకము.

సీ. గుకిమ్రాని పొంతను గుహలోన నుండుచు దంప కములకు వంటకములకును, గీ భోజనములకుఁ దఱియైన ప్రొద్దు గడపి, భిక్షుగొను .... భార, శాం. 5. 593.

క. ... అదియు, దనయం గనుఁగొని వంటక, మొనరింపుము వీరికని నియోగించుటయున్ ... దశకు, 10. 104.

2. అన్నము, ఓగిరము.

చ. కని భ్రుకుటీమహోగ్రపరికంపితఫాలభయంకరాన్యనం, జనిత నిదాఘవారికణజాలవిజృంభణరౌద్రమూర్తియై, యని యెఁ గణంగి యోరి మనుజాధమ నిచ్చలుఁ దెచ్చు వంటకం,బును మలివేఁడికూరలు నపూపములుం గొనిరాక హాంకృతిన్. విక్ర. 5 219.

సీ. అపుడు వసిష్ఠసంయమి వచ్చి ధర్మాత్మ కట కటా స్వస్తి భక్షణము నీకు గీ. నుచిత మే యన్న నేమి చేయుదు మునీంద్ర, యిన్ని నీశైన వంటకం బించుకైనఁ, దొల్లి దానంబు చేయని దుష్కృతమున, నిర్భరక్షుత్పిపాసలు నిలువ వనిన. వరాహ. 12. 66,

3. ఆహార పదార్థము.

క. కోరిన వంటకములు నా, నేరిమిఁ దగ నెఱపి కొలుతు నిశ్చలభక్తిన్... భార. విరా. 1. 219.

సీ. సిరియిల్లు మేల్కనఁ జేసి జేజేలకు వంటకంబిడు కన్నదంటవాఁడు...రా. వి 1. 71.

చ. కుడువఁడ వంటకంబుఁ గనఁ గోర డోకించుక సూనశయ్య...విజ. వి. 2. 12.

వంటకము నం. వి. అ. పుం. 1. పంచిపెట్టుట, భాగములప్రకారమిచ్చుట. 2. వాటా, భాగము.

వంటకుఁడు నం. విశే. (అ. ఆ. అ.) పంచిపెట్టువాఁడు, భాగములప్రకార మిచ్చెడువాఁడు.

వంటకూలి వి. (వంట + కూలి) వంట చేసి పెట్టినందుల కిచ్చెడు కూలి.

గీ. అలరు నొక వంటకూలి యొయ్యారియిల్లు... శుక. 4. 4.

(వంటకూలియొయ్యారియిల్లు—వంటపూటి దాని యిల్లు.)

వంటకొట్టము వి. (వంట + కొట్టము.) వంటసాల. మహానసము.

సీ. వంటకొట్టము చిలువాన ముంచిన మిద్దె పట్టి మంచముతోడి పడుకయిల్లు...శుక. 3. 477.

వంటచేమురు వి. (వంట + చేమురు.) పిండివంట చేయగా బాణలిలో మిగిలిన చమురు. (శ. ర.)

వంటచేలిమిడి వి. (వంట + చేలిమిడి) భక్ష్యవిశేషము, పాకపు చలిమిడి.

గీ. గారె లరిసెలు బొబ్బట్లు గరిజెకాయ, లట్లు బూరెలు జంతికచుట్లు మఁణుగు,బూలు వెన్నప్పములు చిటిబూరె లిడ్డె,నలు మనోహరములు వంటచేలిమిడియును. చెన్న. 4. 558.

వంటచెఱకు వి. (వంట + చెఱకు). 1 వంటకట్టియ.

గీ. వంటచెఱకులు లేకున్న వాములైన, వస్త్రములు తైలమున ముంచి వహ్నిఁగూర్చి. హర. 2, 30.

క. విఱుతునొ మ్రింగుదునో తల,దఱుగుదునో
యేను జ్వరుఁడఁ దాను౦ జ్వరుఁ డా, కఱకంఠు
వేయ విల్లగు, చెఱకుం జెఱకైన వంటచెఱకుం
జెఱకే. ఉ. హరి. 6. 109.

క. ఈజాడలేమిచేఁ గడుఁ,గేఁజము చెడి పంటచెఱకుఁ
దెచ్చుచుఁ బర నా,రీజనుల కమ్మి యాతడు ...
శుక. 3. 246.

2. గుడపాకయోగ్యమగు రసముతో నిండియుండు నిత్తువు, చెఱకు.

క. వానిశిఖ వంట చెఱకుల,చే నఱ నవి వెండి వంట
చెఱకులె యగుటం, బోనంబు ప్రజకు జక్కుల,
బోనంబులె యయ్యెఁ బొయ్యి పొగయమి
వృష్టిన్. ఆము. 4. 125.

వంటనము నం. వి. ఆ న. పంచిపెట్టుట.

వంటపని వి. (వంట + పని.) వంటవండుట, పాకముచేయుట.

గీ. వచ్చుతెరువరు లందఱు వంటపనికి, నన్ను
మెత్తురటంచు నందములు నూపి... శుక. 4. 7.

వంటపూటవాఁడు విశే. (√వంట). అన్నవిక్రేత.

సీ పాచకుం డొప్పు సువారంపువాఁ డనఁగను
బూటకూళ్ళవాఁ డనఁగ వంట,పూటవాఁ డనఁ
గను... ఆం. భా. 2. 286.

వంటపూటిల్లు వి. (√వంట). అన్నవిక్రయము చేయు గృహము.

సీ. వంటపూటింటి కెప్పుంటికం బెను బాలు పెరుగుచే
గూర లంపెడు తెరువలు...ఆము. 6. 71.

వంటము నం. వి. అ. పుం. 1. భాగము 2. కొడవలి.
మున్నగువాని పిడి.

వంటయుప్పు వి. (వంట+ఉప్పు.) వండినయుప్పు, విడంగము. (శ. ర.)

వంటరాయి వి. (వంట+రాయి). మన్ను వండి చేసిన కృత్రిమ రత్నము. (శ. ర.)

వంటరి విశే. (వంట+అరి³). పాచకుఁడు, వంట చేయువాఁడు. (శ. ర.)

వంటలక్క వి. (వంటలు+అక్క.) వంటవండెడి స్త్రీ.

ఆ. నేత వేఁచినట్టి నిడుపుఁ గాకరకాయ, వరున
నిడియె నొక్క వంటలక్క. పాంచా. 4. 46.

క ఆరీతిఁ శాకగేహముఁ జేరిన యా వంటలక్క
చిలుకం దఱుగం,గొరి...శుక. 3.57.

వంటలక్కతనము వి. (వంటలక్క+తనము.) వంట చేయుస్త్రీ ధర్మము

గీ. హుతవహాభిఖ్య రూఢి యన్మతి ఘటింప, గార్హ
పత్యాదియగు పావకత్రయంబు, వంటలక్క
తనంబె రావణుని యింట, జరిపెడు ఘనాఘన
ఘనాథ జలజనాథ. చం. రా. 2. 29.

వంటలవాఁడు (√వంట). విశే. వంట చేయువాఁడు, పాచకుఁడు

చ. వలలుఁడన న్విరాటుకడ వంటలవాఁ డయి
భీముఁడున్... భార. ఉద్యో. 4. 200.

గీ. ఏను వంటల వాఁడనై యా నరేంద్రుఁ, గొలిచి
గరగరగాఁ గూడు గూర చిత్తమునకువచ్చిన
చందంబునన యొనర్చి, నేర్చి మెలఁగుదుఁ
గరము వినీతి మెఱసి. భార. విరా. 1. 79.

వంటవాఁడు—వంటలవాఁడు (శ. ర.)

వంటసరకు వి. (వంట+సరకు). వంటకట్టియ. (శ. ర.)

వంటసాల వి. (వంట+సాల)మహానసము.

గీ...అహితకాలుఁ, డోలి గోపురమును వంట
సాలయు గణ,జంబుఁ గట్టించుటకు మానసమునఁ
దలఁచె. పరమ. 5.46.

వంటా(డా)లము నం. వి. అ. పుం. 1. వీరుల యుద్ధము. 2. పాఱ; త్రవ్వుగోల. (మే. ని.)
3. పడవ, నావ (మే. ని.)

వంటి విశే. సదృశము : బోఁటి.

(ఇది తఱచుగా షష్ఠీ విభక్తితో సమసించును. కొన్నికొన్ని యెడల ద్వితీయా విభక్తితోఁ గూడఁ గూడియుండును.)

ద్వి నీవంటిప్రియురాలి నీవంటిసఖిని, నీవంటి
నయగుణనిధి నెందుఁగాన ..రం. రా. అయో.
90. పా. 27. నం.

క. మీవంటి భాగవతులుం, శావనులుగఁ జేయ
రేని ... ఆము. 6. 55.

క. నావిని ముని యిట్లను వ,త్సా విను మావంటి
తైర్థికావళి కెల్లన్. మీవంటిగృహస్థులసుఖ,
జీవనమునఁగాదె తీర్థసేవయుఁ దలఁపన్.
5. ఘనుచ 1. 6.

చ. ... పలుకవు నిన్నువంటి కులభామలఁ గానవు
వారి కాత్మనాథులపయి జాలి లేదొ తమి
దొట్టిన పట్టున మట్టుపెట్టరో.... కువల. 3. 43.
సీ. ... నూఁబూవువంటినాసికయు. హర. 3. 23.

వంటి(టయి)ల్లు వి. బొ. (వంట + ఇల్లు) మహానసము, వంటచేసికొను గృహము.
సీ. వంటిల్లు యామినీశ్వరకలామౌళికిఁ దరిచోటు
నిఖలబృందారకులకు ... భీమ. 3. 51.
ఉ. బుద్ధికి జూడ్కికిన్ వెలఁగుఁబూన్పె గృహాంతుని
వంటయిల్లనన్ .... ఉ. రా. 3. 385.
శా. ... డాఁగఁబోయినఁ దలారిల్లయ్యె నేఁ
డేడకుం, బోనాఁ జిక్కితి వంటయింటిళళమై
లోనంపుఁ జెన్గూటకిన్ ... దశా. 1. 297.
ఉ.... వంటయింటి కుందే లిది యెందుఁబోఁ
గలదు. ... విజ. వి. 1. 6.
సీ. వంటయిల్లనఁగను బొనఁగఁ జుండును మహానస
సమాఖ్య ... ఆం. భా. 2. 242.

వంటు వి. అనుకూల్యము.
ఆ. వంటుదప్పువేళ వంటకము విషంబు, కంటఁ
జూడఁగానె కంటగించు (బ్రౌ. ని, శ. ర.)

వంటుఁడు నం. విశే. (అ.ఆ.ఆ.) పెండ్లి కానివాడు.
వి. అ. పుం. బ్రహ్మచారి.

వంతెము వి. సీమైకదేశము
సీ. వంతెమంచనఁ గను సీమైకదేశమై చెలగు
చుండు ... (ఆం. భా. 2. 7.)
('శాలూకా' అని బ్రౌ. ని)

వంఠము నం. వి. అ. పుం. చిన్న యీఁటె

వంఠరము నం. వి. అ. పుం. 1. లేఁతవెదురు పైనుండెడిపొర. 2. తాటిచెట్టుమొలక. 3. మేఁకను గట్టెడు త్రాడు. 4. కుక్క. 5. కుక్కతోఁక 6. మేఘము. 7. స్తనము.

వంఠుఁడు నం. విశే (అ. ఆ అ.). 1. పెండ్లి కాని వాడు. అవివాహితుఁడు. 2. మఱుగుజ్జు పొట్టి వాడు. 3. కుంటివాడు.
వి, అ. పుం 1. బ్రహ్మచారి. 2. సేవకుడు, భృత్యుఁడు 3. మఱుగుజ్జువాడు.

వండ – వండలి, వండు[1]. వి. 1, చెఱువు లోనగు వానియం దడుగున నుండెడి యెండిన బురద. (శ. ర.)
2. ఆపద, కష్టము. (శ.ర.)

వండ నం. వి. ఆ. స్త్రీ రండ. వ్యభిచారిణి యగుస్త్రీ. (మే. ని.)

వండము నం వి. అ. పుం తోఁకలేనియెద్దు.

వండరుఁడు నం. వి. అ. పుం. 1. లోభి. పిసినారి. నపుంసకుడు.

వండఱు అ. క్రి. (వండు[1] + అఱు.) బురద విఱుగు, తేఱు, నిర్మలమగు.
వ. ... దోన దొరగిలం జారెఁ బయ్యెర విఱరె
వారి వండఱియెఁ గరిమదంబుఁ గురిసె. .... కాశీ.
3. 23

వండలి వి. చెఱువు లోనగువాని యడుగున నుండెడి బురద, వండ (శ. ర.)

వండు[1] – వండ వి. బురద.
సీ. తురగఖురోద్ధూతధూళి తన్పెరసిన వననిధి
పిండలి వండుగాఁగ ... భార. విరా. 3. 156.
సీ. వానకాలమునాఁడు వండు వట్టిన నీటి కాలుష్య
ముడిపెడు కతకఫలము ... కాశీ. 160.
గీ. అతని తపమున లోకంబు లడరె గిరులు, వడఁకె
జలధులు పిండలివండులయ్యె, ధరణి కంపించె
సూర్యచంద్రరుచు లడఁగెఁ, దారకఁబులు
రాలె దిక్తటులు వ్రీలె. చిత్ర. భా. 2. 53.
జ: వండఱు.

వండు[2] అ. క్రి. పాకముచేయు, వంటచేయు.
శా. సేవాదక్షత యెందుమై నెఱుఁగ నీచిత్తంబున
న్నెమ్చున, న్లేవండం గడునేర్తు ... భార. విరా.
1. 218.
గీ, వండనలయందు వేపురు పచ్చిరేని, నన్నపూర్ణకు
నుద్దియౌ నతనిగృహిణి ... మనుచ. 1. 56.

వండినకుడుము – ఇది భోగ్యపదార్థము సిద్ధముగా నున్న దనుట కుపమానముగా గ్రహింపబడినది.
క తిండి కతంబునఁ గండలు, మెండుగఁ దాఁ
బెంచి మగఁడు మెదలఁ డనుచు నుద్దండత నది
మిండనికిన్, వండినకుడు మనఁగ దుడ్డువైఖరి
మెలఁగున్. శుక. 2. 102.

జ: వంట, వంటకట్టె, వంటకత్తియ, వంటకము. వంటకూతి, వంటకొట్టము, వంటచమురు, వంట చలిమిడి, వంటచెఱకు, వంటపని, వంటపూట వాఁడు, వంట పూటిల్లు, వంటయుప్పు, వంట

రాయి, వంటరి, వంటఱిక్క, వంటఱిక్కతనము, వంటలవాఁడు, వంటవాఁడు, వంటసరకు, వంట సాల, వంటిల్లు.

వండుఁడు సం విణ. (అ. ఆ. అ.) 1. వికలాంగుఁడు, అంగవైకల్యము గలవాడు. 2. పెండ్లికానివాఁడు. 3. నపుంసకుఁడుఁగాఁ జేయఁబడినవాఁడు. 4. లింగాగ్రచర్మము లేనివాఁడు.

వంత[1] వి. ఏఱు, నది.

క. వంతలఁ బొంతలఁ బడిపలు, వంతలఁ గాసిలఁగఁ దగునె వలిగొజ్జఁగిపూ,బంతీ యింతీ సొగసుల, దొంతీ మము నింతఁ గలఁప దోసముగాదే. అచ్చ. రా. అర. 99

క. నుడివడి యడలుచు బన్నము, వెడచూపక పొడమవంత వెలయఁగఁ గడు లో,నుడుకుచు నుండెడివారల,యెడ దొరలకుఁ గినియఁబోలునే యొకిమీఁడా. అచ్చ. రా యు. 77.

(ఇట 'మనోవ్యథ' యని రెండవ యర్థము.)

ద్వి. వాఁగువంతల నొరవరలు నీరంబు .... నవ, 2. 102. పా. 10.పం.

వంత[2] వి. 1. సంతాపము. చింత.

సీ. సంతోషయుతుఁడనై వంతయు భయమును శీతాతపంబును వాతగతియు, నెఱుగక. భార. ఆది. 5. 60.

సీ. వంతఁ బానుపుమీఁద వైచె మేను ఘృతాచి.... నైష. 3.36.

చ. ... పెల్లలము వియోగవహ్ని భవదంతర సైకతపంక్తిపొంత వం,తలఁ బొరలించి తౌదు శమనస్వన పుగ్రమయూఖనందనీ. ఆము. 5. 70.

2. బాధ.

క. ... మి,క్కుటమగు వంతలఁగుందుచు ... నీలా. 2. 71.

సీ. ... వంత,గాసి వెతారము కాఱియ వెత ... చను వ్యథ ... అం. భా. 1. 150.

3. ఏడుపు.

గీ. వంతఁ బొందుచుఁ దనదు వృత్తాంతమెల్ల, నెఱుఁగఁ జెప్పుటయును మృషాకృప దలిర్ప, నాసహోదరి నీవు కాంతాలలామ, యేడ్వఁగా నేమిటికి నీకు నివ్విధమున. హరిశ్చ. 5. 114.

(ఈ యర్థ మితరగ్రంథములయందుఁ గానరాదు.) (శ. ర.)

జ: వంతచేయు.

వంతచేయు అ. క్రి (వంత[2] + చేయు.) దుఃఖపడు.

చ. ... ఆ తపసి పాల్వడి మిక్కిలి వంతచేయు దో, యని యనిశంబు దద్దయు భయంపడు చున్నది లోకమింతయుఁన్, కు. సం. 7. 23.

వంతు వి. భాగము.

సీ. పంపు పాల్ వంతు నా భాగంబు విలసిల్లు ... అం. భా. 2. 275.

ఉ. కొంతని కాదు చాలఁ దొడుఁగుల్ మడుఁగుల్ గొడుగుల్ సువర్ణముల్, దొంతిగ నుప్పులోఁ గలుగు తొమ్మిదియుం గొని యేఁటికేఁటికే, వంతుగ నాపెచే మనని వారలు లేరు నిజం బుగా ... ఘటికా. 1. 43.

క. అంత నొకవారమునఁ దన, వంతగుటయు నిశితబుద్ధివహనము ధీర, స్వాంత మొక ధూర్త శశకము,దంతి|పతిపతికడకుఁ దనియించుటకున్. వేం. పంచ. 1. 345.

2 పోటి, స్పర్ధ.

ఉ. ... పతిఁ గూర్చుదాన నా,యంతటివారు లేరని యహంకృతి నెప్పుడు విఱ్ఱవీఁగుచున్, వంతున వచ్చు సత్య గరువం బిఁకఁ జెల్లదటంచు మానినీ. పారి. 1. 80.

రగడ. ... వంతేఁటికి గోరంతే మల్లెల, వంతున కానే వంతులఁ జెల్లెల, ... యయా. 4. 25.

గీ, మాచిపత్రియుఁ గురువేరు మరువకంబు, దవన మును గగ్గెరయు బిల్వదళము లాది, యైన పూజార్హవస్తువు లపుడు దెచ్చి, వంతులకుఁ గొండపాడవుగా వైచుటయును. ఉ. రా. 3. 204,

3. సామ్యము.

వ. ... వంతుమీఱు చేమంతుల చెంత వండ గొన్న బొండుమల్లియలం గలసి ... ఉ. రా. 6. 24.

ఉ. వింతలె నిన్నువంటియవివేకిను లెందఱు లేరు వారినే, వంతుకుఁ దేను నా మనసు వచ్చినజాణ యొకర్త తారయే, కాంతుని పజ్జమాని వగకాఁడగు చంద్రునిఁ గూడ నేల ... దశా. 7, 83.

4, వరుస,

గీ. చిగురువిలుకాని జాతర సేయఁబూని, కోలము సాములవందఱఁ గూడఁబెట్టి, వంతుగలయంగ బువ్వంపుబంతివిందు, పెట్టి రెలమిఁ జకోరపుఁ బేరఁటాండ్రు. పారి. 2, 48.

రగడ బంతులాడుదము వంతుల గట్టుక, చెంతతు రమ్మీ చెలిఁజేపట్టుక. బిల్హ. 2. 29.

వంతువోవు - భాగముతెగు.

చ. ఇల నిజసామ్యవర్తులపయిం దమవారిఁగదల్పు నాత్మహ, స్తలలితభర్మకుంభముల దంభ మణంపఁగ వంతువోక యన్యులగతి నీవు నీవనుచు నొంటక గుబ్బలురాయిడింపఁగా, జలకముదేల్చి రిద్ద అలిజాలకనీలకచా శిరోమణుల్. రా. వి. 5. 54.

జ. వంతువడు.

వంతువడు అ. క్రి. (వంతు + పడు) వంతులు వేసికొను.

గీ. దివిజరాజాదిదిక్పాలదేవతాక, విశిఖముల నిట్లు దైతేయవిశసనంబు, సలిపి రిక్ష్వాకు సుకుమారులయ కెలమిఁ గొంతవడి వంతువడి మరుతోఁకటి వాగడ. కకు. 2. 118

వంతెన వి. ఏఱులోనగు వానికి నీళ్ళుపోవుటకు తూములు విడిచి మీఁద నడచిపోవుట కనువుగాఁ గట్టిన కట్ట. (శ. ర.)

వంద[1] – **వందె, వదియ వదె** వి. ఒక విధమగు తృణసముదాయము, తృణతతివిశేషము.

సీ. వంద వదియ వదె వందె యంచనఁ దృణతతి విశేషంబొప్పు ... ఆం. భా. 2. 77.

వంద[2] స. నూఱు, శతము. (శ. ర., బ్రౌ., వా.)

వంద సం. వి. ఆ. స్త్రీ. 1. యాచకురాలు. 2. వేఱొక చెట్టుపై మొలచెడు తీఁగ. బదనిక.

వందకము. సం. వి. అ. పుం. చిఱుతేఁకు. (వ్వ. వి.) (శ. ర.)

వందకుఁడు సం. వి. అ. పుం, 1. స్తోత్రపాఠకుడు, వంది.

వందథుఁడు సం. వి. అ. పుం. 1. స్తోత్రపాఠకుఁడు, వంది, బట్టు. 1. స్తోత్రపాత్రము, స్తుతింప నర్హుఁడైనవాడు. (విల్యమ్సు.)

వందన సం. వి. అ. పుం. 1. పూజ. 2. స్తుతి, స్తోత్రము.

వందనమాల (వికృ.) సం. వి. ఆ. స్త్రీ. తోరణము ఉత్సవములందు గుమ్మముల కడ్డముగాఁ గట్టు తోరణము. (హాలా. ని.)

వందనము సం. వి. అ. న. 1. నమస్కారము, పాదములను స్పృశించుచుఁ జేయు నమస్కారము, దండప్రణామము. 2. గౌరవము. 3. స్తోత్రము. 4. ఒక విధమైన చర్మరోగము. గండమాల వ్యాధి

వందని సం. వి. ఈ. స్త్రీ. 1. పూజ, 2. స్తోత్రము. 3. ప్రార్థన. 4. సంజీవని, చనిపోయినవారిని బ్రతికించెడి నోషధి.

వందనీయ సం. వి. ఆ. స్త్రీ. గోరోచనము,

వందనీయము సం. వి. అ. పుం పచ్చగుంట గలిజేరు. (వృ. వి.)

వందనీయుఁడు సం. విణ. (అ. ఆ. అ) నమస్కరింపఁదగినవాఁడు.

వందఱ వి. ఖండము.

(ఇది వాక్యమున 'చిందఱ' శబ్ద పూర్వకముగానే కన్పడుచున్నది. చూ. చిందఱ వందఱ.)

జ. వందఱలాడు.

వందఱలాడు స. క్రి. (వందఱలు + ఆడు) చెల్లాచెదరు కావించు.

(ఇది 'వ్రచ్చు' ధాతువుతోఁ గలసియే కానవచ్చుచున్నది.

క. ... ర, తులఁ గులిశనిశాతనఖావలిఁ బఱిం ద్రుండు వ్రచ్చి వందఱలాడెన్ ... భార. ఆది. 1. 100.

సీ. ప్రబలబలాహకప్రకరంబు వ్రచ్చి వందఱలాడుఁ బటుమారుతంబు మాడ్కి ... నృసిం, 2. 126.

సీ. వారలఁ గరచక్రధారల వ్రచ్చి వందఱలాడె హరి ... వరాహ. 6. 117.

ద్వి. అచ్చుగా నార్చుచు హరుఁ డిభదైత్యు, వ్రచ్చిన గతి వ్రచ్చి వందఱలాడు. బస, పు, 4. 99. వం.

వందాక – వందాకము. సం. వి. ఆ. స్త్రీ.

వందాకము సం. వి, అ. పుం. వంద, బదనిక.

వందాకి సం. వి. ఈ. స్త్రీ. వంద.

వందారము - వందాకము,

వందారు(ఁడు)వు. సం. విశే. ఉ. 1. స్తోత్రము చేయువాఁడు. 2. గౌరవపాత్రము. వి. ఉ. న. స్తోత్రము, పొగడ్త.
పుం. బట్టువాఁడు, స్తోత్రపాఠకుడు.

వంది సం. వి. న్. పుం. 1. స్తోత్రపాఠకుఁడు, బట్టువాఁడు. (శూద్ర స్త్రీయందు క్షత్రియునకుఁ బుట్టినవాడు.)
2. ఖైదీ, చెఱలో నుంచఁబడినవాడు.

వందించు సం. స. క్రి. 1. నమస్కరించు. 2. స్తుతించు.
క. ఇంద్రాంక వాఁడు బ్రదికిన, సందేహము లేదు దేహచాతుర్య వయస్సౌందర్యంబుల లోకులు వందింపఁగ నితని యంతవాఁడఁగుఁ జుమ్మీ. భాగ. 10. ఉ. 33.

వందితుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నమస్కరింపఁబడినవాఁడు. 2, స్తుతింపఁబడినవాఁడు.

వంద అ. క్రి. 1. సంతాపించు.
క. ... మనమున సహింపనోపక, వనరుచు ధృతరాష్ట్రసుతులు వందిరి తమలోన్ ... భార. ఆది. 5. 247.
క. ఇదియేమి శోకమున వం,దెదు పుట్టినవారికెల్లఁ దెరువారయఁగా, నిదియ ... భార. శాం. 4. 8.
చ. దుష్టరాక్షసా,వలియెడ నిర్భయుండు మది వందకు నీ సుతువజ్రవర్మమై, యలవడఁగాచి తెచ్చెద సమగ్రతరం బగు మేలు నిచ్చెదన్. భా. రా. బాల. 177.
2. దుఃఖపడు.
ఉ. చచ్చె ఘటోత్కచుండు మన సైన్యములెల్లఁ గరంగి వల్గడ, న్వచ్చుటఁ జూచి యేము వగనెక్కొన వందెద మిప్పు డెమ్మెయి,న్వచ్చెఁ బ్రమోదము..... భార, ద్రో. 5. 138.
క. అని వందుచు లంగవదెస, వనటకు సామ్రాజ్య వివిధవర్తనమునకున్, దనచిత్తము పొక్కఁగ న,మ్మనుజేంద్రుఁ డుదాత్తవృత్తి మహి నేలునెడన్. నిర్వ. 9. 93.
సీ. కొడుకు సుద్యుమ్నుండు ఘోరాటవుల కేఁగ వందుచు మనువు వైవస్వతుండు, దనకు బిడ్డలు గల్గఁ దపమాచరించెను ... భాగ. 9. స్కం. 33.
చ. ... విరక్తచిత్తుఁడై,యనుదినమున్ ధనంబుఁ గలయ న్వెదచల్లుచు నొయ్యనొయ్య ని,ర్ధన దశనొంది వందియును దాపమునొందుచుఁ గంది కుందుచున్. ద్వా. 5. 288
3. వాడు. మ్లానమగు.
చ. దినమున నెల్ల నుష్ణకరదీప్తులు పర్వి రసంబుఁ బీర్వ వం,దిన సకలౌషధిప్రవితతిం దెలివొందఁగఁ జేయు నేర్పు గ,ల్గిన తనరశ్మిజాలమున లీలఁ జకోరముల న్మదింపఁజే,యనుదయమై వెలింగె నమృతాంశుఁడు సేనకుఁ దన్పు సేయుచున్. భార. శాం. 2 126.
సీ. కొంకక క్రొమ్మెఱుంగుం బోడిగావున జాత నిర్ఘాంతజీమూతవేళ. వందక శీతాంశువదన గావున దీర్ఘయామినీఘోరనీహారవేళఁ, గీ. దపముగావిఁప వెడలె వత్సరసహస్రములు ... వరాహ. 6. 16.
4. వివర్ణమగు, వెలవెలఁబాఱు.
గీ. చిరిమివై చిన నెత్తమ్మిఁ జెనసి వాడి, వందినది నీముఖంబు వివర్ణతారకంబులై యొప్పు నెడినవి కన్ను లిట్టి, శూన్యభావమే మెమ్మెయిఁ జూతు మనఘ. హరి. పూ. 9. 148.
5, చచ్చు.
వ. ... కందర్ప దర్పంబున నలందురి వందుదుననివ నవ్వెలంది వెండియు నిట్లనియె భార. విరా. 2. 68.
శ్లో "యదీయమనవద్యాంగీ, న మామద్యాపి కాంక్షతే, చేతసాభిప్రపన్నేన, గతోస్మి యమసాదనమ్." సం. భార. విరా. 13. 6.

వందురు అ. క్రి 1. దుఃఖపడు.
క. ... శాపభయమునన్ మాద్రి కడున్, వందురి వారింపఁగ బలి,మిం దత్సంభోగసుఖసమీహితుఁడయ్యెన్ ... భార ఆది. 5. 145.
క. కొడుకులదెస నెవ్వగఁజే,డ్పడి వందిరియున్న యానృపాలునడుగులం,బడి ... భార. భీష్మ. 1. 45.
క. ఎందునుగానక తద్దయు, వందురి యెలుఁగెత్తి పిలిచి వనజముఖి నీ, వెందున్నదానవే యీ,

చందంబునఁ బిల్వఁ బల్కఁ జనదే నీకున్. భోజరా. 5. 54.

చ. మనమునఁ జింతనొందక యమానముతోఁ జనుతార నీవు నీ, వనితలు నన్న వందురుచు వాలినిఁ గౌఁగిటఁ జేర్చి ... భా.రా. కిష్కిం. 216.

2. సంతాపించు, పరితపించు.

క. బాలలుఁ దరుణులుఁ బ్రౌఢలు, మూలెడు వికలాంగకములతో డెందములన్, వాలిన విరహానలమున,పాలై వందురెద రొక్క భంగిన యకటా. భార. స్త్రీ. 2. 51.

ఉ. వారలు శౌరిఁ గానమికి వందురుచున్ దురపిల్లి యక్కటా, శ్రీరమణీమనోహరుఁ డశేషజనావనతత్పరుండు మా, కోరిక నీయఁడయ్యె ... ఘటికా. 2. 239.

3. క్లేశపడు.

ఉ. తల్లి మొగంబు గాన కటు తండ్రికి దవ్వయి గంటలోఁ గడుం, దల్లడమంది పుర్వుల విధంబున వందురుచున్న మమ్ము నుత్ఫుల్లి దయామతి న్విగతదుఃఖులఁ జేసితి ... మార్కం. 1. 62.

గీ. ... ధరిత్రి, యఖువదేడు లనావృష్టియైన కతన, దద్ద వందురి కడు నుపద్రవము నొందె కాశీ. 5. 266.

క. వందురి వగలన్ దేహము, పొం దెడలఁగఁ జూచు నన్నుఁ బొడగని దివిఁ దా, నెందుల కేఁగుచునో గిరినందన దిగివచ్చి కరుణ నాకిట్లనియెన్. మనుచ. 6 55.

వి. వ్యథ. నొగులు.

సీ. ... వంత గాసి వెతారము కారియ వెత, ఖారి సెంగులు నొప్పి బాధ నెగులు నొవ్వి వందురు దురపిల్లు కొందలంబు, సలుపు నోవి యనంగఁ జను వ్యథ ... ఆం, భా. 1. 150,

వందె – **వంద**[1]. వి. తృణతతివిశేషము.

సీ. వంద వదియ వదె వందె యంచనఁ దృణతతి విశేషం బొప్పు ... ఆం. భా. 2. 77.

వందొందు వి. మత్స్యవిశేషము. (శ.ర.)

వంద్య సం. వి. ఆ. స్త్రీ. 1. వంద, బదనిక. 2. గోరోచనము.

వంద్యుఁడు. సం. విణ. (అ. ఆ. అ.) 1. గౌరవింపఁ దగినవాఁడు. 1. నమస్కరింపఁ దగినవాఁడు. 2. శ్లాఘ్యుఁడు, కొనియాడఁదగినవాఁడు.

వంధ్య సం. వి. అ. స్త్రీ. గొడ్రాలు.

వంధ్యము సం. విణ (అ. ఆ. అ.) నిష్ప్రయోజనము, నిష్ఫలము, వ్యర్థము.

వి. అ. పుం. పండ్లుపండనిచెట్టు.

వంధ్యా(ధ్య)కర్కోటకి సం. వి. ఈ. స్త్రీ గొడ్డుఁ దనమును పోఁగొట్టునది, గొడ్డుఁగాఁకర. (రా. ని)

వంపు న. క్రి. (√వంచే). వంగునట్లుచేయు, నమ్రముగాఁ జేయు, వంచు.

సీ. పరువంపుమంకెన విరివంపు నరవంపు వాతెఱ చెంద్రంపు వాన గురియు... ఆము. 5. 67.

వి. 1. వంగుట.

సీ. తలకొన్న ధారుణీస్థల మెడవంపులఁ బడ నుల్కిపడి మ్రొగ్గిపడ వహీంద్రుడు... కు. సం. 11. 3.

2. వంకర, వక్రత.

వ. ... ధనుర్లతలవంపుదింపులకుఁ దెచ్చు కొనురు గల కనుబొమలును గమలదళవిదళనాకహ చరిత్రంబులగు నేత్రంబులును ... చం రా. 3. 98.

చ. ... నీరుకోళ్, కొలకొలమంచుఁ గ్రుంకు మెడగుంపులవంపులుదోఁప .... పురాతన తీర్థ కుండముల్. ఆము. 1. 71.

3. పార్శ్వము, ప్రక్క.

ఉ. వాచపులిఁగడంగి నలువంపులఁ దుంపురులీను తేనెఁ జెల్వొ చలివాకచే వనపుటాకునఁ గాంతులఁ బొల్చి పూఁచి పెల్లెచినగుజ్జు మావికడ నెల్లెడ నీడలు గానవచ్చు రే,రాచ మెఱుంగుటాజగతిఁ గ్రమ్మిన కమ్మని తమ్మి పాన్పునన్. రా. వి. 4. 76.

విణ. వంగినది.

గీ. వంపుగుడిసెల సామగ్రి దంపురోళ్ళు, కురచ రోఁకండ్లు చిన్నదాగరులు మొదలు,గాఁ గలుగు వస్తుజాతంబు గార్దభములు, మోచితే వెంట సూకరములు చనంగ. చెన్న. 2. 204.

వంపుడు విణ. (√వంపు) వంగినది.

ఉ. వెచ్చనితీర్థమాడి నులివెచ్చపదార్థము లారగించి బ,ల్పచ్చడము ల్మసుఁగులిడి పైఁ జలిసోకని కమ్మటిండ్లలో, ముచ్చముడింగి యింటిపని మమ్మరమెల్లను దీర్చి పక్కకున్, వచ్చిన ప్రోడయాంధ్రకురువంపుడు బల్చను గొండలూస తొమ్మి.చ్చి కవుంగలించి సుఖయించిరి ప్రౌఢ గృహస్థు లయ్యెడన్. కవిరాజ. 4. 29.

వంశకఠినము నం. వి. అ. పుం. వెదురుడొంక, వెదురు పొద.

వంశకఫము నం. వి. అ. పుం. గాలిలో నెగిరెడి యొక జాతి దూదిగల గింజ.

వంశకము నం. వి. అ. పుం. 1. ఒకజాతి చెఱకు. 2, నెదురుగనుపు. 3. ఒకజాతి చేఁప. న అగరు.

వంశకరుఁడు నం విఱ. (అ. ఈ. అ.) 1. వంశకర్త, వంశస్థాపకుఁడు. 2, వంశమును శాశ్వతముగా నిలుచునట్లు చేయువాఁడు. వి. అ. పుం. 1. పుత్త్రుఁడు. 2. పూర్వికుఁడు, ప్రాచీనపురుషుఁడు

వంశకర్పూరరోచన నం. వి. అ. స్త్రీ. వంశరోచన, వెదురులో నుండెడి కర్పూరమువంటి వస్తువిశేషము. (వెదురు బియ్యము.)

వంశకృత్తు నం. వి. త్. పుం. వంశకర్త, వంశస్థాపకుఁడు.

వంశక్రమము నం. వి. అ. పుం. వంశపరంపర, తరతరము.

వంశక్షీరి నం. వి. ఈ. స్త్రీ. – వంశరోచన.

వంశచింతకుఁడు నం వి. అ. పుం. వంశపరంపరను (వంశ వృక్షమును) విమర్శించు పురుషుఁడు.

వంశచ్ఛేత్త నం. విఱ. (ఋ. త్రి. ఋ.) వంశమునకు తుదివాఁడు.

వంశజ నం. వి. ఆ. స్త్రీ – వంశరోచన.

వంశజము నం. విఱ. (అ. ఆ. అ.) 1. వెదురునఁ బుట్టినది. 2. వెదురుతోఁ జేయబడినది. 3. మంచి వంశమునఁ బుట్టినది.

వి. అ. పుం. 1. సంతతి. 2. వెదురువిత్తనము 3. వెదురుబియ్యము.

వంశతుండులము నం. వి. అ. పుం. వెదురుబియ్యము.

వంశధరుఁడు నం. విఱ. (అ. ఆ. అ.) 1. కుటుంబమును స్థిరపఱచువాఁడు. 2. కుటుంబపోషకుఁడు.

వంశనర్తి నం. వి. న్. పుం. హాస్యగాడు, పరిహాసకుఁడు.

వంశనేత్రము నం. వి. అ. న. చెఱకువేరు.

వంశపత్త్రికము నం. వి. అ. పుం. 1. రెల్లు 2. తెల్ల చెఱకు. 3. మత్స్యవిశేషము. 4. ఒక జాతిచేఁప.

న. తాళాకము.

వంశపత్త్రపతితము నం. వి. అ. పుం. (ఛంద) ఒకానొక వృత్తము.
(దీనికి ప్రతిపాదమందును భ, ర, న, భ, న, లగములతోఁ బదునే డక్షరము లుండును.)

వంశపత్త్రము నం. వి. అ. న. వెదురాకు. పుం. రెల్లు.

వంశపరంపర నం వి. ఆ. స్త్రీ. వంశక్రమము, వంగడమువరుస.

వంశపూరకము నం. వి అ. న. చెఱకువేరు.

వంశభోజ్యము నం. విఱ. (అ. అ. అ.) వంశపరంపరగా ననుభవింపవలసినది. తరతరములనుభవింపఁ దగ్గది.

వి. అ. న. వంశపరంపరగా వచ్చెడి యాస్తి.

వంశము నం, వి. అ. పుం. 1. వెదురు 2. అన్వయము, వంగడము. 3. అమ్ము, బాణము. 4. పిల్లనగ్రోవి. వాద్యభేదము. 5. సజాతి వస్తు సమూహము.

వంశరో(లో)చన నం. వి. ఆ. స్త్రీ. వంశ కర్పూర రోచన, వెదురుబియ్యము.

వంశవితతి నం. వి. ఈ. స్త్రీ. 1. వంశపరంపర. 2. వెదురుపొద.

వంశవృక్షము నం. వి. అ. పుం. వంశపరంపర,

వంశశర్కర నం. వి. ఆ, స్త్రీ. వంశక్షీరి, వెదురు బియ్యము.

వంశశలాక నం. వి. ఆ. స్త్రీ. 1. వెదురుచీల; వీణ క్రింది తుదను వేయఁబడు చిన్న వెదురుచీల. 2. ఆవురుగంటివేరు, ఉశీరము.

వంశాంకురము. నం. వి. అ. పుం. వెదురుమొలక, కరీరము.

వంశానుచరితము. నం. వి. అ. పుం. 1. వంశము యొక్కచరిత్రము. 2. పురాణములందు వర్ణింపఁబడు ప్రాచీనరాజవంశముల చరిత్రము.

వంశి నం. వి. ఈ. స్త్రీ. 1. పిల్లనగ్రోవి. 2. రక్త నాళము. 3. వెదురుబియ్యము. 4. పరిమాణ విశేషము. (క.) నాలుగు కర్షముల యెత్తు, (చ.) నాలుగు స్తోమముల పరిమాణము, 384 అంగుళముల పొడవుగల పరిమితి.

వంశిక నం. వి. అ. స్త్రీ. పిల్లనగ్రోవి.

వంశికము నం. విశ. (అ. ఆ. అ.) వంశసంబంధమైనది, వంశపరంపరగా వచ్చునది.

వి. అ. న. అగురుచెక్క.

వంశీధరుడు నం. వి. అ. పుం. 1. కృష్ణుఁడు. 2. పిల్లనగ్రోవి యూఁదువాఁడు.

వంశీధారి నం. వి. న్. పుం. – వంశీధరుడు.

వి. అ. న. అగురుచెక్క.

వంశ్యము నం. విశ. (అ. అ. అ.) 1. వెన్నుబద్దకు సంబంధించినది. 2. వెన్నెముకతోఁ గలసియున్నది. 3. సద్వంశమునకుఁ జెందినది. 4. వంశపరంపరకు సంబంధించినది.

వి. అ. పుం. 1. వాసము. 2. చేతియెముక, కాలి యెముక, 3. కనుపాప.

వంశ్యుఁడు నం. విశ. (అ. ఆ. అ.) సద్వంశమునఁ బుట్టినవాఁడు.

వి. అ. పుం. వంశస్థుడు, సంతతివాఁడు, 2. పూర్వుఁడు. 3, ఏడుతరముల వెనుక వాఁడును, ఏడుతరముల ముందువాఁడును నగు జ్ఞాతి.

వకవకలు–పికపికలు, పికాపికలు, పకాపకలు

వి. బ. 1. చెదరుటలు.

శ. ఒక మొగము గాక దివిజులు, తికమక గొని వైరులెల్ల దీకొని తమ్ముం, బకపక నగ వక వకలై, లుకలుకఁ బరువెత్తి రోడి లోఁగొను భీతిన్. భాగ. 3. 285. (శ. ర. పా.)

2. బ్రద్దలు, ముక్కలు.

ద్వి. ...నోరు శిరము, వకవకలై పోవ వాపోయి... ధర్మా. 1. ఖా. (శ. ర.)

సీ. కరికాండతుండద్రుఘనతాడనంబుల వకవకలై కృకాటికలు పగుల...రంగా. 3. 219

వకారుడు విశ. వగ్గు. (నామైక దేశగ్రహణము)

ఉ. మిన్నక యిట్లు భర్త తనమీఁద విరాళి వహింప కున్న నా,కన్నియ చూచి యా ముదివకా రునితోఁ బనియేమి నా కటం,చు న్నిరసించి పంచశరసుందరరూపుల జారవీరులన్, గ్రొన్నన వింటివాని మొనకుం గదియించెద నంచు నెంచుచున్. హంస. 3. 209.

వకాలతు వి. (హిం. వకాలత్.) న్యాయవాది, వకీలు.

సీ. ...వరుస బకీచిత్త వైకల్యుఁడైనను గడు దీర్ఘవత్తి వకాలతైన ... వేణు. శ. 46.

వకావకలు – పికపికలు, పికాపికలు, వకవకలు

వి. బ. 1. బ్రద్దలు.

మ. కకుబంతంబులు మాసె బ్రమోపె సకలా కాశావకాశంబులఁ, శకునంబుల్ శకునంబు లయ్యెఁ గులటాచంద్రాస్య కజ్జంబు కో,రక మయ్యెన్ రకమయ్యెఁ గైరవము చక్రశ్రేణి గుండెల్ వకా,వకలయ్యెఁ సెకలయ్యెఁ బాంధజనతాస్వాంతంబు లంతంతకున్. బహు. 3. 43.

2. చెదరుటలు.

సీ. ఘణి ఘణిల్లని పావకటక నిక్వణనముల్ వ్రతులధైర్యము వకావక లొనర్ప .... ఘటికా. 2. 213.

ఉ. ఆ నగినాశి నవ్వుటయు నంతట నా మహి మంబు తూలెనో, కాని వసుంధరాధిప వకా వకలై చెడిపోయె బ్రహ్మవి,జ్ఞానము వేద శాస్త్రసరన ప్రతిభావిభవంబు గానవి, దాృ నిపుణత్వముం దపము ధర్మవిధిజ్ఞతయుఁ వివేకముఁ. వరాహ. 1. 95.

సీ. క్రొవ్వాఁడికొమ్ములకొనల చిమ్మ సవలా హకసమూహము వకావకలు గాఁగ .... అని. 4. 35.

చ. దురితలవానుసారి భవదుఃఖకదంబము రామ నామభీ,కరతరహేతిచేఁ దెగి వకావకలై చనకుండ నేర్చునే. ... దశ. 81.

జ: వకావకలుసేయు.

వకావకలుసేయు న. క్రి. (వకావకలు చేయు.) బ్రద్దలుసేయు.

సీ. తనశతకోటి పర్వనితాంతమహిమ యంతిక నగంబుల వకావకలు సేయు ... వసు. 6. 45.

వకాసుకుట్టు వి. ఒకవిధమగు కుట్టుపని.

ఉ. పట్టుగుడారముల్ చికిలిబంగరువ్రాతల చిక్కు బీగపుం, బెట్టెలుఁ బచ్చరావలక పీటలు మేలిన కాసుకుట్టు మేల్కట్టులుఁ గ్రొత్తనెత్త పలకల్ తెరలుం బిక దారఁబారువా, పిల్లల గూండ్లుఁ గ్రొమ్మెఱుఁగుబొందెలుఁ గొందఱు తెచ్చి రయ్యెడన్. వాల్మీకి. 3. 84.

వకీలు వి. 1. న్యాయవాది.

సీ. ... వెంటనే కేలుమొగిడ్చి వకీలు చెప్పు. వేణు. శ, 16.

2. వాదము.

ఉ. ఏలనెజాలి సర్వజగదీశ్వరుఁడైన సురేశ్వరుండు ని, న్నేలఁ దలంచె మేలుగనవే వినవే యఱచేతి కబ్బులి, బ్బేలను బేలనుంబలె బలేపలుకం దొరకంటి వైన నీ, కీలువొకిం తెఱుంగుదు వకీలొనరింతు వికీలు వేటుకే. అహ. 3. 30.

వకులము సం. వి. అ. పుం. పొగడ (వృ. వి.)

వకోటము సం. వి. అ. పుం. వక్కుకొంగ, బకము. (త్రి. ని.)

వక్క వి. (సం. వల్కమ్) పూగఖండము, పోఁకచెక్క.

ద్వి. వక్కసేయని లేకివాఁడని నమ్ను, లెక్కసేయక కరాళించె నీరాజు... ద్వి. హరిశ్చ. ఉ. 1474. పం.

సీ. పెచ్చువాసన వక్కలిచ్చి చుట్టిన యాకు ముడుపు లీఁదివిరెడు నడపదాని ... ఉ. రా. 4. 223.

క. వక్కాకు.

వక్కణ(ము) — వక్కాణము, వి. (సం. వ్యాఖ్యానమ్. ప్రా. వక్ఖాణమ్.)

1. వ్యాఖ్యానము, వివరణము.

గీ. మఱియు నొకకొందరకు సుధామధుర వాక్య. సమితి భారత రామాయణములు దెలియ, వరుస వక్కణ మొనరించు వ్యాస శిష్యు, వాగ్విరాజితు నుగ్రశ్రవసునిఁ జూచి. రుక్మా. 1, 52.

గీ. పంచమపుఁ దంతి బయకాడు పట్టిమీట, గమ్మమనునాదమును గ్రమ్మకరణిఁ గాఁగ, వెలితిఁ బోనీక రసికులు వినుచు మెచ్చ, వక్కణలువెట్టి యేఁడ్చె నప్పణఁతి యిట్లు. పార్వ. 3. 57.

2. జాబునందు మొదట వ్రాయుపద్ధతి, మతలబు,

శా. వ్రాయుం గమ్మల వక్కణల్ వరుసనే పద్దెంబు లౌనట్లుగాఁ, జేయున్ సత్కృప బాంధవాప్తసుజన శ్రేణుల్ ప్రహర్షింపఁగా ... భోజసుతా. 1. 41.

గీ. తనయులును దాము రావలె ననచుఁ జాలు, మానుసలు దశరథరాజమౌళితోడఁ, దెలిపెడిదియను వక్కణ కలిగినట్టి, యుత్తరంబును వినిపింప నుత్సహించి. దశా. 7. 225.

3. జాబునందలి వృత్తాంతము.

గీ. ఇపుడు భవదీయ నందను నిటకుఁ బంపవలయు శీఘ్రమ్ముగ వివాహవైభవంబు, దనరు ననియున్న వక్కణ విని ప్రహర్ష, మలర మంత్రులతోడ నిట్లనియె నతఁడు. ఇందు. 5. 16.

వక్కణించు అ. క్రి. (√ వక్కణము) వచించు, పలుకు.

సీ. మ్రొక్కుదు నీ పాదములకు జిహ్వావీథి నీనామములు వక్కణింతు నెపుడు .... పాండు. 4. 92.

(శ. ర. పా. 'వక్కాణింతు' ముద్రి. పా)

వక్కరము విశే. (సం. వక్రమ్) వంకరైనది.

వి. వంకర (శ. ర.)

జ: వక్కరాలు, వక్కరించు.

వక్కరాలు వి. (వక్కరము+అలు) కుటిలబుద్ధి కలది, వంకరబుద్ధిగల యాఁడుది.

చ. .... అ, పెనుపరివక్కరాలు మొఱ పెట్టుచు నీడిగిలంగ నందలం, బున వడిఁ గట్టువైచికొని పొండని చెప్పె సుదేవుఁ డంతటన్. జై. భా 2. 111.

క. అని యచ్చటి పైకావలి, వెనురక్కసి వక్కరాండ్రఁ బిలిచి తినుం డి, వ్వనిత నిఁక రెండు నెల లగు, దనుకం జూచి యని చెప్పి దైత్యుడు పోయెన్. రామా. 6.171.

వక్కరించే - వక్కళించే (√ వక్కరము)

అ. క్రి. ప్రతిఘటించు, మాఱుమలయు.

సీ. కరికుంభముల మీఁదఁ గాలు ద్రవ్వుటగాక
జక్కవకవతోడ వక్కరించు... విక్ర. 8.44.

గీ. మృదులగోధూమసరులతో మేళవించి, వన్నె
కుచ్చుల పేరుతో వక్కరించి, పుష్పదుండు
భకంబులోఁ బొత్తువచ్చు, పడఁతి పాలిండ్ల
పైనొప్పు పసిఁడిపేరు. శివరా. 2.61.

ద్వి. వలదన్న మానవు వక్కరించెదవు... పండితా.
పురా. 116. పొ.

స. క్రి. విడుచు.

గీ. ఆత్మవంశపరంపరాయాతమైన, వైదికాచార
మార్గంబు వక్కరించి, యారజము రాచటిక
మును నలవరించి, నగరివీథులఁ జరియించుఁ
బ్రగడ సుతుడు. శివరా. 2. 90.

వక్కళము వి. ప్రతిఘటించుట, మాఱుమలయుట.

వ. .... వక్కళంబు గానీక .... ఉ. హరి. 3.64.

జ: వక్కళించే.

వక్కళించే - వక్కరించే అ. క్రి. (√ వక్కళము).
ప్రతిఘటించు, మాఱుమలయు.

సీ. చాలనిగ్గులుగుల్కు పాలఱెక్కల కుచ్చు వామ
కర్ణంబుతో వక్కళింప... క్రీడా. 1.223.

సీ. కరులతొండములసంగడి నిక్కు తాలాంకు వలుద
వాఁగటితోడ వక్కళింప... ఉ. హరి. 6 60.

వక్కాకు వి. వక్క + ఆకు. తాంబూలము.

క. వక్కాకిడి సద్భక్తిని, మ్రొక్కి కనుంగిటి
శకునములు చూడు వరుం, డెక్కార్యంబున
కేఁగెనో, యక్కార్యము లెసఁగ సఫలమౌనో
కావో. హంస. 4.53.

క. నీ కీవఱకెన్నఁడు వఁక్కాకున కీలేదు నిర్దయా
మతి నేలా, కోకొమ్మా యని పిడికెడు, రూక
లొడిం జల్లి యాతురుండై మఱియున్. శుక.
2. 25.

సీ. వేల్మివేల్పినచేత వెస నీకు వక్కాకు లిచ్చినఁ
గాదచే యిందువదన. శుక. 2. 476.

వక్కాణ వి. - వక్కాణము. (శ. ర.)

జ : వక్కాణించు.

వక్కాణము – వక్కణము, పక్కాణ.

వి. 1. జాబునందు వ్రాయఁబడు వృత్తాంతము.

క. దేవరయానతిఁ దప్పిన, యావివరం బేదియని
స్వహస్తలిఖితలేఖావాచికంబుఁ జూపిన, నా
వక్కాణంబుఁ జూచి యద్భుతపడఁగన్. జై. భా.
8. 89.

2. వైఖరి, రీతి.

క. చూపులవక్కాణంబున, నాపుష్పకరండకాఖ్యుఁ
డరుదెంచిన మా, యోపాయపుఁ గార్యస్థితి,
దీపించినఁ బరిణమించి తిలకించి మదిన్. విక్ర.
8. 26.

వక్కాణించే స. క్రి. (√ వక్కాణ). 1. వ్యాఖ్యా
నముచేయు, వివరించి చెప్పు.

గీ. పట్టియేదర్శనంబైనఁ బ్రతిభకలిమి, పలసినట్లు
పక్కాణింప వచ్చియుండు. నైష. 7. 73.

శా. గంధర్వోపనిషద్రహస్యములు వక్కాణింతు
రాలాప సంబంధప్రస్ఫుటఝుంటఝుంట పద
గుంభస్థాపవర్గావళీ, సంధానక్రమ దివ్య మంత్ర
కములన్ సాయాహ్నకాలంబులన్, గంధర్వా
ప్సరసల్ పురోపవనికాకల్పద్రుమచ్ఛాయలన్.
భీమ. 1. 90.

2. వచించు, చెప్పు.

మ. బలుమీసల్ వడిఁగొల్పుచున్ బిగువుతోఁ
బౌలస్త్యుఁ డేమంటివో, వలసల్ దీసెనె యూర్ధ్వ
లోకములు దేవర్షీంద్రంయులైన నందులకేఁగం
బనియేమి శౌర్యమున నన్నుం దాఁకి పోరాఁ
డఁగాఁ, గలవా డెక్కడ నుండు నిక్కముగ
వక్కాణింపవే నావుడున్. ఉ. రా. 5. 200.

3. ప్రకటించు.

వ. .... దాని దేవలోకంబునందు వక్కాణింప
నారదుం బనిచె... భార. ఆది. 1. 36.

సీ. పరమార్థతత్త్వానుభవము వక్కాణించు సమధిక
బ్రహ్మవర్చసమువాని ... కృ. శకుం. 3. 73.

4. స్తుతించు, వర్ణించు.

మ. కవులం బంకజగర్భసన్నిభుల వక్కాణింతు
వల్మీకసంభవునిన్ వ్యాసునిఁ గాళిదాసు
బిలహణున్ బాణున్ మయూరున్ శుకున్. జై. భా.
1. 6.

సీ. శాకపాకంబులచవులు వక్కాణించుగతి గంకణం
బులు గల్లుమనఁగ... పారి. 2. 19.

వక్కి విఱ. బక్క, కృశము. (శ. ర.)
జ: వక్కికట్టె.

వక్కికట్టె(ట్టియ) విఱ. (వక్కి+కట్టె) బక్కటిల్లిన వాఁడు, కృశుఁడు. (శ. ర.)

వక్కు[1] – వగ్గు[1]. అ. క్రి. 1. లోఁబడు, అధీనుఁడగు.
క. .... నీ, దిక్కెఱిఁగిన దృఢభక్తుడు, వక్కం
డెవ్వరికిఁ గార్యభారమున శివా. శివ. సా.163.
2. బక్కటిల్లు, కృశించు.
ఆ. మునిఁగి మునిఁగి మునిఁగి ముద్దయై ముద్దయై,
వనరి వనరి వనరి వక్కివక్కి, తిరిగి తిరిగి తిరిగి
దిమ్మరై యుండును. వేమ. 2. 413.

వక్కు[2] – వగ్గు[2]. వి. (సం. బకః) ఒకజాతి కొంగ.
గీ. బకము విలసిల్లు వారణపక్కి వక్కు, వగ్గ
టంచన... అం, భా. 2.93.

వక్కుపులుఁగు వి. వక్కుకొంగ. బకము. (శ. ర.)

వక్త నం. విఱ. (ఋ. త్రి. ఋ.) 1. మాటలాడెడు వాఁడు; చక్కఁగా మాట్లాడువాఁడు. 2. వాగ్ధాటి గలవాడు 3. బోధించువాఁడు, బోధకుఁడు.

వక్తవ్యత నం వి. స్త్రీ. ఆ. నింద, అపవాదము. నిందింపఁదగియుండుట.

వక్తవ్యత్వము నం. వి. అ. న. – వక్తవ్యత.

వక్తవ్యము నం. విఱ. (అ. ఆ. అ.) 1. చెప్పదగినది, పలుకఁదగినది; ప్రకటింపఁదగినది. 2. నింద్యమైనది, నిందింపదగినది. 3. నీచమైనది, కుత్సితము. 4. ఉత్తరవాది, పూచీపడినది. 5. దుష్టము, చెడ్డది.
వి. అ. న. 1. పలుకుట, పలుకు, మాట. 2. శాసనము, రాజాజ్ఞ. 3. నింద, దూఱు.

వక్త్రఖురము నం. వి. అ. పుం. దంతము, పల్లు.

వక్త్రజము నం. వి. అ. పుం. నోటఁబుట్టినది. పల్లు, దంతము.

వక్త్రజుఁడు నం. వి. అ. పుం. బ్రహ్మముఖమునఁ బుట్టినవాడు. బ్రాహ్మణుడు.

వక్త్రతుండుఁడు నం. వి. అ. పుం. గణపతి, విఘ్నేశ్వరుఁడు.

వక్త్రదలము నం. వి. అ. న. అంగుడు.

వక్త్రభేది నం. విఱ. (న్. నీ. న్.) 1. తీవ్రమైనది. కారముగలది. 2. చేఁదైనది.
వి. న్. పుం. చేఁదు, తిక్తరసము.

వక్త్రము నం. వి. అ. న. 1. నోరు. 2. ముఖము. మోము. 3. పంది మొదలగువాని ముట్టె. 4. పిట్ట ముక్కు. 5. ప్రారంభము, మొదలు. 6. అమ్ము మొన 7. నీరుపోవుగొట్టము. 8. ఒక విధమైన వస్త్రము. 9. అనుష్టుప్పుతో సమానమైన యొక ఛందస్సు, ఛందోభేదము. 10. (గణిత) శ్రేఢులలో మొదటిది. (చూ. శ్రేఢి.)

వక్త్రరంధ్రము నం. వి. అ. న. ముఖద్వారము.

వక్త్రవాసము నం. వి. అ. పుం. 1. నారంగము. నారింజ (వృ. వి.) 2. ముఖమువాసన.

వక్త్రశోధనము నం. వి. అ. న. 1. నోరుశుభ్రపరచుట. 2. తాంబూలాదికము 3. నిమ్మకాయ; దబ్బకాయ.

వక్త్రశోధి నం. వి. న్. న. 1. తాంబూలము మొదలగునవి. 2. దబ్బకాయ; నిమ్మకాయ. పుం. దబ్బచెట్టు; నిమ్మచెట్టు.

వక్త్రాస్రవము నం. వి. అ. పుం. అధరరసము (త్రి. ని.)

వక్రకంటకము నం. వి. అ, పుం. 1. ఖదిర వృక్షము. చంద్రచెట్టు, బదరీ వృక్షము. (రా. ని.)

వక్రఖడ్గము నం. వి. అ. పుం. మిక్కిలి వెనుకకు వంగిన మొనగల పట్టాకత్తి. వంపుకత్తి.

వక్రగతి నం. విఱ. ఇ. 1. వంకరగా బోవునది. వంకరయైన గమనముగలది. 2. మోసముచేయునది.
వి. ఇ. స్త్రీ. వంకరనడక, చుట్టునడక.

వక్రగ్రీవము నం. వి. అ. పుం. వంకరమెడ గలది- ఉష్ట్రము. ఒంటె. (త్రి.ని.)

వక్రచంచువు నం. వి. ఉ. పుం. వంకర ముక్కుగలది శుకము, చిలుక.

వక్రత నం. వి. ఆ. స్త్రీ. 2. వంకర. 2. అంగారకాదిగ్రహముల వక్రగతి, వెనుకకు నడచుట. 3. తప్పిపోవుట. 4. వంకరబుద్ధి, కుటిలస్వభావము.

వక్రతుండము. నం వి. అ. పుం. శుకము, చిలుక.

వక్రతుండుఁడు నం. వి. అ. పుం. విఘ్నేశుడు, గణపతి.

వక్రత్వము నం. వి. అ. న. – వక్రత.

వక్రదంష్ట్రము సం. వి. అ. పుం. వరాహము, అడవి పంది.

వక్రదృష్టి సం విశే. ఇ. 1. మెల్లకన్ను గలవాఁడు, వంకరచూపు గలవాడు. 2. చెడుదృష్టిగలవాడు. 3. సహనము లేనివాడు, చూపోపనివాడు.

వి. ఇ. స్త్రీ. మెల్లచూపు, వంకరచూపు.

వక్రనాసికము సం. వి. అ. పుం. గుడ్లగూబ, ఉలూకము.

వక్రపుచ్ఛ (చ్ఛిక)ము సం వి. అ. పుం. కుక్క. (త్రి. ని.)

వక్రపుష్పము సం. వి. అ. పుం. పలాశము. మోదుగుచెట్టు.

వక్రమము సం. వి.అ. పుం. అవక్రమము. క్రిందికి దిగుట.

వక్రము సం. విశే. (అ. ఆ. అ.) 1. వంకరయైనది. 2. చుట్టు తిరిగినది. 3. చుట్టుకొన్నది. 4. మర్యాద లేనిది, అనార్జవము. 5. క్రూరము.

వి. అ. పుం. 1. అంగారక గ్రహము. 2. శని గ్రహము.

న. 1. ఏటివంపు. 2. గ్రహముల వక్రగమనము.

వక్రయము - అవక్రయము 1. వెల. 2. అద్దె. 3. అద్దెకిచ్చుట. 4. రాజునకిచ్చుపన్ను. 5. కూలి; జీతము.

వక్రవక్త్రము సం. వి. అ. పుం. అడవిపంది. వరాహము.

వక్రాంగము సం. వి. అ. న. వంకరదేహము. వంకరయవయవము.

పుం. 1. బాతు. 2. రాజహంస, రాయంచె 3. సర్పము.

విశే. (ఆ. ఆ. ఈ. అ.) వంకర యవయవములు గలది.

వక్రాంగి సం.వి. ఈ. స్త్రీ. కటుకరోహిణి (వృ. వి.) (శ. ర.).

వక్రి సం. విశే. (న్. జీ. న్.) 1. వంకరయైనది. వంపుగలది.

2. వెనుకకు నడచునది. (కుజాదిగ్రహము.)

వి. (న్.) పుం. జైనుడు.

విశే. (ఇ) 1. సందిగ్ధముగా మాటలాడువాడు. 2. అసత్యము చెప్పువాడు.

వక్రించే సం. అ. క్రి. 1. వెనుకకు నడచు, మఱలు.

ద్వి. వక్రించె గుళికసంభవ రాహువిపుడు... ద్వి, హరిశ్చ. ఉ. 859. పం,

ఆ. నెఱయ గురుడు రోహిణీమధ్యమున నుండి, వక్రయుక్తుడైన వాన లేదు, వాయుతారలందు వక్రించి నిలిచిన, వారిమయముచేయు వసుధ యెల్ల. సస్యానందము. 4. 16. పా.

2. ప్రతిఘటించు, మార్కొను.

మ. ధరణీమండలి నెందునుం దొడరి దోర్దర్పోద్ధతిం గ్రాలు భూవరులం బల్వుర నుక్కడంచితి గడున్ వశ్యాత్ములై వారు నా, కరిగా నాత్మధనావళుల్ వరుసబ్రత్యబ్దంబు నర్పింతు రె, వ్వరు నన్మత్పటువిక్రమస్ఫురణకున్ వక్రింప రెక్కాలమున్. హరి. ఉ. 6. 89.

వక్రితము సం.విశే. (అ. ఆ. అ.) వంకరగాఁ జేయబడినది, వంపబడినది.

వక్రిమ(ము) సం. వి. న్. పుం. 1. వంకర, వంపు 2. రెండర్థము లగునట్లు చెప్పుట, సందిగ్ధముగా జెప్పుట. 3. కాపట్యము, వంచన. 4. డొంక తిరుగుడు.

వక్రుడు సం. వి. అ. పుం. 1. అంగారకుడు 2. శనైశ్చరుడు. (శ. ర.)

విశే. 1. వంకరయినవాడు. 2. క్రూరమైనవాడు.

వక్రోక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ఒకానొక అర్థాలంకారము.

శ్లో. వక్రోక్తిః శ్లేష కాకుభ్యా మపరార్థప్రకల్పనమ్. చంద్రాలోకము.

2. సందిగ్ధముగాఁ జెప్పుట, సూచన. 3. అపహాస్యము. వేళాకోళము.

వక్రోష్ఠి సం. వి. ఇ, స్త్రీ. చిఱునవ్వు.

వక్రోష్ఠిక సం. వి. ఆ. స్త్రీ. – వక్రోష్ఠి.

వక్షణ సం. వి. ఆ. స్త్రీ. 1. కుక్షి, కడుపు, జీర్ణకోశము. 2. పార్శ్వము, ప్రక్క. 3. నదీగర్భము, 4. నది, ఏఱు.

వక్షణము సం. వి. అ. న. 1. వక్షస్సు, ఱొమ్ము. 2. విశ్రాంతి, అలసట దీర్చుకొనుట 3. అగ్ని.

వక్షము(స) సం. వి. స్. న. ఱొమ్ము, హృదయము.

పుం. వృషభము, ఎద్దు, (విల్యమ్సు.)

వక్షోజము సం. వి. అ. పుం. కుచము, చన్ను.

వక్షోరుహము సం. వి. అ. పుం. - వక్షోజము,

వగ వి. (√ వగచు.) 1. దుఃఖము.

సీ. కుందంగ నడలుట మందబుద్ధిత్వంబు వగఁ గీడు మానునే వలవ దబల... భార. శాం 1. 118.

ఆ. కాలకల్పుఁడైన కౌశికుఁ డేతెంచి, శిశిరవారి వారి సేన దేర్చి, యేల నేలఁ బడఁగి లేలెమ్ము నృప యీగ, రాని యప్పు వగల నీవకున్నె. మార్కం. 1. 204.

గీ. పెక్కువగల లొందెద వదేమి బిసరుహాప్త, చిన్న పోయెద వదియేమి శీతకిరణ.... దశా. 2. 75.

ఉ. రోదన మాచరించు వగఁ గ్రోధమనోభవ కామ లోభమో, హాదుల గూడి తీరములయం దఘ ముల్.... కాశీ. 5. 43,

2. సంతాపము.

సీ. ...నారదుఁగని భక్తితోడ, మ్రొక్కిన మమ్ము నమ్మని సూచి యుల్లేల వగఁబొంది కందిన వార లనియు, నడిఁగి... భార. ఆది. 8. 161.

3. వలవంత.

క. ఆ తనువుల వేరుగదా, నాతులు మఱికాక కలిగినన్ వగ తిర్యగ్జాతికి నీజాతికిఁ గల, యీ తీవ్రత గలదె.... ఆము. 5. 42.

4. శోకము.

ఆ. వలస బెదర నృపతి కలఁగక ప్రజవగ, లార్పఁ బనిచి... ఆము. 3. 72.

క. ఇది నాకయ్యెం గాఁగల, యదియై యను గాథ నిశ్చయం బెవ్వనికె,మ్మదిఁ గలుగు నుబ్బు వగ సం,పద యాపద గలుగ వట్టి పుణ్యున కింద్రా. భార. శాం. 4. 414.

5. ఆలోచన, తలఁపు.

క. వరపుళ్లఁ గలసి తనయులు, పరువడిఁ దుడు వంగఁ గృష్ణఁ బనుచు వగన్ భా.సురరాజ్యదర్ప మొప్ప వి,దురుఁ జెచ్చెరఁ బంచె దానిఁ దోడ్కొని తేరన్. భార. సభా. 2. 200.

6. అభిలాష.

ఉ. వారలఁ జూచి కేశవుడు వచ్చినకార్యము సెప్పఁ డన్న న,క్కౌరవనాథుఁడిట్లనియెఁ గయ్యము సేయువగన్ సహాయముం,గోరి భవత్సకాశము నకుం జనుదెంచితి... భార. ఉద్యో. 1. 69.

7. విలాసము.

చ. గగనము దాఁకి చిత్రగతకావవసంహతిఁ బొల్చు హర్మ్యముల్,నగములు సావి యూఁగిన మనంబులఁ బూర్ణసరోవరంబులన్, వగ జలకేళి సల్పనని వచ్చి యెఱింగి వియచ్చరాంగనల్, మగుడుట చూచి నవ్వుదురు మాడువులందు రమించు దంపతుల్. కు. సం. 7. 948.

8. ఉపాయము.

క. ఏవంక మనము సీతా,దేవిని వెదుకఁదగు నెవ్విధిన్ ఖలుని దశ, గ్రీవు వధింపుద మీవగ, యేవగ మాన్పెదవు తెలుపు మిపు డినతనయా. రామా. 5. 286.

9. విధానము.

సీ. మును ధాత కల్పాంతమున నిద్రదెలిసి లోక వినిర్మితికి వగ గానలేక, సంతుబ్ధుఁడైన రజస్త మోగుణము లుద్రేకంబుఁజూపె.... వరాహ. 7. 36.

10. గతి, దిక్కు.

క. వెలయాలివలపు గడు కో,వెలకున్ వగ లేక వాఁడు వెసఁ జీకటులన్, గలవారియిండ్లఁ జెలులకుఁ, గలవారపుసొమ్ము వెరఁజి గైకొనఁ జొచ్చెన్. శేష. 4. (శ. ర.)

11. విధము.

క. అవ్వల నొకనికి మీదుఁగ, జవ్వన మిటు గట్టి యున్న జలజేక్షణతో, నెవ్వగఁ బలుకులు పలికిన, నెవ్వగయే కాని చేరనేరవు కోర్కెల్. కువల. 3. 39.

క. తోఁచినవగ రచియించెదఁ, దోఁచనిచోఁ జలువ గట్టుదొర తోడై వ్యా,యాఁచ కనె యాన తియ్యగఁ, దోఁచ దసాధ్యంబు కవన ధోరణి పట్లన్. ప్రబంధ. 2. 25.

12. రకము.

ఉ. మైనపుటంటు పల్వగల మచ్చులచా లొరగల్లు కట్టెలున్. శుక 1 421.

13. రసము, రుచి.

తే. ఉప్పనైనట్టి చక్కెరలప్పలీడె, చేఁదువగ గల యమృతంపుఁజెలమ యెనయె, పుల్లనుండెడు తేనెకరుళ్ళు సరియె, వనిత కడుఁ దియ్యనౌ నీదు వాతెఱకును. సారంగ. 2. 206.

14. వర్ణము, గుంపు.

వ. ... ఒక్కవగ ఘంటాకర్ణమహోదరులును... కాశీ, 6. 35.

15. ఒద్ద, దగ్గఱ.

ఉ. ...ఈ, ముద్దియ నాదుకోడలిట ముందట నావగ నెమ్మినుండనీ. హర. 1. 9.

16. యోగ్యత.

ద్వి. వగదప్పి మృతిఁబొందు వారికి రాజ, మొగి సముద్రము చూడ మోకాలిబంటి ... ద్వి. శ. సా. 1. 857. పం.

17. శక్తి. సామర్థ్యము.

సీ పందెమొగ్గినఁగూడఁ బగఱగెల్చు కటారి యిది దీనివగ నిశ్చయింపఁగలిగె... కువల. 2. 45.

విశ. విలక్షణము, ఒకవిధమైనది.

క. ... పురిన్, దగఁ గోటకొనలఁ గట్టిన, వగ జిగిము త్తెముల చందువాచందమునన్. అని. 1. 57.

వగకత్తె విశ. (వగ+కత్తె) విలాసిని, (శ. ర.)

వగకాడు విశ. (వగ+కాడు) 1. విలాసవంతుఁడు.

ఉ. ...తారయే, కాంతుని పజ్జమాని వగకాఁడగు చంద్రుని దక్కనేల... దశా. 7. 83.

క. ఎన్నడోకద వగకాని కింపుమెఱయఁ, గంతు కేళిని వింతలు గానుపించి, హావును చెల్లింతు... అహల్యా. 3. 52.

చ. ...చూచుచున్, గదియఁగఁ గొంకు వీథివగకాఁ డెవఁడైన మెలంగెనేనియున్.... ఉ. హరిశ్చ. 4. 17.

2. వల్లభుడు.

ఆ. ఇరులగొంగ తమ్మివిరిబోఁడి వగకాఁడు, ప్రొద్దు తూర్పుమలను బొడమె నపుడు. నీలా. 3. 45.

వగచే అ. క్రి. 1. దుఃఖించు.

సీ. శుభలక్షణాఁగి యీ సుందరి సైరంధ్రియగు చెట్లొకోయని వగచువారు.... భార. విరా. 2. 146.

గీ. చెన్నుదఱిగిన సొగసుతో విన్ననైన, దేనయానఁ గనుంగొని తెగచి వగచి.... యయా. 3. 83.

2. ఏడ్చు, విలపించు.

ఆ. ఎఱిఁగి నాకుఁ జెప్పు మిదియేమి యెవ్వరి, వలన నింత యయ్యె వగవనేల. భార. ఆది. 6. 243.

గీ. ఇంక నెవ్వరి వేఁడుదు నేది దిక్కు, హో విధీ యెంతచేసితి వనుచు వగచి.... దశా. 2.48.

క. కీనాశునిసమ్ముఖమునఁ, దా నూనివ ప్రతినఁ దలఁచి దశరథసూనుం, డాననము వంచి ధైర్యవి,హీనుండై దీనవృత్తి నిట్లని వగచెన్. ఉ. రా. 8. 213.

3. పశ్చాత్తాపపడు.

తరలము. వగవనేటికి నింకనైనను వారలం బిలి పించి యీ, జగతి నెప్పటియట్ల యేలుచు... భార. సభా. 2. 314.

క. మదిమఱపునఁ జాపము తన, కొదవుటయును బిదప వగచి యొకసగమును నే, నిదినేయ నింక ననియెడు, నుది పెఱ సగమునుగ నరుఁడు మలపు నఘంబున్. భార. ఆర. 5. 41.

చ. వగవకు మీయఘంబు చన వాసవ వైష్ణవ యాగ మంచితం,బుగ నొనరింపు.... ఉ. రా. 4. 34.

4. సంశయించు, సందేహపడు.

చ. వగవక మాకు నేపురకు వారిజలోచనఁ గృష్ణ నీఁదగున్... భార. ఆది. 7. 250.

స. క్రి. 1. భావించు.

క. ... నీ, వారకములుగాఁగ మమ్ము వగవుము బుద్ధిన్... భార. ఆది. 3. 152,

గీ. అన్ను డాజంత పలుకు వాక్యంబులెల్ల, మనము లోపల నిక్కంబు లనుచు వగచి. విప్ర. 3. 8.

2. తలఁచు, తలపెట్టు.

క. తనవగచిన కార్యము దొర, కొనుటకు ధృతరాష్ట్రపుత్రకుఁడు పొంగి... భార. ఆది. 6. 137..

3. ఆలోచించు.

సీ. .... అసుర, గీ. వలను సూడ కొండు వగవక యెప్పటి, యట్ల కుడుచుచున్న నలిగి బకుఁడు భార. అది. 6. 292.

చ. వగవఁక నద్రిరాజు హిమవంతుడు తండ్రి... కు. సం. 7. 852.

క. తగువరుని బిలిచి కన్యకఁ, దగినయలంకారమిచ్చి ధారాపూర్వం, బుగఁ బెండ్లి సేయుటయు నిది, వగవఁగ బ్రాహ్మంబనెడి వివాహం బయ్యెన్. విజ్ఞా. ఆచా. 95.

4. విమర్శించు, పరిశీలించు.

క. అగు దేశకాలబలయుత, ముగఁ జేసిన పౌరవర్గ ములు మోఅకులై, తెగఁబాటి తమ్ము నెదిరిని, వగవక తొడరుటలఁ గీడు వర్తిల్లుఁ దుదిన్. భార. విరా. 4. 208.

క. తగు నిది తగదని యెదలో, వగవక సాధులకుఁ బేదవారల కెగ్గుల్... భార. ఆది. 1. 85.

జ ; వగ, వగకత్తె, వగకాఁడు, వగదెంచు, వగదెగు, వగపించు, వగపు, వగలాఁడి, వగలాఁడు.

వగదెంచు న. క్రి. (√ వగదెగు) పరిష్కరించు, నిర్ణయించు.

చ. పరుఁ డిపుడే వధూటిఁ జెఱపెట్టిన వాని వధించి సాధ్వి యీ, తరుణి యటంచుఁ జేకొనుట ధర్మువుగా వగదెంచె రాఘవేశ్వరుఁడు... ఉ. రా. 6. 211 (శ. ర. పా.)

క. అని రట్టు సేయ నచ్చటి, జనములు పొమ్మియ కునికి చన దని వగదెంచిన దానిఁ దోడుకొని పో, యె నంత డింటికిని రొక్క మిచ్చెదననుచున్. శుక. 3. 41.

వగదెగు అ. క్రి. (వగ + తెగు) పరిష్కృతమగు, నిర్ణీతమగు. (శ. ర. ప్రౌ.)

వగపించు స. క్రి. (√ వగచు.) 1. ఏడిపించు, విలపింపఁజేయు.

వ. ... వనాంతసఖులగు కిన్నరరాజకన్యల వగపించుచు...

2. దుఃఖింపఁజేయు.

గీ. వృద్ధవేశ్యల వగపింతు రుద్ధతప్ర, వర్తులగు ధూర్తవిటులు దుర్వారనటులు. వైజ. 3. 72.

వగపు వి. (√ వగచు.) 1. దుఃఖము, వగ.

క. వగపుణ్యగతికి మూలమె, వగపెల్లవిధముల నుడుగవలయు నరేంద్రా. భార. స్త్రీ. 1. 20.

ఉ. ... దైవమె యిట్లు చేసివన్, విన్నఁదనంబుఁ జెందఁ దగునే వగపేటికిఁ బామరుండవే, యన్నగలంకదేఱె నతఁ డర్కకులేశ్వర వారిమాటలన్. ఉ. రా. 2. 208.

2. శోకము.

క. జననీజనకులును సుహృజ్జనులును దెగునపుడు గావఁజనమి తెలియదే, ధనములు వారలకంటెనె, మనుజేశ్వర వగపు వాని మగిడించునొకో. భార. శాం. 3. 29.

3. కీడు.

ఉ. ఈ కరుణాకటాక్షు మొకయించుక నాపయి నిల్పి యున్నచో, నేకడ మేలుగాక వగపేటికిఁ గల్గెడు దానవేంద్ర... దశా. 2. 127.

4. విధము.

వ. ... ఊడిగంపుచేడియలు బలువగపులఁ దన్నూరడింపుచు మరందంబు లాను మిళిందబృందంబుల యందంబున విరిపడుపునం బొలులు పెన్నెరులు సందెల్లం బట్టి... మృ. వి. 2. 84.

వగరము - వగరు వి. (వగర్చు) వగరుపు, శ్వాసరోగము.

చ. పలుకనిమోముఁ దొట్రుపడుపాదములున్ వగరంపుటూర్పులన్, వళవలనైన దంతములు వంగిన మేను వణంకు మస్తమున్, నిలుపఁగరాని యుక్కిసయు నెమ్మోయి నెక్కొను దప్పి పెంపుఁ జే, వెలుఁగునఁ జూచు చూపుఁగల వృద్ధమహీసురుఁ డమ్మహీశ్వరున్... విక్ర. 2. 155.

వగరించు అ. క్రి. (√ వగరు.) వగర్చు, నిట్టూర్చు.

సీ. వేఁటకుక్కలుడస్సి వివృతాస్యములు నిల్పి వగరించుచున్నవి దగలుదొట్టి .... పి. శకుం. 1. 123.

వగరు - వగరము వి. శ్వాసరోగము, ఉబ్బసము; శ్వాసము.

క. ... వళీ, పలితంబు లయ్యె వగరును, దలయేరును నుక్కిసయును దలకొనుదెంచెన్. భార. ఆది. 3. 191.

ఆ. వగరు పుట్టె నంతఁ బెగలె దంతంబులు, ముక్కిసయును దగ్గు బిక్కటిల్లె, శిరసునొవ్వఁ దొడగెఁ జెదరె మనం బంతఁ, గడిదియైన ముప్పుకాలమునకు. భాగ. 6. 61.

చ. అటఁ బరదేశికుల్ ... దప్పినోషసం, పుటముల్లు

వాడఁగా వగరు పుట్టఁగవచ్చిరి వెచ్చనూర్చు చున్. ... ద్వా. 11. 10.

వ. ... ఏచినమహాతపోష్ణంబునం దృష్ణపొడమి దగ నిగుడ వగరడరి ... తూలు కాలేయ కమ్మల ... మనుచ. 4. 60.

వగరుపు(ర్పు) వి. (√ వగరుచే). 1. శ్వాసము.

సీ. రెండు రోఁజు వగర్పు రొప్పున శ్వాసమో ... ఆం. భా. 2. 127.

2. శ్వాసరోగము. (శ. ర.)

వగర్చు(రుచే) అ. క్రి. నిట్టూరుచు.

ఉ. కొమ్మ మెఱుంగుఁజన్నుఁగవకొత్తలల భిన్నము లైన యాత్మకుం,భమ్ములఁ జూచియా సతి సొబంగుఁ దొడల్ దొడరన్ వగర్చు హ,స్తమ్ములఁజూచి తన్మృదుపదమ్ములు పుష్కరమూన వ్రాలు నాఁగమ్ములఁ బోవ బాల గజగామినియ న్విరుదంబుఁ గైకొనెన్.... కృ. శకుం. 2. 16.

చ. అనుజునిఁ జూడ శోకము దశాననుఁజూడ వగర్చురోషముం, బెనఁగొన రామభూవిభుఁడు పేర్చి ... దశా. 7. 146.

జ: వగరము, వగరించు, వగరు, వగరుపు.

వగలాఁడి వి. (వగలు + ఆఁడి) విలాసములుగల యాఁడుది, విలాసవతి, ఒయారి.

సీ. వగలాఁడి యిచట సువర్ణము ల్గలుగునే ... ఉ. రా. 1. 72.

ఉ ఏవగఁ బోచిన న్విడువ దీ వగలాఁడి బలారె ... శశాం. 3. 75.

గీ. ఎఱుక వగలాఁడి కోరినవెల్ల నొసఁగి, ... శుక. 1. 111.

ద్వి. వగలాఁడి బహుమాయవాద మూహించి, వగడంపుఁ గంబంబు పట్టుక లేచి ... ద్వి. శ. సా. 1. 39, పొ. 15. పం.

వగలాఁడు వి. (√ వగ) విలాసములుగల పురుషుఁడు. (వా.) విణ. వగకాఁడు. (శ. ర.)

వగవగ వి. (ఇది "వగ"కు ఆమ్రేడిత రూపము.) పలువిధములు, రకరకములు.

సీ. వగవగ కూరలు వరుగు లప్పడములు నొలుపుఁ బప్పునుమించు టోగిరములు ... ఉ. రా. 6. 121.

విణ. రకరకములుగల, పెక్కురకముల.

సీ. .... క్రొత్త, రంగుల అవికెలు బంగారుఁ బూఁగొప్పు సవరముల్ వగవగ సన్నచీర,

గీ. అద్దముల్ పరిమళములు నాదిగాఁగ ... దశా. 6. 34.

వగాహము సం. వి. అ. పుం. — అవగాహము.

వగ్గము వి. (సం. వర్గః=ఋగ్వేదము నందలి యధ్యాయముయొక్క యొకభాగము – ఆ. ని.) వేదభాగము.

మ. పిగ దువ్వన్ ముడివైచు దువ్వ మఱియుం జేఁదోయి బిట్టెత్తుచున్, బిగియ న్నిక్కుచుఁ బెక్కుచేష్ట లొలయన్ బిట్టావలించున్ నభా, గ్రగతిం జీరి తటుక్కునం బయిఁబడన్ ఘర్మాంబువుల్ చిమ్ముచున్, వగగా వగ్గము నుగ్గడించు ఘనరావస్ఫూర్తి కంఠధ్వనిన్...ఘటికా. 2. 30.

వగ్గు[1]-వక్కు[1] అ. క్రి. బక్కటిల్లు, కృశించు. (శ. ర.)

విణ. బక్కటిల్లినవాఁడు, కృశుఁడు; బక్కటిల్లినది, కృశము.

గీ. ఉగ్గడించి మమ్ము నొంటివగ్గులఁ గనుం, గొనుము వంత దీర్పు మనియె నధిప.... భార. అశ్వ. 1. 6.

చ. లలన యొకర్తు వగ్గుకృకలాసముఁ జేరఁగఁ దెచ్చి వంచనన్, వలునకుఁ గుంచెవట్టు నెలనాఁగ పదద్వయమధ్యమంబునన్, నిలిపిన... నైష. 6. 111.

క. జననాథ యేమిచెప్పుదుఁ, గనలుచు నవ్వగ్గుతపసి కటము లదరఁగాఁ, దనచేతి నాగబెత్తముఁ, గొని పసరముఁ గొట్టినట్టు గొట్టె నదయుఁడై. మనుచ. 4. 85.

సీ. ... ఓసిచెల్లి యిమ్ముసలివగ్గు, నీకుఁ దోడై వచ్చునో కలదో మఱియేమైన ననుచు ... కళా. 3. 127.

జ: వగ్గుఁదనము, వగ్గుపడు.

వగ్గు[2]-వక్కు[2] వి. (సం. బకః.) 1. ఒకజాతి కొంగ.

తే. బకము విలసిల్లు నారణపక్కి వక్కు, వగ్గ టంచన ... ఆం. భా. 2. 93.

వగ్గుఁదనము వి. (వగ్గు[1]+తనము) కృశత్వము, బక్కటిల్లుట.

ఉ. వగ్గుఁదనంబునం జనెడు వాయుసుతుం గని నీవు నవ్వినన్, భగ్గునమండి నన్నుఁగని పల్కె నతం డతిరూక్షవీక్షణన్.... సమీర. 2. 21.

వగ్గువడు అ. క్రి. (వగ్గు[1]+పడు స్వార్థమున.) వగగు, బక్కటిల్లు, కృశించు.

వ. ... జిగిదెగి బిగి వదలి స్రగ్గి వగ్గువడి తరంగితాయమానంబైన సర్వాంగీణ చర్మంబును. కవిక. 5. 110.

వగ్గెర వి. వల.

క. పులుఁగులఁ బిముఁగుకిరాతుఁడు, వలఁదపులఁగఁ దిగిచి తగ్గి వగ్గెరపగ్గం, బలఘుతరకీలమున నం, వలనముఁ గావింపుచుండె వలసిన భంగిన్... వేం. పంచ. 2. 12.

వగ్రహము నం. వి. అ. పుం. అవగ్రహము.

వచ నం. వి. ఆ. స్త్రీ. 1. మనుష్యునివలె మాటలాడెడి పక్షివిశేషము, ఒకజాతి పిట్ట. 2. పరిమళముగల యోషధివిశేషము, వస. (వ్య. వి.

వచనకరుఁడు నం. విశ. (అ. ఈ. అ.) విధేయుఁడు, పనిచినదానిని చేయువాఁడు.

వి. అ. పుం. సూత్రకారుఁడు. ధర్మనిబంధన గ్రంథ కర్త.

వచనకారి నం. విశ. (న్. జీ. న్.)—వచనకరుఁడు.

వచనగ్రాహి నం. విశ. (న్. జీ. న్.) విధేయుఁడు, ఆజ్ఞాప్రకారము చేయువాఁడు.

వచనమాత్రము నం. వి. అ. న. మాటమాత్రము, నిరాధారవాక్యము.

వచనము నం. వి. అ. న. 1. కథనము, చెప్పుట. 2. మాట, పలుకు; వాక్యము. 3. అవృత్తిచేయుట. 4. సిద్ధాంతము.
(శాస్త్రవచనము, శ్రుతివచనము, స్మృతివచనము మొ.) 5. ఆజ్ఞ.

క. నావచనమున నపత్యముఁ గావించును గుంతి నీకుఁ గడునెయ్యముతోన్ ... భార. ఆది. 5. 181.

క. వసునిధుఁడు పైతృకంబగు, వసుధారాజ్యంబు భీష్మువచనమున గత,వ్యసనుఁడయి తాల్చెఁ దేజం, బెసఁగంగ విచిత్రవీర్యుఁ డిద్ధయశుండై. భార. ఆది. 4. 196.

6. ఉపదేశము, ఆలోచన, సలహా. 7. ప్రకటన. 8. వర్ణోచ్చారణము, అక్షరముల పలుకుబడి. 9. (వ్యాక.) ఏకవచనాది, (ఏకవచనము, ద్వివచనము, బహువచనము.) 10. సొంటి, శుంఠి. 11. చెప్పినపని చేయుట.

తరలము. చెడకు నా వచనంబు సేయుము చెచ్చెరన్ ధరణీశులన్, విడిచిపుచ్చుము ... భార. సభా. 1. 192.

వచనవిరోధము నం. వి. అ. పుం. శాస్త్రాది వాక్యములకుఁ బరస్పరవిరోధము - అసంగతత్వము.

వచనీయము నం. విశ. (అ ఆ. అ.) 1. చెప్పఁదగినది, పలుకఁదగినది. 2. నింద్యమైనది, నిందింపఁదగినది వి. అ. న. నింద, దూఱు.

వచనే(న)స్థితుఁడు నం. విశ. (అ. ఆ. అ.) విధేయుఁడు, చెప్పినట్లు చేయువాఁడు.

వచనోపక్రమము నం. వి. అ. పుం. ఉపోద్ఘాతము, అవతారిక.

వచరము నం. వి. అ. పుం. కోడిపుంజు.

వచరుఁడు నం. వి. అ. పుం. శఠుఁడు, దుష్టుఁడు.

వచసాంపతి నం. వి. ఇ. పుం. బృహస్పతి; బృహస్పతి గ్రహము.

వచస్సు నం. వి. న్. న. 1. మాట, వాక్యము. 2. ఆజ్ఞ, శ్రుత్యాదివచనము. 3. ఆలోచన, ఉపదేశము, 4. వేదమంత్రము. 5 పక్షిగానము. 6. (వ్యాక.) ఏకవచనాది.

వచించు నం. న. క్రి. 1. పలుకు, భాషించు, వాక్రుచ్చు.

మ. సముఖాయంచును వేత్రహస్తులు వచించన్ డిగ్గివన్ లేచి.... దశా. 2. 124.

2. చెప్పు, వర్ణించు.

క. హరిదినమున కే ధర్మము, సరిగా దే తీర్థములును సరిగావు గుణా,కర యొందునుపోషణ జాగరములనగుపుణ్యా మలవిగాదు వచింపన్. జాహ్నవీ. 3. 93.

వచోగ్రహము నం. వి. అ. పుం. చెవి, శ్రవణము.

వచ్చె వి. 1. చెట్టునకు పట్టి బొత్తిగా నాశముచేసెడి యొక దినుసు చీడ. 2. ఇచ్ఛ, కోరిక. (శ. ర.)

వచ్చు అ. క్రి. (క. బర్. త. వరు.)
(దీనికి ప్రార్థనాద్యర్థమునందు రమ్ము, రారండు అనురూపములును, తుమున్నాద్యర్థము నందును, వ్యతిరేకార్థమునందును రాన్, రాఁడు, రాక, రామి మున్నగు రూపములును గలుగును.)
దరిచేరు, డగ్గఱు, ఏతెంచు.

క. నారదుఁడువచ్చుఁ దద్వచ,నారంభుల రగుఁడు మీర లని కఱపి మహో,దారుఁడు వారల వీడ్కొని, నారాయణుఁ డరిగెఁ దక్షణమ తనపురికిన్ .... భార. ఆది. 8. 88.

క. దేవర యానతి యిచ్చిన, యీ వాక్యము లెస్స నాఁడు నీవ యుపేక్షం, బో విడిచితి నింకను నీ, చేవత్తురు వారు వీరిచే టొప్పదురే. భార. ఉద్యో 2. 202.

ఉ. అంతట నొక్కనాడు ధవళాంబుజ నేత్రుడు వచ్చి... పారి. 1. 43.

గీ అనుచు నడలెడుతల్లి నూరార్చి యంప, దొవలు విల్లును గయికొని చనఁ దలంచు, నెడల నడ్డంబుగా వచ్చి పుడమికాన్పు, వలపుగులుకంగ మెల్లనఁ బలికె నపుడు. అచ్చ. రా. అయో. 69.

చ. ... ఈ యఘమయాత్ముని ఘోరవిధి న్వధించిర, మ్మనవుడుఁ బూరుషార్థముగ నవ్విభుతోడ ఁ వాల్క్రుతుం డనున్... విక్ర. 3. 62,

సీ. వ్రాసి పంపితిమి భూవరులకు మత్పురంబునకు వేవేగరమ్మనుచు వేడ్క... ఇందు. 5. 16.

రగడ. వేమాకందము లేమాకందము, రామా మెల్లన రామా కందము... ఇందు. 3. 35

(ఇందు. 'రమ్మా' యనుటకు మాఱుగా 'రామా' యని ప్రయోగింపబడెను.)

మ. ... ఎల్లరున్, వినఁగాఁబల్కి కుమారునిం దెలిసి రండీయంచు రా జంపినన్... సారంగ 3. 8.

శా. .... ఇం,దేలా యాటలు సాలుపాలు నిఁక రారేయంచు వా రేఁగుచున్... ఉ. రా. 1. 173.

ఉ సోరణగండ్ల రాఁగొందమచుక్కలు పట్ట సతుల్కవాటముల్, చేరఁ ప... అము. 2. 13.

2. సంభవించు, తటస్థించు.

ఉ. ... నపుంసకజన్మ మవశ్యభోగ్యమై, వాఁడిమి గల్గుశాపమున వచ్చె... భార. విరా. 1. 238.

శా. లోకాలోకనగంబుదాపలకుఁ గల్లోలాహతాంభోధి వే,లాకుంజంబులకుం జనంజనఁగ నాలావెంత చింతాభరం,బాకంపంబు మనంబునం బెనుపఁగా నైరావతోచ్చైశ్శ్రవ, స్వీకారంబున దిక్కులం దిరుగ వచ్చెన్ దేవకీనందనా. ఉ. హరి. 1. 133.

3. లాభించు,

గీ. దుష్కరంబైన తప మిట్లు దొడరి చేసి, మేను డయ్యించుకొనఁగ నేమిటికి వచ్చె.. హర. 4. 23,

4. కలుగు, ఉద్భవించు.

క. ఆ సాత్యకి వేఱొకవి, ల్లాసురగతి నెత్తి యుగ్రమగు నారాచం, బేసిన నాతఁడు కేతువ్యాసక్తుండయ్యె మూర్ఛవచ్చి నరేంద్రా. భార. భీష్మ. 3. 210.

సీ. ... ఇట్టి బంధులఁ బాసి యేనొకండ, రాబుద్ధి రాదు తారకరాజశేఖర... హర. 2. 139.

క. తమతల్లి పురంధ్రీ జా,తమతల్లి గదా తదీయ తనుజుఁడనఁట హో, రమణీ యేతటినైనను, రమణీయేతరగుణంబు రానేర్చు నొకో. సారంగ. 2. 104.

మ. బెరసెన్ మేన నిగిడ్చినట్లు వళులు... వృద్ధాలికిన్, మరలం బ్రాయము వచ్చెఁ దత్తరుచలన్మందానిలా సంగతిన్... పారి. 5. 46.

గీ. విబుధనాయక నీ వెంత వేఁడికొనిన. నాకు దయ రాదు... దశా. 2. 39.

5. (పండ్లు) మొలచు, అంకురించు.

సీ. పలు రాకమును వచ్చి బాలువేలుపు మన్నఁ బఁడ్లు లేకుంట నభావ్యుఁ డనియె, బండ్లు రాఁజూచి డింభకుని వేలుపుమన్నఁ బడిపండ్లు రామి నభావ్యుఁ డనియె... భాగ. 9. 196.

క. అఱపు లుడిగి పోపో నీ, యఱచేతం బండ్లువచ్చినప్పుడు మమ్మున్, గఱచెదవుగాని తగునెడ, మెఱయుదు మదియెట్టి దైవములు వినియెడినో. కళా. 3. 230.

6. లభించు, దొరకు.

ఆ. అభిచారిఘనగరాంబు దూషితరుజ్ఞ.రంత
రాద్రిగహన దంతురోగ్ర, కీకటోర్వి మేరుగిరి
సమార్ఘమువచ్చు, నేని చోరకు పంపె యిడుము
కొనగ. ఆము. 4. 268.

చ. వెలుపల వడ్డికిచ్చినను వీసము వచ్చునట్టు
లాయెనో.... శుక. 2. 579.

క. కోపమునఁ జూచి యపుడా, భూపాలకుమారుఁ
డను సుబుద్ధికి నానా, పోపో మ్మూరకవలనని,
పాపముఁ గట్టెదపు చాలుఁ బదివేల్ వచ్చెన్.
సారంగ. 2. 17,

7. చెందు, ముట్టు.

ఆ. కాన విష్ణుఁడైనఁ గానిమ్ము రాముతో, నిగ్ర
హంబెకాని వినయమెల్ల, నసికిఁ జాలు దేని
చను చాలవేని నీ, పోటు వచ్చె నిదురవోవఁ
బొమ్ము. భా. రా. యు. 895.

ఉ. అండజయాన నీయొసఁగునట్టి సపర్యలు మాకు
వచ్చె... మనుచ. 2. 48.

8. (గ్రహాదులు) ఆవేశించు, పూను.

గీ. అట్టియెడ వేల్పు వచ్చిన యట్లమేను, వొంగ
నలిరేగి పాండవపుంగవుండు, మత్స్య నృపనంద
నుని బలుమాటలాడి, యేపు సెవికిని జూడ్కికి
నింపునొసఁగ. భార. విరా. 5.40.

చ. ... అ, వ్వనరుహలోచనల్ సివమువచ్చిన
యందముఁ జూపి రందఱున్. శుక. 3. 119.

9. ఇష్టమగు, అనుకూలమగు.

(ఈ యర్థమున నీశబ్దమునకుఁ బూర్వము 'మనసు'
అను నర్థముగల పదము వచ్చును.)

గీ. ఏను వంటలవాడనై యా నరేంద్రు, గొలిచి
గరగరగాఁ గూడు గూర చిత్తమునకు వచ్చిన
చందంబువన యెనర్చి. నేర్చి మెలఁగుదుఁగరము
వినీతి మెరసి. భార. విరా. 1. 76.

చ. ...రెండుదిక్కుల హితంబును బెంపును గల్గ
వట్టి చొప్పున విదురాది సజ్జనుల బుద్ధికిరా నుచి
తంబుతోడి మెల్పునఁ బరుసందనంబునను
భూపతులెల్ల నెరుఁగ నాడుమా. భార. ఉద్యో.
3. 23.

వ. అది యొఱింగి వసిష్ఠుండు గనలి యోరీ నీవు
తండ్రి చిత్తంబునకు రామియు గురుద్రోగ్ధ్రీ
వధంబును నప్రోక్షితమాంసోపయోగంబును
నను మూడు తెరంగుల హృదయ శంకువులు
గావించితివి త్రిశంకుండ వయితివి... హరి. పూ.
2. 45.

గీ. వనిత నీచిత్తమున కేను వత్తునేని, కామతంత్రం
బునకు సంచకర్వుగాఁగ, జుంబనము సేయని
మ్మోష్ఠబింబ మిపుడు, గండుఁ గోయిల చిగు
రాకుఁ గమిచినట్లు. శివరా. 3. 68.

ఉ. ... ఆ నృపతి పాలికిఁ బోయెదవేమొ పొమ్ము
నీయిచ్చకు వచ్చినట్లు రమియింపుము... శుక.
2. 67.

10. ప్రసన్నమగు.

చ. సరసతరోక్తి నేఁగి మునిసత్తముఁ జిత్తము
వచ్చునట్లుగా, వరఁకులఁ బెట్టి తెచ్చెదరు వార
విలాసిను లెన్నిభంగులన్... భా. రా. బాల.
63.

సీ. ... భార్గవులచే బలి యెట్టకేలకు బ్రదికి వారి.
చిత్తంబు రాఁ గొల్చి శిష్యుఁడై వర్తింప ...
భాగ. 8. 439.

సీ. హెచ్చుమాటల కేమి యింక నొక్కటి మనేదా
రులు దారినఁ దరసిలినఁ, బంపుచేతనె పారఁ
బట్టించినపుడుగదా స్వామివారి చిత్తంబువచ్చు...
రా. వి. 5, 43.

క. ఆ యోగవిద్య యొరులకు, నో యామున తే
దొకింతయను గాపున నీ, వాయనచిత్తము రాఁ
బ్ర, జ్ఞాయుక్తిం గొలిచి దాని సాధింపఁ దగున్.
పరమ. 5. 193.

11. అలవడు, అభ్యస్తమగు.

గీ. వానికీరేడువిద్యలు వచ్చియుండు. నైష. 6.
25.

ఉ. ...విద్యలు వచ్చునంచు నేఁ, గ్రొవ్విన విప్రు
లక్ సరకుకొక తిరస్కరణంబు చేసినన్. వరాహ
7. 84.

ఉ. అక్కట పొట్టచించిన నొకక్షరమైనను రాదు
చెక్కులుం, డక్కులె కాని యమ్మనిన ధమ్మన
నేరఁడు.... శుక. 2. 437.

12. అగు.

చ. ఇతని కితండె సాటియగు నీతని కీతఁడె సాటి వచ్చు... ఉ. హరి 4. 257.

చ....నిన్నొరసి తా రెనరాక కదా నిలింప భూ, జములు వహించు దుర్యశము... ఆము. 1. 43.

చ. దుర్జయుఁడగు నా నృపాలుని పరాక్రమ లీలకు రాజులెల్ల న్నారయ సరి పోడశాంశమును రారు.... జై. భా. 8. 34.

13. సాటియగు.

సీ. కడుమృదురీతి నీనడపాడుగతికిరా నని క్రాలి నడచు రాయంచ లివియు....కు. సం 1. 687.

14. ప్రవర్తించు, నడచుకొను.

క. నేరిచిన నేరకున్నను, గూరుచుకొని రాక మీరె కోపించిన... దశా. 2. 37.

ఉ... నారదమునీంద్రుడు ... పలికెన్...బతిఁ గూర్చుచాన నా, యంతటివారు లేరని యహంకృతి నెప్పుడు విఱ్ఱవీగుచున్, వంతున వచ్చు సత్యగరువం బిఁక జెల్లదటంచు మానినీ. పారి. 1. 80.

15. ప్రసక్తమగు.

వ. ...ఇంకఁ బ్రకృత కథ వచ్చుచున్నది యాకర్ణింపుము. కళా. 4. 40.

16. వర్ధిల్లు.

క.... వరుసన యెడతెగక యిట్లువచ్చిన వంశం, బురుభుజ...భార. ఆది. 4. 221.

17. సమర్థమగు.

సీ. భ్రూభంగములు లేవె యాఖిల వింధ్యగర్వ స్తంభకమునకు రావుగాక... పాండు. 5. 176.

18. నెఱవేఱు, సిద్ధించు.

మ. ... ప్రపితామహప్రతతుల న్నాకంబు నొందఁగ దెచ్చితి నాకాపగ నింక నీ ప్రతిన వచ్చెన్... భా. రా. బాల. 461.

19. కాఱు, స్రవించు.

సీ ఇందాఁక నెఱుగక యేమి యంటినో మిమ్ము వనుచుఁ గన్నీళ్ళురా నడచుకొనుచు, కళా. 4. 171.

20. పొంగు, నిండిప్రవహించు.

వ్యవ. గోదావరి వచ్చినది.

ఆ. ఎందుఁ జనఁగరాని యిక్కట్టు ప్రాప్తించె గృష్ణరాఁ దొడంగెఁ గృష్ణరాయ, లివలఁ దఱుమఁ జొచ్చె...కృష్ణ. 3. 43.

21. తగు, యుక్తమగు.

(ఈ యర్థములందు అన్నంత క్రియలతోఁ గూడి కానవచ్చును.

అ. ఎల్లభూములను నేలుటకైనను, నిట్టి క్రూరకర్మమెట్లు సేయ, వచ్చుఁ గడఁగి యెదిరి వారేమి సేసిన, మాఱుసేయ నాకు మనసురాదు. భార. భీష్మ. 1. 185.

క. అనవుడు మునివాయకుఁ డిట్లనియె నృపతి నిన్నుఁ బంపునఁట వినుము విరోచన పరులకు నిది యీవచ్చిన విచ్చెద దాఁచనేల చెప్పుమట న్నన్. వరాహ. 5, 11.

(ఈవచ్చున్ — ఈయఁదగును.)

ఉ. బుద్ధియ కల్గెనేని కొనిపోకుడు ధర్మము సూక్ష్మమీ యసంబద్ధములైన న్యాయములఁ బంతము వచ్చునె మేము దెంపుమై, యుద్ధము సేయఁజాలకయ యోహరిసాహరి నెంత చెప్పిన, న్నిద్ధరణీతలామరువి నీరు చలంబున మీకుఁ దక్కునే. శివరా. 4. 62.

ఉ. ...రాజు లేపార ననేకమార్గముల నప్రియులం, దెగఁజూతు రేర్పడన్, వారి నెఱుంగఁగా వలయు వచ్చునె నమ్మఁగ నెందు రాజులన్. భా. రా. కిష్కిం. 11.

గీ. శివకళత్రమునకు శివక్షేత్రమునకు, శివుని మూర్తికి శ్రీసదాశివుని కీర్తి, కితరతీర్థంబు సరిపోల్ప నెట్లు వచ్చు, దశవాటంబునకు మహాస్థానమునకు. భీమ. 3. 129.

ఉ. అచ్చపుబ్రహ్మచర్యము ప్రయత్నమునం జరియించుచుండి నేఁడొచ్చెల శూద్రభామినికి నువ్విళులూరి పథంబు దప్పఁగా, వచ్చునె తెడ్డునాకి యుపవాసము మాన్పికొనంగ నేటికిన్. విక్ర. 1. 150.

ఉ.... ఇం, దుండఁగరాదు, పోవలయు నూరికి నింటికి... మనుచ. 2. 48.

22. శక్యమగు, వలనుపడు.

గీ. ఇమ్మహాస్త్రంబుఁ గడిమిమైఁ గ్రమ్మరింప, నెవ్వరికి రామిఁజేసెఁగా కేము శక్యమైన నూరక యుండుదుమయ్య.... భార. ద్రో. 5. 387,

క. కావున వంచన బాహిర,పోసకయుండంగ మన రిపుం బరిమార్పం,గావచ్చునేని యట్టిద, నా వలపటుగాక తక్కినను పలదు సుమీ. భార. శాం. 2. 287,

గీ దురితకరముల యని వానిఁ దొడరకుండ, వలదె లెస్సగ నెఱిఁగిన వచ్చుఁ దొలఁగ. భార. శాం 5. 600.

ఉ. ఎవ్వరికైనఁ జేరఁ జొర నెన్నడురాని నిశాచరా స్పదం, బివ్వన భూమి... హరి. పూ. 7. 89.

క. మిహిరలవంబులఁ దారా,గ్రహ నక్షత్రముల వచ్చు గణుతింప భవ,న్మహిమార్ణవ గుణ రత్నము, లహిభూషణ యెవరికైన నలవియె పొగడన్. భీమ. 5. 127.

గీ. తివిరి యిసుమునఁ దైలంబుఁ దీయవచ్చుఁ దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చుఁ, దిరిగి కుందేటికొమ్ము సాధింపవచ్చుఁ, జేరి మూర్ఖుల మనసు రంజింపరాదు. భర్తృ. నీతి. 5.

23. సిద్ధముగనుండు.

గీ. .... నీ పందెమాడుకొ మ్మేమ్ల యాల,సింప నీ యాట యోడవచ్చినది యనియె.... కళా. 6. 117.

క. తనరాష్ట్రము చెడవచ్చిన, ననిమిషపతి విప్రుఁ డనక యాచార్యుఁ ద్రిశి,ర్షునిఁ దునుమఁడె... ఆము. 3, 37.

24, పూను. ఉద్యమించు, యత్నించు.

(ఈ యర్థమున నిది తుమున్నంతమునకును ప్రయుక్తమగును.)

ఉత్సాహ. ఎన్న నేవరించు నురుసమిన్మహోవనం బులో, నన్నగారి గినిసినను ఘనాతిచండ కాండ వృష్టి న్నలంపవచ్చు జగదజేయ దండ నుండు మా,యన్న బ్రాహ్మణునకు విరచితాంజలియగు భక్తితోన్. రాఘవ. 2. 105.

పంచచామరము.... త్రిమ్మరీ మఱిట్లు వ,చ్చి సారె సారె నన్నుఁ గెల్లఁజేయ రాక పొమ్మిఁకన్. విప్ర. 4. 59.

క. అతివా ముదియఁగ ముదియఁగ, మదిదస్సెనొ కాక నీకు మనమున నియమ,వ్రతపరుల శూద్ర రమణీ,రతికై బోధింపవత్తురా యిదితగవా. విక్ర. 1. 144.

గీ. ... మాకు, బుద్ధిచెప్పఁగ వచ్చితే ప్రోడయనుచు, నలిగి... దశా. 4. 201.

25. తొడఁగు. ఉపక్రమించు.

సీ. ... దాన గర్వ ముదయింపవచ్చిన నుదుపంగ వలయు గర్వంబున గురుసమారాధనంబు, వదలిన.... భార అను. 3. 321.

26. తలఁచు.

గీ, కోరి తొలుమేనఁ దనకైన కొడువలెల్ల. మాన్పుకొనవచ్చి భువనైకమాన్యలీల.... పారి. 1.17.

27. ఇది కను, విను మొదలగుధాతువుల కను ప్రయుక్తమగుచోఁ గర్మార్థక 'పడు' ధాతువు నర్థమిచ్చును.

కానవచ్చెన్ - కనబడెను.

గీ. ఎడపఁదడపఁ దనూభవుం డెచట మండుఁ, గాన రాఁడని గృహభర్త కాంత నడుగ, నింతదడవును నాయెద్ద నిచట నుండి, యరిగెఁ జదువంగ నని భర్తకతివ మెఱుఁగు. కాశీ. 4 85.

సీ. హరిబహిఃప్రాణంబ వగట నేఁ డెఱుగంగ వచ్చె నీ కిపు డిది యిచ్చెఁగాన... పారి. 1. 58.

(ఎఱుఁగంగవచ్చెన్ – ఎఱుఁగంగఁ బడెను.)

మ. .... అందొక్క గలస్వనంబు వినవచ్చెన్ మాధురీ ధుర్యమై. వసు. 2. 13.

28. ఇది కొన్నిపట్ల 'పోవు' మున్నగు ధాతువు లకు వాక్యాలంకారముగా నను ప్రయుక్త మగును.

సీ. పరమ కల్యాణి యో భాగీరథీగంగ వార్ధి భామిని పోయివత్తునమ్మ... కాశీ. 2. 136.

గీ. .... మీ రిరువురు, నీ యెరుక మరచెదరు సూ పోయివత్తు ... ప్రభా. 3. 64.

సీ. ... అందుఁ ద్రేతాయుగమునకు సమకాల ధర్మముల్ జరిగివచ్చుఁ, గీ. కృతయుగాద్య వస్థలు లేవు సతతమును మ,నోహరములైన రాజధానులు వనములు, నంబుజాకరములు నెన్నియైనఁ గలవు. వి. పు. 3. 51.

గీ. అంతకంతకు గతివేగ మగ్గలింప, రాక వాగె
యెచ్చరిక పరాకు, జియ్య యను జనులు ఱిచ్చ
వడి తమపని మఱవఁగఁ, బఱఁగు నమ్మేటి నెఱ
రాతు ప్రౌఢికతన. ప్రభా. 2.33.

వాడుకలోని విశేషప్రయోగములు.

1. ప్రొద్దు క్రుంక వచ్చినది.
2. మొత్తములో కొంతసొమ్ము లోటు వచ్చినది.
3. వారికి ఓ అన్న న రాదు.
4. వానికి భూములమీఁద పదివేల రూపాయిలు వచ్చును.
5. నిష్కారణముగా నూఱు రూపాయిలు దండుగ యిచ్చుకోవలసి వచ్చినది.
6. మాటమీఁద మాట వచ్చును.
7. వానికి జ్వరము వచ్చినది.
8. ఎందుకు వచ్చిన గొడవ యిది?
9. ఈ పిల్లవాడు తప్పక పనికివచ్చును.

విణ. విపులము.

ఉ. ఒయ్యన వెల్పు నూపి జడి నుబ్బరవోయెడి
ప్రాణికోటికిన్, దయ్యము నెత్తికోలు తుది
దాఁకఁగఁ దూరుపు తెల్లవాఱి తెల్పయ్యెను
నీరవీథిఁబడి యంబుధి కేఁగె నదీ ముఖంబు
నన్, బయ్యరవట్టె మేఘములు వచ్చుగఁ బాఱె
నుదఙ్ముఖంబులై. హార. 2. 24.

జ. రప్పించు, రాఁబట్టు, రాక, రాకడ, రాకా పోక, రాకొట్టు², రాబడి, రావించు, రావెడలు వచ్చుబడి, వచ్చురాములు.

వచ్చుబడి వి. ధనాగమము, ఆయతి, (శ.ర.)

వచ్చురాములు వి. బ. (వచ్చుట + రామి), వచ్చుటయు రామియు.

గీ. వాఁడు మఱునాడు నవ్విప్రనందనుండు, ధాత
మాటలచందంబు దానవారి, తనకడకు వచ్చు
రాములుఁ దలఁచి తలఁచి, ముచ్చటల యేటి
తరగల మునిగి మునిగి. పాండు. 4. 66

వజె వి. (సం. వచా. క. వజె. బజె.) వస, ఓషధీ విశేషము.

గీ. ... వసయన వజెయనంగ, వచకుఁ బేరు చెలఁ
గు.... ఆం. భా. 2. 55.

వజీరు (ఁడు) - వజ్జీరు(ఁడు) వ్రజీడు, వి. (హిం. వజీర్. బ. వజీరులు, వజీర్లు.)

1. యోధుడు, శూరుడు.

గీ. చిల్క సామ్రాణి తేజివజీరుఁ గేరు, కృష్ణ
మంత్రీంద్రు చెలువు వర్ణింపఁదర మె. దశా. 1. 71.

సీ. జగమెల్ల గెలువఁ గెంజిగురుటాకుజిరా వజీ
రున కిదిగదా జీవగర్ర.... చం. రా. 3. 45.

గీ. పచ్చవన్నియచిల్క బాబావజీరుఁ, డుల్ల ముల్లో
లముగఁ జేయఁ దల్లడించు శుక. 1.113.

ఉ. ముంగు పసిండి తమ్మి బలు మొగ్గల మొగ్గర
మాచరించు మేల్చిందెడు వేల్పు గుబ్బలి వజీ
రునిజీరు నధఃకరింపఁగాఁ, గ్రొందలిరాకుబాకు
దొరకున్ దొరకించు భవంబు చెల్లరే. చందన
గంధి చన్నుఁగన చంద్రుఁడొ యింద్రుడొ యా
యుపేంద్రుఁడో. కృ. శకుం. 2. 12.

2. మంత్రి, సచివుఁడు

మ. ...నిజామాదుల్ వజీరుల్ ఖజం,తురు వ్రమ
త్వముఁ గానలో ముసలిమానుల్ గా వితర్కింప
గన్. వసు. 1. 44.

సీ. కలువలదొర చల్లగాలి వజీరులు పూనిరాస్తాను
చసాను గొలువ.... గీ. .... మదనుపాదుషహో
దండుగదలె నపుడు. అని. 3. 19,

3. సామంతరాజు.

క. గడి దుర్గంబులకోటల, నిడుతాణపుదొరల కెల్ల
నెప్పుడు జెల్లే, పుడమియు మన్నెవజీర్లకు,
నడుచు ముఖాసాలుగాక నగరి ధరిత్రిన్. ఉ.
హరిశ్చ. 1. 66.

వజే విణ. ఇంపైనది, మనోహరము.

మణిమాల. అజపాత్ప యోదధి ఘృతమ్ము లమ్మచు
మురారిఁ బాడి రెలమిన్, వజేఁగాఁ దదీయ
చరణాప్తనస్యహృదయారవింద లగుచున్.
అప్ప. 4. 155.

వజ్జ వి. 1. ఉపాయము, వెరవు. (శ. ర.)
2. ఉపమ, పోలిక. (శ. ర.)

వజ్జము వి. (సం. వర్జ్యమ్) విషఘటికాక్రాంత సమయము.

ద్వి. వజ్జంబో వారంబో వారిసాజంబో, వెజ్జుఁ
జూపించరు వేల్పుల కిడరు .... ద్వి. పరమ.
3.154 పొ. 19-20 పం.

వజ్జీరము వి. సముద్రపు మత్స్యవిశేషము. (శ. ర.)

వజ్జీరు(ఁడు) - వజీరు.

గీ. ... ఎల్లరు వెఱఁగంద నలరు నెపుడు, మేలు వజ్జీరు గమికొండ గోలకొండ. యయా. 1. 3.

గీ. ఎట్టివజ్జీర్లు నెన్నంగ నీడుగారు. ... యయా. 1. 19.

వజ్ర నం. వి. ఆ. స్త్రీ. 1. చెముడు; ఒకజాతిచెముడు (వృ. వి.) 2. తిప్పతీఁగ. 3. దుర్గాదేవి.

వజ్రకంటుఁడు నం. వి. అ. పుం. హనుమంతుఁడు.

వజ్రకము నం. వి. అ. న. 1. చర్మరోగములను బోఁగొట్టెడు వలుతెఱఁగుల మూలికలతోఁ జేసిన తైలము. 2. కంటి కగపడు నొకానొక యాగాళ భాగము.

వజ్రకాలిక నం. వి. ఆ. స్త్రీ. బుద్ధునితల్లి పేరు.

వజ్రకీటము నం. వి. అ. పుం. సాలగ్రామము లోపల నుండి తొలిచెడు పురుగు. (శ. ర.)

వజ్రకీలము నం. వి. అ. పుం. పిడుగు.

వజ్రకూటము నం. వి. అ. న. వజ్రములు శిఖర మందుఁగల యొకానొక పర్వతము.

వజ్రకేతువు(ఁడు). నం. వి. ఉ. పుం. నరకాసురుఁడు.

వజ్రగార – వజ్రగారె (వజ్రము+గార[1].)

ద్వి. గోమేదకంబుల కొణిగలు బవిరి, గా మల్చి పై వజ్రగార యొసంగి.... రం. రా. బాల. 73. పొ. 8. పం)

వజ్రగారె - వజ్రగార (వజ్రము+గారె) మి. ని. వజ్రము పొడి కలిపి తయారుచేసినగార.

మ. వజ్రగారెలఁ జెన్నొ నొకగట్టిచప్పరములో రేరాచరాతిన్నెపై .... దశా. 4. 49.

వజ్రగోపము నం. వి. అ. పుం. ఇంద్రగోపము, ఆరుద్రపురుగు.

వజ్రచంచువు నం. వి. ఉ. పుం. రాపులుఁగు.

వజ్రచర్మము నం. వి. న్. పుం. గండకము. ఖడ్గ మృగము.

వజ్రజిత్తు నం. వి. త్. పుం. గరుడుఁడు. గరుత్మం తుఁడు.

వజ్రజ్వాల నం. వి. ఆ. స్త్రీ. విద్యుత్తు. మెఱుపు.

వజ్రతుండము నం. వి. అ. పుం. 1. రాబందు, రాపులుఁగు 2. మశకము, దోమ.

వజ్రతుండుఁడు నం. వి. అ. పుం. 1. గరుత్మంతుఁడు. 2. విఘ్నేశ్వరుఁడు.

వజ్రదండము నం. వి. అ. పుం. వ్రణములో పుట్టెడు పురుగు. (బ్రౌ. ని.)

వజ్రదంతము నం. వి. అ. పుం, 1, సూకరము, పంది, అడవిపంది. 2. ఎలుక.

వజ్రదంష్ట్రము నం. వి. అ. పుం. కీటభేదము. ఒక జాతి పురుగు.

వజ్రదశనము నం. - వజ్రదంతము.

వజ్రదేహుఁడు నం విశ. (అ. ఆ. అ.) కఠినమైన (గట్టి) దేహము గలవాఁడు,

వజ్రద్రుపు నం. వి. ఉ. పుం. ఆకుజెముడు (వృ. వి.) (శ. ర.)

వజ్రధరము నం. వి. అ. పుం. గుడ్లగూబ.

వజ్రధరుఁడు నం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

వజ్రనాభము నం. వి. అ. పుం. కృష్ణుని చక్రము, సుదర్శనము.

వజ్రనిర్ఘోషము నం. వి. అ. పుం. పిడుగు యొక్క ధ్వని.

వజ్రనిష్పేషము నం. - వజ్రనిర్ఘోషము.

వజ్రపట్టులు (వజ్రము+పట్టులు) మి. వి. బ. వస్త్రవిశేషము. ఒక విధమగు పట్టుబట్ట.

వ. .... ఉదయరాగపట్టులును నేత్రపట్టులును వజ్ర పట్టులును నను పేళ్లుగల పుట్టంబులు గట్టు కొని... ద్వా. 3. 188.

వజ్రపాణి నం. వి. ఇ. పుం. 1. ఇంద్రుఁడు. 2. గుడ్లగూబ.

వజ్రపుఁదళుకులు వి. బ. (వజ్రము+తళుకులు) ధాన్యవిశేషము.

సీ. వజ్రపుఁదళుకులు వాసనరాజనాల్ జవ్వాజి వంకెలు గన్వసరులు.... హంస 4. 128.

వజ్రపుటము నం. వి. అ. న. ఔషధములు వండెడి యొక విధమగు పాత్రము.

వజ్రపుష్ప నం. వి. ఆ. స్త్రీ. శతపుష్ప. సదాప (వృ. వి.)

వజ్రపుష్పము నం. వి. అ. న. 1. నువ్వు పువ్వు. 2. ప్రశస్తమైన పుష్పము.

వజ్రభృత్తు నం. వి. త్. పుం. ఇంద్రుఁడు.

వజ్రమయము సం. విశ. అ. ఈ. అ. 1. వజ్రములతోఁ బ్రచురమైనది. 2. వజ్రమువలె కఠినమైనది; కఠిన హృదయము గలది. 3. క్రూరమైనది.

వజ్రము సం. విశ. అ. ఆ. అ. 1. కఠినమైనది. 2. క్రూరమైనది. 3. పాయలైనది. 5. అడ్డముగానున్నది.

వి. అ. పుం. 1. వ్యూహభేదము, ఒక విధమైన మొగ్గరము. 2. ఒక జాతిదర్భ (వృ. వి.) 3. ఒక విధమగు స్తంభము. 4. ములుగోమిడి. (వృ.వి.)

పుం. న. 1. వజ్రాయుధము, పిడుగు. 2. వజ్రాయుధము వంటి వినాశకరమైన యాయుధము. 3. రత్నములకు బెజ్జములు వేయు వజ్రపుసూది. 4. నవరత్నములలో నొకటియగు వజ్రమణి. 5. పులిగంజి. 6. కల్లల నతికించు బంక, సర్వీను.

న. 1. ఉక్కు. 2. ఒక విధమైన అభ్రకము. 3. పరుషభాషణము. 4. బాలకుడు. 5. ఉసిరికాయ, ధాత్రీఫలము. 6. మువ్వ పువ్వు. 7. (జ్యోతి) ఇరువదియేడు యోగములలో నొకటి. 8. ఒక విధమగు గట్టి సున్నము.

వజ్రరదము సం. వి. అ. పుం. సూకరము, పంది; అడవి పంది.

వజ్రలేపము సం. వి. అ. పుం. ఒక విధమైన గట్టి సున్నము.

వజ్రలోహ(క)ము సం. వి. అ. పుం. సూదంటుఱాయి, అయస్కాంతము.

వజ్రవల్లి స. వి. ఈ. స్త్రీ. నల్లేరు (వృ. వి.)

వజ్రవ్యూహము సం. వి. అ. పుం. ఒక విధమైన మొగ్గరము, యుద్ధమున సైనికులను వరుసగా నిలుపుటలో నొక భేదము.

వజ్రసారము సం. విశ. అ. ఆ. అ. వజ్రమువలెఁ గఠినమైనది.

వజ్రహృదయము సం. వి. అ. న. వజ్రము వంటి మనసు; కఠిన హృదయము.

వజ్రాంగము సం. వి. అ. పుం. సర్పము, పాము.

వజ్రాంగి సం. వి. న్. పుం. వజ్రమయ కవచము. (శ. ర.)

వజ్రాంగిజోడు (వజ్రాంగి + జోడు) మి. వి. వజ్రమయమయిన కవచము.

గీ. వత్స నీవు పదాతివి వారు రథికు, లెట్టు పంపుదు నిను మదిగట్టిచేసి, యనిన నీ కృప నాకు వజ్రాంగిజోడు, చింత వలవదు పనుపు మాజికిని ననుచు. జై. భా. 2. 52.

వజ్రాఘాతము సం. వి. అ. పుం. 1. పిడుగుదెబ్బ. 2. ఆకస్మికదుఃఖము.

వజ్రాభ్యాసము సం. వి. అ. పుం. (గణిత.) ఒక విధమగు గుణకారము.

వజ్రాసనము సం. వి. అ. న. (యోగ.) ఆసన విశేషము, యోగులు కూర్చుండు విధములలో నొక భేదము.

వజ్రి సం. వి న్. పుం. 1 ఇంద్రుఁడు 2. గుడ్లగూబ.

వజ్రిక సం. వి. ఆ. స్త్రీ. ములుతెముడు (వృ. వి.) (శ. ర.).

వజ్రీఁడు–వజీరుఁడు వి. 1. వజ్జీరుఁడు, యోధుఁడు.

గీ. కవుల ముంగొంగు హొన్ను లోకముల కన్ను, వచ్చుగుబ్బఫు వజ్రీఁడు పగటిహేఁడు .... ఇందు. 4. 31.

2. ప్రభువు, హేఁడు.

శా. ... విదేహాత్మజా, కాంతుం గోసలమాత్రధాత్రికిఁ బతింగావింప రా జాత్మలోఁ, జింతించెన్ జగమెల్లఁ దాల్పఁగల జేజేగట్టు వజ్రీనినై, శాంత స్తంభధురంధరత్వ మెనయించంబూను చందంబునన్. చం. రా. 5. 3.

వటకము సం. వి. అ. పుం. 1. భక్ష్యవిశేషము, గారె. 2. గుండ్రని చిన్నముద్ద, ఉండ, మాత్ర.

వటగ విశ. నేర్పరి. సమర్థుఁడు (శ. ర.).

వటపత్ర సం. వి. ఆ. స్త్రీ. బొండుమల్లె. త్రిపురమల్లి (వృ. వి.)

వటపత్రము సం. వి. అ. న. సితార్జకము. తెల్ల తులసి (వృ. వి.)

వటము సం. వి. అ. పుం. 1. మఱ్ఱిచెట్టు. 2. గవ్వ. 3. చిన్నగోళము; ఉండ, మాత్ర. 4. పూర్జబిందువు, నిండు సున్న. 5. గారె. 6. జనప త్రాడు. 7. ఆకారసామ్యము, పోలిక. 8. (చదరంగములో) బంటు.

వటర విశ. 1. వదరుఁబోతు, వాచాలుఁడు; వాచాల,

ద్వి. మటుమాయలాడి ద్రిమ్మరిగబ్బితొత్తు, పట రయై చంచలవాణి నాఁబరఁగు ... పరమ. 4. 322. పా. 20 పం.

2. సమర్థుడు, నేర్పరి.

సీ. పటర యంచనఁగ నేర్పరి యన తవ రన దంటనా జాణనాఁదగు సమర్థుఁడు .... ఆం. భా. 3. 3.

('పటగ' శ. ర. - ప్రాఁత ఆం. భా.)

పటరము సం. వి. అ పుం. 1. కోడిపుంజు. 2. చోప. 3. తలపాగ, శిరస్త్రాణము. 4. కవ్వము. 5. సువా సనగల తృణవిశేషము.

పటసుఁడు సం. విశే. అ. అ. అ. దుర్మార్గుఁడు, దుష్టుఁడు.

వి. అ. పుం. దొంగ, చోరుఁడు; బందిపోటు దొంగ.

పటపట[1] వి. క్షీణించుటయం దగు ననుకరణము. (చూ. పటపటనగు).

జ : పటపటనగు.

పటపట[2] వి. వాఁగుటయం దగు ననుకరణము

వ్యవ. ఎందు కట్లు పటపట వాఁగెదవు.

పటపటనగు అ. క్రి (√పటపట[1]) తగ్గు, క్షీణించు.

చ. కిటకిటనయ్యె నెన్నడుము కేసరిమధ్యకు నాఁడు నాఁటికిం, బుటపుట నయ్యె నారు కడుఁబొల్పు వహించెఁ దనూలతాద్యుతుల్, నిటనిటనయ్యె సోలము జనించి విశాలవిలోచనంబులున్, పటపట నయ్యె సొంపుగల వాతెఱ కెంపును బూఁటపూఁటకున్. పి శకుం. 4. 54.

పటాకరము సం. వి. అ. పుం. దారము, త్రాడు.

పటారము-పటారు. వి. నగరు.

క. అని వర్ణించుచు సజ్జా, సముఁడు సుధాంధసులుఁ దాను సపులకకలికా,తనులై తత్కుధరాగ్రం, బునకు నరిగి హరుపటారము గనుంగొనుచున్. వరాహ. 6. 88,

ద్వి. పడి వ్రేయ వచ్చినవారి వారించి, పుడ మిశుఁ డాతనిపోలికఁ దెలిసి, దరహాసమిగు రొత్తఁ దనపటారముకు, నరిగి మంత్రులు మొద లగువారి ననిపి. నవ. 4. 131 పా. 16 పం.

పటారి-పతారి విశే. సమర్థము.

వ. ... పటారితనంబునం గటారులు వెలికి కొని... ఉ. హరి. 6. 129.

(శ. ర. పా. 'పతారితనము' - వీరేశ. పా.)

పటారు-పటారము వి. నగరు, రాజభవనము.

ద్వి. తల్లి చెప్పినమాట తన మదిలోన, తలపోసి యప్పుడు తన పటారునకు, వచ్చిన పరువడి... Pal. 200. (బ్రౌ.)

సీ. ఆవారణాసీపురాధీశ్వరుపటారు ఠీకరంబుగఁ గన్నఁబెట్టి చొచ్చి.... హరిశ్చ. 5. 112.

(శ. ర. పా. 'ఆవారణాసీపురాధీశునగరిలో' ముద్రి. పా.)

పటారుబంటు వి. నగరు సేవకుఁడు.

ఉ. ... రమణీయ విశాలవిలోచనంబులు, నక్కఁగ మించు రాసుతుఁడు పాదుకవుంగిటఁ గావు రంబున, నిక్కిల నేల నేమకరచిహ్నము వాని పటారుబంటుగన్ ... తపతీ. 3. 52.

(పతారు పట్టుగన్. ముద్రి. పా.)

పటి సం. వి. ఈ. స్త్రీ. 1. త్రాడు, దారము. 2 ఉండ, మాత్ర, పెద్దమాత్ర.

పటించు అ. క్రి. పస్తుపడు, ఉపవసించు. (శ. ర. బ్రౌ.)

పటిక సం. వి. ఆ. స్త్రీ. 1. ఉండ, మాత్ర. 2. చేద రంగపుబంటు. 3. భక్ష్యవిశేషము, వడ.

పటికము సం. వి. అ. పుం. చదరంగపు బంటు.

పటివేరు వి. వట్టివేరు, ఉశీరము.

రగడ. ఏకాంత మని తొలఁగె దిందు నీవఁటె వేఱు, చేకొనవె మున్నాడి చెలువ యీపటివేరు... మనుచ. 3. 84.

సీ. పటివేళ్ళసురటి జవ్వాది పక్కెనతట్టు పునుఁగుఁ బింగాణి కప్పురపుఁగ్రోవి... వైజ. 3. 74.

పటుకుఁడు సం. వి అ. పుం. 1. బాలుఁడు, కుఱ్ఱ వాఁడు 2. బ్రహ్మచారి. 3. అవివేకి, మూర్ఖుఁడు.

పటువు సం. వి. ఉ. పుం. 1. బాలుఁడు, కుఱ్ఱవాఁడు. 2. బ్రహ్మచారి.

పట్టు[1] వి. చెఱకు గానుఁగకు వేసెడి అడ్డమ్రాను. (శ.ర.)

పట్టు[2] వి. బ. వృషణము, అండకోశము. (బ్రౌ.)

పట్టము వి. 1. తక్కువతనము, న్యూనత.

సీ. ...ఏడు వాడలవార మేముగలసి, వర్తిల్లుడుము వాసి వట్ట మేమియు లేక... హర. 2. 139.

గీ. దానినెమ్మేని మెఱుఁగుఁ దాఁబూనఁగడఁగి, పుత్తడి వెలంది చిద్రుపలైముద్రవోసి, యొఱసి వట్టంబు వడికాఁగి నెఱయఁజిమిడి, కరఁగి నీరయిపోవును గలువకంటి. హంస. 3. 195.

ద్వి. అట్టును గా కుత్తమాధమనదులు, వట్టంబు దోఁచునే వారాశిఁగలయ... పండితా. దీక్షా. 74 పొ.

2. చిల్లర మార్చునపుడు పెట్టునష్టము, తరుగు.

గీ. ... వట్టమంచనఁగ వెలయు, హేయ దీనా రముఖ భాగధేయసంజ్ఞ... అం. భా. 2. 192

గీ. క్రొత్తతిరువాదిఁగని ప్రాఁతరూక యంచుఁ బ్రాఁతపణఁ జూచి వాడెంపుఁబణమటంచు నాణెమొరయంచు నొరయైన నాగరంబు, ధవళి నెడ వెట్టటంచు వట్టంబుఁదివియు. బహు 5. 14.

వట్టి విశే. (√ వట్టు) 1. రిక్తము, శూన్యము, ఏమియు లేనిది

ద్వి. కలికంఠు శ్రీపాదకమలంబు మీఁద, తెలి గొప్ప నీ మౌళి తేఁటియై వ్రాలు, నట్టి నీమస్త కం బకట యిచ్చోట, వట్టినేలను గూలవలసె నేమందు. రం. రా. కిష్కిం. 215 పొ. 20 పం.

గీ. తజ్జనం బెఱ్ఱ నగుఁ గవితావిశేష, మజ్జనం దేమి యొఱుంగఁగ నగు సమస్త, కనకవర్ణోత్కరంబునఁ గానవచ్చు, వన్నె తెలుఁగంగఁబోలునే వట్టి రాత. కు. సం. 1. 32.

గీ. రమణి మఱికొంతవడిదాఁక రథముఁజూచుఁ, దరుణి మఱికొంత సేపు కేతనముఁజూచుఁ, గాంత మఱిమీఁద రథపరాగంబుఁజూచుఁ, బడఁతి మఱి యంతటను వట్టి బయలుసూచు. ఉ. రా. 6. 299.

2. ప్రయోజనము లేనిది, నిష్ఫలము, వ్యర్థము.

చ హృదయము లెప్పుడు న్గదియకే తలిచౌ వెడ కౌఁగిలింతలున్, గదిరెడు మేలు కార్యములఁ గల్గక మాటలయం దె కల్గు పె, న్జదురులు వట్టి శైత్యములఁ జాలఘనంబయి మందు వేసవిన్, బొదలఁగ నిల్చె దంపతుల పొందు లనార్యుల పొందుకై వడిన్ ... ఆము. 2. 62.

గీ. అని పలికి రెండుమూఁడునా లట్ల యనిపె, నల్లునొద్దకుఁ బుత్రిక నపుడతండు, నాది నేభావ మునఁజూచె నట్ల చూచె, వట్టిరాకపోక లొనర్చె వానిసతియు కళా. 4. 64.

ద్వి. వడుగు చేసినభక్తి వట్టి పాటగునె, నొడువరి తనమునఁ గడువనాడెదవు ... బస. పురా. 1. 219.

గీ. గర్వితారాతిరాజన్యకాండకఠిన, కంఠలుంఠన జాతరక్తాంబుపూర, మజ్జన వ్రతదీక్షాభిమాన ఘనులు, రావువారలు వట్టివారా తలంప. రంగా. 2. 107.

3. కారణముమాలినది, నిష్కారణము.

గీ. వెడలిపోయితి నివ్వీథి వెంటనరుగు, పెండ్లి వారలఁజూడ నా పిన్నతనము, గూల నింతటిలో వట్టికోపమెత్తి, తలుపు బిగియించె మగఁడేమి తలఁచినాఁడొ. శుక. 2. 131.

గీ. మొలకసిగ్గులు వట్టి కొంకులును వలపు, చాటు నిలుకడ లలఁతివేసములుఁ జూపు, గడియలో వాని దారునఁ గన్నయపుడు, కొమ్మ మారుని జంత్రంబుబొమ్మకరణి. శుక. 2. 434.

4. శుష్కము, ఎండిపోయినది.

గీ. ఎలమిఁ గూర్చుండి యొలుఁగెత్తి యింపు మిగుల, వట్టి మ్రాఁకులు చివురులు పెట్ట నతివ, పాడె... మార్కం. 1. 26

వ. అనికిం దనివిసనక వెనుకం దవిలి వట్టియడవి ముట్టి యేర్చు కార్చిచ్చుచందంబునం జతురంగ బలంబులు బారినమరిన... భార. ద్రోణ. 2. 60.

ద్వి. కనుఁగొని బసవయ్య కన్నుల నగుచు, వట్టి యాకులు గాలివడిఁ దూలుఁగాక, మెట్టలు తూలునే మేటిగాడ్పునను.... బస. పు. 192. పొ. 20 పం.

5. పా లుడిగినది.

ఉదా. వట్టిగొడ్డు.

సా. వట్టిగొడ్డుతాకట్టు, వట్టిగొడ్డు అర్పులచేటు.

వట్టికాలు వి (వట్టి + కాలు) పిక్క వెలుపటి కాలు. (శ. ర, బ్రౌ.)

వట్టిపోవు అ. క్రి. (√ వట్టి.) ఎండిపోవు, వాడిపోవు.

సీ. చెక్కుపైఁ జేర్చునచిగురు కెంగేలును వట్టిపోయిన యట్టి వాతెఱయును ... హరిశ్చ. 5. 71.

వట్టిమాట వి. (వట్టి+మాట) లేనిమాట, అపవాదము. (శ. ర.)

వట్టివరి వి.(√ వట్టి.) సస్యవిశేషము, అడవి గోధుమ (వ్యు. వి.)

బ. ధాన్యవిశేషము, అడవిగోధుమలు. (శ. ర.)

వట్టివేరు వి. ఉశీరము (వ్యు. వి)

గీ. ... వట్టి, వేరునాఁగ నుశీరంబు వెలయుచుండు. ఆం. భా. 2. 75.

సీ. మరు వమ్మ నొందింపుమా నన్నుఁ జేపట్టి వట్టివే రేటికే వనరుహాక్షి ... రామా. 1. 148.

ఉ... వేలుపుమీఁటఁగ వట్టివేళ్ళ గావించిన తాళ వృంతమున వీచుచునుండె ... నైష. 6. 117.

వ. ...తమతమ మేనితావులకు దావలంబగు వట్టి వేళ్ళ సురఁటుల కమ్మనెత్తావులు తాళవృంతా నిలంబుల నొలయింప... ఉ. రా. 5. 248.

వట్టు అ క్రి. 1. ఇఁకు.

క. బలరిపుఁడు నాకు నిచ్చిన, యలఘునిశాత ముఖశోషణాస్త్రమ్ము విని, గ్గళదవిరళజల ధారా,వళిసెల్లం దక్షిణంబు వట్టఁగఁ జేసెన్. భార. అర. 4. 67.

ఆ. వరము వడసితైన శరము ప్రయోగించి, వట్టఁ జేసితైనఁ గట్టితైన, వనధిదాఁట నెట్లు వచ్చుఁబో ... భా. రా. యు. 14.

ద్వి. మడుఁగులు గడువట్టె మణిగె లోకములు, నిడుములు దఱుచయ్యె నెల్లవారలకు ... రం. రా. ఉ. కాం. 164. పు. 25 పం.

2. శుష్కించు , ఎండు

క. ఏన చని వట్టిపోయిన, కానలఁ. గార్చిచ్చు గాల్చు కై వడి భాణా, నలమున నావరులను... భా. రా. యు. 762.

వ. ...విప్రయోగ వేదనాదూయమానమానసుండై వదనంబు వెలువట్లు వట్టఁగ... కాశీ. 2. 141.

3. కృశించు.

ఉ. ...దు, ర్వారవిచారభావమున వట్టుచుమోమున దైన్యమొందఁ బూ, జారివధూటి వచ్చి జల జాయతలోచనఁ జేరి యిట్లనుఁ...విక్ర. 6.124

క. అతుల నిరాహారతపో, వ్రత దారుణనియతి నొడల వట్టినరము లు,న్నతిమై తోఁపగ మరణే ప్సితమతి నయ్యబల దొట్టి పెద్దయునార్తిఁ. మార్కం. 8. 189.

క. మెట్టక పెట్టక వట్టక, గిట్టక తీర్థముల ముక్తికిం జనరాదే, తొట్టక పోరక యిమ్మెయిఁ, గట్టెదుటను శ్రీ వగంబుఁ గన్నం జాలుఁ. ద్వా. 8. 140.

ఉ. పయ్యరవట్టె మేఘములు వచ్చుగఁ బాఱె నుద బ్జముఖంబులై ... హర. 2. 24.

4. (పశువు) పాలు లేనిదగు.

లయవిభాతి. విసరెఁ బెనుగాఁడుపులు మసలె జల దాగమము పసిమిచెడె సస్యములు కసవు దిస లేమిం, బసరములు వట్టె... వరాహ. 10. 28.

వి. 1. పక్కు.

ద్వి. మెదటి వట్టులుగట్టి మెలికలు గొన్న, ముదురు జుంజులు మీసముల నులికొల్పి ... హరిశ్చ. పూ 2062 పం.

2. వరుగు, శుష్కశలాటువు, ఎండుకాయ.

గీ. మనును శుష్కశలాటునామంబు వట్టు, వరుగనంగను ...ఆం. భా. 2. 39.

3. దూలము లోనగువానికి బలమునకయి వేసెడు కట్టు. (శ. ర.)

బ: వట్టి, వట్టికాలు. వట్టిపోవు, వట్టిమాట, వట్టివరి, వరువట్టు, వలువట్టులు, వలువట్లుగొను.

వట్నము వి. ధాన్యాదులు నించిన గోనె. (శ. ర.)

వ్రట విశ. (సం. వర్తులమ్. క. వ్రట.) వర్తులము. గుండ్రము. (శ. ర.)

జ: వ్రటన, వ్రటించు, వ్రటిలు.

వ్రటన వి. (√ వ్రట.) వర్తులత్వము. గుండ్రన. (శ. ర.)

వ్రటపడు (వ్రటము+పడు.) అ. క్రి. తక్కువగు,

చ. సరియగు నాకు దివ్యశరజాలములం దలపోసి చూడ న,న్నరుఁడు దృఢత్వలాఘవ గుణంబులఁ దక్కువ దూరపాతవి, స్ఫురణఁ గరంబు వ్రట పడు భూవర సౌష్ఠవరేఖ నేమియుం, దొర యఁడు ధైర్యశౌర్యపటు దోర్విభవంబుల హీనుఁ డెంతయున్. భార. కర్ణ. 1. 281.

గీ. సిద్ధమునికోటి గొనియాడ జిష్ణుబలము, వర్ధనము నొందెఁ దమలోన వ్రటపడక ... హరి. ఉ. 10. 182.

క. జననాథ యిదె శకుంతల, యనసూయారుం
ధతులకు నణుమాత్రం బై,నను వట్రపడదు
శీలం,బున నీయెడకింత ననిచి పుత్తెంచుటయున్.
పి. శకుం. 4. 109.

వట్రపెట్టు స. క్రి. (వట్రము+పెట్టు.) 1. తక్కువ పఱచు, తగ్గించు. 2. లక్ష్యపెట్టు.
ఉదా: వాఁడు నామాట వట్రపెట్టఁడు. (శ. ర.)

వట్రము వి. వక్రాకృతి.
ఉ. మైనపుటంటుపల్వగల మచ్చులచాలొరగల్లు
కట్టెలున్, దూనిక నాలుగేన్వారలతోఁ దగు
వట్రములోన నున్న నా,నానగరోద్భవంబులగు
నాణెము లుండెడు సంచిఁ గొంచు బే,రానకు
వచ్చు వన్నయధురంధరుఁ డంగడికిన్ గణింపఁ
గన్. శుక. 1. 420.
చ. మెలివడు శీఁగచుట్ల జిగిమించినపాగ జిమంగ
పచ్చడం, బలవడు చల్వదోవతి యొయారపుగంద
పుఁబూఁతడొల్లు బో,గులు మణిముద్రిక ల్వలపు
గుల్కెడువీడ్యము చంకవట్ర మం,త్రములతుద
ముచ్చెలున్ వెలయు గుప్తగుణుండను వైద్యుఁ
డొప్పగున్. శాంస. 1. 233.
విశ. హ్రస్వము, పొట్టిది. (చూ. వట్రపడు.)
జ: వట్రపడు, వట్రపెట్టు.

వట్రించు అ. క్రి. (√ వట్ర.) తిరుగు, పరాఙ్ముఖమగు.
గీ. వాహనము నెక్కి కైదువుపలమ మిగులఁ, బట్టి
మొనతల నెంతయు తయరసంబు, గదిసి
వట్రించు నృపులకుఁ గలుగు భ్రూణ, హత్యఁ
బోలుపాపం బని రాదిమునులు. హరి.ఉ. 1.105

వట్రిలు (ల్లు) అ. క్రి. (√ వట్రించు.) 1. ప్రవర్తిల్లు.
చ. నినుఁ గొనియాడ నేర్తు నన నిక్కువ మెవ్వఁడు
శక్తియుక్తుఁ డె,వ్వనిమనము న్మనీషయును
వట్రిలు నెవ్వనిజిహ్వాసాగు నే, యనువు ప్రశంస
చెప్ప సకలార్థ సహిష్ణుఁడ వీవు ... హరి. ఉ.
6. 50.
ద్వి. వంగకాయలు కట్టుకొంగులఁ బోదివి, లింగ
సన్నిహితుల భంగి వట్రిల్ల... బస. పు.
2. 391.
ద్వి. అక్కజం బొలయ నుదాత్తత వెలయ,
నిక్కంబు సంధిల్ల నియతి వట్రిల్ల ... పండితా.
పురా. 137 పొ.

2. కలుగు, జనించు.
క. దమఘోషసుతుఁడు తద్విభవము సూచి
సహింప కలుక వట్రిలఁగాఁ బీ, రముడిగ్గి నిలిచి
నిజహ,స్తము లెత్తి మనోభయంబు దక్కిన
వాఁడై. భాగ. 10. ఉ. 786.
ద్వి. అనవుడు హర్షించి యాశివద్విజుని, వనిత
పుత్రులు నాకు వట్రిల్లి రేని, నంబి పేరిడుదు దానలి
నెందరైన... పండితా. మహిమా. 287 పొ.
ద్వి. పువ్వు వట్రిల్లనోపునొ కంటిపోటొ... బస.
పు. 66 పొ. 30 పం.
3. తిరుగు.
ఉ. వట్రువగుబ్బలుం దొగరువాతెఱయుం జిలు
నవ్వువెన్నెలల్, దొట్రిలుముద్దుమోమును దళు
క్కనుమేను వెడందసోగయై, వట్రిలు కన్నుఁ
దోయి నిడువాలుఁగురుల్ ... విజ. వి. 2. 46.

వట్రువ వి. వ్యంజనముతోఁ జేరిన ఋకార చిహ్నము.
గీ. వట్రువయు ద్విత్వమును గల వ్యంజనంబు,
ప్రాసమై యుండునెడఁ బెఱప్రాసములకు, వ్యంజ
నంబు సమాక్షరంబైనఁ జాలు, వాని పై
నే స్వరం బైనఁ బూనవచ్చు. అప్ప. 3. 293.
విశ. గుండ్రము, వర్తులము.
సీ. నడుము వట్రువగాఁగ వెడఁదయై కలికెక్కి
యొప్పార వెలసి పేరురము దనర ... హరి.
పూ. 6. 177.
క. తూమెఁడు రసమునకుం దగ, వామెఁడు
పుండ్రేక్షులతలు వట్రువగలతా, దామములఁ
గట్టి ... హర. 2. 9.
క. అనుటయు రసలింగము నిడు, తనవట్రువ
ప్రేఁపసజ్జ దంతపుబరణిన్ ... మనుచ. 1. 78.
క్రి. విశ. గుండ్రముగా, వర్తులముగా.
ద్వి. పురఁటి వట్రువగాలి సుడియంగఁ ద్రిప్పు ...
హరిశ్చ. పూ. 782.

వట్రువముస్తె వి. చక్రల (వృ. వి.) (శ. ర.)

వట్రువసుడి–వట్రువ, వట్రుసుడి (శ. ర.)

వట్రుసుడి–వట్రువ వి. వ్యంజనముతోఁ జేరిన ఋకారమునకు గుర్తు.
గీ. కొమ్ముత్రుకారలు మఱి ద్వివర్ణమ్ము లగుట,
వానియెడమవి గురువులు వట్రుసుడులు,
ప్రాణములు గాన వానిశాపలను గల్గు, వక్ర
రములెల్ల లఘువులు నిక్కముగను. అప్ప.
4. 49.

వఠర విశే. (వటర?). సమర్థుడు, నేర్పరి.

ద్వి. వఠరవై కొంచెపువారిపైఁ జూపు, వటన మామ్ముందఱ నడవ దెల్ల పుడు ... ద్వి. భాగ. 8. స్కం.

('ఠవర' కు మాఱు రూపము. శ. ర.)

వఠరము సం. వి. అ. పుం. నీటికుండ.

వఠరుఁడు సం. విశే. అ. ఆ. అ. 1. మొద్దు, మంద బుద్ధి, మూఁఢుడు. 2... దుష్టుఁడు.

వి. ఆ. పుం. 1. బుద్ధిహీనుఁడు, అవివేకి, మూర్ఖుఁడు.

2. శఠుఁడు, దుష్టుఁడు. 3. వైద్యుఁడు.

వఠారి–వటారి విశే. సమర్థము.

సీ. మకరంద మాని మైమఱచిన గొనయంబు వెడ ద్రోయఁ గడివోనివింటితోడ, జలజ కేసర రాజిఁ జల్లెడు మూఁకగా దాఁటు వఠారిరథ్యముల తోడ, ... గీ. ... నిండునెలతోడ వలరాజు నిర్జరేంద్రు, నఖకు నేతెంచె భుజబలోత్సాహ మెసఁగ.... ఉ. హరి. 2. 194.

వడ1 వి. 1. వేఁడిమి, పరితాపము.

సీ. అడరునిట్టూర్పులు వడచల్లఁగా ముక్కు పుటము లొండొంట నుప్పొంగి తవర ... హరి. ఉ. 9. 225.

వ. సత్యభామ సాసూయంబుగ వాసుదేవున కిట్లనియె.

క. కలిగె నొక జాంబవతి వెన్నెల వడఁబడె దేల వలపు నీతల వేగెన్, బులియకు వేసవతులుగల, పోలఁతులచే పాటువడక పోరా దనియెన్. ఉ. హరి. 3. 115.

సీ. ఉడివోనివేఁడినిట్టూర్పుగాడుపుల బల్ వడలఁ గెంజిగిమోవి వాడువాఱ ... నీలా. 2. 83.

మ. కమలాప్తోన్నమదంశుజాలములు దిగ్భాగం బులం గ్రమ్మినం, గఁముదాంతఃస్థితలక్ష్మి యెండ వడసోఁకుల్ సైఁపఁగాలేక పత్రముల న్మాటుగఁ జేసి కప్పుకొనియెన్ ... పారి. 2. 68.

2. వేఁడిగాలి.

మ. స్ఫురదారణ్య మహీధరాపరసముద్భూతోగ్ర జీవానలోత్కరవిస్ఫారశిఖాలిఁగూడి ... వీచె వడ... లోకుల్ భీతిఁ గంపింపఁగన్. కు. సం. 6. 793.

3. తాపము.

ఉ. ...నృపాలతనూజుఁడు చిన్నవోయి మధ్యం దిన వేళ ... అగళపూరిత తోయమందుఁ దృప్తిం దురగంబుఁ దాను వడఁదేఱి మహో తపభీతి నయ్యెడన్. విక్ర. 3. 77.

సీ. వేఁడిమి వెదచల్లు వెన్నెల వడకునై చెయ్యి మోమున మాటు చేసికొనుచు ... యయా. 5. 118.

ఆ. వేల్పుగట్టుగవుల వెలువడి వడదేఱఁ జదలు వాఁకనీట జలకమాడి .... పారి. 4. 44.

4. శ్రమము, బడలిక.

క. ... కవేర దుహిత్ర మరాళీధ్వను లెసఁగు గాడ్పు ప్రతివడ యుడిపెన్... అము. 6. 92.

ఉ. తేలెడు కన్నుదోయి వడదేఱెడు ముద్దుమొగంబు సారెఁ గై, వ్రాలెడు గొప్పకొప్పు వసివాడెడు నన్నువగౌను కాఁకలం, దూలెడు లేఁతమేను నయి తొట్రిలు నమ్మగవాలు ... పాండు. 3. 65.

వ. వెండియు నక్కుండలీశయనుండు ... భీతుల వడఁదీర్చుచు సూతులఁగడతేర్చుచు ... ఉ. రా. 2. 61.

5. ఆఁకటిబాధ, క్షుద్బాధ.

చ. ... ఇప్పుడొక కాఱియచే వెతఁజెందివాఁడ వివ్విదినమున నీకుఁ గల్గు వడఁదేఱఁగఁ గర్కరికా ఫలావళుల్. శుక. 3. 417.

6. దప్పి, దాహము.

చ. తొడిఁబడ నమ్మ యక్క యని తూలుచు దీనత దోయిలొగ్గుచున్, వడమటి తేఱఁ దేఱ నల వాక్యము లెన్నక ... అము. 2. 59.

చ. చెలినునుమోవిపానకముచే వడఁదేఱక మోము మోమునం, బలుమఱు జేర్చి... ఉ. రా. 3. 122.

రగడ. కొడిసె తింత్రిణీకులము విదిర్చె, న్వడపింది జనావళివడఁ దీర్చెన్ ... బహు. 2. 13.

7. హిమము, మంచు.

ద్వి. మడువులలోన హేమంతకాలమున, వడఁజల్లు తఱిఁ బంచవహ్నిమధ్యమున ... ద్వి. పరమ. 2. 50 పా. 16. పం.

విశ. ఉష్ణము, వేఁడియైనది. (చూ. వడగాలి.)
జ : వడంబలి, వడగాలి, వడగొను, వడదాఁకు, వడఁదేలు, వడపప్పు, వడపిండె, వడముడి.

వడ² వి. గారె.
సీ. బొల్పు మాషాపూపము వడయనంగను ...అం. భా. 2, 255.
సీ. ఖండశర్కర జున్ను కండచక్కెరలు దోసెలు వడలప్పెమెపాసెములతోడ ... భీమ. 1. 60
2. మిరెపకాయలు లోనగు సంబారువులుచేర్చి చేసిన గారె.
సీ. కలవంటకము లిడ్డెనలు వడ లప్పము లతిర సమ్ములు తేనియలు ఫలములు ... ఉ. రా, 6. 122.
మ. కలమాన్నంబులు పప్పు లప్పడములున్ గారెల్ వడల్ బూరెలున్, ఫలముల్ చక్కెర లుక్కెరల్ సిగరలుం బచ్చళ్లు సద్యోఘృతం, బులుఁ దేనెల్ పరమాన్నముల్, పలురసంబుల్ కూరలు న్మన్ముగాఁ, గల నానావిధభక్ష్యభోజ్యములు వేడ్కన్ సీతవడ్డించినన్. సమీర.5. 115.

వడ నం. వి. అ. స్త్రీ. భక్ష్యవిశేషము, గారె

వడంబలి వి. (వడ¹+అంబలి) ఒక విధమైన అంబలి, తాపమును పోఁగొట్టునట్టి అంబలి
వ. ...పుండ్రేక్షురసపావకంబులు వడంబలి బేడలు వేపుడుసెనగ లనుపగుగ్గిళ్లు ... ప్రబంధ. 112.

వడఁకాడు అ. క్రి. (వడఁకు+ఆడు. స్వార్థమున.) కంపించు, వడఁకు.
క. సమరాంగణంబు కడుఘోరముగా నిరు వాఁగుఁ బోరు రథసంబున ది, క్రమిత వడఁకాడె ... భార. భీష్మ. 2. 290.
క. వెడవిలుతుకీర్తిజాలము, వడువునఁ జంద్రాతపంబు వాలుటయును ము,న్నడుకెత్తివదెంత ముతో, వడఁకాడెడుధైర్య మెడల వగలఁ బొగులుచున్. భా. రా. యు. 38.
క. వెలఁదికి మన మొనరించెడు, చలువలు రవి మేననైన శైత్యము నొందున్, బలుకులు వేయును నేఁటికి, వలిగొని వడఁకాడుచుండు వైశ్వానరుఁడున్. పి. శకుం. 3. 45.
శా. ... వహ్నియ, త్యంతంబున్ శిశిరత్వ మొంది నను గోత్రాలుల్ వడంకాడినం, గుంతీసూనుని చేతఁ గర్ణువ కనిం గోల్పాటు వాటిల్లునే. భార. కర్ణ. 3. 275,

వడఁకు-వణఁకు (రూ. వడంకు.) అ. క్రి. కంపించు
సీ. పడఁతి నీకరములుపట్టంగఁ దివిరి శంకించి వడంకెడుఁ గేలుసూడు ... భార. విరా. 2. 47.
ఉ ధాక నరాతు లెల్లను వడంకుచుఁ గప్పము తీకయానతు, ల్గాక ... విప్ర. 1. 43.
క. మేను గరుపాఱఁ దమి న,మ్మోని జపముఁ దపముఁ దన్ను మఱచి యనంగ, గ్లానిఁబడి కదిసి వడఁకుచు, హీనస్వరమెసఁగఁ బ్రోవవే నన్నను చున్. మనుచ. 6. 34.
క. ఉసు రసురనుచుం బొరలును, గసరును బవదలిఁగి వెసను గడగడ వడఁకున్ ... నీలా. 2. 84.
వి. 1. కంపము.
సీ. వైవర్ణ్యములు సెంది వడఁకులు దొడరి యశ్రులు జాఱి గద్గదికలు కడంగి .... హరి. పూ. 8. 183.
సీ చిలువమేపరి పుల్గు బలు చట్టు పలఁబుట్టు గాడ్పుచే హొదవిన కాళ్లవడఁకు ... ఉ. రా. 2 214.
మ. బెరపె న్మెన నిగిడ్చినట్లు వళు లుబ్బెన్ దుర్బలాంగంబు లం, కురము ల్సాపె రదంబు లంఘ్రులవడంకు ల్దిటె నాలారులై ... పారి. 5. 46.
క. శిశిరమరుదెంచె నంతట, నిశలాయతగతివహించె నెత్తమ్మితెగల్, కుశలత డించె దివంబులు, కృశియించె వడంకుముంచె నెల్లజనములన్. ఉ. రా. 5. 279.
సీ. వడఁ కనఁ గంపాఖ్య యడరును ... అం. భా. 1. 143.
2. హిమము, మంచు.
(చూ. వడఁకుగుబ్బలి, వడగల్లు.)
జ:వడఁకాడు, వడఁకుఁగొండ, వడఁకుమల, వడఁకుగుబ్బలి, వడఁకుమెట్టు, వడగల్లు, వడగవ్వ, వడవడఁకు, వడవడఁకులుగొను.

వడఁకుఁగొండ వి. (వడఁకు+కొండ.) చలిమల, హిమవత్పర్వతము.

ఉ. ...కయ్యపుం, బబ్బము లాచరించు మునిఁ బాలిఁగఁబట్టివడంకుఁగొండ పే,రుబ్బడఁగించి.... రామా. 1. 26.

వడఁకుమల వి. (వడఁకు+మల.) చలిమల, హిమవత్పర్వతము.

మత్తకోకిల. ... మరుమేపుకంథొర మామగా, నేటి నీటి తపంబుచేసెనొ యీవడంకుమలంచుఁ దా, మాటికిం గొనియాడుచుంజని మన్ను ఠేఁడట ముందటన్ ... యయా. 2. 41.

వడఁకుగుబ్బలి వి. (వడఁకు+గుబ్బలి). చలిమల, హిమవత్పర్వతము.

సీ. కలశ పారావారకన్యకామణి వాఁగఁ గమ్మ దమ్మివసించు గట్టువట్టి,వడఁకుగుబ్బలి రాచవారి కుమారి నా సింగంబు నెక్కెడు సింధుతనయ.... వరాహ. 9. 58.

సీ. తనమేను గరుపారఁ దమి మీఱి శశిధారి వడఁకు గుబ్బలికన్నె వడఁకుఁదీర్ప... ఉ. రా. 2.28.

క. ... ఉడుగక పొడ మెడుభయమున, వడఁకుల గుబ్బలికుమారి వడవడ వడఁకెన్ ... హర. 7.78.

వడఁకుమెట్ట వి. హిమగిరి.

మ. వడవాలున్ ఘటియింపు మంచు దివిజుల్ ప్రార్థింప నవ్వహ్నియుం, దొడుకుంద త్తడి జోదుతేజము సుధాంధోవాహినీవారి ని,ల్పుడు నయ్యేఱు వడంకుమెట్టకడ ఠెల్లుందార్ప నా ఠెల్లునం, బొడమెన్... చం. రా. 3. 6.

గీ. చారు లెఱిగింప వింటి దుర్వారభయద, మైన యీ వార్త నీవుఁ నా యాజ్ఞవడసి, తడయకించుక యిప్పుడివ్వడఁకుమెట్ట, దొర గడియ నేఁగి నీ నేర్పు కరము మెఱయ. పి. శకు. 1. 236.

వడఁబోయు నం. క్రి (వడియన్+పోయు.) వడిఁ గట్టు, వడియఁగట్టు. (శ. ర.)

వడగల్లు వి. బొ. (వడకు+కల్లు.) బ. వడగండ్లు, వడగండులు. వర్షోపలము, వానకురియునపుడు పడెడి రాయి , వానరాయి.

మ. వడి నమ్మేఘచయంబులం దొరఁగు దుర్వారాద్భుతాసారముల్, వడగండ్లుం బెరయంగఁ దీవ్రవిసరద్వాతూలుతోఁగూడి.... హరి.పూ. 7. 164.

చ. తరుణులు చంచలాలతలు తక్కరఖాండని కాయ మంబుదో,త్కరములు పాలుఁ దేనెలు ఘృతంబులు వాన లఖండ ఖండ శ,ర్కర లును ద్రాక్షపండ్లు వడగండ్లును శోభనభుక్తి వేళ దొ,లకరినమయంబు పేరెలమిఁ గైకొనకుండునె భోక్తృసన్యముల్. నైష. 6. 121.

వ. అప్పటప్పటి కుప్పతిల్లు కప్పురంపుటురవడి వడగంటి చాలునేలుకొన ... సమీర. 6. 152.

క. పుడమిఁ దనయాజ్ఞ సేకొని, వడపిన దంపతుల మీఁద నలి మరుఁ డింపే,ర్పడఁ బుష్పవృష్టిఁ గురిసిన, వడుపునఁ దొలువాన గురిసె వడగంటుల తోన్. కు. సం. 6. 855.

సా. దరిద్రుఁడు తలఁగడిగిన వడగండ్ల వాన.

వడగవ్వ వి. (వడఁకు + గవ్వ.) మత్స్య విశేషము. (శ. ర.)

వడగాలి వి. (వడ[1] + గాలి). వేసవియందు పడమర నుండి వీచు నిప్పుగాలి.

పీ. వడగాలియైన నప్పడఁతియూర్పులచెంతఁ బరఁగిన మలయాద్రి పవనుఁబోలు ... భా. రా. అర. 278.

సీ. తనలోన బడబాగ్ని దరికొని మండియు వడగాలి మీలపై సుడియనీక ... ద్వా. 2. 190.

సీ. పగలింటి ..., వేసవి వడగాలి నోసిన లేఁదీఁగ క్రొక్కారుఁ గని మవ్వమెక్కునట్లు... కు. సం. 7. 897.

వడగొను అ. క్రి. (వడ + కొను.) వేసవిని వీచు నిప్పుగాలిచే తాపమునొందు.

ఆ. అకట మనము వచ్చినది గడుదవ్వు నేఁ,డప్పు రంబు సొత్తమని తలంచి, తఱిమి వడచిఱిమి లతాతన్వి యిది వడ,గొనియె మోచితెమ్ము కొంతదవ్వు. భార. విరా. 1. 151.

వడచే—వడుచే న. క్రి. (√ వడియు). పోయు, కార్చు. (శ. ర.)

వడదాఁకు అ. క్రి. (వడ + తాఁకు). నిప్పుగాలి సోఁకు.

క. కొండవడ దాఁకి వాడి యె,కొండును దెస లేక యేడ్చు కోమలతను నా,ఖండలసమానుని శిశువు, నిండినకృపగోరి చేరి నెఱినంబుదముల్. హరి. ఉ. 9. 9.

క. ఉడురాజదీధితులఁ దిరు, గుడువడి తపియించు చును శకుంతల యుండెన్, బుడమి జనంబులు వెన్నెల, వడదాఁ కనుమాట నిక్కువం బై యుండెన్. పి. శకు. 3. 174.

వడఁదేలు అ. క్రి. (వడ1 + తేలు.) శ్రమనొందు.

ఉ. తేఁకువ దప్పి దప్పి వడదేఱెడుఁ గన్నులు మున్ను వంటియా, తూఁకువ లేక మేను గడుఁ దూలియయున్నది ... పి. శకుం. 3. 69.

వడదోలు వి. (వడము + తోలు) 1. గవుండ్లవాఁడు మొలకు కట్టుకొనెడు నిడుపుతోలు.

క. మోకును నిచ్చెనయును దా, టాకులబందంబు మెత్తనగువడదోలున్, జోకగు కత్తుల దొన యును, దూకంబునఁ బూని నిల్చెఁదొయ్యలి యెదుటన్. సురాభాం. 58.

మ. మొలచుట్టున్ వడదోలు .. తనరఁ బ్రాతః కాలమం దెప్పుడున్ .... చెన్న. 5. 252.

2. వేఁటకాఁడు శరీరమునకుఁ గప్పుకొనెడు నిడుపు తోలు.

క. వడతోళ్లను ముప్పిళ్లను, నడిదంబులు వెడఁద వాతియలుఁగుల పొదలున్, దడవిండ్లుఁ బంది గోళ్లను, గెడలుం ధరియించి శటులు కేలఁ కులఁ గొల్వన్.... శల్లా. 3. (శ. ర.)

వడప వి. కొబ్బరి మొ. చెట్ల మొదళ్ళను చుట్టియుండు వలవంటికప్పు. (బ్రౌ. ని.)

వడపప్పు (వడ1 + పప్పు.) శ్రమపరిహారార్థమై నానఁబెట్టిన పెసరపప్పు.

సీ. ... కప్పులేటిన వడపప్పుతోడ ... ఆము. 2. 73.

సీ. బడలినవారికి వడపప్పు పానకా లనఁటి పం డ్లోపినయన్ని గలవు ... ప్రబంధ. 57.

వడపిందె వి. (వడ1 + పిందె) 1. తాపము తీఱుటకై వాడెడు ఊరఁబెట్టిన మామిడిపిందె.

చ. అరుణగభస్తిబింబ ముదయాద్రిపయిం బొడతేర గిన్నెలోఁ, జెరుగును వంటకంబు వడపిందెలునుం గుఱువంగఁబెట్టి ... కాశీ. 4. 114.

(వడపిందెలను విశాఖమండలమున నీరు కాయ లందురు.)

చ. వలుచని యంబళుల్ చెఱకుపా లెడనీళ్లు రసా వళుల్ ఫలం,బుల్లును సుగంధి శీతజలముల్ వడ పిందెలు నీరుఁ జల్లయున్ ... ఆము. 1. 81.

రగడ. కొడిసె తింత్రిణీకులము విదిర్చెన్, వడపిందె జనావళి వడఁ దీర్చెన్ ... బహు. 2. 13.

2. వేఁడిచేత రాలిపోవు పిందె.

క. వల పలుమాట లనిమిష,పాలక యెల్లింట వేఁట ఫలియించు తదు,త్తాలతపఃకల్పకమున, రాలెడు వడపిందె నీదురాజ్యం బనఁగన్. కవిక. 6. 42.

వడపు వి. కొండపై పణుకుక్రింద నుండు గుహవంటి చోటు. (బ్రౌ. ని.)

వడపోయు స. క్రి. (√ వడియు.) వడియఁగట్టు, నీళ్ల లోనగునవి గుడ్డతో తేర్చు.

వ. వడపోసినట్లున్న వెన్నెలనిగ్గు నాటుకొన్నట్లు విరహపాండురంబగుతనువు తనపయిం జేర్చు కొని ... మృ. వి. 2. 84.

వడభి సం. వి. ఇ. ఈ. స్త్రీ - వలభి.

వడము వి. దండ.

సీ. ముత్తియములు, కట్టువడంబులు గట్టినూళ్లను సుద్ది సరితీఁగె మినుకులు సందిదండ,లు. ... దశకు. 3. 77.

ద్వి. శిరముగా నిడుపశ్వైతిరునామములును, దిరుమణి వడములుఁ దిరుచూర్ణములును,... ద్వి. పరమ. 3. 187 పా.

జ : వడదోలు.

వడముడి వి. (వడ1 + ముడి) (శత్రువులకు) తాపము కూడించుచోటు, భీముఁడు.

సీ. వడిముడియును నీవు వాయువాసవుల శక్తులు ధరియించిన దుర్జయులరు ... భార. శాం. 1. 140.

క. ... వడముడి యరిగినతెరు వేఁ,ర్పడఁ గని వేవేగ రథము వఱపెం గదియన్.

వ. ఇట్లు భీమసేనుఁ జేరంబోయి ... భార. భీష్మ. 2. 368, 369.

సీ. పెనఁగి వాయుతనూభవుని నివ్విధమ్మునఁ బడ వేయ నవ్వడముడియుఁ గినిసి ... జై. భా. 2. 85.

వడలు అ. క్రి. పుష్పాదులువాడు. (శ. ర., బ్రౌ. ని.)

వడవడ వి. వడఁకుటయం దగు ననుకరణము.

గీ. ధూళి పెల్లుగ నెగయంగ నేల గోడి, వడఁగఁ జనుమూఁకఁగని వడవడ వడంకి... భార. విరా. 5. 286.

క. వడవడ వడఁకుచుఁ గ్రమ్మఱ, నడుగులపై వ్రాలి యీ మహామతి యే నెక్కడ కర్మశేష మెక్కడ, వెడలింపఁ గదయ్య దురిత విషనిధి వలనన్. భో. రా. 3. 87.

గీ. గాలిగోలం బను పందుల ఘుర్ఘురంబు, బెడిదములఁ బుడమియు వడవడ వడంక. నెపుడు నెడయాని చీకట్ల నివము గొనుచు, నొంటిఁ జోర రానియట్లుగా నుండె మఱియు. యయా. 1. 44.

వడవడఁకు వి. (వడఁకు+వడఁకు.) మిక్కిలి వడఁకుట.

సీ. వడఁకనఁ గంపాఖ్యయడరును వడవడఁ కన నతి కంపంబు దనరుచుండు. ఆం. భా. 1. 153.

(చూ. వడవడఁకులుగొను.)

వడారము క్రి. విశే. బొత్తిగా. (శ. ర.)

వడవడ(ఱ)ఁకులుగొను అ. క్రి. (వడఁకు+వడఁకు+కొను.) మిక్కిలి వడఁకు.

క. కుడిచేత మాంసఖండము, లెడ కేలను మద్యరస సహితమగు కంచుం, గుడుకయు ధరించి ముదమున, వడవడఁకులు గొంచు నతఁడు వచ్చెం గుడికిన్. శివరా. 4. 38.

వడసాలె వి. తంతువాయ భేదము, సాలీలలో నొక తెగ.

వ. .... కమ్మరి వడ్రంగి కాసె కంచర యగసాల వారును ఆణికారి వడసాలె సాలె సాతుసాలీన సాతాని కటికవారును ... హంస. 3. 28.

వడి[1] వి. 1. వేగము.

చ. ... వడిగొని వార్ధి నిట్లు దరువం దరువన్ విష ముద్భవిల్లి ... భార. ఆది. 2. 15.

క. ఆ రథనివహంబులు న, వ్వారణములుఁ దెరలి మరలి వడిఁ బఱచుటయున్... భార. భీష్మ. 2. 294.

ఉ. ... కృతాభ్యసనలాటను దంతపుమెట్ల వెంబడిం, జేవడి వీణె మీటుటలు... ఆము. 1. 62.

(చేవడి—చేతివేగము.)

క. కావేరి దరులు గట్టంగ, వేవే పల్లవుండు దనదు వెట్టికి రామినిం, దా వానినుమటి కనువోం, గా వడిం గరికాలవిభుండు గాలం దుడిచెను. ... కొణిదెనశాసనము శ. స. 1146.

2. శౌర్యము.

చ. ... ఎంతయు భీతిఁబొంది రా, హరియు నరుండు గర్ణువడి కంత విధాతృఁడు దప్పె వానికిన్ .... భార. కర్ణ. 3. 377.

క. ఉడుపతి దరమిన వడిచెడి, గుడిగుండంబుల మరుంగుగొని యలశశియున్, బడమటి కరిగిన వెనుకను. బడి చను తమమనఁగ నీడ ప్రాగ్దిశఁ దిరిగెన్. రా. వి. 3. 22.

సీ. విభవంబు గలనాఁడె వెనువెంటఁ దిరుగుట వడి యున్న నాఁడె మావార లనుట ... రామ శ. 77.

3. శక్తి, సామర్థ్యము.

క. తడిగంట నెపుడుఁ దఱుఁగక కడి దఱుఁగఁగ వడియుఁ దఱిఁగి గాసిం బుడమిం, బడినఁ గన రాక మంచవుఁ, దొడుగఱులై రట్టె రుజలతో నేమందున్. మనుచ. 3. 131.

శా. అన్నా నే ముదివాఁడ లేవ వడి లే దెందెందొ నీ వేఁగఁగా, సన్నాహంబున వచ్చినాఁడవు గదా ... సమీర. 7. 65.

ద్వి. దడదడఁ దాఁకుచుఁ దగులుచు మతికి, వడి దెచ్చుకొనుచుఁ బోవక నిల్చు కొనుచు ... పండితా. వాద. 202.

4. తైక్ష్ణ్యము.

క. ఎండవడిచేత వాతెఱ, యెండ వడి న్నడచి మారు తేరితలహరీ, మండలతాండవఖండన, పాండిత్యమునం దనర్చుపాలేటిదరిన్. పరమ. 4. 223.

5. కాలము.

సీ. వడిసావి యెఱుకు విన్బడి గంటబలుమబ్బు కొక్కు గుంపుల కిడ్డ కొఱుకులవఁగ ... చంద్రా. 5. 52.

క. ఇంత యెఱుంగవు సైన్యము, లింతవడిం దలలు చీర లెఱుఁగక మోహా, క్రాంతంబు లయ్యె... భార. విరా. 5. 215.

సీ. వల్లభ చూచితే వైధవ్య మొక్కింత వడి యైనఁ గైకొన వలసె నాకు... భా. రా. యు. 392.

క. వెడఁగు పడి యచటఁ బెద్దయు, వడి నిలిచి
తలంచుకొని యవశ్యంబును నిప్పు డితనిఁ దెగఁ
జూడక చొప్పడునే యావిప్రశిశువు ప్రాణం
బనుచున్. నిర్వ. 10. 78.

సీ. ఇందిరాధిప నాకు నింక నొక్క విచిత్ర రూప
విలాసంబు చూపుమనినఁ, దాపసోత్తమ నన్నుఁ
దప్పక యించుకవడిఁ జూడు మన మౌనివరుఁడు
నట్లు, చూడంగ... వరాహ. 9. 111.

(కాల మనునర్థమునం దిది ఇంచుకాదిశబ్ద పూర్వ
కముగానే ప్రయోగింపఁబడు. ఉదా. ఇంచుకవడి.)

6. దారము మొదలగువాని పిరి.

సీ. నులిగొన్న చెలఁది పుర్వులనూలివళ్లునా సమ
రెడు ముడుతకన్బొమలవలన... కళా. 3. 83.

క. వడి దారము చెవులం ద్రొక్కుడు పలకయు
దిండు కదురు గుంజులుమం ద్రొక్కుడు బొమ్మ
యునుం ద్రిప్పుడు, పుడకయునుం గలుగు
రాట్నములు గైకొనుచున్. శుక. 2. 419.

చ. ... శాటి నెన్నడుము బిగించి పొగజతనంబునఁ
గైఁగరమంటి మీసముల్, వడినిడి యంగి చేతు
లెగవైచుచు వచ్చి రమాత్యు లత్తరిన్. ...
రా. వి. 5. 37.

7. పురిబిగువు. (శ. ర.)

8. పురిబిగువునఁ బడుచిక్కు. (శ. ర.)

9. వడియఁబోఁత.

ద్వి. కడివోనివన్నిటఁ గడుఁబెక్కుమార్లు, వడులు
దేరిచి మించ వాసనంగట్టి,... నవనీతంబు
చాయఁ, గలిగి వెన్నెలసోగకణికలో
యనఁగఁ, దెలివొందు నిడువాలు తిరుమ
ణుల్. .... ద్వి. పరమ. 188. పొ. 10. పం.

10. కొన్నియెడల నిది వాక్యాలంకారముగా నుప
యోగింపఁబడును.

సీ. వాహినియగు దానివడి మూఁట గుణియింపఁ
బ్రుతననాఁ బరగు ... భార. ఆది. 1. 80.

విశేష ప్రయోగములు

1. వడిగుప్పిగంతులు. బ. బాలక్రీడా విశేషము.

సీ. వామనగుంటలు వడిగుప్పిగంతులు చెఱకుల
పందెముల్ చిమ్మబిఱ్ఱాయి ... హంస. 3. 146.

క్రి. విణ. వేగముగా,

చ. కడుపున శూలమెత్తి వడి గాసిలి ప్రాణము
లేఁగునట్లయై, తొడిఁబడ ... హంస. 1. 254.

జ: వడికట్టు, వడికాఁడు, వడికాలము, వడిగల
తనము, వడిగలవాఁడు, వడిగోను, వడిగొలుపు,
వడిచుట్టు, వడిపెట్టు, వడియెక్కు, వడిపడు,
వడివేయు.

వడి[2] వి. (సం. వళిః. - ఛంద) – యతి.

చ వడియును బ్రాసము న్గణము వర్ణన లర్థము శబ్ద
మొప్పునే, కడమయు లేదు మత్కృతికి ...
రుక్మాం. 1. 27.

వడిఁగట్టు స. క్రి. (వడియన్ + కట్టు.)(క. ఒడిఁగట్టు).
(ఒక పాత్రముఖమున గుడ్డకట్టి నీళ్లులోనగు ద్రవ
పదార్థములను) వడియుఁబోయు. (శ. ర.)
సిద్ధపడు అనునర్థమున ఒక కవి 'ఒడిఁగట్టు'నకు
అపరూపముగా దీనిని ప్రయోగించినాఁడు.

క. గడిదేఱి జారవిద్యకు, వడిఁగట్టి దురంత కంతు
వనజశరాళిన్, బడఁజాలనికతమున నా, వడువున
నత్తొగటి బోటి వర్తిలఁ దొడఁగెన్. హంస
2. 25.

వడిఁబెట్టు స. క్రి. (వడియన్ + పెట్టు) పాత్ర ముఖ
మున గుడ్డకట్టి నీళ్లులోనగువానివి వడియఁగట్టు.

చ. ... మానసంబున నెలకొన్న క్రోధరసమున్
వడిఁబెట్టుచు నున్నకై వడిన్ ... పారి. 1. 113.

క. మడుగులు బావులు కొలఁకులు, వడిఁబెట్టిన
యమృతరసమువడువున నిండా, రెడు నిర్మల
జలములచేఁ గడు రమ్యంబయి జగతి నెగడు
పొగడొందెన్. భోజరా. 3. 185.

సీ. వడిఁబెట్టి లోఁ జెఱకడము సాఁబాలూన్పఁ
జెలఁగు సంబారంపుఁ జింతపండు... ఆము.
2. 97.

వడకట్టు వి. (√వడి1.) కుండలపై నిర్మించు నకిషీపని.

గీ. తీర్తిపూదెలు కులుకులు త్రేటగట్లు, గెఱల
మురువులు వడికట్లు కిఱుదుకట్లు, బొద్దు టీనలు
నునుపులు మొదలుగాఁగఁ, బనులు నిర్మించుఁ
గుండలపై నతండు... హంస. 5. 13.

వడిఁకాడు విణ. (వడి[1] + కాఁడు.) 1. వేగవంతుఁడు.
2. శౌర్యము కలవాఁడు. (శ. ర.)

వడికాలము వి. (వడి[1] + కాలము.) వేసవి.

క. తొడిగినపాముల విసమున, మెడవిసమును నొసలిచిచ్చు మెట్టులవడియున్, ముడివడఁగా వడికాలము, గడపుట కడునరిదియయ్యెఁ గఱ కంఠునకున్ ద్వా. 9. 13.

వడిగలతనము వి. (√వడి[1].) శౌర్యము, శూర త్వము.

క. వడిగలతనాన నీగిన, విడిముడిపనఁ బ్రాభవమున విజయనగరిలోఁ, గడునెన్న నేర్పుఁగలమేల్, నడకలఁ బెదవేంకటాద్రినరవరుఁ డొప్పున్ ... రాఘవ. పీఠి. 1. 37.

వడిగలవాఁడు వి. (√ వడి[1].) శూరుఁడు.

సీ. వడిగలవారిని బడబాది బలమిట్లుగడలఁబోవఁగ నీక నడపుదాత .... రా. వి. 5. 8.

(ఇచట సముద్రపరముగాను రాజును శ్లేషించి నాఁడు.)

వడిగొను అ. క్రి. (వడి[1]+కొను.) 1. వేగముగలుగు, త్వరపడు.

చ. ... వనజాయతేక్షణునిమట్టఁదలంచి మహోగ్ర హుంకృతుల్, వడిగొనఁ గొమ్ము లొడ్డికొని వాతులువిచ్చి ఖురాగ్రపాతనం, బుడమిఁ బగుల్చుచున్ ... హరి. పూ. 6. 87.

క. ఎడఁబడక యహోరాత్రులు, వడిగొని చదివింప నిట్లు వలయునె శిష్యుల్, గడునిద్ర లేమి నెంతయు, జడమతులై చదువుదప్పఁ జదువుచు నుండన్. భార. అర. 3. 288.

2. మెలిగొను.

'వడిగొన్న సకులతో' క్షేత్రయ. (శ. ర.)

3. వడియు, కాఱు, స్రవించు.

వ. మృదుదళపుటాంతరంబుల వడిగొనిన తేట తేనియన్... వసు. 4. 28.

వడిగొలుపు(ల్పు) స. క్రి. (వడి[1]+కొలుపు.) వడి గొనఁజేయ, మెలిపెట్టు, వడివేయు.

మ. బలుమీసల్ వడిగొల్పుచున్ బిగువుతోఁ జాల స్త్ర్యుఁడు... ఉ. రా. 5. 200.

సీ. వడిగొల్పి యొకకేల ముడిచిన క్రొమ్ముడి గొబ్బునఁ గటిఁ జుట్టుకొన్న చేల,ము ... కాళ. 1. 47.

వడిచుట్టు వి. (√ వడి[1]). చిక్కు, ఇక్కట్టు.

ఉదా. ఈమధ్య వానికి చాలవడిచుట్లు వచ్చినవి.

వడిపె(వె)ట్టు స. క్రి. 1. మెలిపెట్టు.

ద్వి. గొనకొని వడిపెట్టు కోకచందమునఁ, బని లేని నెఱసులు వట్టదొడంగె ... హరిశ్చ. పూ. 1423.

చ. చెలఁగికటారి బిత్తరము చిమ్మ వికారపు నవ్వు నవ్వుమీ,సలు వడిపెట్టు నూరక, మజాయనుఁ ద న్ననయంబు ... విక్ర. 8. 18.

సీ. తఱితీపు పుట్టించి తక్కుచేకాసెల్లి వడివెట్టిరాఁ దీయువారిఁ జూచి ... విప్ర. 4. 16.

వ. కొటికత్తెలు పుడికినం దేఁటిదాఁటునకు నెరసు లేకుండ నొడికంబుగా వడివెట్టిన తావికుప్పలం బోలె నొప్పి పూచినయశోక భూజాత పోతం బులును ... కేయూర. 4. 50.

2. నులుము

సీ. గీ. అలుకచేనుండ బుగ్గలు నులిమి తిట్టి, తొడలు వడిపెట్టి కోదండ మడరఁ గట్టి, రెట్టలెగఁబెట్టఁ బట్టించు జేపుమాపుఁ, గొట్టిబెట్టుగ సజ్జన కోల దెగను. హంస. 3. 141.

వడియఁగట్టు స. క్రి. (వడియన్+కట్టు. క. ఒడిఁ గట్టు.) వడియఁబోయు. వడిఁగట్టు.

సీ. తగువాసనావాసితములైన పచ్చళ్లు వడియఁ గట్టిన యానవాల పెరుఁగు ... విక్ర. 4. 188

వడియఁబోఁత వి. (√ వడియఁబోయు.) వడియఁ బోయుట. (శ. ర.)

వడియఁబోయు స. క్రి. (వడియన్+పోయు.) బియ్యములోనగువానిని కడిగి నీళ్లుపోవునటుంచు. (శ. ర.)

వడియము వి. (సం. వటకః.) (ప్రా. వ్లడయు.) వట కము, భోజనములో నంజుకొను వ్యంజన విశేషము.

చ.... నాలుగేన్, పొగపిన కూరలు వ్వడియముల్ వరుగుల్ పెరుఁగుల్ ఘృతప్లుతిన్... ఆము. 1. 80.

వ. ... పచ్చడులుం గిచ్చడులును బజ్జులుం గిజ్జులును వడియంబులు గిడియంబులును... కాశీ. 7. 185.

వ. ... వఱుగులు వడియంబులు పెరుఁగువడియంబులు... హంస. 1. 105.

వడియు అ. క్రి. 1. కాఱు, స్రవించు.

క. అత్తఱిఁ గడుఁ బెల్లుగఁ గ్రొన్నెత్తురు వడియుటయు నతఁడు నిర్భరమూర్ఛాయత్తుఁ డగుడు ... భార. కర్ణ. 1. 196.

చ. కడఁక దలిర్ప నీవు మధుకైటభదైత్యులఁ జక్రధారచే, మెడలు దెగంగ వ్రేయునెడ మిక్కుటమైన తదీయరక్తముల్, వడిసిన యొడికల్ నెరయ వ్రాసిన లత్తుకభంగిఁ జోద్యపుం, దొడవుగ నొప్పు నీతొడవు తోరపుటొప్పుఁ దలంతు మీశ్వరా. నృసిం. 3. 33.

క. ఆడినఁ గూడినకినుకన్, వీడినజడముడియుఁ బొగలువెడలినచూపుల్, పోఁడిమి గొను నిట్టూర్పులు, వాడినడెందమును మేనవడియు చెమరునై. పాండు. 5. 204.

సీ. కుచసురాద్రి గరంగె ఘోర తాపార్చినా వడియు పుప్పొడి తోడివలపుఁ జెమట .... వసు. 3. 110.

క. గడగడ వడఁకుచు నశ్రులు, వడియఁగఁ జేదోయి మొగిచి స్వామీ కోపం, బుడుగుము శాపంబునకున్, విడుమర యెన్నఁడగుఁ జెప్పవే కృపతోడన్. భోజరా. 6. 249.

క. తలిరులతుదఁ జినుకులు జల,జల వడియఁగఁ దడిసి మెలఁగు చలికరువలి ను,న్నొలపమున విరియు పరువపుఁ, దొలుమొగడల వలపుదెలుపు తోటలలోనన్.... పారి. 5. 103.

2. ఇంకు, శోషిల్లు.

సీ. దళితారిరక్తాపగలు నిండి పాఱమి వారిధులిట మీఁద వడియకున్నె ... రాజ చ. 2. 12.

3. కృశించు, చిక్కు.

సీ. గీ. వడియు నెమ్మేని కొక వింత బెడఁగు నెఱపు, సరిగచెంగావిపావడ చలువవలువ, చెలువు గులుకంగ ... దశా. 8. 378.

జ : వడఁబోయు, వడచు, వడపోయు, వడిఁగట్టు, వడిఁబెట్టు, వడియఁగట్టు, వడియఁబోఁత, వడియఁబోయు, వడుచు, వడుపు.

వడియెక్కు అ. క్రి. (వడి[1] + ఎక్కు.) వడిగొను, మెలిపడు.

క. విడువని యభ్యసనంబున, వడియెక్కిన స్నేహసూత్ర వల్లులఁ బెనుపం,బడిన ఘన మోహపాశము, విడిపించుకొనంగలేక వేఁగెద వనినన్.... ప్రబోధ. 5. 27.

వడిలము సం. వి. అ. న. - బడిశము.

వడివడు అ. క్రి. (వడి + వడు) వేగముచెడు.

మహాస్రగ్ధర. ... పాండురంగా,వనిఁ బావః పున్యజన్య వ్యవహృతిఁ గన వేవంక దుష్పంకశంకన్, నరరాశిం జొచ్చు నేత్రైవడి వడియడఁగున్ వారిజభ్రూణసూతీ ... పాండు. 3. 128.

వడివేయు స. క్రి. (వడి + వేయు.) వడిపెట్టు. వ్యవ. వాఁడు దూరక మీసలు వడివేయుచున్నాఁడు. (శ. ర.)

వడిసెల-ఒడిసెల

చ. వడిసెలచేతఁ బట్టుకొని వావిరి చక్కని పైట జాఱఁగా ... దొడదొడ మంచమెక్కె నొక దొడ్డ మిటారపు రెడ్డి కూతురున్ .... వీథినాటకము. 30. ప్ర.

వడుకు స. క్రి. కదురు మున్నగువానిని త్రిప్పి దూదిని నూలుగా తీయు.

సీ. కాలచక్రముఁ ద్రిప్పు కమలనాభునిశక్తి నా నూలు వడుక రాట్నంబుఁ ద్రిప్పు ... శుక. 2. 410.

ఉ. ప్రత్తినిఁ బ్రోఁజుచున్ వడికి బ్రాహ్మణుఁడిచ్చు పవిత్రతంతువుల్ ... ఉ. హరివ. 4. 70.

సీ. సంతలోఁ బ్రత్తిబిచ్చములెత్తి నూఱాఱు వగల జన్నిదములు వడికివడికి ... శుక 4. 109.

జ : వడుకుడు.

వడుకుడు వి. (√ వడుకు). వడుకుట. (శ. ర.)

గీ. వడుకు డనఁగను దంతుసంభవనహేతు,క్రియ ... ఆం. భా. 2. 294.

వడుగఁడు వి. (సం. వటుకః. ప్రా. వడుఓ.) బ్రహ్మచారి.

ఆ. గోఁచి బిగియఁగట్టుకొనిన యావడుగని, మత్తి కాని రతికి మరపవలయు ... భాగ. 9. 688.

క. వడుగఁడవై మూఁడడుగులు, అడిగితివౌ భళిర భళిర ... కృష్ణ. శ. 41,

వడుగు వి. (సం. వటుః.) 1. వడుగయిన బాలుఁడు. బ్రహ్మచారి.

క. ఒడల నసలుకొను నెత్తురు, గడిగి రఘూద్వ
హుని సమ్ముఖముచేయుదు ని,వ్వడుగు నని తన
రథముపై, నిడుకొని చనియె న్మఖాశ్వ మేఁ
గెడు దెసకున్. జై. భా. 6. 128.

గీ. దబ్బ వ్రేలి యుంగరము మేధావిబొట్టు,
మడుఁగు పేలిక తన కెడమడుగుగాఁగ ...
హరి. ఉ. 10. 283.

ఆ. బ్రహ్మయైనఁ గూఁతుఁ బట్టకమానఁడు, వడుగు
కింతి పొత్తు వలదు వలదు ... భాగ. 7. 422.

గీ. వలుగుదామెనఁ బెనచిన గళముతోడ, జంట
వెన్నాడు క్రేపుతోఁ జాల నలసి, నడచు ధేనువు
నొకచిన్న వడుగురొప్ప, నయుతు నాశ్రమవాట
మయ్యతిథికాసి. పాండు. 5. 190.

2. ఉపనయనము.

సీ. పంద్రెండు మొదలు నిర్వదినాల్గుతుదగాఁగ
వడుగు చేయఁగఁ దగు వైశ్యులకును ... విజ్ఞా.
ఆచా. 18.

ద్వి. వడుగని యిదియేమి గడియించె దీవు, జడుఁడ
వెల్లె శివీశ్వరునిఁ గొల్చియును ... బస. పు.
1. 426.

ఆ. ముద్దుకొమరు లెలమిఁ బ్రొద్దు ప్రొద్దున కొక్క,
వన్నె యలరఁ బెరుగుచున్న వడుగు. లదను
మెఱయఁజేసి చదువుసాములు మొదలుగలుగు
విద్దె లెల్లఁ గఱపి యంత. అచ్చ. రా. బాల. 86.

వడుచే-వడచే స. క్రి. (√ వడియు). 1. నూనె
లోనగు వాని దించి.

సీ. అలఁతి దంతంపుఁ గామలపీలి సురటులు శోధించి
వడిచిన జుంటితేనె ... పి. శకుం. 1. 98.

సీ. కలువపువ్వాళ్ళచేఁ గసమైన వెన్నెల వలిప
వెన్నెలలోన వడిచితేర్చి ... పారి. 2. 48.

2. కార్చు, స్రవింపఁజేయు.

సీ. తళుకు నిద్దంపుటద్దపు మోము కళదప్పె వలవల
కన్నీరు వడువకమ్మ .... అని. 2. 66.

వడుపు వి (√ వడియు) వడియుట.

గీ. బుగులుకొను తావి సిరము కప్పురముతోడ,
వడుపు దివ్వని ఘుసృణ ద్రవంబుతోడఁ;
బొందుగామేళవించిన చందనంబు, నాతి
కొండొక కలకంఠి నలుగుఁబెట్టె. వేం. పంచ.
4. 310.

చ. కరఁగినడెందముల్ వడుపుఁగానని కోర్కులు
పారవశ్యమున్, బొరసిన మిట్టచూపులు ...
పాండు 3. 69.

(విడుపుఁగానని - ముద్రి. పా.)

వడువు[1] వి. విధము, రీతి.

క. ఉరగమువై యుండి మునీ,శ్వర వేషము దాల్చి
యున్న వడువెంతయున,చ్చెరువిది ... భార.
ఆది. 1. 15.

క. అడవులదవశిఖదరికొను, వడువున నిట్టరి బలం
బవారణఁబొడిగా, వడరియతఁడాజి.... భార.
ద్రోణ. 1. 77.

క. తొడిగిన కుప్పస మూడ్చిన, వడువున నా
రాజు ... భోజరా. 1. 137.

సీ. వేలాపనమునందు విలసిల్లు విద్రుమవల్లిక యుద
యించు వడువువోలె ... కు. సం. 3. 272.

క. బొత్తెంచి రాముపడువ,చ్చొత్తిన చందమునఁ
దనువులొప్పఁగ రూపా, యత్తంబులైన జన
ముల, చిత్తములు వికాసమొంద సీతా తన
యుల్. నిర్వ. 10. 118.

క. వనవాసము సేసియుఁ ద్రిభు,వన రాజ్యము
పేయునట్టి వడువున సంతో,షనిబద్ధబుద్ధియగు
యమ, తనూజునకు భక్తినెఱఁగి తానిట్లని
యెన్... భార. అర. 1. 66.

సీ. కడుఁజిట్టినట్టి బంగరుపూఁత పొక్కిళ్ళ వడువుఁ
జూపెడు మేనిపళులవలన ... కళా. 3. 91.

వ. ... ఫణిభూషణున కద్దురవస్థనుడువన్ బరువు
విడుచున్న వడువున దవ్వుల మిడిసిపడ ... ఉ.
రా. 3. 78.

గీ. ... వాసవుఁడు బలుఁడును బోరువడువుదోఁప,
నట్లు గదిసి జయోల్లాస మతిశయిల్ల ... ఉ.
హరి. 1. 34.

క. వడిఁబాముద్రేలఁగట్టిన, వడువున నలుగడల
ముసరి వార్వాహంబుల్ జడివడిఁ గురియం
దొడఁగెను, వెడవెలుపును లేక పాండవేయుని
మీదన్. హర 7. 168.

వ. బిలంబు తెఱచిన వడువునఁగురిసె ... హర.
2. 28.

వ. ... తుదముట్టంజదివె నేనియు సముత్పన్న విజ్ఞానుండై ... అలబ్ధమధుండు సిక్థకంబును విడుచువడువున విడువవలయు ... అము. 1. 78.

వ. మిన్నువిఱిగి పయింబడిన వడువున ... మనుచ. 3. ౯.

క. జడియక యిపు డా సతి యే, వడువున బొంకంగ వలయు వనరుహాగంధీ, యడుగుందప్పిన యప్పుడె, పిడుగుందప్పు ననుమాట పేర్కొన వినవే. హంస. 1. 247.

క. గడిదేఱి జారవిద్యకు, వడిఁగట్టు దురంతకంతు వనజశరాళిన్, బడఁజాలనికతమున నా, వడువున నత్తొగట బోటివర్తిలఁ దొడఁగెన్. హంస. 2. 25.

వ. ... పులియడుగు తపసికొడుకు వెనుకొనెడు పాలకడలి వడువన వసంతసమయంబు ననుసరించు కుసుమసముదయ సమృద్ధిపగిది... చంపూ. రా. 3. 25.

గీ. వఱదఁగాష్ఠముల్ గూడిన వడువె బంధు, సంగమంబ వివాసిన చాడ్పు తద్వి.యోగ మింత చూచినవాని నుమ్మలికము, వొరయనేరదు దానవవరతనూజ. భార. శాంతి. 4. 56.

గీ. ... మురువుఠీవియు నామోదమును జవంబు వడువునొప్పంగ గంగమ్మ నడుపుమమ్మ ... భీమ. 4. 175.

సీ. వలరాజు సచివుల వడువున బెడఁగగు కర్కశ పత్త్రములఁగరమువాడి, చూడ్కుల.... భార. ఆది. 8. 74.

సీ. ఉడుపతి సంగతి నెడపి తాఁజనలేని వడువున నడలందు జడనుదోఁప ... శశాం. 5. 121.

క. వారుగదా గణములుపతి, వారలలోఁగలసి మెలఁగు వడువున నయ్యె, వారి తెఱఁగెఱుఁగ వలయును ... భార. శాం. 3. 39.

వడువు[2]**–వడుగు** వి. (సం. వటుః). 1. బ్రహ్మచారి.

సీ. ధర్మాభి వృద్ధిగాఁదగు వడువునకు నీ నిల్లడ బ్రహ్మచే నిడఁగఁబడిన, యిక్కన్య ... భార. ఆది. 6. 248.

గే. ఒసఁగి యెడ పేర్పులోఁగాఁగు చున్నయాల, పాలువడ్డించుటయు మౌని పాలవేళ, మనవి వారలచేతికి నంది యిచ్చు, వడువున భుజించెవడు విపుర్వ్యంటకంబు.... పాండు. 4. 174.

వ. ... వాచంయమవంశకంఠీరవంబ యీ శరీరపాదంబునకు నాదికారణంబగు నీ హృదయంబని యుచ్చరించుటన నోరుపొక్కుచున్నయది. ఉన్నయట్ల నొడువు మనవుడు నవ్వడు విట్లనియె. పాండు. 5. 198.

2. కుమారుఁడు.

ద్వి. జడియుచు వచ్చియుఁ జాలబాలెంత, వడువున నందుని వడువు నీక్షించి ... అ. మ. క. 1. 27. పా. 1. పం.

వడును వి. మోటుతనముగా చలువ చేయుటచే వస్త్రమునందు పడుగుపేకలు సందిచ్చి వంకరగా తొలఁగుట. (శ. ర.)

జ : వడునుపోవు.

వడుసుడి వి. [(వడును + సుడి.) (రాజులకిచ్చు) దండువు. (శ. ర.)

వడును పోవు అ. క్రి. (√ వడును.) వస్త్రము వడును కలదియగు.

వ్యావ. చాకలి యీ క్రొత్త బట్టను వడును పోవు నట్లు చేసినాఁడు.

వడె(డియ) వి. చిలుకకొయ్య, నాగదంతకము.

గీ. చిలుక కొయ్యన వడెనాఁగఁ జెలఁగుచుండు, నాగదంతకము ... ఆం. భా. 2. 30.

వడ్గు–వడుగు వి. బ్రహ్మచారి.

ద్వి. తెఱఁగొప్పఁ జంద్రమతీ దేవితోడ, గుఱుతులు సెప్పి వడ్గులు చనిరంత ... ద్వి. హరిశ్చ. ఉ. 1839. పం.

వడ్డగి వి. వడ్రంగి.

వడ్డగికి ఖ 2 (వృత్తి.) చే. శా. శ. 1185.

వడ్డన–వడ్డెన వి. (√ వడ్డించే.) వడ్డించుట.

క. జిడ్డుంగడలిదొరల్లుం, డొడ్డుకొనం దొడఁగెఁ గేలి యొడ్డున్నవలా, లిడ్డ తెలినిగ్గు టిడ్డెర, వడ్డనకున్ దొడ్డులడ్డు వాల్ పంచుటకున్.... బహు. 4. 31.

సీ. అన్నాదివ్యాన మలరు వడ్డనయన ... ఆం. భా. 2. 260.

వడ్డవారము వి. మందవారము, శనివారము.

చ. ... పౌష్యమున సితేతరార్కధిశా(సౌ)రి దినంబున ...

వ. ... నేంటి పౌష్య బహుళసప్తమి వడ్డవారమున... (1081.) నా. శా. 666. (1050.) చే. శా. 747.

వడ్డవి–వ్రడంగి.

వ. ...వడ్డవిపేరు 1ట్టికి చి 8 కు 47. దా. శా. 1334.

వడ్డి వి. (సం. వృద్ధి. క. బడ్డి.) అప్పిచ్చినవానికి అప్పు పుచ్చుకొన్న వానివలన నెలకు నూటి కింత యని పెచ్చుగావచ్చు ధనము.

క. కాలంబు జనంబుల వడ్డికిచ్చు వాతని, వల వల వడఁ బోదివి తనకు వశ్యులఁ జేయున్ ... భార. శాం. 4. 443.

ఉ. ఆ సభలోనఁ గొన్న ఋణమంతయు నీఁగఁగఁ గంటి వడ్డితో ... భార. కర్ణ. 3. 195.

గీ. నిచ్చ నిచ్చ వడ్డి నెల నెల వడ్డోడఁ, బాటి వడ్డి వడ్డిపైపైని వడ్డి, యనఁగ నాల్గుదెఱఁగుల య్యె నా వడ్డి దాఁ, దగవులోడ నెక్కుఁ దరతరంబ. విజ్ఞా. వ్య 66.

గీ. ఆనితంబవిలంబి కాలాహికల్ప, ఘనకచ గ్రంధి నచటి భృంగముల కసిత, దీధితులు వడ్డికొసఁగుచు దేవపూజ,విరులుచిదిమెడి కపటభూసురునిఁ గనియె. మనుచ.... 3. 88.

సీ. గీ. ....వడ్డి తేమాన మనఁగను వఱలు వృద్ధి... అం. భా. 2. 227.

జ : వడ్డికాసులస్వామి, వడ్డిబ్రతుకు.

వడ్డించే న. క్రి. 1. భోజ్య పదార్థములను పాత్రము నందుంచు.

ఉ. సంచిత బాహుమూల రుచి సంపద పొంపిరి పోఁ గెలఁకులఁ, గుంచె యెక్కర్తువై వనొక కోమల పల్లవ పాణిలీల వడ్డించె నృపాళి మౌళికిఁ గటీతట హాటక మేఖలానమ,భ్యంచిత కింకిణీ రవము నందియ మ్రోఁతలు సందడింపఁగన్. రాజ. చ. 2. 130.

ద్వి. పాలుమాలింగంబు పళ్లెరంబునను, వడ్డించుకొన నవుమ్రవతము నావుడును ... పండితా. మహిమా. 289. పా. 5. పం.

సీ. ఏ తల్లి వడ్డింప నింపుతో భుజియించు జనులకు మాతృవిస్మరణ మొదవు .... దశా 1. 50.

సా : వడ్డించువాఁడు తన వాఁడైన కడపంక్తిని గూర్చుండు మన్నాఁడు.

1. కఱులోనగు వానితోఁ గొట్టు.

క. కాదేని జేతిరోఁకట, వాదులు వారించి లెస్స వడ్డించినచో,నీ దిక్కున నీ కెవ్వరు, రా దిక్కని పల్క నవ్వియతఁడిట్లనియెన్ ... విప్ర. 4. 60.

జ : వడ్డన, వడ్డించుకొను.

వడ్డించేకొను న. క్రి. (√ వడ్డించే.) భాజనము నందుంచుకొను.

ద్వి. కుడువఁజిక్కిన కాయకూర లన్నంబు, వడఁకక మఱిమీఁద వడ్డించుకొనిన ... పండితా. దీక్షా. 33. పా. 11. పం.

వడ్డికాసులస్వామి వి. (√ వడ్డి.) వేంకటేశ్వరుఁడు.

వ. తలక్రిందఁ జేతు లిడుకొని యోవడ్డికాసుల స్వామీ యీమాఱు గాచిన బిడ్డలంగని మీఁపేరుఁ బెట్టెద మని మ్రొక్కుచుఁ గన్నులు మోడ్చుకొని యుండువాఁడును ... ప్రబంధ. 788.

వడ్డిబ్రతుకు వి. (వడ్డి+బ్రతుకు.) వృద్ధిజీవిక, వడ్డికిచ్చి బ్రతికెడు బ్రతుకు, సొమ్ము వడ్డికిచ్చి యా వడ్డి వలన జీవించుట. (శ. ర.)

వడ్డెన–వడ్డన వి. (శ. ర., ప్రౌ.)

వడ్డోలగము ("ఒడ్డోలగము" నకు అపరూపము.) వి. నిండు కొలువు.

ద్వి. ఆరుదగు శ్రీ మల్లికార్జును దివ్య, వర మంటప స్థలి వడ్డోలగమున ... పండితా. దీక్షా. 3. పా. 23. పం.

వ్రడంగము వి. వ్రడంగిపని. (శ. ర., వా.)

వ్రడంగి–వడ్లంగి వి. (సం. వర్ధకిః.) 1. కఱ్ఱపని చేయువాఁడు.

ద్వి. కీలువొందించి యాక్రియ రాటనముల, వాలి యాడించు నా వ్రడంగి యతఁడు... బస. పు. 4. 65.

2. ద్వారాఘాటము, వ్రడంగిపిట్ట.

సీ. జిట్టగొబడి డాబజీను వ్రడంగి .... అం. భా. 2. 98.

జ : వ్రడంగి పిట్ట.

వ్రడంగిపిట్ట వి. (వ్రడంగి+పిట్ట.) పక్షి విశేషము ద్వారాఘాటము.

వడ్రము వి. కఱ్ఱపని, వడ్రంగిపని.

గీ. ... వడ్రమనఁగఁ బరగు వర్ధకి కర్మంబు... ఆం. భా. 2. 284.

జ : వడ్రవాఁడు.

వడ్రము సం. విణ. (అ. ఆ. అ.) పెద్దది, గొప్పది. (వాచ. విల్యమ్సు.)

వడ్ర(డ్ల)వాఁడు వి. (√ వడ్రము.) కఱ్ఱపని చేసి జీవించు కులమువాఁడు, వర్ధకి.

సీ. ... వడ్రవాఁడనంగ.

గీ. వర్ధకి విరాజిలుచునుండు ... ఆం. భా 2. 284.

వడ్ల వి. కఱ్ఱపని. (శ. ర.)

వడ్లంగి=వడ్రంగి వి. 1. పక్షి విశేషము.

సీ. పిచ్చుక కేరిజ బెగ్గురు వడ్లంగి చీడ చెమరుగాకి చిల్క ... ప్రబంధ. 234.

2. వర్ధకి.

సీ. ... వడ్లంగి వడ్రవాఁడనంగ ...

గీ. వర్ధకి విరాజిలుచునుండు ... ఆం. భా. 2. 284.

వడ్లకంకణము వి. (√ వడ్లు.) ఒకజాతి కొంగ. (శ. ర.)

వడ్లచిలుక వి. (√ వడ్లు.) ఒకజాతి ఱెక్క పురుగు. (శ. క., వా.)

వడ్లత వి. వర్ధకి స్త్రీ, వడ్లది. (శ. ర.)

వడ్లు వి. బ. (ప. వరి.) శాలిధాన్యము.

సీ. ... వ్రీహిసామాన్యంబు వరివడ్లు నాఁగను వఱలుచుండు ... ఆం. భా. 2. 238.

వ. వడ్లుడంచ్చెడు ఆణ్డువాణ్డ్రు. (కు. 36.) దా. శా. 1288.

వ. ... వడ్లుం బ్రాలునుండంచ్చి యెంగిల్లెత్తి ... దా. శా. 1015.

సా. వడ్లను పెరుగును గలుపుట.

గీ. కణఁగివడ్లును పెరుగును గలుపుశంగి, వకట వికటంబులగు ప్రశ్నలడిగె నదియు ... వాసిష్ఠ. 2. 132.

సా. వడ్లతోఁ దట్ట యెండుట=ఒకరితోపాటు మఱియొకరు బాధపడుట.

గీ. ఇట్టివానికి మావారలిచ్చినపుడె, వడ్లతోఁ దట్ట యెండఁగావలసి వచ్చె... కలువాయిశ. 86,

జ : వడ్లకంకణము, వడ్లచిలుక.

వణఁకాడు అ. క్రి. (వణఁకు + ఆడు. స్వార్థమున.) కంపించె.

క. వాలిక మెఱుంగుఁ దూపులు, నాళీకాసనుఁడు గినుక నారాయణుపైఁ, గీలుకొనఁ జేసి యార్చెను, నాలుగు మోములను త్రిభువనము వణఁకాడన్. శివరా. 1. 86.

గీ. ... మిగులనలముట తన్పని మేటి తరఁగ, గలుఁగునను మాటికిని వణఁకాడఁ జొచ్చె ... అచ్చ. భా. 3. 42 పొ.

వణఁకు=వడఁకు అ. క్రి. (క. ఒణఁకు.) 1. చలించె, కంపించు.

క. అరచేందురుఁడెందములోఁ, జొరఁబాఱి వణంకు తోఁకఁ జేక్కయపోలెన్, నరకుండేసిన బాణము, హరినిటలతటంబు నాఁటి యల్లలనాడెన్. ఉ. హరి. 1. 153.

గీ. ... పాఱుఁదెంచి కీరంబులు పండ్లుగఱవ, వణఁకు దాడిమిఁ జూచె భూవరుఁడు వేడ్క ... నైష. 1. 96.

వ ... వలవలనైన దంతములు వంగిన మేను వణంకు మస్తమున్ ... విక్ర. 2. 155.

2. భయపడు.

సీ. లేదువో గృహిణిపై మోదంబు లోకాప వాదంబునకునైన వణఁకవలదె ... నిరం. 2. 98.

వి. 1 కంపము, వేపథువు.

ఉదా : అతనిని చూడఁగనె శరీరమున వణఁకు పుట్టినది.

ఉ. కగ్గినచెక్కులుం జెమటగారెడు మోములు వాడివత్తలై, తగ్గినమేనులున్ వణఁకు దార్కొను కౌనులు సారెసారెకున్. ... ఛిన్నని మోములు గానిపించినన్ ... విప్ర. 2. 53.

2. భయము.

ఉదా : రణరంగమును జూడఁగనే వీరలకు వణఁకు గలిగినది. ఎవరితోఁ జెప్పినను వాకు వణఁకు లేదు.

3. మంచు, హిమము. (చూ. వణఁకుగుబ్బలి.)

జ : వణఁకాడు, వణఁకుగుబ్బలి.

వణఁకుగుబ్బలి వి. (వణఁకు + గుబ్బలి.) హిమవత్పర్వతము.

చ. విరచితభోగభాగ్యముల విశ్రుతి కెక్కిన యాదిశక్తికిన్, గురుతరమైన యావణఁకుగుబ్బలి పట్టికిఁ గోరి మ్రొక్కెదన్... ధనాభి. 1. 6.

వణఁకుగుబ్బలిపట్టి = హైమవతి, పార్వతి.

వణఁకుగుబ్బలిరాచేవారు = హిమవంతుఁడు.

సీ. వణఁకుగుబ్బలిరాచేవారికూరిమికన్య భీమయ్య శుద్ధాంతభామఁ గొలిచి.... భీమ. 3. 184.

వణికము విశే. ఒప్పిదమైనది, మనోహరము.

సీ. వణికమౌ మాణిక్యకోణిగలఁ జెన్నొందు పుష్యరాగపు వలభుల నెసంగి ... ఉ. హరిశ్చ. 2. 149.

వణిక్కర్మము సం. వి. న్. న. వాణిజ్యము, బేహారము.

వణిక్కు సం. వి. జ్. పుం. 1. బేహారి, వర్తకము చేయువాఁడు. 2. తులారాశి,

స్త్రీ. వాణిజ్యము, బేహారము.

వణిక్క్రియ సం. వి. అ. స్త్రీ. వాణిజ్యము, బేహారము.

వణిక్పథము సం. వి. అ. పుం. 1 వాణిజ్యము, వర్తకము. 2. అంగడి, దుకాణము. 3. తులారాశి.

వణిక్సార్థము సం. వి. అ. పుం. వర్తకసమూహము. బేహారులగుంపు.

వణిజము సం. వి. అ. పుం. తులారాశి.

వణిజుఁడు సం. వి. జ్. పుం. (ఋత్విగాదిగణ మందలిది.) వర్తకుఁడు.

క. ఆ వణిజుఁడు ధర్మస్థితి, దేవతలును మెచ్చునట్లు తెలియఁగఁ బలికెన్,... భార. శాం. 5. 278.

వణిజ్య సం. వి. అ. స్త్రీ. = వణిజ్యము.

వణిజ్యము సం. వి. అ. న. వర్తకము, బేహారము.

వణితము వి. 1. రాజ్యభాగము, జిల్లా, తాలూకామొ.

క. ఈ రీతిఁ జిత్రసేనధ, రారమణుం డల్లునకు నరణ మొసఁగి కుమా, రీరత్నమునకుఁ బసుపున, కారసి యొక వణితమొసఁగి యనియెన్ సతికిన్. చంద్రా. 6. 53.

2. సీమైకదేశము.

సీ. ... వణిత మం చనఁగను సీమైకదేశమై చెలఁగుచుండు ... అం. భా. 2. 7.

వతంసము సం. వి. అ. పుం = అవతంసము.

వతువు సం. వి. ఊ. స్త్రీ. ఆకాశగంగ. పుం. 1. బాట, దారి. 2. నేత్రరోగము. (విల్సమ్సు.)

వతోక సం = అవతోక. 1. అకస్మిక ప్రమాదమువలన గర్భస్రావమైన యావు, లేక అట్టి స్త్రీ.

2. గొడ్రాలు. (వాచ.)

వత్త వి. వరుగు. (ఇది "వాడి" పదపూర్వకముగనే ప్రయోగములఁ గానవచ్చుచున్నది.)

ఉ. కగ్గినచెక్కులుం జెమటగాఱెడు మోములు వాడివత్తలై, తగ్గినమేనులున్ ... విన్నని మోములుఁ గానిపింపఁగన్... విప్ర. 2. 53.

ఉ. ఎన్నిభవంబులం గలుగు నిశుశరాసనసాయకవ్యథా, ఖిన్నత వాడివత్తలయి ... మనుచ. 2. 57.

గీ. మంచిగందంబు.... కమల, నాళములు వాడివత్తలై డీలు వడియె....రసిక. 4. 155.

ద్వి. వాడివత్త యిదేమి వాంఛచేసితివి .... విష్ణు. ఉ. 5. (శ. ర.)

వత్తి వి. (సం. వర్తి, వర్తిః) దీపపువత్తి, దీపము వెలుఁగుటకై దూది మొదలగువానితోఁ జేసి యుపయోగించువస్తువు, దశ.

సీ. వానలేనికతాన వాడివత్తులవలె సకల సస్యంబులు సమసిపోయె ... వరాహ. 7. 52.

ఉ. చిత్తజుపువ్వుఁదూపులరచించిన తుమ్మెద టెక్కగాలిచే, నత్తఱి నేకువత్తియగు నంగన దూలినఁ దూలెఁ గాక... నైష. 6. 9.

సీ. బద్దెయంచనఁగను వత్తియనంగను జేక మంచనఁగను జెలఁగుదశలు ... అం. భా. 2. 153.

ద్వి. ఆనందభరితహృదబ్జంబె వత్తి,గా నొనరించి... ద్వి. పరమ. 1. 45 పా. 11 పం.

వత్స సం, వి. అ. స్త్రీ. 1. ఆఁడుదూడ, పెయ్య. 2. కన్నె, బాలిక.

వత్సకము సం. వి. అ. పుం 1. లేఁగ, దూడ. 2. శిశువు. 3. కుటజము. కొడిసెచెట్టు. న. పుష్పకాసీసము. అన్నభేది.

వత్సకామ సం. వి. అ. స్త్రీ. లేఁగకై యత్యాశ పడునట్టి యావు. 2. బిడ్డపై మిక్కిలి ప్రేమముగల స్త్రీ.

వత్సతంత్రి నం. వి. ఈ. స్త్రీ. దూడలనుగట్టెడు త్రాడు, కన్నెత్రాడు. పలుపు.

వత్సతరము నం. వి. అ. పుం. మోయుటకును, దున్నుటకును వనుపఋపఁదగిన వయసుగలకోడె, దమ్మ్యము; పాలు విడిచిన దూడ.

గీ. రత్నములుఁబోని వత్సతరంబులకట, వ్రేలు చున్నవి లొట్టెన్నువెంటఁ దగిలి ... భార. శాం. 4. 40.

వత్సతరి నం. వి. ఈ. స్త్రీ. ఆవుపడ్డ, ఆఁబెయ్య.

వత్సదంతము నం. వి. అ. పుం. బాణవిశేషము, లేఁగ పంటివంటి మొనగలబాణము.

వత్సనాభము నం. వి. అ. పుం. 1. వృక్షవిశేషము. 2. ఒకానొక విషము, విషభేదము.

వత్సనాభి నం. వి. ఈ. స్త్రీ. వసనాభి, విషభేదము.

వత్సపాలుఁడు నం. వి. అ. పుం. 1. దూడలను గాచు వాఁడు. 2. కృష్ణుఁడు. 3. బలరాముఁడు.

వత్సము నం. వి. అ. పుం. 1. లేఁగ, దూడ. 2. సంవత్సరము. ఏఁడాది. 3. దేశవిశేషము. కౌశాంబీపురము రాజధానిగాఁగల దేశము, న. ఱొమ్ము, వక్షస్స్థలము.

వత్సరము నం. వి. అ. పుం. ఏఁడాది, పండ్రెండు నెలల పరిమితిగల కాలము.

వత్సరాంతకము నం. వి. అ. పుం. ఫాల్గున మాసము. (రా. ని)

వత్సల నం. వి. ఆ. స్త్రీ. తన దూడపై అత్యాసక్తిగల యావు. 1. బిడ్డలను మిక్కిలి ప్రేమించు స్త్రీ.

వత్సలము నం. వి. అ. పుం. గడ్డినిప్పు. పుం. న. ప్రేమము.

వత్సలుఁడు నం. విశ. (అ. ఆ. అ.) 1 బిడ్డలపైఁ బ్రేమ గలవాఁడు. 2. ప్రేమము గలవాఁడు, దయగల వాఁడు.

వత్సశాల నం. వి. అ. స్త్రీ. పసులసాల.

వత్సాదనము నం. వి. అ. పుం. తోడేలు.

వత్సాదని నం. వి. ఈ. స్త్రీ. తివ్పతీఁగ.

వత్సిమ(ము) నం. వి. న్ పుం. శైశవము బాల్యము

వత్సీయుఁడు నం. వి. అ. పుం. పసులకాపరి.

వత్సుఁడు నం. వి. అ. పుం. 1. శిశువు, పసిబిడ్డ. 2. బాలుఁడు, కుఱ్ఱవాఁడు. 3. కుమారుఁడు, పుత్త్రుఁడు, సంతానము, సంతతి. 4. వాత్సల్య సూచకముగా సంబోధనాంతమై ప్రయోగింపఁబడుపదము బ. వత్సదేశ నివాసులు.

వద = వద్ద వి. సమీపము.

చ. పలితమిషంబునన్ ముదిమి భానుకులాగ్రణి యైవరాజువీ, నులవదఁ గేకయాధిప తనూజ భయంబున నల్లఁజేరి నీ, సలలిత రాజ్యలక్ష్మిని నొసంగుము... రఘు 7. 3.

ఉ. భూరివిరాడ్వికారగతిఁ బూర్వకుభృచ్ఛరమాద్రులన్ బదాం, భోరుహముల్ ఘటించుకొని పోకల రాకలమేన్ మలంచి వి,ద్యారుచిఁ జొక్కుచోఁ జెవివదన్ రవి పోఁగునఁ గెంపువోలెఁ జె,న్నారు. మహోన్నతిన్ మెఱయు నక్షరు నక్షరిపున్ భజించెదన్. వేం. పంచ. 1. 8.

చ. ఇది నిజమిందు కాఱు నెల లిమ్మెడ మిట్లొనరింపకున్న నీ, వదఁబదమూన కేను వనవాస మొనర్చెద నన్న రాజు స,మ్మదమువహించి యోవిమలమానస.... వేం. పంచ. 1. 84.

వదంతి నం. వి. ఈ. స్త్రీ. 1. సంభాషణ, మాటలాడుట. 2. జనశ్రుతి, జనప్రవాదము. (విల్యమ్సు.)

వదనము నం. వి. అ. న. 1. ముఖము, మోము. 2. నోరు, వచనేంద్రియము. 3. ముఖవికారము, మోముజోడ. 4. ముందుభాగము- అగ్రము 5. పరంపరలో మొదటి వస్తువు 6. (గణిత.) త్రిభుజములోని మీఁదికొన. 7. కథనము, చెప్పుట, పలుకుట.

వదనాసవము నం. వి. ఆ. పుం. చొంగ, చొల్లు.

వదనిక = బదనిక వి. (శ. ర.)

సీ. బదనిక వదనిక బవనిక యనవందదను... ఆం భా. 2. 54.

వదన్యుఁడు నం. విశ. = వదాన్యుఁడు.

వదర విశ. (√ వదరు. సం. వద.) 1. వదరుబోతు, ప్రేలరి.

క. అనిన నౌడుగఱచి యమరద్విషుం డోరి, పడుచ నాకుఁబుట్టి చెడుగవైతి, పేర్చినోరు మూయ పెడతల వాపోయె, దిట్టివదర గలఁడె యెచట నైన. నృసిం. 4. 37.

క. పదునాలుగు లోకంబులు.... వదరలఁ జేయుదురు భేదవాదులనెల్లన్... ఉ. హరి. 2. 69.

2. నీచుఁడు, దుష్టుఁడు.

గీ. .... వావివర్ణంబు మాలిన వదర యతఁడు, శాస్త్రములఁ జెప్పఁబడిన దోషంబులెన్ని,యన్ని యును జేసె... శివరా. 4. 16.

వదరు[1] అ. క్రి. (సం. వద్.) 1. వ్యర్థవచనములు పలుకు, ఉపయోగములేనిమాట లాడు, ప్రేలు.

క. అది యట్టులుండె నీతో,వదరం బనిలేదు నాకు... భార. శాం. 4. 409.

ద్వి. కందుచుఁ గుందుచుఁ గళవళింపుచును, వందుచు వదరుచు వడిఁగొట్టికొనుచు... ప్రభు లిం. 2. 56 పా. 18. పం.

2. చెప్పు, పలుకు.

ఉ. ...బాపఁడా, యిచ్చుటఁ జల్లువిత్తు ఫలియించునె వేళ గుణం బెఱింగి నా, యిచ్చకు మెచ్చుగా వదరు మిప్పు డన న్విని యాతఁ డుబ్బుచున్. శుక. 2. 443.

మ. వదరుం దత్తడి సానిచెంతఁ గడుశేవన్ వచ్చు లేమావిక్రొం, బదనుం గెందలి రాకుడాల్వ లపు బాబా యెక్కుడుం గండుదేఁ,టిదునే ద ల వెండిగండిగమిసూటిన్ మించు పూఁదేఁనెస., పద వొక్కించుక విచ్చు క్రొంబొగడ జొంపం బుల్ వనీవీథులన్. చంద్రాం. 4. 86.

3. డంబములుకొట్టు, దంభవాక్యములు పలుకు.

క. బ్రదుకొల్లకున్న రార,మ్మెదురుగ నిటువంటి మాట లిమ్మెయి నేలా,వదరఁగ... కళా. 6. 22.

4. అఱచు, కూయు.

రగడ. వదరెఁ గడుఁ గ్రొవ్వి పికవారములఁ గీర ములు... రాఘవ. 2. 6.

వి. 1. వ్యర్థవచనము, ఉపయోగములేనిమాట, ప్రలాపము, ప్రేలుడు.

సీ. ... పైబ్రల్లదము వదరువదావళి నాఁగఁ జెలఁగనౌఁబ్ర,లాపాభిధ.... ఆం. భా. 1. 116.

తే. అట్టి శాంతాజనాంతకు నట్టిశైల, జాధిపద్రోహి నట్టిమహోఘచిత్తుఁ, జెప్పనే మున్న దీఁక నీవు చేరినట్టి, వార్త వినిపింపఁ గద రోరి వదరు బేల.... సీతావి. 3. 56.

2. దంభవచనము, డంబము.

చ. వదరులు పల్కినంతటనె వచ్చెనె ధైర్యము శౌర్యవృత్తినీ, కొదవినఁ జక్కనై నిలువు మోరి నిశాచర యున్నగంబునన్ .... రుక్మాం. 5. 33

3. పక్షివిశేషము, ఒకజాతిపిట్ట.

గీ. పికి నేలనెమిలి పెనుగువ్వ బకదారి పావురాయి సివదు పలువరింత, చేదలుకోడి గువ్వ వదరు తోఁకలవేడి, యాదియైన పక్షులతఁడుదీర్చు .... హంస. 3. 13.

వదరుపల్కులు = ప్రలాపములు, అర్థములేని మాటలు.

సీ. వదరుపల్కులు గాక తుది సాటివచ్చునే కిన్నెర కాయలీ చన్నుఁగవకు... హంస. 1. 210.

వదరుమాటలు = ప్రలాపములు, అర్థములేని మాటలు.

సీ. వదరుమాటలు గాక వచ్చునే సరిచేయఁ గిన్నెర కాయలీ చన్నుఁగవకు.... వరాహ. 9. 101.

జ: వదర, వదరుఁబోతు, వదరుకొను, వదావళి.

వదరు[2] అ. క్రి. అదరు, అతిశయించు.

సీ. వదరుచీఁకట్లలో వ్రాలుచుక్కలు వోలె వేణీ భరమ్ములో విరులు వ్రాల....ఉ. హరి. 5. 276. (శ. ర. పా. ("వలుద చీఁకట్లలో"), వావిళ్ల. పా. "వఱలు చీఁకట్లలో", వీరేశ. పా.)

వదరు[3] వి. 1. చేఁదిసొర. (వృ.వి.) (శ. ర.)

2. సొరకాయ, అలాబువు.

ఆ. వరదుఁడైన యీశు వరమున నిదియొక్కఁ, వదరు పుట్టె నెట్టి వరమొ యనుచు, దానిఁ బార వైవఁగానున్న నాకాశ,వాణి యిట్టు లనియె వసుమతీశ. భార. అర. 3. 54.

ఆ. శకనరేంద్రచంద్రచరణాబ్జసంసేవ, విడిచి యా విదర్భవిభునిఁ గలసి, వచ్చుటోడ విడిచి వదరు పట్టుటసుమీ.... విక్ర 4. 64.

తే. అనిన మనుజేంద్రుఁ డిట్లను మునివరేణ్య, మత్కులాచార మెడలి యా మానవతులఁ, గూడియుండుట వివరింప నోడవిడిచి, వదరు పట్టిన యట్లపో త్రిదశవంద్య.హరిశ్చ. 2. 182.

జ: వదరుకాయ, వదరులాఁడు.

వదరుఁబోతు (వదరు[1]+పోతు.) విశే. ఊరక ప్రేలువాడు, ప్రేలరి. (శ. ర.)

వదరుకాయ వి. (వదరు[3]+కాయ.) సొరకాయ.

ఆ. గానభిక్ష వేడ హీనస్వరంబున, వదరుకాయ లందివచ్చినట్టి, వీణియలకు లయలు విప్పి చెప్పిన భంగి, నందు ముగురువాడి రందముగను. ద్వా. 8. 168.

వదరుకొను అ. క్రి. (వదరు[1]+కొను. స్వార్థమున.)

1. ప్రేలు.

సీ. ఫలపరంపర లెల్ల నులిచివైచితి మింకఁ గొదమ చిల్కల వెంత వదరు కొనునొ ... వసు. 3. 151.

2. చెప్పుకొను.

గీ. ఎడమదెవ దొడ్డుగా వైచి యేకులెల్లఁ, గెలసఁ బలువగ వేఁపుడుగింజ లునిచి, చేవ పీటలమీఁద నాసీనలైన, వారలై వావివరుసలు వదరికొనుచు. శుక. 2. 420.

వదరులాఁడు విశే. (వదరు[3]లు+వాఁడు.) సొర కాయలూఁదెడువాఁడు.

గీ. జేన్నిదంబుగఁ బెనుఁబాము సవదరించి, యంఘ్రి కటకంబు ఘల్లుఘల్లనుచు మొరయ, నాహితుండికగళశవిద్యాధిరాజు, వచ్చెఁబాముల మెంగఁడు వదరులాఁడు. క్రీడా. 223.

వదలించు స. క్రి. (√ వదలు.) విడునట్లుచేయు.

సీ. చేయింతు నిరతంబుఁ జిత్తసంభవు పూజ వద లింతు నితర దేవతల పూజ.... చంద్రా. 3. 82.

ద్వి. ఓపినరీతిఁ బ్రియోక్తుల నెదిరి, కోపము వద లించి కుశలంబు మీఱ.... హరిశ్చ. పూ౦ 127.

వ .... నరంబుల వదలించుచు ... ఉ. రా. 2. 61.

వదలు అ. క్రి. 1. శిథిలమగు, పట్టువీడు, సడలు.

క. తల వడఁకఁ దొడఁగె నింద్రియ,ముల గర్వ మడంగె నంగములు వదలె వళీ,పలితంబు లయ్యె... భార. ఆది. 3. 191.

క. మది రోష మొదవ దోవతి, వదలిన బిగియించుకొనుచు ... భాగ. 10. ఉ. 498.

సీ. అంగదాభరణంబులందుఁ గీలించిన వజ్రాలకీలన వదలకుండ.... హర. 9. 45.

2. వీడిపోవు.

గీ. ... కొమరుమేనొప్పు సారెకుఁ గొప్పువదల, నేమిటికినైనఁ దామున్న యేఁగి యేఁగి, యెల్ల పనులు నొవర్చె నిం పెసక మెసఁగ .... కళా. 4. 99.

చ. వదలినకేశపాశములు వాడిననిద్దపు మోము దమ్ములుం, బదనెరవైన వాతెఱలుఁ బైకొను నూర్పులు నుల్లసిల్లఁగాఁ, గదిసిన యయ్యనంగ వతి గాదిలిబోటులతోడ నిట్లనున్ .... విక్ర. 5. 37.

మ. .... లజ్జఁ బోవిడిచి యేకాంతంబుగా నద్దెసల్, గనుచుం బైఁటదొలంగ నీవి వదలన్ గామాంధ కారమ్ము నెమ్మనముం గప్పినఁ గన్నుగానక.... సారంగ. 2. 89.

3. జాఱు.

సీ. కదలెడు నెఱివేణి వదలెడు పువ్వులుఁ జెమటఁ గరంగు కుంకుమపు బొట్టు ...

గీ. ... పుంభావ మరతమయ్యతివసలిపె... హంస. 2. 53.

4. క్షీణించు, తగ్గు, నశించు.

గీ. అమృతధారారసాస్వాదసముపజాత, తృప్తి యను బోలె నాహార తృష్ణవదలె... కాశీ. 4. 207.

క. ఈ భవోద్యానంబుల, ... నందన, వైభవ మందెట్లు ప్రేమ వదలదొ నీకున్... కళా. 2. 171.

సీ. ... వలకాఁక పెనుదప్పి వదలుచెట్లు... నీలా. 2. 36.

సీ. వరవంశవైఖరి వదలెనే రవిసుతాపతి యైన దైతేయభంజనునకు... వసు. 2. 137.

5. ఎడతెగు.

(ఈ యర్థమున దీనికి వ్యతిరేకమునందు మాత్రమే ప్రయోగమున కనఁబడుచున్నది.)

చ. ... వదినొక్కటఁ గ్రుంకిడి వత్తురెందఱే, వద లక యాతనింట శనివారమునం బరదేశి వైష్ణవుల్ ... ఆము. 1. 83.

చ. మదకలకుంభికుంభ నవమౌక్తికముల్ గనుపట్టు దట్టమై, వదలక కృష్ణరాయ కరవాలము నందగు ధారనీట నభ్యుదయము నొంది ... మనుచ. 1. 41.

చ. వదలక మీచరిత్రములు వర్ణనచేసిన సంస్మరిం
చినన్, జదివిన వ్రాసినన్ విని ప్రసంగవశంబునఁ
జేరఁగొన్న ... విక్ర. 2. 65.

(స. క్రి., 1 విడుచు, త్యజించు.

సీ. సాధుబృందావనసరణి నాఁడును నేఁడు
వంశానురాగంబు వదలఁడయ్యె .... పారి.
పీఠి. 18.

సీ. వీరమాహేశ్వరాచారంబు వదలక ... హర.
2. 139.

సీ. తనుఁబాసి చను మెలుంగని క్షీరపానంబు వదలి
వెన్గొనుసీలవనద మనఁగ ... దశా. 2. 267.

2. శిథిలముగావించు, సడలించు.

వ. ఆ భూపాలుండు హస్త పల్లవంబులు వదలి
రాజహంసంబ పొమ్ము సుఖంబుండుమని విడిచి
పుచ్చె ... నైష. 1. 108.

విశ. శిథిలము, బిగువుకానిది.

క. అంగన యీ తొడవులునీ, యంగములకుఁ జాల
వదలులై యుండిననే, మంగళముగఁ దాల్పఁగ
భూ, రంగమునను వైచిచనితె రయమున
నకటా. భా. రా. కిష్కిం. 63.

క. లేఁగౌఁ దీఁగె నితంబము, వ్రేఁగునఁ ద్రెవ్వ
టయుఁగని విరించి బిగింపన్, లోఁగి ముడి
యిడియె వదలుగ, నా ... ఆము. 5. 28.

వి. శైథిల్యము, విడుపు.

ఉ. దానికి నద్దశాననుఁడు ... బాణహతి నాతని
ఫాలమునొంచె మూర్ఛకున్, లోనయి చాప
ముష్టి వదలుం గనుమూఁతయుఁగల్గు నట్లు
గన్, భా. రా. యు. 837.

ఇ : వదలించు, వదల్చు.

వద(లుచే)లు్చ స. క్రి. (√ వదలు.) 1. వీడునట్లు,
చేయు.

గీ. ... మ్రొక్కుచు వదల్చినను పోకముడి వదల్చి
కరఁగఁజేసిన యటుమీఁదఁ గౌఁగలించు ...
కువల. 4. 194.

ఉ. కుప్పసముల్ వదల్చి రిటిగుబ్బలనొత్తిలి హత్తి
వేగుజా, మిప్పలలర్చు గాడ్పునకధీశు... ఆము.
5. 104.

చ. .... కమ్మదా,మరలఁ గదల్చి వారిచర మండలి
సొంపు వదల్చి రంగనల్ ... వేం. పంచ
4. 141.

మ. ... సుదతీ చిక్కిటి వెండుఁబోయెద వటంచుం
గంచుకంబున్ వద,ల్పఁదొడంగన్ ... ఉ. రా.
6.48.

వదపద వి. వణఁకుట యందగు ననుకరణము.

క. మృదులతరచంద్రహాసముఁ, గదగించు చళుక్య
విభునిఁగని భీరువులై, మదవిమతులు వదపద
వణఁ,కుదు రాతఁడుపేంద్ర పుత్రకుఁడు గానఁ
జమీ. కావ్యా. 1. 40.

వదాన్యుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. వాగ్ధాటి
గలవాఁడు, వాగ్మి. 2. మర్యాదగా మాటలాడు
వాఁడు. 3. ఔదార్యవంతుఁడు, దానశీలుఁడు.
వి. అ. పుం. గొప్పదాత.

వదామము సం. వి. అ. పుం. బాదముకాయ.

వదాలము సం. వి. అ. పుం. 1. నీటిసుడి, జలా
వర్తము. 2. మత్స్యభేదము, పాఠీనము, ఒకజాతి
చేఁప.

వదావదుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. వాగ్ధాటి
గలవాఁడు. బహువక్త. 2. వదరుఁబోతు, వాగు
వాఁడు.

వదావళి వి. (వదర + ఆవళి.) వదరుఁబోతుతనము..
(శ. ర.)

సీ. రోఁజుడు రొంజుడు రొడ్డుడు రొండుడు రొల్లుడు
రజ్జుప్రేలుడు పలుము ప్రలవరింపు పైజు ప్రల్ల
దము వదరువదావళి బజారమునాఁగఁ జెలఁ
గనౌఁ బ్రలాపాభిద. ఆం. భా. 1. 116.

వది వి. 1. ఏనుఁగులోనగు వానిని బట్టుటకై త్రవ్వఁ
బడి ముండ్లు మున్నగువానిచేఁ గప్పఁబడిన పల్లము
(శ. ర., చి. ని., బ్రౌ.)

సీ. వదులనోదాలఁ ద్రోవక దేవకరిఁ బట్టి యొరిజ
వైవక యెక్కు నుదుటుఁదనము. రా. వి.
3. 46.

(శ. ర. పా. వనులనోదాల, ముద్రి పా)

2. పల్లము.

క. ఇది హూణమండలంబ,వ్వది నున్నదీ చెంచుపల్లె
వనమధ్యమునన్, మదవనిభ యూపుళిందా,
స్పదంబు వెలివాడ ... శివరా. 3. 56.

(పసులను బట్టుటకై త్రవ్వఁబడి ముండ్లులోనగు
వానిచేఁ గప్పఁబడిన పల్లము. ఇట "వల 'యను
పాఠము శ. ర. ములో "పసగరగొను"
శబ్దము చూచినఁ గనుపట్టును.)

క. పసులకు నొడ్డిన వదియై, మసంగిన యవ్వాన పశుసమాజము నెల్లన్, బసగరగొని ... హరి. పూ. 7. 167.

3. మఱుఁగు, మాటు.

మ. ఇదె వీక్షింపు చకోరశాబకనిభాక్షీ దీర్ఘికా హంసయు,ఫ్దకాంతః ప్రతిబింబితున్ గగన మధ్యోపస్థితుం జంద్రునిన్, వది వీక్షించి నిజాధి నాథుఁ డనుచున్ వాత్సల్య మేపారఁగాఁ, జదు రొప్పం బరిచుంబనం బొనరుచుం జంచూపు టాగ్రంబునన్. నైష. 8. 191.

విశ అధికము, మిక్కుటము.

క. వదరెడి మేనును జెక్కునఁ, గదిసిన కెంగేలు గ్రాలఁగా విప్రుఁడు రే, నిదురెఱుఁగని నికటంబ బడి, వదియగుదురు మంటమంటపమ్మున నుండెన్. వేం. పంచ. 4. 144.

జ : వదిగొను.

వదిగొను అ. క. (వది+కొను.) వెలకొను; కడఁగు.

ద్వి. అదిగాక హరుఁ డిరువదియొక్కదినము, వది గొని కంచిలో వాన గుర్పింప .... బస. పు. 4. 599 పం.

ద్వి. తుది యత్పరాత్పరతో శివయనఁగ, వదిగొను నుపనిషద్వాక్యముల్ వినరె.... పండితా. వాద. 234 పు.

చ. మృదుగతి మంచి తావులకు మెచ్చు సదా వనిఁ బావనాళి దా, వదిగొని రోయు వంకలను వంచకసంచయ మట్టిదే కదా, చదురు ఘటిల్లఁ జూచు సరసప్రసవంబులఁ జంచరీక పుం, గదు పులు నిచ్చలున్ వెదకుఁగా కుణపంబుల నక్క లేర్పడన్. వేం. పంచ. 1. 17.

వదిన—వదినె వి. 1. భార్యయక్క.

ఉ. నావుడు సంతసిల్లి వదినం దగులాగుల బుజ్జ గించి లీలావతితో .... విక్ర. 8. 93.

2. అన్నభార్య. (సం. వధూనీ.)

ఉ. అన్నయశాలి వానిహృదయం బలరంగ బహూక రించి మా, యన్నకు నెమ్మె వదిన హర్షముఁ గాంచునె పుత్రులెల్ల సౌఖ్యోన్నతులే కదా ... ఉ. రా. 2. 801.

వదినె(నియ) వి. (సం. వధూనికా, వదూనీ.)

1. అన్నభార్య, జ్యేష్ఠుని భార్య.

ఆ. అనఘ వశముగాదు మనసు గోడంద్ర మీ, వదినెఁ జుట్టములను సదనములకుఁ, బుచ్చ మనియె ... భార. కల్య. 1. 11.

సీ. వదినె యంచునొకింత వాత్సల్యముంచక పౌలోమి ముందలఁ బట్టువారు ... రశా. 3. 96.

క. నన్నుఁగని కోడలనుచును, గన్నులఁ గప్పుకొని ప్రియము గావింతురు మీ, యన్నయు వదినెయు నటువలె, మన్నింపఁగఁ దగదె నీవు మామవు గావే .ఉ. రా. 4. 209.

2. భార్యకు అక్క. (శ. ర.)

3. తనకంటె పెద్దదియగు మేనత్త మేనమామల కూఁతురు. (శ. ర.)

వదియ(దె) వి. తృణతతివిశేషము, ఒక విధమగు గడ్డి మోపు.

సీ. వందవదియ వదెవందె యంచనఁ దృణతతి విశేషం బొప్పు .... ఆం. భా. 2. 77.

వదుఁడు సం. విశ. (అ. ఆ. అ.) మాటలాడువాఁడు, చక్కఁగా మాటలాడువాఁడు.

వదులు అ. క్రి. బిగువు తప్పు,సడలు.

ఆ. భాగ్యహీనునకును బరుసవేది దొరుక, నదియు నిల్వ దపుడు వదులు గాక, వానతోడవచ్చు వడ గండ్లు నిల్చునా, విశ్వ ... వేమ. 3. 25.

విశ. బిగువుతప్పినది, సడలినది.

మ. మదిరాపానమదాంధుఁడాత్మపటమున్ మై నుండినన్ జాఱినన్, వదులై ప్రేలినఁ జూడఁడు .... సీతారా. 3. 171.

జ : వదులుడి.

వదులుడి వి. (వదులు+ఊటి. సంధిని వర్ణవికా రము.) బీటిక, స్ఫోటము. (శ. ర.)

వద్ద వి. జౌ. ఒద్ద, సమీపము.

ద్వి. అంత. దూషణుఁడు మత్తారిభీషణుఁడు, వంత నొందుచుఁ దనవద్ది యోధులను ... రం. రా. అర. 164 పు. 10 పం.

ఉ. ... మద్గురుండు ... కడకాలమైనఖ, ట్యాగ తుఁడై తనూభవుల వద్దికి నల్వురఁబిల్చి యిట్ల నున్ ... ద్వా. 9. 102.

క. గద్దియ వడి డిగ్గుచుఁ దన, వద్ద సభాసదులు లేచి వారనిభ క్తిన్, సద్దడక నతులొనర్పన్, దద్దయు వందనముఁ జేసెఁ దా మును కొనుచున్ .... ఉ. హరిశ్చ. 2. 8.

ఉ. ఆగతి వజ్రదంతుఁ దెగటార్చిన దైవతమల్లు వద్దకున్, వేగమె చక్రముఖ్యులగు వేల్పులు కిన్నరసిద్ధసాధ్యర, ఖగరుడాహిదేవ ఋషి కోటులు కల్పకపుష్పవృష్టిన, భ్యాగతులైరి. మల్లుపు. 3. 50.

వద్దు[1]–వలదు అ. క్రి. ('వలయు' ధాతువ్యతిరేకార్థక రూపము. ఇది సామాన్యముగా అన్నంత క్రియల కనుప్రయుక్తమై కానవచ్చుచున్నది. ఉదా : చేయవద్దు, చూడవద్దు మొ.)

ఉ. చక్కని వారిలో మిగులఁ జక్కని దానవటంచు వేడ్కతోఁ, జొక్కుచుఁ జెప్పి రందులకుఁ జూచిన యందుకు నా మనోరథం, బక్కట సిద్ధమయ్యె ఫలమబ్బెను హోయిటులుండ వద్దెయో, చక్కెర బొమ్మ యంచు సరసప్రతిభాషల నిచ్చగింపుచున్. హంస. 1. 84.

ఉ. భార్గవరామ నీవు నొక పౌరుషశాలివి బోలె మచ్చమూ, వర్గముతోడఁ బోరెదవు వద్దిఁక సాహసము .... దశా. 6. 117.

వద్దు[2] విశే. మొద్దు, లావు, స్థూలము.

ద్వి. వద్దుమొగంబులు వలిపెంపుజెముక, బద్దెలఁ గూర్చినపచ్చడంబులును .... పండితా. పర్వ. 344 పు. 3 పం.

ద్వి. వద్దు మొగంబును వలుదచేతులును, బ్రద్ద చిరుబొడలు బరదుప్రక్కలును ... పండితా. దీక్షా. 40 పు. 9. పం.

వద్యము సం విశే. (అ. ఆ. అ.) 1. చెప్పఁదగినది, నింద్యముగానిది. 2. నల్లనిది.

ఉదా : వద్యపక్షము = కృష్ణపక్షము.

న. మాట, ఒకదానిని గుఱించి చెప్పుట.

వధ(ము) సం. వి. అ. పుం. (ఇయ్యాది చరిత్రాది గణములలోనిది.) 1. చంపుట - మారణము, హత్య.

క. దోషమరసి కామంబును, రోషంబును లేక తగిన రూపునఁ జేయన్, పోషకమగు ధర్మమునకు, వైషమ్యవిహీనమైన వధము గుమారా. భార. శాం. 5. 297.

2. దెబ్బ, ఘాతము. 3. పక్షవాతము. 4. అంతర్ధానము, మాయమగుట. 5. (గణిత.) కూడిక, కలుపుట.

వధకుఁడు సం. విశే. (అ. ధికా. అ.) చంపెడివాఁడు, ఘాతుకుఁడు, హంతకుడు, అపాయకరుఁడు.

వి. అ. పుం. 1. ఉరితీయు తలవరి.

2. రోగము. 3. మృత్యువు.

వధజీవి సం. వి. న్. పుం. 1. వేఁటకాఁడు. 2. కసాయివాఁడు.

వధదండము సం. వి. అ. పుం. 1. దెబ్బలశిక్ష, చేబుకుతోఁ గొట్టుట మొదలగు శరీరసంబంధమైనశిక్ష. 2. ఉరిశిక్ష.

వధాంగకము సం. వి. అ. న. చెఱ, కారాగృహము.

వధావధ సం. వి. అ. పుం. పలువిధములుగఁ జంపుట.

వ. మఱియు ద్రుమ్యాదినవవిధదంతవధలను ... చతుర్భులంబు లిట్లు ప్రవచ్చి వధావధ సేయుచుండె ... కు. సం. 11. 708.

ద్వి. తలపడి పోరుచోఁ దపనుండు గ్రుంకెఁ, గ్రుంకినఁ బోక యుక్కున సేన రెండు, వంకలఁ దెగి వధావధలుగాఁ బెనచి ... ద్వి. భార. విరా. 1. 22 పు.

వధించు సం. స. క్రి. మారణముచేయు, చంపు. (శ. ర.)

వధువు సం. వి. ఉ. స్త్రీ. 1. పెండ్లికూఁతురు. 2. భార్య. 3. కోడలు. 4. స్త్రీ. ఆఁడుది. 5. తనకంటెఁ జిన్నవాఁడైన జ్ఞాతిభార్య, చిన్నదియైన స్త్రీ బంధువు. 6. పశుపక్ష్యాదులలో ఆఁడుది. 7. సుగంధి. (వృ. వి.) 8. చిన్న కచ్చోరము. (వృ వి.) 9. సుగంధి ద్రవ్యము. (మే. ని.)

వధూజనము సం. వి. అ. పుం. భార్య. స్త్రీ జనము.

వధూటి సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడుది. 2. కన్యక.

ద్వి. ఈ విధి రంగమహీనాయకుఁడు, శీవిమై నల వధూటిని వరియించి ... ద్వి. పరమ. 5. 483 పు. 12 పం.

3. కోడలు.

వధూపక్షము సం. వి. అ. పుం. పెండ్లికూఁతుపక్షమువారు, పెండ్లికూఁతు వైపువారు.

వధూ(గృహప్రవే)శము సం. వి. అ. పుం. పెండ్లి కూఁతు రత్తవారింటఁ బ్రవేశించెడి మహోత్సవము.

వధూవస్త్రము సం. వి. అ. న పెండ్లి కూఁతు వస్త్రము. (మధుపర్కమని వాడుక.)

వధోదర్కము సం. విశ (అ. ఆ. అ.) చావు ఫలితముగాఁగలది, ప్రాణాంతకమైనది.

వధోద్యతుఁడు సం. విశ. (అ. ఆ. అ.) ఘాతుకుఁడు. 2. రహస్యముగాఁ జంపువాఁడు

వధ్య సం. వి. ఆ. స్త్రీ. చంపుట, మారణము, హత్య.

వధ్యపటహము సం. వి. అ. పుం. ఉరితీయునపుడు వాయించెడు వాద్యము.

వధ్యభూమి సం. వి. ఇ. స్త్రీ. ఉరితీయు చోటు.

వధ్యమాల సం. వి. ఆ. స్త్రీ. ఉరితీయఁ దగిన జనుని మెడలో వేసిన పూలదండ.

వధ్యము సం. విశ. (అ. ఆ. అ) 1. చంపఁదగినది, చంపవలసినది.

2. ఉరిశిక్ష వేయఁదగినది. 3. గాయపఱుపఁదగినది, దెబ్బలు మొ. శరీర శిక్షకుఁ దగినది, భేద్యమైనది.

వి. అ. పుం. బలి, దేవతకుపహారము,

వధ్యశిల సం. వి. ఆ. స్త్రీ. ఉరితీయుట కేర్పఱిచిన శిల.

వధ్యుఁడు సం. వి. అ. పుం. శత్రువు, చంపఁదగిన వాఁడు.

వధ్రము సం. వి. అ. న 1. తోలువాఱు, చర్మరజ్జువు. 2. సీసము.

వధ్రి సం. వి. ఈ స్త్రీ తోలువాఱు. చర్మరజ్జువు.

వధ్ర్యము సం. వి అ. పుం. చెప్పు, పాదరక్ష.

వనకణ సం. వి. అ. స్త్రీ. అడవిమిరియము. (వృ. వి.)

వనకోలి సం. వి. ఇ. స్త్రీ. అడివిరేఁగు. (వృ. వి.)

వనఖం(షం)డము సం. వి. అ. న. అడవి, చిట్టడవి.

వనగవము సం. వి. అ. పుం. అడవియెద్దు. వనవృషభము.

వనగహనము సం. వి. ఆ. న. అడవియందు దట్టముగాఁ జెట్లుగలచోటు

వనగుప్తుఁడు సం. వి. అ. పుం. గూఢచారుఁడు. (విల్యమ్సు.)

వనగుల్మము సం. వి. అ. పుం, అడవిపొద.

వనగోచరుఁడు సం. వి. అ. పుం. 1. వేఁటకాఁడు. 2. వనౌకసుఁడు, అరణ్యవాసి.

వనచందనము సం. వి. అ. న. 1. దేవదారు వృక్షము. 2. అగురు చందనము. (వృ. వి.).

వనచంద్రిక సం. వి. ఆ. స్త్రీ. ఒక జాతి మల్లెతీఁగ. (రా. ని)

వనచరము సం. విశ. (అ. ఆ. అ.) అడవిలో సంచరించునది.

వి. అ. పుం. 1. శరభమృగము, ఎనిమిది పాదములుగల జంతువు.

2. అడవి జంతువు, వన్యమృగము.

వనచరుఁడు సం. విశ (అ. ఈ. ఆ.) అరణ్యమున సంచరించువాఁడు, బోయజాతివాఁడు.

వనచర్య సం వి. ఆ. స్త్రీ. అడవిం దిరుగుట, అరణ్యసంచారము.

వనచ్ఛాగము సం. వి. ఆ. స్త్రీ. 1. అడవి మేఁక, వరాహము, అడవిపంది.

వనజ సం. వి. ఆ, స్త్రీ. 1. అడవియల్లము. (వృ. వి.) 2. అడవిప్రత్తి. (వృ. వి.) 3. చిన్న కచ్చోరము. (వృ. వి.) 4. పెన్నేరు. (వృ. వి.) 5. పెద్దసోపు. (వృ. వి.) 6. అడవి మట్టుబచ్చలి. (వృ. వి.) 7. అడవి పెసర. (వృ. వి.)

వనజము సం. విశ. (అ. ఆ. అ) 1. అడవిలోఁ బుట్టినది.

వి. అ. పుం. 1. అడవి యేనుఁగు. 2. తుంగముస్త. (వృ. వి.) 3. అడవి మాదీఫలము. (వృ. వి.)

న. పద్మము, తామర పువ్వు.

వనజీవి సం. వి. న్. పుం. ఆటవికుఁడు, అడవి మనుష్యుఁడు

వనజ్యోత్స్న సం. వి. ఆ. స్త్రీ. ఒక జాతి మల్లెతీఁగ. (వృ. వి.)

వనటు వి. (√ వనరు.) 1. దుఃఖము, శోకము.

చ. ... నీమనంబునఁ గల చింతయంతయును బుచ్చెద నాకడఁ జేరి తింక నీ, వనటఁ దొలంగఁ బెట్టి గరువంబుగఁ జెప్పుము దీని మూలమున్... భార. ఉద్యో. 4. 295.

గీ. అనిన మునియట్లు చేసెద నధిప చెపుము, వగవఁ గత మేమి నీకు నెవ్వండ నేను, వనట యెవ్వని దగునొక్కొయని వివేక, దృష్టిఁ బరికింపు నిను నిసె తెలిసికొనుము. మార్క. 3. 293.

క. సుతులు మును నాకు లేమిని, మతి నెంతయు వనటఁ బొంది ... భా. రా. బాల. 46.

2. బాధ, కష్టము.

క. చని కందమూలఫలములు, తిని వనటలఁ జాల డస్సి ధీరాత్మకులై, వనములఁ దపములు సలిపెదు, వనవాసులు వెఱ్ఱులమ్మ వారిజనేత్రా. వీర. 2. 231.

ద్వి. వ్రతములఁ గడుడస్సి వనటలఁ గ్రుస్సి, యతి దుఃఖములఁ గుంది యాత్మలోఁగంది ... రం. రా. సుం. 247 పొ. 6 పం.

సీ. పటువనాటక వీరభట మహోర్బటులచే వనమార్గ మార్గముల్ వనటఁజెంద.... ఉ రా. 1. 111.

వనధి సం. వి. ఇ. పుం. సముద్రము, కడలి.

వనతిక్త సం. వి. ఆ. స్త్రీ. పాఠ, చిఱుబొద్ది (వృ. వి.)

వనతిక్తము సం. వి. అ. పుం. 1. అడివియుసిరిక (వృ వి.) (విల్వమ్ము) 2. కరక చెట్టు.

వనదము సం. వి. అ. పుం మేఘము. జలదము.

వనదీపము స వి. అ. పుం వనచంపకము, ఱకవి సంపంగి.

వనదేవత సం. వి. ఆ స్త్రీ. అరణ్యాధిష్ఠాన దేవత.

వనధార సం. వి. ఆ. స్త్రీ రెండు చెట్లవరుసల మధ్య భాగము.

వనధేనువు సం. వి. ఉ. స్త్రీ. 1. ఆఁడు గవయ మృగము. 2. అడవియావు

వనపల్లవము సం. వి. అ పుం శోభాంజనము. మునఁగ. (వృ. వి.)

వనపాంసులుఁడు సం. వి. అ. పుం. వేఁటకాఁడు, వ్యాధుఁడు.

వనపు వి. (√ వనరు.) వనరుట, పరిదేవనము. (శ.ర.)

వనపూరకము సం. వి. అ. పుం. అడవిదబ్బ (వృ. వి.)

వనప్రవేశము సం. వి. అ. పుం. వానప్రస్థాశ్రమమునఁ బ్రవేశించుట.

వనప్రస్థుఁడు సం. విణ. (అ. అ. అ.) వనవాసి జీవితము గడపువాఁడు, గృహస్థాశ్రమమును విడిచి యడవిలో భార్యతోఁ గూడికాని, భార్య లేక గాని, నివ్వరి ధాన్యపుటన్నమును గాని కందమూల ఫలములనుగాని భుజించుచు తపస్సు చేయువాఁడు.

వనప్రియము సం. వి. అ. పుం. 1. కోకిల 2. ఛాఱి (వృ. వి.)

స. దాల్చినచెక్క, లవంగపు పట్ట.

వనబీజ(క)ము సం. వి. అ. పుం. అడవిదబ్బ (వృ. వి)

వనమక్షిక సం. వి. అ. స్త్రీ. దంశము. అడవి యీఁగ.

వనమాల సం వి. అ. స్త్రీ. ఎల్ల ఋతువుల పుష్పములతోఁ గూర్పఁబడి మోఁకాళ్ళవఱకును వ్రేలుచు నడిమిభాగమున నించుక స్థూలముగా నుండు పూలదండ.

వనమాలి సం. విణ. (న్. నీ. న్.) వనమాల ధరించినవాఁడు.

వి. న్. పుం. శ్రీకృష్ణుఁడు, విష్ణుదేవుఁడు.

వనమాలిని సం. వి. ఈ. స్త్రీ. 1. ద్వారకాపురము. 2. పాచితీఁగ, వారాహీలత.

వనము సం. వి. అ. న 1. అడవి, చెట్లగుంపు 2. తామరతీగలు మున్నగువాని గుంపు. 3. నివాసస్థలము, ఇల్లు. 4. సెలయూట. 5. జలము. 6. కలప. 7. అరణ్యవాసము. 8. వెలుఁగు, కిరణము. 9. పూజించుట.

వనము(క్కు)చము సం. విణ. (చ్.) నీటిని విడుచునది.

వి. చ్. పుం. మేఘము.

వనముద్గము సం. వి. అ. పుం. 1. అడవి పెసరు. (వృ. వి.) 2. పిల్ల పెసరు. (వృ. వి.)

వనమూర్ధజ సం. వి. ఆ. స్త్రీ. వృక్షవిశేషము, కర్కటశృంగి, మాచికాయచెట్టు. (వాచ.)

వనరాజము సం. వి. అ. పుం. సింహము, మృగరాజము

వనరాజి సం. వి. ఇ. ఈ స్త్రీ. 1. వృక్షపఙ్క్తి, చెట్ల వరుస. 2. అడవిలోని త్రోవ.

వనరు అ. క్రి. 1. శోకించు, దుఃఖించు,

క. అనిలాత్మజుబలమును, ... మనమున సహింపనోపక, వనరుచు ధృతరాష్ట్ర సుతులు వందిరి తమలోన్ ... భార. ఆది. 5. 247.

ఆ. నీకు నితరులట్ల శోకింపఁదగునె యెవ్వరిఁ దలఁచి యింక వనరువాఁడ, వీవు ... భార. స్త్రీ. 1. 9.

గీ. చచ్చినకబంధుఁ డేటికి శబరి తెలిఁగుఁ, జెప్పె నది యేటి కినసూనుచెలిమిఁ దెల్పె, వాలి పడ నేల సుగ్రీవుఁడేల నేల, మనము రావేల యీ నేల వనర నేల. చంపూరా. 6. 84.

2. విలపించు.

గీ. అనుజుఁ బోడఁగాన కేఁతయునడవివెదుకఁ, బోవునప్పుడు కానలోఁ బొగిలిపొగిలి, శంద్రిఁ జేర్కొని వనరుచు ధరణిఁ బొరలుచున్న తమ్మునిఁ బొడగాంచి యుమ్మలించి. వాసిష్ఠ. 4. 39.

గీ. కొడుకుఁగుఱ్ఱలపినుగుల్ కుంభకర్ణు, మొండెమును బంధుతనుఖండములును బడిన. పొలికలనిలోన మూర్ఛలు పోవుకొనుచు, వచ్చి నిజనాథుపై వ్రాలివనరిచనియె. రామా. 8. 238.

3. దీనాలాపములాడు.

ఆ. ... శరణ మగుఁడు సుతులఁ గరుణతో రక్షింపుఁ, డనుచుఁ గుంతి వగచి వనరుచుండె... భార. ఆది. 7. 207.

గీ. వనరు శాకాయ లవణాయ వాయటంచు ... పాండు. 5. 149.

4. ఒప్పు.

గీ. సకలభూషణమణిరుచినికరకిరణ,రాజి గడుమించ నిజమందిరంబు వెడలి, పొడుపు గుబ్బలి నడుమను వెడలువట్టి, వనజ బాంధవ వైఖరి వనర నపుడు. ప్రబంధ. 178.

5. ఉండు, వర్ధిల్లు.

క. తనగుణము తనకు నుండఁగ, నెనయంగా నొరునిగుణము నెంచును మదిలోఁ, దనగుణముఁ దానుదెలియక, వనరియొరుని ననెడువాఁడు భ్రష్టుఁడు వేమా. వేమా. 1. 65.

వి. 1. శోకము, దుఃఖము.

సీ. కందర్పశరవృష్టి నందనోపక ఘృష్టి వనవాసమునఁ గ్రుస్సి వనరుసూపె ... మొ. రా. బా. 22.

2. వీలు, అవకాశము.

గీ. వనరు గలిగెను మనకు రావణునిఁ జంప, వినుఁడు మీరెల్ల నామాట వేడ్కమీఱ, దశరథుండను రాజు సంతానకాంక్ష, నొనర జన్నంబు గావించు చున్నవాఁడు. మొ. రా. బాల. 32.

జ : వనట, వనపు.

వనలక్ష్మి నం. వి. ఈ. స్త్రీ. కదళి, అరఁటి చెట్టు. (వృ. వి.)

వనవహ్ని నం. వి. ఇ. పుం. దావాగ్ని, కార్చిచ్చు.

వనవాననము నం. వి. అ. పుం. పునుఁగు పిల్లి.

వనవాసము నం వి. అ. పుం. 1. అడవియందలి యునికి. 2. వన్యజీవనము: ఊరూరు తిరిగెడు బ్రతుకు.

వనవాసి నం. వి. ఇ. (న్. సి. న్.) అడవిలో నివసించువాఁడు, అరణ్యవాసి.

న్. పుం. వానప్రస్థుఁడు.

వనవృంతాకి నం. వి. ఈ. స్త్రీ 1. అడవి నీరువంగ. 2. వాకుడు. 3. నేలమునఁగ (వృ. వి.)

వనవ్రీహి నం. వి. ఇ. పుం. నివ్వరి ధాన్యము.

వనశృంగాటము నం. వి. అ. పుం. పల్లేరు (వృ. వి.)

వనశోభనము నం. వి ఆ. న. పద్మము, తామర పువ్వు.

వనశ్వానము నం. వి. న్. పుం. 1. గుంటనక్క. 2. పెద్దపులి. 3.పునుఁగుపిల్లి.

వనసంకటము నం వి. అ. పుం. కాయధాన్య విశేషము, మసూరము.

వనసమూహము నం. వి. అ. పుం. దట్టమైన యడవి.

వనసరోజిని నం వి. ఈ. స్త్రీ 1. అడవి ప్రత్తిచెట్టు. 2. వన్యపద్మలత. (వృ. వి.)

వనస్థ నం. వి. అ. స్త్రీ. అశ్వత్థ వృక్షము. రావిచెట్టు. (వృ. వి.).

వనస్థి నం. వి. ఈ. స్త్రీ. రావిచెట్టు.

వనస్పతి నం. వి. ఇ. పుం. 1. పూవులు పైకిఁగనఁబడక ఫలించెడు వృక్షము, పూవక కాచెడు చెట్టు. 2. చెట్టు. (మఱ్ఱి మొ.) 3. చెట్టు మొదట నుండి కొమ్మల మొదళ్ల వఱకు నుండెడి భాగము, స్కంధము. 4. స్తంభము. 5. యూపస్తంభము, 6. కఱ్ఱతాయెత్తు. 7. పరవంజా. 8. సన్యాసి. యతి.

వనాంతరము నం. వి. అ. పుం. 1. అరణ్యప్రాంతము. 2. అరణ్యప్రదేశము.

వనాఖుకము నం. వి.అ.పుం. ముద్గము, పెసరు(వృ.వి.)

వనాఖువు నం. వి. ఉ. పుం. చెవులపిల్లి, కుందేలు.

వనాటము నం. వి. అ. పుం. వనమునందు చరించు జంతువు. (శ్రా. ని.)

వనాబ్జిని సం. వి. ఈ. స్త్రీ. నీటితామరతీఁగ.

వనాయుజము సం. విణ. (అ.ఆ.ఆ.) వనాయు దేశమునఁ బుట్టినది,
వి. అ. పుం. వనాయుదేశమునఁ బుట్టిన గుఱ్ఱము, ఉత్తమాశ్వము.

వనాయువు సం. వి. ఉ. పుం. దేశ విశేషము, ఒకానొక దేశము.

వనారిష్ట సం. వి. ఆ. స్త్రీ. అడవిపసుపు. మ్రానుపసుపు.

వనార్చకుఁడు సం. వి. అ. పుం. పూలదండలు గ్రుచ్చువాఁడు, మాలాకారుఁడు.

వనాలక్తము సం. వి. అ. న. ఒకవిధమైన యెఱ్ఱమన్ను.

వనాలిక సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రొద్దుతిరుగుడు చెట్టు, సూర్యానువర్తిని. (విల్యమ్సు.) 2. హస్తిశుండి (వృ. వి.) (వా. చ.)

వనాశ్రమము సం. వి. అ. పుం. వనవాసము, వానప్రస్థాశ్రమము.

వనాశ్రయము సం. వి. అ. పుం. ఒకజాతి కాకి, కాకోలము, మాలకాకి.

వని సం. వి. ఇ. పుం. 1. అగ్ని 2. రాశి, ప్రోగు. 3. యాచన, వేఁడికోలు.
స్త్రీ. ఇచ్ఛ, కోరిక.
ఈ. స్త్రీ. అడవి, చెట్లగుంపు.
న్. పుం. 1. వనప్రస్థుఁడు, వానప్రస్థాశ్రమమున నున్నవాఁడు, యతి 2. చెట్టు.
విణ. ఇ. యాచించువాఁడు, అడుగువాఁడు. (వాచ.)

వనిక వి. పత్రిక, చీటి, జాబు.
సీ. రతి చిల్క తనకుఁ దత్పతి ముద్దుచిల్కతో వనిక వ్రాయించుట వినవె హారిణి ... చంద్రా. 3. 87.

వనిక సం. వి. అ. స్త్రీ. చిన్నయడవి.

వనిత సం. వి. ఆ స్త్రీ. 1. ఆఁడుది. స్త్రీ. 2. భార్య, ఇల్లాలు. గృహిణి. 3 ప్రియురాలు, వలచినకాంత. 4. పశుపక్ష్యాదులలో నాఁడుది.

వనితము సం. విణ. (అ. ఆ. అ.) 1. యాచింపఁబడినది, అడుగఁబడినది. 2. సేవింపఁబడినది, కొలువఁబడినది.

వనిష్ణువు సం. విణ. (ఉ.) యాచించువాఁడు, అడుగునట్టివాఁడు.

వనీ(య)కుఁడు సం. వి. అ. పుం. యాచకుఁడు, బిచ్చెగాఁడు.

వనీపకుఁడు సం. వి. అ. పుం. యాచకుఁడు, బిచ్చెగాఁడు.

వనీపుఁడు సం. వి. అ. పుం. వనమును బాలించువాఁడు, తోఁటమాలి.

వనేకింశుకములు సం. వి. అ. పుం. బ. వ. "అడవిలోని కింశుక వృక్షములు." యాదృచ్ఛికముగాఁ గనఁబడిన పదార్థము. ఇట్లే, "వనే బిల్వకములు." (విల్యమ్సు.)

వనేచరము సం. వి. అ. పుం. 1. అడవి మృగము. వన్యజంతువు. 2. వనదేవత.

వనేచరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) వనము నందు సంచరించువాఁడు. (బోయ మొ.)
వి. అ. పుం. 1. వనవాసి, కిరాతుఁడు. 2. వనప్రస్థుఁడు, తృతీయాశ్రమమున నున్నవాఁడు.

వనోత్సాహము సం. వి. అ. పుం. ఖడ్గమృగము.

వనోద్భవ సం. వి. ఆ. స్త్రీ. అడవి ప్రత్తి (వృ. వి.)

వనోపప్లవము సం. వి. అ. పుం. దావాగ్ని. కార్చిచ్చు.

వనౌకసము సం. వి స్. పుం. క్రోఁతి. అడవి జంతువు.

వనౌకసుఁడు సం. విణ. స్. అడవియందు వసించువాడు,

వన్నియ[1] = వన్నె వి. (సం. వర్ణః,) 1. శ్వేతాది వర్ణము, రంగు.
గీ. వేలుపుల ఱేఁడు తనకొాక వెల్లమొదవె, కలదనుచు నిక్కు నింతియకాని యిట్లు, కలవె పలువన్నియలగిడ్డికదపులనుచు,... నీలా. 1. 48.
2. కాంతి, శోభ.
గీ. వినుఁడు... దచ్చికడల, నెన్నదఁగి వన్నియలకెల్ల నిక్కయగుచు,... నీలా. 1. 26.
ఉ. ... మృదుపల్లవకోమలతత్పదద్వయీ, పాటలకాంతి మౌళిమణిపంక్తికి వన్నియవెట్ట నా జగన్నాటక సూత్రధారి యదునందనుఁ డర్మిలి మ్రొక్కె మ్రొక్కినన్. పారి. 1. 120.
సీ. ... నెఱిమించుచుండు వన్నియచెక్కడపు బొమ్మచికిలి దంతపుఁబాదుకలు దొడగి...దశా. 1. 98.

3. చేకూఁదనము, ఒప్పిదము.

ఉ. కిన్నరసిద్ధసాధ్యముని ఖేచర భూచర దేవ దైత్యులం,బన్నగ... మానససృష్టియందుఁ దా, వన్నియగా సృజింప... వి. పు. 2. 260.

క. ... వనజంబుల కెంపుగలసి వన్నియ మిగులం, దనుఁగని లోకం బలరఁగ... దశకు. 6. 64.

4. ఇంపు.

ఉ. కిన్నెర మీట వీణఁ బలికింపఁగ గీతములుం బ్రబంధముల్, వన్నియఁ బాడఁజెప్ప నని వారిత చాతురిగల్గువట్లుగాన్...వసు. 3. 33.

5. రంగుపూఁత. (శ. ర.)

6. వస్త్రవిశేషము, రంగుచీర.

గీ. సర్వశృంగారముల జిరుజౌకములును, చిన్ని కస్తూరిమల్లును జిలుకజార్లు, వన్నియలు మంచి బొమ్మంచువన్నియలును, మొదలుగాఁ గల చీరలు ముదముతోడ... దనాభి. 3. 38.

సీ. నిండారు వ్రాఁత వన్నియఁ దాల్చునొక వేళ జిగి పట్టుబొమ్మంచు చీరఁగట్టు... ఉ. హరిశ్చ. 4. 16.

7. బంగారము యొక్క మేలిమి, నిగ్గు.

సీ. పదివన్నియలకోట పసిఁడి యొడ్డణముగా సౌధ శృంగములు రోజములుగాఁగ...దశా. 3. 116.

8. ప్రసిద్ధి.

మ. శ్రుతులన్ వన్నియ కెక్కె శాస్త్రములచే సొం పగ్గలించెన్ ... విక్ర. 1. 35.

ఉ. తన్నివవాఁడు తచ్చరణతామరసంబుల వ్రాలి... సిగ్గువోవునా,వన్నియ నన్నమా .... వేం. పంచ. 4. 463.

గీ. ... శూర్పణఖ మేనగోడలా చూడ లంక, జీతనూజయొ యనఁగ వన్నియకు నెక్కె ... శుక. 3. 20.

9. ప్రశస్తి, ఉత్కర్ష.

వ. ...మరాళకులాధ్యక్షవళతపక్షంబులకు వన్నియ పుట్టించి ... ఉ. రా. 4. 163.

10. వర్ణన.

సీ. పాలింతు నేఁగటిస్పర్శవై భవమునా నేత్రాహ్వయంబు వన్నియకు నెక్క ... వసు. 6. 85.

ఉ. .... వన్నియ మీఱఁ జిల్కరా, తేజిదువాళిఁ దోలిగడి దీటివదారి మిటారి ... దశా. 2. 300.

11. రీతి, విధము.

ఉ ఎన్నఁడుఁ గాసు వీసమొక టిచ్చినవాఁడవుగావు వీట నీ, వన్నియ కోడెగాండ్రు తగ వారవధూటులకై యొసంగునా, చిన్నెలు నీవు చూచియు నిసీ తలవంపఁగ నేర వన్నిఁటం, బిన్నతనంబు దాల్చితివి పెద్దగ నిన్నిఁక నాడనేటికిన్. విప్ర. 4. 27.

12. (వ్యాక.) ప్రత్యయము.

(వ్యతి.) ప్రకృతి. (శ. ర.)

13. అలంకారము. (శ. ర.)

వన్నియ[2] వి. అంకవన్నె. (శ. ర.)

వన్ను వి. (సం. వర్ణః) రంగు.

సీ. మణిభూషణప్రభ ... దరహాసరుచివరాధర కాంతి మాన్పున న్వడువునఁ గెమ్మోవి వన్ను పూన్చి ... కు. సం. 9. 209.

వన్నువ వి. విధము, రీతి.

ద్వి. అలరుచుఁ జెందుచు వలచినవన్ను, వలఁప్రసాదామృతవనధి నోలాడి ... బస. పు. 7. 167.

అ. క్రి. (√ వన్నువ) రంగువేయు.

వ. అంతం దనుపంతాపంబు వాపనోపక పరమేశ్వరు రూపు చిత్రించి చూచిన నైన నూఅటయగునో యని ... సలక్షణంబుగాఁ జిత్రించి వన్నువ గొలిపి కండెల దెలచిన..... కు. సం. 5. 597.

వన్నువు వి. (సం. వర్ణః) వన్నె, రంగు.

చ. అలకలకాంతిఁ గప్పె లలితాక్షవిభూతి .... అన్నిఁటికి వన్నువు పెట్టినమాడ్కిఁ బొల్పుగాన్. కు. సం. 9. 210.

చ. జలనిధులేడు నీకొలనిఁ జాలవు ... నెలవు వన్నువు నీరనివాదు సేయుపే,రులివనఁ బెల్లువం బెలఁగుచుండు మదాళివిహంగ సంగముల్ ... కు. సం. 10. 392.

వన్నె[1]=వన్నియు వి. శ్వేతాదివర్ణము, తెలుపు మొ. రంగు.

సీ. ధరణీజగుల్మలతావితానము పల్లవములకుఁ గట్టెల్ల వన్నె యొసఁగి ... భార. ఉద్యో. 2. 114.

సీ. చెంద్రిక పూవన్నె జిలుగు దువ్వలువను దడి యొత్తె నొక్కకాంతాలలామ ... పారి. 2. 12.

మ. జిలుగుం జెంద్రికవన్నెచేలలును గాశ్మీరాంగ రాగంబులున్, ... మెఱయఁగా వేల్పుం జకోరేక్షణల్, లలి భీమేశ్వరు రాజశేఖరునిఁ గొల్వన్వచ్చి రొక్కుమ్మడిన్. భీమ. 5. 108.

2. కాంతి, శోభ.

సీ. విమలవర్తనమున వేదశాస్త్ర పురాణ వాక్యార్థ సరణికి వన్నెవెట్టె ... విక్ర. 1. 44.

సీ. అనలాక్షుఘనజటావనవాటి కెవ్వాఁడు వన్నె వెట్టుననార్తవంపుఁబువ్వ .... మనుచ. 1. 18.

3. చేకూఁదనము, ఒప్పిదము.

వ. మెఱుంగుఁ జన్నులఁ గన్నెతమ్మిమొగ్గల వన్నె వటమటంచి ... మనుచ. 5. 101.

క. వన్నె మెఱయంగ నాసతి,యున్న గృహంబప్పు డరసి యుచితస్థితితో, విన్ననువునఁజని యచ్చో, సొన్నాటంకంబుపోలుసుదతిని గాంచెన్. విక్ర. 8. 50.

ఉ. .... తక్కిరియోచితా,హారము నెమ్మినిచ్చుచు ననామయభవ్యలఁ జేసె వన్నెగాన్.... మనుచ. 6. 13.

4. రంగుచీర.

సీ. తన్వంగి వలిపంబుఁదాల్చి వచ్చినఠీవి వన్నెగట్టిన నాఁటి చెన్నుఁదన్ను ... విజ. వి. 3. 13.

5. బంగారముయొక్క మేలిమి, నిగ్గు.

గీ. తజ్జ్ఞనందేరనగు కవితా విశేష, మజ్ఞనందేమి యెఱుఁగంగనగు సమస్త,కనక వర్ణోత్కరంబునఁ గానవచ్చు, వన్నె లెఱుఁగంగఁ బోలునే వట్టి రాత. కు. సం. 1. 32.

ఉ. ... నిద్దపుఁజాయ మెఱుంగునం బదా,ర్వన్నె పసిండితోడ నోరవచ్చు నృపాలుని యంగ కమ్ములన్ .... నైష. 6. 50.

చ. ... మేలిపదియాఱువవన్నెపసిండితోడ వే,ల్పుల దొరమానికంపు రవఁ బొందుగఁ గూర్చిన చంద మౌఁజుమీ....నీలా. 2. 30.

వ. ... కడవన్నె పసఁడి గద్దియ నధివసించి...దశా. 1. 14.

6. విలాసము, శృంగారచేష్ట.

గీ. వారిచొక్కులు టెక్కులువారివగలు, వారి వన్నెలు చిన్నెలు వారిసటలు, వారి హరువులు మురువులు వారి కళలు, వారి వరపులు సొలపులు వశమె పొగడ. ఉ. రా. 6. 166.

సీ. వన్నెలు పచరించి కన్నుసన్నలుచేసి వెడ మాట లను ప్రేమ గడలు కొలిపి... ప్రబోధ. 1. 75.

7. అలంకారము.

గీ. గరగరికగాఁగఁ దనోన్నమఁ గలుగుటయును, ప్రేమ మీఱంగ వన్నెలు పెట్టుటయును, కురులు గొప్పునఁగూడెడు కొమరు వయసుఁ, దెలిపె నానాటగన్యకాతిలకమునకు దశా. 8. 82.

8. ప్రశస్తి, ఉత్కర్షము.

సీ. దీనిపాలిండ్లుబ్బఁగావె కారతచేతి కిన్నెర ప్రమోఁతకు వన్నెగలిగె... ఆము, 6. 105.

గీ. ... అమ్మ భవదీయ చిత్రగుణాతిశయము, వలన మాకెల్ల వన్నెరా మెలఁగవమ్మ... వసు. 6. 56.

గీ. పడగ లెత్తక పడుకులఁ బట్టి యడఁగి. యున్న ఫణిజాతి కిప్పుడు వన్నె గలిగె... ఉ. రా. 1. 150.

9. ప్రసిద్ధి.

సీ. కులములో వన్నె తక్కువ యయ్యెనే గాధి పట్టికి మేనకచుట్టరికము... మనుచ. 2. 73.

చ. .... యౌ,వన భరరూప సంపదల వన్నెకు నెక్కుటఁ జేసి ... రాజ. చ. 3. 54.

ఉ. ... కన్నియ నన్ను వల్లభుఁడు గన్నులఁ గప్పు కొనంగ నుండి యా, వన్నెయు వాసియుం దఱిఁగి వారు ననుం దలలెత్తి చూడఁగా ... పారి. 1. 88.

రగడ. తనువలగ్న మీఁదఁ దేఁటి దాఁటు దాఁటి జెట్టువంప, వనిత యెట్లువచ్చె వన్నె వాసి వాసినం జరింప ... వరాహ. 3. 92.

10. వర్ణన, పొగడ్త.

క. సుబలతనయ గుణమహిమన్, ప్రబలి తనకు దారధర్మపాలనలీలన్, సొబగొంది వన్నెఁ దేఁగా, విబుధస్తుతుఁ డవ్విభుండు వెలసెన్ ధర ణిన్. రాఘవ. 1. 4.

క. ...చ్చిన యింటికిఁ దగని, న్నిచ్చిన యింటికిని వన్నె యేచందమునన్, దెచ్చెదవో చూచెదఁ గా,నిచ్చలు మనవంగడంబు నిన్నుం బొగడన్. యయా. 5. 131.

11. విధము, రీతి.

సీ. ఫణిరాజతల్పంబుపైఁ బద్మనాభుఁడు తిన్నఁగా శయనించు వన్నెఁ దెగడి ... హంస. 5. 318.

అవ్య. విధము, రీతి.

ఉ. ... క్రొన్నెలతాల్పు ముద్దియను గూర్చి యొనర్చిన నోము లిప్పుడే, వన్నెను బండునో నలువ వ్రాఁత తెఱంగిఁక నెట్టులుండునో ... నీలా. 1. 106.

విశే. అందమైన.

గీ. రార నా వన్నెవడుగ రారా తనూజ ... హర. 2. 133.

జ: వన్నెకత్తె, వన్నెకాఁడు, వన్నెకారి, వన్నెకుఁ దెచ్చు, వన్నెకెక్కు, వన్నెకోక, వన్నెగుడ్డ, వన్నెచెట్టు, వన్నెపులుఁగు, వన్నెపూలు, వన్నెమణుంగులు, వన్నెమీలు, వన్నెలాఁడి, వన్నెలాఁడు, వన్నెవెదరు.

వన్నె[2]=వన్నియ వి. అంకవన్నె, గుఱ్ఱమునెక్కుట కిరుప్రక్కల నమర్చిన యినుపమెట్టు.

ఉ. ఉక్కడమైన మంచితనువొప్పెడు నా హయరత్న మెక్కినన్, గక్కసమేమి లేక రవగాలును జోడన యడ్డ వేఁడెముల్, లుక్కుదు వాళి జంగ నడలుం గనిపించుచుఁబోయి పోయి రా,జక్కడ వన్నెసోఁక నటిహోయనిర్జ గదలెన్ జరీలునన్. సారంగ. 1. 82.

వన్నెకత్తె విశే. (వన్నె[1]+కత్తె.) విలాసవతి.

ద్వి. వన్నెకత్తెలు వారవనితలు మఱియు, చపలముల్ తగులముల్ చంచలత్వములు, ... పండితా. పురా. 116 పొ. 20 పం.

వన్నెకాఁడు విశే. (వన్నె[1]+కాఁడు.) 1. అందగాఁడు, సౌందర్యవంతుఁడు.

మ. ... మా,విజయుం జేరెదు వన్నెకాఁడు మది నావేశించు నెల్లప్పుడున్ ... భాగ. 1. 218.

2. విలాసవంతుఁడు.

సీ. ఏ వన్నెకాని కీలావణ్యవతిగోటిచెనకులు గళలూరఁ జేయునొక్కొ ... ఉ. రా. 4. 194.

సీ. సంగడికాఁ డిందుఁ జనుదెంచెనా యని వాకిలి ద్రొక్కని వన్నెకాఁడు ... హంస. 5. 217.

గీ. వాని యిల్లాలికై ధనవంతుఁడనెడి, వన్నెకాఁడట్టి మదివట్టి వలపుఁ జెందు ... శుక. 2. 64.

3. నేర్పరి.

గీ. మహతి నారాయణాత్మక మహితమంత్ర, వర్ణములు సారెఁ బల్కించు వన్నెకాఁడు రంగా. 1. 69.

వన్నెకారి విశే. (వన్నె[1]+కారి.) విలాసవంతుఁడు.

గీ. చిలుక యిట్లనునప్పు డచ్చెలువ మోస,కారి పెనిమిటియో వన్నెకారి మగఁడ, యేలచూపితి విప్పుడ యీ ధనంబు, ధనపిశాచమ్ము లివి యథార్థమ్ము సుమ్ము. శుక. 3. 223.

వన్నెకుఁదెచ్చు స. క్రి. (వన్నెకు+తెచ్చు.) ప్రసిద్ధికెక్కించు, ప్రఖ్యాతికలిగించు.

ఉ. ... రంగయరాఘవమంత్రి నిచ్చలుఁ, వన్నెకుఁ దెచ్చు నిచ్చు నఖిలాంఛితవస్తువు లర్థికోటికిన్ ... పాండు. 1. 54.

(ఇట 'వంశమును'' అధ్యాహార్యము.)

వన్నెకెక్కు అ. క్రి. (వన్నెకు+ఎక్కు.) ప్రఖ్యాతి వడయు.

సీ. భ్రమరకీటన్యాయభాతి నేకవిరాజు వాగ్దేవి దానయై వన్నెకెక్కె ... వరన. 1. 8.

వన్నెకోక వి. (వన్నె[1]+కోక) చిత్రవర్ణము గల వస్త్రము, పలురంగులచీర.

సీ. అరుదైన తిపిరికిన్నెరతమ్ముపడిగంబు వన్నెకోకల చందువాపిరంగి ... ప్రబంధ. 623.

వన్నెగుడ్డ వి. (వన్నె[1]+గుడ్డ.) రంగువేసిన గుడ్డ.

ఉ. దట్టపువన్నెగుడ్డ కటిదట్టిపొరన్ సవరించి పట్టెపై, గట్టి కటారిజల్లి మడికాసుల కట్టుల యొక్కువిండ్లుపె,న్నెట్టెపుగట్ట నెట్టుకొను నిద్దపు వీఁపుదొనల్ నటింప మై, పుట్టిన నల్ల బొబ్బులు లెపోయనఁ బోయిరి బోయబల్లిదుల్. రా. వి. 2. 55.

వన్నెచెట్టు వి. (√ వన్నె[1].) వర్ణపుష్పము, ఒక జాతి చెట్టు. (వృ. వి.) (శ. ర.)

వన్నెపులుఁగు వి. (√ వన్నె[1].) జీవంజీవము, చకోరము. (శ. ర.)

వన్నెపూలు వి. బ. (√ వన్నె[1].) శాలి ధాన్య విశేషము. (శ. ర.)

వన్నెమణుంగులు వి. (√ వన్నె[1].) వస్త్రవిశేషము.

వ. పీతాంబరములు నీరాదులు బురుసాలు వన్నె మణుంగులు చందురుకావులు ... ప్రబంధ. 605.

వన్నెమీఱు అ. క్రి. (వన్నె[1]+మీఱు.) ప్రకాశించు, ఒప్పు.

సీ. ... కన్నెగేదఁగి కన్నఁబోవ్న చాయనెయున్న సన్నజాజులచెన్ను వన్నె శాఱె. దశా. 3. 8.

క. ... మిన్నేటి పసిఁడి తామర, క్రొన్ననలను వన్నెమీఱఁగోయుదు రెపుడున్ ... నీలా. 1. 33.

వన్నెలాఁడి వి. (వన్నెలు[1]+ఆఁడి.) విలాసవతి, విలాసములు కలది.

ఉ. వెన్నెల వన్నెలాఁడి పెలవిన్నెల కొల్పెడు నవ్వుఁ బువ్వుచాల్, క్రొన్నెల కున్నెలాగునఁ దళుక్కను నిక్కనయన్ను నెన్నొసల్ ... రా. వి. 4. 91.

సీ. నీ ప్రాణనాథుఁడై నినునేలు భాగ్య మెవ్వానికిఁ గల్గెనే వన్నెలాఁడి ... ఉ. రా. 3. 105.

వన్నెలాఁడు వి. (వన్నెలు[1]+వాఁడు.) అందగాఁడు.

గీ. ... మీఁగడ పెరుఁగు పాల్వెన్న జున్ను, అన్నియును గొల్ల లాడు నవ్వన్నెలాఁడు ... నీలా. 1. 76.

సీ. కలికిరో యాతఁడే కులుకుఁ బ్రాయపు గొల్లకన్నెల వలపించు వన్నెలాఁడు ...

వన్నెవెదురు వి. (√ వన్నె[1].) వృత్తపత్రము, వృక్షవిశేషము.

గీ. ... వన్నె వెదురన మను వృత్త పత్రి మతవ... ఆం. భా. 2. 73.

వన్య సం. వి. ఆ. స్త్రీ. 1. అరణ్య సమూహము. 2. నీటివెల్లువ. 3. ముద్గపర్ణి, పిల్ల పెసర (వృ వి.) 4. పెద్దసోపు (వృ.వి.) 5. గురివెంద (వృ.వి.) 6. తుంగముస్త (వృ.వి.) 7. ఆడవికచోరము (వృ.వి.) 8. బుడమ (వృ.వి.)

వన్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. వనసంబంధమైనది. వనమందుఁ బుట్టినది. 2. ఆరణ్యకము, పెంపఁబడినది. 3. కఱది.

వి. అ. పుం. అడవి మృగము, అడవిచెట్టు.

న. 1. దాల్చిన చెక్క, లవంగపు పట్ట. 2. అడవి కంద.

వప సం. వి ఆ. స్త్రీ. 1. అస్థిసారము, మజ్జ. 2. రంధ్రము, కన్నము. 3. పుట్ట, వల్మీకము. 4. అంత్రము. (ప్రేగు) పైనుండు పలుచని పొర, కడుపులో బొడ్డుక్రింద నుండెడి యుల్లిపొరవంటి పలుచనిపొర.

వపనము సం. వి. అ. న. 1 విత్తులుచేల్లుట. 2. ముండనము, గొఱుగుట. 3. శుక్రము, రేతస్సు.

వపని సం. వి. ఈ. స్త్రీ. 1. మంగలికత్తి. 2. క్షౌరశాల, వపనశాల. 3. నేఁత పనిముట్టు, తురి, నాడె. 4. తంతుశాల, నేఁతశాల.

వపము సం. వి. అ. పుం. 1. విత్తులుచేల్లుట. 2. ముండనము, గొఱుగుట. 3. నేఁత, నేయుట.

వపునము సం. వి. అ. పుం. దేవత. (వాచ.)

వపుర్ధరుఁడు సం. విశే. (అ. ఆ. అ) 1. శరీరము ధరించువాఁడు, 2. సుందరుఁడు అందగాఁడు.

వపుష్మంతుఁడు సం. విశే. (త్. తీ. త్.) 1. శరీరము గలవాఁడు, శరీరముధరించినవాఁడు, అవతరించినవాఁడు. 2. సుందరుఁడు, అందగాఁడు.

వి. త్. పుం. విశ్వేదేవులలో నొకఁడు.

వపుస్సు (పు.) సం. విశే. (స్.) సుందరము, చేక్కనిది.

వి. స్. న. 1. దేహము, ఒడలు.

క. శ్రుతియును నిన్ను మృగేంద్రా, కృతియని కీర్తింపఁగలదు కేశవమృగసం, తతికి మృగాధిపు క్రియదే,వతలకు నెల్లను నృసింహవపు వెక్కువగుఁ ... హరి. ఉ. 9. 227.

2. తత్త్వము, స్వభావము. 3. సుందరాకారము.

వప్త సం. విశే. (ఋ. త్రీ. ఋ.) విత్తులు చల్లువాఁడు,

వి. ఋ. పుం. 1. కృషీవలుఁడు, సేద్యగాఁడు. 2. జనకుఁడు, తండ్రి. 3. గొఱుగువాఁడు, మంగలి.

వప్పు 1. గంటు, గాయము.

ద్వి. కలయంగఁబులి నీళ్ళు గ్రమ్ముచుమున్న, వలుద చన్నుల మీఁది వప్పులు చూసి ... వన. 2. 91. పొ. 22. పం.

2. శకలము, తునక.

వ. దుప్పులు కుప్పించి తతోత్కటర కుటీరంబుల నున్న పన్నగంబులఁ గొమ్ములం గ్రుమ్మి .... వెడల నుమియ నెఱయుతత్ఫణామణిగణంబు గ్రొవ్వాడి వప్పుల గొప్ప కుప్పలంబఱచు నెడల మెత్తగాలువడి ... (ఇది యాఖేట వర్ణనము.)... చంద్రా. 2. 84.

వప్రకము సం. వి. అ. పుం. చక్రము కైవారము. (చుట్టుకొలత.)

వప్రక్రియ సం. — వప్రక్రీడ.

వప్రక్రీడ సం. వి. ఆ. స్త్రీ. గజవృషభాదులు ఏటి యొడ్డు మున్నగువానిని ఉత్సాహమునఁ గొమ్ములతోఁ గ్రుమ్మి యొగఁజిమ్ముట.

వప్రము సం. వి. అ. పుం. న. 1 అగడ్తలో నుండి యెత్తి ప్రాకారమునకు చుట్టును బలకరముగా పోయు మట్టిదిబ్బ. 2. గజవృషభములు కొమ్ములతోఁ బొడిచెడు మట్టిదిబ్బ. 3. పర్వతమునం దేటవాలుగా నుండెడి స్థలము. 4. పర్వతశిఖరము, కొండకొన. 5. నదీతీరము; తీరము. 6. ఇంటి పునాది. 7. కోట మొదలగు వానిచే సంరక్షింపబడు పట్టణము యొక్క ద్వారము. 8. కందకము 9. గోళము యొక్క చుట్టుకొలత. 10. విత్తులు చల్లిన పొలము; పొలము. 11. గజవృషభాదులు తటము మున్నగువానిని గ్రుమ్ముట, 12. రేణువు, దుమ్ము.

న. సీసము.

వప్రాభిఘాతము సం. వి. అ. పుం. నదీతీరమునుగాని, పర్వత ప్రదేశమును గాని, క్రుమ్ముట, తటాఘాతము.

వప్రి సం. వి. ఇ. పుం. 1. పొలము, క్షేత్రము. 2. సముద్రము 3 దుర్గతి, దుస్థితి, కష్టదశ.

ఈ. స్త్రీ. – మంటిదిబ్బ.

వప్రుఁడు సం. వి. అ. పుం. 1. జనకుఁడు, తండ్రి. 2. ఒక ప్రజాపతి.

వమథువు సం. వి. ఉ. పుం. 1. క్రక్కుట; ఉమ్మి వేయుట. 2. ఏనుఁగు తొండమునుండి పైకిఁ జిమ్మబడిన నీరు.

వమనము సం. వి. అ. న. 1. బయటికి పంపుట. 2. క్రక్కుట. 3. తీసికొనుట. 4. మర్దించుట. 5. వమనము చేయించుమందు. 6. బలి యిచ్చుట. 7. నొప్పి, బాధ.

పుం. గంజాయి చెట్టు. (వ్య. వి.)

వమని సం. వి. ఈ. స్త్రీ. జలగ, జలూక.

వమనీయ సం. వి. ఆ. స్త్రీ. ఈఁగ.

వమనీయము సం. విశ. (అ. ఆ. అ.) 1. క్రక్కఁదగినది. 2. వెళ్లఁగొట్టఁదగినది.

వమి సం. వి. ఇ. పుం. 1. అగిశ. 2. ఉమ్మెత. (వ్య. వి.) 3. దుష్టుఁడు.

స్త్రీ. 1. వమనము; వమనేచ్ఛ. 2. వమనములు చేయించుమందు.

ఈ. స్త్రీ. డోకు, వమనము; వమనేచ్ఛ.

వమ్మ విశ. 1. వ్యర్థము.

గీ. అధిప సర్వాస్త్ర ఘాతినైయె యతిశయిల్లు, నస్త్రమునఁ జిత్రముగఁ దెగయందతునిమె, వమ్మహోత్రంబు వట్లది వమ్ముగాఁగ, నెఱిఁగి వెఱఁగంది హారికతఁ డిట్టులనియె. భార. ద్రోణ. 3. 205.

పీ. రహినిహ పర సుఖప్రదుఁ బుత్రు నెత్తని వర పుణ్యహీను భవమ్ము వమ్ము...రాఘవ. 1. 46.

ఉ. ఆ సమయంబునన్ జకితమై మెక మెవ్వని మీఁదఁ బాఱె వాఁ, డేసిన యమ్ము వమ్మయి మహింబడకొక్కటి కొండ చాలి వీ, తాసులఁ జేయ ... మనుచ. 4. 49.

2. నష్టము, చెడినది.

ఉ. మానవకోటి నిట్టివిసుమానవుఁ బీనుఁగులైన వారి నెం, దైనను గంటిమే యకట యాఱడి వమ్మయి పోయె దుర్జయం, బైనబలంబు ... భార. విరా. 3. 7.

చ. అనఘ ... కుడుచుఁ గట్టుదొడుం దనయిచ్చు నొక్కఁడున్, దనయ సతీస్నపాదులకుఁ దానిడఁ డెన్నడుఁ గూడుచీరయే, జనులకుఁ బెట్టఁడన్నరుని సంపద యాతని తోనవమ్మగుఁ ... మార్క. 5. 119.

ఉ. ... తునిసి వమ్మగు ఛత్రము లాడునట్టులున్, దూలెడి రూపులున్ దొరఁగుతోరపు నెత్తురు చేఱులందుఁబైఁ, దేలెడు పీనుఁగుల్ గలిగె ధీరతఁ బోరెడు రెండు సేనలన్ ... ఉ. రా. 3. 12.

వి. 1. నాశము.

క. ... ఇమ్మైఁ, బలుకఁ దగునె యక్కట నా, వలనం గల భక్తి యెల్ల వమ్మునఁ గలయన్ ... భార. భీష్మ. 3. 175.

ఉ. ఇమ్మెయి వర్ధమెల్లను వ్యయింపఁ బురింగల వైశ్యులందఱున్, నెమ్మిఁ బురందరుంగదిసి నీవు వణిక్కుల వర్తనంబు సర్వమ్మును వమ్మునం గలిపి .. విక్ర. 2. 166.

2. వైయర్థ్యము.

ఉ. వమ్మొకయింత లేక నిడువాలిక బాగుమ సోగ లాగునున్, గమ్మ నవీనకాంతి గతిఁ గ్రమ్మఁగఁ జేసి దివానిశంబులున్, నెమ్మి లతాంతసాయ కుఁడు నిక్కముగా సవరించు వింటికిన్, బొమ్మలఁ బెట్టునట్టి కనుబొమ్మలు చూడఁగ నొప్పె బాపురే. చిత్ర. భా. 3. 67.

ఔ: వమ్ముపఱుచు, వమ్ముపోవు, వమ్ముసేఁత, వమ్ముసేయు.

వమ్ముపఱుచు స. క్రి. (వమ్ము+పఱుచు.)

సీ. ... గీ. మమ్ము నందఱఁ బోరిలో వమ్ముపఱిచి, దుష్ట రావణుఁ బ్రాణంబు తోడడించి, పావ నుండైన తమ్ముఁడు నీవుఁగూడి, పోయి తటవయ్య రాక్షస మాయఁదగిలి. మై. 2. 48.

వమ్ముపోవు అ. క్రి. (వమ్ము+పోవు.)

1. నష్టమగు, చెడు.

సీ. మాతండ్రి కొలువులో మానినీ తిలకంబ రమ్మను నాపేరు వమ్ముపోయె ... ఉ. హరి. 5. 72.

2. వ్యర్థమగు. (శ. ర.)

వమ్ముసేఁత వి. (√ వమ్ముసేయు.) వ్యర్థపుచ్చుట.

గీ. వెలఁది జూదంబు పానంబు వేఁట పలుకు, బ్రల్ల దంబును దండంబు పరుసదనము, సొమ్ము నిష్ప్ర యోజనముగ వమ్ముసేఁత, యనెడు సప్తవ్యస నములఁ జేనదు తగుల. భార. ఉద్యో. 2. 44.

వమ్ముసేయు స. క్రి. (వమ్ము+చేయు.) వ్యర్థము చేయు. చూ. వమ్ముసేఁత.

వమ్రకూటము సం. = వమ్రీకూటము.

వమ్రము సం. వి. అ. పుం. = వమ్రి.

వమ్రి సం. వి. ఇ. స్త్రీ. చెదలు.

వమ్రీకూటము సం. వి. అ. పుం. వల్మీకము, పుట్ట.

వయఃపరిణతి సం. వి. ఇ. స్త్రీ. వయస్సు ముదురుట; పెద్దవయస్సు

వయఃప్రమాణము సం. వి. అ. న. 1. జీవిత పరిమితి. 2. జీవితకాలము, బ్రదికెడుకాలము.

వయనము సం. వి. అ. న వేయుట.

వయస్కరము సం. విశే. (అ. ఈ. అ.) బలారోగ్య ములను గలిగించునది. ఆయుస్సును వృద్ధిచేయునది.

వయస్థ సం. వి. ఆ. స్త్రీ. 1. వయస్య, చెలికత్తె, సఖి. 2. కరకచెట్టు. 3 చిన్న యేలకికాయ.

వయస్థుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. యువ ప్రాయమువాడు, పడుచువాఁడు. (పదియాఱేండ్లు మొదలు ముప్పది యేండ్ల వఱకునుగల వయసు గల వాఁడు) 2. ఈడువచ్చినవాఁడు, బాల్య మతిక్ర మించిన వాఁడు. 3. సహజమైన దేహదార్ఢ్యము గలవాఁడు.

వి. అ. పుం. స్నేహితుఁడు, చెలికాఁడు.

వయస్య సం. వి. ఆ. స్త్రీ. స్నేహితురాలు, చెలికత్తె.

వయస్యుఁడు సం విశే. (అ. ఆ. అ.) 1. సమాన వయస్సు గలవాఁడు. 2. సమకాలికుఁడు.

వి. అ. పుం. మిత్రుఁడు, నెయ్యుఁడు.

వయస్సంధి సం. వి. ఇ. పుం. 1. జీవితమున బాల్యాది దశలలో నొకదానినుండి మఱొకదానికి మాఱెడి కాలము. 2. బాల్యము వదలి యౌవనము వచ్చు కాలము, యౌవనారంభము.

వయస్సు(సు) సం. వి. స్. న. 1. ఈడు (బాల్యాది కము). 2. యౌవనము, పడుచుఁదనము. 3. పక్షి, పిట్ట. (ఈ యర్థమునఁ దెనుఁగున వ్యస్త ప్రయో గము కానరాదు.) 4. (సహజమైన) దేహ దార్ఢ్యము. 5. ఆరోగ్యము.

వయారము వి. ఒయ్యారము.

క. మెలఁగుస్ దలఁగుస్ భయమునఁ, గలఁగున్ మలఁగుస్ లతాంగి కపటారభటిన్, బెలఁగున్ వలగొను నెనరున, నలఁగుస్ దొలఁగుస్ నగున్ వయారము మీఱన్. కృ. శకుం. 2. 136.

వయాళి వి. (సం. వాహ్యాళి.) విహారము, అనివాఱు.

చ. ... మహీతలేశ్వరుఁడు రథస్థుఁడై కుసుమ శాలి వనాళివయాళి వెల్వడెన్ ... కృ. శకుం. 1. 59.

ఉ. ..., గిబ్బవయాలి తేజి దుమికించుచు వచ్చె మహేశుఁ డత్తఱిన్ ... దశా. 2. 69.

సీ. మొసలితేజి వయాళి మురిపంపు జగరౌతు సామిగా నోఁచు నాళకునుషేణు. చంపూరా. 6. 78.

వయిచే = వైచే స. క్రి 1. త్రోయు.

శా. . . ఆరూఢోన్నత వప్రహర్మ్యతతితో నవ్వీడు దుర్వారగ, ద్వారథంబున గంగలో వయిచువాఁడై ... హరి. ఉ. 4. 10.

2. విసరివైచు

చ. మఱదల రావె యంచు నొక మానిని యొక్కతెఁ జీరవచ్చున, త్తఱి విరిచెండ్లు చన్నుఁగవ దాఁక వడిన్ వయిచుం దటాలునన్... కవిరా. 4. 75.

ద్వి. వయిచుఁ డాయయగారి వాకిట శవము, దయ సేయ కదియెట్లు తప్పింపవచ్చు. పండితా. పురా. 149. పా. 12. పం.

వయినము—వైనము (సం. వ్యాఖ్యానం.)

వి. 1. వివరణము.

క. దేవర సృజియించితిరే, యీ విశ్వము దీనిఁ ద్రోవ నింద్రుని యణఁపన్, గావ్రజదంతు నది సరి, యావయినము దెలియలేక యమరులు గడకున్. మల్లుపు. 2. 57.

మ. వయినం బింతయె బాలనెమ్మెయినీ దావం బొంద సొమ్మచ్చపుం, బయిఁడౌటన్నసితం బుగా వయననేవం జేయమాను న్నిజ, ప్రియ మంచున్ విరహాగ్ని మీఱ శశి జ్యోత్స్నల్ నించె నల్దిక్కులన్. పార్వ. 5. 16.

2. క్రమము.

ద్వి. దయ నుపదేశించి తగ సృష్టిసేయు, వయినంబు బోధించి, వాక్సిద్ధి నొసగి ...విష్ణు. పూ. 3. (శ. ర.)

వయునము సం. వి. అ. న. 1 జ్ఞానము, తెలివి; గ్రహణశక్తి. 2. గుడి, దేవాలయము. 3. శాసనము, ఆజ్ఞ, 4. ఆచారము, సంప్రదాయము, 5. పరిశుభ్రత, శుచిత్వము.

వయోగతము సం. విణ. (అ. ఆ. అ.) 1. వయస్సును పొందినది, వయసునకు సంబంధించినది. 2. సంవత్సరములో ముందైనది, వయసులో ముందైనది.

వి. అ. న. పడుచుఁదనము పోవుట.

వయోతిగుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. వయసుచే నతిక్రమించినవాఁడు, వయస్సునఁ బెద్దవాఁడు. 2. వయస్సు దాఁటినవాఁడు; వృద్ధుఁడు. ఇట్లే వయోతీతుఁడు.

వయోధికుఁడు సం విణ. (ఆ. ఆ. అ.) వయసుచే బెద్దవాఁడు.

వి. అ. పుం. వృద్ధుఁడు, ముసలివాఁడు.

వయోరంగము సం అ. న. సీసము.

వయోవృద్ధుడు సం. విణ. (అ. ఆ. అ.) వయసుచేఁ బెద్దవాఁడు.

వయోహాని సం. వి. ఇ. స్త్రీ. ప్రాయము కడచుట.

2. యౌవనోత్సాహము పోవుట.

వయ్యంది వి. కుంపటి, అంగారధానిక (శ. ర.)

వయ్యము—వాయము విణ. వ్యర్థము.

క. ఎయ్యది కర్తవ్యమొకో, యియ్యెడ నాలోచనమున కెవ్వఁడొకో తో, డయ్యెఁడు వాఁ డీకార్యము, వయ్యము గాకుండఁ జేయవలయు వెరవుతోన్ ... భోజరా. 4. 272.

ఉ. ... తియ్యనివిల్లుఁ బువ్వములుఁ దీర్చివయమ్ముల శౌర్యసంపదల్, వయ్యముగాఁగ భూమిఁ బడవైచె నిలింపులు చూచి బెగ్గిలన్. హర. 3. 66.

వయ్యారము వి. ఒయ్యారము, విలాసము.

గీ ఎండచేఁ గంది దండనాథుండుదాను, వందనమునకు వెడలి యానందలీల, వచ్చి వనిఁజొచ్చి చల్లని వసతులందు, బడలికలఁదేలి వయ్యారమడర నపుడు .... ప్రబంధ. 262.

వయ్యాళి వి. (సం. వాహ్యాళిః.) స్వారి, విహారము.

ఉ. మాళవదేశవల్లభుఁ డమానుషతేజుఁడు లీలతోడ వయ్యాళికి వచ్చునట్లు మగధాధిపుపై వెసనెత్తి వచ్చినన్ .... దశకు. 7. 9.

ఆ. వినుము ధర్మరాజు మనములో దాచక, తెలియఁ జెప్పవలయుఁ దేటపడఁగ, వాజిచచ్చుదాఁక వయ్యాళి గలుగునే, మొనసి వీరి కింక ముక్తి యెపుడు ... సానందో. 4. 117.

ద్వి. మేలిమితురగంబు మీఁదట నెక్కి, లీల వయ్యాళిఁ దోలిన బడలికయొ ... ద్వి. పరమ. 2. 124. పా. 9. పం.

క. ... గయ్యాళి చిలుకతేజీ, వయ్యాళి పిసాళి యాలి వలె నున్నంతన్ ... సారంగ. 1. 136.

వర వి. 1. సస్యవిశేషము.

ద్వి. కట్టెండకావర కావరంబడఁగె ... విష్ణు. పూ. 3. (శ. ర.)

వర సం. వి. ఆ. స్త్రీ. 1. త్రిఫలవృక్షములు. కరక. తాడి, ఉసిరికచెట్లు. 2. పరిమళ ద్రవ్యవిశేషము. 3. పసుపు.

వరండ సం. వి. ఆ. స్త్రీ. 1. బాకు, కటారి; కత్తి. 2. దీపపువత్తి. 3. గోరువంక.

వరండకము సం. విశే. (అ. ఆ. అ.) 1. పెద్దది; విశాలమైనది, విరివియైనది. 2. భయపడినది. 3. దుఃఖకరమైనది. 4. చెడ్డది, దుష్టమైనది. 5. వర్తులము, గుండ్రనిది.

వి. అ. పుం. 1. మంటిదిబ్బ. 2. ఏనుగుపై యంబారి. 3. గోడ. 4. మొగము మీఁది పొక్కు.

వరండకము సం. వి. అ. పుం. 1. సమూహము, గుంపు. 2. మొగము మీఁది మొటిమ, పొక్కు. 3. వసారా, ఇంటిపంచాది. 4. గడ్డి మేటి. 5. గాలము త్రాడు. 6. వస్తువుల కట్ట. 7. అతరవేది, ఏనుఁగుల పోరాటము సందేర్పరచిన నడిమి దిబ్బ. (వాచ.)

వరండాలువు సం. వి. ఉ. పుం. ఆముదపుఁ జెట్టు.

వరఁకు = **వరను**

వరఁగలించు స. క్రి. ప్రకాశించు, వరలు. (శ.ర.)

వరఁత వి. త్రంత, ఏటు. (శ. ర.)

వరకము వి. కఠినముగా పనిచేయించు శిక్ష. (శ. ర., వా.)

వరకము సం. వి. అ. పుం. 1. కోరిక. ప్రార్థన. 2. (దేవుఁడిచ్చు) వరము. 3. ఉత్తరీయము, పైబట్ట. 4. వనముద్గము, అడవి పెసరు.

న. పడవ పై కప్పుగా నుపయోగించు వస్త్ర విశేషము, 2. తుండుగుడ్డ.

వరకు వి. 1. బంగారులోనగు వాని రేకు. (శ. ర.) 2. (శ. వరకు) మొలాము. (శ. ర.)

వరకుఁడు సం. వి. అ. పుం. కన్యార్థి, తన్నుఁ బెండ్లాడుమని కన్నెను గోరువాఁడు.

వరగ వి. 1. పెద్దారుగు పైరు.

ద్వి. వెలువడం బుడివోయె వెరఁగయ్యె వరగ. విష్ణు. పూ. 3. (శ. ర.) 2. బ. ఆ ధాన్యము. (శ. ర.)

వరగోఁగు మి. వి. వృక్ష విశేషము, ఒక జాతిగోఁగు. (వృ. వి.)

సీ. కాకి తూకందుగు కానుగ వరగోఁగు గోఁగు బొట్టుగు చిక్కగోగుకొండ, గోగు... హంస. 4. 11.

వరచందనము సం. వి. అ. న. 1. ఒక జాతి సుగంధ వృక్షము, మ్రాని పసుపుచెట్టు. 2. దేవదారు వృక్షము. (వృ. వి.)

వరట వి. పేఁడ యెండిన చెక్క. (శ. ర., బ్రౌ.)

వరటము సం. వి. అ. పుం. 1. హంస. 2. ఒక దినుసు ధాన్యము, కుసుమ ధాన్యము. 3. ఒక జాతి కందిరీఁగ.

న. కుంద పుష్పము, మొల్ల పువ్వు.

వరటలు వి. బ. తికమకలు, చిక్కులు.

ద్వి. ... పసిఁడి, వాపులు దుష్టులు వరటలు గుత్తి, రూపులు బరులువిరోధులు మృత్యు, కన్నెలు పంగుల గద్దరుల్ రిత్త, వన్నెకత్తెలు వారవనితలు. పండితా. పురా. 116.

వరణ సం. వి. ఆ. స్త్రీ. కాశీపట్టణమున కుత్తరపు దిక్కున గంగానదిలోఁ గలియు నొకానొకనది.

వరణమాల సం. వి. ఆ. స్త్రీ. పెండ్లి కూఁతురు పెండ్లి కుమారుని మెడలో వేయు పూలదండ. ఇట్లే వరణమాలిక.

ద్వి. వర పశ్చిమాంగన వరుణుపై వైచు, వరణమాలిక పోలె వజ్రి ధర్మంబు ... అ. మ. క. 2. 70. పా. 8. పం.

వరణము సం. వి. అ. న. 1. ఎన్నుకొనుట, ఎంచుట. 2. యాచించుట, ప్రార్థించుట, వేఁడుకోలు. 3. చుట్టువాఱుకొనుట, పరివేష్టించుట. 4. కప్పుట, మూయుట. 5. కన్యను వరించుట. 6. (ఋత్విగాదులను) పూజించుట. 7. నివారించుట, నిషేధించుట.

పుం. 1. ప్రాకారము, ప్రహరి, చుట్టుగోడ. 2. వంతెన. 3. వరుణ వృక్షము. 4. వృక్షము, చెట్టు. 5. ఒంటె. 6. ధనుస్సుపై నుండెడి యలంకార విశేషము.

వరతనువు సం. విశే. ఉ. ప్రశస్తమైన (చక్కని) దేహముగలవాఁడు.

వి. ఉ. స్త్రీ. సౌందర్యవతియగు స్త్రీ, అందకత్తె.

వరత్ర సం. వి ఆ. స్త్రీ. 1. వాఱు, పట్టె. 2. గుఱ్ఱమునకుఁ గాని యేనుఁగునకుఁ గాని నడుము క్రింది నుండి కట్టెడి జీను, అంబారి కట్టెడి వాఱు, టంగువాఱు.

వరత్వచము సం. వి. అ. పుం. నింబవృక్షము, వేఁపచెట్టు. (వృ. వి.)

వరద సం. వి. ఆ. స్త్రీ. 1. నదీ విశేషము, ఒకానొకనది. 2. కన్యక. 3. పెన్నేరు. 4. దుర్గ.

వరదక్షిణ సం. వి. ఆ. స్త్రీ. కన్యాదాత వరునకిచ్చెడు ధనము.

వరదాచతుర్థి సం. వి. ఈ. స్త్రీ. మాఘ శుద్ధ చతుర్థి.

వరదుఁడు సం. విశే. (అ.ఆ.అ.) 1. వరము నిచ్చువాఁడు. 2. ప్రసన్నుఁడు, అనుగ్రహము గలవాఁడు.

వి. అ. పుం. 1. ఉపకారి. 2. శాంతి హోమములు చేసెడి యగ్ని.

వరద్రుమము సం. వి. అ. పుం. అగరు గంధపు చెట్టు. (వృ. వి.)

వరను=వరకు వి. ఔ. (బ. వరఁకులు. దీని నువర్ణమునకు ఏక వచనమునందు నిత్యముగాను బిందు పూర్వక 'కు' వర్ణ మాదేశముగా వచ్చును.) చిక్కు.

చ. స్థిరమతి బుశ్యశృంగు... వరఁకుల బెట్టి తెచ్చెదరు, వారవిలాసిను లెన్నిభంగులన్ ... భా. రా. బాల. 63.

వరప్రద సం. వి. ఆ. స్త్రీ. లోపాముద్ర.

వరప్రస్థానము సం. వి. అ. న. వరుఁడు కన్యాదాత యింటికి తరలివెళ్లుట, పెండ్లికిఁ దరలి వెళ్లుట.

వరఫలము సం. వి. అ. పుం. నారికేళము, కొబ్బరిచెట్టు. (వృ. వి.)

న. శ్రేష్ఠమైన ఫలము.

వరబడి వి. కలవు, క్షామము. (శ. ర.)

వరము సం. విశే. (అ. ఆ. అ.) 1. శ్రేష్ఠమైనది, ఉత్తమ మైనది.

2. ఒక దానికంటె మంచిది, ఒక దానికంటె మేలైనది.

వి. అ. పుం. 1. ఎన్నుకొనుట. 2. ఎన్నిక. 3. దేవాదులవలనఁ బొందఁబడిన కోరిక. 4. బహుమానము, కానుక, పారితోషికము. 5. ఇచ్ఛ; కోరిక. 6. ప్రార్థన, వేఁడికోలు. 7. బిచ్చము, ఈవి, దానము. 8. చుట్టుకొనుట, పరివేష్టించుట. 9. ఆటంకపఱచుట. 10. అరణము. 11. ఊరఁబిచ్చుక.

న. 1. కుంకుమపువ్వు. 2. అల్లము. 3. కురువేరు.

వరయాత్ర బం. వి. ఆ. స్త్రీ. వరప్రస్థానము.

వరయిత సం. వి. ఋ. పుం. తన్నుఁ బెండ్లాడు మని కన్నెను ప్రార్థించువాఁడు.

వరరుచి సం. వి. ఇ. పుం. 1. పాణిని సూత్రాలపై వార్త్తికములు వ్రాసిన కాత్యాయనుఁ డనెడి యొక ముని. 2. విక్రమార్కుని సభలోని నవరత్నములలో నొకడగు పండితకవి.

వరల సం. వి. ఆ. స్త్రీ. ఆఁడుహంస. 2. ఒకజాతికందురీఁగ.

వరలబ్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొందఁబడిన వరముగలది, వరమును బొందినది. 2. వరమువలెఁ బొందఁబడినది.

వి. అ. పుం. చంపక వృక్షము.

వరలము సం. వి. అ. పుం. ఒక జాతి కందురీఁగ.

వరవ వి. నీళ్లు వచ్చుట కేర్పఱచిన కాలువ.

వ. జాహ్నవీ సమాహ్వయంబు మెఱయనరిగి సాగరుల బయింబఱవ నయ్యేటి వరవ నమ్మేటి యఱువదివేవురు నరేంద్రనందనులు సంక్రందనపురంబుఁ జెందిరి. చం. రా. 7. 25.

సీ. నవ రసంబులకు దానవుదానజాలంబు పరసులకునునైన వరవగాఁగ... బహు. 1. 59.

వరవత్సల సం. వి. ఆ. స్త్రీ. అత్త. భార్య తల్లి.

వరవర్ణము సం. వి. అ. న. బంగారము.

వరవర్ణిని సం. వి. ఈ. స్త్రీ. 1. శ్రేష్ఠమైన శరీరకాంతి గల స్త్రీ. 2. పతివ్రతయగు స్త్రీ (మే. ని.) 3. స్త్రీ. 4. పసుపు. 5. లక్క. 6. లక్ష్మి. 7. దుర్గ. 8. సరస్వతి. 9. గోరోజనము. 10. ప్రియంగులత. 11. పీతవర్ణము. పచ్చని రంగు.

వరవాళులు వి. ప్రవాహములు.

తరువోజ ... బలువిడిగొని జాలు బారోప్పదకముల, బాలకన్గవ వేఁడి వరవాళు లొప్ప....కు. సం. 5. 588.

వరవు=**వరవుడు వి.** (సం. భరటః.) సేవకుఁడు, దాసుఁడు, సేవకురాలు, దాసి.

గీ. కడిమి మెఱయంగఁ బోరు త్రిగర్తనాథు, రథముఁ గనుగొని కడఁగి విరాట విభుఁడు, వరవునకు నల్గినట్టుల సరకు గొనక, యతుల రథసాతిరేకత నతనిఁ దాకె భార. విరా. 3. 185.

గీ. ఒనరఁ బాథేయములు మోవనోపు నట్టి, వరవునొకనూర నిలిచి మువ్వురును గూడి ...దశకు. 10. 123.

ద్వి. సురభిచింతామణి సురభూరుహములు, వరవులై యుండంగ వరమీగియంత ... బస. పు. 2. 375.

ద్వి. రాజులు వాటించు రాణి వాసముల, నోజతో నూడిగంబొనరింపఁ దమకు, వరవులఁగాఁ జేసి వరున వర్ణింపఁ, బురిలోనఁ బులుకాని పురుపుల తరమె. ద్వి. హరిశ్చ. ఉ. 462.

వరవుదానికి— సేవకురాలికి, దాసికి.

చ. ... ఈ పడుచు దక్కకపోయిన గన్న మాకు,నుత్తరువు గదమ్మ నీవరవుదానికి నిట్టియవస్థ వచ్చుట,చ్చెరువు గదమ్మమమ్మ దరిఁ జేరువుమమ్మ త్రిలోకమాతృకా... వేం. పంచ. 1. 123.

జ : వరవుంబడు, వరవుఁదనము.

వరవుంబడు అ. క్రి. (వరవు+పడు. వృత్తిని వర్ణాగమము.) ప్రాణాచారముపడు, అనశన వ్రతము పూను.

వ. ... అడుగులొత్తు నిందివరకు వరవుం బడియున్న రాహువనన్ ... ఆము, 6. 98.

వరమువడు— వరవుపడు. వరవు—దాసుఁడు. అ. క్రి. ప్రాణాచారము పడు. (శ. ర) 'వరముం బడియున్న' వే. వ్యా. పా. ఆము. 6. 98.

వరముపడు=ప్రాణాచారమువడు. గుం. మం. వ్యా.
ఇందిరకుం బరము పడియున్న (వ్రాఁత వ్రతి.)
వరముం బడియున్న (ముద్రి.)
వరము బండియున్న (ముద్రి వ్యాఖ్య.)
దండము పెట్టుచున్న (వ్రాఁతప్రతి వ్యాఖ్య.)
ప్రాణాచారము పడియున్న (ముద్రి. వ్యాఖ్య.)

వరముపడు— అనశన వ్రతమాచరించు. (అని బ్రౌన్.)

వరవుఁదనము వి. (√ వరవు) 1. సేవకత్వము, దాస్యము.

చ. అనిలుఁడు నర్కుఁడున్ శశియు నైనను గానరు మున్ను దన్ను న, త్యనుపమ రాజ్య భోగమహిమాతిశయంబున నట్టికాంత నే, డిన కుల రత్నమై వెలుఁగు నిట్టి సుతుండును దాను నాకతం,బున వరవుందనంబునకుఁ బోయెనె యేగతిఁ బోదు దైవమా. మార్క. 1. 219.

వరవుడము వి. (√ వరవుడు) దాస్యము.

చ. ... నీ చెలియల్ చరించుని,వ్వరవుడపుం జరిత్రమున వచ్చునె నీకొక పేర్మి ... భార. అను. 1. 209.

చ. ... వరవుడమోసి చేయుదునొ వారికి మాధవ నిశ్చయింపుమా ... భార. ఉద్యో 3. 112.

గీ. వరవుడంబనఁ బనుపన బానిస మన, దాస్య నామంబులై యుండు... ఆం. భా. 2. 288,

వరవుడు=వరవు వి. (సం. భరటః) 1. దాసుఁడు, సేవకుఁడు; దాసి, సేవకురాలు.

చ. వరమున కేమఁ దాసుఁడని పల్కఁగఁ బ్రాపుఁడఁగాను మత్సుతన్, హరువకు నిత్తు నా వెఱవనయ్యె సపుత్ర కళత్రమేను మీ వరవుడ మిమ్ముఁ గొల్వ గలవాఁడ ... కు.నం. 7.970.

బ. వరవుడులు, వరవుళ్లు.

చ. అరుదగు నీ తపమ్మునకు నమ్ముడువోయితి నేలు కొమ్మనీ, వరవుడనంచు శూలి ప్రియ వాక్యము లందగ గారవింపఁగా ... హర. 4. 36.

క. వరవుళ్లగలసి తనయులు. పరువడిఁ దుడువంగఁ గృష్ణఁబనుచు నగన్ భాసురరాజ్య దర్పమొప్ప వి,దురుఁ జెచ్చరఁ బంచెదానిఁ దోడ్కొని తేరన్ ... భార. సభా. 200.

గీ. వరవుడుల నూర్వురను మేలివాజు లిరువ, దింటి నూళులుపదునాల్గు నిత్తునీకు... భార. కర్ణ. 3. 149.

సీ. నాఁటి తప్పునకు నీనవలోండ్లతో నాకు వరవుడై యున్న దీవాలుగంటి .... యయా. 4. 56.

ఆ. ... ఇచ్చెదేని చయ్యవవెలచెప్పు, వరపుడెట్లు, మాకు వలయునని ... మార్క. 1. 213.

2. దాస్యము.

ద్వి. భక్తుఁడై లింగంబు ప్రకృతిఁ జేకొన్న, వ్యక్తిగా బసవన్న వరవుడు సేయు... బస. పు. 1. 110.

జ : వరవుడము, వరవుడుపని.

వరవుడుపని వి. (వరవుడు+పని) దాసీ కృత్యము దాస్యము.

సీ. ఝాములఁబడి సందె జాముపోయినదాఁక వర వుడు పనులు సర్వంబుఁ దీర్చి... హరిశ్చ. 5. 55.

వరసంది వి. ఒక జాతిగట్టు.

సీ. ... వరసంది చేరువ కట్టకత్తువ కరగనిమయనఁగ, సేతువిశేషంబు చెలఁగును... ఆం. భా. ౨. 8.

వరసము వి. అశ్వశిక్షా భేదము.

సీ. వరసంబు నొందించి పల్లంబు కల్పించి నిగు డంబు సమకొల్పి నెఱసు నెఱపి ... పి. శకుం. 1. 112.

వరసురతుడు సం. విశ. (అ. ఆ. అ.) 1. మిగులఁ గామము గలవాఁడు. 2. రతిరహస్యము లెఱిఁగిన వాఁడు.

వరహా=వరా (సం. వరాహః) వరాహ ముద్రగల యొక బంగారు నాణెము.

ఉ. ... ప.ట్టంచుల పచ్చడాలు వరహాలు సరాలు గుఱ్ఱాలు పల్లకీల్ ... యయా. 1. 28.

వరహా—దీనికి ద్వితీయయందు ని ఆగమము.

గీ. కాటిఱేనికి మీఁదుగాఁ గట్టియున్న, గట్టివర హాని వరహానిగాఁగఁజూడ, కాడఁ బోఁగూడ కొక్కమాటాడకుండ, గుండనికి రంగుబంగారు గోరు సేసె ... శుక. 3. 50.

వరా=వరహా వి. వరాహ ముద్రగల ఒక బంగారు నాణెము.

చ. ... వారవనితామణి పిల్చిన నీటు వెట్టుచుం, బలుకదు తొంటి పైఁడి తన పాతిక మాటకు మాటలాడ రూ,కలు పదియైదు నిద్దురకు గట్టి వరాయను నట్టి దండునన్ ... రా. వి. 2. 72.

మ. పొరుగూళ్లం దిరునాళ్లు సాగిన భరంపు న్మానిసి న్మోయ నిష్ఠుర వృత్తిన్ననుఁ జూపి సుంకముల టంచున్ గూలియంచున్వరా,లు రయం బారఁగ మోచి...శుక. 3. 404.

వరాంగ(క)ము సం. విశ. (అ. (అ.) ఈ.అ.) శ్రేష్ఠ మైన యవయవములు గలది.

వి. అ. పుం. ఏనుఁగు.

న. 1. తల. 2. శ్రేష్ఠమైన భాగము. 3. సుందరా కారము. 4. స్త్రీ గుహ్యము, యోని. 5. లవం గపు పట్ట: దాల్చిన చెక్క.

పుం. యేనుఁగు. (శ. ర.)

వరాంగుఁడు సం. వి. అ పుం. 1. విష్ణువు. 2. మన్మ థుఁడు.

వరాకము సం. వి. అ. న. యుద్ధము, పోరు.

వరాకుఁడు సం. విశ. (అ ఈ. అ.) 1. దరిద్రుఁడు, 2. దీనుఁడు, దురదృష్ట వంతుఁడు. 3. నీచుఁడు, అల్పుఁడు. 4. అపవిత్రుఁడు, అపరిశుద్ధుఁడు.

వి. అ. పుం. శివుఁడు.

వరాటకరజస్సు సం. వి. స్. పుం. నాగ కేసరము. (వ్ర. వి.)

వరాట(క)ము సం. వి. అ. పుం. 1. గవ్వ. 2. తామర పువ్వులోని దుద్దు. 3. రజ్జువు, త్రాడు.

వరాటిక సం. వి. ఆ. స్త్రీ. గవ్వ.

వరాణసి=వారాణసి సం. వి. ఈ. స్త్రీ.

వరానన సం. వి. ఆ. స్త్రీ. మనోజ్ఞమైన ముఖముగల స్త్రీ; స్త్రీ;

వరారకము సం. వి. అ. న. వజ్రము, నవరత్నము లలో నొకటి. (విల్యమ్సు)

వరారోహ సం. వి. ఆ. స్త్రీ. ప్రశస్తమైన జఘనము గల స్త్రీ, సుందరి, అందకత్తె.

వరారోహము సం. వి. అ. పుం. బాగుగా స్వారి చేయుట.

వరారోహుఁడు సం. విశ. (అ. ఆ. అ) 1. అందమైన తుంట్లు గలవాఁడు. 2. బాగుగా స్వారి చేయు వాఁడు.

వరార్హము సం. విశ. (అ. ఆ. అ.) 1. వరమునకుఁ దగినది. 2. చాలఁ బ్రశస్తమైనది. 3. చాల విలువ గలది.

వరాల(క)ము సం. వి. వి. అ. పుం. లవంగము.

వరాళి వి. రాగవిశేషము, ఒకానొక రాగము.

ఉ. ... తుంబురుండు తా, గౌళవరాళి నాటలను గాయవరూఢికి నాటి చూపినన్ ... శ్రీరం. మా. 4. 153.

ఉ. భైరవినాటతోడి సిరిపాళి దిశాదిశి దేశి మారువా, గౌరిబిశావురీ లలిత కన్నడ గౌళముఖారి దేవగాం, ధారి వరాళి కన్నడ ధనాసరి ఘూర్జరి పూరిబేగడా, యారభిరామక్రిల్లి మొదలై తగు రాగము లింపు మీఱఁగాన్ .... చెన్నబ. 2. 236.

సీ. ... సలలి, తశిలహరి కురంజి ధన్యాసి పూర్వ గౌళవరాళినాట భల్లాతకి ... హంస. 5. 123.

2. శోకము, ఏడుపు.

క. ... అడుగక మెల్లిగ వరాళి కారంభించెన్. పార్వ. 3. 74.

వరాళి (సి) నం. వి. ఇ. పుం. ముదుగుబట్ట

వరాసనము నం. వి. అ. న. 1. శ్రేష్ఠమైన పీఠము; కుర్చీ మొ. సింహాసనము. 2. ముఖ్యాసనము, గౌర వాసనము. 3. జపాపుష్పము.

వరాననుఁడు నం. వి. అ. పుం. 1. ద్వారపాలకుఁడు. 2. విటుఁడు; ప్రియుఁడు.

వరాహకందము నం. వి. అ. పుం. ఒక జాతి యాహార యోగ్యమైన దుంప.

వరాహకర్ణము నం. వి. అ. పుం. బాణ విశేషము, ఒక విధమగు బాణము.

వరాహకల్పము నం. వి. అ. పుం. విష్ణువు వరాహావ తార మెత్తిన కాలము.

వరాహకాంత [నం. వి. అ. స్త్రీ. ఒకజాతి యాహార యోగ్యమగు పెండలపు దుంప.

వరాహకూర్చము నం. వి. అ. పుం. న. (వా. వరా కట్ట) అడవిపంది వెంట్రుకలతో కట్టబడి ఆభరణ ములను తోముటకు వాడుకొనఁకుంచె (శ్రా. ని.)

వరాహక్రాంత నం. వి. అ. స్త్రీ. సోఁకుడు మునుఁగు చెట్టు, అత్తపత్తిమొక్క. (వ్య. వి.)

వరాహద్వాదశి నం. వి. ఈ. స్త్రీ విష్ణుప్రీతికై మహో త్సవము చేయఁబడెడు మాఘ శుక్ల ద్వాదశి.

వరాహమిహిరుఁడు నం. వి. అ. పుం. బృహత్సం హితా గ్రంథకర్తయగు ప్రసిద్ధజ్యోతి శ్శాస్త్రవేత్త విక్రమార్కుని సభలో నుండిన నవరత్నములలో నొకఁడు.

వరాహము నం. వి. అ. 1. పంది; అడవిపంది. 2. పొట్టేలు, గొఱ్ఱెపోతు. 3. ఎద్దు. 4. మేఘము. 5. మొసలి. 6. పంది యాకారముగా నేర్పఱుపఁ బడిన సేనా వ్యూహము. 7. పరిమాణ భేదము, ఒక విధమైన కొలత (మే. ని.) 8. పదునెనిమిది పురాణములలో నొకటి. వరాహపురాణము. 9. పెండలమువంటి యాహారయోగ్యమైన యొక జాతిదుంప. 10. ద్వీప విశేషము. పదునెనిమిది ద్వీప ములలో నొకటి.

వరాహుఁడు నం. వి. అ. పుం. 1. విష్ణువు, వరాహావ తారుఁడు.

2. వరాహమిహిరుఁడు.

వరి వి. 1. శాలిసస్యము.

సీ. చామల కెందు నీ సరసత గలదె తొయ్యలి యన వరియింపు నిలిచి చూడు... రసి. 1. 58.

2. శాలి ధాన్యము.

సీ. వీడెంపు బలుకెంపు విరిసి వెన్నెల గాయ వరి గింజ నొకటఁ బల్వరునఁ దోమ ... అము. 1. 60.

జ: వరి మడి, వరి వంటకము.

వరి నం. వి. ఈ. స్త్రీ. 1. సూర్యుని భార్యయగు ఛాయాదేవి. 2. శాతా వరి. (వ్య. వి.)

వరి(యి)ంచు నం. న. క్రి. 1. పరిగ్రహించు.

ఉ. ... వి, ఖ్యాతుఁ బురోహితప్రవరుఁగా వరి యించిరి భక్తితో ... భార. ఆది. 7. 157.

గీ. అసుర కింకర కోటిచే నతులకవళ, శిబిక లందుఁ దెప్పించిన విబుధ కన్య, లందఱను వృష్ణివృద్ధుల యనుమతమున, దాను వరి యించి నాఁడత్యుదక్షణంబ. హరి. ఉ. 4. 218.

2. అడుగు, వాంఛించు, ప్రార్థించు.

ఉ నావిని ... వటునాథుడు దానవనాథుఁజూచి... మెచ్చితిన్ సుకృత వర్ధన- వేడు వరం బొసంగె దన్, నావుడతండు...నిన్ను వరింప నెద్దియున్... జావ్నవి. 2. 34.

వరిగ వి. (నం. వరకః) 1. సస్యవిశేషము.

వ. .... వరిగె వెరిగె.... కాశీ. 3. 23.

ద్వి. వరిగలు కొఱ్ఱలు పాలు నేతులును, విరివిగాఁ దెప్పించి వివిధరూపముల ... ప్రభు, 4. 162.

ఫా.

సీ. గోధుమల్ వరిగలు కొఱ్ఱలు నెయ్యిని గొని... రెట్టమతము. 3. 42.

వరిబీజము వి. వృషణవ్యాధివిశేషము, ఒక ప్రక్క వాఁచిన వృషణము. (శ. ర., ప్రౌ.)

వరిమడి వి. (వరి+మడి) కేదారము, వరిపండు భూభాగము.

సీ. వాహినీ నాథుతో వరిమళ్ళ కాలువ వ్యాళ నాయకునితో వానకట్టె ... చెన్నబ. 5. 71.

వ. ... తిరుమలం మంగారి చెర్వుక్రింద వరిమడి... కా. శా. 702.

వరిమము నం. వి. న్. పుం. ప్రాశస్త్యము, శ్రేష్ఠత.

వరివంటకము వి. (వరి+వంటకము) శాల్యన్నము.

ఉ. పుట్టుగు దెల్పుకొన్న గతిఁబూని సఖుండని చూడ వచ్చినన్, వట్టి ప్రియంబులాడి వరి వంటక మించుక పెట్టెఁగాని నా, యొట్టినలేమిఁ జూచి తడి యొత్తుల దోవతియైన యీఁడయే, పట్టునఁ బేదవారలకు బాంధవు లెక్కడివారు చూడఁగన్ పద్మ. 10. 246.

వరివసి(స్య)తుఁడు నం. విశ. (అ. ఆ. అ.) పూజింపబడినవాఁడు, గౌరవింపఁబడినవాఁడు.

వరివస్య నం. వి ఆ. స్త్రీ. 1. పూజ, అర్చన 2. సేవ, ఉపచారము.

వరిష్ఠము నం. విశ. (అ. అ. అ.) 1. శ్రేష్ఠమైనది, మిక్కిలి ప్రశస్తమైనది. 2. మిక్కిలి పెద్దది. 3. మిక్కిలి విశాలమైనది. 4 మిక్కిలి బరువైనది. 5. అతి హీనమైనది, అతిదుష్టము.

వి. అ. పుం. 1. ఒకజాతి కముజు. 2. నారింజ చెట్టు. (వృ వి.) 3. తిత్తిరి పక్షి, తీతువు.

న. 1. రాగి, మిరియము.

వరీయము నం. విశ. (న్. యసీ. న్.) 1. ఒక దాని కంటె మేలైనది. ప్రశస్తతరము. 2. మిక్కిలి మంచిది. 3. ఒక దానికంటె పెద్దది; ఉరుతరము, విశాల తరమైనది.

వి. న్. పుం. (జ్యోతి) విష్కంభాది 27 యోగము లలో నొకటి.

వరీవర్దము—బలీవర్దము నం. వి. అ. పుం. వృషభము, ఎద్దు.

వరుఁడు నం. వి. అ. పుం. 1. పెండ్లికుమారుఁడు. 2. భర్త, పెనిమిటి. 3. తన్నుఁ బెండ్లాడుమని కన్నెను గోరువాఁడు ప్రార్థయిత. 4. అల్లుఁడు. 5. విషయాసక్తుఁడు. భోగలంపటుఁడు. 6. విటుఁడు. 7. జారుఁడు, ఉపపతి. 8. ప్రభువు, ఱేఁడు.

ద్వి. వరుఁడు లోపల నమ్మవారితో నంతి, పురమున వేకాంతమున నున్నవాఁడు. ద్వి. పరమ. 3. 189. పా. 5. పం,

ద్వి. ఇరవొంద నీ కార్య మెఱిఁగింపకున్న, వరునిచే వడి నాజ్ఞ వచ్చుఁబొమ్మనుచు...ద్వి.పరమ. 3. 180. పా. 18. పం.

వరుగు వి. 1. తఱిగి యెండవేసిన కాయదినుసు; ఎండిన మాంసపుముక్క మొ.

గీ. మనువు శుష్కశలాటు నామంబు వట్టు, వరుగనంగను... ఆం. భా. 2. 39.

గీ చెలిమి మీతోడఁ జేయుట చెట్టతనము, దానఁ గీడెంత పుట్టినఁ దగిలెనాకు, ననుభవింపక పోవునే యక్కటకట, వరుగుతో దాఁగరయు నెండవలసినట్లు... ఉ. హరి. 4. 54.

గీ. శ్వాపదంబుల పదహతి ప్రవస్నివలచు, వరుగు దఱచగు ముకుత్రోవ వరిగి యెదుట .... ఆము. 6. 17.

(ఇట నొకజాతి గ్రద్దయర్థమని శ. ర)

2. చమురులో వేయించి పొగపిన యెండిన కాయ ముక్క.

చ ... నాలుగేన్, పొగపిన కూరలున్ వడియముల్ వరుగుల్ పెరుఁగున్ ఘృతప్లుతిన్ ... ఆము 1. 80.

సీ. వగవగకూరలు వరుగు లప్పడములు నొలుఁపు బప్పును మించుటోగిరములు ... ఉ. రా. 6 122.

మ. తిరువారాధన మిట్లొనర్చి ధరణీదేవాన్వయ శ్రేష్ఠుఁడా, హరి కర్పించుటఁ బావనంబులగు శాలన్నంబులున్ నేతులున్, వరుగుల్ చేరులు పప్పులప్పడములున్ దాలింపులుం బూపముల్, పరమాన్నంబులుఁ బెట్టు నెట్టన భుజింపం దల్లికిం దండ్రికిన్. పాండు. 2. 24.

విశ. సారహీనమగునది, బలహీనమగునది.

గీ. సనవకృతంబులడఁగిన నవసినవసి, వాసవాదిసు పర్వులు వరుగులై జగల్లతామూల కందంబు గమలనాథుఁ, డున్నకడ కేగి యాదర విన్నవింప. వరాహ. 7. 52.

చూ: వరుగుఁ జేఁప.

వరుగుఁజేఁప వి. (వరుగు+చేఁప) శుష్క మత్స్యము. ఎండుచేఁప.

పీ. అలరును శుష్కమత్స్యం బుప్పుఁజేఁప.

సీ. అలరును శుష్కమత్స్యం బుప్పుఁజేఁప నా వరుగుఁ జేఁపన ... భా. 1. 160.

వరుజు వి. మడియొక్క గనిమ, మడికిఁజుట్టును నేర్పఱచిన చిన్నకట్ట.

క. వరుజు బడి రొంపిఁ ద్రొక్కన్, జరణంబులఁ బెనఁగి పసిఁడి చాయకడుపులన్, బొరి నీరు కట్టె లమరెను, బిరుదులు హాళికులు దున్నఁ బెట్టిరొయనఁగన్. ఆము. 4. 125.

వరుటు అ. క్రి. కృశించు, చిక్కిపోవు.

సీ. అశ్వగోమహిషరూప్య సువర్ణ వస్త్రంబులెన్ని హెచ్చించిన నేమిఫలము, సంతతంబును గృధ్ర చాంద్రాయణాదుల వరుటుచునుంట యెవ్వరికి మెచ్చు. భీమ. 4. 32.

సీ. జఠరాగ్ని నెల్లను జల్లార్చి మిక్కిలి వరిటినాఁడు మహోపవాసములను ... కుచేల. 1. 27.

సీ. మిగుల వరిటిన కోకిలికి మేనివాఁడు, మన కుచేలుఁడు ... కుచేల. 2. 11.

వరుడము సం. వి. అ. పుం. నీచ జాతి భేదము, నిమ్న జాతులలో నొక తెగ.

వరుణదైవతము సం. వి. అ. న. శతభిష నక్షత్రము.

వరుణపాశము సం. వి. అ. పుం. 1. మత్స్య భేదము, సొఱచేఁప. 2. వరుణుని చేతనుండెడి పాశము.

వరుణము సం. వి. అ. పుం. 1. సముద్రము. 2. ఖగోళము. 3. వరుణవృక్షము, ఉలిమిరి. 4. నీరు (మే. ని.) 5. అష్టాదశ ద్వీపములలో నొకటి. 6. పగటి పదునైదు భాగములలోఁ బదునాల్గవ భాగము పేరు.

వరుణాత్మజ సం. వి. ఆ. స్త్రీ. వారుణి, మద్యము (సముద్రమునఁ బుట్టినది.)

వరుణాని సం. వి. ఈ. స్త్రీ. 1. వరుణుని భార్య.

వరుణాలయము సం. వి. అ. పుం. సముద్రము. ఇట్లే వరుణావాసము.

వరుణుఁడు సం. వి. అ. పుం. 1. మిత్రునిలోఁ గలసి యుండు రాత్ర్యభిమానియైన ఆదిత్యుఁడు. 2. పశ్చిమదిగధిపతియు సముద్రాధి పతియునగు దిక్పాలకుడు. 3. సూర్యుఁడు.

వరుత్రము సం. వి. అ. న. ఉత్తరీయము, పైబట్ట.

వరుమానము వి. రాఁబడి, ఆదాయము.(శ. ర., వా.)

వరువట్టు వి. (వట్టు+వట్టు) అధికముగాఁ దడియారుట.

సీ. వలవంత వరువట్టువట్టిన నాలుక తలముద్దు మాటల మెలఁగియాడ ....కు. సం. 5. 634.

క. విరులుఁ జిగుళ్లును జొరువుగ, సిరిగంధ పుటస లొకింత చిలచిలమనివేఁగిరమ వరువట్లు గొనఁ గదుఁ, బొరలెడు తరలాక్షి తాపముం గని కలఁకన్. కళా. 6. 255.

ద్వి. తటితటి తనువులఁ దాపంబు దోఁప, వరలుచు నధరముల్ వరువట్టు పట్ట...పండితా.మహిమా. 280. పా.

ద్వి. వావిరి నూతులు వరువట్లు పట్టె .... బస. పు. 7. 889.

వరువరువులు వి. 1. బ. (వరువులు + వరువులు) మిక్కిలి వరుగులు, అధికముగ ఎండినవి.

క. ఎరవలి పట్టిన కొండల, కురువడిఁ జనికాకి మూఁక లొక్కటఁ గొలవుల్, వరువరువులైన పిడకలు, తటిఁ గైకొని పోయి ధీరతన్ దరి కొల్పెన్. వేం. పంచ. 3. 297.

వరు(ఱు)వాత వి. (సం. ప్రభాతః) ప్రాతః కాలము.

సీ. కంపించి శేషునికడ కేగియో భోగికుల నాథ యీ యద్రికూట మొకటి, వైనవే యీ మహా వాతూల వరువాత వరువాత నిముఁ బ్రతివాస రంబుఁ, దలఁచి యేము భుజించెదము గాని... రామా. 8. 82.

క. వరువాతలేచి యీ బుధ, వరువరవుడుఁ బోల్పఁ దగిన వారివలన శ్రీ, వరుఁ గీర్తింపుచు వాకిలి, వరుసన్ ముంగిళ్ళు దుడిచి వారని భక్తిన్. ఘటికాచల. 2. 20.

క. వఱువాత లేచి నీతగు, కొఱగాములు చక్కఁ ద్రోచికొనఁ బోయెదినం, బఱుగు వడిపోయె నీపను, లఱజాతివి నిన్ను నేమి యననేర్తు సుతా. హరి. పూ. 5. 239.

వరువు—వరిగ

"కొట్టి" ఆరువు వరువు పుట్టి 1 ణ్ణికి చి 6. ద. శా. 4 1884.

జ : వరువరువులు..

వరుస వి. 1. క్రమము.

గీ. మణిమయమ్ములుఁ గలధౌత మయములును సువర్ణ మయములు నాదిగా వలయునట్టి, యడ్డ సాళులు గలవు నా కభిమతముగ, వానిఁగొని పోయిచూపుదు వరుసతోడ భార. విరా. 1. 72.

చ. వరుసను బ్రాహ్మణోత్తముఁడు వర్ణచతుష్టయ జాతకన్యలం, బరిణయమౌట ధర్మమని పల్కుదు రాది మునీంద్ర ముఖ్యులు... విక్ర. 1. 155.

గీ. విష్ణుఁ డాదిత్యులకు వసువితతి కగ్ని, జలములకుఁ బాశపాణి వేల్పులకు నింద్రుఁ, డసుర కోటికిఁ బ్రహ్లాదుఁ డంతకుండు, పితృ సమూహంబునకు నధిపతులు వరుస. హరి. పూ. 1.92.

2. పంక్తి.

ఆ. వార లట్లు నేసి వరుసగాఁ గూర్చుండి, పసిఁడి పళ్లెరములు పన్నికొనఁగ ... హర. 6. 116.

క. గురివెందఁ జైత్రుఁ డొందఁగ, గరములు కన్నావి యవుడు కఱచిన నునువా, తెరమీఁదఁ గాన నగు పలు, వరుసయనన్ వనలు పల్లవము పై మొనసెన్. పారి. 3. 48., ఆము. 1. 60.

క. ... పలువరుస చక్కఁదనమే, పలువరుస న్మెచ్చు వచ్చు బాలామణికిన్.

3. వంతు.

సీ. ఇందుల కాఁపుల నందఱఁ దొల్లి యిల్వరుస మ్రింగుచు నున్న ... భార. ఆది. 6. 264.

క. తనకు నెలవరుస వచ్చిన, నినరథవహనమున కాతఁడేఁగినవాఁడు ... భార. శాం. 6. 566.

సీ. వరుసలు వెట్టి దువాళింప నుడివడి వెలిమావు మోపడు వెనుక కాలు ... వరాహ. 10. 15.

క. తరుణీశతకము బింబాధరమాధుర్యంబు లానుతఱిఁ దమలోనన్, బరమేష్ఠినాల్గు మోములు వరుసలు వెట్టుకొనుఁ జెప్పవశమే కూర్మిన్. కాళ. 2. 19.

4. పరంపర.

క. నిరతంబు బ్రహ్మమొదలుగ వరుసన యెడతెగక యిట్లు ... భార. ఆది. 4. 221.

సీ. వరుస వేనుంగులు గురిసిన దానధారావళిఁదగు కలయంపిగాఁగ ... భార. విరా. 74.

5. బంధుత్వక్రమము.

క. అరుదెంచి పలికె నిట్లని, గురువుల సతినెట్టు వేసి కొంటివి నీకున్, వరుసా కటకటదోషాకర యీ పాతకము సేయఁగాఁ గాదు సుమీ. వరాహ. 7. 25.

చ. ... మిమ్మువంటి పెద్దలె తగు వావియున్వరుస దప్పిచరించిన నమ్మచెల్లగా ... ఉ. రా. 4. 205.

6. పర్యాయము, తడవ.

క. పదియగు వరుస వినిన య,భ్యుదయఫలమునకు గొలంది యూహించి నిజం, బిదియన ... హరి. ఉ. 10. 309.

7. సామ్యము, సాటి, తుల్యత.

సీ. ...గోవు సద్విప్రునకు నీగితద్రోమనికర సంఖ్య, ఆ. వరుస నాకలోకవాసంబు గావించు ... భార. అను. 5. 191.

చ. తనరు నిజాన్వవాయగురుధర్మదవృత్తి నరుంధతీ సువాసిని వరుసన్నుతుల్ బుధ విశిష్టసభం గను నట్టి సద్గుణై,కనిధినిజాగ్రధార. రాఘవ. 1.43.

గీ. వాఁడు నిషధేశ్వరుండు మా వరుసవాఁడు, కలి మహారాజ మన్నింతుగాక వాని...నైష. 7.105.

8. నియమము.

గీ. వర్ణములు నాశ్రమంబులు వరుసఁ దప్పె, వేదములు నాగమంబులు విన్నఁబోయె ... కాశీ. 6. 86.

9. (రాగముల) వరుస, పాటలోని స్వరముల భేదము.

సీ. తాన వరుసలు పెంచు గంధర్వగాయకులను జతగూడు నట్టువకులము వారి ... దశా. 1. 264.

10. విధము, రీతి.

క. నరనారీ సంబంధము, వరుసగదా పురుషునకును బ్రకృతికి నన్యోన్యరమణము... భార. శాం. 6. 25.

సీ. ... యవ్వసుదేవుఁ డుండెడు విధమును నర యుచు నయ్యింతియంటకుండ, వాడెడు వరుసలు నాధానసమయంబు మొదలుగా గర్భంబు మోచు నెలలు, నెఱిఁగి ... హరి. పూ. 5. 94.

బి. మల్లురుచేయు సాధన విశేషము.

వ. .... సురటిపల్లటి మొదలగు లాగు వరుసలును కాలసంగడపు వరుసలును వింటాళిఁవు మొదల గుగాతాము వరుసలును... మల్లుపు. 3. 69.

విజ. మంచిది, యుక్తము.

క. అనుటయుఁ బ్రవరుం డిట్లను, వనజేక్షణ యిట్లు వలుక వరుసయె వ్రతులై, దినములు గడపెడు విప్రుల, జనువే కామింపమది విచారము వలదే. మనుచ 2. 52.

జ : వర్సగొను, వరుస మొగ్గరము.

వరుసగొను అ. క్రి. (వరుస+కొను) బారుదీరు, పంక్తిగా నేర్పడు.

వ. ... నిండారఁ బూఁచిన కనక చంపక శాఖల వైఖరిని వరుసగొని బిఱుసులు మెఱుపు నెఱ పఁగొాడిగొని నలుగడల తెగక నిగిడించు బహు విధ కౌతుకాగ్ని యంత్రచిత్రంబులకు. లక్ష్మి. వి. 5. 74.

వరుసము వి. (సం. వర్షః) సంవత్సరము.

ద్వి. వేయేండ్లు ధరియించి వెసదానిఁ బుచ్చి, నా యతి నా కిచ్చెనట నేను వేయు, వరుసముల్ ధరియించి వారకయున్న. తఱినీవు పుత్ర సంతా నేచ్ఛ నన్నుఁగుఱిచి వేఁడితి గానఁ గోర్కి దైవాఱ. రం. రా. ఉ. 92. పా. 10. పం.

వరుస మొగ్గరము వి. (√ వరుస.) దండ వ్యూహము, పంక్తులుగా నేర్పడిన సైన్యము. (శ. ర.)

వరూథము సం. వి. అ. పుం. రథమును గాపాడుటకై వ్యాఘ్ర చర్మాదులతో నిర్మించిన రథముపైకప్పు, రథగుప్తి. 2. కోకిల. 3. సమయము, వేళ.

న. 1. కవచము. 2. డాలు, కేడెము. 3. సమూ హము, గుంపు. 4. ఇల్లు, గృహము.

వరూథి సం. విజ. (న్.ని.న్.) 1. కవచధారి, కవచము గలవాఁడు. 2. కప్పుగలది. (రథాది) 3. సంరక్షిం చునది, కాచునది. 4. సేవచే బరివేష్టింపఁ బడినది. 5. రథము మీఁదనున్న వాఁడు, రథికుఁడు.

వి. న్. పుం. 1. సారథి. 2. అపాయమునుండి రక్షించు పురుషుఁడు.

వరూథిని సం. వి. ఈ. స్త్రీ, సేన.

వరే అవ్య. "కదా" అనునర్థము నిచ్చును, ప్రశ్నా ర్థకము.

క. మీకింత వందికంద ఖ,యాకులతం బొంది నిర్గ తైశ్వరు లరై, రాకఖఁ గారణమేమిత్రి,లోకా హిత దనుజ తతికి లోబడరు వరే. కు. సం. 4. 365.

వరేణ్యము సం. విజ. (అ. ఆ. అ.) 1. కోరఁదగినది. అభిలషింపఁదగినది. 2. శ్రేష్ఠమైనది, ప్రశస్త మైనది. 3. ప్రధానమైనది, ముఖ్యమైనది,

వి. ఆ. న. కుంకుమ పువ్వు.

వరేణ్యుఁడు సం. విజ. (అ. అ. అ.) ముఖ్యుఁడు, శ్రేష్ఠుఁడు (శ. ర., శ్రా.)

వరోటము సం. వి అ. పుం. మరువము. (వ్య. వి.)

న. మరువక. పుష్పము, మారువపు పువ్వు.

వరోరువు సం. వి. (ఉ. ఊ.) స్త్రీ, ప్రశస్తమైన తొడలుగలది. సుందరాంగన, అందకత్తె.

వరోలము సం. వి. అ. పుం. ఒక జాతి కందురీఁగ.

వర్కరకర్కరము సం. వి. అ. పుం. తోలు, వాఱు, తోలుత్రాడు. మేకపిల్లనుగాని గొఱ్ఱెపిల్లనుగాని కట్టెడు తోలుత్రాడు.

వర్కరము సం. వి. అ. పుం. 1. పశు శాబకము (గొఱ్ఱె పిల్ల, మేఁకపిల్ల, జింకపిల్ల, లేఁగదూడ మొ.) 2. మేఁక. 3. వినోదము, క్రీడ, ఉల్లాసము. 4. పరి హాసము, వేళాకోళము.

వర్కరాటము సం. వి అ. పుం. 1. ఓరచూపు. 2. నఖక్షతము. 3. పూర్వాహ్ణమందలి సూర్యకిరణము.

వర్కుటము సం వి. అ పుం. 1. కొయ్యచీల, అడ్డు గడియ.

వర్గఘనఘాతము సం. వి. అ. పుం.

(గణిత) ఒక వర్గమును ఆ వర్గమూలము యొక్క ఘనముచే గుణింపఁగా వచ్చిన మొత్తము, ఉదా. $4 \times 8 = 32$.

వర్గఘనము సం వి. అ. పుం. (గణిత) ఒక వర్గమును ఆ వర్గముచేత ముమ్మాఱు గుణింపఁగా వచ్చు సంఖ్య.

ఉదా. $4\times4\times4=64$.

వర్గణ సం. వి. అ. స్త్రీ. (గణిత) గుణనము. గుణకారము, హెచ్చవేయుట.

వర్గపదము=**వర్గమూలము** సం. వి. అ. న.

వర్గప్రకృతి సం. వి. ఇ. స్త్రీ. (గణిత) బీజగణితమునందలి యొక విధమగు గణనము.

వర్గము సం. వి. అ. పుం. 1. సజాతీయ సమూహము, సంఘము. 2. పక్షము, ప్రక్కవైపు. 3. తరము, పురుషాంతరము. 4. ఒక గుంపుగాఁ జేర్పఁబడిన పదముల సమూహము (మనుష్య వర్గము, వనౌషధి వర్గము మొ.) 5. వర్ణసమామ్నాయమున సవర్ణములగు హల్లుల సమూహము. (ఉదా. కవర్గము చవర్గము మొ.) 6. గ్రంథభాగము, అధ్యాయము 7. ఋగ్వేదమున నధ్యాయమునందలి భాగము. 8. (గణిత) ఒక సంఖ్యను దానిచేతనే గుణింపఁగా వచ్చు సంఖ్య. (ఉదా. $2\times2=4$. 9. బలము. శక్తి. 10. మండలము, గోళము. 11. త్యాగము, విడుచుట.

వర్గమూలము సం. వి. అ. న. (గణిత) ఒక సంఖ్యను ఆ సంఖ్యచేతనే గుణింపఁగా వచ్చిన సంఖ్యవర్గము. ఆ వర్గమునకు మూలమ (మొదల) యినట్టి సంఖ్య. ఉదా. 9 కి 3 వర్గమూలము, 16కు 4 వర్గమూలము.

వర్గవర్గము సం. వి. అ. పుం. (గణిత) ఒక వర్గమును ఆ వర్గముచేత గుణింపఁగా వచ్చిన సంఖ్య. ఉదా. $2\times2=4$, $4\times4=16$.

వర్గాంత్యము సం. వి. అ. న. కవర్గాదుల తుదివర్ణము, అనునాసికము.

వర్గి సం. విశే. (న్. ఈ. న్.)
ఒక జాతికి సంబంధించినవాఁడు, ఒక పక్షమునకు సంబంధించినవాఁడు.

వర్గించు సం. వ. క్రి. వర్గముగా నేర్పఱుచు.
వ. ... మరణభాజులగు భూభుజుల కర్హాంబులగు నగర్హిత స్వర్గంబులు వర్గించి దివిజపతి విభజించుచున్నాఁడు... హరి. పూ. 8. 121.

వర్గీణము సం. విశే. (అ. ఆ. అ.) వర్గమునకు సంబంధించినది. ఒక జాతికి లేక ఒక పక్షమునకు సంబంధించినది.

వర్గీయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. ఒకజాతికి సంబంధించినవాఁడు. 2. ఒక తరమునకు సంబంధించినవాఁడు.
వి. అ. పుం. సజాతీయ పురుషుఁడు.

వర్గు(వు) సం. వి. (ఉ. పుం. న.) సమూహము, గుంపు.
క. ఇది దేవవర్గు దీనిం, జదివిన వ్రాసినను వినిన జనులకు నిత్యా, భ్యుదయమ్ము లొసఁగుచుండును, వదలక కాశీనివాస వాసుఁడు పేర్మిన్ ...ఆం. సం. దేవ. 42.
క. నవముగథరలో నీమా, నవవర్గువు వేడ్కఁ జదివినను వ్రాసిన మానవులకు ననవరతంబును, శివుఁ డవిముక్తేశ్వరుండు చెలువం బొసఁగున్... ఆం. సం. మాన. 81.

వర్గోత్తమము = **వర్గాంత్యము** సం. వి. అ. న. (జ్యోతి) పుం. నవాంశభేదము.

వర్గ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) సజాతీయుఁడు, సమానజాతివాఁడు.
వి. అ. పుం. 1. సజాతీయుఁడు. 2. సహాధ్యాయుఁడు, సహపాఠి.

వర్చస్కము సం. వి. అ. న. 1. ప్రకాశము, తళతళకాంతి. 2. శక్తి, బలము, వీర్యము. 3. మలము, పురీషము.

వర్చస్వి సం. విశే. (న్. ఈ. న్.) 1. శక్తిగలవాఁడు, బలము గలవాఁడు, చుఱుకైన వాఁడు. 2. ప్రకాశముగలవాఁడు, కాంతిగలవాఁడు.

వర్చస్సు సం. వి. స్. న. 1. బలము, శక్తి. 2. తేజము, కాంతి, ప్రకాశము; తళతళమను 3. రూపము, ఆకారము. 4. మలము, పురీషము. 5. శుక్రము, వీర్యము.

వర్చోగ్రహము సం. వి. అ. పుం. రోగవిశేషము, మలబంధము, విరేచనము కాకపోవుట.

వర్జకము సం. విశే. (అ. ఆ. అ.) 1. చేరకుండఁ జేయునది, త్రోసివేయునది. బహిష్కరించు నట్టిది. 2. విడుచునది, తప్పించుకొనునది. (సమాసమునం దుత్తర పదముగానే యుండును.)

వర్జనము సం. వి. అ. న. 1. విడుచుట, వదలిపెట్టుట. 2. వినాయించుట. 3. గాయపఱుచుట. 4. హాని కలిగించుట. 5. చంపుట.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA D.P.R.I.
Acc. No. 22004

వర్జనీయము సం. విశే. (అ. ఆ. అ.) వర్జింపఁదగినది.
వర్జము సం. వి. అ. పుం. విడుచుట, వీడుట.
వర్జించు సం. స. క్రి. విడుచు, పరిత్యజించు.
 గీ. విద్యచే భూషితుండయి వెలయుచున్నఁ, దొడరి వర్జింపఁదగు సుమీ దుర్జనుండు, చారు మాణిక్య భూషితశస్తమస్త, కంబయినపన్నగము భయంకరము గాదె. భర్తృ. 1. 43.
వర్జితము సం. విశే. (అ. ఆ. అ.) 1. వర్జింపఁబడినది, విడువఁబడినది. 2. విసర్జింపఁబడినది. 3. మానబడినది. 4. బహిష్కరింపఁ బడినది, 5. లేకుండఁ జేయఁబడినది.
వర్జ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. విడువఁదగినది, వర్జింపఁదగినది. త్రోసివేయఁ దగినది. లేకుండఁ జేయఁదగినది.
 వి. అ. న. చాంద్రమాన ప్రకారము నక్షత్ర కాలమున కార్యారంభమునకు విడువఁదగిన కాలము
వర్ణక సం. వి. ఆ. స్త్రీ. 1. వేషము. 2. హరిదళము. 3, చిత్తరువు వ్రాయుట కుపయోగపడు రంగు. 4. సిందూరము. 5. ఇంగిలీకము. 6. మేలిమి బంగారము. 7. ఉత్తరీయము, పై బట్ట. 8. మంచి గందము. 9. పిండి. 10. స్త్రీలుపయోగించు పరిమళ ద్రవ్య విశేషము.
వర్ణకము సం. వి. అ. పుం 1. నటుని వేషము, వేధము. 2. చిత్తరువు వ్రాయుట, చిత్తరువు వ్రాయుట కుపయోగించెడి రంగు. 3. రంగు పదార్థము. 4. సిందూరము. 5. చందన వృక్షము, మంచి గందపు చెట్టు. 6. అక్షరము, వర్ణము. 7. (ఆం. వ్యాక.) ప్రత్యయము, డు ము. ము.
 న. 1. చాయ, వన్నె, రంగు. 2. చందనము, మంచి గందము. 3. అధ్యాయము, గ్రంథములో భాగము. 4. గోళము, మండలము.
వర్ణకుఁడు సం. వి. అ. పుం. స్తోత్ర పాఠకుఁడు, బట్టు.
వర్ణకూపిక సం. వి. ఆ. స్త్రీ. మసిబుడ్డి, సిరాబుడ్డి.
వర్ణక్రమము సం. వి. అ. పుం. 1. బ్రాహ్మణాది వర్ణముల క్రమము, 2. రంగుల క్రమము. 3. అక్షరముల క్రమము.
వర్ణచారకుఁడు సం. వి. అ. పుం. చిత్రకారుఁడు, ముచ్చి.
వర్ణజ్యేష్ఠుఁడు సం. వి. అ. పుం. బ్రాహ్మణుఁడు.
 విశే. (అ. ఆ. అ.) తన వర్ణముకంటె పైవర్ణమునకు సంబంధించిన వాఁడు.
వర్ణతూలి సం. వి. ఇ ఈ. స్త్రీ. లేఖని, పేనా, కలము, రంగులు వేయుకుంచె.
వర్ణతూలిక వర్ణతూలి, సం. వి. ఆ. స్త్రీ
వర్ణదము సం విశే. (అ. ఆ అ.) రంగు గలిగించునది రంగు నిచ్చునది.
 వి. అ. న. కాలీయకము. నల్ల అగలు, లేక పీత చందనము.
వర్ణదాత్రి సం. వి. ఈ. స్త్రీ. పసుపు. (వ్య. వి.)
వర్ణదూత సం. వి. అ. పుం. (అక్షరరూపమగు దూత.) 1. జాబు; వార్తా పత్రిక. 2. లిపి (వాచ.)
వర్ణదూషకుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వర్ణభేదముల నుల్లఘించు వాఁడు.
వర్ణధర్మము సం. వి. అ. పుం. బ్రాహ్మణాది వర్ణముల కేర్పరుపఁబడినధర్మము.
వర్ణన = వర్ణనము సం. వి ఆ. స్త్రీ.
 1. చిత్తరువు వ్రాయుట. 2. వర్ణించుట, ఒక యంశమును వివరించి చెప్పుట. 3. వ్రాయుట. 4. చెప్పుట. 5. స్తోత్రము.
వర్ణనకెక్కు అ. క్రి. (వర్ణనకున్ + ఎక్కు) ప్రసిద్ధి నొందు.
 సీ. ... వర్ణనలెల్లచో వర్ణన కెక్కంగ రసములు దలుకొత్తి రాలు వాలు ... కు. సం. 1. 36.
వర్ణనము సం వి. అ. న. 1. చిత్తరువు వ్రాయుట. 2. ఒక యంశమును వివరించి చెప్పుట. 3. వ్రాయుట. 4 చెప్పుట. 5. స్తోత్రము.
వర్ణపాతము సం. వి. అ. పుం. అక్షరము లోపించుట.
వర్ణపుష్పము సం. వి. అ. పుం. వన్నెచెట్టు (శ ర.)
వర్ణమాత సం. వి. ఋ. స్త్రీ. లేఖని, కలము.
వర్ణమాతృక సం. వి. ఆ. స్త్రీ. సరస్వతి.
వర్ణమాల సం. వి. ఆ. స్త్రీ. 1. అక్షర సమామ్నాయము.
 2. (మంత్ర) అంతర్యాగమునందు పంచాశ ద్వర్ణాత్మకమైన వర్ణ రూపాక్ష మాల.

Acc. No.

వర్ణము సం. వి. అ. పుం. 1. నీలాది వర్ణము. వన్నె. 2. చిత్తరువుల రంగు, చాయ. 3. కాంతి, దేహచ్ఛాయ, ఒడలిరంగు. 4. బ్రాహ్మణాద్యాదిజాతి. (చాతుర్వర్ణ్యము) 5. రకము, విధము. 6. అక్షరము. 7. పదము. 8. ప్రఖ్యాతి, కీర్తి. 9. మంచిగుణము, సుగుణము. 10. స్తుతి, పొగడ్త. 11. అలంకారము. 12. ఆకారము, రూపు. 13. ఉత్తరీయము, పైబట్ట. 14. మూఁత, కప్పు. 15 సంగీత క్రమము. 16. శీలము, స్వభావము, లక్షణము. 17. మత సంబంధమైన కర్మావరణము. 18. తెలియని పరిమాణము, తెలియని మొత్తము. 19. ఏక సంఖ్యకు సంకేతము. 20. అంగరాగము, ఒడలికి పూసికొను పరిమళద్రవ్యము. 21. బంగారము 22. తాళభేదము (వాచ.)

న. 1. కుంకుమపువ్వు. 2. రంగుగల యంగరాగము. 3. రంగుల తైలము.

వర్ణరే(లే)ఖ సం. వి. ఆ. స్త్రీ. కఠిని, బలపము.

వర్ణవర్తి సం. వి. ఇ. స్త్రీ. 1. రంగువేయుకుంచె. 2. లేఖని, పేనా, కలము.

వర్ణవర్తిక=వర్ణవర్తి వర్ణవర్తి, సం. వి. అ. స్త్రీ.

వర్ణవిపర్యయము సం. వి. అ. పుం. వర్ణవ్యత్యయము, అక్షరముల తారుమారు.

వర్ణవిలాసిని సం. వి. ఈ స్త్రీ. పసుపు. (వృ. వి.) ఇట్లే వర్ణవతి.

వర్ణవిలోడకుఁడు సం. వి. అ. పుం. 1. కన్నగాఁడు. 2. శ్లోకముల నపహరించు వాఁడు, చోర కవి.

వర్ణశ్రేష్ఠుఁడు=వర్ణజ్యేష్ఠుఁడు సం.

వర్ణసంకరము సం. వి. అ. పుం. 1. వివాహముల ద్వారమున భిన్న వర్ణములు కలియుట, జాతుల సాంకర్యము.

2. రంగులు కలియుట.

వర్ణసమామ్నాయము సం. వి. అ. పుం. అక్షరమాల, వర్ణమాల.

వర్ణస్థానము సం. వి. అ. న. అక్షరముల యుచ్చారణస్థానము (కంఠాది).

వర్ణహీనుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. జాతిభ్రష్టుఁడు. 2. తక్కువ జాతివాఁడు.

వర్ణాంక సం. వి. ఆ. స్త్రీ. లేఖని, కలము, పేనా.

వర్ణాటుఁడు సం. వి. అ. పుం. 1. చిత్రకారుఁడు. 2. గాయకుఁడు 3. స్త్రీకృతాజీవుఁడు, భార్య సంపాదనచే జీవించువాఁడు. 4. వల్లభుఁడు, ప్రియుఁడు. (విల్యమ్సు.)

వర్ణాపేతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వర్ణమునుండి తొలఁగిన వాఁడు. జాతిబాహ్యుఁడు.

వర్ణార్హము సం. వి. అ. పుం ముద్గము, పెసరు. (వృ. వి.) (రా. ని.)

వర్ణి సం. విణ. (న్. నీ. న్.) (సమాసాంతమునందు.)
1. రంగు గలది. 2. జాతికి (వర్ణమునకు) సంబంధించినది.

వి. న్. పుం. 1. చిత్రకారుఁడు. 2. వ్రాయసకాఁడు, వ్రాతగాఁడు. 3. బ్రహ్మచారి. 4 బ్రాహ్మణాది చతుర్వర్ణములలో నేవర్ణమువనైనఁ బుట్టిన వాఁడు.

వర్ణించు సం. స. క్రి. స్తుతించు, పొగడు.

క. ... అనఘా పరునిందించుట, దనువర్ణించుకొనుటనుచితము లెయ్యెడలన్ ... భా. శాం. 5. 453

శా. వాచాగోచర మప్రతర్క్యము వినిర్ద్వంద్వంబసాధారణం, బాచోద్యం బఖిలోక మప్రతిమ పర్యాయంబు వర్ణింపఁగా, నీ చెల్వంబు. శ్రీకాళ. 2. 13.

వర్ణిక సం. వి. ఆ. స్త్రీ. 1. నటుని వేషము. 2. రంగు, చాయ 3. మసి, సిరా. 4. లేఖని, కలము. 5. కఠిని, బలపము.

వర్ణితము సం. విణ. (అ. ఆ. అ.) వర్ణింపఁబడినది.
1. రంగువేయఁబడినది. 2. వివరముగాఁ దెలుపఁబడినది. 3. స్తుతింపఁబడినది.

వర్ణిని సం. వి. ఈ. స్త్రీ. పసుపు. (చూ. వర్ణి),

చ. అనుడు ప్రలంబవైరికి మురాంతకుఁ డిట్లను సిగ్గిరివ్రజం, బను నగరంబు గాచికొని యాహవనీయము నందుచుండు న, య్యనలము చాయఁ జూపె మనమందఱము న్వరవర్ణినీ ఘన, స్తనవర వర్ణినీద్యుతికిఁ దావల మైతిమి ప్రీతి మీఱఁగన్, ఉ. హరి. 6. 30. (రెండర్థములకు నిదియే యుదాహరణము.)

వర్ణిలింగి సం. వి. న్. పుం. ఉదరపోషణమునకు బ్రహ్మచారివలె వర్తించువాఁడు, కపట బ్రహ్మచారి.

వర్ణువు సం. వి. ఉ. పుం. 1. సూర్యుఁడు. 2. ఒకానొక నదము. (వాచ.)

వర్ణ్యము సం. విశ. (అ. ఆ. అ.) 1. వర్ణింపఁదగినది. 2. అలంకార శాస్త్ర గ్రంథములయందు 'ప్రస్తుతము' అను నర్థమునఁ బ్రయోగింపఁ బడును.
వి. అ. న. కుంకుమ పువ్వు.

వర్తక సం. వి. ఆ. స్త్రీ. వెలిచె పిట్ట.

వర్తకము వి. వాణిజ్యము, క్రయ విక్రయ వ్యాపారము.
(శ. ర. దీనిని సం. గా గ్రహించెను.)
మ. తమకుం జాలినవర్తకం బతనిచేతం గామినోశంఖ పద్మమహాపద్మములర్థపున్ విడిచి ప్రేమం దత్పురీవైశ్యస, త్తములం జేరెననంగ.. కవిరా. 1. 72.
అ. పైరువలన మనము బ్రతికెడు వారము, గాము విపణివర్తకంబుచేత, జీవనంబునడప మావులే దైవంబు, లనుచునుండు వారమగుటఁ జేసి. వి. పు. 7. 22.

వర్తకము సం. విశ. (అ. ఆ. అ.) 1. జీవించుచున్నది. 2. అభినివేశము గలది.
వి. ఆ. పుం. 1. వెలిచెపిట్ట. 2. గుఱ్ఱపుడెక్క. 3. వాణిజ్యము, వణిగ్వ్యాపారము.
ఆ. పైరువలన మనము బ్రదికెడువారము, గాము విపణి వర్తకంబుచేత, జీవనంబునడప మావులేదైవంబు లనుచునుండు వారమ గుటఁ జేసి. వి. పు. 7. 229.
న. లోహవిశేషము.

వర్తకుఁడు సం. వి. అ. పుం. వణిజుఁడు, క్రయ విక్రయ వ్యాపారము చేయువాఁడు.
(వ్యవ.) ఈ యుద్ధకాలమునఁ జాలమంది వర్తకులు మంచిలాభమును పొందినారు.

వర్తనము సం. విశ. (అ. ఈ. అ.) 1. వసించుచున్నది. జీవించుచున్నది. ఉన్నది. 2. స్థిరమైనది, నిలకడ కలది, చలనము లేనిది.
వి. అ. న. (ఇది చరిత్రాదులలోనిది కావున ము వర్ణకలోపము వైకల్పికము.)
1. జీవనము, బ్రదుకు. 2. ఉనికి, స్థితి. 3. వృత్తి, జీవిక, వ్యాపారము. 4. జీవనాధారము, జీవనోపాయము. 5. గుఱ్ఱము ధూళిలో దొర్లుట, గుఱ్ఱము దొర్లెడు తావు (విల్యమ్సు) (కే. ని.) 6. చుట్టచుట్టుకొనుట. 7. ఏర్పఱుచుట, పని పెట్టుట. 8 నడవడి, ప్రవర్తనము, నడచు పద్ధతి. 9. బత్తెము, జీతము, కూలి 10. వాణిజ్యము. 11 నూలువడకు కదురు మొదట నమర్చెడు బిళ్ల, తర్కుపిండము. 12. గోళము, మండలము. 13. తఱచు పలుకు మాట (కే.ని.)

వర్తని సం. వి. ఇ. పుం. 1. భరతఖండమునఁ దూర్పువైపు దేశము, తూర్పుదేశము. 2. (మంత్రరూప) స్తోత్రము.
ఈ. స్త్రీ. 1. బాట, మార్గము, కాలిజాడ. 2. పక్ష్మము. కనుఱెప్ప వెంట్రుకలు. 3. చక్రము పోయినజాడ. 4. పేషణము, నూరుట, చూర్ణీకరణము (వాచ) 5. నూలు వడకెడు కదురు బిళ్ల.

వర్తనుఁడు సం. వి. అ. పుం. మఱుగుజ్జువాఁడు, వామనుఁడు.

వర్తనుఁడు సం. విశ. (అ అ. అ.) 1. పొట్టివాఁడు. 2. వర్తించువాఁడు (శ.ర.)

వర్తమానము సం. విశ. (అ. అ. అ.) 1. ఉండునది. 2. జీవించియున్నది. 3. చుట్టు తిరుగుతున్నది. 4. నివసించుచున్నది.
వి. అ. పుం. 1. (వ్యాక.) జరుగుచున్న కాలము. ప్రారబ్ధాపరిసమాప్తక్రియాశ్రయమగు కాలము. 2. వృత్తాంతము, సమాచారము.
చ. విను మిటులుండంగాఁదిమిరవేణి కుబేరుఁడు కమ్మ పంపఁగా, దినసరి చీటులందుగడిదేరు జయంతునివర్తమానముల్, విని నలకూబరుండు ... కువల. 4. 189.
న. సాన్నిధ్యము.

వర్తము సం వి. అ. పుం. (ప్రాయికముగా సమాసాంతమున నుపయుక్తము.
ఉదా. కలవ్యర్తము) జీవిక, జీవనాధారము.

వర్తరూకము సం. వి. అ. పుం. 1. పల్వలము, పడియ, నీరుగల చిన్నగుంట. 2. నీటి సుడి, జలావర్తము. 3. కాకిగూడు. 4. ఒకానొక నది.

వర్తరూకుఁడు సం. వి. అ. పుం. ద్వారపాలకుఁడు.

వర్తి నం. విశే. (న్. సి. న్.) (ప్రాయికముగా సమాసాంతమున నుండును.)

1. నివసించుచున్నవాఁడు, ఉన్నవాఁడు. 2. ప్రవర్తించువాఁడు.

(క.) వెళ్లుచున్నవాఁడు.

(చ.) పనిచేయుచున్న వాఁడు. ప్రవర్తించుచున్న వాఁడు.

(ట.) ఆచరించుచున్న వాఁడు.

వి. ఇ. ఈ. స్త్రీ. 1. చుట్టచుట్టుకొనిన వస్తువు;చుట్ట. 2. పలువిధములగు సువాసన ద్రవ్యములతో తయారుచేయఁబడిన అంగరాగము, మేపూఁత. 3. అంజనము. 4. దీపపు వత్తి, 5. బట్టయంచు, బట్ట చివరజాలరు, వస్త్రాంచలముగా నుండు దారము. 6. పాత్రముల అంచు. 7. ఇంద్రజాల సంబంధమైన దీపము. 8. శస్త్రవైద్యమునం దుపయోగించు సాధన విశేషము. 9. రేఖ, గీఁత. 10. కంఠమువాపు. 11. లోపలఁ బగులుటచే సైని వాచుట.

వర్తించే=వర్తిల్లు నం. అ. క్రి. 1. ఉండు.

గీ. నేల నాలుగుచెఱఁగుల నృపులకొలువు, లందు నేను వర్తించితి నవనినాథ, యగ్గలించి నా యెఱుక బాహాప్పళించి, కడఁగఁజాలెదు మల్లుఁ గాన వెందు. భార. విరా. 2. 7.

2. నడచు, సంచరించు.

వ. కౌంతేయులంగానక సంకేత స్థలంబు నంగూడి కొని మావర్తించిన తెఱంగుదేవరకు నెఱింగించి ... భార. విరా. 3. 87.

వర్తిక నం. వి. ఆ. స్త్రీ. 1. చిత్తరువు వ్రాసెడి కుంచె. 2. దీవపువత్తి. 3. రంగు. 4. మీలవల్లంకి పిట్ట. 5. జుట్టుపు మొక్క. (రా. ని.)

వర్తిధూపము నం. వి. అ. పుం. అగురువత్తి. (శ. ర.)

వర్తిల్లు=వర్తించు నం. అ. క్రి. 1. ఉండు.

వ. శుక్ర మతంబునఁ బంచమోపాయంబైన యుపేక్ష వర్తిల్లుదానిం బ్రయోగించు భంగి యుం జెప్పెద ... భార. శాం. 2. 417.

2. సంభవించు, కలుగు.

క. అగుదేశ కాలబలయుత,ముగఁ జేసిన పోర నర్థములు మోఱకులై, తెగఁబాటి తమ్ముఁ నెదిరిని వగవక తొడరుటలఁ గీడు వర్తిల్లుఁ దుదిన్. భార. విరా. 4. 208.

3. నిలఁబడు, ఆధారపడు.

ఆ. వార్తయందు జగము వర్తిల్లుచున్నది, యదియు లేని నాఁడ యఖిలజనులు, నంధకార మగ్నులగుదురు ... భార. సభా. 1. 50.

వర్తిష్ణు(డు)వు నం. విశే. (ఉ) వర్తించు స్వభావము గలవాఁడు, వర్తనశీలుఁడు.

వర్తులము నం. విశే. (అ. ఆ. అ.) గుండ్రనిది, వర్తుబైనది.

వి. అ. పుం. 1. ఒక విధమగు కాయధాన్యము, బటాణి. 2. కందుకము, బంతి.

న. 1. మండలము, గోళము. 2. వెల్లుల్లి. (వృ.వి.)

వర్తులాభరణము నం. వి. అ.న. (బవిర.) వర్తులాకారమైన కర్ణాభరణ విశేషము.

వర్త్మని నం. వి. ఇ. ఈ. స్త్రీ. మార్గము, బాట. (వాచ.)

వర్త్మపాతము నం. వి. అ. పుం. త్రోవ తప్పుట.

వర్త్మబంధ(క)ము నం. వి. అ. పుం. కను ఱెప్పల జబ్బు, ఱెప్ప లంటుకొనుట.

వర్త్మము నం. వి. న్. న. 1. మార్గము, బాట. 2. పద్ధతి, వాడుక, మామూలు. 3. అవకాశము, సందు, ఎడము. 4. పక్ష్మము, కనుఱెప్ప వెండ్రుక. 5. అంచు, అంచలము.

వర్ధకము నం. విశే. (అ. అ. అ.) 1. వృద్ధి పఱుచునది, పెంచునది. 2. నిండించునది. 3. నఱుకునది, ఖండించునది.

వి. అ. పుం. బ్రాహ్మణయష్టిక, గంటు బారంగి. (వృ. వి) (వాచ.)

వర్ధకి నం. వి. ఇ. న్. పుం. వడ్రంగి.

వర్ధకుఁడు=వర్ధకి నం. వి. అ. పుం.

వర్ధనము నం. విశే. (అ. ఈ. అ.) 1. పెరుగునది, వృద్ధిపొందునది. 2. వృద్ధిపొందించునది, పెంచునది.

వి. అ. పుం. 1. పంటిమీదఁ బుట్టెడి రెండవ పల్లు, దొంతరపండ్లలోఁ బైది.

న. 1. పెరుఁగుట, వృద్ధిపొందుట. 2. అభ్యుదయము. 3. ఔన్నత్యము, ఉన్నతి. 4. ఉత్సాహము. 5. విద్య నేర్పుట. 6. పోషించుట.

7. ఖండించుట, త్రుంచుట, ఛేదనము, నాభివర్ధనము. 8. బలకరమైన మందు. 9. నిండించుట.

వర్ధని నం. వి. ఈ. స్త్రీ. 1. చీపురుకట్ట. 2. పాడె, శవవాహనము 3. మూతి సన్నముగా నుండెడి యొక విధమయిన పాత్రము, జారి.

వర్ధనుఁడు నం. వి. అ. పుం. 1. ఐశ్వర్య మిచ్చువాఁడు, అభివృద్ధి గలిగించువాఁడు. 2. శివుఁడు. 3. విష్ణువు.

వర్ధమాన నం. వి. అ. స్త్రీ. ప్రకృతము బర్ద్వాన యనఁబడెడి మండలము.

వర్ధమానకము నం. వి. అ. పుం. శరావము, మంటి మూఁకుడు.

వర్ధమానము నం. వి. (అ ఆ. అ.) పెరుఁగుచున్నది, వృద్ధిపొందుచున్నది.

వి. అ. పుం. 1. ఆముదపుఁజెట్టు. 2. గూఢప్రశ్న; ఒక విధమైన పొడుపుకథ. 3. ప్రకృతము బర్ద్వాన యనఁబడు దేశభాగము.

వర్ధమానుఁడు నం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. అర్హతులలో (జైనమతావలంబులలో) నొకఁడు.

వర్ధము నం. వి. అ. పుం. 1. నఱకుట, ఛేదించుట. 2. వృద్ధిపొందించుట; వృద్ధి పొందుట. 3. వృద్ధి. 4. నిండించుట.

న. 1. సీసము. 2. సిందూరము.

వర్ధాపనము నం.వి. అ. న. 1. ఛేదనము, ముక్కలు చేయుట. 2. నాభిచ్ఛేదము, బొడ్డుకోయుట. 3. జన్మదివసోత్సవము, పుట్టిన దినము పండుగ. 4. అభివృద్ధి కాముఁడై హోమాదికము చేయు సంస్కార విశేషము.

వర్ధితము నం. విశ. (అ. ఆ. అ.) 1 పెంపఁబడినది; వృద్ధిపొందింపఁ బడినది. 2. విరివి చేయఁబడినది. 3. ఖండింపఁబడినది. 4. నిండింపఁబడినది.

వర్ధిల్లు నం అ. క్రి. వృద్ధిపొందు.

క. క్రేవులు వర్ధిల్లుటయును, నోపి పసులు పాలు గురియుచునికియు నన్నం,బే సారమునకుఁ గలిమియు, నా పరమేశ్వరుని యోగి యని యెఱుఁగుమనా. హరి. పూ. 7. 127.

వర్ధిష్ణువు నం. విశ. (ఉ) అభివర్ధన శీలమైనది, వృద్ధి పొందునది.

వర్ధ్రము నం. వి అ న. 1. తోలు. 2. సీసము.

వర్ధ్రి నం. వి. ఈ. స్త్రీ. తోలువాఱు, టంగువాఱు.

వర్ధ్రిక=వర్ధ్రి నం. వి. ఆ. స్త్రీ.

వర్మణము నం. వి. అ. పుం. నారింజ. (వృ. వి.)

వర్మము సం వి. న్. న 1. కవచము, బొందలము. 2. కాపు, రక్షణము. 3. చెట్టుపట్ట.

పుం. 1. క్షత్రియుల నామాంతమునఁ జేర్పఁబడెడి పదము.

ఉదా: ఇంద్రవర్మ, సింహవర్మ మొ.

వర్మహరుఁడు నం. విశ. (అ. ఆ. అ.) 1. కవచధారి, కవచము ధరించువాఁడు. 2. కవచము ధరించుటకుఁ (అనఁగా యుద్ధము చేయుటకు) దగిన వయస్సు గలవాడు.

వర్మి నం విశ. (న్. జీ. న్.) కవచి, కవచము ధరియించువాఁడు.

వి. ఇ. పుం. ఒక జాతిచేఁప.

వర్మితుఁడు నం. విశ. (అ. ఆ. అ.) 1. సన్నద్ధుఁడు, చేయఁబడ్డ సన్నాహము గలవాఁడు. 2. ఉద్యుక్తుఁడు, పూనుకొన్నవాఁడు.

వర్య నం. వి. ఆ. స్త్రీ. 1. తనంతట మగని వరించునట్టి కన్యక. 2. పెండ్లికానిది.

వర్యుఁడు నం. విశ. (అ. ఆ. అ) 1. వరింపఁదగినవాఁడు, ఎన్నుకొనఁ దగినవాఁడు. 2. శ్రేష్ఠుఁడు, ప్రశస్తతముఁడు. 3. ముఖ్యుఁడు.

(కడపటి రెండర్థములయందును సమాసాంతమునఁ దఱచుగా నుపయుక్తమగును)

వి. అ. పుం. మన్మథుఁడు.

వర్వటము=బర్బటము నం. వి. అ. పుం. రాజమాషము, బొబ్బెరలు.

వర్వణ నం. వి. ఆ. స్త్రీ. నీలమక్షిక, నల్ల ఈఁగ.

వర్వర నం. వి. ఆ. స్త్రీ. 1. మక్షికా భేదము, ఒక విధమైన యీఁగ. 2. ఒక విధమైన తులసి, నల్ల తులసి.

వర్వరము నం విశ. (అ. ఆ. అ.) చుట్టలు చుట్టలుగా నున్నది.

వి. అ. పుం. 1 ఉంగరాల జుట్టు. 2. ఆయుధములు ఒకదాని కొకటి తగులుట వలనఁ గలిగిన శబ్దము. 3. నాట్యవిశేషము. 4. కృష్ణార్జక వృక్షము.

న. 1. పీతచందనము. పచ్చ మంచిగందము. 2. సిందూరము 3. వాలెంత బోళము.

వర్వరి=వర్వర సం. వి. ఈ. స్త్రీ.

వర్వరికము సం. వి. అ. పుం. 1. చుట్టలుగాఁ జుట్టుకొనిన జుట్టు. 2. తులసీ భేదము, ఒక విధమైన తులసి. 3. ఒక జాతి మొక్క, గంటుభారంగి. (వ్య. వి.) 4. వాయింట మొక్క. (వాచ.)

వర్వరుఁడు సం. విణ. (అ. ఆ. అ) 1. నత్తిగా మాటలాడెడి వాఁడు. 2. అరణ్యకుఁడు, అనాగరకుఁడు, మోటువాఁడు. 3. బుద్ధిహీనుఁడు, మూర్ఖుఁడు. 4. జాతిభ్రష్టుఁడు, వర్ణభ్రష్టుఁడు.

వర్వుపని=వరవుడుపని వి. దాస్యము.

సీ. శ్రీ వాక్పతీసురసిద్ధ విద్యాధరదనుజాంగనల వర్వుఁ బనులు గొనఁగ .... కు. సం. 7. 882.

వర్ష సం. వి. ఆ. స్త్రీ. (సంస్కృతమున బహువచనము) 1. వానకాలము, వర్ష ఋతువు.

వర్షకరి సం. వి. ఈ. స్త్రీ. ఇలకోడి, కీఁచుటాయి.

వర్షకోశము సం. వి. అ. పుం. మాసము, నెల. (వాచ.)

వర్షకోశుఁడు సం. వి. అ. పుం. జ్యోతిశ్శాస్త్రజ్ఞుఁడు.

వర్షగిరి సం. వి. ఇ. పుం. వర్ష పర్వతము.

ప్రపంచమున వేఱువేఱు భూభాగముల నొకదానితో నొకటిని విభజించు సరిహద్దు కొండ. ఇవి యేడు.

1. హిమవంతము. 2. హేమకూటము. 3. నిషధము. 4. మేరువు. 5 చైత్రము. 6. కర్ణి. 7. శృంగి అనునవి.

శ్లో. హిమవాన్ హేమకూటశ్చ నిషధో మేరురేవచ, చైత్రః కర్ణీచ శృంగీచ సప్తైతే వర్షపర్వతాః.

వర్షణము సం. వి. అ. న. 1. వర్షించుట, కురియుట; వర్షము. 2. పుష్పములు మొ. చల్లుట. 3. ధారాళముగా నిచ్చుట.

ఉదా. ద్రవ్య వర్షణము.

వర్షణి సం. వి. ఇ. స్త్రీ. 1. వర్షము, కురియుట; వాన. 2. యజ్ఞము, యజ్ఞక్రియ. 3. కార్యము, పని. 4. వర్తనము, ఉనికి. (విల్యమ్సు).

వర్షధరము సం. వి. అ. పుం. 1. మేఘము. 2. వర్ష పర్వతము.

వర్షపర్వతము=వర్షగిరి సం. వి. అ. పుం.

వర్షపాకి సం. వి. న్. పుం. 1. మారేడు. (వ్య. వి.) 2. ఆమ్రాతకము. అంబాళము. (వ్య. వి.)

వర్షప్రతిబంధము సం. వి. అ. పుం. అవగ్రహము, వానలేమి, వఱపు.

వర్షప్రియము సం. వి. అ. పుం. చాతకపక్షి.

వర్షము సం. వి. అ. పుం. న. 1. వాన, వాన కురియుట 2. (పుష్పాదులను) చల్లుట (ఉదా) శరవర్షము, శిలావర్షము, లాజవర్షము మొ. 3. వీర్యస్రావము, శుక్రము కాఱుట. 4. ఏఁడాది, సంవత్సరము. 5. ప్రపంచ భాగము (కురు, హిరణ్మయ, రమ్యక, ఇలావృత, హరి, కేతుమాల, భద్రాశ్వ, కిన్నెర, భారతములను తొమ్మిది వర్షములు) 6. జంబూ ద్వీపము, భారత వర్షము (మే. ని.) 7. మేఘము. మబ్బు.

వర్షవ(ధ)రుఁడు సం. వి. అ. పుం. నపుంసకుఁడు, కంచుకి, అంతఃపురపుఁ గావలివాఁడు.

వర్షవృద్ధి సం. వి. ఇ. స్త్రీ. జన్మదినము, పుట్టిన దినము.

వర్షాంగము=వర్షాంశము సం. వి. అ. పుం.

వర్షాంబుదము సం. వి. అ. పుం. వర్షించు మేఘము.

వర్షాంబువు సం. వి. ఉ. న. వావనీరు.

వర్షాంశ(క)ము సం. వి. అ. పుం. మాసము, నెల.

వర్షాకాలీనము సం. విణ. (అ. ఆ. అ.) వర్షాకాలమునకు సంబంధించినది. వర్షాకాలమునఁ బుట్టినది.

వర్షాప్రభంజనము సం. వి. అ. పుం. ఝంఝూ మారుతము.

వర్షాభువు సం. వి. ఊ. స్త్రీ. 1. ఆఁడుకప్ప; చిన్నకప్ప. 2. గజ్జెరుపల్లిక. (వ్య. వి.)

పుం. 1. కప్ప. 2. ఆరుద్ర పురువు 3. ఎఱ్ఱ, వానపాము.

వర్షాభ్వి సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుకప్ప, భేకి.

వర్షామదము సం. వి. అ. పుం. నెమిలి, మయూరము.

వర్షారాత్రము సం. వి. అ. పుం. 1. వానకాలపు రాత్రి. 2. వానకాలము.

వర్షార్చిస్సు సం. వి న్. న. అంగారక గ్రహము.

వర్షావసానము సం. వి. అ. న. శరత్కాలము.

వర్షాశనము సం. వి. అ న. రాజులు మున్నగువారు పండితులు మొదలగు వారికి సంవత్సరమున కొకమారిచ్చెడి సంవత్సర గ్రాసద్రవ్యము.

వర్షించు నం. అ. క్రి. కురియు.

సీ. ఎచట నెవ్వరుఁగోర నచటనే వర్షించుఁ బసు గించులనె పండుఁ బుడమి యెల్ల .... దశా. 4. 121.

ద్వి. గడలతాఁకుల మౌక్తికములు బిట్టెగసి, వడిఁ దదంగణ భూమి వర్షించుచుండ ... ద్వి. పరమ. 3. 144.

వర్షితము నం. వి. అ. న. వర్షము, వాన.

వర్షిష్ఠుఁడు నం. విశ. (అ. ఆ. అ.) అందరకంటెఁ బెద్ద వాఁడు.

వర్షీయుఁడు నం. విశ. స్. (యస్) స్. 1. ఒకని కంటె ఎక్కువ యేండ్లు గడచినవాఁడు. 2. మిగుల వృద్ధుఁడు.

వర్షుకము నం. విశ. (అ. ఈ. అ.) వర్షించునది, కురియునది.

వర్షోపలము నం. వి. అ. పుం. కరక. వడగల్లు.

వర్ష్మము నం. వి. స్. అ. న. 1. శరీరము, ఒడలు. 2. చక్కని రూపము, మనోజ్ఞ రూపము. 3. ఎత్తు, ఉన్నతి. 4. వైశాల్యము.

వర్స వి. "వరుస" యొక్క రూపాంతరము. 1. క్రమము. వర్సవెంబడి. ద్ర వంతుల ప్రకారముగా, క్రమానుసారమున.

గీ. రాజకులవర్యుఁ డాత్మభార్యాచతుష్క, నీయముల వర్సవెంబడి నిద్ర సలుపు ... శుక. 3. 540.

2. పంక్తి.

ద్వి. తెలుపారి మెఱుఁగెక్కు పలువర్సఁ దలఁచు.. పండితా. పురా. 128. పా.

ద్వి. ఇలువర్స దప్పుట యెగ్గు బొమ్మనక ... పండితా దీక్షా. 43. పా.

వర్హణము = బర్హణము నం. వి. అ. న.

వర్హము = బర్హము నం. వి. అ. పుం. న.

వర్హి = బర్హి వి. బర్హిన్ నం. వి. ఇ. పుం. న్. పుం.

వర్హిణము = బర్హిణము నం. వి. అ. పుం.

వర్హిస్సు = బర్హిస్సు నం. వి. స్. పుం.

వఱ వి. (క. వరె. త వరై) మేర, హద్దు.

సీ. ఈ వఱకును సామియిచ్చలోఁ జరియించు మన్ననఁ బురుషులు మాన్యచరితు, లలభరద్వాజ కశ్యప గౌతమాత్రి కౌశిక జమదగ్ని వసిష్ఠమునులు ... ఘటికా. 2. 99.

వఱకు అవ్య. దనుకన్.

క. దేవరకంటెను మించువొ, దేవరకు సమానుఁడగునొ తెలియఁబడదు మే, మీవఱ కావిభుఁ బోలిన, భూవరుఁ గని యెఱుఁగ మనిన బుద్ధి చలింపన్. ఉ. రా. 3. 226.

కొన్ని తావులఁ బర్యంతార్థమున దనుక దాఁక శబ్దములతో చేరియుఁ బ్రయోగింపఁ బడుచున్నది.

క. కావరమునఁ గానవు నీ, కావర మాఁడిచ్చెదనుచు వది చెల్లెను నీ, కీవఱకును విడువు మిఁకన్, నీవరదర్పము నణఁగ నేఁడు మృగాంకా. శశాం. 5. 61.

జ : వఱగొడ్డెము.

వఱగొడ్డెము = ఒఱగొడ్డెము వి. (వఱ + గొడ్డెగము.) మర్యాదమీఱిన మాట, వంకర మాట.

సీ. వరునితో నేప్రొద్దు వఱగొడ్డె మాడుట భర్త మర్మంబు లేర్పఱచు చుంట ... భల్లా. 4. (శ. ర.)

వఱడు[1] వి. ముదినక్క; నక్క.

క. ధృతరాష్ట్రు నగ్నిహోత్రా, యతనంబున నఱచె వఱడు లగ్నులు శాంత, ద్యుతులయ్యెఁ గౌరవస్త్రీ, తతిహృదయము లధికశోక తప్తము లయ్యెన్. భార. సభా. 2. 251.

బ. వఱడులు, వరళ్లు.

క. వఱడులు మన చేరువఁ బెల్లఱచుట బెట్టెదురుగాలి యడరుట గ్రద్దల్, తఱచయి యాడుట విస్ఫృతపు, టఱపులతో రేఁగికాకు లఱచుట గంటే.

భార. కర్ణ 2. 116. ఆం. భా. 2. 83.

గీ. అశ్వశరికలభాదుల యందుఁ గానఁ, బడుగ వంకుల వాపోవుఁ బట్టపగలు, మొగి వఱళ్ళ మహోత్పాతములకు శాంతి, చూడనద్దేవి మరలఁ బుచ్చుటయ లెస్స. భా. రా. యు. 84.

క. వఱడు లఱచె నుల్కలు వడె, నెఱిచెడి సురగాలి విసరె నిలువక పెలుచన్ ... ఉ. హరి 2. 24.

చ. ఇనుఁ డుదయంబు సేయ వఱ డెవ్వనికై యెదు
రేఁగు నిష్ఠుర, ధ్వని సెలగంగ .... వాఁడు
యమాలయగామి భూవరా .... మార్క.
3. 351.

ద్వి. వయసెల్ల దిగజాఱి వఱడు చందమున, భయ
పెట్టు పెంపుడు పడుచుల తోడఁ, గలహించి
కొన్ని వెక్కసము లాడినను .... సారంగ. 2.
68 పు. 16 పం.

వఱడు² స. క్రి. మలాముచేయు.

వ. వహిండి నీరు వఱడివ కొ(ము)ల వెంజామరలు.
2 ణు ... దా. శా. 11. 90.

వఱద వి. ప్రవాహము.

గీ. వఱదఁ గాష్ఠముల్ గూడిన వడువబంధు, సంగ
మంబవి నాసిన చాడ్పు తద్వి, యోగము ....
భార. శాం. 4. 56.

మ. నెఱయం బున్నమచందురుం జెనయునీ ...
వఱదం ద్రోవఁగఁ జేసెనే యకట దైవం బెందుఁ
జొత్తున్ సుతా .... భార. అర. 7. 342.

ఆ. పఱవ పఱద వఱద పఱలి పఱత వఱ్ఱు నాఁగ
నిటు ప్రవాహనామ మొప్పు ... ఆం. భా.
1. 156.

వఱదఁగలియు—1. చెడు.

సీ. జడియక కాసేపు జాబిల్లి నీరూపు పదియాఱు
తునియలై పఱదఁగలియ ... కలువాయిశ.
14.

2. వ్యర్థమగు.

సీ. నిష్ఠించి యిభ్భంగి నీ కేము సెప్పిన వాక్యంబు
లెల్లను వఱదఁగలసి, పోయెనే. భార. అశ్వ.
1. 12.

వఱదఁగలుపు=పాడుచేయు (వఱదన్+కలుపు.)

గీ. తవకు నదనైన మెయిమెయిఁ జనఁగనిచ్చు,
నయ్య యితరుల ననఁగ నయ్యవనివిభుని,
వ్రతము లన్నియు గొనిపోయి వఱదఁ గలిపి,
చిత్తమంతయు గసిబిసి చేసి విడిచె. భోజరా.
7. 100.

వఱదఁగూర్చిన చింతపండగు=చెడు,నశించు.

సీ. చింతింప వఱదఁ గూర్చిన చింతపండయి నీటఁ
గూడె హిమాంశు నేర్పులెల్ల ... చంద్ర.
2. 168.

వఱదగొను అ. క్రి. (వఱద+కొను) ప్రవహించు,
వఱదవాఱు.

లయవిభాతి. తఱచు రుధిరచ్ఛటలు వఱద గొనఁ
గుంభములు పఱియలయి కుంజరము లొఱ
లుచుఁ బడన్ ... భా. రా. యు. 661.

వఱదపాలగు=నశించు

సీ నాయెల్లి నీడననరలోక మేలుదు ననులావువఱద
పాలయ్యె నన్న ... ఉ. హరి. 4. 300.

సీ. వర్షాశనంబులు వఱదపాలై పోయె మలవ
తీలను ప్రజల్ మాని చనిరి ... రామలిం. 89.

వఱదపాల్చేయు=పోగొట్టు, చెఱుచు.

ద్వి. అరయంగనగు సూర మవ్వక యనఁగ, సాధు
మార్గమున నిచ్చట నుండియుండి, వైధవ్యవర్త
వల్ వఱదపాల్ చేసి...పండితా. దీక్షా. 39 పు.

వఱదఁబోవు=పోవు (వఱద+¹పోవు)

సీ. విడువమా యిన్నాళ్లు విడిచిన వది పోయి
యేటికిఁ జిత్రాఁగి యింట వ్రాలె, వ్రాలిననది
యట్టె వఱదఁబో నిమ్మని యూరక యేమిటి
కుండనైతి. సారంగ. 2. 145.

జ ; వఱదగుడి, వఱదవాఱు, వఱదలుగట్టు.

వఱదగుడి వి. (వఱద+గుడి) సూర్యాదిపరి
వేషము. (శ. ర.)

వఱదవాఱు అ. క్రి. (వఱద+పాఱు) ప్రవహించు.

ఆ. త్రిప్పి నేలవైవ దిగ్గన రక్తంబు, వదనగహ్వ
రమున వఱదవాఱ... భాగ. 10. పూ. 1363.

గీ. అంత నచ్చట రాచూలి వంత బెరయఁ, దోడఁ
బుట్టువుగాఁడిన తూపు వెలికి, వైచి క్రొవ్వేఁడి
కన్నీరు వఱదవాఱఁ, బలు తెఱంగుల నిట్లని
పలువరించె ... అచ్చ. రా యు. 391.

వఱదలుగట్టు అ. క్రి. (వఱదలు+కట్టు) వఱదలు
వాఱు, ప్రవహించు.

చ. మఱియు బహుప్రకారముల మర్మము లెత్తుచు
నత్త దిట్టని, వ్వెఱఁగువ నాశ్రమ స్థలము
వెల్వడి సత్వరయానలీలఁ గ్రిక్కిఱిసిన చన్ను
దోయిచఱియింపఁగ వచ్చె దృగంబుపూరముల్,
వఱదలు గట్టి నేడ్చుచు విలాసవతీమణి పుట్టి
నింటికిన్. వరాహ. 2. 186.

వఱపు వి. వానలేమి, అవగ్రహము.

సీ. వహ్నియు భయమును వఱపును గఱవును నాది
గాఁగల యెగ్గు లడఁగెఁ బుడమి... భార.సభా.
1. 2. 71.

క. వఱపున సస్యము లొదవమి, నఱిముఱి
దైవంబు చెయ్ది నాఁడేఁడులు పెన్, కఱవైన
భూమిఁ గల ప్రజ .... దశకు. 10. 75., వా.
పంచ. 2. 144.

వఱల వి. వృద్ధతపప్వి అ. ప్ర. (శ. ర.)

వఱలు అ. క్రి. 1. ప్రకాశించు, ఒప్పు.

సీ. మెఱుపునుం బోలెను వఱలు నుత్పలగంధి
బహుతరతను సౌరభంబు గలుగు ... భార.ఆది.
7. 159.

సీ. వంది కందిన నింత వఱలెడు ముఖరోచు లెల
మిన నెంత సల్లలిత మగునొ ... కు. సం.
7. 838. హరి. పూ. 1. 131.

2. ప్రవర్తించు.

క. గుఱు తెఱిఁగి వస్తుచయమున, కొఱఁగెడు నా
దీపవర్తియనుబోలె నిజం, బెఱిఁగి కృత వస్తు
సమితికి, వఱలఁగ మదినెఱుఁగు విబుధ
వర్గముఁ దలఁతున్. కు. సం. 1. 26.

సీ. పలుమఱుఁ జలువతావులఁ జేరి పొరలుచు
వంకర నడలచే వఱలియరిది. అచ్చ. రా. బాల.
106.

3. వ్యాపించు.

క. ఉఱుములతో మెఱుములతో, వఱచెడు పెను
గాలితోడ వడగండులతోఁ, దఱచగు పిడుగుల
తోడను, వఱదలపై వఱద లెగయ వర్షము
గురిసెన్. పరమ. 1. 81.

4. కొన్నిపట్ల వాక్యాలంకారము.

క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱలఁ
గనలు గడలఁ బడ నవారిత వృష్టుల్ ... భార.
ఆది. 8. 270. భార., ఆది. 6. 114., భార.
సభా. 1. 211.

వఱువట్లు వి. బ. (వట్టులు+వట్టులు) మిక్కిలి
యెండుటలు.

క. ఒదవెడు తృష పెల్లిదమున, వదనము వఱువట్లు
వట్టె ... భార. విరా. 2. 88.

సీ. వాతెఱ తడిలేక వఱువట్లు వట్టంగఁ బెదవులు
దడుపుచు బెదరి చూచు ... విజ్ఞా. వ్య. కాం.
45.

క. విరులుఁ జిగుళ్లును జొరువుగ, సిరిగందపుటన
లొకింత చిలచిలమని వే,గిరమ వఱువట్లు
గొనఁ గడుఁ, బొరలెడి తరలాక్షి తాపముంగని
కలఁకన్. కళా. 6. 255.

వఱువట్లుగొను అ. క్రి. (వఱువట్లు+కొను) మిక్కిలి
యెండు.

క. విరులుఁ జిగుళ్లను జొరువుగ, సిరిగంద పుటన
లొకింత చిలచిలమని వే,గిరమ వఱువట్లుగొనఁ
గడుఁ, బొరలెడి తరలాక్షి తాపముం గని కలఁ
కన్. కళా. 6. 255. (శ. ర.)

వఱ్ఱియ(ఱ్ఱె) వి. టీటిక. (శ. ర.)

వఱ్ఱు వి. దౌ. అనొ. ప్రవాహము, వెల్లి.

ఉ. ... వ్రేటులఁ గ్రీడసల్పి పృథివిం బడు వీరులఁ
ద్రొక్కికొంచు నె,చ్చోటుల నైన నగ్గలికఁ
జొత్తురు నెత్తురు వఱ్ఱు సేయుచున్. భార. విరా.
3. 163.

క. హీనప్రజ్ఞుఁ డకార్యము, లైనవి సేసి తుది
వగచు నతులప్రజ్ఞా, సానుమదారూఢుఁడు వగ,
మానఁడు దురితమనువఱితి కోడక యునికిన్.
భార. శాం. 3. 352.

వ. మిన్నేటి పెన్నీటి వఱ్ఱున మునుంగ కుండ ...
మనుచ. 3. 9.

విశ. అధికము, మిక్కుటము.

ఉ. .... గొఱ్ఱెలు పాడిపైరములు కోకలుదూకలు
ముందు ముందుగా, వఱ్ఱుగనిచ్చి వచ్చితల
వాకిలిఁ గాతురు రేతిరింబగల్, గుఱ్ఱ వయస్సు
మల్లరవుఁగోఁడెలు సైరికరాట్కుమారకుల్.
వైజ. 2. 72.

క. పూనివడిఁ దిగిచి యష్టమ,హా నాగమ్ములను
మిద్దియలుగా వ్రేళ్ళన్, మానుగఁ గొందఱు
దాల్తురు, వాని ఫణామణుల రుచులు వఱ్ఱుగఁ
బ్రమథుల్. శివతత్వ. 336. ప.

వఱితిపాలు = ప్రవాహాధీనము, వ్యర్థము.

ఉ. ... నీదుసం, భావన లన్నియున్ వఱితి
పాలుగఁ జేయుట నాకు మంచిదే, జీవిత కాంక్ష
గాదు ... భా. రా. యు. 1619.

వఱుతఁగలయు = ప్రవాహమునఁ బడిపోవు, చెడుః
నశించు.

క. కనుఁగొని సింహద్వీపా, వనినాథుఁడు తన తపంబు వఱుతం గలయన్, మనసిజభీషణ సమ్మో, హనబాణపరంపరాభిహతమానసుఁడై. వరాహ. 8. 123.

క. మున్నొనరించిన పాపము, లన్నియుఁ బెను వఱుతఁ గలయు నవగాహన సం,పన్నులకు ... విక్ర. 2. 214.

జ : వఱ్ఱేఱు, వఱ్ఱోడి, వఱ్ఱోడు.

వఱ్ఱేఱు వి. (వఱ్ఱు+ఏఱు) మంచి ప్రవాహముగల నది.

ద్వి. ఒదవంగ వఱ్ఱేట నోడ యుండంగ, వద రూఢి నట్టు లీవసుమతిలోన ... బస. పు. 201. పొ. 20. పం.

ద్వి. చక్కడ్చి రారోటఁ ద్రొక్కి దేహంబు, గ్రక్కున వఱ్ఱేటఁ గలువంగఁ జూచు ... పండితా. పురా. 144. పొ.

వఱ్ఱొడి(డ్డి)=వఱ్ఱోడి వి. ప్రవాహము.

ఉ. వారణ దానవాహినులవఱ్ఱొడిఁ దేలుచు నున్న వాఁడు .... కు. సం. 11. 671.

ఆ. ... అతిశయమునఁ బఱచు నయ్యేటివఱ్ఱొడి, పోయె దవ్వుగాఁగ భూవిభుండు ... మార్క. 5 280.

వఱ్ఱోడి=వఱ్ఱొడి (√ వఱ్ఱోడు.) ప్రవాహము.

సీ. బెడిదంపు వఱ్ఱోడిఁ బడిన పేరడవి చందంబున ఒహుల పదాతిచయము ...

గీ. వికటముగఁ ద్రెళ్లె నలుగడ విచ్చె నొక్క, పెట్ట వెస డొల్లెనిలఁ జాఁపకట్టుబడియె ... భార. ద్రోణ. 3. 62.

గీ. విలసితోత్తుంగశశికాంతశిలలఁ గదిసి,యరుగు శశిఁ గని శిలలెల్లఁ గరంగి పెరిగి, తెరలి పర తెంచు వఱ్ఱోడిఁ దేలిపాఱు, నుడుగణేశుండు వెండి పేరోడవోలె. కు. సం. 3. 253., భార. అను. 2. 446., భార. శాం. 3. 307.

వఱ్ఱోడు అ. క్రి. (√ వఱ్ఱు) ప్రవహించు.

క. తేనియమునురో యమృతపు, వానయొ పుండ్రే క్షురసము వఱ్ఱోడిన పెల్లో నాఁ దుంబురునారద, గానరసం బభవు నోలగంబునఁ బర్వెన్. కు. సం. 9. 235.

వల[1] వి. (క. బలె. త: బలై.) 1. జాలము, చేఁపలఁ బట్టు సాధన విశేషము.

(దీని భేదములు—అనుకువల, ఎడవల, డొంకవల, త్రోపుడువల, దాఁటుడువల, మెడవల, సన్న వల మొ. (శ. ర.)

ఆ. వానినెల్లఁ ద్రుంచి వల ద్రవ్చికొని లీల, నిగుడు చోఁటివోలె వెగడు వడక, తఱిమి రక్తనదులు వఱపె ... భార. కర్ణ. 3. 158.

క. నీవలకుఁ జిక్కె లోకము, లీవల నీవలకుఁ జిక్కదే జలరాశిన్ ... దశా. 1. 160.

2. గాలము.

ఉ. ధీవరులార గాలము తుదిం బదిలంబుగ నెఱ్ఱి గ్రుచ్చి మీ,రీ వగవైచినం దగులనేటికి నాకిది వింత మాంసముం, గావలెనంచు వచ్చితిని గావున నీవలనేఁడు మీహయ, గ్రీవుని గ్రుచ్చి వైవుఁడు ... దశా. 1. 280.

3. మృగములు పశులులోనగు వానిని పట్టెడు వాగుర, ఉచ్చు.

క. వెలివాఱును గాలురులును, వలలుఁ దెరలు దీమములును వడిఁదీరిన కు,క్కలు నారెగోలలును నుం,డల గ్రోవులు వేఁట కారడంబుఁ బెను పఁగన్. ఉ. హరి. 4. 22.

ఆ. ... మూతి నరప మీసముల బోయముదుసళ్లు, పంది వలలు మోచిపరచిఱపుడు ... మనుచ. 4. 36.

4. మాయ.

క. నీ వలకుఁ జిక్కె లోకము,లీవల నీ వలకుఁ జిక్కదే ... దశా. 1. 160.

వలలఁబడవైచు = మోసముచేసి వశపఱచుకొను.

గీ. తరుణులందెల్ల సముఁడైన దక్షిణుండు, నేర ములుచేసి పెక్కు నివారణంబు, లొందియును జేరుధృష్టుండు సుందరులను, వలలఁ బడవైచు వాఁడెందు వెలయు శఠత. గంధ. 1. 180.

జ : వలత్రాడు, వలరాయఁడు[2], వలవాఁడు.

వల[2] వి. కామము, వలపు.

క. కాదంబరిఁ ద్రావింతును, జూదంబాడింతు వలలఁ జొక్కులఁ బెట్టం, బైదలుల నియోగింతును, వైదర్భతనూజమీఁది వలపుడిగింతున్. నైష. 7. 120.

క. వ్రాలని నీ చన్నులతో, వ్రాలెడు జక్కవలు సరియె వలలం బెట్టం, జాలెడు నీ కన్నులతో, బాలకి సదృశములె వలలఁ బడు మత్స్యంబుల్. క్రీడా. 1. 91.

క. ఈ రీతిఁ గొంతకాలం, బారామమహా మహీధ రారణ్యములం, దారామవలఁ దగిలి వి,హారము సలుపంగ గర్భమై తఱియగుడున్. మనుచ. 6. 37.

జ : వలకాఁక, వలకాఁడు, వలకారి, వలకారి తనము.

వల^{3} విశే. కుడి, అపసవ్యము.

(వలనుశబ్దమునకు వృత్తియందు అంత్యవర్ణము లోపింపఁగా మిగిలినరూపము.)

చూ. వలకన్ను, వలకేలు మొ.

వలంబము = అవలంబము సం. వి. అ. పుం.

వలఁకు = వలను వి. 1. దిక్కు.

క. నాలుగువలఁకుల నవఘన, జాలంబులు వ్రాలి కురిసె ఝుంఝానిలవే, గాలోలములై బహుళ, స్థూలపయోధార లోలిఁదుములంబులుగాఁ. భార. అర. 4. 135.

చ. కొలఁకులు దేటఁ బద్మినులకుం గనువేఁదురు దీటె మేఘముల్, వలఁకులఁ జేటె డొంకలను వంకలఁ బంకములాటె ... కృ. శకుం. 1. 44.

క. పొంకించుఁడు మీ యిబ్బులఁ, గొంకుల పీసంపుగుండ్లఁ గొమ్ముల మరులం, బొంకించి దిగువ గాలివలంకుల బండంగి బండ్లు వఱి పుండనుచున్ ... కకు. 4. 73.

2. పార్శ్వము.

ద్వి. వలఁకుల వ్రాసిన వన్నె చిత్రములు, దలలు గదల్చెఁ జైతన్యముం బొరసి ... ద్వి. హరిశ్చ. పూ. 972.

3. ఒప్పిదము.

చ. వలకుఁగ మిన్ను మానికపువంగడపుం దొర లెన్నఁడేనిఁ బాఖలయెడ వల్లబోదురె యెఱుంగ మినైవ బెడంగుడాల్గనీ ... అచ్చ. రా. బాల. 205.

వలఁకువు వి. వలఁకు, దిక్కు. (శ. ర.)

వలఁతి విశే. 1. ప్రవీణుఁడు, నేర్పరి.

మ. హిత మిఘ్భంగిది మాకు ధర్మము తెఱం గిట్లుండు నంచేను నీ, మతి బోధింప వలంతినే... భార. ఉద్యో. 3. 80.

ఆ. .... వలఁతివి నా తోడ, నాడు మనివ భాగి యను మతమువ ... దశకు. 5. 68.

2. సమర్థుఁడు, సమర్థురాలు.

మ. కురువీరాగ్రణి బాహ్లికుం డలిగినం గోదండ పాండిత్య మెవ్వరుఁ జూపఁగవలంతులే.... ఉ. హరి. 4. 123.

గీ. ఇతని కియ్యమకును విను మేనచువ్వె, వఁతి శుశ్రూషసేయంగ వత్స ... భార. ఆశ్ర. 1. 148.

3. అనుకూలము

గీ. వరుణునకు డాఁగికొనఁ జోటు వలఁతియగట మదధి నాయక భావంబు నుపకరించె.... పారి 5. 12.

జ : వలఁతితనము, వలఁతియీఁటె.

వలఁతితనము వి. (వలఁతి + తనము) ప్రావీణ్యము, నేర్పు.

గీ. ... అజ్జన్నిగట్టుఁ, గొలము తలమానికము తన వలఁతితనము, గనఁబడఁగ నిట్టులని తెల్పఁగాఁ దొడంగె ...

వలఁతియీఁటె వి. (వలఁతి + ఈఁటె) ఒక విధమగు ఈఁటె, కుంతవిశేషము.

గీ. వలఁతియీఁటెలు ధరియించి వచ్చి రలర, రక్షకులు శాతతరముల ప్రాఁతవారు ... పి శకుం. 1. 113.

వలకట్టు స. క్రి. (వలను + కట్టు) అనుకూలపఱచుకొను.

వ. అతఁడు దాను విద్యాధికుండు కాకుండుటం జేసి నిజగౌరవశైథిల్యభయంబున నితరులగు విద్యాధికులకు రాజగృహంబునఁ బ్రవేశంబులేక యుండ దౌవారికాది సకల పరిజనచక్రంబును వలకట్టుకొని యుండుటయు.... కళా. 6. 155.

వలకడ వి. (వలను + కడ) దక్షిణపు దిక్కు. (శ. ర.)

వలకన్ను (వల^{3} + కన్ను) కుడికన్ను, దక్షిణనేత్రము.

సీ. పచ్చవార్వపుజోదు పచ్చవార్వపుజోదు వలకను కొడుకునై వలపు గులుక. అచ్చ. రా. బాల. 3.

వలకాఁక వి. (వల^{2} + కాఁక) మన్మథాగ్ని, విరహతాపము.

సీ. సకియనుం గెమ్మోవి చక్కెర జుఱ్ఱక వలకాఁక పెనుదప్పి వదలు టెట్లు ... నీలా. 2. 36.

వలకాఁడు విశే. (వల^{2} + కాఁడు) కాముకుఁడు. (శ. ర.)

వలకారి విశే. (వల^{2} + కారి) కాముకుఁడు, వలపించువాఁడు, వలపించునది.

వ. ... నారులంబు నారతరంబులకు వెలయించి కొనిపోవువలకారుల జారుకొప్పుల దొరఁగు విరిగుత్తులతో .... వసు. 4. 23.

సీ. ఎఱుగు నాయనఁ గూడ దిప్పుడిప్పుడు కొంత గడిదేఱలే వలకారి వగల ... కువల. 3. 99.

గీ. ... తలిరులకటారి వలకారి ధాటిఘోటి, చిలుక చిలుకలకొలికి ముంగలను నిలిచె. అచలా. 2. 94.

సీ. వక్ర భావంబులు వలకారి బాగులు వలసి యొల్లములును వట్టిపసలు ... పాండు. 3. 43.

వలకారితనము వి. (వలకారి + తనము) కాముకత్వము.

సీ. పలుమాఱుఁ దనమ్రోల కలికి చేఁతుల కోడి వలకారి తనమున వన్నెఁ బెట్టు ... వి. పు. 6. 19.

వలకేలు వి. (వల^{3} + కేలు.) కుడిచేయి.

మ. వలకేల్దాపలికిం గుచస్తబక సేవాలోలతం బోవ ... కళా. 1. 3.

వలక్షము సం. విశే. (అ. ఆ. అ) తెల్లనిది, శుక్లము. వి. అ. పుం. తెలుపు, శుక్లవర్ణము.

వలగండ వి. శూద్రులలో నొక తెగ.

వ. వెలమ వేకరి పట్రగొల్ల బలిజ కుమ్మర వలగండ బెస్తల చిప్పె తొగట గాండ్ల వారును... హంస. 3. 29.

వలగాక అవ్య. (వలనగు. ధా. వ్యతిరేకక్త్వార్థకము) వలనుపడక, వీలుపడక.

మ. దనుజాధీశ తపోనలంబు త్రిజగద్దాహంబు గావింప నెంచెదును నిల్వన్ వలగాక వచ్చితిమి తోడ్తో వహ్నివారింపుము... దశా. 4. 76.

వలగొను స. క్రి. (వలను + కొను.) 1. ప్రదక్షిణించు, చుట్టుతిరుగు.

క. ... వినయంబున మ్రొక్కి బంధువితతిం బ్రీతిన్ ... భా. రా. సుందఁ 20.

క. వలగొని యాలింగనముల, నలరించుచు వారి చేత నాశీర్వాదం, బులు గైకొనుచును... భా. రా. సుంద. 21.

చ. చెలఁగి వివాహ వైభవముచేకొని రాముఁడు సీతయున్ శిఖన్, వలగొని వచ్చి సప్తముని వందనమున్ గురువృద్ధబంధు మండల యుగ పత్ప్రణామము నొనర్చి పరస్పరలజ్జ లాత్మరం, జిలఁ దగువారితోడుత భుజించిరి బువ్వమునన్ వధూవరుల్. రామా. 4. 127.

క. అని పలికి యపుడ యనలము, ఘనముగ దరికొల్పి మది వికాసముఁ బొందన్, దన వల్లభుఁ దలఁచుచు వలగొని లీలం జొచ్చి యతనిఁ గూడం జనియెన్ ... భార. శాం 3. 335.

2. చుట్టుకొను, పరివేష్టించు.

సీ. ప్రతిరోధి వరణవర్గముఁ ద్రోచి తన్మహా భోగ శాలి క్షేత్రములు హరించు, వలగొన్న బహు రాజ వంశ గుల్మంబులఁ బలుదెఱంగుల గ్రుచ్చి పాఱవైచు ... వసు. 1. 68.

సీ. మినువాఁక వలగొన్నగొనబువిన్గొప్పుపైఁ గలిగి కొన్నెల వంక వెలయువాఁడు... పె. శకుం. 1. 13.

క. చెలులెల్లఁ దల్లడిల్లుచు, వలగొని దరినిలిచి యకట వలవంత సెకల్, బలువయ్యె ... నీలా. 3. 31.

వలగొల్పు(లుపు) స. క్రి. (√ వలగొను) వలగొను, వలగొనఁజేయు, వలయాకారముగ మంచు.

చ. ఉవిద తదుక్తి కంత చెవియొగ్గక పోఁబెనఁగ న్విభుండు కేల్దవిలిచి చుట్టునించుక యొడన్ భుజముల్ వలగొల్పి పొమ్మనన్, సువదన వెల్వడందిరుగ శ్రోణిభుజస్తన వేణికాభర, శ్రవణక పోలముల్ పతిని సారెకు సోఁకుచుఁ దేల్పెగ్గి పులన్. ప్రభా. 5. 41.

వలగ్నము=అవలగ్నము సం. వి. అ. పుం. న. మధ్యము, నడుము.

వలచు[1] స. అ. క్రి. (సం. వల్.) 1. అపేక్షించు. కోరు.

క. వేపురఁబోలెడు వాని మహావీర్య గుణాఢ్యు నొక్క యాత్మజుఁ బడయంగా వలతు నపేత గుణుల్, వేవురు సుతులయ్యు నెందు విఫలము కాదే ... భార. అర. 2. 350.

ఆ. ఎల్లవారు నెఱుఁగ నొల్లని ధర్మువు, చేల నీకుఁ జెప్పనేల వలసె ... భార. సభా. 2. 228.

గీ. నీవు చక్కనిదానవు నెలఁత ధైర్య, రహిత చిత్తులు మగవారు రాజు దీనిఁ, దలఁచి భయమంది నిన్ను నీ వలఁచు నెడకు, నరుగునట్లుగఁ బ్రార్థించి యనుపు మనియె ... భార. విరా. 3. 59.

వలచు, కోరు, ఇచ్చించు. దీనికి వ్యతిరేకార్థములందు 'ఒల్ల' అనునది విభాష నాదేశం బగును.

ఉదా. వలవఁడు=ఒల్లఁడు.

చ. ఉరవడిఁ బోరికై కవచమొల్లరు మంత్రములందుఁ దక్క .... ఆము. 2. 34.

చ. ... సవినయత్వము ధైర్యము చిత్రమయ్యె నీ, వలచినకోర్కులిత్తు ననివార్య బలోజ్జ్వల వేఁడు మిచ్చెదన్ ... బ్రహ్మోత్తర. 4. 289.

చ. వలచినయేని నభువనవంద్యునకున్ శివయోగినేతకున్, బోలకయిగారవం బయిన పుత్రకుఁ దొక్కఁడ ... హర. 2. 68.

2. కామించు, మోహించు.

క. సుందరి మా యిద్దఱలో, నం దెవ్వరి వలతు సెప్పుమా యనవుడు .... భార. ఆది. 8. 110.

చ. తన మది వల్చుభామినికి దక్కిన నిక్కఁపు మోహిఁ బోలెనే, మనుజుఁడు బుద్ధి నిల్పు మురమర్దన దివ్యకథానుభూతిపై, ననిశము మత్రి యుం డతఁడ యట్లగుటన్ వినుపింతు నీకు నేఁ, గని వినియున్న గోప్యమున గమ్యమునైన యధఃప్రపంచమున్. పాండు 2. 219.

మ. తొలుతన్ మేకొన కింతసేపు పెనఁగున్ దోడ్తోడ నాసక్తిమై, సలుపున్ సిబ్బితి నల్పియున్ వలవమిన్ సైరించి యంతన్ ధృతిన్, దొలగించున్ బ్రియముప్పతిల్ల రతులన్ సొక్కించి, మల్లభూ. 2. 24.

చ. ... వలవఁగఁ జేసె భూసతిని వశ్యవిధిజ్ఞుఁడు గాన నేర్పునన్ .... పారి. పీఠి. 22.

ద్వి. ధర్మమా జగతిలోఁ దనయుని వలచు, దుర్మార్గురాలని దూషించువారు ... సారంగ. 3 107. పా. 1. పం.

అ. క్రి. 1. తగు, యుక్తమగు.

గీ. వనమునకు వచ్చి నవయంగవలవ దుడుగుఁ డనిన నుడుగక మీతోన యరుగుదెంతు, మనిరి, బ్రాహ్మణుల్ ... భార. అర. 1. 36.

క. వలవని ప్రేలరిమాటల, నలిగింపకు నన్ను నేమి యాడిన నింకం, దల ద్రెవ్వ నేయుదున్ ... భార. ద్రోణ. 5. 370.

చ. వలవదు తల్లి నీకుఁ దగువాని వయోగుణ రూపవంతు నీ, వలచిన వానిఁ జేసెద నవశ్యము నీవు దపంబు సేయఁ బోఁ, దలపకు మమ్మ ... కు. సం. 6. 664.

2. అక్కఱయగు, ఆవశ్యకమగు.

వ్యతిరేకములందే యీ యర్థమున దీనికిఁ బ్రయోగము.

క. ... ఇందులకై, నీయత్నము వలవ దవల నేనున్నాఁడన్ ... ఆము. 2. 93.

సీ. గజరాజగమనసింగారంబుఁ గనుగొనవలవదే కన్నులు గలుగు ఫలము ... దశా. 2. 307.

క. ఇక్కడ నిను వీఁ డెవ్వఁడో, యిక్కరణిన్ మోపవచ్చి యేలుకొనంగా, నక్కట వలవని శంకల, నక్కడనే పాడుకాపు లాగతిమంటిన్... కళా. 3 260.

3. సమర్థుఁడగు.

ఆ. ద్రోణకర్ణశల్యదుర్యోధనులుఁ గృప, బాహ్లికులును జముఁడు పట్టికొన్న, వానినైనఁ గావ వలతురు వలచిన, నొల్లకున్న నెట్టులొకొ యెఱుంగ ... భార. ద్రోణ. 2. 290.

(వలఁతులు భా. ల. వ్యా. పా.)

సీ. మనలోన నెవ్వరే మాత్రంబు దాటఁగా వలతురో కనుఁగొన వలయు .... దశా. 9. 10

4. ప్రియపడు.

గీ. .... చాల వలచితి నతనినే సత్యమిదియ ...
నైష. 2. 26.
గీ. వలతునే భక్తకోటికి పారిజాతీ, లలన యా
భక్తకోటియు వలచు నాకు ... హర. 2 13.
ఒల్లనయ్యెద. అ. క్రి. ఒప్పనైతి.
చ. .... అ, న్నవచనవృత్తి నాదగు మనంబున
నెక్కొని యున్కిఁ జేసి యా,హవమున నొల్ల
నయ్యెదఁ బ్రియంబులు గావో కో మీకుఁ
బ్రాణముల్ .... భార. అశ్వ. 4. 7.
జ : వల[2], వలదొర, వలపించు, వలపు[1], వలపు
గోలుపు, వలపుకత్తియ, వలపుకాఁడు, వలపు
కీలు, వలపుటిక్కు, వలపుదేవర, వలపు
రాయఁడు, వలపులరాచజోదు, వలపులరాజు,
వలపులఱేఁడు, వలపులాఁడి, వలరసము, వల
రాకటారి, వలరాచపని, వలరాచరాచవాఁడు,
వలరాచలచ్చి, వలరాచవాఁడు, వలరాజు, వల
రాసెక్కెము, వలరాయఁడు, వలఱేఁడు, వల
వంత, వలవంతతనము.

వలచు[2](లుచు) అ. క్రి. 1. (వాసన) గొట్టు.
క. పొలవలచు నేమికీడో కో, కలిగెడు నని తలఁచి
మనసు గలఁగఁగ .... భార. శాం. 3. 500.
తరలము. తనువు మీనొవల వల్చు జాలరి దాన
నట్లను గాకయే, ననఘ కన్యక .... భార. ఆది.
8. 40.
సీ. పఱచుంచుఁ దలలను ...
ఆ. ... గదురు వలచు కంపుగాలిమచ్ఛాయయుఁ,
గలుగు నెఱుకు ముసిఁడి గనిరి సతులు ... కు.
సం. 6. 694.
చ. .... లే జవరాలు చెక్కుగీఁ,టిన వసవల్చు బాల
కుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే. నైష.
1. 17.
సీ. ... త్రోళ్లు బ్రేలాడెడు తుంటిపై బ్రహ్మ
కమ్మల చింపి దోవతి ముఱికి వలవ,
గీ. ముసలిబ్రాహ్మణుఁడై వేదములు చదువుచు ...
వరాహ. 6. 17.

వల్వమి వి. వల్చుధా. వ్య. భా.
ద్వి. కాయధూపం బొందుగంపు వల్వమియుఁ,
గాయంబుతోడన కైలాసమున్నకు ... అరుగు
చెంతయును జోద్యము గాదె .... పండితా.
పురా. 137. పా.
2. పరిమళించు, సువాసన గొట్టు.
గీ. వలచుఁ గస్తూరి నిగరాల తలుపు దెఱవ, గాజు
టోవరిలో ధూపగంధలహరి ... నైష.
7. 154.
సీ. కనటువో బీఱెండఁ గరఁగి కట్టల వంటి గమగమ
వలచు చొక్కపు జవాజి ... మనుచ. 2. 55.
ద్వి. ... బుగ బుగ వలచు కర్పూరంబుఁ
బునుఁగు ... ద్వి. హరిశ్చ. పూ. 683. పం.
3. దుర్వాసనవేయు, దుర్గంధముఁగొట్టు.
గీ. ... పదహతి బ్రస్సివలచు, వరుగుఁ దఱచగు
ముఱుత్రోవ నరిగి యెదుట, ... ఆము. 6. 17.
ప : వలపు[2], వలపుదాల్పరి, వలపుమోపరి, వలపు
కొండ.

వలచుట్టు న. క్రి. (వలను+చుట్టు) పరివేష్టించు, చుట్టు
కొను.
క. సురకామిని దన నయనము, లరుదుగ వల చుట్టి
వచ్చుననుట నిజముగాఁ, దిరుగుచుఁ బరిమండలి
తాం,బరపల్లవయై నటించె మరుగొడుగు
క్రియన్. ద్వా. 1. 134.
(వృత్తిని వర్ణలోపము.)
ద్వి. అలమౌనిసుతుఁ డున్నయట్టి కుంజంబు, వల
చుట్టియుండిరి వలచుట్టినట్లు .... ద్వి. పరమ.
2. 66. పా. 15. పం.
అ. క్రి.
ఉ. నావలచుట్టి హర్షకలనావలమానమనోంబుజం
బుతో, నావలవైరిఁ బల్కు వచలాగ్రణి ...
వసు. 5. 26.
ద్వి. చనుదెంచి యాహస్తిశైలవాసునకు, వలచుట్టి
రాఁగ యాళ్వందారు వారిఁ, దెలియంగఁ
గన్గొని ... ద్వి. పరమ. 8. 591. పా. 5. పం.
వి. వలగొనుట. (శ. ర.)

వలచూడ్కి వి. (వల[3]+చూడ్కి) కుడికన్ను.
సీ. అలిగి బలారి సౌరాస్త్రంబు నిగిడింప నదిశౌరి
వలచూడ్కియందు డిందె ... పారి. 5. 30.

వలచే=వలచేయి వి. (వలను+చే) కుడిచేయి.
చ. ... అడరుచు నట్టహాసముఖుఁడై వలచే గదఁ
బ్రిప్పుచున్ హరిన్ ... భాగ. 10. ఉ. 916.

ఉ. ....నరాధమున్ సమరకుంభినికిన్ బలియిత్త మంచుఁ గా,ర్చిచ్చునుబోలె మండి వలచే భిదురంబు ధరించి సాహిణుల్, దెచ్చిన కత్తలాని జవధిక్కృతగంధవహంబు నెక్కినన్. వరాహ. 3.40.

వలచేయి=వలచే వి. (వలను+చేయి) కుడిచేయి.

మ. వలచేతన్ వరిగింజ గిల్లి సదయత్వంబొప్ప నా విప్రము, ఖ్యులపై నాతఁడు వైచె ... పర. 2. 119.

వలజ సం. వి. ఆ. స్త్రీ. 1. చక్కని చూపుగల అఁడుది. 2. భూమి. (శ. ర.)

వలజము సం. వి. అ. న. 1. వరిమడి. 2. పైరు 3. ధాన్యరాశి. 4. పురద్వారము. 5. యుద్ధము. (శ. ర.)

వలతి వి. స్థానము.

ద్వి. వసువులు ధరియించి వారకకొల్చి, వసుపదం బది దమవలతిగా గొనిరి ... పండితా. దీక్షా. 18. పా.

గీ. వచ్చె నలకూబరుండున్న వలతి కతివ ... యయా. 2. 99.

(శ. ర. పా. "వలని కతివ" ముద్రిపా.)

వలతీరు వి. (వలను+తీరు) కుడివైపుగా వెడలుట.

గీ. గొనకొనంగోఁ యేట్రింత కొంకినక్క, నెమిలి యీ నాలుగిటిదర్శనంబు లిస్స, వీని వలతీరుఁ బలుకు నుర్వీజనులకుఁ, గొంగు బంగారమంద్రు శాకునికవరులు. క్రీడా. 52.

వలత్రాడు వి. (వల+త్రాడు) వల్లెత్రాడు, పశు బంధనరజ్జువు.

క. వలత్రాళ్ళు వైచి యయ్యెడఁ, బలుమాలును దటిమి ... నీలా. 2. 65.

వలదిక్కు వి. (వలను+దిక్కు) దక్షిణ దిక్కు.

ద్వి. అమితతపోధనుండగు కుంభతనయుఁ, గ్రమ మొప్ప వలదిక్కుకడకుఁ బంచినను ... ద్వి. పరమ. 1. 27. పా.

వలదిరుగు అ. క్రి. (వలను+తిరుగు) ప్రదక్షిణము చేయు. (త్రా. ని.)

వలదు విశే. 1. అధికము.

ఉ. చక్కిలిగింత వెట్టినను సారెఁ గికాకిక నవ్వుచున్ బయిం, బక్కఁబడంగఁ జక్కని కుమారుని ... నక్కట ముద్దులాడ వలదా వలదా యిటువంటి భాగ్యముల్. సారంగ. 1. 11.

(శ. ర. 'కలదా యిటువంటి భాగ్యమున్' తాళ పత్ర ప్రతిపా.)

వలదొర వి. (వలపు[1]+దొర) కాముఁడు, రతి పతి.

చ. కొలుకుల కెంపు సొంపు రహిగుల్కెడు తారల నీలిమంబు కన్, బెళుకు మెఱుంగులుం గలసి పెంపమరెన్ హరిణాక్షి చూపు ల,వ్వలదొర ముజ్జగంబు గెలువన్నవ చూతదళంబు మేచకో, త్పల మరవింద మొక్క మొగిఁ బట్టి ప్రయోగము సేయు కైవడిన్. అని. 2 29.

చ. వలదొర మెచ్చఁగా ఘన సువర్ణ పలాశక వాన నాగతిన్, గలసి రజస్స్ఫులింగములు గ్రక్కుచు నీవలివేగ చేరిరా, నలినిభయానఁ దాలెనని నెమ్మది పూనికంటివే, నలినిభయాన దారెనని నవ్వులతల్ తెలిపూల చాలుచేన్. చంద్రి. 4. 58.

వలన ప్ర. ప్రు. పంచమీ విభక్తి ప్రత్యయము.

1. విశ్లేషము, ప్రభవము, ప్రమాదము.

క. ... ఒక్కచూత ఫలంబ,య్యవనిజము వలన నమ్మని, ప్రవరుపృథూత్సంగ తలముపై వడిఁ బడియెన్ ... భార. సభా. 1. 142.

ఆ. మనునిభుండు ధర్మతనయుండు దాస్యంబు, వలనఁ బాయవలయు వసుమతీశ ... భార. సభా. 2. 259.

ద్వి. తనరుగంగామహత్త్వంబు గౌతముని, వనితమ శాపంబువలనఁ బాపుటయు .... రం. రా. బాల. 7. పా. 1. పం.

క. దీని తెఱఁ గెఱిఁగి నట్లమ,హానిపుణుఁడు విదురుఁ డురువిషాగ్నులవలనన్, మానుగ నేమఱకుండని ... భార. ఆది. 6. 151.

చ. నరవరుఁడైన భీమువలనం బ్రభవించె హిడింబకున్ సుతుం, డురుతర భీమరూపుఁడు ... భార. ఆది. 6. 232.

2. భయము.

చ. ... దేవతా,దుల వలనన్ భయంబు ద్రుపదుం డెఱుఁగండు తదీయ దేశముల్, దలరక యొప్పె ... భార. ఆది. 8. 8.

క. .... అర్జును వలన భయముసెడి బోవ్నున్నఁ జేయిడి నిద్రవోయె ముదితాత్ముండై ... భార. ఆది. 6. 72.

3. త్రాణము.

క. పరికించుచు బాహ్యాభ్యం,తరజనములవలన సంతతము నిజరక్షా, పరుఁడవయి పరమహీశుల, చరితము వీక్షింతె నిపుణచర నేత్రములన్. భార. సభా. 1. 48.

గీ. ఇంద్రియంబులు దమయిచ్చ నిట్టునట్టు, దిరిగెనేనియు దుఃఖముల్ దెచ్చు నవియ, కట్టువడి సుఖ మొనరించుఁ గాననాత్మఁ గావవలయు నింద్రియ చోరగణమువలన. భార. శాం. 4. 186.

4. గ్రహణము.

చ. ... దేవనీ. వలన వరంబు లిట్లుగొని ... హరి. పూ. 4. 22.

క. బహుభాషల బహువిధముల, బహుజనముల వలన వినుచు భారతబద్ధ. స్పృహులగు వారికి నెప్పుడు, బహుయాగంబుల ఫలంబు పరమార్థమగున్. భార. ఆది. 1. 17.

ఆ. ... అతని, వలన నాదుకూర్మి చెలి శుభాశుభములు, గోరి వినుట నా మనోరథంబు. దశకు. 5. 6.

5. ఉపయోగము.

క. కావున మృతసంజీవని, దేవలయును శుక్రు వలన ధృతిఁ బడసి తప, శ్శ్రీవిభవ ... భార. ఆది. 3 105.

సీ. .... భీష్మకుఁ డనంగఁ, దనరారు నృపతికిఁ దనయుఁడు రుక్మియహార్యధైర్యుఁడు ద్రుముఁడను నరేంద్రు, వలనఁ గృతాస్త్రుఁడై వెలసి బ్రహ్మాస్త్రంబు జమదగ్ని సూనుచే నమరఁ బడసి, గీ. శౌరితో నెల్లనాఁడు మచ్చరము సేయుచుండు ... హరి. ఉ. 3. 5.

6. హేత్వర్థము.

గీ. కనకభూషణ జాలంబు కతన గజము, లెరవులు వోవుకొండల నెనసి యొప్పె, వల్గనంబుల హేషల వలనబ్ధి, ఘనతరంగంబులనఁ దురంగములు వొలిచె. భార. భీష్మ 1. 83.

గీ. ఆలమందలో నునిచి నిత్యార్చనంబు, సేయుచుండంగ నప్సర స్త్రీయొకర్తు, గోప కామినీ రూపయై కోరి యతని,వలన గర్భంబు దాల్చె నీశ్వరుని యాజ్ఞ. హరి. ఉ. 2. 112

సీ. సంధిల్లి ....

గీ. ... చొక్కుమిగిలి, విటజనంబులపైఁ బరివెడలు నట్లు, కొలను వెడలిరి జలకేళి వలనఁ దనిసి... కు. సం. 9. 290.

7. అధికరణార్థము.

ఉ. చిత్తము మెచ్చి నావలనఁ జిక్కఁగ వెండియు నా లతాంగి య,చ్చొత్తిన యట్లు నాకుఁ దన యుల్లము దెల్లము సేయకున్కి... భార. విరా. 2. 84.

సీ. వారిద మార్గంబువలన మహానీల వైజయంతీ విభవంబు వెలయ ... భార. అర. 1. 345.

మ. అరయం ద ప్పొకయింత నావలన లేదా ధర్మపుత్రుండు జూఁ,దరి వెంటం దమకించి సౌబలుని చేతం భూమి గోల్పోయి ... భార. ఉద్యో. 3. 358.

గీ. ఆ నృసింహప్రభుండు దిప్పాంబవలన, నాగమాంబిక వలన నందనులఁ గాంచె... ఆము. 1. 31.

8 విషయము, ఎడ.

గీ, బుద్ధిమంతునివలన దుర్బుద్ధు లధికు, వలన హీనులు రూపసివలనఁ గొనటి, వార సూయలు సేయుదు రిరసమున ... భార. శాం. 3. 70.

వలనగు అ. క్రి. (వలను+అగు) వీలుపడు, వలనుపడు.

మ. దనుజాధీశ తపోనలంబు త్రిజగద్దాహంబుఁ గావింప నెం,దును నిల్వన్ వలగాక వచ్చితిమి ... దశా. 4. 76.

వలనము వి. అశ్వశిక్షాభేదము.

సీ. వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి ప్రకటించి తేవఁజూపి .... పి. శకుం. 1. 112.

వలనము సం. వి. అ. న. 1. కదలుట, చలించుట. 2. వలయాకారముగాఁ దిరుగుట. 3. (జ్యోతి.) దృక్కర్మాది సంస్కారాంగమగు సంవరణము. 4. కలఁత, సంక్షోభము.

వలను = వలఁతు, వల్ల వి. ఔ. 1. దిక్కు, వైపు.

గీ. ... సమీరణపుత్రుఁ డగ్రజుండు వోయిన దెస
దప్ప నొండువలన, సమదవారణ పతిగమనమున
మత్స్యధరణి వల్లభు సభచేర నరుగుటయును.
భార. విరా. 1. 211.

ఆ. ....అసురవలనుసూడ కొండువగవక యెప్పటి,
యట్ల కుడుచుచున్న నలిగి బకుఁడు ... భార.
ఆది. 6. 292.

క. కావున నింద్రియ చేష్టల, నేవలనికిఁ బోవనీమి
యింతకు ముఖ్యంబు ... భార. శాం. 6. 87.

చ. ... ఇదె పావని పోవుచున్నవాఁడుడుగణ
వీథి లంక వల నొక్కఁడు ... భా. రా. సుం.
26.

2. ప్రక్క, పార్శ్వము.

క. తలుగుల పొది యొకదెసఁ బెయ్యలదామెన
యొక్కవలన ననువై యుండన్, మొలమోపి
పెక్కుచుట్లం, బలుద్రాటం జుట్టి గోపభావం
బమరన్ ... భార. విరా. 1. 275.

సీ. కెలన సాత్తని వైష్ణవులు ద్రోపుద్రోపాడ వలన
సంకీర్తన పరులు చనఁగ ... విప్ర. 5. 10.

3. పక్షము.

క. .... ఎవ్వలనఁ గలుగు ధర్మం బవ్వలనికి జయ
మంగళము లవశ్యముఁ గలుగున్ ... భార.
ద్రోణ. 5. 266.

క. .... పఁగురుపతి కిచ్చిన ప్రాణం బొండు
వలనఁ జేర్పఁదగునే ... భార. భీష్మ. 1.
165.

4. ఎడ, విషయము.

సీ. అమ్మెయి నడపెడు నప్పాండవాగ్రజు వలన
నిజాత్మజువలనికంటె, నక్కురురాజు ప్రియం
బందు ... భార. ఆశ్ర. 1. 16.

మ. ... చెంతం బొంచి వీక్షించి పోయిన సాత్రా
జితిబోటి నా వలనఁ దా నే మేమి కల్పించెనో...
పారి. 1. 103.

క. ... మనమున వగవకు మిట్టిట్టని సొలవకు
రాజువలనఁ గైకేయి దెసన్ ... భా. రా.
అయో. 86., భార. అను. 5. 43.

5. ఆనుకూల్యము.

సీ. ఎక్కుఁడు వలనైన యెడలడ్డగించిన చలు
లనుగ్గడపుఁడు నక్కఁద్రాఁక, రానితిప్పలు
చౌఱఁ ద్రవ్వుఁ డీరములైన మ్రాకులు బొద
లును మ్రగ్గఁబొడువుఁడు ... హరి. ఉ. 1. 83.

గీ. శుకముఁ జదివింప నందంబు చూడ గంధ,
మలఁదఁ బయ్యెద సవరింప వలనులేక ... విక్ర.
7. 63.

సీ. మొగమోట తెగఁజూచి తగవు దూరము వేసి
కులము గీటునఁబుచ్చి వలనుదప్పి ... దశకు..
3. 9.

6. ఉపాయము.

క. వలనుగలమంత్రివరులం, బిలిచి పృథా నందను
లకుఁ బ్రియముగ మీరు ... భార. ఆది.
6. 131.

క. తెలియనివి గొన్ని సెప్పితి, తెలియంగలవెల్ల
నింకఁ దెలుపుము కృష్ణా, వల నెఱిఁగి మెలఁగ
వలయును, నలినాసనజనక భక్తనతపద
యుగళా. భాగ. 11. 108.

గీ. నడుమ విఘ్నంబుగాకుండ నడిచెనేని, జయము
చేకురు ననయంబు సంగరముల, ననియెఁగావున
నేఁడు నా కట్లు చేయ, వలయు నీపగ దీర్పంగ
వలను గలుగ. భార. యు. 15. 75.

7. చేర్పు.

సీ. వంజులనైనను వలచేర్పడఁగ నొక భంగిఁ
జేపఁగఁ జేసి పాఁడి గొనఁగ ... భార. విరా.
1. 101.

గీ. భువనవాసులఁ బిలిచి మీ రవికలముగ, వల
యునని వేలువేఱ మీవలను మెఱయ, నిద్ధరా
దోగ్ధ్రిఁ గ్రేవుల నెలమిఁ జేర్చి, పితికి కొమ్ముఁడని
పనిచె సమ్మతము మిగుల. హరి. పూ. 1. 131.

క. ఆవలచించుక వెడలిన, నావలఁ బోనీక చెంచు
లపు డడ్డంబై, యావల మఱుమాడినఁ గని,
యావలను విభుండు మెచ్చి హర్షము నొందెన్.
సారంగ. 1. 104.

8. శకునము

గీ. వలను లెస్సైన మిక్కిలి నలరుకొనుచు, వచ్చి
యెఱుకులు వేఁటాఁడఁ జొచ్చిరపుడు ...
యయా. 2. 3.

9. ప్రదక్షిణము.

ద్వి. అమరేంద్రు దెస విరూపాక్షుంబు గాంచి, ప్రమదంబు మీఱంగ వలనుగా వచ్చి ... ద్వి. రం. రా బాల. 41. పా. 10. పం.

10. ఒప్పిదము.

సీ. వలరాచతూపులవలను మొక్కలుపోవ వాలు గ్రేఁగన్నుల వాడిమియును, బాల పల్లవముల లీలలు పొలివోవ మించారు కెంగెలి మేలిమియును. హరి. ఉ. 7. 47.

గీ. అనుఁగుఁదల్లికి వందనం బాచరించి, వరుస నిలువేల్పులకు మ్రొక్కి వలను మిగుల, బ్రాహ్మణులచేత దీవెనల్ వడసి పుణ్య, భామలిచ్చు హేమాక్షతప్రతతిఁ దాల్చి. నైష. 3. 107.

సీ. వలనంది దరుల క్రేవల నొందికొనుచు నావల వగల్చు మహోర్మి వలవ మరయ. వసు. 6. 61.

ఇది కొన్నిపట్ల వాక్యాలంకారముగ నుపయోగింపఁ బడును.

చ. .... ఒంటి పాటునన్, వలనుగఁ గంటికింపయినవానిఁ గనుంగొని ప్రేమ హెచ్చుఁగా, బలిమిని జేరు జారవలెఁ బైకొనఁ గోరెదు నీకు మేరయే. దశా. 3. 69.

క. పలు తెఱఁగుల దీవనలిడి, వలనుగ నత్తమ్మి చూలివఁగడపుంజా, లిలియలఊనింగని ... నీలా. 1. 86.

11. విధము.

క. ... ఆ వంతయైన వదలకు, మేవలనను దేవ విప్రహితకార్యంబుల్ ... హర. 7. 146.

సీ. వలఁ జక్కవలు చిక్కువల నొప్ప మృదువల్కలంబునఁ గుచలికుచంబు లొరయ. ఉ. రా. 3. 103.

క. ఆ విభుఁ డిట్లను దుఃఖం, బేవలనను గలుగ నేర దిహపరసౌఖ్య. శ్రీ విభవంబులకెల్లను. దావక సందర్శనము విదానం బగుటన్. జై. భా. 5. 93.

గీ. ... జననాథ యెవ్వరి నెచటనుండు, వారలను వార మమ్మాట వలను నెపును ... భార. శాం. 6. 195.

12. శక్తి, సామర్థ్యము.

గీ. ... తెలిసి యుత్తర మీ వాకు వలనులేమి ... నైష. 3. 21.

క. కులగిరులు జిఱ్ఱఁ దిరిగిన, జలరాసులు మేర దప్పి చనుదెంచిన నీ, వలనెఱిఁగిన దృఢభక్తుఁడు, చలియింపఁడు... శివతత్వ. 62.

సీ. జంపైదుతలల రాక్షసునిఁ గూల్చిన వాఁడు వాని తమ్మునిఁ బ్రోచు వలనువాఁడు ... కృష్ణ. 1. 14.

13. కారణము.

అ. ... ఇదియసుమ్మ మాకు నిచ్చలోఁ గలకోర్కి, వొసఁగ నీదువలనఁ బొందు పడియె. భాగ. 6. 223.

14. వివేకము.

క. కార్యము తెఱఁ గిట్టిది నీ, వార్యచరితమునకుఁ జొచ్చి యాడెదు నీకా. దుర్యోధను నవినయమని, వార్యంబని యెఱుఁగరామి వలనో వెడగో. భార. ఉద్యో. 1. 318.

15. మర్యాద.

చ. ... తల్లిదండ్రుల రుచిమాన్చి బంధులకు రోఁత యొనర్చుచు జారవాంఛలన్, వల నఱి సత్కులాంగనలు వత్తురె లోకులు నూచి మెత్తురే. భాగ. 10 పూ. 977.

16. ఉచితత్వము.

గీ. వార్చి వాఙ్మనోనియతితో వలను గలిగి, ఉత్తరం బొండెఁ దూర్పు దిక్కొండె జూచి, జానుమధ్యంబునందు హస్తంబు లుండఁ, గుడుచునది పవిత్రాన్నంబు గుణవరేణ్య. మార్క. 3. 228.

విశే. 1. కుడి, దక్షిణము.

సీ పంద్రెండు రూపులై పగలింటి రాజుగా వలఁతి యేదేవుని వలమఁ గన్ను .... ఉ. హరి. 2. 144.

"వలనౌ హస్తంబునన్" భద్రా. 1. (శ. ర.)

2. యుక్తము.

అ. ... జానకీధవుండు సంతసిల్లి, వారి నాదరించి వలనైన సత్కృపఁ, జూచి మందహాసశోభి యగుచు ... భా. రా. యు. 2. 471.

చ. వలనగు నమ్మహాతటినివారి నవారితకేళి సల్పు కాంతల ... వసు. 1. 112.

ఉ. నామొగమోటకై వలని నాటకముల్ ఘటియించి .... పారి. 1. 89.

మ. వెలయేఱుల్ గడలొత్తఁ జేయుచు లతాసీమంతినీనర్తనంబులు గల్పించుచు మత్తబర్హిరుతముల్ పొల్పొందగాఁ జేయుచున్, వలనై శావనమారుతంబు దనకున్ వాంఛామరూపంబుగా ... హరి. ఉ. 1. 57.

3. శక్యము, సాధ్యము.

గీ. అంధువుల సంఖ్య లెక్కింపనలవి గాదు, కుండముల సంఖ్య లెక్కింపఁ గొలఁది గాదు, వాపికల సంఖ్య లెక్కింప వలను గాదు, పద్మలోచన కాశికాపట్టణమున. కాశీ. 7. 205.

4. శరణ్యుఁడు.

మ. చెలివై చుట్టమవై మనస్థితుఁడవై చిన్మాత్రివై యాత్మవై, వలనై కోర్కుల పంటవై విభుఁడవై వర్తిల్లు నిన్ను ... భాగ. 8. 728.

క : వల², వలకట్టు, వలకడ, వలకన్ను, వలకేలు, వలగొను, వలగొల్పు, వలచుట్టు, వలచూడ్కి, వలచే, వలచేయి, వలతిరు, వలదిక్కు, వలదిరుగు, వలవగు, వలను పఱచు, వలను మించు, వలను మీఱు, వల నొప్పు, వలపల, వలపలగిలక, వలపలించు, వలబాఱు, వలమురి, వలమురితాలుపు, వలమూపు, వలతెక్క, వలవంక.

వలనుపఱచు స. క్రి. (వలను+పఱచు) అమర్చు, ధరించు.

సీ. వ్రణి దుష్టరక్తపత్వమున మించు జలూకవామహస్తంబున వలనుపఱచు ... దశా. 2. 290.

వలనుమించు అ. క్రి. (వలను+మించు) ఒప్పు.

సీ. రమమాడ్కిఁ గమలజురాణి రాణింపంగ వాణిమాడ్కిని లక్ష్మి వలను మించ ... ఇందు. 1. 106.

వలనుమీఱు అ. క్రి. (వలను+మీఱు) ఒప్పు.

గీ. తన యజత్వంబు దెల్ప రాట్తనయమౌళి, రాజసమెలర్చు ఘనపద్మరాగకలిత, వర్తుల మృగేంద్రపీఠిపై వలను మీఱి, రాజహంసాశ్రయప్రౌఢి రంజిలంగ... ఇందు, 5. 94.

వలనొప్పు అ. క్రి. (వలను+ఒప్పు) అనుకూలపడు.

సీ. తెఱగంటిదొరయింటి తెలిమ్రాఁకు లెగఁబ్రాకి వలనొప్పఁ దెలిదీవికెలన మెలఁగి ... నీలా. 1. 45.

ద్వి. వలపలికడఁ బంటవలఁతినెచ్చెలి, వలనొప్పఁ దమ్ముఁ డవ్వల నొప్ప... ద్వి. పరమ. 3. 218.

వలపల వి. ఔ. (వలను+పల) కుడిభాగము, దక్షిణపార్శ్వము.

క. వలపలిదిక్కున కించుక, మలఁగంగాఁ దుఱుమిడికుఱుమాపుడుఁ బుట్టం, బలవడఁ గట్ట జరఠవల్కలమున నెవ్వీఁగుఁ జన్నుఁ గవ గప్పితగన్. భార. విరా. 1. 291.

చ. వలపలికమ్మ నీకు రవి వారిజలోచన చందురుండు దా, పలినయనంబు కర్ణుఁడును బార్థుడు దత్ప్రియనందనుండుఁ ద,త్కులజుఁడు వీ రొకం డొకనితోఁ గలహింప సహించితి రెట్లొకో.... నైష. 8. 133.

వ. వలపటఁ గృపాశ్వత్థామలును దాపటం గృతవర్మ మద్రేశ్వరులును వెనుక బాహ్లీక సోమదత్త భూరిశ్రవసులును ... భార. భీష్మ. 103.

గీ. కళుకు విడికెంపురవల చెక్కడపు మేడ, వలపట నెసంగు శృంగారవనములోన ... దశా. 1. 4. 102.

వలపలగిలక వి. (వలపల+గిలక) రేఫమునకు వేఱొక చిహ్నము (రేఫముయొక్క రూపాంతర నామము) (శ. ర.)

వలపలించు స. క్రి. (√ వలపల.)

1. వలపలగా తిరుగు, కుడివైపుగా తిరుగు.

వ. గాంధారీనందనుండు వలపలించి చుట్టుకొనిరానది సరకుసేయక ఒకవైరి ... భార. శల్య. 2. 267.

2. వలఁగొను, ప్రదక్షిణము సేయు.

గీ. మొవయువలిపిల్లలా వుల్లమునకుగాని, బొల్లినెమ్మోము దవరారు పుల్గు రేని ... ప్రబంధ. 802. 107.

వలి = శైత్యము, (ప్రసిద్ధము)

కాని యీ ప్రయోగమునఁ గాలి, యనునర్థమున నుపయోగింపఁబడినది.

సీ. చూతాటవీవాట శోభమానంబైన పులుగుర్తి సోమేశు వలపఱించు ... భీమ. 3. 89.

వలపించు స. క్రి (వలచు[1].) 1. ప్రీతినొందించు, సంతుష్టునిఁజేయు.

ఉ. .... వాసుదేవునిన్, ప్రీతిమెయిన్ భజించి వలపించితి ధన్యుఁడనైతి నింక నీ, నీతులు గీతులుం జదువునేర్పులు గిర్పులు నాకు నేటికిన్ .... వి. పు. 2. 295.

2. కామింపఁజేయు.

సీ. వలపింప నేర్తురు వలరాజు గెలిచిన పెద్దకాలము వేల్పు భీమనాథు ... భీమ. 1. 94.

క. ... భుజిక్రియ, వలపించెం బెండ్లివారి వనితయుఁ బోలెన్ ... నైష. 6. 134.

సీ. చిఱుతప్రాయపు గొల్లతెఱవల వలపించి మఱవక పసులఁ బల్ మఱునుగాచి .... నీలా. 1. 3.

వలపు[1](లు) వి. (√ వలచు.) 1. వాంఛితము, కోరిక.

క. కావున వంచన బాహిర, భావకయుండంగ మనరిపుం బరిమార్పం, గావచ్చు నేని యట్టిద, నా వలపటుగాక తక్కినను వలదుసుమీ. భార. విరా. 2. 287.

తోటకము. వలపుల్ గను గోవలపుల్ గొలువన్, దొలుకారు మెఱుంగులతోనెనయై వలరాచ సిరుల్ వలె చారొకచోఁ, దలుకొ గురువెందల పందిరిలోన్. యయా. 4. 23.

క. ... మెలఁతకుఁ బతికిన్, వలపు సమంబగుట జన్మవాసన చెలియా ... మనుచ. 6. 63.

2. మోహము.

గీ. వలపు నటియించుచును వారవార తనకుఁ, దాన వారికి వారికి నైనయట్లు ... హర. 6. 103.

గీ. భ్రాంతి దన వల్పులంజియఁ బాయలేక, వ్రీడయించుక లేని చేబోడిబోజుఁగు .... కవిక. 4. 99.

గీ. బాఁతితనమున లఁజియఁ బాయలేక, వ్రీడయించుకలేక ... (చూ. చేబోడి. శ. ర.)

రగడ. మితిలేక పరఁగె రతిమెలవులును వలపువులును, నతివ లెంతయు మఱచి రలవులును సొలవులును. రాఘవ. 2. 6.

వలపు[2](లు) వి. (√ వలచు.) సువాసన.

చ. అలరుఁ బురంబునం దొగల నంతరదామరఁ బ్రాఁచిఁ గప్రపున్, వలపులు మీఱ ... పురాతన తీర్థకుండముల్ ... ఆము. 1. 71.

సీ. వలపులు గులుకు చెంగలువ క్రొవ్విరుల జేకులు గానరా నేస కొప్పు ముడిచి ... వరాహ. 3. 109.

క. ... చలికరువలి ను, న్నొలపమున విరియు పరుపపుఁ, దొలు మొగడల వలపు దెలుపు తోఁటల లోనన్ ... పారి. 5. 103.

ఆ. కంపు గబ్బు గవులు గందంబు వలపన గంధ మొప్పు .... ఆం. భా. 1. 106. మనుచ. 6. 31.

సీ. నులివాడు నాఁచు వల్లులగొం తొగర్చి తేఁబోల వల్పుగాలివే పోక యొఱఁగి ... ఆము. 2. 53.

వలపుల వింటివాఁడు = పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.

చ. వలపుల వింటివాని దళవాయి వసంతుని జోడుకోడె పాటుల బడకుండఁ గుండలి కుటుంబము నాఁకలిఁ దీర్చు చందనాచల గృహమేధి యొద్ద వడచల్లని చల్లనిగాడ్పు వీటఁ జెల్వలరతి శ్రాంతకాంతుల యలంతలు మానుచుఁ బ్రాణబంధుఁడై. రామా. 1. 151.

చ. వలపుల వింటివాని దళవాయి చకోర మనోరథంబు రే, వెలఁది మగండు పాల్కడలి వెన్న నిలింప గణాన్నరాశి చుక్కల దొర శూలి మౌళి మణి గల్వలవిందు తమంబుగొంగ చల్వలగని జింకతాలుపు కళానిధి తూర్పునఁ దోఁచె నత్తఱిన్. తె. శకుం. 2. 187.

వలపుఁగొల్పు స. క్రి. (వలపు[1] + కొల్పు.) మోహింపఁజేయు.

సీ. వ్రేఁతల వలపుఁ గొల్పెడు దిస్స మొలహత్తి గచ్చకాయల తిత్తి రచ్చసేయ .... ఘటికా. 1. 128.

వలపుకత్తియ విశే. (√ వలపు[1].) కామము గలది, కాముకి.

సీ. తోఁద్రోపులకును బోదురజెు యెఱుంగవా వలపుకత్తియలుంట కలువకంటి ... కా. వి. 5. 65.

వలపుకాఁడు విశే. (√ వలపు^{1}.) కాముకుఁడు, కామము గలవాఁడు. (శ. ర.)

వలపుకీలు వి. (వలపు^{1} + కీలు.) పోఁకముడి, నీవి.

గీ. ... అనుచుఁదగ బుజ్జగించి హస్తాంబుజమున, వలపుకీలు దెమల్చి భూవల్లభుండు. నైష. 7. 176.

వలపుటిక్కు వి. (√ ^{1}వలపు.) కళాస్థానము.

ఉ. అక్కలకంఠకంఠి తెలియంగని నప్పుడె ధిక్కరింపుచున్, జక్కెరఖాణ పుండురికి సాహిణి చాయల జంటదారి మేల్, చొక్కపు వాఁడి చెంగలువ సూరికటారినిఁ బోటు(వేటుపెం, పెక్కుఁగ నొక్కటన్ వలపుటిక్కువఁ బక్కున రేచియార్చి వన్, ఉ హరిశ్చ. 2. 56.

(వలపు టిక్కువ.) అపముద్రి.

వలపుదాల్పరి వి. (వలపు^{2} + తాల్పరి.) వాయువు.

సీ. బలితంపు వలపు దాల్పరి దిండిగమితావు గల దొరవాకిట నిలుచువాఁడ ... ప్రబంధ. 217 లో 5 పుట 76.

వలపుదేవర వి. (√ వలపు^{1} + దేవర.) వలరాజు, మన్మథుఁడు

చ. ... పాదిరి మీఁదికి మాటిమాటికిన్, దిరిగెడుఁదుమ్మెదల్ వలపుదేవర పచ్చల మేడయెక్కియ, చ్చెరువుగఁ దుంటవింట వడిఁ జిమ్మెడు కస్తురి యుండలోయనన్. యయా. 5. 56,

వలపుమోపరి వి. (వలపు^{2} + మోపరి.) గంధవహుఁడు, వాయువు.

సీ. వలపుమోపరి జియ్యవల మూల దయ్యంబు గుండుల తలకట్టు పండుదండి ... అచ్చ. రా. బాల. 8.

వలపురాయఁడు(లు) వి. (√ వలపు^{1}.) రతిపతి, మన్మథుఁడు.

గీ. చల్లులాడంగ నప్పుడు చదల నెగసి, మగుడు తెలినీటి తుంపరల్ దగియెఁజూడ, వారి నీరాటకును మెచ్చి వలపురాయఁడాని కురియించు పువ్వుల వానలనఁగ ... యయా. 3. 68. యయా 5. 112.

గీ. ఇటు చతుర్విధ దళము లుద్భటము గాఁగఁ బాయఁగాముని దళవాయి డాయ వలపురాయ లారామమున డిగ్గె రహివియోగి, సముదయ వనతతి పలాయనములు గాఁగ. ఉ. హరిశ్చ. 3. 13.

వలపులకొండ వి. (√ వలపు^{2}.) మలయ పర్వతము.

చ. వలపుల కొండడిగ్గి కుజవారములో వటు లుత్తరంబుగా, వెలువడి వేగనేఁగ వెడవిల్తుని కార్యముగాఁగ వచ్చుచోఁ, జిలువల కోటలంజిదిమి చేరు వనంబులగంటి దంతఁ దుమ్మెలు పొడకట్టె నీ శకునముల్ వితగాదుగదా మదానిలా. కృ. శకుం. 2. 207.

వలపులరాచజోదు వి. (√ వలపు^{1}.) మన్మథుఁడు.

చ. చెలంగి చెలంగి మానసముచిల్లులు వోవఁగ నేసె బాలికన్, వలపుల రాచజోదు ప్రసవంబుల పేరను గొర్వి కోలలన్ ... పి. శకుం. 3. 169.

వలపులరాజు వి. (√ వలపు) మన్మథుఁడు.

చ. వలపుల రాజు తూపులగు వారిరుహంబుల నొక్కయెత్తునన్, గెలుపుగొనంగఁ జాలు మృగనేత్ర యపాంగ నిరీక్షణద్యుతుల్ ...విక్ర. 6. 26.

చ. వలపులరాజు దండునకు వైచిన త్రోఁపు గుడారు నాఁగ వెన్నెల జలకంబుఁగాంచు రజనీ గజయానకు మోడ్పుదమ్మి గుబ్బల సమయాళి ముందెనెరిఁబట్టిన చందురు కావినా సముజ్జ్వల తరసాంధ్యరాగరుచి సంధిలె సౌమనసాధ్వ వీథికన్... రా. వి. 4. 40.

వలపులఱేఁడు వి (√ వలపు^{1} + ఱేఁడు) మన్మథుఁడు.

క. ... దేవర జాణయమీనుఖాన వలపుల ఱేఁడా... యయా. 5. 1.

వ. వలపుల ఱేని చివురుటరిగెల పొలుపు దెలుపు రత్నతాటంకంబుల ... ధర్మఖండము. 3. 173.

వలపులాఁడి విశే. (√ వలపు^{1}) కామముగలది, కాముకి.

గీ. దొరసి యొండొంటి నొరసి త్రిక్కులిసి మెలసి, యగణితస్ఫూర్తి మొగమున కెగయు నీదు, వలుదవలిగుబ్బచన్నులో వలపులాడి ... వరవ. 5. 118.

వలబాఱు అ. క్రి. (వలను + మీఱు) పార్శ్వమునకుఁ బాఱు.

ద్వి. చతురుఁడై యతఁడర్ధ చంద్రబాణమున, నితని విల్లటుద్రుంచె నేఁడు దూపులను, వక్షంబు నేయుచో వ్యాఘ్రముంబుఁ గన్న, ఋక్షంబు వల కాలు రీతిఁ దేరుడిగి... భార.విరా. 4. 73.పా.

వలభి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. కోణిక, మంజూరు. 2. ఇంటి నడికొప్పు. (హలా. ని.) 3. శిరోగృహము, చంద్రశాల. (విల్యమ్సు).

వలమానము సం. విశే. (అ. ఆ. అ.) 1. తిరుగుచున్నది. 2. చలించుచున్నది, కదలుచున్నది.

వలము విశే. 1. అధికము.

చ. పొలకయి గారవంబయిన పుత్రకుఁడొక్కఁడ యేల మాంసమున్ వలముగ మీరు నేను నగువారమె కామె ... హర. 2. 68.

ఉ. తమ్ములతావితానములఁ దావలమై వలమైన గాలితో, యమ్ముల కామతింపఁ జటు లాలసయై వనకేళిసేయఁగాఁ, దమ్ములతావి తానములఁ దావలమైవలమైన గాలితో, యమ్ముల కామతింపఁ జటులాలసయై వనకేళి సేయఁగన్. కృ. శకుం. 2. 165.

2. స్థూలము, లావైనది,

క. అరెలు వలములు దొడలును, దోరము బలు మెడయు .... దశకు. 9. 81.

క. ... నిడుదలగు తొడల బెడగున్, గడువలమగు నడుము గలుగు కలికిది బళిరా ... చంద్ర. వి. 1. 75. కళాశాస్త్రము. 1. 15.

వి. 1. స్థౌల్యము.

సీ. వ్రేలి వలంబున వ్రేలెడు మెడనూళ్లు జాలు వాముం జేతి అతులశ్రోళ్లు... రా. వి. 2. 44.

2. వైశాల్యము, విరివి.

గీ. ... ముప్పది యోజనముల, పొడువు పది యోజనమ్ముల నడిమివలము, గలుగునగ్గిరి తరు మృగావలులతోడ, ధరణితల సమానంబుగా ధరణిఁ గ్రుంగె ... భా. రా. సుం. 519.

వలమురి వి. (వలమ+మురి) దక్షిణావర్త శంఖము, శంఖము.

చ. విలసిత మౌక్తికంబులు సవిభ్రమ రేఖలునుక్కపాటిరాఁ, దలఁచి మహోద్ధతిన్మొరసి తన్మృదునాద విలాసకౌశలం, బలవడమిన్ ముడింగి గరమై తనలో వివరం బెఱింగియా, వలమురి దాఁ బ్రదక్షిణము వచ్చెనో యాసతి కంఠ లక్ష్మికిన్. వసు. 2. 43.

క. వలమురి జిగినగు మెడికలు, వల మురిపెముఁ జూపు చూపు వనజాతమునా, వలమురి యించు మొగముకై, వలమురి విహసించు వేణి వనితకుఁదనరున్ ... చంద్రా. 4. 144.

క. అందంబున వల వలమురి, చిందంబు ముకుందుఁ డర్థిఁ జేఁబట్టినదా, నిందగ నెఱుఁగము ... విప్ర. 2. 42.

వలమురికేలుపు వి. (వలమురి+కేలువు) శంఖమును ధరించినవాఁడు, విష్ణువు.

చ. వలమురి కేలుపింక నిటవచ్చుట మానుము మచ్చికంటినా, నిలిచి ... పాండు. 5. 133.

క. వలమురి దాలుపు దొరయా, వలఁబిలువఁగ నీలవలదు వలదని పెనఁగన్, జెలికత్తె గదిమి నీకిటు, వలెఁగూడదటంచుఁ దలుపు వడిగాఁ దీసెన్ ... మృ. వి. 3. 35.

సీ. గట్టురా విల్లును కడలిబత్తలికయు వలమురి దాలుపు వాడి తూపు ... రామలిం. 1.

వలమూఁపు వి. (వల^3+మూఁపు) కుడిమూఁపు.

ఉ. నీవలమూఁపు లావు మునునేల వహించిన నాగ కూర్మగో, త్రావని భృద్దిశాకరుల కారయ నూటట పట్టుగాదె ... భార. విరా. 2. 193.

గీ. కలఁచి కబళించి కడువడి బలిమి మించి, గెలిచి యార్వీటి వేంకట క్షితిపు తిర్మ, లేంద్రు వల మూఁపునను నిల్పి యురవు కొనియె, రాజ నుతు లొప్ప ధరణీ వరాహమూర్తి .... రామ. 387.

వలయపుఁగత్తి మి. వి. (వలయము+కత్తి) చక్రాయుధము.

ద్వి. వలమురి నెఱవాఁడి వలయపుఁగత్తి, బలసి చూపట్టెడు పాణి యుగ్మమును ...ద్వి. పరమ. 2. 94. పా.

వలయము సం. వి. అ. పుం. న.

1. కడియము, హస్తపాదకటకము, మురుగు, అందె. మొ. 2. చుట్టు. 3. స్త్రీలనడికట్టు; ఒడ్డాణము. 4. (సమాసాంతమున) మండ

లము, గుండ్రముగా నుండు వస్తువు. 5. ఆవరణము, కంచె; ప్రహరి.

పుం. 1. శాఖ, కొమ్మ 2. గొంతుకపొప్పి.

వలయించే న. క్రి. (√ వలయు²) వలయాకారముగఁ ద్రిప్పు, చుట్టు త్రిప్పు, త్రిప్పు.

సీ. వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి ప్రకటించి తేవచూపి .... పి. శకుం. 1. 112.

క. ఏలాగున వలయించెదో, యేలాగున నీల విభుని నెలయించెదొ .... చంద్ర. వి. 3. 80.

వలయితము నం. విశ. (అ. ఆ. అ.) 1. చుట్టు వాఱు కొనఁబడినది.2. గిర గిర వేగముగ చుట్టును ద్రిప్పఁబడినది.3. మెలివేయఁ బడినది.

వలయు¹ అ. క్రి. (ఇది అసంపూర్ణ క్రియ.దీనికి భూతార్థక ప్రథమ పురుషైక వచన బహువచనములందును తద్ధర్మార్థక ప్రథమ పురుషైక వచనమునందును వ్యతిరేకార్థమునందును క్త్వార్థమునందును భూతతద్ధర్మార్థక విశేషణముగాను టవర్ణకాంతముగాను ప్రయోగములు గానవచ్చుచున్నవి. వ్యతిరేకమున వలదు వలవదు అని రూపద్వయము కన్పట్టుచున్నది. ఇంకను విశేషములు ప్రయోగానుసారముగా గ్రహించునది.)

1. ఆవశ్యకమగు

గీ. ధర్మమార్గ ముల్లంఘింపఁదగదుగాన, వలసె నిష్కృతి కులమెల్ల వెలసె నీ క,తమున సుర ముని పితృతర్పణములు సేయు, మరిగి బాహుదా పుణ్యతోయముల ననఘ. భార. శాం. 1. 166.

గీ. ... భోగమనుభవించు, నెడమ బహిరంతరరులపై దృష్టివలయు... ఆము. 4. 241.

గీ. వలని సిగ్గున వెఱపునఁ గలసి మెలసి, యుండ కుంటకు మాటోటు లోర్వఁగలరె ... కాశీ. 3. 62.

క. ... అన్నరు వత్యద్భుత విక్రమ, పరిణతి నూడఁగనుదోయి పది వేల్వలయున్ ... భార. కర్ణ. 2. 283.

ఉ. ... మున్ను నిన్నెఱుఁగ నా వలదా జను నీ వెఱుంగఁగన్ ... భార. శాం. 4. 396.

గీ. వలదు కుక్కల విడువంగ వలవ దేయ, వడిచి మొలపిడియమ్మునఁ గొడువవచ్చున్. మనుచ. 4. 20.

గీ. పెండ్లికని పిలవఁబంచినఁ బ్రియముతోడ, నేఁగుదెంచితి మిన్నాళ్లు సెల్ల యొప్పి,దములఁ జూచితి మియ్యెడఁ దడవుగాఁగ, నిలువఁ దీరదు పోయి రావలయుమాకు. భార. ఉద్యో. 1. 42.

ఆ. వలయు పదవియందు నిలిచి సామ్రాజ్యమంతయును జక్కఁబెట్టి నయమువిక్ర, మంబు నడపునంత మానిసివై యుండి, కుచ్చితంపు బ్రదుకు కోరఁ దగునె ... భార. విరా. 1. 282.

ఉ. ... ఎల్ల వాఁడుందనవారిఁ ద్రోణునికడున్ రథసంబువఁ గూడి నార్తకున్, ముందఱఁబోయి గోధనము ముట్టుకొనన్ వలయున్ మహోగ్రతన్ ... భార. విరా. 3. 126.

గీ. ... పరువములు తద్రిపుల రాయబారు లెదుటఁ బలుకకుము సంధియొక వేళ వలసియుండు ... ఆము. 4. 267.

క. ఈరీతినుండ మచ్చిక, దేరన్వలసినవి యెల్లఁ దెప్పించుటకై వారసతులు బొజుఁగులతోఁ, బోరామి యొనర్పఁ బనుల పొంగలి వచ్చెన్. భార. ఆది. (4.176) శుక. 2. 562.

క. ఈ రెండు ప్రకారంబుల, వారలకును మమత విడువ వలయుట సరి... భార. శాం. 5. 98.

క. జముఁడైన వచ్చి వానిని, దమియింపఁగ లేమి నిశ్చితంబేమి యుపా,యము గలదొ కముఁడు మీ భావము నందిటఁ బ్రజలు మీకు వలసిర యేనిఁ హరి పూ. 6. 126

ఆ. ఎల్లవారు నెఱుఁగ నొల్లనిధర్మువు, బేల నీకుఁ జెప్ప నేలవలసె ... భార. సభా. 2. 228.

గీ. ఏమిరా వాసుదేవుఁడ నేన యనుచుఁ, జెప్పికొన వచ్చునేయింకఁ జెవుమ బాకు, నిన్ను గన్నప్డ చక్రాగ్ని నీఱుసేయ,వచ్చు మూదలించుటకింత వలసెఁ జేయ. హరి. ఉ. 6. 217,

2. తప్పనిదియగు.

క. వీరెవ్వరయ్య ద్రుపద మహారాజులె యిట్లు కృపణులయి పట్టువడన్, వీరికి వలసెనె యహహ మహా,రాజ్య మదాంధకార మదికానె కొకో. భార. ఆది 6. 89

వ. ... తక్షకుండను దుష్టోరగంబు సేసిన విఘ్నంబున నింతమసల వలసె వినుఁడు... భార. ఆది. 1. 117.

పడవలయు = పడుట తప్పనిదియగు.

గీ. ... వెలిచి తాత, విడిచి నా పుత్రులందఱు విఱిగి యడవి, గలిసిరో కో యాతనికిఁ బడవలసె నకట ... భార. భీష్మ. 1. 58.

సీ. ... అనయముఁ బ్రతి ...

ఆ. కోటిలేని నాదు కొమరున కిప్పాటు, వలసెనకట యిది యవార్యమనుచు, వేఁగు వాని చావు విని యంతజిష్ణుండు, ఖండితారిపంక్తికంథరుండు రాఘ. 4. 148.

చంపవలయుట = చంప సంభవించుట.

ఆ. సురనదీ సుతుఁడు పరలోకగతి నిరీక్షించుటకును దాను గృతకవృత్తిఁ, జంపవలయుటకును సవిషాదమానసుం, డగుచు నిట్టులనియె నచ్యుతునకు. భార. భీష్మ. 3. 104.

చ. అమరహితంబుఁ గోరియ సురాంగముల న్విదళించునట్టి నూకమరులఁ ద్రుంపఁగా వలసె నక్కట నేఁడని సిగ్గుజెందు చందమున ... పారి 5. 7.

3. విహితమగు = విధియగు.

క. ఇనుఁ డస్తమింపఁ బోయిన, వనఘా బోధింప వలసె ... భార. ఆది. 2. 159.

క. వినుమలసుండును గర్వియు, ననర్థ భాషియును మత్సరాభిధుఁడుఁ గ్రోధనుఁడును గావలవదు ... భార. శాం. 5. 454.

(ఇట నిషిద్ధము.)

గీ. ఎల్లవారలఁ బిలిచి మీరే సుకృతను, నాచరింపఁగవలదు నా నాధ్వరముల, తెరువుపోకుడు ... హరి. పూ. 1. 98.

ఆ. కొడుకుఁబోలె నరయ గురుఁ బోలెఁగొలువంగ, నగ్నిఁ బోలె నిష్ఠనర్చితుఁడుగఁ, జేయవలయు విప్రుఁ జెప్పెర వేదసంవాద మేకబుద్ధి నాదరింపు. భార. అను. 1. 160

క. పితృసంకల్పము సేయఁగ, సుతులకవశ్యమును వలయు ... భార. సభా, 1. 93.

ఆ ... గంగ నాడవచ్చి నీవు, వలవదనిన నుడుగువారముగాము నీ, విఘ్న వచనములకు వెఱతుమెట్లు .. భార. ఆది. 7. 41.

శా. ... యత్కించి ద్ధృతియులేక విఘ్నసహితుం గీర్తించుచున్నాఁడు వర్ణించుం జెప్పినమానం డంగమున ... భాగ. 7. 187.

4. యుక్తమగు, తగు, అర్హమగు.

క. వెలయ విధిదృష్ట నయమున, వలయుఁ బరాక్రమము సేయ వసుధేశ్వర యగ్గలమగు బుద్ధియుఁ గడఁకయుఁ గల పురుషుల కిది యచూవె కర్తవ్యమిలన్ ... భార. సభా 1. 180.

గీ. ... వందవీయులు చెనకంగ వలదు వారి ... కాశీ. 3. 157.

వలయువాఁడు = తగినవాఁడు.

క. గోవులకు మేలుచేసిన, యావేలుపు గొల్లవారి యర్చనలకు నెచ్చోవలయువాఁడు గావున, దేవేంద్రునిఁ గొలుతు మేము దృఢతరభక్తిన్. . హరి. పూ. 7. 126.

గీ. .... చెలిమి గలదానిపైఁ దలఁపు మాన, వలదు సుమి మంచి పనసపండుల మెసంగు, జాణలకు మావి పండులు చవియ కావె. నీలా. 2. 31.

చ. బవరము సేయుచుండియును భాషణముల్దగఁ బల్కుచుండగా, నవినయ వృత్తిమై వలవదాయుధ మార్చుటఁ దాఁకి పడ్డగై,దువు వడినం దొలంగినను ... భార. భీష్మ. 1. 148.

చ. ... పస్తులన్, వవరఁగ వేడ్కయయ్యెడివో వల్దిటువంటి కుబుద్ధు లివ్వనంబునఁ గొనమేవు నీళ్లుఁ గలవో పతిమన్నన నీకుఁ జాలదో ... వేం. పంచ. 4. 519.

5. ఇష్టమగు.

చ. .. వీనిలోననీ, వలసిన వస్తువుల్ గొను ధ్రువంబుగ నిచ్చెద నీకు నావుడున్ ... భార. ఆది. 5. 200.

"నీవలసిన" అనుచో ప్రౌ. వ్యా. కార. 15 సూత్రమున నీ శబ్దమునకుఁ గర్త్రర్థము యొక్క విభక్తియు 16 సూత్రమున లోపము నగు.

క. కుఱుపుఁడు కట్టుఁడు నైకొమఁ డడుగుఁడు మీ
వలయునట్టి యర్థములర్థుల్, కడమ యొకిం
తయు వలదని, యెడపక ఘోషింపఁ బనిచె
నెల్లెడ నెలమిన్ ... హరి. ఉ. 3. 170.

క. మావలికివట్టి వన్నియు, నా పుత్రునియందు
వలదు వరవరధర్మ, వ్యాపారము మనుమనియం,
దాపాదింపుదురు కానియని పలుకుటయుఁ.
వి. పు. 6. 185.

గీ. పట్టియే దర్శనంబైనఁ బ్రతిథకలిమి, వలసినట్లు
వక్కాణింప వచ్చియుండు ... నైష. 7. 73.

6. సంభవించు, తటస్థించు.

ఆ. ... అట్టి తెట్టవిన్ని, దినములిట్లు దొడరి పెనఁ
గియు నీచేత, నేఁడు వినఁగ వలనె నేఁడివలుకు...
భార. భీష్మ. 3. 177.

గీ. అప్పుడొక చారుఁడేతెంచి యసురనాథ, నీకు
జయపెట్టుచున్నారు నిఖిలజములు, కొదవ
వలదెందు ... దశ. 5. 30.

గీ. ... అవఘ, పవిత్ర మదయాప్తమయముల
కయన మెగ్గు, నిట్లు గూర్చుండు నెడమేలు
నెపుడు వలయు ... మార్క. 3. 236.

7. పుట్టు, కలుగు.

ద్వి. పొలఁతుక నీతోడి భోగేచ్ఛనాకు, వలయుటఁ
దలపోసి వచ్చితి ననిన ... రం. రా. బాల.
50. పా. 12. పం.

గీ. ద్వాదశ క్షేత్ర శివలింగ దర్శనంబు, మొదలఁ
జేయంగ వలయుట ముఖ్యపక్ష, మావలీఁదగు...
భీమ. 3. 69.

(చేయంగ వలయుట=చేయఁగోరుట.)

సీ. .... న,హల్య ప్రాణేశుఁ డహల్య కల్యన్నంబు
వలసినవారికి వలసినంత, ఘృతసూప ఫలదధి
క్షీరయుక్తంబుగాఁ దలఁచినప్పుడె పెట్టె...
వరాహ. 10. 33.

వ. నీవు మమ్ము వలసినవాఁడ వగుదేని యివ్వి
ధంబున కియ్యకొమ్మనిరి ... హరి. పూ.
7. 212.

వలయు² అ. క్రి. (√ సం. వల్.) చుట్టితిరుగు.

క. విడివడి జల మధ్యమునకుఁ, కడువేగమ కమఠ
మేగ గ్రక్కున లోక్కం, బడెనెలుక వాని
బోడఁగని, వడిగాకము నెగసె మృగము
వలయం బాతెన్. వేం. పంచ. 2. 285.
(క. ర. పా.)

"మృగముఁ బాతెన్ దవులన్" (వా. రా.శా.పా.)

వలరసము మి. వి. (వలపు+రసము) మోహము.

చ. ... రాగులన్, వలరసమందఁ బ్రోదితులు
వందఁగ వల్మదమంద వచ్చె ... కు. సం.
6. 789.

సీ ... ఆ, తరుణి వలరసంబు దళమిపైఁబడమన్న,
నెఱి వెఱింగి కూడ నేరకేల, లేలనైతి ...
కు. సం. 6. 819.

వలరాకటారి (వలపు¹+రాచే+కటారి) వి. మన్మ
థుని కత్తి.

చ. ... కేవలము తుటారి కారియని వాఁడి కడున్
వలరాకటారికిన్ ... చంద్రా. 4. 183.

వలరాచేపని వి. (వలపు¹+రాచే+పని) గ్రామ్య
ధర్మము; సురతము, మైథునము.

క. చెలువున వృషపర్వుండను, బలియుని గారావుఁ
బట్టి పపిబిడ్డసుమీ, వలరాచపనులు వెలిగాఁ, గల
గిన సొంపులను వడపఁగాఁదగు దీనిన్. యయా.
4. 148.

సీ. తలిరుఁ గాయపు ముద్దుఁ జెలువలఁ గమిగీఁటి
వలరాచ పనులకు వలసి పిలుచు ... నీలా.
1. 76.

వలరాచేరాచేవాఁడు వి. (వలపు¹+రాచే+రాచే+
వాఁడు.) మన్మథుఁ డనెడు క్షత్రియుఁడు.

సీ. వలరాచ రాచవాఁడలికాతు కమువెచ్చుఁ గరఁ
గిన యల కనికరపు చోటు ... మను.చ.2. 9.

వలరాచేలచ్చి (వలపు+రాచే+లచ్చి) వి. మన్మథ
లక్ష్మి.

సీ. + బిలువ కన్నియలతోఁ జెలిమిగావింపఁగా
వచ్చిన వలరాచ లచ్చియనఁగ ... యయా.
3.41.

వలరాచేవాఁడు వి. (వలపు+రాచవాఁడు) మన్మ
థుఁడు.

సీ సికగార మమరంగఁ జిలిలి చేయించిన వలరాచ
వాని పూములుకు లనఁగ ... యయా. 1.81.

వలరాజు మి. వి. (వలపు+రాజు) మన్మథుఁడు.

గీ. రాజశుద్ధాంత భామినీ రత్నరాజి, దీముగ్గావించి
వలరాజ ధీశునేసె ... నైష. 3. 92.

క. వలరాజు మూలబలమగు, నళిశుక పికములకుఁ జైత్రుఁ డభిమత భోజ్యం,బులఁ గూర్చె ... విక్ర. 5. 4.

వలరాజుడాగులు = మన్మథాంకములు
విక్ర. 8. 7.

వలరాటెక్కెము (వలపు[1]+రాచే+టెక్కెము) వి. మన్మథుని ధ్వజము.
మ. వలరా టెక్కెపు మీనమో సురలఁ ద్రోవ న్మించు మీనంబవో .... దశా. 1. 156.

వలరాయఁడు[1](లు) వి. (వలపు[1]+రాయఁడు) మన్మథుఁడు.
క. ... ఱేఁడు రెండవ, వలరాయనిపగిది వచ్చి వాకిట దిగియెన్ ... యయా. 4. 102.
క. వలదాశుగశిఖకీలల, వలదాశుగ తిన్నిగుడ్వ వల రాయఁడ ... వసు. 4. 88.
ఉ. అంగన యంగరాజ్యమున హస్తయుగా వర కాంతరంబునం,దుం గోమరొందు చారు కుచ దుర్గములన్, వలరాయ లాక్రమిం,చం గది యించు గాంతిజిగి నంచపు నిచ్చెన మెట్లలీలఁ జూ,డం గనుపట్టె నమ్మరె మిటారి వళీతతి మోహనాకృతిన్ ... ఉ. హరిశ్చ. 3. 64.

వలరాయఁడు[2]. వి (వల[1]+రాయఁడు) జాలరి, బెస్త.
చ. ... క్రమ్మఱఁ గూడఁ బాలు మో,హన గుణ శక్తి నివ్వటిలు నవ్వలరాయని పేర్చు పెంపు నన్ ... వసు. 3. 51.
(మన్మథుఁడని రెండవ యర్థము.)

వలతెక్క వి. (వలను+తెక్క) కుడితెక్క.
సీ. గవని వెల్పట తెరికయుఁబోతు వలగొనె వల తెక్క నూపెఁ జేవలఁతిఁ జెమరు.... పి. శకుం. 1. 132.

వలఱేఁడు వి. (వలపు[1]+ఱేఁడు) మన్మథుఁడు.
గీ. కినిసి వలఱేఁడు దండెత్తఁ గేతువగుట, మీన మిలఁ దోఁచు టుచితంబ ... ఆము. 5. 98.
. మేలి వెలిదమ్మిరేకుల నేలఁ జాలు, కన్నుఁ గవ ఫాని వలఱేనిఁ గన్నవాని, వన్నియల కెల్ల మిన్నయై యున్నవానిఁ, గాంచి యిట్లని య గ్గింపఁగడఁగి రపుడు ... అ. రా. బాల. 62.

వలవంక వి. (వల[3]+వంక) కుడిదిక్కు, కుడివైపు.
గీ. ఆర్చి యెడవంక పార్శ్వకి యడ్డగింప, వాసు దేవుండు వలవంక వచ్చియురము, వ్రేయ నవ్వీరుఁ డచ్చోట వ్రేసెఁ దత్త,ఱించి పౌం డ్రుఁడు ధర మోఁకటిల్లఁ బడియె. ఉ. హరి. 3. 65.

వలవంత వి. (వలపు[1]+వంత.) 1. మన్మథ వ్యథ.
గీ. ... అంత, కంత కగ్గలమగు వలవంతఁ దూల, పోయెఁ బావకుఁ డేమి సెప్పుదు నరేంద్ర ... భార. అను. 1. 48.
సీ. ఎలమి ముఖాంభోజ మలరు నొక్కొక మాటు వలవంత నప్పుడ వందికందు ... కు. సం. 5. 539.
శా. ... కోమలి యోర్వలేక వలవంతం బద్మినీ జాతికిం, గీడానుగ్రశిఖామణిం బలికె నతీతాము లాపంబులన్ .... వసు. 4. 26.
2. చింత. వ్యథ.
ఉ. .... ఆవలవైరిఁ బల్కు నచలాగ్రణిమామ క శోక వార్ధికిన్, నావ లతాంగి నద్ధిరశనా వల యేశ్వరు కేలఁ గూర్చెదే, నావలవంతఁ దీర్చెద ... వసు. 5. 26.
సీ. కదలి యహంకారగతివశంబునఁ జాల వివశుఁడై బోధకు విపరియైన, వానికి నీరీతి వలవంత కర్మ ప్రచారంబులను మీఁదఁ జిక్కవైన. భాగ. 6. 232.
ఉ. ... ధరణీతల మంతయు భారఁబోసిప, ల్వం తలఁ జెందువేళ ... 3. 32. ప్రా. వి.
సీ. చిలువపోగులను ప్రేల్చువులఁ గీలవచేసి వల రాచ నీలు మైఁ గలయ వలఁది ... హర. 5. 55.
3. మాయ, మోసము.
మ. ... ఈ, వలవంతల్ పచరింపనేల కుహనావైసారిణ గ్రామణీ .... దశా. 1. 156.

వలవంతతనము వి. (వలవంత+తనము. స్వార్థమున) మన్మథవ్యథ.
తరు. ... ఇంత వలవంతతన మాఁడువారికిఁ దగునె ... కు. సం. 6. 678.

వల్లవల వి. 1. ఏడ్పుటయం దగు ననుకరణము.

క. కలకంఠకంఠి మదిలోఁ, బలి దుఃఖం బాపలేక బాష్పజలంబుల్, జలజలజల ప్రవహింపఁగ, వలవల నత్తఱి నమ్రవక్త్రాంబుజయై.
వ. ... ఏడ్చుచున్న నవ్వధూరత్నంబుఁ గాంచి .... నిరం. 2. 61. 62.

2. కన్నీరు మొ. కారుట యందగు ననుకరణము.
చ. వలవలఁ గన్నులం దొఱఁగు బాష్పకణంబులతో రఘూత్తముం, బలువుఱుఁ జూచుచున్ నిలిచి పంచితివే రఘురామచంద్ర మా, స్థలముల కంచు మూఢుల విధంబున నేడ్చుచుఁ బోయి రెంతయున్. ఉ. రా. 5. 308.
సీ. తళుకునిద్దంపుటద్దపుమోము కళ దప్పె వలవల కన్నీరు వడువకమ్మ ... అని. 2. 66.

3. వళావళి యందగు ననుకరణము.
చ. ... చలిగాలి వ్రాలితో, య్యలి నలయించెఁ జిల్కల గయాళివిగాక నవాళి నీవుమన్, వలవల మన్వళావళి నవాళి దువాళిగ మేళవింతురే. లక్ష్మవి. 4. 78.

4. వ్రాలుట యందగు ననుకరణము.
చ. ... నేలపై, వలవల వ్రాలెఁ గ్గలెడలి వ్రాలిన పుత్తడి బొమ్మకైవడిన్ ... భాగ. 10. ఉ. 238. (క. ర, పా.)
("వలవటి" అని ముద్రి. పా.)

వలవలన విశే. వదలినది, విశ్లథము.
సీ. జలధరప్రకరంబు వలవలనై తోచె వెలరారి దిక్కులు విశదమయ్యె ... పద్మ. 9. 226.
చ. పలుకని మోముఁ దొట్రుపడు పాదములున్ వగరంపు టూర్పులున్, వలవలనైన దంతములు వంగినమేను వణంకుమస్తమున్, నిలుపఁగరాని యుక్కినయు వెమ్మెయి నెక్కొను దప్పి వెంపుఁ జే, వెలుఁగునఁ జూచుచూపుఁగల వృద్ధమహీసురుఁ డమ్మహీశ్వరున్.
వ. కాంచి ... విక్ర. 2. 155.

వలవాఁడు విశే. (√ వల[1]) వాగురికుఁడు, ఉచ్చు లొగ్గువాఁడు.
గీ. వాగురిక సంజ్ఞయవు వలవాఁడవంగ ... అం. భా. 2. 286.

వలస వి. (సం. పరదేశః.)
1. రాజోపద్రవాదులచే స్వదేశము విడిచి పరదేశమునందు నివసించుట.
చ. ... అవార్యతమిస్రము నేఁడు తత్పురిన్, విలసితకర్మహార్మ్యరుచి వేములు నల్గడపారి వెల్లఁగా, వలనలు సేయఁగాఁ దొడఁగె వారకతద్ఘనగహ్వరంబులన్. తపతీ. 1. 47.
గీ. అష్టమహిషులపై పదియాఱువేల, సతులతో నీకు వలస కెచ్చటి కరిగెదు ... సిం. నార. 11.
సీ. ఉదయగిరి మీఁదఁ గోపురం బుండి నిగుడు, నహితరవి రశ్మిచే బద్ధుఁడగుచుఁ దోడి, బలగమైనట్టి చుక్కలవలస త్రోవఁజూప నేతెంచెనన వేఁగుఁజుక్క వొడిచె. మనుచ. 3. 54.
గీ. వలసయవఁ బ్రవాసాఖ్యగా వఱలు .... అం. భా. 2. 223.
2. రాజోపద్రవాదులచే దేశము విడిచి పరదేశమునకుఁ బోయిన ప్రజ.
ఆ. వలస బెదర నృపతి కలఁగక ప్రజ్ఞవగ, లార్పఁ బనిచి ... ఆము. 3. 27.

వలసవచ్చు = శత్రుభయమున స్వదేశము విడిచి వచ్చు.
సీ. ఏను లతాంగులవృత్తాంత మెఱుఁగుదు వినుమందరాచలంబునకు నికట, మునను్న పాటలంబను పురంబున వేలుపులకు నాతంకించి వలస వచ్చి, గీ. నిలిచి యెప్పుడు నీదురాకలకు నెదురు, చూచు హేతి ప్రహేతుల సుతలు ... వరాహ. 3. 131.
జ : వలసపాటు, వలసపోవు, వలసలుచేయు, వలసలుతీయు, వలసల్పాగు, వలసరి.

వలసపాటు వి. (√ వలస) వలసపోవుట.
గీ. ఓడి గంధర్వులూడనిఁ బాడి రచ్చరలకుఁ జెలులుప్పతిలి మహారాజికులకుఁ, గలిగెఁ దలగంపదింపని వలసపాటు, రాక్షసులు సేయురాయిడి రఘువరేణ్య ... ఉ. రా. 1. 285.

వలస(లు)పోవు అ. క్రి. రాజోపద్రవాదులచే దేశము విడిచి పరదేశమునకుఁ బోవు.
వ. ... ఉభయస్యందనతురగ ఖురక్షతరథనేమి ఘట్టనసముద్ధూతంబగు రేణుపటలంబు రాయిడి కోర్వక పుడమి మింటికి వలసపోవు చందంబున వెగసి ... భా. రా. యు. 2. 25.

చ. అలఘుబల ప్రతాపయుతుఁడై యతఁ
డమ్మెయి వచ్చు దండు వార్తలు వినుచుం
దదగ్రగదిశ రాజులుగొందఱుము క్తమార్గులై, వల
సలుపోవు వారుఁ దగు వస్తువు లప్పన పంపు
వారుఁ గేవల వినయంబుతోఁ గొలుచు
వారును నైరి యథోచితస్థితిన్. కళా. 8. 46.

గీ. జలజవని నుండి తుమ్మెద వలసఁ బోయెఁ గువ
లయవనీదళాంతరగుహాలు చేర ... ఘటికా.
2. 140.

వలసలుచేయు అ. క్రి. (వలసలు+చేయు) సంచ
రించు, పోవు, గమించు.

వ. ... ఉపరి లోకంబుల వలసలుచేసి మరలి తమ
తమ యగారంబులం జేరు వారి నాలోకిం
చుచు... దశా. 1. 261.

వలసలుతీయు అ. క్రి. (వలసలు+తీయు) రాజో
పద్రవాదులచే దేశము విడిచి పరదేశమునకుఁ
బోవు, వలసపోవు.

చ. ఎలనగ వంకురింప ముని యిట్లను రావణ
యింక నేమి విం,తలు వివరింతు నీవిజయ
ధాటికిఖిలి యూర్ధ్వలోకముల్, వలసలు దీయ
సాగె బలవంతుఁడ వన్నను నీవెకాక నీ,కిల
నొకరుండు సాటిగలఁడే యన దెట్టుగఁ గేరి
నవ్వుచున్. ఉ. రా. 5. 199.

వలసల్సాగు అ. క్రి. (వలసలు+సాగు) రాజోపద్ర
వాదులచే దేశము విడిచి పాటిపోవు.

మ. అనుచుం గాలకరాళ కాలహార ఫాలాక్షిల కీలా
కులా, కనిలీలాపరిలోల శూలము భుజాస్థానిం
జెలంగ న్మహా,ఖిలలోకంబుల వారు సూచి
వలసల్ సాగం దపోవాసు లొ,య్యనఁ గేల్మో
డ్చఁగ ... దశా. 4. 99.

వలసరి విశే. (వలస+అరి^{3}) వలసపోవువాఁడు, వలస
పోవునది.

క. చెలువా పిలువక ముందట, వలసరి మా యింటి
కేల వచ్చితి చెపుమా, పిలువని పేరంటము పని,
గలవారునుబోలి సిగ్గు గాదే రాఁగన్ ... వీర.
1. 139.

వలాసకము నం. వి. అ. పుం. 1. కోకిల. 2. కప్ప,
భేకము.

వళాహకము=బలాహకము నం. వి. అ. పుం.

వలి వి. 1. శైత్యము, చల్లందనము.

వ. ... వలిమించుగ్రమ్మంచు పొదులీఁదియాఁది.
మనుచ. 3. 28.

చ. చెలిమల మున్ను మేరుతనుజాతయవం దగు
మేని తెక్కు చ,న్నుల వలినిక్కునుం గల మనో
రమఁ జేకొని కాంచె ... చంపూరా. 3. 3.

సీ. వలిదేరు పన్నీరు వంకల వంకల గాలితేజీల
నిల్కడల కడల ... సారంగ. 3. 232.

2. చలి.

చ. వలికయి విల్లువంకఁగని వ్రాసెడి యొక్కటి
లెక్కయక్కునం, దలయిడి రెంటి లెక్క యిడి
నాఁడు ముడించిన కాళ్ళసొంపుచే, నిలిపెడు
మూటిలెక్కబలి నిద్దురపోవుచు లెక్క మావఁ డీ,
బలకరపుందవు ల్గలిగి బక్క నియోగియటంద్రు
తద్భటుల్. రా. వి 2. 71.

చ. వలియును మంచు నెండయును వానయు
గాలియుఁ జేరనీని బ,ల్కలుగటు చేయఁబంచి
యదిగన్నడ కుండఁగఁ బుట్టలుంబొదల్, బలు
వుగ సంఘటింపుఁడని పల్కి నిజాకృతి డించి
చొచ్చియం, దలయుచున్న వాఁడిపుడు
వావృగుఁ దూసరవెల్లిరూపునన్. ఉ రా.
6. 366.

3. కంపము, వణఁకుట.

క. చలిగాడ్పుల మునురుల మెయి, వలిగొని ధాత్రీ
పురంధ్రి వలిఁ బచ్చని కం,బలిఁ గవిసి కొన్న విధ
మునఁ, బొలుపునఁ జిప్పరలు గలిసె భూతల
మెల్లన్ ... కు. సం. 6. 757.

క. కని వలిగని దొరలదొరల, నమవమగతి నను
ప మదముఁ డాలోపాలోఁ, అననున్న వారిఁ
గమఁగొని, మినుకెవయన్ బొగరు మేన మేనక
వలికెౌ ... చంద్రాంగ. 3. 80.

4. చలిగాలి.

క. విసవిస నెప్పుడు నుడుగక, విసరెడి వలిచేత
వడఁకు విడువక ... భాగ. 10. ఉ. 11.

సీ. సౌధవీథికలలోఁ జరియించు పుష్పకోమల లేడ
మల లేడఁ దలిరుబోఁడి, చీనచీనాంబర శ్రీఁ
జెందు బాలికావలు లేడ వలు లేడ వామన
యన ... నరస. 5. 145.

5. గాలి, వాయువు.

గీ. మొవయువలిపిల్లలా పుల్లమునకుగాని, బొల్లి
నెమ్మోము దవరారు పుల్గురేవి ... ప్రబంధ.
802. 107.

వలి=శైత్యము. (ప్రసిద్ధము)
కాని యీ ప్రయోగమునఁ గాలి, యనునర్థమున
మపయోగింపఁబడినది.

ద్వి. వలివేగమున వచ్చి వచ్చి యెంతేని ... బస.
పు. 5. 205. పం.

ద్వి. వలివేగమున నవివారితవృత్తి ... బస. పు.
4. 121. పం.

6. వడి, వేగము.

ద్వి. నలిన శక్త్యాలోకనాచ్చైవ యనఁగ, వలిఁ
బదార్థానిహావర్జయేత్తవఁగ ... పండితా. పర్వ.
337.

విశే. 1. శీతము, చల్లనిది.

గీ. అల్లవలిగాలి యుల్లంబు దల్లడిల్ల, బహువన
ప్రసవోదిత పరిమళంబు, లలమి తెచ్చి పైఁ
బొలసి ... భా. రా. అర. 2. 426.

చ. పొలుపుగ నందుఁ జెండ్లివడుపుల్ వడుపున్
వలివాలి తెమ్మెరల్ ... విజ. 1. 78.

సీ. పుడుకు ట్రూమ్వలిశావి పువ్వుతేనియ ...
లాను ... నీలా. 2. 76.

సీ. పెంపార వలిజిలిబిలిపాటఁ బాడుచు నింపుగా
వీణ వాయింపవేమి ... రసి. 4. 21.

(ఇట "మనోహరమైన" యని యర్థము.)

2. గుండ్రనిది, వర్తులము.

సీ. వలిపకంచెలలోని వలిచనుంగవ మించి జక్కవ క
వఠంగి సంభ్రమింప ... విక్ర. 2. 89.

సీ. వలిజక్కువల పెక్కువలు దక్కువగ నిక్క
చనుదోయి కొకవింత చాయదోఁచె పారి.
1. 59.

సీ. గురుగోత్ర తటములు గోరాడ నునుమొక్క
వోయిన వలిగొమ్ము దోయిమెఱయ, ఘన
మేఘ తటములు గాల్ ద్రవ్వ కొమ్మెఱుఁగుల
పన మానిన గొరజలొప్పు ... హరి. ఉ. 7. 79.

8. గొప్పది. (గ్రా. ని.) (చూ. వలితనము.)

జ : వలిగట్టు, వలిగుబ్బలి, వలిగొను, వలిచంద్ర,
వలిచుట్టు, వలితనము, వలిపని, వలిపిరి, వలిపిరి
గొట్టు, వలిమల, వలిమిన్న, వలిమిరి, వలిమెట్టు,
వలిమొలక, వలివెలుఁగు.

వలి సం. వి ఇ. ఈ స్త్రీ. 1. ముదిమిచేఁ జర్మముపై
నేర్పడు ముడుత. 2. స్త్రీల కడుపుమీఁది
ముడుత. 3. ఇంటికప్పుయొక్క వెనుబద్ద.
4. సుగంధి తైలముతో శరీరముపై గీసినగీఁత.

వలికి వి. గోనర్దము, ఒకానొక పక్షి,

గీ. ... గోనర్ద మలరు, వలికి యనఁగను ... ఆం.
భా. 2c 67.

వలిగట్టు వి. (వలి+గట్టు) హిమాద్రి

క. అవఁ దనయు రామచంద్రుని, ముని పరమేశ్వ
రున కిచ్చె మోహముతో న,జ్జననాథుఁడు జాలి
ల్లిన్, వననిధి వలిగట్టువల్లువారికిఁ బోలిన్.
రామా. 4. 14.

సీ. ఏ సామి సామేన నేత్రాద్దు వలిగట్టుదార పట్టి
వర్మిలి తోడఁ బూనె .... నీలా. 1. 12.

వలిగుబ్బలి వి. (వలి+గుబ్బలి) హిమవత్పర్వతము.

చ ... అవ్విరిం, దననెఱి గొప్పునం జెరివినవ్వలి
గుబ్బలి ముద్దుపట్టి లేఁ,త నెల ధరించిన ట్లమరెఁ
దద్దయుమోహనకాంతి సంపదన్...పారి. 1.55.

సీ. అల క్రౌంచగిరికి రంధ్రాన్వేష మొనరించి వలి
గుబ్బలికి వింతపడఁకుఁ గూర్చి ... నరస.
5. 191.

వలిగొను అ. క్రి. (వలి+కొను) చలిగొను, గడగడ
లాడు.

క. ... పలుకులు వేయును వేటికి, చలిగొని వడఁ
కాడుచుండు వైశ్వానరుఁడున్ ... పి. శకుం.
3. 45.

క. చలిగాడ్పుల మసురుల మెఱు, వలిగొని ధాత్రీ
పురంధ్రి వలిఁ బచ్చని కం,బలిఁ గవిసికొన్న
విధమునఁ, బొలుపుగఁ జిప్పరలు గవిసె భూతల
మెల్లన్ ... కు. సం. 6. 757.

వలిచేంద్ర వి. (వలి+చంద్ర) ఒకానొక చెట్టు.

ద్వి. బలుసుముల్ మోదుగు పచ్చారె యారె, వలి
చంద్రములు చంద్ర వాడగన్నేరు ... ద్వి.
సారంగ. 2. 80. పొ. 4. పం.

వలిచుట్టు న. క్రి. (వలి+చుట్టు) వలయాకారముగ
చుట్టు.

సీ. వలిచుట్టి పూదండ వెలిచుట్టుగన నొప్పుకప్పు
చిప్పిలు పాముకొప్పు దనర ... వాల్మీకి. 3. 13.

వలితనము వి. (వలి+తనము) గొప్పతనము.

గీ. తేరుఁ దవఁ దెచ్చి తత్సూతుఁ దూరు పేర్చె,
నక్కబంధంబు, లెదురెక్కె నొక్కపడిన,
వ్రేటు వాటును వాయిను వ్రేటు చూప, కవనిఁ
గలయక వలితవం బివుర దనుచు. కకు. 5. 49.

వలితము సం. విణ. (అ.అ.అ.) 1. చలించినది, కదలినది. 2. చుట్టుతిరిగినది. 3. గుండ్రముగా వంపఁబడినది. 4. చుట్టుకొనఁబడినది, పరివేష్టింపఁబడినది. 5. ముడుతలు పడునట్లు చేయఁబడినది. 6. త్రోసివేయఁబడినది.

వలినము సం. విణ (అ. అ. అ.) ముడుతలు పడినది, వళులుగలది, వదులయినది, బిగిలేనిది.

వలిపని వి. (వలి+పని) శైత్యోపచారము (శ. ర.)

వలిప(ల్ప)ము విణ. 1. తెల్లనిది. (వృత్తియందు 'ము' వర్ణలోపము వైకల్పికము) (కొన్ని ప్రతులందు "వలిపెము" అనురూపము కన్పట్టుచున్నది. నిర్ధారకము కావరాదు.)

గీ. తారకాధీశుకిరణకదంబకంబు, చిలికెఁ బలు
చని వలిపంపు జిలుగుమంచు ... పారి. 2. 47.

సీ. కలువ పుప్పొళ్ళచేఁ గసమైన వెన్నెల వలిప
వెన్నెలలోన వడిచి తేర్చి ... పారి 2. 48.

సీ. పలుచగా వండిన వలిపంపుఁ జాఁపట్లు పెసర
పప్పులతోడఁ బెనఁచి పెనఁచి ... నైష. 6. 120.

2. పరిశుద్ధమైనది.

చ. మలయజశారి సేకముల మౌక్తిక నూతనహార
లీలలన్, వలిపపునన్న శావులను వారిరుహాక్షుల
వీఁగుఁజన్నులన్, గలిగిన చల్మరిన్ బ్రదికెఁ
గాక జనావళి యిట్టి వేసవిన్, గలఁడె శరణ్య
మన్య మనఁగాఁ గడుఁ బేర్చె నిదాఘదాహ
ముల్. నృసిం. 3. 68.

3. సన్నమైనది, సూక్ష్మము.

వ. ... మత్కుచకర్కశతకీవలిపమదుం గెట్లు సహించు నన్నట్లు వల్కలాంబరంబులు ధరియించి ... మృ. వి. 2. 39.

మ. ... సుభటోద్యత్ఖడ్గకాంతిచ్ఛటల్, వలిపంపుం
దెలిచల్వపావడలు వైవన్ దుందుభుల్
మ్రోయఁగన్ ... దశా. 2. 67.

చ. తడిసినవల్పపయ్యెదలు దాకొని పైపయినంటి
యుండఁగా, నుడువనగోచరం బగు విశూత్న
విలాసత నొప్పె నప్పుడు ... కవిరా. 4. 102.

వి. 1. ధౌతవస్త్రము, చలువబట్ట.

చ. పలుచని సన్నకావివలిపంబులు గట్టఁగ నిచ్చి
నెచ్చెలుల్ ... విక్ర. 1. 136.

క. తడియొత్తి సన్నవలిపం, బిడి మణిపీఠస్థయైన
యింతి .... ఆము. 6. 127.

2. సన్నవస్త్రము.

మ. వలిపంపుందెరమాటునం దిరుగు జాళ్వా మేలి
కీల్బొమ్మలన్, దెలవాధుల్ విరి చందురా
మొకరి లేఁదేంట్లార్భటుల్ వేత్రహస్తులు
సామంతులు కొల్వుదెల్పు ... చంపూరా. 2. 56.

చ. ... వల్పముల నెచ్చెలి యొక్కతె తెచ్చి యిచ్చి
నన్ ... సుద. 5. 45.

3. తెల్లబట్ట.

చ. వలిపము గట్టి హారములువైచి పటీరము మై
నలంది జాదులు నెఱికొప్పునం దుఱిమి త్రోవనె
పోయితిమేని దాఁకియుం, దలఁచెదు వారులేరని
మనంబుకళంకలు చేర్చి జారకాం,తలు సమయ
స్థలంబులకుఁ దార్చిరి దూతిక లట్టి వెన్నెలన్
పారి 2. 51.

వలిపి(ల్పి)రి వి. (√ వలి) 1. జల్లు, వాన కురియునపుడు చిందిపడు నీటితుంపర.

గీ. పల్లమామూల వలిపిరి చల్లునిచట, మరియు
నీచాయ నిద్రమై నుందు నచట, మహిత
రామానుజోదీర్యమాణభాష్య, ముఖ బహు
గ్రంథ సామీప్యమునకుఁ జనకు. విప్ర. 3. 77.

శా. సంపెంగల్వరు వంది త్రొవ్వరులచే శంపా [illegible]
లక్ష్మినోం, దింపం [illegible] దలము [illegible] వంబు [illegible]
పూఁదేనె లుద్వాళించి వర్షింప [illegible]రి చల్లి
పాంథ జనరాజున్ [illegible] [illegible] పింప
న్మాధవుఁడంబుదాగతి నిడం[illegible] విజృంభించు
చున్. పి. శకుం. 2. 127.

V. R. NARLA MEMORIAL LIBRARY Acc. No.

2. శైత్యము, చల్లఁదనము, చలి.

సీ. గుడిసె వెన్నఁడు చిక్కఁగుడువ వల్పిరిఁ గొన్న గడలు దుట్రిల వడవడ వడంక ... రాజవాహన. 2. 70.

3. వణంకు, కంపము (శ. ర.)

విశ. శీతము, చల్లనిది.

ద్వి. వలిపిరి గాలితో వడి మీఁటిమీఁటి, బలువిడి వాన యంపాచారమైన ... ద్వి పరమ. 4. (చి.ని.)

వలిపిరిగొట్టు విశ. (వలిపిరి+గొట్టు) వణఁకువాఁడు. (శ. ర.)

వలిభము=**వలినము** సం. విశ. (అ. ఆ. అ.)

వలిమల వి. (వలి+మల) హిమాద్రి, శీత నగము.

క. ... వలిమల, శానందపమూనునదితి గనియె శుభంబుల్ ... దాశ. 5. 44.

మణిగణనికరము. కలువలదొర కొఱగల తల విరిగా, వలిమలలలి, నిలువఁ గడఁగు బనగాఁ గలుములచెలువమగఁడు గడుఁ జెలిగా, మల యుచు జగముల మనుచు నొడయఁడా. అ. రా. అయో. 119.

వలిమలయల్లువాఁడు శివుఁడు.

చ. చెలినుదురున్ గడున్ దొరయ సేమముతో నెల కుండఁ గగ్గెన, వ్వలిమలయల్లువానిశల వాడని పువ్వయి ... యయా. 4. 43.

చ. వలిమలయల్లువాఁడు తలవాఁక ధరించిన పూవు గుత్తి ... పారి. పీఠి. 6.

వలిమిడి వి. పశువులకు కాలిమడమల యందుఁ గల్గు రోగ విశేషము. (శ. ర.)

వలిమిన్న వి. (వలి+మిన్న) చంద్రుఁడు.

సీ. కవనింపుఁ గూర్చు చక్కని మోము వలిమిన్న మనసార ముద్దు గైకొనఁగఁ దివురు. చంద్రికా. 4. 20.

వలిమిరి విశ. శీతము.

గీ. కర్షకుఁడు మెచ్చె వలిమిరి గాడ్పు హెచ్చె ఉ. రా. 1. 103.

వలి(లీ)ముఖము సం. వి. అ. పుం. వానరము, క్రోఁతి. ఇట్లే వలి(లీ) వదనము.

వలిమెట్టు వి. (వలి+మెట్టు) హిమాచలము.

సీ. వలిమెట్టు నాకుఁ గావలిపట్టు దేవరసామి గట్టుకు నేను సామినొడయ ... చంద్రాంగ. 2. 45.

వలిమొలక వి. (వలి+మొలక) 1. వడముడి, భీముఁడు.

సీ. .... అనిలజుఁ డలరును వడముడి వలిమొల కన ... ఆం. భా. 2. 182.

2. ఆంజనేయుఁడు, హనుమ.

వలియు అ. క్రి. 1. డయ్యు, శ్రమనొందు.

క. సకలక్షత్ర భయంకరు,వకు శార్ద్రధిక నని మొనన్ మార్కొననో,పక వలియం బాఱఁడె యీ,ముకుందుఁడు భయాతిరేకమునఁ బది మాఱుల్. భార. సభా. 2. 46.

సీ. ఎదిరిపపోతుల నెవ్వానినైన నవారణ నోడించి వలియఁడోలు ... హరి. పూ. 6. 124.

ద్వి. వలియఁదాఁకెడు శిలావర్షంబుచేతఁ, బలుదెసఁ జెడిపాఱు పక్షులో యనఁగ... రం. రా. యు. 445. పా. 8. పం.

సీ. ... హరిరథంబు, గడపెడు నచె పరికర మిట్టిదై యుండ నెట్టు కర్ణునకోడి యిట్టు వలియఁ, బాఱు తెంచితినీవు ... భార. కర్ణ. 3. 61.

2. సన్నగిల్లు.

సీ. వాకలఁ బడి నీరువలియఁ బాఱఁగ మిట్టు లొండొండ వెలసి తృణోత్కరముల,తుదలువచ్చ దనంబుతోఁ దలనూపఁగ .... హరి. పూ. 7. 186.

వలిరుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. ఓర చూపు చూచువాఁడు 2. మెల్లకన్నువాఁడు.

వలివెలుఁగు(ల్గు) వి. (వలి+వెలుఁగు) శీతకిరణుఁడు, చంద్రుఁడు.

వ. ... మందయానల చెక్కుల వెలుంగు వలి వెలుంగుం జూపి మీ మొగముల మిలమిలలు గిలుకాడవచ్చెఁజుమీ వెన్నెల బచ్చు ముచ్చు ... వసు. 4. 23.

సీ. వలివెల్గుఱా వెల్లువలు వాటి మదనవహ్ని జ్వాలి కలవేఁడి నిగుడఁబోలు ... వసు. 4. 66.

వలిశము=**బడిశము** సం. వి. అ. న.

వలి(లీ)కము సం. వి, అ. న. కొణిగ, ముంజూరు.

వలుఁద(ల్ద) విశ. స్థూలము.

సీ. వస్త్రాలకంబుల వలుఁదపిఱుందుల దర్పగద్గద భాషితములఁ జేసి, జనులచిత్తములకు సంక్షోభ మొనరించు కామినీ జనములు కలిగి ... భార. ఆది. 8. 74.

చ. ... బాలపై, వలువెడలన్ బయల్పడియె వల్లకుచంబులఁ గక్షయుగ్మమున్ ... భార. ఆది 4. 43.

చ. ...తొంటిలా, గునఁ దన కాయకంబు కొఱకుం జని చాలవలుంద మీలఁ గైకొని చనియొక్క వీథి వెలకుం దగనమ్ముచు మన్న యత్తరిన్ ... చెన్న 4. 336.

మ. ... తీరైన ఫాలంబు బి,త్తరవుం జూడ్కి వలుంద గుబ్బకవ వంతల్ గూర్చుఁ దన్వంగికిన్ ... కృ. శకుం. 2. 17.

చ. జల జల దుల్లు పర్ణముల చప్పుడు లక్కడఁ జూడఁ జూడఁ బై, నెన మెడు వల్దమోసులును నేర్పడు కెందలిరాకుజొంపమున్ ... కుసం. 6. 787.

సీ. వలుఁద చీకట్లలోఁ బ్రాలు మక్కలు వోలె వేణీభరమ్ములో విరులు వ్రేల ... ఉ. హరి 5. 276.

వలుకు=వళుకు వి. తగువు.

క. డగ్గఱఁ బోరా దగ్గికి, వెగ్గలమై యున్న దారవీరల తేజం, బగ్గలిక పలుకు వలుకుల, సిగ్గుల చేటయ్యె నేమిసేయుదమింకల. ఘటికా. 2. 112.

వలుము వి. మోసము.

సీ. దుగుణంబు సేసిన తోడనే మాఁడని వాకిచి వేదని వలుముసేసి ... ఉ. హరి. 3. 122.

వలువ(ల్వ)=వలువు వి. వస్త్రము, సన్న వస్త్రము.

సీ. కల్పవృక్షంబులు గలుగఁగ నేఁటికి వలువలకై తంతువాయ సమితి ... కాశీ. 8. 201.

గీ. వస్త్రనామంబు చెలఁగును వలువవలువు ... ఆం. భా. 2. 151.

రగడ. వలిచలువలు చనువలువలు చొచ్చెన్, జలిపచ్చడములు చలి పారలెచ్చెన్, మూలకొదిగెఁ దుది ముదుగుంగోకల్ ... బహు. 2. 13.

చ. అని మదనాతురుండగు నిజాధిపు చెప్పిన మాట యేర్పడన్, విని వినయమ్ము భక్తియు వివేకముఁ బ్రీతియు నగ్గలింప న,వ్వనిత కడుం బ్రయత్నమున వల్వ దృఢంబుగ గట్టి లంకెకున్, ధనమొదువంగఁ బుచ్చికొని నాథుని మూఁపునఁ దాల్చిచెచ్చెరన్. మార్క. 2.164.

గీ. తొడల బెడఁగారు నునువల్వతోడనడుపు, రతి కళాపించి వచ్చిన రమణ మెఱయఁ, గొలమె వెలువడివచ్చిరాజలజముఖులు ... విక్ర. 5. 61.

సీ. ఎడపక గీమున కేతెంచు విందుల కెలమి వల్వలును సొమ్ములు నెసంగు ... నీలా. 1. 49.

వలువు=వలువ వి. బట్ట, వస్త్రము.

సీ. బంగారు వలువున రంగారు కటిమీఁదఁ జక్కఁగా నొక్కహస్తంబుసాచి ... కళా. 2. 158.

మధురగతిరగడ. పదియార్వన్నియ బంగరు వలువును మెదలెడి తళుకుల మేఖల చెలువును ... కళా. 8. 232.

గీ. వస్త్రనామంబు చెలఁగును వలువవలువు ... ఆం. భా. 2. 151.

వలూకము సం. వి. అ. పుం. పక్షివిశేషము, ఒకజాతి పిట్ట.

న. తామర దుంప.

వలె అ. క్రి. ("వలయు" నకాదేశముగా వచ్చు రూపము) అవశ్యకమగు.

(ఇయ్యది తఱచు అన్నంత క్రియలతో. నను ప్రయుక్త మగుచుండును.)

ఉ. ... భా,పావరు పాలికిం జని నిశాట వరేణ్యుల బాధచెప్పి దే,వావలె మాకునొక్క దళవాయి ధరాధర వైరికిన్ మహా,దేవచమూకదంబకపతిత్వము దాల్చుట బెట్టు గావునన్. నరాహ. 6. 60.

క. ... పసిఁడి వల్లెర మైనన్, ఇరుపఁగఁ బోటి వలెనని, చేరితినిను నాదు కోర్కెఁ జింతింపుమదిన్.. విక్ర. 1. 111.

(వలెనను = వలెన్ + అను)

క. జాలరులు దానిఁ జచ్చిన, వాలువగా నిశ్చయించి వలెననక నరి, తూఁకాలమునకుఁ ద్రోచి పము, ద్వేలగతిన్ దిక్కులంబు ప్రీలన్ లీలన్. వేం. పంచ. 1. 617.

క. ఒప్పగునో తప్పగునో, యిప్పటికిం దోఁచు కార్యమిది నృపతులకుం, జెప్పవలె నాప్తమంత్రులు, చొప్పడునే మనకు రాజసూయము చేయన్. ఉ. హరి. 4. 130.

క. ... వలిపములిఁక సరగఁ జేయవలెనని మఱి యున్... నీలా. 3. 31.

అవ్య. 1. ఉపమా వాచకము.

క. ... క్రీడియనికి వచ్చిన వాఁడిదె పులివలె మార్కొన రాదే కర్ణ పేనకుం బ్రియ మొనఁగన్ .... భార. విరా. 5. 22.

క. ఉండి భుజంగముఁ గన్గొని, మండూక కులంబు నెల్ల మడియించితి మి, త్రుండు వలెనుండి తగున్, యొండొరులకుఁ గీడు సేయుటొప్పునె మనలోన్. కేయూర. 3. 253.

2. ప్రకారార్థకము.

క. ఇటుచూచినఁ జెలిపైఁ దప్పటు చూచిన సుతుని నేరమవుఁగా దనఁగా, నెటువలె వచ్చునొ మీఁదట, నటమటమో లేక నిజమొ యది యెఱుఁగముగా. సారంగ. 2. 253.

క. అనవుడు నా నక్కిరుఁడు, మునుపటి వలెఁ దప్పటన్న ముక్కంటియు నాతనికనియెన్ గిరి తనయా, ఘనకచ భారంబు సహజ గంధం బనుచున్. కాశ. 3. 168.

3. వాక్యాలంకారము.

క. నరుఁడరువది వేలేడు లితర దైవత దర్శనమునఁ దాఁ గనుఫలమున్, బొరయు నలవోక వలె కాంకరి యీ క్షేత్రోత్తమంబుఁ గను గొన్నంతన్. పాండురంగ. 2. 83.

వలెత్రాడు=వల్లెత్రాడు వి. పశుబంధరజ్జువు.

ఉ. ... కోడలా యినుక మేదినిఁ బుట్టదటంచు నెంచితో, తెచ్చితి వంచు నాగ్రహమతి న్నెమకె న్వలెత్రాడు ముంగిటన్ .... శుక. 2. 571.

సీ. మెడలపైఁ గర్నాధులిడి పులుల్ వలెత్రాటఁ జిక్కి నఖమ్ములఁ జిమ్ముకరణి ... ప్రబంధ. 1. 86.

వలెవాటు=వల్లెవాటు వి. 1. రజ్జువు వలె మెలిపెట్టి యుత్తరీయమును వైచుకొనుట.

గీ. తమ్మిదోదుమ్మి జోదుసాదవల హరువు, వ్రాఁత పని దుప్పటి వలెవాటు వైచి ... కువల. 2. 4.

క. వడిఁ బుడమి ఱేఁడు వలెవాటిడుకొన్న పసిండి వ్రాఁత సెనఁగెడు వలువన్, వడుము బిగియించుకొని మఱి, యడుగులపై వ్రాలి లేచి యతఁడును దానున్. యయా. 4. 66.

సీ. వలెవాటు వైచిన సుళువుఁ జెందిర కావి వలిపముల్ వదపల్లవముల జీర .... చంద్రి. 1. 107.

2. రజ్జువువలె మెలిపెట్టి వైచికొన్న యుత్తరీయము.

క. సిగనంపెఁగ పూలొనపరి, వగకస్తురి నామ మెఱపువలెవా టౌరా, సొగసిటులుండఁగ వలెనని, సొగసి లతాతన్వియతని సొగసు నుతించెన్. విజ. 1. 64.

ద్వి. వసుధపై జీరాడు వలెవాటుతోడ, వసివాళ్లు వాడిన వదనంబుతోడ, ... రం. రా. సుం. 247. పొ. 11. పం.

వల్కతమవు సం. వి. ఉ. పుం. వృక్ష విశేషము, భూర్జపత్ర వృక్షము.

వల్కద్రుమము = వల్కతరువు సం. వి. అ. పుం.

వల్కము సం. వి. అ. పుం. న. 1. చెట్టు పట్ట. 2. చేప పొలుసు. (మే. ని.) 3. ఖండము, తునియ. (వి. ని)

వల్కలము సం. వి. అ. పుం. న. 1. చెట్టుపట్ట. 2. నారబట్ట, నార చీర. 3. వృక్షము, చెట్టు (రా. ని.)

వల్కలోధ్రము అ. వి. అ. పుం. ఒకజాతి లొద్దుగ చెట్టు (రా. ని.)

వల్కిలము సం. వి. అ. పుం. ముల్లు, కంటకము. (విల్యమ్సు)

వల్గ సం. వి. అ. స్త్రీ. 1. కళ్లెపు వాఱు, పగ్గము.

వల్గనము సం. వి. అ. న. దుముకుట, లంఘనము; దాటు తీయుట.

వల్గితము సం. విశ. (అ. అ. అ.) 1. దుముకినది, గంతువేసినది.
2. చలింపం జేయఁబడినది, నటింపఁ జేయఁబడినది.
వి. అ.న. 1. అశ్వధారా విశేషము, గుఱ్ఱపుదౌడు.
2. బడాయి చెప్పుట, బహు భాషణము. 3. గమనము, నడక.

వల్గుపత్రము సం వి. అ. పుం. వనముద్గము, అడవి పెసరు (వృ. వి.)

వల్గులిక సం. వి. ఆ. స్త్రీ. 1. బొద్దిఁక, బొద్దింక. 2. గబ్బిలము. (వాచ)

వల్గువు సం. విశ. (ఉ)1. మనోజ్ఞము, సుందరమైనది. ఇంపైనది. 2. మధురమైనది, తియ్యనిది. 3. అమూల్యము, ఎక్కువ విలువగలది.
వి. ఉ. పుం. ఛాగము, మేఁకపోతు.
న. 1. చందనము. 2. వనము. 3. పణము, (వాచ)

వల్మి సం. వి. ఈ. స్త్రీ. చెదలపురువు, చెదలు

వల్మికము=వల్మీకము సం. వి. అ. పుం. న.

వల్మికి=వల్మీకము సం. వి. ఇ. పుం.

వల్మీకము సం. వి. అ. పుం. న. పుట్ట, చీమలు (చెదల పురువులు) పెట్టిన పుట్ట. పుం. రోగ విశేషము. శ్లీపదము, ఏనుఁగు కాలు, పుట్టకాలు.

వల్మీకశింబి సం. వి. ఈ. స్త్రీ. పుట్టతమ్మ (వృ. వి.) (శ. ర.)

వల్మీక శీర్షము సం. వి. అ. న. ఒక విధమైన నేత్రాంజనము (సుర్మా) (విల్యమ్సు).

వల్మీకుఁడు సం. వి. అ. పుం. వాల్మీకికవి.

వల్మీకూటము సం. వి. అ. పుం. వల్మీకము, పుట్ట.

వల్ల[1]=వలను విశ. యుక్తము
చ. అకట యదేమిరో యెఱుఁగ నయ్యెడఁ
దొయ్యలి దక్షిణాంస చూ,చు కనయన
ప్రకంప గుణసూచన లేమియు వల్లకావు ....
పారి. 1. 73.
ఆ. వల్లవైపు లేక వాగ్దత్తమటు చేసి, యదిగో
యిదిగో యనుచు నాసబెట్టి, గడువుబెట్టి రేపు
గడియగా నిమ్మని, గడియలోనఁ బనిరోఁ
గదర వేమ .... వేమ. 3. 28.
వి. నైపుణ్యము, నేర్పు.
ద్వి. అనవుడు తరుణి కిట్లనిరె నర్జునుఁడు, వనిత
సారథ్యంబు వల్లనే నెఱుఁగ, నీవు వచ్చిదిగాన
నీవేడ్కనాకుఁ గావింపకుండుటగా దెన్ని
విధుల ... విరాటపర్వము 2. 81. పొ.
జ : వల్లగట్టు.

వల్ల=వలన ప్ర. ద్ర. పంచమీ విభక్తి ప్రత్యయము
గీ. ఆ రమణివల్ల సంశయం బేరుపడక, పడకయిలు
వెళ్ళి వచ్చి భూపాలు డపుడు .... సారంగ. 3, 154.
సీ. తనవల్ల బుట్టిన దనక మహామాయ వాదిని
జేపట్టి పోయిసెందె ... పార్వ 4. 102.
సీ వల్లవాధర యల్ల మొల్లతీవల వల్లనెల్ల తావులఁ
దావులుల్లసిల్లె ... దశా. 3. 8.
గీ. అదియు నావల్ల దెలిసి యయ్యధిపవర్యు. కటక
మని తెల్పనరిగితి గాదె మున్ను ... కువల, 4. 164.

వల్లకాడు వి. ఔ. (వల్లడి+కాడు) దశా. 3. 8. శ్మశానము.
(వల్లడి...అకారణమైన యాపద)
గీ. అఖిల తీర్థప్రదేశంబు లడవులిండ్లు, యజ్ఞ
వాటికవల్లకా డను విభేద, మించుకయు లేదు
భీమనా థేశుభూమి, జంతువులు శంభులగుదురు.
చచ్చినపుడు ... భీమ. 4. 34.
గీ. అబ్బెనే నేఁడు మీకు మధ్యాహ్నభిక్ష.
బ్రహ్మపురివాడఁ గాశికా పట్టణమున, నబ్బదో
వాశిష్ఠపౌశి మహర్షులార, వాడ వాడల నీపెద్ద
వల్లకాట .... కాశీ 7. 1?8.
చ. ... దు,ష్కృతమగు వల్లకాటి కధికారము
వచ్చిన దుష్టబుద్ధికిం, గరుణదలంప నెక్కడిది
గంధ గజేంద్ర. సమానగామినీ ...హరిశ్చది 5. 92.

వల్లకి సం. వి. ఈ. స్త్రీ. వీణ. వీణియ.

వల్లగట్టు న. క్రి. (వల్లల+కట్టు) శుచిగాఁ జేయు పరిశుద్ధ పఱుచు.
ద్వి. చల్లగాఁ బూవు వానన కట్టితెచ్చి, వల్లగట్టిన
రసావళ్లు నంబళ్లు ... అ. మ. క. 5. 246
పొ. 24. పం.

వల్లత వి. పక్షి విశేషము.

సి. జిట్టువము పూజిట్టువ గిజిగాండు వల్లడ పొడిపిట్ట
వంగపండు ... హంస. 3. 12.

వల్లడి వి అకారణమైన యాపద.
2. కొల్ల (శ. ర.)
(చూ. వల్లడికాఁడు)
జ : వల్లకాడు, వల్లకాఁడు.

వల్లడికాఁడు విఙ. (వల్లడి + కాఁడు)
1. అకారణమైన యాపద చేయువాఁడు. (చ. ని; శ. ర.)
2. కొల్ల పెట్టువాఁడు,
సీ. దొంగ తెక్కలికాఁడు దొరకోలు సన్నాసి
ముచ్చెత్తు బరికాఁడు ముడియవిడుపు, తెరు
వాటుకాఁడు, కత్తెరదొంగ చేవాఁడికాఁడు
వల్లడికాఁడు కన్నగాఁడు, మునిముచ్చు గడి
దొంగ యనఁ దస్కరాఖ్యలౌ అం. నం.
మాన. 11.

వల్లభ నం. వి. ఆ. స్త్రీ. ప్రియురాలు, భార్య, ఇల్లాలు,

వల్లభపాలుఁడు వం. వి. అ. పుం. గుఱ్ఱపువాఁడు, అశ్వరక్షకుడు.

వల్లభము నం. వి. అ. పుం. మేలిజాతి గుఱ్ఱము.
విఙ. (అ. ఆ. అ.) ప్రియమైనది.

వల్లభాయితము నం. వి. అ. న. పురుషాయితము, ఉపరతి.

వల్లభుఁడు నం. విఙ. (అ. ఆ. అ.) 1. ప్రియుఁడు, ఇష్టుఁడైనవాఁడు 2. ఉత్తముఁడు, గొప్పవాఁడు.
వి. అ. పుం. 1. ప్రియుఁడు, భర్త, రమణుఁడు,
2. పై విచారణ చేయువాఁడు. 3. పెద్దగొల్ల, గొల్లలలో ముఖ్యుఁడు.

వల్లము = వల్లువము వి. వలవేల జూలె.
ఉ. ఉల్లము జల్లనం గలఁగి యొక్కెడ దక్కెడ
కోలవైచి వీఁడొల్ల డొకాని విద్యలని యుంటిఁ
గదా యని కొంత చింతతో, వల్లము పాఱవైచి
కొని వైశ్యుని జాడ నిజంబు గావకన్ జిల్లర
బేరము ల్విడచి చేరి కుమారునిఁ దండ్రి యిట్ల
మన్. బహు. 5. 155.
ఉ. అల్లన మందభాగ్యుఁడగు నాతడు వేవిధులం
గృశించియున్, వల్లము వచ్చుగాక వసివాడిన
మోమునఁ దా నివృత్తుఁడై, తెల్లముగా
సుహృత్తతులఁ దెమ్మని వేడివ వంచనామతిన్,
గల్లలఁ బల్కె నాతడెలుకల్దినెఁ ద్రాసని యాస
పెంపునన్. వేం. పంచ. 1. 774.
సీ. వల్లంబు పోనాడు వైశ్యుని శేవను...
గీ. చికిలి నెఱవన్నె కాండ్రకు శివములెత్త వెనసి
చరియించు వీఁట నా హేమరేఖ. హంస.
1. 220.

వల్లము నం. వి. అ. పుం. 1. ఆచ్ఛాదనము, కప్పు.
2. మూఁడు గురివెంద గింజల యెత్తు. 3. (వైద్య) ఒకటియువర గురివెంద గింజల యెత్తు, రెండు గురివెంద గింజల యెత్తు. (రా. ని.) 4. మాష మెత్తు వెండి. 5. నిషేధము.

వల్లరము నం. వి. అ. న. 1. అగురుచెక్క.
2. కుంజము, పొదరిల్లు. 3. గహనము, సాంద్రారణ్యము. 4. పూలగుత్తి మంజరి.

వల్లరసి వి. ఒకానొక చెట్టు. (శ. ర.)

వల్లరి నం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. తీగ, లత. 2. మంజరి, పూలగుత్తి. 3. చిత్రమూలము (వృ. వి.) 4. మెంతి వృ. వి. (రా. ని.)

వల్లవి నం. వి. ఈ. స్త్రీ. గొల్లత, గోపాంగన.

వల్లవుఁడు నం. వి.అ. పుం. గొల్ల. గోపుఁడు. భీముఁడు. 3. వంటవాఁడు.

వల్లి నం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. లత, తీఁగ. 2. పుడమి, భూమి. 3. ఓమము వృ. వి.

వల్లించే న. క్రి. 1 ఆమ్నాయము చేయు.
ద్వి. పలుమరు మునివ్రేళ్ళ పసలెన్నుచును, వల
నొప్ప సారెకు వల్లించుకొనుచు. ద్వి. పరమ.
2. 126. పొ.
2. అభ్యసింపఁ జేయు, నేర్పు, కఱపు.
మ. ... వల్లించు శ్రీరామ నామసుధా మాధురి
సాధురీతి ... బింబోష్ఠి రాచిల్కకున్ ...
పాండు. 4. 227.
జ : వల్లింత.

వల్లింత వి. (√ వల్లించే) తిట్టుంబోతు, ఒకానొక తిట్టు.
సీ. తచ్చువగొండి పోతరకత్తె కల్లరి వల్లింత
మాయల బెల్లి కటికి ... చెన్న బ. 2. 24.

వల్లిక వి. మత్స్యభేదము, ఒకజాతి చేప.

సీ. వాలువముకు రొమ్ము వల్లిక గండెకల్లరుజు బేడిస ... వేం. పంచ. 1. 294. (బి. ని. పా.)

వల్లిగము వి. బొక్కెనమీఁది యినుప వలయము. (శ. ర. బ్రా.)

వల్లియ = వల్లె వి. వల్లెత్రాడు, పశుబంధన రజ్జువు.

గీ. వల్లియలు వైచి యోదములెల్ల ద్రవ్వి, తార్చివేసరియురు లొగ్గి తఱిసె దయ్యెఁ, దోలి యోటమి పోనీక దొడ్డినాఁగి, పొడువ నడువను నలుదెసఁ బొంచియోడి ... హరి. పూ. 6. 128.

క. వల్లియలు ద్రెంచుకొని బల, మెల్లను బెల్లగిలఁ జొచ్చి యెంతయు నలుకన్, గెల్లువడి సురభి హుంకృతి, మల్లడిగొను ప్రజలమారి మనఁగఁ దొడంగెన్. పద్మ. 7. 288.

2. ఆకర్షకము, వశీకరణము.

వ. అరవిరి విరులఁ గొలిలి యితర సౌరభలోలు ద్విరేఫంబులకు వల్లియలగు బొండు మల్లియలును ... విప్ర. 2. 25.

జ : వల్లియత్రాడు, వల్లియత్రాడు దాల్పు.

వల్లియత్రాడు = వల్లెత్రాడు వి. (వల్లియ + త్రాడు.)

1. పశుబంధన రజ్జువు.

ద్వి. తరిత్రాళ్ళు వల్లియ త్రాళ్ళు జల్లెడలు, నురిత్రాళ్ళు పగ్గంబు లుగ్గంబులురులు ... అ. మ. క. 1. 45. పా. 20. పం.

2. వరుణ పాశము.

(చూ. వల్లియత్రాడు దాల్పు.)

వల్లియత్రాడుదాల్పు వి. (వల్లియ త్రాడు + తాల్పు) వరుణుఁడు.

క. కలఁచి వేల్పులేని నుడిగంబులఁ బూన్చితినగ్గి వజ్జమున్, గెలిచితి నోఁకు శెద్దనడఁగించితి వల్లియత్రాడు దాల్పుఁ జిక్కులఁ బెఱయించితిన్ ... అ. రా. యు. 496.

ఆ. మేటినీరుచూలి మెయితాలుపులసామి, వల్లెత్రాడుదాల్పు నీళ్ళరాయఁ డేటి కోఁటిమగల యెకిమీఁడు పడమటి, దొరయనంగ నొప్పు వరుణుఁ డీశ. ఆం. సం. దేవ. 21.

వల్లిసూరణము సం. వి. అ. పుం. పుల్లబచ్చలి (వృ. వి.) (శ. ర.)

వల్లీజము సం. వి. అ. న. మరిచము, మిరియము.

వల్లీబదరి సం. వి. ఈ. స్త్రీ. నేలరేను. (వృ. వి.)

వల్లీదూర్వ సం. వి. ఆ. స్త్రీ. తృణవిశేషము, ఒకజాతి గడ్డి.

వల్లీముద్గము సం. వి. అ. పుం. వనముద్గము, అడవి పెసరు (వృ. వి.)

వల్లీవృక్షము సం. వి. అ. పుం. సాలవృక్షము, మద్దిచెట్టు.

వల్లురము సం. వి. అ. న. 1. పొదరిల్లు. 2. గహనము, దట్టని యడవి. 3. మంజరి, పూలగుత్తి. 4. సేద్యము చేయని పొలము. 5. నిర్జన ప్రదేశము. 6. పచ్చిక బయలు.

వల్లువము = వల్లము వి. వరహాల ముల్లె.

ఉ. పల్లవతస్కరుం డొకఁడు ప్రాక్సముపార్జిత తారపంక్తితో, వల్లువ మెత్తికొంచుఁ బెడవాఁకిట వెళ్ళిన నాటినుండి పాటల్లిన శంక ... క్రీడా. 6. 71.

చ. ... పెనంగ వల్లువముఁ ద్రెంచి .... ద్రోఁపు నొల్చిపోన్ ... ఆము. 6. 81. (7. 17.)

వల్లూరము సం. వి. అ. పుం. 1. ఎండిన మాంసము. 2. సూకర మాంసము. (అడవి) పంది మాంసము.

న. 1. గహనము, దట్టని యడవి. 2. నిర్జన ప్రదేశము. 3. సేద్యము చేయని పొలము. 4. ఊషర క్షేత్రము, చేవుటినేల.

వల్లె[1] వి. 1. పశుబంధన రజ్జువు, రజ్జువు, త్రాడు.

గీ. వల్లెవైచు వారెవ్వరు మల్లరాల, లంపుగల తొట్టులను గూయ లావుగలదె; యేర్పు దాఁటు లలోఁ దొలఁగెలుఁగఁ ఒడునె, పరికరము కోడెలమ్మెడు పాటిగలదె. ఉ. హరి. 4. 308.

2. వాగుర, ఉచ్చు.

గీ. వచ్చిమాయున్న పొలమెల్ల వల్లెవైచు, చందమునఁ జుట్టుకొనివఁ బో సందులేక, చలిత చరణంబులును బరానన్నదృష్టి, గలిగి యఁండిఠి మచటఁగా కవులకరణి. వేం. పంచ. 2. 200

3. మరలమరల పఠించుట.

(చూ. వల్లెవేయు.)

జ: వల్లె తాలుపు, వల్లెత్రాడు, వల్లెవాటు, వల్లె వేయు.

వల్లె[2] అవ్య. అంగీకారార్థకము.

క. తొల్లిటి దోషములైనవి, యెల్లను సైఁచితిమి మాకు నింకిటతానే, వల్లెయని నడచి ... కు. సం. 10. 490.

క. వల్లెయని రాజనందను, లెల్లను సమకట్టి ... భార. ఆది. 6. 64.

వ. ... భస్మం బిచ్చిన వల్లెయని యందుకొని ... హర. 1. 19.

గీ. మంచిది యనఁగాను వల్లెయనంగను, రెండు సమము లౌచునుండు ... ఆం. భా. 3. 75.

వల్లె[3] వి. మత్స్య విశేషము.

సీ. వాలువముకు దొమ్మ వల్లెగండియు నల్లెగుజ్జు బేడిస ఊాతికొఱుకు ... వేం. పంచ. 1. 294

వల్లెతాలుపు(లుప్పు) వి. (√ వల్లె[1]) వరుణుఁడు, పాశి.

వల్లెత్రాడు=వల్లియత్రాడు వి. (వల్లె[1]+త్రాడు) పసులఁగట్టెడి త్రాడు; త్రాడు.

సీ. దామెనలును వల్లెత్రాళ్లను బలుపులుఁ గవ్వముల్ గొడవలి కత్తి ... హరి. పూ. 6. 21.

గీ. ఇవ్విధంబునఁ దనపోఁక లెఱుఁగనీక, మగని జోకొట్టి నెరివచ్చి సొగసుకెట్టి, వాడలోఁ గూడు జారుల వల్లెత్రాడు, చెలువున మెలంగు నక్కొమ్మ పొలపుగ్రమ్మ శుక. 3. 183.

శా. ... వల్లెత్రా, డెంతే గైకొని పేయటంచు గదిమెన్ పేలా వినోదంబునన్ ... దశా. 6. 16.

సీ. పిల్లఁ గ్రోవులు నెక్కువెట్టిన విండ్లు కంబళ్ళు దుప్పట్లును వల్లెత్రాళ్ళు ....

గీ. మొదలుగాఁ గల పరికరంబులఁ గొలంత, లేక భూమిరుహ చ్ఛాయలే గృహాళి, గాఁగ వాఁడాలమందలఁ గాచు ఖాళి, నడవి మానిసియై తిరుగాడు నెపుడు. శుక. 2. 545.

వల్లెత్రాడులాఁడు=వరుణుఁడు ఆం. భా. 1. 61.

వల్లెలు వి. బ. వస్త్రవిశేషము.

సీ. వల్లెలు విడ్డంచు వలిపాలు బరులును పట్టు జబ్బులు మంచి పరకతాలు ... ధనా. 3. 38

వల్లెవాటు=వలెవాటు వి. (వల్లె+పాటు.)

1. ఉత్తరీయమును రజ్జువవలె మెలిపెట్టి వైచికొనుట.

చ. వల్లెవాటుగ భుజాగ్రము నందగు మేలిజాళువా, జిసుఁగు మెఱుంగు బంగరువుచేల చెఱంగు ... దశా. 2. 34.

2. రజ్జువవలె మెలిపెట్టి వైచికొన్న యుత్తరీయము.

సీ. బంగారు జిగురు దుప్పటి హొయల్ జిగిబిగి నీటు మీఱఁగ వల్లెవాటు వేసి ... రామ. 10.

గీ. జిలుగు చెంగావి దట్టిపైఁ జెక్కికొన్న, వంకి దులకించఁ బసిఁడి దువ్వలువ వల్లెవాటు నెఱినీటు గులుకఁ బావాలు మెట్టి, రాజ దేవేంద్రుఁ డంతః పురంబు వెడలె. ఉ. రా. 7. 395.

సీ. చెలువ గట్టినచీర మొలఁగొంతఁ గట్టి యా సగము పై వల్లెవాటుగ నమర్చి ... వైజ. 2. 45.

వల్లెవేయు స. క్రి. (√ వల్లె[1]) మరలమరల పఠించు.

ఉ. మెల్లన వానిడగ్గఱి సమేలపు మాటలు వల్లెవేసి నీ, యుల్లసితాంఘ్రిపద్మముల కొప్పున చేసెద నేల చింతిలన్ ... తపతి. 3. 62.

వల్లే=వల్లె అవ్య. అంగీకారార్థకము.

క. అని యానతియ్య వల్లె, యనుచు నుశీనరధరావరాగ్రణి ప్రమదంబును జెంది... కవిజ. 3. 24.

వల్వము=వలువ వి. వస్త్రము.

గీ. పసుపుఁబొడి తోలువల్వంబు నెసక మెసఁగ,... అము 6. 6.

(శ. ర. వేదం. పా; "తోలు పళ్ళంబు" వావిళ్ళ పా; "తోలు వల్వయు,' వ్రాతప్రతి. పా.)

వళంద వి. ఒకానొక పట్టణము.

గీ. ఈడము వళంద బందర యింగిలీసు, కలము మొదలైన పేఁటల గారలెల్ల సౌరభద్రవ్యములు బేర సారమాడఁ, బిలువనంపిరి తమ తమ పేఁటలకును. హంస. 1. 112.

వళాగ్రము వి. ఒకజాతి వక్క, క్రముక భేదము. (శ. ర.)

వళావళి వి. కుతూహలము, వేడుక.

ఉ అంబురుహాక్షి నాసిక నిజాన్వయ శత్రుపుఁ జంపక ప్రసూ,నంబుఁ గరంబు గెల్చుట మనంబునఁ బెట్టి తదీయపార్శ్వయుగ్మంబున నిత్య

సేవకతఁ గ్రాలెడు నీక్షణతార కాఖ్యరో, లంబ కదంబతుల్ వెను వళావళి నెంతయు నంగ్రభ మించుచున్. ప్రభా. 2. 70.

2. విజృంభణము.

చ. అళులకు డాఁగుటో హాల హాలాహాల భీకర మత్తకోకిలా, వళులకు దాఁగుటో విపులవైరి మదాళుల నేయుని వ్వళా, వళులకు డాఁగుటో ... భాను. 3. 26.

సీ. కినిసి మాటలు నేరవనుచు శిక్షించితే చిలుక కేటికి వళావళి యొనర్ప ... వేం. పంచ. 4. 173.

3. చప్పుడు, ధ్వని.

సీ. అంచనేతెంచు రాయంచజాడ నదల్చు కళుకు టందెల వళావళులతోడ .... ఇందు. 3. 27.

వళుకు వి. 1. తగవు, వివాదము.

చ. చిలుకకు మావికిం బగలు సేయకురే లత కూన లారవే, వళుకులువచ్చు మీఁద బలవంతుఁడు కంతుఁడు... కకు. 1. 130.

ద్వి. మనవారి వళుకు సమ్మతినె తీర్చెదను ... ద్వి. పరమ. 6. 477.

2. అపవాదము.

గీ. చుట్టముల కెల్ల వళుకులు గట్టి యురక, ప్రజకు బందెలు గొల్పఁగఁ బ్రాభుఁడీవు, పాములకుఁ బాలు పోసినపగిది నీకు, మేలు చేసినఁ బొమ్మింకఁ జాలు భద్ర ... శేష. 3. 192.

వ. ఎదురువారలు బలిమి వళుకులు వైచి పంతముల కొలారిక లంపెడి జీత్తులును ... ప్రబంధ. 1. 78.

3. మోసము.

ద్వి. ... అమ్మౌని వల్లభుఁడు, దిచ్చరి యగునట్టి దీని మాటలకు, వచ్చెనా నిలువెల్ల వళుకుల పుట్ట .... ద్వి. పరమ. 4. 337. పా.

సీ. అనుమానమైన వాఁడర్థంబు లిచ్చిన వళుకుగా నెంచు విశ్వాసపడఁడు .... నీతి. 76.

విశే. వదులైనది.

సీ. సెట్టి చేతంగొని చేతడియారదే ముక్కెర పదిలమే. ముకురవదన, యొరవుల సొమ్ము వారిడి వది వళుకింత యిటుల చేవీచకే చటుల నయన, నీమీఁది చూపె మన్నె కొమాళ్ళ కొకవింత గుట్టుతో నుండవే కుందరదన. రావి. 5. 66.

వశ నం. వి. అ. స్త్రీ. 1. స్త్రీ, ఆఁడుది. 2. భార్య. 3. కూఁతురు. 4. భర్తతోఁ బుట్టినది. ఆఁడుఁబడుచు, ననంద. 5. ఆవు. 6. గొడ్రాలు, వంధ్య. 7. గొడ్డావు. 8. ఆఁడేనుఁగు, కరిణి.

వశంవదుఁడు నం. విశే. (అ. అ. అ.) విధేయుఁడు, లోఁబడినవాఁడు

వశక్రియ నం. వి. అ. స్త్రీ. జయించుట, లోబఱుచుకొనుట.

వశగ నం. వి. అ. స్త్రీ. విధేయురాలగు భార్య, చెప్పినట్లు చేయు పెండ్లాము.

వశగుఁడు నం. విశే. (అ. అ. అ.) విధేయుఁడు, లోబడినవాఁడు.

వి. అ. పుం. భృత్యుఁడు, సేవకుఁడు.

వశమగు మి. అ. క్రి. సమర్థమగు.

వశముగావు=సమర్థములుగావు.

క. విను మలుక వొడమి మిక్కిలి, కనుదెఱచిన త్రిపురవైరికైవడియీ యర్జుననందుఁ దోఁచుచున్నది, మన మొనలున్ వశము గావు మరలుపు మింకన్ ... భార. భీష్మ. 2. 93.

వశము నం. విశే. (అ. అ. అ.) 1. లోఁబడినది, స్వాధీనమైనది (సమాసాంతమునందు.) 2. విధేయమైనది, చెప్పినట్లు చేయునది. 3. మచ్చిక చేయఁబడినది. పెంచఁబడినది. 4. మంత్రతంత్రాదులచేత వశము చేసికొనఁబడినది. 5. శక్యము.

క. శ్రుతివిహితకర్మజాత, స్థితియోగ్యుఁడవైన నీకుఁ జేయఁగ వశమే, యతిలోకజ్ఞాన సమన్వితయతిజన కృత్య మటు వివేకింపు మెదన..

భార. శాం. 1. 61.

వి. అ. పుం. న 1. ఇచ్ఛ, కోరిక. 2. ప్రాబల్యము, ప్రాభవము, స్వాధీనత, లోబడ, లోఁబడుట. 3. మచ్చికయగుట. 4. పుట్టుక.

పుం. వేశ్యాగృహము.

వశవర్తి నం. విశే. (న్. ఇ. న్.) విధేయుఁడు, లోబడినవాఁడు.

విశే. పుం. భృత్యుఁడు, సేవకుఁడు.

వశానుగుఁడు=వశవర్తి నం. విశే. (అ. అ. అ.)

అ. పుం. భృత్యుఁడు, సేవకుఁడు.

వశి సం. విశే. (న్. నీ. న్.) 1. ప్రాబల్యము గల వాఁడు. 2. ప్రాభవము గలవాఁడు, లోఁబడిన వాఁడు, విధేయుఁడు. 3. ఇంద్రియ నిగ్రహము గలవాఁడు, ఇంద్రియములు జయించినవాఁడు.
వి. ఇ. పుం. 1. లోఁబఱుచుకొనుట, వశ పఱుచు కొనుట. 2. మంత్రించుట. న. పరతంత్రత.

వశికము సం. విశే. (అ. ఆ. అ.) ఉత్తరి, శూన్యమైనది.

వశిత సం. వి. ఆ. స్త్రీ. 1.లోఁబఱుచుకొనుట, స్వాధీనపఱ్చుకొనుట, మంత్రముచే వశపఱుచుకొనుట.

వశిత్వము=వశిత సం. వి. అ. న.

వశిని సం. వి. ఈ. స్త్రీ. శమీవృక్షము, జమ్మిచెట్టు.

వశిరము సం. వి. అ. పుం. ఒక దినుసు మిరియము. న. సముద్రపు టుప్పు,

వశీకరణము సం. వి. అ. న. 1. లోఁబఱుచుకొనుట; మంత్రాదులచే వశము చేసికొనుట. 2. ఆకర్షించు సాధనము లేక మరులు కొలుపు సాధనము.

వశీకరించు సం. స. క్రి. లోఁబఱచు, స్వాధీనము చేయు.
ద్వి. అరయ సజాతీయులగు వారిచేత, చిరజీవ తతుల వశీకరించెదను....ద్వి.పరమ. 1. 25.పూ.
వ. ఇట్లు వశీకరించి యందఱం గళింద కన్యా తీర కాంతారంబుల కెలయించిన ... హరి. పూ. 8. 13.

వశ్య(శ.) సం. వి. ఆ. స్త్రీ. విధేయురాలగు భార్య.

వశ్యము సం. అ. అ. న. లవంగము

వశ్యుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. వశము చేసి కొనఁ దగినవాఁడు,లోఁబఱుచుకొనఁ దగినవాఁడు. 2. లోఁబడినవాఁడు; విధేయుఁడు.
వి. అ. పుం. సేవకుఁడు, భృత్యుఁడు.

వశ్యౌషధము సం. వి. అ. న. పెట్టుమందు. (శ. ర.)

వషట్కారము సం. వి. అ. పుం. వషట్ అని యుచ్చరించుచు హవిస్సును హోమము చేయుట.

వష్క(స్క)యము సం. వి. అ. పుం. ఏఁడాది యీడు గల దూడ, తఱపిదూడ,

వష్క(స్క)యి(య)ణి=బష్కయిణి.
సం. వి. ఈ స్త్రీ. చిరకాలముక్రిందట నీనిన యావు, తఱపి దూడగలయావు.

వస[1] వి. (సం. వచా.) ఓషధీ విశేషము, ఉగ్ర గంధ (వృ. వి.)
చ. ... లేజవరాలు చెక్కుఁ గీ,టిన వసవల్పు బాల కుఁడు డెందమునం గలఁగంగ నేర్చునే ... నైష. 1. 17.
క. .... చెక్కడిచిన వసరాలెడు, నిక్కము బా లోలుతలకు నిలువఁగఁ గలవే ... విక్ర. 6. 88.
గీ. బిట్టు మొరసెదు వస త్రాగినట్టు ... నీలా. 3. 29.
(వ్యవ.) వసత్రాగిన పిట్ట.

వస[2]=వసము విశే. శక్యము, వశము. (సం. వశః.)
క. ... అలగంగ నిసుక నెప్పటి,వలె ఘటముం జేయఁ బోయి వసగాకున్నన్ ... దశా. 6 77.
క. తన కాస్తియైన తానము, లనియని వసగాక కాఁక నతివిహ్వలుఁడై, మునియున్న .... సమీర. 6. 218.
ద్వి. రసికుండ వేనియు వసదక్కి యాత్మ, నుసిలిన మఱిమీఁద నోరెత్తఁ గలవె ... పండితా. పురా. 114. పూ.

వస సం. వి. ఆ. స్త్రీ. 1. మజ్జ, క్రొవ్వు, కరఁగిన క్రొవ్వు. 2. మెదడు, మేదస్సు.

వసంత వి. రాగవిశేషము.
సీ. గౌళనారాయణ గౌళవసంతవరాళి పున్నాగ వరాళి శంక, రాభరణము ... రామక్రియయు మేళ రామక్రియ వసంతసామంత శుద్ధ వసంత మధ్య, మాదులు. ప్రబంధ. 1. 96.

వసంత కుసుమాకరము సం. వి. అ. పుం. ప్రమేహములను బోఁగొట్టెడి యౌషధవిశేషము.

వసంతగంధము సం. వి. అ. పుం. తుంగవృక్షము. (శ్రా. ని.)

వసంతఘోషి సం. వి. న్. పుం. కోకిలము, కోయిల. (శ్రా. ని.)

వసంతజ సం. వి. ఆ. స్త్రీ. 1. వాసంతి, మాధవీలత, బండి గురివెంద (వృ. వి.) 2. వసంతోత్సవము.

వసంతతిలక సం. వి. అ. స్త్రీ. (ఛంద). ఒకానొక వృత్తము.

వసంతతిలకము సం. వి. అ. న. (ఛంద) వృత్త భేదము. ప్రతిపాదమునను వరుసగా త, భ, జ, జగణములు రెండు గురువులును పదునాలుగక్షరములునుగల యొకానొక వృత్తము.

వసంతదూత నం. వి. అ. పుం. 1. కోకిలము. 2. చైత్రమాసము, 3. హిందోల రాగము (దీనిని శిశిర వసంత ఋతువుల సంధిని పాడుదురు.) 4 చూతము, మామిడి చెట్టు.

వసంతదూతి నం. వి. ఈ. స్త్రీ. 1. పాటలీవృక్షము. 2. ఆఁడు కోకిల. 3. మాధవీలత, బండి గురివెంద తీఁగ.

వసంతద్రుమము నం. వి. అ. పుం. ఆమ్రవృక్షము, మామిడిచెట్టు.

వసంతపంచమి నం. వి. ఈ. స్త్రీ. మాఘశుక్ల పంచమి.

వసంతబంధువు నం. వి. ఉ. పుం. మన్మథుఁడు.

వసంతము వి. పసుపు సున్నము కలిపిన యెఱ్ఱని జలము.

రగడ. ... సతతముమ గందపు వసంతములఁ బంతములు, వ్రతులకుమ నయ్యె రసవంతములు కాంతములు ... రాఘ. 2. 6.

క. అంతట నాగసరంబుల, నింతులు తానముల మిగుల పెచ్చింపుచు సామంతము పరవన్ బువులవ, సంతములోను గనుఁగొనుచుఁ జనుదే మఱియున్. యయా. 4. 158.

సీ. మొవమున కెగయు చన్గవపైని నునుమోవి తళుకు గుంకుమవసంతములు చల్ల ... దశా. 2. 278.

జ : వసంతములాడు.

వసంతము నం. వి. అ. పుం. 1. చైత్రవైశాఖ మాసాత్మక మైన యొకానొక ఋతువు. 2. (సంగీ.) రాగ విశేషము. 3. అతిసారము, రోగ విశేషము.

వసంత(మా)ములాడు అ. క్రి. (వసంతము + ఆడు) వసంతము చల్లుకొను.

చ. .... ఇందఱము ధన్యుల మైతి మటంచుఁ బుట్టముల్, చపలతఁ ద్రిప్పి పువ్వుల వసంతములాడుచుఁ బాడుచున్ గతత్రపులయియాడుచుం బ్రజలు దద్దయుఁ బండుగ సేసిరెల్లెడన్ ... భాగ. 9. 318.

న. క్రి. చల్లుకొను.

గీ. తగవుదప్పని జగడమీ తరుణులందు, సూటివడె మేలుమేలని జోకఁ జెలులు, సరసమాడంగ విరుల వసంతమాడి,రా లతాంగులు పంకేరుహాకరమున. కవిరా. 4. 98.

(వసంతము, పారాణి కలిపిన నీరు వివాహాది శుభములందుఁ బరిహాసార్థము వసంతము చల్లుకొనుట యాచారము.)

మ. .... కటిస్థలిపై వేవలి మొగ్గ వ్రాలనడుగుల్ చండింప నేత్రాంబుజం,బులు గన్నీట వసంత మాడ నరిగెం బూఁబోఁడి ఖేదంబునన్ ... సారంగ. 3. 44.

(ఇట స్నానముచేయుట అనిభావము.)

వసంతయోధుఁడు నం. వి. అ. పుం. మన్మథుఁడు.

వసంతవిలాసములు నం. అ. పుం. వి. బ. వస్త్ర విశేషము.

వ. ... నాగ బంధంబులును బూజాబంధంబులును జలపంజరంబులును కామవరంబులును ... ద్రౌపదీ స్వయంవరంబులును ... వసంత విలాసంబులును రత్న కీలితంబులును .... ధరియించి .... ద్వా. 3. 206.

వసంతసఖుఁడు నం. వి. అ. పుం. మన్మథుఁడు.

వసంతావతారము నం. వి. అ. పుం. వసంత ఋతువు రాక, వసంతప్రారంభము.

వసంతుఁడు నం. వి. అ. పుం. 1. మన్మథునికి సహచరుఁడుగా నెంచఁబడెడు నొకదేవుఁడు. 2. నాటకములందు విదూషకుని మాఱుపేరు.

వసతి నం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. వసించుట, ఉనికి. 2. వాసస్థానము, ఇల్లు. 3. ఆస్పదము, స్థానము. 4. శిబిరము, మార్గమధ్యమున నాఁగెడి బస. 5. రాత్రి. 6. జైనమఠము.

వసథము నం. వి. అ. న. 1. బస, మార్గమధ్యమున ఆఁగెడు చోటు.

2. పిట్టగూడు.

వసది వి. (నం. వసతిః) బుద్ధాలయము.

ద్వి. అరయ నేకాంత రామయ్య శాపమున, సరి నబ్బలూరి వసది గూలినట్లు ... పండితా. మహిమా. 257.

ద్వి. వసదులన్నియు వ్రచ్చివైసించెగాదె ... బస. పు. 144. పా. 15. పం.

వసనము నం. వి. అ. న. 1. వసించుట, బస చేయుట.

2. ఇల్లు, గృహము. 3. బట్టలు ధరించుట. 4. వస్త్రము, బట్ట. 5. స్త్రీకటిభూషణము, మొలనూలు మొ.

వసనాభి వి. విష విశేషము. వత్సనాభి (బ్రౌ. ని.)

వసపడు అ. క్రి. (వసము+పడు) శక్యమగు.

క. వసుధం బుత్తారిక దు,ర్వ్యసనము సైతమును దండ్రి వారించుటకున్, వసపడదఁట మఱి రాజ్య వ్యసనము వారింప నెంత వాఁడెవ్వాఁడున్. ఆము. 4. 192.

వసపోవు అ. క్రి (వసము+పోవు) శక్యమగు, వశమగు.

సీ. పవిచేత వసపోనిదివిజేంద్రరిపుతపోవితతికి నిదిగదా వేలువిత్తు ... చం. రా. 3. 45.

మ. ... ఎదిరింపన్ వసపోక భీతిలిరి దేవేంద్రాదు లుర్వీశ్వరా ... ఉ. రా. 4. 326.

సీ. వడిగాలి వడినిల్వ వసపోక బలితంపుసరిపెణల్ దునియ వేసరక నిగుడు ... శుక. 1. 170.

(దీనికిఁ బ్రాయికముగా వ్యతిరేకార్థమునందే ప్రయోగము గానవచ్చుచున్నది.)

వసము=**వస²** (సం. వశ.) 1. వి. అధీనము.

ద్వి. కసిమసంగిన శత్రుగణముల జముని, వసము చేయుచు బరవసము చూపుచును .... ద్వి. పరమ. 6. 465. పా.

వ. వల్లియలువైచి కోడెలం బట్టి పెనచి కారూళ్ల జట్టి కాయిలకు వసంబుచేయు బరవసం బెసంగ... హరి. పూ. 5. 142.

సీ. వెనరాహుతులతోన వసమఱిహయములు గెడసి యెయ్యెడలను బుడమిఁ గప్పె ... భార. అర. 6. 225.

(వసమఱు=స్వాధీనత తప్పు.)

క. అసురజనని కడునార్తిని, వసమఱి యిట సేయఁదగునె వాసవ యనఁగా ... హరి. పూ. 1. 86.

చ. తరుణియొకర్తు కంఠమునఁ దాల్పఁగఁ దావ నమేదిహారముల్, కరములయందుఁ బూని పతిఁ గన్గొనవచ్చె రయంబుమై... కవిక. 3. 152.

2. శక్యము.

క. అసమాలంబమశబ్దము,రసగంధస్పర్శరూపరహితంబగుటం, బసరించు నింద్రియములకు, వసంబుగాదొందఁ బరమవస్తువు పుత్రా. భార. శాం. 4. 174.

మ. ...కుమతధ్వాంతార్క బింబంబుదు, ప్ర్వసహం బెవ్వని చక్రమట్టి హరికిం బ్రత్యర్థియై నిల్వఁగా, వసమే యెంతటివానికిన్ వెఱకు నవైరస్యముం బూనఁగన్. హరి. పూ. 3. 215.

గీ. ... దుసికిలఁగఁ గాదె సవరింప వసముగాక, పుష్పబాణుని చెఱకువి ల్విడమిఁ బడియె .... ఆము. 2. 65.

జ : వసపడు, వసపోవు.

వసల(లా) వి. కొయ్యకు అదుకు వేసెడికొయ్య. (శ. ర, వా.)

వసార(రా) వి. పంచోది. (శ. ర. వా.)

వసాచ్ఛట సం. వి. ఆ. స్త్రీ. మెదడుముద్ద.

వసాఢ్యము సం. వి. అ. పుం. శిశుకము, ఒకజాతిచేప.

వసాపాయి సం. వి. న్. పుం. కుక్క.

వసి¹ వి. 1. కొనచెక్కినకొయ్య; కొయ్య.

ఆ. ఉరులు జిగురుగండె దెరలును బోనులు, వారువారెవలును వసులుగసులు. మిఱ్ఱువలలు పేట్లు గోళ్లు దీమంబులు, నాదిగాఁగఁ దెచ్చిరాటవికులు. పి. శకుం. 1. 116.

సీ. వసులుగసులుపోగు వాఱువెంద్రుక త్రాళ్లు బలువింట్లువమ్ములు బల్లెములును ... హరిశ్చ. 2. 6.

సీ. వెస అంపమున నిడ్డ వసిగఁ గొన్నిటని సుమంతలుగా మఱుమాడియాడి ... భార. విరా. 5. 35.

2. మొనమీఁదుగా నాఁటిన మేకు

చ. లసికిరి జోదులగ్గలికలగ్గల కెక్కినఁ గుంతపంక్తులన్, వసుమతిఁ గూల్చియున్ గదల వైచియు గత్తుల వ్రక్కలించియున్, వసుల వధించియున్ ముసలవర్గములం బడ మోది వాలుకల్, మసలకవేసి వంచియును మందుల తిత్తులు గాల్చి వైచియున్. రావి. 5. 31.

సీ. ... వసిగసిమేనక వసుధశంకు ...

గీ. ... భేద వామంబులగుచు శోభిల్లుచుండు ... ఆం. భా. 2. 218.

3. ముల్లు.

సీ. ములు వసియనఁగను జెలఁగుఁ గంటక
సంజ్ఞ .. అం. భా. 2. 38.
ఆ. విరహిణీజనంబు వీఁడెపో నొప్పించు వసుల
మూట యిట్టి వానిఁ బట్టి, పగలు తీర్తమంచుఁ
దొగతేనిఁ బొంతురు, నగరి సౌధశృంగనలిన
ముఖులు ... రామా. 1. 143.
4. ప్రాపు, ఆశ్రయము, అవలంబము.
క. చెందిన తత్పుణ్యము వసి,గం దరుణీయుండు
మింకఁ గల్పతుయమౌ, నందాక బ్రహ్మ
లోకము, నం దవ్యయదివ్యసుఖసమన్విత వగు
చున్ ... థై. శ్రీరంగ. 4.793.
ఆ : వసికొయ్య.
వసి^{2} విఅ. మిక్కిలి. (వాడు, వాలు, తాఁకు
మున్నగు వానికి ముందుఁ గానవచ్చుచున్నది.)
క. బెడిదమగు నెండసోఁకునఁ, దొడిమలు వసివాడి
ననలు దొరఁగె లతల నెల్లెడ ... పారి 4. 19.
క. ఒడలు వసివాళ్లు వాడన్, వెడయూర్పు
నిగిడ్చి .... సారంగ 2. 216.
జ : వసియాడు, వసియార్పు, వసివాడు, వసి
వాళ్లు, వసివాళ్లువాడు.
వసి^{3} వి. (సం. వశము) ఉత్సాహము, పూనిక.
వ. ... ఇవ్విధంబున వయూర్యార్వసియు వసి
మాలఁ బెనంగి ... హర. 7. 184.
ద్వి. వసిగుర్చు కృతులు వా వడ్లను బెరుగు, బిసుగు
చందపు బిలిబిలికృతుల్ కృతులె ... పండితా.
దీక్షా. 6. పా.
జ : వసిగొను
వసి సం. వి. ఇ. పుం. 1. వస్త్రము, బట్ట. 2. వాస
సావము ఇల్లు. 3. ఉనికి.
వసి(యి)ంచే సం. అ. క్రి. ఉండు, పడు.
క. వినుచిల్ల యిడిన యాయుధ,మును విషలిప్తమగు
శస్త్రమును నెట్టి యమి,త్రునిపై నైనఁ బ్రయో
గిం,చిన వరపతి నరకమున వసించు నృపాలా.
భార. శాం. 2. 420.
ద్వి. ... ఆపురి నెలకొనిచిరాబ్దములు, వసియించి
యటమీఁద వసుధపైఁ గలుగు, నసమాస్త్ర
గురుని దేహములుఁ దీర్ఘములుఁ, గనుఁగొంచు...
ద్వి. పరమ. 3. 171.
ద్వి. బసవేశ్వరుండు నశ్చాలుని యంద, వసియించి
సత్యంబు వరదుఁడై యునికి ... పండితా.
పురా. 168. పా.
వసికొ(గొ)య్య (వసి+కొయ్య) వి. కొనచెక్కిన
కొయ్య.
సీ. పందిళ్ళు వెట్టించి పైఁగొమ్మ లెగయించి
గుండు దూలము వసి కొయ్యఁ గూర్చి ...
ఉ. హరి. 2. 92.
సీ. మసక తిత్తులు తుంగకసవు చాపలు వసి
గొయ్యలు జనప మోకులును వలలు ... చెన్న.
2. 204.
వసిగొను అ. క్రి. (వసి^{3}+కొను) పూను, ఉత్సహించు.
ద్వి. వసిగొని హరియు దేవతలు నెత్తంగ, వెసనోపి
శేయక్ష వినిహిత తృణము .... బస. పు.
6. 899. పం.
ద్వి. కనవుమో పుత్తమాంగమున నుండియును, వసి
గొని పై నుర్లఁ గసవు క్రిందటను, వరదనారగ
మీఁద వానయుఁ గురియ ... పండితా. దీక్షా.
50. పా.
ద్వి. బసవతీర్థం బేఁగు పరస యనంగ, వసిగొని
యిలఁ గ్రిక్కిటిసి వచ్చువారు .... బస. పు.
2. 145.
వసితము సం. విఅ. (అ. ఆ. అ.) 1. ధరింపఁబడినది.
2. నివసించుచున్నది. 3. నిలువచేయఁ బడినది.
(ధాన్యాది.)
వి. అ. న. నివాసము, ఇల్లు.
వసియాడు (వసి^{2}+ఆడు. అ. క్రి. మిక్కిలి తిరుగు.
సీ. .... వ్రచ్చి వందఅలాడు వాహరిపులఁ ...
గీ. జేంపి వసియాడు శశములగుంపుకుఱికి, చించి
చెండాడు కణుజుల ... దుష్యంత భూప ....
పి. శకుం. 2. 12.
వ. .... వసియాడు చిన్ని యడుగులతో... ఉ.రా.
4. 221.
వసియార్పు వి. (√ వసియాడు) మిక్కిలి యాడిం
చుట.
మ. జిగురంబళ్ళ పెనంబులున్ దిలరస స్నిగ్ధోష్ణ
కుంభంబులున్, పొగ బాణంబులుఁ జిచ్చుబుడ్లు
వసి యార్పుం బాధు ఖండంబులున్ ... రంగా,
3. 88.

వసిరము సం. వి. అ. న. సముద్రపుటుప్పు.

వసివాడు అ. క్రి. (వసి^{2} + వాడు) మిక్కిలి వాడు.

క. ఏవంవిధఘనసాత్త్విక, భావావృతి నా లతాంగి భావోదిత ల,జ్జావనతానన నీరజ, యై వసి వాడంగఁ జెలులు హాసనోన్ముఖులై. చంద్రా. 5. 28.

చ. చెదరిన ముంగురుల్ తరుచు చెమ్మటఁ దోగిన తళుకుఁ జెక్కులున్, వదలిన కప్పుఁ గొప్పు వసి వాడిన మే నొకయింతజాఱు ప,య్యెద యసియాడు లేఁగవును నిట్టటుఁ దొట్రిలు పద్వ యంబుఁ బె,ల్లొదవెడి యూర్పులుంగల తలో దరిఁ గన్గొని రాముఁడిట్లనున్. ఉ రా. 6 65.

ఉ. తేలెడు కన్నుదోయి వడదేరెడు ముద్దు మొగంబు సారెఁ గై,వ్రాలెడు గొప్ప కొప్పు వసివాడెడు నన్నువకౌను కాఁకలం, దూలెడు లేఁతమేను నయి తొట్రిలు నమ్మగనాలి .... పాండు. 3. 65.

వసివాళ్లు వి. బ. (√ వసివాడు) మిక్కిలివాడటలు.

గీ. కందకుండంగ వసివాళ్లు జెందకుండ, నొగల కుండఁగ శిఖరులు దగలకుండ, ననుచు రతి రాజ పూజనాయత్తచిత్త, కలనఁ బుష్పోపచయసము త్కంఠలగుచు. చంద్రా 4. 233.

సీ. లివహత్తి బిగికౌఁగిలింతల వసివాళ్ళఁ గనుపట్టు నెమ్మేను గప్పి కప్పి ... ఉ. హరిశ్చ4. 49.

వసివాళ్ళు(కులు)వాడు (వసివాళ్లు + వాడు) అ క్రి. మిక్కిలివాడు.

క. వసివాళ్లువాడి యవ్వుడు, వసంతసమయంపు టెండవలనన్నెఱివోఁ, గనుగందులు గందిన నవ, కుసుమలతికవోలె మిగులఁ గోమలి యొప్పెన్. కళా. 4. 106.

మ. ... అప్పున మెవ్వాఁడో యొకండు రాత్రి సురతప్రౌఢిం దనుం దేల్చినన్, వసివాళ్వా డుచు వచ్చుచున్నయది కర్ణాటాంగనంజూచితే... క్రీడా. 1. 86.

సీ. క్రొవ్విరులెనఁగి..., వీఁగారుచనుఁగవ వ్రేఁగునఁ గాఁదీగవడువసివాళులు వాడుచుండు ... కు. సం. 8. 9.

వసి(శి)ష్ఠుఁడు సం. వి. అ పుం. బ్రహ్మమానస పుత్త్రులలో నొకఁడును, సూర్యవంశపు రాజులకులగురువు నగు ఋషీశ్వరుఁడు. (సప్తర్షులలో నొకఁడు.)

వసుంధర సం. వి. ఆ. స్త్రీ. భూమి.

వసు(సూ)కము సం. వి. అ. పుం. 1. అర్కవృక్షము, జిల్లేడు చెట్టు. 2. అగిసె చెట్టు.

న. 1. సముద్రపు టుప్పు. 2. భూమి నుండి త్రవ్వి తీయఁబడిన యుప్పు.

వసుకీటము సం. వి. అ. పుం. బిచ్చగాఁడు, యాచకుఁడు.

వసుద సం. వి. అ. స్త్రీ. భూమి.

వసుదేవత సం. వి. అ. స్త్రీ. 1. ధనిష్ఠానక్షత్రము. 2. నవమీ తిథి, పక్షములలోఁ దొమ్మిదవ దినము ఇట్లే వసుదేవ్య.

వసుదేవుఁడు సం. వి. అ. పుం. యదువంశస్థుఁడైన శూరుఁడను నతని పుత్రుఁడును, శ్రీకృష్ణుని తండ్రియునగు క్షత్రియుఁడు. (కుంతీదేవి సోదరుఁడు.)

వసుధ సం. వి. ఆ. స్త్రీ. 1. భూమి. 2. నేల, ప్రదేశము.

వసుధాధరము సం. వి. అ. పుం. పర్వతము, కొండ.

వసుధాధిపుఁడు సం వి. అ. పుం. రాజు, పుడమిఱేఁడు.

వసుధానగరము సం. వి. అ. న. వరుణుని పట్టణము.

వసుప్రభ సం. వి. ఆ. స్త్రీ. అగ్నిహోత్రుని సప్తజిహ్వలలో నొకటి.

వసుప్రాణుఁడు సం. వి. అ. పుం. అగ్ని.

వసుమతి సం. వి. ఈ. స్త్రీ. భూమి,

వసులు అ. క్రి. తొలఁగు, అపసరిల్లు. (శ.ర.) ఉః వసులపాతర.

వసులపాతర వి. (వసులు + పాతర) ఒకజాతి పందెపు కోడిపుంజు. (ఆ పుంజులవంటి వారు.)

గీ. వసులపాతరలై వీరునుసులనీయ,రు... సారంగ. 2. 127.

(ఇట "వసులపాతర" వంటివారు. అని భావము.)

వసువు సం. విశ. (ఉ.) 1. మధురమైనది. 2. ఎండినది.

వి. ఉ. న. 1. ధనము. 2. రత్నము. 3. బంగారము. 4. నీరు. 5. పదార్థము, ద్రవ్యము. 6. సైంధవ లవణము. 7. వృద్ధియనెడి మందు దినుసు. 8. ఒకజాతి సీమ చిక్కుడుగింజ.

పుం. 1. ఎనిమిది సంఖ్య. 2. కుబేరుఁడు. 3. శివుఁడు. 4. అగ్ని. 5. వృక్షవిశేషము, అగిసెచెట్టు. 6. మడుగు, జలాశయము. 7. కళ్లెము. 8. పలుపు. 9. ఉరిత్రాడు. 10. కిరణము. 11. సూర్యుఁడు. ఐ అష్టవసువులు. అపుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, ధరుఁడు, అనిలుఁడు, అనలుఁడు, ప్రత్యూషుఁడు, ప్రభాసుఁడు అనువారు.

స్త్రీ. 1. కిరణము. 2. ప్రకాశము, కాంతి. 3. వృద్ధి యనెడి మందు దినుసు.

వసుశ్రేష్ఠము నం. వి. అ. న. 1. మేలిమి బంగారము. 2. వెండి, రజతము.

వసుషేణుఁడు నం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. కర్ణుఁడు.

వసూర నం. వి. ఆ. స్త్రీ. లంజె, ఱంకులాఁడి.

వసూలు వి. (త. హిం. వసూల్, క. వసూలు) జేమ, పోగుచేయుట. (శ. ర., వా.)

వస్కరాటిక నం. వి. అ. స్త్రీ. వృశ్చికము, తేలు.

వస్తము నం. వి. అ. న. వసతి, నివాసము.

పుం. ఛాగము, మేఁక.

వస్తాదు వి. 1 జెట్టి.

సీ. బిరుదు వస్తాదులఁ బేర్వేర నాడాడ ముస్తాదుగా నిల్వఁ గుస్తరించి ... రంగా. 2. 198.

2. ఉపాధ్యాయుఁడు, యజమానుఁడు. (శ. ర.)

ఙ : వస్తాదుతనము.

వస్తాదుతనము వి. (వస్తాదు+తనము) బంటుతనము.

గీ. రవివికసనంబు లేనట్టి దివస మేల, ధైర్య మొదవని వస్తాదుతన మదేల .... వేణు. 42.

వస్తి నం. వి. ఇ స్త్రీ. 1. వసతి, నివాసము. 2. పొత్తికడుపు. 3. పొత్తికడుపు చుట్టు నుండెడి యస్థిపంజరము, వస్తికము. 4. మూత్రాశయము, ఉచ్చతిత్తి. 5. చిమ్మన గొట్టము

వస్తిమలము నం. వి. అ. న. మూత్రము.

వస్తిశోధనము నం. వి. అ. న మూత్రాశయమును శుద్ధిచేసెడి మందు, మూత్ర వర్ధకమైన మందు.

వస్తుకవిత నం. వి. ఆ. స్త్రీ. వర్ణింపఁబడు వస్తువు కన్నుల కగపడునట్లు చేయు రచనా విశేషము.

క. భారవియు వస్తుకవితను, భారవియును బరఁగి రుదయపర్వతశిఖరా, గ్రారోహణేంద్ర కీలన, గారోహణ వర్ణనల జనారాధితులై. కు సం. 1. 20.

వస్తురచన నం. వి. ఆ. స్త్రీ. శైలి, అంశముయొక్క కూర్పు, ఫక్కి.

వస్తువు నం. వి. ఉ. న. 1. సత్యపదార్థము, నిజమైన పదార్థము. 2. పదార్థము. 3. సొత్తు, ధనము. 4. తత్త్వము, స్వభావము. 5. వస్తుసాధనము, కారణము. 6. నాటకము నందలి యితివృత్తము, కథాంశము. 7. వస్తుసారము. 8. కల్పన, పన్ను గడ.

వస్తూపమ నం. వి. ఆ. స్త్రీ. ఉపమాలంకార భేదము, ధర్మలుప్త.

వస్త్యము నం. వి. అ. న. ఇల్లు, గృహము

వస్త్రకుట్టిమము నం. వి. అ. న. 1. పటగృహము, డేరా. 2. గొడుగు.

వస్త్రగృహము నం. వి. అ. న. పటగృహము, డేరా.

వస్త్రగ్రంథి నం. వి. ఇ. పుం. నీవి, పోఁకముడి.

వస్త్రనిర్ణేజకుఁడు నం. వి. అ పుం. బట్టలుతుకువాఁడు, చాకలి.

వస్త్రపుత్రిక నం. వి. ఆ. స్త్రీ. ఆటబొమ్మ.

వస్త్రపూతము నం. విఙ. (అ. ఆ. అ.) గుడ్డతో వడియఁగట్టఁబడినది, వస్త్రగాలితమైనది.

వస్త్రభేదకుఁడు నం. వి. అ. పుం. బట్టలు కుట్టువాఁడు, కుట్టుపనివాఁడు.

వస్త్రభేది=వస్త్రభేదకుఁడు నం. వి. న్. పుం.

వస్త్రము నం. వి. అ. న. 1. బట్ట, వలువ. 2. దుస్తు, ఉడుపు.

వస్త్రయోని నం. వి. ఇ. పుం. వస్త్రములకు సాధనమైన దూది, ఉన్నె, పట్టు మొ.

వస్త్రరంజనము నం. వి. ఆ. న. కుసుంభము, రంగు. (వాచ.)

వస్త్రాంచలము నం. వి. అ. పుం. చీరచెఱఁగు, బట్టయంచు ఇట్లే వస్త్రాంశము.

వస్త్రాగారము నం. వి. అ. పుం. న. 1. పటగృహము, డేరా. 2. బట్టలయంగడి. (విల్యమ్సు.)

వస్త్వభావము నం. వి. అ. పుం. 1. సత్యములేమి, యాథార్థ్యము లేకుఁడుట.

వస్నవము సం. వి. అ. న. కటిభూషణము, మొల నూలు, ఒడ్డాణము. మొ.

వస్నము సం. వి. అ. న. 1. కూలి. 2. జీతము. 3. బత్తెము. 4. ధనము. 5. వస్త్రము. 6. చర్మము. 7. మృత్యువు, చావు.
పుం. న. మూల్యము, వెల.

వస్నస సం. వి. ఆ. స్త్రీ. స్నాయువు, నరము.

వస్నికుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కూలికిఁబని చేయు వాఁడు.

వస్వౌకసార సం. వి. ఆ. స్త్రీ. 1. ఇంద్రుని పురము, అమరావతి. 2 కుబేరపురము, అలకాపట్టణము, 3. అమరావతికి లేక అలకాపురమునకు సమీపమునఁ బ్రవహించెడినది.

వహ సం. వి. ఆ. స్త్రీ. నది.

వహంతము సం. వి. అ. పుం. 1. వాయువు, గాలి. 2. శిశువు.

వహతము సం. వి. అ. పుం. వృషభము, ఎద్దు.

వహతి సం.వి.ఇ.పుం. 1.ఎద్దు. 2. గాలి. 3 మిత్రుఁడు, సలహా చెప్పువాఁడు.
ఈ స్త్రీ. 1. నది.

వహతుఁడు సం.వి.అ.పుం. 1. బాటసారి, పాంథుఁడు.

వహనము సం. వి. అ. న. 1. తీసికొనిపోవుట, మోయుట, 2. పోషించుట, బ్రోచుట. 3. ప్రవహించుట. 4. బండి మొదలగు యానము. 5. ఓడ, పడవ.

వహము సం. వి. అ. పుం. 1. మోయుట, తీసికొని పోవుట. 2. పోషించుట. 3. ఎద్దుమూఁపురము, వృషభస్కంధము. 4. బండి మొదలగు యానము. 5. అశ్వము. 6. వాయువు. 7. బాట, మార్గము. 8. పదము. 9. నాలుగు ద్రోణముల పరిమాణము. 10. ప్రవాహము.

వహి[1] వి. 1. విధము.
ఉ. పంటవలంతినోముగమి పంటవహిన్ రహిమించు వాని వాల్గంటివడిన్ హరించి తెలిఁగంటి వజీరుల ద్రుళ్లడంచెదన్ .... చం. రా. 5. 56.
చ. గెలిచినగెల్పు లర్థితతికిన్ దిన మిచ్చిన యీవులన్వహుల్, తలఁచిన విక్రమార్కు లోకలక్షయుఁ గర్ణులు కోటియుంగదా, కలిగిన నీడ ధత్తురు. విజ. వి. పీఠిక. 14.
సీ. మకరవైఖరి వైరినికరంబు చెలరేఁగ వసజనాథుఁడు వార్ధి వహి వహించె ... ఉ. రా. 2. 50.
2. ప్రసిద్ధి.
ఉ. అన్వహమున్ బ్రవృద్ధమగు నంబుజనాభ పదారవిందభక్తి న్వహికెక్కుచున్ వసుమతీ సురవంశవతంస మెల్ల వారు న్వినుతింపఁ బెంపెసఁగుఁ బ్రోది యొనర్చుచుఁ దల్లి తండ్రి నెం,దు న్వివిధానురూపతను దోహదభోజనపూజనాదులన్. పాండు. 2. 12.
ఉ. లక్షణ లక్ష్యకోటి పదిలంబుగ మేటికవుల్ నుతింప శ్రీ,దక్షుఁసంస్కృతాంధ్ర కవితా పదవిన్ వహికెక్కి శబ్ద వైచక్షణిమించు వన్నె విశారదుఁడై తగు తిక్కయజ్వ ... వాల్మీకి. 1. 11.
రగడ. ... మంచు ముంచుకొన మావులుస్రుక్కెన్, మంచినీళ్ళరుచి మహి వహికెక్కెన్ ... బహు, 2. 13.

వహి[2] వి. (క. వహి.) లెక్క పుస్తకము. 2. పుస్తకము (శ. ర.)

వహి(యి)ంచు సం. స. క్రి. 1. మోయు.
క. మహనీయ భవత్పదవీ, మహితుండై నహుషుఁ డేచి మదమున ధర్మ, స్పృహదక్కి తన్ను నిప్పుడు, వహియింపఁగ నమ్మునీంద్రవర్గము బనిచెన్. భార. ఉద్యో. 1. 195.
2. పొందు, ప్రాపించు.
క. విహితాత్ముండై లజ్జా,మహితంబగు నాళదొఱఁగు మదితో సకల, స్పృహయును నెవ్వని యందును, వహింపని యతుల మైనవ్రతముం బూనెన్. భార. శాం. 3. 165.
క. చైతన్య శక్తి బురుష స్వమేతత్వవిశేషమున వహించుఁ బ్రకృతి త,జ్జాత యగును బుద్ధి తదు, ద్భూత మహంకార మదియుఁ బొరయుం జిత్తున్. భార. శాం. 4. 270.
3. అవలంబించు
ఉ. ఏమెయినైన వంచన వహించి తొలంగుట మత్స్యమీహితం,బు ... భార. విరా. 1. 177.

వహించేకొను (వహించు+కొను) సం. అ. క్రి. పక్షమవలంబించు.

ఉ. ఏ నటు వేఁటఁ బోవఁ గని యిందులకున్ శెకు
కావగింజ యం,తైనను లేక చేయనగు నా తగు
నా యన కెఁతచేసెనే, వానికిఁగా వహించుకొని
వచ్చితివా ... సారఁగ. 3. 69.

వహి(త్ర)కము నం. వి. అ. న. ఓడ; పడవ.

వహే(హై)డకము నం. వి. అ పుం. విభీతకము, తాండ్ర చెట్టు.

వహ్ని నం. వి. ఇ. పుం. 1. అగ్ని; అగ్ని దేవుఁడు. 2. జాఠరాగ్ని. 3. నల్లజీడిచెట్టు. 4. చిత్రమూలము. 5. రేఫము. 6. యాజకుఁడు.

వహ్నికరము నం. విశే (అ. ఈ. అ.) 1. నిప్పంటించునది (గలకొనఁ జేయునది. 2. జాఠరాగ్ని వృద్ధి పొందించునది.

వహ్నికాష్ఠము నం. వి. అ. న. దాహాగురువు, ఒక విధమగు అగురు చెక్క.

వహ్నిగంధము నం. వి. అ. పుం. 1. ధూపము. 2. గుగ్గిలము, యక్షరసము.

వహ్నిగర్భము నం. వి. అ. పుం. 1. శమీవృక్షము, జమ్మిచెట్టు 2. వెదురు. (వృ వి.)

వహ్నిదీపకము నం. వి. అ. పుం. కుంకుమ పువ్వు.

వహ్నినామము నం. వి. న. పుం 1. నల్లజీడి చెట్టు, చిత్రమూలము. (వృ. వి.)

వహ్నిబీజము నం. వి. అ న. 1. బంగారము. 2. నిమ్మ చెట్టు, 3. జీరకము, జీలకఱ్ఱ, 4. రేఫాక్షరము.

వహ్నిభోగ్యము నం. వి. అ. న. ఘృతము, నెయ్యి.

వహ్నిమిత్ర(త్రుడు)ము నం. వి. అ. పుం. వాయువు.

వహ్నియిచ్చు మి. అ. క్రి. అగ్ని సంస్కారముచేయు.

క. పలుమాఱును రామికి ను,త్తలపడియెను దాన
నిట్టిదశ నతఁడొందెం, జెలియగుట నితనిడొక్కఁకు,
నలఘువిధిన్ వహ్నియిచ్చి తది మేలకదా... భార.
శాం. 3. 515.

వహ్నిరేతస్సు(ము) నం. వి. స్. పుం. బంగారము.

వహ్నిరేతుఁ(తసుఁ)డు న. వి. ఆ. పుం. శివుఁడు.

వహ్నిలోహ(క)ము నం. వి. అ. న. 1. తామ్రము, రాగి, 2. కంచు, కాంస్యము. (వా.చ.)

వహ్నివర్ణము నం. వి. అ. న. ఎఱ్ఱకలువ, రక్తోత్పలము.

వహ్నివల్లభము నం. వి. అ. పుం. గుగ్గిలము.

నిహ్నిశిఖము నం. వి. అ. న. 1. కుంకుమపువ్వు. వ 2. కుసుంభము, ఒక విధమగు రంగు.

వహ్నిసంజ్ఞకము నం. వి. అ. పుం. చిత్రమూలము.

వహ్నిసఖుఁడు నం. వి. అ. పుం. వాయువు.

వహ్యము నం వి. అ. న. 1. రథము, తేరు. 2. పాలకి, బండి మొదలగు యానము.

విశే. (అ.ఆ.అ.) 1. వహింపఁదగినది, మోవఁదగినది. 2. కొనిపోఁదగినది.

వహ్వో అవ్య. ప్రశంసను దెలుపును. అరరే, బళీ అహహా.

మ. అరరే శౌరి బళీ ధ్రువుం డహహా శక్రాక్ష్యుండు వహ్వో తలో, దరి ప్రహ్లాదుఁడు మేలు...
వరాహ. 8.93.

వా

వా = వాయి వి. (నం. వాక్) 1. మాట.

సీ. ఎదిరివా ఖండించు టిది దెప్పరము సుమ్మి జలగ
జంపులు జోగి జంగకొలము .... హార. 2. 51.

2. నోరు.

గీ. .... వాకల దటంచు నెన్నేని వదరుచుండ, శిక్షఁ
జేయక యుంట యుపేక్షగాదె .... వాల్మీకి.
3. 23.

క. నా పేరు శంభుమిశ్రులు, వాపాఠము విద్య
లెల్ల వనజాసనుఁడున్, నా పాటిగాఁడు ....
సుద. 2. 28.

చ. ... ఇప్పుడు నరుఁ గాంచి మీ రతని పోటును
తించుచు భీతి నిట్లు వా, విడిచి యనేక భంగిఁ
బృథివీపతి పీటిఁడిఁ జేయు టొప్పునే ... భార.
విరా. 4. 200.

3. ఆహారము.

ఉ. అప్పుడు దేవదారువిపినాంతరసీమవసించు సంయముల్, విప్పగు భూమివన్నము ఫలింపక చెట్టులు
నెండిపోయె వా,తప్పినఁబోవుఁ ప్రాణములు
తప్పదురం డని మున్ను గౌతముం, జెప్పఁగ విన్న
వారగుటఁ జేరిరి తచ్ఛతశృంగశైలమున్.
వరాహ. 10. 61.

4. నూయి గోయి మున్నగువాని ముఖము, అగ్రభాగము.

సీ. ... సగము దుమ్మునఁ బూడి చిగిరింత వా మూయఁ బెరిఁగిన నూతిపాఁతరబోటియల .... ఆము. 6. 18.

5. ఖడ్గధార, కత్తివాదర.

ద్వి. ఈ రీతి కౌశికునింద్రజాలంబో, వాతప్పినదొ చేతివడిదప్పి చనెనొ, చూత మీతోయ మీచోద్య మీలీల, నసివోవ వచ్చు నాయసివోకయనుచు... ద్వి. హరిశ్చ. ఉ. 2557. పం.

ఉ. .... వా,తప్పక వ్రేసె నొక్కమొగిఁ దార్కొని భీముశిరంబు వకుమున్ ... జై. భా. 2.79.

జ : వాకట్టు, వాకలివె, వాకల్వకాయ, వాకాటు, వాకిలి, వాగొను, వాకొలుపు, వాక్రుచ్చు, వాగంటిపులుఁగు, వాగళ, వాచఅచు, వాచవి, వాచూరు, వాతప్పు, వాదోడు, వాపుచ్చు, వాబి అను, వాయిడువు, వాయోడు, వావాఁడి, వావాదము, వావాదు, వావిడుచు.

వాఃకిటి సం. వి. ఇ. పుం. శిశుకము, ఒకజాతి చేఁప, ఉలూపి.

వాఃపసభ వి. సం. ఆ. స్త్రీ. వరుణసభ.

చ. అజుసభఁ జెప్పు మింద్రుసభ నాడుము వాఃప సభ న్గణింపుము ... హరి. ఉ. 6. 106.

వాఃపుష్పము సం. వి. అ. న. లవంగము.

వాంచు=వంచు స. క్రి. (√ వంగు) వంగఁజేయు.

ఆ. పతులపిఱుఁద మందగతి ముక్తకేశియై, పోవు దాని ద్రుపదపుత్రిఁ జూచి, యంతఁ గౌర వేంద్రు నంతిపురంబున, వారెల్లఁ దలలు వాంచి రడలి. భార. సభా 2. 293.

మ. అనినన్ మోమరవాంచితిన్ వినయలజ్జా యత్తచిత్తుండనై ... ఉ. హరి. 2. 21.

క. తల వాంచి మగుడ మునుఁగిడె ... పారి. 1. 111.

వాంఛ సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ, కోరిక, మనోరథము.

వాంఛచేయు మి. అ. క్రి. (వాంఛ+చేయు) కోరు.

సీ. ద్వీప మేలెడువాఁడు తేజస్వియై మహీవలయ మెల్లను నేల వాంఛచేయు ... ప్రబోధ. 2. 64.

వాంఛనము సం. వి. అ. న. కోరుట, ఇచ్ఛగించుట, అభిలషించుట.

వాంఛి సం. విశ. (న్. నీ. న్.) 1. కోరువాఁడు 2. కాముకుఁడు.

వాంఛించు సం. స. క్రి. కోరు.

గీ. ... అనుడు నా జిష్ణుఁ డిమ్మహాత్ముని తెలుంగు, సెప్పఁ జిట్టలు వినఁగ వాంఛించితేని, వినుము చెప్పెద నని యిట్టు లనియెఁ బ్రీతి ... భార. శాం. 2. 429.

వాంఛితము సం. విశ. (అ. అ. అ.) కోరఁ బడినది. అభిలషింపఁబడినది.

వి. అ. న. కోరిక. ఇచ్ఛ.

వాంఛిని సం. వి. ఈ. స్త్రీ. కామాతురత గల స్త్రీ.

వాంతము సం. విశ. (అ. ఆ. అ.) 1. క్రక్కఁబడినది; ఉమియఁబడినది. 2. పైకిఁ ద్రోయఁబడినది. వెడలఁ గొట్టఁబడినది.

వాంతాదము సం వి. అ. పుం. శునకము, కుక్క.

వాంతాశి సం. విశ. (న్. నీ. న్.) క్రక్కిన దానిని దినువాఁడు, మలభక్షకుఁడు.

వాంతి సం. వి. ఇ. స్త్రీ. 1. వమనము, క్రక్కు. 2. వెడలఁగొట్టుట.

వాంతికృత్తు సం. విశ. (త్) వమనకరమైనది, వాంతి చేయించునది.

వాంతిదము సం. విశ. (అ. అ. అ.) వమనకరమైనది, వాంతి చేయించునది.

వాంశము సం. విశ. (అ. ఆ. అ.) 1. వెదురునకు సంబంధించినది. 2. వెదురుతోఁ జేసినది, వెదురునకు సంబంధించినది.

వాంశి సం. వి. ఈ స్త్రీ. వంశరోచన, తవక్షీరము, వెదురుపాలు

వాంశికుఁడు పుం. వి. అ. పుం. 1. వెదురుకఱ్ఱల నరుకు వాఁడు, పిల్లంగ్రోవి యూదువాఁడు.

వాఁక[1] (సం. అవగా.) 1. ఏఱు.

క. నడకట్ట లిసుకతిప్పలు, మడలుఁ దరులు వాఁక లును గ్రమంబున నొకఁడున్, గడవఁబడకుండఁ గృష్ణుఁడు పడతులకును యమున యాటపట్టుగఁ జేసెన్. హరి. పూ. 8. 37.

సీ. వడిఁజాఱు విరితేనె వాఁకల దరుల వెంబడి ఘుమ్మను మృగమదము తావి... ఉ. రా. 3. 66.

క. ... ఏఱున వాఁక యన నదికి నెసఁగును బేర్లై... అం. శే. 45.

2. సెలయేఱు.

గీ. ... వాఁకయనఁగ, వాగనఁగ సెలయేఱు వా వ్రంత యనఁగ, నచలనది యొప్పు... ఆం. భా. 2. 30.

జ. వాఁక దాలువు.

వాఁక[2] విశే. (సం. వక్రః.) వంకర.

గీ. అంతఁ బరకాలుఁ డేలచూచు... తాఁకె వారిఁ, గలునడవిఁ బేర్చునొక వాఁక కనుమలోన ... పరమ. 4. 205.

వాఁక[3] వి. 1. ప్రదేశము.

చ. వలిమల యల్లువాఁడు తలవాఁక ధరించిన పూవుగుత్తి ... పారి. పీఠి. 6.

2. పార్శ్వము, ప్రక్క.

ద్వి. మూఁకచింతలఁ బడుమేక మామిళ్ల, వాఁక నొప్పెడు సరోవరము వీక్షించి ... బస. పు. 105. పా. 30. పం.

వాఁకదాలువు వి. (వాఁక[1] + తాలువు.) గంగాధరుఁడు, శివుఁడు.

ఉ. ... వే, గ్రుచ్చి కవుంగలించి వలిగుబ్బలి పట్టియు వాఁకదాలువున్ ... పాండు 1. 199.

వాఁకుడు వి. కంటకారిక, ఓషధి విశేషము.

గీ. వెలగ వాఁకుడు పల్లేరు ములక వేఁప, నగిరె నీర్గొబ్బి మొదలుగా జగతిఁ గల్గు, కంపలన్నియు వేవేఁగ గడచి కడచి ... హంస. 4. 9.

సీ. ... బృహతియా వాఁకుడునా ... ఆం. భా. 2. 59.

వాఁగడ వి. (వాయి + కడ) ముఖప్రదేశము.

గీ. దంష్ట్రికలు పాదమునఁ గొని తన్ని సంధి, నున్న యెముకను సంచున నూదిపట్టి, పాపి కదిలించి వెలికి యాపక్షి యధిక, వేగమునఁ బులివాఁగడ వెడలిపోయి. కేయూర. 3. 120.

వాఁగడుపు వి. (వాపు + కడుపు.) వాఁపు గల కడుపు.

సీ. బీదనరాలతోఁ బెరుఁగువాఁగడుపులో బల్ల నల్లడలందుఁ ద్రుళ్లిపడఁగ ... శుక. 3. 30.

వాగరత(ర్త) వి. సముద్రతీరము (శ. ర., శ్రా.)

వాఁగించు స. క్రి. (√ వాఁగు) మ్రోగించు, ధ్వనింపఁజేయు.

వ. ... ప్రచండంబగు వానిపిచండంబు వాఁగించి కాలం గాలు గిలించి... భాగ. 10. పూ. 1345.

వాఁగు అ. క్రి. (సం. గవచ్.) 1. వదరు, ప్రేలు.

సీ. వేదాంతయుక్తులు వినిరెండు నేర్చుక వాఁగి నాతఁడు రాజయోగి గాఁడు .... వేణు. గో. శ. 7.

2. మ్రోఁగు, ధ్వనించు.

ఉ. చెంగున దాఁటుఁ జూపులిరు చిక్కని బేడిస లేమొ మీఁటినన్, గ్రంగన వాఁగు గుబ్బలు చొకారపుఁదాళము లేమొ... విజ.వి. 1. 118.

వి. 1. సెలయేఱు,

చ. కదిసిన భీతి వానరులు కన్కనిఁ జాఱియు గహ్వరంబులం, దొదిఁగియు వాఁగువ్రంతఁ బడియుండియు... భా. రా. యుద్ధ. 912.

గీ. నెత్తురులఁ దోఁగి బవరంపు నేలఁ ద్రెళ్లి, సోఁకుదొర యొప్పె గట్టుఁనూఁడు జాతి, వాలు చేఁబడ్డ జేగురు వాఁగుఁగముల, తో నెనయు మేటి గుబ్బలతో దొరయుచు. అచ్చ. రా. యు. 558., అము. 673.

2. నది.

ఆ. మేఘమార్గ మెక్కి మేరుశైలముదాఁటి, మింటి వాఁగు నొరసి మిగుల మెఱసి .... తపతీ. 3. 20.

మ. దిననాథప్రతిరూపుఁ డాతఁ డెలమిన్ దేశాంతరాసక్తిమైఁ, జని యాశ్చర్యకరంబులౌ పురములున్ శైలంబులున్ వాగులున్, వనమధ్యంబులుఁ జూచుచుం దిరిగి... ద్వా. 9. 91.

3. సైన్యము.

క. వెలుఁగుగని కడఁగి యిరువాఁగులుఁ బోరికిఁ జొచ్చె .... భార. విరా. 3. 198.

చ.... తావకా, ప్రతిహతబాహుఁడఁట యిరువాఁగును జూడదె పాండవోత్తమా .... భార. కర్ణ. 3. 120.

చ. నడచెఁ గుమారువాఁగు భువనంబు సమస్తము నొక్కపాయగాన్ ... క. సం. 11. 595.

4. పక్షము, వైపు.

వ. వైరాగ్యానుబంధంబు లుడిగి యయ్యిరు వాఁగు వారును... హర. 6. 110.

5. జ. అలలు.

చ. గిరిఁ థ మెక్కి తమ్ము లిరు గ్రేవ గిరిద్వయ మట్లు దవ్వులన్, దురమునఁ దేరులై యొదవఁదోఁబడి వాఁగులు వచ్చులీల రాల్, గురియఁగ దేరిమీఁది పురికోటల కేతనదండ కోటులన్, దిగిగవనింగి మేన వడిసెం బయిపై నవ రక్తపూరముల్. కకు. 5. 114.

జ. వాఁగించు, వాఁగుడు.

వాఁగుడు వి. (√ వాఁగు) 1. ప్రేలుట, వదరుట.

(వ్యవ.) నీవాఁగు డింక చాలించు.

2. మ్రోఁగుడు, మ్రోఁత. (శ. ర.)

వాఁచు అ. క్రి. 1. మిక్కిలి అపేక్షించు; ఏఁకరు.

శా. ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహమౌ నంచునో, యేరా తమ్ముఁడ నన్నుఁ జూడఁజనుదే వెన్నాళ్లనో యుండి చ, క్షూరాజీవ యుగంబు వాఁచె నినుఁ గన్గొకున్కి ... పాండు. 3.33.

ఉ. .... కన్నులు వాఁచు నీ మొగము గానక యెప్పుడుఁ జూడకున్న నా, యన్న యిదేటికిన్ దమకమారసి చూచిన వింత వాఁడవే. యయా. 3. 145., వి. పు. 6. 102.

2. వాయించు.

ఉ. ....సొంపునిం, ప న్నటియించియుం దివిరి మద్దెల వాఁచియుఁ బ్రొద్దువోక యా, కన్నెలు కేళికావని నొకానొకనాఁడు మెలంగి రయ్యెడన్. చం. రా. 2. 98.

సీ. సరసిజాక్షియొకర్తు స్వరమండలము వాఁచటోటి యొక్కతె దండ మీఁటి పాడ. వాల్మీకి. 3. 125.

3. రోగముచే నుబ్బు.

(వ్యవ.) వానికి జబ్బుచేసి కాళ్ళు వాఁచినవి.

ఒడలు వాఁచు = పొగరెక్కు, ఉద్ధతుఁడగు.

(వ్యవ.) ఈ మధ్యన వాఁడు బొత్తిగా ఒడలువాఁచి పెద్దవారి నెదిరించుచున్నాఁడు.

జ: వాఁగడుపు, వాఁపి, వాఁపిరి. వాఁపిరి గొట్టు, వాఁపు.

వాఁడి వి. 1. తీక్ష్ణత, పదను, నైశిత్యము.

అ. వాఁడిఁ బొడలు జఠర వైశ్వానరుఁడు.... అము. 4. 280.

ద్వి. వాఁడును గోపించి వసుధేశు మేన, వాఁడి తూపులు నాటె వడి నైదుపదులు ... ద్వి. భార. 1. 22.

క. ... అహి యేమి కోఱబల్ వాఁడి సెడిన ... అము. 4. 235.

2. క్రూరత్వము.

క. నారీజనముల కాజ్ఞా, కారియగు భటుండు మరుఁడు గాఁబోలుఁజుమీ, వారి కటాక్షము సోఁకిన, వారియెడల వాఁడిఁ జూపి వర్తించుఁ గదా ... భర్తృ. 2. 11.

సీ. ఈ వాఁడి చాలించి మావాడ నలివేణి చేదోడుగా నుండు చిలుక నీకు ... ఇందు. 4. 59.

3. కాఠిన్యము.

లోవాఁడి = లోపలవాఁడి.

మ. .... కోశంబులో వాలుమె, ల్పున రాజిల్లుచు మాట మెత్తఁ దనమున్‌లో వాఁడియు న్నేర్పడన్ .... భాగ. 10. 223.

4. పరాక్రమము, శౌర్యము.

ద్వి. నేఁడు మీ ధర్మాన నెఱవేఱఁ గలిగె. వాఁడిచేఁ బెండ్లాడి వచ్చెద వనుచుఁ, గడఁగి దుశ్శకునముల్ గనిపింప నిటకు నడచితి. ద్వి. వల. 2. 609.

మ. .... రణం. బునఁ బాడిన్ రిపు గెల్పు వాఁడియుఁ బ్రజాపోషంబు ధర్మంబు రాజునకా ... అము. 3. 61.

చ. కొడవలి వ్రేలివట్టి దొర కూఁతురికిన్ వెనవిడ్డ నాభిచం, దడరఁగఁ గాంచి పంరచవి శిఖాఖ్య తురుష్కలంబు వాఁడి, కెక్కుడు సమయం బటం చదరు గ్రోవులు గాల్పఁగఁ బిట్టు మందు చిం. దెడు పొగనా నజాండమున నిండె నఖండ తమః ప్రకాండముల్. రా. వి. 4. 41.

విశ. 1. పదనైనది, నిశితము... రాఘవ. 2. 21.

క. ... దేవ. వ్రతు మీఁదను సాళ్వుఁడేసె వాఁడి శరంబుల్ ... భార. ఆది. 4. 204.

వ. వాఁడులగు కత్తులన్ దిత్తు లొలిచి ... మనుచ. 4. 60.

గీ. ... వాఁడి పండ్లు బిగించి చేవలఁతి యెగిరి .... హర. 1. 20.

2. తీక్ష్ణము.

క. వాఁడి యగు నలుకలోకము, పోఁడిమి సెడఁ, గయ్యమట్లు పొడిచివనటమై... భార. శాం 1. 63.

ఉ. కొందఱ మంతనంబులను గొందఱ జంకెన వాఁడి చూపులం, గొందఱఁ జేతి సన్నలఁ దగుల్పడఁ జేయుచు .... పారి. 1. 108., శశాం. 5. 74.

3. క్రూరము.

క. వాఁడగ్ని లోనఁ ద్రోచిన, వాఁడ వకట యంతఁ జోక వల్లభనిమ్మై. నేఁడడవిఁ ద్రోచి తెదఁ గడు, వాఁడిగదె నీకు రాఘవ కులప్రవరా ... నిర్వ. 10. 129.

4. వేడియైనది.

ఉ. వాఁడిమయూఖముల్ గలుగువాఁడపరాంబుధిఁ గ్రుంకె ... భార. ఆది 3. 112.

జ ; వాఁడి చెఱచు, వాఁడితనము, వాఁడి మగఁడు వాఁడిమి, వాఁడివెట్టు, వాదర.

వాఁడిచెఱుచు స. క్రి. (వాఁడి + చెఱుచు) పరాక్రమ హీనుని చేయు.

సీ. బ్రహ్మత్వమును బొంది పరఁగు విధాతను వాణికై యెవ్వఁడు వాఁడి సెఱిచె ... భాగ. 10. ఉ. 10.

వాఁడితనము వి (వాఁడి + తనము) తైక్ష్ణ్యము, పరుషత్వము.

ఆ. అతివఁ జంపఁ బాపమని యూరకుండిన, నోరి కొలఁదులాడె దార నన్ను, వనితకింత వాతి వాఁడితనం బేలఁ బ్రభుల నోట లేక పలుకు టేల ... భా. రా. సుం. 202.

2. పరాక్రమము.

చ. ... భయంబునఁ బాఱితి పెక్కు మార్లు వంచన మధురాపురి న్విడిచి సాగర మధ్యము నందు డాఁగ నే, వనరుహనాభనీ బిరుదు వాఁడి తనంబును నాకు వింతయే. భాగ. 10. ఉ. 729.

వాఁడిమగఁడు విశ. (వా. డి + మగఁడు.) 1. శూరుఁడు.

క. వీఁడొకఁడు కురుబలంబున, వాఁడి మగం డనఁగఁ జాలువాఁడు ... భార. విరా. 5. 111.

క. తగువారిఁ బిలిచి యిదిగో, లగనము దాకొని యెవెల్లిలఁ బుడమికి జే.నిఁగఁ జేయవలయు రక్కసి, మగువంబోరి గొన్నవాఁడి మగనిఁగ ణంకన్. అచ్చ. రా. అయో. 3.

క. ధరలో శూరాహ్వయములు, పరంగును మొనకాఁ డనంగ బంటనఁగాఁ బో, టరియన వడి గల వాఁడన బిరుదనవాడిమగఁడనఁగ భీమకపర్ది. ఆ. సం. మాన. 51.

వాఁడిమి వి. (వాఁడి + ఇమి) 1. తేజము, ప్రతాపము.

ఉ. నేఁడు ప్రసూతికాలమున నీవు గదాధర మద్గృహంబునన్, వాఁడిమి తోడ నుండి జము వాకిలి వట్టి మదీయసంతతిం, బోఁడిమితోడఁ గాంచి... ఉ. హరి. 2. 17.

ఉ. వింటిరె యొక్క వార్త మన వెఱ్ఱులు చెప్పిరి తాము కన్నులం, గంటి మటంచు నీతబిసి గాంద్రు మదీయమహోగ్రమాయకై, దంటతనంబునం జని ఋతుధ్వజు సైన్య సమేతుఁ దేర నా, బంటుతనంబుఁ బాపుటకుఁ బన్నిన వాఁడట వాఁడు వాఁడిమిన్. కువల. 2. 101

క. వేఁడికొని కృపణులై కను, పోఁడిమి యదియేల రాజు పుత్రులదమమై, వాఁడిమి దప్పిన నిప్పులు, వేఁడిమి సెడినట్లు జనులు విని యులుకుదురే. భార. ఉద్యో. 3. 197.

2. పరాక్రమము.

ఉ. ... పోరిలో, వాఁడిమిఁ గొంతకాల మిల వ్రాలుట లావరియేట .... ఆము 6. 21.

3. తీవ్రత.

ఉ. .... వాఁడిమి గల్గు శాపమున వచ్చెఁ బురాకృత కర్మ భావ్యమె, వ్వాఁడును నేర్చునే ... భార. విరా. 1. 238.

క, పోఁడిమి చెడియునుఁ దనమది, వాఁడిమి సెడనీక లబ్ధవై రాగ్యుం డై, వాఁడతి నియమంబునఁ బడు, మూఁడేఁడు దాఁక ధ్యానమున నుండంగన్. ద్వా. 10. 114.

4. శౌర్యము.

క. మూఁడవవి ల్లెత్త నదియుఁ, బోఁడిమి చెడిపోవ ననుర పొలువరి యలుకన్, వాఁడిమి యెనఁగఁగ నొకగద, వేఁడిమిలో వైచె వృష్ణివిభునతిమీఁదన్. హరి. ఉ. 4. 157.

ద్వి. వాఁడిమి మెరసి దుర్వారుఁడై కడఁగి వాఁడె దుర్యోధన వచ్చినవాఁడు ... ద్వి. భార. 2. 28. పౌ.

5. వాఁడి, పదను, నైశిత్యము.

సీ. వజ్రాయుధంబు క్రొవ్వాఁడిమి మెచ్చని ఖర నఖంబుల నొప్పు చరణయుగము ... భా. రా. అర. 102.

వాఁడివెట్టు స. క్రి. (వాఁడి+పెట్టు) వాఁడి కలిగించు.

ఉ. నాకులభీకదానవగణంబులతో సరిపోలు వారె వీఁ, డేకుల వాఁడివెట్టెఁ దన యెద్దుమ దాను నిటుండి వీని ము, న్నేకతమంత మజ్జముని యింటికి నంచుఁ గకుత్స్థుఁ దాఁకి రా, లోకము లగ్గి నల్ల నెటులో యట నెవ్వరో యంటి వేని యున్ ... కకు. 5. 45.

వాఁడు స. (క. అవను, త. అవన్.) తచ్ఛబ్దార్థకమగు (అ) అను సర్వనామశబ్దముయొక్క మహత్ప్రథమైకవచనరూపము. ప్ర. బ. వారు, వారలు, వాఁడు. ద్వి. ఏ. వానిన్, ద్వి. బ. వారిన్, వారలన్, వాండ్రన్. మొ. వ. హర్షించి వారు నవిన్మయ స్వాంతులయి ... అము. 1. 18.

గీ. మెఱసి యుపకార మొనరింప మేలువచ్చుఁ, గీడు వచ్చు మనంబులో నోడ వలదు, వాఁడు చేసిన ధర్మంబు వానిఁ గాఁచుఁ, గీర్తి యొక్కటి చాలదే కేవలంబ. కాశీ. 2. 107.

ద్వి. వాఁడును చనుదెంచి వరుసఁ బాండవులఁ, బోఁడిగాఁ బురమున మును దోడితెచ్చి ... ద్వి. భార. 1. 16.

ఉ. నావుడు వాఁడ లమ్మనుజనాథున కిట్లనిరి... అము. 3. 56.

2. సంబంధార్థమున పదములకనుప్రయుక్తము.

మ. వడుగా యెవ్వరివాఁడ వెవ్వఁడవు ... భాగ. 8. 549.

(ఇట స్వస్వామి భావసంబంధము.)

ఉ. ఎక్కడివాఁడొ యక్షతనయేందుజయంత వసంత కంతులన్, జక్కదనంబున న్గెలువఁ జాలెడు వాఁడు ... మనుచ. 2. 35.

(ఇట ఆధారాధేయభావసంబంధము)

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు ... భాగ. 10. పూ. 1010.

(ఇట ధర్మధర్మిభావసంబంధము.)

ఉ. ... నవ్వురా, జిల్లేఁడు మోమువాఁడు ... భాగ. 10. పూ. 1010.

(ఇట అవయవావయవిభావసంబంధము.)

వాఁత వి. తెగులు గొంట్లైన పశ్వాదులకు వేయు చూఁడు. (శ. ర., వా.)

వాఁపి విశే. (వాఁపు^{3}+ఇ.) శోఫి, వాఁపుగలవాఁడు.

గీ. ఫి వా.పి యన నులిపి యన నుల్పడన శోఫి, శోభిలు ... అం. భా. 2. 122.

వాఁపిరి (వాపు+ఇరి) మిక్కిలి కాంక్షించుట, ఏకరుట. (శ. ర., వా.)

వాఁపిరిగొట్టు విశే. (వాఁపిరి+కొట్టు) వాఁపిరివాఁడు, ఏఁకరువాఁడు. (శ. ర., వా.)

వాఁపు వి. (√ వాచు) రోగాదులచే శరీరము ఒకవిధముగా లావగుట, పొంగుట. (ఇది సానుస్వారమని! శ.ర. నిర్ధారకము)

క. ఊపిరి వెడలక కడుపున, వాఁపొదవినఁ బాము ప్రాణవాతంబులు సం, తాపించి ... భాగ. 10 పూ. 480.

వాకట్టు స. క్రి. (వా+కట్టు) వాగ్బంధముచేయు.

ద్వి. దాదివాకట్టి భూతలనాథు పట్టి, వాదట నీకితి నట్టొత్తి చంప ... హరిశ్చ. ఉ. 2. 411.

సీ. వాకట్టుతిని వాసవప్రముఖాదితేయుల .... ప్రభులిం. 7. 72. (బ్రా.)

దం. ... హోమమంత్రంబులన్ మారు తంత్రంబులన్ జిక్కఁడే సొక్కఁడే దిక్కులం జిక్కులం బెట్టు వేధన్ మహావేధ నైనన్ విరోధించి వాకట్టు నీతిన్, బలారాతి మంత్రిన్ ప్రమోహించు ... భోగినీ దండకము.

గీ. అనుచుఁ దమ వేలుపుల నెల్ల నమరఁ దలఁచి వేఁడుకొని మ్రొక్కి వాకట్టు వేళ్ల గొనుచు, వలను లెస్సైన మిక్కిలి నలరు గొనుచు, వచ్చి యెలుకులు వేఁటాడ. జొచ్చిరపుడు ... యయా. 2. 3.

వి. 1. వాగ్బంధము చేయు మందు మొ.

గీ. మాలికల్ మణుల్ వాకట్టు మొదలుగాఁగఁ, జోరసంగ్రహణీయ వస్తువులు గొనుచు... దశా. 1. 260.

ద్వి. కుక్కల వాకట్టుఁ గొంకి నారసము... బస. పు. 5. 338. వం.

2. వాగ్బంధము.

సీ. కలకంఠనికురుంబములకును వాకట్టు విడిపింప వచ్చిన వెజ్జనంగ.... విక్ర. 5. 3.

గీ. అతిథిపిసరంబునకు నీవినట్టి తెనుప, కడుపు లేఁగల గమికి వాకట్టు లేనఁగె ... ఆము. 4. 123.

వాకబుచేయు స. క్రి. తెలిసికొను (శ. ర., వా.)

వాకము విజ. వాటము, జాలువుగా నుండునది.

ద్వి. ఈ కొండ పడమట నీకొండక్రేవ, వాకమౌ నొక పెద్ద వటముమూలమున ... శ. ర., రం. రా. అ.

వాకము సం. వి. అ. పుం. వచనము, పదము. మాట.

న. బకముల సంఘము, కొంగల గుంపు.

వాకలివె వి. (వా+కలివె) ఒకానొక చెట్టు.

ద్వి. చిలుపాల బూరుగుచిల్ల చెన్నంగి, కుఱుముసిడియు గొండగోఁగు వాకలివె ... ద్వి. శ. సా. 2. 80. పా. 2, పం.

వాకల్వెకాయ వి. (వాకలివె+కాయ) వాకలివె కాయతో పెట్టిన యూరుఁగాయ.

సీ. లేకరక్కాయయు వాకల్వె కాయయుఁ జిటి నెల్లి కాయయుఁ జిల్లకాయ ... ఆది, యైన యూరుగాయలు గల వతనియింట. హంస. 4. 185.

వాకాటు వి. (వా+కాటు) వాగ్వాదము, వాక్కల హము.

క. అకాశదివ్యమునులును, నాకౌకః ప్రత్యనీక నాయకమునులున్, వాకాటులకుం జొచ్చిరి. పాకంబులు దప్పినట్టి పటురోషములన్. భీమ. 4. 183. శివరా. 4. 70.

వాకిలి వి. (వా+ఇల్లు) 1. గృహద్వారము, ద్వారము

ఆ. వచ్చి పర్ణశాలవాకిట నిల్చి య, త్తన్విఁ బిల్చె ... భార. అర. 1. 75.

క. అకులగతి నలుదెసలం, గాకులక్రియఁ బెదరి కడు వెగడుపడి రక్షో, నీకములులంక యెనిమిది వాకిళ్లం దూఱెఁ బౌర వర్గము దలఁకన్. భార. అర. 7. 106.

సీ. ... అమ్మొన భేదింప నభిమన్యుఁ డోపుఁ బొమ్మ నియెడు తలఁపు నాకపుడు పుట్టె.

ఆ. వానిఁ బిలిచి నీవు వాకిలిఁ బుచ్చుమం, దఱము మొగ్గరంబు దఱియఁ జొచ్చె,దము ... భార. ద్రోణ. 2. 270.

చ. తొలితొలి యేఁగి భూరిభుజధుర్యత యొప్పఁగ నింద్రుపీటివా,కిలి తలుపుల్ ప్రగాఢపరికీలిత ముష్టిహతిం బగిల్చి వే,వెలలుము కయ్యమిమ్మని సవేగసముత్థిత సింహనాద సంకలితము గాఁగ... హరి ఉ. 4 16.

2 ఇంటికి ముందఱి భాగము, అంగణము,

వ. పర్ణశాలవాకిట హవిశ్శేషంబయిన హవిష్యనీవారపాయసాన్నం బల్ల నల్లన లేడిపిల్లలకు మేపుచుండె ... హర. 1. 3. (పొ. ప.)

వ, ... రఘువీరునగరివాకిట నుండియు జలధి ఘోషం బేల బేలతనంబున నేర్చితిరని ... ఉ. రా. 1. 138.

వ. ... స్వస్తి సమస్తరాజన్య చూడామణి కిరణ రంజిత పాదసర—సిజా(తుం)డగు కాక తియ్యధ రాధీశుశ్రీవాకిలికి నంగరక్షయై ద. శా. 952.

వ. ... (కా) కతియ్యరుద్రమహాదేవరాజుల చప్పఁము వాకిటి అంగరక్ష బొల్లి నాయంకులు ... ద. శా. 705.

వాకు=వాక్కు సం వి. చ్. స్త్రీ 1. పలుకు, మాట.

క. ... సౌ,మ్యాకృతులుగానివారల, వాకులు శితులు నుపద్రవంబులు గావే ... భార. ఆది. 8. 41.

క. వాకును మనసును గాయము, నేకాయన వృత్తి శౌచ మెడలని తపముం, జేకొనునది యది బోధ, శ్రీకి ఘృతంబునకు వెన్నక్రియ జనక మగున్ భార శాం. 4. 333.

సీ. వడుగు వాకుగ బలినడుగువాకునఁ జేరియడుగు వాలఁగఁ ద్రొక్కు నడుగువాఁడ ... ప్రబంధ (అచ్చ. తెనుఁగు). 3.

2. భాష.

గీ. వాకునా భాషయౌ నలవంబు తెనుఁగు, కన్నడంబు నమలి యిట్లు కొన్నిదేశ, భాషలై యొప్పు... అం. భా. 1. 110.

3. సరస్వతి.

వాకులము సం. వి. అ. న. పొగడ పువ్వు.

వాకొను వ. క్రి. (వా + కొను) చెప్పు, వచించు.

క. నీ కిప్పుడు గానంబడె, నాకులకును నురగపతి పినాకుల కైనన్. వాకొనఁగం దలపోయను, రాకుందు మదీయరూపరమ్యత్వంబుల్. భాగ. 8. 323.

క. వాకొను తెరవుఁ జలంబున, బోకతెఁవు వినక వాఁడుపుట్టినచోఁ దా, నాకును సాక్షియు నేలా, యేకం బనుభవమె చాలు నేర్పడఁ దెలుపన్. విజ్ఞా. 3. 36.

ఉ. వారివిహారముల్ సలుప వాంఛ జనించెను జేర రాఁగదే, వారిజమిత్రపుత్రి యని వాకొని పిల్చిన ...ద. శా. 8. 128.

2. అరచు, పేర్కొను, వాక్రుచ్చు.

క. కనుఁగొని పలుఁ దెఱఁగులవా, కొనిలేపఁగ. అచ్చ. రా. యు. 226.

వాకొలుపు వ. క్రి. (√ వాకొను) వాకొనఁజేయు.

సీ. ... గీ. పరువులిడు నూరపందుల ముటికిగవులు, చేఁపతట్టల గదురుతోఁ జెనసి చుట్టఁ, గూఁత పెట్టున జనుల వాకొలుపఁజేయ, భయము గొల్పెడు నొక బోయపల్లె గాంచి. వాల్మీకి. 2. 85.

క. నాకముఁ గూల్చుటకో భూ,లోకముఁ గాల్చుటకొ ... వాకొల్పెడు కోఁతిపోరు వాక్రువ్వ కుమీ ... రామా. 8. 140.

గీ. పరులఁ జూపులు వాకొల్పఁ బ్రసభలీల .... నైష. 7. 61.

వాకోవాక్యము సం. వి. అ. న. ఉక్తి ప్రత్యుక్తి రూపమయిన సంభాషణము.

క. మీకును మీపతియానతి, మాకును మా భర్త యాజ్ఞ మన్నింపఁదగున్, వాకోవాక్యమ్ముల వెడ, వాకాట్లం బల్కుజంబు వలవదు సేయన్. శివరా. 4. 70.

వాక్కలహము సం. వి. అ. పుం. మాటలతోఁ బోరాటము.

వాక్కీరుఁడు సం. వి. అ. పుం. వేడుక మాటతోఁ గీరమువలె సంతోషపెట్టువాఁడు, భార్య తోడఁ బుట్టినవాఁడు, శ్యాలకుఁడు.

వాక్కు(కు) సం. వి. చ్. స్త్రీ. 1. పదము, శబ్దము, 2. మాట, పలుకు. 3. భాష. 4. ధ్వని. 5. చెప్పుట. 6. వాగ్దానము, మాటయిచ్చుట. 7. సామెత, లోకోక్తి. 8. సరస్వతీదేవి.

వాక్చపలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) పనికిమాలిన మాటలు పలుకువాఁడు; మంచిచెడ్డ లాలోచింపక మాటలాడెడి వాఁడు.

వాక్చాపల్యము సం. వి. అ. న. వదరుట; వదరుఁబోతుతనము.

వాక్ఛలము సం. వి. అ. న. మాటలయందమర్యాద, తప్పించుకొను జవాబు, నిజముచెప్పకుండఁ దప్పించుకొనుట.

వాక్పటువు సం. విశే. (ఉ.) మాటాడు నేర్పుగలవాఁడు, మాటలయందు నేర్పరితనము.

వాక్పతి సం. విశే. ఇ. గొప్పవక్త.

వి. ఇ. పుం. 1. బృహస్పతి. 2. పుష్య నక్షత్రము.

వాక్పారుష్యము సం. వి. అ. న. 1. భాషాకాఠిన్యము, మాటలయందలి కఱకుఁదనము. 2. నిందించుట.

వాక్ప్రచోదనము సం. వి. అ. న. వాఙ్మూలమైన యాజ్ఞ, మాటలతోఁ దెలుపఁ బడిన యానతి.

వాక్ప్రతోదము సం. వి. అ. పుం. మాటయనెడి యంకుశము. అంకుశమువలె బాధించు మాట.

వాక్యఖండనము సం. వి. అ. న. వాదము ఖండించుట.

వాక్యపదీయము సం. వి. అ. న. గ్రంథవిశేషము, భర్తృహరి విరచితమగు నొక గ్రంథము.

వాక్యభేదము సం. వి. అ. పుం. వేఱుగాఁ జెప్పుట; విరుద్ధముగాఁ జెప్పుట.

వాక్యము సం. వి. అ. న. 1. మాట, పదము. 2. పరస్పర సంబంధముతోఁ గూడి యేకార్థత్వము గలిగి క్రియతోఁగాని తదితరముతోఁగాని సమన్వయించు పదసమూహము; యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి, గలపదసమూహము. 3. (తర్క.) వాదము. 4. సూత్రము, నీతివాక్యము; విధివాక్యము.

వాక్యరచన సం. వి. ఆ. స్త్రీ. వాక్యమునఁ బదముల కూర్పు.

వాక్యవిన్యాసము సం. వి. అ. పుం. = వాక్య రచన

వాక్యవిశారదుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మాటల యందు నేర్పుగలవాఁడు. మాటలాడుటయందు చాతుర్యముగలవాఁడు.

వాక్యశేషము సం. వి. అ. పుం. 1. వాక్యము తర్వాయి; సమాప్తి కానివాక్యము. 2. ఒక భాగమున లుప్తమగు వాక్యము.

వాక్యార్థోపమ సం. వి. ఆ. స్త్రీ. ఉపమాలంకారభేదము.

వాక్యాలాపము సం. వి. అ. పుం. సంభాషణము.

వాక్రుచ్చు స.క్రి. (వా+కూర్చు.) (త. వాయ్‌కొడుత్త్) (సంధిని వర్ణ వికారము.)

1. పేరుకొను, పేరుచెప్పు, పలుకు.

ఉ. మెచ్చి యొకింతగౌరవము మెచ్చుకయుండి లఘుత్వలేశమున్, తెప్పుటకున్ సమర్థులె కృతిక్రియకున్ గుకవిత్వ గర్వితుల్, తచ్చరితంబు పేతు కుచితంబగుఁగాక నగంగనైన వాక్రుచ్చి యజాగళ స్తనసగోత్రుల వారల నెన్న నేఁటికిన్. కళా. 1. 6. 7.

క. .... తగునయ్య వనితకు, వనితలదుశ్చేష్టితములు వాక్రువ్వంగన్ ... భార. అను. 2. 169.

2. వచించు, చెప్పు.

సీ. కలిగె లేకుండె నిట్ల లఘు గుణంబులు వాక్రుచ్చి మీయంతవార లిట్లు, గొనియాడ ... భార. శాం. 1. 376.

సీ నృపుల చేబట్టి కానికలు దెచ్చిన సొమ్ముకొలఁది యెవ్వరికి వాక్రువ్వరాదు .... విక్ర. 5. 120.

సీ. .... వాక్రుచ్చె నుడివెను బలికె నాడె, ననెననఁగ వచించె నంచును విలసిల్లు ... ఆం. భా. 3. 119.

ద్వి. వారక తలపోయ వాక్రువ్వఁజాల ... హరిశ్చ. పూ. 1257.

క. .... అంబికేయు చరితము దుర్యోధను కొఱగామియు నెవ్వారును వాక్రువ్వంగ వెఱతురు కురుప్రవరా ... భార. ఆశ్ర. 1. 15.

ద్వి. వరమిచ్చు నప్పుడు వాక్రువ్వఁ డయ్యె, నరులఁ గావునవాఁడు నరులచేఁ జచ్చు ... రం. రా. బాల. 17. పా. 7. పం.

మ. ... ఈవు మానవులతో నేవేళఁ బోరాడఁగాఁ, కృశతంబొందె మదీయకౌతుక మదేమీయన్న వాక్రుచ్చెదన్ ... ఉ. రా. 3. 301.

మ. ... సరసగోష్ఠిన్ బోటియుం దాను న,వ్వవ జాతాయతనేత్ర శౌరిగుణముల్ వాక్రుచ్చి వర్ణించుచున్ ... పారి. 1. 71.

గీ. ... వానిచెలువంబు మదువులతేనికైనఁ, బూనిదిటముగ వాక్రువ్వఁబోల దెందు... నీలా. 1.82.

మ. అని సంకల్పభవైకసాతులగు శయ్యావేకసంభోగ చి,హ్నావలన్ భూపతి ప్రత్యభిజ్ఞ కొఱకై యందంద వాక్రువ్వ న,వ్వనితారత్నము వాలుఁగన్నులఁ జిన్ వారించుచున్... నైష. 8. 87.

దండకము, ... నీవుగావించు చెయ్యిల్ నెఱింబూని వాక్రువ్వ నెవ్వారికిం దీరు ... నీలా 2. 41.

సీ వాక్రుత్తు తిక్కయజ్వప్రకారము రసాభ్యుచిత బంధముగ నొక్కొక్కమాటు ... కాశీ. 1. 13.

శా భద్రాశ్వతీతిపాల చెప్పితి భవత్రప్శ్నాను రూపంబుగా,రుద్రాంభోరుహగర్భ ముఖ్యులకు వాక్రువ్వంగరా కద్భుతో, న్నిద్రంబైన మహేతిహాసమిదియే .. వరాహ. 9. 20.

వాక్సంయమము సం వి. అ పుం. వాక్కును నిరోధించుట, మౌన మవలంబించుట.

వాగ సం. వి. పాదుక.

ద్వి. యోగవాగలు మెట్టి యొకపాద మూది, బాగుగా నొవపరి బాగునటించు ... హరిశ్చ. ఉ. 135.

వాగ సం. వి. ఆ. స్త్రీ. కళ్ళెము.

వాగంటిపులుఁగు వి. (వా+గంటి+పులుఁగు) చిలుక, కీరము.

ఉ. తుంటఁట కార్ముకంబు కరదొట్టిన తేంట్లఁట వింటినారిచే, యంటినవాఁడు తూపులఁట యప్పులపాలఁట కేతనంబు వా,గంటి పులుంగు గుఱ్ఱమఁట కాయము లేదఁట నీకు లోకముల్, కొంచెతనంబునన్ గెలిచికోలిది యచ్చెరియంబు మన్మథా. కృ. శతం. 2. 179.

వాగపహారకుఁడు సం. విణ. (అ. రి కా. అ.) 1. మాటలు దొంగిలించెడివాఁడు. 2. నిషేధింపఁబడిన గ్రంథములు చదువువాఁడు.

వాగము వి. వాగె.

వ. మొగలిరేఁకులపలుకయుఁ గలువకాఁడియుఁ గురువేలు వాగంబులును సంతరించి వసంత సారథి తిన్ననై యున్న క్రొన్నన మునికోలఁ గదల్చి యదల్చినం గెరలి చెంలికొట్టుచు మిన్నుల పై బారు చిలుక వారువంబులు. శ్రీరం. 2. 294.

వాగరము సం. వి. అ. పుం. 1. గీటుఱాయి; బంగారు మొదలగువాని వన్నె చూచెడి యొరగల్లు. 2. విఘ్నము; అంతరాయము. 3. నిశ్చయము. 4. బడబాగ్ని. 5. తోడేలు.

వాగరుఁడు సం. వి. అ. పుం. 1. ఋషి. 2. పండితుఁడు. 3. వీరుఁడు. 4. ధీరుఁడు.

వాగఱి వి. (వాయు+కఱ్ఱ) ముచ్చివాఁడు చిత్తరువు వ్రాయుతూలిక. (శ. ర., బ్రౌ.)

వాగళ(ళ్ళ)ము వి. (వా+కళ్లము) కళ్ళమునకుముందు భాగము: ఖల్యముఖము. (శ. ర., బ్రౌ.)

వాగాడంబరము సం. వి. అ. పుం. ఎక్కువ మాటలు మాటలాడుట, పదాడంబరము.

వాగాయిత్తము వి. (సం. వాగ్వివాదః) వాగ్వివాదము, మాటలపోరాటము. (శ. ర.)

వాగారువు సం. విశే. (దే.) ఆడితప్పిన వాఁడు; కృతఘ్నుఁడు; కృతఘ్నురాలు.

వాగియ = వాగె వి. గుఱ్ఱము నోటికళ్ళెమునకుఁ దగిలించెడు పగ్గము.

ద్వి. రాగెలు బిగియించి రథసంబుతోడ, వాగి యనడలి చువ్వన రెండుగడల. ద్వి. పరమ. 3. 280. పా.

వాగీశుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. బృహస్పతి. 3. గొప్పవక్త.

వాగీశ్వరి సం. వి. ఈ. స్త్రీ. సరస్వతి; పలుకుఁజెలి.

వాగీశ్వరుఁడు సం. వి. అ. పుం. 1. గొప్పవక్త, వాగ్ధాటిగల మనుష్యుఁడు. 2. బ్రహ్మ.

వాగుజి సం. వి. ఈ. స్త్రీ. కారుగచ్చ. (వృ. వి.) (శ. ర.)

వాగుర సం. వి. ఆ. స్త్రీ. వల; పాశము, ఉరిత్రాడు.

వాగురావృత్తి సం. వి. ఇ. స్త్రీ. వేఁటవలన జీవించుట. పుం. వాగురికుఁడు, వేటకాఁడు.

వాగురికుఁడు సం. వి. అ. పుం. వలలు, ఉచ్చులు ఒగ్గి జంతువులను వేఁటాడు జాతివాఁడు; వేఁటకాఁడు.

వాగురువు వి. (సం. వాగురా.) ఉచ్చు, ఉరిత్రాడు.

గీ. దురితమృగశాబకముల వాగురువు గురువు ... వరాహ. 4. 110.

వాగృషభుఁడు సం. వి. అ. పుం. భాషయందు సమర్థుఁడు, గొప్పవక్త.

వాగె(గియ) వి. (సం. వాగా) గుఱ్ఱపునోటి కళ్లెమునకుఁ దగిలించెడి పగ్గము.

చ. అరయఁగ రాజధర్మము సమాశ్రయమై వడపుం త్రివర్గమున్, గురుతర మోక్షధర్మమునకుం దలఁపం దనప్రాపయూఁత భూ,వర వినుఘోటకంబునకు వాగెయుదంతికి నంకుశంబు వే, కరణి నివారకంబులు జగంబుల కట్టుల తాము నెమ్మెయిన్. భార. శాం. 2. 158.

సీ. వాగెలు గుదియించి రాగపన్నలు సేయహారణ పుటంబుల నౌఘళించు ... చిత్రభా. 4. 86.

సీ. .. వశ్యౌషధపుఁ దీగె వాగె తోడ ... కళా. 362.

జ : వాగెవదల్చు.

వాగెవదల్చు అ. క్రి. (వాగె+వదలుచు) స్వేచ్ఛగాఁ బోవిచ్చు.

చ. మనమున నీవు గోరు నృపమన్మథుతో నినుఁ బెండ్లిసేయ నీ, జనకుఁడు సంభ్రమించె వదె సమ్మద మొందుదు గాక బేలవై, వనరుహపత్రనేత్ర! యిటు వాగె వదల్చిన కోర్కులన్ మనో, జున కెరయిచ్చి డిల్లపడఁ జూచినఁ జూచినవారు మెత్తురే. కవి. క. 3. 399

వాగ్గుదము సం. వి. అ. పుం. అజినపత్త్రి; ఒక జాతి పిట్ట. (తలక్రిందుపక్షి అనివాడుక).

వాగ్గులి సం. వి. ఇ. పుం. (రాజులు మొ. వారికి) తాంబూల మిచ్చెడివాఁడు, తాంబూల కరండవాహి.

వాగ్గులికుఁడు సం. వి. అ. పుం. = వాగ్గులి.

వాగ్డంబరము సం. వి. అ. పుం. 1. నిరర్థక పదపుష్టి. 2. శబ్దచాతుర్యము గలభాష.

వాగ్దండము సం. వి. అ. పుం. 1. చీవాట్లు, తిట్లు

నిందా వాక్యము. 2 వాక్సంయమము, వాఙ్ని ర్బంధము.

వాగ్దత్త నం. వి. ఆ. స్త్రీ వాగ్దానము చేయఁబడిన కన్యక, పెండ్లి చేసికొనుట కిచ్చెదనని యొకనికి మాట యీయఁబడిన కన్యక.

వాగ్దత్తము నం. విశే. (అ. ఆ. అ.) మాటచే నీయఁబడినది.

వాగ్దరిద్రుఁడు నం. వి. అ. పుం. మాటల పేద, మితముగా మాటలాడెడివాఁడు.

వాగ్దలము నం. వి. అ. న. పెదవి, మోవి,

వాగ్దానము నం. వి. అ. న. (ఒక పని) చేసెదనని మాట యిచ్చుట.

వాగ్దుష్టుఁడు నం. విశే. (అ. ఆ. అ.) 1. దూషించెడి వాఁడు, తిట్టెడివాఁడు. 2. వ్యాకరణ దుష్టమగు భాష నుపయోగించువాఁడు.

వి. అ. పుం. 1. పేరు చెఱుచు మానవుఁడు. 2. యుక్త కాలమున నుపనయనము కాని బ్రాహ్మణుఁడు.

వాగ్దేవి నం. వి. ఈ. స్త్రీ. సరస్వతి.

వాగ్దోషము నం. వి అ. పుం. 1. నోటితప్పు, మాట తప్పు. 2. నిందించుట. 3. వ్యాకరణ విరుద్ధమగు పదము.

వాగ్మి నం. విశే. (న్. నీ. న్.) 1. వాగ్ధాటి కలవాడు, ఉపన్యాసకుఁడైన వాఁడు. 2. వదరుఁబోతు, వాచాటుఁడు. 8. మంచి మాటలు గలది, ప్రశస్త పదములు గలది.

వి. న్. పుం. 1. గొప్ప వక్త, యుక్తియుక్తముగా మాటలాడెడివాఁడు. 2. బృహస్పతి.

వాగ్యతుఁడు నం విశే. (అ. ఆ. అ.) వాక్కు నరికట్టినవాఁడు, మౌనము గలవాఁడు.

వాగ్యము నం. విశే. (అ. ఆ. అ) 1. మితముగా మాటలాడునది ; జాగ్రత్తతో మాటలాడునది. 2. సత్యము మాటలాడునది.

వి. అ. పుం. అణఁకువ, వినయము.

వాగ్యాముఁడు నం. వి. అ పుం. నోరులేని వాఁడు, మూగవాఁడు.

వాగ్యుద్ధము నం. వి. అ. న. వాక్కలహము, తీవ్ర వాదము.

వాగ్రోధము నం. వి. అ. పుం. వాఙ్నిరోధము, మౌనము.

వాగ్వజ్రము నం. వి. అ. పుం. పిడుగు వంటి మాట: కఠినవాక్కు, కఠినభాష.

వాగ్విదగ్ధ నం. వి. ఆ. స్త్రీ. తియ్యని మాటలాడెడి స్త్రీ, మాటలచే మోహింపఁ జేసెడి యాఁడుది.

వాగ్విభవము నం. వి. అ. పుం. 1. మాటల సంపద. 2. భాషాసంపత్తి, వర్ణనశక్తి.

వాఙ్నిబంధనము నం. విశే. (అ ఆ. అ) వాక్కులపై నాధారపడునది.

వాఙ్నిష్ఠ నం. వి. ఆ. స్త్రీ. మాట పట్టుదల, ఆడినమాట తప్పకుండుట.

వాఙ్మనఃకాయములు న. వి. అ. పుం త్రికరణములు, వాక్కు, మనస్సు, శరీరము.

గీ. .... నరుఁడు గంగ, నాడి శుచిఁ జేయు జూచిన యంతమాత్రఁ, బాచు వాఙ్మనః కాయ పాప తతుల ... భార. అను. 2. 110.

వాఙ్మనసములు నం. వి. ఆ. న.

ద్వి. మాటయు, మనస్సును ...

శ్లో. అద్వైనంతుష్టువు స్తుత్య మవాఙ్మనస గోచరమ్ ... రఘు. 10. 15.

చ. దళిత విరోధి యిట్టిదని దాని తెఱం గెఱుఁగంగ బ్రహ్మకుం, గొలఁదియె తానవాఙ్మనస గోచరము ... భార. సభా. 1. 79.

వాఙ్మయము నం. విశే. (అ. ఈ. అ.) 1. వాక్ప్రచురమైనది. మాటలు మెండయినది 2. భాషా స్వరూపమైనది. 3. భాషా సంపన్నము. వాగ్ధాటికలది.

అ. న. 1. సారస్వతము, భాషా ప్రపంచము.

వ. అందుఁ దొలుత యోగసాంఖ్యంబులం దరాచార్యులను సృజియించి మహావ్యాహృతిత్రయంబున లోకత్రయంబుల నుత్పాదించి నిజ శరీరార్ధంబుననఖిల వాఙ్మయ మూర్తియగు సుందరిఁ గలిగించి ... హరి ఉ. 9. 153.

2. సాహిత్యము, కావ్యనాటకాలంకారాది.

క. మును మునిముఖ్యులు భక్తిం, గొనియాడగ నిఖిలనిగమగోప్యంబై యొప్పిన వాఙ్మయమువ నిట్లని, వినుతించె ననంతమహిము విశ్వాత్ముహరిన్. హరి ఉ 10. 210.

3. వక్తృత్వము.

వాఙ్మాత్రము నం. వి. అ న. మాట మాత్రము. (క్రియశూన్యము)

వాఙ్ముఖము నం. వి. అ. న. 1. మాటల ప్రారంభము; ఉపన్యాస ప్రారంభము. 3. ఉపోద్ఘాతము, గ్రంథము యొక్క భూమిక.

వాచ నం. వి. ఆ. స్త్రీ. 1. వాక్కు. 2. భాష. 3. శృతి, సూత్రము. 4. శపథము.

వాచఃపరుషత నం. వి. ఆ. స్త్రీ. వాక్పారుష్యము, పలుకుఁ బ్రిల్లరము.

క. ... వాచః పరుషత గ్రోధం, బాచార విధిజ్ఞులఘుము లంద్రు కుమారా ... భార. అను. 4. 114.

వాచంయముఁడు నం. విశే (అ. ఆ. అ.) మాటల నరికట్టినవాఁడు.

వి. అ. పుం. 1. మౌనవ్రత మవలంబించిన సన్యాసి, 2. మౌని.

వాచకము నం. విశే. (అ. చికా. అ.) 1. చెప్పునది, తెలుపునది, వివరించునది. 2. వాచ్యార్థమును దెలుపునది (పదము), 3. నోటఁజెప్పినది ; వ్రాఁత మూలముకానిది. 4. భావగర్భితమైనది (పదము.)

వాచకుఁడు నం. వి. అ. పుం. 1. వక్త. 2. పాఠకుఁడు, చదువరి.

చ. మునికొని పోవకెంతయును ముట్టక నిల్పక భావమున్ రసంబును వెలయం దగుల్పడక పొందుగ వాక్యవిభాగ మొప్పఁగా, నెనిమిది శానకంబులను నేర్పడి వర్ణము లుల్లసిల్ల నిం,పెనయఁగ వాచకుండు కడునింపగు రీతిఁ బఠింపఁగాఁ దగున్ ... (హరి. ఉ. 10. 297.)

3. రాయబారి, దూత.

వాచనకము నం. వి. అ. న. కట్టుకథ, విడికథ, కఠిన ప్రశ్న.

వాచనము నం. వి. అ. న. 1. చేదువుట, పఠించుట, చదివించుట. 2. కథనము, చెప్పుట.

ఉదా: ; స్వస్తి వాచనము.

వాచనికము నం. విశే. (అ. కీ. అ.) నోటితోఁ జెప్పినది. 2. మాటలతో నయినది.

వాచము నం. వి. అ. పుం. 1. ఒకజాతిచేఁప. 2. మదన వృక్షము.

వాచేరము వి. (√ వాచారు) వరిదేవనము; విలపించుట.

సీ. వాచారపం బన వాచరం బనఁగను దేవురింపనఁగను దేవు రనఁగ, బరఁగుఁ బరిదేవనము... ఆం. భా. 10. 116.

వాచేఱచు అ. క్రి. (వా+చఱచు) నోరు కొట్టుకొను, మొఱ పెట్టుకొను.

చ. విఱిగెడు రూపులున్ విఱిగి వ్రేలెడు రూపులుఁ దల్లడిల్లి వా, చఱచెడు రూపులుం గలయఁ జాల్పడు రూపులు నొచ్చి నేలపై, నొఱఁగెడు రూపులుం జెఱఁగ నూర్చెడు రూపులువస్త్రఘట్టన,న్నఱుమగు రూపులుం బృథురణంబున నగ్గల మయ్యె నయ్యెడన్. కు. సం. 11. 700.

క. పావలుఁ జెప్పులుఁ దొడుకొని, దేవ శివాలయములోనఁ ద్రిమ్మరు పాపుల్, వావిడిచి నిగళబంధము, తో వాచఱచుచును గాలుదురు నరకాగ్నిన్. శివ. సా. 291.

ద్వి. తెట్టపై మూతులువెట్టి యన్నగరి, చుట్టును వాచర్చు శోకంబు లడర ... బస. పు. 200 పొ. 10. పం.

చ. వెఱచినవాని దైన్యమున వేఁడురు నొందినవాని నిద్రమై, మఱచిన వాని సౌఖ్యమున మద్యముఁ ద్రావిన వాని... కావు మంచు వాచఱచిన వానిఁ గామినులఁ జంపుట ధర్మముగాదు ఫల్గునా. భాగ. 1. 155.

వాచేవి విశే. (వా+చవి) జిహ్వా ప్రీతికరము.

క. కీచకుని యింట నెప్పుడు, వాచవి యగు బహువిధంపు వారుణి గలుగున్, వేచని యిచటికిఁ గొని ర,మ్మా చూతముగాని నీ గమనవేగంబున్. భార. విరా. 2. 89.

ఉ. వాచవియైన గడ్డిఁదిని వాహినులందు జలంబు ద్రావఁగా ... భాగ. 1. 420.

సీ. దర్వీకరస్త్రీలు దన్నువాచవి చూడగందంబుఁ గొండ చెంగట పఠించి ... పి. శకుం. 2. 132.

ద్వి. వాచేరఁ బట్టి భూవరకుమారునకు, వాచవిగా సిద్ధవరుఁడు ద్రాగించి .. సారంగ. 2. 97. పొ. 18. పం.

చ. ఇలు గలనైన వెల్వడని యీలువుటాండ్రకుఁ దాఁపిక త్తెవై,యులు కెడలించి శౌరి తను యోగవు వాచవిఁ జూపి మీఁదఁ బెల్లలము వియోగవహ్ని భవదంతరసైకత పంక్తి పొంత వం,తలఁ బొరలించి తౌదు శమనస్వస వుగ్రమయూఖవందివి. ఆము 5 70.

వాచస్పతి సం. వి. ఇ. పుం. 1. బృహస్పతి; దేవ గురువు 2. పుష్యనక్షత్రము.

వాచస్పత్యము సం. వి. అ. న. వక్తృత్వము, వాక్పటిమ.

వాచాలుఁడు సం. విశే. (అ.ఆ.అ.) వదరుఁబోతు, పనికి మాలిన పెక్కు మాటలు మాటాడెడు వాఁడు.

వాచారపము వి. (√ వాచారు). పరిదేవనము, విలాపము.

సీ. వాచారపం బవ వాచరం బనఁగను దేవురిం పనఁగను దేవు రనఁగ, బరఁగుఁ బరిదేవనము... ఆం. భా. 1. 116.

వాచారు అ. క్రి. పరిదేవనముచేయు.

ద్వి. చమనె మాటలఁ బ్రొద్దు జరుపుచు నిల్వ,ముని తనూజుఁడు జలమ్ములకు వాచార ... ద్వి. హరివం. పూ. 19. 48. పం.

క. ఈ చిల్లరనేఁతలకే, వాచారెద రోర్వలేక వల దుడుగుడు... సానందో. 4. 28,

దండకము... కండలున్, దొబ్బలున్ మాంసముల్ గ్రొవ్వు...అందంద వాచారు నానా మహాశాకినీ ఢాకినీభూత భేతాళరింఛోళికిన్ వ్రేయుచున్, దశా. 4. 232.

జ : వాచరము, వాచారపము.

వాచాలుఁడు సం. వి. (అ. ఆ. అ.) 1. అఱచువాఁడు. 2, వాచాటుఁడు, వదరుఁబోతు. 3. డంబములు పలుకువాఁడు,

వాచి సం. విశే. (న్. వి. న్.) (సమాసాంతమున) చెప్పునది, తెలుపునది.

వాచించు సం. న. క్రి. 1. వచించు, చెప్పు.

క. ఆ చెలువంబున నది గని, యాచెలువ ప్రియంబు నంద నది గని, వనితా, నేచనిన వార్త వినుమి దె, వాచించెద ననుచుఁ గీరవర మిట్లనియెన్. ముకుంద. వి. 3. 14.

సీ. ఇల్లు మంచములేక వెల్లిపైఁ దేలాడ,శ్రీనాథుఁ డౌట వాచింప నేల .... చంద్రా. 1. 23.

2. చదువు.

మ. ... భవత్కుమారి పదివేల్ వర్షాలు జీవించు గెంటక పద్యాన్లగ్గవయేటఁ జెందుఁ బతిగండం బంచు వాచించివన్ ... చంద్రా. 3. 14.

(ఈ ప్రయోగము ఇతర గ్రంథముల యందు మృగ్యము.)

వాచికపత్రము సం వి. అ. న. 1.జాబు, ఉత్తరము. 2. వార్తాపత్రిక.

వాచికము సం.విశే. (అ. ఆ. ఈ. అ.) వాక్సంబంధి, మాటలకు సంబంధించినది. 2. నోటఁ జెప్పఁబడినది. వి. అ. న. 1. వర్తమానము; చెప్పి పంపిన సమాచారము. 2. వార్త, వింతలు.

వాచికహారకుఁడు సం. వి. అ. పుం. రాయబారి, జాబులు తీసికొని పోవువాఁడు.

వాచూరు (వా + చూరు) వి. ఇంటి ముంజూరు.

ద్వి. పగడంపు వాచూరు బద్మరాగముల, మొగడలు... ద్వి. హరివం. పూ. 176. సం.

ద్వి. ముత్తెంపు వాచూరు మొగడల మంచు, గుత్తంపుఁ జవికెల క్రొత్త బాగొదవ ... నవనాథ 1. 25. ప 12. పం.

వాచోయుక్తి సం. విశే. (ఇ.) మాట నేర్పు గలవాఁడు. వి ఇ. స్త్రీ. మాటలకూర్పు; మాట నేర్పరితనము. 2. ఉపన్యాసము; మంచి యుపన్యాసము.

వాచ్యచిత్రము సం. వి. అ. న. అధమ కావ్యభేదము.

వాచ్యత సం. వి. అ. స్త్రీ. 1. నింద; దూఱు. 2. అపకీర్తి, చెడ్డపేరు.

వాచ్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. పలుకఁదగినది, చెప్పఁ దగినది 2. వర్ణనఁ జేయఁ దగినది. 3. అభిధాశక్తిచేఁ దెలుపఁ దగ్గది; (వాచ్యార్థము) లక్ష్య వ్యంగ్యార్థ భిన్నమైనది. 4.నింద్యమైనది; నిందింపఁ దగినది.

వి. అ. న. 1. నింద; దూఱు 2. ఆఖ్యాతము, క్రియ. 3. ఆఖ్యాతముచేఁ జెప్పఁబడు భావ, కర్మ. కర్తలలో నొకటి.

వాచ్యార్థము సం. వి.అ.పుం. అభిధాశక్తిచేఁ దెలుపఁబడ్డయర్థము, లక్ష్యార్థవ్యంగ్యార్థములు కానిది,

వాజె వి. రోఁత, పళ్ల.

సీ. దేవురించుచు వాజీదేరెడు మొగమును బడబారు చుండెడు బడుగు టొడలు ... హరిశ్చ 4 103.

విశ. 1. రోఁత పుట్టించునది; ఏవ కలిగించునది.

ద్వి. ఓజమాలిన వాజీ యొరి పోత్రవాత్య,నీజన్న మంతయు నేఁడు ఫలించే ... ద్వి. పరమ. 2. 132. పా. 19. పం.

2. మంచిది, యుక్తము.

క. ఈ జాడ లే మెఱుంగమె, వాజీ మాపట్ల చారు వాకంబు లహా, ల్యాజారుఁడైన యింద్రున, కేజీవన మిట్టి పనుల కిచ్చుట తగునే. బలరామ. 1.234. (బ్రా.)

వాజజము నం. వి. అ. న. 1. ఘృతము. 2. కవ్యము; పితృదేవతల కిచ్చెడి యన్నము. ?. అన్నము. 4. నీరు. 5. యజ్ఞమును ముగించు మంత్రము 6. యజ్ఞము. 7. బలము. 8. ధనము. 9. వేగము 10. నెల, మాసము.

వాజపేయము నం. వి. అ. పుం. న ఒకానొక యజ్ఞము; యాగవిశేషము.

వాజము నం. వి. అ. పుం. 1. ఇల్లు మొదలగు వాని పార్శ్వభాగము. 2. పక్షి ఱెక్క; పక్షియీఁక. 3. బాణమునకుఁ గట్టెడియీఁక. 4. యుద్ధము; పోరు. 5. ధ్వని.

న. 1. నేయి. 2. హవిస్సు. 3. అన్నము. 4. నీరు. 5. యజ్ఞము. 6. యజ్ఞాంతమునఁ బఠించే మంత్రము. 7. బలము. 8. ధనము. 9. వేగము. 10. నెల.

వాజసని నం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

వాజసనుఁడు నం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. శివుఁడు.

వాజసనేయి నం. వి. న్. పుం. 1. యాజ్ఞవల్క్యుఁడు. 2. వాజసనేయి; శుక్ల యజుర్వేద శాఖానుసారి.

వాజసనేయుఁడు నం. వి. అ. పుం. = వాజసనేయి.

వాజి నం. విశ. (న్. నీ. న్.) 1. వేగము గలది. వడి గలది. 2. బలముగలది.

వి. న్. పుం. 1. గుఱ్ఱము. 2. బాణము 3. శుక్ల యజుర్వేద శాఖానుసారి. 4. ఇంద్రుఁడు. 5. బృహస్పతి.

వాజిదంతము నం. వి. అ. పుం. అడ్డసరము (వృ. వి.) (శ. ర.)

వాజినము నం. వి. అ. న. 1. బలము, వీర్యము. 2. యుద్ధము. 3. ఆమిక్షానిస్సృతజలము; పాల విఱుగుడు పై నీరు.

వాజిని నం. వి. ఈ. స్త్రీ. 1. గోడిగ, ఆఁడుగుఱ్ఱము. 2. ఉషఃకాలము; ప్రభాతము

వాజిభక్షము నం. వి. అ. పుం. చణకము; సెనగగింజ.

వాజీకరణము నం. వి. అ. న. కామోద్దీపనము; వీర్య వృద్ధికరమయిన యౌషధ విశేషము.

వాజీకరము నం. వి. (అ. ఆ. అ.) కామమును వృద్ధి చేయునది.

వాటధానుఁడు నం. వి. అ. పుం. భ్రష్టుఁడైన బ్రాహ్మణునకు బ్రాహ్మణ స్త్రీ యందుఁ బుట్టిన సంతతి వాఁడు (మనుస్మృతి.)

వాటపడు (వాటము + పడు.) అ. క్రి. అనుకూల పడు.

తే. వారువము నెక్కి మితపరివారుఁ డగుచుఁ, బోఁటికాండ్రును వడిగల యాటకాండ్రు, వాటపడి వెంట నరుదేర వేఁటగరలె, మందర మున కవనిపుఁ డమందగతిని. ద్వా. 8. 22.

వాటమగు అ. క్రి. (వాటము + అగు) వీలుపడు, వలనుపడు.

ఉ. మాటల జాగు సేయకుము మన్మథవేదనఁ దాళఁ జాలనో, పాటలగంధి నీదు కుచపాలికఁ జేర్పుము తెల్లవాఱినన్, వాటము గాదు. దశా. 7. 1?5

వాటము విశ. 1. ఏటవాలైనది, జాఱువుగా నుండునది.

క. కొలఁదికి మీఱిన లక్ష్మికి, నలరెడుభోగం బెరఁ యారసి చూడన్, జలపూర్ణతటాకమునకు, నల వడఁగా వాటమైన యలుఁగుం బోలెన్ ... విక్ర. 2. 180.

చ. వనితకుచాద్రులం బొడమి వాటపుఁ బొక్కిలి నిండి యుబ్బి జాఁ, గ్లోని కటిచక్ర మాని మెఱుఁగుం దొడలై విరవాసి వచ్చునూ, తన కిరణామృతౌఘముల దండవాలాంక పదోత్థితంబులై, మను నుడివోనిగర్భకలమంబులు గావె లతాంగి జంఘికల్ .... వసు. 2. 74.

2. అనుకూలమైనది.

ఉ. ... దోచుకో, నిక్కడ వాటమంచు మది
నెంచఁగ వారికి వక్కడక్కడన్ ... కాశ.
4. 66.

ఉ. ... సుందరి యేరతి నానచేయునో,వాటము
గాఁగ నారతుల వారక తేల్చెద నంచుఁ బల్క
గన్ ... వీర. 2. 282.

మ. వడియం బప్పడ మొప్పు నింపువరుగుల్
వాటంపు మారీచపుం, బోడి ... రా. వి.
2. 100. యయా. 1 49.

3. పొందికయయినది.

సీ. బెదదవాఁడెలచి యేర్పడ దవానలు ధ్రింగు
వెడఁదవాటంపుఁ బేరెడఁదవాని ... చంద్రా.
1. 84.

చ. వదలివద్రిండు తొంటిగతి వాటముగా విరి
యించి మోముసన్, జెదరివ ధుర్మవారిఁ గొన
చేలమునన్ దొలగించి ... జై. భా. 2. 86.

సీ. వాటమే దవనంపుఁ దోఁటకంప వెలుంగుఁ
దొలఁగిపో నెవ్వరో ద్రోసినారు .... శుక. 1.
287.

4. నక్తమైనది.

గీ. మఱియు నెవ్వరిచిత్త మెత్తెఱఁగునందు,
వాటమై యుండునది యెల్లవలయునట్లు, చేసి
విహరింపుదు ... భార. ఉద్యో. 2. 127.

గీ. చెలులు చుట్టలు దమ విడిచినను దామ, వారి
విడువంగఁ జాలక వగచుచున్న, వాఁడు
నెయ్యంబు మనమున వాటమైన, దివ్విధం బింత
యును నిదియేమి యెుక్కొ. మార్కం. 6. 22.

5. ప్రసిద్ధము.

సీ. ... ...

గీ. ... అవియె చిహ్నంబులగుఁగాన నిమల పేళ్ళు,
వాటమైయుండు ధర వాని వాని వలన ....
కాశీ. 6. 27.

సీ. మేటిజూదరియవ వాటమై తివుటమై వాడు
చుండుదు నే నహర్నిశములు .... ద్వా. 10.88.

వి. 1. అనుకూల్యము.

ఉ. బోటి ప్రియంబుతో నిపుడు వోఁబనిలేదు భుజంగ
భీతిచే, వాటము దప్పెనో . . గంధ. 1. 122.

2. ప్రదేశము.

చ. ... పెద్దలకును బెద్దయై తనరు తండ్రికిఁ
దక్కువపాటు దెచ్చితిన్. గుల మెరియించితిన్
జననిఁ గూల్చితి శోకములోఁతువాటమున్. హరి.
ఉ. 7. 105.

3. ఏటవాలుతనము, ప్రవణత, అభిముఖ్యము.

చ. సమముగ మిట్టపల్లములు చక్కగఁ జేయుచు
జుట్టినీరు వాఁటముఁ గని వాల్గువంకల గుడా
రము లెత్తిరి చీనివట్టువ,గ్గములు బిగించి ..
వాల్మీకి. 8. 86.

ఉ. ...అతఁ డేటికి రాజసతామసంబులన్, వాటముఁ
బొందె భూధరము వారితమౌ టది యేవిధంబు...
భాగ. 9. 429.

4. సూటి, నిబ్బరము.

ద్వి. వాటమై యీమాట వడినమ్మవోలి, నాటి
యున్నది నేఁడు నామనంబునను ... హరిశ్చ.
ఉ. 1475.

5. రీతి, విధము.

సీ. గుడుగువాల్ మబ్బుటాపిడుగు వానకుగట్టు
గొడుగువాటముదాల్చు వడుగువాఁడ ...
ప్రబంధ. 1. 3.

మాలిని. విధిశివసనకాదుల్ వేదము ల్గాడి నిన్నో,
మధుమథన యితం డిమ్మాడ్కి వాఁడంచు
నెన్నన్, విధురు లయినచోటన్ గాఢమోహం,
బుధివడి పడుచున్నాబోఁటి నీవాట మెన్నన్.
పాండు. 4. 81.

జ : వాటపడు, వాటమగు, వాటముచేయు.

వాటము సం. వి. అ. పుం. న. 1. ఆవరణము; ఆవర
ణము చేయఁబడిన కొంతభూభాగము. 2. ఉద్యా
నము; చిన్నతోఁట 3. బాట; మార్గము 4. గజ్జ;
వంక్షణము. 5. ఒక దినుసు ధాన్యము.

వాటముచేయు స. క్రి. (వాటము+చేయు.)

1. అనుకూలపఱుచు.

వ. తారకారాజు పఱప్ర చిటంబు వాటంబు సేయు
లలితకటాక్షవీక్షా ... హర. 5. 89.

2. ఓరవాకిలిగా చేయు.

వ. నిజకుటీరద్వారంబులకవాటంబులు వాటంబులు
చేసి చనిన ... ... 7. ...

వాటా వి. భాగము, పాలు (వా.)

V. R. NARLA MEMORIAL LIBRARY
V. R. NARLA D. P. R. I. Acc. No.

శా. నాళీకారికి నొక్కజింక నొకయేణం బంజనా కామికిం. గాళీకాంతున కొక్క లేడి యిడి యింకంగూడునే మూఁడువా, టాలుం బెట్టిన చెంగనాలు మము ముట్ట న్రాకుఁడున్ రీతి మీ, రేలా పోయెద రేణులార నిలువుండీ మానుతుం జూపుఁడీ. సారంగ. 236.

(వాటము. సం. వి. అ. పుం. అని, శ. ర.)

వాటి సం. వి. ఈ. స్త్రీ. 1. ఇంటి స్థలము, వాస్తువు, 2. ఇల్లు; గృహము. 3. దొడ్డి; ఆవరణ గలస్థలము. 4. ఉద్యానము. 5. దారి. 6. గజ్జ, 7. ధాన్య విశేషము.

వాటిక సం. వి. అ. స్త్రీ. 1. ఇంటి స్థలము వాస్తువు. 2. ఉద్యానము.

వాటు వి. (√ వైచు.) 1. వైచుట. (బ. వాటులు, వాట్లు.)

సీ. ఒక దాయమాడిన నున్న దాయం బాడు మనక వాటులు రెండు గొని చెలంగి . ఉ. హరి. 3. 128.

వ. జేందెపువాటుగా నీటు గావఁబడ మెకల వెండి గొలుసుల సజ్జగు సజ్జలు ... ప్రబం. 1. 78.

2. దెబ్బ, హతి.

సీ. ... సుత్తెవాటుల వారు లెత్తని సొమ్ము సొంపల రించె నెవ్వాఁడు సాంబునకును... రా. వి. 1. 9. (శౌరి యొక పాషాణముతో విచక్రుని వైచెను.)

క. వాటునన మూర్ఛ వోయెం, లోటరి దైత్యుండు ... ఉ. హరి. 4. 235.

ఉ. చక్కెర మోవికాటు, దమసానుల చీరల వల్లె వాటు, లేఁ, తెక్కులగోటునీటు, మెయిఁ దెల్వగు కీల్జడవాటు బార్జపుం డెక్కు ఘటింపఁ గుంకుమ పటీరకురంగమదాదివాసనల్, సొక్కు లిడ న్నడ న్విటులు సోలుదు రచ్చటి వేశ్యవాటులన్. చంపూ. రా. 3. 67.

సీ. ... పుక్కిటి విడెమీయఁబోయి తిలోత్తమా వనజలోచన ముచ్చెవాట్లు పడియె ... కువల. 1. 39.

3. విధము.

సీ. బడవ వాటునఁ బాటుబడ్డఁ జన్గజవిమ్మ కాయ గాచినచెయికాయగాచె,(బడవ = భృత్యుఁడు)... ప్రబం. 755.

వాటుఁగాలు వి. ఔ. (వాటు + కాలు) నడుచునపుడు ప్రక్కవాటుగాఁ బోయెడు కాలు.

సీ. నరవెంద్రుకనరాదు నాఁడెల్ల జగడించు వాటుఁగా లనరాదు చేటుఁదెచ్చు ... శుక. 3. 21.

ద్వి. రోటుపోయినచేయి రొమ్ము కంపరవా, వాటుఁ గాలును ఒటివలెమన్న నడుము ... ద్వి. హరిశ్చ. ఉ. 1088.

వాటుబల్లెము వి. (వాటు + బల్లెము.) పొడుచునట్టి యొకానొక ఆయుధము; కుంతము.

వ. ... అందంద లతాకుంద బృందంబులకు దూరం బారు నిందిందిరావళి యిందిరానందనుం డిందీ వరగంధులపై వైచువాటు బల్లెం బని చాటుచు... రా. వి. 3. 114.

వాటురా(ఱా)యి వి. (వాటు + రాయి) దొంగలు విసరుట కేటి తీసికొనిపోవురాయి.

ద్వి. ... ఒలుకుం బూడిదయును వాటు రాలు. బస. పు. 5. 337. పం.

ఉ. కత్తియు నీలిచీరెయును కంకటిరజ్జువు నార సంబుముల్, గొత్తియు వాటు రాలినుము గొంకియు వడుత లొల్కి బూదియున్ ... చెన్న. 3. 294.

వాటులాడు అ. క్రి. (వాటులు + ఆడు.) కొట్లాడు.

సీ. కరమొప్ప...

ఆ. వె. ... ప్రణయ, మొదవ సంకులముగనొండొ రుతో వాటు, లాడువారుఁ దన్నులాడువారు... కుమా. సం. 9. 279.

చ. ఇరువురు నీలనీరజనిభేక్షణ లించిన వేడ్కతోఁ బరస్పర మెదిరించి కాంచనపు బంతులఁ దచ్చువవాటులాడఁగా, ధరణిపుఁ డడ్డమై చనుడుఁ దద్భుజ దండముఁ దాఁకి మిట్టి బిట్టు రవడిఁ జెండు గ్రమ్మఱిన మబ్బర పోయిరి భామినీ జనుల్. శృ. నైష 3. 95.

ఉ కోఁచెవు మంచు పట్టుగతి గుబ్బల మేనలఁ కెక్కులం గదం, బించుచు ఘర్మ బిందువులు పిచ్చిల బంతులవాటు లాడఁగన్. వరాహ. 3. 93.

వాట్యపుష్పము సం. వి. అ. న 1. చందనము; మంచి గంధము. 2. కుంకుమ పువ్వు.

వాట్యము సం. విశ. (అ. ఆ. అ.) ఉద్యానవన సంబంధమైనది.

వాట్యాలకము సం. వి. అ. పుం. ముత్తవ పులగము. (శ. ర.)

వాట్లీఁడు విశ. (వాట్లు+ఈఁడు.) దెబ్బలాడువాఁడు, కొట్లాడువాఁడు.

గీ. వాదులాని తోడ వాట్లీనితోడను, బూతుతోడఁ దిండి పోతుతోడ, నటమటీని తోడ నడియరితోడను, వెలకు నెత్తమాడ వెరపుగాదు. ఉ. హరి. 3. 112.

వాడ[1] వి. (సం. వాటః. క. వాడె.) 1. వీథి.

శా. ...అ,వ్వాడం జౌర జనంబులెల్ల నిఁతఁడెవ్వాఁడొక్కొ? నేత్రోత్సవం,బై డాయం జనుదెంచె నంతటను మాయంబయ్యె ... శృ. నై. 3. 82.

శా. ఏడా ద్వీపములేడు వాడలుగ సర్వేలాతలం బెల్లఁ బె,న్వీడై పోఁడిగ నేలుచున్ ... భాగ. 9. 560.

తే. గీ. వాడఁజను చాకికి ధరించు వలువవైచి, తెట్టు కాఁగట్టు పుట్టంబుఁ గట్టి తనుచుఁ, బోరుగు సతిదాల్చు చీరపైఁ బోరె వొకతె, యధిక మధుమత్తతా వృత్తి నట్టి రాత్రి. రా. వి. 3. 15.

2. ఇండ్ల వరుస.

ద్వి. భూజనంబులు మెచ్చి పొగడు వాడలును, వేడుక మదికొదవించు వీథులును ... హరివం. పూ. 110.

ద్వి. గరుడోరగామర గంధర్వసిద్ధ, వరసతుల్ చెలులున్న వాడలుచూచి ... రం. రా సుం. కాం. 245. పు. 3. పం.

తే. గీ. కోడలా యింక బంగరు గోడలేల, మేడలేటికి రతనంపు వాడలేల, మాడలేటికి బలురాచ జాడలేల, వాడలో నీవు ద్రిమ్మరనోడి చనిన. అ. రా. అయో. 9. 7.

3. వరుస, పంక్తి.

వ. సహకార మహీరుహంబుల వాడల నీడలఁ గ్రీడలు సలుపుచు ... వరాహ. 3. 64.

చ. హయము నదల్చి ధేయనుచు నాజికిఁ దోలుట యొందు దోఁచెన, వ్యయరయ శక్తినంత మటి వచ్చిన త్రోవయుఁ బోయినట్టి త్రో,వయు నొకటంగనం బడద వాడలు వాడలుగా నతం డసి, క్రియలను జక్కుచేసిన హరిద్విరదాదుల చేతఁ దక్కఁగన్. కళాపూ. 8. 64.

జ : వాడకట్టు, వాడవదినె.

వాడ[2] వి. (త. వాడై) కావి, పరిమళము.

సీ. పరిమళ వీథులు వాడయంచవ మీఱు .... అం. భా. 3. 59.

జ : వాడగన్నేరు, వాడగాలి, వాడపసుపు.

వాడఁబాఱు అ. క్రి. (వాడన్+పాఱు) మ్లానమగుట కున్ముఖమగు. బడలి పోవుట కున్ముఖమగు.

సీ. ... ...

గీ. ... చేతనా ప్రాప్తి నొందె, పరసిజాతాయతాక్షి తచ్ఛుద్ధమాత్ర, వాడఁ బాఱిన సస్యంబు వానఁ బోలి ... కాశీ. 5. 184.

సీ. ... ...

గీ. కమలవైరి, తన కళాస్ఫూర్తి యంతకంతకుఁ దొలంగ, వరుణదిగ్వీథి కడఁజేరి వాడఁబాఱె... రాజ. చ. 2. 68.

ఉ. ... ప,ద్మంబులు వాడఁ బాఱెఁ,గుముదంబులు సొంపున కెక్కెనిక్కుచున్ ... ద్వా. 4. 922

వాడకట్టు వి. (వాడ+కట్టు. స్వార్థమువ) వీథి, వాడ.

సీ. ... తే. మేనమామలు బావలుగాని వానిఁ, గాఁగఁ జూతురు మూ వాడకట్టువారు, కంట గింతురు. నన్నంటెఁ గమలజాతు, వ్రాఁత ఫలమేమియో కాని వనజగంధి. హంస. 3. 150

వాడకము వి. (√వాడు) చిల్లరసామానులు అరవుతీసి కొనుట.

సీ. .... అప్పులిచ్చిన చోట నటమటించిరి డాఁచి కొనిన పత్రంబులు చినిఁగిపోయె, వాడకంబులు గొన్న వార లేగిరి తోఁట లెల్లను బరులచేఁ గొల్లవోయె. శుక. 2. 360.

వాడగన్నేరు వి. (వాడ[2]+గన్నేరు) ఒకా నొకచెట్టు, పచ్చపువ్వుల గన్నేరు.

ద్వి. బలుసుముల్ మోదుగు వచ్చారె యారె, వలిచంద్రములు చంద్రవాడ గన్నేరు ... ద్వి. శ. సా. 2. 80. పొ. 4. పం.

వాడగాలి వి. (వాడ[2]+గాలి) మలయ మారుతము. (శ. ర.)

వాడపసుపు వి. (వాడ[2]+పసుపు) పరిమళముగల పసుపు.

గీ. గునియు జార్చిగ చెక్కిటఁగోరు మోవి, కెంపు లత్తుక నుదురగంధపు చిటులు, వాడ పసుపంటు వలువతో వచ్చినట్టి, పుత్త్రి యిది కాని వడతకు పులుకు గాదె. ప్రబంధ 6. 63.

వాడబము = బాడబము సం. వి. అ. పుం. బడబాగ్ని, సముద్రములోపలి నిప్పు.

న. అందు గుఱ్ఱముల సమూహము, తర్ఫీదుచేయు గుఱ్ఱములుంచఁబడుచోటు.

వాడవదినె వి. (వాడ¹ + వదినె) జారిణి.

సీ. అత్తమామల కెదురాడు దుశ్చారిణి వావివర్తన లేనివాడవదినె, కొండెల గంపలు గూర్చు పాతకురాలు బలిభిక్ష మిడని నిర్భాగ్యురాలు ... శ్రీ. రం. మా. 5. 84.

సీ. ... గీ. నీకుఁ జరణానతుఁడనైతి నేత్ర జితచకోర నన్నిచ్చలో నేలకోరవైతి, వందురాత్మ ప్రపంచకులైన జారు, లెదురు తాకైన నవ్వాడవదినెఁ గూర్చి. వేం. పంచ. 3. 252.

వాడించు స. క్రి. (√ వాడు) మ్లానత నొందించు, వాడఁజేయు.

సీ. ఉస్సని నిగిడించు నూర్పుల బలువేఁడి నించి కెమ్మోవి వాడించు వాని ... ఉ. రా. 6. 205.

వాడిక¹ వి. చెప్పకయు చూపకయు ఉంచిన యిల్లడ, ఉపనిధి. (శ. న.)

వాడిక² = వాడుక వి. (√వాడు) పోషణము.

సీ. ... గీ. ... ఈడ విడిచిన మైఁదీఁగె యింత నయము, గలిగియున్నది వాడిక గలిగెనేని, నెంత వవకమై యుండునో ... కు. సం. 7. 838.

వాడు (త. వాడు) అ. క్రి. 1. వడలు, మ్లానమగు.

క. పరిమళము సెడదు వాడదు.... ఈ కుసుమ రాజమంబుజవదనా ... పారి. 1. 59.

సీ. వానలేని కతాన వాడివత్తుల వలె సకల సస్యంబులు సమసిపోయె ... వరాహ. 7. 52.

సీ. ... ఎండచే వాడిన యెల దీగెయుమ బోలె నిద్దంపుఁ దనువల్లి నిగ్గు సడల... విక్ర. 7. 102.

2. అలయు, బడలు.

సీ. నిస్వనంబులు రేచి విగుడు కాతర నేత్ర శంబరంబులు వాడు శరశగండ,కములు దూలెడు చిత్రకాయ శీలలు ... 8. 111.

రగడ .... వనిత వనితరు[illegible]శల యలరుల వాడి వాడితి కొవ్వు ప్రేఁగుఁ. వసు. 3. 149.

3. ఖేదపడు.

క. ఆడినఁ గూడిన కినుకన్, వీడిన జడముడియుఁ బోగలు వెడలెడిచూపుల్, పోఁడిమిగొను నిట్టూర్పులు, వాడినడెందమును మేనవడియుఁ జెమరునై. పాండు. 5. 204.

చ. ... వరుణుఁడు విప్రయోగమున వాడడె ... నైష. 4. 65.

సీ. ... గీ. ... ఇతరసుమనస్సులార మీ రిటులవాడి, యుండ నేటికి నామోదముడిగి యనిన... దశా. 2. 75.

(ఇది 1. 3. అర్థములకుదాహరణము.)

4. ఎండ, శుష్కించు.

ద్వి. వెలయ వసంత మవ్వేళ నెల్లెడలఁ, గలయంగఁ బదనింకి ఁడపళ్ళువాడి, జిగిదప్పి చెఱఁగులు చిరు బీటలెత్తి. పగులుచు బిరుసనై పలఁకిన వాట. నవనాథ. 1. ఆ. 11. పు. 5. పం.

స. క్రి. 2. ఉపయోగించు.

ఉ. ... పాల్పెరుగు నెయ్యిని వాడెదు కోడెకాండ్రపై, వెన్నెల నోగలీన(న్) ... రా. వి. 2. 61.

రగడ ... నామ కుముద దామకంబు వాడ వాడవైతి నౌనె ... వరాహ. 3. 92.

సీ. కన్నంబుఁ ద్రవ్వు తస్కరుఁ డింటి వారికి వాడ లేదని ముంతవైచి చనునె ... రామ. లిం. 30.

2. చెప్పు, వచించు.

ఉ. అప్పుడు యౌవనాశ్వ సుతుఁడైన సువేగుఁడు కీచకాంతకున్, దప్పక చూచి తానుమ గదాఘనదండము కేలఁ గ్రాలఁగాఁ, ద్రిప్పుచుఁ జేరు డిగ్గి పటితెంచి వడిందన పేరువాడినా, తప్పక ప్రేసె నొక్క మొగిఁదార్కొని భీముశిరంబు వక్షమున్. జై. భా. 2. 79.

సీ, ...అర్చుచుఁ జేర్వాడి యదలింపుచుఁ గడంక నెఱపుచు బుజములు సఱచు కొనుచు... అ. రా. యు. 195.

సీ. గంధర్వ పతులు చొక్కపు పాట వాడిరి వాడిరి తద్భవ్యవార్త మయులు... చంద్రి. 8. 148.

3. గౌరవించు, సన్మానించు.

ఉ. అడికలైన నేమి మగఁడారఁడిఁ బెట్టిన నేమి చుట్టము ల్వాడక యున్న నేమి సరివారలు నవ్విననేమి ... శకా. 4. 37.

4. చేక్కఁ బఱచు, చేక్కఁ బెట్టు.

క. అలన యిలువాడి వాఘుఁడు, వలచినచవి వంటకములు వండి యిడి ... భార. అను. 5. 290.

చ. ధన రహితుండు పుత్త్రి సముదాయ సమేతుఁ డుపాయశూన్యవ, ర్తనుఁ డరయంగ వాద్విజుఁడు తత్ప్రియ భామయు బుద్ధిహీన జీవన మొనరింప నేర దిలువాడ నెఱుఁగడు ... భోజరా. 2. 4.

5. అలుక.

క. ఇలువాడి మ్రుగ్గిలిడి కూరలు గూళ్లమరించి యేల రాడాయెనొకో, వెలలేం బ్రొద్దని యటనీ, చెలియలు నేఁ డెదురు చూచు సేవించుటకున్. వేం. పంచ. 4. 56.

వి. 1. వాడుట వడలుట.

సీ. ... చిత్తంబు తలపోఁతచే వాడు పొదివినఁ జెలువ నీ నెమ్మోము చిన్నఁబోయె ... భార. విరా. 2. 156.

సీ. వక్షస్థలంబున వైచిన నవకంబుఁ దులసి దండకు వాడు దోఁపకుండ ... హర. 6. 45.

2. కఱవు.

సీ. ... తే. దుక్కిలో నుండి మనరాచ ఱిక్కఱేని, యక్కఱకుఁ బట్టినట్టి యా యనుఁగుఁబట్టి, బెండ్లి యాడంగ నేతెంచు పిన్న యతఁడు, చూడఁగద రమ్మ కన్నులవాడు దీఱ. బహు. 4. 82. చంద్ర. 4. 94.

నులివాడులువాడు = ఇంచుక వాడు.

క. కలహమున సురలు దొరకొను, ప్రళయానల రూపము దిరిపడి యొక్కొక్కమా, ర్దలచిన మీసలు గడ్డము, నులివాడులు వాడుచుండు నొందినభీతిన్. కు. సం. 10. 466.

జ : వాడఁబాఱు, వాడకము, వాడించు, వాడిక[2], వాడుక, వాడుకపడు, వాడుకొను, వాడుచు, వాడుదల, వాడుదెంచు, వాడుదేఱు, వాడుపడు, వాడుపఱచు, వాడువాఱు.

వాడుక వి. (√ వాడు) 1. ఉపయోగము. 2. వ్యవహారము.

(ఉదా. నన్నె చోడుని కాలములో ఈ పదములు వాడుకలోఁ గలవు.)

3. అభ్యాసము, అలవాటు.

ద్వి. కేవల సాధనకృతి బాహ్యపూజ, వాడుకయై యుండ వసుధ నందఱకు, కూడ నంతఃపూజ గురుకృప లేక ... ప్రభు(లిం.) + 4. అ. 117. పా. 18. పం.

సీ. ... పుట్టు జన్నంగళ్లఁ బెట్టించు వాడుక కోమట్లు మాకెల్గు గొడ్లు సుమ్మ ... సారంగ. 1. 73.

వాడుకపడు అ. క్రి (వాడుక + పడు) అలవడు, పను పడు. (శ. ర., వా.)

వాడుకొను స. క్రి. (వాడు + కొను) 1. (జనులు ప్రచారముగా) చెప్పుకొను. 2. ఉపయోగ పఱచుకొను. (శ. ర.)

వాడుచు స. క్రి. (√ వాడు) వాడఁజేయు, వాడించు (శ. ర.)

వాడుదల వి. (√ వాడు) వాడుక, అభ్యాసము (శ.ర.)

వాడుదెంచు అ. క్రి. (వాడు + తెంచు, స్వార్థమున) మ్లానమగు.

సీ. ... పగలింటి సెగలచే సొగటొందు పూఁ దీఁగె వడువున నెమ్మేను వాడుదెంచె ... అని. 3. 121.

వాడుదేఱు అ. క్రి. (వాడు + తేఱు స్వార్థమున) వాడు.

ఉ. నీటను దేమయెక్కి సనినిల్చి యొఱించుక వాడుదేఱియ, ప్పాటున వేరువాఱి ధృతి పాటవ మొప్ప నతండొనర్చు న, ప్పాటునఁ జెన్నుమీఱి పరిసాటిగఁ గెంజిగు రక్కడక్కడన్, మోటిక లెత్తి క్రొవ్విరులు మొగ్గలు వెగ్గలమయ్యె నయ్యెడన్. విప్ర. 2. 23.

స. .... వాడు దేఱెడి నమ్మోములును .... కళా. 6. 224.

వాడుపడు అ. క్రి. (వాడు + పడు) వాడు, మ్లానమగు. (చూ. వాడు పఱచు.)

వాడుపఱచు స. క్రి. (√ వాడుపడు) వాడఁజేయు.

సీ. ... వెలలేని కళలతో వెలయు నీ నెమ్మోము వనితయే వికలుండు వాడుపఱిచె ... ఉ. రా. 4 227.

వాడువాఱు అ. క్రి. (వాడు + పాఱు) వాడు, వాడు పడు.

సీ కదుపుతోఁ బాసిన కొదమ జింకయుఁ బోలె వాడు వాఱిన నవవల్లిఁ బోలె ... భా. రా. యు. 2. 287.

సీ తొలుకాఱు మెఱుఁగుఁ దీఁగెల నేలు కన్నులు వడఁబాఁకి యొక్కింత వాడు వాఱ ... కాశీ. 1. 90.

సీ. ... లవలీదళము లట్ల నవరైన చెక్కులు వాడు వాఱఁగ ముద్దులాడియాడి ... ఉ. రా. 4. 217.

వాడె వి. ఇక్ష్వగ్రము, దవ్వ.

సీ. ... చెరివిన పూవులు చే నంట నిచ్చిన వాడెలు గూర్చిన భద్రకాళిఁ బంపిన ... ప్రబంధ. 1. 738.

సీ. వాడె దవయన నిక్ష్వగ్ర మొప్పు ... ఆం. భా. 2. 75.

ఆ. ... తవరు దవ యనంగఁ దల వాడె నాఁగఁద, దగ్రమున కభిఖ్యలగు గిరీశ... ఆం. నం. స్థా. 9.

గీ. వఱలు నిక్ష్వగ్రమిల దవవాడె యనఁగ ... ఆంధ్రపదాకరము. అచర. 66.

వాణి నం. వి. ఈ. స్త్రీ. 1. వాక్కు, పలుకు, విద్య. 2. భాషాశక్తి, వాక్పటుత్వము. 3. ధ్వని. 4. కృతి, గ్రంథము. 5. స్తుతి, పొగడ్త. 6. సరస్వతీ దేవి.

ఇ. స్త్రీ. 1. నేఁతనేయుట. 2. సాలీని మగ్గము నందలి తాకుడు పలక, వాయదండము 3. వాక్కు, పలుకు, విద్య. 4. సరస్వతి.

వాణిజకుఁడు నం. వి. అ. పుం. 1. వ్యాపారి, బేహారి. 2. శఠుఁడు, దుష్టుఁడు. (ఆ. ని.)

వాణిజుఁడు నం. వి. అ. పుం. వ్యాపారి, బేహారి.

వాణిజ్యము నం. వి. అ. న. వ్యాపారము, బేహారము, వర్తకము ... ఆము. 4. 245.

వాణిని నం. వి. ఈ. స్త్రీ. 1. నేర్పరి యైన యాఁడుది. 2. నర్తకి, ఆటకత్తె. 3. మత్తిల్లిన స్త్రీ, కామాతుర యగు స్త్రీ.

వాత్య నం. వి. ఋ. పుం. వీచునది, గాలి, వాయువు.

వాతకము నం. వి. అ. పుం. వృక్ష విశేషము, సోమిదపుచెట్టు.

వాతకర్మము నం. న్. న. అపాన వాయువును విడుచుట, పిత్తు.

వాతకానివాఁడు వి. బట్టలకు రంగు వేయువాఁడు. (శ. ర.)

వాతకి నం. విణ (న్. నీ. న్.) వాత రోగము గల వాఁడు.

వాతకుండలిక నం. వి. ఆ. స్త్రీ మూత్రరోగ విశేషము, మూత్రము తక్కువగాను బాధతోను గాఱుట.

వాతకుంభము నం. వి. అ. పుం. ఏనుఁగు నొసటిపై బుడిపి.

వాతకుఁడు నం. వి. అ. పుం. జారుఁడు, ఉపపతి.

వాతకేతువు నం. వి. ఉ. పుం. ధూళి, దుమ్ము.

వాతకేళి నం. వి ఇ. పుం. 1. శృంగార సల్లాపము; కాముకుల గుసగుసలు, 2. నాయికా నాయకుల శరీరము మీఁది నఖక్షతము.

వాతగుల్మము నం. వి అ. పుం. 1. పెనుగాలి; ప్రచండ వాయువు. 2. వాతరోగ విశేషము; వాత నిమిత్తకమైన గుల్మరోగము.

వాతఘ్ని నం. వి. ఈ. స్త్రీ. పులుగండు. (వృ. వి. (శ.ర.) (పుమ.).

వాతచక్రము నం. వి అ. న. గాలిసుడి, ఇది శుభాశుభ ములను దెలుపును.

వాతజ్వరము నం. వి. అ. పుం. చెడిన వాతధాతువు వలనఁ గలిగిన జ్వరము.

వాతదొమ్మ మి. వి. (వాతము+దొమ్మ) ఒక విధమైన పశురోగ విశేషము.

క. చావపి సోలెండడ్డెదు, తానకముగ గోవు పంచితంబును గూడన్, మానుగఁ గడుపున నిడినను, ధేనువులకు వాత దొమ్మ తెవ్వున నడఁగున్. సహదేవశిక్ష. 1. 12. (చి. ని.)

వాతధూడ నం. వి. ఆ. స్త్రీ. 1. పెనుగాలి, ప్రచండ వాయువు. 2. తీవ్రమైన వాతరోగము. 3. ఒక విధమైన స్ఫోటకము, మసూచికా రోగభేదము. 4. మనోజ్ఞురాలగు స్త్రీ.

వాతధ్వజము నం. వి. అ. పుం. 1. మేఘము; మబ్బు. 2. ధూళి, దుమ్ము.

వాతపిత్తము నం. వి. అ. న. ఒకవిధమగు వాత రోగము.

వాతపుత్రుఁడు నం. వి. అ. పుం. 1. శఠుఁడు; దుష్టుఁడు. 2. భీముఁడు 3. హనుమంతుఁడు.

వాతపోథ(క)ము నం. వి. అ. పుం. పలాశము; మోదుగు చెట్టు.

వాతప్పు అ. క్రి. (వా+తప్పు) 1. మాట పొరపాటు నొందు, మాట పొరఁబడు.

ఉ. ... దురాశల మాయలాఁడి వా,తప్పక యింకఁ దత్తదుచితంపుఁ గుయుక్తుల మాట లెన్నియే, చొప్పుగ నాడుకో నెఱుఁగకుండనె యిట్టిది చెప్ప నేటికిన్ ... కళా. 3. 198.

క. అప్పురి సౌధములం గల, యెప్పను బోడవును దనర్పు నూహించుచు వా, తప్పఁడె కల రూపె ల్లను, జెప్పెడుచో రెండువేల జిహ్వాల వాఁడున్... విక్ర. 1. 68.

క. ఇప్పుడు నను నీ వడిగిన, చొప్పున నేత్రరహస్య సూత్రంబులు వాఁ,తప్పక ప్రశ్న మొనర్చినఁ, జెప్పితి వినుతత్కథా విశేషము లనఘా ... వి. పు. 4. 107.

2. పొరపడు, ప్రమాదము నొందు.

ఉ. అప్పుడు యౌవనాశ్వసుతుఁడైన సువేగుఁడు కీచకాంతకున్, దప్పక చూచి తానునుగదాఘన దండము కేలఁ గ్రాలఁగాఁ, ద్రిప్పుచుఁ దేరు డిగ్గి పఱతెంచి వడిం దన పేరు వాడివా, తప్పక వ్రేసె నొక్క మొగిఁ దార్కొని భీము శిరంబు వక్షమున్. జై. 2. 79.

3. మాట పొరపాటు.

ఉ. తప్పు గణించికా దొరలు దండన సేయుదు రొద్దినారి వా,తప్పున కల్గి మందికలదాన నటంచును మారు తూపులన్, గుప్పితి వీవు ... ఉ. రా. 6. 105.

సీ. గీ. ... తన వచోదోషము క్షమింపుమనెడు వాఁడె, యేమనిన లేని వా తప్పు లెంచసాగె.... కువల 2. 24.

వాతప్రమి నం. వి. ఈ. పుం. స్త్రీ. వడిగల జింక.

వాతమండలి నం. వి. ఈ. స్త్రీ. సుడిగాలి,

వాతమజము నం వి అ పుం. వడిగల జింక.

వాతము నం. విశ. (అ. ఆ. అ.) 1. ఊఁదఁబడినది. 2. కోరఁబడినది.

వి. అ. పుం. 1. గాలి. 2. వాయుదేవుఁడు. 3. వాత పిత్త శ్లేష్మములలో నొకధాతువు, 4. వాత రోగము. 5 కీళ్ల నొప్పి, సంధులవాపు.

వాతమృగము నం వి అ. పుం. వడిగల జింక.

వాతరంగము నం. వి. అ. పుం. రావిచెట్టు.

వాతరక్తము నం. వి. అ. న. రోగ విశేషము.

వాతరట్టు వి. (√వాయి) వదరుపోతు.

సీ. ఎంచఁగా మీ జాతి కొంచెపు వదకది వసుధ నెన్నఁగ మీరు వాత రట్లు, తెలియంగ మీ కూట ములు వేళ కొలఁదులు చూడ మీరలుగండి దొంగవకాండ్రు ...

(ఇది రాయంచల విషయము) .... చంద్రాంగ. 4. 61.

ద్వి. పెలుచఁ గోవెలయన్నఁ దెంపుడుఁ జేయ, కెలయు కీరంబు మిక్కిలి వాత రట్టు, తలపోయ వట తుమ్మెదలు గూడ గొంట్లు ... ద్వి. పరమ. 3. 247. పా.

వాతరము నం. విశ. (అ. అ. అ.) 1. పెనుగాలిగలది, తుపాను గలది. 2. వేగము గలది, వడి గలది.

వాతరాయణము నం. వి. అ. పుం. 1. బాణము, 2. వింటిదెబ్బ. 3. పర్వత శిఖరము, కొండ కొన. 4. అంపము, క్రకచము. 5. సరల వృక్షము, దేవ దారువు. (వృ. వి.)

వాతరాయణుఁడు నం వి. అ. పుం. 1. ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు. 2. సోమరి, అలసుఁడు.

వాతరూపము నం. వి. అ. పుం. 1, పెనుగాలి. 2. ఇంద్రధనుస్సు. 3. లంచేము. (మే. ని.)

వాతరోగము నం. వి. అ. పుం. వాతధాత్వాధిక్యము వలనఁ గలుగు రోగము.

వాతర్ధి నం. వి. ఇ. స్త్రీ. (వాత+ఋద్ధి) 1. వాతాతిశయము; ఎక్కువ గాలి. 2. దుడ్డుకఱ్ఱ; ఇనుపదుడ్డు.

వాతలము నం.విశ. (అ. ఈ. అ.) 1. పెనుగాలి గలది. తుపాను గలది. 2. ఉబ్బినది.

వి. అ. పుం. 1. గాలి; వాయువు, చణకము; సెనగ.

వాతవస్తి సం. వి. ఇ. స్త్రీ. మూత్రనిరోధము.

వాతవృద్ధి సం. వి. ఇ. స్త్రీ. వాచినయండము; అండవృద్ధి

వాతవైరి విశే. వి. న్. పుం. ఆముదపుఁ జెట్టు.

వాతశీర్షము సం. వి. అ. న. పొత్తికడుపు.

వాతశూలము సం. వి. అ. న. రోగభేదము: ఉబ్బుతోఁ గూడిన కడుపునొప్పి.

వాతసహుఁడు సం. విశే. (అ. అ. అ.) వాతరోగము గలవాఁడు,

వాతసారథి సం, వి. ఇ. పుం. అగ్ని.

వాతాండము సం. వి. అ. పుం. వృషణరోగము, వృషణములు పెద్దవగుట.

వాతాటము సం. వి. అ. పుం. 1. వాతమృగము, జింక, 2. సూర్యాశ్వము.

వాతాతిసారము సం. వి. అ. పుం. వాతధాతువు చెడుట వలనఁ గలిగెడి గ్రహణి, రోగవిశేషము.

వాతాదము సం. వి. అ. పుం. బాదాముచెట్టు.

వాతాపి సం. వి. ఇ. పుం. అగస్త్యునిచే మ్రింగఁబడి జీర్ణింపఁజేసికొనఁబడిన యొక రాక్షసుఁడు, (ఇల్వలుని సోదరుడు.)

వాతాపిసూదనుఁడు సం. వి. అ. పుం. అగస్త్యుడు.

వాతాప్యము సం. వి. అ. న. 2. పులియుట, 2. సోమము. 3. నీరు.

వాతామోద సం. వి. ఆ. స్త్రీ. కస్తూరి.

వాతాయనము సం. వి. అ. పుం. గుఱ్ఱము న. 1. గవాక్షము, కిటికి. 2. తలవాకిటి వసారా, 3. మండపము.

వాతాయనము సం. వి. అ. న. పర్ణము, ఆకు.

వాతాయుపు సం. వి. ఉ. పుం. వడిగల జింక, వాతమృగము, జింక.

వాతారి సం. వి. ఇ పుం 1. ఆముదపుచెట్టు. 2. శతమూలి = పిల్లి తేగలు (వృ. వి) శేఫాలిక = శాశిలిచెట్టు (వృ. వి.) యవాని = ఓమము (వాము) (వృ. వి.) భార్గి = గంటు బారంగి. (వృ. వి.) స్నుహి = జెముడు. (వృ. వి.) విడంగ = వాయువిడంగములు. శూరసణ = కూరకంద. (వృ. వి.) జతుక = పద్మావతి. (వృ. వి.)

వాతాలి సం. వి. ఇ. ఈ. స్త్రీ. సుడిగాలి.

వాతాశ్వము సం. వి అ, పుం. వడిగల గుఱ్ఱము.

వాతాహతి సం. వి. ఇ. స్త్రీ. 1. గాలిదెబ్బ. 2. ప్రబలవాయువు.

వాతి సం. వి. ఇ. పుం. 1. సూర్యుడు, 2. గాలి. 3. చంద్రుఁడు. (విల్యమ్సు.)

వాతికము సం. విశే. (అ. ఈ. అ.) 1. పెనుగాలి గలది, తుపాను గలది, 2. వాతరోగము గలది. 3. వెఱ్ఱిది. ఉన్మత్తము.

వి. అ. పుం. వాతదోషము వలనఁ గలిగిన జ్వరము.

వాతికాసు వి. (వాయి + కాసు) 1. వాతిపాతిక. (బ్రౌ.) 2. అంచేము. (శ. ర.)

వాతిగణము సం. వి. అ. పుం. వంగ చెట్టు, వంగకాయ.

వాతిగమము సం. వి. అ. పుం. వంగచెట్టు, ఇట్లే వాతిగము.

వాతిగముఁడు సం. వి. అ. పుం. ఖనిజ శాస్త్రజ్ఞుఁడు, ఇట్లే వాతిగుఁడు.

వాతిపాతిక వి. (వాయి + పాతిక) చితియందుంచిన శవమునోట వేయుబంగారము

ద్వి. వసుధామరునిఁ గాంచి వదలక వేఁడి, వలయుమాడయు మఱి వాతిపాతికయు, వల నొవ్వఁగొనిరమ్మని వడి నిట కనిన ... హరిశ్చ. 2261. పం.

వాతిబియ్యము వి. (√వాయి) దహనము చేయువపుడు పీనుఁగు నోట వేసెడి బియ్యము. (శ.ర; బ్రౌ.)

వాతివాడి వి. (√వాయి) వాక్పారుష్యము గల స్త్రీ.

మ. సుర సేవించినవాతి వాడియయినన్ సొమ్మెల్లఁ
బోనాడినం, బురుషద్వేషిణియైన గొడ్డయిన
నెప్డుం గూఁతులం గన్నమైఁ, బర పో రోగము
లున్న ధూర్తయయినన్ భార్యం బెడంబాసి
యప్పురుషుం డొం డొకపెండ్లి యాడినను
నొప్పుందప్పు లే దేమియున్ విజ్ఞా. 1 .113.

వాతవాడి. (శ. ర. పా.)

వాతీయము సం. విశే. (అ. అ. అ.) పెనుగాలి గలది.

వి. అ. న. కాంజకము, గంజి,

వాతుఁడు సం. వి. అ. పుం. 1. ధృష్ట నాయకుఁడు. 2. వాయుదేవుడు.

వాతులము సం. వి. అ. పుం. సుడిగాలి.

వాతులి సం. వి. ఇ. పుం. పెద్ద గబ్బిలము.

వాతూలము = వాతులము; వాతులుఁడు.

వాతూ(తు)లుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. వాతరోగముగలవాఁడు. 2. వెఱ్ఱివాఁడు; ఉన్మత్తుఁడు.

వి. అ. పుం. సుడిగాలి.

మ. ...దుర్వారాద్భుతాపారముల్, వడగండ్లుం బెరయంగఁ దీవ్రవిసరద్వాతూలుతోఁగూడి దం, దడిఁ దోడ్తోడఁ బ్రవృద్ధిఁబొంది ... హరి పు. 7. 164.

వాతెర(ఱ) వి. (వాయి + తెర) రదనచ్ఛదనము; పెదవి.

క. గురివెంద కైత్రుఁ డొందఁగఁ, గరములు కన్నాలి యవుడుకఱచినను వా, తెరమీఁదఁ గాననగు పలు, వరుసయనన్ననలు పల్లవముపై మొనసెన్. పారి. 3. 48.

సీ. తెలిదమ్మివిరియింటి తెలిగంటికెంపు వాతెర సొంపె పవడంపుఁ దీఁగెగుంపు ... దశా. 1. 164.

చ. నెఱి గురులున్ విలోలసిత నేత్రయుగంబును నొప్పు తెప్పవా, తెఱయును ... భార. ఆది. 7. 73.

క. పలుచేని వాతెఱ మెఱుఁగునఁ, బలు మెఱుఁగులు సందడింప ... మనుచ. 4. 70.

వాత్య సం. వి. ఆ. స్త్రీ. వాత సమూహము; సుడిగాలి, పెనుగాలి; తుపాను.

వాత్సకము సం. వి. అ. న. వత్ససమూహము; దూడల గుంపు.

వాత్సల్యము సం. వి. అ. న. 1. (పుత్రాది విషయక) ప్రేమము. 2. ప్రేమము, స్నేహము, చెలిమి. 3. అత్యంత ప్రేమము, దయ.

వాత్సి సం. వి. ఇ. ఈ. స్త్రీ. బ్రాహ్మణునకు శూద్ర స్త్రీ యందుఁ బుట్టిన కూతురు.

వాత్స్యాయనుఁడు సం. వి. అ. పుం. 1. కామసూత్రములు రచించిన యొకానొక ఋషి. 2. గౌతమ న్యాయసూత్రములకు భాష్యము రచించిన యొక ముని.

వాద వి. (క. వాద.) జలాశయము, నీటిపట్టు.

తే. ముంచుకొను వాదనీరుల మునిఁగి మునిఁగి, గుళ్లగుళ్లను వేల్పులఁ గొలిచి కొలిచి, భాత మాటలుబట్టి ఛాందసముబట్టి, యలయుటే కాని పావంబు తొలఁగదయ్యె. శ్రీరం. మా. 5. 112.

వాదకుఁడు సం. వి. అ. పుం. 1. గాయకుఁడు; సంగీతము పాడువాఁడు. 2. వక్త; ఉపన్యాసకుఁడు.

వాదడుచు అ. క్రి. (వాదు + అడుచు) వివాదపడు.

క. ఒక్కయెడం దమలో నొక, బొక్కకు వాదడిచి శశకము కపింజలముం, గ్రక్కునఁ బఱతెంచి పులికి, మ్రొక్కుచు నిజవాద మిరువురుం జెప్పటయున్. కేయూర. 2. 91.

క. ఊరక పుడకలు విఱుచుట, వైరంబున నొరుల తోడ వాదడచుట దుఃర్వారగతిఁ బరువు వాఱుట, గోరన్ గో రొలుచుటెల్లఁ గొఱగాదునుమీ. వి. పు. 4. 233.

వాదనము సం. వి. అ. న. 1. వాయించుట. 2. వీణ మొదలగు సాధనములమీఁద పాడెడి పాట.

వాదము సం. వి. అ. పుం. 1 పలుకుట, చెప్పుట. 2. మాట, పలుకు, 3. రూఢిగాఁ జెప్పఁబడిన సంగతి. 4. కథ, చరిత్రము. 5. వాదించుట, పరస్పర వ్యతిరేక భావములు తెలుపుట. 6. సమాధానము, ప్రత్యుత్తరము. 7. వివరణము స్పష్టపఱచుట. 8. సిద్ధాంతము, వాదానంతరము నిర్ణయించిన విషయము. 9. ధ్వని, చప్పుడు. 10. కింవదంతి, జనప్రతీతి. 11. ఫిర్యాదు, అభియోగము, తగవు.

వాదయుద్ధము సం. వి. అ. న. పట్టుదలతో వాదము చేయుట.

వాదర వి. (వాడి + ధార.) (ఖడ్గాదుల) తీక్ష్ణధార.

వ. ... అంతకంతకు నెక్కుడగుకోపంబున నాటోపంబు దీపింప వాదరఁ జిక్కిన యెముకతునకలు గోఱ దౌడలకై వడి గలిగి. భార. సౌప్తి. 1. 176.

వాదర సం. వి. ఆ. స్త్రీ. ప్రత్తిచెట్టు.

వాదరంగము సం. వి. అ. పుం. అశ్వత్థ వృక్షము, రావిచెట్టు.

వాదరతుఁడు సం. విణ. (అ. ఆ. అ.) వాదమునందాసక్తిగలవాఁడు.

వాదరము సం. విణ. (అ. ఆ. అ.) దూదిగలది, లేక దూదితోఁ జేయఁబడినది.

వి. అ. న. దూదిబట్ట.

వాదరి విశే. (వాదు+అరి[2]) జల్పాకుఁడు, వదరు బోతు.

మ. క్షమతో నుండ భయస్థుఁ డంద్రు కినియన్ గయ్యాళివాఁడంద్రు మౌనమిడన్ మూఁగ యటంద్రు వాక్పటిమచెందన్ వాద రిం చంద్రు పార్శ్వమున న్నిల్వ మదాంధుఁ డంద్రు ... నుల్లఘూ. నీతిశ. 47.

వాదవాది సం. వి. న్. పుం. జైనుఁడు.

వాదసాధనము సం. వి. అ. న. వాదమును సాధించుట, చెప్పినదానిని నిల బెట్టుకొనుట.

వాదాడు అ. క్రి. (వాదు+ఆడు) వాదించు.

మ. మనకీపాటులువచ్చెఁ జూచితిరె నామాటల్ వృథాహంకృతిన్, వినఁగానొల్లకయల్ల రాత్రి యిచట న్నీరెల్లవాదాడ యుంచిన యాకాకము రెట్టలో మొలిచె పెచ్చెంజూవె యీమట్టి ... కేయూర. 3. 48.

వాదానువాదములు సం. వి. అ. పుం. ద్వి. 1. ఒక విషయమును జెప్పుటయు దానిని ఖండించుటయు, వాద ప్రతివాదములు. 2. పరస్పర వ్యతిరేకాభిప్రాయములు దెలుపుట.

వాది సం. విశే. (న్. నీ. న్.) 1. పలుకువాఁడు, సంభాషించువాఁడు. 2. స్థిరముగాఁ జెప్పువాఁడు. 3. వాదించువాఁడు.

వి. న్. పుం. 1. వక్త, ఉపన్యాసకుఁడు. 2. ప్రతివాది, ప్రతిపక్షుఁడు. 3. అభియోగము తెచ్చినవాఁడు, నేరము మోపినవాఁడు. 4. బోధించువాఁడు, ఉపాధ్యాయుఁడు. 5. (వీణ) మెట్టు.

వాదించు సం. అ. క్రి. (√ వాదు) 1. వాదాడు. 2. తగవాడు. (శ. ర.)

తే. ఒండొకఁడవైన నివుడ నీపిండి యిడమె, బ్రాహ్మణుఁడవౌట మాచేత బ్రదుకుఁ గంటి. తడవఁబనిలేదు నిన్ను గౌతమునిగోవ, యనుచు వాదించి విడిచిన నాగ్రహించి, మనుచ. 4. 60.

వాదితము సం. విశే. (అ. ఆ. అ.) 1. పలికింపఁబడినది. 2. వాయింపఁబడినది, మ్రోగింపఁబడినది.

వాదిత్రగణము సం. వి. అ. పుం. సంగీతపు మేళము, మృదంగాది వాయిద్యముల వాయించువారి మేళము.

వాదిత్రము సం. వి. అ. న. 1. తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము, అను వాద్యచతుష్టయము. వీణాగానము మొదలగునది.

వాదు వి. (సం. వాదః) 1. వాదము, వాక్కలహము.

గీ. ఒలసి నీపుత్రులెల్ల వాండ్రొరులతోడ, సెట్లొ డంబడి యుండుదు రట్లు చేయ, వలయుఁ దమలోన జూదంబు వాదు నగుటఁ, గలహమూలంబు యెట్టి శాంతులకునైన. భార. సభా. 2, 131.

ఉ. వాదున గెల్వలేక పురవైరి లలాటము కన్నుఁ జూపఁ దాఁ, బాదమునందుఁ గన్ను ప్రతిపక్షతఁ జూపెను .... ప్రభా. 1. 12.

సీ. ... వాదనఁగ వాదంబు చెలఁగు ... ఆ. భా, 1. 113.

2. కలహము.

వ. ... విష్ణుఁడు సర్వలోకగురుఁడు, తత్పత్నీ హరిణంబు కొఱగాదు, వాదులు ప్రోదులు చేయుమునిముచ్చు బోధనంబులు వినంబనిలే దని చెప్ప ... వరాహ. 11. 57.

3. మాట.

క. కాదేని చేతిరోకట, వాదులువారించి లెస్స వడ్డించినచో, నీ దిక్కున నీ కెవ్వరు, రా దిక్కని పల్కునవ్వి యతఁడిట్లనియెన్. విప్ర. 4. 60.

4. నింద.

దండకము .. మముం జేరనీఁడే నినుం జేరరాఁడే ప్రవేశింపరాడే ప్రమోహింప వాదే ... భోగినీ దండకము.

విశే. అసత్యము, కల్ల.

క. ఏ దెసఁ జూచిన నాదెస, నాదృష్టికిఁ దావ యగుచు నామది నెపుడున్, వైదేహి పాయ దొండెడ, వైదేహిం గంటి మనుట వాదో నిజమో. భా. రా. సుంద. 564.

జ : వాదడుచు, వాదరి, వాదాడు, వాదించు, వాదుకుఁబోవు, వాదుగొను, వాదుపెండేరము, వాదులాఁడు, వాదులాడు, వాదువెట్టు.

వాదు(ల)కుఁబోవు అ. క్రి. (వాదులకు + పోవు) వాక్కలహముచేయు.

ఉ. కారణ మేమి లేకయె వికావిక నవ్వును నిర్ని మిత్తమె, వ్వారల నైనను బిలిచి వాదుకుఁ బోవుమ .... సీధురస విభ్రమయైనమృగాక్షియ త్తఱిన్ ... కవిరా. 5. 186.

సీ. ... అతని నెవ్వరు దూఱనాడిన వారితోఁ జేల పట్టి వట్టివాదులకుఁ బోదు ... కువల. 4.190.

వాదుగొను స క్రి. (వాదు+కొను) నిందపడు.

క. ప్రోదిఁ గొనదగిన పుష్పఫలాదుల గొడ్డంట వచ్చి యవనిజము నెడన్, వాదుగొనునల్ల ఘూర్జరప్రజ, బాధించిన నేల కలుగు పతికరి గోరుల్. కవిక. 2. 17.

వాదుపెండేరము వి. (వాదు+పెండేరము) వివాదమున గెలుపును సూచించు బిరుదు చిహ్నము.

ద్వి. అలస యానముల రాయంచలం గెలిచి, పెలుచఁ బెట్టిన వాదుపెండేర మనఁగఁ, గమలాప్త బింబంబుగతి నొప్పు మణుల, రమణీయమగు నూపురము బొందుపఱిచి. ద్వి. పరమ. 5. 430. పా.

వాదులాఁడు విశ. (వారులు+వాఁడు) వాదమాడువాఁడు, వాదించువాఁడు.

ఆ. వాదులానితోడ వాశ్లేనితోడను, బూతు తోడ తిండిబోతుతోడ, వటమటీనితోడ నడియరితోడను, వెలకు నెత్తమాడ వెరవుగాదు. ఉ. హరి. 3. 112.

వాదులాడు అ. క్రి (వాదులు+ఆడు) వివాదము చేయు.

ఉత్సాహ. ... ఈయన ననుం బరాకుపఱిచి యాట గెలుపు తనదిగా, వెనుక వాదులాడ నేను వినఁగఁ జాలనని తగన్ .... కళా 6. 118.

వాదువెట్టు (వాదు+పెట్టు) అ. క్రి. నిందమోపు.

రగడ. ... కలికి కలిత యీను నెమ్మదిఁ గ్రమ్మఁ గ్రమ్మఱ వాదువెట్టకు .... వాల్మీకి. 3 114.

వాదోడు విశ. (వా+తోడు) మాటాడుటకు సహాయపడువాఁడు, సహాయపడునది

శా. ... బంగారందియ ముక్కునం గమిచి పైపై నంచే యల్గింపగా, సింగారంబగు ముద్దు తనకుం జేదోడు వాదోడుగాన్ ... విజ. 2. 157.

గీ. దాస్యవృత్తికి నిటువంటి దానిఁ జేర్చి, కావఁ గొదువలేదు వలదుపొమ్మనఁగ నేల, యిది యదృచ్ఛాత్త లాభమై యొదవెఁ దోఁట, పనికిఁ జేదోడు వాదోడు పాటుపడును. వైజ. 2.106.

వి. పసులకు నాలిక చేఱులలోనుగాఁగల తెవుళ్ళను బరిశీలింప నోటఁ జొప్పించి నోరు తెఱపించుటకై యేర్పఱచిన దార్వాయస రూప యంత్ర విశేషము.

సీ. దామెనలును వల్లెత్రాళ్లును దలుగులు గవ్వముల్ గొడవలి కత్తిసూఁడు ...

తే. గొడుపు వాదోళు మొదలుగాఁ జెడకయుండ, వలయు ముల్లెల్లఁ దెమ్ము హరి. పూ. 6. 21.

వ. ... చూఁడు గొడుపులును వాదోళ్లముకు బంతులు మొదలుగాఁ గలసాధనంబులు గొని వచ్చి తెవులు గొంటులఁ జికిత్సించువారు. హరి. పూ. 5. 142.

వాద్యకరుఁడు సం. వి. అ. పుం. వీణాదికమును వాయించు పురుషుఁడు.

వాద్యవాండము సం. వి. అ. న 1. వీణాది వాద్యముల సమూహము. 2. తతము, ఆనద్ధము మున్నగు సంగీతపరికరము.

వాద్యము సం. వి. అ. న. 1. వీణ మున్నగు సంగీత సాధనముల ధ్వని. (విల్యమ్సు.)

వాధు(ధూ)క్యము సం. వి. అ. న. 1. వివాహము, పెండ్లి.

వాధ్రీణసము సం. వి. అ. పుం. ఒక జాతి యడవి మృగము, ఖడ్గమృగము.

వాన వి. 1. వర్షము.

చ. తరుణులు చంచలాలతలు తత్కర ఖాండని కాయ మంబుదో, త్కరములు పాలు దేనెలు ఘృతంబులు నలు ... వాభుక్తి వేళ దొల్కరి సమయంబు పేరెలమిఁ గైకొనకుండునె భోక్తృసస్యముల్ ... నైష. 6. 121.

వానయగు అ. క్రి. వానవచ్చు, వాన కురియు,

ఆ. వానయైన నెండ వచ్చిన గొడు గవశ్యంబు వలయు రాత్రి యడవిలోనఁ, దిరుగునపుడు గుదియ ధరియింప వలయును, గాలఁ జెప్పు లిడక కదలరాదు. వి. పు. 4. 245.

2. వర్ష కాలము.

సీ. వానయు సీతను వర్జించి ముందు వేసవిగాక మున్న సస్యముల పంట, లోదవెడు తటి నెత్తు వది శత్రువయి ... శార. శాం. 3. 8.

ఉ. వానకరంబు దీయుటయు వానరనాథుఁడనేక సేవతో, మానవనాథుఁ గాంచి బహుమానవ చోగతి కుబ్జి జానకీ, మానవతిం గవంగ వస మానవనాటులఁ బంప ... ఉ. రా. 1. 104.

ఎనుపోతుపై వాన=ఎన్ని చెప్పినను లక్ష్య పెట్టని వాఁడు.

ద్వి. ఒక విచారము మాకు వొదవె నీరాజు, సుక వాసి పనిపంద చూపుగుబ్బంబు, మామిడి క్రింది సోమరి మేధకుండు, బూమెతుంటరి యెనుపోతుపై వాన. ద్వి. హరిశ్చ. ఉ. 1498. పం.

జ : వానకట్టె, వానకాళులు, వానకోయిల, వానగొట్టు, వానజాఁతి పులుఁగు, వానతటి, వాననెచ్చెలి, వానపడె, వానపాము, వానపేగు, వానరాయి.

వాన సం. వి. ఆ. స్త్రీ. మీలవల్లంకిపిట్ట.

వానకట్టె (వాన+కట్టె) వి. అలగర్దము, నీరుకట్టె.

సీ. .... వాహినీనాథుతో వరిమళ్ల కొలువ వ్యాళ నాయకునితో వానకట్టె ... చెన్న. 5. 71.

వానకాళులు(ళ్లు) వి. బ. (వాన+కాళులు) దూరము నుండి చూచువారికి మేఘములందు కాళ్ళవలె కన్పడు వర్షధారలు.

గీ. ధర నిదాఘవాతాహతి నెరయకుండ, విధి దమాలమంటపము గావించె ననఁగ, నొప్పె నీలాభ్రపటల మచ్చప్పురమున, కాళు లన నెల్లెడన వానకాళు లమరె. కు. సం. 6. 754.

గీ. వుట్ట వెడలి నభోభిత్తిఁ బట్టు శక్ర, కార్ముకవుఁ బెద్ద పలువన్నె కట్ల జెట్టి, దైన నడచెడు కాళ్ల గుంపనఁగగాలి, కార్కొని దిగంతముల వాన కాళ్లు నడచె. ఆము. 4. 89.

క. సలిలంపువృద్ధజలధర,ములు పూనిన యూఁత కోలమొత్తములక్రియన్, దొలు వానకాలు లెసఁగెన్, గలహంసకులంబులెల్లఁ గలఁగంబడఁ గన్. పాండు. 4. 25.

వానకోయిల (వాన+కోయిల) (వాన చినుకులఁ త్రావు పక్షి.) వి. 1. చాతక పక్షి.

గీ. అలుత దోరెపుఁ ద్రాడుచే నత్తెమమరఁ, దళుకుచేఁ దొత్త వానకోయిలలఁ దునిమి, ఖైరిచే వెన్క కొంగలకాలుఁ గొట్టి, సాళువము చేతఁ గుందేళ్ళఁ జీరెనంత. ప్రబం. 1. 232.

సీ. ... తొలు మొగుల్నడు చిన్కు లెలమిఁ గ్రోల్వాన కోయిల బలుమంచు సోనలకుఁ జను నె ... నీలా. 2. 76.

2. సర్ప విశేషము. (శ. ర.)

వానగొట్టు వి. (వాన+కొట్టు) వానదెబ్బ, వాన తాఁకు.

ఉ. అక్కడ నుండ నేల ధవళాయతలోచన వాన గొట్టునం, జిక్కితిగా యిఁకం దడవు సేయక నా చిగురాకు శయ్య యీ, దిక్కున మున్న దీ విటు మదీయపదంబులదండ నుండు ... వి. ప్ర. 3. 76.

వానజాలిపులుఁగు (వాన+జాలి+పులుఁగు) వి. హంస.

చ. ...సఖుం గమతాగ్రణి నవ్విధంబునన్, గాని యల వానజాలిపులుఁగుల్ గగనంబునఁ బోవఁ ద్రోవ లో,చనమహ మాచరించె విదిశా నగ రంబు ... వేం. పంచ. 1. 568.

చ. అని యల వానజాలిపులుఁ గావనజాక్షినిఁ జీరి వేడినన్, విని తలపోసి చూచి యిది వింత సుమీ తెలియంగలేను నే,ర్పున నది తర్కింపు మదిఁ బుట్టఁగ నెట్టులు బొంకెఁ జెప్పవే, యవఁ గలహంసవంశకలశాంబుధిచంద్రుఁడు కాంత కిట్లనున్. హంస. 4. 51.

వానతటి (వాన+తటి) వి. వర్షాకాలము, వర్ష ఋతువు.

గీ. కోఁతిరాయఁడ మాపయిఁ గూర్మి నిలిపి, వాన తటియెల్ల నగకులలోన నుండఁ, దపసి రూపులఁ బ్రోళ్లకుఁ దవిలిరాఁగ, మాకుఁ బోసఁ గదు పొమ్ము మఱాక రమ్ము. అ. రా. కిష్కి. 54.

వాననెచ్చెలి వి. (వాన+నెచ్చెలి) 1. వానకోయిల. (శ. ర.)

2. వరుణుఁడు.

గీ. వాననెచ్చెలి పడమటి వంక తేఁడు, వల్లెత్రాడు గలాఁ డన వరుణుఁ డొప్పు ... ఆం. భా. 1. 51.

వానపడె వి. (వాన+పడె) వాననీరు నిలిచెడి చిన్న గుంట.

సీ. అమావసామానసీమావటదనూనమాన సౌకము బోనె వానపడెకు ... ముకుందవి 2. 145.

వానపాము వి. (వాన+పాము) ఎఱ్ఱ, మహీలత. (శ. ర., త్రి. వా.)

వానపేగు వి. (వాన+పేగు) ఎఱ్ఱ, మహీలత. (శ. ర.)

వానప్రస్థము నం. వి. అ. పుం. 1. మధూకము, ఇప్ప చెట్టు. 2. పలాశము. మోదుగు చెట్టు.

వానప్రస్థుఁడు నం. వి. అ. పుం. 1. వనవాస వ్రతమును (వానప్రస్థాశ్రమమును) అవలంబించిన పురుషుఁడు, తృతీయాశ్రమమునం దున్న యతఁడు. 2. పరివ్రాజకుఁడు, సన్యాసి, యతి.

వానము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఊఁదఁబడినది. 2. ఎండినది. (కాయ లోనగునది.) 3. అరణ్య సంబంధమైనది, అడవి సంబంధమైనది.

వి. అ. న. 1. ఎండిన ఫలము. 2. ఊఁదుట. 3. జీవించుట. 4. గాలిసుడి. 5. పరిమళము, సువాసన. 6. ద్రాక్ష తీఁగల తోఁపు. 7. నేయుట. 8. గడ్డిచాప. 9. ఇంటి గోడ లోని కన్నము. 10. గతి, నడక. (మే. ని.)

వానరప్రియము నం. వి. అ. పుం. పాలచెట్టు.

వానరము నం. వి. అ. పుం. క్రోఁతి.

వానరాక్షము నం. వి. అ. పుం. అడవి మేఁక.

వానరాఘాతము నం. వి. అ. పుం. లోధ్రము, లొద్దుగ చెట్టు.

వానరాయి వి. (వాన+రాయి) వడగల్లు, కరకము. (శ. ర., చి. ని.)

వానరి నం. వి. ఈ. స్త్రీ. ఆఁడు క్రోఁతి

వానలము నం. వి. అ. పుం. కృష్ణ తులసి. (వృ. వి.)

వానస్పత్యము నం. వి. అ. పుం. పూచి కాచెడి చెట్టు, పూవునుండి పుట్టిన ఫలముగల మామిడి మున్నగు చెట్టు, వనస్పతి.

వానాయుజము నం. వి. అ. పుం. వనాయు దేశమునఁ బుట్టిన గుఱ్ఱము. (అరబ్బీ గుఱ్ఱము.)

వానాయువు = వనాయువు నం. వి. అ. పుం. భరత ఖండమున వాయవ్య దిక్కున నుండెడి దేశ విశేషము, వనాయ దేశము. (అరేబియా.)

వాని = వాఁడి విశే. నిశితము, తీక్ష్ణమైనది.

క. అనిన విని వాని మరి దోఁప నిరంకుశ విజయ భేరిభాంకృతు లెసఁగన్, మొన లేర్పరించి తోడనె, జననాథుఁడు గదలె సమరసంరంభమునన్. జై. భా. 4. 52.

వానియము వి. (సం. వాణిజ్యమ్) వర్తకము.

ఉ. చీనపుదీవి నిన్నును బసిండియుఁ దుల్యమటన్న వచ్చుటన్, వానియ మాడఁ బోదమని నావల వేలొకఁ డాయితంబుగాఁ, బూని ఘటింప నందిమము పూర్ణముగాఁ గొని సెట్టు లిద్దఱున్, ఫేన తరంగ భంగుర గభీర పయోనిధిలోన నావపై. కేయూర. 3. 169.

వానీఁడు వి. (వానె+ఈఁడు) 1. వానె కులమువాఁడు, 2. కుబేరుఁడు.

సీ. వానీఁడు రారాజు వడచక్కి యెకిమీఁడు తత్తడినెక్కుడు దంటయనఁగఁ ... ధనదు పేళ్ళగు ... సాం. ని. దేవ. 14.

వానీరకము నం. వి. అ. పుం. ముంజగడ్డి, ఒక జాతి కసవు.

వానీరము నం. వి. అ. పుం. వేతసము, నీటి ప్రబ్బలి చెట్టు.

వాను న. క్రి. కుండలుచేయు.

ఉ ... అజాండ భాండముల్, వానను ... ఆము. 1. 4.

సీ. గూనమూయంగ మూకుఁడు వానుగాకను కలఁడె వానను దటాకంబు మూయ .. రామ. శ. 92.

వానె వి. ఒకజాతి కోమటి.

క. ఆనందవనమునం దొక, వానెవణిజు నింటనుండి వైశ్యుండు పరా,ర్థానయనార్థము పోయెన్.... కాశీ 5. 63.

వ. .... అవ్విటమేటి సాలెయగసాలె పటుసాలె వానెవైజాతి సాఁతులేతుల కోమిరెలు ..., ఆము. 4. 35.

జ : వానీఁడు, వానెత.

వానెత వి. (√ వానె) వానెజాతి స్త్రీ. (శ. ర.)

వానేయము నం. వి. అ. న. తుంగముస్త, పరిమళము గల యొకజాతి తృణమూలము.

వాపదండము నం. వి. అ. పుం. సాలెవాని నేఁత పలక, వేమము.

వాపనము నం. వి. అ. న. 1. విత్తులు చల్లించుట. 2. క్షౌరము, గొఱుగుట, గొఱిగించుట.

వాపము నం. వి. అ. పుం. 1. విత్తులు చల్లుట. 2. నేయుట. 3. క్షౌరము, గొఱుగుట.

వాపాఠము మి. వి. (వాయి+పాఠము) కంఠపాఠము, ముఖస్థముగానుండుట, నోటిపాఠము.

ద్వి. భరత శాస్త్రంబు వా పాఠంబు వీఁకె, పరి పరి విధములఁ బలికింప నేర్చు .... ప్రభు 1. 4. 27. పా.

వాపి నం. వి. ఇ. ఈ స్త్రీ. బావి, దీర్ఘిక, ఒక విధమయిన జలాశయము.

సీ. ... బహువిధాగారముల్ ప్రమదవనంబుల వాపుల దీర్ఘికావలుల వెలసి .... భార. సభా. 1. 282.

వాపితము నం. విశ. (అ. ఆ. అ.) 1. విత్తులు చల్లఁబడినది. (క్షేత్రాది,) చల్లఁబడినది. (బీజాది) 2. క్షౌరము చేయఁబడినది, గొఱగఁబడినది.

వాపి(పీ)హము నం. వి. అ. పుం. చాతకపక్షి.

వాపు వి. వాయింపు

సీ. వాయింపు వాపన వాదనమగు ... ఆం. భా. 1. 126.

(ప్రాంత ప్రతి. పా. శ. శ్రౌ.)

వాపుచ్చు నం. క్రి. (వా+పుచ్చు.) 1. నోరు తెఱచు.

ఉ. చచ్చినపుత్రు నెత్తుకొని జానపదుం డొక విప్రుఁడార్తుఁడై, వచ్చి నరేంద్రుమందిరము వాకిట నాలును దాను నిల్పి, వాపుచ్చి, మహోష్ణబాష్పములు బోరనఁ గ్రమ్ముఁగ నేడ్చి యేడ్చి క్రన్నిచ్చుచు మోఁదుచున్. నిర్వ. 10. 53.

క. చూపుల శ్రీపతిరూపము, నాపోవక త్రావిత్రావి హర్షోద్ధతమై, వాపుచ్చి మంత మధురాలాపంబులఁ బొగడె నదితి లక్ష్మీనాథున్ ... భాగ. 8. 482.

ఉ. చచ్చిన నత్తపస్విసతి సమ్మలు మోమును మోదుకొంచుఁ బై, వెచ్చనికన్నునీ రడర వీడిన వేనలితోడఁ బెల్ప వా, పుచ్చి తనూజులం బవఁ బోంచి కనుంగొని పోయె విప్రుఁడై, యచ్చటికిన్ సురాధిపతి యాతనిఁ జూచి లతాంగి వెక్కుచున్. భార. అను. 1. 299.

ఉ వచ్చె ఘనాఘనంబు లివె వల్లభు లేలొకొ రారటంచు వి, ద్యుచ్చలనోద్యతద్యుతుల కుల్కుచుఁ ద్రోవలు నిక్కిచూచి వా, పుచ్చక నెవ్వగ న్వగపు పుట్టఁగఁ బాంథసతుల్ నిగుడ్చుపె, న్వెచ్చనియూర్పుల న్విరసె విన్నపయింప్రథమాంబువాహముల్. కవిక. 6. 13.

వాపోక వి. (√ వాపోవు.) 1. అఱచుట. 2. ఏడ్చుట. (శ. ర.)

వాపోవు ద్వి. అ. క్రి. (వాయి+పోవు.) 1. అఱచు. (వాయి - ప్రకృతి - వాక్.)

క. ఏయెడఁ బతిఁ బొడగానక .... వాయుడుపక చీరు నేడ్చు వడి వాపోవున్. కు. సం. 5. 547.

సీ. .... ఆ. గీ. వాయు వెదురు వీచె వాపోయె వఱదులు .... భార. అర. 1. 182.

క. ఉఱుమక పిడుగులు పడియెడి, వఱదులు వాపోవఁ జొచ్చె వాహినికెదురై, యొఱలందు నాయుధంబులు, విఱిగిపడఁదొడంగెఁ బుట్టె విపరీతంబుల్. జై. భా. అశ్వ. 6. 188.

సీ. ... కులపర్వతావళి కులిశభయంబున బెదరి వాపోవ నల్లెదురు నెలఁగె ... భార. ఉద్యో. 4. 116.

2. ఏడ్చు.

ఉ. రావణుచారిఁ జిక్కినధరాసుత చాడ్పున భీతినొంది వా, పోవుచుఁ బోవుచో నృపతి పుత్రునకుం దనపోక చెప్ప భూ, దేవికి అంచ మిచ్చిన గతిన్ సురవైరి యెఱుంగకుండ రా, జీవదళాక్షి యప్డు వయిచెం దనమైతొడవుల్ గ్రమంబునన్. భోజరా. 5. 52.

క. ఈ పగిది నీవు వగలన్, వాపోవఁగఁ జూచి యకట వారింపంగా, నోపినవిలుకాఁ డొక్కం, డీపురి లేఁడయ్యె నయ్య యిది పాపమగున్. భాగ. 10. స్కం. ఉ. 1284.

శా. వాపోవున్ క్షుధఁ గుంది చాల సుతు లవ్వా బువ్వ బువ్వంచు ని,ల్లా పెన్ ... మల్లభూ. వైరాగ్య. శ. 21.

వాప్యము సం. వి. అ. న. చెంగల్వ కోష్టు. (వృ. వి.) (శ. ర.)

వాబిలుసు వి. (వా + బిలుసు) నోటికాఠిన్యము, వాక్పారుష్యము.

సీ. ... ప్రతిపక్షియని తిరస్కృతిఁ జేసితే సాధు పికమున కేల వాబిలుసుఁ జూప ... వేం పంచ. 4. 187.

వామ సం. వి. ఆ. స్త్రీ. 1. స్త్రీ. ఆఁడుది. 2. సౌందర్యవతియగు స్త్రీ 3. గౌరి. 4. లక్ష్మి. 5. సరస్వతి.

వామకము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎడమది. 2. వ్యతిరేకమైనది, ప్రతికూలమైనది.

వామదేవుఁడు సం. వి. అ. పుం. 1. ఒకానొక ఋషి. 2. శివుఁడు.

వామనగాయ మి. వి. (వామన + కాయ.) 1. లేత చింతకాయ.

క. మునుజిగురునఁ బువ్వన వా,మనగాయల దోర పండ్ల మఱి యారఁగఁ బం,డినపండ్ల నెల్ల కాలము, దనియఁగఁ జవులొసఁగ నొండు తరువులు గలవే. ద్వా. ప్రథమ 1. 158.

2. ఊరుఁగాయ కుపయుక్తమైన కాయ. (చూ. వామనములు.)

వామనగొమ్ము మి. వి. (వామనము + కొమ్ము) ఊరవేసిన వామనగాయ ఖండము. (శ. ర.)

వామనపాతు = వామనపాతుకాఁడు వి. ఒకానొక పిట్ట.

సీ. .. వెలిచె కాటుకపిట్ట బెళవ వామనపాతు పసిరిక లకుముకి పావురాయి ... పాఁర్వ. 6. 77.

వామనపాతుకాఁడు = వామనపాతు వి. (వామనపాత + కాఁడు. స్వార్థమున) ఒక జాతి పక్షి.

సీ. ... వంగపండు పికిలి. వామనపాతుకాఁడు ల్లంకి ... ఆం. భా 2. 98.

వామనపురాణము సం. వి. అ. న. పదునెనిమిది పురాణములలో నొకటి.

వామనము సం. విణ. (అ. ఆ. అ.) 1. (అ) పొట్టిది, హ్రస్వము, కుఱుచయైనది. (ఆ) చిన్నది. అల్పము. 2. నమ్రము, వంగినది. 3 అధమము, నీచమైనది.

వి. అ. పుం. 1. దక్షిణదిగ్గజము. 2. మానమున రెండు మూరలు తక్కువైన యేనుఁగు. 3. అంకోలము, ఊడుగుచెట్టు.

వామనములు వి. బ. వామనగాయలు.

రగడ. వామనములు నవామలకములు వామగతిడిగ వామయలుకకు .... చంద్రా. 4. 284.

వామని సం. వి. ఈ. స్త్రీ. 1. పొట్టియాఁడుది. 2. గోడిగ, ఆఁడు గుఱ్ఱము 3. ఒక జాతి స్త్రీ. 4. భగరంధ్రమందలి రోగవిశేషము.

వామనుఁడు సం. వి. అ. పుం. 1. పొట్టివాఁడు. 2 విష్ణువు. 3. విష్ణుని పంచమావతారము. 4 పాణిని సూత్రములకు వ్యాఖ్యానమగు కాశికావృత్తి రచించిన పండితుని పేరు.

వామపార్శ్వశృంగి సం. ఈ. స్త్రీ. వి. మల్ల విద్యా విశేషము.

వ. ... గజదండ, శృంగిదండ, వామపార్శ్వశృంగి, దక్షిణ పార్శ్వ శృంగి ... మల్లపు, 3. 69.

వామభ్రువు సం. వి. ఊ. స్త్రీ. అందమైన కనుబొమలు గల స్త్రీ.

వామమార్గము సం. వి. అ. పు. = వామాచారము.

వామము సం విణ. (అ. ఆ. అ.) 1. ఎడమది, దక్షిణేతరమైనది, కుడిది కానిది. 2. ఎడమవైపున నున్నది. 3. (అ) వక్రమైనది, విపరీతమైనది, ప్రతికూలమైనది, అనుకూలము కానిది. (ఆ) వ్యతిరేకముగాఁ జేయునది, వ్యతిరేకస్వభావము గలది. (ఇ) వక్రబుద్ధిగలది, కుటిల స్వభావము గంది. (ఈ) లొంగనిది, మొండి కెత్తినది. 4. నీచమైనది, చెడ్డది. 5. అందమైనది, ఇంపైనది. 6. పొట్టిది.

వి. అ. పుం. 1. జంతువు, ప్రాణి. 2. పాము. 3. పశువుల పొదుగు, చనుకట్టు. 4. నిషిద్ధకార్యము, చేయఁగూడని పని. (త్రాగుడు మొ) ని. ధనము, సొత్తు.

వామలూరము సం వి. అ పుం. పుట్ట.

వామలోచన సం వి. ఆ. స్త్రీ. అందమైన కన్నులు గల స్త్రీ.

వామశీలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కుటిల స్వభావము గలవాఁడు. లేక వ్యతిరేక స్వభావము గలవాఁడు,

వి. అ. పుం. కామదేవుఁడు, మన్మథుఁడు.

వామాచారము సం. వి. అ. పుం వేద విరుద్ధమైన యాచారము, తంత్రోక్తమైన మద్య మాంసాది సేవన రూపమైన దురాచారము.

వామాపీడనము సం. వి. అ. పుం. పీలువృక్షము, గోఁగుచెట్టు.

వామావర్తము సం. వి. అ. పుం కుడినుండి యెడమ వైపునకుఁ దిరిగిన సుడిగలశంఖము.

విశే. (అ.ఆ.అ.) కుడివైపునుండి యెడమ వైపునకుఁ దిరుగునది.

వామి వి. తృణతతి, గడ్డిమేటి.

సీ. ... వామియటం చన వలలును దృణతతి ... ఆం. భా. 2. 77.

ద్వి. హేమంత మనుమేఘ మెల్లెడ నిండి, వామిగా వడగండ్లు వర్షించె ననఁగఁ, గురిసిన పెనుమంచు కుంభినియెల్ల, నెరసి యొప్పారె ఘనీభవించు చును ... రం. రా. అర. 153. పా. 11. పం.

సీ. ... వాములుగా వారువంబులు వ్రాలెఁ గంధర వాల మధ్య పాదములు ద్రెవ్వి, ప్రోవులుగా రథంబులు ద్రెళ్లె .... వరాహ. 5. 23, కేయూర. 3. 14.

వామి సం. వి. ఈ. స్త్రీ. 1. గోడిగ; ఆఁడు గుఱ్ఱము. 2. ఆఁడుగాడిద, గర్దభి. 3. ఆఁడేనుఁగు, కరిణి. 4. సృగాలి, ఆఁడునక్క.

వామిలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. అందగాఁడు, సుందరుఁడు. 2. గర్వించినవాఁడు. (మే. ని.) 3. వంచకుఁడు, మోసగాఁడు.

వాము = ప్రాము, పాము న క్రి. బొరు. (శ. ర.)

వాముఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. మన్మథుఁడు.

వామోరువు సం. వి. ఉ. ఊ. స్త్రీ. అందమైన తొడలు గల స్త్రీ.

వాయ వి. (సం. భాగః) దంచుట రుబ్బుట మున్నగు వానికై యొకతూరిపోసెడు ధాన్యాదికము. (శ. ర., వా.)

వాయకుఁడు సం. వి. అ. పుం. నేఁతగాఁడు, సాలీఁడు, తంతువాయుఁడు

వాయదండము సం. వి. అ. పుం. వేమము, నేఁత వలక, సాలీని.

వాయన(క)ము సం. వి. అ. న. వ్రతకాలములయందు దేవతకు, విశేషించి బ్రాహ్మణునకు నిచ్చెడి భక్ష్య రూపమైన యుపహారము.

వాయము విశే. వ్యర్థము.

ఉ. వాయపు రజ్జులేల మునివల్లభ! వృద్ధుఁడ వౌండెఁ గావులేఁ, బ్రాయపువాఁడ వద్రివన రమ్యములైనయనేక దేశముల్, ధీయుత! యల్పకాలమునఁ ద్రిమ్మరశక్యమె? నీకు నెమ్మె యిన్, వేయును నేల నమ్మె నెద నీ పలు కన్న మునీంద్రుఁడిట్లనున్. మార్కం. 4. 217.

ఉ. మాయలు నింద్ర జాలములు మాధవుఁ డిందును గొన్ని వన్నినన్, వాయపు రజ్జులెప్పుడు నవారణ నీ వెటులాడి తేనియున్, వేయును నేల.... భార. ఉద్యో 4. 201.

వాయము సం. వి, అ. పుం. నేఁత; నేయుట.

వాయవము సం. విశే. (అ. ఈ. అ.) 1. వాయుదేవునికి సంబంధించినది, వాయుదేవునిచే నియ్యఁబడినది. 2. గాలి సంబంధమైనది.

వాయవి సం. వి. ఈ. స్త్రీ. వాయవ్య దిక్కు, పశ్చిమోత్తరదిక్కుల మధ్యభాగము.

వాయవీయము సం. విశే. (అ. ఆ. అ.) వాయు సంబంధమైనది.

వాయవ్యము = వాయవీయము సం. విశే. (అ. ఆ. అ.)

వాయసము సం. వి. అ. పుం. 1. కాకి. 2. మంచి పరిమళముగల అగురువు, అగురువృక్షము. (వాచ)

వాయసారాతి సం. వి. ఇ. పుం. గుడ్లగూబ.

వాయసాహ్వ సం. వి. ఆ. స్త్రీ. ఒక జాతి కూరాకు మొక్క, కాకశాస.

వాయసేక్షువు సం. వి. ఉ. పుం. కాశతృణము, ఒక జాతిరెల్లు.

వాయసోలి సం. వి. ఈ. స్త్రీ. కారుకొల్లి, కాకోలి (వ్యు. వి.) (శ. ర.)

వాయి = **వా** వి. బొ. (సం. వాక్. త. వాయ్.) 1. నోరు, వదనగుహ.

ఉ. ఆతనిఁ బట్టి యెత్తి నిహతాహిత వీరుఁడువాని ముక్కునన్, వాతను గర్ణ రంధ్రముల వారక శోణితధార లొల్కఁగా, వాతనుతుండు వీచె.... భార. సభా. 1. 209.

చ. ... మహో(గహుంకృతుల్, వడిగొనఁ గొమ్ము లొడ్డుకొని వాతులు విచ్చి ఖురా(గపాతనం, బడమిఁ బగల్చుచున్ ... హరి. పూ. 6. 87.

క. జోతుల ముంటం బొడిచిన, వాతుల నెత్తురులు గురిసె వసుధేశభట, (వాతముల కెల్ల నచ్చట.... భాగ. 9. స్కం 52.

గీ. ఒక్క(వేటున నూర్లు వే లోలిఁ గూల, (వేయుచును గాళ్లఁ బమరుచు వాయిదెఱచి, (మింగుచును గొంగిటను బిగియంగ నొత్తి, నలియఁ జేయుచునున్న బిట్టలుకతోడ. అ. రా యు. 238.

2. (కలశాదుల) ముఖము.

గీ. కాలసర్పంబు నొక్కటిఁ గడవఁ బెట్టి, వాయిఁ గట్టి ముద్రించి య వ్యాసదేవుఁ, డొక్క దూతచే నిచ్చి యయ్యు(గరిపువి, పాలి కెంత యునరుదుగాఁ బనుపుటయును హరి. ఉ. 2. 124.

సీ. తొడిమలనడుమవాత లొకింత గనవచ్చె రావ న నన లంకురంబునొందె ... పి. శకుం 2. 126.

3. అ(గము, కొన.

చ. నిలువక వచ్చివచ్చి ధరణింజిఱుపెంచికలు వ్వసుంధరం, గలసిన గోడలుం జిలికి గంపలఁ గాచిన వెట్టిపొట్టలివలు చిగిరెంతగంట గమి వాతులు గప్పిన పూడుపాతరల్, గల యొక యూరిపాడు గనుపట్టిన ... వేం. పంచ. 1. 467.

4. వోరు.

చ. ... ఇంచుక వాయివిడ్డ తాఁ,మరమొఱ వెట్టి పెట్టి పలుమాఱును వాకిలి దాఁటి యాగుచున్, మొరయ విపంచి మీటుగతి (మోసియకుల్ వెడ లెంగొలంకులన్. మను. 3. 60.

5. ఖడ్గాదిధార, వాదర

ఆ. అన్ని వెడఁదవాతియమ్ము లద్భుతముగ, నొక్క ముష్టిఁ దొడిగి (గక్కునంగ, నతఁడు శిరఁ దునిమె నందఱతలలును ... భార. విరా. 5. 149.

ఆ. వాఁడియైనకత్తి వాతియమ్మునఁ గొని, పగతుశిరముచెక్క లెగయ గొట్టిగి, నరుల కెల్లఁ జూడ నవ్వగునట్లుమఁ, గలయనైదుకూఁ కటుల నొనర్చె ... భార. అర. 6. 250.

ఉ. నీతనయుండు సింహకమనీయతరం బగు భీమునుల్ల స,త్కేతన ముగ్ధచం(ద్రశరతీ(వహతిన్ మణికింకిణీనినా,దాశియంబు తోడఁ బడునట్లుగ నేసి శరాసనంబు బల్, వాతిశరంబునం దునిమె వారివరూధిని యేపడంగఁగన్. భార. శల్య. 1. 240.

6. వాయువు, వాతరోగము (చు. కోరవాయి. వాయివిళంగము.)

గీ. ... వాయినాఁగను వాయువువలబు .... ఆం. భా. 2. 125.

జ: వాఁగడ, వాతరట్టు, వాతికోను, వాతిపాతిక, వాతిలియ్యము, వాతివాఁడి, వాతెర, వాపాతము, వాపోక, వాపోవు, వాయిగట్టు, వాయిదార, వాయివిళంగము.

వాయించే న. (క్రి. (సం. వాద్.) (మోగించే.

ఉ. సంచితభూరిబాహుబలసంపద పెంపున నారబంబు వాఁయించి యనేకభంగుల నుమేశుఁ (దిలోకశరణ్యు నాత్మ మెప్పించి. భాగ. 10. స్కం. ఉ. 314.

సీ. ... అ. వాద్యభంగిజలము వాయించి వాయించి, పాడిపాడి కేరలి యాడియాడి. హరి. పూ. 6. 101.

సీ. గీ. ... మదికి, నించువేడుక వీణవాయించు చెలువ, నలువరాణి మదాత్మలో వెలయుఁ గాత ... మనుచ. 1. 5.

జ: వాయింపు.

వాయింట వి. బర్బర, ఒకజాతికూరాకు (వృ. వి.)

సీ. ... వాయింటయనఁగ బర్బర చెలంగు .... ఆం. భా. 2. 67.

వాయింపు వి. (వాయించే) వాయించుట.

సీ. ... వాయింపు వాదన వాదనమగు ... ఆం.భా. 1. 126.

వాయిగట్టు న. క్రి. (వాయి+కట్టు) సంచి మొదలగు వానిని కట్టు.

క. అకరువుమచ్చులగుదిక్క్రి కానువర్ణంబు మధు
పనికషముగలత, మ్మికవిలసించి దివస వైశ్య
కులాగ్రణి వాయిగట్టె సంధ్యావేళన్. వరాహ.
4. 138.

వాయిదకాఁడు విశ. (వాయిదము + కాఁడు) వాద్యము వాయించువాఁడు.

ద్వి. కరమర్థి వాయిదకాండ్రు ముంగలిని, బిరుదుకాళియలచే శెల్లు నాదింప ... ద్వి. పరమ. 7. 551. పా.

వాయిదకారి విశ. (వాయిదము + కారి) వాద్యమొనర్చువాఁడు, వాయించువాఁడు.

చ. అరుదుగ వాద్యవిద్య బిరుదందినవాయిదకారులత్తఱిన్, కరములురెండు నొక్కసరిగా మురజంబులు ముట్టి దిమ్మనన్, మొరయఁగఁజేసి... వైజ. 1. 123.

వాయిదము వి. (సం. వాద్యమ్) వాద్యము.

వ. ... నీరుపోరులాతనికి మేలివాయిదంబులనగు సంతసం బలవడ(ంజేయ) .. అచ్చ. తె భార.వి. 2. 31. పు.

సీ. ... పలుదెఱుంగుల బోరుకలుగు వాయిదములు గడితంపుటుబము చెప్పుడులుగాఁగ... అ. రా. బాల. 164., నీలా. 3. 48.

జ: వాయిదకాఁడు, వాయిదకారి.

వాయిదార వి. (√వాయి.) (త. వాయ్దారై) వంకలు గల కత్తి.

సీ. వాయిదా రవఁబడు వంకలుగలకత్తి ... ఆం. భా. 2. 218.

వాయివిళంగము వి. (√వాయి) క్రిమిఘ్నము, విడంగము. (వృ. వి.) (చి. ని. శ. ర., వా.)

వాయుకేతువు సం. వి. ఉ. పుం. ధూళి, దుమ్ము.

వాయుగండము సం. వి. అ. పుం. (అజీర్తిచే) కడుపుబ్బుట.

వాయుగుల్మము సం. వి. అ. పుం. 1. తుపాను, పెనుగాలి. 2. జాలావర్తము, నీటిసుడి.

వాయుగోచరము సం. వి. అ. పుం. వాయువు సంచరించెడి ప్రదేశము.

వాయుజాతుఁడు సం. వి. అ. పుం. 1. హనుమంతుఁడు. 2. భీముఁడు.

(ఇట్లే వాయుతనయుఁడు, వాయుతనుజుఁడు. మొ.)

వాయుడుపు అ. క్రి. (వా + ఉడుపు) నోరుగట్టు.

క. ఏ యెడఁ బతిఁ బొడగానక ... పలుమఱు, వాయుడుపక చీరు నేడ్చువడివాపోవున్ ... కు. సం. 5. 547.

వాయుదారువు సం. వి. ఉ. పుం. గాలిచేఁ జీల్చఁబడునది. మేఘము, మబ్బు (వాచ.)

వాయునిఘ్నుఁడు సం. విశ. (అ. అ. అ.) 1. వాయువుచేఁ బాధింపఁబడినవాఁడు. 2. స్థిర బుద్ధిలేనివాఁడు, వెఱ్ఱివాఁడు.

వాయునివృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. శాంతి; నిశ్చలత. 2. వాతరోగము మానుట.

వాయుపురాణము సం. వి. అ. న. పదునెనిమిది యుపపురాణములలో నొకటి. (చూ. ఉపపురాణము. సూ. ని.)

వాయుఫలము సం. వి. అ. న. 1. వడగల్లు; వర్షోపలము 2. ఇంద్రధనుస్సు.

వాయుభక్షణము సం. వి. అ. పుం. సర్పము; గాలిమేపరి, (ఇట్లే; వాయుభక్షము.)

వాయుభక్షుఁడు సం. వి. అ. పుం. గాలి యాహారముగాఁ జేసికొని బ్రతుకుచు తపస్సుచేయు ఋషి. (ఇట్లే; వాయుభక్షకుఁడు.)

వాయుభుక్కు సం. వి. జ్. పుం. 1. వాయుభక్షుఁడు. 2. వాయుభక్షణము.

వాయువర్త్మము సం. వి. న్. పుం. న. వాయుపథము, ఆకాశము.

వాయువాహము సం. వి. అ. పుం. పొగ; ధూమము

వాయువాహిని సం. వి. ఈ. స్త్రీ. శుద్ధరక్తనాళము; శరీరమందలి వాయుసంచారము గల నాడి.

వాయువు సం. వి. ఉ. పుం. 1. గాలి. 2. వాయుదేవుఁడు, (పశ్చిమోత్తర దిక్కుల మధ్య దిక్కునకధిపతి). 3. ప్రాణవాయువు (ప్రాణోపానవ్యానోదాన సమాన భేదమునఁ బంచవిధనగు వాయువు.) 4. రోగసంబంధమైన వాయువు; వాతధాతువు చెడుట.

వాయుసఖుఁడు సం. వి. అ. పుం. అగ్ని దేవుఁడు.

వాయుసమము (సం. విశ. అ. ఆ. అ) వామాణ్ణవమైనది; వాయువేగము గలది.

వాయోడు అ. క్రి. (వా+ఓడు.) 1. పలుక వెఱచు, మాటాడ వెఱచు.

క. ... మాయయ్య పెద్దకొలువున, వాయోడక యిట్టనంగవలయుం జుమ్మీ ... భార. ఉద్యో. 1. 369.

సీ. ... పదిరి యేఁగోపింప భయము నొందు, భర్జించినను మాఱు పలుకక వాయోడు బుద్ధిహీనుఁడనైన బుద్ధిచెప్పు ... భాగ. 4. స్కం. 815.

2. సంకోచించు, వెనుదీయు.

సీ. గీ. విరహిజనముల పాలింటి వేఱువిత్తు, దురితముల కేల వాయోడుఁ దుహినకరుఁడు .... పి. శకుం. 3. 182.

వాయ్వాస్పదము సం. వి. అ. న. గాలి సంచరించు తావు, ఆకాశము.

వార. 1. ఎనిమిది పుంజముల మాలు. 2. (శ. ర., బ్రౌ.)

(పన్నులోని) కొఱఁత. (చి. ని.)

సీ. ... న్యాయంబు కేలు తప్పని కోరువారి తీర్వలవల్ల వచ్చు ధాన్యములు సువర్ణాదాయములును ... ఉ. హరిశ్చ. 1. 67.

2. తారతమ్యము, హెచ్చుతగ్గులు. (శ. ర., బ్రౌ.)

వారంగము సం. వి. అ. పుం. 1. కత్తిపిడి, ఖడ్గముష్టి. 2. పిడి యమర్చుట కేర్పరచిన సన్నని కొన.

వారక అవ్య. (√ వారు) 1. మిన్నక, ఊరక.

క. ఈ రాజకుమారుఁడు దను, గారవమునఁ బెనుపఁ బెరిఁగి కడుఁ గ్రొవ్వికదే, వారక వాఁ డిటు చేసెను, మీరిమొదలెఱుఁగ రివియె మీదు విమర్శల్. భోజరా. 5. 302.

2. తప్పక, అవశ్యము.

క. : బృం, వారక యువతీలోచన, వారులు వెసనింకుఁగాక వారక యింకన్ .... హరి. ఉ. 4, 101.

3. అడ్డు లేకుండఁగా.

ఉ. వారల బాణవర్షములు వారక నిల్పుచుఁదామ వారిదు, ర్వారశర వ్రతానపరివారిత దేహులఁగా నొనర్చున్, వారిజనాభుఁడు .... హరి. ఉ. 3. 143.

4. ఉడుగక, నిరమింపక.

చ. ఉదిత మనోనురాగదహనోష్ణభరంబున వాలతాంగికిన్, హృదయమునందు జొబ్బిల వహించిన చందనకర్దమంబు బుద్బుదముల నీనెఁగల్పితవిభూషణ జాలమృణాలవల్లరీ, వదనములం దమందగతి వారక పిచ్చిలఁ జొచ్చె ఫేనముల్. నైష 2. 114.

ఉ. ... విశ్వాసము భక్తియు న్నైతము శాంతియు దాంతియు నొప్ప నంతరా, ధ్యాపితశంభులింగ సముదాయము వారక సంభజించుచున్. కాశీ. 4. 301.

వారకము 1. దే. వి. లేని కాలమందు ఇతరులకు వాడుకొనుటకు ఇచ్చి కలిగిన కాలమందు మరలఁ బుచ్చుకొనెడు ధనాదికము.

క. వారణఘోటకభాండా, గారంబులు మొదలు గాఁగఁగల ధనములతో, సూరినుత యిందఱము నీ, వారకములు గాఁగ మమ్ము వగపుము బుద్ధిన్. భార. ఆది. 3. 152.

ద్వి. వలసిన జీతంబు వారకంబులును, కొఱఁది మీఱఁగ నిచ్చి కూడిక నుండు ... ప్రభులిం. 1. 4. 26.

(బ్రౌ. పా. వాడకంబులు. ముద్రిపా.)

2. తాకట్టు.

సీ. ... పలుకుల చెలువంబుఁ గలికి కీరముఁతకు వారకం బిచ్చితే వనజగంధి...విక్ర. 7. 62.

సీ. తాకట్టు కుదువ యుద్దర వారకం బిడనంగను నాధి చెలంగుచుండు .... ఆం. భా. 2. 229.

వారకము సం. విశే. (అ. స్త్రీ. అ.) అడ్డు పెట్టునది, ఆటంక పఱుచునది.

వి. అ. పుం. 1. ఒకజాతి గుఱ్ఱము. 2. గుఱ్ఱము. 3. అశ్వగతి విశేషము, ఒక విధమగు గుఱ్ఱపు నడక.

వ 1. నొప్పి పెట్టు చోటు, కష్టస్థానము. 2. హ్రీబేరము, కురువేరు, ఒక దినుసు పరిమళద్రవ్యము.

వారకి సం. వి. న్. పుం. 1. ఎదిరివాఁడు, శత్రువు. 2. సముద్రము. 3. మంచి లక్షణములుగల యొక జాతి గుఱ్ఱము. 3. పర్ణాశనుఁడు, ఆకులు తిని జీవించుచు తపస్సుచేయు ఋషి.

వారకీరము నం. వి. అ. పుం. 1. బడబాగ్ని. 2. దువ్వెన. 3. పేను. 4. పందెపు గుఱ్ఱము.
వారకీరుఁడు నం. వి. అ. పుం. కీరమువలెఁ జనుతాకారముగాఁ బలుకువాఁడు. 1. శ్యాలకుఁడు. 2. భారవాహకుఁడు, బరువుమోయువాఁడు, కూలివాఁడు.
వారట నం. వి. ఆ. స్త్రీ. = వరట.
వారటము నం. వి. అ. న. 1. క్షేత్రము, పొలము. 2. క్షేత్రసమూహము. కొన్ని పొలములగుంపు.
వారద వి. (√ వారు) శాటాకు వారివ చివ్వ. (శ. ర.)
వారడి వి. నష్టి, లోపము.
వ్యవ. ఆ వారడి యిందు కలిసివచ్చినది. (శ. ర.)
వారడు స. క్రి. చాలించు. (శ. ర)
వారణ నం. వి. ఆ. స్త్రీ. చెలియలి కట్ట. (శ. ర.)
వారణబు(ష)స నం. వి. అ. స్త్రీ. కదళి, అరఁటి చెట్టు.
వారణము నం. విశే. (అ. ఈ అ.) నివారించునది, అడ్డగించునది.
వి. అ. న. 1. నివారించుట. అడ్డగించుట, అడ్డము. 2. విఘ్నము, ఆటంకము. 3. ప్రతిఘటనము, ఎదిరించుట. 4. పాలనము, రక్షించుట.
పుం. ఏనుఁగు. పుం. న. కవచము.
వారణవల్లభ నం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటిచెట్టు.
వారణసి నం. వి. ఈ. స్త్రీ. = వారాణసి.
వారణావతము నం. వి. అ. పుం. న. పాండవులు నివసించిన యొకానొక పట్టణము.
వారత్రము నం. వి. అ. న. తోలువాఱు, తోలుపట్ట.
వారది వి. (నం. వారధిః) వంతెన. చి. ని.) (వారధి. అని. శ. ర., బ్రౌ.)
వారధి నం. వి. ఇ. పుం. వంతెన.
వార(లు)పట్టు స. క్రి. ఆచమించు, త్రాగు.
సీ. ... గీ. అమరనుతముగజారణ్యమది మదీయ, వసతి యిహసౌఖ్యమంతయు వారపట్టుఁ, నీ సొమ్ము నిజమని పలికి చనియె .... శేష. 4. 197.
సీ. రథచక్ర నేమినిర్గత భూరజోరాజివార్ధిలో కుంకుమ్మడి వారపట్ట ... జై. భా. 5. 3.
(ఇట నించుక, అని భావము.)
ఉ. వార లసంఖ్యకోటు లనివారితవిక్రమలీల వాలి పాథోరుహ గర్భసర్గము వధూమయమయ్యె వనంగ నిండి దే, వారి చమూ సమూహముల నాజిఁ బడల్పడఁ గొట్టి నెత్తురుల్, వారలు వట్టి రప్పుడు బలక్షయమైన రురుండు తెంపునన్. వరాహ. 11. 124.
వారపోయు స. క్రి. త్రాగుటకు పోయు.
వ్యవ. గ్రామ దేవతకు కల్లుఁ వారఁ బోయుట కొందఱ యాచారము.
వారబు(బూ)ష నం. వి. ఆ. స్త్రీ. కదళి, అరఁటిచెట్టు.
వారము నం. వి. అ. పుం. 1. మూఁత, కప్పు, ఆచ్ఛాదనము. 2. సంఘము, సమూహము. 3. రాశి, ప్రోవు. 3. మంద, పశువుల గుంపు. 5. భాన్వాది వారము. (భానువారము, సోమవారము. మొ.) 6. వంతు. 7. తడవ, పర్యాయము. 8. తఱి, తరుణము, అదను. 9. ద్వారము. 10. నదియొక్క యావలి యొడ్డు.
వ. 1. మద్య భాండము, కల్లుకుండ. 2. జల సంఘము, నీటి మొత్తము.
వారముఖ్య నం. వి. ఆ. స్త్రీ. వేశ్యలలో ముఖ్యురాలు, పలువురు గారవించెడి వేశ్య.
వారయాత్రికుఁడు నం. వి. అ. పుం. పెండ్లి కుమారునితో వచ్చిన చుట్టము.
గీ. వార యాత్రికు లమమోదవంతులగుచు, వలచి భుజియించి రొగిఁ బిండివంటకములు .... నైష. 6. 120.
వారల నం. వి. ఆ. స్త్రీ. 1. కందురీగ. 2. వరట, హంసి.
వారవాణము నం. వి. అ. పుం. న. కవచము, యోధుల మైముఱువు.
వారవాణి నం. వి. ఇ. పుం. 1. వాంశికుఁడు. పిల్లన గ్రోవి యూఁదు వాఁడు. 2. గాయకుఁడు, పాటగాఁడు. 3. న్యాయాధికారి, తీర్పరి. 4. సంవత్సరము.
స్త్రీ. ఇ. ఈ. వేశ్య.
వారవిలాసిని నం వి. ఈ. స్త్రీ. = వారాంగన.
వారవృష నం వి. ఆ. స్త్రీ. 1. ధాన్యము. 2. అరఁటి చెట్టు.

వారవేల సం. వి. అ. స్త్రీ. భాన్వాది వారములందు వర్జ్యకాలము, దుర్ముహూర్తము. శుభ కార్యారంభము చేయఁ గూడని కాల విశేషము.

వారసు వి. (హిం. వారిస్.) జ్ఞాతి, దాయాదుఁడు.

సీ. .... చెవిటి రాయసమైన సేవకుఁడట్లయిన వారసుగాఁడు దివాను నయిన ... వేణు. శ. 46.

వారసేవ సం. వి. అ. స్త్రీ. 1. వేశ్యా వృత్తి. లంజెఱికము.

వారాంగన సం. వి. అ. స్త్రీ. సర్వజనమునకు సామాన్యాధి కారముగల స్త్రీ, గణిక, వేశ్య.

వారాంనిధి సం. వి. ఇ. పుం. సముద్రము.

వారాణసి సం. వి. ఈ. స్త్రీ. - వరణ - అసి. అను నదుల నడుమనుండు పురము. కాశీపురము.

వారాశి సం. వి. ఇ. పుం. నీటి ప్రోవు – సముద్రము.

వారాహకందము సం. వి. అ. పుం. పంది గడ్డలు (వృ. వి.)

వారాహకల్పము సం. వి. అ. పుం. బ్రహ్మమానమున నొక మాసమునందు వచ్చు ముప్పది కల్పములలో నొకటి, శ్వేత వరాహ కల్పము.

(కల్పములు – 1. శ్వేత వరాహ కల్పము. 2. నీలలోహితకల్పము. 3. వామదేవ కల్పము. 4. గాథాంతర కల్పము. 5. రౌరవ కల్పము. 6. ప్రాణ కల్పము. 7. బృహత్కల్పము. 8. కందర్ప కల్పము. 9. సత్యకల్పము. 10. ఈశాన కల్పము. 11. ధ్యాన కల్పము. 12. సారస్వత కల్పము. 13. ఉదాన కల్పము. 14. గరుడ కల్పము. 15. కార్మ కల్పము 16. నారసింహ కల్పము. 17. సమాధి కల్పము. 18. ఆగ్నేయ కల్పము. 19. విష్ణుజ కల్పము. 20. సౌర కల్పము. 21. సోమ కల్పము. 22. భావన కల్పము. 23 సుప్తమాలి కల్పము. 24. వైకుంఠ కల్పము. 25. ఆర్చిష కల్పము. 26. వల్మి కల్పము. 27. వైరాజ కల్పము. 28. గౌరి కల్పము. 29. మహేశ్వర కల్పము. 30. పితృ కల్పము. అనునవి ముప్పది. ఒక్క కల్పము బ్రహ్మదేవున కొక దినము.

వారాహపురాణము సం. వి. అ. న. పదునెనిమిది పురాణములలో నొకటి, వరాహ పురాణము.

వారాహము సం. విశ (అ ఈ అ.) వరాహ సంబంధి, అడవి పందికి సంబంధించినది.

వి. అ. పుం. 1. పంది, అడవి పంది. 2. మహాపిండీతకము, నల్లరంగుగల పెద్ద బ్రమంగ చెట్టు.

వారాహి సం. వి. ఈ స్త్రీ. 1. ఆఁడు పంది. 2. భూమి. 3. వరాహావతార మెత్తిన విష్ణుని శక్తి, సప్తమాతృకలలో నొకతె. 4. పరిమాణము, కొలత.

వారి సం. వి. ఇ. న. 1. నీరు, జలము, ద్రవద్రవ్యము. 2. కురువేరు, హ్రీబీరము.

ఇ. పుం. 1. ఖైది, చెఱఁబడ్డ వాఁడు. (విల్యమ్సు).

ఈ. స్త్రీ. 1. ఏనుఁగును గట్టెడి చోటు. 2. గజశృంఖలము., ఏనుఁగును గట్టెడి గొలుసు శేకత్రాడు. 3. ఏనుఁగును బట్టుకొనఁ ద్రవ్విన గొయ్యి. ఏనుఁగును బట్టుకొనెడు బోను. 4. నీటి కుండ. 5. సరస్వతి. 6. మాట, వాక్కు.

వారించే సం. స. క్రి. నివారించు, అడ్డగించు.

అ. ద్వారపాలు రచట వారింప శాంతిమై, నూరుకున్నఁ జూచి వారు వెఱచి, లోని కెఱుక చేసి ... భార. శాం. 6. 263.

క. మదిలోపలఁ దలకుచు, నభ్యురయం బైనట్టి లగ్నమున గద్దియపైఁ, బదమిదు నెడ వారించుచుఁ, బదియాఱవ బొమ్మ భోజపతి కిట్లనియెన్. ద్వా. 7. 2.

వారికర్పూరము సం. వి. అ. పుం. మత్స్య విశేషము, ఒక జాతి చేఁప.

వారికుబ్జము సం. వి. అ. పుం. శృంగాటక వృక్షము.

వారిక్రిమి సం. వి. ఇ. పుం. జేలగ.

వారిచరము సం. విశ. (అ. ఈ. అ.) నీటిలోఁ దిరుగునది.

వి. అ. పుం. 1. చేఁప. 2. నీటి జంతువు, జలచర జంతువు.

వారిచామరము సం. వి. అ. న. నాఁచే, శైవాలము.

వారిజేము=వారిదము వి. పారిభద్రకము (వృ. వి.)

సీ. ... వారిజే మంచనఁ బారిజే మంచన పారిభద్రాఖ్యమై మీఱు నెమ్మి.... ఆం. భా. 2. 48.

వారిజము సం. విణ. (అ. ఆ. అ.) నీటిలోఁ బుట్టినది.
వి. అ. పుం. 1. శంఖము. 2. ఆలిచిప్ప, కప్పచిప్ప, శంబూక.
న. 1. పద్మము. 2. ఒక దినుసు లవణము. (ద్రోణి లవణము.) 3. గౌరీ సువర్ణమను నొకానొక మొక్క. 4. లవంగము.

వారిణము వి. మత్స్య బంధన విశేషము, చిన్న చేఁప లను బట్టెడు సాధన విశేషము. (శ. ర.)

వారిణ(ర్ణ)ము వి. ఒకజాతి డేగ.
క. మఱియు సాళువంబుల శని శరంబులు వారిణంబులు జేవడంబులు జలకట్టెలు తఱుకుమించు మొదలగు డేగలం గరంబులఁగల బెత్తంబుల హ త్తించి... ఇందు 2. 60.
గీ. వారిణంబును జలకట్టె బైరిగిద్ద, చంచడము సాళువము శనిశరము మించు, వేస్ట్రిమును తఱుకాదిగ వేఱువేఱ, నొప్పుడేగల జత గూర్చుకుండుటయును. ప్రబం. 1. 171.
సీ. వార్ణము భైరిజావశము సాళ్వము డేగగూడ జాతుల్లంగి కుందఱేల ... యాదియైన వతులతఁడు దీర్చు ... హంస 3. 18.

వారితస్కరము సం. వి. అ. పుం. 1. మేఘము. 2. ముస్త. (వృ. వి.)

వారితస్కరుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. మేఘుఁడు.

వారిత్ర సం. వి. ఆ. స్త్రీ. ఛత్త్రిము, గొడుగు.

వారిదము = వారిజము వి. కొండబూరుగు, పారి భద్రము.
క. మదిఁగొలకొలఁ నిగుడఁగ వ,ప్పది మొగముల జోడుఱేనిపై నూఱ్ములుకుల్, చేర ల్ద్రువ నేసి విరివా, రిదము తెఱంగొంద జేసి వేల్మిడి నొంచెన్. అ. రా. యుద్ధ. 504.

వారిదము సం. వి. అ. పుం. మేఘము, మబ్బు. న. ముస్త. (వృ. వి.)

వారిధరము సం. వి. అ. పుం. మేఘము, మబ్బు.

వారిధి సం. వి. ఇ. పుం. 1. సముద్రము. 2. కలశాదికుండ మొదలగునది.

వారినాథము సం. వి. అ. పుం. 1. సముద్రము. 2. మేఘము. 3. పాతాళలోకము.

వారినిధి సం. వి. ఇ. పుం. సముద్రము.

వారిపర్ణి సం. వి. ఈ. స్త్రీ. నాఁచు. (వృ.వి.) (శ.ర.)

వారిప్రవాహము సం. వి. అ. పుం. సెలయేఱు, నిర్ఝరము, కొండ కాలువ.

వారిబాలకము సం. వి. అ. న. హ్రీబేరము, కురువేరు. (వృ. వి.)

వారిభవము సం. వి. అ. న. సౌవీరాంజనము.

వారిము(ముక్కు)చము సం. వి. చ్ పుం. జలదము, మేఘము, మబ్బు.

వారిరథము సం వి. అ. పుం. ఓడ, సడవ.

వారిరాశి సం. వి. ఇ. పుం. 1. నీటిప్రోవు, సముద్రము. 2 జలాశయము, మడుగు.

వారిరుహము సం. వి. అ. న. పద్మము, తామర.

వారివాహ(న)ము సం వి. అ. పుం. 1. మేఘము. 2. ముస్త (వృ. వి.)

వారిశుఁడు సం. వి. అ. పుం. నీటిపైఁ బరుండువాఁడు, విష్ణువు.

వారిసంభవము సం. వి. అ పుం. 1. లవంగము. 2 సౌవీరాంజనము. 3. ఉశీరము, వట్టివేరు.

వారీశుఁడు సం. వి. అ. పుం. 1. సముద్రుఁడు. 2. వరుణుఁడు.

వారు అ. క్రి. 1. ఉడుగు. (దీనికి 1. 2. అర్థములలో వ్యతిరేకక్త్వార్థక వ్యతిరేకార్థక విశేషణ రూపములే కానవచ్చుచున్నవి.)
ఉ. వారక వడ్డిఁజిచ్చి కుడువన్వెర వారిన బావశీలు... భార. శా. 5. 249.
ఉ. వారని మంచుపైఁ బొదివి వచ్చిన పోయిన చొప్పు మూసివన్, భూరినఖాగ్రముత్తమయి పొల్పగుముత్తెపుఁ జాలు వెంటఁద, చ్చారణు లేఁగి కాంతురు హత ద్విపకేసరి వాద వేళలం, దారొక వాసికాంద్రు వలెఁ దక్కఁగ నూల్కొనఁ జేయుకానముల్. వి. శకుం. 2. 105.
ఉ. శ్రీ రఘువీర శేఖరుఁడు చిత్తము రంజిలఁ బల్కుచిల్క ముంజే రహియించ సీతఁగని చెల్వరో వీయధరంబు బింబికా, శ్రీరసమొల్కురా చిలుక చేరెడు నంచునొ జిల్గునవ్వులన్, వారక మాటు నేసెదవు వంచన నేతురె యాశ్రయించి వన్. ఉ. రా. 6. 50.

2 తక్కువయగు.

చ. .... మహాధనరాశి వేల్మి వారని విభవంబు తోడ ధృతరాష్ట్రుడు సేసె శతాశ్వమేధ ముల్ .. భార. ఆది. 5. 42.

చ. ... వారని కృప నట్టు లిచ్చితి వరంబని యాయమ పల్కె నత్తఱిన్ ... కళా 4. 166.

చ. ... మన్మథభూ, వరుండు దగంగరాఁబనిచి వారని మన్నన నాదరించుచున్ ... నిర్వ. 1. 2.

ఇ. వడియ వ్యాప గంజి వారెను.

స. క్రి. 1. (తెర. మొ.) పట్టు.

మ. కలధౌతద్రవచిత్రము ల్మెఱయముక్తాస్యూతమౌ మేచకాంచలపుం బెంబెఱ వారి లగ్నము సమాసన్నంబుగా వేల్పుఁ బెద్దలు వంపన్... అము. 7. 67.

(6. 131. ప్రాఁత ప్రతి)

క. మెఱయంగా మధుపర్కము. కఱకంఠుని కిచ్చి వెనుక కమనీయముగా, మఱిఁగట్ట నిచ్చి కన్యకు, మఱుపుగఁ దెరవారఁ బంచె మహి ఖాత్మకుఁడై. నీల. 3. 1. 67.

3. రెండు చేతులతో తాటాకు ఓరచివ్వు (శ. ర.)

వి. పొట్ట, నొక్కు.

సీ. ... సుత్తెనాటుల వారు లెత్త సొమ్ముల సొం పలరించె నెవ్వాఁడు సాంబునకును ... శా. వి. 1. 7.

చూ: వారక, వారడ, వారుకొను, వారుచే.

వారుండము సం. వి. అ. పుం. సర్పశ్రేష్ఠము, మేలు జాతి పాము.

పుం. న. 1. కంటిపుసి, నేత్రమలము. 2. చెవిలోని గులిమి, శ్రోత్రమలము. 3. ఓడలోని నీరు తోడెడి తొట్టి.

వారుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

వారుకొను స. క్రి. (వారు+కొను) రెండు చేతులతో నాకర్షించు.

వ. ... అరవిందబాంధవో పలబృందంబులఁ దిల కించి మందానిలస్పందిత గళితలలితమందార కోరకంబు లని వారు కొనంబోవు బృందారక సుందరుల సాంద్రతరసంభ్రమంబుల కచ్చెరు వడి. ఇందు. 1. 157.

వారుచే(రుచ) అ. క్రి. ఆచమించు.

క. చనదు మిసినవార్వకునికి సతుతుఁడై వన్... భార. అను. 4. 115.

గీ. ప్రీతి మంచంబుపై నుండి పీఁట మండి, చెప్పు పావలు దొడి తలచీరచుట్టి, నవ్వుచును మాట లాడుచు నడిచి వడిచి, వంగిళయనించి నిలు చుండి వార్వఁజనదు. విజ్ఞా. 1. 53.

ఉ. ... నవ్య వస్త్రంబు ధరించినప్డు దురితంబులు చూచినయప్డు పుణ్యకార్యంబుల యప్డు హేయముల నంటిన యప్పుడు వారు వందగున్ కాశీ. 5. 204.

గీ. చంద్ర పుష్కరిణీ తటస్థలిని దేవ, విభుని నిలబెట్టి శంకాని వృత్తిఁ నేర్చి, వచ్చి వారిచి మరరంగఁ బుచ్చుకొనగ, నొదిగి యింతైనఁ గదలింప నోప లేక. శేష. 4. 283.

స. క్రి. 1. (సంధ్యను) ఉపాసించు.

గీ. స్నానమాడెనె వార్చెనే సంధ్య యగ్నిహోత్ర మొనరించెనే యింతి పుత్రుఁడనిన ... కాశీ. 4. 86.

చ. ... జాహ్నవీతటమున సంధ్య వార్చి జప తత్పరుడై తగువాని యామినీ, పిటకుల శేఖరుం గొనుచు ... విజ. 1. 78.

క. వేదము చదివిన ఫలమున్, వాదించిన ఫలము సంధ్య వార్చిన ఫలమున్, బైదలి నీకు నొసంగెద .... శుక. 1. 408.

2. ప్రక్షాళించు, కడిగికొను.

మ. కలయం జేతులువార్చి యున్నతఱిఁ బాగా లిచ్చి ... దశా. 7. 280.

క. ఎంగిలి వార్వగ నీళ్ళిడె, బంగరు సెఱగిండి తోడఁ బరువడినొక సారంగ విలోచనయా నృప, పుంగవులకు మదిని గూర్మి పొంగా రంగన్ ... రసి. 1. 77.

క. నవ్వినఁ గమ్మఁగొని పొదవిన, నివ్వెర చేతులను వార్చి నృపవరుఁడంతన్, నివ్వటిలు సందియంబున, జవ్వాదు మనంబుతో హజారము చేరెన్. శుక. 3. 231.

3. ప్రతీక్షించు.

గీ. అనఘ నారాక వార్చి నీవధిక నిష్ఠ, నిట్టులుని కికిఁ గారణమేమి ... భార. శాం. 6. 573.

మ. కలపం బెవ్వరు గూర్చి తెచ్చినను నిక్కంబొల్లఁ డెల్లప్పుడున్, జలకంబాడి మదాగమంబు మదిలో వన్వార్చుఁ గంనుండు రా, తెలమి న్మెచ్చిన గట్టు వాలిది యవన్. హరి. పూ. 9. 28.

4. అపేక్షించు.

ఉ. అతఁడు ముఖ్యజాతిగని నంతన పాయుచు నెండ గాలి వెం,తో తడవుం బ్రసాద వినియోగము వార్చి వసించుచున్. ఆము. 6. 7.

5. అభిలషించు, కోరు.

ఉ. ... మావున నన్నియు వచ్చెనేనిసే, నక్కలి తేటి తత్కుశలమారయ ముండుదు రేయి వేఁగినన్, బెక్కువగ న్మదిం బొడమి బిడ్డల సేమము వార్తు భూవరా. మార్కం. 8. 66.

6. కెడయు, వీడు, ఎడయు.

సీ. .... వార్చె నాఁగడిగె నుపాసించెఁ గెడసె నుద్దేశించె నాఁగను దేజరిల్లు ఆం. భా. 3. 186.

వారుచే(ర్చు) స. క్రి. (' వారు) వడియజేఁయు.
వ్యవ. వంటలక్కగంజి వార్చెను.
జ : వాప్చ.

వారుణము సం. వి. (అ. ఈ. అ.) 1. వరుణ సంబంధి. 2. వరుణునికి మీఁదు కట్టఁబడినది. 3. వరుణున కియ్యబడినది.

వి. అ. పుం. భరతవర్షము నందలి తొమ్మిది భాగములలో నొకటి.

న. 1. జలము, నీరు, 2. శతభిష జ్నక్షత్రము

వారుణి సం. వి. ఇ. పుం. 1. అగస్త్యుఁడు. 2. భృగు మహర్షి.

ఈ. స్త్రీ. 1. పశ్చిమదిక్కు. 2. మద్యము. 3. శతభిష జ్నక్షత్రము. 4. దూర్వా. గరిక. (వ్య. వి.) 5. వరుణుని భార్య.

వారువపుజన్నము వి. (వారువము+జన్నము) అశ్వమేధయాగము.

గీ. అనుచు నిటులొజ్జ చెప్పినయట్టు లతనిఁ, దోడుకొని వచ్చి వేల్పులఁ బొలను దనియ, బాలులుగఁ బాలులనుగూర్చి వారువంపు, జన్నమొనరించి యారాచమిన్న మఱియు. అచ్చ. రా. బాల. 58.

వారువము=**వాపురము** వి. 1. గుఱ్ఱము.

ఆ. .... వారువంబు నొక్క వసుమతీ రుహమునఁ, గట్టి నీడనొరగి కన్ను మొగిచె .... వరాహ. 8. 66.

క. తోరపు లత్తుక చాయల, వారువములుగట్టి మహిపవర కేతువు సె,ల్వార సమకట్టి తేరా, సారథి గొని తేర నెక్కి సంరంభమునన్. ఉ. రా. 3. 343.

సీ. గీ. ... వాయుజవములు రవితేరి వారువములు ... కాశీ. 3. 10.

2. వాహనము.

ఉ. తెల్లనిపాము పానుపును తెల్లని వార్వము నెక్కు బిడ్డఁడున్, తెల్లని దీవిపై విడిది తెల్లని తమ్ముల మీరు కన్నులున్, తెల్లని మోము గుఱ్ఱమును తెల్లని మామయు తెల్ల కైదువున్, తెల్లని కోడలుం గలుగు తెల్లని కూఁతురితండ్రిఁ గొల్చెదన్. రుక్మాం. 1. 60.

చ. బలు తెలిపుల్గు వారువము బంగరు వీణెయు... నీలా. 1. 6.

జ : వారువపు జన్నము.

వారువు సం. వి. ఉ. పుం. విజయకుంజరము; యుద్ధపు చేనుఁగు.

వార్క్షము సం. విఅ. (అ. ఈ. అ.) 1. వృక్షములు గలది, వృక్ష సంపన్నమైనది. 2. వృక్షములచే చేర్పడినది, వృక్షసంబంధి. 3. చెట్టు పట్టతోఁ జేయఁబడినది, నారది.

వి. అ. న. వృక్షసమూహము, అడవి.

వార్క్షికుఁడు సం. వి. అ. పుం. వ్రాయసగాఁడు, లేఖకుఁడు.

వార్త సం. వి. ఆ. స్త్రీ. 1. ఉనికి. 2. వృత్తాంతము, సమాచారము. 3. జీవిక, వృత్తి. 4. వైశ్యవృత్తి. వాణిజ్యము, సేద్యము, కృషి. 5. ఆన్వీక్షక్యాది విద్యలలో నొకటి, దీనియందు లాభాలాభములు తెలియవచ్చును. 6. వంగ చెట్టు, 7. దుర్గ. 8. (అలం) వర్ణనావైభవము.

వ. ...వార్తలేని కవిత్వంబు వోలెఁ జెన్నుదఱిగి...

(ఈ క్రింది యర్థము లాంధ్ర గ్రంథములయందు మాత్రమే కానవచ్చు చున్నవి.)

1. ప్రసిద్ధి, వార్తకెక్కు = పేరుపడు.

సీ. తే. తుంగభద్ర ప్రసంగ ముత్తుంగభద్ర, రాజి రాజిల్లు గౌతమి యోజ మఱియు, వార్త కెక్కిన తీర్థప్రవర్తనముల, స్వామి వినిపించె వింధ్య సంస్తంభయితకు. పాండురం. 1. 148.

చ. తెగిన మనోభవుం దిరుగఁ దెచ్చి కుజంబుల కెల్లఁ బ్రాయముల్, మగుడఁగనిచ్చి యన్యభృత మండలి మూగతనంబువుచ్చి ము, జ్జగముల వార్తకెక్కిన వసంత భిషగ్వరుఁడాప్తుఁడయ్యు నుం, ద్రగుగతి మాన్పలేఁడ మఱి దక్షిణ వాయువునందు జాడ్యముల్. కవిక. 4. 4.

2. లోకోక్తి.

అ. మోక్షమునకుఁ బోవ మొసలెత్తుకొనిపోయె, ననెడు వార్త నిక్కమగు నటంచుఁ, గ్రుంక వెఱతు రెవ్వరును ... విజ. వి. 2. 43.

ఆ. ఒక్కనక్క వల గతుక్కునఁ గొఱికి తా,నవలఁ జనఁగ వెంటఁ దవిలె బలము, వసుధ నక్కఁ గన్నవాఁడెల్ల వేఁటకాఁ, డనెడు వార్తనిక్కమయ్యె ననఁగ. శుక. 1. 166.

3. నీతి.

చ. నిగమసుభాషితాభ్యసననిష్ఠలు గల్గిన పండితోత్తముల్, మగువల పొందు నింద్యమని మాటికి వార్తలు చెప్ప నేర్పరుల్ ... భర్తృ. 2. 71.

నీలివార్త = అసత్యపు ప్రతీతి.

వార్తము సం.విశే. (అ. ఆ. అ.) 1. ఆరోగ్యవంతము, నెమ్మదిగానున్నది. 2. అసారము, దుర్బలమైనది. 3. వృత్తి (జీవిక) ననుసరించినది.

వి. అ. న. 1. క్షేమము, ఆరోగ్యము. 2. ప్రావీణ్యము, నేర్పు. 3. పొట్టు, ఉముక.

వార్తాకము సం. వి. అ. పుం. వంగచెట్టు.

వార్తాకి సం. వి. ఇ. ఈ. స్త్రీ. న్. పుం. వంగచెట్టు.

వార్తాకువు సం. వి. ఉ. పుం. స్త్రీ. వంగచెట్టు.

వార్తామాత్రము సం. వి. అ. న. 1. కేవలము, వదంతి చెప్పుకొనుటయే. 2. యేవిషయములో నైనను పైపై తెలివి, అల్పజ్ఞానము.

వార్తాయనుఁడు సం. వి. అ. పుం. వార్తాహరుఁడు, దూత.

వార్తారంభము సం. వి. అ. పుం. వ్యాపారము, వాణిజ్యము.

వార్తావహుఁడు (సం. వి. అ. పుం.) దూత, రాయబారి.

వార్తావృత్తి సం. వి. ఇ. పుం. కృషీ వాణిజ్యముల వలన జీవించువాఁడు, వైశ్యుఁడు.

వార్తావ్యతికరము సం. వి. అ. పుం. సామాన్యవదంతి, అందఱు చెప్పుకొనుట.

వార్తాహరుఁడు సం. వి. అ. పుం. = వార్తావహుఁడు.

వార్తిక సం. వి. ఆ. స్త్రీ. పక్షి విశేషము, మీలవల్లంకి పిట్ట.

వార్తికకారుఁడు సం. వి. అ. పుం. కాత్యాయనుఁడు, పాణిని సూత్రములకు వార్తికము రచించిన ముని.

వార్తికము సం. విశే. (అ. ఈ. అ.) 1. వార్తకు సంబంధించినది, వృత్తాంత సంబంధమైనది. 2. వార్తను దీసికొని వచ్చునది. 3. వివరించునది, టిప్పణ రూపమైనది.

న. ఉక్తానుక్తదురుక్తార్థవ్యక్తికారి.

సూత్రముల యందుఁ జెప్పఁబడిన యర్థమును వివరించునదియు ననుక్తమగు దానిని చెప్పునదియు, దురుక్తము (భిన్నముగాఁ జెప్పఁబడిన దానిని) సరిగాఁ జెప్పునదియునగు సూత్ర ప్రాయమైన గ్రంథము.

వార్తికుఁడు సం. వి. అ. పుం. 1. సందేశ హరుఁడు, దూత 2. కృషివలన వాణిజ్యమువలన జీవించువాఁడు, వైశ్యుఁడు.

వార్త్రఘ్నుఁడు సం వి. అ. పుం. ఇంద్రపుత్రుఁడు, అర్జునుఁడు.

వార్ధము సం. వి. అ. పుం. మేఘము, జలదము.

వార్ధరము సం. వి. అ. న. 1. నీరు. 2. పట్టు. 3. వాక్కు, మాట. 4. గురివెందగింజ. 5. గుఱ్ఱము మెడమీఁది సుడి. 6. దక్షిణావర్త శంఖము. (మే. ని.)

వార్ధకము సం. వి. అ. న. 1. ముదిమి, వృద్ధత, 2. ముదిమి వలనఁ గలిగిన యశక్తి. 3. వృద్ధ సమూహము. 4. వృద్ధునిపని.

వార్ధక్యము నం. వి. అ. న. 1. ముదిమి. 2. ముదిమి వలనఁ గలిగిన యశక్తి.

వార్ధి నం. వి. ఇ. పుం. సముద్రము.

వార్ధిభవము నం. వి. అ. న. సాముద్రము, సముద్రపు టుప్పు.

వార్ధుషి నం. వి. ఇ. న్. పుం. వడ్డి వలన జీవించు వాఁడు, అన్యాయమైన వడ్డి కప్పిచ్చువాఁడు.

వార్ధుషికుఁడు నం. వి. అ. పుం. = వార్ధుషి.

వార్ధుష్యము నం. వి. అ. న. వృద్ధికై (వడ్డికై) అప్పిచ్చుట, అన్యాయమైన వడ్డి.

వార్ధ్రి నం. వి. ఆ. స్త్రీ. వాఁలు, తోలు పట్టె.

వార్ధ్రిము నం. వి. అ. న. = వార్ధ్రి.

వార్ధ్రీణసము నం. వి. అ. పుం. 1. ఖడ్గ మృగము. 2. పొడువైన చెవులుగల యడవి మేక.

వార్పు(రుపు) వి. (√ వారుచు².) 1. అన్న రసము. గంజి.

సీ. ... వఱలు నన్నరసంబు వార్పు గంజి, యనఁ గాను ... ఆం. భా. 2. 25.

2. ఆచమనము.

సీ. .... ఆచమనీయాఖ్య యలరు వార్పనఁగను... ఆం. భా. 2. 178.

3. (గంజి) వడియఁ చేయుట.

సీ. పని వంటవార్పుల బాధలించుక లేక తీరిన మంచి సంసార మొదవె .... హంస. 4. 146.

సీ. నిలనీని వంట వార్పులు వత్తమామల పోరును లేని కాపురము గలిగె ... శుక. 3. 600.

వార్భటము నం. వి. అ. పుం. మొసలి.

వార్మణము నం. వి. అ. న. కవచధారుల సమూహము, మైమఱువులు తొడిగిన యోధుల గుంపు.

వార్ముక్కు(చము) నం. వి. చ్. పుం. మేఘము, మబ్బు.

వార్యము నం. విశే. (అ. ఆ. అ.) 1. నివారింపఁ దగినది, అడ్డగింపఁదగినది. 2. వరింపఁ దగినది, కోరఁదగినది.

వార్యోఘము నం. వి. అ. పుం. జేలగ.

వార్వణ నం. వి. ఆ. స్త్రీ. మఱికావిరేసము, ఒకజాతి యీఁగ.

వార్వపుటగ్గి వి. (వార్వము + అగ్గి) బడబాగ్ని.

క. అగడితలోఁ గెందామర, మొగడలు గనుపట్టెఁ జాల మూఁకై చూడన్, దగి మున్నీటం దేలుచు, బెగడని వార్వంపుటగ్గిపిల్లలు వోలెన్. యయా. 1. 80.

గీ. ఆరయఁ దీవంచవార్వంపు టగ్గిపట్ల, నడుమ నడరొందు నాఁడెంపుఁ బుడమిఱేఁడు, లెల్లఁ గదలింపలేని యువ్విల్లు దునిమె, నిప్పుడితని మగతనం బెన్నఁదరమె. అ. రా. బాల. 184.

(వార్వపుటగ్గి పట్టులు = సముద్రములు.)

వార్వము వి. వారువము.

గీ. వఱలు నేనిక తిండి వార్వమును దొలుత, గాఁగఁ దానెక్కి ... కళా. 3. 62.

జ : వార్వపుటగ్గి.

వార్షము నం. విశే. (అ. ఈ. అ.) 1. వర్షసంబంధి, వర్షాకాల సంబంధమైనది. 2. సంవత్సరమందైనది, ప్రతిసంవత్సరము వచ్చునది.

వార్షికము నం. విశే. (అ. ఈ. అ.) 1. వర్షముల సంబంధమైనది, వర్షాకాలసంబంధి. 2. ప్రతిసంవత్సరము వచ్చునది. 3. సంవత్సరమునకు వచ్చునది, ఏడాదికి సరిపోవునది.

వి. అ. న. ఒకానొక మందుదినుసు చెట్టు.

వార్షిల నం. వి. ఆ. స్త్రీ. వర్షోపలము, వడగల్లు.

వార్షుకము నం. విశే. (అ. ఈ. అ.) వర్షించునది, వర్షించు మేఘము.

మ. ... లవణాబ్ధి న్నీరము న్గ్రోలి వార్షుకము ల్దియ్యనినీరముల్ గురియునే చోద్యంబుగా కెయ్యెడన్ .... దశా. 1. 88.

వార్ష్ణేయుఁడు నం. వి. అ. పుం. 1. వృష్ణి సంతతి వాఁడు. 2. కృష్ణుఁడు. 3. నలుని సారథి.

వాఁలంటువిల్లు వి. (వాఁలు + అంటు + విల్లు) రాళ్ళ పనివాండ్ర వాఁలుకట్టిన పెద్దవింటికోల. (శ. ర.)

వాఁలు వి. (త. వార్.) సన్నగాఁ గోసినతోలు.

సీ. ... హారంబు బరు వని యలయు లతాతన్వి వాఁలుల నెట్టికై వడిధరించు .... చిత్రభా. 3. 111.

వ. ... కురు వేరువాఁలులును తమ్మితూండ్ల ప్రక్కల పల్లంబులును గల పచ్చ తెక్కల హంసమాయి నెక్కి ... సానందో. 5. 136.

ఆ: వాఱంటువిల్లు, వాఱుకోల. చంద్రా. 2. 38.

వాఱుకోల వి. (వాయి+కోల) కఱ, కొరడా.

వ. ... గిలుకలుగదల్చి తగు వాఱుకోలలువైచిన వీథి వీథుల జగన్మోహనంబుగా నటించు నావా నంబుల మోహరంబులుచూచుచు. కుచేల. 2.10.

వాఱెన వి. 1. వేఁట కుపయోగించు సాధనము.

ఆ. ఉరులుజిగురు గండెదెరలును బోనులు, వాఱు వాఱెనలును వసులు గసులు, మిళ్లవలలు పేట్లు గోళ్లు దీవంబులు, నాదిగాఁగఁ దెచ్చి రాటవికులు. పి. శకుం. 1. 116.

2. ఒకవిధమైన పగ్గము, బలమైన త్రాడు.

ద్వి. ఘోరువద్రమోకులు గోరెవాఱెనలు, గోరె యనుచు వింత గూడబెట్టుచును ... పండితా. దీక్షా. 40. పు.

సీ. ... జలజనాభుండు కోదండ చతురుఁడగుచు, గుఱ్ఱములతోడ సారథిఁ గూలనేసి, వాఱెనయుఁ జక్రరక్షకద్వయముఁ ద్రుంచి, కల్లువిల్లలుచేసి వెగ్గలమునవ్వె. ఉ. హరి. 3. 99.

ఉ. పగ్గపుం, ద్రాడును మోకువాఱెనయుఁ దాలిచి ముందఱ వెన్కఁజుంగు ద్రేలాడఁగ. శేష. 4. ఆ.

వాఱెనపీఁట వి. (√ వాఱెన) ఏఁడికోలకును కాఁడికిని నడుమ చేరికగానుండు కొయ్య. (శ. ర.)

వాల నం. వి. అ. స్త్రీ. 1. కొబ్బెరచెట్టు. 2. పసుపు. (వ్యు. వి.). 3. మల్లెతీఁగ. 4. త్రుటికాలము.

వాలంపఱ వి. (వాలు+అమ్ము+పఱ) బాణసమూహము.

క. కాలింగుని కరిఘటలం, గ్రాలి కలము దూల నడచు ఘనపవనమున, ట్లాలంబున వాలంపఱఁ, దూలించిరి దోర్విలాసదుర్దము లగుచున్. హరి. ఉ. 3. 123.

వాలకతనము వి. (వాలకము+తనము) మోసము.

గీ. వాలకతనంబుమాని నిశ్శ్యాకులగతి, కోకిలా యేకడల నీడుకాకలీవి, రావమలరంగ నీఖోజ రాజసహజ, వినయ మెనయంగఁ గొల్చుమీ వేడు కలర. ఇందు. 4. 69.

వాలకము వి. 1. వేషము.

సీ. ... ఒకవేళ మాఱువాలకముతోనని సహాయం బుగాఁ బురశోధనం బొనర్చు ... కువల. 1. 98.

గీ. ... వేషమగు వాలకమ్మునాఁగ, వేన మన. ఆం. భా. 2. 149.

ఉ. ప్రాజ్ఞుఁడు తజ్జ్ఞుఁడుత్తముఁడు పావనమూర్తి మరుత్సుతుండు సర్వజ్ఞుఁడుగానిచోఁ దపసివాలకముల్ విలునమ్ము లున్న వంచజ్ఞత నమ్మకున్న పవనాత్మజు నమ్మఁగఁ బల్కి మమ్ము మాప్రజ్ఞ లెఱింగి సత్యమృదుభాషల సంధి ఘటింపనేర్చునే. సమీర. 3. 8.

వ. ... ఇబ్బాలకులు మనవాలకపు సొమ్ములందు నేమేనియు నపహరించుటకు నట్టాడుచున్న వారు ... ప్రభా. 1. 107.

2. మోసము.

చ. శుకుఁడను దూత పంక్తిముఖచోదితుఁడై చను దెంచి కీశసైనికనికరంబుపెంపు ధరణీవరు తెంపును జూడవాని వాలకమొకవీర వానర లలాముఁడు కన్గొని పట్టితెచ్చి కామకయిడ రాఘవుండు కృపనూల్కొనఁగా విడిపించి పంచి నన్. రామా. 7. 162.

జ: వాలకతనము.

వాలఖిల్యుఁడు నం. వి. అ. పుం. = బాలఖిల్యుఁడు, ఒకావౌక ఋషి.

వాలధి నం. వి. ఇ. పుం. ఏనుఁగు, గుఱ్ఱము మొదలగు వాని తోఁక. (శ. ర.)

వాలపాశ్య నం. వి. ఆ. స్త్రీ. జడబిళ్ల, పారితథ్య. (శ. ర.)

వాలము వి. (నం. వ్యాలః) బెబ్బులి, వ్యాఘ్రము.

క. వాలమ్ముల దంష్ట్రాకర, వాలమ్ముల నెత్తి పెలసి వాలమ్ముల పెంజాలమ్ములఁ దగిలిన కిటి, జాలమ్ముల దూఁటె నింద్రజాలమ్మనఁగన్. సారంగ. 1. 102.

వాలము నం. అ. పుం. 1. ఆచ్ఛాదనము. 2. జుట్టు. 3. గుఱ్ఱము, ఏనుఁగు మున్నగువాని తోఁక వెండ్రుకలు. 4. తోఁక. 5. అయిదేండ్లఁ యీడుగల ఏనుఁగుగున్న. 6. గుఱ్ఱపుపిల్ల. 7. మత్స్యవిశేషము.

వాలయించే = వాలాయించే స. క్రి. నిర్బంధించు.

క. ... ఏవారికి నిన్నువాలయింపఁగ వేలా .... భోజ. 5. 352.

వాలయిగుడు వి. (వాలు + అయిగుడు) వాలిఁడి క్రోఁతి, తోకలేని క్రోఁతి. (శ. ర.)

వాలహస్తము సం. వి. అ. పుం. 1. వెండ్రుకలు గల తోఁక. 2. వెండ్రుకల సమూహము. (శ. ర.)

వాలాయము వి. 1. నిర్బంధము, నిరోధము.

శా. త్రైలోక్యంబు భుజాప్రతాపమున నిర్వక్రంబుగా నేలుచున్, హేలాహుంకృతిఁ గామగ త్రి నగరీవ్యాద్యప్రచారంబులన్, వాలాయమ్మున మమ్మ వెట్టిగొనుచున్ వర్తింపుచున్నారు మీ, రాలస్యం బొనరించినన్ బ్రతుకశక్యం బెట్లు మాబోంట్లకున్. భీమ. 4. 119.

శా. రావై రాగ్యముఁబూని నీవు కడునిర్దాక్షిణ్యచిత్తంబునన్, రావై తేజీవిగాని యిందులకు హోరాహోరిగాఁబోరియే, లా వాలాయము సేయఁగా బ్రతుకు నీవాచారమంతుండవై ... మను. 3. 94.

2. ఎల్లప్పుడు.

శా. ... కేళిం దేలఁగ నేను దుంబురుఁడు సంగీతప్రసంగంబులన్, వాలాయంబుఁ గరంగఁ జేయుదుము దేవద్వేషి నుర్వీశ్వరా. భాగ. 7. 102.

విశే. 1. అనివార్యము.

శా. పౌలస్త్యాన్వయ చంద్రశూరులకు సౌభ్రాత్రంబు బాంధవ్యమున్, వాలాయం బన వచ్చునే ... ఉ. రా. 2. 227.

సీ. ... సుతులు పుట్టిరయేని సుతులకు మృత్యువు వాలాయమై వెంట వచ్చెనేని, బ్రహ్మచేతను వీఁడు పాటేమియును లేక యుండునే నదుపాయ మొకటి లేదె ... భాగ. 10 పూ. 38.

2. అనుకూలము.

క. ఆలు పతిసౌఖ్యములకిల, వాలాయంబైన దాని యాలిన వచ్చున్, ఆలాగునఁ గాకుండినఁ, గాలుని పెనుదూత కదర కదియఁగ వేమా. వేమ. 2. భా. 209.

3. నిరంతరము.

సీ. .... ఆ వేలుపు చేలికఁ బుట్టి రావేను చేతు, లవెడల్పు వేల వాలాయంబుగాఁ గన వూడ్చ యల్కి భజించుచున్న జనుల, చేతఁ బూజలు గొను బూతనా బూతవారి భర్త .... పాండు. 5. 67.

4. యథావిధి, విధివిహితము.

సీ. వత్సరార్ధమునందు వాలాయముగఁ జేసి రన్నసంప్రాశనం బర్భకునకు .... కాశీ. 4. 13.

5. అవశ్యము, తప్పక.

క. వేలం బాతిన నన్యుల, పాలవు ధవమొండె ముచ్చ పాలవు ధరణీ, పాలునిపాలవుఁ గావున, వాలాయముఁ గుడువ విడువ వలయు న్ధవమున్. విక్ర. 2. 178.

క. ఏ యెడ నవదలమొఱ వా, లాయము విన వలయు దుర్బలప్యబలం రా, జా యన విన వే ధరణీ, వాయకులకు నార్తరక్షణంబులె క్రతువుల్. మనుచ. 4. 74.

క. దూలాలు చెంకినుండిన, వాలాయము చేటు వచ్చు వసుమతిలోనన్, లోలాక్షి విడిచిపెట్టిన, మేలిమిగా బ్రతుకవచ్చు మేదిని వేమా. వేమన. 3. భా. 247.

జ : వాలాయించు.

వాలాయించే అ. క్రి. అభినివేశమూను, పట్టు పట్టు

శా. ... వాలాయించి యొనర్తురా జనులు దేవబ్రాహ్మణారాధనల్ ... విక్ర. 2. 145.

క. వాలాయించి వనమ్మల, నేలమ్మ తపంబు సేయ నిభకుంభకుచా ... వీర. 2 223.

స. క్రి. = వాలయించే (√ వాలాయము.) నిర్బంధపఱచు.

క. వాలుంగంటి నిలువుమని, వాలాయింపంగ నేఁగ వలయు ననుచు న, వ్వాలు మగఁడు మెఱుఁగారెడు, వాలుసహాయముగ మగిడి వచ్చెం బురికిన్. ద్వా. 4. 284.

వ. ... నీవు ప్రియంబుగూర్చి రమ్మని వాలాయించెదు మదీయప్రకారంబు వినుము ... ధనాభి 2. 72.

వ. .... వాలాయించి యడిగినప్పు డియ్యకొని యిప్పుడిటుచేత నా భాగ్యంబ కాక మీ రేమి సేయుదురు ... భోజరా. 7. 94.

వాలారు (వాలు+ఆరు.) విశే. 1. దీర్ఘమయినది.
సీ. తానిఁ గైవ్రాలినతమ్మి రేకులభంగి వాలారుఁ
జూపులు మ్రాలుదేర ... విక్ర. 7. 102.
శా. ... వాలారుం గన్నుల మీఁదు చూచుతఱి ...
ఆము. 5. 11.
మ. ... అంభోజాక్షి వాలారు జూపులఁ దేలిం
చుచుఁ బల్కు ... దశా. 2. 364.
2. మనోహరము, ఇంపైనది.
మ. తెరసె న్నేమన నిగిడ్చినట్లు వళు లుబ్బెన్నుదర్ప
లాంగంబు లంకురములూన్పె రదంబు
లంఘ్రుల వడంకు ల్దీఱె వాలారులై, కరజంబు
ల్సిగిరించె ... పారి. 5. 46.
సీ. జలజసంహృతిశీకగాఁ జనుదెంచు రయమునఁ
దొరఁగిన చెమట బిందువు లనంగ, గహ్వరస్థలి
విత్తఁగాఁ దెచ్చి నెఱపిన వాలారుఁజలివిత్తనా
లనంగ, లలి మించు శారదలక్ష్మిఁ బాఱఁగఁ
ద్రోలి లిఖయించు వరజయలిపు లనంగ ...
చంద్రా. 4. 55.
3. వాఁడియైనది.
సీ. వలరాజు పాటించు వాలారుటమ్ములు గామినీ
రూపంబుఁ గాంచె నొక్క .... భా. రా. అర.
2. 86.
మ. మరువాలారుశరంబులం దొరఁగు కమ్మం
దేనెతోఁ గూడి ... నైష. 2. 99.
శా. వాలారుంగొనగోళ్ల నీ వలసత న్వాయించుచో
నాటకు, న్నేశంబై నవిపంచి నిన్న మొదలు న్నీ
వంటమిం జేసి యా, యాలాపంబె యవేళఁ
బల్కెడు ... మనుచ. 3. 57.
అ. క్రి. 1. ఒప్పు.
అసంబాధ – వాలాయంబున్ సత్కవిజనములు
వాక్రువ్వన్. వాలారున్ గోవిందవరదధ్రువ
వాత్సల్యా, కాళిందీప్రాణేశమత నసగగ
ప్రాప్తిన్, జాలాభాస్వద్విక్రమమునమ వసం
బాధల్. అప్పక. 4. 221.
2. ఉపశమిల్లు, క్షీణించు.
గీ. దప్పి దీఱంగ మధురకాండంబుఁ ద్రోలి, కడుపు
నిండంగఁ దూఁడుఁ దీఁగలు భుజించి, యెండ
వాలారు నందాకఁ నిండు కొలని, తీరమున
మఱ్ఱినీడ నిద్రించెనతఁడు. శివరా. 3. 27.

క. పలిక సింగవ యచ్చో, సోలుచు విరహానలాప్తి
స్రుక్కి వగచుచున్, జాలింబొందుచు నేడ్చుచు,
వాలారుచు నింక నేటి వల పనుకొనుచున్ ...
చంద్ర. 2. 85.

వాలార్చు స. క్రి. (√వాలారు.) 1. కత్తులు జళి
పించు.
సీ. హరిరాజ సమమధ్య లంకించి వాలార్పఁ గరి
కుంభకుచలు పరాకుఁ దెల్ప ... వీర. 1. 126.
2. పరీక్షించు.
ద్వి. వడిగొని దగ్గరి వాలార్చి చూచి ... బస. పు.
5. 559. పం.

వాలి నం. వి. ఇ. పుం. న్. పుం. సుగ్రీవునియన్న,
అంగదుని తండ్రి.

వాలించు నం. క్రి. (√వాలు). 1. వాలఁజేయు, నేలఁ
గూల్చు, ఖండించు.
మ. అరుదారం బరగండభైరవుఁడు వీరాకారుఁడై
వైరి భూవరుఁ దుండించి ఘృతాచికిం బ్రియు
నిగా వాలించు ... కావ్యా. 2. 113.
సీ. కరము వాదిడు మామయురము వాలించు
మొక్కరము వారని మేలికరము వాఁడ ....
ప్రబంధ. 1. 217.
2. తర్జించు.
క. వ్రాలిన చెల్లాచెదరై, నేలం దిల లొలికెనంత
నివ్వెఱఁగున న,న్నీలాలక చూచునెడన్, వాలిం
పక పతికిఁ బ్రాణవల్లభుఁడనియెన్. వేం. పంచ.
2. 104.
వి. నేలఁ గూల్చుట.
పీ. తలతలతల మంచుఁ దలమించు వలిమించు
వాలించు వలిప పావడలు గట్టి ... రా. వి.
3. 117.
(ఇట సౌమ్యద్యోతకము.)

వాలిఁడి వి. (వాలు+ఇఁడి) తోఁక లేని కోతి.
విశే. తోఁకలేనిది. (శ. ర.)

వాలిక విశే. (√వాలు). 1. దీర్ఘము, పొడుగు.
మ. ప్రకటస్నేహ మెలర్ప నాతనిఁ బయిం బద్మావతీ
కాంత వా,లిక క్రొవ్వాఁడిమెఱుంగుఁ జూపులని
ఫాలిం జెంగు ఫాలించుచున్. విక్ర. 8. 24.

క. పనిపూని కాశికింజని, వనరుహలోచనుఁడు వెడఁద వాలికకమ్మల్, తనకుఁగల ఫలము గనియెం, బనివడి తద్విభవలక్ష్మిఁ బరికించు నెడన్ ... కాశీ. 6. 70.

క. వాలికలై విరిదమ్ముల, యేలికలై భావభవుని యెలదూపులకుం, బోలికలై యుత్పలికల, మాలికలై యలరెఁ దాఁకె మఱి నృపుచూపుల్. పి. శకుం. 2. 88.

2. వాఁడియైనది.

సీ. వెడఁద యమ్మున నేసి వెండియు మూఁడు వాలిక యమ్ముల నొడలఁ గీలించి ... భార. భీష్మ. 1. 272.

ఉ. వాలిక దొడ్డనారసము వజ్రము శైలముదాఁకు నాకృతిన్, ఫాలము మీఁదఁ దాఁకిన(న్) ... భార. ద్రోణ. 1. 358.

సీ. ప్రణతుల కాయువుల్ వ్రాయు తూలికనాఁగ వాలికతూ పొక్కకేల నమర ... వాల్మీకి. 3. 150.

వాలికనడ వి. (వాలిక + నడ) అశ్వగతి విశేషము.

వ ఇట్లిచ్చి యనిపి పోఁడియము జంగనడయు వాలిక నడయునుం గలుగు వారువంబు వదలించి వాగె వదలి జిరాగవగనం గదలించి తోలిన ... ద్వా. 8. 71.

వాలు అ. క్రి. 1. విజృంభించు.

ఉ. వాలి యతండు బాహువిభవం బలరించినఁ బేర్చి రౌద్రతం, గూలు గజంబులుం గెడయు గుఱ్ఱపు తండము ... భార. శల్య. 1. 155.

చ. ... దేవ నీవలన వరంబు లిట్లుగొని వాలిన దైత్యుఁడు మమ్ము నింక నే, క్రొలఁదుల సైఁచునే ... హరి. పూ. 4. 22,

సీ. ... తిమిరారి దోఁచిన దీనత పెంపునఁ దెమలిన చీకటిగము లనంగ,

గీ. వాలి చరియించుఁ బురి మదవారణములు, దారుణాహవాంభోనిధితారణములు ... విక్ర. 1. 85.

2. అతిశయించు.

ఉ. ... వారిఁ జెప్పఁగా వలసె వాలిన దుఃఖము దాల్మిఁ గ్రాఁచివన్ ... భార. శాం. 1. 117.

చ. ... మల్లి దేవఁ డచ్చెరు వగుచున్న పొత్తపియ చెన్నగు వీడుగ వాలి పాకవాఁ, టిరువదియొక్క వేయిఁ జననేలుచు ... ఆ. పా. ప. ప. 8.

ద్వి. వాలిన తేజమ్ము వమ్ముగా జేసి, యేలయో దీనోక్తు లిట్లాడ నీకు .... రం. రా. అయో. 99. పొ. 31. పం.

క. ఈలీల దుర మొనర్పఁగ, వాలినదర్పమున బభ్రువాహనధరణీపాలుండు తేరు గదియం, దోలించి సురేంద్రతనయుతో నిట్లనియెన్. జై. భా. 5. 178.

3. (పక్షి) కాలూను, క్రిందికి దిగు.

గీ. ఈగ వాలిన నందంద యెలుఁగు లొసఁగు, వట్టి నకినెల మంచములు ... మనుచ. 6. 3.

సీ. ఇది మింటఁ బఱచు పక్షీంద్రుఁ జూపిన నీడబడి వాలునందాకఁ బఱవఁజాలు... మనుచ. 4. 31.

4 ఒఱఁగు, కూలు.

వ్యవ. మామిడికొమ్మ యింటిమీఁదికి వాలినది.

సీ. సురపథం బొకవేళ సోలి వాలినఁ గాని క్షితిరాఁ గదియై యఱచేతనొడ్డు ... ఘటికాచల. 1. 50.

5. ప్రసిద్ధికెక్కు.

చ. అరుదగు చున్న జన్మసమయగ్రహయోగబలంబు పెంపునన్, వరరుచియై దిగంతములవాలుఁ జతుర్దశ సంఖ్య విద్యలన్ ...విక్ర. 1. 172.

క. ఫాలాక్షుని చాపము బా, హాలఘుసత్త్వమున విఱిచితని జను లన్నం, బోలమహేంద్రాద్రిని విని, వాలిన నీలావు చూడవచ్చితి నిటకున్. భా. రా. బాల. 726.

సీ. హరిహరాబ్జజుల ముగ్గురఁ దనూజులఁ జేసి వాలిన యది పతివ్రతయ కాదె ... భోజరా. 6. 197.

ద్వి. నీలావు లావుగా నిఖిలలోకముల, వాలుదు వెందు దుర్వారుఁడ వీవు ... రం. రా. యు. 539. పొ. 2. పం.

6. ఆసక్తమగు.

క. భాగ్యమనై యిహపర పరిభోగ్యార్థమనై యగణ్యపుణ్యమనై వైరాగ్యజ్ఞానోన్నతులగు, యోగ్యతములపాల వాలియుండుదుఁ జైమి. పాండు. 4. 108.

7. ప్రకాశించు.

చ. ... బాహుబలార్జితశత్రుమండలో, జ్వలధన వంతులై మహిమ వాలుదు రప్పురిరాజ సత్త ముల్ ... భా. రా. బాల. 31.

చ. తల గడుగంగ మర్దనము ధౌతపటావరణంబు సంస్కృతో, జ్వలకలమాన్నభోజనము చందన చర్చ ప్రసూనదామకం,బును కపురం పువీడ్యమును భూషణపంక్తులు కల్గి నిచ్చలున్, బులుగడుగంగబడ్డ నునుముత్యము బోలుచు వాలుచుం బురిన్. పాండు. 3. 9.

సీ. .... గీ. కాక భూపాలుచే వాలు కలకువాలు, కరివ శితకోటిశతకోటిగాఁ దలంచె, నేమొ ... దశా. 1. 115.

8. వ్రేలు.

సీ. ప్రాయమింకిన వాలుపాలిండ్ల వెలయాండ్రు పడుపు పుట్టక మూలఁ బడి కృశింప ... వేం. పంచ. 4. 220.

క. లోలయగులోలలోచన, వాలుంజనుదోయిఁ గేల వడిఁ బట్టుక ను,య్యాలో జంపాలోయని, వ్రేలుం గృష్ణుండు పఖులు వికవికనవ్వన్. దశా. 8. 195.

9. ప్రవేశించు.

క. ఇప్పుడు, వానలు వెలిసెను శరత్తు వాలఁగఁ జొచ్చెన్ ... భా. రా. కిష్కిం. 485.

("శరర్తు" అని ముద్రిపా.)

10. పడు.

ద్వి. రాక్షసుండవు గాక రాజవానీవు, వాలు వైరులమీఁద వాలునీవాలు, వాఁగంటులం ద్రుంప వాలె యీవాలు ... ద్వి. హరిశ్చ. ఉ. 2484 పం.

న. క్రి. వహించు.

ద్వి. వాలియు నేనును వడినొక్కవంక, వాలితి మొకవంక వాలినవారు, సురగరుడోరగాసుర సిద్ధసాధ్య, వరు లందఱును క్షీరవారిధిఁ దరువ. రం. రా. కిష్కిం. 203. పొ. 23. పం.

వి. (సం. వాలః.) 1. కత్తి.

క. వాలుపయి నడచునట్లు, బ్యాలిక ... భార. ఆది. 2. 156.

క. పలకయు వాలును గొని ఈ,క్కలు గల పెఁను బాముపగిదిఁ గవిసిన ... భార. భీష్మ. 2.191.

సీ. ... శశికాంతి చెంగావి దళమలంచినకేల స్వర్ణ త్సరువు వాఁడివాలు మెరయ ... ఆము. 2. 75.

2. తీక్ష్ణత.

సీ. మార్పెట్ట నోపని మ్రాఁకులేర్చుట యెంత వా లగునవి వనవహ్ని నవ్వు ... కం. పం. 10. 526.

గీ. ఏదివినుజాలు కనువాలు నిట్టికేలు, నేది తోల్పిర మెడచార యెముకకోర, యేది నెలకూన పామేన నిడిన చాన,యితఁడు జేజేల దొరయని యెటుల నందు. చెన్న. 3. 53.

3. ఏటవాలుచోటు.

క. కైవాలు పండుపంటల, కైవాలు మెకమ్ము లామికై వాలుటచో, నీవాలున నీవాలున. నీవా లున నీప్రశస్తి నెఱపఁగవలయున్. ప్రబంధ. 169.

4. ప్రవాహము.

వ. పూఁదేనియ కాలువ వాళ్లసుళ్లంబడి వడి వడిం దిరుగు మరునికెంపు బొంగరంబులుం బోని మెటఁదామర మొగడలును ... యయా. 4. 13.

5. తడవ, తూరి, పర్యాయము.

చ. ... బలాఢ్యులు రాత్రిచారు లె,య్యెడఁ దగ దీరసంబు ఒలహీనులకున్ మనబోటి వారికిన్...

క. ఈ వాలువచ్చి శేవం, జావం,గానున్న వారిఁ జంపెద రహితుల్, దేవా సంధియనూన శు,భా వహా మొనరింపు మస్మదా దేశమునన్. వేం. పంచ. 3. 18.

క. ఆలమ్ముల వాలమ్ములు, గీలమ్ములఁ గప్పి నసురఁ గినిసి యొకఁడు క్రొ,వ్వాలున నొక వాలునఁ గర, ఖేలనమునఁ గేలుఁ గాలుఁ గీ లెడలించెన్. లక్ష్మీ. వి 2. 81.

6. దైర్ఘ్యము, పొడుగు. (శ. ర.)

విణ. 1. దీర్ఘము.

సీ. వాలుగాఁ గై వ్రాలువేలుపు పూబంతిచాలు మేలైన వాసనలు గుప్ప ... రామా. 1. 122.

సీ. సొగసువాలు మెఱుంగుచూపు లాశావీథి కలఁ
గల్వ విరిమేలుక ట్లమర్ప ... ఉ. రా. 2.124.

సీ. ... ఎడఁదకాఁపురపుఁ బుత్తడి బొమ్మనిడు
వాలుకన్నులా యీ వాలుగన్ను లరయ ...
దశా, 1. 164.

2. అధికము.

ఉ. వాలుమగంటిమిన్ దనుజవల్లభుఁ డల్క
వహించి యెవ్వఁడో, శైలమునన్ గుణస్వనము
సల్పెను బాపురె వంటయింటఁ గుం, దేలిది
చొచ్చె రక్తములు తీవ్రతఁ గ్రోలఁగఁ గగ్గె
నంచు ను,త్తాలశరాసనాంచిత గదాతురి కాసి
ముఖాయుధాధ్యుఁడై. రుక్మా. 5. 20.

3. క్రూరము.

ఆ. .... వాల్మృగములఘోరవన మని వగవక,
మఱచి యుండి రేమి మాడ్కి యొక్కొ ...
భార. ఆది. 6. 178.

ద్వి. ముదమొప్ప రాజ్యాంగములు పరీక్షింతె, వద
లక నిర్జింతె వాలుశాత్రవుల ... రం. రా.
బాల. 53. పా. 22. పం.

సీ ... గీ. ... వాలువైరులఁ జెండాడు వాలు
వాని...పద్మనాభుని వీక్షించెఁ బద్మ యపుడు....
దశా. 2. 257.

ఉ. ద్వైతవనంబునట్టి సుఖవాసము గోవులకెందు
లేదు ధా,త్రీతలనాథ యిప్పుడు ప్రదీప్తములై
సతతంబుఁ జేర్చి గో,వ్రాత భయంకరంబులగు
వాలు మృగంబులు సంచరించు మీ,కా తెఱఁ
గెల్లఁ జెప్పుటకునై యిటవచ్చితి నేను జెచ్చెరన్.
భార. అర. 5. 360.

4. మనోజ్ఞము.

గీ. గొప్పకన్నులు నిడువాలుఁ గురులఁ జెలఁగు,
కొను ... నీలా. 1. 88.

గీ. చూడ వేటికి నిడువాలు సోఁగమీల, సూడు
పట్టంగఁ జాలెడు చూపుఁ గొనల ... నైష.
8. 50.

వ. సోమ సూర్యాత్మకంబులగు వెడందనిడువాలు
టెబ్బ సెరలకన్నులం గెందమ్మిఱేఁకుల వెద
చల్లువాని ... ఆము. 6. 98.

క. వారిద్దఱవాలమ్ముల, బారిం బడి యర్జునునకు
బ్రదుకవశమె ... భార. ఉద్యో. 4. 191.

ఆ. అట్టియెడ శిఖండి యాపగాసుతుమీఁద, వాలు
టమ్ము లేయ వాని నేయ ... భార. భీష్మ.
3. 379.

చ. కులిశసముజ్జ్వలద్విశిఖకోటులమాలిశరాళిఁ ద్రుంచి
త,జ్జలదనిభాంగమున్ గదియ శార్ఙ్గి మెఱుంగులఁ
బోలువాలుఁ దూ,పులు నిగుడింపఁగా నవియుఁ
బోయి తదీయ శరీర రక్తమున్, బలువిడిఁ
గ్రోలెమున్న మృత పావము సేయు సురౌఘముం
బలెన్. ఉ. రా. 2. 73.

6. మృదువు.

(తారాది కామినులు.)

ద్వి. వాలిగూలినమాట వజ్రమైతమదు, వాలు
గుండెలునాఁట వసుధపైఁ గూలి ...
రం. రా. కిష్కిం. 214. పా. 12. పం.

జాబిలినవ్వువాలు = చంద్రహాసము. అచ్చ.రా.సుం.
34.

జ : వాలంపఱ, వాలఱుగుడు, వాలారు, వాలార్చు,
వాలించు, వాలిండి, వాలిక, వాలికనడ, వాలుఁ
గంటి, వాలుఁగన్ను, వాలుకొంగ, వాలుగడుపు,
వాలుచు, వాలుచుక్క, వాలుచూపు, వాలుపు,
వాలుప్రొద్దు, వాలుమగఁడు, వాలుమీను, వాలు
మెకము, వాలురమ్ము.

వాలుఁగ(ల్గ)ంటి వి (వాలు + కన్ను.) 1. దీర్ఘము
లైన కన్నులుగల యాఁడుది.

సీ. ... నాటితప్పునకు నీనవబోండ్లతో నాకు వర
పుడై యున్న దీ వాలుఁగంటి ... యయా.
4. 57.

శా. వాలుంగంటికి నింటియాతఁడు మనోవాంఛా
ప్రదానక్రియా, హేలాలోలుఁడు .... హరిశ్చ.
3. 164.

ద్వి. రాక్షసుండవుగాక రాజవానీవు, వాలు వైరుల
మీఁద వాలునీవాలు, వాలుఁగంటులఁ ద్రుంప
వాలెయీవాలు ... ద్వి. హరిశ్చ. ఉత్త. 2484.

ఉ. వింటగుణంబుఁ గూర్చి రఘువీరుఁడు పంటవలంతి
నన్నవా,ల్గంటిఁ బరిగ్రహించు క్రియ.
చంపూరా. 3. 109.

మ. ... అ, వలఁపుంగ్రొపుదీవి యామగువ యా
వాల్గంటి నికేతగున్ ... నీలా. 2. 28.

2. భార్య.

ఉ. ఇంటికిఁ దెచ్చి యోగి పరమేశునకున్ వణిజుండు తాను వాల్గంటియు భక్తియున్భయము గౌరవమున్వినయంబు నాత్మలో, నంటికొనన్ ... హర. 2. 89.

వాలుఁగ(ల్గ)న్ను వి. (వాలు+కన్ను) సోగకన్ను.
సీ. ...దీర్ఘలోచనములు వాలుఁగన్నులనంగ వఱలుచుండు ... అం. భా. 3. 60.
సీ. ... అసమాన నీలోత్పల సమానరుచులొంది కలికిసోయగపు వాల్గన్నులలర ... ఉ. రా. 1. 254.

వాలుక సం. వి. ఆ. స్త్రీ 1. ఇసుక. 2. చూర్ణము, పొడి. 3. కర్పూరము. 4. ఒకజాతి దోస, నూఁగుదోస. (వృ. వి.) 5. (వైద్య.) యంత్రభేదము. 6. కాలజ్ఞానమున కుపయోగించు యంత్రవిశేషము, వాలుకాయంత్రము.

వాలుకాత్మిక సం. వి. ఆ. స్త్రీ. శర్కర, చక్కెర.

వాలుకాస్పర్శ వి. రత్నదోషము.
ఆ. ఏటియిసుకవంటి నెరుసులుగలిగియు, మహిని వెలుఁగునీల మణియునైదు, వాలుకాస్పర్శనావరలుచునున్నట్టి, దానిఁబూన మేలు దొలఁగిపోవు.
(ఈ పద్యమున యతిగణభంగములు గలవు.) రత్నపరీక్ష, 66.

వాలుకి సం. వి. ఒకజాతిదోస, నూఁగుదోస (వృ.వి.).

వాలుకొంగ వి. (వాలు+కొంగ) వక్కుకొంగ, బకము. (శ. ర.)

వాలుగ(గు)=వాలువ(వు) వి. చేఁప, మత్స్యము.
క. గాలపుచెర యిచ్చికదా, వాలుగలం దిగిచికొనుట వక్రరిపుఁడుదా, నేలోఁబడునంతకు బల,శాలియుదావంబుఁ జూపఁ జనునొక్కయెడన్. కవి. 2. 42.
గీ. అనుచుఁ బలికిన జనపతి మనుచువేడ్కఁ, బెనుచు వాలుగ మేలుగాఁ గనుచునవియె ... దశా. 1. 136.
ఉ. వాలుగమీలనేలు నిడువాలు కనుంగవ మేలిజాలువా, డాలుగఅంచుమేను ... రసిక. 3. 55.
సీ. దరహాసరుచి గాంగఝరిగీలుకొనవాలుగల లీల బెళ్కు వాల్గన్నులలర ... ఉ. రా. 6. 181.
సీ. కేలిమైనొక్కట లీలఁ గ్రేళ్లుఱికెడు వాలుగు సోగల నేలుదెంచి ... భార. విరా. 2. 83.
గీ. వాలసిప మౌను వాలుగు వాలుగ యన ... అం. భా. 1. 159.
జ: వాలుగకంటి, వాలుగబెంకి, వాలుగడాలు, వాలుగగన్ను, వాలుగపాము.

వాలుగకంటి వి. (వాలుగ+కన్ను) మీనాక్షి, స్త్రీ.
సీ. బలిమివానవుచెట్టు నులిమి వాకిటఁబెట్టు కలిమి వాలుగకంటి చెలిమివాని ... చంద్రా. 1. 84.

వాలుగబెంకి వి. (వాలుగ+బెంకి) మత్స్యవిశేషము. (శ. ర.).

వాలుగడాలు వి. (వాలుగ+డాలు) మన్మథుఁడు, మీనకేతనుఁడు. (శ. ర.).

వాలుగ(ల్గ)డుపు వి. (వాలు+కడుపు) బొజ్జ (శ. ర., బ్రౌ.)

వాలుగన్ను వి. (వాలుగ+అన్ను.) 1. ఆఁడుచేఁప.
గీ. చంద్రుసైదోడు పూఁబోడి జళుకుతళుకు, వాలుగన్నుల బెళుకుల వైపునూపు, వాలుగన్నుల వలపించవలయు ననియొ, దేవమాయవుమీన మైతివి పయోధి. దశా. 1. 212.
2. ఆఁడు వాలుగచేఁప.
సీ. .... స్త్రీ మత్స్య భేదముల్ దీర్ఘలోచనములు వాలుగన్ను లనంగ వఱలుచుండు ... అం. భా. 3. 60.

వాలుగపాము వి. (√వాలుగ) మత్స్య విశేషము. (శ. ర.)

వాలుచే(ల్చు) స. క్రి. (√వాలు) 1. వాలఁజేయు, వంచు.
ఉ. బాలిక మోము మత్తవనబర్హికిశోర కలాస్య లీలఁబై, వాలిచి పచ్చ కప్పురపు వాసనతోడి ముఖారవింద తాం,బూలము మోవి మోవిపయి మోపుచు రాధకు నిచ్చు ధూర్త గో,పాలుఁడు ప్రోచుఁగావుత యపారకృపామతి మంత్రి యన్ననిన్. శీమ. 1. 3.
ద్వి. వాలిన కిన్కమై వాలునీవాడి, వాలువజిహ్వాలు వాలుతు ననిన ... హరిశ్చ. పూ. 1042.
వ. ... తలవాల్చి యేడ్చుచున్నం గనుంగొని ... శృ. నైష. 4. 88.

ఉ. తెప్పలు వాల్చక ప్పుడమి తేని మనోహరమూర్తి నిచ్చలుం, దప్పక చూచిచూచి ... శృ. నైష. 1. 67.

2. ప్రవణము చేయు.

సీ. కాంత పుష్పాది భోగంబులిం పెసఁగిన వైరాగ్య విధికిఁ దావాల్చుఁ జిత్త,(ము) ... శివరాత్రి. 2. 18.

3. అతిశయింపఁ జేయు.

సీ. .... గీ. కదియఁ గూర్చితి బ్రహ్మాండ కర్పరంబు, పరిధిగా వాల్చితిసి మహావరణ జలము ... శివ రాత్రి. 1. 75.

వాలుచే (ల్చూ)క్క వి. (వాలు+చేక్క) శుక్రుఁడు.
ద్వి. అంత నిశాచరు లతిఖేద మొంద, వింతగ వాల్చుక్క వెడలియా వేళఁ, దెలతెలగాఁ దూర్పుదెస విస్తరిల్లె ... ద్వి. శ. సా. 3. 99. పా. 2. పం

వాలుచూ(ల్చూ)పు వి. (వాలు+చూపు) ఓరచూపు.
సీ. ... ఏ చాయఁ జూచిన నిందీవర శ్రేణి వెల యించు వాలుచూపుల విలాస,(ము) ... దశా. 2. 239.
సీ. వాలు చూపవఁ బోల్చు వక్ర దృష్టి .... ఆం. భా. 2. 144.
క. డాలా మెఱుఁగులు గ్రొంబొగ, డాలా నెత్తావి మోవిడంబులు కోదం,డాలా కనుబొమ లతనుని,డాలా వాల్చూపు లన మిటారి రహించున్. హంస. 2. 338.
సీ. ... కలువ ఱేకుల యేపు ఖంజనంబుల రూపు నిరసించు వాల్చూపు నీటుదాని ... ఉ. రా. 2. 266.

వాలుడు వి. వాశారి (వ్య. వి.)
సీ. ... చీ సిగ్గు గాదొకో చేర మాకాటదియన్నఁ జెల్లెలు వావి యనెడు వారు ...
గీ. కోరి వాలుడు తైలంబుఁ గ్రోలువారు. కుములు కుంపటి శాకముల్ గోరువారు, నైరి యొక కొంద ఱచ్చలి ... వేం. పంచ. 1. 688.

వాలు(ల్పు)పు వి. (√ వాలుచే) వాలుచుట, మోడ్పు.
చ. పులకల జగ్గునెమ్మి నెఱపుఁ జిగి నెమ్మెయి నిగ్గుఁ జెయ్వులన్, వలగొను సిగ్గు వింతయర వాలుపుఁ జూపుల కగ్గు ... బి.హ్లా. 2. 160.

వాలుప్రొద్దు వి. (వాలు+ప్రొద్దు) అపరాహ్ణము. (శ. ర.)

వాలుమగఁడు విశే. (వాలు + మగఁడు) శూరుఁడు.
ఉ. ... అ,వ్వాలు మగండు వాక్పరిభవంబుఁ దలంచుచుఁ గ్రౌర్య ధుర్యుఁడై. భార. సౌప్తి. 1. 157.
సీ. రాయఁడ విను మతికాయుండు మొదలగు వాలు మగల్పెక్కు వేలు రక్క,సుల ఱేని కొడుకులు ... అచ్చ. రా. యు. 71.
ఉ. వాలుమగం డితం డనఁగ వానికి నెక్కు దశాస్య శక్తిచే,వేలకు వ్రాలి మేల్కనని నిద్దుర నొందితి వయ్య తమ్ముఁడా ... భా. రా. యు. 1587.

వాలుమీకేశుఁడు మి. వి. (సం. వాల్మీకేశః) వాల్మీకి ప్రతిష్ఠితుఁడగు నొక దేవుఁడు.
ద్వి. ఆవాలుమీకేశుఁ డాత్మఁ గలంగ ...బస. పు. 4. 763. పం.
(ఇక్లే, "వాల్మీక దేవ దేవుఁడు," మొ.)
ద్వి. దేవ మున్నెఱుఁగవే యీ వాలు మీక, దేవ దేవుఁడల సత్ప్రీతి దొల్కాడ ... బస. పు. 4. 736. పం.

వాలుమీను వి. (వాలు+మీను) వాలుగ, ఒకజాతి చేఁప.
ఆ. వాలు మీలఁబోలు వామాక్షి చూపులు, సోము సాముగోము భామమోము ... హంస 3. 69.

వాలుమృ(ల్మృ)గము మి. వి. (వాలు+మృగము.)
1. పులి, వ్యాఘ్రము.
ఉత్సాహ. వాఁడి మగఁడు నిద్రపోవు వాలు మృగముఁ బోలెనై, వీఁడె బాహ్లికుండు... భార. స్త్రీ. 2. 98.
శ్లో. ప్రాతిపేయం మహేష్వాసం, హతంభీమేన బాహ్లికం, ప్రసుప్తమివ శార్దూలం, పశ్య కృష్ణ మనస్వినమ్ ... సం. భార. స్త్రీ. 22. 5.
2. క్రూర జంతువు
ఉ. పూచిన తీఁగెలన్ మధురభూరి ఫలంబుల ప్రేగునన్ మహిన్, మోచిన కొమ్మలుం గలిగి మూఁకలు గట్టిన పోఁకమోకలన్, రాచిన

వాల్మృగంబులు దినంబడి వర్ణన సేయ నొప్పు విం,ధ్యాచల పార్శ్వకానన మవన్యవనీవిభవోపమానమై. కేయూర. 3. 10.

వాలుమె(ల్మె)కము వి. (వాలు+మెకము) వరాహము, అడవిపంది, క్రూరజంతువు.

సీ. ... వాలుమెకము ...
గీ. పంది సలు గేకల మ్మనఁ బరగు ఘృష్టి ....
ఆం. భా. 2. 82.

క. అల్లదె కంటే పొనపొన, తెల్లని గట్టుఱిత మబ్బు దేఱెడు పొలమం, దెల్లెడఁ జూచిన ధరణీ, వల్లభ సీరాముసేన వాలు మెకంబుల్. మనుచ. 4. 16.

క. కైవాలు పండుపంటల, కైవాలుమెకమ్ము లామికై వాలుటచో, నీవాలున నీవాలున. నీవాలున నీప్రశస్తి నెఱపఁగవలయున్ ... ప్రబం. 1. 169.

ఉ. ... వేఁటలాడుకోఁ, జయ్యనఁ బోయి యాయడవి చాయలఁ గంటిమి వాల్మెకంబులన్... సారంగ. 1. 66

ద్వి. వన్నెల పులుఁగులు వాల్మెకంబులును, వీక్షింప వెఱపును వెఱఁగును గాఁగ .. ద్వి. హరిశ్చ. పూ 516. పం.

వాలురమ్ము (వాలు+అమ్ము) వి. వాఁడిగలబాణము.

తే. వంక యెత్తిన మన్మథువాలురమ్ముఁ, బోలె నెమ్మేను చక్కనై పొలుపు మిగిలె ... హరి. పూ. 9. 35.

వాలువ(వు)=బొలుగ వి. మత్స్యవిశేషము.

సీ. వాలువముకుదమ్మ పల్లె గండెర వత్తెగుజ్జు బేడిస ఊాతి కొఱకు మడిన ... వేం. పంచ. 1. 294.

చ. వడిఁ బుటమెత్తి వ్రాలు నిడు వాలువ చాలుపు లింత వంతపై, నిడులెలిగుంచెలం దెలుప .... వేం. పంచ. 4. 133.

క. కోలగలి వడిచి యెత్తినఁ, గేలొగిఁ దెగి యెలుఁగుతోవ కేల్లెగసి వడిన్, దూలె జల వాయ సంబా, వాలువుఁ గఱచుకొని దివికి వడి నెగయు క్రియన్ .... కు. సం. 11. 725.

సీ. కొఱ్ఱ మీనులఁ దండ్రి కొలువు లెంకల కిచ్చె వాలువులను సంగడీల కిచ్చె .... ద్వా. 1. 221.

వాలువగ్గము విశే. మిక్కిలి వశమైనది.

ద్వి. ... ధైర్యంబు దూలి వెన్కయుముందుఁ దోఁచక మూల, గూలి నీ చెలులతోఁ గూడుక మరుని, వాలమ్ములకు వాలువగ్గమై పాట్లఁ, బడిపడి బెండై తీఁ బాలకి యనిన,నుడురాజ వదన ని న్నుడికించినట్టి, ఘనుఁడల్లమ విభుండె కాని కాఁడొరుఁడు. ప్రభులింగ. 2. 46. పా. 23. పం.

వాలూరు అ. క్రి. ఆలస్యమగు.

ద్వి. పలిన పతికార్య మెడరైన యెడను, వాలూర వటు చేయువాఁడు మధ్యముఁడు .... రం. రా. యు. కాం. 279. పా. 11. పం.

వాలెము = **వాలాయము** క్రి. విశే. 1. నిరంతరము, ఎల్లప్పుడు.

క. నీవార మనుచు నమ్మిక,తో వాలెము గొలుచు వారి దొసఁగుల పాలం, బోవిడిచి నిరాబారులఁ, గావించు చెనంటి వీవె కద పరికింపన్ ... అచ్చేరా. యు. 259.

2. అత్యంతము.

ద్వి. దానికై నగరిలో ధరణీశ్వరుండు, లేనిచోనైన వాలెము జంకు లేక ... వి. సారంగ. 1. 13. పు. 3. పం.

క. పలినవాఁడను సింగఁడ, వాలెంబును దానిఁజూచి వలచినవాఁడన్ ... చంద్రరేఖా విలా. 2. 104.

3. అవశ్యముగా.

చ. ... నేలతాల్పయి,ప్పనిఁ దలఁబూని రక్కసుని బాలెము వాలెము జొచ్చి చేడియం, గనుఁగొని యుంగరం బొసఁగి క్రన్ననఁ దలమానికంబుఁగై ,కొని పఱతెంతు ... అ. రా. కిష్కిం. 82.

వాల్కము సం. విశే. (అ. ఈ. అ.) చెట్టు పట్టతోఁ జేయఁబడినది.

వాల్కలము సం. విశే. (అ. ఈ. అ.) చెట్టుపట్టతోఁ జేయఁబడినది.

వి. అ. న. నారబట్ట.

వాల్మీ(ల్మి)కి సం. విశే. పుం. శ్రీమద్రామాయణము రచించిన ఋషి.

వాల్మీకుఁడు సం. వి. అ. పుం. = వాల్మీకి.

వాల్లభ్యము సం. వి. అ. న. వల్లభుని ధర్మము, ప్రేమ, అనురాగము, వలపు.

వాళి వి. 1. పసులు పోవుదారి. (శ. ర.)

2. వాడుక.

వ్యవ. ఈ పని మనకు వాళిలేదు.

వాళించే న. క్రి. వాడఁజేయు, మ్లానతనొందించు.

క. లాలించి స్వామి బిరుదులు, పాలించితిరనుచు నపుడె వదరక యుంటిన్, వాళించి విడుతు గర్వము, చాలించి సనంగ దాని సరి వారు వగన్. వాల్మీకి. 3. 26.

వాళ్లపఱచేలు విశే. (వాళ్ల+పరచుట) గ్రుక్కఁజేయువారు, మ్లానత గల్గించువారు.

ద్వి. కుపితము లాలముల్ క్రూరముల్ వాళ్లు, పఱచులు వికృతముల్ భ్రమితలు గ్రుచ్చులు ... పండితా. పురా. 116. పొ 21. పం.

వావదూకుఁడు సం. విశే. (అ. ఆ. అ) బహుభాషి, వదరుఁబోతు.

వి. అ. పుం. వాగ్మి, వక్త, ఉపన్యాసకుఁడు.

వావాఁడి వి. (వా+వాఁడి) వాక్పారుష్యము.

క. లోవాఁడియు వావాఁడియుఁ, జేవాఁడియుఁ గలిగి మిగుల సీమారామా, గ్రావాగ్రహార జన పద, దేవస్థానాటవులను ద్రిమ్మరుకతనన్. ప్రబంధ. 767.

వావాదము వి. వి. (వా+వాదము) వాగ్వాదము.

క. నా విని ధర్మాధికృతుల్, వావాదం బేలయేను వారము లెడ మీ,రే వివరము నాఅవనాఁ,డావిష్కృత బుద్ధిఁ దెలుపుఁ డరుగుఁడు మగుడన్... వేం. పంచ. 1. 725.

వావాదు వి. (వా+వాదు) ఉపన్యాసము.

సీ. ... వావాదనంగను బరగునుపన్యాసము ... ఆం. భా. 1. 113.

వావి దే. వి. శాస్త్రీయమైన సంబంధయోగ్యత, అనుకూలమైన సంబంధ యోగ్యత.

ఆ. వావిగానియట్టివనితఁ బొందిన పాప, మాఱునెలలఁ బాయు నార్ద్రవస్త్ర, ధరణ భస్మశయన పరతఁ బాటించుచు, నియతిసుండెనేని నృపవరేణ్య. భా. శాం. 1. 313.

గీ. నీకునేనాటి తల్లిని నిజముసెపుమ, యమరలోకంబు వేశ్యలమైనమాకు, నిట్టితగవులు నడవ కహీనబాహు, వీర్య యిచ్చట వావియు వెదవఁ జమునె. భార. అర. 1. 362.

ద్వి. వావిఁ దమ్ముఁడఁగాని వాలి నీ కేను, సేవకుండ సుతుఁడఁ జెప్పనేమిటికి ... రం. రా. కిష్కిం 205 పు. 10. పం.

చ. మఱది యటంచు బావయని మామ యటంచును నల్లుఁడంచు వందఱకును నన్ని వావులిడి తచ్చనలన్ మటుమాయసుద్దులన్ ... దశా. 2. 366.

వావింట=వాయింట వి. బర్బర, ఒకదినుసు కూరాకు మొక్క. (వృ. వి.) (శ. ర.)

వావిర వి. కుత్తుక మొదటఁగల గుంట. (శ. ర., శా.)

వావిడుచే అ. క్రి. (వా+విడుచు.) 1. నోరెత్తు.

క. అడిగితినే నిను నా క,వ్వడి భుజబల మెట్టిదని యవారణ నీవి,ప్పుడు నృపులెల్లను వినవా,విడిచి పొగడెదిట్లు వంది విధమున వతనిన్ ... భార. కర్ణ. 2 99.

(వావిడిచి=బిగ్గరగా, అని భావము.)

క. ... దానవ, వల్లభుఁడట్లుఅచుచుండె వా విచిడి వడిన్ ... నిర్వ. 4. 94.

2. దుఃఖించు.

క. దైవికములైన పనులకు, వావిడువఁ డవార్య ధైర్యవంతుఁడు... వేం. పంచ. 2. 25.

వావిరి[1] వి. 1. క్రమము.

క. ఆవల నాచేయంగల, యావిధమును మున్న యదియ యని మునువుట్టన్, వావిరి చెప్పఁగ నేలా, నావుడు వవ్విభుఁడు భీషణ స్ఫురణము నన్. హరి. ఉ. 1. 163.

క. కావున మనుజుఁడు సేయక, దేవుండీయంగలేఁడు తెగి యేమియు నా,నావిధధాన్యము లుండిన, వావిరి వండకయరిత్త వంటకమగునే. కుచేల. 1. 91.

క. ఈ వరుసఁ ద్రయస్త్రింశ,ద్భావములకు లక్షణము లుదాహరణంబుల్, వావిరి నొనర్తు నీయెడఁ, గేవలశృంగారసూత్రకీలిత ఫణితిన్. నరస. 3. 49.

2. అనుగతి.

క. పోవఁగ న య్యగసాలెయు, వావిరిఁ దోడరుగ నొక్కవన మధ్యమునన్, గేవల పక్వఫలంబుల, ప్రోవై యొక వెలగ యుండఁబొడగని వేడ్కన్. భోజరా. 5. 240.

ఉ. కావున సిద్ధ్యసిద్ధుల వికారముఁ బొందక ద్రోహ మెయ్యెడన్, వావిరిఁ జేయ కేలు భువనంబు భవత్కుల ధర్మరక్షితై ... భార. శాం. 1. 150.

3. అధిక్యము.

ఉ. ... మనోరథభోగసౌఖ్యముల్, వావిరిఁ బొందుచున్ నృపతివంద్యపదాబ్జము లొప్పసర్వధా, శ్రీ వలయంబు నేలెదు ... భా. రా సుం. 514.

ఉ. ... వావిరిఁ గమ్మ నీరు మృగనాభిరసంబున మేళవించి ... నైష. 3. 102.

విశ. 1. ఉత్కృష్టము, గొప్పది.

చ. వగవఁగ నేమియుం దగని వారికినై హృదయంబు గుందఁగా, వగచెదు బుద్ధిమాటలును వావిరి నాడెదు నీవు ... భార. భీష్మ. 1. 195.

చ. వడిఁ ద్రిదశాలి నోర్చు డొక వావిరి బీరము గాఁగ ... కు. సం. 10. 561.

ఉ. మారుతసూతి నేను హనుమంతుఁడ రాముఁడు పంపఁగాఁ బయో, వారిధి కేగుచో నొదవె వావిరియై జలతృష్ణ నాకు... భా. రా. యు. 1684.

ద్వి. రావణుండెంతయు రఘురాముమీఁద, వావిరి యమ్ముల వానలు గురిసె ... రం. రా. యు. 525. పొ. 27. పం. (బ్రౌ.)

2. ధూర్తుఁడు.

చ. వలదని యెంతచెప్పినను వావిరివై కడువేగ పాటుమైఁ, బలుమఱు నెల్లెడం దొడరఁ బాఱెదు ... భార. విరా. 2. 260.

(ఇట "అనుగంతుఁడు" అని (శ. ర.)

క. ఆ వనిత చూచుచుండఁగ, వావిరియై పాఱు వాతి వాడిశరమునన్, బావా మేలము సూయని, ఱేవులు గానతని తలగొఱిగి పో విడిచెన్. వి. పు. 8. 62.

3. అత్యంతము.

ఉ. వావిరిఁ జెప్పగా వలసె వాలిన దుఃఖము దాల్మిఁ గ్రాఁచివన్ ... భార. శాం. 1. 115.

చ. ... వర్మబంధముల్, మురియఁగఁ జాపముల్ దునియ ముద్గర తోమర శక్తులాదిగా, వరుస ననేకము ల్నడియ వావిరిఁ బోరిచేలంబు పెంపువన్ ... హరి. ఉ. 2. 57.

ఉ. వావిని సంతసిల్లి వటునాథుఁడు దానవనాథుఁ జూచి నీ, పావనశీల సంపదకు భక్తి నత్యవచోనిరూఢికిన్, వావిరి మెచ్చితిన్ సుకృతవర్ధన వేడు వరం బొసంగెదన్, వావు దతండు వల్కె సుజన ప్రియ నిమ్ము వరింప నెద్దియున్. జాహ్నవి. 2. 34.

వావిరి[2] వి. = వావిలి. శేఫాలిక. (వృ. వి.)

సీ. ... వావిరి నిట్టూర్పు వావిరి నిడి యొడికంబుగ నడితిలకంబుఁ జూచి ... ఇందు. 3. 51.

ద్వి. దేవదారువు కల్వె దేవ కాంచనము, వావిరి రేలమువ్వంచు పంచాది ... ద్వి. సారంగ. 2. 29. పొ. 21. పం.

వావిలి వి. శేఫాలిక. (వృ. వి.)

(దీని భేదములు – తెల్లవావిలి, నల్లవావిలి.)

చ. ... వినఁగవరాని పల్లవిక వృత్తి మెయింగెడఁ గూడి యక్కటా, కనుగొన నయ్యె వావిలి తగన్ మఱి దీనికి వావిలేదొకో ... చంద్రాంగ. 4. 223.

క. వలనుగ నమ్ముద్దుం బై, దలి వలి నిట్టూర్పు కమ్మ తావులచే వా, విలి వనిచెననఁగ నిది వే, ల్పుల ము న్నెవ్వారి నెట్లు పూజించె నొకో. రసిక. 3. 127.

సీ. ... వావిలి యన సిందువార మమరు ... అం. భా. 2. 51.

వావురము = వారువము వి. అశ్వము, గుఱ్ఱము.

సీ. పరఁగు నశ్వంబు బాబా వావురము వారువము జక్కి తత్తడి మావు గుఱ్ఱము ... అం. భా. 2. 196.

తే. గీ. మురువు గలిగిన తొడుకు వావుఁరము నెక్కి... వరాహ. 9. 88.

స్రగ్ధర. ... నయ్యంశుమాలిన్, వనమాలిన్ గిలిఁ గేలిన్ వడి గడఁగి నగున్ వావురంబుల్ దినంబున్. భోజసుతా. 1. 74.

వావృత్తము సం. విశ. (అ. అ. అ.) వరింపఁబడినది. ఎన్నుకొనబడినది.

వాశకము (సం. విశ. అ. శికా. అ.) అఱచునది, ధ్వని చేయునది.

వి. అ. పుం. అడ్డసరము (వృ. వి.)

వాశనము సం. వి. అ. న. 1. అఱపు, బొబ్బరింత, బొబ్బ. 2. పక్షికూఁత. తుమ్మెదల రొద, ఝుంకారము.

వాశి నం. వి. ఇ. పుం. అగ్ని, అగ్ని దేవుఁడు. ఈ. స్త్రీ. శాడిస, వఁడ్రంగి పనిముట్టు.

వాశిత నం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడేనుఁగు, కరణి. 2. ఆఁడుఁది, స్త్రీ.

విణ. వెదపోయినది. (ఆవు, ఏనుఁగు మొ.) పొర్లుటకు సిద్ధమైనది.

వాశితము నం. వి. అ. న. 1. పక్షికూఁత. 2. పిలుచుట, ఆహ్వానము.

వాశ్రము నం. వి. అ. పుం. 1. దినము. 2. ఎద్దు.

న. 1. ఇల్లు. 2. చతుష్పథము. నాలుగు వీథుల మొగ 3. పేఁడ.

వాస=వాసము వి. ఇంటిమీఁదఁ బఱచెడు పట్టె. (శ. ర.)

జ : వాసపోయు.

వాసఃకుటి నం. వి. ఈ. స్త్రీ.. పటకుటీరము, డేరా.

వాసంతకుఁడు నం. వి. అ. పుం. 1. (నాటకమున) విదూషకుఁడు, హాస్యగాఁడు. 2. నటుఁడు.

వాసంతము నం. విణ. (అ. ఈ. అ.) 1. వసంతఋతు సంబంధి, వసంత ఋతువునఁ బుట్టినది. 2. నడిమి వయస్సున నున్నది, నవయౌవనము గలది.

వి. అ. పుం. 1. ఉష్ట్రము, ఒంటె. 2. పిల్ల యేనుఁగు, ఏనుఁగు గున్న. 3. కోకిల. 4. చిన్నపిల్ల జంతువు. 5. మలయమారుతము, తెమ్మెర. 6. ఒక దినుసు చిక్కుడు. 7. ముద్గము, కృష్ణముద్గము. (వాచ.) 8. మ్రంగ చెట్టు.

వాసంతి నం. వి. ఈ. స్త్రీ. 1. మాధవి, పూవుల గుంది వెంద. (వృ. వి.) 2. అడవి మొల్ల. 3. పిప్పలి. 4. కలిగొట్టు చెట్టు. 5. వసంతోత్సవము.

వాసంతికము నం. విణ. (అ. ఈ. అ.) వసంత ఋతు సంబంధి, వసంత ఋతువునందుఁ బుట్టినది.

వాసంతుఁడు నం. విణ. (అ. తీ. అ.) 1. నవయౌవనము గలవాఁడు, నడిమి వయస్సున నున్నవాఁడు. 2. (తన పని నేర్పుట యందు) శ్రద్ధ గలవాఁడు. 3. భోగలంపటుఁడు. 4. విటుఁడు (వి. ని.)

వాసకము నం. విణ. (అ. నకా. సికా. అ.) 1. సువాసన గలిగించునది. 2. నివసింపఁ జేయునది.

వి. అ. న. వస్త్రము.

వాసకర్ణి నం. వి. ఈ. స్త్రీ. యజ్ఞశాల. 2. నాట్యము మున్నగు వినోదముల జరుపుశాల. (విల్యమ్సు)

వాసక సజ్జ నం. వి. ఆ. స్త్రీ. = వాసక సజ్జిక.

వాసక సజ్జిక నం. వి. ఆ. స్త్రీ. ఒక శృంగారనాయిక, తన దేహము గేహమును నలంకరించుకొని ప్రియుని రాక కెదురుచూచు నాయిక.

వాసగృహము నం. వి. అ. న. గర్భాగారము, పడక టిల్లు.

వాసతాంబూలము నం. వి. అ. న. సుగంధి ద్రవ్యములతోఁ గూడిన తాంబూలము.

వాసతేయము నం. విణ. (అ. ఆ. అ.) నివాస యోగ్యమైనది.

వాసతేయి నం.వి. ఈ.స్త్రీ. రాత్రి.

వాసన నం. వి. ఆ. స్త్రీ. 1. ఆశ, అపేక్ష. 2. జ్ఞానము. 3. స్మృతికి హేతువగు సంస్కారము, భావన. 4. పురాకృత సుకృత దుష్కృతముల వలనఁ దనంతట నే మనస్సు నంటిన సుఖదుఃఖ కారణమైన సంసారము. 4. ఊహ, ఆశయము. 5. మిథ్యాజ్ఞాన జన్యమైన సంస్కార విశేషము. 6. గౌరవము. 7. సుగంధీకరణము, పరిమళము గలిగించుట.

వాసనకెక్కు (వాసనకు+ఎక్కు) మి. అ. క్రి. వాసన కలుగు, పరిమళించు.

చ. మలయసమీరణా ఖహతి మ్రాఁకులనాకులు డుల్లిడుల్లి ... కుసుమంబులు వాసనకెక్కియెక్కి ... కు. సం. 4. 443.

వాసనకొడుపు మి. వి. ఊదువత్తి పుడక, సాంబ్రాణి వత్తి.

వ. ... జిల్లతైలంబున వాసనకొడుపులం బూసిన మణుంగు చంద్రిక చేలలె రవణంబులుగా ... ఆము. 4. 35.

వాసనము నం. వి. అ. న. 1. ధూపనము, సుగంధి కరణము, పరిమళము కల్గించుట. 2. నానబెట్టుట. 3. నివసించుట. 4. ఇల్లు, నివాసము. 5. ఒక వస్తువు నుంచుట కాధారమైన పాత్రము, పెట్టె, కుండ, మొ. 6. జ్ఞానము. 7. వస్త్రము. 8. (సంచి) ఆచ్ఛాదనము, కప్పు. 9. సగుణధ్యాన సమయమున మునులు అభ్యసించు నొక విధమైన స్థితి, ధ్యానావస్థా భేదము.

వాసనరాజనాలు మి. వి. బ. ధాన్య విశేషము.

సీ. ... వజ్రపుఁ దళుకులు వాసన రాజనాల్జవ్వాజి వంకెలు గవ్వసరులు ... హంస. 4. 128.

వానపోయు అ. క్రి. (√ వాస) వాసములు పఱుచు.

సీ. ... వాస పోసెడిచోట వాసనగల వాసమే పెవాసము నొకఁడింతె మహిప ... రా.వి. 3. 40.

సీ. .... తళుకు చేనుంగు దంతముల దూలములెత్తి వారాహి దంష్ట్రల వానపోస్తి... దశా. 8.39.

మ. జవనాశ్వంబు నితండఖండ సమరక్ష్మా మండలి న్నాకి .... వేమిన్కల వానపోయు నిలువా రంబై పయి న్నిల్వఁగన్... చంద్రాం. 5.142.

వాసభవనము నం. వి. అ. న. నివాసగృహము, కాపురముండెడి యిల్లు.

(ఇల్లె వాసమందిరము. మొ.)

వాసము వి. ఇంటిమీఁదఁ బఱచెడి పట్టె.

సీ. ... వానపోసెడు చోట వాననగల వాసమే పె వాసము నొకడింత మహిప .... రా. వి. 3. 4.

సీ. ఇల్లిల్లు దిరుగ నొక్కింతబ్బు శిఖయబ్బెనే నింటిలోఁ బూరియిడి విదరక, ర్యాఁజదు రాఁజిన రవులుకోల్వాసాలఁ గాని కల్గదు మఱి దావఁ గలిగె, నేని కూడగుట .... ఆము. 4. 127.

వాసము నం. వి. అ. పుం. 1. పరిమళము, సువాసన. 2. నివాసము, ఉనికి.

ఈ యర్థమున కాలవాచకము కాని, హలంత అదంత శబ్దముల సప్తమి కీ శబ్దము పరముగా నున్నప్పుడు సమాసమున సప్తమికి అలుక్కు వికల్పముగా వచ్చును.

ఉదా. గ్రామేవాసము, గ్రామవాసము.

3. గృహము, ఇల్లు. 4. ఇంటి స్థలము, నివేశన స్థలము. (ఆని) 5. వస్త్రము.

వాసయష్టి నం. వి. ఇ. స్త్రీ. పక్షులు రాత్రులు వసించెడి దండెము.

వాసయోగము నం. వి. అ. పుం. పరిమళముగల యొక విధమగు చూర్ణము, గంధపొడి.

వాసరము నం. వి. అ. పుం. న. దినము, దివసము. పుం. నాగభేదము, ఒకానొక సర్పము.

వాసవదత్త నం. వి. ఆ. స్త్రీ. 1. సుబంధు కవిచే రచింపఁబడిన వాసవదత్తా చరితమును దెలుపు గ్రంథము. 2. బహు కథల యందలి కథానాయిక.

వాసవము నం. విశే. (అ. ఈ. అ.) ఇంద్రసంబంధమైనది.

వి. అ. న. ధనిష్ఠా నక్షత్రము.

వాసవి నం. వి. ఈ. స్త్రీ. వసువు కూతురు, వ్యాసుని తల్లి, సత్యవతి.

వాసవుఁడు నం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

వాససజ్జ నం వి. ఆ. స్త్రీ. =వాసక సజ్జిక.

వాససు్స నం. వి. స్. న. 1. వస్త్రము. 2. శవము మీఁది గుడ్డ. 3. తెర, యవనిక.

వాసాగారము నం. వి. అ. పుం. న. గర్భగృహము, పడకటిల్లు.

వాసి వి. (క.త. వాసి.) 1. తారతమ్యము.

క. ఆనేనకు నీనేనకు వాసియడిగె దీవునన్ను.... భార. ఉద్యో 2. 308.

క. రామునకు నీకు హస్తికి, దోమకుగల వాసి .... భా. రా. అర. 2. 100.

క. ... జానొక్కట నిందు వాసు లరయఁగ వలయున్ ... ఆము. 3. 48.

2. భేదము.

గీ. జలధి మధ్యస్థుఁ డాతఁడు జలధి తీర, వాసి యితఁడును నొకమాట వాసిగాక, పద్మ నాభుఁడు మగదల పద్మనాభుఁ, డఖిలలోకా వనమున నన్యోన్యసములు. దశా. 1. 46.

ద్వి. వారికి వారికి వలసి నంతైనఁ, గోరిగై కొని తమకుం దామె రాజులై యల్పులధికులు వను వాసిలేక, తాయిడింపుచుఁ బ్రతిగృహదాన ముఖ్య, ధర్మంబు లన్నియుఁ దప్పి. నవ. 5. 217. పా. 14. పం.

3. ఆధిక్యము.

ద్వి. వాసవునన్నాక వాసుల తోడ, వాసిఁ దప్పింపవా వాసికి నెక్కి ... రం. రా. యు. 287. పా. 15. పం.

చ. నలినజు రాణివాస మొకనాఁడున నుందవచేతి ప్రోదిరా, చిలుకను వాదుకుంగవిత చెప్పఁ గఁదా నియమించి యందునా, పలుకులఁ గొంత వాసిఁగని భావమునం గడు మెచ్చుచున్ నథాం, చలమున నాముతొక్కనులి చక్కఁగ దువ్వుచు గారవించుచున్. ప్రభా. 2. 92.

చ. కులమును రూపమున్నగని కూరిమియుంగల దాన నంచునీ, వలవన రుక్మిణీ రమణి వాసిఁ బెనంగఁగ ... పారి. 1. 42.

4. లాఘము.

సీ. వర్తిల్లుదుము వాసి వట్టమేమియు లేక ... హర. 2. 139.

5. ప్రసిద్ధి, కీర్తి.

మ. రతికిన్ భారతికిన్ వినోద కథలన్ బ్రాగల్భ్య ముం జూపి త,త్పతులం గూరిచి మాట వాసిఁగను పెద్దల్ గారెమీ వారలా, చతురత్వం బిటగొంత గావఁబడ నీచంద్రాన నన్ గూర్చి నన్, బ్రతికింపం గదెముద్దుఁగీరమ సుధాబంధూ భవద్గీరమా. విజ. 2. 184.

చ. ... వాసిగ నీకృతి రత్నమే మహా, మహునకు నంతసంబున సమర్పణ నేయుదు ... ఉ. రా. 1. 18. హంస. 1. 125.

6. గొప్పతనము.

ఉ. ... సం,గ్రామములోన నొక్క నరుగాసికి వాసి దొఱంగఁ డీశ్వర,జ్ఞానమహిళా మనోహరుని సాటియె యీశ్వరుఁ డెన్ని భంగులన్. పారి. పీఠి. 9.

గీ. కపటములు పన్ని యిపుడు నన్ గన్ను మొఱఁగి, సురుఁగఁ జూచెద వేమఱఁజుమ్మ నిన్నుఁ, గని కరము మానసంబునఁ గదియనీక దాసిగాఁజేసి యేలుదు వాసి యుడిపి. హరిశ్చ. 4. 151.

గీ. ... ఇట్టి కారడవిలోన, గాసిఁజెందంగ నిందేమి గలిగె వాసి ... దశా. 5. 38.

7. అందము, చక్కఁదనము.

క. ఎడమ కరంబుననే య,య్యెడ మకరముఁబట్టి బైటికీడిచివైవన్, వడిభూమికిఁ జూపిన కై,వడిఁ దొల్లిటి రూపువాసి వాసియెసఁగన్. విజ. 2. 45,

8. పరాక్రమము.

గీ. బంటు నెఱుఁగవు గాన మిమ్మంటెఁ గసరె, దవ నరము వచ్చె మముఁ జూడు మనెడు వారు,నైరి మగధేంద్రు పాలెంబునందు రిపులు, డాసిచేవాసి యెలజాలు చేసినపుడు. రా. వి. 5. 5.

9. విధము, పోలిక.

గీ. చచ్చిపోయిన వారికై చాల వగల, దుఃఖపడు దురు మఱువాఁడు దొడరిచనరో, తాము బ్రతు కుటకేది తథ్యంబు తడవ, వనిత క్రిందాకు మీఁదాకు వాసి గాదె. కుచేల. 1. 80.

10. ఔన్నత్యము.

సీ. ... వాసినాఁ బొడవునా వఱలు నున్న,తుండు ధర్మంబుగానిది దోఁచు నొకటి ... అం. భా. 2. 123.

11. పరిమితి. (శ. ర.)

వ్యవ. ఈ గ్రంథము నందు ముక్కాలువాసి అచ్చు పడినది. (శ. ర.)

విశ. 1. దీర్ఘము, నిడుద.

క. నిడుదయనన్ వాసి యనఁగ నెగడును దీర్ఘంబు... అం. భా. 3. 18.

2. ఉత్కృష్టము.

వ్యవ. దానికంటె నిదివాసి. (శ. ర.)

3. స్వస్థము.

వ్యవ, ఇపుడు నాకు నొడలు వాసిగా నున్నది. (శ. ర.)

4. బాగు.

క. కాశీమహిమము మీచే, వాసిగ విని సంశయ ములు వాసితిమి .... కూర్మ. 4. శ. ర.

జ : వాసికెక్కు, వాసితనము, వాసిమీఱు.

వాసి నం. విశ. (న్. సీ. న్.) ఇది కాలవాచక భిన్న మగు హలదంత సప్తమికి పరముగానున్నపుడు సమానమున సప్తమికి అలుక్కు వికల్పముగా వచ్చును.

ఉదా : గ్రామేవాసి, గ్రామవాసి, మొ. నివసించు వాఁడు, కాపురముండువాఁడు.

వి. ఇ. పుం. స్త్రీ. 1. బాడిస, వడ్రంగి పనిముట్టు. 2. నివాసము, ఉనికి.

వాసించే నం. న. క్రి. 1. వాసనకట్టు, భావనచేయు.

క. వివు కుసుమంబుల వాసిం,చిన నొప్పని కంపు విడిచి చెందును సౌర,భ్యనిరూఢిందిలలు ... భార. శాం. 5. 418.

2. పరిమళింపఁజేయు.

సీ. హిమధామధాతు మిశ్రములగు శశికాంత జల ములు వాసించి జలకమార్చి ... కు. సం. 5. 624.

3. నిలుపుకొను, జరపుకొను.

క. భూసుర వేషముఁ దాల్చిన, వాసవునీక్షించి యెదురు వచ్చినుతుల్ తాఁ, జేసి పదాబ్జము లంటుచు, వాసించె సుశర్మ తనదు వ్రతధర్మం బున్. శేష. 1. 127.

అ. క్రి. 1. భావనయగు.

వ. వాసించి పరిమళించునడవి పసుపు నుమఁ జూఁతయు ... కాశ. 3. 36.

2. పరిమళించు.

ద్వి. వాసించుబాగాలు వడినాకుమడుపు,లాసతీ జన మణి కందిచ్చెనొకతె ... రం. రా. బాల. 64. పొ. 17. పం.

వాసికాఁడు వి. ఉన్నతుఁడు.

ఉ. వారనిమంచుపైఁ బొదివి వచ్చినపోయిన చొప్పు మాసినన్, భూరినఖాగ్ర ముక్తమయి పొల్పు గుముత్తెపుఁ జాలువెంటదఁ, చ్చారణులేఁగి కాంతురుహతద్విపకేసరి వాదవేళలన్, దారొక వాసికాండ్రవలెఁ దక్కఁగనూల్కొన జేయు తానముల్. పి. శకుం. 2. 105.

వాసికె(కినె)క్కు అ. క్రి. (వాసికిన్+ఎక్కు) ఖ్యాతి నొందు, ప్రసిద్ధివడయు.

సీ. వేదశాస్త్రపురాణ విద్యానిరూఢులై వాసి కెక్కినతోడివారిఁ దలఁచి ... కాశీ. 4. 91.

2. పెంపుమీఱు, అతిశయించు.

ఉ. వాసికినెక్కుకూర్మి జనవల్లభుఁ డిచ్చెను వైర సేనికి ... నైష. 6. 92.

ఉ. వెన్నెల కుప్పసంబిడిన వింతవిలాసము వాసి కెక్కఁగా ... నైష. 6. 50.

వాసిత సం. వి. ఆ. స్త్రీ. =వాశిత.

వాసితనము వి. (వాసి+తనము) గొప్పతనము, ఘనత.

గీ. పలుకులేటికి దాపీర పత్నియేని, మీఱచీదేవి తనదు ప్రాణేశుఁడైన, మఘవు నటఁబంపి సత్య భామా విధేయు, వలన మరలఁగఁ గొమలెపో వాసితనము. పారి 4. 58.

వాసితము సం. విణ. (అ. అ. అ.) 1. సువాసన గల దిగాఁ జేయఁబడినది. 2. నానఁబెట్టఁబడినది. 3. తాలింపు పెట్టఁబడినది. 4. దుస్తులు ధరించినది. 5. కాపుర ముండునట్లు చేయఁబడినది. 6. సంపన్న మైనది, కలిగినది. 7. ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధికెక్కినది.

వి. అ. న. 1. పక్షులధ్వని, పక్షికూఁత. 2. జ్ఞానము. (పురాకృత సుకృత దుష్కృతములవలనఁ దనంత నే మనస్సునంటిన సుఖదుఃఖ కారణమయిన సంస్కార విశేషము.)

వాసిమీఱు అ. క్రి. (వాసి+మీఱు) ప్రసిద్ధివడయు.

క. తాతకు మనుమఁడవై పొల, మేతరి తెగలందు వాసి మీఱితనరునీ, కేతెఱఁగునఁ గొదుగకసెఱ, నాతిం దమి నిగుడదాకొనం దగవగునే. అ. రా. అర. 70.

వాసిల్లు సం. అ. క్రి. పరిమళించు.

ద్వి. చెలువార వాసిల్లు శీతలోదకము ... పండితా. దీక్షా. 42. పొ.

వాశి(సి)ష్ఠము సం. విణ. (అ. ఈ అ.) వసిష్ఠుని సంబంధమైనది, వసిష్ఠునిచే రచింపఁబడినది.

వా(శి)సిష్ఠి సం. వి. ఈ. స్త్రీ. గోమతీనది, గంగానది, యను నదులలో నొకటి.

వా(శి)సిష్ఠుఁడు సం. వి. అ. పుం. వసిష్ఠుని సంతతి వాఁడు, వసిష్ఠగోత్రుఁడు.

వాసుకి సం. వి. అ. పుం. సర్పముల రాజు, శేషాహి సోదరుఁడు.

వాసుకేయుఁడు సం. వి. అ. పుం. = వాసుకి. (విల్యమ్సు.)

వాసుదేవుఁడు సం. వి. అ. పుం. 1. వసుదేవుని సంతతి వాఁడు. 2. కృష్ణుఁడు.

వాసుర సం. వి. ఆ. స్త్రీ. 1. భూమి. 2. రాత్రి. 3. స్త్రీ, ఆఁడుది. 4. ఆఁడేనుగు.

వాసువు సం. వి. ఉ. పుం. 1. జీవుఁడు. 2. విశ్వాంత ర్యామి, పరమాత్మ. 3. విష్ణువు. 4. పునర్వసు నక్షత్రము.

ఊ. స్త్రీ. (నాటక) కన్యక, చిన్నది.

వా(సియ)సె వి. (సం. వంశః) పిల్లనగ్రోవి.

మ. ఎలమిన్ దుమ్మెద మ్రోతవాసె రవలై యింపొంగ మత్తిల్లు కో,వెల సీకారులు కూఁక పాట లమరన్ వేవేడ్కతో నాలి గా,డ్పుల పేరంగల నట్టువల్ గలుగ, గోవుల్ చూపు లేఁదీవ పాత్రల కయ్యె, మిని పూవుముత్తె పుసరుల్ దాల్పంగ [illegible]గడున్. యయా. 4. 12.

జ : వాసెకాఁడు, వాసెగ్రోలు.

వాసెకాఁడు వి. (వాసె+కాఁడు) ఒకానొక విధమైన వాద్యమును వాయించువాఁడు.

మద్దెలకానికి 52 వాసెకానికి 52 పాడేవారికి ఒక్కొకడ్లకు 52. బె. శా. శ. 1135.
Ep. Ind. Vol. 5. No. 17.

వాసెగ్రోలు వి. (వాసె+క్రోలు) పిల్లనగ్రోవి. మురళి.

వ. ... మృదంగం బుపాంగంబు .... ఉరుమ కిన్నెర సన్నగాళె వీణె ముఖవీణె వాసెగ్రోలు.. లోనగు నసంఖ్యాత వాదిత్ర త్రితయ పరం పరలు ... ఆము. 4. 35.

వాసెన వి. కుండమూతి మూయఁ గట్టిన గుడ్డ.

సీ. ఆజ్యతైల ఘటంబు లన్నియు వాసెనల్ గట్టి యందనిచోట నట్టినుంచు ... శుక. 3. 345.

ద్వి. వలిపంపుఁ బావడ వాసెనగట్టి, పొలుపారఁగా శిరమ్మునఁ బొందువఱచి ... ద్వి. పరమ. 3. 255. పొ. 2. పం. చి. వి.

ఉ. ... వాసెనకట్టుగట్టి నిడువాలిక గస్తురి బొట్టు వెట్టి ... పారి. 1. 99.

జ : వాసెనకట్టు, వాసెన కుడుము.

వాసెనకట్టు వి. (వాసెన + కట్టు) వాసెన గుడ్డ కట్టువలె తలకు కట్టెడుకట్టు.

ఉ. మాసిన చీరగట్టికొని మౌనముతోడ నిరస్త భూషయై, వాసెన కట్టు గట్టి ... పారి. 1.99.

సీ. తెడగుఁ జూపెడు నూనె ముడిలోనుగా నంటఁ గట్టిన వాసెనకట్టుతోడ ... శుక. 4. 38.

సీ. తలచూపఁ బాసెనందఱలోన దనకన్నకై వడి వాసెన కట్టుకట్టి .... సారంగ. 2. 150.

వాసెనకుడుము వి. (వాసెన+కుడుము) ఇడ్డెన, ఒక విధమగు పిండివంట. (శ. ర., బ్రౌ. వా.)

వాస్తవము నం. విశ. (అ. ఈ. అ.) 1. యథార్థము, నిజమైనది. 2. స్థిరపరుపఁబడినది, నిశ్చితమైనది.

వి. అ. న. నిశ్చితమైన పదార్థము. సత్య పదార్థము.

వాస్తవికము నం. విశ. (అ. ఈ. అ.) 1. యథార్థమైనది, నిజమైనది.

2. సిద్ధాంతీకరింపఁబడినది, నిజము.

వాస్తవ్యము నం. విశ. (అ.ఆ.అ.) 1. నివసించునది. 2. నివాసయోగ్యము, నివసింపఁదగినది.

వి. అ. న. 1, నివసింపఁ దగిన చోటు. 2. వసతి, నివాసము.

వాస్తవ్యుఁడు నం. వి. అ. పుం. నివాసి, కాపురముండు మనుష్యుఁడు.

విశ. (అ. ఆ. అ.) నివసించువాఁడు.

వాస్తుసూక్తము నం. వి. అ. న. ఒకజాతి కూరాకు, చక్రవర్తము. (వృ. వి.) (శ. ర.)

వాస్తుయాగము నం. వి. అ. పుం. ఇంటికిఁ బునాది (మూలబంధము) కట్టు సమయమునఁ జేయఁదగిన హోమాదికము.

వాస్తువు నం. వి. ఉ. పుం. న. 1. ఇల్లు మొదలగునవి కట్టఁ దగినచోటు, నివేశన స్థలము. 2. ఇల్లు, వాసస్థానము.

వాస్తుసంశమనము నం. వి. అ. న. ఇంటికిఁ బునాది వేయునపుడు, విశేషించి గృహ ప్రవేశము చేయునపుడును చేయఁబడెడి శాంతి కర్మము.

వాస్తేయము నం. విశ. (అ. ఈ. అ.) 1. నివసింపఁ దగినది, వాసయోగ్యమైనది. 2. వస్తిసంబంధి, పొత్తి కడుపునకు సంబంధించినది.

వాస్తోష్పతి నం. వి ఇ. పుం. 1. వేదమందు నివేశన స్థలమున కధిష్ఠాన దేవతగా నెంచఁబడిన దేవత. 2. ఇంద్రుఁడు.

వాస్త్రము నం. విశ. (అ.ఆ.అ.) వస్త్ర నిర్మితము, వస్త్రముతోఁ జేయఁబడినది.

వి. అ. పుం. గుడ్డకప్పు వేయఁబడిన బండి.

వాస్ప(బాష్ప)యము నం. వి. అ. పుం. నాగకేశర వృక్షము.

వాహకుఁడు నం. వి. అ. పుం. 1. బరువు మోయువాఁడు, భారవాహకుఁడు. 2. రథము, గుఱ్ఱపుబండి తోలువాఁడు, సారథి. 3. గుఱ్ఱపువాఁడు.

వాహద్విషత్తు నం. వి. త్. పుం. మహిషము, దున్నపోతు.

వాహద్విషము నం. వి. ష్. పుం. వాహద్విషత్తు, దున్నపోతు.

వాహనము నం. వి. అ. న. 1. మోయుట, తీసికొనిపోవుట. 2. గుఱ్ఱము మొదలగువానిని తోలుట, నడపుట. 3. ఎక్కఁ దగిన యేనుఁగు మున్నగునది. 4. యానము, బండి మొ.

వాహము నం. విణ. (అ. ఆ. అ.) (సమాసాంతమున) మోయునది.

ఉదా. అంబు వాహము.

వి. అ. పుం. 1. మోయుట, తీసికొనిపోవుట. 2. బండి మొ. లాగెడి జంతువు, బరువుమోయు జంతువు. 3. గుఱ్ఱము. 4. ఎద్దు. 5. దున్నపోతు. 6. యానము, బండి మున్నగునది. 7. బాహువు. 8. వాయువు. 9. నాలుగు భారములకు సరియగు పరిమాణము.

వాహశ్రేష్ఠము నం. వి. అ. పుం. అశ్వము, గుఱ్ఱము.

వాహసము నం. వి. అ. పుం. 1. ఏఱుమున్నగు జల ప్రవాహముల యుత్పత్తి స్థానము. 2. అజగరము, కొండచిలువ.

వాహి వి. ప్రసిద్ధి.

గీ. గంగకన్నను గడు వృద్ధగంగ యనెడు, వాహిని వహించు నా పుణ్యవాహినిఁగని, వినతులఁ దెలంగి త త్తీర్థమున మునింగి, మునివరేణ్యులు సమ్మోదమునకు బొంగి ... ఘటికా. 2. 164.

వాహి నం. విణ. (న్. సీ. న్.) (సమాసాంతమున) మోయువాఁడు, తీసికొని పోవువాఁడు.

వి. న్. పుం. రథము, తేరు.

వాహికము నం. వి. అ. పుం. 1. ఢక్క. (ఢం కా.) 2. ఎడ్ల బండి.

వాహికుఁడు నం. వి. అ. పుం. బరువుమోయువాఁడు, భారవాహకుఁడు.

వాహితము నం. వి. అ. న. పెద్దబరువు, మహాభారము.

వాహిత్థము నం. వి. అ. న. ఏనుగు కుంభస్థలము యొక్క క్రిందిభాగము.

వాహిని నం. వి. ఈ. స్త్రీ. 1. సేన. 2. సేనావిశేషము, ఎనుబదియొక్క రథములును, ఎనుబదియొక్క ఏనుఁగులును, ఇన్నూటనలువదిమూఁడు గుఱ్ఱములును, నన్నూటయేవురు కాల్వురును గలసేన. 3. నది, ఏఱు.

వాహినీనివేశము నం. వి. అ. పుం. సేనదిగిన చోటు, శిబిరము.

వాహినీపతి నం. వి. ఇ. పుం. 1. సేనానాయకుఁడు. 2. సముద్రుఁడు.

వాహుఁడు నం. వి. అ. పుం. బరువు మోయువాఁడు.

వాహ్యము నం. విణ. (అ. అ. అ.) వహింపఁదగినది, మోయఁదగినది.

వి. అ. పుం. బరువుమోసెడి జంతువు, గుఱ్ఱము, ఎద్దు. మొ. న. బండి.

వాహ్యాళి నం. స్త్రీ. ఈ యర్థమున నం. లో ప్రయోగమున్నట్లు తోఁచదు.

గీ. సముచితావల్ప పరివార సహితుఁ డగుచు, నవనినాథసుతుండు వాహ్యాళి వెడలె ... నైష. 1. 86.

ఉ. పాలును నీరువేఱు పరుపంగల మావుల వేదవీథి వాహ్యాళి యొనర్చునే యలికులాలక ... రామా. 1. 8.

వి

వి న. "అవి" శబ్దముయొక్క అద్యక్షరము లోపింపఁగా మిగిలిన రూపము, సంబంధమును దెలుపునపుడు అనుప్రయుక్తమగు.

సీ. వారివి ధమ్మిల్ల భారావకలిత దివ్యామోద నవపుష్పదామములయు ... భార. ఆది. 3. 156.

అవ. 1. భూతార్థక మధ్యమ పురుషైక వచన ప్రత్యయము.

సీ. ఎంచిరంటివి గాని యీసారి గట్టిగాఁ దెగుఁ గార్యమను వార్త దెలుపవైతి ... విజ. వి. పీఠి. 1. 41.

2. ప్రథమాంతమగు యుష్మదర్థ విశేషణములకు ఏకవచనమునఁ బ్రాయికముగా వచ్చు నాగమము.

మ. .... నిన్నీశుఁగా, స్తవముల్ సేయు శ్రుతుల్, సమస్త జగదంతర్యామివి నీవ ... మనుచ. 2. 75.

3. అమహదర్థమునందు వర్తమానమున ఉన్నానుబంధముమీఁది ప్రథమపురుష బహువచన రువర్ణకమునకు ఆదేశముగా వచ్చు ప్రత్యయము.

ఉదా : చిలుకలు పలుకుచున్నవి.

వి నం. వి. ఇ. పుం. 1. పక్షి. 2. గుఱ్ఱము. 3. యాత్రికుఁడు, బాటసారి. 4. కన్ను.

అవ్య. 1. విశ్లేషము. 2. అతిశయము. 3. అత్యంతము. 4. ఇంచుక. 5. వ్యతిరేకము, మున్నగు వర్థములనిచ్చును.

ఉదా : 1. వియోగము. 2. వికీర్ణము. 3. విస్పష్టము. 4. విలోకనము. 5. విస్మృతి, విక్రయము. మొ.

వింఖము నం. వి. అ. పుం. గుఱ్ఱపుడెక్క.

వింగడము విశ. (సం. విశంకట) (క. వింగడవు.)

1. విశాలము, విస్తృతము.

ఉ. వింగడమైన యొక్కవనవీథిఁ గనుంగొనె నీడ సున్నపున్, రంగుటరంగుపచ్చలయరంగయి పో వెలిదమ్మిబావికిన్, జెంగటమల్లసిల్లు తులసీ వన సీమ శుభాంగి నొక్కబాలం ... ఆము. 5. 4.

2. సుందరము.

సీ. వింగడంబైనట్టి ముంగిట సెలకొన్న బృందావనికి మ్రుగ్గు పెట్టుదాన ...ఆము. 4. 50.

3. విపరీతము.

క. అంగజహరుని ప్రసాదము, నం గలుగుచువచ్చె సుతుఁడు నాఁడాదిగ మా, వంగడమున నది యిప్పుడు, వింగడమై కూఁతురుద్భవించెన్నాకున్. విజ. ని. 2. 8.

క. చెంగటికిఁ జేరి ప్రియని,రో యంగన నీవున్న వితము నరసిన మాకున్, వింగడ మైనదియున్న తె,అం గెలిఁగించెదవొ మమ్ము బాపిడెదవో. భోజసుతా. 3. 84.

4. వేఱు, భిన్నము.

(చూ. వింగడించు.)

జ : వింగడించు, వింగళింపు.

వింగడి(ళి)ంచే స. క్రి. (√వింగడము.)

(క. వింగడిసు.) వేఱుపఱచు.

చ. అమరవరక్షమాసురవరాంచిత వృత్తులు వింగడించి నే,ర్పమరఁగ నాసురూప వినుతాఖిల సద్గుణపాత్రతానిధిన్, విమల సుగంధమాల్యవిని వేశవిభూషితుఁ జేసీ ... హ. వ. 2. 113.

అ. క్రి. దుముకు.

చ. విడిచిన యంత మల్లులటు వెన్కకుఁ జెంగున వింగడింపుచున్, బడిబడి మీసలంటి మెలిఁ బట్టుచు తండలనిల్పి కమ్ముచున్, పిడికిళులూది పట్టుకొని బిట్టుగఁ గేకలు వేయుచున్ బొమల్, ముడిగొనఁ బండ్లు గీటుచు సముద్ధతిచేఁ జెయిసోఁక మీటుచున్. ప్రబంధ. 1. 84.

ఆ. వింగళించి యాటవెలఁదిచందంబున, కోపులందు మీఱి యేపుతోన, మిత్త్రిగణము లతివిచిత్రితంబై కొన, దైవగణము లెదురఁదారసించె. ప్రబంధ. 791.

వింగళింపు వి. (√వింగడించే) మల్లబంధ విశేషము.

వ. ... దండ నిల్కడ కదలుదుటుకలయు మెలకువ వి గళింపు ... ప్రబంధ. 78.

వ. ... వింగళింపు దశావదిశపాదవీక్షణము నయన వీక్షణము ... మల్లుపు. 3. 69.

వించే అ. క్రి. (√ విను[1]) వినవచ్చు, వినఁబడు.

క. ఖలుఁడీ దుర్యోధనుఁ డె,గ్గులతోడన యుద్భవిల్లె గోమాయురు తం,బులు వించె దుర్నిమిత్తం,బులు పెక్కులువుట్టె వీని పుట్టిన వేళన్. భార. సభా. 2. 178.

చ. చెలువుగఁ బుష్పవృష్టి గురిసెన్ సహదేవు పయిన్ దివంబునన్, వెలయఁగ సాధువాదములు వించె సభాసదులెల్ల విస్మయా, కులిత మనస్కులైరి... భార. సభా. 2. 31.

వింజకోన వి. (వింజేము+కోన) వింధ్య పర్వతము యొక్క లోయ.

సీ. గాసినారము రాజ కలశంబు బిడ్డఁడు క్రొవ్వడంచిన వింజకోన లెల్ల ... ఇందు. 2. 50.

వింజేము వి. (సం. వింధ్యః) వింధ్య పర్వతము.

క. ఆ కొలువువారు గరమ చ,లాకృతి నొక పలుకు లేక యందఱు వింజం,బాఁకిడిన కరణి నవశము,దాకారిత చిత్త వృత్తులై యుండంగన్ భార. ఉద్యో. 3. 255.

వ. ... అది .... తన పలుకులా స్థానంబెల్ల సావధానంబగుచు వింజేమాఁకిడి నట్లు వినుచుండ నన్నరేంద్ర చంద్రునకు నిట్లని చెప్పందొడంగె. కళా. 5. 9.

క. అద్దళముఖుఁ డట్లొందు వి,పద్దళ పరికించి యిచ్చవడి మంత్రులు దా,రెద్దియును బల్కకుండిరి, పెద్ద తడవు వింజే మాఁకవెట్టిన భంగిన్ ...భా. రా. యు. 7. 28.

MEMORIAL L... V.R.NARLA D.P.R.I. Acc. No.

వ. ... వింజేమాఁకిడిన భంగి మూరకుండిన ... నైష. 4. 16.

మత్తకోకిల. ఉగ్రశంకర భక్తవత్సల సోమ యీ మఖ సేమలో, నగ్రపూజ లొనర్తు నెవ్వని కావ తిమ్మని పల్కసా, నుగ్రహంబుననా సుమేరుధ న్వర్ధరుండు సమస్త దే,వాగ్రగణ్యులు వింజే మాఁకిడి నట్లు నిల్వనలున్ వనున్. వరాహ. 10. 10.

వింజామర(ము) మి. వి. (వెల్ల + చామర. త. వెణ్సామరై.) తెల్లని చామరము.

సీ. గీ. ... భార్యవింజామఱిడ నొప్పుపాండ్యుఁ గనియె ... ఆము. 4. 58.

వ. ... గంగా యమునలు వింజామరలిడ... హర. 4. 89.

సీ. వింజామరలు వైచు వేల్పుఁబూఁబోఁడుల కంకణ క్రేంకార కలనకంబె ... ఉ. రా. 7. 291.

సీ. చామరం బొప్పు వింజామర యవఁగను .... అం. భా. 2. 193.

క. గొడుగులు వింజామరములుఁ, బడగలుఁ దాలవృంత పట వాసములున్, మృదుని కొసంగిన ధన్యుఁడు, పుడమిని నైకాతపత్రముగఁ బాలించున్. కాశీ. 7. 124.

సీ. కంకణంబులు మ్రోయఁగా నీశయును ధరా రమణియు వింజామరములు వైవ ... దశా. 3. 144.

వింజామర క్రోవి వి. (వింజామర + క్రోవి) ఒక విధమగు బాణసంచు.

మ. ... ద్యుమణింబోలిన పంజులుం బగలువత్తుల్ మంచి యాకాశ బా,ణము వింజామర క్రోవులుం బరుసులున్ బ్రహ్మాండము న్నిండఁగన్. బహు. 4. 76.

క. పంజులును పగలువత్తుల, పుంజము లాకాశ బాణములచే బిరుసుల్, వింజామరక్రోవుల చా,లుం జెలువు వహించె లోక లోచనములకున్ .... రా. వి. 5 61.

వింజామరము సం. వి. అ. న. కంటి తెలుపు.

వింజిలి వి. మత్స్య విశేషము. (శ. ర., బ్రౌ.)

వింజోవి సం. వి. ఇ. ఈ. స్త్రీ. పంక్తి. వరుస.

వింట వి. (√ విన్ను[1]) వినుట.

గీ. ... ఇట్టి యన్యాయమే జాతి నెన్నఁడైనఁదొంటి కతలందుఁ జెప్పఁగా వింటగలదె ... సారంగ. 2. 238.

వింటాలము వి. మల్లబంధవిశేషము, ముప్పది రెండు విన్నాణములలో నొకటి.

సీ. వింటాలము పణమ్ము పెట్లాగు పాఱమ్ము డొక్కరమ్ముత్తరడొక్కరము ... అం. 2. 209.

వ. .... కక్కుకొక్కిన డొక్కెరము తెర ...వింటాలంబును ... కాశనిల్కడయు నృసింహంబును నను ముప్పది రెండు విన్నాణంబుల నాడెంబు పరీక్షించి ... హంస. 1. 206.

వ. ... గశకత్తెర నృసింహంబును కానె నిల్కడయు వింటాలంబును విశదపఱచి ... మల్లుపు. 8. 69.

వింటికోల వి. (విల్లు + కోల) రాళ్లపని వానిధనురాకారమగు సాధన విశేషము. (శ. ర.)

వింటిజోదు వి. (విల్లు + జోదు) ధానుష్కుఁడు, విలుకాఁడు.

క. నలివంప కయ్యమప్పుడు, సొలయక బలమేచి వింటిజోదులు పెలుచన్, నలుపఁగ నెచ్చెలువమునకు, వెలయఁగఁ బెల్లార్చిరపుడు వేలుపులెల్లన్ ... వీర. 4. 152.

వింటితెర్వరి వి. (√ విన్ను) దేవత, గగన చరుఁడు, వేలుపు.

సీ. వింటితెర్వరి మేటి వెల్ల గొరును నిక్కు చెవుల నీలనిక్కి చెలఁగు చెల్ల .... ఉ. రా. 5. 208.

వింటిపట్టు = వింటిపెట్టు వి. (విల్లు + పట్టు) ధన్వంతరము, నాలుగుమూరలు కొలఁది గల నేల. (శ.ర.)

వింటిపెట్టు = వింటిపట్టు అమ్మువేటు నేల.

ద్వి. పిఱిఁదికి నొకవింటి పెట్టోసరించి, అఱచేతఁ జఱచె బిట్ట సురారి శిరము ... రం. రా. ఉ. 17. పొ. 7. పం.

వింటిబ(బ్బ)ద్ద వి. (√ విల్లు.) 1. ధనుస్సు

ఆ. వెట్టి చెఱకుఁ గోల వింటిబద్దకు మల్లె, తీవనారిఁ జేసి భావభవుఁడు, పఱచు పువ్వుఁబోండ్ల పెఱ చోటులన్ మెత్త, విరుల తూఁపులేసి మురుల్చుఁ గొలిపె. వైజ. 2. 36.

LIBRARY ★

2. వింటిరూపమగు వెదురు చీలిక.

సీ. తనవింటిబ్రద్దఁ దిట్టె నటంచు నగ్రజు దూషించి నట్టి పార్థుని హసించి ... దశా. 1. 54.

వింటిరాసి వి. (విల్లు+రాసి) ధనూరాశి.

వింటివాఁడు విశే. (విల్లు+వాఁడు. త. విల్లాణ) ధానుష్కుఁడు, విలుకాఁడు.

క. మనవీటన కాద య్యర్జునునకు పరివింటి వానిఁ జూడఁగ లోకంబున నెందులేమి దెల్లంబు .. భార. ఉద్యో. 2. 167.

గీ. ఇంత ప్రొద్దు కిరీటి కట్టెదుర నిలువ, వెఱవ కున్నప్డు ద్రోణుండ వింటివాఁడు .... భార. విరా. 5. 136.

విండ్లమ్ములాట వి. (విల్లు+అమ్ము+ఆట) బాలక్రీడా విశేషము.

సీ. ... ఒడ్డు, విడుపునెట్టుడుగాయ విండ్లమ్ములాటలు పులిజూదములు కట్టె పుట్ట చెండ్లు ... హంస. 3. 146.

విండ్లవారు వి. (√ విల్లు) ధనుర్ధారులు.

వ. ... అరదంబులకుం దురంగంబులకు విండ్లవారు విండ్లవారికి నద్ధాయుధులు వడ్డంబగు తెఱంగున నిలువ ... భార. భీష్మ. 1. 103.

వింత వి. 1. సొగసు, అందము.

మ. ... కలపం బెంతయు వింతగా నలఁది చెంగల్వ ల్నెఱిన్నించవే, నలిఁ గీల్కొల్పి. పారి. 2. 14.

2. అద్భుతకార్యము.

గీ. ... దొంతరగ నన్న కటినేల్పు వింతలెల్ల ... నీలా. 1. 101.

3. అపూర్వ విషయము.

ఉ. వింటిరె తమ్ములార యొక వింత వినంబడె ... ఉ. రా. 2. 4.

ఉ. ఒక్కతె రెడ్డిప్రక్క వినయోక్తుల వింతలఁ గౌఁగిలింతలన్, జక్కిలి గింతలన్మరసిజంతతనం బునఁ బ్రొద్దుఁ బుచ్చుచో ... శుక. 2. 336.

4. చమత్కారము.

సీ. ఘన భర్తృహరి శతక త్రయంబునఁ బ్రతి శ్లోకంబునను వింతఁ జూపుసొబగు ... దశా. 1. 43.

గీ. విలసదుపమాద్యలంక్రియల్ వింతఁదెలుప... దశా. 1. 11.

5. ఆశ్చర్యము.

శా. అంతం గాంచిరి వారి చూడ్కికన వద్యప్రోద్య దుద్యానముల్, వింతల్ సేయుచునుండఁగా... వాల్మీకి. 2. 22.

6. వినోదము.

క. ఇవ్విధమున నవ్వేలుపు, జవ్వనియును నవ్విభుండు సరివలపులతో, నివ్వటిలం బువ్విలుతుని, యవ్వింతలఁ గొంతకాల మట్లు మెలఁగఁగాన్. కవిరా. 5. 237.

విశే. 1. అపూర్వము, క్రొత్తది.

సీ. వెడవెడ నూఁగారి వింతయై యేర్పడందేరని వళులలో నారు నిగుడ ... భార. విరా. 1. 245.

ఉ. వింతయె మాగధుండు మును వీఁడును వాని సుతుండ కాఁడె ... దశకు. 12. 51.

ఉ. ....వింత మాంసమున్,గావలెనంచు వచ్చితిని... దశా. 1. 280.

చ. .... భయంబునఁ బాఱితి పెక్కుమార్లు వం,చన మధురాపురిన్ విడిచి సాగర మధ్యమునందు డాఁగవే, వనరుహనాభ నీ బిరుదువాఁడితనం బును నాకు వింతయే. భాగ. 10. ఉ. 729.

2. అన్యుఁడు.

సీ. విని కోసలేంద్రుండు కనుకని వీరలఁగలయ నొప్పింపఁగ వలవ దుడుగు ...

గీ. వింత లెవ్వరు మనకిందు వీరి నీవు, భీమ వేత్రాహతుల నడ్డపెట్ట నేల ... భా. రా. యు. 2328.

సీ. .... దాఁచ, నేటికిఁ జెప్పుమా యే నంత దాననె దయలేదొ నామీఁద ... దశా. 2. 365.

3. ఆశ్చర్యకరము.

చ. వెలవెలఁ బాఱు దీవియఱ వింతరుచిం గలిగించు తమ్ములు ... విక్ర. 2. 106.

ఉ. వెన్నెలకుప్పసం బిడిన వింత విలాసము వాని కెక్కుఁగా .... నైష. 6. 50.

మ. నరలోకంబట సిద్ధసాధ్యఫణిగంధర్వాంగనా సేవనా, పరిపాకం బట యెంత వింతయనుచుం బల్మాఱు వీక్షించి ... వసు. 4. 69.

4. అరుదు.

ఉ. పీఁడియ ముట్టుటల్ మిగుల వింతలు పెంపుడు చిల్కబోధతో, రాణ దలిర్పఁ బల్కుట గరం బపురూపము .... కళా. 6. 217.

ఉ. ఏ నొక వింతయే రఘుకులేశ్వర యాదిమ విష్ణుమూర్తివై, యీ నిఖిలావనీతలము నేలెదునిన్ గనుఁగొంటి ... సుద. 1. 99.

జ : వింతకజ్జము, వింతకాఁడు, వింతతనము, వింతరాలు, వింతవాఁడు.

వింతకజ్జము వి. (వింత+కజ్జము) పరిహాసము పకుఁగాను అభక్ష్యవస్తువులతోఁ దయారుచేయు అపూపము.

గీ. సఖులు వడ్డించు వింతకజ్జముల మర్మ, మెఱిఁగి త్రోయుచు ... దశా. 7. 278.

వింతకాఁడు వి. (వింత+కాఁడు) ఆశ్చర్యకరుఁడు.

క. నావుడు న వ్వేశ్యాంబిక, యా వటునింజూచి పిలువ నంపఁగ తే మ,య్యా వింతకాఁడు తానెటఁ, బోవునొ తా వెఱుఁగ మెటకుఁ బోదుమటన్నన్. వైజ. 4. 14.

వింతతనము వి. (వింత+తనము) భేదము, అన్యత్వము.

గీ. పుట్టినింటికేను బోయి యెక్కించుక, యూరడిల్లి వత్తు నువిదనీవు, వింతతనము లేక విభునకుఁ బ్రియము నా,మాఱుగా నొనర్చి మనుము నెమ్మి. హరి. పూ. 1. 170.

వింతరాలు విశ. (వింత+ఆలు) అన్యురాలు.

సీ. ముంగొంగుఁ బసిఁడియై మూల్గు పుణ్యంబుల విబ్బుపీఁగుదు రెట్టి వింతరాండ్రు ... భాగ. 6. 255.

వింతవాఁడు వి. (వింత+వాఁడు) 1. క్రొత్తవాఁడు.

వ. ఓ యుత్తమవిలాసిని నిన్నితర వారవనితల యట్లసత్యవాదిఁగాఁ దలంప నంత వింతవాఁడనే ... కళా. 4. 25.

2. అన్యుఁడు, పరుఁడు.

గీ. ఇవ్విధంబునఁ జనుదెంచి యిగురుబోఁడి, విభునిఁ దన వెక్కనుంచుక వింతవారు, లేరుగా యంచు సదనంబుఁ బాఱఁ జూచి, యలబలము లేని నిజ మందిరాంగణమున. కళాం. 3. 100.

గీ. ... వింతవారలు లేరుగా యింతనంత, నువిద మనవార లేకదా యున్నవారు ... నైష. 4. 17.

విందు వి. 1. చుట్టము, బంధువు.

వ. ఆ సైనికోత్తములు సాత్యకిం గడచి యాచార్యుం గదిసిన.

క. విందులఁ గనిఁ నట్లాతఁడు, మందస్మితుఁడై యెదిర్చి మార్గణజాల, స్పందితులఁ జేసె వారల... భార. ద్రో. 3. 275.

క. విందులకును బ్రహ్మసుఖా, నందంబై భక్తగణమునకు దైవతమై, మందులకు బాలుఁడగు హరి ... భాగ. 10. పూ. 482.

గీ. అన్నఁగంటి దండ్రినిఁగంటి నయ్యఁగంటి, విందురావయ్య విందులు విందు లనుచు ... హరి. పూ. 5. 190.

సీ. విందులు విందులు విందు లంచును బఱతెంచి.... దశకు. 6. 157.

క. ఎందుండి యేమి పనికై, యిందుల కరిగెదవు భూసురేశ్వర ప్రీతిం, బొందితి నినుఁగని తగి యెడు, విందవయితి నాకు నీదువిధముం జెపుమా. భార. శాం. 3. 479.

2. అతిథి.

క. భూసుర కైతవకుసుమశ, రాసన మాయింటి విందవై తివి ... మనుచ. 2. 46.

సీ. ఎడపక గీమున కేతెంచు విందుల కెలమి వల్వలును సొమ్ములు నొసంగు... నీలా. 1. 49.

గీ. ... విందవ నతిథి వామమై వెలయుచుండు... అం. భా. 2. 172.

3. బంధు భోజనము.

చ. ... నేఁడు పడంతుల యొద్దనుంగడున్, నెగడెడు విందు గల్గెనని నెమ్మది మెచ్చుచు వచ్చెఁ జెచ్చెరన్ ... కళా. 3. 197.

క. విందారగింపఁ దగు గో,విందాంఘ్రిమిళింద మనవి విని చనుదెమ్మి, విందాక రాచకలువల, విందా ముఖనిందితారవిందానందా. రా. వి. 2. 93.

ఆ. ప్రియములేని విందు పిండివంటకు చేటు, భక్తిలేని పూజ పత్రిచేటు, పాత్ర మెఱుఁగ నీవి బంగారు చేటురా, విశ్వదాభిరామ వినుర వేమ. వేమ. 2. 49.

వ్యవ. ఒకనాఁడు విందు, ఒకనాడు మందు, విందైన మందైనమూఁడు పూటలకు గుణముతెలియును.

4. అతిథ్యము.

ద్వి. అందుకు కౌశికుం డనుమతించుటయు, విందు సేయుటకు నై వేగంబ యతఁడు ... రం. రా. బాల. 53. పొ. 16. పం.

శా. విల్లుందానును భిల్లుఁ డొక్కఁడరుగన్ విందింట దుగ్ధాన్నమున్, భిల్లుం డన్యుఁడు వెట్ట ...ఆము. 4. 223.

సీ. శబరి యిచ్చిన పండ్ల చవి భరద్వాజుల విందొక్క రీతి భావింపలేదె ... ఉ. రా. 7. 15.

సీ. ... విందు, నాఁగ మనుష్య యజ్ఞము పొల్చు..., ఆం. భా. 2. 171.

విశ. సంతోషము, ప్రియము.

ఉ. ... క్రొం, బట్టుఁ బసిండిసిబ్బిలపుఁ బయ్యెద కొం గొకయింత జాఱ చ, న్గట్టు లలాటలోచ మని కన్నులు మూఁటికి విందు సేయగన్. హర. 5. 47.

శా. ... అందైన నిం,దైన విం,దై వాదం బొనఁ గూర్చునే మదికి నిట్లానంద సందోహమున్ ... వసు. 2. 16.

జ : విందుపురుగు, విందువచ్చు.

విందుపురుగు(వు) వి. (√ విందు) ఒకజాతి సాలె పురుగు.

సీ. పాదొట్టనఁగ లూత పరగుఁ దద్భేదంబు తోఁచు నీగపులి విందుపురు వనఁగ ... ఆం. భా. 2. 87.

విందువచ్చు అ. క్రి. (విందు+వచ్చు) అతిథియయి వచ్చు.

వ. ఇందుధరుండు మన మందిరమునకు విందువచ్చి నాఁడు ... హర. 1. 19.

విందువు నం. విశ. ఉ. 1. బుద్ధిమంతుఁడు. 2. దాత, ఈవి గలవాఁడు.

వి. ఉ. పుం. బిందువు.

వింధ్య నం. వి. ఆ. స్త్రీ. 1. లవలీలత. 2. చిన్న యేలకి తీఁగ.

వింధ్యకూట(క)నుఁడు నం. వి. అ. పుం. అగస్త్యుఁడు.

వింధ్యకూటుఁడు నం. వి. అ. పుం. = వింధ్య కూటనుఁడు.

వింధ్యము నం. వి. అ. పుం. 1. పర్వత విశేషము, సప్త కులపర్వతములలో నొకటి.

వింధ్యవాసిని నం. వి. ఈ. స్త్రీ. వింధ్యపర్వతమందు నివసించు నొకానొక దేవత.

సీ. వింధ్య వాసిని కేకవీరకు మున్నుగా నెల్ల వేల్పులకు బిందించి మ్రొక్కి ... ద్వా. 4. 259.

వింధ్యాటవి నం. ఈ. స్త్రీ. వింధ్య పర్వతము మీఁది పెద్ద యడవి.

వింశకము నం. వి. అ. పుం. ఇరువది. (సంఖ్య)

వింశతి నం. వి. ఇ. స్త్రీ. ఇరువది.

వింశతికము నం. విశ. (అ. ఆ. అ.) ఇరువదికి దగినది, వింశతి సంఖ్యకు యోగ్యము.

వింశతితమము నం. విశ. (అ. ఈ. అ.) ఇరువదియవది.

వింశతీశి నం. వి. న్. పుం. ఇరువది గ్రామముల యధికారి.

వింశతీశుఁడు నం. వి. అ. పుం. = వింశతీశి.

వింశము నం. విశ. (అ. ఈ. అ.) ఇరువదియవది.

వి. అ. పుం. ఇరువదియవ భాగము.

వింశి నం. వి. న్. పుం. 1. ఇరువది. 2. ఇరువది గ్రామముల కధికారి.

వికంక(ట)తము నం. వి. అ. పుం. వృక్షవిశేషము. ములు వెలమ. (వృ. వి.)

(దీనికఱ్ఱతో తెడ్డుచేయుదురు.) "పుల్ల వెలఁగ" అని (కొందఱు.)

వికంపము నం. విశ (అ. ఆ. అ.) 1. ఉబుకునది, పైకి లేచునది. 2. చంచలము, స్థైర్యము లేనిది.

వికంపితము నం. విశ. (అ. అ. అ.) 1. వడఁకింపఁబడినది, వణఁకునది. 2. అదరునట్టిది. 3. చంచలమైనది.

వికచము నం. విశ. (అ. ఆ. అ.) 1. వికసించినది. 2. వ్యాపించినది, ప్రసరించినది. 3. కేశములేనిది, వెండ్రుకలు లేనిది. 4. మూర్తిమంతమైనది, స్పష్టముగాఁ గాన్పించునది.

వి. అ. పుం. ధ్వజము, టెక్కెము

వికట నం. వి. ఆ. స్త్రీ. వజ్ర వారాహి యను దేవత.

వికటకవి నం. వి. ఇ. పుం. వికటముగా మాటలాఁడువాఁడు, హాస్యకరుఁడు, (శ. ర.)

వికటపీఠము నం. వి. అ. పుం. న. మౌక్తిక దోషము.
సీ. వికట పీఠంబులు విలసిల్లు బుడుపులు జాగుడై
జిగిచెడ్డ జాఠరంబు ... రత్నపరీక్ష. 50. వ.

వికటము నం. విశ. (అ. అ. అ.) 1. వికృతమైనది, చూడ నసహ్యామైనది. 2. అంగవికారమైనది. 3. భయంకరమైనది. 4. విశాలము, పెద్దది, విరివి యైనది. 5. గర్వము గలది. 6. సుందరమైనది, చక్కనిది. 7. ముఖము చిట్లించుకొనునది, కను బొమ్మలు ముడివేయునది. 8. గూఢమైనది, తెలి యనిది 9. మాఱిన యాకారము గలది. 10. పెద్ద పండ్లుగలది, మిట్టపల్లములు గలది.
న. కుఱువు.

వికటించు నం. అ. క్రి. ప్రతికూలించు.
సీ. కాంత నీ వేకవాక్యముగ వర్తించుచువికటింప
నేల యో శుకవతంస ... భాను. 3. 56.

వికత్థ నం. వి. అ. స్త్రీ. 1. డంబములు చెప్పుకొనుట, ఆత్మస్తుతి. 2. స్తుతి, పొగడ్త. 3 నిందాస్తుతి. 4. ఉద్ఘోషించుట, బిగ్గరగాఁ జెప్పుట.

వికత్థనము నం. వి. అ. వి. 1. ఆత్మస్తుతి, డంబము చెప్పుకొనుట. 2. వ్యాజస్తుతి. 3. స్తుతి, పొగడ్త.

వికత్థనుఁడు నం. విశ. (అ. ఆ. అ.) 1. ఆత్మస్తుతి చేసి కొను వాఁడు, డంబము చెప్పుకొనువాఁడు. 2.వ్యాజ స్తుతి చేయువాఁడు.

వికము నం. వి. అ. న. ముఱ్ఱుఁబాలు, అప్పుడే యీనిన యావుపాలు.

వికరము నం. వి. అ. పుం. రోగము, జబ్బు.

వికరాలము నం. విశ. (అ. ఆ. అ.) మిగుల కరాళ మైనది, మిక్కిలి భయంకరమైనది.

వికర్ణుఁడు నం. వి. అ. పుం. 1.ధృతరాష్ట్రు పుత్రులలో నొకఁడు, ఒకానొక భారతవీరుఁడు. 2. కర్ణ పుత్రుఁడు.

వికర్తనము నం. వి. అ. పుం. అర్కవృక్షము, జిల్లేడు చెట్టు.

వికర్తనుఁడు నం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. తండ్రిరాజ్యమును బలాత్కారముగా లాగు కొనిన కొడుకు.

వికర్మము నం. వి. స్. న. 1. అన్యాయకార్యము, నిషిద్ధకృత్యము, అపవిత్రకార్యము. 2. విభిన్న కార్యము.

వికర్మస్థుఁడు నం. విశ. (అ. ఆ. అ.) నిషిద్ధమైన పనులు చేయువాఁడు, కుత్సితాచారముల కలవడిన వాఁడు.

వికర్మకుఁడు నం. విశ. (అ. ఆ. అ.) 1. చెడుపని చేయువాఁడు, దుష్టుఁడు. 2. వేఱు వేఱు పనులలో వినియోగింపఁబడినవాఁడు, వివిధ కర్మలుగల వాఁడు.
వి. అ. పుం. అంగడి పారుపత్తెకాఁడు, దుకాణముల మీఁది పన్ను వసూలు చేసెడి యధికారి.

వికర్ముఁడు నం. విశ. స్. 1. చెడ్డపని చేయువాఁడు. 2. పనిమానిన వాఁడు.

వికర్షణము నం. వి. అ. పుం. మన్మథుని బాణపంచకములో నొకటి.
వి. దూరముగా లాగుట. 2. (మల్ల యుద్ధమున) అడ్డముగాఁ ద్రోయుట.

వికర్షము నం. వి. అ. పుం. 1. దూరముగా లాగుట, ప్రక్కగా నీడ్చుట. 2. బాణము, అమ్ము.

వికల నం. వి. ఆ. స్త్రీ. (జ్యోతి.) కలలో నఱువదవ వంతు. (చూ. కల.)

వికలము నం. విశ. (అ. ఆ. అ.) 1. ఒకభాగము, లేక యవయవము లేనిది, లోపముగలది, అసంపూర్ణ మైనది. 2 బెదరినది, భయపెట్టఁబడినది. 3. శూన్య మైనది, వట్టిది. 4. క్షుబ్ధమైనది, కలఁతనొందినది, అధైర్య పడినది. 5. నిరుపయోగము, విఫల మైనది. 6. తప్పినది. 7. క్షీణించినది, కృశించినది.

వికలాంగుఁడు నం. విశ. (అ. ఆ. ఈ. అ.) వికలమైన యవయవములు గలవాఁడు.

వికలీకరణము నం. వి. అ. న. 1. వికలముగాఁ జేయుట, వికలాంగునిగాఁ జేయుట. 2.కలవర పెట్టుట, క్షోభ పెట్టుట.

వికల్పజాలము నం. వి. అ. న. వలవలె నుండెడి సంశయము, ఎట్లును తోఁచని స్థితి.

వికల్పనము నం. వి. అ. న. 1. సంశయమునొందుట, విచికిత్సపడుట. 2. అనిశ్చయము, నిశ్చయము లేమి

వికల్పము నం. వి. అ. పుం. 1. సంశయము, కోటి ద్వయాత్మక జ్ఞానము, విచికిత్స. 2. ఊహ, భావన. 3. కల్పనము. 4. విధము. 5. అజ్ఞానము. 6.తార తమ్యము. 7. (వ్యాక.) పక్షప్రాప్తి. (కలుగుట, కలుగకుండుట.)

వికలోపహారము సం. వి. అ. పుం. ఐచ్ఛికమైన దానము.

వికల్మషుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మాలిన్యము లేనివాఁడు, కలంకము లేనివాఁడు. 2. పాపములేని వాఁడు, తప్పు (అపరాధము) లేనివాఁడు.

వికవిక వి. 1. నవ్వుటయందలి ధ్వని కనుకరణము.

క. అనుచు సురగురుఁడు పలికిన, విని బ్రహ్మసురేంద్రుఁ జూచి వికవికనగి ... పార్వ. 2. 103.

చ. వికవిక నవ్వియక్కపట విప్రకుమారుఁడు మేలు లెస్సవా,నికినయి రాగబంధమును నిల్పె మదిం దరళాయతాక్షి మీ,సకియ ... హర. 4. 27.

2. తెగడుటయం దగు ధ్వని కనుకరణము.

ద్వి. దీకొల్పి వికవికఁ దెగడువల్లియలు, చేకొని వారింపఁ జేరుగోపికల ... అ. మ. క. 2. 124. పు. 11. పం.

వికష(స) సం. వి. అ. స్త్రీ. మంజిష్ఠ- మంజిడి. (వృ. వి.)

వికసనము సం. వి. అ. న. వికాసము.

వికసించే సం. అ. క్రి. వికాసముపొందు.

క. జనపతియు నా సుకేశీ,వనితావదనంబు తెప్ప వాల్పక వీక్షిం,చెను రాకాచంద్రోదయ,మునఁ గలువల పగిది వయనములు వికసింపన్ ... వరా. 3. 112.

వికసింపించే సం. స. క్రి. (√వికసించు) వికసింపఁ జేయు.

సీ. ... నవ్యగీతులఁ బ్రేంకణము వికసింపించి వనిత యొక్కతె ప్రసవములుగోసె ... పి. శకుం. 2. 138.

వికసితము సం. విశే. (అ.ఆ.అ.) వికసించినది, విరిసినది. (పుష్పము. మొ.)

వికసిల్లు సం. అ. క్రి. 1. వికాసముపొందు.

చ. అనవుడు నట్లకాకయని యా నరనాయకుఁ డాత్మ నమ్మతిం,చినవెడ విశ్వవేది వికసిల్లుచే... మార్కం. 8. 26.

(ఇట "ఆనందించు" అని భావము.)

గీ. అనిన విని వికసిల్లి యిట్లనియె నింతి... దశకు. 5. 27.

2. ఒప్పు, ప్రకాశించు.

క. సుకవి నిరూపణములచేఁ, బ్రకటిల్లుచు రూపకములు ఒహుళాకృతులై, వికసిల్లువాని తెఱఁగులు, వికటంబులు దెలియవలయు వివిధస్మృతులన్. కావ్యా. 5. ఉల్లా. 22.

వికస్వ(శ్వ)రము సం. విశే. (అ. ఆ. అ.) 1. వికసించునది, విరియునది. 2. బిగ్గరమైనది, స్పష్టముగా వినఁబడునది.

వికారము సం. వి. అ. పుం. 1. ఆకారమున మార్పు, స్వభావమున మార్పు, స్వాభావిక స్థితినుండి మాఱుట. 2. రూపాంతర ప్రాప్తి, మాఱుపాటు. 3. రోగము, వ్యాధి. 4. చిత్తవృత్తి, మనోవ్యాపారము. 5. బొమలు ముడుచుట, చిట్లించుట. మొ. ముఖచిహ్నము. 6. (సాంఖ్య) మూల ప్రకృతి నుండి పుట్టినది. (మహదాది) 7. గాయము.

వికారహేతువు సం. వి. ఉ.పుం. ఆకర్షణము, ఆందోళనము గలిగించు కారణము.

వికారి సం. విశే. (న్. జీ. న్.) 1. వికారముగలది, మార్పుహొందినది. 2. మాఱునది. 3. చెఱుచునది.

వికారితము సం. విశే. (అ. ఆ. అ.) వికారము గలదిగాఁ జేయఁబడినది, మార్పఁబడినది.

వికాల(క)ము సం. వి. అ.పుం. అసురసంధ్యాకాలము. (ఇది దేవపిత్రాది కర్మల కనర్హకాలము.)

వికావిక సం. వి. అ. స్త్రీ. కాలమును దెలుపు ఘటీయంత్ర విశేషము.

(నీటిమీఁద నుంపఁగాఁ గ్రమముగా నిండుటచేఁ గాలపరిమితిని దెలిపెడి తెజ్జముగల రాగి పాత్ర.)

వికావిక విశే. చెల్లాచెదరైనది.

క. ... నుగ్గులయి యపురుసపురయి, గగ్గులుకాదై వికావికలయి యమర్త్యుల్ ... కాశీ. 7. 87.

క. ... తత్పరిజనము వికావికలయ్యెన్.దశకు. 2. 64.

వికావిక వి. నవ్వుటయం దగుధ్వని కనుకరణము.

క. ... కులశీలంబులు వఱదం, గలపితివిఁక నేమి యని వికావిక నగుచున్ ... వేం. పంచ. 3. 146.

ఉ. కారణమేమిలేకయె వికావిక నవ్వును ... కవిరాజ. 5. 186.

వికాస(శ)నము సం. వి. అ. న. 1. స్పష్టపఱచుట, స్పష్టముగాఁ జూపుట. 2. (పువ్వు. మొ.) వికసించుట, విరియుట.

వికాస(శ)ము సం. వి. అ. పుం. 1. స్పష్టపఱచుట, స్ఫుటముగాఁ జూపుట. 2. (పువ్వు. మొ.) వికసించుట, విరియుట. 3. ఋజుపద్ధతి, సరళమార్గము. 4. వక్రపద్ధతి, కుటిలమార్గము. 5. సంతోషము. 6. ఆకాశము. 7. ఆతురత, తీవ్రవాంఛ. 8. ఏకాంతము. 9. వృద్ధి, పెరుఁగుదల.

వికాసి(శి) సం. విశే. (న్. సి. న్.) 1. దృశ్యమగునది, స్పష్టముగాఁ గనఁబడునది. 2. వికసించునది, విరియునది. 3. ప్రకాశించునది.

వికాసించు=వికసించు సం. అ. క్రి. వికాసము నొందు.

శా. ... అంతస్తాపము మాన్పఁగా వలయునన్లైనంత్రియం తాఱఁ జే,యింతున్ వీనికి రెట్టిసొమ్ములు మనం బెంతే వికాసింపఁగన్. రుక్మాం. 4. 113.

క. ... భూమీసురుఁ గనుఁగొని నగు, మోమున నిట్లని యెడెందము వికాసింపన్ ... శ్రీరం. 2. 98.

వికిరణము సం. వి. అ. న. 1. చెదరఁగొట్టుట, ఇటునటుఁ జల్లుట. 2. అంతటను వ్యాపింపఁ జేయుట. 3. చీల్చుట. 4. హింసనము, చంపుట. 5. జ్ఞానము. పుం. అర్కవృక్షము, జిల్లేడు చెట్టు.

వికిరము సం. వి. అ. పుం. 1. చెదరిన భాగము. 2. విఘ్న శాంతికై చల్లబడిన దూర్వాంకురాదికము.

శ్లో. లాజచందన సిద్ధార్థ భస్మ దూర్వాంకురాక్షతాః, వికారా ఇతి సందిష్టాస్సర్వ విఘ్నవినాశనాః. (తంత్రసా. వాచ.)

3. అసంస్కృతులై, మృతులయిన పితరుల నుద్దేశించి శ్రాద్ధములందు దర్భలపై నుంచఁబడు నన్నము.

శ్లో. అసంస్కృత ప్రమీతానాం యోగినాం కులయోషితాం, ఉచ్ఛిష్టం భాగధేయంస్యాత్, దర్భేషు వికిరశ్చయః. (ఆ. త. వాచ.)

4. పక్షి. 5. నూయి. 6. వృక్షము.

వికీర్ణజ్ఞము సం వి. అ. న. పరిమళ ద్రవ్య విశేషము.

వికీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1. చెదరినది. విడిపోయినది. 2. చేల్లఁబడినది. 3. ప్రసిద్ధమైనది.

వికుంఠము సం. వి. అ. న. విష్ణులోకము.

వికుంఠితము సం. విశే. (అ. ఆ. అ.) 1. మొద్దైనది, మొఱపోయినది, మొద్దుగాఁ జేయఁబడినది. 2. మూఢము, మూర్ఖము.

వికుర్వాణుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. మార్పు పొందినవాఁడు. 2. సంతోషించినవాఁడు.

వికు(క్ర)స్రుఁడు సం. వి. అ. పుం. చంద్రుఁడు.

వికూజనము సం. వి. అ. న. 1. పావురముకూఁత: పక్షికూఁత. 2. పేగులార్చుట.

వికూణనము సం వి. అ. న. ఓరచూపు.

వికూణిక సం. వి. ఆ. స్త్రీ. నాసిక, ముక్కు.

వికృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. మార్పుచెందినది. మాఱినది. 2. తెవులు గలది. 3. అంగవికారము గలది, విరూపమైనది. 4. అసంపూర్ణమైనది. 5. మనోవికారము గలది, భావోద్రేకము గలది. 6. ఇష్టము లేనిది, విసిగినది. 7. అసహ్యమైనది, చీఁదఱైనది. 8. అసాధారణమైనది. 9. స్వాభావికముగానిది, స్వభావ విరుద్ధమైనది. 10. పాడుచేయఁ బడినది, చెఱుపఁ బడినది. 11. రోగయుక్తము, వ్యాధిగ్రస్తము.

వి. అ. న. 1. మార్పు. 2. హీనస్థితికి మాఱుట. 3. తెవులు, రోగము. 4. ఇష్టములేమి, వసుగు.

వికృతి సం. న. ఇ. స్త్రీ. 1. ఉద్దేశము, మనస్సు, రూపము మొదలగువాని మార్పు. 2. స్వభావ విరుద్ధస్థితి. 3. రోగము. 4. మానసికోద్రేకము, కోపము, రోగము మొ. 5. భావము, చిత్తవృత్తి. 6. బలాత్కారముగఁ బట్టుకొనుట. 7. పులిసిన కల్లు. 8. భూతము, దయ్యము. (విల్యమ్సు) 9. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

వికృష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. దూరముగా లాగఁబడినది, ఈడ్వఁ బడినది, ఆకర్షింపఁబడినది. 2. పొడవుగాఁ జేయఁ బడినది. 3. ఉద్ఘోషింపఁబడినది, చాటఁబడినది, మొఱపెట్టఁ బడినది. 4. కఠినమైనది, నిర్దయము, క్రూరము. 5. చక్కఁగా దున్నఁ బడినది.

వి. అ. న. 1. మొట్ట. 2. నింద.

వికేశి సం. వి. ఈ. స్త్రీ. 1. విరియఁబోసికొనిన జొట్టు గల స్త్రీ, వీడిన కొప్పుగల స్త్రీ, 2. వెండ్రుకలు లేని యాఁడుది. 3. వేణి, జెడ. 4 అష్టమూర్తియైన శివునికి మహీరూపమున నున్నపుడుండు భార్య.

శ్లో. సూర్యోజలం మహీవాయుర్వహ్నిరాకాశమేవచ, దీక్షితో బ్రాహ్మణ స్సోమ ఇత్యేతా స్తన వక్రమాత్॥ సువర్చలాతథై వోషావికేశీ చాప రాశివా, స్వాహాది శ స్తథా దీక్షా రోహి ణీ చ యథాక్రమమ్. (మార్క. వాచ.)

వికేశుఁడు సం. విణ. (అ. ఆ. ఈ. ఆ.) 1. వీడిన వెండ్రుకలు గలవాఁడు. 2. వెండ్రుకలు లేని వాఁడు.

వికోశ(ష)ము సం. విణ. (అ.ఆ.అ.) 1. పొట్టు లేనిది. 2. కోశము లేనిది, ఒఱలేనిది.

విక్కను అ. క్రి. (విక్కు+అను) విక్కుమను ధ్వని కలుగు.

ద్వి. వ్రక్కలై కూడఁ జొరాణికు మేను, విక్కన విరియుడు విరివిరి యనుచు ... బస. పురా. 185. పా. 20. పం.

విక్కము సం. వి. అ. పుం. పిల్ల యేనుఁగు, గజశాబకము.

విక్కవిరియు అ. క్రి. (విరియు+విరియు) మిక్కిలి విరియు, మిగుల సంతోషించు.

వ. ... సమ్మోదంబున విక్కవిరిసి రక్కసుని యురంబున ... భాగ. దశ. పూ. 276.

విక్కు అ. క్రి. 1. విశ్లథమగు, వదులగు.

ఉ. క్రిక్కిఱి చేన్నుఁదోయి యిరుగ్రేవల కాంతియుఁ బంచబాణుఁగ్రొ, వ్వెక్కఁగఁ జేయ హస్త యుగమెత్తి విహారభరంపుఁ జేర్మికిన్, విక్కి ప్రసూనము ల్గురియువేవలి వీడిచి కొప్పు వెట్టుచోఁ, జొక్కులఁ బెట్టె భూవరుని చూపులఁ గోమలి బాహుమూలముల్. నైష. 7. 194.

2. గర్వించె.

ఉ. చక్కెర విల్తు పక్కెరల జెక్కినటంచుమ విక్కి విక్కివే, డెక్కుడు మాటలం బదరె దింతియ కాని యవారియాన వా,ల్చక్కెరఁ బెట్టె రాముకతఁ జెక్కగ నేర్చుచుఁ బెంచి నట్టి యా, యక్కను జూడవై తివి గదా ప్రమదాళినిగూఢ కీరము. రా. వి. 4. 66.

ద్వి. విక్కుచుఁ జొక్కుచు విఱ్ఱవీఁగుచును, మిక్కిలి తమకంబుమే కొనఁగ్రొత్త, సింగారమూనె ... శి. సారంగ. 1. 5. పా. 4. పం.

3. విజృంభించె.

క. అక్కొమ్మ మెకపు జోదులు, విక్కుచు నక్కొండ యెక్కివిరిదేనియలన్, జొక్కటపుఁ దియ్యపండుల, జెక్కర తెలినీళ్ల నలువు సడలించి తగన్. అచ్చేరా. కిష్కిం. 89.

4. నిందించు, అధిక్షేపించు.

క. తక్కిన పాండుకుమారుల, విక్కుచు శస్త్రంబు చేత విడిచిన గురునిం, ద్రొక్కితలఁద్రుంచు వానిన్, ప్రుక్కక రణ వీథిఁ బొడుతుఁ జోద్యముగాగన్. సేతుఖం. 3. 93. పా.

(ఇది యశ్వత్థామ యనుమాట.)

వి. 1. గర్వము.

ద్వి. దాని చెక్కుల టెక్కు దాని బల్ విక్కు, దాని మోము మెఱుంగు దాని తెఱంగు ... శి. సారంగ. 1. 7. పా. 9. పం.

2. విరియుట యందగు ననుకరణము.

ద్వి. విషయ వాసన మదివీడ్కొన్న యపుడె, విషయషడ్వర్గంబు విక్కనవిరియు ... ప్రభు లింగ. 5. 157. పా. 16. పం.

3. విఱుగు నప్పుడగు ధ్వని కనుకరణము.

ద్వి. విపులేంద్రముని వీఁపు విక్కన విఱిగె ... బస. పు. 158 పా. 13. పం.

విక్రమ సం. వి. అ. పుం. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

విక్రమణము సం. వి. అ. న. విష్ణుదేవుని యంగ.

విక్రమము సం. వి. అ. పుం. 1. అడుగు, అంగ. 2. అడుగులు వేయుట, నడచుట. 3. గెలుచుట, జయించుట. 4. వీర్యము, పరాక్రమము. 5. బలము, శక్తి.

విక్రమాదిత్యుఁడు సం. వి. అ. పుం. సుప్రసిద్ధుఁడైన యొకరాజు.

(ఇట్లే, "విక్రమార్కుఁడు.")

విక్రమి సం. విశే. (న్. జి. న్.) 1. పరాక్రమము గలవాఁడు, శౌర్యవంతుఁడు 2. బలవంతుఁడు, శక్తిగలవాఁడు.
వి. న్. పుం. 1. సింహము. 2. శూరుఁడు. 3. విష్ణువు.

విక్రమించు సం. అ. క్రి. 1. పరాక్రమము చూపు.
ఉ. ... రాజుల, య్యాదవు ముందటన్ జయ జయ ధ్వను లిచ్చిరిగాని వాని శౌర్యోదయ వృత్తి కట్టెదురనోపర యెవ్వరు విక్రమింపగన్. భార. సభా. 2. 97.
వ. అనవరతానోన్యవ్యసంగతంబు లగు చక్రంబుల నతిక్రమించెడు క్రమంబులఁ గుచంబులు విక్రమింప నిజకరాఘాతంబులఁ... శుకచరి. 2. 20.
(ఇట 'నతిశయింప' ననిభావము,)
చ. అపుడు సుమాలి ... విపులశతాంగమున్ మెఱయవేచని మార్కొని విక్రమించినన్. ఉ. రా. 2. 65.

విక్రముఁడు సం. వి. అ. పుం. 1. ప్రఖ్యాతుఁడైన యుజ్జయినీ పట్టణపు రాజు, విక్రమాదిత్యుఁడు, విక్రమార్కుఁడు. 2. విష్ణువు.

విక్రయము సం. వి. అ. పుం. అమ్మకము.

విక్రయానుశయము సం. వి. అ. పుం. 1. అమ్మకము రద్దుచేయుట. (ఆ. ని.) 2. అమ్మకము రద్దు చేసి కొమటకైన వివాదము. (వాచ.)

విక్రయి సం. విశే. (న్. జి. న్.) వ్యాపారి, అమ్మువాఁడు.

విక్రయించు సం. స. క్రి. అమ్ము.
మ. .... కలత్రమున్ వరకుమారుం గాశిలో విక్రయించి నిరూఢంబగు సత్యమూర్వరఁ బ్రతిష్ఠించెన్ ... శై. భా. 4. 128.

విక్రయికుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వ్యాపారి, అమ్మువాఁడు.

విక్రాంత సం. విశే. (ఋ. త్రీ. ఋ.) పరాక్రమము గలవాఁడు.
వి. ఋ. పుం. 1. వీరుఁడు. 2. సింహము.

విక్రాంతము సం. విశే. (అ. ఆ. అ.) 1. అంగవేయఁబడినది, దాఁటఁబడినది, 2. బలము గలది, పరాక్రమము గలది. 3. జయించినది. గెలిచినది.
వి. అ. పుం. 1. సింహము.
న. 1. అంగ. 2. వీర్యము, పరాక్రమము. 3. వైక్రాంతమణి.

విక్రాంతి సం. వి. ఇ. స్త్రీ. 1. అడుగువేయుట. అంగవేయుట. 2. గుఱ్ఱపునడక. 3. పరాక్రమము, వీర్యము.

విక్రాంతుఁడు సం. వి. అ. పుం. వీరుఁడు, యోధుఁడు.

విక్రియ సం. వి. ఆ. స్త్రీ. 1. మాఱువు. 2. మనోవికారము, కోపము, రాగము, అసంతుష్టి మొ. 3. వైకల్యము. 4. కనుబొమలు ముడుచుట మొ. ముఖచిహ్నము. 5. ఆకస్మికమగు గగుర్పాటు మొ.

విక్రేత సం. వి. ఋ. పుం. విక్రయించువాఁడు.

విక్రేయము సం. విశే. (అ. ఆ. అ.) అమ్మఁదగినది.

విక్రోశనము సం. వి. అ. న. 1. మొఱపెట్టుట, ఉద్ఘోషించుట. 2. నిందించుట.

విక్లబము సం. విశే. (అ. ఆ. అ.) 1. భయమునకు లోనైనది. భయపడినది. 2. పిఱికి, ధైర్యము లేనిది. 3 పరవశమైనది, (ఒకదానికి) లొంగినది. 4. కలవరపడినది, క్షోభపడినది. 5. బాధింపఁబడినది, దుఃఖము కలుగఁజేయఁబడినది. 6. విసిగినది, వినుగు చెందినది. 7. తొట్రుపడినది.

విక్లిన్నము సం. విశే. (అ.ఆ.అ.) 1. మిగులఁదడిసినది, తేమగలది. 2. క్షీణించినది, వాడినది. 3. ముదిసినది.

విక్లిష్టము సం. విశే. (అ.ఆ.అ.) 1. మిక్కిలి బాధింపఁబడినది, మిగుల క్లేశపెట్టఁబడినది. 2. హాని కలుగఁజేయఁబడినది.
వి. అ. న. ఉచ్చారణము నందలి లోపము.

విక్లేదము సం. వి. అ. పుం. 1. పూర్తిగాఁదడియుట. 2. కరఁగిపోవుట.

విక్షతము సం. విశే. (అ ఆ. అ.) 1. గాయపఱుపఁబడినది, కొట్టఁబడినది. 2. ముక్కలుగాఁ జేయఁబడినది.
వి. అ. న. 1. గాయము చేయుట. 2. గాయము.

విక్షావము సం. వి. అ. పుం. 1. కాసరోగము, దగ్గు. 2. తుమ్ము. 3. ధ్వని, చప్పుడు.

విక్షిప్తము సం. విణ. (అ.ఆ అ.) 1. చెదరినది. చెదరఁగొట్టఁ బడినది. 2. (ఉద్యోగము మొ. దానినుండి) తొలఁగింపం బడినది. 3. వంపబడినది. 4. కలవర బడినది. 5. (వాదము) ఖండింపఁబడినది. 6. (యోగ.) చిత్తము యొక్క స్థితి విశేషము· "క్షిప్తం, మూఢం, విక్షిప్త, మేకాగ్రం, నిరుద్ధ మితి చిత్తభూమయః."

విక్షిరము సం, వి. అ. పుం. అర్కవృక్షము, జిల్లేడు చెట్టు.

విక్షేపణము సం. వి. అ. న. 1. త్రోసివేయుట, (బాణము) ప్రయోగించుట. 2. చెదరుట, ఇటునటుఁ బోవుట. 3. కలవరపడుట. 4. దూరీకరణము, ఉద్యోగాదులనుండి తొలఁగించుట.

విక్షేపము సం. వి. అ. పుం. 1. దూరముగా ద్రోయుట, చెదరఁగొట్టుట. 2. ప్రయోగించుట, (బాణము మొ) విడుచుట. 3. అలల వలెఁగదలుట, కంపమొందుట. 4. ఇటునటుఁ గదుపుట, ఆడించుట. 5. కలవరపాటు. 6. భయము. 7. వాదఖండనము. 8. ధ్రువరేఖ. 9. స్త్రీల సత్త్వజమైన యలంకార విశేషము. 10. కార్యాంతర మిషచే వాదమును నిలుపుట, నిగ్రహస్థాన విశేషము.

విక్షేపశక్తి సం. వి. ఇ. స్త్రీ. (వేదాంత.) అవిద్యాశక్తి విశేషము, లేనిదానినున్నట్టు కనఁబడఁ జేయు మాయాశక్తి.

విక్షేపించు సం. స. క్రి. త్రోయు, చిమ్ము.

శా. శ్రేణీభూతములై దిగంతముల విక్షేపించు సౌమిత్రి దో, స్స్ఫూర్జాగ్రోజ్ఝిత...బాణములు వర్షింపంగ .... భా. రా. సుం. 443.

విక్షోభము సం. వి. అ. పుం. 1. కదలుట, చలించుట. 2. మానసిక క్షోభము, కలవరపాటు, భయము. 3. బాధ, నొప్పి.

విక్షోభించు సం. అ. క్రి. బాధపడు.

శా. హాలాపానము మాంసభక్షణము నత్యాసక్తిఁ గావింప వ్యాచ్ఛాలాది ప్రరుజా వ్యథల్ గలిగి విక్షోభించుచున్ ధాత్రిఁ జం, డాలత్వంబు భజించె సువ్రతము లిష్టాపూర్తముల్లేమి ... బ్రహ్మోత్తర. 2. 98.

విఖండితము సం. విణ. (అ.ఆ.అ.) 1. ఖండింపఁబడినది, పగులఁగొట్టఁ బడినది, విభజింపబడినది. 2. రెండు ముక్కలుగాఁ జేయఁబడినది. 3. వికలాంగముగాఁ జేయఁబడినది. 4. (వాదము) ఖండింపఁబడినది.

విఖండించు సం. స. క్రి. నఱకు.

గీ. రాక్షసుఁడు వైచినట్టి యాప్రబల శక్తి, శక్తి వైచి విఖండించె శంభుశక్తి ... కాశీ. 6.244.

విఖా(ఖ)నసుఁడు సం. వి. అ. పుం. 1. వానప్రస్థుఁ డయిన ఋషి. 2. ఒకానొకముని.

విఖాన సం. వి. అ. స్త్రీ. జిహ్వా, నాలుక. (విల్యమ్సు)

విఖురుఁడు సం. వి. అ. పుం. 1. రాక్షసుఁడు. 2. చోరుఁడు, దొంగ.

విఖు(వు) సం. విణ. (ఉ.) ముక్కిఁడి, ముక్కు లేని వాఁడు.

విఖ్యాతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రసిద్ధమైనది, పేరుపొందినది. 2. పిలువఁ బడినది, పేర్కొనఁబడినది. 3. ఒప్పుకొనఁ బడినది, అంగీకరింపఁబడినది.

విఖ్యాతి సం. వి. ఇ. స్త్రీ. ప్రసిద్ధి, కీర్తి.

విఖ్యాపనము సం. వి. అ. న. 1. ప్రకటించుట, ఉద్ఘోషించుట. 2. వివరించుట, స్పష్టపఱుచుట. 3. ఒప్పుకొనుట, అంగీకరించుట.

విఖ్ర(ఖు)ఁడు సం. విణ. (అ. ఆ. అ.) ముక్కిఁడి, ముక్కులేనివాఁడు.

విగంధకము సం. వి. అ. పుం. ఇంగుదీవృక్షము, గార చెట్టు.

విగడము విణ. (సం. వికటః) వికటము.

వ. ... దిట్టమాటలం బుట్టిన విగడంబులై యుద్ధపతదంతంబులగు పంతంబులం గుంతంబులం గాని ... పి. శకుం. 1. 86.

విగడియ వి. (సం. విఘటికా) గడియలో అఱువదవ భాగము.

క. ... ఒక్క విగడియలోనన్ ... రామా. 8. 64. (శ. ర.)

విగణనము సం. వి. అ. న. 1. లెక్కించుట. 2. ఆలోచించుట. 3. ఋణముతీర్చుట.

విగతచక్షువు సం. విణ. (స్.) కన్నులు లేని వాఁడు గ్రుడ్డివాఁడు, అంధుఁడు.

క. మఱునాఁడు విగతచతుని, తెఱఁగున నొక పంచఁజేరి దీనతదోఁపన్, గొఱమాలిన యొక పెంచిక, యఱచేతం బట్టికొని నతానసుఁడగు చున్. భోజరా. 2. 184.

విగతము సం. విశ. (అ. అ. అ.) 1. పోయినది, నష్టమైనది. 2. విడిచిపోయినది. 3. చేనిపోయినది. 4. శూన్యము, లేనిది. 5. చీకఁటియైనది, మబ్బుపడినది. వి. అ. న. పక్షిగతి, పిట్టలెగురుట.

విగతలక్షణుఁడు సం. విశ. (అ. ఆ. అ.) శుభలక్షణములు లేనివాఁడు, అదృష్టహీనుఁడు.

విగతస్పృహుఁడు సం. విశ. (అ. ఆ. అ.) అపేక్ష లేనివాఁడు.

విగతార్తవ సం. వి. ఆ. స్త్రీ. రజస్సుపోయిన స్త్రీ, ముట్టుడిగిన యాఁడుది.

విగమము సం. వి. అ. పుం. 1. విశ్లేషము, వీడిపోవుట. 2. సమాప్తి, ముగింపు. 3. త్యాగము, విడుచుట. 4. నాశము, కనఁబడకపోవుట. 5. చావు, మరణము. 6. విడిపోవుట, విభక్తమగుట.

విగరుఁడు సం. వి. అ. పుం. 1. దిగంబర సన్న్యాసి. 2. మితభోజి, మితముగా భుజించువాఁడు.

విగర్హణ సం. వి. ఆ. స్త్రీ. నింద, దూఱు.

విగర్హణము సం. వి అ. న. =విగర్హణ.

విగర్హించు సం. స. క్రి. నిందించు.

శా. ... ఇ,ట్లేవేళం బురిఁ ద్రిమ్మరుచ్ సుజనులెంతేఁదన్ విగర్హింపఁగన్ ... ధర్మ. 8. 132.

విగర్హితము సం. విశ. (అ. ఆ. అ.) 1. నిందింపఁబడినది. 2. నిర్లక్ష్యము చేయఁబడినది. 3. నిషేధింపఁబడినది, నిషిద్ధము. 4, అధమము, హీనమైనది, 5. చెడ్డది, దుష్టము. వి. అ. న. నింద.

విగల(శ)నము సం. వి. అ. న. మిక్కిలి జాఱుట, విశ్లథనము.

విగలితము సం. విశ. (అ. ఆ. అ.) 1. కాఱినది, స్రవించినది. 2. జాఱినది. 3. పోయినది. 4. కరఁగినది. 5. చెదరినది. 6. వదులైనది. 7. (తల) విరియఁబోసికొన్నది.

విగాఢము సం. విశ. (అ. ఆ. అ.) 1. స్నానముచేసినది, మునిఁగినది. 2. లోఁతైనది.

విగానము సం. వి. అ. న. 1. నింద, దూఱు, అనవాదము. 2. పూర్వోత్తర విరుద్ధముగాఁ జెప్పుట.

విగాహము సం. వి. అ. పుం. 1. స్నానముచేయుట, మునుగుట 2. లోతునకుఁ బోవుట.

విగాహించు సం. అ. క్రి. మునుఁగు, క్రుంకు. (శ.ర.)

విగాహితము సం. విశ. (అ. ఆ. అ.) మునిఁగినది.

విగీతము సం. విశ. (అ. ఆ. అ.) 1. నిందింపఁబడినది, విగర్హితము. 2. పూర్వోత్తర విరుద్ధమైనది.

విగీతి సం. వి. ఇ. స్త్రీ. 1. నింద, దూఱు. 2. పూర్వోత్తర విరుద్ధముగాఁ జెప్పుట.

విగుణము సం. విశ. (అ. ఆ. అ.) 1. సుగుణములు లేనిది, చెడ్డది. 2. నిర్గుణము, పగుణమును లేనిది, గుణరహితము. 3. సారము లేనిది.

విగుర్వించు అ. క్రి. (√విగుర్వ. క. విగుర్విను.)

1. గర్వించు.

వ. అనేక బ్రహ్మాండ విఖండఖండన వ్యాపారమునకు నేమేమ చాలుదు మనుచున్న గణంబులందు గణముఖ్యులు దలతలమని వెడలి విగుర్వించి... కు. సం. 2. 189.

2. యత్నించు.

క. గర్వించి పలికి తగునీ, గర్వము భుజవీర్యమును బ్రకాశంబుగ నీ,పర్వత వివరము తెర్చివి, గుర్వింపుము చూత మనిన గోత్రభిదుండున్. భార. ఆది. 7. 273.

విగుర్వ వి. ప్రయత్నము.

ఉ. హారతుషార శంఖవిమలాభ్ర మహోజ్జ్వలకీర్తిఁ జాలం బొ,ల్పారిన బుద్ధమండలికు నగ్రముతుండగు మన్మమండ(ం) డా,చారవరుండు నాదెండ్లం జారుతరంబగు వెండికొండనాం, గౌరిశశాంకమౌళికి విగుర్వనతో గుడినిల్పె... 1061. ద. శా. 4. 672.

జ : విగుర్వించే.

విగూఢము సం. విశ. (అ. ఆ. అ.) 1. రహస్యమైనది, దాఁచఁబడినది. 2. నిందింపఁబడినది, విగర్హితము.

విగృహీతము సం. విశ. (అ. ఆ. అ.) 1. పట్టుకొనఁబడినది. 2. ఎదిరింపఁబడినది. 3. ఆటంక పఱుపఁబడినది. నిర్బంధింపఁ బడినది. 4. (వ్యాక.) విగ్రహము చెప్పఁబడినది. (సమానము.)

(వాక్యమున అర్థము వివరింపఁ బడినది.)

విగ్గోరు వి. ఒకజాతి లత. (వృ. వి.)

సీ. క్రొవ్విరు లెసఁగి ... విలసిల్లు నిండారు వెన్నెలలోఁ గారు విగ్గోరుఁ దీగెలు వెలుఁగునట్లు ... కు. సం. 8. 9.

విగ్రహము సం. వి. అ. పుం. 1. చాఁచుట, వ్యాపింపఁ జేయుట. 2. ఆకారము, రూపు. 3. శరీరము. 4. కలహము, ప్రణయ కలహము. 5. యుద్ధము, పోరాటము. (సంధికి వ్యతిరేకము.) 6. రాజ్య తంత్రము సందారు గుణములలో నొకటి. 7. నిర్దయత, దయలేమి. 8. భాగము. 9. (వ్యాక.) సమాసార్థమును వివరించు వాక్యము.

విగ్రహవంతుఁడు సం. విశ. (త్. వతీ. త్.) శరీరము గలవాఁడు. మూర్తిమంతుఁడు, అవతరించినవాఁడు.

విగ్రహించు సం. అ. క్రి. కలహించు, విరోధపడు.

గీ. ... వేయికన్నుల వేల్పుతో విగ్రహించి. వనిత యింకేమి కానున్నవాఁ డోమరుఁడు. నైష. 4. 28.

ఆ. అనుచు జనులు నాశ్చర్యభరితులై, చూచు చుండ నిందు సుందరాస్య, యాత్మ యోగ వహ్నికాహుతిఁ గావించె, విగ్రహించి తనదు విగ్రహంబు. మూర్తిత్ర. 5. 75.

సీ. గీ. ... నీర. జాతములను గిరజాతములను, విగ్రహింపనీని విరహంబె తోడుగా, వెలఁది వెడలెవిపిన వీథులకును ... వసు. 3. 132.

విగ్రీవుఁడు సం. విశ. (అ. ఆ. అ.) పోయిన మెడగలవాఁడు—శిరశ్ఛేదము చేయఁబడిన వాఁడు, తల గొట్టఁ బడినవాఁడు.

విగ్రుఁడు సం. విశ. (అ. అ. ఆ.) ముక్కిఁడి. ముక్కు పోయినవాఁడు.

విఘటనము సం. వి. అ. న. 1. విడఁగొట్టుట. 2. నశింపఁజేయుట, చెఱుచుట.

విఘటించు సం. అ. క్రి. తప్పిపోవు, చెడు.

సీ. ... గీ. మొదల సంఘటియించినఁ బొంది కార్య. మవల విఘటించెనేని గౌరవము దప్పి... నైష. 2. 66.

వ. దీని విఘటింపం జేయుదునని భూసురాకారుండై వచ్చి పూర్వులంగాంచి ... భార. అను. 1. 295.

విఘటిక సం. వి. ఆ. స్త్రీ. 1. గడియలో నఱువదవ భాగము, విగడియ. 2. విడఁగొట్టునట్టి (వియోగము నొందించు) స్త్రీ.

విఘటితము సం. విశ. (అ. ఆ. అ.) 1. విడఁదీయఁబడినది, వేఱుచేయఁబడినది. 2. విభజింపఁబడినది, పంచిపెట్టఁబడినది. 3. పగులగొట్టఁబడినది. 4. విశేషముగాఁ గూర్పఁబడినది. (వాచ.)

విఘట్టన సం. వి. ఆ. స్త్రీ. 1. ఎడఁబాపుట, విడఁజేయుట. 2. ఒరయిక, రాపిడి. 3. విడఁదీయుట, వదులుచేయుట. 4. అపాయము గలిగించుట.

విఘట్టనము సం. వి. అ. న. = విఘట్టన,

విఘట్టించు సం. స. క్రి. (మోకాళ్లు మొ. వానిచే) పొడుచు.

స్రగ్ధర. చించెం జెండాడె మట్టెం జిదిమె విఱిచెఁ గ్రొచ్చెన్ విఘట్టించెదంచెన్, ... కాశీ. 6. 176.

విఘట్టితము సం. విశ. (అ. ఆ. అ.) 1. వియోజితము, ఎడఁబాపఁబడినది, విడఁజేయఁబడినది, 2. విడఁదీయఁబడినది. తెఱవఁబడినది, వదులుచేయఁబడినది. 3. రాచఁబడినది, ఒరసికొనఁబడినది. 4. చలింపఁజేయఁబడినది, కదల్పఁబడినది. 5. హానిగలిగింపఁబడినది.

విఘనము సం. వి. అ. పుం. కొయ్యసమ్మెట, సమ్మెట.

విఘసము సం. వి. అ. పుం. 1. సగము నమలిన కబళము. 2. దేవతలను, పితృదేవతలను ఉద్దేశించి యిడిన యన్నమున మిగిలిన భాగము. 3. భుక్తశేషము, తినగా మిగిలిన యన్నము. 4. ఆహారము. అన్నము.

న. మైనము.

విఘసాశి సం. విశ. (న్. + సి. న్.) దేవతలను పితృదేవతలను ఉద్దేశించి యిడిన యన్నమున మిగిలిన భాగమును భుజించువాఁడు.

విఘసాశుఁడు సం. విశ. (అ. ఆ. అ) = విఘసాశి.

విఘాతము సం. వి. అ. పుం. 1. నాశము. 2. చంపుట, హింసించుట. 3. అడ్డంకి, విఘ్నము, వ్యాఘాతము. 4. పెద్దదెబ్బ. 5. త్యాగము, విడుచుట.

విఘాతసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. విఘ్నములుఁ తొలఁగించుట, అడ్డంకులఁ ద్రోసివేయుట.

విఘాతి సం. విణ. (న్. నీ. న్.) 1. తొలగించువాఁడు, నివారకుఁడు. 2. నశింప జేయువాఁడు, నాశకుఁడు.

విఘాతించు సం. స. క్రి. 1. చంపు, సంహరించు.

మ. ... మేదినికిన్ భారముడింప దైత్యుల విఘాతింపంగఁ గ్రీడార్థమై జనియించెన్ భవదీయ సూనుఁడు.... హరి. పూ. 6. 15.

2. చెఱుచు. (శ. ర.)

విఘూర్ణితము సం. విణ. (అ. ఆ. అ.) విశేషముగాఁ ద్రిప్పబడినది. (కన్న.)

విఘృష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యొరయఁబడినది. 2. మిగుల నూఱఁబడినది, మిక్కిలి మర్దింపఁబడినది. 3. ఎక్కువగా రుద్దఁబడినది.

విఘ్నకరుఁడు సం. విణ. (అ. ఈ. అ.) అడ్డు పెట్టువాఁడు, విఘ్నము గలిగించువాఁడు.

విఘ్నకర్త సం. విణ. (ఋ. త్రీ. ఋ.) = విఘ్నకరుఁడు.

విఘ్నకారి సం. విణ. (న్. ణీ. న్.) విఘ్నకరుఁడు.

విఘ్నధ్వంసము సం. వి. అ. పుం. విఘ్నములు తొలఁగించుట.

విఘ్ననాయకుఁడు సం. వి. అ. పుం. విఘ్నేశ్వరుఁడు.

విఘ్ననాశనుఁడు సం. వి. అ. పుం. విఘ్నేశ్వరుఁడు, గణపతి.

(ఇల్లే : విఘ్ననాశకుఁడు.)

విఘ్నపడు మి. అ. క్రి. (విఘ్నము+పడు) అడ్డిపోవు, విఘ్నితమగు.

క. ఆ జోలియేల నిర్మల, బీజహవిస్తంత్ర మేను బ్రీతి నొనర్పం,గా జగతి వఱపునం జెడు, నే జేన్నము విఘ్నపడునె యేఁటికివగవన్.... భార. అశ్వ. 4. 267.

విఘ్నము సం. వి. అ. పుం. 1. అంతరాయము, అడ్డంకి, చెఱుపు. 2. శ్రమము, కష్టము. 3. కరమర్దము, కలివెచెట్టు. (వాచ.)

విఘ్నరాజు సం. వి. అ. పుం. విఘ్నేశ్వరుఁడు, గణపతి.

విఘ్నవినాయకుఁడు సం. వి. అ. పుం. విఘ్నేశ్వరుఁడు, గణపతి.

విఘ్నహారి సం. వి. న్. పుం. - విఘ్నములు పోఁగొట్టువాఁడు - విఘ్నేశ్వరుఁడు.

విఘ్నితము సం. విణ. (అ. ఆ. అ.) 1. విఘ్నములు కలిగినది, ఆటంక పఱుపఁబడినది. 2. అడ్డుకొట్టఁబడినది.

విఘ్నేశ్వరవాహనము సం. వి. అ. న. ఎలుక.

(ఇల్లే : విఘ్నేశవాహనము మొ.)

విఘ్నేశ్వరుఁడు సం. వి. అ. పుం. గణపతి, ఈశ్వరుని పుత్త్రుఁడు, విఘ్నముల కధిపతి.

(ఇల్లే : విఘ్నేశానుఁడు, విఘ్నేశుఁడు. మొ.)

విచ(చి)కిలము సం. వి. అ. పుం. 1. ఒక జాతి మల్లె. (వృ. వి.) 2. మదనవృక్షము, మ్రంగచెట్టు.

విచక్షణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. సూక్ష్మదృష్టిగలవాఁడు, దూర దృష్టిగలవాఁడు, వివేకశాలి. 2. బుద్ధిమంతుఁడు. 3. నిపుణుఁడు, నేర్పరి. 4. చదువుకొన్నవాఁడు, చదువరి.

వి. అ. పుం. పండితుఁడు, విద్వాంసుఁడు.

విచక్షించు సం. స. క్రి విమర్శించు. దండకము ... ఇంతింబరీక్షించి బుద్ధిన్ విచక్షించి తన్మాత్రమాయాపరాభూత జామాత ... భోగినీ దండకము.

విచక్షుఁడు సం. విణ. (స్) - విచక్షుష్కుఁడు.

1. కన్నులు లేనివాఁడు, గ్రుడ్డివాఁడు. 2. కలవర పడినవాఁడు, విమనస్కుఁడు, దుఃఖితుఁడు.

విచయనము సం. వి. అ. న. 1. వెదకుట. 2. పువ్వులు మొ. కోయుట. (వాచ.)

విచయము సం. వి. అ. పుం. 1. అన్వేషణము, వెదకుట. 2. పరిశోధనము.

విచరించు సం. అ. క్రి. విచారించు, సంతాపపడు.

ఉ. హైదరు జంగు పంపున మహాహవకేళికిఁ గోటచుట్టి బాహాదృఢ విక్రమోద్ధతిరయమ్మున సైన్యమువచ్చి నిల్చె నిమ్మీఁది విచారమెట్లని యమేయ పరాక్రమ రంగరాయ ధాత్రీదయితు న్గణించి విచరించిరి యచ్చటి పెద్ద మానిసుల్. రంగా. 3. 27.

విచరితము సం. వి. అ. న. తిరుగుట, సంచారము.

విచర్చిక సం. వి. ఆ. స్త్రీ. పామ, చర్మరోగ భేదము, గజ్జి.

విచర్చితము సం. విణ. (అ. ఆ. అ.) పూయఁబడినది, రాచఁబడినది, రుద్దఁబడినది.

విచలనము సం. వి. అ. న. 1. మిక్కిలి కదులుట. మిగుల(జలించుట. 2. మార్గము నుండి తప్పుట, తొలఁగుట. 3. చాంచల్యము, స్థైర్యము లేమి, 4. గర్వము, దురహంకారము.

విచలము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కదలునది.

విచలుఁడు సం. విణ. (అ. ఆ. అ) దురహంకారము గలవాఁడు, గర్వి.

విచారకుఁడు సం. వి. అ. పుం. విచారించువాఁడు - 1. పరిశోధకుఁడు, పరీక్షకుఁడు. 2. న్యాయాధికారి.

విచారజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. అ) నిర్ణయింప సమర్థుఁడు, తీర్పరి.

విచారణ సం. వి. ఆ. స్త్రీ. 1. పరీక్ష, పరిశోధనము, సందిగ్ధమైన విషయమును తత్త్వ నిర్ణయమునకై ప్రమాణములతోఁ బరిశీలించుట. 2. ఆలోచన. 3. సంశయము, ఎటులును దోఁచనిస్థితి. 4. మీమాంసశాస్త్రము.

విచారణము సం. వి. అ. న. 1. విచారణ, పరిశోధనము, పరిశీలనము. 2. ఆలోచన. 3. సంశయము, ఎటులును దోఁచని స్థితి.

విచారణీయము సం. విణ. (అ. ఆ. అ.) విచారణ చేయఁదగినది.

విచారపడు మి. అ. క్రి. (విచారము+పడు) సంతాపించు, చింతిల్లు. (శ. ర.)

విచారభువి సం. వి. ఈ. స్త్రీ. 1. న్యాయస్థానము, న్యాయసభ. 2. యమసభ, యముని కొలువు.

విచారము సం. వి. అ పుం. 1. పరీక్ష, పరిశోధనము, సందిగ్ధ విషయమును తత్త్వ నిర్ణయమునకై ప్రమాణములచేఁ బరిశీలించుట. 2. (అభియోగము) విచారించుట, సత్యము తెలిసికొనుటకై సాక్ష్యము మొదలగునది వినుట. 3. ఆలోచన. 4. వివేకము, యుక్తాయుక్తపరిజ్ఞానము. 5. నిశ్చయము, నిర్ణయము. 6. ఎన్నిక, ఏర్పుకొనుట. 7. సందేహము, ఎటులును తోఁచనిస్థితి. 8. దూరదృష్టి.

విచారముచేయు మి. స. క్రి. ఆలోచించు, విచారించు.

ఉ. మజ్జన భోజనాదులకు మాపుశయించుటకు వ్యథూమణుల్, సజ్జనగేహ మొక్కటి విచారముచేసి యొనర్చి వాలిపెన్, పజ్జఁదొఱంగి యచ్చటఁ బ్రసన్నత నిల్పిన లింగమున్ భవా, పజ్జలరాశికుంభజుని భక్తిభజింపఁగఁబోవునంతటన్. కాశ. 4. 66.

విచారశీలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆలోచన గలవాఁడు, వివేకి. 2. దూరదృష్టి గలవాఁడు.

విచారస్థలము సం. వి. అ. న. 1. న్యాయస్థానము. 2. యుక్తివాదము, యుక్తియుక్తమగువాదము.

విచారి సం. విణ. (న్. జీ. న్.) 1. తిరుగువాఁడు, త్రిమ్మరి. 2. తిరుగుబోతు, భోగలంపటుఁడు. 3. ఆలోచన కలవాఁడు, వివేకి.

విచారించు సం. స. క్రి. 1. పరిశీలించు.

వ. ... పంచబాణ శరంబులని ప్రమాణంబు విచారించు విరహ పరితాప పరిహరణనిపుణ పురంధ్రీ గణంబుల ... ఉ. హరి. 5. 136.

వ. మత్ప్రసాదంబున నతీతానాగతవర్తమాన దర్శి యగుటంజేసి విచారించి పనుపుమనిన. మార్కం. 5. 154.

2. పరామర్శించు.

మ. ... అగ్నిహోత్రమును నిత్యంబున్ విచారింతువే ... శకాం. 4. 8.

3. ఆలోచించు.

గీ. ఇవ్విధంబునఁ దమతమ యెఱుఁగు తెఱఁగు, లందఱును జెప్పవిని కురునందనుండు, దగ విచారించి కార్యంబు తెగువ గాంచి, యెలమి వారలఁ గనుఁగొని యిట్టులనియె. భార. విరా. 3. 112.

గీ. అమరులట్లోడి వాలఖిల్యాది మునులుఁ, దారు గురునిపాలికిఁ జని దైత్యవరుల, నోర్చు తెఱఁగు విచారించుచుండ హరి, కెలమి మిగుల బృహస్పతి యిట్టులనియె. మార్కం. 2. 221.

సం. అ క్రి. సంతాపించు.

వ ... పుత్త్రి హత్యాది దోషంబును పుత్త్రి విహీనత్వంబును బ్రాప్తంబయ్యెనే యని విచారించి ... కాశ. 2. 62.

విచారితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆలోచింపఁబడినది. 2. పరిశోధింపఁ బడినది, పరిశీలింపఁబడినది. 3. నిశ్చయింపఁబడినది, పరీక్షింపఁబడినది, నిర్ణయింపఁబడినది. వి. అ. న. ఆలోచన.

విచార్యము నం. విశే. (అ. అ. అ.) విచారింపఁదగినది.

విచి=వీచి నం. వి. ఈ. స్త్రీ. తరంగము, అం. (వాచ)

విచికిత్స నం. వి. ఆ. స్త్రీ. 1. సంశయము, నిశ్చయములేమి. 2. తప్పు.

విచితము నం. విశే. (అ. ఆ. అ.) వెదకఁబడినది, పరిశోధితము, పరిశీలింపఁబడినది.

విచితి నం. వి ఇ. స్త్రీ. 1. అన్వేషణము, వెదకుట. 2. పరిశోధనము, పరిశీలనము.

విచిత్ర నం. వి. ఆ. స్త్రీ. తెల్లదుప్పి.

విచిత్రకము నం. వి. అ. పుం. వృక్షవిశేషము, కొండరావిచెట్టువంటి యొకచెట్టు.

న. ఆశ్చర్యము, వింత.

విచిత్రదేహము నం. విశే. (అ. ఆ. అ.) మనోజ్ఞమైన (ఇంపైన) దేహముగలది.

వి. అ. పుం. మేఘము, మబ్బు.

విచిత్రము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఆశ్చర్యకరమైనది, వింతయైనది. 2. కర్బురము, నానా వర్ణములు కలది. 3. వివిధము, పలువిధమునైనది. 4. మనోహరము, ఇంపైనది. 5. చిత్రరువుగా వ్రాయఁబడినది, ఆలేఖ్యము.

వి. అ. న. 1. శబలవర్ణము, చిత్ర వర్ణము. ఆశ్చర్యము, వింత. 3. ఒకానొక యర్థాలంకారము.

విచిత్రవీర్యుఁడు నం. వి. అ పుం. చంద్రవంశపు రాజు. (శంతనునికి సత్యవతి యందుఁ బుట్టినవాఁడు. భీష్ముని తమ్ముఁడు. ధృతరాష్ట్ర పాండురాజులితని పుత్రులు.)

విచిత్రాంగము నం. విశే. (అ. ఆ. ఈ. అ.) చిత్రవర్ణమయిన శరీరముగలది.

వి. అ. పుం. 1. నెమిలి. 2. పెద్దపులి.

విచిన్వకము నం. వి. అ. పుం. 1. వెదకుట, అన్వేషణము. 2. పరిశోధించుట, అన్వేషణము. 2. పరిశోధించుట.

విచిన్వకుఁడు నం. వి. అ. పుం. వీరుడు.

విచీర్ణము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఆక్రమింపఁబడినది. 2. ప్రవేశింపఁబడినది.

విచేతనము నం విశే. (అ. ఆ. అ.) 1. చైతన్యము లేనిది, ప్రాణము లేనిది, చచ్చినది. 2. జడము, మొద్దుపాటినది.

విచేతనుఁడు నం. విశే. (స్.) 1. చెడ్డమనస్సు గలవాఁడు, ఒరులకుఁ జెడుగు కోరువాఁడు. 2. విరుద్ధమయిన చిత్తముగలవాఁడు. అవివేకి, మూర్ఖుఁడు. 3. దుర్మనస్కుఁడు, దిగులొందిన మనస్సు గలవాఁడు.

విచేష్ట నం. వి. అ. స్త్రీ. 1. ప్రయత్నము, పూనిక, ఉద్యమము. 2. ప్రవర్తనము, నడవడి, 3. నడక, గమనము.

విచేష్టించే నం. న. క్రి. మిక్కిలి చేష్టించు. మిక్కిలి చేష్టలుగలదానినిగాఁ జేయు.

సీ. పురుషోత్తముం డెల్ల భువనంబులును దానయఖిల భూతాత్మకుండై విహార, లీల విచేష్టించు ... భార. ఉద్యో. 2. 138.

విచేష్టితము నం. విశే. (అ.ఆ అ.) 1. చేష్టాశూన్యము. చేష్ట లుడిగినది. 2. యత్నింపఁబడినది. 3. పరీక్షింపఁబడినది, పరిశోధింపఁబడినది. 4. తప్పుగా చేయఁబడినది.

వి. అ. న. 1. కృత్యము, పని. 2. పూనిక, యత్నము. 3. కుట్ర,తంత్రము. 4. అభినయము. 5. వ్యాపారము, పని, చేష్ట. 6. తంత్రము, కుట్ర.

విచ్చె వి. నాలుగు వ్రేళ్లకుఁ జుట్టితీసిన నూలిచుట్టు. (శ. ర.. ప్రా.)

విచ్చెఁబాలు అ. క్రి. (విచ్చున్+పాలు. స్వార్థమున.) పాలు, విచ్చు.

సీ. జంతమయూరమా యింత గర్వంబఁటే విటిసిమై పొలలెత్తి విచ్చఁబాలి ... కలువాయి. శ. 14.

విచ్చలవిడి వి. 1. స్వాతంత్ర్యము, స్వేచ్ఛాప్రవృత్తి.

క. ఎచ్చోటనైన నధముఁడు, విచ్చలవిడి నుండు లేదు వెలి పించుకయున్ ... భార. శాం. 4. 36.

చ. ... విచ్చలవిడి నీకునాతనికి సంగతి చేకులు ... దశకు. 7. 76.

క. అచ్చుగఁ బ్రియాగలోపల. విచ్చలవిడిఁ దనదు మేను విడిచిన మనుజుం, డొచ్చెల్ల యేమి చెప్పుదుఁ, జెచ్చెరఁ గను నిష్ట కామ్య సిద్ధి ధరిత్రిన్. భోజరా. 1. 182.

2. స్వేచ్ఛ.

వ. ... చందురుండు కందర్ప దిగ్విజయస్ఫూర్తియుం బోని యచ్చవెన్నెల విచ్చలవిడింగాయం దొడంగె ... కాశీ. 3. 23.

వ. ... విచ్చలవిడిం దిరుగుబోజుంగులును ... నీలా. 3. 10.

క్రి. విశే. నిరాటంకముగా.

వ. ... అకృశాంగి మరల కన్నుదామరలు విచ్చి విచ్చలవిడి వెడలెడి యశ్రుజలధారా ప్రవాహంబులు చెక్కుటద్దంబులపై జాలువాఱ ... ఉ. రా. 6. 276.

విచ్చేలు వి. విచ్చేలవిడి.

ఉ. అచ్చర మచ్చెకంటులకునై కడు హెచ్చిన మచ్చరంబుతో. విచ్చలుగాను మెచ్చగు వివేకము లెల్లను వెచ్చఁబెట్టి పీరిచ్చటదొమ్మి గూడి కలహించిన తేరుగడేలపట్టు నీ.రచ్చల నొంపఁగా వలయు రాయని యింద్రుఁడుచే యమర్చుచున్. అహల్యా. సం. 1. 109.

విచ్చేవిచ్చేలు అవ్య. యథాయథలు. (శ. ర..బ్రౌ.)

విచ్ఛాయ వి. (సం. విచ్ఛాయా) రత్నదోష విశేషము. (శ. ర.)

విచ్చికము విశే. దుష్టము.

తే. కక్కసపు వంకగోరులఁ ద్రొక్కిత్రొక్కి, కఱకుముక్కున నందంద కఱచికఱచి. పూస యొకటియుఁ బోఁగువఁ బొందనీక, చెఱచె ముత్యాల పేరు విచ్చికపుఁబులుఁగు. పాండు. 4. 239.

విచ్చిలు(ల్లు)=విచ్చు అ. క్రి. (√ విచ్చు) విడివడిపోవు.

శా. ... విచ్చిలెం, గోలంబుల్ బెదరెంజమూరుగణ మాక్రోశించెఁ బంచాస్యముల్. తాలాంకావరజుండు మందరమహాధాత్రీ ధరం బెత్తినన్. హర. 6. 46.

విచ్చు అ. క్రి. 1. (పుష్పాదులు) వికసించు, విడుచు.

క. అచ్చైనవాసతోడను, బిచ్చపడక మొనసి తుదిని జేకొత్తివడిన్, నిచ్చెంజంపక ముకుళము. చెచ్చెరమెఱి నువ్వుఁబువ్వు స్నేహం బూనెన్. రసి. 2. 85.

చ. వరుఁడిక నేమిసొమ్మడుగ వచ్చెనటంచును నల్గుచాన నా, సరసకటాక్షబాణములఁ జల్లగనుల్లము విచ్చఁబాడ నా. చరణ సమీపభూములఁ జయ్యనఁజేరఁడె యేమి సేతు సుం.దరులకు నాథుఁడింతదయ దప్పిన నేమగు వామలోచనా. గంధ. 1. 81.

చ. ... కైశికము శేవఁ బ్రభాతశశాంకు మోప వి,చ్చినవనవహల్ల కాళిఁగయి సేసి .... అము. 2. 16.

ఉ. క్రచ్చఱఁ బారిజాత లతికావనదేవత జంభవైరిపై, మచ్చికఁ గూర్పఁగా నవసుమ ప్రకరఁబుల వేల్పుఁబేటిలో, విచ్చిన పైడితామరల వెంబడివచ్చిన కమ్మగాడ్పులన్. మెచ్చులరీతిఁ గోకిలసమీరణ దీవనలిచ్చె నొప్పుగన్. హర. 6. 10.

2. చీలు, భేదిల్లు.

క. చొచ్చి చతురంగవితతులు, విచ్చునటులు నేయుటయును విచ్చుఁడు వే,వచ్చితల పడినఁ బురికొని, యచ్చట నిరువాఁగునట్ట లాడంబోరెన్. భార. భీష్మ. 2. 394.

క. తరువొకటి పెఱికిలాంగల, ధరుఁడుద్ధతిఁ బూంచి హయరథ ద్విపసుభటో, త్కరముల మ్రగ్గింపఁగన, న్నెరవులు విచ్చుటయు మేదినీధరుఁ డలరెన్. హరి. ఉ. 8. 93.

3. విరియు, విడిపోవు.

సీ. సంసారజీమూత సంఘంబు విచ్చునే చక్రిదాస్యప్రభంజనము లేక ... భాగ. 7. స్కం. 172.

చ. ఖురముల నేలఁద్రవ్వుచు నకుంఠితవాల సమీరణంబులన్, విరవిరఁబోయి మేఘములు విచ్చ విషాణము లొడ్డికొంచు దు, స్తరతరమూర్తియై వృషభదైత్యుఁడు ... భాగ. 10. స్కం. పూ. 1142.

చ. తెలతెలవాఱెఁ దూర్పునలు దిక్కులవిచ్చెఁ దమంబుపతులుం, గలకలఁ బల్కె... బిల్హ. 3. 183.

వ. ... జవ్వనంపుఁ గ్రొవ్వుననివ్వటిల్లి మవ్వంపువాతెఱలు విచ్చనవ్వు ... పరిచారికా సహస్రంబును గూఁతునకు సరణంబుగా నిచ్చి మఱియును... మనుచ. 5. 101.

4. నశించు.

శా. ... తీవ్రతరాంగసంభవ శరశ్రేణీవిదాహ వ్యథల్, విచ్చం దీరని భక్తిశోహృదయమావిర్భూత మోదంబునన్, నవ్వందీఁగయుఁబోలెఁ జూడ్కులొదవన్ నశ్కిరుఁడుత్కంఠతన్. కాళ. 3. 180.

5. బ్రద్దలగు, బ్రీలు.

మ. ధరభర్వాటుఁ డొకండు సూర్యకర సంతప్త ప్రధానాంగుఁడై, త్వరతోడం బఱువెత్తి చేరి నిలిచెం దాళద్రుమచ్ఛాయఁద, చ్ఛిరముం దత్ఫల పాతవేగమున విచ్చెన్ శబ్దయోగంబుగాన్. భర్తృ. 1. 85.

6. వికలమగు.

క. జనులెట్టిది శత్రువిధం,బని చెప్పుదు రట్టిచందమారయఁగా దుర్జనుఁడ వగునీకు బాయెడ, వినుముకలిగె దీనమనసు విచ్చెంగుటిలా. భార. కర్ణ. 2. 104.

7. తెఱచియుండు.

ఉ. ఏమఱుపాటఁ జూచినను నేటితటంబున దానకాంతఁబే, రాముదపాకుచందమున హస్తము విచ్చియ యుండువానికిన్ ... కాశీ. 7. 234.

స. క్రి. 1. విప్పు, విడఁదీయు.

వ. విన్నపంబుచేసి తమ తెచ్చిన విధ్వస్తోపకరణంబులు విచ్చిచూపి ... ఉ. హరి. 1. 111.

వ. ... తదలంకార చామరంబులు రెండును విచ్చపుచ్చుకొని ... కళా. 1. 160.

2. విరియఁజేయు, వ్యాపింపఁజేయు.

చ. పతిఁగని .... వీక్షణా, యతసితదీధితుల్ గలయనద్రిజ విచ్చెమహేశుమీఁద ... కు. సం. 7. 901.

క. ఎఱకలు విచ్చుచుఁదుండము, తెఱచుచు ... భార. ఉద్యో. 3. 301.

క. అచ్చటనచ్చట నిడుపుగ, విచ్చిన గుసుమాస్త్రశాస్త్ర వేదుల మనముల్, మెచ్చించుఁదెరల మంజిడి, పచ్చడములు చతురశీతి బంధంబులతోన్. నైష. 7. 155

3. తెరచు.

చ. వెడవెడఁగన్నుమూయుఁ గనువిచ్చు నగుందలయూఁచు ... పారి. 1. 101.

ఉ. ... ఇంక నాహారము గమ్మనాకని గుహాసదృశంబగు నోరువిచ్చినన్ ... భా. రా. సుం. 43.

4. వికసింపఁజేయు.

చ. అనవిని మోము విచ్చుచు మురాంతకు నిట్లనుఁ గుంతి పాండు నందనులకుఁ దండ్రియు న్గురువు దైవము నారయ నీవకావె .... భార. ఉద్యో. 3. 207.

గీ. ... నవ్వినట్లల్ల విచ్చెఁ, గలయ మూఁతులు కేతకీ గహనతతులు ... ఆము. 4. 94.

5. చీలుచు, భేదించు.

క. విత్తము సంసృతి పటలము, వృత్తముకామాది వైరి వర్గంబులనేఁ, డిత్తము చిత్తము హరికిని, జొత్తము నిర్వాణపదము శుభమగు మనకున్. భాగ. 7. 249.

వ. ... ఎడయిచ్చిన వజ్రంబును జను మఱగ్రుచ్చి వెనువిచ్చి చనలేక యచ్చటనే యున్నన్ ... దశా. 2. 433.

6. విడిచిపెట్టు, త్యజించు.

ఉ. సోరణగండ్ల రాఁగొదమ చుక్కలు పట్టసతులకవాటముల్, చేరుప ... ప్రొద్దువోఁ, గా రతి డస్సిగాడ్పులకుఁ గాఁదెఱవం జను విచ్చి మేడలన్. ఆము. 2. 13.

7. విడఁగొట్టు, తొలఁగించు.

సీ. పాలిండ్లు గదలంగఁ బసపు బయ్యెద విచ్చు నచలాధిపతి కూర్మియాఁడు బిడ్డ ... కాశీ. 2. 53.

విశ. చీలినది, విడిపోయినది, విదారితము.

సీ. ... శ్రోత్రఘుచ్ఛటలు విచ్చుగ రచించితి సూక్తి నైపుణి జ్ఞాన చింతామణి కృతి .... ఆము. 1. 18.

వి. వికాసము.

సీ. ... సకల సత్త్వపురాణ సారాంశముల హెచ్చు కైవల్యరమచేతికల్వ విచ్చు .... ఘటికా. 1. 140.

జ : విచ్చఁబాఱు, విచ్చిలు, విచ్చుకత్తి, విచ్చుకొను, విచ్చుటాకు, విచ్చునొమ్మగ్గ.

విచ్చుకత్తి వి. (విచ్చు+కత్తి) ఒఱ దూసిన కత్తి.

చ. వెలువడి యొప్పుదెప్పు డరి వీరులఁ దాఁకు దమంచు విచ్చుకత్తుల బెడఁగుం దళత్తళలతోఁ దనముందట వచ్చుదేవ వీరులకును జేయి వీచు టయు రోసముతోఁ జని దైత్యవీరులం, దలపడి రా సురాసురులు దార్కొని రుగ్రతరాగ్రహంబునన్. ఉ. రా. 4. 290.

మ. మొనకు న్వచ్చిన విచ్చుకత్తులసివే ముస్తీదు మేల్ రౌతులం,దునుమాడంగను గల్గిపార్శ్వమున యందుం గ్రమ్మ నశ్వంబులం, దనబల్లెమ్ములనఁ గ్రుమ్మ క్రమ్మఱుచు వెన్కన్ దారపిల్ జోదులన్, గని దూరంబు దొలంగఁ జేయుఁ బటు దోర్గర్వం బఖర్వంబుగన్. కృష్ణ. 3. 34.

సీ. ... విచ్చుకత్తుల వారు వెంటరా నందలంబును నిబ్బరంబుగాఁ బోవ నిచ్చు ... కువల. 5. 9.

విచ్చుకొను స. క్రి. (విచ్చు + కొను) విప్పుకొను.

క. వచ్చినఁ బోడఁగాంచి పెనల్, విచ్చుకొని కడుం దలఁకి విసదాలిగముల్, విచ్చునొగ్గయి కడలకు, విచ్చలవిడిఁ బఱచెఁ గట్లు వీడెం బజెకున్. అ. రా. యు. 163.

విచ్చుటాకు వి. (విచ్చు + ఆకు.) 1. కర్ణపత్రము, చెవ్వాకు.

సీ. కి. విచ్చుటాకు చెవ్వాకన వెలయుఁ గర్ణపత్రనామంబు ... అం. భా. 2. 148.

2. విరిసిన యాకు.

సీ. బలితంపు విచ్చుటాకుల దుద్దుఁ గమ్మలు నిద్దంపుఁ జెక్కుల నీడఁ జూడ ... క్రీడా. 101.

విచ్చునొ(మొ)గ్గ విశే. (విచ్చు + మొగ్గ).

1. చెల్లాచెదరైనది.

క. వచ్చినఁ బోడఁ గాంచి పెనల్, విచ్చుకొని కడుం దలంకి విసదాలిగముల్, విచ్చునొగ్గయి కడలకు, విచ్చలవిడిఁ బఱచెఁ గట్లువీడెం బజెకున్. అ. రా. యు. 163.

శా. ... విచ్చునొగ్గ విరాలి మొగ్గయగుచున్ విచ్చేసిరయ్యంగనల్ ... తపతీ. 4. 69.

చ.... భ్రమబ్బొక యింతయు విప్ప విచ్చు మొగ్గయి మఱిపాసిపోదురు సమస్త దిశాగతులైన యధ్వగుల్ ... అము. 4. 131.

మ. కరుణం బ్రోచిన మిత్రుఁడేఁగెను గళంకంబు ను చెల్లప్పుడున్, గురువిద్వేషి నిశాచరుండ మచులోకుల్ నిందగావించు ని, ష్ఠుర భావుండరుదేఱఁ గిడ్పఱచునంచున్ విచ్చు మొగ్గైచనెన్, జరితార్థాత్మకళత్ర వృత్తమగుచున్ జక్రద్విజవ్రాతముల్. భోజసుతా. 5. 10.

సీ. ... మ్రుచ్చు చేరువులకు విచ్చు మొగ్గ ... కలిజ. 3. 61.

వి. 1. విఱియు మొగ్గ. 2 చెల్లాచెదరగుట.

సీ ... ఎలమిఁ బొల్పగు యూథికలకు సంతలకూటములకును మఱి విచ్చుమొగ్గలౌదవె ... అము. 4. 123

(పై రెండర్థములకు నిదియే యుదాహరణము.)

విచ్చేయు = విజయముచేయు అ. క్రి. 1. (పూజ్యులు) వచ్చు.

శా. ... నిర్వాణదాన క్రియా,శీలుండైన పరాశరాత్మజుఁడు విచ్చేసెం గృపాలోలుఁడై. భార. ఆశ్వ. 3. 147.

శా. ... వేదవ్యాసమునీశ్వరుండు గరుణన్ విచ్చేసె నచ్చోటికిన్ .... హరి. ఉ. 9. 17.

క. ... విచ్చేయుము తల్లికడుపు వెడలిముకుందా, భాగ. 10. 101.

2. (పూజ్యులు) వెళ్లు, పోవు.

క. ఆసమయంబున రైభ్య మ,హాసంయమి యేఁగుదేర నర్ఘ్యాదివిధుల్, చేసి వసున్నృపతి యెటు వి,చ్చేసెదవు మునీంద్ర నాకుఁ జెప్పుమటన్నన్, వరాహ. 2. 5.

మ. అడుగ న్నిన్ను వరంబు వేగమ యహల్యాజార విచ్చేయ నా, కుడురాజార్ధవిభూషణుండు వరమీనున్నాఁడు యుష్మాదృశుల్, బడుఁగులాఁఛిత మీ సమర్థులె ... కాశీ. 4. 50.

సీ. ... పరమేశుఁ డతని సద్భక్తికి మదిమెచ్చి కలలోన నొకనాఁడు గదిసి వరము, తే. వేఁడికొను మన్న నిరువుర వేఁడె సుతుల, శివుఁడు నిచ్చితినంచు విచ్చేసె నంత. ఉ. హరి. 4. 7.

3. ప్రవేశించు, చొచ్చు.

తే. రమణి హృదయంబునను మహారాజ వీవు, గరిమ విచ్చేసియుండిన కారణమున, దీని వక్షోరుహంబు లాలోన నుండ, నెడము లేకున్న మరికదా వెడలెవెలికి. నైష. 8. 66.

4. కూర్చుండు.

క. నిచ్చలు లోపలికాంతలు, మచ్చికఁ దన తోడ నాడుమాటలు నాకున్, ముచ్చటలు సెప్పు మెల్లన, విచ్చలవిడిఁ దొడల మీఁదవిచ్చేసినృపా. భాగ. 1. 371.

ద్వి. ఇంతకంటెను భాగ్య మెయ్యది యనుచు, సంతసం బొదవ బజారంబు మీఁద, విచ్చేసి యుండిరి ... ద్వి. పరమ. 2. (చి. ని.)

విచ్ఛంద(క)ము సం. వి. అ. పుం. ఈశ్వర గృహ భేదము, అనేకభూమి కలుగు మేడ.

విచ్ఛర్దకము సం. వి. అ. పుం. = విచ్ఛందము.

విచ్ఛర్దనము సం. వి. అ. న. క్రక్కుట.

విచ్ఛర్దితము సం. విణ. (అ. ఆ. అ.) 1. క్రక్కఁబడినది, బహిష్కరింపఁబడినది. 2. అశ్రద్ధ చేయఁబడినది, నిర్లక్ష్యము చేయఁబడినది. 3. విడువఁబడినది, త్యజింపబడినది. 4. చెఱుపఁబడినది. 5. క్షీణింపఁ జేయంబడినది.

విచ్ఛాయ వి. రత్నదోష విశేషము.

క. తనజాడ మెరుగు వెలుగును, దనరక మలినంబు వెలయు దనకాంతవేలు, న్మణి విచ్ఛాయయు మేదిని, నొనరఁగ విడుచుదురు దీని ధీయుతు లెన్నన్. రత్నపరీక్ష, 63. ప.

(ఈ పద్యమందు గణభంగమును విశ్రమభంగమును గలవు.)

విచ్ఛాయము సం. విణ. (అ. ఆ. అ.) పాలిపోయినది, వివర్ణమైనది, కాంతిలేనిది.

వి. అ. పుం. ప్రశస్తమైన కాంతిగల రత్నము.

న. పక్షులగుంపు నీడ.

విచ్ఛిత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. నఱుకుట, తునియఁ జేయుట, పగులఁగొట్టుట. చీల్చుట. 2. విభజించుట, వేఱుచేయుట. 3. కనఁబడకపోవుట, లేకపోవుట. 4. ముగియుట, సమాప్తి. 5. రంగులతోఁ గాని సుగంధి తైలములతోఁగాని శరీరము పూయుట, మైపూఁత లలఁదుట. 6. (ఇల్లు మొ. వాని) హద్దు. 7. పద్యపాదమునందలి నిలుపు చోటు, విరతి. 8. వస్త్రములు నగలు సమృద్ధిగా లేకున్నను శరీర సౌందర్యము చేతనే మిక్కిలి యొప్పిదమును దోఁపఁజేసెడి స్త్రీల శృంగార చేష్టా విశేషము.

విచ్ఛిన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. నఱకఁబడినది, ముక్కలు చేయఁబడినది. 2. చీల్పఁబడినది, పగులఁగొట్టఁబడినది, విభజింపఁబడినది 3. నిషేధింపఁబడినది, ఆటంకపఱుపఁబడినది. 4. అంతమొందినది, ముగిసినది. 5. చిత్రచిత్రముగాఁ జేయఁబడినది. 6. దాఁచఁబడినది. 7. సుగంధి తైలాదికములతో పూయఁబడినది. 8. వంపఁబడినది. 9. కుటిలమైనది.

విచ్ఛురితము సం. విం. (అ. ఆ. అ.) 1. కప్పఁబడినది, ఆచ్ఛాదితము. 2. కాఁపఁబడినది, స్థగితమైనది. 3. పూయఁబడినది, రాచఁబడినది, రుద్దఁబడినది.

విచ్ఛేదనము సం. వి. అ. న. = విచ్ఛేదము.

విచ్ఛేదము సం. వి. అ. పుం. 1. ముక్కలుగాఁ జేయుట, నఱుకుట. 2. విభజించుట, వేఱుపఱుచుట. 3. పగులగొట్టుట. 4. విఘాతము, ఆటంకము. 5. ఆఁగిపోవుట, అంతమగుట. 6. తొలఁగించుట, నివారణము. 7. విరోధము, పగ. 8. గ్రంథ భాగ విశేషము. 9. అవకాశము, తెఱపి, విరామము. 10. వంశపరంపర యొక్క భంగము, వంశమంత మగుట.

విచ్ఛేదించు సం. స. క్రి. ఖండించు.

శా. ... సేనానిం బదహస్తమస్తములు విచ్ఛేదించి మోదించినన్ ... జై. 6. 141.

విచ్యుతము సం. విణ. (అ. ఆ. అ.) 1. భ్రష్టము, జాఱిపోయినది. 2. భ్రష్టముగాఁ జేయఁబడినది, తొలగింపఁబడినది. 3 (మంచి మార్గము మొ. వాని నుండి) తప్పినది, తొలఁగినది. 4. పక్కకట్టి రాలిపోయినది.

విచ్యుతి సం. వి. ఇ. స్త్రీ. 1. భ్రష్టమగుట. పడిపోవుట, జాఱుట, విడిపోవుట. 2. క్షయము, క్షీణించుట, నాశము. 3, (మంచి మార్గము నుండి) తొలఁగిపోవుట. 4. చెడిపోవుట. (గర్భ విచ్యుతి మొ)

విజననము సం. వి. అ. న. 1. ప్రసవము. 2. ఉత్పత్తి, పుట్టుక.

విజనము సం. విశ. (అ. ఆ. ఆ.) జనులు లేనిది, ఏకాంతమైనది, నిర్జనమైనది.

వి. అ. న. నిర్జనప్రదేశము, రహస్యస్థలము.

విజన్ముఁడు సం. విశ. (న్) వి. పుం. జారజుఁడు, పరపురుషునివలన జన్మించినవాఁడు.

విజపిలము సం. వి. అ. న. బురద, పంకము. (హ. ది.)

వి(క్కి)జము సం. వి. జ్. పుం 1. పక్షి. 2. పాచిక.

విజయ సం. వి. ఆ. స్త్రీ. 1. దుర్గ. 2. దుర్గ యొక్క పరిచారకురాండ్రలో నొకతె. 3. విశ్వామిత్రుఁడు రాముని కుపదేశించిన విద్య. 4. ఆశ్వయుజ శుక్ల దశమి. 5. గంజాయి చెట్టు. 6. ఉసిరిక చెట్టు. 7. వావిలి చెట్టు. 8. మంజిష్ట. (వ్యా. వి.) 9. ఒక జాతి జమ్మి. 10. నెల్లి చెట్టు. 11. విజయద్వాదశి, శ్రవణ నక్షత్రముతోఁ గూడిన శుక్లపక్ష ద్వాదశి.

శ్లో. యదాతు శుక్లద్వాదశ్యాం, నక్షత్రం శ్రవణం భవేత్, తదాసాతు మహాపుణ్యా, ద్వాదశీ విజయాస్మృతా.

విజయం(యము)చేయు మి. అ. క్రి. (విజయము + చేయు.) 1. వచ్చు, విచ్చేయు.

శ్లో. భవేద్విజయ తశ్చేయు,ర్గతౌ కర్తృప్రపూజనే, మోరఖండో భవేద్భండుర్వాత దంతస్యవేం విచా. (చి. ని.)

క. పాయక పెక్కుతపంబులు, సేయు తపోనిధుల కైనఁ జేర నశక్యం, బీయరద మెక్కి విజయం, చేయుము జగతీశ తడవు సేయక యనినన్. విక్ర. 2. 79.

మ. అజరుద్రుల్గని పోరు చూచుటకో యీ యాదాయ మాశించియో, విజయం చేసితి రయ్య మీరిచటికిన్ వేవేగ విద్వన్మణీ ... కకు. 5. 186.

క. వినుఁ డీదగుసంబంధపు, టెనయికఁ గని మోచి తెచ్చి యిచ్చెననరెచు,ల్కని నరులుగాన మా పుర,మునకు న్విజయంబు సేయఁ బుత్త్రిక నిత్తున్. అము. 7. 55.

2. పోవు, అరుగు.

క. మనలితిరి విచిత్రకథా, రసవృత్తిం దడ వెఱుంగ రాక యనుష్ఠా,నసమయమయ్యె నభో మ,ధ్య సమీపంబునకుఁ దరణి యరదముపచ్చెన్.

మ. విజయంబు చేయుఁడు నావుడు న్మునులు .... నిర్వ. 7. 135.

వ. అని వినుతించి గరుత్మంతుండు దేవా యేను నీ తలంపులోనివాఁడ ... ఇదె యాయితం బైతినెక్కు మెక్కడ విజయం చేసెద వక్కడ నడిచెద ననిన ... హరి. ఉ. 8. 64.

సీ. ఆత్మ పట్టణమున కతివఁ దోడ్కొని విజయంబు చేసెను మహోహర్ష మొప్ప ... అము. 7. 71.

విజయంతుఁడు సం. వి. అ. పుం. ఇంద్రుఁడు. (చూ. వైజయంతము.)

విజయకుంజరము సం. వి. అ. పుం. పట్టపుటేనుఁగు, రాజు అధిష్ఠించెడి యేనుఁగు, యుద్ధమున నుప యోగపడెడి యేనుఁగు.

విజయచ్ఛందము సం. వి. అ. పుం. ఏనూఱు పేటలు గల హారము.

విజయడిండిమము సం. వి. అ. పుం ఢక్క, ఒక విధ మగు చర్మవాద్యము. (ఇట్లే విజయమర్దలము మొ.)

విజయదశమి సం. వి. ఈ. స్త్రీ. ఆశ్వయుజ మాసశుక్ల పక్షదశమి.

విజయము సం. వి. అ. పుం. 1. జయించుట, గెలుచుట. 2. జయము, గెలుపు. 3. దేవతా విమానము, దివ్యరథము. 4. ప్రభవాది సంవత్సరములలో నొకానొకటి.

విజయసప్తమి సం. వి. ఈ. స్త్రీ. ఆదిత్యవారమున వచ్చిన శుక్లపక్ష సప్తమి.

విజయసిద్ధి సం. వి. ఇ. స్త్రీ. గెలుపునొందుట.

విజయి సం. వి. న్. పుం. జయశీలుఁడు, గెలుపొందినవాఁడు.

విజయించు సం. న. క్రి. గెలుచు.

ద్వి. వెనఁ గౌరవుల నేను విజయింప లేమి, వసుధేశుఁ డేల యెవ్వరు నెఱుంగుదురు ... ద్వి. భార. విరా. 4. 82. పా.

విజయుఁడు సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు. 2. యముఁడు. 3. విష్ణుని ద్వారపాలకులలో నొకఁడు.

విజయేశుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

విజయోత్సవము సం. వి. అ. పుం. విజయ దశమి నాఁడు దుర్గాప్రీతికై చేసెడి యుత్సవము.

విజరము నం. విణ. (అ. ఆ. అ.) ముదిమి లేనిది. 1. ప్రాయమున నున్నది. 2. నూతనము, అభినవము.

వి. అ. న. (అకు మొ. వాని) కాఁడ.

విజల్పము నం. వి. అ. పుం. 1. ప్రేలుట, వదరు, వ్యర్థసంభాషణము. 2. మాట, సంభాషణము. 3. కోపవాక్యము.

విజల్పితము నం. విణ. (అ. ఆ. అ.) 1. పలుకఁబడినది, చెప్పఁబడినది. 2. ప్రేలఁబడినది, వదరఁబడినది.

విజాత నం. వి. ఆ. స్త్రీ. పిల్లలఁ గన్న స్త్రీ.

విజాతి నం వి. ఇ. స్త్రీ. 1. భిన్నజాతి, వేరుజాతి. 2. మాఱురకము, వేఱువిధము.

విజాతీయము నం. విణ. (అ. ఆ. అ.) 1. భిన్నజాతులకు సంబంధించినది, వేర్వేఱు విధములు గలది. 2. భిన్నజాతికి (వర్ణమునకు) సంబంధించినది. 3. సంకరజాతికి సంబంధించినది.

విజాతీయుఁడు నం. విణ. (అ. ఆ. అ) వేఱుజాతికిఁ (వర్ణమునకు) జెందినవాఁడు, అన్యజాతివాఁడు, భిన్న ధర్మావలంబి.

విజాతుఁడు నం. విణ. (అ. ఆ. అ.) 1. నీచముగాఁ బుట్టినవాఁడు, పరపురుషునివలనఁ బుట్టినవాఁడు. జారజుఁడు. (వాచ.) 2. పుట్టినవాఁడు. 3. రూపాంతరము నొందిన వాఁడు.

విజానత్ నం. విణ. (త్) = విజ్ఞుఁడు. (దీనికి తెలుగున వ్యస్తప్రయోగము లేదు. సమాస పూర్వపదముగానే ప్రయుక్తము.)

విజిగీష నం. వి ఆ. స్త్రీ. 1. జయింపవలె ననెడియిచ్ఛ. 2. స్పర్ధ, పోటీ, ఒకనిని మించవలెననెడియిచ్ఛ. 3. పొట్ట పోసికొనుటకై నింద్యమైన కృత్యమునఁ బ్రవర్తించుట. (వాచ.)

విజిగీషువు నం. విణ. (ఉ) 1. జయించవలెనని కోరువాఁడు, జయాభిలాషి. 2. ఒకనిని మించవలెననెడి కోరిక కలవాఁడు. 3. పొట్ట పోసికొనుటకై నింద్యమైన కృత్యమునఁ బ్రవర్తించువాఁడు.

వి. ఉ. పుం. 1. వీరుఁడు, యోధుఁడు. 2. ప్రతిస్పర్థి, ఎదిరివాఁడు, శత్రువు.

విజిత నం. వి. ఋ. పుం. 1. నిర్ణయించువాఁడు. 2. భాగస్వామి, వాటాదారు.

విజితాత్ముఁడు నం. విణ. (న్.) తన్నుఁ దాను లోఁబఱుచుకొనినవాఁడు, తన యాత్మను స్వాధీనపఱుచుకొన్నవాఁడు.

విజితి నం. వి. ఈ. స్త్రీ. విజయము, గెలుపు.

విజితుఁడు నం. విణ. (అ. ఆ. అ.) జయింపఁబడినవాఁడు, లోఁబఱుచుకొనఁబడినవాఁడు.

విజిన(ల)ము నం. వి. అ. పుం. న. సరసవ్యంజనము. పలుచని పులుసు.

విజిహ్మము నం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కుటిలమైనది, మిగుల వంకర యైనది.

విజిహ్ముఁడు నం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కుటిలుఁడు, మర్యాద లేనివాఁడు, ఆర్జవ హీనుఁడు.

విజులము నం. వి. అ. పుం. బూరుగుచెట్టు. ("శాల్మలీ కందము" అని రా. ని.)

విజృంభణము నం. వి. అ. న. 1. ఆవులించుట, ఆవులింత, జృంభ. 2. (పుష్పము) విరియుట, వికసించుట. 3. ప్రదర్శించుట, కనఁబఱుచుట, 4. వ్యాపించుట, వ్యాపనము. 5. వినోదము. శృంగారక్రీడ.

విజృంభించు నం. అ. క్రి. 1. చెలరేఁగు.

వ ఇవ్విధంబున నమ్మహాదేవిచేత నిజసైన్యంబు నిరవశేషంబైన విజృంభించి యమ్మహిషాసురేంద్రుండు .. తదీయగణంబుమీఁదఁ గవిసి. మార్కం. 6. 104.

2. వికసించు. (శ. ర)

విజృంభితము నం. విణ. (అ, ఆ. అ.) 1. ఆవులించినది. 2. వికసించినది, విరిసినది. 3. ప్రదర్శింపఁబడినది, కనఁబఱుపఁబడినది. 4. గోచరమైనది, కనఁబడినది. 5. విహరించినది.

వి. అ. న. 1 ఆట, వినోదము. 2. ఇచ్ఛ, కోరిక. 3. ప్రదర్శనము, కనఁబఱచుట. 4. కృత్యము పని. 5 ఫలితము.

విజ్జన(ల)ము = విజినము నం. వి. అ న. 1. వ్యంజనవిశేషము, పలుచని పులుసు మొదలైనవి. 2. బాణము.

విజ్జు వి. తన్నుకొనుటయందగు ధ్వని కనుకరణము.

సీ. ... చంపకప్రసవవాసన సోఁకి యొలదేఁటి కూలి విజ్జునఁ దన్నికొనియెనేని .... పి. శకుం. 3. 190.

సీ. ... పల్యాణములఁ గ్రిందఁ బడినరాహుత్తులఁ గూలి విజ్జునఁ దన్నుకొనెడి హరులు. జై. భా. 5. 192.

సీ. తే. విజ్జువిజ్జునఁ దన్నంగ విడువ రెలమిఁ, గఱకు టంఘ్రిల నిఱికించి గజ్జెగదల, గఱికె నెఱినెఱికో లెమ్మకయును విఱుగ, విఱిచె వడిఁ గైజు నొక పెద్దవేసడంబు. మనుచ. 4. 85.

అ క్రి వ్యాపించు, అలముకొను.

సీ. కిసలయంబులతోడఁ గెంగేలు దడఁబెట్టి విరులపై నఖకాంతి విజ్జరాల్చి ... ఉ. హరి. 5.50.

విజ్జులము సం. వి. అ. న. దాల్చినచెక్క, లవంగపట్ట.

విజ్జులిక సం. వి. ఆ. స్త్రీ. చీకురువాయి, ఒకజాతి గబ్బిలము. (రా. ని.)

విజ్జోడు విశ. (వీడు+జోడు,) 1. జోడుకానిది, సరిరానిది.

సీ. శ్రుతులు విజ్జోడైనచోఁ దంత్రి బిగువుగాఁ బీడించు గిటగిట బిరుడఁద్రిప్పు ... వై జ. 1. 118.

సీ మారేడుబుట్టలో మంత్రాక్షతంబులు పదముల విజ్జోడు పాదరక్షలు ... శుక. 2. 442.

2. ఎడఁబాటు నొందినది.

శా. చూడంజాలక మిత్రబాంధవుల విజ్జోడై చనం జేయవో ... కవిరా. 3. 131.

(చంద్రోపాలంభనము.)

విజ్జోడు(ప)వడు అ. క్రి. (విజ్జోడు+పడు) భేదిల్లు, భేదపడు

సీ. ... శారదావదన ప్రతిబింబాది నామకర్మ కల్పనాకేళిప్రకార మాత్రములైన యస్మదాఖ్యానక్రియాదిః ముల.

గీ. తోడ నెందు నొకింత విజ్జోడువడక, సమమగుట యెట్లొ యను విచారము గలిగియు. కళా. 5. 86.

సీ. విజ్జోడుపడ నిడ్డ వెంద్రుకజందెంబు వలిగుబ్బపాలిండ్ల కెలఁకు లొరయ ... క్రీడా, 1. 101.

విజ్ఞప్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. గౌరవముతోఁ దెలుపుకొనఁబడినది, మనవిచేసికొనఁబడినది. 2. తెలుపఁబడినది.

విజ్ఞప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. విన్నపము, మనవి, గౌరవముతోఁ దెలుపుకొనుట, ప్రార్థన. 2. ప్రకటన, ప్రచురణము. (ఆ. ని.)

విజ్ఞాతము సం. విశ. (అ. ఆ అ.) 1. తెలియఁబడినది, గ్రహింపఁబడినది. 2. ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధికెక్కినది.

విజ్ఞానము సం, వి. అ. న. 1. జ్ఞానము, తెలివి, గ్రహణశక్తి. 2. ప్రజ్ఞ, సూక్ష్మభేదములను దెలిసికొను బుద్ధి. 3. నైపుణ్యము, నేర్పు. 4. లౌకికజ్ఞానము, లోకానుభవమువలనఁ గలిగిన తెలివి. (జ్ఞానము = బ్రహ్మజ్ఞానము. విజ్ఞానము = తద్వ్యతిరేకజ్ఞానము.) 5. ఉద్యోగము, పని, వ్యాపారము. (మే. ని.) 6. సంగీతము. 7. చతుర్దశవిద్యల జ్ఞానము. 8. (బౌద్ధమతమున) ఆత్మరూపజ్ఞానము.

విజ్ఞానస్కంధము సం. వి. అ. పుం. బౌద్ధమతమునందలి పంచస్కంధములలో నొకటి.

(స్కంధములు: రూపస్కంధము, విజ్ఞానస్కంధము, వేదనాస్కంధము, సంజ్ఞాస్కంధము, సంస్కారస్కంధము అని యైదు.)

విజ్ఞానికుఁడు సం. విశ. (అ. ఆ. అ.) = విజ్ఞుఁడు.

విజ్ఞానేశ్వరుఁడు సం. వి. అ. పుం. యాజ్ఞవల్క్యస్మృతికి మితాక్షరి యనువ్యాఖ్య రచించిన యతి.

విజ్ఞాపకుఁడు సం. వి. అ. పుం. 1. విజ్ఞాపన చేయువాఁడు, తెలుపుకొనువాఁడు 2. బోధకుఁడు, ఉపాధ్యాయుఁడు.

విజ్ఞాపన సం. వి. ఆ. స్త్రీ 1. మనవి, విన్నపము, ప్రార్థన. 2 తెలుపుట, తెలియఁజేయుట. 3. బోధించుట.

విజ్ఞాపనము సం. వి. అ. న. = విజ్ఞాపన.

విజ్ఞాపించు సం. న. క్రి విన్నవించు.

వ. కంసాపరాధంబుల ననురోధింపక తదుత్తరక్రియలకు ననుమతింపవలయునని విజ్ఞాపింపు మనియె ... హరి. పూ. 9. 169.

మ. ... కళ్యాణి నాకూర్మినం,దవ నీ నాత్మఁ దలంచి దేవరకు విజ్ఞాపింప నేతెంచితిన్. వరా. 6. 34.

విజ్ఞాపితము సం. విశ. (అ. ఆ. అ.) 1. మనవి చేయఁబడినది, గౌరవముతోఁ దెలుపఁబడినది. 2 ప్రార్థింపఁబడినది. 3. తెలుపఁబడినది. 4. బోధింపఁబడినది. ఎఱుకచేయఁబడినది.

విజ్ఞాప్యము సం. విశ. (అ. ఆ. అ.) మనవిచేయదగినది, విన్నవింపఁదగినది.

వి. అ. న. మనవి, విన్నపము. ప్రార్థన.

విజ్ఞుఁడు సం. విశ. (అ. అ. అ.) 1. తెలిసినవాఁడు. చదువరి. 2. నేర్పరి, పనివాఁడు.

వి. అ. పుం. విద్వాంసుఁడు, పండితుఁడు.

విజ్వరుఁడు సం. విశ. (అ. అ. అ.) 1. జ్వరములేనివాఁడు. 2. సంతాపము లేనివాఁడు.

విటంక(క)ము సం. వి. అ. పుం. న. 1. పావురపు గూఁడు, కపోతపాలిక. 2. పర్వత శిఖరము, కొండకొన.

విటంకితము సం. విశ. (అ ఆ. అ.) గుర్తుపెట్టఁబడినది, ముద్రవేయఁబడినది.

విటకత్తె మి. వి వ్యభిచారిణి, వలపుకత్తె.

గీ. విటుని వలె హరి సొగసుగ వేస మెనఁగఁ, దాల్చి విటకత్తె వలె నుండుతరుణిఁగూడి, పాదుకల మెట్టికొంచు నాప్రథితయజ్ఞ, వాటిఁ జేరంగ జూచుచు వచ్చుచుండె. వేం. మా. 1. 136.

విటకాఁడు మి. వి. విటుఁడు.

గీ. తనదుప్రాయంబు నెఱి చక్కఁదనముఁ దానె, కాంచి విటకానిపొంచు కేకారి పొరలుఁ, బట్టఁ జాలని తమిదొట్టి గుట్టువిడక, వాలికుని కోడలొరార బాలితోఁడ. ఉ. హరిశ్చ. 4. 18.

క. విటకాని మౌనిశయ్యం, దటుకునఁ గూర్చుండఁ బెట్టి తరుణీమణి చెం,గట నుండె హారమౌక్తిక, ఘటితంబగు కుందనంపు గద్దియ మీదన్. సురా. 107.

సీ. విట నామధేయమౌ విటకాఁడు వేడుక కాఁడు బోఱఁగు నమ్మకాఁడు లంజె,కాఁడనఁగ ... ఆం. భా. 2. 116.

విటతటమార్చు న. క్రి. (విటతటము+ఆర్చు).

1. తాఱుమాఱుచేయు.

ద్వి. విద్వేషవాదుల విటతట మార్చి ... బస. పు. 6. 193. పా. 21. పం.

2. తుత్తుమురుచేయు.

ద్వి వెన జైనప్రతిమల విటతట మార్చి, వసదులన్నియు వ్రచ్చి వైపించెఁగాదె ... బస. పు. 6. 101. పం.

విటతాటనము = వీటతాటనము విశ. తాఱుమాఱు, వ్యత్యాసము.

సీ. మండితధ్వజదండమండలంబులఁ గిట్టి విట తాటనంబుగా విఱిచి విఱిచి ... భార. విరా. 5. 56.

వ. విటతాటనంబులగు హేమకుంభంబులును ఉ. హరి. 1. 53.

సీ. ఒక్కొక్కరథముతో నొక్కొక్క రథమును విటతాటనంబుగా విఱుఁగఁగొట్టి ... మొ రా. సుం 141.

విటతా(త టమాడు న. క్రి. (విటతటము+అడు)

1. తాఱు మాఱు చేయు

ద్వి. వివిధాన్యసమయుల విటతాటమాడు ... పండితా. వాద. 205, పా. 10. పం.

2 తుత్తుమురు చేయు.

ద్వి. వెస జిన ప్రతిమల విటతాటమాడి, యెసఁగు నాఁడీ జైను లెక్కడఁ జనిరి ... పండితా. వాద. 200. పా.

విటతా(త)టము విశ తాఱు మాఱు, వ్యత్యస్తము.

ద్వి. అమరారులను నీరసావనీజములఁ, దమకించి తా విటతాటంబు నేయు, నని దరికొను విలయానిలుపగిదిఁ, దనరు నిట్టూర్పులఁ దఱుచైన దాని. రం. రా. యు. 333. పా. 29 పం.

క. పుట మెగసి తాళవృక్షము, చటులోద్ధతిఁబూని పెఱికి సారథి నవనిన్, విటతటముగఁ బడ వైచెను. బటుభుజసత్వంబు మెఱయఁ బవనజుఁ డల్కన్. మై. 3. 82.

ద్వి. కర్మేంద్రియంబులు కనుకని పాఱె, వికృతులాఱును లోన విటతాటమయ్యె. నికృతి సత్కృతి నుతి నిందాసమత్వ, మంతఃకరణముల కనుమతంబయ్యె. ప్రభులిం, 4. 137. పా, 9. పం.

వి. తుత్తుమురు.

వ. చక్రకుంతపట్టస ప్రాసకోదండ గదాదండ శూలాది సాధనంబులు విటతాటంబులు చేసియు ... వి. పు. 8. 59.

గీ. కీలు కీలుకు విఱుచుట గేరును విట, తాట మనఁగాను ... ఆం. భా. 3. 39.

జ : విటతటమార్చు, విటతాటమాడు.

విటపము సం. వి. అ. పుం. 1. కొమ్మ, శాఖ. 2. ఆకులు, చివుళ్లు మున్నగు వానిగుంపు,కొంపము. 3. నూతనాంకురము, క్రొత్త మొలక. 4. గుంపు, తోఁపు. 5. వ్యాప్తి, వ్యాపనము, విస్తరించుట. 6. స్తంబము, కాడ. 7. పల్లవము, చివురు. (వాచ.) 8. ముష్కవంక్షణాంతరస్థానము, అండములకు గజ్జకు మధ్యప్రదేశము. (వాచ.)

విటపి సం. వి. న్. పుం. 1. వృక్షము, చెట్టు. 2. మఱ్ఱిచెట్టు, వటవృక్షము.

విటపిమృగము సం. వి. అ. పుం. శాఖా మృగము, క్రోఁతి.

విటమాక్షికము సం. వి. అ. న. ధాతుభేదము, ఒక విధమగు ఖనిజము.

విటము సం. వి. అ. పుం. 1. ఎలుక. 2, ఖదిరము, చండ్రచెట్టు. 3. నారింజచెట్టు. 4. చిగురుఁగొమ్మ, 5. ఖనిజ లవణము, ఉప్పు.

విటరాయఁడు వి. విటశ్రేష్ఠుఁడు.

క. పటుతరమగు మద్వీణా,స్ఫుట మధురరవంబు చెవుల సోఁకిన మాత్రన్, విటరాయఁడైనగానీ, ఘటదాసుఁడు గాఁడె యొక్క ఘడియటిలోనన్. రుక్మాం. 2. 126. (శ. ర.)

విటలవణము సం. వి. అ. న. ఖనిజలవణము, ఉప్పు.

(ఇది మందుల కుపయోగపడును.)

విటి సం. వి. ఇ. ఈ. స్త్రీ. పీతచందనము, పచ్చేగంధము.

విటుఁడు సం. వి. అ. పుం. 1. పల్లవుఁడు, మిండఁడు, జారుఁడు. 2. విషయాసక్తుఁడగు మనుష్యుఁడు. 3. శృంగారనాయకుని యనుచరుఁడు.

(సంగీత సాహిత్య కవిత్వ శిల్పాదులయందు నేర్పరియైన యీతఁడు నాటకముల యందు విదూషకుని వలె నుపయోగించును.)

4. శఠుఁడు, దుర్మార్గుఁడు.

విటుకు వి. విలాసము. (చి. ని.)

చూ. విటుకులాఁడి.

విటుకులాఁడి వి. (విటుకులు+ఆఁడి) విటురాలు, కులుకులాఁడి.

క. అని చిలుక తేనియలు బో,రని యెడు జడివాన వెలిసినటువలెఁ బలుకన్, తనయంతనె తానిల్చిన, విని కోమటి విటుకులాఁడి వెనసిట్ల నియెన్. శుక. 2. 29.

("చిటుకులాఁడి" అని ముద్రి. పా.)

విట్కారిక సం. వి. ఆ. స్త్రీ. పక్షివిశేషము, ఒకజాతి పక్షి.

విట్ఖదిరము సం. వి. అ. పుం. వృక్షవిశేషము, వెలితుమ్మ. (వృ. వి.)

విట్చరము సం వి. అ. పుం. మలభక్షకము, ఊరఁబంది.

విట్ట(ఠ్ఠ)లుఁడు సం. వి. అ. పుం. పండరపురమున వెలసిన విష్ణుదేవుని యర్చామూర్తి.

విట్టు సం. వి. ష్. స్త్రీ. 1. మలము, పురీషము. 2. వ్యాప్తి,విస్తృతి. 3. కన్యక.

విట్పణ్యము సం. వి. అ. న. సరకు, వాణిజ్యసామాగ్రి, సామాను.

విట్పతి సం. వి. ఇ. పుం. 1. ప్రజానాయకుడు, రాజు. 2. అల్లుడు. 3. పెద్ద వర్తకుఁడు, పెద్ద బేహారి.

విట్సంగము సం. వి. అ. పుం. (విష్+సంగము) మలబంధము, విరేచనబంధము.

విట్సారిక సం. వి. ఆ. స్త్రీ. పక్షివిశేషము, పిచ్చిగోరువంక.

విడంగము సం. విణ. (అ. ఆ. అ.) నిపుణము, నేర్పుగలది.

వి. అ. న. కడుపులోని క్రిములను బోఁగొట్టుటకుపయోగించెడి యొకయోషధి, వాయువిళంగము.

విడంబన సం. వి. ఆ. స్త్రీ. 1. అనుకరణము. 2. మాఱువేషము, కపటవేషము. 3. వంచన, మోసము. 4. వ్యసనపెట్టుట, దుఃఖపెట్టుట. 5. బాధించుట. 6 ఆశాభంగము గలిగించుట. 7. పరిహసించుట, పరిహాసము, వెక్కిరింత. 8. తిరస్కరించుట, తిరస్కారము. (వాచ.)

విడంబనము సం. వి. అ. న. = విడంబన.

విడంబము సం. వి. అ. పుం. 1. అనుకరణము. 2. బాధించుట, ఉపద్రవముచేయుట.

విడంబించే సం. స. క్రి. 1. పోలు, అనుకరించు.

వ. .... వికచారవిందదీర్ఘికల విడంబించు తావులును ... భార. విరా. 3. 236.

సీ. బాలార్కబింబ ప్రభాడంబరంబు విడంబించు పీతాంబరంబుతోడ .... వరాహ. 1. 57.

2. మోసపుచ్చు. (శ. ర.)

3. వంచించు.

మ. తరుణీచిత్తము భూసురోత్తముని మీఁదం జేర్చ లజ్జాతిరస్కరణీ గుప్తముగా నొనర్చి యిటు లేకాంతంబు దుర్దాంతదుర్భరచింతం బడఁ బంతమమ్మ మును వాక్ప్రౌఢిన్ విడంబింతుగా ... విక్ర. 1. 131.

అ. క్రి. అతిశయించు.

క. ... గోవర్ధనాద్రిఁ దాల్చిఁటి. తావుననిడి మహిమతో విడంబించుటయున్. వి. పు. 7. 254.

విడంబితము సం. విణ. (అ. ఆ. అ.) 1. అనుకరింపఁబడినది. 2. పరిహసింపఁబడినది, ఎగతాళి చేయఁబడినది. 3. మోసపుచ్చఁబడినది, వంచింపఁబడినది. 4. విసిగింపఁబడినది. 5. భంగపఱుపఁబడినది, విఫలముగాఁ జేయఁబడినది. 6. అధమము, నీచమైనది. వి. అ. న. పరిహాసపాత్రము.

విడఁగొట్టు స. క్రి. (విడన్ + కొట్టు) విడిచిపెట్టు, పరిత్యజించు.

క. చిలుకలు కమ్మఁదెమ్మెరలు శీతమయూఖుఁడుఁ దేఁటులాదిగాఁ, గలనవిల్తుసాధననికాయము లేలము పట్టులంగనా, కుల మటుగాన దాని విడఁగొట్టక తృట్టైకదొట్ట వీత రాగుల మని విఱ్ఱవీఁగెదరు కొందఱు బోడలు నానగండలై. పాండు. 1. 182.

విడఁజిమ్ము స. క్రి. (విడన్ + చిమ్ము) విడుచు.

సీ. వీని నెట్టులనైన విడఁజిమ్మిపోతొంద వంటి నాయబలను ... చెన్న. 1. 136.

విడఁదన్ను స. క్రి. (విడన్ + తన్ను) విడఁగొట్టు, పోఁగొట్టు.

సీ. దుర్వాసనలబెట్టు దొసఁగులు విడఁదన్ని యధ్యాత్మవాసన నలరుటొకటి ... పాండు. 2. 85.

విడఁద్రొక్కు స. క్రి. (విడన్ + త్రొక్కు) విడివడఁజేయు, విడుచు. (శ. ర.)

విడఁద్రోచే స. క్రి. (విడన్ + త్రోచు) పరిత్యజించు, విడనాఁడు.

చ. పడఁబడఁ బాఱుచున్ వడఁకుపట్టిన తల్లిని దండ్రి నేల లో, వెడలనితమ్ముఁ గుజ్జల నవీవకులాంగన నోరులేని యీ, తొడుకులబంటుఁ బైదవిడఁ ద్రోవక ప్రోవఁగ నెందునీక పాల్పడినది కర్ణునోఁదలనె భారతసంహిత నిల్పుచాడ్పునన్. పాండు. 3. 38.

విడఁబడు అ. క్రి. (విడన్ + పడు) విడువబడు.

ఆ. ... విడఁబడె ననఁగను, దనరు విడువఁ బడియె ననుటకభవ ... ఆం. భా. 3. 116.

విడఁబాఱు అ. క్రి. (విడన్ + పాఱు) విడివడు, విడు.

ద్వి. విడువిడుమని చెయ్యి విడఁబాఱఁ దిగిచి, వెడమతి తనపాలి విధిఁ ద్రిప్పఁబోవ ... నవ 1. 59. పొ. 18. పం.

ఉ. .... మించునొయారమున్ గులుకు నెన్నడయున్ విడఁబాఱుకొప్పు నొక్కించుక జాఱు పయ్యెదయు నిట్టటుఁ దూలెడు హారముల్ మిటారించుకుచంబులున్ జలదరించు వలగ్నముఁ బొల్పుమీఱఁగన్. కళా. 2. 17.

విడఁబుచ్చే స. క్రి. (విడన్ + పుచ్చు) విడుచు.

ద్వి. వీటిడిమాటలు విడఁబుచ్చి యనిన .... బస. పు. 193. పొ. 2. పం. (ప్రాఁతప్రతి.)

విడనాడు స. క్రి. (విడన్ + ఆడు) 1 విడుచు, త్యజించు.

ద్వి. అంతట నృపతి భార్యను విడనాడి, చింతించుచును గద్దె జేరికూర్చుండి ... ద్వి. సారంగ. 499. (బ్రౌ. ని.)

చ. ... అఖిలభోగముల న్విడనాడి సత్క్రియా, నిరతిని బ్రహ్మచర్యనరణి న్నమహనీయ తపోమహత్త్వమ్ముం, బొరసినయట్టియిట్టి ముని పుంగవు భావ మెఱుంగవేమియున్. విప్ర. 2. 77.

సీ. గీ. చిలువ సొమ్ములు విడనాడిచెలువు మెఱయ, లలిత నవరత్నభూషణంబులు ధరించి ... జాహ్నవి. 1. 131.

2. పోఁగొట్టు.

సీ. గీ. ఉచితబంధానుబంధత నుండియుండి, ననఁ గివుంభావరీతుల ననఁగిపెనఁగ, దపసికిని నేర్పి యతని మౌగ్ధ్యంబునెల్ల, రమణి విడనాడె నతను ప్రౌఢిమ చెలంగ. విప్ర. 3 90.

ఉ. తా నెల దోఁటకేగిన విధంబు మునిం గనుఁ గొన్నచందమున్, వానికిఁ గాఁగఁ బన్నిదము వైచినమాటయు బేలువెట్టి య,మ్మౌనిని దోడి తెచ్చిన క్రమంబుఁదమిన్ మొగమాటయొక్క యిం,తైనను లేక తల్లి విడనాడినచందముఁ జెప్పి వెండియున్. విప్ర. 5. 47.

విడము సం. వి. అ. న. ఒక విధమయిన ఉప్పు.

విడవలి వి. (సం. వీరణం) అవురు, వీరతరము. (వ్య వి) (శ. ర., బ్రౌ.)

విడాల(ర)ము సం. వి. అ. పుం. = బిడాలము.

విడి విశ. 1. ఎఱ్ఱనిది, అరుణము

క. మలయానిలంబు సోఁకినఁ, జలిమిరి సొగయించి భూమిజంబులయెడఁ బుల్, పులకించినట్లు విడి గుము, రులుగొని యీరికలు గడుమురువుగా నెగసెన్. కు. సం. 9. 294.

సీ. ... గీ. అక్కుఁ జేరిచి చేన్నిచ్చి చొక్కటంపు, గెంపు విడికెంపు జంపున సొంపునింపు, జాతిమగ జాల తొట్లహార్ష మునఁ బెట్టి, రమణదాదులు పెనుప నారాచేపట్టి. చంద్రాం. 2. 3.

1. స్వచ్ఛము, నిర్మలము.

గీ. కళుకువీడికెంపు రవలచెక్కడపుమేడ, వలపట... దశా. 4. 102.

సీ. ... సిగపొందుగ నమర్చి చిన్నారివిడికెంపుతాయె తుల్ చుట్టి కుల్లాయివెట్టి ... శుక. 1. 116.

సీ. ... విడి కెంపుగమపింపు పెదవితోడ ... రాధికా. 1. 9.

ద్వి. విడి రత్నములనొప్పు వేలి ముద్రికలు .... ద్వి. శ. పా. 1. 185. పం. (బ్రౌ పా.)

3. ప్రకాశమానము.

ఉ. లీలఁ బళిందుఁ డొక్కఁడు కళిందసుతోర్మి సరో జనీదళాం,దోళితకోకరేఖ తన తోరపు నల్లని దీర్ఘబాహుపై, హాలహలంబపోలె విడియ త్తె మునం దల యెత్తిచూచుబల్, సాళువమున్ వడిం జను శశంబు పయి న్విడిచెన్ మహోద్ధతిన్. మనుచ. 4. 56.

4. విడిపోయిన.

సీ. ... విడికచ్చతో నుండు విడువకెపుడు... కాశీ. 6. 46.

5. ప్రత్యేకమైనది.

సీ. విడిమేనులుగ నిల్చి వినువాఁక నీరాడు పన్న గాంగనలను బట్టి పట్టి ... సత్యభామా. 2. 29.

(విడిమేనులు = దిగంబర దేహములు.)

వ. ఒక విడిది సంతరించి విడియైదువలచుట్టరికంబు పొంకించి ... సత్యభామా 4. 35.

(విడియైదువలు = లంజెలు.)

క. నోరెఱుఁగని మేకములకై, బారెడుకైదు వయుఁ బట్టఁ బాడియె యనుచున్, దూఱు న్నము విడికేలున, దూరు న్మేకమున్న పొద యదూరుండగుచున్. చంద్రాం. 2. 49.

(విడికేలు = వట్టిచేయి, ఆయుధములేనిచేయి.)

సీ. విడిగాలశౌరి తత్తడివెన్క నే తెంచె సగతులఁ చేఁబూని చారుచంద్రుఁ,డు... చంద్ర. 5. 127.

(విడికాలు = వట్టికాలు, పాదరక్షలు లేనికాలు.)

6. విడువఁదగినది.

ఉదా : విడికథ. (శ. ర.)

7. పనినుండి విడిచినది.

ఉదా : విడికోడె. (శ. ర.)

వి. 1. కెంపు కాంతి.

సీ. పద్మరాగాభిధ పరగుఁ గెంపన ... తత్కాంతి విడియనఁ దనరుచుండు ... ఆం. భా. 2. 278.

2. స్వచ్ఛత, నైర్మల్యము.

క. విడిగల మానికముం బు,త్తడితోడం గూర్చినట్లు ... వేం. పంచ. 3. 267.

రగడ. దొరయ నొక పరిపాటి దొరలకు దొరకవి విడికెంపు మిన్నలు ... శుక. 1. 222. 10. పం.

3. (శ. శ. విడి.) విసర్జనము, విడుచుట.

సీ. ఉజ్జనమనఁగను మజ్జగింపనఁగను విడియన విడు పన విడుదలయన ... అలరు విసర్జ నాహ్వ యము ... ఆం. భా. 2. 178.

4. తడవ.

గీ. శిఖలు వీడఁగ ముఖములు జేగురింపఁ, గటము లదరంగ నొక విడిఁగాటులాడి, యొండొరుల మీఁద శాపంబు లుగ్గడించి, హస్తములయందు సలిలంబు లందుకొనిరి. భీమ. 4. 184.

5. రీతి, విధము. (రకము.)

సీ. గీ. ... చెవుల నెలరాల కామాకు లవటసీమ, సన్నవిడి గౌడరుద్రాక్షసరము లమర ... సారంగ. 3. 180.

గీ. జిలజిలను సన్నవిడిగఁ బట్టెలను దీర్చు, దుడుము మగజాల మెలకువ తొలపు బొబ్బ, మెకము చెమ్మోము దనువున మించు గద్దె, సరిగఁ గూర్చుండుమని పోరి సురవరుండు. పార్వ. 2. 116.

6. ప్రత్తి కాయలోని జడ.

గీ. నింగి యనియెడి ప్రత్తి చేనికిని రక్త, బలియిడి రనంగ నెఱ సంజె తొలుత నమరఁ, దఱుచుగా దాన విఱిసిన మెఱుఁగుఁ బ్రత్తి, విధ్లనాఁ జుక్క లెంతయు మల్లసిల్లె. కళా. 8. 12.

క్రి. విశే. ఒంటరిగా, విడిగా.

క. ఆసమయంబున భిక్షుని, వేసమున దశాననుండు విడిచను దేరన్, భూసుత పూజయొనర్చి సుఖా సన మిడి మధుర ఫలము లర్పించి తగన్. అధ్యా. అర. 90. పా.

జ : విడిగోలు, విడిదేలు, విడినీరు, విడియాకులు.

విడిగోలు వి. (విడి+కోలు) మాఱుపు. శ. ర., బ్రౌ. విశే. పనిలేనిది. (శ. ర.)

విడిచిపెట్టు స. క్రి. (విడుచు[1]+పెట్టు) వదలు, వీడు.

వ. ... పట్టువడిన నన్ను విడిచిపెట్టి ప్రాణంబు రక్షించిన యుపకారికిం బ్రియంబు సేయుదునన నేర్తునే ... నైష. 2. 8.

గీ. విజితుఁ గావించి దయ వాని విడిచిపెట్టి .... ఆము. 3. 6.

విడిచివాటుగుదియ వి. (√ విడుచు[1].) భిండివాలము, ఆయుధవిశేషము. (శ. ర.)

విడిదల వి. (విడిది+తల.) 1. విడియుచోటు.

ఆ. వేఁట దోఁట యనుచు విడిదలఁ బడిపోవ, వలదు చరులఁ బనిచి వైరిఱెఁగు, లరసి గెలుచు నెర వులన్నియుఁ దలపోసి, విక్రమంబు గారవించు టొప్పు. హరి. ఉ. 5. 124.

సీ. ఇదుగో మీవిడిదల కేనె వచ్చెద నంచుఁ దమ కించు యజ్వలఁ దాళఁ బలికి ... ఉ. రా. 4. 175.

2. సేనానివేశనము, దండు దిగిన చోటు.

వ. ... అతండు సైన్యంబుల నివర్తింప నియమించి సమస్తజనపరివృతుండై.

గీ. విడిదలకుఁ బోయె నపుడు ... భార. భీష్మ. 366.

క. పలుమాటల కిటుమఱుమాటలు వలుకని కృష్ణుతో నడలు మది మొలవం, బలుకుచు ధర్మ సుతుని విడిదల కరిగెను మోము వెల్లదనమున గదురన్. భార. ద్రోణ. 2. 231.

విడిదలపట్టు వి. (విడిదల+పట్టు) ఉండుటకుఁ దగిన చోటు.

ద్వి. విడిసిన సేనయు విడియు సేనయును, విడిదల పట్లము వెదకు సేనయును ... రం. రా. యు 328. పొ. 7. పం.

విడిది వి. (√ విడియు) 1. సేన బసచేసిన చోటు, శిబిరము.

సీ. ... సంగీత వివిధవాద్యములతోన, కలయ విడిదిలో వీరమద్దెలలు మలిసె .... కు. సం. 11. 620.

సీ. వేలము పాళెము విడిదిపట్టు బిడారు విడిది యంచనఁగ నివేశమొప్పు ... ఆం. భా. 2. 194.

2. నివాసస్థానము, బస.

గీ. విద్యకై వడి ముక్తికి విడిది యగుచు, నాత్మ విధమున నానందమైనయిచట, నున్న సర్వేశు నౌదల విన్నచంద్రు, నవ్వుచున్నది గంగ ఫేన ముల చేత. ప్రబోధ. 4. 44.

క. వాలీశ్వర భైరవులన్, బాలికలు భజించి భూత పతి నభవుని శ్రీ,కాళద్విపేశుమదిలోఁ, గీలిం చుచు విడిది యింటికిం జనిపిదపన్. కాళ. 4. 94.

గీ. విట్టలాధీశుఁ దలఁచి తద్విపుల మహిమ నొడువుఁ బ్రాముట్టి క్రీనీడ విడిది ప్రోడ ... పాండు. 1. 213.

3. నివాసము, ఉనికి.

ఆ కృష్ణుకొంగు కేలఁ గీలించి నేఁడు మా,యింట విడిదిచేసి యేఁగు డెల్లి, యనిన నేఁడు దీరదరుగుము నీవంచుఁ, బలికి. వి. పు. 7. 38.

సీ. తనయిల్లు విడిది సేయనటంచుఁ జల పట్టు కొడుకు చేతులు పట్టుకొనఁగ వలసె ... కువల 1. 42.

విడిదిపట్టు=విడిది వి. (విడిది+పట్టు) విడిదిచోటు, బసచేయుస్థలము.

వ. ... విశ్వకర్మ మణిమయంబుగాఁ గట్టిన విడిది పట్టున విడిసి .... ఆము 6. 123.

సీ. గీ. సకలసౌభాగ్యలక్షణస్వచ్ఛమైన, వీని నెమ్మేను లక్ష్మికి విడిదిపట్టు ... కవిరాజ. 2. 222.

వ. .... పీఠెంబులు గందంబులు గోకలు తొడవులు నిడి విడిదిపట్టుల నునిచె .... నీలా. 3. 50.

విడిదేఱు అ. క్రి. (విడి+తేఱు) ప్రకాశమానమగు.

క. విడువని తగు నిర్వుర కివ్వడుపున ననుకరణి నుభయ వస్త్రాంచలముల్, విడిదేఱు నక్షతలతో, ముడిఁబెట్టిరి పంచశరుఁడు ముడిఁబెట్టంగన్. వేం. పంచ. 4. 365.

విడినీరు వి. ఔ. అనా. (విడి+నీరు) ప్రత్యేక జలము, ఏతము మొ. వానిచే తోడి పోయు నీరు.

వ. విడినీరం బడ్డిన అయ్యవుట్ట 1. ట్టికి చి 8. జొన్న నేల పుట్టి 1. ట్టికి చి ర. ... దా. శా. 1384.

విడిపట్టు¹ వి. (విడిది+పట్టు.) 1. నివాసస్థానము, విడిది.

క. పడఁతీ తావులకున్ బైఁ,పడ నేఁటికిఁ బొగడ లివియ పంచాస్త్రునకున్, విడిపట్టుపతుల సిగ్గుల, విడిపట్టు గదా యటంచు వెఱతురు చేరన్. చిత్రభా. 2. 126.

గీ. ... ఇట్లుగూడిన యెకిమీంద్రకెల్లఁ జెలిమి, మెఱయ విడిపట్టు లొనఁగె నమ్మిథిలఱేఁడు ... అ. రా. బాల. 165.

సీ. శూద్రులకును మెట్టు శూరుల విడిపట్టు మంత్రి వ ములకు మనికిపట్టు....శివ ధర్మోత్త. 1. 16.

2. పల్లె, పేట.

ద్వి. బిసనికాయమున గంభీర తోయమున, వన మూవమైన యయ్యెడమున మార్గంబు, విడిచివఁ గడతెంచి వేవేగ గొల్ల, విడిపట్టు నడునందు విడిపట్టు సొచ్చి. అ. మ. క. 1. 22. పా. 14. పం.

3. వి. (విడియు+పట్టు) బసచేయుట, నివసించుట.

చ. అమర విభుండు సేరి వినయానతుఁడై విడిపట్టువై జయం,తమునను జిత్తగింపు మన నవ్వుచుఁ దర్పుల దైత్య వైరి హా, స్తముఁ గయిదండ గొంచు ... పారి. 3. 40.

విడిపట్టు² వి. (విడు+పట్టు) వీడునట్టిస్థానము

క. పడఁతీ తావులకున్, బైపడ నేఁటికి బొగడలివియ పంచాస్త్రునకున్, విడిపట్టు పతుల సిగ్గుల, విడిపట్టు గదా యటంచు వెఱతురుచేరన్. చిత్రభా. 2. 126.

విడిపించు న. క్రి. (√విడుచు) విడుచునట్లు చేయు.

సీ. ..., మొగి జరాసంధుచే నిగ్రహీతులై యుండు పృథివీపతుల విడిపించి చెలఁల .... భార. సభా. 1. 214.

సీ. జడలు కంపలు వట్టి జరుగనీకున్నచో విడిపింప శిష్యుల వెదకువారు ... ఉ. హరి. 1. 102.

మ. అని పౌలోమి మొగంబు చూచి విను మోయబ్జాస్య నీకింతమా,త్రన విన్నంబడ నేల? పోదు నిదె సత్యాగర్వభారంబు ది,వ్యనగంబు న్విడిపించి వత్తునని సాహంకారుఁడై లేచి చ,య్యన శుద్ధాంతగృహంబు వెల్వడి సుధర్మాస్థానమధ్యస్థుఁడై. పారి. 4. 61.

ఉ. ... లీ,లావతి యున్న పెట్టె యనలంఘ్య తరంబగు తజ్జలంబునం, బో విడిపించి ... శుక. 1. 466.

విడిమట్టు వి. (√విడియు) 1. వాసస్థానము.

సీ. గీ. ఎపుడుఁ బాయక యున్న మిన్నేఱు దనరఁ, జెర్మిఁ గొండల ఱేఁడను పేరు మెఱయ, వేల్పుమల వింటి దేవర పొల్పుఁదాల్పు, జన్నపుఁదిండి విడిమట్టు చలువగట్టు. యయా. 2. 36.

సీ. ... చిత్తనైర్మల్య సంస్థితికిని విడిమట్టు ప్రహ్లాదవమునకుఁ బట్టుఁ గొమ్మ ... విప్ర. 1. 84.

2. శాఁపురము.

సీ. విప్రాలయములందు విడిమట్టుగా నుండువాని మంటలలోన బైవలేదు ... రుక్మాం. 2. 7.

3. విడిది.

వ. ... తుహినాచలేంద్రుండు తనకు నియమించిన విడిమట్టు ప్రవేశించియుండె ... వీర. 3. 160.

విడిముడి వి. ధనము.

క. వడిగలతనాల నీగిని, విడిముడి పసఁ బ్రాభవ మున విజయనగరిలోఁ, గడు నెన్న నేర్పఁగల మేల్మడకలఁ బెద వేంకటాద్రి నరవరుఁ డొప్పున్. రాఘవ. పీఠి. 37.

గీ. పొగడకయి నిక్కి తమినోర్తు పూలుగోయఁ, బోకముడివీడఁ గని నెపంబునను బోటి, యడుగు విడిముడిగలదాన వనుచు విరులు, తెలిసి తానీవి గల దౌట తెలిసె నదియు. రామా. 1. 194.

క. తొడవులు మానికములు విడి, ముడియున్నా డెంపుఁ బుట్టములు ప్రోవులుగా, మడుగరలు దెచ్చి యిడి య,య్యొడయని యడుగుల కెఱఁగి యొప్పుగఁ బలికెన్. అ. రా. కిష్కిం. 48.

క. విడిముడియన రొక్కమనఁగ విత్తంబునకున్, బుడమిని నామములగు ... ఆం. సం. స్థా. 30.

2. వీడిన ముడి.

గీ. పొగడకయి నిక్కి తమినోర్తు పూలుగోయఁ, బోకముడివీడఁ గని నెపంబునను బోటి, యడుగు విడిముడిగలదాన వనుచు విరులు, తెలిసి తానీవి గల దౌట తెలిసె నదియు. రామా. 1. 194.

జ : విడిముడి పట్టు

విడిముడిపట్టు వి. (విడిముడి+పట్టు) ధనగృహము.

సీ. విడిముడిపట్టులు వేలిమి గావించి మల్లెసాలలు బిట్టు మండఁజేసి .... అ. రా. సుం. 172.

విడియ వి. ధనము నించుసంచి, (రొక్కపు) జాలె.

ద్వి. విడియలతో రెండువేలమాడలును ... బస.పు. 5. 275. పం.

(సం. వీటీ) తాంబూలము.

ద్వి. అడికినమాడల విడియలుగాంచి ... బస. పు. 5. 291. పం. (292, 299, 311. పం చూ.)

విడియము = విడ్యము, విడెము, వీడియము, వీడెము.

వి. (సం. వీటికా) (క. బీడి. త. విడై యం) తాంబూలము.

గీ. ... కనక కలహంస తాబికాకారమైన, విడి యపుం బెట్టెఁ జూచి యుర్వీధవుండు.... శైవ. 3. 105.

సీ. ... గీ. ... అధ్వగులు లాఁచి యిడువిడియముల పేర ... అము. 2. 58.

సీ. వెన్నుఁడు కపురంపువిడియం బొసంగిన నొదిగి కైకొనక యుండెదవు సుమ్ము... నీలా. 3. 94.

గీ. సొగసు తెలివాలు నునుసోగసొంపుతళుకు, బెళుకు చికిలి యొయారంపుఁ బేరెముదుటు, సొలఁపు విడియంపు దేలింపు చుఱుకుటొర, కలికి బెదరెచ్చు చూపుల కలికిఁ జూచి. ప్రబంధ. 1. 106.

విడియాకులు వి. బ. (విడి+ఆకులు) భార్యాభర్తలు విడిపోయినట్లు వ్రాసికొనిన పత్రములు. (వా.)

విడియించు స. క్రి. (√విడియు) విడియఁజేయు, బస చేయించు.

చ. పడఁతుక యేను రావణుఁడ బాహుబలంబున నింద్రుపీటిపై, నడచుచునుండి యిన్నగమునన్ విడియించితి సేన నిప్పుడి,య్యెడ కలవోకవచ్చి సొగయించు విధంబునఁ బోవుచున్ననిన్, బోడ గని కాము బల్మితకముల్ నను నిమ్మెయి వెట్టిఁ జేసినన్. నిర్వ. 6. 62.

గీ. యమున నిడుపెల్ల విడిదలయై తలిర్ప, బలము విడియించి మగధభూపాలకుండు, మనుజనాథులఁ బిలిపించి మంతనమునఁ, గార్యమంతయు నూహించి కడఁక మిగుల. హరి. ఉ. 2. 13.

క. ధరణీశు లెల్లవచ్చిరి, వెరవున మన్నించి వారి విడియించితి ... భా. శా. బాల. 108.

వీడియు అ. క్రి. 1. సేనలు బసచేయు, బసచేయు.

సీ. మడుఁగుల పొందుల మ్రాఁకుల నీడల వెలి వులఁ గనికని విడియువారు .. కు. సం. 11. 600.

క. సవరణల నొప్పి యనిఁ బాం,డవబలముల మార్కొనం గడంగుచు నత్యు,త్సవమునఁ జేర్చిన సేనల, కవకాశములేదు విడియ హస్తిపురము నన్. భార. ఉద్యో. 1. 226.

ద్వి. కడు నొప్ప సేతువుగడచి యుబ్బంగి, విడిసె రాఘవుఁడు సువేలాద్రియందు .... రం. రా. యు. 317. పొ. 25. పం.

వ. బ్రాహ్మణుల బకాసురుండు బాధించుటయుఁ దమవిడిసిన యింటిబ్రాహ్మణునకైన యాపదయు ... భార. ఆది. 6. 277.

ఆ. యజ్ఞవాటమును జనాధిపులకు ముని,వ్రాతములకు విడియ వలయునట్టి, మందిరములు. భార. అశ్వ. 4. 133.

గీ. అనుచుఁ దద్విశేషంబు లత్యాదరమున, వర్షకోటికిఁ జెప్పుచు వంబుజాక్షుఁ, డంతవట్టి వారలఁ దగవల్ల విడియఁ, బనిచెఁదగు ముహూర్తంబున మన మెలర్ప. హరి. ఉ. 2. 106.

2. దండెత్తు.

ఆ. భక్తిఁగొలిచి రాఁగఁ బ్రాగ్జ్యోతిషంబుపై, విడిసెఁ దత్పురమున విభుఁ డవంత, బలము తోడఁ బన్ని భగదత్తుఁ డేతెంచి, విజయుఁ దాఁకె సమరవిజయకాంక్ష. భార. సభా. 1. 228.

క. .... భూపాల జయమవశ్యము నీ, పాలిద నిక్కంబు లంకపై విడియు మిఁకన్ ... భా. రా. యు. 12.

చ. ... రసాతలంబుపై, విడియఁగ దండుడిగ్గిన ... ఆము. 4. 123.

3. (నీతి) షడ్గుణములలో నాలుగవదగు నాసనము నాశ్రయించు, సమయము ప్రతీక్షించు.

క. వడపునఁ గోల్పుచ్చఁగనగు, నెడయు విడిసి యుండి చెఱచు నిక్కయు నీ వేర్పడఁగను ... భార. ఆశ్ర. 1. 69.

4. ప్రవహించు.

సీ. వడచి భగవంతు క్షేత్రంబు నడుమఁ జొచ్చి విరజయను సింధు వెచ్చోట విడిసియుండు, వృహరి ప్రత్యక్షమైయుండు నెట్టిచోట, నట్టి చోటను వైష్ణవి యనఁగఁ బరగు ... పాండు. 2. 227.

5. వీడిపోవు.

వ. అనుటయు నమ్మునీంద్రులు విడియబాడందలంచి యతనితోడ ... ఉ. హరి. 1. 98.

సీ. ... ధర్మ, విముఖుఁగావింపుము విడియంగ వాడకు ధర్మమార్గైకతత్పరుని నితని ... కాశీ. 5. 319.

6. జాఱు.

సీ. అర్థి నన్నంబు గుఱుచుచో నందుఁ గలిపి, విషముపెట్టిరి పెట్టిన విడిసిపడక, గరముతోఁ గూడ సగరుండు ఘనుఁడు పుట్టి, వరయశస్స్ఫూర్తితోఁ జక్రవర్తి యయ్యె. భాగ. 9. 202.

(శ. ర. పా. "విరిసిపడక" ముద్రిపా.)

జ : విడిదల, విడిదలపట్టు, విడిది, విడిదిపట్టు, విడిపట్టు, విడిమట్టు, విడియించు.

విడివడు అ. క్రి. (విడి+పడు). 1. (నిర్బంధమునుండి) తొలఁగు.

క. మెడ బిగియఁబట్టుకొని దిగఁ, బడియెడి బాలకునిచేతఁ బర్వత నిభుచే, విడివడఁ జాలక వాఁడురి, బడిబెగడెడు ఖగము భంగి భయముం బొందెన్. భాగ. 10 స్కం. 274.

క. పడుచున్ లేచుచుఁ బులిచే, విడివడిన కురంగిఁ బోలి విహ్వలు రాలై ... ప్రబోధ 3. 74.

సీ. ... గీ. కుఱుల మబ్బున విడివడు మెఱుపు లటుల, కమ్మపౌజుల తళతళల్ క్రమ్ముకొనఁగ, సభకుఁ జనుదెంచె వెయ్యాఱు సఖులు గొలువ, శ్రీలలితధామ చంద్రమతీ లలామ. ఉ. హరిశ్చ. 2. 14.

2. (తెగనుండి) విడిపోవు, వీడు, వీడిపోవు.

వ. ... సాలంకారధేను సహస్రంబులు విడివడు నిజవత్సంబులం బిలుచు నంభారవంబుల వలనన్ ... పారి. 5. 75.

చ. కలఁగిన కొప్పుతోఁ జిటుల గందముతో విడివడ్డ ఱైకతో ... శశాం. 4. 74. (శ. ర. పా. "విడఁబడ్డ ఱైకతో" ముద్రి. పా.)

వ. ఇట్లు దుర్వాసుం డాశీర్వాద పూర్వకంబుగా నొసంగిన కుమార పారిజాతమాల్యం బహల్యాజారుండగు సునాసీరుండు ... ఐరావణ కరటి కుంభ పీఠంబుపై ... వైచిన ... ప్రమత్తుని కైవసమగు రాజ్యలక్ష్మి విధంబున విడివడియు, డస్సియు, గ్రుస్సియు, నొగిలియు, బగిలియు దీనదశకు వచ్చినం గనుంగొని. హర. 6. 16.

3. నిరాతంకముగాఁ బ్రవర్తిల్లు.

చ. మదవక భీమసేనుఁడును మాగధరాజుఁ గడంగి తెబ్బులుల్, విడివడులీల నొండొరుల వీఁపులు మూఁపులునుం బ్రకోష్ఠముల్ ... భాగ. 10. ఉ. 736.

చ. ... పర్వడ నమరేంద్రుడు జాడుదల పట్టిన రావణి
రోష దీప్తుఁడై, విడివడి మించుమంచిపటువిక్రమ
సంపద సొంపెలర్పఁగా... భా. రా. యు. 444.

క. కప్పురఁపుతునకలలవడ, విప్పగ విరితేనెవాన
విడివడి కురియం, జొప్పడర హంస సురపతి,
సెప్పెను హేమావతికు శేళయ ముఖకిన్. హంస.
2. 73.

4. తెలివఁబడు.

సీ. ... గీ. బయిసి మాలించుఁ దన పిన్న వయసు
నాఁటి, పడపుసుద్దులు దల పెట్టి పాఁతజోలి
నోరు విడివడ్డఁ బచ్చి బూతే రచించు, వివిధ,
మాయామయోపేత వేశ్యమాత. వై జ. 2. 84.

5. జాలు.

క. పిడికిట నడఁగెడు వడుమున్, గడుఁదియ్యని
మేనుభృంగ కలిత గుణంబున్, విడివడని కొప్పు
నేర్పడి, పడఁతుక గతియయ్యె మించి పౌరుష
వృత్తిన్. చిత్రభా. 2. 85.

6. ప్రసరించు.

సీ. ..., అడుగు దమ్ముల కాంతి విడివడి పగడంపుఁ
జిగురుటాకుల మేలు చిందు సేయ... జాహ్నవి.
4. 21.

7. బయలుపడు.

సీ. కరము సాఁచి నవాంబుకలశ మీ విడిపడ్డ కుంకు
మాంకపు ముద్దుఁ జంక మెలపు ... విజ. వి.
2. 141.

విడిపాటు వి. (√ విడివడు) 1. ఏకాకిత్వము, ఒంటి
తనము.

ఉ. పట్టిన కార్యము ల్విడువఁ బాడియె పాడి
యెఱుంగవోటు నేఁ,బుట్టిన నుక్కిచచ్చు విడి
పాటున నొక్కట గాలిఁబోవునేఁ, గొట్టిన పిండి
వాఁడతఁడు ... చంద్రాం. 3. 60.

2. విడివడుట.

మ. ... పెక్కుల్ రూకలున్ రెండుమూఁ,డు విడే
లాకులు పోకలూని విడిపాటున్ గోడతై
తక్కటి, భవనప్రాంగణ సీమఁ ద్రిమ్మరుడు
రంభ కుంభచేటి విటుల్. వై జ. 2 41.

విడిపాటుబడియ వి. విడిచిపాటు గుదియ.

సీ. ... గీ. భావభవుచేతి విడిపాటుబడియదుడ్లు ...
కవిక. 4. 94.

విడివేఁట వి. (విడి + వేఁట) డేగవేఁట.

గీ. అపుడు విడివేఁట యిడుమని యానతిచ్చి, రాజు
ముంగిలి కడకుఁ జేరంగవచ్చి, లగడు సాళ్వంబు
డేగలోనుగను గల్గు, వేఁట పుల్గుల విడిచిన వింటి
కెగసి. యయా. 2. 23.

సీ. ... తెగిన మెకంబులఁ దేలేదు విడివేఁట పిట్టల
కును మేఁత పెట్టలేదు ... కాశ. 3. 76.

విడిపోవు అ. క్రి. (విడి + పోవు) వదలు, విడివడు.
(శ. ర.)

విడీనము నం. వి. అ. న. పక్షుల గతిభేదము.

విడు స. క్రి. త్యజించు, విడిచిపెట్టు.

మ. ... విడుకోపంబిదె శాంతిఁ గైకొనుము
వాగ్వివాద మింతేటికిన్ .... హర. 7. 59.

మ. లలనా రత్నముగాన మాధురికి శైలంబుల్
గరంగెన్ మృగం,బులు మేపుల్ విడిచూచు
చుండె ... వాల్మీకి. 3. 133.

క. సమరము నిష్కారణ వై,రముశం బాటిల్లె నెల్ల
రాజులు భరతో. త్తములును మడిసిరి విడు
కో,పము దీర్ఘక్రోధుఁడైన పతి కి డొందున్.
భార. శల్య. 1. 55.

క. ... నీ వింతయేల పెనఁగెదు, నేవిడ నా కన్న
లాన నిముఁ గూడ కిఁకన్ ... సారంగ.
2. 106.

అ. క్రి. 1. పోవు, అంతమగు.

క. నా చెప్పినట్లు చేసిన, నీ చెలి విడునట్లుఁ గాక
నిలుపోపక నీ,వేచంపి నన్ను నోలను, వైచు
కొనిన మానునే భవత్ తు త్తెల్లన్ ... కేయూర.
4. 105.

2. వీడు, విశ్లిష్టమగు.

సీ. ఓహో సరోజంబులొడి విడిపడియె పేరుకొనంగ
వలెనని సకులఁ బిలిచి, ... వరాహ. 1. 5.

చ. ... ఇంచుక వాయి విడ్డ శా,మర మొలపెట్టి
పెట్టి పలుమాఱును వాకిలి దాఁటి యాఁగుచున్,
మొరయ విపంచి మీటుగతి ప్రమోసి యతుల్
పెడకెం గొలంకులన్ ... శుకచ. 3. 60.

మ. ... దంతుర సంతోష హృదంతులై దిగధి కాంతుల్ చెంత చింతల్ విడన్ ... కువల. 3. 13.

3. వికసించు.

సీ. ... అధ్వన్యచేతో హుతాశన వ్యజనంబు బడుత తెమ్మెరకును విడినదంట, రత్యంత కాంత హృద్రసపున స్థితికర్త చిదుమంగఁ దల కెక్కఁ జేయుదంట. (కర్త—క్రొవ్విరి.) రా. వి. 3. 76.

విడఁబల్కు=స్పష్టముగాఁ జెప్పు.

ద్వి. ఏ విడఁబల్కిన భావంబుఁ జూచి, భావజ్ఞుఁడ వయేని పోవంగ వలదె ... పండితా. పురా. 114 పు.

జ : విడఁగొట్టు, విడఁజిమ్ము, విడఁదన్ను, విడఁద్రొక్కు, విడఁద్రోచు, విడఁబడు, విడఁబాఱు, విడఁబుచ్చు, విడనాడు, విడిపట్టు, విడివడు, విడివాటు, విడిపోవు, విడుగడ, విడుగర, విడుచు, విడుదల, విడుమర, విడ్వరుచు, విప్పారు, విప్పు, విప్పుగంటి, విప్పువాఱు, విప్పుసేయు.

విడుగడ వి. (√ విడు) విడుదల, విముక్తి.

చ. .... జనుశాను మతంబున నా బలారికిన్, విడుగడసేసె ... నిర్వ. 7. 12.

క. రాగాదిదోష దూషిత,మై గర్హితమైన చిత్తమది సంసారం, బాగతిఁ బరిభ్రమింపమి, వేగమె భవ బంధములకు విడుగడ గాంచున్. వాసిష్ఠ. 2. 148.

విడుగర వి. (√విడు) విడుదల, విమోచనము.

క. ఉరిత్రెవ్వఁ గోటికి యిప్పుడ, వె వారఁగ నీకు నేను విడుగర సేయం, దొరకొనుట నీకు భాగ్యం, బరిత్వము దొలంగి మైత్రి యలవడుపుమదిన్. భార. శాం. 3. 205.

ఆ. అనిన నట్లయగుట నాత్మ నెఱింగియు, కాదె సంధియైన నాదుబ్రదుకు, నీదు విడుగరయును నిజమగు టూహించి, నిన్నుఁ జెందె బుద్ధి నిశ్చయంబు, భార. శాం. 3. 208.

విడుగు అ. క్రి. వికసించు.

క. ముడిఁగెఁ దొగలడఁగె జక్కవలు, విడిగెఁ బకో జమ్ములుడిగె వెన్నెలలటు .... కుశ. 1. 285.

విడుచు[1] స. క్రి. 1, త్యజించు, వదలు.

సీ. గుణవంతు లగుచున్న కొడుకులు గలవాఁడు పాంచాలుఁడేల యప్పాండు సుతుల, వినయ సంపన్నుల విడుచువాఁడగు ... భార. ఆది. 8. 25.

ఆ. బాల్య కేళిమీఁది భరముగ్రమంబున, విడువఁ గళలయందు వేడ్క సొనిపి, నయముతోడ నర్తనంబుల శిక్షింపు, నెలఁత కేడుగడయు నీవ కాదె. భార. విరా. 1. 251.

గీ. ... వలునిదక్కంగ నౌరుని నేఁ దలఁతు నెట్లు, విడువు సందేహ మోహంబు విహగరాజ ... నైష. 2. 70.

2. (బాణాదులను) ప్రయోగించి.

మ. ... శాత్రవుంగుఱిచి యాగాయత్రి వర్ణావళిం, బ్రతిలోమంబుగ నుచ్చరించి విడువన్ బ్రహ్మాస్త్రమై తాఁకి యా, ప్రతిపక్షుం దెగటార్చు నంగుళి శిఖాప్రస్ఫోట మాత్రంబునన్. కాశీ. 3. 190.

సీ. కరినాథుఁ బట్టు నక్రంబుపై విడిచిన సరసిజాక్షుని చేతి చక్రమనఁగ ... బిల్హ. 2. 19.

మహాస్రగ్ధర. ... కోపమ్మైన రోషమ్మయిన విడువు మెల్లైనమేలింక నన్నున్ ... ఆము. 3. 20.

క. తుదినసురశక్తి వైచినఁ, గదనధురంధరుఁడు ఱేఁడు గైకొని పైపై, ప్రదరసహస్రము విడిచెం, బొదివడిచెఁ గటారిఁ బొడిచె బొమముడి ముడిచెన్. కకు. 2. 143.

3. పంపు.

సీ ... గీ. పికిలి పిట్టలఁ గొట్లాటఁ బెట్టుచూచు, ఢిట్టతనమునఁ జెలికు పందెంబులాడు, డీకొనఁగఁ జేసి యనికిఁ బొట్టేళ్ళ విడుచు, రంభచుట్టంబు వైభవ ప్రాభవమున. కువల. 5. 9.

ఉ. కాయము చిత్రవర్ణములు గల్గి మనోజవమైన యశ్వమే, ధీయహాయంబు వాగమవిధిన్ విడువం దగు ... జై. భా. 1. 76.

4. దానముచేయు.

క. నేలం బాఁతిన నస్యాల, పాలవు ధనమొందె ముచ్చు పాలవుధరణీ, పాలుని పాలవుఁ గావున, చాలాయముఁ గుడువ విడువవలయున్ ధనమున్. విక్ర. 2. 178.

5. విడువఁజేయు, విడిపించు, త్యజింపించు.

సీ. .... ఆ. నూతనాజినంబు నుమ విదిమేలని, గోఁచి విడచి మృదుదుకూల మిచ్చి .... భాగ. 9. 694.

6. (ఇదికొన్ని పట్ల విశేషార్థములేకయే క్త్వాంత మునకను ప్రయుక్తమగు.)

సీ. కోపించెనా మేరుకుధరచాపునినైనఁ దృణ ముగాఁ జూచి మర్దించి విడుచు ... జాహ్నవి. 1. 116.

(మర్దించి విడుచు = మర్దించి తీఱును; మర్దనక్రియ పూర్తిగఁజేయును.)

అ. క్రి. 1. (ఊడలు, కొమ్మలు మొ.) పుట్టు.

సీ. ... గీ. ... వినవుఁజెట్టున కూడలు విడిచినట్లు, జడలు జనియించి చెలిచె మస్తమున నీకు. చంద్ర. 3. 24.

2. ఎడతెగు.

క. విడువక మీగానము సాగ, విడుటయు మఱిపాడుఁ డనుట యొగ్గే ... ఆము. 5. 58.

విడిచిపుచ్చు = విడుచు.

ఆ. ... అనుచు నుల్లసంబులాడి ద్రుపదు, విడిచి పుచ్చెగురుఁడు ... భార. ఆది. 6 90.

వ. ... ఆ భూపాలుండు హస్త పల్లవంబులు వదలి రాజహంసంబ పొమ్ము సుఖంబుండుమని విడిచి పుచ్చె ... నైష. 1. 108.

జ : విడిచిపెట్టు, విడిచివాటు గుదియ, విడిపించు, విడుపరి, విడుపరితనము, విడుపు, విడువడు, విడ్పించు, విడ్పు, విడ్వఁబడు.

విడుచే స. క్రి. (√విడు). 1. వీడునట్లుచేయు, విప్పు.

క. నీముడిచిన ముడివిడువఁగ, నే మెవ్వరు నేరమింక నీ సౌభాగ్య, శ్రీ మహితునిఁ బతిఁగూర్పం, గామిని నీ కంటెఁ జెలులు కలరే చెపుమా. ఉ. హరి. 5. 104.

ద్వి. పొడిచె నొక్కఁడు తూఁటు వోవఁగనెత్తి, విడిచె దోవతికట్టు వెసనొక్కరుండు ... ద్వి. హరిశ్చ. ఉ. 954.

గీ. కొదమగుబ్బలఁదావి కుంకుమపుఁబూఁత, విభుఁడు చెంగావిఱయికంచు విడువఁబోవ ... గ్రశా. 9. 124.

క. అని పంచాంగము పుస్తకమును విడిచి కడం బ్రయత్నమునఁ దిథివారా, దినిరీక్షచేసి వ్రేళ్లనిన్ని నిరూపించెన్ గ్రహాది నిఖిల బలంబుల్. కళా. 7. 48.

2. విడిపించు, పోవునట్లుచేయు.

సీ. ... సీకాయ యొరువున జిడ్డువిడిచి .... హర. 2. 107.

విడుజట్లుగొను అ. క్రి. (విడు + జట్టులు + కొను) ప్రత్యేకమైన అమ్మకపు సరకుగాఁగొను.

వ. హరగిరిజ లొండొరుల చిత్తంబులు విడుజట్లు గొని తారనీహారాచలంబుల కరిగిరి ... కు. సం. 7. 909,

(ఒకరి మనసు నొకరాకర్షించి యనిభావము.)

విడుత వి. తడవ, పర్యాయము.

ఉ. మాలనిచేతనైన వినుమానిని దానములోలిఁ గొందు దుశ్శీలతచే దురన్నము భుజింతున బద్ధములాడుచుందు నే, వేళల నేటిగట్టుకడ వ్రేలుచుఁ జేతులు చోతుఁగానుకై, తాలిమి రెండుమూఁడు విడుతల్ గుడుతుం బురిఁబైతృ కాన్నముల్. జాహ్నవి. 4. 116.

విడుదల వి. (√విడు) విమోచనము, విడుపు.

సీ. ... గీ. ... దొంగలకుఁ జిక్కితింక నే భంగినాకు, విడుదలౌనని చింతించువేళ నెదుట ... వరాహ. 9. 10.

వ. వేఁటకాని లాఁగునఁ బరచమూరు శరభచమర కదళీపుండరీకషండంబులఁ బడఁగెడపుచుఁ జెలి కాని చోడల్పనఁ జూచుచుఁ దూణంబురాణ వెనుదవిలిపోవుచుఁ బథికజ మండన వల్మీకవాసు లం జూచి మఱలుచు. చంద్రా. 6. 98.

విడుపరి విణ (విడుపు + అరి[2]) త్యాగశీలుఁడు. (చూ. విడుపరితనము.)

విడుపరితనము వి. (విడుపరి + తనము) త్యాగము, ఈవి.

మణిగణనికరము—కలువలచెలి పెగకను గలిగిన యబ్బలియుని బలుకుల పడఁతుకఁ దెలి గ్రొత్త లరుల వలమురిసమున నగుచున్, బలువునఁదగు విడుపరితనపు బలీ. యయా. 5. 159.

విడుపు వి. (√ విడుచు[1]) 1. విడుచుట, త్యజించుట,

ఆ. కార్తవీర్య దశముఖ ప్రముఖులు జమదగ్ని
తనయ రాఘవాదులైన, పురుష వరులచేతఁ
బొలియరే సక్రోధ, వృత్తిఁగాన నలుకవిడుపు
మేలు. భార. శాం. 6. 590.

సీ. అనవుడు ధర్మనందనుఁ డమ్మహాత్మతో విను
భక్తియుక్తుని విడువు బ్రహ్మ, హత్యఁబోలిన
పాపమని చెప్పుదురు పెద్దలు ... భార. మహా.
55.

క. ... అతఁడు శుభమశుభం,బను భేదముఁ బొర
యఁడు విడు,పున సమతామ యత్వముంగను
చుండున్ ... భార. శాం. 5. 327.

సీ. ... ఫణి విషవహ్నిఁ జేడ్పడియున్న శశిరేఖ
నెఱవిడువునఁగాంతి వఱలునట్లు ... కు. సం.
7. 897.

2. త్యాగము, దానము.

క. లోకము చందము గనికొని, యీకానఁగనగు
ధనాదులెల్లను గాల, వ్యాకులతఁ బొందఁ గల
యవి, గాకుండమి యెఱిఁగి విడుపుగడుఁ జదు
రెందున్. భార. శాం. 4. 37.

గీ. అ య్యయాతి గడఁగి నెయ్యమునఁబుడమి,
వేల్పులకుఁ బైఁడి నొసఁగెడు విడుపునీట, నిండి
కొదవేమియును లేక యుండెఁ గడలి, యతని
చాగంబు లిఁక వెన్ననలవి యగునె. యయా.
1. 95.

3. దిగుమతి.

గీ. తురగమునకుఁ బణము పురుషున కరపణ,
మాఁడుదానికైన వందునగము, బ్రేఁగు ముట్టు
నందు బ్రేగు విడుపునకు, నోడకూలి గొనుట
యుచిత మంత్రు. విజ్ఞా. ప్రా. 86.

విశే. త్యక్తము, విడవఁబడినది.

ద్వి. ... భూవరులు, పఱలులై జన్నముల్ సన్న
ముల్ సేయ, విబుధుల కుడుపులు విడుపులై
పోయె ... అ. మ. క. 1. 14. పా. 22. పం.

విడుమర వి. (√ విడు.) 1. విడుదల, విముక్తి.

క. ఒకనాఁడేమును నాపద,లకు విడుమరఁ గాంచి
విప్రులం జుట్టలఁ బెట్టుకొని సుఖముండఁ బడ
యుదు, మొకో యిప్పుడెందుఁ గలదె యొరు
లెవ్వరికిన్. భార. విరా. 1. 49.

క. గడగడ వడఁకుచు నద్రులు, వడియఁగఁ
జేదోయి మొగిచి స్వామీ కోపం, బుడుగుము
శాపంబునకును, విడుమర యెన్నఁడగుఁ జెప్పవే
కృపతోడన్. భోజరా. 6. 349.

గీ. అపుడు మాళవుచేతఁ బ్రహారవర్మ, పట్టు వడి
వాని కరుణయ ప్రాపుగాఁగఁ, దనకు విడుమర
గాంచి. ... దశకు. 7. 10.

2. ఎడఁబాటు, వియోగము.

సీ. గిరిజ నొడఁగూర్చి వరదుచే వరము వడియ,
నోపుఁ బొమ్మని నమ్మి నే నున్నచోట, నెట్టి
విడుమరవచ్చె నీ కెట్టిచావు, సంభవించెనె మన
నిజ చక్రవర్తి. కు. సం 5. 552.

విడులము సం. వి. అ. పుం. వేతసము, ప్రబ్బలి (వృ. వి.) (వాచ.)

విడువడు అ. క్రి. (విడుపు+పడు) విడివడు, బయలు పడు.

గీ. మేటి భాటి జనిత కాలకూటవిషము. చిచ్చు
విడువడి యంతంతఁ బెచ్చు పెరుఁగ .... భీమ.
4. 61.

క. కావున నీమహనీయ, గ్రావంబున నంటు వడ్డ
క్రతు సైంధవ మిం,కేవిధమున విడువిడిచను,
నావిధ మెఱిఁగింపవే దయానిధి యనినన్.
జై. భా. 4. 84.

విడూరజము సం. వి. అ. న. వైడూర్యము, రత్న భేదము.

విడెము=విడియము, వీడ్యము వి. (సం. వీటికా) తములము.

మ. ... రెండుమూఁ,డు విడేలాకులు పోకశాలి
విడివాటు న్గొడెలై తక్కుటీ, భవన ప్రాంగణ
సీమఁ ద్రిమ్మరుదు రంభః కుంభ చేటీవిటుల్ ....
వై జ. 2. 41.

గీ. పొనఁగ విడెమీయ శతపత్ర పూగహారి...దశా.
2. 128.

సీ. ... మిత్ర విందకుఁ బుక్కిటి విడె మొసంగి ....
ఉ. రా. 1. 44.

విడ్చు=విడుచు స. క్రి. (√ విడు) విడఁజేయు.

సీ. ... దుర్యాసనుండు, నెట్టిన ద్రౌపది గట్టిన
పుట్టంబు సభలోనవిడ్చెనాశంక లేక ... భార.
సభా. 2. 281.

చ. జనులు నుతింపఁగా సుకృత సంపదఁ జేసి యమర్త్యభావముం, గనియును జెంద కిట్లునికి కార్యమె ద్రౌపది భీమసేను నర్జునుఁ గవలం ద్యజించుటకు సువ్రత చాకిరి చాలవయ్యె దీ,కున కము విడ్వ నిత్తెఱఁగు సూరినుతుం డగు నీకు నర్హమే. భార. మహా. 56.

ఉ. ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడి గ్రమ్మున విడ్చి వెంద్రుకల్, దా వల చేతఁ బూని ... భార. ఉద్యో. 3. 114.

విడ్డూరము వి. (సం. విడ్వరః) 1. మౌర్ఖ్యము. (శ. ర.)

2. ఉపద్రవము.

ద్వి. విడ్డూరములు వచ్చె వేగ ప్రాణమున,కు ... పల్నాటి వీరచరిత్రము. 338. పం. బ్రౌ.

విశ. మూర్ఖము. (శ. ర.)

విడ్గ్రహము సం. వి. అ. పుం. మలబంధము, ఒక విధ మగు రోగము.

విడ్ప(డిపి)ంచే స. క్రి. (√ విడుచు) విడువఁజేయు, వదలించు.

శా. ... గంధర్వున్ దర్పితుఁ జిత్రసేను ఖరునిన్ దండించి విడ్పించె .... రాఘు. 3. 117.

విడ్పు = విడుపు (విడుచు) విమోచనము. భార. అను. 1. (శ. ర.)

విడ్యము = విడియము, విడెము, వీడ్యము. వి. తము లము, తాంబూలము.

క. తెలనాకులు బాగాలును, నలమిన పెనిమిటులఁ గూర్చి యైదువ యెలనా,గల కెల్లనిడిరి విడ్యా ముమ్మలు దగ నప్పుడమిఱేఁడు ముదితయుఁ గడఁ కన్. యయా. 4. 119.

సీ. వలపుఁ గప్రపు విడ్యముల వెన్నెల బయళ్ల సైకతములఁ జల్వచప్పరముల ... కవిరా. 4. 15.

క. కావున మీరు దలంచిన, శ్రీవారాహంబు మంచి కృతిమాపేరం, గావింపుఁడనుచు సుము ఖుండై విడ్యముఁ గప్పురంబు నర్పించుట యున్. వరాహ. 1. 14.

విడ్లవణము సం. వి. అ. న. వైద్యమునకుపయోగిం చెడి యుప్పు.

విడ్వఁబడు (√ విడ్చు) స. క్రి. విడువఁబడు.

గీ. రమణియవశముచే నైన రామనామ, మమర వర్తింపఁ బడుచుండ నఖిలపాత,కములచే విడ్వఁ బడుఁజుమ్మ సుమతి యపుడె, సింహమతి భీత మృగములచేతఁ బోలె. సీతారా. 1. 53.

విడ్వరము సం. వి. అ. పుం. ఉపద్రవము.

విడ్వరాహము = విట్చరము సం. వి. అ. పుం.

విడ్వఱచే (విడు+పఱచు) స. క్రి. తారు మారు చేయు, మార్చు.

క. ఆ రసికుఁ డెఱిఁగి వచ్చిన, నీ రీతుల నడుమఁ గలిసి యెఱుకఁపడఁగమా, చీరలు విడ్వఱచి తిమి వి,చారింపఁగ నేల నాదు జయమగుఁ గాదో. ద్వా. 11. 56.

విత = వితా విశ. (సం. వృథా) వ్యర్థము (దీని యా మ్రేడితరూపము "వితవిత")

క. అతివల హృదయములారసి, రతికలవన్ దేల్ప లేని రట్టడికూపున్, జతురతయు జవ్వనంబును, వితయ చుమీ యడవిఁగాయువెన్నెల రీతిన్. కళా. 3. 73.

క. కొడుకులు పుట్టని మానిసి, తొడుకులు బల్మి యును నిండ్లుఁ దొడవులు మావుల్, పుడమియు నెక్కుడు మెకములు, విడిముడియుం జుట్టము లును వితగద తలఁపన్. అ. రా. బాల. 50.

గీ. వారితో నది యోయన్నలార కంటి,రా విత వితగ నన్నింత అట్టుసేసి, తానె తొత్తుల కాంతు మదంబుకతన, నిల్లుపట్టక తిరిగెడు నివ్విధ మున. శుక. 2. 138.

వితండ సం. వి. ఆ. స్త్రీ. 1. నిరాధారమైన వాదము, శుష్కవాదము. 2. (తర్క.) ప్రతిపక్ష స్థాపనములేని జల్పము. స్వపక్ష స్థాపనములేని పరపక్ష నిరాకరణ రూపవాదము. 3. కోపమును బుట్టించెడి విమర్శ నము. 4. గలిజె. 5. పాంబ్రాణి. 6. గన్నేరు. (వ్యృ. వి.)

వితండము సం. వి. అ. పుం. 1. ఏనుగు. 2. తలుపు గడియ.

వితండావాదము సం. వి. అ. పుం. స్వపక్ష స్థాపనము లేక పరపక్షమును ఖండించు వాదము; అడ్డదిడ్డపు వాదము.

(ఈ యర్థమునఁ దెనుఁగుననే ప్రయోగము గన్పడు చున్నది.)

క. ఉండుడు మీరిచ్చోట వితండా వాదములు
మాని తాలిమితో నిట్లుండంగ నోపరేనియుఁ,
బొండిప్పుడు నిజనివాస భువనంబులకున్.
వరాహ. 1. 14.

వితంతువు సం. వి. ఉ. పుం. మంచి గుఱ్ఱము, స్త్రీ. ముండమోపి, విధవ.

వితంత్రి సం. వి. ఈ. స్త్రీ. తంత్రులు (తీఁగలు) సరిగాఁ బొసఁగని వీణ.

వితంసము సం. వి. అ. పుం. 1. పిట్టగూడు. 2. పశువులను మృగములను బంధించుట కుపయోగపడు త్రాడు మున్నగు సాధనము.

వితతధన్వుఁడు సం. విశే. (న్.) ఎక్కుపెట్టఁబడిన విల్లుగలవాఁడు.

వితతము సం. విశే. (అ. ఆ. అ.) 2. వ్యాపించినది, విస్తరించినది. 2. పొడిగింపఁబడినది, సాగఁదీయఁబడినది, విశాలమైనది. 3. ఆచరింపఁ బడినది. 4. కప్పఁబడినది. 5. చెదరినది, వీణ,తంబురా మున్నగు తీఁగలు గల వాద్యము, తతము.

వితతి సం. వి. ఇ. స్త్రీ. 1. వ్యాప్తి, వ్యాపనము. 2. సమూహము, గుంపు. 3. పంక్తి, వరుస.

వితథము సం. విశే. (అ. ఆ. అ.) 1. అసత్యము, నిజము కానిది. 2. వ్యర్థమైనది, నిష్ప్రయోజనమైనది.

వితథ్యము సం. విశే. (అ. ఆ. అ.) అసత్యము, నిజము కానిది.

వితనువు సం. విశే. (ఉ.) 1. సుకుమారుఁడు.
2. సుందరుఁడు. (ఆ. ని.)
3. శరీరము లేనివాఁడు.

వితమరి విశే. (వితము+అరి) కార్యదక్షుఁడు, కార్యపద్ధతి నెఱిఁగిన వాఁడు, పొలమరి.

కళిక. ... నఱిమి తఱిమి చఱిమి మఱుము వ్రక్కు
గెల్చిన వితమరికిఁ గఱచి బఱచి యఱచి పఱచు
కపిని జంపిన నచ్యుతునకు... అప్ప. 4. 327.

వితము వి. (సం. విధా.) 1. విధము.

గీ. వెల్ల గొడుగులు వట్టించు వితము మించు, నంచ
గమి నిల్చియాడెఁ జా లగుచు దివిని. ఘటికా
చల. 2. 124.

ద్వి. ప్రతిమీఱు సంకల్ప భవకల్పలతిక, వితమున
నతులిత విభ్రమోన్నతియు ... విష్ణు. ఉ.
4. (శ. ర.)

క. పిచ్చుకపై బ్రహ్మాస్త్రము, నచ్చుగఁ దొడఁగిన
వితాన నబలపయి నీ్మ,కెచ్చుగఁ గోపంబిటురా,
వచ్చునెతపై నైనపై పవలయు నటంచున్. కళా.
4. 21.

సీ. తెఱఁగు చందము పగిది విత మనంగను
మీఱుచు నుండుఁ బ్రకారసంజ్ఞ ... ఆం. భా.
2. 303.

2. ఉపాయము.

చ. ... ఉరువ్యథాభరా, నతమొక వృద్ధవిప్ర
మిథునంబు మృతుండగు పిన్నపాపనిన్, విత
మఱి కొంచు వచ్చి రమువీరుని వాకిట వైచి
దీనతన్. ఉ. రా. 7. 181.

జ : వితమరి.

వితరణము సం. వి. అ. న. దానము, ఈవి.

వితరణి సం. వి. ఇ. పుం. దాత, ఈవికాఁడు. విక్ర. 2. (శ. ర.)

వితర్కము సం. వి. అ. పుం. 1. యుక్తులతో నాలోచించుట. 2. ఊహ, ఆశయము, అనుమానము చేయుట. 3. తలంపు, అభిప్రాయము. 4. సంశయము, విచికిత్స 5. సమీక్షణము, పర్యాలోచనము.

వితర్కించు సం. స. క్రి. 1. సంశయించు

క. పలుమాఱుఁ బాండు తనూజుల, కొలఁది వితర్కించెదవు నిగూఢం బదియుం, దెలియంబలికెద వారికి, బలమును సత్త్వంబు హారియ
పార్థివముఖ్యా. భార. ఉద్యో. 2. 313.

వితర్కుఁడు సం. వి. అ. పుం. జ్ఞానోపదేశకుఁడైన గురువు.

వితర్ది సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. వేదిక, అరుఁగు, తిన్నె. 2. మేడ ముందరి వసారా.

వితర్దిక=వితర్ది సం. వి. అ. స్త్రీ.

వితలము సం. వి. అ. న. సప్త పాతాళలోకములలో రెండవది.

వితస్తి సం. వి. ఇ. పుం. జేన, పండ్రెండంగుళముల పరిమాణము.

వితా=విత (సం. వృథా) విశే. వ్యర్థము.

చ. తపసుల పాలి మృత్యువులు దైత్యులు వీరిల నున్న వాళ్లకుం, దపమని చేయఁగూడునో వ్రతంబని పట్టఁగ శక్యమో వితా, యిపుడిది యేటి యత్నము వహించె వివేక విహీనుఁడైన యీ, వృపముని యంచుఁ గౌశికుపయిం గడు నేరము లెంచు వారలున్. చంపూరా. 2. 84.

వితాకు వి. 1. సంతాపము.

చ. ... కృతి సంతతి కన్యక కెవ్వ యోగ్యుఁడౌ, ధవుఁ డొకరుండు లేమికి వితా మదిలోన వితాకుఁ జెందుచున్ ... ఘటికాచల. 1. 14.

2. పరాకు.

చ. కరవము సేయవచ్చి భయకంపిత గాత్రుఁడవై వితాకుఁ జే,సెద విదియేమి రాత్రిచర శేఖర... ఉ. రా. 4. 12.

సీ. ఈ వితాకున మేఁత యుడనై తిఁగా క్రోది గొర వంక కనుచుఁ దానరిగె నొకతె ... (శ. ర.) యయా. 5 22.

3. పారవశ్యము.

చ. గడె తడ వాతఁ డొక్కపనిగాఁ జనియింటికి రాకయుండినన్, దడఁబడు మీఁదెఱుంగదు వితాకున నుండును జిన్నవోవు ... శకాం. 2. 78.

4. నిశ్చేష్టత. (శ. ర.)

విశే. 1. పరవశుఁడు.

క. అనియిటు లుర్వీశ్వరెడు, మనమునఁ గొని యాడి యంతమాపటివేళం, గనుఁ బ్రామి చొక్కుఁ జల్లిన, యనువున నందఱు వితాకులై యుండగన్ ... విజ. 1. 188.

2. నిశ్చేష్టితుఁడు, నిశ్చేష్టితురాలు.

చ. సొరుగును సొమ్మసిల్లు మదిఁ జొక్కు వితాకగు .... ఇలా. 3. (శ. ర.)

జః వితాకుఁడు, వితాకుపడు, వితాకురాలు, వితాకులవిత్తు.

వితాకుఁడు విశే. (√ వితాకు) నిశ్చేష్టితుఁడు.

శా. మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్ విమర్శింపఁగా, నోహో భేదములేదు నిండు సభలో నొక్కింత మాత్రంబు హే,మా హేమీలు ఘటాఘటీ లతిరథుల్ మాంధాత లీసాములే, లా హీనాధిక భావముల్ తడవరాదంచున్ వితాకుండనై. వరాహ. 10. 8.

క. అనిబాష్ప వారిధారల్, గనుదోయిం జెమ్మగింపఁగా నలుదిక్కుల్, గనుఁగొనుచు వితాకుఁడనై, చననేరక యుంటివన్నిశాసమయమునన్. వేం. పంచ. 4. 103.

వ. ఇట్లు మూర్ఛావివశుఁడై నేలవ్రాలియున్న యన్నరనాథ కుమారుఁగొని పోవువాఁడై వాసవారి తేరుడిగి యెత్తంబోయి తద్రక్షకంబై విష్ణుతేజంబున్న కతంబునఁ గదలింపలేక వితాకుండై తనలోన .... రామా. 8. 121.

వితాకుపడు అ. క్రి. (వితాకు+పడు) నిశ్చేష్టితుఁడగు. (శ. ర.)

ఉ. అక్కట వేటలాడుచు హయంబు రయంబునఁ దోలుకొంచుఁ దాఁ, గ్రక్కున నొక్కపంది వెనుకం జని మార్గముదప్పి క్రంపలం, జిక్కమదిన్ వితాకుపడి చింత మునుంగుచుఁ బండ్లు గోయఁగా, నొక్కెడ దేవదత్తుఁ గని యూరికి నేఁగెడు త్రోవవేడినన్. ద్వా. 3 21.

వితాకురాలు వి. (వితాకు+ఆలు) నిశ్చేష్టితురాలు.

చ. ... అలనత దీఱ నిద్రఁగవనంచుఁ దలంచి వితాకురాలగున్ ... కువల. 3. 79.

చ. భయపడి లేచివే యదురు పాటునఁ గట్టియుఁ గట్టకున్న నీ,వియు నెలవంక చన్నొవలవేసియు వేయని పైట కొంగుదోఁ,పియు నటదోఁపకున్న యల పెన్నెఱి కొప్పునునై వితాకురా,లయి యవిచూచి యల్లలన యల్లలనాడు మనంబు తోడుతన్. సారంగ 3. 153.

వితాకులవిత్తు వి. సంతాపబీజము, పరితాపకారణము.

ఉ. ఇప్పుడు నా మనోరథములెల్ల వితాకులవిత్తు చేసి యీ,తప్పులు వెట్టెదేమిటికిఁ దక్కఁ దలంచెద వెన్ని చెప్పినన్ .... వి. పు. 2. 229.

వితానకము సం. వి. అ. పుం. న. 1. వైశాల్యము, విరివి. 2. సమూహము, గుంపు. 3. మేలుకట్టు, చాందిని. 4. మాడవృక్షము.

వితానము సం. విశే. (అ. ఆ. అ.) 1. వట్టిది, శూన్యము. 2. నిస్సారము, సారములేనిది. 3. భంగము గలుగఁ జేయఁ బడినది, దిగులు చెందినది. 4. తెలివిలేనిది. 5. దుష్టము, మూఢము, దుర్మార్గమైనది.

వి. అ. పుం. న. 1. వ్యాప్తి, వ్యాపించుట. 2. మేలుకట్టు, చాందిని. 3. తలగడ, మెత్త, దిండు. 4. సమూహము, గుంపు. 5. యజ్ఞము. 6. అగ్నిహోత్రకుండము, అగ్నిహోత్రవేదిక. 7. అవసరము, అదను. తఱి.

న. 1. తెఱపి, అవకాశము.

వితావిత విశ. మిక్కిలి వ్యర్థము. ("వితా' యొక్క ఆమ్రేడిత రూపము.)

ఉ. ఏరొకటబ్బె రామునకు నెద్దు పొసంగవు, చంద్రమః కళాధారికి నొక్కయెద్దది వితావిత పేరములేమి ... శశాం. 2. 20.

చ. ... సంతస మందిన వారుచూడనీ, ధమవుమ వీరి ముచ్చట వితావిత సేయకుమన్న ... దశా. 7. 199.

ఉ. ... భూపాలక యింటివారిడిన బాముల రచ్చలకెక్కినంతయే, చాలదె యింకమీఁదను నిజంబుగ రట్టున కోర్చు నంతకుం, చాలునె యీ శరీరము వితావిత యెక్కడి జోలి యక్కటా. శుక. 4. 63.

క్రి. విశ. మిక్కిలి వ్యర్థముగా.

చ. తడఁబడు మాటగద్గదిక దార్కొమ నిల్చినచోట నిల్వరా, దడుగులఁ దొట్రుపాటు గదియంబడుఁ గంపముచెందు నిద్రరా, దెడపని కోర్కెహెచ్చు మదినేమొ వితావిత జాలి జాలియా, నడిగినఁ జెప్పఁగూడ దకటామరు లెత్తిన యాఁట దానికిన్. కువల. 3, 100.

గీ. ఏలకన్నులఁ గెంపుంచనేల మఱియు, మొరయనేల వితావిత ముదితలార .... చంద్రా. 4 196.

చ. ముసుఁగిడి పండియుండుమని మోహముతోడ వితర్దిఁ జూపితా, ముసురను రంచుఖిన్నయయి యొయ్యనవేగి కవాట మవ్వలన్, బెసబెసఁ ద్రోచి మూఁటఁ దలఁబెట్టుక వచ్చిన భర్తకింత సాధ్వస మొదవంగఁ జెప్పవిని వాఁడు వితావిత యేమియం చనన్. హంస. 4. 113.

వితీర్ణము సం. విశ. (అ. ఆ. అ.) 1. దాటఁబడినది, అతిక్రమింపఁబడినది. 2. ఇయ్యఁబడినది, దానము చేయఁబడినది. 3. దిగినది, అవరోహించినది. 4. కొనిపోఁబడినది, తీసికొనిపోఁబడినది. 5. లోఁబఱచుకొనఁబడినది.

వితీర్ణి సం. వి. ఇ. స్త్రీ. ఈవి, వితరణము. (శ. ర.)

వితున్నకము సం. వి. అ. న. 1. కొత్తిమిరి. 2. మైలుతుత్తము, తుత్థము.

పుం. నేలయుసిరిక.

వితున్నము సం. వి. అ. న. 1. కూరాకు. (వృ. వి.) చెంచలి కూరవంటి యొక మొక్క. 2. శైవాలలత, నాఁచుతీఁగ.

వితుష్టము సం. విశ. (అ. ఆ. అ.) అసంతుష్టి పొందినది, సంతోషింపనిది.

వితృష్ణము సం. విశ. (అ. ఆ. అ.) తృష్ణలేనిది, ఆసలేనిది, తృప్తినొందినది.

విత్త[1] వి. చిహ్నము.

ద్వి. అజనుత రామానుజార్యసిద్ధాంత, విజయ ధ్వజంబుల విత్తయై మిగులఁ, దళుకొత్తుచుండు త్రిదండముల్ దాల్చి ... ద్వి. పరమ. 8. 642. పా.

విత్త[2] వి మిక్కిలి చిన్న గోనె.

సీ. ... అత్యల్పగోణియై యలరు విత్తయనంగ. ఆం. భా. 2. 266.

క. చిత్తజుచేఁ దలిరాకుల, విత్తైతన ధైర్యమెల్ల వెడలనడిచియా మత్తేభగమున మిగులం, దత్తరపడి సమ్మదమునఁ దమకించుటయున్ ... వి. పు. 6. 24.

విత్తదుఁడు సం. వి. అ. పుం. 1. ధనదాత. 2. ఆస్తి నిచ్చినవాఁడు, ఉపకారి.

విత్తనము వి. విత్తు, బీజము.

గీ. విప్రవరునకుఁ దూమెడు విత్తనముల, నేల యొసఁగిన ఫలము వర్ణింతు వినుము ... దశా. 5. 100.

గీ. ... ... బీజాఖ్య పరఁగువిత్తు, విత్తనము గింజ గిజరన వెలయు నీశ ... ఆం. భా. 2. 39.

విత్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. కనిపట్టఁబడినది, కనుగొనఁబడినది. 2. లబ్ధము, పొందఁబడినది. 3. పరీక్షితము, పరిశీలింపఁబడినది. 4. ప్రఖ్యాతము, ప్రసిద్ధికెక్కినది.

వి. అ. న. 1. సొత్తు, ఆస్తి, ధనము. 2. శక్తి, బలము.

విత్తవంతుఁడు సం. విణ. (త్. వతీ. త్.) ధనవంతుఁడు, ఆస్తిగలవాఁడు.

విత్తవర్ధనము సం. విణ. (అ. ఆ. అ.) ధనమును వృద్ధి చేయునది, లాభకరమైనది, ఆదాయము కలిగించునది.

విత్తాగమము సం. వి. అ. పుం. ధనలాభము, ధనప్రాప్తి.

విత్తి సం. వి. ఇ. స్త్రీ 1. జ్ఞానము, తెలివి. 2. విచారము, ఆలోచనము. 3. సంపాదన, గడించుట, పొందుట.

విత్తించు స. క్రి. (√ విత్తు) విత్తనము నాటించు.

గీ. విరివిగాఁ బైరు విత్తించు వేళ్లఁగొలుచు, గాఁగ మామకసస్యముల్ గడుఫలించు ... వేం. పంచ. 5. 13.

విత్తిడు అ. క్రి. (విత్తు+ఇడు) విత్తులు చల్లు.

క. క్షేత్రమెఱఁగి విత్తిడుటయుఁ, బాత్రమెఱఁగి దాన మిచ్చి పనుచుటయు వివే, కత్రాణ పరాయణులకు, ధాత్రీశ్వర యిందువందుఁ దగ మేలొసఁగున్. వి. పు. 5. 130.

విత్తు స. క్రి. (విత్తనములు) చల్లు.

సీ. పెంచంగఁ బెరిఁగె నావృత్తిపైఁ గొండలు విత్తి రాయడవుల వివిధగతుల.... నీతిసీ. శ. 60.

ద్వి. త్రొక్కినచోటెల్ల దున్నకపండ, దిక్కులఁబసిఁడి విత్తిన పైరుగాఁగ ... ద్వి. పరమ. 3. 182. పా.

ఆ. పూర్వజన్మమందుఁ బుణ్యంబు సేయని, పాపి ధనముకాశ పడుటయెల్ల, విత్తమఱచి కోయ వెదకిన చందంబు, విశ్వ ... వేమ. 1. 44.

ద్వి. మామిడివిత్తుదా మహిమీఁద విత్త, వేమగునే పెక్కువిధు లేలచెప్ప ... బస. పు. (ప్రాత ప్రతి.) 1. 261. పం.

వి. విత్తనము.

గీ. విత్తు సహకారి గాకున్న రిత్తనేల, వంధ్యమగుఁ గాకతా ఫలవంతమగునె ... భార. అను. 1. 136.

గీ. తనరిహేమంత మగుడుఁ బద్మంబు లడఁగి, పోయెఁబోయినఁ గొలనొక్క పువ్వుతనకు, విత్తుగా దాఁచికొనియున్న విధముపోలె, శైలసుత ముఖముదక వాసమున నొప్పె. కు. సం. 6. 783.

విత్తఁడగు=సమూల నాశనమగు.

ఉ. ... ... నీ, వేఁడిమి చూపియూథపుల విత్తడఁగందును మాడివైపు .... భా రా. యు. 733.

జ : విత్తించు, విత్తిడు, విత్తుపట్టు, విత్తుమాల్చు.

విత్తు సం వి. త్. స్త్రీ. దీనికిఁ బ్రత్యేక ప్రయోగము లేదు.

1. జ్ఞానము. 2. గ్రహణశక్తి, తెలివి.

విత్తుపట్టు వి. (విత్తు+పట్టు) సస్యములు ఫలించు పొలము.

వ. ... చెఱువు దక్షనామున ముప్పదిపుట్లు విత్తుపట్టు సర్వాకర పరిహారముగా శ్రీచోడ గంగ్గ దేవరిచ్చి ... దా. శా. 1015.

విత్తుమాల్చు స. క్రి. (√ విత్తు) చంపు, కడతేర్చు.

గీ. చటులగతిఁ గొన్ని కణుజుల సంహరించె, వెంటఁబడి కొన్ని శశముల విత్తుమాల్చెఁ, గొన్ని జింకల ప్రేవులు గ్రుచ్చివైచెఁ, గుక్క లాఖేటకంబున నుక్కుమిగిలి. పి. శకుం. 2. 15.

విత్తేశుఁడు సం. వి. అ. పుం. కుబేరుఁడు.

విత్రాసము సం. వి. అ. పుం భయము, వెఱపు.

విత్సనము సం. వి. అ. పుం. వృషభము, ఎద్దు.

విథుర సం. వి. ఆ. స్త్రీ. విధవ, ముండమోపి.(శాచ.)

విథురుఁడు సం. వి. అ. పుం. 1. రాక్షసుఁడు. 2. చోరుఁడు.

విద సం. వి. ఆ. స్త్రీ. 1. జ్ఞానము. 2. గ్రహణశక్తి.

విదంశము సం. వి. అ. పుం. దప్పి గలిగించెడి కారము గల యాహారము.

విదగ్ధ సం. వి. ఆ. స్త్రీ. చాతుర్యమును, చుఱుకుఁదనమును గల స్త్రీ, చమత్కారిణి.

విదగ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఎక్కువగా దహింపఁబడినది, తగులఁబెట్టఁబడినది. 2. వండఁబడినది 3. అఱిఁగినది, జీర్ణమైనది. 4. నశింపఁ జేయఁబడినది, ధ్వంసము చేయఁబడినది. 5. వాఁడియైనది, చురుకుఁదనము గలది, నేర్పుగలది, 6. జిత్తులు గలది, కపటముగలది. 7. తగులఁబడినది. 8. జీర్ణము కానిది, అఱుఁగనిది. 9. మనోహరము, ఇంపైనది. 10. గౌరవార్హమైనది. (వేదము.)

విదగ్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) నేర్పరి, చతురుఁడు, నిపుణుఁడు. 2. కపటియైనవాఁడు, జిత్తులుగల వాఁడు.

వి. అ. పుం. 1. పండితుఁడు, విద్వాంసుఁడు, 2. దుర్ణయము గలవాఁడు, పొగరుఁబోతు.

విదఘుఁడు సం. వి. అ. పుం. 1. కృతి, ధన్యజీవి. (మే. ని.) 2. యోగి, విద్వాంసుఁడు. (ఆ. ని.)

విదరము సం. వి. అ. పుం. 1. చీల్చుట, భేదనము. 2. వృక్షము, చెట్టు.

విశే. (అ. ఆ. అ.) భయరహితము, భయములేనిది. (వాచ.)

విదర్భ సం. వి. ఆ. స్త్రీ. ఒక పట్టణము.

విదళితము సం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి ఖండింపఁ బడినది. 2. మిక్కిలి భేదింపఁ బడినది.

విదర్భజ సం. వి. ఆ. స్త్రీ. విదర్భ దేశపురాజు కూతురు. 1. దమయంతి. 2. లోపాముద్ర, అగస్త్యుని భార్య. 3. రుక్మిణి, కృష్ణుని భార్య. (ఇట్లే విదర్భతనయ మొ.)

విదర్భము సం. వి. అ.పుం. ఇప్పుడు బేరారని వ్యవహరింపఁబడు దేశ విశేషము. 2. నిర్జన ప్రదేశము, జనులు విడిచిపోయిన దేశము.

విదర్భసుభ్రువు=విదర్భజ సం. వి. ఊ. స్త్రీ.

విదర్భుఁడు సం. వి. అ. పుం. విదర్భ దేశపు రాజు. బ. విదర్భదేశ నివాసులు.

విదలనము సం. వి. అ. న. చీల్చుట, బ్రద్దలుచేయుట.

విదలము సం. విశే. (అ. ఆ. అ.) 1. చీల్పఁబడినది, బ్రద్దలు చేయఁబడినది. 2. (పువ్వు) వికసినది, వికసించినది.

వి. అ. పుం. 1. విడఁదీయుట, ఎడఁబాపుట. 2. చీల్చుట. 3. భక్ష్యము, పిండి వంటకము. 4. అడవిలోవిదారము.

న. 1. బద్దలతో నల్లిన పాత్ర, వెదురుబుట్ట. 2. దానిమ్మచెట్టు పట్ట, 3. రెమ్మ, ఉపశాఖ. 4. ముక్క, చెక్క. 5. కందిగింజ మొదలగువాని బద్ద.

విదళించు సం. స. క్రి. 1. చీల్చు, భేదించు, పగులఁగొట్టు.

క. విదళింప నలుఁకు సింగవుఁ, గొదమయు మదమలిన గండ కుంజరములపై, నిది బలశాలికి నైజము, గద తేజోనిధికి వయసు కారణ మగునే. భర్తృ. 1. 31.

సీ. విటుల గుండెలలోన విదళించు చిగురాకు సంపెట ప్రేవెలెందు నమసె నేఁడు ... వీర. 2. 116.

2. నఱకు, ఖండించు.

సీ. కలుషంబు విదళింపఁగల ధర్మశాస్త్ర ప్రపంచంబు లెవ్వాని పలుకుఁ బళ్లు... వరాహ. 1. 9.

చ. కడఁగిన వీరుఁ దారసిలి ఖడ్గముచే విదళించి పెచ్చుటో ... కృష్ణాభ్యుదయము. (ప్రా.)

విదారకము సం. విశే. (అ. లికా. అ.)

వి. అ. పుం. 1. చీల్చునది; విభాజకము, విభజించునది. ప్రవాహ మధ్యముననున్న వృక్షము లేక పెద్దఱాయి. 2. చెలమ, ఎండిపోయిన యేటిలోఁ ద్రవ్విన గుంట.

న. 1. జలబంధనము, ఆనకట్ట. 2. చవుటినేల.

విదారణము సం. వి. అ. పుం. 1. ప్రవాహ మధ్యముననున్న చెట్టు, పెద్దఱాయి, బండ. 2. కర్ణికార, కొండగోఁగుచెట్టు. 3. యుద్ధము.

న. 1. చీల్చుట, పగులఁగొట్టుట. 2. బాధించుట, హింసపెట్టుట. 3. చంపుట.

విదారము సం. వి. అ. పుం. 1. చీల్చుట, పగులఁగొట్టుట, ముక్కలు చేయుట. 2. యుద్ధము. 3. నది, చెఱువు మొదలగువానియందెక్కువగా నుండు జలము పొర్లి పాఱుట, జలోచ్ఛ్వాసము.

విదారి సం. వి ఈ. స్త్రీ. 1. గజ్జలోనివాపు (అ. ని.) 2. శాలపర్ణి, ముయ్యాకుపొన్న. 3. భూమికూష్మాండి, నేలగుమ్మడి. (వృ. వి.) 4. కంఠరోగ విశేషము, గొంతులోఁ బుట్టెడి యొకానొకరోగము. (వాచ.)

విదారించు సం. స. క్రి. చీల్చు, బ్రద్దలుచేయు.

మ. ... ... అశ్వ నికాయోదర పార్శ్వముల్ కరటి హస్తంబుల్ విదారించి య,య్యనరణ్యాధిపు సేనగాడుపుల రక్తావనిన్ బలెన్ గూల్చినన్ ... ఉ. రా. 3. 161.

విదారిగంధ సం. వి. ఆ. స్త్రీ. ముయ్యాకు పొన్న. (వృ. వి.)

విదారువు సం. వి. ఉ. పుం. ఊసరవిల్లి, తొండ.

విదాహము సం. వి. అ. పుం. 1. కాలుట, తగులఁబడుట. 2. జ్వాల, పెద్దమంట. 3. తైక్ష్ణ్యము, వాఁడిమి.

విదాహి సం. వి. న్. పుం. దాహమును (అత్యుష్ణమును) బుట్టించెడి పదార్థము.

విదాహించే సం. అ. క్రి. తాపమునొందు.

వ. ఇట్లు మోహానలంబున దేహంబు విదాహింప నయ్యుర్వీ గీర్వాణుఁడు చలిత వియోగి ప్రాణుండగు పంచ బాణుందలంచి ... వేం. పంచ. 4. 250.

విదిక్కు సం. వి. క్. స్త్రీ. మూల, రెండు దిక్కుల నడిమిభాగము.

విదిక్కుపడు మి. అ. క్రి. దిగ్భ్రమ చెందు.

సీ. నామాట కుల్కి మిన్నక కాలభైరవుం డేలోను నిద్దఱ నిట్లు ద్రుంచె, నింక నెందఱఁ బంప నెంచినాఁడో యని విడిచి కన్నని గుడివెడలి పాఱి.

గీ. రేను నామాట పద్యంబుగా నొనర్చి వాసి నిలిపితి నంత నెవ్వారలైన, మ్రొక్కఁ జనుదెంచి కాంచి విదిక్కు పడుచు, వెడలి మఱి చూడరిట వెరవేఁకి పట్టి. ద్వా. 4. 70.

విదితము సం. విణ. (అ. ఆ. అ.) 1. తెలిసినది, బోధపడినది. 2. తెలుపఁబడినది. 3. ప్రసిద్ధి కెక్కినది, ప్రఖ్యాతము. 4. కోరఁబడినది, ప్రార్థితము. 5. అంగీకరింపఁబడినది. 6 వాగ్దానము చేయఁబడినది. 7. యుక్తము. (ఈ యర్థము సంస్కృత గ్రంథములందుఁ గానరాదు.)

క. అది గావునఁ గార్యార్థము, మదన గురుని కడకు నిపుడు మన మూరకపో, విదితముగా దేతెరవన, ముదితయుఁ దనవిభుని వాక్యములకు నలరుచున్. కుచేల. 1. 112.

వి. అ. న. 1. ఎఱుక, జ్ఞానము. 2 ప్రసిద్ధి, ప్రఖ్యాతి 3. లాభము, ప్రాప్తి. 4. అంగీకారము. ఒప్పుదల.

విదితుఁడు సం. వి. అ. పుం. పండితుఁడు, చదువరి.

విదియ వి. (సం. ద్వితీయా) పక్షమందు రెండవ తిథి.

గీ. విదియ నాఁడేరు వడకున్నఁ దదియనాఁడు, కానఁ బడియెడు పనికింత కనల నేల...యయా. 5. 9.

సీ. వర్ష గర్భము నడవకపోయె విదియలఁ గుము దాప్త దారణ కొమ్ము దఱిగె .... కాళ. 3. 149.

విదిలించే స. క్రి. (√ విదులు) 1. జాడించు, చలింపఁజేయు.

సీ. అలపోక పోలె వాలాగ్ర మొకించుక విదిలించు నంత నవ్విహగ విభుఁడు ... సమీర. 6. 169.

క. ఆ నీరు సోఁకి మాయా, ధేనువు తా నిద్ర పోయి తెలిసిన పగిదిన్, మేను విదిలించికొంచును, మౌనులు వెఱగంది చూడ మగువయగు తఱిన్. వరాహ. 10. 60.

2. జాడించు, కడుగు, శుభ్రము చేయు.

ద్వి. వీఁకతో నలికిన విత్తులు నీళ్ల, విదిలించుకొని వచ్చి వేఁపి దంపించి ... బస. పు. 4. 970. పం.

3. విదుర్చు, వదలుచుకొను.

చ. విడువిడు పట్టరాకు మలివేణి యటంచును జాతి కెంపురా, కడియపుఁ గేలు ఘల్లు రనఁగా విదిలింప .... దశా. 5. 24.

4. విదులుచు, దులుపు.

చ. ... కంథ గ్రక్కున విదిలించి యందుఁ బడి కోటుల మాడలు రాలఁ బ్రోవుగా ... విక్ర. 2. 18.

సీ. సంబెళ విదిలించి తాంబూల దళపూగ నివహంబుఁ జాలగ నించు నుబ్బు ... ఆము. 7. 7.

5. విదుర్చు, పోఁగొట్టు.

వ. ... అఁకటఁ గటకటంబడి గ్రాసంబు వేఁడినఁ జెదు పురువునుం బోలె విదిలించు వారలే కాని యాయాసం బెఱింగి రమ్మను వారు లేరు. (కసరికొట్టు అని భావము) శుక. 3. 187.

విదిలించేకొను స. క్రి. (విదిలించు+కొను) దులుపుకొను, కదలించుకొను.

క. అని శ్రీపతి యానతి యిచ్చిన మందల విడిచె నతని సిద్ధ విభుఁడు వాఁడును గులగులరై లావగ, లిననై విదిలించుకొనుచు లేచెఁ గిదుకుచున్. పాండు. 4. 297.

విదిల్చు స. క్రి. (√ విదులు) విదులఁ జేయు, దులుపు.

క. ఱెక్కలు విదిల్చి లావులు, ముక్కుకొనందువ్వి. శుక. 1. 234.

విదిశ సం. వి. ఆ. స్త్రీ. 1. దశార్ణ దేశమునకు రాజధాని. 2. మాల్వదేశము నందలి నదీ విశేషము. 3. విదిక్కు, మూల, రెండు దిక్కులనడిమిభాగము.

విదీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) 1. చీల్పఁబడినది, బ్రద్దలు చేయఁబడినది, ముక్కలు చేయఁబడినది, 2. తెఱవఁబడినది. విస్తరించినది.

విదుఁడు సం. విణ. (ద్) (సమాసాంతమున) తెలిసినవాఁడు (వేద విదుఁడు మొ.)

వి. ద్. పుం. 1. బుధ గ్రహము. 2. పండితుఁడు, చదువరి.

విదురు=విదులు అ. క్రి. (శ. ర.)

(చూ. విదురుచు)

జ : విదురుచు, విదుర్చు, విదుర్పు.

విదురుఁడు సం. విణ. (అ. ఆ. అ.) బుద్ధిమంతుఁడు, తెలివి గలవాఁడు.

వి. అ. పుం. 1. పండితుఁడు, చదువరి. 2. యుక్తులు గలవాఁడు, కుట్రలు పన్ను మనుష్యుఁడు. 3. పాండురాజు తమ్ముఁడు, కౌరవులకు మంత్రి.

విదురుచే=విదుర్చు స. క్రి. (√ విదురు) విదురఁజేయు, విదిలించు.

క. కప్పంగొప్పులఁ జన్నుం,గప్పుల మొగముల నొడళ్లఁగప్పిన మెఱుఁగుం, బుప్పొడి విదిరిచి కొని మఱి, యప్పడఁతుక లరిగి కప్రపనఁటుల చెంతన్. యయా. 4. 28.

విదుర్పు=విదురుచే, విదులుచే, విద్రుచు, (√విదురు) స. క్రి 1. దులుపు.

గీ. రాలియున్న పుష్ప ప్రకరము విదిర్చి, చెన్నుగా నున్నచేసిన సెజ్జయనఁగ, వేఁగుటయుఁ జుక్కలన్నియు విరిసి విశద, భాతిఁ జెలువొందెఁ జూడ నంబరతలంబు. భార. విరా. 2. 239.

ఉ. ... పెన్నెఱుల్, వేమరుచేతులం బిడిచి విప్పి విదిర్చి నఖాంకురంబులన్, గోమల లీలదువ్వి... పారి. 2. 10.

2. చలింపఁజేయు.

క. తలిరాకు మెఱుఁగు వాతెఱ, కలకంఠవిటుండు గమియఁగాఁ జూతలతా,లలన విదుర్చెను గంటివె, యలికంకణ ముఖర విటపహస్తముల సఖి. పారి. 3. 49.

చ. ... రసా, తలమునమండి వెల్వడు నుదారతమేను విదుర్ప ... భాగ. 3. 485.

ఉ. ... గ్రక్కున వారుపాటి మునుగంబడ నెక్కిన బిట్టుదూలి న,ల్దిక్కులఁ గూల గాత్రము విదుర్చె నతండు మదద్విపా కృతిన్ ... భా. రా. యు. 940.

3. ప్రసరింపఁజేయు.

రగడ. .... గొడిపై తింత్రిణీకులము విదుర్చెన్, వడపిందె జనావళి నడఁ దీర్చెన్ ... బహు. 2. 13.

చ. ... విస్ఫుట పటుదీర్ఘ నిశ్వసనముల్ బలితంపు శిఖల్ విదుర్పఁగా ... దశా. 2. 26.

4. ఒసఁగు, ఇచ్చు.

వ. అప్పుణ్యవంశంబు (శూద్రవంశంబు) ...విశ్వ. విశ్వంభరా క్రీడనంబు దనకు విదుర్చిన పరమ శాంతి యంతరంగంబున సంతరించి నిఖల ప్రపంచంబునకు నాధారంబై ప్రవర్తిల్లె ... భీమ. 1. 31.

5. తొలగించు, త్రోసివేయు,

సీ. తన మ్రొక్కు కినుకఁ గైకొనక లచ్చి విదుర్పఁ బదనఖంబంటిన ఫాలతలము... దశా. 8. 145.

6. జాడించు.

సీ. స్నాతుఁడై మెయినీరుచేతఁ దొడయఁ జీర నార్ప వెంట్రుకలు విదుర్పఁ గూడదు ... మార్క. 3. 233.

7. విదలించు,

సీ. ఆమాధవి పరాగ మతిరాగము మించఁ బఱతెంచు కలకంఠిపై విదుర్చె .... వసు. 1. 128.

విదుర్పు(రుపు) వి. (√ విదుర్చు) కదల్చుట.

వ. ఇశ్లేయు నా సూతనందను విల్లు విదుర్పుదోఁపక గుడుసు వడుటఁ జక్రాకృతింబొలుచు నసలశిఖల చెలువుదాల్చె ... భార. ద్రోణ. 4. 282.

చ. .... ఱెక్క విదుర్పు మున్నుగా, వడఁకుచుకాకచేష్టుడిగెఁ బతులు వతము జానువుల్ చొరన్... ఆము. 4. 118.

విదులము సం. వి. అ. పుం. 1. ప్రబ్బలిచెట్టు. 2. నీటి ప్రబ్బలి. (వ్య. వి.) (మే. వి.) 3. గోపరసము, బాలెంతబోలు. (ఒకదినుసు పరిమళముగల బంక.)

విదులు స. క్రి. 1. విడుచు, త్యజించు.

క. పదియాఱువేల నూర్వురు, సుదతులు నెన మంద్రునీకు సొంపుగ భార్యల్, విదితంబుగ బహురూపుల, విదులక భోగింపు దొరవేడుకఁ గృష్ణా. కృష్ణ. శ. 23.

1. రాలు. (చూ. విదురుచు.)

జ : విదిలించు, విదిలించుకొను, విదుల్చు, విదులుచు, విదుల్చుకొను, విదుల్పు.

విదులుచే(ల్చు) స. క్రి. 1. దులుచు.

చ. ... పదములు జంఘలూరువులు బాహువులోలి వమర్చి త్రొక్కియున్, విదులిచియున్ నొగిల్చి యును వ్రేసియు నొంచెనతండు వ్రేల్మిడిన్ ... హరి. ఉ. 10. 255.

2. ప్రసరింపఁజేయు.

సీ. విషము విదుల్చుచు వెస ఘన విముఖతఁ జమ జాల పదిము లీ సారసములు ... రసి. 4. 52.

3. రాల్చు.

ద్వి. ... ఆ తటినొక్క యుడుత .... అచ్చపు భక్తితోనట వార్ధి మునిఁగి, వచ్చితా నిసుకలో వడి బొరలాడి, తడయక చనుదెంచి తన మేని యిసుక, వడఁ గట్టపై .... విదుల్చె ... రం. రా. యు. 315. పా. 23. పం.

4. దులుపు.

ద్వి. జడలు వీడఁగఁగలాసములు విదిల్చి, మడిచి చంకలనిడి మరలి చూచుచును .... ద్వి. హరిశ్చ. పూ. 420. పం.

వ. .... పరాగంబులు రాల్చుచుం బయ్యెదలు విదుల్చుచు ... కళా. 6. 225,

విదుల్చుకొను స. క్రి. (విదుల్చు+కొను స్వార్థమున) దులుపు.

క. కొఱనెల సుధారసంబునఁ గఱవోవఁగ నొరసి కడిగి కౌముదితోఁ గ్రొమ్మెఱుఁగుల విదుల్చుకొనిపై, మెఱుఁగిడు నట్లొప్పునగజ మృదు నిటలరుచుల్. కు. సం. 8. 812.

విదుల్పు(లుపు) వి. (√విదుల్చు) విదిలించుట. విక్షేపణము.

వ. ... జవంబులు రవంబులు నదుల్పులు విదుల్పులు వీకులు తాఁకులు ... భీమ. 4. 60.

ఉ. పైటకు లాగులాడి కటిపై ఘటియించిన చేవిదుల్పులన్, బాటిలి నీవికై పెనఁగి పైఁబడి చేతులు తట్టి వేఁతల, నీ్మటుగ నాటఁ బట్టు బలిమిం గనమిం దగ దొట్టు తెట్టిపో, రాటము లాయెనాయవ కొయారి యెడాటములన్ హుటాహుటిన్. పాంచాలి. 5. 20.

విదువు సం. వి. ఉ. పుం. 1. ఏనుఁగు కుంభస్థలము నడిమి భాగము. 2. నీటి గుజ్జుము.

విదుషి సం. వి. ఈ. స్త్రీ. విద్వాంసురాలు.

విదూనము సం. విణ. (అ. ఆ. అ.) మిగుల బాధింపఁబడినది, హింసపెట్టఁబడినది.

విదూరగము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి దూరముగా వ్యాపించునది, మిక్కిలి దూరముగాఁ బోవునది.

విదూరజము సం. వి. అ. న. వైదూర్యము, నవరత్నములలో నొకటి.

విదూరము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి దూరమున నున్నది, దవ్వున నున్నది.

వి. అ. పుం. వైదూర్యములు పుట్టెడి పర్వతము.

న. మిగుల దూరము, కడుదవ్వు.

విదూషకుఁడు సం. విణ. (అ. ఈ. అ.) 1. మలినముగాఁ జేయువాఁడు, పాడుచేయువాఁడు, చెఱచువాఁడు. 2. దూషించువాఁడు, నిందించు వాఁడు. 3. చమత్కారి, హాస్యముగా మాటాడువాఁడు.

వి. అ. పుం. 1. హాస్యగాఁడు. 2. శృంగార నాయకుని సహాయులలో నొకఁడు.

(ఇతఁడు తన రూపము పని వేషము భాష మొదలగు వానిచేత నెల్లరకు నవ్వుఁ బుట్టించుచుఁ తన పని నెఱవేర్చుకొనెడి స్వభావము గలవాఁడు.)

3. భోగలాలసుఁడు.

విదూషణము సం. వి. అ. న. 1. చెఱచుట, పాడుచేయుట, 2. నిందించుట, దూఱుట.

విదేశజము సం. విణ. (అ. ఆ. అ.) దేశాంతరమునఁ బుట్టినది. పరదేశమున నుద్భవించినది.

విదేశము సం. వి. అ. పుం. పరదేశము, దేశాంతరము.

విదేశి సం. విశే. (న్. సి. న్.) దేశాంతర సంబంధి, పరదేశస్థుఁడు.

వి. న్. పుం. దేశాంతరము నుండి వచ్చిన మనుష్యుఁడు, అన్యదేశస్థుఁడు.

విదేశీయుఁడు = విదేశి సం. విశే. (అ. ఆ. అ.)

విదేహ సం. వి. ఆ. స్త్రీ. మిథిలా పట్టణము, విదేహనగరి.

విదేహము సం. వి. అ. పుం. 1. విదేహదేశము, దేశవిశేషము. 2. విదేహమను నొకానొక మండలము, భూభాగము.

విదేహుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. దేహము లేనివాఁడు, దేహసంబంధము లేనివాఁడు. 2. కంఠము క్రింది భాగము లేనివాఁడు.

వి. అ. పుం. 1. విదేహ దేశనివాసి. 2. జనకమహారాజు.

విద్దె(ద్దియ) వి. (సం. విద్యా.) 1. చదువు.

సీ. తెలిపి చూపక క్రమోలగిలికొని విద్దెలఁ గొఱల వారల రిత్త మొఱఁగుటయును ... అ. రా. బాల. 45.

ద్వి. విద్దెలు నెఱపుచు విభుని ముందఱను, ముద్దులు గులుకుచు మోహనాకృతుల .... రం. రా. బాల. 21. పా. 4. పం.

2. మాయ.

ఉ. ... ఇంద్రియంబులన్, బెద్దవునీవెఱుంగని ప్రవీణపు బుద్ధులు లేవు గావనీ, విద్దెలు మానుమాను మవివేకము డెందము నిన్ను వేఁడెదన్. చంద్ర. వి. 2. 128.

3. దంభవాక్యము, బడాయి

ద్వి. విద్దెలాడెదుఁగాక విందుమే తొల్లి ... బస. పు. 5. 105. పం.

విద్దె(ద్దియ)ము వి. (సం. విద్యా) తొలుసారి బాలకులు లేచి నిలువబడుట.

క. విద్దెములు సేయరాదా, ముద్దులపట్టియటంచు ముచ్చట దీరన్, దద్దయుఁ దలిదండ్రులు తను, ముద్దిడుకొన నజుఁడు వెలసె మోహనలీలన్. ఇందు. 2. 17.

మ. జనకుండయ్యలు విద్దె మేదియన ... దశా. 4. 142.

ఉ. ముద్దులమాటలున్, జిఱుతమోముక నున్ననిలేతచెక్కులున్, గొద్దిగ నున్న వెన్నడుముకూఁకటి కందక ఫాలపట్టికన్, విద్దెము సేయు ముంగురులు విప్పగు ఱెప్పల గొప్పకన్నులున్, బ్రొద్దొకవింతయై యమరెఁ బుప్పసుగంధికి బాల్యవేళలన్. అని. 2. 51.

(ఇట "విద్దెముసేయు = చిందులాఁడు" అని భావము.)

విద్య సం. వి. ఆ. స్త్రీ. 1. జ్ఞానము, తెలివి. 2. తత్త్వజ్ఞానము, ఆత్మసాక్షాత్కారము. 3. చదువు, జ్ఞానహేతువగు శాస్త్రాదికము. (చతుర్విద్యలు: ఆన్వీక్షికి, త్రయి, వార్త, దండనీతి. మనువు ఆత్మవిద్య నైదవదిగాఁ జేర్చి యున్నాఁడు.) (చతుర్దశ విద్యలు: నాలుగు వేదములు, ఆఱు వేదాంగములు, ధర్మశాస్త్రము, మీమాంస, న్యాయశాస్త్రము, పురాణము. ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వము, అర్థశాస్త్రము. అను వానితోఁ బదునెనిమిది.) 4. దుర్గాదేవి. 5. దేవీమంత్రము. 6. ఇంద్రజాల నైపుణ్యము, గారడీ యందలి నేర్పు.

విద్యమానము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఉన్నది, స్థితము. 2. సమక్షమున నున్నది, ఎదుటనున్నది. 3. సత్యమైనది, యథార్థము.

విద్యలవాఁడు మి. వి. (విద్యలు + వాఁడు) ఐంద్రజాలికుఁడు, గారడివాఁడు.

గీ. వదలి శౌర్యంబు విద్యలవాని కరణి, నింద్రజాలంబు పన్నెదవే బలీంద్ర ... దశా. 2. 408.

విద్యాకరుఁడు సం. వి. అ. పుం. విద్వాంసుఁడు, చదువరి.

విద్యాచంచువు = విద్యాచణుఁడు సం. విశే. (ఉ.)

విద్యాచణుఁడు సం. విశే. (అ. ఆ. అ) విద్యచేఁ బ్రసిద్ధికెక్కినవాఁడు.

విద్యాదలము సం. వి. అ. పుం. భూర్జపత్ర వృక్షము.

విద్యాదాత సం. వి. ఋ. పుం. చదువు చెప్పువాఁడు, విద్యనిచ్చువాఁడు, గురువు.

విద్యాదానము సం. వి. అ. న. 1. విద్యనేర్పుట, చదువుచెప్పుట. 2. పుస్తకాదికము నొసఁగుట. (వాచ.)

విద్యాదేవి సం. వి. ఈ. స్త్రీ. సరస్వతీదేవి.

విద్యాధరి సం. వి. ఈ. స్త్రీ. విద్యాధర స్త్రీ.

విద్యాధరుఁడు సం. వి. అ. పుం. దేవతలలో నొక తెగ పురుషుఁడు.

విద్యానులాపి సం. విణ. (న్. నీ. న్.) విద్యను వల్లించువాఁడు, వల్లె వేయువాఁడు.

విద్యాభ్యాసము సం. వి. అ. పుం. విద్యనేర్చుకొనుట, చదువుకొనుట, జ్ఞానముసంపాదించుట.

విద్యారంభము సం. వి. అ. పుం. (విద్యయొక్క యారంభము) చదువు ప్రారంభించుట, పిల్లవానినిఁ జదువులోఁ బ్రవేశపెట్టుట.

విద్యార్జనము సం. వి. అ. న. విద్యను సంపాదించుట, చదువుకొనుట, జ్ఞానసంపాదనము.

విద్యార్థి సం. వి. న్. పుం. 1. చదువు కోరువాఁడు. 2. చదువుకొనుచున్నవాఁడు.

విద్యార్థుఁడు సం. వి. అ. పుం. విద్యయే ప్రయోజనముగాఁ గలవాఁడు.

విద్యాలయము సం. వి. అ. పుం. బడి, పాఠశాల, విద్యాస్థానము.

విద్యాలాభము సం. వి. అ. పుం. 1. విద్యాప్రాప్తి, చదువువచ్చుట. 2. విద్యవలన సంపాదించిన ధనము.

విద్యావంతుఁడు సం. విణ. (త్. తీ. త్.) విద్యగలవాఁడు, చదువరి.

విద్యావృద్ధుఁడు సం. విణ. (అ.ఆ.అ.) విద్యచే నధికుఁడు, విద్యచేఁ బెద్దవాఁడు.

విద్యావ్యసనము సం. వి. అ. న. విద్యయందలి యాసక్తి.

విద్యా(వ్రత)స్నాతకుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మచారివ్రతము పూర్తిచేసిన బ్రాహ్మణుఁడు, విద్య పూర్తిచేసి గురుకులమునుండి మఱలిన బ్రాహ్మణుఁడు.

విద్యుజ్జిహ్వుఁడు సం. వి. అ. పుం. మెఱపువంటి నాలుక గలవాఁడు, ఒకానొక రాక్షసుఁడు.

విద్యుజ్జ్వాల సం. వి. ఆ. స్త్రీ. మెఱపుయొక్క ప్రకాశము, మెఱపుమంట.

విద్యుత్తు సం. వి. త్. స్త్రీ. 1. మెఱపు. 2. సంధ్యాకాలము. (వాచ.)

విణ. త్. ప్రకాశములేనిది, కాంతిలేనిది. (మే.ని.)

విద్యుత్ప్రియము సం. వి. అ. న. కాంస్యము, కంచు.

విద్యుత్వంతము సం. విణ. (త్. వతీ. త్.) మెఱపు గలది.

వి. త్. పుం. మేఘము.

విద్యుదున్మేషము సం. వి. అ. పుం. మెఱపు ప్రకాశము, మెఱపు వెలుగు

ఇల్లే : విద్యుద్ద్యోతము.

విద్యుద్దామము సం. వి. న్. న. బ్రాఁడువలె నుండెడి మెఱపు, తీఁగ మెఱపు.

విద్యుల్లత సం. వి. ఆ. స్త్రీ. మెఱపుతీఁగ, తీఁగ మెఱపు.

విద్యుల్లేఖ = విద్యుల్లత సం. వి. ఆ. స్త్రీ.

విద్యోతనము సం. విణ. (అ. ఈ. అ.) 1. ప్రకాశింపఁజేయునది. 2. స్పష్టపఱుచునది.

విద్యోతించు సం. అ. క్రి. ప్రకాశించు.

వ. ... ... ఇంతటికి నధిష్ఠానంబై తదీయరాజధానియగు ప్రాగ్జ్యోతిషంబు విద్యోతించె .... హరి. ఉ. 4. 45.

వ. ... కంఠకోణంబునఁ గంఠికోపరి నీలంబునుం బోని కాలకూటంబున సంఘటిల్లు భ్రాంతిసంతమసంబునకు ఖద్యోతంబులునుం బోలె విద్యోతించు కంకణాశీవిషానల విస్ఫులింగంబులవలన దుర్నిరీక్ష్యుం డగుచు .... భీమ 5. 8.

విద్యోపార్జనము సం. వి. అ. న. చదువును గడించుట, విద్య నేర్చుకొనుట.

విద్రధి సం. వి. ఇ. పుం. కడుపులోఁ బుట్టుపుండు.

విద్రధినాశనము సం. వి. అ. పుం. మునగ చెట్టు, శోభాంజనము. (వృ. వి.) (త్రి ని)

విద్రము సం. వి. అ. పుం. రంధ్రము, కన్నము. (వా. చ.)

విద్ర(ద్రా)వము సం. వి. అ. పుం. 1. పాఱిపోవుట, 2. దిగులు, భయము. 3. పాఱలిపోవుట, గట్టులు మునుఁగఁ బ్రవహించుట. 4. కరఁగుట, ద్రవమగుట. 5. నింద, తూఱు. 6. జ్ఞానము, తెలివి.

విద్రాణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) మేలఁకువ చెందినవాఁడు, నిద్రనుండి లేచినవాఁడు.

విద్రావణము సం. వి. అ. న. 1. తఱిమివేయుట, పరుగెత్తించుట, ఓడించుట. 2. కరఁగించుట, ద్రవముగా జేయుట.

విద్రావితము సం. విశే. (అ. ఆ. అ.) 1. తరుమఁబడినది, పరుగెత్తింపఁబడినది. 2. చెదరినది, చీల్పఁబడినది. 3. కరగింపఁబడినది, ద్రవముగాఁ జేయఁబడినది.

విద్రుచే = విదురుచే స. క్రి. 1. దులిపిపడవైచు, పఱచు.

వ. ... తానునుగుడిచి దర్భపూరులు విద్రిచి యందఱకు వేఱువేఱ శయనమ్ము లిమ్ముగా రచియించి .... భార. ఆది. 7. 223.

2. విదిలించు, దులుపు.

వ. ... హిడింబుండను నొక్క రక్కసుండు వా[illegible] దవ్వులంజూచి మైవెంచి రూక్షకేశంబులు విద్రిచి ... భార. ఆది. 6. 185.

ద్వి. అటు పట్టువడి యతఁడాకాశవీథి, బటు శక్తి నెగసి యుద్భటవృత్తి మెఱసి, విద్రిచినఁ బడి వేల వీరులు ధాత్రియద్రువంగ నుగ్గునూచై త్రెళ్లిరంత ... రం. రా. యు. 348. పొ. 7. పం.

శా. ... ఈ కంథచే, వేలతుల్ కనకంబు రాలు విద్రుపన్ విశ్వంభరాధీశ్వరా ... విక్ర. 2. 7.

3. చిమ్ము, విసరు.

మ. అది చూత్కారముఁ జేసి కేల్ విద్రుచు క్రౌంచంభోజషండంబు ను, న్మదభంగిన్ బలు మ్రోఁతతో వెడలి పల్మాఱున్ మహా ఘీంకృతుల్, సెదరన్ వెండియుఁ దొండమున్ విద్రుచుచున్ శీఘ్రంబ పెన్ మ్రాఁకులుం, బోదలుం గూల్చుచుఁ బాటిజైన నిలయంబుల్ సొచ్చె ముగ్రాకృతిన్. కేయూర. 2. 102.

4. రాల్చు.

చ. ఎద్రిచిన కాలపాకమున నీగతినీమదిఁ గ్రోధవల్లికం, బద్రిచినవారు మన్నిశిత బాణపరంపరపై మిణుంగురుల్, విద్రుపఁగఁ దత్ఫలంబుల చవింజరితార్థులుగా శరీరపుం,జిద్రుపలు చేరుఁ దత్పతుల చేతులఁగాక కులంబు వాతులన్. ఉ. హరి. 4. 109.

5. విఱుచు.

గీ. గోవజవ్వాదిఁ గస్తూరిఁ గొఱతపఱచు, వెన్నపడి దెంబు జొబ్బిల విద్రిచివిద్రిచి ... నైష. 6. 120.

విద్రుతము సం. విశే. (అ. ఆ. అ.) 1. (భయము వలన) పాఱిపోయినది. 2. క్షుబ్ధమైనది, కలఁతనొందినది. 3. కరఁగినది, ద్రవమైనది.

విద్రుమము సం. వి. అ. పుం. 1. పగడపుఁ జెట్టు. 2. పగడము, ప్రవాళము. 3. నవాంకురము, క్రొత్త మొలక, చివురు.

విద్రుమల(తిక)త సం. వి. ఆ. స్త్రీ. 1. పగడపుఁ దీఁగ. 2. (నలిక యనెడి) గంధ ద్రవ్య విశేషము.

విద్వత్కల్పుఁడు సం. విశే. (అ. ఆ. అ.) కొంచెము తక్కువగాఁ బండితుఁడు, ఇంచుమించుగ విద్వాంసుఁడు.

(ఇట్లే విద్వద్దేశీయుఁడు, విద్వద్దేశ్యుఁడు.)

విద్వాంసుఁడు సం. విశే. (న్. దుషీ. న్.) 1. తెలిసిన వాఁడు, బుద్ధిమంతుఁడు. 2. చేదువరి.

వి. న్. పుం. పండితుఁడు, చేదువరి.

విద్వి(ట్టు)షుఁడు సం వి. ష్. పుం. శత్రువు, పగవాఁడు.

విద్విష్టము సం. విశే. (అ. ఆ. అ.) ద్వేషింపఁబడినది, పగగొనఁ బడినది.

విద్వేషణము సం. వి. అ. న. 1. విరోధ కారణము 2. విరోధము, పగ.

విద్వేషణి సం. వి. ఈ. స్త్రీ. కోప స్వభావము గల స్త్రీ. రోషముగల స్త్రీ.

విద్వేషణుఁడు సం. వి. అ. పుం. శత్రువు, పగవాఁడు

విద్వేషము సం. వి. అ. పుం. 1. విరోధము, పగ, శత్రుత్వము. 2. (ఇతరులను) తక్కువగాఁ జూచు గర్వము, తిరస్కారము, తృణీకారము.

విద్వేషి సం. విశే. (న్. జీ. న్.) పగ గలవాఁడు, విరోధము గలవాఁడు.

వి. న్. పుం. శత్రువు, పగవాఁడు.

విద్వేషించే సం. అ. క్రి. విరోధించు, పగఁ గొను.

శా. ... నా, సిరస్ఫార బలంబు లొండొరుల ధిక్షేపంబులే పారఁగా, వీరావేశ భరంబునం బెనఁగె విద్వేషించి ... జై. భా. 5. 176.

విధ సం. వి. ఆ. స్త్రీ. 1. పద్ధతి, ప్రకారము. 2. మచ్చు, రకము, రీతి. 3. సమృద్ధి, ఐశ్వర్యము. 4. గుఱ్ఱము, ఏనుఁగు మొదలగు వానికిఁ బెట్టెడి యాహారము, దాణా. 5. చొచ్చు, ప్రవేశము. 6. జీతము, కూలి. 7. పని, కృత్యము.

విధము సం. వి. అ. పుం. 1. రకము, జాతి, మచ్చు, (బహువిధము.) 2. రీతి, ప్రకారము, పద్ధతి. 3. త్రివిధము, అష్ట విధము మొ. 4. గజ కబళము, ఏనుఁగులకు బెట్టెడి దాణా. 5. కలిమి, సంపద. (విల్యమ్సు) 6 చొచ్చుట, ప్రవేశము. (విల్యమ్సు.)

విధవ సం. వి ఆ స్త్రీ. పెనిమిటిలేని స్త్రీ. విగత భర్తృక, ముండమోపి.

విధవకుఁదలసుళ్లు వెదుకుట = నిష్ఫలమనుట.

సీ. జవ్వాది యలఁదినఁ జంకలెత్తఁగనేల విధవకుఁ దలసుళ్లు వెదకనేల ... రామ. శ. 55.

విధవనము సం. వి. అ. న. 1. క్షోభము, కలఁత, కదలిక. 2. వణఁకు, కంపము.

విధవాగామి సం. వి. న్. పుం. విధవను (రతియందు) పొందినవాఁడు.

విధవావేదనము సం. వి. అ. న. విధవను (వితంతువును) పెండ్లాడుట.

విధాత సం. విశ. (ఋ. తీ. ఋ.) చేయువాఁడు, కల్పించువాఁడు.

ఋ. పుం. 1 సృష్టికర్త, బ్రహ్మ 2. దాత, ఇచ్చువాఁడు. 3. విధి, దైవము. 4. విశ్వకర్మ. 5. మన్మథుఁడు. 6. మద్యము. 7. అధర్మము. (వాచ.)

విధాతృఁడు సం. వి. ఋ. పుం. బ్రహ్మదేవుఁడు.

సీ. ... ఇంద్రనందనునకు, దేవిఁగాఁ బ్రీతితో దీనినీఁ గాంచితినని యున్నచో విధాతృనకు నిట్లు, పాడియె ... భార. ఆది. 7. 23.

ఉ. ... మారుతికిన్ జయంబొసఁగె మాల విధాతృఁడు వాని గెల్పు కో,లేరికి సమ్మతంబగునె యిట్టిది దీనను జెంపుగల్గునే ... భార. సౌప్తి. 1. 218.

విధాత్రాయుస్సు సం. వి. స్. పుం. 1. బ్రహ్మదేవుని యాయువు. 2. సూర్యుని వెలుఁగు,ఎండ. 3.ప్రొద్దు తిరుగుడుపువ్వు చెట్టు.

విధాత్రి సం. వి. ఈ. స్త్రీ. పిప్పలి. (వృ. వి.)

విధానకము సం. వి. అ. న. 1. శాసనము, నిబంధనము. 2. బాధ, నొప్పి.

విధానజ్ఞుఁడు సం. విశ. (అ. ఆ. అ.) విధినెఱింగినవాఁడు, చేయవలసిన పద్ధతి తెలిసినవాఁడు.

పుం. విద్వాంసుఁడు, పండితుండు. ఇట్లే విధానగుఁడు.

విధానము సం. వి. అ. న. 1. ఏర్పాటు, ఏర్పఱుచుట. 2. చేయుట, ఆచరించుట. 3. సృష్టి, సృజనము. 4 ఉపయోగము, ప్రయోజనము. 5. ఆజ్ఞ, శాసనము 6. శాస్త్రవిధి, ధర్మవిధి. 7. శాస్త్రవిహిత కర్మానుష్ఠానము, శాస్త్రమున జెప్పఁబడినట్టు కర్మముల నాచరించుట. 8 పద్ధతి, ప్రకారము. 9. సాధనము, ఉపాయము. 10. సంస్కారము (ఉపనయనాది.) 11. లాభము, ప్రాప్తి. 12. గజకబళము, ఏనుఁగులకుఁబెట్టు దాణా. 13. ధనము. 14. బాధ, నొప్పి. 15. (వ్యాక) ప్రత్యయాదులను ప్రకృతికిఁ బూర్వపరములుగాఁ జేర్చుట. 16. (నాట్య) భావసంధి. 17. విరోధకార్యము.

విధాయకము సం. విశ. (అ. యి. గా. అ.)1 ఏర్పాటు చేయునది. 2. చేయునది, ఆచరించునది.3.సృజించునది. 4. విధించునది, ఆజ్ఞాపించునది. 5. ఒప్పించునది, అధీనము చేయునది.

వి. అ. న. ఆజ్ఞ.

విధాయి సం. విశ. (న్. నీ. న్.) విధించువాఁడు.

విధి సం. వి. ఇ. పుం. 1. చేయుట, ఆచరించుట. 2. పని. 3. పద్ధతి, రీతి, ప్రకారము. 4. అప్రాప్త ప్రాపకమైన వేదవాక్యము, ఒక పనిచేయవలయునని నిర్దేశించు వాక్యము, క్రియాప్రవృత్తి నిమిత్తమయిన వేదవాక్యము. (ఇది అపూర్వవిధి, నియమవిధి, పరిసంఖ్యావిధి అని త్రివిధము.) 5. సంస్కారము. వేదోక్తకర్మము. 6. ప్రవర్తన, నడవడి. 7. స్థితి, అవస్థ. 8. సృష్టి, సృజనము. 9. బ్రహ్మదేవుఁడు. 10. అదృష్టము, దైవము. 11. గజకబళము, ఏనుఁగులకుఁబెట్టు దాణా. 12. సమయము. 13. వైద్యుఁడు. 14. విష్ణుదేవుఁడు. 15. నియోగము, ఆజ్ఞ. 16. ఆజ్ఞావాక్యము. (వాచ.)

విధి(యి)ంచే సం. న. క్రి. 1. చేయు.

ఉ. ఇమ్ముగ నాత్మరక్ష విధియించు విధమ్మున మంత్రరక్ష యత్నమ్మునఁ జేయఁగావలయు ... భార. ఆది. 6. 110.

క. శివతీర్థములో నొందెను, శివాజ్ఞలో నొందెఁ దాను జీవత్యాగం, బు విధించిన మానవుఁడును, శివప్రసాదమున ముక్తిఁ బడయు మహేశా. శివ. సా. 281.

2. ఏర్పఱుచు, నియమించు, ఏర్పాటుచేయు.

సీ. దివిజ మర్త్యాది జంతువు లమ్మహాత్మ విధించిన తెరువులఁ దిరిగి బ్రదుకు, చుండ ... భార. శాం. 3. 442.

గీ. స్మృతుల యందు బలాత్కార కృతములెల్ల, న కృతములుగా విధించి వాఁడట్టె మనువు ... నైష. 7. 72.

విధిఘ్నుఁడు నం. విశ. (అ. ఆ. అ.) శాస్త్రవిహితము లయిన కర్మములను ఆచరింపనివాఁడు, ఉల్లంఘించువాఁడు.

విధిజ్ఞుఁడు నం. విశ. (అ. ఆ. అ.) శాస్త్రవిహితము లయిన కర్మముల నెఱింగినవాఁడు.

వి. అ. పుం. శాస్త్ర విహితము లయిన కర్మముల నెఱింగిన బ్రాహ్మణుఁడు.

విధిత్స నం. వి. ఆ. స్త్రీ. 1. చేయవలయుననెడి కోరిక, ఆచరింప నిచ్ఛ. 2. ఉద్దేశము, కోరిక, ఇచ్ఛ.

విధిత్సితము నం. విశ. (అ. ఆ. అ.) 1. చేయనిచ్ఛగింపఁ బడినది, చేయ నుద్దేశింపఁ బడినది.

వి. అ. న. ఉద్దేశము.

విధిదర్శకుఁడు నం. వి. అ. పుం. ఉపద్రష్టయనెడి ఋత్విక్కు, యజ్ఞమున నంతయు సరిగా జరిగినదియు లేనిదియుఁ జూచుచుఁ దప్పిన దానిని దిద్దుచుండెడి ఋత్విజుఁడు.

ఇట్లే విధి దేశకుఁడు.

విధిదృష్టము నం. విశ. (అ.అ.అ.) శాస్త్రమునఁ జూడఁబడినది. శాస్త్రముచే విధింపఁబడినది.

విధిద్వైధము నం. వి. అ. న. విధి వాక్యములు, శాస్త్రములు వేర్వేఱర్థములను దెల్పుట, శాస్త్రము యొక్క భిన్నత్వము.

విధియోగము నం. వి. అ. పుం. దైవ సంఘటనము, దైవయోగము, దైవవశము.

విధివంతము నం. విశ. అవ్య. శాస్త్రార్హము, శాస్త్రవత్తు ("విధివత్తు" అనుట యుక్తము.)

వ. ... వసిష్ఠుండు విధి వంతమ్ముగా సంవరణునకుం దపతి వివాహమ్ము సేయించె ... భార. ఆది. 7. 87.

విధివిహితము నం. విశ. (అ. అ. అ.) శాస్త్రమున విధింపఁ బడినది.

విధిహీనము నం. విశ. (అ. అ. అ.) శాస్త్రీయము కానిది, అశాస్త్రీయము.

విధుంతుదుఁడు నం. వి. ఆ. పుం. చంద్రుని వ్యథ పెట్టువాఁడు, రాహువు.

విధుఁడు నం. వి. ఉ. పుం. 1. చంద్రుఁడు. 2. విష్ణుదేవుఁడు. 3. బ్రహ్మదేవుఁడు. 4. శివుఁడు.

విధుక్షయము నం. వి. అ. పుం. చంద్రుని క్షీణత, కృష్ణపక్షము.

విధుతము = విధూతము నం. విశ. (అ. అ. అ.)

విధుతి నం. వి. ఇ. స్త్రీ. 1. కదలుట, కంపము. 2. ఇటు నటువిసరుట.

విధుననము నం. వి. అ. న. 1. కదలుట, కంపించుట, కలతనొందుట, క్షుబ్ధమగుట. 2. వణఁకుట.

విధుప(పి)ంజరము నం. వి. అ. పుం. వెనుకకువంగిన కొనగల పట్టాకత్తి.

విధుప్రియ నం. వి. ఆ. స్త్రీ. తార, నక్షత్రము.

విధుర నం. వి. ఆ. స్త్రీ. రసాల. పంచదారయుఁ బరిమల ద్రవ్యములు గలసిన పెరుగు.

విధురదర్శనము నం. వి. అ. న. 1. అపాయమగపడుట, భయము తటస్థమగుట. 2. క్షోభమనుభవించుట, మనోవిచారము నొందుట.

విధురము నం. వి. ఆ. న. 1. భయము, విచారము, అపాయము, హాని. 2. విరహము, ఎడఁబాటు.

విధురుఁడు నం. విశ. (అ. అ. అ.) 1. దుఃఖపెట్టఁబడినవాఁడు, బాధింపఁబడినవాఁడు, దుఃఖముగలవాఁడు, విచారమునకు లోనైనవాఁడు. 2. విరహతాపముగలవాఁడు. 3. శూన్యుఁడు, లేనివాఁడు. 4. ద్వేషముగలవాఁడు. పగగలవాఁడు.

వి. అ. పుం. 1. భార్యపోయినవాఁడు, మృతపత్నీకుఁడు.

విధువనము నం. వి. అ. న. కదలుట, వణఁకుట. కంపము.

విధువు నం. వి. ఉ. పుం. 1. చంద్రుఁడు. 2. కర్పూరము. 3. పిశాచము, రాక్షసుఁడు. 4. ప్రాయశ్చిత్తార్థమైన యాహుతి. 5. విష్ణుదేవుఁడు. 6. బ్రహ్మదేవుఁడు. 7. శివుఁడు. 8. వాయువు 9. యుద్ధము.

విధూతకల్మషుఁడు నం. విణ. (అ. అ. అ.) పోఁగొట్టఁబడిన పాపముగలవాఁడు, పాపము లేనివాఁడు.

విధూతకేశుఁడు నం. విణ. (అ. ఆ. ఈ. అ.) విరియంబోసికొనిన జుట్టుగలవాఁడు.

విధూతనిద్రుఁడు నం. విణ. (అ. అ. అ.) పోయిన నిద్రగలవాఁడు, మెలకువ చెందినవాఁడు.

విధూతము నం. విణ. (అ. అ. అ.) 1. కదలుపఁబడినది. 2. విరియఁజేయఁబడినది, అలలవలెఁ గదలినది. 3. వణంకినది, కంపమునొందినది. 4. తీసివేయఁబడినది, పోఁగొట్టఁబడినది. 5. చంచలమైనది. 6. త్యజింపఁబడినది, విడువఁబడినది.

వి. అ. న. ప్రతికూలత, విరోధము.

విధూతి = విధుతి నం.

విధూననము నం. వి విధుననము.

విధూనితము నం. విణ. (అ. అ. అ.) 1. బెదరింపఁబడినది, భయపెట్టఁబడినది, కలత నొందింపఁబడినది. 2. దుఃఖపెట్టఁబడినది.

విధృతము నం. విణ. (అ. అ. అ.) 1. బలాత్కారముగాఁ పట్టుకొనఁబడినది; పట్టుకొనఁబడినది. 2. విడదీయఁబడినది, దూరముగా నుంచఁబడినది. 3. పొందఁబడినది. 4. అడ్డగింపఁబడినది, ఆటంకపరుపఁబడినది. 5. రక్షింపఁబడినది, పోషింపఁబడినది.

వి. అ. న. 1. ఆజ్ఞమల్లంఘించుట, ఆజ్ఞోల్లంఘనము. 2. అసంతృప్తి, సంతుష్టిలేమి.

విధృతి నం. వి. ఇ. స్త్రీ. 1. ఏర్పాటు. 2. శాసనము.

విధేయజ్ఞుఁడు నం. విణ. (అ.అ.అ.) విహితకృత్యము (తాను చేయవలసినపని) నెఱిఁగినవాఁడు.

విధేయపదము నం. వి. అ. న. 1. చేయందగిన కార్యము. 2. (వ్యాక) క్రియాపదము, కర్తృకర్మములగుణక్రియాదులం దెలుపుపదము.

వ్యతి: ఉద్దేశ్యము.

విధేయము నం. విణ. (అ. అ. అ.) 1. చేయఁదగినది, జరుపఁదగినది. 2. విధింపఁదగినది, శాసింపఁదగినది, 3. (వ్యాక) కర్తృకర్మముల గుణక్రియాదులం దెలుపుట కుపయోగింపఁబడునది.

వి. అ. న. 1. కృత్యము, విహితకార్యము. 2. కర్తృకర్మముల గుణ క్రియాదులందెలుపు పదము.

విధేయావిమర్శము నం. వి. అ. పుం. అవిమృష్ట విధేయాంశ మనెడి కావ్యదోషము. (విధేయాంశము ప్రధానముగా నిర్దేశింపఁబడకుండుట).

విధేయుఁడు నం. విణ. (అ. అ. అ.) 1. ఒకరి యధీనమువనున్నవాఁడు, అన్యాధీనుఁడు. 2. పరులకు లోఁబడినవాఁడు, లోఁగినవాఁడు. 3. వినయముగలవాఁడు, చెప్పినట్లువినువాఁడు.

వి. అ. పుం. భృత్యుఁడు, సేవకుఁడు.

విద్ధకర్ణుఁడు నం. విణ. (అ. అ. అ.) కుట్టఁబడిన చెవులుగలవాఁడు.

విద్ధము నం. విణ. (అ. అ. అ.) 1. గ్రుచ్చఁబడినది, ప్రవేశపెట్టఁబడినది. 2. గాయము చేయఁబడినది, ఆయుధాదికముతోఁ బొడువఁబడినది. (చెవి) కుట్టఁబడినది. 3. కొట్టఁబడినది; కొరడా మున్నగువానితోఁ గొట్టఁబడినది. 4. త్రోయంబడినది. 5. నిర్దేశింపఁబడినది. 6. ఎదిరింపఁబడినది 7. సమానమైనది, సాటియైనది.

వి. అ. న. గాయము.

విధ్వంసము నం. వి. అ. పుం. 1. నాశము. 2. పగ, విరోధము; అప్రీతి. 3. అవమానము, ఇష్టములేకుండుట, అసహ్యము.

విధ్వంసి నం. విణ. (న్. సి. న్.) 1. మిక్కిలి ధ్వస్తమైనది, తునియలైనది. 2. పగగలవాఁడు; విరోధి, పగగలది.

విధ్వస్తము నం. విణ. (అ. అ. అ.) 1. పొత్తిగా నశించినది. 2. ఎగురఁగొట్టఁబడినది. చెదరఁగొట్టఁబడినది. 3. మఱుగుపఱుపఁబడినది, కప్పివేయఁబడినది. 4. కాంతిహీనముగాఁ జేయఁబడినది, (రాహుకేతువులచే) గ్రసింపఁబడిన, (సూర్యబింబము మొ.)

వినఁబాటు = విన్నఁబాటు (√విన్న) వి. విన్నఁబడుట, వైవర్ణ్యము.

చ. అమృతముఁగోలుపోయి విబుధారులు గంధగజాసురాంధక, ప్రముఖులు మోములందు వినఁబాటు దలిర్పఁగఁగూడియున్నచో, నమరఁగ నప్పుడేను ... భీమ. 4. 99.

వినత సం. వి. అ. స్త్రీ. 1. కశ్యపునిభార్య, అరుణ గరుడులకుఁదల్లి. 2. ఒక విధమైన గంప: బుట్ట.

వినతము సం. విశ. (అ. ఆ. అ.) 1. వంగినది, వ్రాలినది, ముందుకు వ్రాలినది. 2. నమస్కరించు నది; అడఁకువగలది. 3. మునిఁగినది, క్రుంగినది. 4. వంకరయైనది. 5. (వ్యాక) సకారస్థానమున వచ్చినషకారము, నకారస్థానమున వచ్చిన ణకారము.

వినతాననుఁడు సం. వి. (అ. ఆ. అ.) వంపఁబడిన ముఖము గలవాఁడు. చిన్నవోయిన ముఖము గలవాఁడు.

వినతానందనుఁడు సం. వి. అ పుం. (వినతకొడుకు) 1. అరుణుఁడు. 2. గరుత్మంతుఁడు. ఇల్లే: వినతాసుతుఁడు. మొ.

వినతాసూను(వు)ఁడు సం. వి. ఉ. పుం = వినతానందనుఁడు.

వినతి సం. వి. ఇ. స్త్రీ. 1. వంగుట, వ్రాలుట. 2. నమ్రత, విధేయత, అడఁకువ. 3. ప్రార్థన, వేడికోలు.

వినదము సం. వి. అ. పుం. 1. ధ్వని, చప్పుడు. 2. ఒకానొక చెట్టు వృక్షవిశేషము (వాచ)

విననివాఁడు విశ. (√ విను) చెవిటివాఁడు, బధిరుఁడు. (చి. ని. శ. ర.)

వినపము = విన్నపము వి. మనవి.

క. వేయేలజియ్య వినవ,య్యాయుఁక మా వినపమొకటి యటు కనుఁగొనఁగా, నేయెడఁ జూచిన నడబిలు, లాయంబులు వెలయు జముని లాయములనఁగన్. ప్రబంధ.165.

దీనికి ప్రయోగాంతరము కనుఁబడలేదు.

వినమి వి. (√ విను) వినకుండుట.

ఆ. పొడుతునెట్లు పాండు పుత్రులతోఁగయ్య, మేను నీవు దీనికియ్యకొనుము, పలుకువినమి గాఁగఁదలఁపకు ముచితంబు, తెలుఁగు ధీర జనుల కెఱుఁగ రాదె. భార. కల్య. 1.69

వినమితము సం. విశ. (అ. ఆ. అ.) మిక్కిలి వంగినది.

వినమ్రము సం. విశ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి వంగినది, మిగుల వ్రాలినది. 2. క్రుంగినది, మునిఁగినది, అణఁగినది. 3. విధేయమైనది, అణఁకువగలది.

వినయగ్రాహి సం. విశ (న్. ఈ. న్.) వినయము గలవాఁడు, విధేయుఁడు, చెప్పినట్లు వినువాఁడు.

వినయనము సం. వి. అ. న. 1. నివారించుట, తొలగించుట. 2. చదువునేర్పుట, మంచి పద్ధతులు నేర్పుట.

వినయభా(కు)జుఁడు సం. విశ. (జ్) 1. నమ్రత గలవాఁడు. 2. మంచి నడవడిగలవాఁడు.

వినయము సం. విశ. (అ. ఆ. అ.) 1. క్షిప్తము, చిమ్మఁబడినది. 2. రహస్యమైనది. 3. చెడు నడవడి గలది.

వి. అ. పుం. 1. క్రమశిక్ష, మంచి పద్ధతులు నేర్పుట, 2. యుక్తత, ఔచిత్యము. 3. మంచి నడవడి, మంచిపద్ధతి. 4. నమ్రత, అణఁకువ. 5. మర్యాద, గౌరవము, వందనము (ఆ. ని.) 6. నడవడి, ప్రవర్తన. 7. నివారించుట, తొలఁగించుట.

వినయస్థుఁడు సం. విశ. (అ ఆ. అ.) వినయము గలవాఁడు, నమ్రుఁడు.

వినయుఁడు సం. వి. అ. పుం 1. జితేంద్రియుఁడు. ఇంద్రియములు వశపరచుకొనిన జనుఁడు. 2. వ్యాపారి, వణిజుఁడు, బేహారి.

వినవచ్చు అ. క్రి. (వినన్+వచ్చు) వినఁబడు, శ్రవణగోచరమగు.

వ. ... మిక్కుటంబగున కోలాహలంబున నేపాటియుఁ బాట వినరాక ... ఆము. 4. 35.

వినశనము సం. వి. అ. న. మిక్కిలి నాశము, అగోచరమగుట. పుం. సరస్వతీనది పైకిఁగనఁబడక యిసుకలో నంతరించిన చోటు, కురుక్షేత్రము నందలి యొక తీర్థము (వాచ.)

వినష్టము సం. విశ (అ ఆ. అ.) 1. బొత్తిగా నశించినది. 2. కనఁబడనిది, అదృశ్యమైనది. 3. పాడైనది, చెడిపోయినది. 4. పతితము, జాతిభ్రష్టమైనది. (వాచ.)

వినష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. మిక్కిలి నాశము. 2. అగోచరమగుట, కనఁబడకపోవుట.

వినసుఁడు సం. విశ. (అ. ఆ ఈ. అ.) ముక్కిడి, ముక్కు పోయినవాఁడు.

వినాడి నం. వి. ఇ. స్త్రీ. విగడియ, గడియలో నఱువదవ భాగము.

వినాడిక=వినాడి నం. వి. ఆ. స్త్రీ.

వినాయకము నం. వి. అ. పుం 1. విఘ్నము. 2. పక్షిశ్రేష్ఠము, గరుడపక్షి.

వినాయకుఁడు నం. వి. అ. పుం. 1. (విఘ్నములు) పోఁగొట్టువాఁడు, గణపతి. 2. బుద్ధదేవుఁడు. 3. గరుత్మంతుఁడు. 4. గురువు, మతబోధకుఁడు.

వినాశధర్ముఁడు నం. విశే (న్) నశించుటయే ధర్మముగాఁగలవాఁడు, నశించు స్వభావము గలవాఁడు.

వినాశనుఁడు నం. వి. ఆ. పుం. లయకారుఁడు, నశింపఁజేయువాఁడు.

వినాశము నం. వి.అ. పుం. 1. బొత్తిగా నశించుట, క్షయము. 2. తొలఁగించుట, పోఁగొట్టుట, తీసివేయుట.

వినాశోన్ముఖుఁడు నం. విశే. (అ. ఈ. అ.) నాశనమునకు సిద్ధముగా నున్నవాఁడు, నశింపనున్నవాఁడు.

వినాస(సి)కుఁడు నం. విశే (అ. సికా. అ.) ముక్కిడి, ముక్కుపోయినవాఁడు.

వినాహము నం. వి. అ. పుం. కూపముఖపిధానము నూతిమీఁది కప్పు.

వినిందించే నం. న. క్రి. మిక్కిలి దూఱు, విశేషముగ నిందించు.

మ. ... మందార సుధాంశు బింబముల యందంబుల్ వినిందించుచున్. వైజ. 1. 21.

వినికి వి. (√విను) వినుట; శాస్త్రాదిశ్రవణము.

మ. మును గోవింద సుతుండు దాను ప్రియంబుల్ మీఱ నన్యోన్యశో,భనరూపోరు గుణావళుల్ వినికిఁ దాఢ్దాను రాగాత్ముఁడై, యునికిం గన్నియ యత్తఱిందగిలి సర్వోర్వీశులుం జూడ వా,తనిఁ బ్రీతిన్వరియించె ... హరి. ఉ. 3. 217.

సీ వసుమతీకార్య నిర్వహణంబు పెద్దకొల్వున నుండి నీవనుదినము నడప, కునికి కర్తవ్యమే వినుకులు శిష్టాది మహితులచేత సమగ్రభావ, మొందినయవి ... భార. ఆశ్ర. 2. 133.

క. మునికులములోన మిక్కిలి వినుకులు గలవాఁడ నీవు విభు గీర్తులునీ, వనుకూలతఁ బొగడుము ... భాగ. 1. 112.

వినికిడి వి. (√విను) వినికి (శ. ర. ప్రౌ.)

వినికిసేయు న. క్రి. (√ వినికి) వినిపించే.

సీ. ... సురవార వారిజాతులు చెం గుపాంగంబుఁ ముఖవీణ మురజంబు మొదలుగాఁగఁ, గొనుచు గంధర్వ మేళంబు వినికిసేయ... దశా. 2. 260.

వినికీర్ణము నం. విశే. (అ. ఆ. అ.) చిమ్మఁబడినది, చెదరఁగొట్టఁబడినది.

వినిక్షేపము నం. వి. అ. పుం. 1. క్రిందికిఁ ద్రోయుట. 2. ముందునకుఁ బంపుట.

వినిగడము నం. విశే. (అ. ఆ. అ.) విశృంఖలము, అడ్డులేనిది.

వినిగ్రహము నం. వి. అ. పుం. 1. అడ్డుపెట్టుట, లోఁబఱుచుకొనుట. 2. ఒకరి నొకరెదిరించుట.

వినిద్రము నం. విశే. (అ. ఆ. అ.) 1. నిద్రలేనిది, జాగరూకము. 2. వికసించినది, విరిసినది.

వినిపాతము నం. వి. అ పుం. 1. పడిపోవుట, పాటు. 2. కష్టము, దుఃఖము, నాశము, 3. క్షయము, చావు 4. నరకము, అధోగతి. 5. సంభవము, తటస్థపడుట. 6. బాధ, నొప్పి. 7. అమర్యాద, అగౌరవము.

వినిపాతశంసి నం విశే. (న్. నీ. న్.) రాఁబోవు కీఁడును సూచించునది.

వినిపించే (√ విను) అ. క్రి వినవచ్చు, శ్రుతిగోచరమగు, వినఁబడు, వినుచు.

మ. వినిపించెన్ హరి పాంచజన్యరవముద్వేలప్రభాచక్రమున్, గనిపించెన్ సురదానవావళికి ... దశా. 2. 400.

క. వినిపించెననెడు మాటకు, వినిచెననం జెల్లుచుండు ... ఆం. భా. 3. 110.

న. క్రి. వినఁజేయు, చెప్పు, తెలియఁజేయు.

క. వినుమాచార్యులు నూర్వురు, జనక నృపాలునకు వారు సతతంబునున, జనపతివినిపింతురు త, త్వనిరూపక శాస్త్రములు పృథగ్విధముల్గన్. భార. శాం. 4. 340.

క. అని చెప్పిన మాధవుఁడిట్లనియె న్నీవంటి వారి కారక్కను మాఱొక్కని నిల్వవశమె దురమున, వినిపించెద వానిగెలుచు వీరుని మీకున్. జాహ్నవీ. 1. 80.

చ. ... సత్యవతీసుతుఁడు సెప్పిన యదియేను నీకు వినిపించెదఁ బూజ్యతమంబు వంశవర్ధనము సమస్తపుణ్యఫలదంబిది శ్రోతకు వక్తకున్నృపా. హరి. పూ. 1. 50.

వినిమయము నం. వి. అ. పుం. 1. తుల్యమైన ఒక వస్తువునిచ్చి మఱియొక వస్తువును బుచ్చుకొనుట. 2. తాకట్టు, జాగ్రత్తకై యిచ్చినసొత్తు. 3. అక్షరముల పరివర్తనము, మార్పు.

వినిమయించే నం. న. క్రి. వినిమయముచేయు, మార్చు.

గీ. కలధౌత కుట్టిమం బలఁదు కస్తూరియును ఘన వాసనాద్యుతుల్ వినిమయింప. చంద్రా. 6. 118.

వినియతము నం. విశ. (అ. ఆ. అ.) స్వాధీనపఱుచుకొనఁబడినది, అణఁపఁబడినది, నిగ్రహింపఁబడినది.

వినియుక్తము నం. విశ. (అ. ఆ. అ.) 1. ఉపయోగింపఁబడినది. 2. పంచఁబడినది, విభజింపఁబడినది. 3. విడఁదీయఁబడినది, వేఱుచేయఁబడినది. 4. చేర్పఁబడినది 5. ఆజ్ఞాపింపఁబడినది, శాసింపఁబడినది.

వినియోగము నం. వి. అ. పుం. 1. విడఁదీయుట, వేఱుచేయుట. 2. విడుచుట, త్యజించుట. 3. ఉపయోగము, ప్రయోజనము. 4. ఉద్యోగము, నమ్మి చేయుమని ఒప్పగించినపని. 5. విఘ్నము. 6. ఆశ్రితుఁడు, పరివారము. (ఈయర్థము తెనుఁగున మాత్రము కనవచ్చుచున్నది.)

వ. ... వేంచేయు నవసరంబున గురుమహా ప్రధాన మాండలిక సామంత సేనాపతి...జాలిక మృగయార్థిపతి పోషకులును. ఫణిహారులు రాయబారులు మగ్గాణపు తెగలు కెలనిబంటులు వేశ్యాజనంబులనియెడు డెబ్బదిరెండు వినియోగంబులు. ప్రబంధ. 78.

వినియోగించే నం. న. క్రి. ఉపయోగపఱచు.

క. తనయంశమైన కనకము, వినుకుంతీదేవికిచ్చె వేదవ్యాసుం, డనఘాయది యంతయు నర్విను తచరిత ధర్మకృతుల వినియోగించెన్. భార. అశ్వ. 4. 203.

వినిర్గతము నం. విశ. (అ. ఆ. అ.) బయలువెడలినది.

వినిర్గమము నం. వి. అ. పుం. 1. కనఁబడకపోవుట, అదృశ్యమగుట. 2. విడిచిపోవుట.

వినిర్గమించే నం. న. క్రి. అతిక్రమించు.

వ. ... తద్వారిపూరంబు వినిర్గమించి ... పాండు. 1. 142.

వినిర్జయము నం. వి. అ. పుం. సంపూర్ణజయము.

వినిర్ణయము నం. వి. అ. పుం. 1. సంపూర్ణమైన నిశ్చయము. 2. నిశ్చయింపఁబడిన శాసనము, స్థిరమైన శాసనము.

వినిర్భేదించే నం. న క్రి. బ్రద్దలుచేయు.

సీ. పదురసాతల క్రోడంబులును వినిర్భేదించి వెడలిన పెద్దవేల్పు. భీమ. 3. 36.

వినిర్మించే నం. క్రి. నిర్మించు.

వ. ... చంద్రుండు వంశకర్తగా సకలకలికలుషాపహర్త వంకిదేవ మహీభర్తకీర్తి కార్తికా చంద్రికా ప్రవాహంబులు వినిర్మించి దశదిశాంచలంబులు ముంచె ... వరాహ. 1. 20.

సీ. ఇనవంశశేఖర యీ కావ్యమణి వినిర్మించిన సుకవివాల్మీకి మౌని. ఉ. రా. వ. 66.

వినిర్మింపించే నం. న. క్రి. నిర్మింపఁజేయు.

సీ. గవనులు పరిపాటిగా వినిర్మింపించి ... పి. శకుం. 4. 177.

వినిర్మితము నం. విశ. (అ. ఆ. అ.) 1. చేయఁబడినది, నిర్మింపఁబడినది. 2. సృజింపంబడినది. 3. (విందు మొ.) జరుపఁబడినది 4. స్థిరపఱుపఁబడినది, నిశ్చయింపఁబడినది.

వినివర్తన నం. వి. అ. స్త్రీ. వెనుకకుఁదిరుగుట, వెనుకకు మరలుట. రాఘవ. 3. 113. (రామాయణార్థమున)

వినివినమి వి. (√విను) అలక్ష్యము.

సీ. నీ బంట నన్ను మన్నించవేయన వినివినమి చేయుచు, దుంట విల్లువంచి. కువల. 4. 51.

క. అనుచు విటీ విట సంఘము, కనఁబడ గోపాలుఁ జూపి కడు వేర్పగ నాడిన సరసవాక్యములు విని, వినములు చేసికొనఁ దెలియవినుమని పలికెన్. సారంగ. 2. 78.

వినివృత్తము నం. విశే. (అ ఆ. అ.) 1 మరలినది 2. ఆఁగినది, ముగిసినది, 3 ఉద్యోగము, వ్యాపారము మొదలగు వానినుండి విరమించినది.

వినివృత్తి నం. వి. ఇ. స్త్రీ. 1. ఆఁపుట, నివారించుట. 2. సమాప్తి, ముగింపు. అంతము

వినివేశము నం. వి. అ. పుం. 1. ఒకచోట స్థిరపడుట, 2. ముద్ర, చిహ్నము.

వినిష్పేషము నం. వి. అ. పుం. పూర్తిగా నలఁగఁగొట్టుట, పిండి చేయుట

వినిహతము నం. విశే. (అ. ఆ. అ.) 1. మిక్కిలి కొట్టఁబడినది. 2. చంపఁబడినది. 3. పూర్తిగా జయింపఁబడినది.
 వి. అ. పుం. 1. దైవవశమునఁ దటస్థమైన గొప్ప కష్టము. ఆపత్తు. 2. ఉత్పాతము, శుభాశుభ సూచకమగు మహాభూతముల వికారము.
 చూ. ఉత్పాతము.

వినీతకము నం. వి. అ. న. 1. వాహనము, యానము (పాలకి మొ.) 2. మోసికొని పోవు జంతువు.

వినీతము నం. విశే. (అ. ఆ. అ.) 1. తీసికొనిపోఁబడినది. 2. నివారింపఁబడినది, తొలగింపఁబడినది. 3. సుశిక్షితమైనది, చక్కఁగాఁ జదివింపబడినది. 4. నాగరికతను బొందినది, మంచినడవడి గలదిగాఁ జేయఁబడినది. 5. నమ్రమైనది, అడఁకువ కలది. 6. మర్యాదగలది, ఋజువైనది. 7. పంపివేయఁబడినది, (ఉద్యోగాదులనుండి) తొలగింపఁబడినది. 8. మచ్చిక చేయఁబడినది, పెంచఁబడినది. 9. అలంకారములు లేనిది, సాదాయైనది (వేషము). 10. జితేంద్రియము, కామాది వికారములను వశపఱుచుకొనినది. 11. శిక్షింపఁబడినది. 12 అధికారములో నున్నది. 13. అందమైనది, ఇంపైనది.
 వి. అ. పుం. సుశిక్షితాశ్వము, మంచి నడకలు నేర్పఁబడిన గుఱ్ఱము

వినీతి నం. వి. ఇ. స్త్రీ 1. అడఁకువ. 2. మంచినడవడి నలవరుచుట, మంచినడవడి. 3. గౌరవము, మర్యాద.

వినీతుఁడు నం. వి. అ. పుం. వణిజుఁడు, బేహారి విశే. క్రమశిక్ష నందనివాఁడు, ఉద్ధతుఁడు.
 మ ... . వినీతుఁడైన పతిచేష్టల్ చేటుదేకుండునే. కేయూర. 3. 301.

వినీయము నం. వి. అ. పుం. 1. మురికి, మాలిన్యము. 2. పాపము, తప్పు, అపరాధము.

విను[1] స. క్రి. (త. విళ్) ఆకర్షించు.
 మ. అనఘా మున్ను శమంత పంచకము నయ్యక్షౌహిణీ సంఖ్యయున్, వినఁగా మాకెఱిఁగించి భారత కథా విఖ్యాతికిం గారణంబును ... చెప్పుముద్యన్మతిన్, భార. ఆది. 1. 84.
 ద్వి. రావణాంతకవిను రణశూరుఁడైన, రావణుసుతువింటి రావణువినుము, రం. రా. ఉ. 86 పా. 1. 80.
 శా. పాండిత్యం బమరం బురాణములమున్ బౌరాణికు ల్సెప్పఁగా, విందున్ వింతలుగావు నూతన కథా విస్తారమై యోగ్యమై ... ... మార్క. పూ. 14.
 జ : వించు, వింట, విననివాఁడు, వినమి, వినవచ్చు, వినికి, వినికిడి, వినికిసేయు, వినిపించు, వినివినమి, వినుకలికంటి, వినుకొను, వినుచు, వినిపించు. విన్చు. విన్పించు.

విను=విన్ను వి. దేశ. ఆకాశము.
 (దీనికి హల్లుపరమగునపు డుత్వలోపము)
 చ. .... కంథయుఁ ద సన్మణి పాత్రము యోగదండముం, గొని వెనఁబాదుకల్ దొడిగికొంచు వియచ్చర వాహినీకన, త్కనక సరోజ గంధవహ కౌతుకుఁడై వినువీథి కేగుచున్. విక్ర. 2. 12.
 క. వనవహ్ని తపులుకొన్నన్, వినువీథికి నెగురు పక్షి వితతులవలె ... దశా. 4. 75.
 జ : వినుకెంపు, వినుచూలి. వినుజాలు, వినుటెంకి, వినుత్రోవ, వినుద్రిమ్మరి, వినుప్రోలు, వినుమనుజుఁడు, వినుమానికము, వినుమ్రాను, వినురతనము, వినువలను, వినువాఁక, వినువిడు, వినుసికదేవర, విన్నది.

వినుక(న్కు)లి వి. (√ విను) 1. వినికి.
 చ వినుకలి మున్నుగిల్కొనిన వేడుక చూపుల కర్థిచేయఁగా, గనుఁగొని యన్నరేంద్ర వర కన్యకనిద్రితుఁడైన భూపతిన్. కేయూర. 4. 4.
 చ. ... చేష్టితం, బులఁదడఁ బెట్ట భావముల పూఁపు బయల్పడ వారి నిద్దఱిన్, బలసి మరుండు తుల్యరసపాకము తీపులు గ్రోల్పె విన్కలిన్. హరి. ఉ. 3. 8.

చ. వినుకలిఁ గూర్మిఁ జిక్కుపృథివీ భవనంబునకున్ డి గంగనే, యనువునలేక రంభయను నచ్చర లేమ నలున్ వరింపఁబూనిన తన కోర్కె ... నైష. 2. 58.

చ. వినుకలిచేతనే విరహవేదన నా మదినింత వర్ధిల్లెన్, గనుకలి నిట్లు చిత్రఫలకంబునఁ గాంచిన యింతి నెమ్మనం, బునఁగడు నింత కెంత పరిపూర్తి వహించునొ యెంత నొచ్చునో, ... ప్రభా. 2. 25.

2. శ్రోత్రేంద్రియము, చెవి.

3. కీర్తి.

సీ. తేజు విన్కలి గల్గి తెంపొందు మీవంటి వారిట్లు పగరచేఁ బడియునూర, కున్న ... అచ్చ. భా. 1. 6.

వినుకలికంటు వి. (వినుకలి + కన్ను) చక్షుశ్శ్రవము, పాము (శ. ర.)

వినుకెంపు వి. (విను + కెంపు) సూర్యుఁడు, నభోమణి.

వ. విను కెంపు నుడి కింపు విడి కెంపు రవ చెక్కడంపుకడ వన్నె పసిఁడి గద్దియ నధివసించి ... దశా. 1. 14.

సీ. పొడుపుఁ గెంపు వహించు బెడిదంపు వినుకెంపు రహినింపు, కంఠహారంబు వాఁడు. ఉ. రా. 1. 16.

వినుకొను స. క్రి. (విను + కొను స్వార్థమున) విను.

వ. ... మృడుండు ముని సన్నిధానంబునఁ గుమారుండు వినుకొనగిరికుమారిం గటాక్షించి ద్రాక్షారస పక్షంబులగు వక్షర విశేషంబు లొలయ నిట్లనియె పాండు. 2. 4.

వినుచే అ. క్రి. (√ విను) వినవచ్చు, వినఁబడు.

వ. ... దివ్యవాణి దా, వినిచె ధరాధినాథునకు విస్మయ మందఁగఁ దత్సభాసదుల్. భార. ఆది. 4. 104.

చ. ... మొత్తములై పెనుగ్రద్ద లాడెబెట్టుగ వినిచెన్ శివారుతము డుల్లెఁ గడు న్వడినుల్క లెల్లెడన్. భార. ద్రో. 1. 132.

మ. వివిధామోద ... దేవాంగనాగాన ముత్సవ లీలన్ వినిచెన్ ... ఉర్విన్ గారి జన్మించినన్. కు. సం. 3. 273.

చ. కరుణకుఁ బాత్రమై వినిచెఁ గాఱడవిన్ సతి కూఁత ... దశకు. 3. 50.

క. ... తోఁచినచోఁ, బదపడి చముదెంచియు విని, చెద మన వారలకు నృపతి సెలవిచ్చుటయున్. శుక. 3. 233.

స. క్రి. వినఁజేయు, వినిపించు.

ఆ. అట్లు వాండ్రు మువ్వు రడఁగిన వడలుచు, సుప్పనాతి మిగుల స్రుక్కి లంక, కరిగి తోడఁ బుట్టువగు రావణునిఁ గాంచి, తన తెఱంగు దెలియ వినుచుటయును. అ. రా. అర. 15.

క. సంతసముఁ జెంది భూసురు, డంత న్విజయాస్పదమున కరిగి ధరిత్రీ,కాంతునిఁ బొడగాంచి శుభో,దంతము వినుచుటయు నతఁడు హర్షముఁ జెందెన్. కవిజ. 3. 3.

వినుచూలి వి. (విను + ^{2}చూలి) గాలి, వాయువు.

గీ. గాడ్పు కరువలి వినుచూలి గాలివలపు, మోపరి చిలువమేఁ తనఁ బొలుచుఁ బవనుఁడు ... ఆం. భా. 1. 56.

వినుజాలు వి. (విను^{2} + జాలు) ఆకాశగంగ, మందాకిని.

గీ. ఏది వినుజాలు కనువాలు నిట్టికేలు, వేదితో ల్చిర మెడచార యెముక కోర, యేది నెలకూన పామేన నిడిన చాన, యితఁడు శేజేల దొరయని యొటులనందు. చెన్నబ. 3. 52.

వినుతెంకి (విను^{2} + తెంకి) వి. స్వర్గము.

సీ అచ్చరవిరిబోఁడు లాలవట్టము లూన వినుతెంకి చెలులు వీవనలు వైవ. అచ్చ. రా. సుం. 3. 52.

వినుతించు సం. స. క్రి. స్తుతించు, పొగడు.

ఆ. విష్ణు బహు విధముల వినుతింప నజ్జల, శాయి హాయ శిరంబు సకలవర్ణ, భాసురంబునైన పర మాద్భుతంపు రూపంబు దాల్చి ... భార. శాం. 6. 484.

మ. ... ఆ తన్వంగి వేమాఱునుం, బ్రజ లెల్లన్ వినుతింప విందు మొదలం బక్షీంద్ర ... నైష. 2. 26.

వినుత్రోవ వి. (విను^{2} + త్రోవ) ఆకాశమార్గము.

మ. ... ఎన్నం డిచ్చునో పీనికిన్, వరమబ్జాననుఁ డంచు నెంచు వినుత్రోవం బోవు దేవౌఘముల్. ఉ. రా. 2. 170.

వినుద్రిమ్మరి (విను²+త్రిమ్మరి) వి. దేవత, ఖేచరుఁడు.

సీ. వినుద్రిమ్మరులు కరివేల్పు హజ్జను బూజ సతి పిన క్రొత్త చెంగలువ లనఁగ. అచ్చ. రా. అయో. 13.

వినుపించు=వినిపించు, విన్పించు స. క్రి. (√ విను) వినం జేయు.

సీ. వినుపించినాఁడవు వేమభూపాలున కఖిల పురాణ విద్యాగమములు. భీమ. 1. 23.

క. ... నీ కన్నియకున్, మగనిఁ దగునతని గుణ గరిమగని న్వినిపింతు వినుము మత్ప్రాణ సఖున్. వసు. 5. 23.

అ. క్రి. వినవచ్చు, వినఁబడు.

క. వినిపించె ననెడి మాటకు. వినిచె ననంజెల్లు చుండు ... అం. భా. 3. 110.

వినుప్రోలు వి. ఔ. (విను²+ప్రోలు) స్వర్గము.

ఉ. కాయజుబారి కోడి మును గౌతమికై తమ కోడిజాతి వాఁ, డాయె సురేంద్రుఁ డట్టి దొర నాఁగి జయింప దశాస్యుఁ డీ యెడం, బోయెడు ని తెఱంగు వినుప్రోలికిఁ దెల్పద మంచు బెట్టుగాఁ గూయిడుచున్నవో యనఁగఁ గుక్కుటముల్ రొదసేసె దిక్కులన్. ఉ.రా. 4. 245.

వినుమనుమఁడు వి. (విను+మనుమఁడు) ఆకాశ పౌత్రుఁడు, హనుమంతుడు.

క. వినుమనుమఁడ మానుడువులు, విను మునువు దలిర్ప నీవు వేళ్ఁడు తలం,పున నుండిన నీరతనవు, గని యిందిఁక నౌరుఁడు దాఁటఁ గలఁడే చెపుమా. అచ్చ. రా. కిష్కిం. 62.

వినుమానికము వి. (విను²+మానికము) సూర్యుఁడు, నభోమణి.

ఉ. ... వినుమానిక్యంబు జో,డై యిల గాధి నూనుఁడు తపోధికతం దన వేఁడి నూపెడున్. గాధేయో. 3. 33.

వినుమ్రాను వి. ఔ. (విను²+మ్రాను) కల్పవృక్షము.

సీ. వినుమ్రాని వరువంపు విరిదండ లెదనించి కలయ నెమ్మెయిఁగమ్మ కలవ మలఁది. అచ్చ. రా సుం. 34.

వినురతనము వి. (విను²+రతనము) నభోమణి, సూర్యుఁడు.

చ. ... వినురతనంపు వంగడవు వెన్నెలరాయని మర్వు సేరినన్. అచ్చ. రా. యు. 233.

వినువ(న్వ)లను వి. (విను²+వలను) స్వర్గము.

ఉ. ... విన్వలనిలో నమృతంబు సురక్షిత స్థితిన్. క. ఉండువన ... భార. అను. 1. 216.(శ.ర.) "ఇన్నవలలో" ముద్రి. పా. తాళపత్రపు ప్రతి పా.

శ్లో. తతోజాలేన మహతా అవనద్ధం సమంతతః అయస్మయేన వై తాత వృత్ర హంతు స్సనాతనాత్. (సం. భార. అను. 25. 10.)

వినువాఁక వి. (విను²+వాఁక) ఆకాశగంగ.

సీ. వినువాఁక యిదిగదా యనుచు నాకాశ గంగావారి నంగముల్ గడిగి కడిగి. రా. వి. 1. 37.

వినువీడు వి. ఔ. (విను²+వీడు) స్వర్గము.

గీ. హరి యనఁడు తేరు వెడకఁడు కరినిగోరఁ,దే నిమిత్తంబు వినువీటిపైన మితని. కనఁగ వరిగె సభంగురాహవవిహార, విశకలిత దైత్య రథుఁడగు దశరథుండు. రం, రా. 4. 83.

వ. పద్దెఱన్ జూపు వినువీటి పోటులంట్లును. ఉ. రా. 4. 261.

వినుసికదేవర (విను²+సిక+దేవర) వి. వ్యోమకేశుఁడు. శివుఁడు.

చ. వినుసిక దేవరన్ నలువ వేల్పుల ముప్పది మూఁడు కోటులన్, బనిఁగొని ముజ్జగంబు మనుపంగల వీరుఁడు ... రామా. 1. 7.

వినేత సం. వి. ఋ. పుం 1. సాహాయ్యకర్త, ముందు నకుఁ గొనిపోవు మనుష్యుఁడు. 2. ఉపాధ్యాయుఁడు. 3. పాలకుఁడు, రాజు. 4. శిక్ష విధించు నధికారి, దండనాధిపతి.

వినోదనము సం. వి. అ. న. 1. నివారించుట, తొలగించుట. 2. వేడుక, క్రీడ.

వినోదము సం. వి. అ. పుం. 1. పోఁగొట్టుట, నివారించుట. (ఉదా. శ్రమ వినోదము) 2. వేడుక, కాలక్షేపమునకై న పని, కాలక్షేపోపాయము. 3. క్రీడ, ఆట. 4. ఆతురత, తీవ్రేచ్ఛ. 5. ఆనందము, సంతోషము. 6. సురతవిశేషము, సురతములలో నొక విధము. 7. ఒక విధమైన యిల్లు.

వినోదించే సం. వ. క్రి. విరియించు, పోఁగొట్టు.
ఆ. తీవ్ర బాలజాల దీప్తులు పరగించి, పాండు తనయ సైన్య బహుళతమము, లీలఁ బది దినంబులోలి వినోదించి యధిప భీష్మభానుఁ డస్త మించె. భార. భీష్మ. 1. 47.
అ. క్రి. 1. క్రీడించు.
సీ. హరినీలమణిమనోహరమందిర స్తంభముల వినో దించు కీల్బొమ్మవోలె. ఉ. హరి. 2. 73.
వ. ఇవ్విధంబున వినోదించుచున్న నొక్కనాఁడు... మార్క. 2. 234.
2. క్రీడాదులచేఁ బ్రొద్దుపుచ్చు.
వ. పగలు వినోదించి రాత్రి రసాతలంబున కరు గుచు ... మార్క. 2. 264.

విన్కి = వినికి వి. వినుట.
ఉ. వీనులఁ దియ్య మెక్కమును విన్కిఁ బరస్పర రాగ వృత్తిలో, నూనినఁ జూచు వేడుకల నువ్విళు లూరెడు నెమ్మనంబులు ... భార. విరా. 5. 363.

విన్చు = వినుచే అ. క్రి. (√ విను[1]) వినవచ్చు, వినఁ బడు. లయగ్రాహి...వాచా, లమ్ములగు కోకిల కులమ్ముల రవమ్ము మధుర మ్మగుచు విన్చె ... భార. ఆది. 5. 138.

విన్న విశ. (సం. వి. వర్ణః) వివర్ణమైనది, కాంతి హీనము.
(వృత్తియందు వికల్పముగా నిగాగమము)
చ. ... నీరజ షండము వొల్పె విన్నగా,క యువ తులాటమైఁ జెలఁగు క్రందున నొందిన క్రొత్త సంపదన్. నిర్వ. 8. 40.
క. కన్నీ రొలుకఁగ వగచిన, నన్నరపతులెల్ల నేడ్చ రార్తరవంబుల్, మిన్నందు వ్రశు జలములు, విన్నని వదనంబులందు వెల్లి గొనంగన్. భార. ద్రో. 1. 26.
ఉ.... మ్రొగ్గెడు పాదముల్ మదులముంచిన ఖేదము లెండ తాక్రుడున్, వెగ్గలమైన యూర్పులును విన్నని మోములు గానిపింపఁగన్. విప్ర. 2. 53.
ఱ : విన్నదనము, విన్నఁబడు, విన్నఁబాటు, విన్నఁ బాఱు, విన్నఁబుచ్చు, విన్నఁబోవు, విన్నన.

విన్నందు అ. క్రి. (విన్ను + అందు) విజృంభించు.
శా. వీరుం డవ్విలుకానిఁ గాంచి యొడయా వే ఱొక్కఁ డున్నాఁడె వీ, న్నేరూపంబున నైనఁ బోలు దొర నీవే రాజవున్ రౌతవున్, వీరిం గాచితి విమ్ములన్నగుచు రా విన్నంది పోరా డఁగా, వారిం బాచితి వింక నొక్కవరమే వ్రాకుత్తుమా కిత్తువా. కకు. 4. 111.

విన్నఁదనము వి. (విన్న + తనము) 1. వైవర్ణ్యము.
ఉ. కన్నుల నీరునించుఁ బులకంబులు దాల్చు వహించుఁ గంపమున్, విన్నదనంబునొందుఁ గడు విస్వరతం బలవించు ఘర్మబిం, దూన్నతిఁ జెందు జిచ్చవడి యుండును మూర్ఛిలు నంత నింతిపై, కొన్నలువైన వేచు వగగుందుచు భూపతి సాత్త్వికాప్తిచేన్. కవిరా. 5. 266.
ఆ. తినిచి చూడలేదె గవిసెన యెన్నండు, నొళవు దుమ్ముగప్పి యొప్పుడాఁగి, తంత్రులూడి విన్నఁ దనఁ మొందెనిది యేమి, మహతియున్న యునికి మానిచంద్ర. కకు. 2. 45.
మ. ... మునిలోకస్వామి లేమయ్య మీ, రిట విన్నందన మొందినా రనుడు వాగీశాత్మజుండిట్ల నున్. కకు. 5. 5.
2. దైన్యము.
ఉ. .... ఏమొ నేఁడు నా, చిత్తములోన మావ దొక సిగ్గును విన్నఁదనంబుఁ దాపమున్. కళా. 7. 236.
చ. .... వెలవెలవాఱు మోముపయి విన్నదనంబు దొలంకుచుండగన్. యయా. 4. 139.

విన్నఁబడు అ. క్రి. (విన్న + పడు) దైన్యపడు, ఖేద పడు.
మ. అని పౌలోమి మొగంబుసూచి విను మోయ బ్జాస్య నీకింతమాత్రన విన్నంబడ నేలపోదునిదె సత్యాగర్వభారంబు ది, వ్యనగంబు వ్విడిపించి వత్తునని సాహంకారుఁడై లేచి ... హరి. 4. 61.

విన్నఁబాటు వి. (విన్నఁబడు) 1. విన్నఁబడుట, వైవర్ణ్యము.
ఉ. నావుడు విన్నఁబాటు వదనంబున నించుక దోఁపఁబల్కె ... మనుచ. 2. 54.
క. మురరిపుఁ డుఁగినుక వారుణ,శరము ప్రయో గింపఁదడవ శాంతం బయ్యెన్, హరుబాణము బాణాసురు, పరివారంబునకు విన్నఁబాటు దలి ర్పన్. హరి. ఉ. 8. 144.

2. విషాదము, దుఃఖము.

చ. బిసరుహపత్త్రలోచనకుఁ బెల్లగు మోహము సంఘటిల్లె వెక్కసమగు నెవ్వగల్ వొడమెఁ గంపము పుట్టెఁ జెమర్చెమేను మానసమున విన్నఁబాటొదవె... పారి. 1. 100.

ఉ. పౌరులు మేలుకాంచి నంపాలకుఁ గానక విన్నఁబాటుతో, నా రథమార్గమారసి ... భా. రా. అయో. 135.

శా. నిన్ను న్మించిరి సైన్యముల్ పొరుగువారినీ దీన నాకేమియున్, విన్నంబాటు ఘటింపవేరదు ... పి. శకుం. 3. 132.

విన్నఁబాటు అ. క్రి. (విన్న + పాటు) వెల వెలపోవు, వికాసము చెడు.

గీ. పుడికివైచిన మవ్వంపుఁ బూలయపోలె, వాడి సొమరుచు మేఁ దీఁగవందికంది, వెలఁది నీవింత వగఁగూరి విన్నఁబాటి, యునికి దుఃఖాబ్ధి మ మ్మిడి యునికిగాదె. కు. సం. 6. 660.

విన్నఁబుచ్చు స. క్రి. (√ విన్నఁబోవు) వివర్ణముగఁజేయు, అవమానపఱచు, చిన్నఁబుచ్చు.

వ. ... యామళంబులం గలంచియు, జన్నంబుల విన్నఁబుచ్చియు ... నైష. 7. 88.

విన్నఁబోవు అ. క్రి. (విన్న+పోవు) 1. వివర్ణమగు.

ఉ. వాడిన మోముఁ దమ్మిఁదెలివాఱిక కన్నులు విన్నఁబోవఁ దో, నాడక నెవ్వొనల్ కరమునం దిడి తీరనిషణ్ణులై జలం, బాడఁగఁ బిల్చువారి నొక హస్తవు మ్రొక్కున వాడుఁ డంచుఁదాఁ, జూడక చూచుచూడ్కినల జోటిదెసల్ పరికింప నొక్కచోన్. మనుచ. 3. 86.

శా. విన్నంబోయిన మోముతో హృదయనిర్వేదంబుతో ... ఎల్లన. 1. 238. (ప్రా.)

2. ఉడించు.

గీ. వర్ణములు నాశ్రమంబులు వరుసఁదప్పె, వేదములు నాగమంబులు విన్నఁబోయె, సౌరభంబులు కృష్ణపచ్యములఁ జెడియె, వృద్ధిఁ బొందె నధర్మంబు విశ్వమునను. కాశీ. 6. 86.

3. న్యూనమగు, తక్కువగు.

గీ. విన్నఁబోకుండఁ గ్రియలెల్ల విశ్వసరిల్లఁ, దగ నొనర్చిరి పురిటాలి తగవులెల్ల. పి. శకుం. 4. 62.

4. దైన్యమునొందు.

గీ. తనయ సంతానలబ్ధి దౌదవ్వుగాఁగ, విభవ సంపత్తిగగ్గియు విన్నఁబోయి, వనితనిష్ఫల పుష్పదర్శనముఁదాల్చె, శరలతా కాననము వోలెజవ్వనంబు. శివరా. 2. 17.

విన్నది వి. (విను² + నది) చేదలేఱు, ఆకాశనది.

చ. .... పారిజాత మంజులలవలీనికుంజముల నోలుచు విన్నదిఁ దేలుచున్ సురల్. సారంగ. 2. 181. 2. 177.

విన్నన వి. (√ విన్న) 1. వైవర్ణ్యము, కాంతిహీనత.

సీ. ఉన్నత గతినెడి యుర్విపైఁగడు విన్ననై పడి యున్న సుధాంశుభంగి ... భార. ద్రో. 2. 126.

గీ. రాజునకు విన్నవించిరి రమణితెఱఁగు, విన్నవించిన నారాజు విన్ననగుచు, నిన్నుఁదోడ్కొని రమ్మని నన్నుఁబనిచె. విక్ర. 7. 64.

గీ. జలరుహంబులు పాండవ సైనికుల మొగంబులట్టుల విన్ననై కాంతి దఱిఁగె. భార. భీష్మ. 1. 300.

శా. పట్టంగైదువులేక విన్ననగు నావాహోర్గళుల్ చూడుఁడా ... భీమ. 6. 61.

(విన్ననగు = చిన్నఁబోవు)

గీ. తొంబమూఁటను తొంబది తొమ్మిదియును, జలజములఁ బూజసేసెను శార్ఙ్గపాణి, వేయిటికి నొక్కపద్మంబు విన్ననైన, సహహ నియమంబులకు భంగమయ్యెననుచు. భీమ. 6. 64. (శ. ర. పా.)

(వెలితియైన ముద్రి. పా.) భీమ. 6. 61.

విన్ననువు వి. (సం. విజ్ఞానం) 1. నేర్పు.

చ. అనలముదోఁచునే తరువునందుఁ గుఠార ముఖంబులైన సాధనములఁ బ్రవ్వసజ్జన హితా తగఁ దర్చినఁగాక యట్లయి, తనువు నలంగఁజేసి పరతత్త్వముఁగాంతు మనంగరాదు విన్ననువున నాగమోక్తమథనం బొనరించినఁగాని యారయన్. భార. శాం. 4. 179.

సీ. హారుఁడు.... విన్ననువులు చూపు వేడుకపట కొంద నణిమాదిగుణముల నలవరించి. కు. సం. 11. 664.

వ. ... అద్దంబుల మీఁదవలె నుండనున్నచేసి విన్ననువున మెఱుంగు వెట్టినం ద్రొక్కినఁ జిక్కంజీరు వాఱుచు. పి. శకు. 1. 86.

క. ఎన్నఁదగు హితులు బుద్ధులు, విన్ననువునఁ జెప్ప నతఁడు వినకున్నఁ జెడున్ ... నా పంచ. 1. 428.

2. విధము, రీతి.

వ. ... మహోజ్వరంబులు జ్వలన జ్వాలాకలాపంబులు రూపంబులు గైకొన్న విన్ననువునఁ గన్ననువు చూపఱగ్గింప ... ఉ. హరి. 6. 108.

విన్నపత్రిక మి. వి. (విన్నపము+పత్రిక) విజ్ఞాపన పత్రిక.

వ. ... సింధుకటకాధీశ్వరుండగు సింధురాజునకుఁ దత్కృత్యంబంతయుఁ దేట తెల్లంబుగా విన్నపత్రిక వ్రాసిపుత్తెంచిన .... కల్హాణ. 4. (శ. ర.)

విన్నపము వి. (సం. విజ్ఞాపనం) మనవి.

చ. వెలవక మీకొనర్తు నొకవిన్నపము... మనుచ. 1. 73.

క. ఆయమ్మ యాగ్రహం చెడఁ, బాయక నామీఁద విన్నపముచేసిన భూ,నాయకుఁ డిది యౌఁగాదన, కీయెడ నామీఁద నాగ్రహింపం దగునే. సారంగ. 2. 272.

జ: విన్నవించు.

విన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. తెలియఁబడినది. 2. పొందఁబడినది, సంపాదింపఁబడినది. 3. విమర్శింపఁబడినది, పరిశోధింపఁబడినది. 4. ఉంచఁబడినది. 5 స్థిరపఱుపఁబడినది. 6. పెండ్లియాడఁబడినది.

విన్నవించు అ. క్రి. (√విన్నపము) మనవిచేయు, విజ్ఞాపించు.

క. ... పవనపుత్త్రుఁడు మనుజేంద్రునకు జయశబ్దయుతముగ, వినయంబున మ్రొక్కివిన్నవించె నిభృతుఁడై. భార. విరా. 1. 217.

గీ. అంత నొకనాఁడు తరుణి యేకాంతవేళ, విభుని పాదంబులకు మ్రొక్కి విన్నవించు. కాశీ. 3. 214.

విన్నాణము వి (సం. విజ్ఞానం) 1. మల్లబంధము.

ఉ. ప్రాణములం గదల్పఁగ బలంబున ధైర్యము నిక్కి పెక్కు వి,న్నాణము లొప్పఁగా సరిఁ బెనంగ ... భా. రా. యు. 717.

క. బలభద్రుఁడు ముష్టికుఁడును, బలములు మెఱయంగఁ జేసి బాహాబాహిం, బ్రళయాగ్నుల క్రియఁ బోరిరి, వెలయఁగ బహువిధములైన విన్నాణములన్. భాగ. 10. పూ. 1346.

వ. ... గళకత్తిరయు నృసింహంబును కానె నిలుకడయు నను ముప్పదిరెండు విన్నాణంబులును ... ప్రబంధ. 178.

2. సామర్థ్యము, శక్తి.

శా. నానా లోకములన్ జయింపఁగల విన్నాణంబు చెందన్ జవ,స్థానాధీశుఁడు దేవతాద్రిఁ దపమున్ సల్పె న్నిరాహారుఁడై. ఉ. హరిశ్చ. 4. 76.

3. నేర్పు.

వ. ... మధుర కిన్నర నిక్వాణంబుల రాణన్ ద్రోణఁ జెలఁకు విన్నాణంపుఁ గొల్పు చెలుంగులును ... మనుచ. 5. 71.

శా. ... రాసంబు మాతోడ సం,గీకారం బొనరించి బంధనియతిం గ్రీడించు విన్నాణముల్. భాగ. 10. పూ. 1478.

సీ. తెగువ రాసభ రూపు ధేనుకాసురుఁ బట్టి విన్నాణమున మేను విఱిచివైచె. ఉ. హరి. 1. 8.

4 ఒప్పిదము, రమ్యత.

ఉ. వేణి చలింపఁ గంపిత నవీనమృణాల భుజాగ్ర కంకణ, శ్రేణి నటింప లోలశఫరీనిబిరీసకటాక్ష కాంతి వి,న్నాణము చూప హంసకగణక్వణనంబును మీఱ .... వసు. 2. 138.

ద్వి. వెన్ను విన్నాణంబు వెడఁద యురంబు, నున్నత భుజములు నొరపైన మెడయు. ప్రభులిం. 1. 4. గతి. 28. పా.

విణ. 1. సమర్థమైనది; శక్తము.

క. శ్రీనాయక నీ నామము, నానా భవరోగ కర్మ నాశమునకు విన్నాణంబగు నౌషధమిది, కానరు దుష్టాత్ములకట కంజదళాక్షా. భాగ. 11. 17.

2. అందమైనది, సుందరము.

శా. శ్రీ విన్నాణపు గుబ్బచన్నుల నయా రేగంబు రా గుప్పి ముక్తావల్లుల్ ఘటియించె దేమి శశికిం దారా ప్రయుక్తంబనే, భావం బోయని ... శశాం. 1. 1.

జ: విన్నాణి, విన్నాణించు.

విన్నాణి (సం. విజ్ఞానీ) (విన్నాణము + ఇ)

వి. సన్యాసి, సన్నాసి.

ఆ. వేదవిదునిచేత విన్నాణిచేతను, దపసిచేతఁ బిన్న దానిచేత, రాయబారిచేత రాజపురుషుచేతఁ, గూలి పుచ్చుకొనుట చాలఁ దప్పు. విజ్ఞా ప్రా. కాం. 87.

విశే. 1. సమర్థుఁడు.

మ. బహువర్షంబులు బ్రహ్మ దొర్లి జగముత్పాదింప విన్నాణి గాక హరిప్రార్థన భారణావశమునం గాదే యమోఘోల్లస, న్మహనీయోజ్జ్వలబుద్ధియై భువన నిర్మాణ ప్రభావంబుతో, విహరించె న్నరనాథ జంతునివహావిర్భావ నిర్ణేతయై. భాగ. 2. 16.

2. నేర్పరి.

దండకము ... తద్వక్త్రి పద్మస్థ వేదంబులంగొన్న విన్నాణి యున్నట్టి యంభోధిలోఁ జొచ్చి దాఁగున్న యా సోమకుం జోర మీ నాకృతిం బట్టి కట్టల్కతోఁ జంపి ... చిత్రభా. 8. 124.
దండకము ... గోలోకముం గాచి గోవర్ధన క్షోణి భృత్కందర క్షోణిఁ గ్రీడించు విన్నాణి. పాండు. 4. 77.

విన్నాణించు అ. క్రి. (√ విన్నాణము) సుందరమగు, ఒప్పిదమగు.

ద్వి. నగవువెన్నెలల విన్నాణించు మించు, మొగమెత్తిచూడవే మోహనవాణి. అ. మ. క. 4. 187. పా. 3. పం.

విన్నావ (విన్ను + ఆవ) వి. గంగానది.

గీ. ఏనుఁగులు గుఱ్ఱములు మున్గనేచి నీళ్ళు. దారి నడమేడ గోడలదాఁక నాడు, మున్న విన్నావ యొడ్డునమోసి దొలుకు, దొట్టినట్టి తెలుఁగుల తోడివయ్యె. అచ్చ. భార. వి. 3. 37. పా.

విన్ను = విను^{2} వి. ఔ. ఆకాశము.

గీ. విన్నుమన్నును నొకటిగా వృష్టిబలసె. అము. 4. 91.

గీ. తెచ్చి కంసున కొసఁగ నుద్వృత్తిఁ గుర, వేసి యసిపూన నద్దేవి వింటనిలిచి, వేఱెయున్నాఁడు నీవైరి వెఱ్ఱియనుచుఁ, జనియె. దశా. 9. 177.

సీ. విన్నులపైఁ బాలువెల్లి ముత్యపు జల్లి చలువల బచ్చు చెంగలువ కచ్చు. వరాహ. 9. 88.

జ: వింటితెర్వరి, విన్నందు, విన్నావ, విన్నుకేళాకూళి, విన్నుచూలి, విన్నుద్రిమ్మరి, విన్నుమనుమఁడు, విన్నుమూలదేవర, విన్నువాఁక, విన్నువెలుఁగు, విన్నేటికాలువ, విన్నేటితాల్పు, విన్నేలు.

విన్నుకేళాకూళి వి. ఆకాశగంగ, సురదీర్ఘిక.

సీ. విన్నుకేళాకూళి వెలఁది నీర్నిచివ పసిఁడి జారీ చెంబు పసపొసంగ. అ. రా. యు. 154.

సీ. విన్నుకేళాకూళి వేల్పుల బోనము తడవుల నిడుపడుపుడుకు దొడుకు. అ. రా. యు. 592.

విన్నుచూలి = వినుచూలి (విన్ను + చూలి) వి. వాయువు.

గీ. అనుచుఁ జెదోయిమోడ్చి యో యంటరాని, వేల్పునీ సంగడీఁడగు విన్నుచూలి, కనుఁగుఁ గొడుకగు కోఁతి కన్నాకునందు, నుడుకుచూపక చల్లనై యుండుమయ్య. అచ్చ. రా. సుం. 169.

విన్నుద్రిమ్మరి = వినుద్రిమ్మరి (విను + త్రిమ్మరి)

వి. దేవత, ఆకాశమునందు సంచరించువాఁడు.

సీ. విన్నుద్రిమ్మరి రాచకన్నియల్ వరవుల్లు పులుఁగుల మేల్బంతి వలఁతిమావు. అచ్చ. రా. బాల. 6.

విన్నుమనుమఁడు = వినుమనుమఁడు వి. (విన్ను + మనుమఁడు) హనుమంతుఁడు.

క. అన్నను మున్నుగ బలితపు, మున్నుఅకన్ లక్ష్మణుండు మొగిఁదొలి జేజే, మిన్నపయినడరుచో గని, విన్నుమనుమఁడతనిఁ ద్రోచి వెసఁదానెదిరెన్. అచ్చ. రా. యు. 211.

విన్నుమూలదేవర వి. (విన్ను + మూల + దేవర) మిను సికదయ్యము, శివుఁడు.

గీ. నలువు మెఱయంగఁ బెద్దలనాఁటనుండి, మున్ను దమయింట డా కొనియున్న విన్ను, మూలదేవర విల్లెత్తఁ జాలుమేటి, కిత్తుఁదన కన్నెనంచు నొట్టిడుక యతఁడు అచ్చ. రా. బాల. 129.

విన్నువాఁక వి. (విన్ను + వాఁక) మిన్నేఱు, ఆకాశనది.

ఆ. పిన్నశౌరి యశము వెన్నుకేశాకూశి, విన్ను వాఁకఁబలుకువెలఁదిఁ బుడుకు, దొడుకు రిక్కతేని నొడలి చూ పొడయని, మేటి తేజిఁబోలు దీటులేమి. రామ. 197.

విన్నువెలుంగు వి. (విన్ను + వెలుఁగు) సూర్యుఁడు.

తరల. కడఁగి విన్నువెలుంగు డా గురిగాఁగ నబ్బలు గానలో, నడలుచున్న ననుంగనుంగొని యప్పుడర్మిలి నూతిలో, వెడలఁదీయుచుఁ గేలు పట్టితివేకదా యిఁకఁబెండ్లికిం, గడమవెల్లను సొంపులింతియకాక మీరలెఱుంగరే. యయా. 4. 61.

విన్నేటికాలువ వి. (విన్ను + ఏఱు + కాలువ) ఆకాశగంగ.

ద్వి. విన్నేటికాలువ వింతగాఁజుట్టి, కొన్న హేమాచల కూటమో యనఁగ. ద్వి. పరమ. 3. 161 పొ.

విన్నేటి తాల్పు వి. (విన్నేఱు + తాల్పు) శివుఁడు, గంగాధరుఁడు.

శా. ... విన్నేటి తాల్పున్న యా, గట్టుంబిట్టు పెకల్చి రావణుఁడనంగా మీఱిరాకాసి పెన్, బిట్టం బేలెనతండు తమ్ము గవయొప్పట్లందనుం గొల్వఁగన్. యయా. 2. 63.

విన్నేఱు వి జొ. (విన్ను + ఏఱు) ఆకాశగంగ.

సీ విన్నేఱు తలఁగల్గువేల్పు నౌదలపువ్వు తలఁప నెవ్వని తాత తాతతండ్రి. యయా. 1. 91.

విన్పించు = వినిపించు, వినుపించు న. క్రి. (√ విను) వినఁజేయు.

మ. .... విను నానీయొడఁబాటు సెల్లె జనులన్ విన్పించితిం దెల్లగా, వివతం దోడ్కొని పోయెదన్ ... భార. అను. 1. 263.

సీ. పాముసాడించు దేర్పాటునఁ దలయూఁచి కొంచును జెంగు విన్పించుకొనుచు. కువల. 2. 114.

విన్యసించు సం. న. క్రి. ఉంచు.

వ... దక్షిణజానూరు మధ్యంబున వామపాదంబును వామజానూరు మధ్య బున దక్షిణ పాదతలంబును విన్యసించి. కాశీ. 3. 239.

విన్యస్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉంచఁబడినది. 2. తాఁపఁబడినది. 3. స్థిరపఱుపఁబడినది. 4 ఏర్పఱుపఁబడినది. 5. ఒప్పగింపఁబడినది. 6. కానుకగా నీయఁబడినది. 7. ఒకని యధీనముగా నుంచఁబడినది.

విన్యాసము సం. వి. అ. పుం. 1. ఒప్పగించుట, ఉంచుట. 2. (భయము లేదను నమ్మకముతో సొమ్ము మొ) ఒక చోట నిక్షేపించుట. 3. ఏర్పాటు, కూర్పు, రచన. 4. సమూహము. 5. నివాసస్థలము; నివేశస్థలము.

విపంచి సం. వి. ఈ. స్త్రీ. 1. వీణ. 2. క్రీడ, వినోదము, ఆట.

విపంచిక = విపంచి సం. వి. ఆ. స్త్రీ.

విపక్త్రిమము సం. విణ. (అ. ఆ. అ.) 1. పూర్తిగాఁ బండినది, బాగుగాఁ బక్వమైనది. 2. అనుభవింప సిద్ధమైనది.

విపక్వము సం. విణ. (అ. ఆ. అ.) 1. పూర్తిగాఁ బండినది, బాగుగాఁ బక్వమైనది. 2. అనుభవింప సిద్ధమైనది. 3. వండబడినది, పక్వము చేయఁబడినది.

విపక్షభావము సం. వి. అ. పుం. 1. విరోధము, శత్రుత్వము, పగ. 2. ఱెక్కలు లేక పోవుట.

విపక్షము సం. వి. అ. పుం. 1. ప్రతికూలమైన కళత్రము. 2. వ్యతిరేక దృష్టాంతము (నిశ్చితమైన సాధ్యాభావముగలది) 3. (వ్యాక.) అపవాద సూత్రము.

విపక్షుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ప్రతికూలుఁడు, శత్రుత్వముగలవాఁడు.

వి. అ. పుం. 1. శత్రువు, పగవాఁడు.) 2 వివాది, ప్రతివాదము చేయువాఁడు.

విపణనము = విపనము సం. వి. అ. న.

విపణము నం. వి. అ. పుం. 1. అమ్మకము. 2. చిన్న వ్యాపారము (చిన్న వర్తకము.).
విపణి నం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. అంగడి. 2. అమ్మకము నిమిత్తమైన వస్తువు 3. వర్తకము, వ్యాపారము.
వి. న్. పుం. వర్తకుఁడు, వణిజుఁడు.
విపత్తి నం వి. ఇ స్త్రీ. 1. ఆపత్తు, కష్టము. 2 చావు, నాశము. 3 యాతన, తీవ్రమైనబాధ.
వి. ఇ. పుం. శ్రేష్ఠుఁడైన కాలిబంటు.
విపత్తు నం. వి. ద్. స్త్రీ. 1. ఆపద, ఇడుము, కష్టము 2. చావు.
విపథము నం. వి. అ. పుం. తప్పుత్రోవ, చెడ్డత్రోవ.
విపద = విపత్తు నం. వి. అ. స్త్రీ.
విపద్గ్రస్తుఁడు నం. వి. విశే. (అ. ఆ. అ.) ఆపదచే మ్రింగఁబడినవాఁడు, ఆపదకు లోనైనవాఁడు, కష్టదశలో నున్నవాఁడు.
విపన్నము నం. విశే. (అ ఆ అ) 1. ఆపదనొందినది, కష్టములోఁబడినది 2. క్షీణించినది, తగ్గినది. 3. నశించినది, పోయినది. 4. మృతమైనది, చచ్చినది. 5. అసమర్థమైనది, శక్తిలేనిది.
అ. పుం. సర్పము, పాము.
విపరిణమనము నం. వి. అ. న. 1. మాఱుపాటు, మాఱుట. 2. రూపాంతరము పొందుట, మాఱురూపు నొందుట.
విపరిణామము = విపరిణమనము నం వి. అ. పుం.
విపరివర్తనము నం. వి. అ. న. చుట్టఁబెట్టుట.
విపరీత నం. వి. ఆ. స్త్రీ. 1. పతివ్రత కాని స్త్రీ, కులట. 2. కుటిల స్వభావముగల స్త్రీ. విపరీత బుద్ధిగల స్త్రీ.
విపరీతకరుఁడు నం. విశే. (అ. ఆ. అ.) విరుద్ధముగాఁ బనిచేయువాఁడు. ఇట్లే: విపరీతకారకుఁడు.
విపరీతకారి = విపరీతకరుఁడు నం. విశే. (న్. ణీ. న్.)
విపరీతకృత్తు = విపరీతకరుఁడు నం. విశే. (త్)
విపరీతచేతసు(స్కు)ఁడు నం. విశే. (అ. ఆ. అ.) విరుద్ధబుద్ధికలవాఁడు.
విపరీతమతి నం. విశే. (ఇ.) వ్యతిరేక బుద్ధికలవాఁడు, విరుద్ధ బుద్ధికలవాఁడు.
విపరీతము నం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యత్యస్తము, తలక్రిందైనది. 2. విలోమమైనది, వ్యతిరేకమైనది. 3. తప్పైనది, నిబంధనమునకు విరుద్ధమైనది. 4. అసత్యమైనది, నిజము కానిది. 5. అనుకూలము కానిది, ప్రతికూలమైనది. 6. అడ్డుదగులునది, విరుద్ధముగాఁ బని చేయునది. 7. అనిష్టమైనది అశుభమైనది.
వి. అ. పుం. న. పురుషాయితము, రతిబంధ విశేషము. (వాచ)
విపరీతరతము నం. వి. అ. న. పురుషాయితము
విపరీతలక్షణ నం. వి. ఆ. స్త్రీ. ఒక వస్తువు యొక్క వ్యతిరేక గుణములను వివరించుచుఁ బరిహాసముగా వర్ణించుట, వ్యతిరేక గుణావిష్కరణమునఁ బరిహాసకర వర్ణన.
విపర్య(ర్యా)యము నం. వి. అ. పుం. 1. వ్యత్యయము, తాఱుమాఱు, వ్యతిరేకము. 2 ఉద్దేశము, వేషము మున్నగువాని మార్పు 3. వినిమయము, వస్తువులను మార్చుట. 4. సమయమున లేకపోవుట, అభావము. 5. పోవుట, నష్టి. 6. సమూల వినాశము, పూర్తిగ నశించుట. 7. తప్పు, అపరాధము, దోషము. 8. ఆపద, ఇడుము, దుఃఖము. 9. పగ, శత్రుత్వము, విరోధము. 10. వక్రబుద్ధి, దుశ్శీలము, చెడ్డస్వభావము.
విపర్యస్తపుత్ర నం. వి. ఆ. స్త్రీ. పుత్రసంతతిలేని స్త్రీ. (విల్యమ్సు)
విపర్యస్తము నం. విశే. (అ. ఆ. అ.) 1. మాఱినది, తాఱుమాఱైనది 2. వ్యతిరేకమైనది, విరుద్ధము. 3. యథార్థమని తప్పుగా గ్రహింపఁబడినది 4. వెనుకకు మరలినది. 5. వ్యతిక్రాంతము, అతిక్రమింపఁబడినది.
విపర్యాసము నం. వి. అ. పుం. 1. మార్పు, వ్యతిరేకము. 2. ప్రాతికూల్యము. 3. వినిమయము, వస్తువుల మార్పు. 4. దోషము, తప్పు.
విపలము నం. వి. అ. పుం. పలములో నఱువదియవ వంతు కాలము, అత్యల్పకాలము.
విపశ్చి(త్తు)తుఁడు నం. విశే. (త్.) చదువరి, పండితుఁడైనవాఁడు.
వి. త్. పుం. విద్వాంసుఁడు.
విపాండురము = విపాండువు నం. విశే. (అ. ఆ. అ.)

విపాండుపు సం. విశే. (ఉ.) మిక్కిలి తెల్లనిది, మిగులఁ దెల్ల పడినది.

విపాకము సం. వి. అ. పుం. 1. వండుట, వంట. 2. జీర్ణ మగుట. 3. పరిణామము, పండుట. 4. కర్మ ఫలము, ఫలితము, పర్యవసానము. 5. స్థితియొక్క తారతమ్యము. 6. దైవవశమున సంభవించిన ఆపద. 7. కష్టము, ఇబ్బంది. 8. రుచి.

విపాటనము సం. వి. అ. న. 1. చీల్చుట. 2. పెల్లగించుట, నిర్మూలించుట; సమూలనాశముచేయుట. 3. చెఱచుట, చెడఁగొట్టుట.

విపాఠము సం. వి. అ. పుం. ఒకవిధమైన పెద్ద బాణము.

విపాదనము సం. వి. అ. న. వధింపఁజేయుట, చంపుట.

విపాదిక సం. వి. ఆ. స్త్రీ. 1. కాళ్ళు పగులు రోగము. 2. పొడికథ, గూఢప్రశ్న.

విపాశ సం. వి. ఆ. స్త్రీ. నదీవిశేషము, పంజాబు దేశము నందలి బీసు అను నది.

విపినము సం. వి. అ. న. అరణ్యము, అడవి.

విపుల సం. వి. ఆ. స్త్రీ. భూమి.

విపులము సం. విశే. (అ. ఆ. అ.) 1. విశాలము, విరివియైనది. 2. అధికము, మిక్కుటము, సమృద్ధమైనది. 3. గభీరము, లోతైనది. 4. పులకితము; గగుర్పొడిచినది.

వి. అ. పుం. 1. మేరుపర్వతము. 2. హిమాలయ పర్వతము. 3. మేరుపర్వతమునకుఁ బడమర నున్న యొకానొక పర్వతము.

విపులరసము సం. వి. అ. పుం. చెఱకు.

విపులుఁడు సం. వి. అ. పుం. గౌరవముగల మనుష్యుఁడు.

విపుష్టము సం. విశే. (అ. ఆ. అ.) చెడ్డగాఁ బోషింపఁబడినది, మంచి పెంపకములేనిది.

విపూయము సం. వి. అ. పుం. ముంజగడ్డి.

విప్పారు అ. క్రి. (విప్పు+ఆరు) 1. విరివిచెందు, విస్తరిల్లు.

మ. ఒక నేత్రంబునఁ గజ్జలంబు నిడి వేఱొక్కంట నర్పింప నొల్లక యొక్కర్తు జయాంగనా వరిణయాలంకార విశ్వత్తమా,పకునిన్ జూచె విలోచన ప్రభలు విభ్రాజిల్ల నిద్దంబులై, వికచేందీవర పద్మతోరణ గతిన్ విప్పారి యొప్పారుచున్. కావ్యా. 2. 47.

ద్వి. ... తమ్మునఁగప్పిన పుత్రశోకంబు నమునిఁగి, విప్పారుకన్నుల వెసనశ్రులొలుక. ద్వి. హరిశ్చ. ఉ. 2242.

ఉ. ... జుంజుఱై తిరులుగట్టి నెఱుల్ తుదలీట వాఱి వి,ప్పారెడు కీలుగంటు తెఱయన్ విటకంటకి దాసి యత్యోడన్. విప్ర. 5. 25.

2. వికసించు.

శా. ... తపశ్శీలకున్, ప్రేకంబై వెలయున్ ఘనోదయమునన్ విప్పారు నిప్పద్మముల్, వీకం జిత్ర చరిత్రపాత్రములుగా వేధాత్రి నూహింపఁగాన్. వసు. 5. 100.

విప్పు అ. క్రి. (√ విడు) 1. విరియు, విరివిఁజెందు.

క. ఎప్పుడు .... విప్పిన గొడుగులును మింటవేగమె మొగిడెన్. ఆము. 4. 12.

మ. మును గప్రంపు టనంటి విప్పు బొరయన్ జొక్కి మాధ్వీ మహోవవధిం బుపొడి దీవికిన్ మధుకర వ్యాపారు లేతేరఁగా ... వసు. 3. 142.

2. వికసించు, విరియు.

ఉ. దక్షిణనేత్రకాంతి ముచితంబుగ నర్ధవికాసశ మొంది వా,మాక్షిరుచి ప్రసారమున నర్ధము విప్పకయున్న పుండరీ,కాక్షుని నాభిపద్మనిలయంబునఁదు మెల్మెద భంగిలోలుఁడైన ...విరించిఁ దలంచి మ్రొక్కెదన్. శ్యా. 1. 3.

3. విడు.

చ. రయమున ... మలొప్పకయించుక విపఎ ... ఆము. 4. 131.

స. క్రి. 1. విడఁదీయు, విరివిఁ జెందించు.

క. అప్పుడు తూరుపుదిక్కున, విప్పిన చెంగావి వలువ విధమున రాగం, బొప్పఁగఁ బ్రభాతసమయము, చొపపడియె రథాంగములకు సొంపుగ నంతన్. భోజరా. 2. 116.

ఉ. ... శ్రోతుల తప్పు పట్టుదున్, ఖండల ముష్టి విపఁగని నవ్వుదు వెండి ప్రయోక్తలన్. ఆము. 7. 3.

2. వికసింపఁజేయు, విరియించు.

మ. మొగుడుం దమ్ముల విప్పు నప్పుడు రజంబున్ జక్రవాళంపుఁ గొండగడిన్ దేలు గడై నపట్లఁ దమమున్ మందేహులం ద్రోలి వాసిగడల్ కొన్నతియందు సత్వముఁ బ్రకాశింపం ద్రిమూర్త్యాత్మకుం, డగు తేజోనిధి వేడ్కఁ జేయు రఘునాథాధీశుఁ దేజోనిధిన్. విజ 1 5.

3. విడఁజేయు.

ఉ వేవిన మేడపై వలభి వేణికఁ జంట వహించి విప్పఁగా ... ఆము. 1. 62.

4. విడఁగొట్టు.

సీ. కలికి జక్కవ పిట్టకవఁ గూర్పు విప్పంగఁ దరమైన కనుదోయి దయఁ దలిర్పు. దశా. 5. 46.

ఉ. తమ్మినయమ్ము దప్పఁ గుముదమ్ము ముదమ్మున నొప్పఁ జక్రవాకమ్ములు జోడు విప్పు... భాస్కరుం డమ్మెయి నస్తమించె. కవిరా. 5. 173.

5. ప్రకటించు.

చ. ... పెంచినట్టి రాచిలుకకునైనఁ బద్దెములు సెప్పదు విప్పదు మర్మమేరికిం, బోలఁతి .... సుదంశా 2 156.

ఉ. త్రిప్పకు ... వేఁడు మన దైత్యవరేణ్యుని ప్రోల నేము మున్ జెప్పిన నీతిగాని మఱి సెప్పకుమన్న విరోధి నీతులన్, విప్పకుమన్న దుష్టమగు విష్ణుచరిత్ర కథార్థ జాలముల్. భాగ. 7. 218.

6. వ్యాఖ్యానముచేయు, వివరించు.

మ. కలలో వార్తలు విప్పి చెప్పెడు ప్రియన్ గాథాపురాణార్థముల్, దెలుపన్నేర్తురు. పాండు. 5. 214.

క. హలధరుఁడు ధర్మజుండును, బలమున కడ్డంబు వచ్చి బ్రతికిన చందంబుల విప్పి చెప్పఁదిరిగెన్, వలినాథుని మహిమఁ దమ మనములఁ బొగడుచున్. చిత్రశా 8. 118.

పంచచామరము. అభీష్టసిద్ధి నీకగున్ మహాత్మ వోయి వత్తు మా, ప్రభుండు వజ్రపాణి మమ్ముఁ బంచె నిర్విశేషముల్, లభించెనంచుఁ బల్కియబ్బలంబు వెంటరాఁ గుభృద్విభేధి పాలికేగి చెప్పె విప్పి విప్పి యంతయున్. కళ. 1. 197.

విశే. 1. విశాలము.

ఉ. చెన్నగు ... వెన్నెలరేలఁ గప్పురంపు విప్పుట నంటుల నీడ నీఁగు రాకన్నెల రోయు నన్నులకు గన్నులుమూయుఁ దదీయ వాసనల్, మన్ననఁగాంచి కప్రపు దుమారము రేఁచు సమీర డింభముల్. వసు. 1 111.

మ. ... చూడఁ జూడఁ బుడమిన్ జాటిల్లి పై విప్పులై, యవనం బంచుల నాడఁగా నెగసె వాత్యాలిన్ రజశ్చక్రముల్. ఆము. 2. 48.

2 అధికము.

క. అప్పెను వేసవి విభవము, విప్పుగఁ దన్నగర నికట వృషగిరి హారికిం, దెప్ప తిరునాళ్లురా ... ఆము. 2. 71.

క. అప్పుడు వివేకనరపతి, ముప్పిరిగొను వేడ్క రత్నముల చెక్కములన్, విప్పగురుచు లోగిఁ గుప్పలు, గప్పెడు రథరాజమెక్కి కదలెడు వేళన్. ప్రబోధ. 4. 38.

క. కప్పురఁపు తునుకలలవడ, విప్పుగ విడితేనె వాన విడివడి గురియం, జొప్పడర హంస సురపతి, సెప్పెను హేమావతీ కుశేశయ ముఖికిన్. హంస. 2. 72.

3. గొప్పది, పెద్దది.

సీ. తళుకులకోరి కోలలపొదల్ విప్పైన కళుకుఁ గ్రొంజికిలి సింగాణివిండ్లు. ఇందు 2. 54.

క. అపకారి నీలభూపతి, యపయశముల విష్టపముల నలమునవంగా విపులమగు కటిక చీఁకటి, విపులాస్థలి నంబరమున విప్పుగఁ గప్పెన్. చంద్ర. వి 3. 96.

దం. తోరంబులై మధ్యభారంబులై నిర్జితానంగ పీఠోపరి స్వర్ణకుంభంబులై యొప్పు నీవిప్పు వక్షోజకుంభంబులం జూపి. భోగినీదండకము.

4. శ్రేష్ఠము, ఉత్తమము.

క. ఇప్పగిది సులక్షణముల, విప్పగు కమనీయ కావ్యవితతులు గైకో, నెప్పుడు నీచిత్తమునన, చొప్పడు శీతాంశువంశ చూడారత్నా. కావ్య. 4. 100.

వి. 1. వైశాల్యము.

చ. ఇనుమునఁ జేసినం బోలుచు నెన్మిది గండ్లగు తేరువేయి పెం,పెనసిన గర్దభంబులు వహింపఁగఁ గ్రోశము విప్పుగల్గి సా,ధన చయకోటి యొప్పఁగ నుదగ్రతరధ్వజ మగ్రభాగచుంబిని యయి క్రాలఁగాఁ జనియె భీతి విదూరుఁడు తారుఁడాజికిన్. హరి. పూ. 4. 83.

చ. పొలఁతుక గుబ్బచన్నుఁగవ పొంగున కయ్యెద చాలదయ్యెఁ దో,య్యలి కనుఁ దోయి విప్పునకు నాననబింబము చాలదయ్యె. కవిరా. 5. 124.

క. అప్పుడు పదియోజనముల, విప్పునగాడు పెనకు దుష్ప్రవేశంబనఁగా, నప్పురము దిరిగి రాముని, చెప్పిన కందువల వట్టుసేకొని విడియన్. భా. రా. యు. 496.

2. అధిక్యము.

చ. వినుమిటులున్న యీ జనుల విప్పుగనుంగొన వచ్చినం బురం,బున కిచటిమ్మ చాలదనుబుద్ధి జనించె గణించిచూడుమా. హరి. ఉ. 2. 158.

వ. అప్పటప్పటికిం గనుజిప్పలఁ దెప్పలుగా గుప్పించు విప్పుగల నిప్పుకల కుప్పలకుం దోడు నప్పళించినం జిప్పలు దంష్ట్రిల గదనర్గళ లాలాజలంబు రాహువు ముక్కాలు గ్రాసంబుగా మెక్కినం జిక్కిన రిక్కదొర ప్రక్కం దొరఁగు ... రా. వి. 3. 65.

3. విరియుట. (చుట్ట మొ.) విడిపోవుట.

సీ. ఛిద్రోత్థవాత వలత్కద్రూజమనఁ జుట్టు తో విప్పుతోదరిఁ దొండమాడ. ఆము. 4. 153.

4. విరిసిపాఱు, చెదరిపాఱు.

సీ. తనయభిజాత నూతన సువర్ణస్ఫూర్తి విషధరంబుల మూఁక విప్పానరవ. వసు. 6. 45.

విప్పుచఱచు=విరివిచెందు.

గీ. వెన్ను పఱపయి కంఠంబు విప్పుచఱచి,పిఱుఁదు పెడఁగొంది నడవు నొప్పిదము వింత; తెఱఁగు గైకొన గోపాలదేవమూర్తి. హరి. పూ. 6. 177.

విప్పుగంటి వి. (విప్పు+కన్ను) తెఱగంటి, అనిమిషుఁడు.

సీ. గగనవీమను విప్పుగంటి రా వాల్గంటిగము లాడు తెలిగచ్చ కాయలనఁగ. సుదంతా. 2. 150.

గీ. వెలయుఁ బగ్గంపుఁగగ్గంపు విప్పుగంటిసామి నగరంబు ధరణీరసాగరంబు. ఘటికా. 1. 83. (పగ్గంపుఁగగ్గఁపువిప్పుగంటిసామి=వరుణుఁడు.)

విప్పువాఱు (విప్పు+పాఱు) అ. క్రి. వికసించు.

సీ. వెనువెంట ముకుళముల్ విప్పువాఱఁ దనర్చు విరులతండములతో విఱ్ఱవీఁగె. కృ. శకుం. 1. 71.

విప్పుసేయు స. క్రి. (విప్పు+చేయు) బహుళముగాఁ జేయు, అధికముగాఁ జేయు.

వ. మేఖలాకలాప కింకిణీ కలకలంబుమఁ గులుకు చెలుంగులం గలసి సకినల కీలుఁబఱపుల చప్పుళ్లు విప్పుసేయ ... నైష. 7. 187.

వి[ప్రకర్షము సం. వి. అ. పుం. దూరము, దవ్వు.

వి[ప్రకారము సం. వి. అ. పుం 1. అవమానము, తిరస్కారము, అగౌరవపరచుట. 2. అపాయము, హాని. 3. దుష్టత, చెడ్డతనము. 4. వ్యతిరేకముగాఁ జేయుట, వ్యతిరేకము. 5. ప్రతిక్రియ, మాఱుసేఁత.

వి[ప్రకాష్ఠము సం. వి. అ. న. ప్రత్తిచెట్టు. (వాచ.)

వి[ప్రకీర్ణము సం. విణ. (అ. ఆ. అ.) చిమ్మఁబడినది, చల్లఁబడినది, చెదరఁగొట్టఁబడినది. 2. వ్యాపించినది. 3. వీడినది, ముడి విడిపోయినది (జుట్టు). 4. విస్తరింపఁజేయఁబడినది. 5. విశాలమైనది, విరివియైనది.

వి[ప్రకృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. హానికలిగింపఁబడినది. అపకారము చేయఁబడినది. 2. అవమానపరుపఁబడినది, నిందింపఁబడినది, అగౌరవపరుపఁబడినది. 3. ఎదిరింపఁబడినది 4. ప్రతిక్రియ చేయఁబడినది, ప్రతీకారము చేయఁబడినది. 5. శ్రమపెట్టఁబడినది, ఒత్తుడు కలిగింపఁబడినది. 6. రేఁపఁబడినది, కోపము రప్పింపఁబడినది.

వి[ప్రకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. అపాయము, హాని. 2. అవమానము, తిరస్కారము. 3. ప్రతీకారము, ప్రతిక్రియ, మాఱుసేఁత.

వి[ప్రకృష్ట(క)ము సం. విణ. (అ. ఆ. అ.) 1. నివారింపఁబడినది, తొలగింపఁబడినది. 2. దూరమైనది. 3. పొడవుగాఁ జేయఁబడినది, దవ్వున నున్నది.

విప్రతికారము సం. వి. అ. పుం. 1. ఎదురుగాఁ బని చేయుట, వ్యతిరేకముగాఁ బనిచేయుట. 2. ప్రతీకారము, మాఱు సేఁత, (ఉపకారాపకారములకు) మాఱుచేయుట.

విప్రతిపత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. పరస్పర విరోధము, వివాదము; అభిప్రాయము మొదలగు వానియందలి విరుద్ధభావము. 2. అనంగీకారము, అడ్డు. 3. కలవరము, కలఁత. 4. పరస్పర సంబంధము. 5. పరిచయము, చనవు. 6. సంశయ జనకమైన వాక్యము. 7. (తర్క) విరుద్ధ కోటిద్వయముం దెలుపు శబ్దము. (వాచ.)

విప్రతిపన్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. పరస్పర విరుద్ధమైనది, ఒకదాని కొకటి వ్యతిరేకమైనది. 2. కలఁతపడినది, కలవరపడినది. 3. వివరింపఁబడినది, వివాదముచేయఁబడినది. 4. పరస్పర సంబంధముగలది. 5. సందిగ్ధము, సందేహముతోఁ గూడినది. (వాచ.)

విప్రతిషేధము సం. వి. అ. పుం. 1. స్వాధీనముగా నుంచుట, తన యధికారములో నుంచుట. 2. తుల్యబల విరోధము, సమానమైన ప్రాధాన్యముగల రెండు పనులకుఁ బరస్పర విరోధస్థితి. 3. (వ్యాకరణము) సమబలముగల రెండు భిన్న సూత్రములకు నేక స్థలమునఁ బ్రవృత్తి గలుగుట, తుల్యబల విరోధము. 4. నిషేధము.

విప్రతి(తీ)సారము సం. వి. అ. పుం. 1. పశ్చాత్తాపము. 2. కోపము, కినుక. 3. చెడ్డతనము, దుష్టత్వము.

విప్రనష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. నష్టమైనది, అదృశ్యమైనది. 2. వ్యర్థమైనది, పనికిమాలినది.

విప్రప్రియము సం. వి. అ. పుం. పాలాశ వృక్షము; మోదుగుచెట్టు. (వృ. వి.)

విప్రము సం. వి. అ. పుం. అశ్వత్థ వృక్షము, రావి చెట్టు. (వృ. వి.)

విప్రముక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. స్వేచ్ఛగా విడువఁబడినది, వదిలివేయఁబడినది. 2. ప్రయోగింపఁబడినది, వదిలివేయఁబడినది (బాణము మొ.) (సమాసాంతమున) శూన్యము, రహితమైనది.

విప్రయాణము సం. వి. అ. న. యుద్ధమునఁ బాఱి పోవుట, పలాయనము.

విప్రయుక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. వియోగమును బొందినది, ఎడబాసినది. 2. విడదీయఁబడినది, వేఱుచేయఁబడినది. 3. ఎడఁబాపఁబడినది, వియోగము నొందింపఁబడినది. 4. విడుదల చేయఁబడినది, విడువఁబడినది. 5. (సమాసాంతమున) సహితమైనది, శూన్యము, లేనిది.

విప్రయోగము సం. వి. అ. పుం. 1. ఎడఁబాటు, విరహము. 2. ఐకమత్యములేమి; కూడికలేమి, వీడిపోవుట. 3. కలహము, విరోధము. 4. తగియుండుట.

విప్రలంభనము సం. వి. అ. న. వంచన, మోసము.

విప్రలంభము సం. వి. అ. పుం. 1. వంచించుట, మోసపుచ్చుట. 2. భ్రాంతిచెందుట, మాయలోఁబడుట. 3. ముందొప్పుకొని వెనుక లేదని వాదించుట. 4. కలహము. 5. ఐకమత్యములేమి, విభిన్నభావము, కూడికలేమి. 6. స్త్రీపురుషుల యెడఁబాటు, వియోగము, విరహము. 7. (అలం) శృంగారరసభేదము, స్త్రీపురుషుల విరహకాలమువందలి శృంగార రసము. (వ్యతి) సంభోగశృంగారము.

విప్రలప్తము సం. వి. అ. న. 1. వివాదము. 2. కలహము. 3. విలాసము.

విప్రలబ్ధ సం. వి. ఆ. స్త్రీ. ఒకానొక శృంగారనాయిక, సంకేతము నేర్పఱిచి వచ్చెదనని మాటయిచ్చి యట్లురాని ప్రియునిచే వంచింపఁబడిన నాయిక.

విప్రలబ్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. మోసపుచ్చఁబడినది, వంచింపఁబడినది. 2. ఆశాభంగము నొందింపఁబడినది. 3. హానిగలుగఁ జేయఁబడినది, అపాయము నొందింపఁబడినది.

విప్రలాపము సం. వి. అ. పుం. 1. బొత్తిగాఁ బనికిమాలిన సంభాషణము, వదరు, ప్రేలుడు. 2. విరుద్ధోక్తి, పరస్పర విరుద్ధముగాఁ జెప్పుట. 3. వివాదము. 4. ఆడినమాట తప్పుట.

విప్రవాసనము సం. వి. అ. న. 1. దేశభ్రష్టత, దేశమునుండి వెడలఁగొట్టబడుట. 2. దేశాంతరమున నుండుట, దేశాంతరవాసము.

విప్రవాసము సం. వి. అ. పుం. పరదేశమున నుండుట, దేశాంతరవాసము.

విప్రశ్నిక సం. వి. ఆ. స్త్రీ. దైవజ్ఞురాలు, సోదె చెప్పెడి స్త్రీ. వేలుపసాని.

విప్రియము సం. విణ. (అ. అ. అ.) ఇష్టముకానిది, రుచి లేనిది.

వి. అ. న. అనిష్టమైన పని. అపకారము, చెడ్డపని.

విప్రీతి సం. వి. ఇ. స్త్రీ. వైమనస్యము, విరోధము.

సీ. ... మీరేవురకు ద్రుపద, సుత యొక్కతియ ధర్మమతి ధర్మపత్నియైనది యీ క్రమంబు లోకాగమంబు, లందు విరుద్ధ మీ సుందరి కారణంబున మీకు విప్రీతి పుట్టకుండ .... భార. ఆది. 8. 93.

విప్రుఁడు సం. వి. అ. పుం. 1. బ్రాహ్మణుఁడు. 2. ఋషి, విద్వాంసుఁడు. 3. సూక్త (మంత్ర) పాఠకుఁడు.

విప్రు(ప్లు)షము సం. వి. ష్. స్త్రీ. 1. బిందువు, చుక్క, బొట్టు. 2. చిహ్నము, మచ్చ.

విప్రోషితభర్తృక = ప్రోషితభర్తృక ప్రవాసమునకుఁ బోయిన భర్తగల స్త్రీ, దేశాంతర గతుఁడైన భర్తగల స్త్రీ.

విప్రోషితుఁడు సం. విణ. (అ. అ. అ.) దేశాంతరమున నున్నవాఁడు. 2. దేశభ్రష్టుఁడు, దేశము నుండి వెడలగొట్టఁబడిన వాఁడు.

విప్లవము సం. వి. అ. పుం. 1. కొట్టుకొనిపోవుట, నీటిలోఁ గొట్టుకొని పోవుట, నలుమొగములఁ గొట్టుకొనిపోవుట. 2. వ్యతిరేకము, పరస్పర విరోధము. 3. కలఁత, క్షోభము. 4. దొమ్మి యుద్ధము. 5. శత్రురాజుల వలని యుపద్రవము, రాష్ట్రోపద్రవము, దోపిడితోఁ గూడిన యుద్ధము. 6. బలాత్కారముగాఁ బుచ్చుకొనుట. 7. నాశనము. 8. ప్రాతికూల్యము. 9. అద్దముపై మాలిన్యము. 10. ఉల్లంఘించుట, శాసనాదికమును నిర్లక్ష్యము చేయుట. 11. ఇడుమ, కష్టము, ఉపద్రవము. 12. పాపము, దుష్టత్వము. 13. అఱపులతోను (కేకలతోను), చేష్టలచేతను (అభినయములచేతను) శత్రువును భయపెట్టుట. 14. (రహస్యము) బైటఁ బెట్టుట.

విప్లావము సం. వి. అ. పుం. 1. జలప్రళయము, వఱదలో మునుఁగుట. 2. దొమ్మి యుద్ధము జరిపించుట. 3. అశ్వగతి విశేషము, గుఱ్ఱపు నడకలలో నొకవిధము. (దౌడు).

విప్లుతము సం. విణ. (అ. అ. అ.) 1. నీటిలోఁ గొట్టుకొని పోవునది. 2. నీటిలో మునిఁగినది. 3. కలఁత నొందినది, కలవరపెట్టఁ బడినది. 4. ఉపద్రవము నొందినది. 5. పోయినది, కనఁబడనిది, అగోచరమైనది 6. అగౌరవపఱుపఁ బడినది, అవమానింపఁ బడినది. 7. నశింపఁజేయఁబడినది. 8. మఱుఁగుపఱుపఁబడినది, కప్పఁబడినది. 9. అతిదుర్మార్గము, కామాతురము. 10. వ్యతిరేకమైనది, పరస్పరవిరుద్ధము. 11. అసత్యము.

విఫల సం. వి. ఆ. స్త్రీ. కేతకి, మొగలి.

విఫలము సం. విణ. (అ. అ. అ.) 1. ఫలములేనిది, పండ్లులేనిది, నిరుపయోగము, వ్యర్థము, ప్రయోజనములేనిది, లాభములేనిది. 2. అర్థములేనిది. (ఆ. ని.)

విఫలీకృతము సం. విణ. (అ. అ. అ.) 1. ఫలములు లేనిదిగాఁ జేయఁబడినది. 2. వ్యర్థపరుపఁబడినది, నిరుపయోగముగాఁ జేయఁబడినది.

విఫలీభూతము సం. విణ. (అ. అ. అ.) 1. నిష్ఫలమైనది. 2. వ్యర్థమైనది, నిష్ప్రయోజనమైనది, పనికిమాలినదైనది.

విఘా(ఘా)లు(శు)ఁడు సం. విణ. (అ. అ. అ.) నశింపఁజేయు వాఁడు.

గీ. మదరిపువిఘాల మునిజనహృదయలోల. వేణు. శ. 1.

ఉ. ... చమూ, పాల సమేతుఁడై రిపు విఘాలుఁడు నందురికామమంత్రి వా, హ్యాళి విహారముల్ సలుపు నర్థిజనుల్ జయవెట్టుచుండఁగన్. జాహ్నవీ. 1. 84.

2. జయించు వాఁడు.

సీ. ముందట బలభేది ముఖ్యదిక్పతి విభాళాయని బహుకాహళములు మొరయ వరాహ. 5. 27.

విబంధము సం. వి. అ. పుం. 1. మలబంధము, విరేచనబంధము. 2. ఆటంకము, నిరోధము.

విబద్ధము సం. విణ. (అ. అ. అ.) 1. విశేషముగాఁ గట్టఁబడినది, గట్టిగా బంధింపఁబడినది. 2. నిరోధింపఁబడినది, అడ్డగింపఁబడినది.

విబుద్ధము సం. విశే. (అ. అ. అ.) 1. మేల్కాంచినది, మెలఁకువగొనినది. 2. వికసించినది, విరిసినది. 3. నేర్పు గలది, నైపుణ్యము గలది. 4. బోధము లేనిది, మనస్సునకు స్ఫురణ లేనిది.

విబుధాధిపతి సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు, వేల్పుల ఱేఁడు.

విబుధానుఁడు సం. వి. అ. పుం. 1. విద్వాంసుఁడు, పండితుఁడు. 2. ఉపాధ్యాయుఁడు, ఒజ్జ.

విబుధుఁడు సం. వి. అ. పుం 1. విద్వాంసుఁడు, పండితుడు. 2. వేల్పు, దేవత. 3. చంద్రుఁడు.

విబుధేంద్రుఁడు సం. వి. అ. పుం. ఇంద్రుఁడు, వేల్పు ఱేఁడు.

ఇట్లే, విబుధేశ్వరుఁడు.

విబూది వి. (సం. విభూతిః) భూతి, బూది.

గీ. ... బూది విబూది యనఁగ, భూతి దనరారు శ్రీమాతృభూతలింగ. ఆం. భా. 1. 48.

విబోధము సం.వి. అ. పుం. 1. మెలఁకువ, జాగరూకత, 2. కనిపట్టుట, కనుఁగొనుట. 3. తెలివి, వివేకము, 4. (అలం) ముప్పదిమూఁడు వ్యభిచారభావములలో నొకటి. 5. పరధ్యానము.

విభ సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రకాశము, వెలుఁగు. 2. కిరణము. 3. సౌందర్యము, చక్కఁదనము, శోభ.

విభంగము సం. వి. అ. పుం. 1. పగులు, బీఁట, విఱుగుట. 2. ఆటంకపఱుచుట, నిరోధము, అడ్డగింత. 3. (కనుబొమలు) ముడుచుట. 4. ముడుత. 5. మెట్టు, సోపానము. 6. వెలిబుచ్చుట, స్పష్టపఱుచుట, 7. పంపకము, విభజనము, వేఱుపఱుచుట.

విభక్తజుఁడు సం. వి. అ. పుం. తన తండ్రియుఁదన సోదరులును కుటుంబపు సొత్తు పంచుకొనిన తర్వాతఁ బుట్టిన కుమారుఁడు.

విభక్తము సం. విశే. (అ. ఆ. అ.) (ఆస్తి) పంచఁబడినది, భాగములుగా నేర్పఱుపఁబడినది. 2. కృతవిభాగము, పంచుకొనినది 3. వేఱుగా నుంచఁబడినది, విడదీయఁబడినది. 4. భిన్నభిన్నమైనది, వివిధము, నానా ప్రకారమైనది. 5. (ఉద్యోగాదుల నుండి) నివృత్తమైనది, మరలినది, ఏకాంతముగా నున్నది. 6. పక్రమము, అనురూపముగానున్నది. 7. అలంకరింపఁబడినది. 8. కొలువఁబడినది.

వి. అ. న 1. ఏకాంతస్థితి, ఒంటరిగా నుండుట, (వ్యాపారాదులనుండి) నిరమించుట. 2. భాగము, వాటా, 3. పంచుకొనిన సొత్తు. 4. ఎడఁబాటు.

విభక్తి సం వి. ఇ. స్త్రీ. 1. విడఁదీయుట, పంచుకొనుట, వేఱుచెయుట. 2. భిన్నభిన్నమగుట, వేఱువేఱగుట. 3. దాయభాగము, భాగము. 4. ప్రాతిపదికాదులకుఁ జేర్చెడి ప్రత్యయము.

విభక్తుఁడు సం. వి. అ. పుం. కుమారస్వామి...విశే. వేఱుగానున్నవాఁడు, పంచుకొనినవాఁడు. (విభక్తులు = సోదరులు.)

విభజనము సం. వి. అ. న. విభజించుట, విభాగము.

విభజించు సం. స. క్రి. విభాగించు, వేఱుపఱుచు.

క. నిలిచినఁ గనుఁగొని యిమ్మెయిఁ, గలసిన యయ్యేడలు రెండుగా విభజింప, న్వలయునని యఱుఁడు పలికిన... (మార్క. 4. 54.)

విభవము సం. వి. అ. పుం. 1. ధనము, సొత్తు, ఆస్తి. 2. బలము, శక్తి, మహత్త్వము 3. ఉన్నతస్థితి, హోదా, గొప్పతనము. 4. ఔదార్యము, 5. మోక్షము. 6. సర్వమూర్తద్రవ్య సంయోగిత్వము, మహాభూతాదుల లక్షణము. 7. ప్రభవాదులయిన యఱువది సంవత్సరములలో నొకటి, రెండవది.

విభాకరము సం. వి. అ. పుం. 1. అర్క వృక్షము, జిల్లేడుచెట్టు. 2. అగ్ని, నిప్పు.

విభాకరుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. చంద్రుఁడు. 3. అగ్ని.

విభాగధర్మము సం. వి. అ. పుం. దాయమును గురించిన ధర్మశాస్త్రము.

విభాగము సం. వి. అ. పుం. 1. పంపకము, పంచుకొనుట, దాయము పంచుకొనుట, 2. దాయభాగము. 3. భాగము, వాటా, పాలు. 4. విడిపోవుట, వేఱగుట, (తర్క) ఇరువదినాలుగు గుణములలో నిదియొకటి. 5. అంశము, లవము. 6. ఖండము, కొంతభాగము 7. రచన, ఏర్పాటు.

విభాగించు సం. స. క్రి 1. విభజించు, పంచు,

గీ. వసుమతీచక్ర మేకోష్ణవారణముగ, నేలి భర తాదిసుతులకు నేడుదీవులును విభాగించి యిచ్చె తాఁ జనియె ... వరాహ. 1. 87.

వ. ... మనుష్యులకు జనన మరణాదులయెడ వేద నావేశంబునుంగా విభాగించె ... భార. శాం. 5. 443.

2. వేఱుపఱుచు.

క. ... ఆ, య్యరునదినాల్గింటిని దరతరమ విభాగించి చెప్పెదం దెలియంగన్. భార. శాం. 6 6.

విభాజకము నం. విశే. (అ. ఈ. అ.) విభజించునది. (భాగహారమునందు విభజించుసంఖ్య.)

విభాజనము నం. వి. అ. న. పంచుట, విభజించుట.

విభాజితము నం. విశే. (అ. ఆ. అ.) విభజింపఁబడినది.

విభాజ్యము నం. విశే. (అ. ఆ. అ.) 1. పంపకము చేయఁదగినది, పంచుకొనఁదగినది. (ఆస్తి మొ.) 2. విభజనీయము, వేఱుచేయఁదగినది.

విభాతము నం. వి. అ. న. ప్రభాతము, వేకువ.

విభా(ఫా)ళించు నం. న. క్రి. 1. కొట్టు.

శా. పాళిం జాఱఁగఁదోలి యంతకు దిశాపట్టంబు గారించి పూ,ర్వాశాధీశ్వరు వెన్నడిం జని ధనాధ్యక్షుఁన్ విభాళించి కే, ళీశస్త్రాస్త్రవిహార సార మెచటన్ లేకుండ నిర్మించితిన్, మీ శాస్త్రంబుల నింక నెవ్వరికగున్ మేలైన యజ్ఞాంశముల్. ఉ. హరి. 1. 91.

సీ. ... ఇంద్ర బర్హిః పరేతపాస్రవ ప్రచేతసుల విభాళించిన సమీరు డాసిరి ... వరాహ. 6. 130.

2. ఖండించు, నఱుకు.

సీ. కులధరాధరపక్షములు విభాళించిన దంభోళి తవకటి భాషగాఁగ, గీ. వాలి ముల్లోకముల నేలు వాసవుండు ... వరాహ. 3. 65.

ద్వి. పొట్టలు చించి వీఁపులు విభాళించి, యట్టలు నేలతో నడిచి కొందఱును...విరా. 4. 70. పొ.

3. వశపఱుచుకొను.

సీ. ఆకలి గొన్నాఁడ నశనంబు పెట్టుము మదిసన్న బ్రాహ్మణమాత్రుఁగా వి,చారింపకుము విను శ్రౌతకర్మమును దక్షత వహించిన ప్రతిస్పర్థి విఱుగ, దట్టించి నాల్గువేదములు విభాళించి బ్రహ్మరథం బెక్కి బహువిధాధ్వ, రాగ్ర పూజనము పరిగ్రహించిన జగజెట్టి యోగ్యుఁడ ... వరాహ. 6. 20.

విభావకము నం. విశే. (అ. ఆ. అ.) ప్రకటించునది, స్పష్టపఱుచునది, చూపునది. 2. చక్కగాఁ బరిశీలించునది, బాగుగాఁ జర్చించునది.

విభావన నం. వి. ఆ. స్త్రీ. 1. స్పష్టముగాఁ దెలిసికొనుట, నిజము గ్రహించుట. 2. పరిశీలనము. పరిశోధనము, విమర్శనము 3. భావన, తలఁపు. 4. అర్థాలంకార భేదము. (కారణము లేకయే కార్యము పుట్టినట్టు వర్ణించుట.)

విభావనము నం. వి. అ. న. 1. స్పష్టముగాఁ దెలిసికొనుట; నిజముగ్రహించుట. 2. పరిశీలనము, పరిశోధనము, విమర్శనము. 3. భావన, తలంపు.

విభావము నం. వి. అ. పుం. 1. (అలం) రసోద్దీపకములగు భావములలో నొకటి. (ఇది ఆలంబన విభావము, ఉద్దీపనవిభావము అని ద్వి విధము.) 2. పరిచయము. 3. ఉద్రేకమును బుట్టించు సంగతి. (వేషము, భాష. మొ.)

విభావరి నం. వి. అ. స్త్రీ. 1. రాత్రి. 2. పసుపు. 3. కుంటెనకత్తె. 4. లంజె. 5. కుటిల స్వభావము గల స్త్రీ. 6. వదరుబోతైన యాడుది, వాచాటురాలు.

విభావసు(ఁడు)వు నం. వి. ఉ. పుం. 1. సూర్యుఁడు. 2. అగ్ని. 3. చంద్రుఁడు.

విభావసువు 1. జిల్లేడుచెట్టు. 2. చిత్రమూలము. (వ్య. వి.) 3 ఒకవిధమైన హారము.

విభావితము నం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రత్యక్షము చేయఁబడినది, చూపఁబడినది. 2. గ్రహింపఁబడినది, తెలిసికొనఁబడినది. 3. ఆలోచింపఁబడినది. 4 నిశ్చయింపఁబడినది. 5. అనుమతి చేయఁబడినది, ఊహింపఁబడినది, సూచింపఁబడినది. 6. సకారణముగా రుజువుచేయఁబడినది, స్థాపింపఁబడినది.

విభాష నం. వి. ఆ. స్త్రీ. 1. పక్షాంతరము, వికల్పము. 2. (వ్యాక) ఒక సూత్రము వికల్పముగాఁ వర్తించుట.

విభాసిల్లు (లు) నం. ఆ. క్రి. ప్రకాశించు.

మ. ... హేమపటకళ్యా సుందరాందోళనం,బు విభాసిల్లు పిఱిందిదిక్కునకు నొప్పుల్వెంప ... హరి. పూ. 8. 12,

చ. పలుకఁదలంప దవ్వులగు భారతరామ కథార్థముల్ విభాసిలఁగ నరంటిపండొలిచి చేతికి నిచ్చినరీతి... కళా. 1. 6.

విభిన్నము నం. విశ. (అ. ఆ. అ) 1. చీల్పఁబడినది. 2. గ్రుచ్చఁబడినది. గాయపఱుపఁబడినది. 3. త్రోసివుచ్చఁబడినది, చెదరఁగొట్టఁబడినది. 4. కలఁతనొందినది, కలవరపడినది. 5. ఇటునటు కదలఁబడినది. 6. ఆశాభంగము కలుగఁజేయఁబడినది, వేఱువేఱయినది. 7. నానారూపమైనది. 8. మిశ్రము చేయఁబడినది, కలుపఁబడినది. 9. స్పష్టపఱుపఁబడినది. 10. కృతఘ్నము, విశ్వాసరహితము.

విభిన్నుఁడు నం. వి. అ. పుం. శివుఁడు,

విభీత నం. వి ఆ. స్త్రీ. తాండ్రచెట్టు, తాఁడి (వృ వి.)

విభీతకి నం. వి. ఈ. స్త్రీ. తాండ్రచెట్టు, తాఁడి. (వృ. వి.)

విభీషకము నం. విశ. (అ. ఆ. అ.) భయపెట్టునది, బెదరించునది.

విభీషణము నం. విశ. (అ. ఈ. అ.) 1. మిగుల భయపెట్టునది, దిగులుగొలుపునది. 2. గద్దించునది, ఆదరించునది. (మాట.)

వి. అ. న. 1. మిక్కిలి భయపెట్టుట, వెఱపించుట. 2. వెఱపు, భయము.

పుం. నలము, కిక్కస. (వృ. వి.)

విభీషణుఁడు నం. వి. అ. పుం. రావణుని తెండవ తమ్ముఁడు, శ్రీరామభక్తుఁడు.

విభీషిక నం. వి. ఆ. స్త్రీ. 1. భయము, వెఱపు. 2. వెఱబొమ్మ, భయపెట్టుటకుపయోగించు సాధనవిశేషము.

విభువు(ఁడు) నం. విశ. (వి. ట్వి ఉ.) 1. బలవంతుఁడు, 2. ఘనుఁడు, శ్రేష్ఠుఁడు, ఉత్తముఁడు. 3. సమర్థుఁడు. 4. స్థిరుఁడు, జితేంద్రియుఁడు. 5. సర్వవ్యాపకుఁడు, ఆద్యంతరహితుఁడు, శాశ్వతుఁడు. 6. (తర్క) సర్వమూర్తద్రవ్యసంయోగి 7. దృఢమైనవాఁడు, గట్టివాఁడు.

వి. ఉ. పుం. 1. ఆకాశము. 2. స్థలము, అవకాశము. 3. సమయము, కాలము. 4. జీవుఁడు. 5. ప్రభువు, పాలకుఁడు, యజమానుఁడు 6. చక్రవర్తి, రాజాధిరాజు 7. భృత్యుఁడు, సేవకుఁడు.

విభూతము నం. విశ. (అ. ఆ. అ.) 1. బయలు దేఱినది. ఉద్భవించినది. 2. కనఁబడినది, గోచరమైనది. 3. గొప్పది, బలవత్తరమైనది.

విభూతి నం. వి. ఇ. స్త్రీ. 1. బలము, శక్తి. 2. అభ్యుదయము, క్షేమము. 3. మహత్త్వము, గొప్పతనము. 4. ఐశ్వర్యము, సంపద, వైభవము. 5. ధనము, ఆస్తి. 6. అణిమాద్యష్టసిద్ధులుగల యమానుషశక్తి, (అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము ఇవి యష్టసిద్ధులు). 7. గోమయభస్మము.

విభూష నం. వి. ఆ. స్త్రీ. 1. అలంకారము, నగ. 2. ప్రకాశము, కాంతి. 3. చక్కఁదనము, శోభ.

విభూషణము నం. వి. అ. న. అలంకారము, నగ.

విభూషించు నం. స. క్రి. అలంకరించు.

సీ. రోహణాచలపతి నూహించి వరరత్నసంచయంబున విభూషించినట్లు, ... కు. సం. 1. 49.

విభూషితము నం. విశ. (అ. ఆ. అ.) అలంకరింపఁబడినది.

విభృతము నం. విశ. (అ. అ. అ.) పోషింపఁబడినది.

విభేదము నం. వి. అ. పుం. 1. భేదము, విశేషము, పగులఁగొట్టుట. 2. విడఁదీయుట, విభాగము. 3. గాయపఱుచుట. 4. కలత, క్షోభము. 5. వ్యతిరేకము, ప్రాతికూల్యము. 6. శత్రుత్వము, విరోధము.

విభేదించు నం. స. క్రి. భేదిల్లఁజేయు, పగులుచు.

మ. ... అశ్వసంతతుల గాత్రంబుల్ విభేదించియున్. జై. భా. 2. 58.

విభేదిల్లు నం. అ. క్రి. బద్దలగు, పగులు.

మ. ... భూ,రితరారాతిబలంబులం బొదివి మూర్ఛిల్లన్ విభేదిల్లఁగం, పితచేష్టన్ దూరపిల్ల విష్వాతిదళన్ భీతిల్లఁజేసెన్ హరి. పూ. 4. 126.

విభ్రంశము నం. వి. అ. పుం. 1. పడిపోవుట, జాతిపోవుట 2. క్షయము, నాశము. 3. పటవాలుగా నుండు స్థలము.

V. R. NARLA MEMORIAL LIBRARY
D. P. R. N.
ACC. No.

విభ్రంశితము సం. విణ. (అ. ఆ. అ.) 1. పడవేయఁబడినది, రాల్పఁబడినది. 2. పాడుచేయఁబడినది, చెఱుపఁబడినది. 3. లేకుండఁజేయఁబడినది. 4. నశింపఁజేయఁబడినది, ధ్వంసముచేయఁబడినది.

విభ్రమ సం. వి. అ. స్త్రీ. వార్ధకము, ముదిమి.

విభ్రమము సం. వి. అ. పుం. 1. తిరుగుట, ఇటునటు సంచరించుట, చుట్టగాఁచుట్టుట. 3. భ్రమ, పొరపాటు, ప్రమాదము, తప్పు. 4. అతిత్వర, తొందర, కామవికారముచే మనస్సునఁబుట్టిన తొట్రుపాటు.

శ్లో. చిత్తవృత్త్యనవస్థానం శృంగారాద్విభ్రమో భవేత్.

5. అతిత్వరచే (తొందరచే) నలంకారములను దబ్బిబ్బుగా ధరించుట. 6. స్త్రీల శృంగార చేష్టా విశేషము. 7. సౌందర్యము, చక్కఁదనము. 8. సందేహము, ముందు హానిగలుగునని తెలియుటచేఁ గలిగిన భయము. 9. చాపల్యము, మనసునకుఁ గుదురులేమి. 10. విలాసము, రీతి, విధము.

వ. ... సింధునాథావరోధంబునఁ బొల్చుక్రీడాశైలంబుల విభ్రమంబుల నభ్రంకషంబులై వెలయు పులినతలంబులు ... విప్ర. 2. 14.

విభ్రమించు సం. అ. క్రి. తిరుగుడుపడు.

సీ. ... అపగతవ్యాసంగమగుటఁ జీత్కారంబు వెలిగాఁగ జక్రంబు విభ్రమింప ... కాశీ. 1. 126.

విభ్రష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. పడిపోయినది, జాఱినది, రాలినది. 2. క్షీణించినది, నశించినది, చెడిపోయినది. 3. అదృశ్యమైనది, అంతర్ధానమైనది. 4. శూన్యము, విహీనమైనది, లేనిది.

విభ్రాంతము సం. విణ. (అ. ఆ. అ.) 1. భ్రాంతి నొందినది, పొరపడినది, తప్పినది. 2. మడతపడినది, చుట్టచుట్టుకొన్నది. 3. త్వరపడినది, తొట్రుపడినది. 4. కలవరపడినది, క్షోభపడినది 5. వ్యాపించినది.

విభ్రాంతశీలము సం. వి. అ. పుం. 1. వానరము, క్రోఁతి. 2. సూర్యచంద్రుల బింబము.

విభ్రాంతశీలుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. తొట్రుపడిన బుద్ధిగల వాఁడు. 2 మత్తెక్కినవాఁడు.

విభ్రాంతి సం. వి. ఇ. స్త్రీ. 1. పొరపాటు, ప్రమాదము. 2. మడతపడుట, చుట్టచుట్టుకొనుట, 3. తొట్రుపాటు, కలవరపాటు. 4. తొందర, అతి త్వర.

విభ్రాజిల్లు సం. అ. క్రి. ప్రకాశించు.

మ. ... విశ్వతమా,పకునిం జూచె విరోచనప్రభలు విభ్రాజిల్ల నిద్దంబులై. కావ్యా. 2. 47.

విభ్రాట్టు సం. విణ. (ట్.) భూషణాదులచే ప్రకాశించువాఁడు.

విమతము సం. విణ. (అ. ఆ. అ.) అభిప్రాయభేదము గలది. 2. పరస్పర విరుద్ధము, భిన్నమైనది. 3 తేలికగాఁ జూడఁబడినది, నిర్లక్ష్యము చేయఁబడినది. 4. సందేహాస్పదమైనది, సందిగ్ధము.

విమతి సం. విణ. ఇ బుద్ధిహీనుఁడు, మూర్ఖుఁడు.

వి. ఇ. స్త్రీ. 1. అసమ్మతి, ఒప్పుదల లేకుండుట. 2. అనిష్టము, ఇష్టము లేకపోవుట. 3. బుద్ధిహీనత, మౌర్ఖ్యము.

విమతుఁడు సం. వి. అ. పుం. శత్రువు, ప్రతిపక్షి.

విమత్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. త్రాగుడు మొదలగు వానిచే మిక్కిలి మత్తెక్కినవాఁడు. 2 క్రొవ్వినవాఁడు, మదించినవాఁడు.

విమత్సరుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అసహనము లేనివాఁడు, మాత్సర్యము లేనివాఁడు.

విమదుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. మత్తత (మత్తు) లేనివాఁడు. 2. సంతోషములేనివాఁడు, దుఃఖి.

విమనస్కుఁడు సం. విణ. (అ. అ. అ.) 1. దుఃఖము గలవాఁడు, దుఃఖి, ధైర్యములేనివాఁడు. 2. పరధ్యానమున నున్నవాఁడు. 3. వ్యాకులపడినవాఁడు, కలఁతనొందిన వాఁడు. 4. అసంతుష్టుఁడు, మనస్సు విఱిగిన వాఁడు, మనస్సు మారినవాఁడు

విమన(స్సు)సుండు సం. విణ (స్) = విమనస్కుఁడు.

విమనీకృతుఁడు సం. విణ (అ. ఆ అ.) 1. అసంతుష్టుఁడు, మనస్సు విఱిగినవాఁడు. 2. మనస్సు మారినవాఁడు. 3. దుఃఖితుఁడు, దుఃఖము గల వాఁడు.

విమను(నసు)ఁడు సం. విణ. స్. దుఃఖితమనస్కుఁడు

తరలము. (ధృతరాష్ట్రుఁడు) ... ప్రజా క్షయకారణం బని తద్దయున్ భయమందుచున్, విమనుఁడై పడియుండె హాయని వెచ్చనూర్చుచు విన్ననై. భార. సభా. 2. 310.

[library stamp]

విమన్యువు(ఁడు) సం. విణ. ఉ. 1. కోపములేని వాఁడు. 2. దుఃఖములేనివాఁడు.

విమర్దకము సం. వి. అ. పుం. 1. విసరుట, గుండ చేయుట. 2. సువాసన వస్తువులను నలుపుట, చూర్ణముచేయుట. 3. గ్రహణము. 4. సూర్య చంద్రుల కలయిక. 5. నాశము, ధ్వంసము.

విమర్దన సం. వి. ఆ. స్త్రీ. 1. గుండచేయుట, పొడి చేయుట 2. నలుపుట, రాపిడి, సంఘర్షణము, ఒరయిక. 3. నశింపఁజేయుట, సంహరించుట. 4. గ్రహణము.

విమర్దనము సం. వి. అ. న. విమర్దన.

విమర్దము సం. వి. అ. పుం. 1. నలఁగఁగొట్టుట, చూర్ణముచేయుట. 2. నలుపుట, రాపిడి, సంఘర్షణము, ఒరయిక. 3. (ఆలింగనమున) దగ్గఱఁగ నదుముట. 4. పాడుచేయుట, చెఱచుట 5 స్పర్శము, సంపర్కము, అనుబంధము. 6. తైలములు మొదలగునవి దేహమున మర్దించుట, మర్దనచేయుట. 7. యుద్ధము, పోరు. 8 నాశము, ధ్వంసము. 9. సూర్యచంద్రుల కలయిక. 10. గ్రహణము. 11. విసుగు.

విమర్దితము సం. విణ. (అ. అ. అ.) 1. నూఱఁబడినది, గుండ చేయఁబడినది 2. రాపిడిపెట్టఁబడినది, సంఘర్షింపఁబడినది. 3. పూయఁబడినది, మర్దింపఁబడినది, రాచఁబడినది.

విమర్శనము సం. వి. అ. న. విమర్శము.

విమర్శము సం. వి. అ. పుం. 1. పర్యాలోచనము, సమీక్షణము, పరిశీలనము. 2. హేతువాదము, యుక్తియుక్తముగ వాదించుట 3. పరస్పర విరుద్ధమయిన తీర్పు 4. సందేహము, ఎటును తోఁచని స్థితి. 5. పూర్వసుకృత దుష్కృతములచేఁ గలిగిన సంస్కారము, వాసన. 6. నాటకాంగము లగు పంచసంధులలో నొకటి (నాల్గవది).

విమర్శించు సం. స. క్రి. పరిశీలించు.

శా. మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్ విమర్శింపఁగా, నోహో భేదము లేదు ... వ. రా. 10. 8.

విమర్షము సం. వి. అ. పుం. 1. పర్యాలోచనము, సమీక్ష. 2. ఓరుపు లేమి. 3. అసంతుష్టి. 4. నాటకాంగములగు పంచసంధులలో నొకటి.

విమలదానము సం. వి. అ. న. దేవత కిచ్చెడి యుపహారము, దేవతా బలి.

విమలమణి సం. వి. ఇ. పుం. స్ఫటికము.

విమలము సం. విణ. (అ. ఆ. అ.) 1. మచ్చలేనిది, కళంకము లేనిది. 2. స్వచ్ఛమైనది, పరిశుద్ధమైనది, మురికి లేనిది. 3. తెల్లనిది.
న. 1. వెండి పూఁత. 2. అభ్రకము.

విమాంసము సం. వి. అ పుం. న. అపరిశుద్ధ మాంసము, కుక్కమాంసము మొ.

విమాత సం. వి. ఋ స్త్రీ. సవతితల్లి.

విమాతృజుఁడు సం. వి. అ. పుం. సవతితల్లి కొడుకు.

విమాథము సం. వి. అ. పుం. ధ్వంసము, సంపూర్ణ నాశనము.

విమానన సం. వి. ఆ. స్త్రీ. అగౌరవము, అవమానము.

విమానము సం. వి. అ. పుం., న. అగౌరవము, అవమానము. 2. పరిమాణము, కొలఁత. 3. దేవతలాకాశమునఁ దిరిగెడి రథము. 4. వాహనము, యానము. 5. ఏడంతస్తుల మేడ. 6. గుఱ్ఱము.

విమానరాజు సం. వి. అ. పుం. విమానము నడుపువాఁడు.

విమానితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) అవమానింపఁబడినవాఁడు.

విమార్గగ సం. వి. ఆ. స్త్రీ. చెడు నడవడి గల స్త్రీ, కులట

విమార్గగామి సం. విణ. (న్. నీ. న్.) దుర్మార్గమున సంచరించువాఁడు, చెడ్డపనులు చేయువాఁడు.

విమార్గణము సం. వి. అ. న. వెదకుట.

విమార్గము సం. వి. అ. పుం. 1. చెడ్డదారి, పాడుత్రోవ. 2. దుర్నీతి, దుర్మార్గము. 3. చీఁపురు.

విమిశ్ర(శ్రిత)ము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి కలసినది.

విముక్తకంఠుఁడు స. విణ. (అ. ఈ. ఆ. అ.) ఎలుగెత్తి యేడ్చువాఁడు, బిగ్గఱగా నేడ్చువాఁడు.

విముక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది, స్వేచ్ఛగా వదలివేయఁబడినది. 2. పరిత్యజింపఁబడినది 3. (చెఱ మొదలగువానినుండి) విడుదల చేయఁబడినది. 4. ప్రయోగింపఁబడినది, విసరఁబడినది. (బాణము.) 5. అవకాశ మొసగఁబడినది.

విముక్తి నం. వి. ఇ. స్త్రీ. 1. విడుదల, విమోచనము. 2. ఎడఁబాటు, విడివడుట. 3. మోక్షము, కైవల్యము.

విముక్తుఁడు నం. విశ. (అ. ఆ. అ.) ఎడఁబాసినవాఁడు.

ఆ. నతి విముక్తయయినఁ బతికిఁ బునర్దార, సంగ్రహంబు సేఁత శాస్త్రమతము, ... భార. ఆది. 6. 255.

విముఖుఁడు నం. విశ. (అ. ఈ. ఆ. అ.) 1. త్రిప్పఁబడిన ముఖముగలవాఁడు, పెడముఖము పెట్టినవాఁడు 2. వెనుకముఖమయినవాఁడు, మరలినవాఁడు. 3. ప్రతికూలుఁడు, వ్యతిరేకమైనవాఁడు. 4. ప్రతిఘటించినవాఁడు, ఎదుర్కొన్నవాఁడు. 5. (సమాసాంతమున) శూన్యుఁడు, లేనివాఁడు.

విముగ్ధుఁడు నం. విశ. (అ. ఆ. అ.) 1. బొత్తిగఁ దెలివిలేనివాఁడు. 2. తొట్రుపడినవాఁడు, వ్యాకులపడినవాఁడు.

విముద్రము నం. విశ. (అ. ఆ. అ.) 1. ముద్దరలేనిది, ముద్రవేయఁబడినది. 2. విరిసినది, వికసించినది. (పువ్వు.)

విమూఢుఁడు నం. విశ. (అ. ఆ. అ.) 1. తెలివిమాలినవాఁడు, కలవరపడినవాఁడు, వ్యాకులుఁడైనవాఁడు. 2. చెఱుపఁబడినవాఁడు, చెడుత్రోవకుఁ ద్రిప్పఁబడినవాఁడు. 3. బుద్ధిమంతుఁడు.

వి. అ. పుం. దేవయోనివిశేషము.

విమృదితము నం. విశ. (అ. ఆ. అ.) విమర్దితము.

విమృష్టము నం. విశ. (అ. ఆ. అ.) చక్కఁగ నాలోచింపఁబడినది, పరిశీలింపఁబడినది.

విమోక్షణ నం. వి. ఆ. స్త్రీ. 1. విడుదలచేయుట, స్వేచ్ఛగా విడుచుట. 2. ప్రయోగించుట, (బాణములను) విడుచుట. 3. పరిత్యజించుట, వదిలిపెట్టుట. 4. గ్రుడ్లుపెట్టుట.

విమోక్షణము నం. వి. అ. న. విమోక్షణ.

విమోక్షము నం. వి. అ. పుం. 1. విడుదల, విముక్తి. 2. (బాణాదులను) ప్రయోగించుట, విడుచుట. 3. మోక్షము, ముక్తి.

విమోచనము నం. వి. అ. న. 1. వదులుచేయుట, విప్పుట. 2. విడుదల, స్వేచ్ఛగా విడుచుట. 3. ముక్తి, మోక్షము.

విమోహనము నం. విశ. (అ.ఆ.ఈ.అ.) 1. మోహింపఁజేయునది, మరులుకొలుపునది.

వి. అ. పుం., న. ఒక నరకభాగము.

న. 1. పాడుచేయుట, మంచిత్రోవనుండి తప్పించుట. 2. మరులుకొలుపుట, మోహింపఁజేయుట.

విమోహము నం. వి. అ. పుం. మిక్కిలి మోహము.

విమోహించు నం. అ. క్రి. అజ్ఞానముపొందు.

వ. .... ఎందేని హీనబుద్ధులు విమోహింతురట్టి ధర్మాధర్మంబు లెఱుంగు విద్వాంసులనుపాసించి ... భార. అర. 3. 347.

వ. ... రూపయౌవనధనవిభవప్రియసంవాసంబు లనిత్యంబులగుట నందు బుద్ధిమంతులు విమోహింప రనిన ... భార. అర. 1. 29.

విమోహితుఁడు నం. విశ (అ. ఆ. అ.) మిక్కిలి మోహించినవాఁడు.

విమ్లాపనము నం. వి. అ. న. 1. అలసట తీర్చుట, సేదతీర్చుట. 2. పరిశుద్ధిచేయుట 3. వాడించుట, కాంతిహీనముగాఁ జేయుట.

వియచ్చరుఁడు నం. వి. అ. పుం. ఖచరుఁడు, మింటితెరువరి.

వియతి నం. వి. ఇ. పుం. పక్షి.

వియత్తు నం. వి. త్. న. ఆకాశము, మిన్ను.

వియద్గంగ నం. వి. ఆ. స్త్రీ. 1. ఆకాశగంగ, మిన్నేఱు. 2. నక్షత్రవీథి.

వియద్భూతి నం. వి. ఇ. స్త్రీ. చీఁకటి, అంధకారము.

వియన్మణి నం. వి. ఇ. పుం. సూర్యుఁడు.

వి(యా)యమము నం. వి. అ. పుం. అడ్డగింత, విరోధము. 2. బాధ, నొప్పి, దుఃఖము, హింస. 3. సమాప్తి, ముగింపు.

వియాతుఁడు నం. విశ. (అ. ఆ. అ.) 1. ధృష్టుఁడు, ధైర్యముగలవాఁడు. 2. సిగ్గుమాలినవాఁడు, నిర్లజ్జుఁడు. 3. దుష్టుఁడు, దుర్మార్గుఁడు.

వియుక్తము నం. విశ. (అ. ఆ. అ.) 1. వేఱుచేయఁబడినది, ఎడఁబాపఁబడినది 2. త్యజింపఁబడినది, విడిచిపెట్టఁబడినది. 3. రహితము, శూన్యమైనది. 4. తక్కువపడినది, లోపముగలది.

వియుతము నం. విశ. (అ. ఆ. అ.) విడిపోయినది, ఎడఁబాటు నొందినది. 2. శూన్యమైనది.

వియోగము సం. వి. అ. పుం. 1. ఎడఁబాటు, విడిపోవుట. 2. లేకపోవుట, సమక్షమున లేకపోవుట. 3. వ్యవకలనము, తీసివేఁత.

వియోగి సం. విశ. (న్. సీ. న్.) 1. విరహము నొందినవాఁడు, ఎడఁబాసినవాఁడు. 2. సమక్షమున లేనివాఁడు

వి. న్. పుం. రాజహంసము.

వియోగించు సం. స. క్రి. విడఁదీయు.

వ. ... అట్టి విజ్ఞానాత్మను దృశ్యాంశంబువలన వియోగించి క్షేత్రజ్ఞునియందుఁ బొందించి ... భాగ. 1. 338.

వియోగిని సం. వి. ఈ. స్త్రీ. 1. ప్రియునితో విరహము నొందిన స్త్రీ, ప్రియునెడఁబాసిన స్త్రీ, విరహిణి. 2. (ఛంద) వృత్తభేదము.

(బేసిపాదములందు స, స, జ గణములు నొక గురువును సరిపాదములందు స, భ, ర గణములు నొక లఘువు నొక గురువునుగల వృత్తము.)

వియోజితము సం. విశ. (అ. అ. అ.) 1. విడఁదీయఁబడినది, రహితమైనది, శూన్యమైనది.

వియోని సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. బహువిధ జన్మము. 2. జంతుగర్భము. 3. నీచజన్మము.

వియ్యంకుఁడు వి. (√ వియ్యము.) వియ్యమందినవాఁడు. (పెండ్లికొమార్తె తండ్రియుఁ బెండ్లికొమారుని తండ్రియు నొకరికొకరు వియ్యంకులు.)

సీ. ... వియ్యంకుఁడనఁగను వియ్యమనఁగఁ,

గీ. దత్పితృమిథోభిధానమై తనరుచుండు ... ఆం. భా. 2. 114.

వియ్యంకురాలు వి (√ వియ్యము.) వియ్యపురాలు. (పెండ్లికుమార్తెతల్లియుఁ బెండ్లికుమారునితల్లియుఁ బరస్పరము వియ్యంకురాండ్రగుదురు.) (శ. ర. ప్రా.)

వియ్యఁపురాలు వి. (√ వియ్యము.) వియ్యంకురాలు, వియ్యమందినది.

గీ. .... అమరు వియ్యంపురాలు వియ్యంపుసాని, నాఁగను బరస్పరము తజ్జనకుల పేళ్లు. ఆం. భా. 2. 114.

వియ్యఁపుసాని వి. (√ వియ్యము.) వియ్యఁపురాలు.

గీ. ... అమరు వియ్యంపురాలు వియ్యంపుసాని, నాఁగను బరస్పరము తజ్జనకుల పేళ్లు. ఆం. భా. 2. 114.

వియ్యమం(య్యాలం)దు అ. క్రి. (వియ్యము+అందు.)

1. వైవాహిక సంబంధముచేయు.

క. నీతోడ వియ్యమందం, జేతోగతి నాసఁ జేసి చెచ్చెరనిల్లే, వేతెంచితి మత్ప్రార్థన ప్రాఁతిగఁ జేకొనకయునికి పాడియె నీకున్. భార. ఆర. 7. 194.

తే ... కావున నతనితోడ, వియ్యమందఁగఁదగు.... నీలా. 2. 9.

2. సంబంధము కలిగియుండు.

సీ. పాటలీవకుళచంపక సౌరభముతోడ విచికిలామోదంబు వియ్యమంద, ... కాశీ. 1. 91.

తే గీ..., వీరశృంగార రసములు వియ్యమంద ... దశా. 4. 47.

గీ. మేనుఁదీవెయు నలఁతయు మేళవింప, వెలఁదికరమును జెక్కును వియ్యమంద...విక్ర. 7. 60.

3. సామ్యమునొందు.

సీ. చటుల దంష్ట్రాగ్రకోటిజటిలాంశు మండలి విపులార్క దీప్తితో వియ్యమంద ... భా. రా. యుద్ధ 1995.

తే. జలకణంబులుఁ జెమటలుఁ జెలిమి సేయ, నళిరవంబులుఁ బలుకులుఁ నసఁగిపెనఁగ, వెన్నెలలుఁ జిన్నినగవులు వియ్యమందఁ, జల్లిగాడ్పులు నూర్పులు సరసమాడ. వరాహ. 4. 65.

క. అయ్యిరువురు గద లడరఁగ, వ్రయ్యంగ్రుయ్యంగ వ్రేయురవమున జలధుల్, వియ్యాలందఁగ మదమున, దయ్యకపోరిరి విశంకట బలోద్భటులై. ఉ. హరి. 3. 82.

వియ్యము వి. వియ్యంకుఁడు.

తే. అర్జునుని వియ్యమని యెడునంతకంటెఁ, గడవఁ బెంపు నాకెయ్యది ... భార. విరా. 5. 365.

సీ. పంచమహాయజ్ఞపరు మేనమామను వియ్యము మరుత పోవిభవు శిష్యు ...గీ. మాతృపితృభక్తుఁ గారుణ్యమయు గుణాఢ్యు, నిర్మలాచార సంపన్ను నియమహృదయుఁ, బైతృక శ్రాద్ధమునకును బ్రాహ్మణార్థ, మర్థిఁ గావింపవలయును బార్థివేంద్ర. వి. పు. 4. 255.

తే. కొడుకుఁ గోడలి రావించి కోటవెలికి, వియ్య
మని శిష్యుఁడని కాచి విడిచె నతని, సింహాణితో
రాజులు చెనయువారె ... ఉ. హరి. 1. 9.

2. వియ్యఁపురాలు.

గీ. నాకు నీవు వియ్యమవు మంజువాదిని ... దశకు. 12. 25.

3. చుట్టము.

తే. అనుజ తనుజులు చెలులు వియ్యములు నడుగు,
మాలిపోదురు నీకుఁగా మనుజనాథ ... భార. ఉద్యో. 3. 341.

తే. ... నను నీవు గూడియున్న, నతఁడు నినుఁ
గాచు వేడ్క వియ్యంబ వనుచు, ... భా. రా. అర. 139.

తే. అనుచు నెయ్యంపు వియ్యంబు లల్లనల్ల, సర
సనర్మోక్తిచాతుర్యసౌష్ఠవముగ, గోష్ఠి సలిపిరి
తమలోనఁ గొంతప్రొద్దు, భోజనాగారపర్యంత
భూములందు. నైష. 6. 110.

చ. చెలువముఁదాల్చి తన్గవయఁజేరిన రాగిణి
రావణస్వసన్, నలువురు నవ్వ నత్తెఱఁగొన
ర్పక యేలిన వియ్యమై యతం, డలుగఁడు సీత
కిట్టి తలఁ పొత్తఁదలంపక యాయమన్వృథా,
కలహమునం దమందొఱఁగు కాఁకకు నాఁకకు
లోను సేయఁడే. ఆము. 5. 49.

4. చుట్టరికము.

క. దయ్యమెఱుంగున్ వారల, నెయ్యంబులు
మక్కువలును నిజమరితనముల్, వియ్యము
లును నెడనందిని, బయ్యెద కొంగడ్డమైనఁ
బ్రాణము వెడలున్. భార. 9. 401.

తే. తోడికోడలు పగచాటి వీడనాడు, నాఁగడ
మొనర్తురెపుడు వియ్యములవారు.
(వియ్యముల వారు = బంధుగులు.) శుక. 3. 294.

5. వైవాహిక సంబంధము.

క. దేవతలఁగొలిచి ధాత్రీ, దేవతలకు నిష్టధనము
ధీరతభక్తిన్, నీ వియ్యం బూర్వంబున, నీవి
య్యం బమరెఁగాక యిది యల్పంబే. సీమం. 3. 49.

6. వినయము.

వ. వెండియు నమ్మహీమండలాఖండలుండు
రాజ్యంబు పాలించుచు గురుజనంబుల యెడ
వియ్యంబును సామంతులయెడ నెయ్యంబును...
కృ శకుం. 1. 14.

జ : వియ్యంకుఁడు, వియ్యంకురాలు, వియ్యఁపు
రాలు, వియ్యఁపుసాని, వియ్యమందు.

విరఁబడు అ. క్రి. (విరియన్ + పడు.) విరియఁబడు. (స్వార్థమందు) 1. విరియు, వికసించు. 2. విజృంభించు.

సీ ..., ఊరక విరఁబడు మారనారీచంబు దుండ
గంబునఁ దమ్ము ధూళిఁగలయ, ... వరాహ. 4. 21.

(పై రెండర్థముల కిదియే యుదాహరణము.)

విరక్త సం. వి. అ. స్త్రీ. దురదృష్టవంతురాలగు స్త్రీ.

విరక్తము సం. విణ. (అ. అ. అ.) 1. మిక్కిలి యెఱ్ఱనిది. 2. రంగుపోయినది, వివర్ణమైనది. 3. మనస్సు విఱిగినది, అసంతుష్టమైనది. 4. విషయసుఖము లపేక్షింపనిది, ప్రపంచ సంబంధమును విడిచినది. 5. ఉద్రేకముతోఁ గూడినది.

విరక్తి సం. వి. ఇ. స్త్రీ. 1. మనస్సువిఱుగుట, అసంతుష్టి. 2. విరోధము, అనిష్టము. 3. విషయసుఖములయం దపేక్షలేమి, ప్రపంచసంబంధమును విడుచుట.

విరచన సం. వి. అ. స్త్రీ. 1. ఏర్పాటు. 2. కూర్చుట, కల్పన. 3. నిర్మించుట, సృజించుట. 4. గ్రంథరచన.

విరచనము సం. వి. అ. న. = విరచన.

విరచించు సం. స. క్రి. కూర్చు, రచించు.

క. ఆ మార్కండేయపురాణ మ్మఖిలహితమ్ము
గాఁగ నా నేర్చుగతిన్, నెమ్మి విరచించెదను....
మార్కం. 1. 23.

విరచితము సం. విణ. (అ. అ. అ.) 1. ఏర్పఱుపఁబడినది, చేయఁబడినది. 2. కూర్పఁబడినది, కల్పింపఁబడినది. 3. గ్రంథముగాఁ జేయఁబడినది. 4. అలంకరింపఁబడినది. 5. ధరింపఁబడినది. 6. తాఁపఁబడినది, ఖచితము చేయఁబడినది.

విరజ సం. వి. అ. స్త్రీ. 1. దూర్వాతృణము, గఱికె (వృ. వి.) 2. నహుషుని భార్య.

విరజము సం. విణ. (అ. ఆ. అ.) దుమ్ములేనిది, రజో గుణరహితము, కామక్రోధాది వికారము లేనిది.

విరజస్క సం. వి. ఆ. స్త్రీ. ఋతుస్రావము లేని స్త్రీ, ముట్లుడిగిన స్త్రీ.

విరజస్కము సం. విణ. (అ. ఆ. అ.) 1. ధూళిలేనిది. 2. కామక్రోధాది గుణములు లేనిది. 3. ఆర్తవము లేనిది.

విరజాజి=విరజాది వి. నవమాలిక, ఒకజాతి జాజి. (వ్యు. వి.)

సీ. విరజాజివిరులపై విహరించు విహరించి సొబగు నెత్తావులు చూఱలాడు ... విక్ర. 1. 95.

సీ. ఒరపుగా విరజాజిసరులతో సిగవైచి లాగి యౌొ బురుసాకుశాయిఁ బెట్టి ... దశా. 7. 250

సీ. విరజాజివిరుల యొవరులముంగిటచాయ నల్లి బిల్లిగ ద్రాక్ష అల్లుకొనియె ... భాను 2. 67.

విరజాది=విరజాజి వి. నవమాలిక. (వ్యు. వి.) (శ. ర.)

విరజుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కామక్రోధాదిగుణ వికారములు లేనివాఁడు.

వి. అ. పుం. విష్ణువు.

విరటుఁడు వి. (సం విరాటః) విరాటరాజు.

చ. విరటుఁడు నిన్ను నెప్డు బదివేవురముండట జెప్పు బాహువిస్ఫురితుఁడు శౌర్యశాలి కుల భూతి విశేషవిధాయకుండు భూభరణ విశారదుండు అనఘవ్యతపఃఫలసంభవుండుగా,తర పరిరక్షకుండనుచు దానికి నీడుగఁజేయు మిత్తరిన్. భార. విరా. 4. 7.

ఆ. వి. ఇమ్ముదప్పువేళ నెమ్మెలన్నియుఁదప్పి,కాల మొక్కరీతిఁ గడుపవలయు, విజయుఁ డనువు దప్పి విరటునిఁ గొలువఁడా, విశ్వదాభిరామ వినురవేమ. వేమ. 3. భా. 155.

విరణము సం. వి. అ. న. వీరణము, అవురుగడ్డి.

విరతము సం. విణ. (అ. ఆ. అ.) 1. విరమించినది, మానినది. 2. ఆఁగినది, నిలిచినది. 3. సమాప్తమైనది, ముగిసినది

విరతి సం. వి. ఇ. స్త్రీ. 1. విరామము, చాలించుట. 2 (మధ్యమమున) నిలుపుట, తెఱపి, అవకాశము. 3. విషయ సుఖములం దపేక్షలేమి. 4. (ఛంద) పద్యపాదమున గ్రుక్కద్రిప్పుకొనుటకై నిలుపు తావు.

విరమము సం. వి. అ. పుం. 1. విరామము, ఆఁపుదల. 2. సూర్యాస్తమయము.

విరమించు సం. అ. క్రి. విశ్రాంతినిబొందు, ఉడుగు, చాలించు. (శ. ర.)

విరమోపకము వి. ఉత్సాహము.

వ ... పింఛటోత్తము లాత్మీయాంతరంగాపూరితాపారవీరరసంబు వెల్లిగొలుపునట్లు విరమోపకంబునఁ దమతము విశ్వయించిన వీరవృత్తి ప్రకటించుచు ... కు. సం. 11. 611.

విరల(ళ)జానుకుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దొడ్డికాళ్ళవాఁడు.

విరలద్రవ సం. వి. ఆ. స్త్రీ. పలుచనిజావ.

విరలము సం. విణ. (అ ఆ. అ) 1. సందులు గలది, దట్టముకానిది, పలుచనిది. 2. సుకుమారమైనది, నాజూకైనది. 3. వదులైనది, దృఢముకానిది. 4. తఱచుగాలేనిది, క్వాచిత్కము, అరుదైనది. 5. అల్పము, కొంచమైనది. 6. దేశకాలములచే దూరమైనది, దూరస్థము.

వి. అ. న. దధి, పెరుఁగు. (వాచ.)

విరలి=విరాళి వి. వలపు. (చూ. విరలిగొను.)

ఐః విరలిగొను.

విరలిగొను=విరాలిగొను అ. క్రి. (విరలి+కొను.) మోహపడు, వలచు.

సీ. కరియిచ్చె వరమేని కరిణికి...

ఆ. వె .... మధువిడంబనమున మగలును మగువలు, విరలిగొనిరి మదనపరవశమున. కు. సం. 4. 469.

సీ ... గీ. తన మహత్త్వంబు దలఁపక తరుణి పొందు,వడయఁ గిఱవడి తేఁకువ వాపఁదలఁచు, భావజాస్త్రాభిహతి మహాదేవుఁడొక్క, వ్రేలిమిడిఁ బెంపునెడి కదు విరలిగొనియె. కు సం. 5. 524.

విరళి విణ. విశాలము (శ. ర.)

విరవాజి=విరవాది వి. నవమాలిక. (వ్యు. వి.) (శ.ర.)

విరవాది=విరవాజి వి. నవమాలిక. (వ్యు. వి.)

రగడ ... మితిలేని తేనె సామెతఁ జేసె విరవాది, యితరలతికల మరగి యేగునది పరవాది .... మనుచ. 3. 84.

వృ. రగడ ... వాదులేటికి రారె యీ నెఱవాదు తౌదురు చాలు మీచల,పాదితనములు మాని యీ విరవాదియలరులు గోయఁ డిచ్చట .... కిరా. 3. 52.

సీ...గీ....విరవాదియున నవమల్లికాఖ్య వఱలు ... ఆం. భా. 2. 52.

విరవాయు అ. క్రి. (తె. విర = రెండు.) రెండుగా చీలు.

చ. వనితకుచాద్రులం బొడమి వాటపుఁ బొక్కిలి నిండి యుబ్బి జాఁ,ల్గొని కటిచక్రమాని మెఱుఁగుందొడలై విరవాసివచ్చు నూ,తన కిరణామృతౌఘముల దండహాలాంక పదోత్థితంబులై, మను మడివోనిగర్భకలమంబులుగా వెలతాంగిజంఘికల్. వసు. 2. 73.

(విరివాసి—శ. ర. పా.)

విరవిర[1] వి. 1. త్రెళ్లుటయందగుధ్వని కనుకరణము.

చ ..., విరవిరఁ ద్రెళ్ళి నొవ్వఁ డరివిహ్వలుఁడై దశకంథరుండు ఘో,రరవము లోకసంభ్రమకరం బగునట్లుగఁ బెల్చఁ గూసె ... నిర్వ. 4. 93.

2. కరఁగుటయందగు ననుకరణము.

సీ ...విమలబంధుస్వాంత విధుకాంతములఁ గటాక్ష జ్యోత్స్న విరవిరఁ గరఁగుచుండ ... వేం. పంచ. 4. 345.

3. (ఎండ) కాయుటయందగు ననుకరణము.

ద్వి. వెలిసె వానలు గాడ్పు విడిద పెప నెండ, విరవిరయై కాసె వెలుపయ్యె దెసలు. ద్వి. భాగ. 2. 32. పా.

విరవిర[2] = విలవిల వి. (సం. విహ్వలః) విహ్వలత. (చూ. విరవిరవాఱు, విరవిరవోవు.)

విరవిర[3] = బిరబిర క్రి. విశే. మిక్కిలి త్వరితముగా.

ద్వి. ధరణీశు నాజ్ఞ నే దవరు లిట్లు, విరవిరగాని రాజనీతి నేతేర, నింతింత చేఱువ యిండ్లిండ్ల వారు, అంతంత వెఱఁగంది యరుదెంచి రంత... ద్వి. శ. సా. 2. 57 పా. 9. పం.

విరవిరవాఱు అ. క్రి. (విరవిర[2] + వాఱు.) విరవిరపోవు, భయాదులచే అవయవములు స్వాధీనత తప్పు.

చ. వరుణుని పాశముం ద్రిదశవల్లభు వజ్రముఁ గాలు దండమున్, సురల సమస్తశస్త్రములుఁ జూచినవాఁడనకాదె యీరఘూ,త్తరు విశిఖంబు లంత బెడిదంబులు గావవి నాకు నంచుమై, విరవిరవాఱఁ జే సడలి విల్లువడం గని రాముఁ డిట్లమన్. భా. రా. యుద్ధ. 650.

విరవిరవోవు = విలవిలవోవు అ. క్రి. (విరవిర[2] + పోవు.) 1. విహ్వలతనొందు.

చ. చరణములుం గరంబులును సంచలభావము నొందఁ జొచ్చె మేన్, విరవిరవోవుచున్న యది విహ్వలమయ్యె మనంబు ... భార. కర్ణ. 1. 158.

చ...ఆ, సరసిజనాభనందను విశాలభుజాంతరముం బగిల్చినన్, విరవిరవోయి మేనునిడు వెంద్రుక వెట్టఁగ ... భాగ. 10. స్కం. ఉత్త. 872.

చ...సూతునిఁ ద ద్రథఘోటకంబులన్, విర విరవోవ నేయుటయు నీరజనేత్రుఁడు పిన్ననవ్వుతో... భోపనుతా. 4. 134.

2. విరిసిపాఱు.

చ. ఖురముల నేలఁ ద్రవ్వుచు వకుంఠితవాల సమీరణమ్ముమలన్, విరవిరవోయి మేఘములు వివ్వ విషాణము లొడ్డికొంచు దు,స్తరతరమూర్తియై వృషభదైత్యుఁడు గన్నుల నిప్పులొల్కఁగా, దురదురవచ్చి ... భాగ. 10. స్కం. పూ. 1142.

చ. ఉరుకుచ డెందమెంత మృదువో మఱి తియ్యని తుంటవింటనే, విరవిరవోవునారిఁ గొని పెన్నటి గొజ్జఁగతూపుచేత వ,చ్చెరువుగఁ బొంచి కంటికి దిసింపనివాఁ డపుడేసి ... సారంగ. 2. 38.

విరసము సం. విశే. (అ. ఆ. అ.) 1. రుచిలేనిది. 2. అనిష్టమైనది, ఇష్టము కానిది. 3. క్రూరము, నిర్దయమైనది.

వి. అ. పుం. 1. బాధ, నొప్పి. 2. ద్వేషము.

సీ. రోహణాచలమను రూఢిగాక ... వింధ్యాద్రితో సురల్ విరసమై త్తిరిగాక గ్రహచక్రమది యింత గడచియున్నె,...కు సం. 3. 246.

క. సరసము విరసముకొఱకే,...సు. శ. 103.

విరసించే సం. అ. క్రి. 1. ద్వేషించు, విరోధపడు.

సీ. కలనైన నెదిరి పఁదలఁకు ముల్లోకంబు విరసించి యేకూరుఁ డొరయునతని,... జై. భా. 6. 191.

క. విరసించినచో రాజులు, దురమున నెవ్వారి నైనఁ దునుముదు రలుకన్, గురు నగ్రజునను జన్మోహంమున వధియింపఁ డోటు వారిసుతుఁ డలుకన్. (వేం పంచ. 1. 795.)

2. వైరస్యముచూపు, విరోధించు.

సీ. సతి నీవు నేకవిచారంబువారలై విరసింపనేల యోవీరమరాళ. భాను. 2. 56.

విరహము సం. వి. అ. పుం. 1. విడిపోవుట, ఎడఁబాటు. 2. నాయికానాయకుల యెడఁబాటు, వియోగము. 3 తనపటాలము విడిచిపోవుట. 4. సమతమునలేమి, అభావము. 5. విప్రలంభశృంగారము. 6. ఏకాంతత, ఒంటరితనము.

విరహి సం. సణ. (న్. జి. న్.) 1 విరహము గలవాఁడు, ప్రియురాలి నెడఁబాసినవాఁడు. 2. ఒంటరిగా మన్నవాఁడు, ఏకాంతముగా నున్నవాఁడు, ఏకాకి.

విరహిణి సం. వి. ఈ. స్త్రీ. 1. ప్రియునెడఁబాసిన స్త్రీ. 2. భృతి, జీతము, కూలి.

విరహితము సం. విణ. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది, విడిచిపెట్టబడినది. 2. ఎడఁబాపఁబడినది. 3. (సమాసమున) ఒంటరిగానున్నది. 4. శూన్యము, లేనిది.

విరహోత్కంఠిత సం. వి. ఆ. స్త్రీ. శృంగారనాయికలలో నొకతె; వేళకు నాయకుఁడు రాకుండుటచే విరహముచేతఁ దహతహపడు నాయిక.

విరాకులవిత్తు విణ. (విరియు + ఆకులు + విత్తు.) చెడినది.

చ. అలవడ వేదమార్గము విరాకులవిత్తుగ సజ్జనాళి వి,చ్చలవిడిఁ దెంతలందిరుగుజాడకుఁ

దెచ్చితి మెల్లచోట్ల న,క్కలియుగ నేను ... ప్రబోధచం. 2. 45.

విరాగము సం. వి. అ. పుం. 1. రంగుమాయుట, వివర్ణత. 2. మనస్సువిఱుగుట. 3. అసంతుష్టి, అనిష్టము, అనురాగములేమి. 4 విషయ సుఖములందపేక్షలేమి, విరక్తి.

విరాగుఁడు సం. విణ. (అ. ఆ అ.) విషయేచ్ఛారహితుఁడు.

విరాజమానము సం. విణ. (అ. ఆ. అ.) మిక్కిలి ప్రకాశించునది.

విరాజము సం. వి. అ. పుం. = విరాట్టు.

విరాజితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రకాశించినది. ప్రకాశింపఁజేయఁబడ్డది. 2. స్పష్టపఱుపఁబడినది.

విరాజిల్లు సం. అ. క్రి. ప్రకాశించు.

క. పుడమికి విత స్తిమాత్రపుఁ, బొడువున నాక్షేత్రరాజము విరాజిల్లున్ ... పాండు. 2. 22.

విరాటక(జ)ము సం. వి. అ. పుం. ఒక విధమైన తక్కువజాతివజ్రము.

విరాటపర్వము సం. వి. న్. న. మహాభారతమున నాల్గవ పర్వము.

విరాటము సం. వి. అ. పుం. 1. భరతఖండమునందలి యొక దేశము, మత్స్యదేశము.

విరాటుఁడు సం. వి. అ. పుం. విరాటదేశాధిపతి, మత్స్యదేశపురాజు. (పాండవులు వీని కొలువులోనుండి యజ్ఞాతవాసము గడపిరి. ఇతని కూఁతురగు నుత్తరను అభిమన్యుఁడు పెండ్లాడెను. ఉత్తర కుమారుఁడగు పరీక్షిత్తు ధర్మరాజు ననంతరమున కురుదేశమును పాలించెను.)

విరాట్టు సం. వి. జ్. పుం. 1. సౌందర్యము, చక్కఁదనము. 2. క్షత్రియుఁడు. 3 ఆదిపురుషుని ప్రథమ సంతతి. 4. శరీరము. 5 (వేదాంతశాస్త్రమున) బ్రహ్మాండాత్మక స్థూలదేహాభిమానియైన యాదిపురుషుఁడు.

స్త్రీ. వేదమునందలి యొకానొక ఛందస్సు.

విరాడము వి. ఒకవిధమైనపన్ను, నజరానా.

ద్వి. ... మన్నీలు చెల్లింప,వలసిన నిల్కాపల్వులు విరాడములు, సరవిగొనుక దేవసంబుధాన్యంబు. ద్వి. పరమ. 3. 197 పా. 14 పం.

విరాణి సం. వి. న్. పుం. ఏనుఁగు. (విల్యమ్సు.)

విరాధనము సం. వి. అ. న. 1. ఎదిరించుట, ప్రతిఘటించుట. 2. హానిచేయుట, ఉపద్రవము గలిగించుట. 3. బాధ, దుఃఖము.

విరాధము సం. వి. అ. పుం. 1. ఎదిరించుట, ప్రతిఘటనము. 2. ఉపద్రవము, హాని.

విరాధుఁడు సం. వి. అ. పుం. కుబేరుని శాపముచే రాక్షసత్వమునొంది రామునిచేఁ జంపఁబడిన యొకానొక రాక్షసుఁడు.

విరాద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఎదిరించినది, ప్రతిఘటింపఁబడినది. 2. హానికలిగింపఁబడినది.

విరామము సం. వి. అ. పుం. 1. విచ్చి త్తిమానుట, విరమించుట. 2. తెఱపి, అవకాశము. 3. సమాప్తి, ముగింపు. 4. ఆఁపుట, నిలుపుట. 5. పద్యాదులను జదువునపుడు గ్రుక్కత్రిప్పుకొనుటకై కొంచెము నిలుపుట. (వ్యాక.) తర్వాత వర్ణములు లేకుండుట, అవసానము.

విరాలము సం. విశే. (అ. ఆ. అ.) వలపు పుట్టించునది.

ఉ. అంత వసంతకాలము ... పాంథకామినీ, కాంతామనోవిరాలము జగత్త్రియమోహన లీలఁ దోఁచినన్. భాను. 2. 35.

విరాళము[1] వి. 1. వలపు, మోహము.

ఉ. ... దాని మొగంబుఁ గన్న జడదారులకైన విరాళ మెత్తదే. నీలా. 2. 26.

2. విరహము.

సీ. గుడుసుఁగై దువుజోడు సుడివాన గురియక కడువిరాళపు టగ్గి యడఁగఁగలదె. నీలా. 1. 103.

విరాళము[2] = **విరాడము** వి. ఒకవిధమైన పన్ను. (శ. ర.)

విరాళి = విరలి వి. (సం. విరహః) 1. మోహము, వలపు.

తే. ఇచ్చసేయఁడు మనములో నిధ్మములకుఁ, బావకుండు నేఁడెల్లి నీపై విరాళి. నైష. 4. 32.

తే. ... బాలిఁ, గూలి సోలుచుఁ జోలవిరాళిఁ దేలి, ... నీలా. 2. 83.

2. భక్తి.

చ. అవవుడు వాగురుండు దివిజాంతక నాయెడఁ దప్పులేదు నీ, తనయునిచేత శీ తమబదారక కోటి యొఱుంగు వీఁడు నా, పసుపున గద్య పద్యములు పాఠముసేయఁడు చేసెనేనియున్, మనసున విష్ణుచింతనము మానఁడు వీవి విరాళి యెట్టిదో. (వి. పు. 2. 286.)

విశే. 1. మోహముకలది.

ఉ. పెంపుడుగాక హీనకులఁ బిల్చు మనస్సదిగాక మిక్కిలిన్, దెంపరిగాక వట్టితరితీపరిగాక విరాళిగాక యే,రంపెలగొట్టుగాకబలు రాయడికత్తియగాక యెప్పుడున్, సొంపొకయింతలేనియొక జాదరికత్తియగాక యెంతయున్. ధనాభి. 2. 60.

2. వియోగముకలది.

చ. చలువలరచ్చపట్టు జలజంబులతుట్ట విరాళికత్రిక్రొ,గులతునుకుట్టు జక్కవల గొట్టుచకోరుల మేతియట్టి .... సరోజసౌధముల్, గలచెలితోడఁ బుట్టు ... రా. వి. 3. 8.

జ: విరాళిగొను, విరాళిగొల్పు.

విరాళిగొను అ. క్రి. (విరాళి + కొను.) వలపుచెందు, మోహపడు.

చ. అనుచుఁ దదీయ నైపుణగుణాళి విరాళిగొనంగఁ జెప్ప ... విక్ర. 8. 48.

గీ. ..., మున్ను ముచ్చిచ్చును విరాళిగొన్న చోటు ... మనుచ. 2. 9.

వ. అని యెట్టకేలకుం గదలి విరాళింగొన్న చందంబున ... కాశీ. 2. 188.

విరాళిగొల్పు స. క్రి. (√విరాళిగొను.) మోహింపఁజేయు, వలపుగొలుపు.

గీ. ... సతుల ముత్తైదువుల నిర్విశంకవృత్తి, రజనికరఖండమౌళి విరాళిఁ గొలిపె. హర. 5. 53.

గీ. మేచకభుజంగనిభవేణిమీఁదగడచి, వ్రేలనిచ్చాలపిఱుఁదు విరాళిగొలిపె, నన్ను యమునానదీవేణినడుమఁ బాఱి, గావఁబడియొడి పులినయుగ్మంబు కరణి. వరాహ. 3. 117.

విరాళిమొగ్గ విశే. చెదరిపోయినది.

వ. చట్టంబుల నెగయు నాకాశబాణంబుల దురుసున నిచ్చవిచ్చలవిచ్చుమొగ్గ విరాళిమొగ్గగాఁ గంచుమించై చిందరవందరై. ప్రబంధ. 788.

విరావము సం. వి. అ. పుం. పెద్దధ్వని, అఱపు.

విరావి సం. విశే. (స్. జీ. స్.) 1. అఱచునది, బిగ్గరగా ధ్వనిచేయునది. 2. ఏడ్చునది, విలపించునది.

విరావిణి సం. వి. ఈ. స్త్రీ. 1. విలపించుట, ఏడ్చుట, బిగ్గఱగా ధ్వనిచేయుట. 2. చీఁపురుకట్ట.

విరి వి. (√ విరియు.) పుష్పము, పువ్వు.

గీ. తమ్మిపూచూలి ... దర్పకుఁడ, విరులు నీకాయుధములు గావించినాఁడు నైష 2 138.

చ. కనుఁగవఁ బిన్ననవ్వు దొలకన్మని నాథునిఁ గన్ను సన్న నివ్వినఁ దగ భోజనందనయుఁ జేకొని మౌనికి మ్రొక్కి యవ్విరిం దన నెఱి గొప్పునం జెరివివన్ ... పారి. 1. 55.

విశే. 1. వికసించినది.

క. శరదాగమమున .... కైరవాలఁ బండి కలమవనంబుల్, గరుసున నెలమిగఁ దామర, విరి పువ్వులతావి కెరఁగు విధమునఁ బొలిచెన్. కు. సం. 6. 776.

చ. దనుజవిరోధిమీఁద నొకతన్వి కరంబున లాజలెత్తి చేల్లిన నెఱివేణి యూనునఁబలె న్విరిపూవులఁ జెల్లెలోచనములు సమ్మదాశ్రువులఁ జెల్లె నలాటము ఘర్మబిందులన్, జేనుఁగవ సల్లె సంభ్రమవశ త్రుటితామలమౌక్తికాలులన్. (పారి. 3. 19.)

సీ....గీ...., విప్పుఁగన్నులు విరిగల్వవిరులుగాఁగ,.... దశా. 3 28.

2. వీడినది. (శ. ర.)

క... శిరస్థానము కాలుకడగాఁగఁ దా విరి తలలోన్.

క. నిద్దురవోవఁగఁ గనుఁగొని, యద్దిర కడునళుచియైన యది దిటి .... భా. రా. బాల. 482.

క. ... విరివేవలితోఁ బురఁబురఁబడి యేడ్చుచుండె భూభాగమునన్. దశకు 4. 69.

క. మదిఁ గొఱకొఱనిగుడఁగ వ, ప్పదిమొగముల జోదు ఱేనిపై నూఱుమ్మలుకుల్, చదలద్రువనేసి విరి వ్రాసిదము తెఱం గొందఁజేసి వ్రేల్మిడి నొంచెన్. (అ. రా. యు. 504.)

3. విడిచినది, వదలినది.

ఉ ... కానె మొగుల్ విరియొండ లత్తటిన్. ఆము. 4. 160.

గీ లీల నీప్రావృడాగమవేళయందు, నిండుజాబిల్లి పండువెన్నెలలు మింట, నెడనెడలఁ గాయ వది కంటివేకరంబు, మొగులు విరి యెండవలెఁ దాపమునఁ దెరల్చు. రామా. 6. 21.

4. విడిగానున్నది, ప్రత్యేకమైనది, చిల్లరయైనది

చ. పయిఁబయిఁబడుకొల్చు విరిపైఁడియు గట్టిదిమస్సు ఱాయి అప్పయు మఱి బటు కానిసలుఁ బైరముఁ బెయ్యలు చేలు చెట్లు లోనయిన సమస్తసంపదలు నన్న విభీర్ణకి వెచ్చపెట్టఁగా, ... కళా. 6. 85.

విరిం(రం)చనుఁడు సం. వి. అ. పుం. = విరించుఁడు.

విరించము సం. వి. అ. పుం. దినముయొక్క పదియవ భాగము.

విరిం(రం)చి సం. వి. అ. పుం. 1. బ్రహ్మ 2. శివుఁడు. 3. విష్ణువు.

విరిం(రం)చుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2 శివుఁడు. 3. విష్ణువు.

విరిఁబోఁడి వి. (విరి+బోఁడి.) పుష్పమువలె నొప్పిదమైన స్త్రీ.

సీ. విరిఁబోఁడి చీనిచక్కెరమోవి రుచులాన వలవదే నాలుకగలుగుఫలము. దశా. 2. 307.

క ... ఈ విరిఁబోఁడి జగంబులెల్ల విరివిగఁ బొగడన్. నీలా. 1. 87.

విరికటారపుజోదు వి. (విరి+కటారము+జోదు.) మన్మథుఁడు.

సీ. విరికటారపుజోదు వెఱపించె వెలఁది నీకుచ దుర్గముల హత్తుకొనఁగనిమ్ము ... కృ శకుం. 2. 133.

విరికిలించు స. క్రి. (√ విరి.) విరియఁజేయు, చాఁచు.

ద్వి. చంకలడచికొంచు శంకరుఁ బొగడుచును మర్కుచును గెర్లి చూచుచు జన్నిగొనుచు గంతులు వేయుచును మనికట్లు, వెడమరించుచు వ్రేళ్లు విరికిలించుచును...పండితా పర్వ. 371.పా

విరికొంతవేల్పు వి. (విరి+కొంతము+వేల్పు)పుష్పాయుధుఁడు, మన్మథుఁడు.

క. అంతట నొకనాఁ డింతులు, సంతసమునఁ గొల్వఁ బైఁడి జంగిడిపైఁ జేమంతుల మాడువు సీ విరి, కొంతపువేల్పవఁగ రాజు కొలువున్న యెడన్. యయా. 5. 45.

విరిగి వి. శ్లేష్మాతకము, శేలువు, ఒకజాతిచెట్టు.
రగడ. విరిగి పయింగడు విరిగిరి చావలు...యయా. 4. 25.
సీ. మఱ్ఱి విరిగి తొండ్లి మఱ్ఱి తూకిచ్చెడ పెద్ద విరిగి వక్కి గద్దనెల్లి,....హంస. 4. 11.
వ. రేలల జాలల నొద్దుల మద్దుల విరుగుల విరుగుల నెమ్మల జమ్మనేరేళ్ళ మారేళ్ళ ... పి. శకుం. 2. 14.

విరిగొమ్మ వి. (విరి+కొమ్మ) పూఁగొమ్మ
సీ...కొమ్మ యీ విరిగొమ్మఁ గమ్మతేనియ గ్రమ్మ నెమ్మెమీఱఁగదమ్మ తుమ్మెదలకు ... దశా. 3. 8.

విరిచెండు వి. (విరి+చెండు) పూలబంతి.
సీ. తళుకుబంగరుగిండ్లు తులకించు విరిచెండ్లు నడఁగించు పాలిండ్ల నమరుదాని. ఉ. రా. 2. 266.

విరితీవఁబోఁడి వి. (విరి+తీవ+పోఁడి) లతాంగి, పూవుఁదీగవలె మనోజ్ఞురాలగు స్త్రీ.
ఉ. ఆ విరితీవఁబోఁడి కృప కద్భుతమంది భవన్నియోగమే, లా వృథయౌ ఫలింపక బలాయ బలాయని ... వేం. పంచ. 4. 300.

విరితేనియ(నె) వి. (విరి+తేనియ) పూఁదేనె.
చ. హాళహాళినప్పు లిచ్చిన క్రియన్ విరితేనియ లాను తేఁటులున్, మలయుచు దాఁచఁబెట్టిన క్రమంబునఁ బండ్లుగ్రహించు చిల్కలున్...ఉ.రా. 6. 18.
సీ. సరసమాధవి సేర విరితేనెనెపముతోఁ జెమరించె సురపొన్న చెలియచూడు ఉ. రా. 1. 171.

విరితేనెమేపరి వి. (విరితేనె+మేపరి) మధుపము, తుమ్మెద.
క. విరితేనెమేపరులకున్, హరినీలఁపుసరుల కిరుల కజ్జాతిఱురుల్, గురులై... చం. రా. 3. 74.

విరిదట్టు విశే. (√ విరియు) ఎడఁబాటునొందినది, వియుక్తము.
క. విరసంబునఁ దము నిరువుర, విరిదట్టుగఁ జేసినట్టి విశ్వావసుఁడు... (వి. పు. 6. 106.)

విరిదలవాఁడు విశే. (విరి+తల+వాఁడు.) విడిపోయిన జుట్టు కలవాఁడు,
సీ. విరిదలవానిని విరథుని నాయుధంబిడిన వానిని కూరు లేయ రెందు. భార. కర్ణ. 3. 351.

విరిసీరు[1] వి. ఔ. (విరివి+నీరు) సమృద్ధమైన జలము.
సీ. ఏటేట విరిసీట నిరుగారునుం బండుఁ బ్రాసంగు వరిచేలఁ బసిఁడిచాయ. భీమ. 2. 54.

విరిసీరు[2] (విరి+నీరు) పన్నీరు.

విరిపిడియము వి. (విరివి+పిడి+అమ్మ) పెద్దబాకు.
క. కట్టినదట్టి కటీతటిఁ, బెట్టిన విరిపిడియ మెక్కువెట్టిన విల్లున్, మెట్టిన యొగవాళ్ళుంగను,పట్టిన పస మారుఁడపుడు పాంథుల వెదకెన్. రా. వి. 3. 16.

విరిపోటు వి. (విరి+పోటు) భేదము.
క. పేఁకెత్తిరిపులతో విరి,పోటగు సడుపాయ మొకటి పుట్టింపఁ దగున్ ... (కవిక. 2. 44)
సీ. వబోఁడి గావించెనే యింత విరిపోటు తల్లి నీకు పనిప త్తరుణితోడ... ప్రబోధ. 3. 3.

విరిపోటుసేయు అ. క్రి. (విరిపోటు+చేయు)
1. భేదముకల్గించు.
ద్వి. విడిపోవఁగఁ బల్కి విరిపోటుసేసి, జోడుఁ బాపుము దాన సురసమై జరుగు ... ద్వి. హరిశ్చ. పూ. 2447 పం.
2. పాడుచేయు, చెఱుచు.
సీ. వీటితమ్ముల విరిపోటు సేయకయున్న దోషాభిభూతుఁడై తొలఁగకున్న .... వరస. 5. 160.

విరిబ్ధము సం. వి. అ. పుం. 1. స్వరము, (షడ్జాది.) 2. ధ్వని. (విల్యమ్సు.)

విరియఁబడు అ. క్రి. (విరియన్+పడు, స్వార్థమున) విరియు, వీడిపోవు.
చ. కనుఁగవ మ్రాన్పడంగ నెఱిక ల్విరియం బడ బోరమోవ, నెండిన వదనంబులం దెఱచి నిక్కిన యఱ్ఱులు దల్లడించుటల్, గనఁబడ నూరుపుల్దళముగా నిగుడన్వడఁ గుంది యీ రెలుం, గునఁ దమవానిఁ బిల్చుచు శకుంతముల య్యేడ నిల్చె భ్రమాకులన్. (పారి. 4. 21.)
2. వ్యాపించు, క్రమ్ము.
సీ. కట్టిన చీనాంశుకంబుల పింఛెలు మొరయు మట్టెలఁమీఁద విరియఁబడఁగ ... వరాహ. 4. 133.

విరియఁబాఱు అ. క్రి. (విరియన్ + పాఱు, స్వార్థమున) 1. వికసించు.

మ ...విరియంబాఱిన గొజ్జెఁగలురియ మున్నిరైన య క్కమ్మనీరు... ఆము. 5. 121.

2. విచ్చు, విడిపోవు.

సీ. రాహుసీ కబరీభరంబుల చాడ్పున విపులాంధకారంబు విరియఁబాఱె. భా. రా. యు. 1431.

సీ. తిరముగా ముడువమి విరియఁబాఱెడు కొప్పుఁ దోడ్తోడ నొకకేలఁ దుఱుముకొనుచు. కళా. 8. 156.

3. వ్యాపించు, క్రమ్ము.

గీ. కాంత కబరీభరంబను కారుమొగులు, వితతముగ నంతకంతకు విరియఁబాఱె. కళా. 7. 166.

4. పగులు, భేదిల్లు.

చ. అలరు సురంటిగూండ్లమును పంతటఁబెట్టిన బొండుమల్లె మొగ్గలగమి గాలిఁ గుడ్లు తఱిగావున వే విరియంగఁబాఱఁగా ... చంద్రా. 2. 32.

విరియఁబోయు స. క్రి. (విరియన్ + పోయు.) (తలవెండ్రుకలు ముడివిప్పి) వ్రేలఁజేయు.

సీ. విరియఁబోసిన జటావిసరంబు కెంజాయ సాంధ్యరాగంబుపైఁ జౌకళింప. దశా. 3. 52.

విరియాట వి. (విరి + ఆట.) స్వేచ్ఛావిహారము.

ఉ. ... వగ్గొమ్మలఁ జెందు వారలు తగు ల్విరియాటలు నేరకుందురే. (వసు. 3. 138.)
(పువ్వులందలి యాట యని యర్థాంతరము)

విరియించు స. క్రి. (√ విరియు,) 1. వికసింపఁజేయు.

క. విరియించి తామరలలో, నరుణాంశులు సొచ్చి సుభగమగు సౌందర్యస్ఫురణము నొందఁగఁ దోఁచెం, దరణి యుదయశిఖరిమీఁద ధరణీనాథా. (భార. ద్రో. 5. 185.)

సీ. నవుదరాగస్థితి సంపెంగ విరియించి చంద్రాస్య యొత్తు పుష్పములుగోసె. పి. శకుం. 2. 138.

2. విప్పు, తెఱచు.

గీ. ఇందుబింబాస్య నారాక కెదురుచూచు, నయనములు వేయు విరియించి నాకభర్త... నైష. 4. 64.

3. చెదరఁగొట్టు, తొలఁగఁజేయు.

సీ. మూఁకల విరియించి వీఁక నాచార్యాది యోధుల నెల్లను నొక్కదెసకు, వెలచి... భార. ద్రో 2. 156.

లయవిభాతి. హరుల హరియించుచును గరుల విరియించుచును గిరుల ముఱియించుచును రురులఁ జూరిగొంచున్. ఉ. రా. 7. 87.

4. నశింపఁజేయు.

ద్వి. చీఁకటి విరియించు చిఱువవ్వు బసిఁడి, రేకులతో నెదురించు చెక్కిళ్లు. ద్వి. హరిశ్చ. ఉ. 318.

ద్వి. పౌరి భూతకోట్లను బుట్టింపఁ బెంప, విరియింప నొక్కడె వెరవైనవాఁడు. రం. రా. ఉ. 103. పే. 10. పం.

క. చరియింతువు త్రిభువనముల, మొరయింతువు మహతియందు మురరిపుచరితల్, విరియింతువు భవతిమిరము, వరియింతువు ముక్తికాంత వనజభవసుతా. రుక్మాం 1. 158.

విరియు అ. క్రి. (క. బిరియు. త. విరి.) 1. వికసించు.

సీ. నిండార విరిసిన పుండరిక శ్రేణి యామినీరమణిరేఖాళి గాఁగ. (నైష. 1, 86.)

క. .... చలికరువలిను, నొప్పలపమున విరియు పరువపుఁ, దొలుమొగడల వలపు దెలుపు తోటలలోనన్. పారి. 5 103.

క. రావణు నుద్యోగమునకు, దైవము ప్రతికూలమైనఁ దత్త్వనిధిధ్యానావేశ విరామంబై, యావనచరవిభుఁడు గన్నులరవిరియంగన్. నిర్వ. 7. 78.

2. పుష్పించు, పూచు.

మ. ... అతఁడున్ దోఁచిన నవ్వుడున్ విరిసెఁ బ్రాంతాంచన్న మేరుద్రువున్. ఆము. 5.128.

3. విడిపోవు.

క..... పొరిఁబోరిగ నయంబున ముడి, విరియ వలువ చెఱఁగు పట్టి వ్రేతల నీడ్చెన్. హరి. పూ. 5. 187.

చ. ఉరవడి నేగుచోట నొక యుగ్మలి యొల్లె చెఱంగు మేదినీశ్వరుని భుజావిభూషణము వజ్రములన్ దవులంగఁ జాఱినన్, విరిసెను నీవిబంధము ... నై. 3, 84.

ద్వి. సెరసిన యలకలనెఱులఁ జిక్కొదవి, విరిసిన జడలును విన్ననై మురువు,వాడిన మోములు ... (ద్వి హరిశ్చ పూ. 1128.)

4. విచ్చిపోవు, విశ్లథమగు.

వ. అంతట ధరణీచక్రం బమ్మహాసలిల మధ్యంబున మహోదకంబుల స్వల్పలోష్టపిండంబు విధంబున విరిసి చెడు. (సీతారా. 2. 158)

సీ. వీవి చెల్వము వార్త విన్న భయంబున వ్రీహిగర్భంబులు విరియకున్నె. కవిక. 6. 154.

గీ. విరహకాలంబు మరుబాణవితతిఁ గొన్నఁ, గంటులన్నియుఁ బ్రియుఁగూడి కైపుమిగిలి, పెనఁగు నెడనెట్టవిరిసె వావనిత మేనఁ, గలయ నవనఖదంతవిక్షతము లడరె. కు. సం. 8. 178.

ద్వి. వెస వార్ధిలో నోడ విరియు చందమున ద్వి. భార. విరా. 4. 70.

5. చెదరు.

చ. మురదనుజుఁడు పౌరవసమూహమునుంగని రాజరాజుపై, శరనికరంబు పుచ్చి తనచక్కిన యొక్కిన యక్షుగుహ్యకుల్, విరియఁగ ఖడ్గపాశముల వ్రేసిన వచ్చిన త్రోవ పట్టిరి ... ఉ. హరి. 1. 40.

క. పురికొనుచుం దెరలుచునో, హరి సాహరి నొక్కచోట నలవడునొకచో, విరియు నొకచోటఁ దిరుగుం, దిరుగక యొకచోట రెండు దెఱఁగుల నొచ్చున్. భార. భీష్మ. 2. 178.

6. తొలఁగు.

వ. అవిద్యావరణంబు విరిసినం దోఁచు పరమాత్ముని ప్రకారంబున ... నైష. 4. 2.

సీ. వీడెంపు బలుకెంపు విరిసి వెన్నెల గాయ పరిగించ నొకటఁ బల్వరునఁ దోమ. ఆము. 1. 60.

సీ. పై మొగుల్ విరిసిన బాలేందుకళరీతిఁ బులుకడిగిన రత్నకళికలీల. పరమ. 2. 28.

చ. వరవరవాసవుం డడిగినన్ గురుఁ డిట్లనిచెప్పె బుద్ధితోఁ, బొరయని పాతకంబులు నబుద్ధికపుణ్యముల న్నశించు నం,బరమునఁ బట్టినట్టిమల పంకము గారములోన వద్దఁగా, విరిసిన యట్లు నమ్ముమిది వేదము సెప్పిన నేనుఁ జెప్పితిన్, భార. శాం. 3. 364.

క. అజితాత్ముఁడైన యాతని, విజయంబును సిరియు విరియు వేగంబ శర,త్ప్రజనితజలధరములు గడు, నిజములగునె యంబరమున నిముసంబైనన్. నృసిం. 2. 140.

మ. కురిసె న్వానలు సస్యవృద్ధి గలిగెం గొల్చెక్కుడై యమ్మెనె,వ్వరు రోగంబులచేత జావరు మృగవ్యాళాది దుర్దోషముల్, విరిసెన్ సాధుమతంబులెల్ల నడచెన్విఖ్యాత సౌఖ్యంబుతో, ధర శోభిల్లె శమంతకాఖ్యమణిరత్న స్థైర్యసంపత్తిచేన్. వి. పు. 6. 325.

7. రాలిపోవు.

గీ. మధువుఁ గాంతల పుక్కిటిమధువుఁ జేళ్ల, యూర్ష్యఁ బసనూపఁ బొగడపై నెలయదాన, విరిసెఁ దొల్లిటిదళములు ... ఆము. 5. 180.

8. వివశమగు.

క. .... బం,గారముఁబోలెడు కొడుకున, కేరూపున నైనఁ బాపు మీ సంకటమున్.

మ. అనినం దల్లడమంది మేను విరియన్ హాయంచు గోపాలభా,మిని ... హరి. పూ. 5. 246.

9. అదృశ్యమగు, అడఁగు.

క. కుముదములఁ దారు నొక్కటఁ, బ్రమదంబున నుండి వానివదవి దొలఁగినన్, దమకున్నిలువఁగఁదగదను, క్రమమునఁ జనునట్లు తారకంబులు విరిసెన్. భార. ఉద్యో. 2. 108.

గీ. ప్రకటదౌహృదకుంభసంభవవిభూతి, యౌవనారంభఘనవిలాసార్ణవంబు, నింకఁ జేసినచోఁ దిరోహితములైన, తత్తరంగంబులన నింతితఱులువిరిసె. విప్ర. 1. 72.

చ. ... చిట్టుముల్, గరమొదవెన్ వళుల్ విరిసెఁ గన్నుల నోలముదోఁచె .... పరను. 2. 170.

10. భగ్నమగు, విరుగు.

గీ నేమి విరిసిన శతన వన్నెల నెలవు, నేమిశంబయ్యె నదియ తా నైమిశంబు ... కాశీ. 1. 77.

11. వ్యాపించు.

ఆ. అంత నుదయశైలమను నశోకద్రుమ, సమితియందుఁ గాంతి చారుభంగి, నెఱయవిరిసి తొలుత నెగసిన యుజ్జ్వల, స్తబకమనఁగఁ బద్మసఖుఁడు పొడిచె. భార. ఉద్యో. 2. 113.

ద్వి. కండ క్రొవ్వునఁగాల కౌశికుమీఁద, మందు కోపము చంద్రమతిమీఁద విరిసి, పాడిఁజెప్పఁగ నిన్నుఁ బనివడి యిచటి; కేడముక్కఁడి తెచ్చె.... ద్వి. హరిశ్చ. ఉ. 1188.

వెల్లివిరియు—వెల్లి = ప్రవాహముగా, విరియు = చెదరు—ప్రవహించు.

క. కెంటను ... మదీయ మూర్ధము, వెంటంగా నభ్రగంగ వెల్లివిరియుటన్. హర. 4. 57.

12. పొంగు.

క. మినుమినుకు మినుకుమనియెన్, జెనుమినుకుల బరణి ధరణి బిట్టూటాడెన్, వననిధులు విరిసెఁ గురిసెన్, గనగనగనమనుచు నిప్పుకలు గుప్పలు గన్. (పాండు. 5.188.)

స. క్రి. విడుచు.

గీ. కార్య మొక్కఁడు గనిన మాత్సర్యమున నొ,కండుగాదని ఖండించుఁ గన్నెఱింగి, యిరువురను గాదనక కొల్వువిరిసె మీఁద, నల్లవాఁ డెన్నినది సేయవగు శుభంబు. ఆము. 4.227.

వ. సర్వసన్నాహంబులు సమకట్టుమని పనిచి కొలువు విరిసి చనియె. భార. ఉద్యో. 4. 210.

క. జనపతి మునిపతిఁ బూజా,వినుతి నతిక్రియలఁ బల్లవిలఁ జేసి ప్రియం,బున వీడుకొలిపి తాను, జనియెఁ గొలువు విరిసి రత్నసదనంబునకున్. వేం. పంచ. 4. 108.

జూ. విక్కవిరియు, విరఁబడు, విరవాయు, విరాకుల విత్తు, విరి, విరిఁబోఁడి, విరికటారపు జోడు, విరికిలించు, విరికొంతవేల్పు, విరిగొమ్మ, విరిచెండు, విరితీవఁబోఁడి, విరితేనియ, విరితేనెమేపరి, విరిదట్టు, విరిదలవాఁడు, విరినీరు, విరిపిడియము, విరిపోటు, విరిపోటుసేయు, విరియఁబడు, విరియఁబాఱు, విరియఁబోము, విరియాట, విరియించు, విరివి, విరివింటదంట, విరివింటదొర, విరివింటివాఁడు, విరివిడి, విరివిలుకాఁడు, విరివిల్తుఁడు, విరివోఁడి, విరిసరి, విరులెత్తు.

విరివి = విఱివి వి. (√ విరియు) 1. ఆధిక్యము.

రగడ. వెలయు కురువింద పూవిరులును మురువుచు రాఘ. 2. 6.

ఉ. కావిరి యంతటం గలయఁగా విరివిన్ గనుపెట్టె సర్వశై,లావళి ఘూర్ణిలెన్ ... షరమ. 77.

క. ఒక్కని విరివికిని దొరల్, పెక్కండ్రే నొక్కనొకని వెంబడి...(ఆము. 4. 214.)

సీ. విలసిల్లు త్రివళుల విరివితోఁగూడంగ విరివి నెమ్మనముల విస్తరిల్ల. (విక్ర. 1. 166.)

3. వెడలుపు.

గీ. నాగ...యిన్నూరు యోజ,నముల నిడుపున శతయోజనముల విరివి, ఫలితఖర్జూర గోస్తనీ లలితమగుచు. వరాహ. 10. 136.

విశే. 1. విస్తృతము, విశాలము.

గీ ... ఇంక నొండొక విరివియానెడ వసింపఁ, జేయుమెందైన... దశా. 1. 141.

2. అధికము.

మ తరుణా... శరధింగవ్వలి జోగులన్ విరివిగా సామాన్లఁ దెప్పించు నే,ర్పరి...హర. 1. 27.

క అరచేతి... ఈ,విరిఁబోఁడి జగంబులెల్ల విరివిగఁ బొగడన్. నీలా 1. 87.

విరివింటిదంట వి. (విరి+విల్లు+దంట.) మన్మథుఁడు, పుష్పధన్వి.

చ. అల విరివింటిదంట తదిలాధిపమోహము నెమ్మనంబునన్, గలవలమానభేదిమణికైశికఁ గెందలిరాకుముల్కులన్, గలవల మాన మానెచ్చ నలుకన్నవసంగరముద్రనిల్చి మం,గలవలమానమీన తిలకధ్వజశోభి మరుద్రథంబునన్. చంద్రికా. 4. 15.

విరివింటిదొర వి. (విరి+విల్లు+దొర) మన్మథుఁడు, పుష్పధన్వి.

క. పోల్పఁ దొలి మినుకు దెఱఁగున, వేల్పించిన పిదప రాచవిరివింటిదొరన్, వేల్పులకున్ మ్రొక్కించిరి... యయా. 4. 113.

విరివింటివాఁడు విశే. (విరి+విల్లు+వాఁడు) పుష్పధన్వి, మన్మథుఁడు.

క. విరివింటివాఁడపుగదా, శరణాగతులైన పాంథజనులను రక్షిం,తురు గా కిటులను పేక్షిం,తురె పైకముగూడఁబెట్టఁ దొడఁగుచు మదనా. విజ. వి. 8. 43.

(గొప్పయింటివాఁడు అని అర్థాంతరము.)

విరివిడి వి. (విరిసి+ఇడి, స్వార్థమున) విస్తృతి.

విశే. విస్తృతము. (శ. ర., శ్రీ.)

విరివిలుకాఁడు వి. (విరి+విలు+కాఁడు.) మన్మథుఁడు.

చ. తిరుగుచుఁ జాల్పులైన మగతేఁటులు మీఱెడు ఱేఁడ చూచితే, విరివిలుకాఁడొవర్పు నలవేలిమి మంటలపైఁబొగ ల్వలెన్. యయా. 5. 54.

విరివిల్తుఁడు వి.(విరి+విల్లు.) పుష్పధన్వి, మన్మథుఁడు.

సీ. విరివిల్తు వతనిదేవేరిఁ గస్తురిఁ దమ్మి రేకుపై వ్రాసి గుఱించి నిలిపి. (యయా. 4. 28)

ఉ. ... నన్ విరివిల్తుఁ డమ్ములన్, గ్రుచ్చి జయించె ... సమీర. 3. 243.

విరిపొడి వి. (విరి+పొడి.) పుప్పొడి, పరాగము.

ద్వి. అరుదెంచి పూఁదేనియలకాల్వఁ బాటి, విరివొడి నెత్తంబు వెడచాయ వెలి ద్వి. పరమ. 4. 277.

విరిసరి (విరి+సరి.) పుష్పమాలిక.

చ. విరిసరి వేనలిన్ గళభువిన్ మణివల్లరి యంఘ్రి వ్రజపున్, సరిపణి వాఁద్రిలోకి యనుచానకుఁ డానొక నీటువెట్టు నం,బరతటినీ వతంస మిది పావకమూర్తి గతిం బ్రదీపరి,స్ఫురణముఁ బూనుకొన్న విధమున్ వివరించెద నీకు రాఘవా. (చం. రా. 3. 8.)

విరుగ్ణము నం. విణ (అ. ఆ. అ.) 1. మిగుల విఱుగఁ గొట్టఁబడినది, పగులఁగొట్టఁబడినది. 2. వశింపఁ జేయఁబడినది. 3. వంగినది. 4. మొద్దువాఱినది, కుంఠితము.

విరుతము నం. విణ. (అ. ఆ. అ.) 1. అఱచునది, బిగ్గఅగా ధ్వనిచేయునది. 2. మాఱుమ్రోయునది, ప్రతిధ్వని చేయుచున్నది.

వి. అ. న. 1. అఱపు, కేక, బొబ్బరింత. 2. ధ్వని, పెద్దధ్వని 3. పక్షికూజితము, తుమ్మెదల ఝుంకారము.

విరుదితము నం. వి. అ. న. 1. పెద్దయఱపు. 2. ఏడ్పు.

విరుద్ధధీ నం. విణ. (ఈ.) దుష్టబుద్ధిగలవాఁడు, దుష్టుఁడు.

వి. ఈ. స్త్రీ. చెడుబుద్ధి, విపరీతబుద్ధి.

విరుద్ధపడు వి. అ. క్రి. (విరుద్ధము+పడు.) విరోధపడు, కలహించు.

వ. బద్ధాంజలియై శుద్ధబుద్ధస్వరూపిణివగు నీతో విరుద్ధపడు దురాత్ములకుఁ దగినయట్లయ్యె. ప్రబోధ. 4. 58.

విరుద్ధపఱచు వి. న. క్రి. (√ విరుద్ధపడు.) విరోధింపఁజేయు.

వ. వేదమార్గోపనిషత్తులతోడ శ్రద్ధను విరుద్ధపఱచి ... ప్రబోధ. 3. 2.

విరుద్ధమతికృత్తు నం. వి. త్. పుం. విపరీతార్థము స్ఫురింపఁజేయుట యనెడి ఒకానొక కవితా దోషము.

విరుద్ధము నం. విణ. (అ. ఆ. అ.) 1. ఆటంకపఱుపఁబడినది, అడ్డుపెట్టఁబడినది 2. మూయఁబడినది. 3. ముట్టడింపఁబడినది. 4. భిన్నమైనది, పరస్పరము విరోధముగలది. 5. వ్యతిరేకమైనది, వ్యతిరేక గుణముగలది. 6. (తర్క) విరుద్ధభావమును రుజువుచేయు హేతువు, (తర్క) ఒకానొక హేత్వాభావము. 7. పగగలది. 8. ప్రతికూలమైనది. 9. (ఆహారము) నిషేధింపఁబడినది. 10. అనర్హము, కూడనిది. 11. పైకిఁద్రోయఁబడినది. 12. సందేహాస్పదమైనది, సందిగ్ధమైనది.

వి. అ. న. 1. వ్యతిరేకము, విరోధము. 2. అనిష్టము, అసమ్మతి, పొసఁగమి.

విరులెత్తు అ. క్రి. (విరులు+ఎత్తు.) పుష్పించు.

చ. తరుణుల కౌఁగిటన్నమచు తమ్ము వృథా విరులెత్తఁజేసె మోపరులుగఁ జైత్రుఁడంచు.... ఆము. 5. 126.

విరూక్షణము నం. వి. అ. న. 1. మోటుగాఁజేయుట, మొద్దుగాఁజేయుట. 2. విరేచనములు కట్టించుట. 3 నింద, దూఱు. 4. శాపము, తిట్టు.

విరూఢము నం. విణ. (అ. ఆ. అ.) 1. అంకురించినది, మొలకలెత్తినది. 2. బయలుదేఱినది, పుట్టినది. 3. మొగ్గతొడిగినది, వికసించినది 4. ఎక్కినది, ఆరోహించినది.

విరూపకము నం. విణ. (అ. ఆ. అ.) 1. విరుద్ధమగు రూపము గలది. 2. భయంకరమైనది.

వి. ఆ. పుం. మాఱుపేరు.

విరూపకరణము నం. వి. అ. న. 1. కురూపినిఁ జేయుట. 2. హానికలిగించుట, అపాయముచేయుట.

విరూపము సం. విశ. (అ. ఆ., ఈ. అ.) 1. అంగ వికారముగలది, వికృతమైన రూపముగలది 2. స్వభావవిరుద్ధమైనది. 3. బహురూపము, పలు రూపములు గలది.

వి. అ. న. 1. కురూపము, అంగవికారము. 2. బహువిధరూపము, విభిన్నస్వభావము

విరూపాక్షుఁడు సం. విశ (అ. ఈ. అ.) వికారముగల కన్నులుగలవాఁడు, సరిగాలేని కన్నులుగలవాఁడు.

వి. అ. పుం. శివుఁడు, విషమనేత్రుఁడు.

విరూపి సం. విశ. (న్. జీ. న్.) కురూపము గల వాఁడు, అంగవికారముగలవాఁడు.

వి. న్. పుం. అడవిపిల్లి.

విరేకము సం. వి. అ. పుం. 1. బేది, మలముపోవుట, పాసనము. 2. బేదిమందు, విరేచనములుకలిగించు మందు.

విరేచనము సం. వి. అ. న. = విరేకము.

విరేచితము సం. విశ. (అ. ఆ అ.) విరేచనమైనది, మలముపోయినది.

విరేఫము సం. వి. అ. పుం. 1. ప్రవాహము, నది. 2. మదము (వాచ.).

విశ. (అ. ఆ. అ.) రేఫమను వర్ణములేనిది.

విరోకము సం. వి. అ. పుం., న. రంధ్రము, కన్నము. పుం. కిరణము.

విరోచనసుతుఁడు సం. వి. అ. పుం. బలిచక్రవర్తి.

విరోచనుఁడు సం. వి. అ. పుం 1. సూర్యుఁడు. 2. చంద్రుఁడు. 3 అగ్ని. 4. ఒకానొక రాక్షసుఁడు, బలిచక్రవర్తితండ్రి, ప్రహ్లాదుని కొడుకు.

విరోధకారి సం. విశ. (న్. జీ. న్.) కలహములు కల్పించువాఁడు, పగకల్గించువాఁడు; కల్గించునది.

విరోధకృత్తు సం. విశ. (త్.) = విరోధకారి.

వి. త్. పుం. 1, శత్రువు 2. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

విరోధనము సం. వి. అ. న. 1. వైరము, విరోధము. 2. ఆటంకము, అడ్డగింత, నిరోధము. 3. ముట్టడి. 4. ప్రతిరోధము, ఎదిరించుట. 5. పొసఁగమి, పరస్పర విరోధము.

విరోధము సం. వి. అ. పుం 1. శత్రుత్వము, వైరము, పగ. 2. ఆటంకము, అడ్డు, నిరోధము. 3. ముట్టడి. 4. ఆఁపుట, నిలుపుట. 5. పొసఁగమి, పూర్వోత్తరములు సరిపడకుండుట. 6. వ్యత్యాసము, భేదము. 7. కలహము. 8. దుఃఖము, కష్టము. 9 (అలం) ఒకయలంకారము, విరోధాభాసాలంకారము (పూర్వోత్తరములకు వైరమున్నట్లు భాసించుట).

విరోధి సం. విశ. (న్. నీ. న్.) 1. ఎదిరించువాఁడు ప్రతిఘటించువాఁడు 2. ముట్టడించువాఁడు. 3. వ్యతిరేకభావము గలవాఁడు, విరుద్ధుఁడు. 4. పగగలవాఁడు, శత్రుత్వము గలవాఁడు. 5. కలహశీలుఁడు, పోట్లాడువాఁడు.

వి. న్. పుం 1. శత్రువు, పగవాఁడు. 2. ప్రభవాది సంవత్సరములలో నొకటి.

విరోధించు సం. స. క్రి. ద్వేషించు, పగఁగొను.

మ. హరి...మును మీయయ్యన్ విరోధించి యొక్కరుఁడు గ్రాసి వధింప ... ఉ. రా. 3. 117.

విరోధోక్తి సం. వి. ఇ. స్త్రీ. విరుద్ధముగాఁ జెప్పెడి మాట, విరుద్ధ వాక్యము, విప్రలాపము.

విరోప(హ)ణము సం. వి. అ న. 1. (వ్రణము.) పుండుమాన్పుట. 2. మొక్కలు నాఁటుట, (పాతిపెట్టుట)

విరోహము సం. వి. అ. పుం. పెరుఁగుట, మొలకయెత్తుట.

విర్గు = **విఱుగు** అ క్రి. తునియు, భగ్నమగు.

ద్వి. ఏను వినోదమై యొక్కెడ తివియఁబూనినఁ జాపమప్పుడు విర్గెఁగాక. రం. రా. బాల. 78. పా. (శ. ర. పా.).

విర్చు = **విఱుచు** స. క్రి. విఱుగఁజేయు, ముక్కలు చేయు.

శా. అట్టె...మంచి వల్లచెఱకుల్ భారంబుగావిర్చి వేఁకట్టె నోమ్మపు ... హర. 2. 8.

చ .. పెళ్ళన దరుశాఖవిర్చి కపి యచ్చటిచేరువఁ జల్వలోదకంబునఁ బడవైచెనంత వెఱపుట్ట ఖగాంగన గూయుచుండగన్. కేయూర. 3. 180.

విఱవిఱకపోవు అ క్రి. తాపమునొందు.

క. ఆపాతాళగభీరజలాపూర్ణమహాప్రవాహమై నను గూపారాపరిమిత నరమైనం, జాపము విఱవిఱకపోవఁ జొచ్చెం దనువుల్. వేం. పంచ. 3. 65,

విఱవీఁగు=విఱ్ఱవీఁగు అ. క్రి. గర్వపడు.

క. వింటికి సరిబోము కౌనల,వింటికి సరిదొరక వెంత విఱవీఁగిన నె,వ్వంటికి వలపంటికి నల,వంటికి వల సాటి గుబ్బపాలిండ్లసిరుల్. అచలా. 2. 40.

విఱిగి వి. స్ఫోటభూమి.

ఆ. విఱిగి నాఁగ స్ఫోటపృథివికి సంజ్ఞ యౌ ... ఆం. భా. 2. 4.

విఱిచికట్టు స. క్రి. (విఱిచి+కట్టు) (రెక్కలు) వెనుకకుఁద్రిప్పికట్టు.

ఉ. పట్టుఁడు పొఱుఁడంచు నరపాలుని భృత్యులు సందడించుచున్, గట్టిగ నాతనిన్ విఱిచికట్టిరి తన్నిలయంబు ముట్టుకో,లట్టిరి ... సారంగ. 3. 168.

సీ. తలనొప్పియనరాదు ధరలోన నెవ్వారు విఱిచి కట్టించు నశ్వముల నొకట ... దశా. 4. 117.

సీ. పెనిమిటిగలదాన వని కాటుక ధరింప వేడు కలాయని విఱిచికట్టు. శుక. 2. 115.

గీ. బహుభూషణధురీణ బాహువల్లరులకా కఱకు ముప్పిరిత్రాళ్ళ విఱిచికట్లు ... సారంగ. 3. 87.

ద్వి. కటకటా గోలవుగదర నాయన్న, మటు మాయచిత్రాంగిమాటలే నీకు, విఱిచి కట్టారెఁ బృథ్వీపతి నిన్ను, నఱుకంగ సెలవీయ నాలు కెట్లాడె ... ద్వి. శ. సా. 2. 58. పా. 17. పం.

విఱివి=విరివి వి. విస్తృతి.

చ. తరుచయి నీలనీరదవితానముపై వయిగప్పి యెంతయున్, విఱివిగ నేలయున్ దిశలు నింగియు నిండఁగ బర్వి ... మార్క. 2. 165.

విశే. విస్తృతము.

ద్వి. తెఱనోరు కరిమేను దీర్ఘజిహ్వయును, విఱి వైనరూపును విషమదృష్టియును .... రం. రా. అర. 157. పా. 28. పం.

సీ. బలుతల్పువగు నురస్థ్సలముపై విఱివియౌతమి విల్పి యేమేమొ తలఁచి తలఁచి ... ఉ. రా. 6. 154.

విఱుగఁబడు అ. క్రి. (√ విరుగు.) 1. పాఱిపోవు, పలాయనమగు.

వ. ఇట్లు వెడలి చెట్లువిండ్లు వంచుకొని ముంచుకొను నన్నల్లప్రళయం జూచి హల్లకల్లోలంబై విఱుగఁబడు నెడ ... అము. 6. 76.

2. గర్వించు. (శ.ర.)

విఱుగఁబాటు వి. (√ విరుగఁబడు) 1. గర్వించుట. (శ. ర.) 2. ఓడుట.

గీ. విఱుగఁబాటుల వీఁపున వెడలుగొఱక,ఱు ... కవిక. 2. (శ. ర.)

విఱుగడ వి. (√ విఱుగు) 1. విరామము.

వ. సాంసారికబంధంబులం దగులువడి మానవులు విఱుగడలేకున్నవారు భా. రా. యు. 2385.

2. విమోచనము.

వ. హనుమంతు ప్రసాదంబున భవత్కర్ణ పాశం బులు విఱుగడయ్యె రమ్మని ... మై. 3. 131.

విఱుగు అ. క్రి. రూ విర్గు 1. తునియు, ముక్కలగు.

క. నెఱిగలుగు వాఁడునాఁటికి, ... చిఱుఁదొడలు నడుము నట్టును, విఱుగకతక్కదని గిరిజ వెఱచుచు నడచున్. కు. సం. 8. 7.

క. అఱువుడు గావిమునుంగును, విఱిగిన దండంబుఁ దునిసి ప్రేలెడుగోఁచిన్, బఱియయిన కమండలమును, చుఱచుఱయై వేఁడికెఱఁగు చూపుల తోడన్ ఉ. హరి. 4. 78.

సీ. సవ్యాపసవ్యముల్ శరములేయుటమాని వెఱఁ కులు విఱుగంగ నిలుగువారు. వరాహ. 11. 126.

2. విరక్తమగు, ఆసక్తి లేకుండు.

రగడ. మందగమన చొరకు చొరకు మావిమావి మోకలెల్ల, నిందువదన మనసువిఱిగె నీడ నీడ నిలువవొల్ల. వరాహ. 3. 82.

క. అని యిటు లతఁడాకామిని,యను వాక్యము లెల్ల వేఱెయర్థముగా నే,ర్చున విఱిచి మాట లాడిన, మనసేమియు విఱుగకపుడు మదవతి కణఁకన్. సారంగ. 2. 81.

3. భయపడు.

గీ. పాండుసుతులు శిఖండియుఁ బండశక్తి, మొఱయ నొక్కటఁ బైఁబడ్డ వెఱచి తాత, విడచినా పుత్రులందఱు విఱిగి యడవిఁ గలిసి రొకో యాతనికిఁ బడవలసె నకట. భార, భీష్మ. 1. 58.

ఆ. ఇట్లు ... క్రీడిసెలంగి దేవదత్తమొత్తుటయును దత్సైన్యములు సెడంగ, విఱిగి పాఱి భీష్మునుఱువు సొచ్చె. (భార. విరా. 5. 66.)

4. ఓడు, పరాజితుండగు.

క. విఱిగి ళవత్సుతనివహం, బఱిముఱిఁ గనుకనిఁ జనంగ ... భార. భీష్మ. 2. 380.

క. విఱిగి నిశాటులు రావణు, మఱువున కేతేరఁ జూచి మనమున కోపం, బెఱుకపడ ... భా. రా. యుద్ధ. 1. 508.

క. అనినఁ జతుర్వదనుం డిట్లను రమ్మా పంచవదన యనృతంబులు ప.ల్కుకనె బ్రహ్మనన్నెఱుంగవె, వినుమిది కొంకైన నీకు విఱిగిన వాఁడన్. భోజరా. 5. 332.

5. పలాయితుండగు, పాఱు.

క. మొగమోడఁడితఁడు కౌరవజగతీశుఁడు విఱిగినపుడు జవమున వెనుకం, దగిలి యిది జూడ మాడఁగ, నగు నెడగా దఱుమవలయుననియె నతనితోన్. భార. విరా. 5. 338.

సీ. లోకభీకరులమై నాకంబునకు దాడివెడలి యింద్రాదుల విఱుగఁదోలి .... వరాహ. 4. 52.

6. అడఁగు, నశించు.

సీ. ముంచి చీకటులు కల్పించు నీడలుపోవ, పద్మాకరంబుల పాఁచివిఱుఁగ ... కువల. 3. 10.

నిర్మలమగు = ఇండుపకాయచేత నీళ్ళు విఱుగును.

మనసువిఱుగు = వికృతినొందు, నిర్వేదమునొందు.

క. కూరిమి విఱిగిన సతిపై, నేరమి దోఁచుగతి విషయనిస్పృహమతియై, కోరికలుడిగినవానికి నూరక విశ్వంబుమీఁద నొల్లమిపుట్టున్. కవి 5. 151.

క. అని యాశ విఱుగనాడిన, విని యందఱు జనిరి ... వాల్మీకి. 2. 138.

7. పడు.

ఆ. ఒడలుపెంచు లంజె యుబ్బుఁబునసైన వేగ విటునిమీఁద విఱిగెనేని, పక్కదికొక్కుమీఁద బండికల్ పడునట్లు, విశ్వ ... వేమ. 2. 101.

8. (ఋణము) తీఱు.

ఉ. అత్తఱిఁ బోతునెద్దుఁ గనకాంచితదివ్య విమానమిక్క పూఁగుత్తులు దేవతల్ గురిసికొంచు నుతింప వియత్తలంబునన్, హత్తి విచార మేమిటికి నత్తువు మాకది శూద్రనీవు నే, మత్తుము వానికిన్ విఱిగె నప్పుదివంబున కేగుదెమ్మనన్. శేష. 3. 231.

వాడుకలోని ప్రయోగవిశేషములు.

ఉదా: పాలువిఱిగెను, నెత్తురువిఱిగెను, మందువలన విషము విరిగెను

వి 1. ఓటమి, పరాజయము.

గీ. నను జయించితివేలయ్య మనుకుమారఁ, విఱుగెఱుఁగ జగంబెల్ల నెఱుఁగు నన్ను, నెవ్వరేమేమిగారు నా యేటుదాఁకి, యమ్మ నీ బుద్ధి కెదురెక్కదయ్యెఁగాక. కకు 1. 182.

2. ముక్కలగుట, భగ్నమగుట.

సీ. కలనైన విఱుగెఱుంగని పోటు పరిక రాచూరు కత్తులమాటు జొచ్చెఁ గొన్ని ... వే. పంచ. 4. 238.

జ: విఱిచికట్టు, విఱుగఁబడు, విఱుగఁగొట్టు, విఱుగడ, విఱుగుడు, విఱుచు, విఱుపు.

విఱుగుడు వి. (విఱుగు.) పాకముచెడినవస్తువు.

ఉదా: పాలవిఱుగుడు. మొ. (శ. ర., వా.)

విశే. విఱుపైనది, విఱుచునది.

ఉదా: పాషాణములకెల్లఁ బైఁడిప్రత్తి విఱుగుడు.

విరుచు స. క్రి. (√ విఱుగు.) 1. విఱుగఁజేయు, త్రుంచు, భగ్నముచేయు.

ఆ. లావు...కోలెమ్ము బ్రల్లన, విఱిచి నడుము ద్రుంచి పీచివైచె. (భార. ఆది. 6. 215.)

క. విఱుతునో మ్రింగుదునో తల, దఱుగుదునో యేను జ్వరుఁడ .... (ఉ హరి. 8. 108.)

సీ. విఱుపుకంఠాస్థుల నుఱికి చివ్వంగుల మొత్తి మోదరలాడు మత్తకరుల ... పి. శకుం. 2. 12.

2. (గాత్ర) వినామముచేయు.

సీ. కడువికారంబుగా నొడలెల్ల విఱుచుచు మలఁగి రిత్తకురిత్త సెలఁగి నవ్వు .... భార. విరా. 2. 250.

3. (నిరసించునపుడు పెదవి) మఱుచు.

సీ. వెల యొప్ప కవలఁబోవిఱుచుమోవియుఁ గోపమొదవెడు చూపు మోమోటఁద్రిప్ప...., ఆము. 2. 22,

తే.... అధరబింబంబు విఱిచి సం,ధ్యాగమ మని ... నైష. 6. 137,

4. చంపు.

క. అని గంగడోలు బిగియఁగ, దన మెడ యెత్తుకొని కపిలదగ్గఱఁ జను దెం,చినఁ జూచి పుండరీకము, వెనువెనుక కెపోవుఁగాని విఱువదు దానిన్. భోజరా. 6. 70.

సీ. వడపి రాళ్వయుజంబునను వ్రతంబులు బ్రహ్మ. చారుల విఱిచి భక్షణము చేసి .... జై. భా. 5. 130.

5. ఓడించు.

గీ. జెట్టితండంబులతోడఁ జేపట్టి హొంత,కారి విఱిచినయట్టు లగ్గలిక విఱుతు, లాఁగు వేగంబు మెఱసి బలంబు నెఱపి, మల్లుతనమున మెప్పింతు మనుజవిభుని. భార. విరా. 1. 81.

6. (చేతులు వెనుకకు) త్రిప్పు.

గీ. అనిన...ఆ బహుశ్రుతుండు, వెఱచి వేగమ గురుఁబట్టి విఱిచికట్టి ... (విక్ర. 3. 64.)

7. పదచ్ఛేదము చేయు.

క. అని యిటు లతఁడా కామిని,యను వాక్యము లెల్ల వేఱెయర్థముగా నేర్పున విఱిచి మాటలాడిన, మన సేమియు విఱుగకవుడు మదవతి కణఁకన్. సారంగ. 2. 81.

7. వివరించు, స్పష్టపఱుచు.

ద్వి. అదివిని చెలికత్తె లామాయ కనిరి, యెదిరించి పైకొన్న యీ కల మంచి,విధమంచు నక్కల విఱిచిరి చెలులు, విధుముఖ యామాట వినమి నచ్చెలులు, వినవమ్మ కల నీకు విఱిచి చెప్పెదము. ప్రభులింగ. 2. 34. పా. 15. పం.

9. ఒక వస్తువునుండి వేరొకవస్తువును విభాగించు.

క. ... పాల్, హంస విఱువ నీ ర్విఱిచెను. అము. 4. 178.

విఱుపు వి. (√ విఱుచు) విఱుచుట, భంగము.

సీ. కలికి మాటలు కిలకిలనవ్వు లోరచూపులు మోవి విఱుపులు గులుకునడలు ... శుక. 2. 433.

విణ. విఱుగుడు.

ఉదా: దానికిది విఱుపు.

విఱ్ఱనవీఁగు = విఱ్ఱవీఁగు అ. క్రి. మిక్కిలి అతిశయించు,

చ. ఘనుఁడొకయోగితుల్యుఁ డనఁగా ధరణీ స్థలియందు నేరికిన్, వినఁ గవరాని రూపమున విఱ్ఱనవీఁగి తపంబు సేయఁగా, వనరుహమిత్ర చంద్రనగ వర్గసముద్రవదీనదక్షమా, జనతతియున్ జలించెనని చారులు చెప్పిన మాట వింటరే చిత్రభా. 2. 52.

విఱ్ఱవీఁగు = విఱ్ఱనవీఁగు (వీఁగు+వీఁగు.) అ. క్రి.

1. మిక్కిలినిక్కు, మిక్కిలి గర్వించు.

చ. గురుని యుపేక్షఁ జేసి తవకున్ సమరోద్ధతి నెల్ల దాని నీ,వెంవిఁడి గానలేఁడు తన వీరము కాఁగొని విఱ్ఱవీఁగెడున్. భార. ద్రోణ. 2. 46.

సీ. వేల్పుటింతులలోన విఱ్ఱవీఁగుచు మేన నవరత్న రచనలరవణ మెఱిఁగె ... మనుచ. 2. 11.

సీ. శ్రుతిదూరభోగనకత విఱ్ఱవీఁగి కాఁ జరణ మ్మగజుదెసఁ జూపఁడేని. (వసు. 1. 34.)

2. మిక్కిలియొప్పు, మిక్కిలి అతిశయించు.

క. విను నీ వదితిసుతుఁడవు, వినతకొడుక నేను విఱ్ఱవీఁగెడు మవకున్, జనఁకుడు కశ్యపుఁ డొక్కఁడ దనుజుల సామించి (శోధించి) చంపుదమ యిరువురమున్. భార. ఉద్యో. 2. 285.

సీ. వానలు సరవితో వర్షించె సస్యముల్ వేళ్ళఁ గొల్చుగ విఱ్ఱవీఁగి పండె. మను. 6. 121.

గీ. ఇరుగు పొరుగుల వారల యిండ్లనెల్ల, వివిధ మార్గంబులను సిరుల్ విఱ్ఱవీఁగఁ, గుడిచి కట్టెడు శిశువుల గోము లరసి, తల్లి యెల్లోర్చుఁ దన పేదతనమునకును. కుచేల. 1. 36.

3. సమృద్ధమగు.

ద్వి. పూచె మోదుఁగువృక్షములు విఱ్ఱవీగ, గాచె జూతంబులు ... హరిశ్చ. పూ. 433.

చ. విపులధరాధరాగ్రమున వేలుపుమూ,కల రచ్చ కావి ది,వ్యపరిమళంబుతోఁ గడవలంతలు పండుల విఱ్ఱవీఁగు ... వరాహ. 10. 120.

విలంఘనము సం. వి. అ. న. 1. అతిక్రమించుట, దాఁటుట, మీఱుట. 2. అపరాధము, శాసనోల్లంఘనము.

విలంఘించు సం. స. క్రి. 1. అతిక్రమించు, దాఁటు.

మ. ఒక పాదంబున భూమిగప్పి దివి వేఱొంటన్ నిరోధించి యొం, డొకటన్ మీఁది జగంబులెల్ల దొడి యొండొంటన్ విలంఘించి ... హరి విభుం డొప్పారె విశ్వాకృతిన్. భాగ. 8. 625,

2. లంఘించు, దుముకు.

మ. తలయూచెం గలకంఠి యచ్చెరువునన్ దాటంక రత్నప్రభల్, పలుకంబాఱిన చెక్కుటద్దములపైఁ బైపై విలంఘింపఁగాన్ ... కాశీ. 5. 168.

(ఇట ప్రసరించు అని భావము)

విలంఘితము సం. విణ. (అ. ఆ. అ.) 1. దాఁటబడినది, అతిక్రమింపఁబడినది. 2. మీఱఁబడినది, ఉల్లంఘింపఁబడినది. 3. అతిశయింపఁబడినది, మించఁబడినది. 4 ఓడింపఁబడినది, జయింపబడినది.

విలంబనము సం. వి. అ. న. 1. ప్రేలాడుట, జాగు, ఆలస్యము.

విలంబము సం. వి. అ. పుం. 1. ప్రేలాడుట. 2. ఆలస్యము, జాగు. 3. ప్రభవాది సంవత్సరములలో నొకటి. "విలంబి" అని వాడుక.

విలంబి సం. విణ. (న్. నీ. న్) 1. ప్రేలాడునది. 2. జాగుచేయునది, ఆలస్యముచేయునది, మందమైనది.

విలంబించు సం. అ. క్రి. ఆలస్యముచేయు, జాగుచేయు.

శా. ఎండన్ గ్రుమ్మగ్గితి రాకటన్ బడిలి రింకేలా విలంబింపఁగా, రండో బాలకులార చల్దిఁగుడువన్ ... భాగ. 10. పూ. 493.

విలంబిక సం. వి. ఆ. స్త్రీ. మలబంధము, రోగభేదము.

విలంబితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆనుకొనియుండునది, ఆనుకొనియుండునట్లు చేయఁబడినది. 2. ప్రేలాడునది, ప్రేలాడఁదీయఁబడినది. 3. చేరియుండునది, అంటియుండునది. 4. జాగైనది, ఆలస్యమైనది. 5. మందమైనది. (సంగీ) ద్రుతము మధ్యము గానిది.

వి. అ. న. 1. జాగు, విలంబము, ఆలస్యము. 2 నృత్యవిశేషము.

విలంభము సం. వి. అ. పుం. 1. ఔదార్యము 2 అధికదానము, మిక్కిలియీవి.

విలక్షణము సం. విణ. (అ. ఆ. అ.) 1. విశేష గుణములులేనిది. 2. భిన్నమైనది, వేఱైనది. 3. విశేష లక్షణములుకలది, అసాధారణమైనది. 4. అశుభ చిహ్నములు గలది శుభచిహ్నములు లేనిది.

వి. అ. న. 1. వైయర్థ్యము, నిష్ప్రయోజనస్థితి, 2. పాఱఁజూచుట, కనుపెట్టుట.

విలక్షము సం. విణ. (అ. ఆ. అ.) 1. విశేష గుణములు లేనిది. 2. విశిష్టమయిన (అసాధారణమయిన) చిహ్నములు గలది. 3. కలవరపడినది, క్షోభపడినది. 4. ఆశ్చర్యపడినది, విస్మయము నొందినది 5) సిగ్గుపడినది, భంగపడినది 6. తెచ్చిపెట్టుకొన్నది, స్వాభావికము కానిది. (చిఱునవ్వు మొ.)

విలక్షించు సం. అ. క్రి. ఆశ్చర్యపడు.

మ.... రామరావణు లసామ్యంబైన యుద్ధంబుఁ జే,సిరి నక్తందివ మేడునాళ్లు దివిజశ్రేణుల్ విలక్షింపగన్. దశా. 7. 2. 155.

విలక్షితము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రత్యేకపఱుపఁబడినది. 2. పరిశీలింపఁబడినది, కనిపట్టఁబడినది. 3. క్షోభపెట్టఁబడినది, కలఁతనొందింపఁబడ్డది. 4. విసిగింపఁబడినది 5. భేదపఱుపఁబడినది.

విలగ్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి యంటియుండునది. అనుబంధించియుండునది. 2. గుఱిపెట్టఁబడినది. 3. గతించినది, కడచినది. (కాలము) 4. సన్ననిది, సుకుమారమైనది.

వి. అ. న. 1. నడుము, మధ్యము. 2. కటిప్రదేశము. 3. మేషాదిరాసుల యుదయము.

విలపనము సం. వి. అ. న. 1. సంభాషించుట, పలుకుట. 2. వదరుట, వ్యర్థసంభాషణము 3. ఏడ్చుట, విలపించుట. 4. జిడ్డుగలవస్తువుల మడ్డి.

విలపించు సం. అ. క్రి. పరిదేవనముచేయు, ఏడ్చు.

గీ. హా హరిశ్చంద్ర కనకపర్యంకతలము, నందుఁ బొందు నీయంగమే యకట చెవఁటి, నేలఁ గూలినయది నేఁడు నీచదైవ, మిట్టి దశ దెచ్చెనే దివిజేంద్రభోగ.

వ. అని విలపించుచు నమ్మహాదేవి భర్తృదుఃఖభారపీడితయై ... మార్కం 1. 82.

విలపితము సం. వి. అ. న. ఏడుపు, విలాపము.

విలయనము సం. వి. అ. న. 1. ద్రవముచేయుట, నీరుగాఁజేయుట. 2. హరింపఁజేయుట. 3. తీసివేయుట, తొలఁగించుట. 4. సన్నముగాఁ గొట్టుట, చూర్ణముచేయుట, పొడిగొట్టుట 5. పొడి, చూర్ణము.

విలయము సం. వి. అ. పుం. 1. ద్రవమగుట, ద్రవీభావము. 2. నాశము, అణఁగిపోవుట. 3. ప్రపంచనాశము, ప్రలయము.

విలవిల వి. 1. ప్రాణము విడుచుటయందగు వనుకరణము.

ద్వి. సిరివరు జయలక్ష్మి చేపట్టాలనఁగ, వరకుంభ మౌక్తికవ్రాతంబు రాల, విలవిలఁ బ్రాణము ల్విడువంగ ధరము, వల వజ్రగతి ముష్టిహతి మగ్గఁజేసి, దాని దంతంబు పంతంబున మాడ్చి, పూని తా నాహస్తివుని ము క్తికనిచె. (అ.ము. క. 3. 148. పా. 8. పం.)

2. తన్నుకొనుటయందగు ధ్వని కమకరణము.

ద్వి. విలవిలఁదన్నుక విడిచెఁ బ్రాణములు ... ద్వి. నల. 4. (శ. ర.)

3. విహ్వలత. (చూ. విలవిలపోవు.)

జ : విలవిలఁబడు, విలవిలపోవు.

విలవిలఁబడు అ. క్రి. (విలవిలన్ + పడు) మ్లానమగు, వాడిపోవు.

క. తెలతెలవాఱఁగవచ్చెను, వెలవెలఁ బాఱె నెలదొనలు విలవిలఁబడియెన్, బలపలనయ్యెం జుక్కలు... (సారంగ. 3 197.)

విలవిలపోవు అ. క్రి. (విలవిల + పోవు) విహ్వలతఁ జెందు, అవశమగు.

ఉదా : చేతులు కాళ్లు విలవిలపోవుచున్నవి.

విలసత్ సం. శత్ర (సమాస పూర్వావయవముగానే ప్రయోగము.) 1. ప్రకాశించుచున్న. 2. తళుకుమనుచున్న. 3. తరంగములవలె చలించుచున్న. 4. విలాసముగల, క్రీడాశీలమైన, ఆటలం దిష్టముగల.

విలసనము సం. వి. అ. న. 1. తళుక్కున మెఱయుట. 2. ఆటలాడుట.

విలసించు సం. అ. క్రి. ప్రకాశించు.

సీ. నందనవనవాసనల నొంపు విలసింప నలసంపుఁ జలిగాడ్పు లనుసరింప. కళా. 3. 38.

విలసితము సం. విశే. (అ.ఆ.అ.) 1. ప్రకాశించునది, తళుక్కుమని మెఱయునది. 2 కనఁబడునది, స్పష్టమైనది. 3 ఆటలాడునది, క్రీడాశీలమైనది.

వి. అ. న. 1. తళుక్కుమని ప్రకాశించుట, తళుక్కుమనుట. 2. తళుక్కుమనెడి మెఱపు, ప్రకాశము. 3. స్పష్టముగాఁ గనఁబడుట, స్పష్టపడుట. 4. ఆట, క్రీడ, శృంగారచేష్ట. 5. చేష్ట, అభినయము. 6. ఫలితము, పర్యవసానము,

విలసిల్లు(లు) అ. క్రి. 1. ప్రకాశించు.

ఉ. శ్రీతరుణీ ముఖోజ్జ్వలశశిద్యుతియున్ బృథుకౌస్తుభార్కభా, లాతపదీప్తియు న్నిజభుజాంతరమ్యనభస్థలిన్ బరిస్ఫృతవిచిత్ర భాతి విలసిల్లఁగ నొప్పు రమావరుండు ... మార్కం. 1. 1.

మ. వసుధాచక్ర మవక్రమై విలసితెన్ వార్ధుల్ చెలంగెన్... కృ. శకుం. 3. 36.

2. సంతోషము.

ద్వి. వేఁటాడఁ జయ్యన విచ్చేయుమనిన, మాటకు విలసిల్లి మనుజవల్లభుఁడు, వానికిఁ దవకట్టు వర్గంబు నిచ్చి ... నవనాథ. 1, 47. పా. 28. పం.

విలాతి వి. దేశము.

చ... వెలలేని సొమ్ములన్, వెనఁ గడుఁగూర్మి తోడఁ జదివించిన పిమ్మట గారవంబుతోఁ, బసుపున కిచ్చెనంత వృషపర్వుఁడు కొన్ని విలాతు లింతికిన్. యయా. 4. 122.

చ ... వసుమంతుఁడు నాఁ బ్రసిద్ధిగాంచిన యొక సెట్టియుండు నలసెట్టెన తూఱువిలాతి కేఁగుచున్, తన ధనరాసిపై నిడిన దాల్చి ... వేం. పంచ. 1. 479.

సీ. సౌవర్ణకలశముల్ సవరించిన విలాతి సకలాతి హౌదాల సామజములు. రంగా. 1. 156.

విలాపము సం. వి. అ. పుం. పరిదేవనము, ఏడ్పు.

విలాపించు సం. అ. క్రి. దుఃఖించు.

సీ. అని విలాపింప మారార్చి యేఁటికిఁ గ్రేపుఁ బాసి గో డ్డొఱలెడు పగిది నడలె, దు...జై. భా. 6. 265.

విలాసకాననము సం. వి. అ. పుం. శృంగారవనము, లీలోద్యానము.

విలాసనము సం. వి. అ. న. 1. ఆట, క్రీడ, వినోదము. 2. శృంగారచేష్ట, సయ్యాట, సరసము.

విలాసమందిరము సం. వి. అ. న. లీలాగృహము, ఆనందమందిరము, విలాసముల కేర్పడిన యిల్లు.

విలాసము నం. వి. అ. పుం. 1. క్రీడ, ఆట, వినోదము. 2. స్త్రీల శృంగార చేష్టావిశేషము, స్త్రీల యంగవిక్షేపాదులందలి తాత్కాలిక విశేషము. 3. వగలాడితనము, వలపించుట. 4. స్త్రీలసాత్విక భావవిశేషము. 5. చక్కఁదనము, సౌందర్యము 6. తళుక్కుమని మెఱయుట.

విలాసి నం. విశ. (న్. సీ. న్.) 1 క్రీడాశీలుఁడు, ఆటలాడెడివాఁడు, శృంగార చేష్టలు గలవాఁడు, వలపించువాఁడు.

వి. న్. పుం. 1. విషయసుఖమును గోరుమను ష్యుఁడు. 2. అగ్ని. 3. చంద్రుఁడు. 4. పాము. 5. కృష్ణుఁడు. 6. శివుఁడు. 7. కామదేవుఁడు, మన్మథుఁడు.

విలాసించే నం. అ. క్రి. క్రీడించు.

సీ. మనసు రింగులువార మణితక్వణంబునఁ జెంత నల్లన విలాసించె శౌరి. పి. శకుం. 3. 218.

విలాసిక నం. వి. అ. స్త్రీ. శృంగార రసబహుళమై యేకాంకమయిన నాటికాభేదము.

విలాసిని నం. వి. ఈ. స్త్రీ. శృంగారచేష్ట లెక్కువగల స్త్రీ; స్త్రీ. 2. వేశ్య.

విలిఖనము నం. వి. అ. న. 1. గోఁకుట, గీఱుట. 2. వ్రాయుట.

విలిఖించే నం. న. క్రి. వ్రాయు.

మ. కళలం దేఱు మెఱుంగుఁ జెక్కులపయిన్ గస్తూరికాపత్రముల్, విలిఖింపన్ .... చంద్రా. 6. 124.

విలిప్తము. నం విశ (అ ఆ. అ.) 1. పూయఁబడినది, రుద్దఁబడినది. 2 మలినముగాఁ జేయఁబడినది, కలంకితము, అపవిత్రితము.

విలియవేయు న. క్రి. 1. సరిచూచు. (శ. ర.) 2. పూఁటకాపుగా వేంఎఱచు. (వాచ.)

విలీనము నం విశ. (అ. ఆ. అ.) 1. అణఁగియున్నది, అంతర్థానమైనది. 2. అంటియున్నది, ఆశ్రయించి యున్నది. 3. కరఁగినది, ద్రవరూపము నొందినది. 4. నశించినది, చచ్చినది.

విలు = విల్లు వి. ఔ. ధనుస్సు.

క. ... విలు విఱుగవేసి యతనిం, దొలఁగంగాఁ జేసె నరుఁడు దోర్బలలీలన్. భార. విరా. 5. 74.

క. విలునమ్ము సంకుఁజక్రము, బలకయుఁ గావేయకంబుఁ బాశముగదయున్, గల యెనిమిది చేతుల దాఁ,వల వలపలఁ దాల్చె శౌరి బాణుని యనికై. ఉ. హరి. 6. 25.

శా... ఏ,వేళన్ సీతయు లక్ష్మణుండుఁ దను సేవింపంగ నిల్వాని చె,ల్వాలీలన్ దగు రామమూర్తి రఘునాథాధీశ్వరుం బ్రోవుతన్. విజ. వి. 1. 1.

జ : విలుకాఁడు, విలుచాలువు, విలుమంది, విలువిద్దె, విలువిద్య.

విలుంచనము నం. వి. అ. న. చీల్చుట, ఛేదించుట, పెరుకుట 2. (తోలు) ఒలుచుట.

విలుంఠనము నం. వి. అ. న. 2. దోఁచుట, కొల్లపెట్టుట. 2. భూమిపై దొర్లుట, పొరలుట.

విలుంపకుఁడు నం. వి. అ. పుం. దొంగ, తస్కరుఁడు, దోచుఁకొనెడివాఁడు.

విలుకా(ల్కా)ఁడు విశ. (విలు + కాఁడు.) ధానుష్కుఁడు, విల్లుపూనినవాఁడు.

సీ. అతిరథోత్తముఁడు ద్రోణాచార్యుఁ డందలి యందలి విలుకాండ్రకెల్ల గురుఁడు భార. ఉద్యో. 4. 229.

క. అసమశరుఁ డించు విల్లును, కుసుమశరమ్ములను విడిచి కొమ్మలభ్రూనే,త్రసమృద్ధిచేతఁ దత్పురిఁ, బసగలవిలుకాఁ డనంగ బరగుచు నుండున్. విక్ర. 1. 81.

గీ. అలరు విల్కానితల్లికిఁ బ్రార్థితార్థ,కలవల్లికి మ్రొక్కఁగఁ గంటిమంటి. కాశీ. 8. 41.

ద్వి. విలుకాండ్రురిద్దరు వివిధశస్త్రాస్త్ర. కలితులై యట పంపకడ నున్నవారు. రం. రా. కిష్కిం. 168. పొ. 27. పం.

(చి. ని. పా. విలుపూని యిద్దరు, ముద్రి. పా.)

విలుచే(ల్చు) స. క్రి. 1. కొను.

గీ. జీవహింస యెన్నండును జేయ ననఘ, యెరులు నంపితెచ్చిన మాంస మొవర విలిచి, తగినవెల కమ్మి బ్రదుకుదుఁ దద్దనమున ... భార. అర. 5. 33.

సీ. ... ఎక్కుడు సొమ్ముకలవాఁడ నెంత యర్థంబైన నిచ్చి నిన్ను, విలిచెదఁ జెప్పుమా వెల యన్న...మార్కం. 1. 226.

చ...ధూర్జటిన్, విలిచినవాఁడు భక్తిమయ విత్తమునన్ ధరనేక వీరుఁడై నిలిచినవాఁడు శౌర్యమున నీజనకుఁడు ...ఉ. హరి. 5. 89.

చ...క్రొవ్విరి మల్లెపూవుబొత్తులు దశనాధరద్యుతులఁదోఁచవఁ బైకొసరిమిగా విటుల్, విలువగవారి చిత్తములు విల్తురు తతుపరిఁ బుష్పలావికల్. పి. శకుం. 1. 83.

2. అమ్ము, విక్రయించు.

క. కొలిచితిమో పెఱవేల్పుల, నిలిచితిమో శూలధరుని నిందించునెడన్, దలఁచితిమో దుర్వృత్తులు, విలిచితిమో వేదమంత్ర విద్యావితతుల్. చెన్న. 5. 406.

గీ. విభులు విలుతురు పుష్పలావికలు వీఁట. వసు. 1. 109.

గీ. పొందుగానిపొందు పొసఁగ దెక్కువయేల, యేకతమున నెవ్వఁడేని యొరుల,ధనము కాని దాని దాను విల్చుటయది, మెచ్చుగాదు వాఁడు ముచ్చుగాని. విజ్ఞా. ప్రా. 24.

గీ. అలరు బోంకులఁ జెలఁగించి యఖిలకమన, పాళి తమదండకై యాసపడఁగఁ జేసి. విరులు విల్తురు కుసుమలావికలు వీఁట ...చంద్రి. 1. 105.

3. పిలుచు, ఆహ్వానించు.

గీ. వెలయు విలిచె ననంగఁ బిలిచెననుట ఆం. భా. 3. 134.

జ : విలువ, విలువకత్తె, విలునకాఁడు, విలువ జవరాలు, విల్చికోలు.

విలుదాలుపు(ల్పు) విశే. (విలు+తాలుపు) ధనుర్ధరుఁడు.

క. విలుదాలుపుఁ బ్రోదలు తావ, చెలిజంట కొలంపురాచసింగపుఁగోదమల్, నిలిచిరటఁ బుడమి పుట్టగు, నెలఁతుకయుం దాముఁదపసి నెలవున నంతన్. రామా. 5. 23.

(శ. ర. పా. విలుదాల్పు, ముద్రి. పా.)

గీ. తరలివచ్చిన నవ్విలుదాల్పుగడిమి, నెదురుకొని పెక్కునెఱదూపు లేసి యెల్ల, నల్లద్రావుడు మూఁకలఁ ద్రెళ్ళఁజేసి, యగ్గరాసులపై నిబిట్టార్చుకొనుచు. అచ్చ. రా. అర. 12.

విలుప్తము సం. విశే. (అ. అ. అ.) 1. లోపించినది, తక్కువపడినది. 2. విఱువఁబడినది, చీల్పఁబడినది. 3. బలాత్కారముగాఁ బట్టుకొనఁబడినది. 4. కొల్లగొట్టఁబడినది, దోచుకొనఁబడినది. 5. నశింపఁజేయఁబడినది, ధ్వంసము చేయఁబడినది. 6. అంగవిహీనము గావింపఁబడినది, వికలాంగము గావింపఁబడినది

విలుమంది వి (విలు+మంది) విల్లులు ధరించిన జనసమూహము, విలుకాండ్రు.

ఆ. వలసబెదర నృపతి కలఁగక ప్రజ వగ, లార్పఁబనిచి కనుమలందు నిలువ, వేలువేలయేర్చి విలుమందిఁ బనిచితా, దుడుకుపెండె మలుకవాడమ వెడలి. ఆము. 3 27.

విలులితము సం. విశే. (అ. అ. అ.) 1. వలిపివేయఁబడినది. 2. చలింపజేయబడినది. 3. తబ్బిబ్బుచేయఁబడినది, తాఱుమాఱుచేయఁబడినది. 4. చంచలమైనది, స్థిరతలేనిది, నిలుకడలేనిది

విలువ(ల్వ). వి. (√ విలుచు) 1. వెల, క్రయము, ఖరీదు, మూల్యము.

ఆ. కర్షకునకు నేలకాల మెఱుంగుట, జట్టివానికేది సంభవించె, నందు విలువ మొదలవగు లాభమును నెడ, వ్యయముగల్గుటయు శివప్రదములు. భార. అను. 5. 35.

కం దేవార్చనానిమిత్తము, దా వేఱొకతోఁట వేయఁదలఁచి యతం డా,తావు గృహస్థుల చేతన్, వేవిలి సుక్షేత్రభూమి విలువకుఁ గొనియెన్. వైజ. 1. 83.

వ. ...మలయంబునంగల చలువకు విలువయెయ్యది... మను. 1. 72.

సీ. ఈ చంద్రబింబాస్య నీ భూసురేంద్రున కీవు మొదల విక్రయించువేళ, నీవిల్వలోని వాఁడీనందనుఁడు గాఁడు వేఱ పుత్రునికిని విలువ వలయు. (హరిశ్చ. 4. 136.)

విల్వసేయు = కొను.

మత్తకోకిల, అజగత్పతిచిత్త గేహమునందుఁగాఁ పురముండఁగా, బూజసేయక యొండు వేల్పులఁ బూనికొల్వఁగఁబోవుటల్, రాజసంబునఁ జేతి కౌస్తుభరత్న మొల్లక బేలవై,గాజుఁ బూసలు విల్వసేయఁగఁ గాంతు నేసెదరే మనన్. వాసిష్ఠ. 4. 18.

2. ప్రాముఖ్యము.
గీ. ... గౌరి తనచారు సౌభాగ్య గౌరవంబు,
విలువ పోయిన చెలువున విన్ననయ్యె. హర.
3. 83.

విలువకత్తె వి. (విలువ+కత్తె) 1. వెలయాలు, వెలవెలఁది, పణ్యస్త్రీ
చ. ... మాఱ్మగల పగెలు తగ్గులుజేసి ప్రోలునన్,
గలసి చరింతు ర్విలువకత్తెలు మారుని కత్తులో
యనన్. ప్రబంధ. 17.
2. వెలయిచ్చి వస్తువుఁగొను స్త్రీ.
(చూ. విలువకాఁడు.)

విలువ(ల్వ)కాఁడు విణ. (విలువ+కాఁడు.)
వెలయిచ్చి వస్తువును కొనువాఁడు, క్రేత.
ఉ. ఎత్తుల యొప్పుకంబె సరమెత్తుట యొప్పుగఁ
జొక్కవిల్వకా, ఒత్తడిఁబుష్పముల్ కొనర
కూరకయున్కికి నల్ల నవ్వుచున్ విక్ర. 1. 83.

విలువజవరాలు వి. బౌ. (విలువ+జవరాలు.) వెలవెలఁది, వేశ్య.
గీ. తొలుత రతిదేల్చె నాగదత్తుండు తనదు, విలువ
జవరాలికూటమి గలఁచి తలఁచి ... ప్రబంధ.
720.

విలువిద్దె వి. (విలు+విద్దె.) ధనుర్విద్య.
చ.... కరితురగాధిరోహముల గద్దఱులై విలువిద్దె
లందు నేర్పరులయి చాతురంగరణరంగ సమ
ర్థులునైరి ధారుణిన్. చంపూ. రా. 2. 53.

విలువిద్య వి. వి (విలు+విద్య.) ధనుర్విద్య.
క. విలువిద్యఁ గఱచుచుండిరి, బలయుతులు కుమా
రకులు ... (భార. ఆది. 5. 181.)
సీ. జమదగ్నిసుతకృపాశ్రయమునఁ బడసిన విలు
విద్య కలరూపు వెలయఁజేయ. భార. విరా.
4. 205.

విలూనము నం. విణ. (అ. ఆ. అ.) ఖండింపఁబడినది, నఱకఁబడినది.

విలేఖనము నం. వి. అ. న. 1. గోఁకుట, గీఱుట, వ్రాయుట. 2. త్రవ్వుట. 3. నిర్మూలముచేయుట, వేళ్ళతోఁగూడఁ బీకివైచుట. 4. విడఁదీయుట.

విలేపనము నం. వి. అ. న. 1. పూయుట, అలఁదుట. 2. సువాసనపరిమళద్రవ్యము (చందనాది.)

విలేపని నం. వి. ఈ. స్త్రీ. పరిమళ ద్రవ్యములసువాసనగల స్త్రీ. 2. సువేష, మంచిదుస్తులు ధరించిన స్త్రీ. 3. యవాగువు, గంజి, జావ.

విలేపము నం. వి. అ. పుం. 1. పైనిబూసికొనెడి పదార్థము. (చందనాదిము.) 2. సున్నపుగచ్చు. 3. సున్నము. 4. పూయుట, సున్నముచేయుట, గచ్చుచేయుట.

విలేపి నం. వి. ఈ. స్త్రీ. యవాగువు గంజి, జావ.

విలేపిక నం. వి. ఆ. స్త్రీ = విలేపి.

విలేప్యము నం. వి. అ. పుం. = విలేపి
విణ. (అ. ఆ. అ.) పైనిబూసికొనఁదగినది. (చందనాదికము.)

విలోకనము నం. వి. అ. న. 1. చూచుట, కనుఁగొనుట. 2. చూపు.

విలోకించు నం. స. క్రి. వీక్షించు.
వ. ... సూత్రంబున మణిగణంబులంబోలె మున్న
శూన్యలోకంబులు విలోకించి ... వరాహ.
2. 159.
ద్వి. భానుకోటిప్రభఁ బ్రత్యక్షమయ్యె, నైనవిలో
కించి ... ద్వి. పరమ. 3. 163. పా.

విలోకితము నం. విణ. (అ. ఆ. అ.) 1. చూడఁబడినది. 2. పరీక్షింపఁబడినది, పరిశీలింపఁబడినది.
వి. అ. న. చూపు, దృష్టి.

విలోచనము నం. వి. అ. న నేత్రము, కన్ను.

విలోడనము నం. వి. అ. న. 1. మథించుట, త్రచ్చుట, ఇటునటుఁ గదుపుట.

విలోడితము నం. విణ. (అ. ఆ. అ.) 1. మథింపఁబడినది. 2. ఇటునటు కదల్పఁబడినది. 3. నేలపై దొర్లింపఁబడినది.
వి. అ. న. చల్ల, తక్రము.

విలోపనము నం. వి. అ. న. 1. లోపింపఁజేయుట తక్కువపఱుచుట. 2. భేదించుట, నఱకుట. 3. తీసికొనిపోవుట. 4. నశింపఁజేయుట, నాశము.

విలోపము నం. వి. అ. పుం. 1. తీసికొనిపోవుట. 2. బలాత్కారముగాఁ బట్టుకొనుట. 3. దోఁచుకొనుట, కొల్లగొట్టుట 4. అదర్శనము, కనఁబడకుండుట, అంతర్ధానముగుట, నాశము.

విలోభనము నం. వి. అ. న. ఆశచూపి యాకర్షించుట, ఆశకొలుపుట. 2. దుర్మార్గమునఁ బ్రవేశపెట్టుట, మంచిత్రోవనుండి తప్పించుట. 3. ముఖస్తుతి, ఇచ్చకము.

విలోభము నం. వి. అ. పుం. 1. ఆశగొలిపి యాకర్షించుట, మోసగించుట. 2. మరులుగొలుపుట, దుర్మార్గమునఁ బ్రవేశపెట్టుట.

విలోమజాతుఁడు నం. విశ. (అ. అ. అ.) = విలోమజుఁడు.

విలోమజిహ్వము నం. వి. అ. పుం. ఏనుఁగు.

విలోమజుఁడు నం. విశ. (అ. అ. అ.) (విపరీత క్రమమునఁ బుట్టినవాఁడు.) తండ్రికంటె నుత్తమజాతిగల తల్లికిఁ బుట్టినవాఁడు. (వ్యతి. అనులోమజుఁడు.)

ఇట్లే: విలోమవర్ణుఁడు, విలోమోత్పన్నుఁడు.

విలోమము నం. విశ. (అ. ఈ. అ.) 1. విరుద్ధము, విపరీతము, తలక్రిందైనది. 2. విరుద్ధ క్రమమునఁ బుట్టినది. 3. వెనుకఁబడినది, హీనస్థితిలోనున్నది.

వి. అ. పుం. 1. విరుద్ధక్రమము. 2. కుక్క. 3. పాము.

న. నీరుతోడెడి యంత్రము.

విలోమి నం. వి. ఈ. స్త్రీ. ఉసిరిచెట్టు,

విలోముఁడు నం. వి. అ. పుం. వరుణుఁడు.

విలోలనము నం. వి. అ. న. 1. కదలుపుట, ఆడించుట. 2. క్షుబ్ధముగాఁజేయుట, కలియఁబెట్టుట.

విలోలము నం. విశ. (అ. అ. అ.) చంచలము, కదలునది. 2. విడిపోయినది, విరియఁబోసికొనఁబడినది. (జుట్టు.) 3. మిక్కిలి తృష్ణగలది.

విలోహిత నం. వి. అ. స్త్రీ. అగ్నిహోత్రుని సప్తజిహ్వలలో నొకటి.

విలోహితము నం. విశ. (అ. అ. అ.) ధూమ్రవర్ణముగలది, ఎఱుపును నలుపును గలసినది. 2. ఎఱ్ఱనిది, రక్తవర్ణముగలది.

విలోహితుఁడు నం. వి. అ. పుం. రుద్రుఁడు.

విల్చికోలు వి. (√ విలుచే) వెలయిచ్చికొనుట.

ఉ. ... ఇది పథ్యము నుమ్మొక నక్కనిచ్చి, సింహమ్ముల విల్చికోలుఅదె? యన్యులెవారలు కౌరవేశ్వరా. భార. సభా. 2. 181.

విల్లు = విలు వి. ఔ. ధనువు, ధనుస్సు.

బ. విండులు, విల్లులు, విండ్లు.

ఉ. వేరొకవిల్లు పుచ్చుకొని విండులు రెండును ద్రుంచి మేనులం దూఱఁగనేసె .... భార. ద్రోణ. 3. 83.

గీ. ... అర్జునుఁ దొంటిభార్గవుఁడు వింట,నిట్టఁడే యని పొగడంగ నెల్లజనములు. భార. ఆది. 5. 230.

సీ. జగములొక్కుమ్మడి. సాధింపనెత్తిన రతిమన్మథుల విండ్లు రమణి బొమలు. నైష. 2. 15.

దీని భేదములు: తడవిల్లు, వెదురువిల్లు, నెలసువిల్లు మొ.

గీ. విల్లుపట్టిన నెలపదినాళ్ళలోన, వీఁకగలిగిన తడవిల్లు వెదురువిల్లు, నెలసువిల్లును మొదలైన చేగవిండ్లు, చులుకుగాఁదీసి శబరేంద్రసూనుఁడేయు. కాళ. 3. 35.

జ: వింటికోల, వింటిజోడు, వింటిపట్టు, వింటిపెట్టు, వింటిబద్ద, వింటిరాసి, వింటివాఁడు, విండ్లమ్ములాట, విండ్లవారు.

విళగు వి. ఒక స్వరస్థాయి.

ద్వి. తిక్కాయి హొయలును రక్తిలవిళగు, చొక్కాయియాదిగా సొగయుతాయములు. బస. పు. 3. 71. పొ. 15. వం.

వివంచిషు(ఁడు)వు నం. విశ. (ఉ.) వంచనచేయ నిచ్ఛగలవాఁడు, మోసపుచ్చఁ దలఁచినవాఁడు, మోసగాఁడు.

వివక్ష నం. వి. అ. స్త్రీ. 1. చెప్పనిచ్ఛ, చెప్పతలయునవెడి తలంపు. 2. ఇచ్ఛ, కోరిక, 3. అర్థము, అభిదేయము. 4. ఉద్దేశము, తలంపు.

వివక్షించు నం. న. క్రి చెప్ప నిచ్ఛించు.

మ. చలితాఘంబగు వేదభూజమునకున్ శాఖోపశాఖాచయం,బులు పెక్కుల్ గల వన్నియుం బ్రకటితంబుల్గా వివక్షింపనా, జలజాతాసనుఁడైన నోపఁడు... వి. పు. 4. 67.

వివక్షితము నం. విశ. (అ. అ. అ.) 1. చెప్పనుద్దేశింపఁబడినది, తలఁపఁబడినది. 3. ఇచ్ఛగింపఁబడినది, కోరఁబడినది. 4. ఇష్టమైనది, ప్రియమైనది.

వి. అ. న. 1. ఉద్దేశము. అర్థము. అభిదేయము.

వివక్షు(ఁడు)వు నం. విశ. (ఉ) పలుకనిచ్ఛగలవాఁడు, పలుకసిద్ధముగా నున్నవాఁడు.

వివత్స సం. వి. ఆ. స్త్రీ. దూడలేని యావు.

వివదించే సం. అ. క్రి. వాదముచేయు,

సీ... వేదాంతమది వార్ధి వినఁదగుఁ దెల్పెద పూర్వ పక్షగ్రాహ పుంజయుతము, సిద్ధాంత ఝషము లచే సంకులంబగు నజ్ఞానభీరువులందు మునిఁగి, చిత్తశుద్ధియలేకచెడి తిరియిపుచు వివదింతు రెపుడు వివేక మెడలి,... సేతు. 2. 7. పా.

వివధము సం. వి. అ. పుం. 1. కావడి 2. మార్గము, దారి. 3. బరువు, భారము 4. ప్రాంతధాన్యము, నిలువధాన్యము. 5. పాత్రము (కుండ మొ.)

వివధికుఁడు సం. వి. అ. పుం. 1. బరువు మోయు వాఁడు, కావడివాఁడు. 2. కావడితో సరుకులు తీసికొనిపోయి యమ్ముకొనువాఁడు.

వివరకట్టు అ. క్రి. (√ వివరము) స్పష్టపడు.

గీ. గజ్జియల మ్రోఁత గలగలగల యటంచు, వివర కట్టుక రయమున వినికిఁజేయ, విరుల తేరు వితా నముం దరికి నరిగి, స్థాయిగావించి యంతట హాయిమించి. మల్లుపు. 4. 65.

వివరణము సం. వి. అ. న. ప్రకటించుట, బైలుపఱు చుట. 2. కప్పు లేకుండఁజేయుట. 3. వివరించుట, స్పష్టముగాఁ దెలుపుట, వ్యాఖ్యానము. 4. వ్యాఖ్యా నమునకు వ్యాఖ్యయగు గ్రంథము 5. వర్ణించుట, వర్ణన. 6. వాక్యము.

వివరనాళిక సం. వి. ఆ. స్త్రీ మురళి, పిల్లనగ్రోవి.

వివరపుట్టు అ. క్రి (వివరము+పుట్టు.) విశదమగు, స్పష్టమగు.

క. నావిని రక్తాతుఁడు చిరజీవిం బరికించి చచ్చి చేసెడు పని యే, మీ వివరపుట్టఁజెపుమా, నీ వనుటయు నాతఁ డాతనికి నిట్లని యెన్. వేం. పంచ 3. 295.

గీ. వివరపుట్టంగ నాను పూర్వియునుగాఁగఁ, దన్నె ఱింగింపు మన ... (విప్ర. 5. 46)

వివరము విఌ. (సం. వివరణమ్) విస్పష్టత.

ద్వి. రవళి సేయక పదరక యొక్కరొకరె, వివ రమ్ముగా మాకు వివరింపుఁ డనిన ద్వి. పరమ. 4. 335 పా.

జ: వివరకట్టు, వివరపుట్టు, వివరి వివరించు.

వివరము సం. వి. అ. న. 1. రంధ్రము. 2. సందు, మధ్యనుండెడి యవకాశము, బీట. 3. నిర్జనప్రదే శము. 4. దోషము, లోపము. 5. గాయము 6. (గణిత) తొమ్మిది సంఖ్య.

పుం. విస్తృతి, విరివి.

వివరి విఌ. (√ వివరము.) విచారణశక్తిగల వాఁడు, వివేకి.

క. వివరికి వివరించిన కృతి, చవిపాలన్ బంచదార చవిగూర్చును నా, యవివేకికి వినుపి చినకవిత వరద చింతపండు గలుపుట సుమీ. ద్వా. 1. 18.

వివరించే (√ వివరము.) 1. వక్కాణించు, స్పష్ట పఱుచు.

వ. వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న నారాయణాభి ధానంబులు గలిగి విలసిల్లు నా మూర్తుల విధంబు వివరించెద. మార్కం. 1. 111.

2. విచారణచేయు, ఆలోచించు.

అ. తల్లివంక నైదుతరములు విచారించి, తండ్రి వంక నేడుతరములరసి, వారివారి గోత్ర వంశసంకరము గానియక యతివఁ బెండ్లి యయిన మేలు. వి. పు. 4. 184.

శా. ఆబాధల్ పడలేక ఘోరమణి శోకాక్రాంతయై మూర్ధపీ, ధీబద్ధారుణపాణి పద్మములతో దేవా జగం బెల్లర, జాబుద్ధిన్ వివరింపు నీ సుతులచేఁ గాలెంజుమీ యంచు ఖాపా బద్ధుండగు బ్రహ్మ దేవుఁ గని విజ్ఞాపించె ఘోషించుచున్. కాళ. 2. 31.

క. వివరింప నెడము లేదిఁక, నువిదను పోబనుపు జలక మొనరింపంగా, జవరాండ్రఁ బనుపు మను పుడుఁ, బువుబోఁడియు నలరి తగిన బోలఁతులఁ బనిచెన్. యయా. 4. 85.

(ఇట నాలస్యముచేయు, అని శ. ర.)

3. చెప్పు, వక్కాణించు.

ద్వి. వివరమ్ముగా మాకు వివరింపుఁ డనిన ...ద్వి. పరమ. 4. 335. పా.

వివర్జనము సం. వి. అ. న. విడిచిపెట్టుట, త్యజించుట, బహిష్కరించుట.

వివర్జించే సం. న. క్రి. విడుచే.

క. మమకారంబు నహంకారము సంసారాను
బంధరజ్జువులని చి, త్తముల వివర్జింతురు నం,
యము లీవు నడుపుమా తదాచారంబున్.
భోజరా. 6. 30.

వివర్జితము సం. విశ. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది, త్యజింపఁబడినది. 2. తప్పింపఁబడినది. 3. (తఱచు సమాసాంతమున) శూన్యమైనది, విరహితమైనది. 4. ఈయఁబడినది.

వివర్ణము సం. విశ 1. కాంతిలేనిది, పాలిపోయినది, తెల్లఁబడినది. 2. రంగుమాసినది. 3. నీచము; అధమము. 4. బుద్ధిహీనము, మూఢము, తెలివిలేనిది. 5. అక్షరముల నెఱుంగనిది, చదువురానిది.

వివర్ణుఁడు సం. వి. అ. పుం. 1. వర్ణబాహ్యుఁడు, వెలివేయఁ బడినవాఁడు. 2. నీచజాతివాఁడు, 3. నిందితవృత్తి నవలంబించిన మనుష్యుఁడు.

వివర్తనము సం. వి. అ. న. 1. గుండ్రముగాఁ దిరుగుట. 2. ఇటునటుదొర్లుట. 3. వెనకకుఁ దిరుగుట, 4. క్రిందికి దొర్లుట, దిగుట. 5. ఉండుట, నివసించుట. 6. భక్తిపూర్వకమైన నమస్కారము. 7. వివిధ స్థితులను గడుపుట, నానావస్థలు చెందుట. 8. మాఱినస్థితి, అవస్థాంతరము.

వివర్తము సం. వి. అ. పుం. 1. గుండ్రముగాఁ దిరుగుట, చుట్టివచ్చుట. 2. ఇటునటుదొర్లుట, పొరలుట. 3. వెనుకకుఁదిరుగుట, మరలుట. 4. నృత్యము. 5. మారుప, రూపాంతరప్రాప్తి, మాఱినస్థితి. 6. (వేదాంత) కనఁబడురూపము, అయథార్థరూపము, అవిద్యవలనఁ గలిగిన యసత్యరూపము. 7. రాశి, సమూహము, సంఘము, గుంపు.

వివర్తవాదము సం. వి. అ. పుం. జగత్తు (దృశ్యప్రపంచము)మిథ్యయనియు బ్రహ్మము మాత్రమే సత్యమనియు దెలుపు వేదాంత సిద్ధాంతము.

వివర్తితము సం. విశ. (అ. ఆ. అ.) 1. గుండ్రముగాఁ ద్రిప్పఁబడినది. 2. ఇటునటు త్రిప్పఁబడినది. 3. ఖండింపఁబడినది, తునియలుగాఁ జేయఁబడినది. 4. విప్పఁబడినది. 5. వంకరగాఁ జేయఁబడినది, వంపఁబడినది.

వివర్ధనము సం. వి. అ. న. 1. పెరుఁగుదల, వృద్ధి నొందుట. 2. పెంపు, ఆధిక్యము, అభివృద్ధి, గొప్పతనము. 3. అధికమగుట. 4. ఖండించుట, నఱకుట, విభజించుట.

వివర్ధించు సం. స. క్రి. విశేషముగా వర్ధిల్లఁజేయు.

క. ఈ కులము వివర్ధింపఁగ, నా కభిమతము ...
భార. ఆది. 5, 8.

వివర్ధితము సం. విశ. (అ. ఆ. అ.) 1. పెంపఁబడినది. 2. అభివృద్ధి నొందింపఁబడినది. 3. సంతోషపడినది, సంతోషపఱుపఁబడినది. 4. ఖండింపఁబడినది, నఱకఁబడినది, విభజింపఁబడినది.

వివశుఁడు సం. విశ. (అ.ఆ.అ.) 1. (ఇతరుల) వశమునలేనివాఁడు, స్వతంత్రుఁడు. 2. వశము తప్పినవాఁడు, పరాధీనుఁడు, అస్వతంత్రుఁడు. 3. ఒడలెఱుంగనివాఁడు, స్మృతితప్పినవాఁడు. 4. చనిపోయినవాఁడు, మృతుఁడు.

వివసనుఁడు సం. విశ. (అ. ఆ. అ.) దిగంబరుఁడు, దెసమొలవాఁడు.

వి. అ. పుం. జైనసన్యాసి.

వివస్వంతము సం. వి. త్. పుం. అర్కవృక్షము, జిల్లేడుచెట్టు.

వివస్వంతుఁడు సం. వి. త్. పుం. 1. సూర్యుఁడు. 2. అనూరుఁడు, సూర్యసారథి. 3. దేవత, వేల్పు.

వివహము సం. వి. అ. పుం. 1. అగ్నిదేవుని సప్తజిహ్వలలో నొకటి. 2. వివాహము.

క. ఆనాగసచివధీమణి ... పోతమాంబ వివహంబయ్యెన్. పి. శకుం. 1. 40.

వివాకుఁడు సం. వి. అ. పుం. విచారణచేయువాఁడు, ప్రాడ్వివాకుఁడు, న్యాయాధికారి.

వివాదము సం. వి. అ. పుం. 1. కలహము, జగడము. 2. వాదము, సయుక్తికముగ నొక యంశమును గూర్చి చర్చించుట: 3. ఋణము, దాయము మున్నగువానిఁగూర్చి సంభవించిన తగవు, అభియోగము. వ్యాజ్యము. 4. వైరుధ్యము, విరుద్ధమగుట. 5. ఆజ్ఞ, శాసనము. 6. అఱచుట, బిగ్గఱగా ధ్వనిచేయుట.

వివాదార్థి సం. వి. న్. పుం. వ్యాజ్యమునకు సంబంధించినవాఁడు, వివాదము కోరువాఁడు. 2. వాది, వ్యాజ్యము తెచ్చినవాఁడు.

వివాది సం. విశ. (న్. నీ. న్.) 1. వాదించువాఁడు, కలహించుచున్నవాఁడు. 2. వ్యాజ్యము తెచ్చినవాఁడు.

వి. న్. పుం. వాత్స్యమునకు సంబంధించిన పురుషుఁడు, వివాదమున నొక పక్షమువాఁడు.

వివారము సం. వి. అ. పుం. 1. తెఱచుట, విప్పుట. 2. అచ్చులను, ఊష్మములను స్పష్టముగా నుచ్చరించునపుడు నోరుతెఱచుట.
(అభ్యంతర ప్రయత్నములలో నొకటి.)

వివాసనము సం. వి. అ. న. 1. దేశాంతరవాసము. 2. దేశాంతరమునకుఁబంపుట, దేశభ్రష్టత నొందించుట.

వివాసము సం. వి. అ. పుం. దేశభ్రష్టత, దేశాంతరవాసము.

వివాసితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) దేశాంతరము పంపఁబడినవాఁడు, దేశభ్రష్టుఁడుగా జేయఁబడినవాఁడు.

వివాహమగు మి. వ. క్రి. (వివాహము + అగు.) పెండ్లాడు.
వ. గ్రథకైశికాధీశ్వరతనూభవ వివాహంబై మిమ్ము దర్శింపగలవాఁడను. నైష. 7. 88.

వివాహము సం వి. అ. పుం. పెండ్లి, పరిణయము. (వివాహము ఎనిమిది విధములు. బ్రాహ్మము, దైవము, అర్షము, ప్రాజాపత్యము, అసురము, గాంధర్వము, రాక్షసము, పైశాచము.)

వివాహితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) పెండ్లాడినవాఁడు.

వివాహ్యుఁడు సం. వి. అ. పుం. 1. అల్లుఁడు, జామాత. 2. వరుఁడు, పెండ్లికొడుకు.
విణ (అ. ఆ. అ.) పెండ్లిచేయఁదగినవాఁడు, పెండ్లిచేయవలసినవాఁడు.

వివి(వృ)క్త సం. వి. ఆ. స్త్రీ. దుర్భగురాలు, దురదృష్టవంతురాలు, భర్తకిష్టములేని స్త్రీ.

వివిక్తము సం. విణ. (అ. ఆ. అ.) విడఁదీయబడినది, వేఱుచేయఁబడినది. 2. నిర్జనము, జనశూన్యము. 3. ఒంటి, ఏకాకి. 4. వివేచింపఁబడినది, ప్రత్యక్షముగాఁ దెలిసికొనఁబడినది. 5. వివేకము (తెలివి) గలది. 6. పవిత్రమైనది, దోషరహితము. 7. గంభీరమైనది, లోఁనైనది. (ఆలోచన మొ.) 8. ఒక్క విషయముపై మనస్సు నిలుపునది, ఏకాగ్రచిత్తము.
వి. అ. న. 1. నిర్జనప్రదేశము. 2. ఏకాంతవాసము, ఒంటరిగానుండుట,

వివిగ్నము సం. విణ. (అ. ఆ. అ.) 1. మిక్కిలి వ్యాకులపడినది, భయపడినది. 2. మిక్కిలి కోపము గలది.

వివిధము సం. విణ. (అ. ఆ. అ.) నానాప్రకారము, అనేక విధములుగలది.
వి. అ. న. అభినయ విశేషము, ఒకవిధమైన యభినయము.

వివీతము సం. వి. అ. పుం. ఆవరణమువేసిన ప్రదేశము, పచ్చికపట్టు.

వివృక్తము సం. విణ. (అ ఆ. అ.) విడువఁబడినది. త్యజింపఁబడినది.

వివృతము సం. విణ. (అ. ఆ. అ.) 1. ప్రకటింపఁబడినది, బైటఁబెట్టఁబడినది. 2. స్పష్టమైనది, దాఁపరికములేనిది. 3. కప్పులేనిది. 4. తెఱవఁబడినది, మూఁతలేనిది 5. చాటింపఁబడినది. 6. వ్యాఖ్యానము చేయఁబడినది, వివరింపఁబడినది. 7. వ్యాపించినది. 8. విరివియైనది, విశాలమైనది. 9. ఫలింపనిది, పండనిది. (వేల.)
వి. అ. న. 1. స్పష్టముగా నుచ్చరించుట, స్ఫుటోచ్చారణము. 2. వివార ప్రయత్నము, అభ్యంతర ప్రయత్నములలో నొకటి.

వివృతాక్షము సం. విణ. (అ. ఆ. అ.) పెద్ద కన్నులు గలది.
వి. అ. పుం. కోడిపుంజు.

వివృతి సం. వి. ఇ. స్త్రీ. 1. తెఱచిచూపుట, స్పష్టపఱచుట. 2. వ్యాప్తి, విస్తరించుట. 3. బైటపెట్టుట, వెలువఱచుట. 4. వివరణము, వ్యాఖ్యానము, టిప్పణము.

వివృత్తము సం. విణ (అ. ఆ. అ.) 1. గుండ్రముగాఁ ద్రిప్పఁబడినది. 2. అడ్డముగాఁ దిరుగుచున్నది. 3. ప్రకటింపఁబడినది.

వివృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. గుండ్రముగాఁ దిరుగుట, చుట్టుతిరుగుట.

వివృద్ధము సం. విణ. (అ. ఆ. అ.) 1. పెరిగినది. 2. హెచ్చైయినది, అధికమైనది. 3. విశాలమైనది, విరివియైనది.

వివృద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. పెంపు, ఆధిక్యము, హెచ్చు. 2. అభివృద్ధి, పెరుఁగుదల.

వివేకజ్ఞానము సం. వి. అ. న. విచారణచేసెడిశక్తి.

వివేకజ్ఞుఁడు సం. విణ. (అ. ఆ. ఆ.) విచారణ చేయు నేర్పుగలవాఁడు, సూక్ష్మబుద్ధిగలవాఁడు.

వివేకపదవి సం. వి. అ. పుం. 1. తెలివి, జ్ఞానము. 2. విచారణము, పరిశీలనము. 3. రెండువస్తువు లను సూక్ష్మభేదము నెఱింగి వేఱుపరచుట. 4. (వేదాంత) ఆత్మానాత్మ భేదమును దెలిసి కొనుట, మిథ్యాప్రపంచము నుండి బ్రహ్మమును భిన్నముగాఁ దెలిసికొనుట. 5. యథార్థజ్ఞానము, నిజమైన తెలివి 6. నీటితొట్టి.

వివేకి సం. విణ. (న్. నీ. న్.) విచారణచేయు వాఁడు.

వి. న్. పుం. 1. వివేకముగలవాఁడు, న్యాయాధి కారి. 2. జ్ఞాని, ఆత్మజ్ఞాని.

వివేకించే సం. స. క్రి. విచారణసేయు.

క. యతిలోకజ్ఞానసమన్విత యతిజనకృత్యమటు వివేకింపు మెదన్. భార. శాం. 1. 61.

ద్వి. అనఘ సీతత్త్వమే నాత్మలోఁజూచి, నిను వివే కించితి నీవు విష్ణుఁడవు. రం. రా. బాల. 80. పొ. 25. పం.

శా... ఈ విశ్వంబునగల్గు మే లిదియపో యెఱుదున్ వివేకించినన్. (కళా. 2. 12).

వివేక్త సం. వి. ఋ. పుం. 1. విచారణకర్త, న్యాయాధి కారి. 2. జ్ఞాని, వేదాంతి.

వివేచన సం. వి. ఆ. స్త్రీ. 1. విచారణ, వివేకము. 2. ఆలోచనము, పరిశీలనము. 3. నిశ్చయము.

వివేచించే సం. అ. క్రి. వివేచనసేయు, వివేకించు. (శ. ర.)

వివోఢ సం. వి. ఋ. పుం. వరుఁడు, పెండ్లికొడుకు. 2. అల్లుఁడు.

వివ్వచ్చము వి. (సం. బీభత్సః) బీభత్సరసము, నవ రసములలో నొకటి. (చి. ని., శ. ర.)

వివ్వచ్చుఁడు వి. (బీభత్సః) అర్జునుఁడు.

సీ. వివ్వచ్చు నెప్పుడు విని యెఱుదునది తనవినియట్ల యతిఁజూచి వీఁడు విజయుఁడొక్కొ యనుచు... భార. ఆది. 8. 185.

గీ శంకరుండు గిరాతవేషంబు దాల్చి. యగజ చెంచెతయై తోడనరుగుదేఱఁ, బాణి నోంకార దివ్యచాపము ధరించి, వచ్చె వివ్వచ్చు వర తపోవనమ్ముకడకు, భార. 7. 41.

ఉ. ...నీ,వచ్చుటజేసి ప్రాణములు వచ్చెఁజుమీయిట నేఁడు మాకు వి,వ్వచ్చుఁడు పోరులన్ నవతు వచ్చునె నీకసమానమానుషా. రాజశే. 3.222.

విశంక సం. వి. ఆ. స్త్రీ 1. భయము. 2. సందే హము.

విశంకటము సం. విణ. (అ. ఆ. ఈ. అ.) 1. విశా లము, విరివియైనది, పెద్దది. 2. బలవంతము, బలముగలది, ఘోరము, భయంకరమైనది

విశంకుఁడు సం. విణ. (అ. ఆ. అ) 1. భయములేని వాఁడు, నిర్భయుఁడు. 2. సందేహము లేనివాఁడు.

విశదము సం. విణ (అ. ఆ. అ) 1. శుద్ధమైనది. కలంకములేనిది. 2. స్వచ్ఛమైనది, తెల్లనిది, తెల్ల రంగుగలది. 3. ప్రకాశించునది, మనోహరమైనది. 4. స్పష్టమైనది, స్ఫుటముగాఁ గనఁబడునది. 5. శాంతము, నిర్విచారమైనది, సంతోషించునది.

వి. అ. పుం. తెలుపు, తెల్లరంగు,

విశదీకరించే సం. అ. క్రి. విశదముగాఁజేయు.

వ ... చిత్తశుద్ధివలన వేదాంతజ్ఞానంబు విశదీక రించి... కాశీ. 3. 2?8.

విశయము సం. వి. అ. పుం. 1. సందేహము, సంశ యము, (మీమాంస) అధికరణమునందలి యైదంశ ములలో రెండవది. 2. ఆశ్రయము, అభయ స్థానము.

విశరఘాతము సం. వి. అ. పుం. చంపుట, వధము. (శ. ర.)

విశరము సం. వి. అ. పుం. 1. పగులుట, బ్రద్దలగుట, 2. చంపుట, సంహరించుట.

విణ. (అ. ఆ. అ) బాణములు లేనిది.

విశల్య సం. వి. ఆ స్త్రీ. దంతి, నేపాళము (వృ.వి.), గుడూచి, తిప్పతీఁగ. (వృ. వి.), అజమోద, ఓమము. (వృ. వి)

విశల్యము సం. విణ (అ ఆ. అ.) 1. కష్టము లేనిది, విచారములేనిది; భద్రముగానున్నది. 2. ముండ్లు లేనిది, ములుకులులేనిది.

విశల్యకరణి సం. వి. ఈ. స్త్రీ. శరీరమున నాఁటిన ములుకుల నూడఁజేయు ఒక విధమైన యౌషధి.

విశసనము సం. వి. ఆ. న. 1. చంపుట, సంహారము, నశింపఁజేయుట. 2. నాశము, చేటు. 3. యుద్ధము.

వి. అ. పుం. 1. వంకరకత్తి. 2. ఖడ్గము, పెద్ద కత్తి.

పుం. న. నరకభేదము, ఒకవిధమగు నరకము.

విశసించే నం. న. క్రి. చంపు, విశసనము చేయు.

గీ... పాపపశువుల విశసించి భక్తిచరువు, పాండు రంగాగ్నిలో వేల్చు పాండవునకు, పాండు. 5. 56.

విశస్త నం. వి. ఋ. పుం. 1. బలియిచ్చువాఁడు, 2. చండాలుఁడు.

విశస్తము నం. విణ. (అ. అ. అ.) 1. నఱకఁబడినది, తునియలు చేయఁబడినది. 2. మర్యాదనెఱుఁగనిది, మోసైనది. 3. స్తుతింపఁబడినది, కొనియాడఁబడినది.

విశాఖ నం. వి. ఆ. స్త్రీ. ఒకానొక నక్షత్రము, అశ్విని మొదలగు నక్షత్రములలోఁ బదియారవది. 2. గలిజేరు. (వృ. వి.) 3. కాఁకర (వృ. వి.).

విశాఖజము నం. వి. అ. పుం. నారింజచెట్టు.

విశాఖము నం. వి. అ. పుం. వేఁటలో నొక విధమైన స్థితి. (ఒడుపు) (ఈ యొడుపులో విలుకాఁడు జానెఁడెడములో నడుగులిడి నిలఁబడవలయును.) 2. నూలువడికెడి కదురు

విశాఖుఁడు నం. వి. అ. పుం. కార్తికేయుఁడు, కుమారస్వామి. 2. యాచకుఁడు, అడుగుకొనువాఁడు. 3. శివుఁడు. 4. ఒకానొక వేలుపు, దేవతాభేదము.

విశాతనము నం. వి. అ. న. 1 చీల్చుట, ఛేదించుట. 2. విమోచనము; విడుదల. 3. సానఁబట్టుట, మిక్కిలి వాఁడిచేయుట.

విశాయము నం. వి. అ. పుం. కావలివాండ్రు వంతుల ప్రకారము నిద్రించుట.

విశారణము నం. వి. అ. న. 1. చీల్చుట, ఛేదించుట. 2. చంపుట, సంహరించుట.

విశారదము నం. వి. అ. పుం. వకులవృక్షము, పొగడచెట్టు.

విశారదుఁడు నం. విణ. (అ. ఆ. అ.) (తఱుచుగా సమాసాంతమున) నిపుణుఁడు, నేర్పరి 2. బుద్ధిమంతుఁడు, తెలివికలవాఁడు. 3. ప్రఖ్యాతుఁడు, ప్రసిద్ధిఁ జెందినవాఁడు. 4. ధీరుఁడు, ధైర్యశాలి.

విశాల నం. వి. ఆ. స్త్రీ. 1. ఉజ్జయినీనగరము. 2. ఒకానొక నది.

విశాలత నం. వి. అ. స్త్రీ. 1. విరివి, విస్తృతి, పెద్దదియగుట. 2. ఘనత, గొప్పతనము, శ్రేష్ఠత్వము.

విశాలత్వక్కు నం. వి. చ్. పుం. ఏడాకులఁరటి. (వృ.వి.) (శ.ర.)

విశాలము నం. విణ. (అ. ఆ. అ.) పెద్దది, విరివియైనది, వెడల్పుగలది. 2. సమృద్ధము, నిండియున్నది. 3. శ్రేష్ఠమైనది, ఘనమైనది, ప్రసిద్ధమైనది.

వి. అ. పుం. 1. ఒకవిధమైన లేడి. 2. పక్షివిశేషము.

విశాలాక్షి నం. వి. ఈ. స్త్రీ. కాశీక్షేత్రమున నెలకొనియున్న పార్వతీదేవి యర్చావతారము. 2. వేశ్య. 3. తేలుకొండి. (వృ. వి.)

విశాలాక్షుఁడు నం. విణ. (అ. ఈ. అ.) విరివియైన కన్నులుగలవాఁడు.

వి. అ. పుం. 1. విష్ణువు. 2. గరుత్మంతుఁడు. 3. శివుఁడు.

విశాలాస్యప్రదరము నం. వి. అ. పుం. వెడఁద వాతియమ్ము.

క. కదిసి శరాసనగురుఁ డిరు,వదియేను శరంబులేయ శార్దూలుఁడు వానిం, గుదియించి విశాలాస్యప్రదరము లడరింపఁ గుంభభవుఁ డెడఁద్రుంచెన్. భార. ద్రోణ. 3. 75.

విశిఖ నం. వి. ఆ. స్త్రీ. 1. పాఱ. 2. నూలు వడికెడి కదురు. 3. సూది. 4. చిన్నబాణము. 5. బాట, త్రోవ, రథ్య. 6. మంగలది.

విశిఖము నం. విణ. (అ. ఆ. అ.). 1. శిఖలేనిది, జుట్టులేనిది, అగ్రములేనిది. 2. ఈఁకలులేనిది. (బాణము.)

వి. అ. పుం. 1. బాణము. 2. ఒకవిధమైన రెల్లు.

విశిష్టత నం. వి. ఆ. స్త్రీ. 1. ప్రత్యేకగుణము, విశేషగుణము. 2. శ్రేష్ఠత్వము, ప్రశస్తత.

విశిష్టము నం. విణ. (అ. ఆ. అ.) 1. విశేషగుణములుగలది. 2. విలక్షణమైనది, ప్రత్యేకమైనది, అసాధారణమైనది. 3. కూడినది, ఉపలక్షితమైనది, సంపన్నమైనది, 4. ఉత్తమమైనది. శ్రేష్ఠము,

విశిష్టాద్వైతము సం. వి. అ. పుం. బ్రహ్మమునకుఁ బ్రకృతికి నభేదమును, సత్యమును బోధించెడి మతము; ప్రకృతి విశిష్టబ్రహ్మమునకు నద్వైతమును దెలుపు మతము.

విశీర్ణపర్ణము సం. వి. అ. పుం. నింబవృక్షము, వేఁప చెట్టు.

విశీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1. పగులఁగొట్టఁబడినది, ముక్కలయినది. 2. వడలినది, వాడినది, ఎండినది, శుష్కము. 3. జాఱినది, రాలినది. 4. ముడుతలుపడినది. 5. చెడినది, పాడైనది. 6. ముదిమిచెందినది. (వాచ.)

విశీలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) విరుద్ధప్రవర్తనము గలవాఁడు, మంచి నడవడిలేనివాఁడు, నీతిలేనివాఁడు, దుష్టుఁడు.

విశుఁడు సం. వి. ఉ. పుం. (తెనుఁగున వ్యస్తప్రయోగము కానరాదు.) 1. వైశ్యుఁడు, కోమటి. 2. మనుష్యుఁడు. 3. ప్రజ, జనము.
స్త్రీ. దేశప్రజ.

విశుద్ధము సం. విశే. (అ. ఆ. అ.) 1. శుభ్రముచేయఁబడినది. 2. పరిశుభ్రమైనది, పవిత్రమైనది, పాపము లేనిది. 3. కళంకములేనిది. 4. సరియైనది, హెచ్చుతక్కువలులేనిది. 5. గుణవంతము, సుగుణములు గలది, కౌటిల్యమెఱుఁగనిది, ఋజువర్తనముగలది. 6. అడఁకువగలది.
వి. అ. న. శరీరమునందలి విశుద్ధచక్రము.

విశుద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. పరిశుద్ధత, నిర్మలత్వము. 2. నిర్దోషత్వము, దోషములేమి. 3. సరిగానుండుట, హెచ్చుతక్కువలులేమి. 4. తప్పు దిద్దుకొనుట. 5. సామ్యము, పోలిక. 6. (బీజగణిత) తీసివేయు మొత్తము, తీసివేసెడి రాశి.

విశృంఖలుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. శృంఖలములు (గొలుసు) లేనివాఁడు. 2. బంధనములేనివాఁడు, అడ్డులేనివాఁడు. 3. నీతిలేనివాఁడు, కట్టుపాటులేనివాఁడు.

విశేషకము సం. విశే. (అ. ఆ. అ.) భేదపరచునది, వేఱుపఱచునది.
వి. అ. పుం. న. 1. భేదపఱచు లక్షణము, గుణము. 2. భేదము దెలుపు గుణము. 3. నొసటిబొట్టు, తిలకము. 4. రంగులతోఁగాని పరిమళద్రవ్యములతోఁగాని ముఖముమీఁదను శరీరముమీఁదను చిత్తరువు వ్రాయుట, పత్త్రిరచన. 5. ఏకవాక్యముగానుండిన శ్లోకత్రయము. 6. నువ్వుమొక్క.

విశేషగుణము సం. వి. అ. పుం. 1. ప్రత్యేకగుణము, ఇతరమునుండి వేఱుపఱచు గుణము. 2 (తర్క) సంయోగపృథక్త్వముల వంటిదికాక స్వాభావికమైన గుణము.
శ్లో. బుద్ధ్యాదిషట్కం రూపాదిచతుష్కం స్నేహభావనే, స్వాభావిక ద్రవత్వంచ అదృష్టం శబ్ద ఏవచ ... విశేషగుణ ఇత్యతే. కారికావళి.

విశేషజ్ఞుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. గుణాగుణములెఱిఁగినవాఁడు, విమర్శకుఁడు. 2. విద్వాంసుఁడు, పండితుఁడు.

విశేషణము సం. విశే. (అ. ఆ. అ.) 1. గుణమును దెలుపునది. 2. భేదపఱచునది, ఇతరవ్యావర్తకము.
వి. అ. న. 1. వ్యావర్తనము, భేదపఱచుట. 2. భేదము, వ్యత్యాసము. 3. మఱొకదానినుండి ప్రత్యేకపఱచునట్టి పదము, గుణమును తెలుపునట్టి పదము.
(వ్యతి. విశేష్యము: ఇది మూఁడువిధములుగలది. 1. వ్యావర్తకము. 2. విధేయము. 3. హేతుగర్భము. 4. భేదపఱచులక్షణము, గుర్తు. 5. విధము, రకము. 6. మించుట, అతిశయించుట.

విశేషము సం. విశే. (అ. ఆ. అ.) 1. విలక్షణమైనది, అసాధారణమైనది. 2. సమృద్ధమైనది, విరివియైనది.
వి. అ. పుం. 1. వేఱుపఱచుట. 2. భేదము, వ్యత్యాసము. 3 గుణసంబంధభేదము. 4 మంచికిగాని చెడ్డకుఁగాని గలుగు మార్పు. 5. అవయవము. 6. రకము, విధము. 7. నానావిధమైన వస్తువులు. 8 (సమాసాంతమున) శ్రేష్ఠత, ఘనత, ఆధిక్యము. 9. (తర్క) అనన్యనిష్ఠగుణము, ప్రత్యేకగుణము. అనన్యసాధారణమై ఒకదానియందేయుండి ఇతర పదార్థములనుండి భేదము తెలుపు గుణము, పృథివ్యాధి నవద్రవ్యముల పరమాణువులందుండు గుణము. 10. వ్యక్తి, ప్రత్యేకత. 11. వర్గము, శబ్దసముదాయము. 12. తిలకము, నొసటిబొట్టు. 13. విశేషగుణము. 14. ఒకానొక యర్థాలంకారము.

శ్లో. విశేషః ఖ్యాతమాధారం, వినాప్యాధేయ వర్ణనమ్. ఆధారములేకయే ఆధేయమున్నట్లు వర్ణించుట.

విశేషవచనము సం. వి. అ. న. ప్రత్యేకవిధివాక్యము.

విశేషవిదుఁడు సం. విణ. (ద్)=విశేషజ్ఞుఁడు.

విశేషవిధి సం. వి. ఇ. పుం. ప్రత్యేకవిధి.

విశేషశాస్త్రము సం. వి. అ. న. = విశేషవిధి.

విశేషించు సం. స. క్రి. 1. స్తుతించు, అగ్గించు.

వ. అని యనేక ప్రకారంబులం బరమేశ్వరు నిరాకరించుచు నితర సురవరుల విశేషించుచున్న కృతకవిప్రు నగజ కటాక్షించుచు ... కు. సం. 7. 853.

2. విశదీకరించు.

మ. .... వ, చ్చినకార్యం బఖిలంబు నాతఁడు విశేషింపంగ మాల్యానులేపనతాంబూలవిభూషణావళుల సంభావించి యత్యున్నతిన్. జై. భా. 3. 54.

అ. క్రి. అతిశయించు.

వ. ... విశేషించి యీ ధర్మోత్పత్తి శ్రాద్ధకాలంబున పఠించినఁ బితరులకు పునరావృత్తిరహిత శాశ్వతబ్రహ్మలోకంబుగలుగు. వరాహ. 7.35.

వ. విశేషించియుం గౌరవనికేతనంబులఁ గేతనంబులఁ బొగలెగయుటయు నాయుధంబులు మండుటయు నివి మొదలుగా దుర్నిమిత్తంబులు పుట్టుచున్నయవి. భార. భీష్మ. 1. 12.

విశేషితము సం. విణ. (అ. ఆ. అ.) 1. భేదపఱుపఁబడినది.. 2. నిర్వచింపఁబడినది, ప్రత్యేక లక్షణము చెప్పఁబడినది. 3. విశేషణముచే వేఱుపఱుపఁబడినది. 4. శ్రేష్ఠమైనది, ప్రశస్తము.

విశేషుఁడు సం. విణ. (అ. ఆ. అ.) విశిష్టుఁడు, గొప్పవాఁడు.

క. దనుజారికంటె వీరుఁడు,... త్రిన, యనుకంటె విశేషుఁ డురుతరైశ్వర్యమునన్. కు. సం 10. 423.

విశేషోక్తి సం. వి. ఇ. స్త్రీ. ఒకానొక యర్థాలంకారము.

శ్లో. కార్యాజ నిర్విశేషోక్తిస్సతి పుష్కలకారణే. (ప్రసిద్ధకారణసామగ్రియున్నను గార్యము కలుగనట్లు వర్ణించుట.)

విశేష్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. భేదపఱుపఁబడినది. 2 శ్రేష్ఠము, ముఖ్యమైనది.

వి. అ. న. విశేషణముచే గుణము తెలుపఁబడిన పదము; మఱొకపదముచేతఁ బ్రత్యేకపఱుపఁబడిన పదము: నామవాచకము.

విశోక సం. వి. ఆ. స్త్రీ. శోకములేకుండు స్థితి, యోగశాస్త్రమందుఁ జెప్పఁబడిన చిత్తవృత్తివిశేషము.

విశోకము సం. విణ. (అ. ఆ. అ.) దుఃఖములేనిది, సుఖితము.

వి. అ. పుం. అశోకవృక్షము.

విశోకించు సం. అ. క్రి. మిక్కిలి దుఃఖించు.

శా. ... అక్షిద్వయా, క్రాంతాశ్రుప్రకర ప్రవాహములు హారాళంబుగాఁ బర్వఁగా, నెంతే గుంపులుగూడి యేడ్చిరి జగంబెల్లన్ విశోకింపగా. సేతు. 1. 38. పా.

విశోధనము సం. వి. అ. న. 1. శుభ్రముచేయుట, శుద్ధిచేయుట, తీసివేయుట. (రాజ్యకంటకవిశోధనోద్యతుఁడు.) 2. పవిత్రముచేయుట, పాపము మొదలగువాని తప్పించుట. 3. ప్రాయశ్చిత్తము, పాపపరిహారార్థమైన సంస్కారము.

విశోధ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. పవిత్రము జేయఁదగినది. 2. శుభ్రముచేయఁదగినది, సరిచేయఁదగినది.

వి. అ. న. ఋణము.

విశోషణము సం. వి. అ. న. మిక్కిలియెండుట, శుష్కించుట.

విశ్నము సం. వి. అ. పుం. దీప్తి, కాంతి.

విశ్రం(ప్రం)భణము సం. వి. అ. న. విశ్వాసముకలిగించు, నమ్మకము పుట్టించుట.

విశ్రం(స్రం)భపాత్రము సం. వి. అ. న. నమ్మఁదగినవాఁడు, విశ్వాసస్థానము.

విశ్రం(స్రం)భభాషణము సం. వి. అ. న. = విశ్రంభాలాపము.

విశ్రం(స్రం)భభూమి సం. వి. ఇ. స్త్రీ. విశ్రంభపాత్రము.

విశ్రం(స్రం)భము సం. వి. అ. పుం. 1. నమ్మకము, విశ్వాసము, చెనవు 2. రహస్యము, రహస్యవిషయము. 3. విరామము, విశ్రాంతి. 4. ప్రేమతోఁ బ్రశ్నించుట. 5. ప్రణయకలహము, పొలయలుక,

6. చెంపుట, హింసించుట.

వి(శం(స్రం)భస్థానము నం. వి. అ. న.=వి(శంభ పాత్రము.

వి(శం(స్రం)భాలాపము నం. వి. అ. పుం. 1. నమ్మకముతో మాటలాడుట. 2. రహస్య సంభాషణము.

వి(శంభి నం. విశే. (న్. జీ. న్.) 1 విశ్వాసముగలవాఁడు, నమ్మినవాఁడు. 2. నమ్మఁదగినవాఁడు, విశ్వసనీయుఁడు.

వి(శ(స్ర)బ్ధము నం. విశే. (అ. ఆ. అ.) 1 నమ్మి యొప్పగింపఁబడినది, వశముచేయఁబడినది 2. విశ్వసింపఁబడినది, నమ్మఁబడినది, భయములేనిది, నిర్భయము. 3. విశ్వసనీయము, నమ్మఁదగినది. 4. శాంతము, క్షోభము, నిర్విచారము. 5. స్థిరమైనది, నిశ్చలము 6. మెల్లనైనది, మందమైనది. 7. అధికమైనది, అతిశయించినది

వి(శమము నం. వి. అ. పుం. 1. పద్య విరామము. 2. ఊఱట. (శ.ర.)

వి(శమించె నం. అ. (క్రి. 1. (శమతీర్చుకొను.

క. బహుయోజనముల పొడవగు, మిహిమలతుదఁ జేరి వి(శమించిన యంతన్ ... ఉ. రా. 4. 49.

క. మునిభామల వ్యధూమణి, వనవరత (పసవ ఫలసమాకీర్ణ నివాతనివేశ వివృతకృష్ణా, జిన ముపయిన్ వి(శమింపఁజేసి యడలుతోన్. జై. భా. 6 84.

2. ఊరడిల్లు (శ. ర.)

వి(శయము నం. వి. అ. పుం. 1. నివాసము, ఆ(శయము, రక్షకస్థానము, నీడపట్టు.

వి(శవసుఁడు నం వి. న్. పుం. పులస్త్యుని కొడుకు, రావణుని తండ్రి.

వి(శాంతము నం. విశే. (అ. ఆ. అ.) 1. ఆగినది, నిలిచినది. 2. వి(శాంతి నొందినది. అలయిక తీర్చుకొన్నది, అవకాశము నొందినది. తెఱపిగామన్నది. శాంతమైనది, కలఁతనొందనది

వి(శాంతి నం. వి ఆ, ఇ. (స్త్రీ. 1. విరామము, ఊఱట, తెఱపి, 2. నిలుపుదల సమాప్తి.

వి(శా((శ)ణనము నం. వి. అ. న ఈవి, దానము, దాతృత్వము.

వి(శామము నం. వి. అ. పుం. 1. చేయుపనిని నిలుపుట, విరామము. 2. వి(శాంతి, ఊరట, అలయిక తీర్చుకొనుట. 3. శాంతి, నెమ్మది.

వి(శావము నం. వి. అ. పుం. (ప్రఖ్యాతి, (పసిద్ధి.

వి(శుతము నం. విశే. (అ. ఆ. అ.) 1. (పసిద్ధమైనది, (ప్రఖ్యాతినొందినది. 2. సంతోషించునది, సుఖించునది.

వి(శుతి నం. వి. ఇ. (స్త్రీ. (ప్రఖ్యాతి, (పసిద్ధి.

విశ్లథము నం. విశే. (అ ఆ. అ.) వదులైనది, బిగువు లేనిది, శిథిలము. 2. దుర్బలము, బలము లేనిది.

విశ్లిష్టము నం. విశే. (అ ఆ అ.) విడఁదీయఁబడినది, వేఱుచేయబడినది.

విశ్లేషము నం వి. అ. పుం. 1. విడిపోవుట. 2. నాయికానాయకుల యెడఁబాటు. 3. వియోగము, ఎడఁబాటు. 4. లేకపోవుట, అభావము. 5. బీఁట, సందు. 6. (గణిత) వ్యత్యస్తసంకలనము, తల(క్రిందుగఁ గూడుట.

విశ్లేషితము నం. విశే. (అ. ఆ. అ.) విడఁదీయఁబడినది, ఎడఁబాపఁబడినది.

విశ్వంతరము నం. వి. అ. పుం. నే(త్రము, కన్ను. (ఆ. ని.)

విశ్వంభర నం. వి. అ. (స్త్రీ. భూమి.

విశ్వంభరుఁడు నం. విశే. (అ. ఆ. అ) సర్వము భరించువాఁడు (వహించువాఁడు.)

వి. అ. పుం. 1. సర్వవ్యాపకుఁడు, పర(బహ్మము. 2. విష్ణువు. 3. ఇం(దుఁడు.

విశ్వక(ద్రువు నం. విశే. (ఉ.) అధముఁడు, నీచుఁడు, దుర్మార్గ (ప్రవర్తనముగలవాఁడు.

వి. ఉ. పుం. 1. వేఁటకుక్క. 2. ధ్వని.

విశ్వకర్మ(ర్ముఁడు) నం. వి. న్. పుం. 1. దేవశిల్పి, త్వష్ట 2. సూర్యుఁడు. 3. సూర్యుని (ప్రధాన కిరణముల యేడింటిలో నొకటి. 4. జ్ఞాని. 5. ఒకానొక ముని. 6. పరమేశ్వరుఁడు.

విశ్వకార్యము నం. వి. అ. పుం. సూర్యుని (ప్రధాన కిరణము లేడింటిలో నొకటి.

విశ్వకృత్తు నం. వి. త్. పుం. 1. (పపంచ సృష్టికర్త. 2. విశ్వకర్మ, దేవశిల్పి.

విశ్వకేతువు నం. వి. ఉ. పుం అనిరుద్ధుఁడు

విశ్వగంధ సం. వి. ఆ. స్త్రీ. భూమి.

విశ్వగంధము సం. వి. అ. పుం. 1. నీరుల్లి.

న. గంధద్రవ్యవిశేషము, బాలెంతబోలము.

విశ్వగోప్త సం. వి. ఋ. పుం. 1. ప్రపంచరక్షకుఁడు, విష్ణువు. 2 ఇంద్రుఁడు.

విశ్వగ్రంథి సం. వి. ఇ. స్త్రీ. హంసపదీలత, ఎఱ్ఱఅత్త ప్రత్తి తీఁగ.

విశ్వచక్రము సం. వి. అ. న. సువర్ణమహాదానము, స్వచ్ఛమైన బంగారము దానము చేయుట.

విశ్వజనము సం. వి. అ. న. మనుష్యజాతి.

విశ్వజనీనము సం. విశే. (అ. ఆ. అ.) సకల జనులకు హితమైనది, సర్వజనహితమైనది.

విశ్వజనీయము సం. విశే. (అ. ఆ. అ.) 1. సర్వజనులకు హితమైనది, ప్రపంచ జనులకు మేలు చేయునది, సర్వజనార్హము. (విల్యమ్సు.)

విశ్వజిత్తు సం. వి. త్. పుం. 1. యాగవిశేషము. (ఇది ప్రపంచమునంతను జయించిన రాజు చేయవలసినది. ఇందు సర్వస్వమును దక్షిణగా నియ్యవలయును.) 2. వరుణపాశము. 3. విష్ణువు.

విశ్వతోముఖుఁడు సం. విశే. (అ. ఈ. అ. అ.) అన్ని వైపుల ముఖములు గలవాఁడు.

విశ్వదేవుఁడు సం. వి. అ. పుం. దేవతలలో నొక గణము.

విశ్వధారిణి సం. వి. ఈ. స్త్రీ. భూమి.

విశ్వనాథుఁడు సం. వి. అ. పుం. విశ్వేశ్వరుఁడు, కాశీక్షేత్రమునందలి శివుని యర్చావతారము.

విశ్వపావని సం. వి. ఈ. స్త్రీ. తులసి.

విశ్వపుఁడు సం. వి. అ. పుం. 1. సర్వరక్షకుఁడు. 2. సూర్యుఁడు. 3. చంద్రుఁడు. 4. అగ్ని.

విశ్వపూజిత సం. వి. ఆ. స్త్రీ. = విశ్వపావని.

విశ్వప్సుఁడు సం. వి. స్. పుం. 1. దేవుఁడు. 2. సూర్యుఁడు. 3. చంద్రుఁడు. 4. అగ్ని. 5. విశ్వకర్మ. 6. గాలి. 7. యముఁడు.

విశ్వభుజుఁడు సం. విశే. (అ. ఆ. అ.) సర్వమును భుజించువాఁడు, సర్వభక్షకుఁడు.

వి. అ. పుం. 1. ఇంద్రుఁడు. 2. అగ్ని.

విశ్వభేషజము సం. వి. అ. న. సొంటి.

పుం. సర్వరోగహారమైన యౌషధము.

విశ్వము సం. (సర్వ.) విశే. (అ. ఆ. అ) 1. సర్వము, సకలము, అంతయు.

వి. అ. న. 1. ప్రపంచము. 2. సొంటి.

విశ్వమూర్తి సం. విశే. (ఇ.) సర్వవ్యాపకమైనది. అంతను నిండియున్నది.

వి. అ. పుం. 1. పరబ్రహ్మము, పరమాత్మ. 2. శివుఁడు. 3. విష్ణువు

విశ్వయువు సం. వి. ఉ. పుం. వాయువు.

విశ్వయోని సం. వి. ఇ. పుం. 1. బ్రహ్మ. 2. విష్ణువు.

విశ్వరా(ట్టు)జుఁడు సం. వి. అ. పుం. సమ్రాట్టు, చక్రవర్తి.

విశ్వరుచి సం. వి. ఈ. స్త్రీ. అగ్నిహోత్రుని సప్త జిహ్వాలలో నొకటి.

విశ్వరూప(క)ము సం. వి. అ. న. కృష్ణాగరువు

విశ్వరేతసు(తుఁ)డు సం. వి. స్. పుం. 1. బ్రహ్మ 2. విష్ణువు.

విశ్వవా(ట్టు)హుఁడు సం. విశే. (హ్ శ్వా. హి. హ్.) సమస్తమును వహించువాఁడు, సర్వమును ధరించువాఁడు.

విశ్వవేదు(దసు)ఁడు సం. విశే. స్. 1. సమస్తమును దెలిసినవాఁడు, సర్వజ్ఞుఁడైనవాఁడు. 2. జ్ఞానము కలవాఁడు.

వి. పుం. 1. జ్ఞాని. 2. ఇంద్రుఁడు మున్నగువేల్పు. (వాచ.)

విశ్వసనీయుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. నమ్మఁదగినవాఁడు, విశ్వసింపఁదగినవాఁడు. 2. నమ్మకముపుట్టించువాఁడు.

విశ్వసహ సం. వి. ఆ. స్త్రీ. భూమి. 2. అగ్నిహోత్రుని సప్తజిహ్వాలలో నొకటి.

విశ్వసించే = విశ్వాసించే సం. స. క్రి. నమ్ము.

సీ. ... రుద్రుండును శాత్రవదుహిత గాఁగ, భావించి విశ్వసింపకమానునో నాకుఁ గడవంగ రాని దుఁదుడుకు పుట్టె ... వరాహ. 6. 3.

గీ. వీర లిందరు నామీఁద విశ్వసింప,కున్నవారప కీర్తి నాకొదవకుండఁ, జూపుమా సర్వబంధులుఁ జూడవలయు, నిందు నీకపరాధమొక్కింతలేదు. (వి. పు. 6. 330.)

విశ్వసృ(ట్టు)జుఁడు సం. వి. జ్. పుం. బ్రహ్మ, సృష్టికర్త.

విశ్వస్త సం. వి. ఆ. స్త్రీ. విధవ, వితంతువు.

విశ్వస్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. విశ్వసింపఁబడినవాఁడు, నమ్మఁబడినవాఁడు 2. నమ్మినవాఁడు, విశ్వసించినవాఁడు. 3. నమ్మదగినవాఁడు, విశ్వసనీయుఁడు.

విశ్వాచి సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొక యప్సరస్త్రీ. 2. బాహురోగవిశేషము (వాచ.), చేయి కదలకుండఁజేయు పక్షవాతవిశేషము.

విశ్వాత్ముఁడు సం. వి. న్. పుం. 1. పరమాత్మ, కూటస్థుఁడు. 2. బ్రహ్మ. 3. శివుఁడు. 4. విష్ణువు.

విశ్వామిత్రుఁడు సం. వి. అ. పుం. గాధిపుత్త్రుఁడు, ఒకానొక ఋషి. (తొలుత రాజయియుండి తపోమహిమచే బ్రహ్మర్షిత్వమును బడసిన మహాముని, శ్రీరామునికి శస్త్రము నుపదేశించిన ఋషి.)

విశ్వావసువు సం. వి. ఉ. పుం. ఒకానొక గంధర్వుఁడు. స్త్రీ. రాత్రి (వై. ని.)

విశ్వాసఘాతకుఁడు సం. విణ. (అ ఆ. అ.) ద్రోహి, నమ్మించిమోసపుచ్చువాడు.

(ఇట్లే: విశ్వాసభంగము.)

విశ్వాసఘాతి సం. విణ. (న్. నీ. న్.) = విశ్వాసఘాతకుఁడు.

విశ్వాసనము సం. వి. అ. న. నమ్మకము పుట్టించుట, నమ్మించుట.

విశ్వాసపాత్రము సం. వి. అ న. నమ్మకమునకు స్థానము, నమ్మఁదగినవాఁడు.

(ఇట్లే: విశ్వాసస్థానము.)

విశ్వాసభూమి సం. వి. ఇ. స్త్రీ. = విశ్వాసపాత్రము.

విశ్వాసము సం. వి. అ. పుం. 1. నమ్మకము. 2 రహస్యము.

విశ్వాసి సం. విణ. (న్ నీ. న్.) విశ్వాసము గలవాఁడు.

విశ్వా(శ్వ)సించు సం. స. క్రి. విశ్వసించు, నమ్ము.

క. జనక శ్వశుర సతీగురు, జననీ బుధ భాషణములు నమ్మద మొప్పన్, విని విశ్వాసింపుము మది, వనయము నిష్కపటు వచనమది నమ్మదగున్. (బ్రహ్మో. 4. 88.)

ద్వి. అతఁడు వారలకెల్ల నభయహస్తంబు, చతురత నిచ్చి విశ్వాసించి పలికె. విరాట. ప. 4, 62. పా.

విశ్వేఁడు 1. విష్ణువు. 2. స్థూలశరీరాభిమానియగు జీవుఁడు. 3. నాగరకుఁడు, నగరవాసి.

విశ్వేదేవులు సం. వి. అ. పుం. బ. గణదేవతా విశేషము, విశ్వదేవగణము. (వీరు క్రతువు, దక్షుఁడు, వసువు, సత్యుఁడు, కాముఁడు, కాలుఁడు, ధురి, రోచనుఁడు, పురూరవసుఁడు, మార్ద్రివసుఁడు అని పదుగురు.)

విశ్వేశుఁడు సం. వి. అ. పుం. 1. పరమాత్ముఁడు, జగదీశ్వరుఁడు. 2. శివుఁడు, కాశీక్షేత్రమున వెలసిన శివుని యర్చావతార విశేషము.

(ఇట్లే: విశ్వేశ్వరుఁడు.)

విష సం. వి. ఆ. స్త్రీ. 1. పురీషము, మలము. 2. తెలివి, జ్ఞానము. 3. అతివిష, అతివస. (వృ.వి.)

విషండము సం. వి. అ. న. తామరతూఁడు, మృణాళము.

విషకంఠుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

విషక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. దృఢముగాఁగూర్పఁబడినది, దగ్గఱఁగాఁ జేర్పఁబడినది. 2. అంటియున్నది, వ్రేలాఁడఁగట్టఁబడినది. 3. సంప్రాప్తమైనది, ప్రసక్తమయినది.

విషఘ్నము సం. విణ. (అ. ఈ. అ.) విషమును పోఁగొట్టునది.

వి. అ. పుం. 1. విషమునకు విరుగుడుమందు. 2. శిరీషము, దిరిసెనము. (వృ. వి.) 3. చంపకము, సంపంగి. (వృ. వి.) 4. పిన్నరేవడి, దూలగొండి. (వృ. వి.) యవాసము. 5 విభీతకము, తాఁకిచెట్టు.

విషఘ్ని సం. వి. ఈ. స్త్రీ. 1. పసుపు. (వృ. వి.) 2. వెఱ్ఱిపుచ్చ. (వృ. వి.) 3. పెద్దపావర. (వృ వి.) 4. కారుతులసి. (వృ వి.) 5. నేలయుసిరిక. (వృ. వి.) 6. ఎఱ్ఱగలిజేరు. (వృ. వి.)

విషజుష్టము సం. విణ. (అ. ఆ. అ.) 1. విషముగలది. 2. విషముకలసినది.

విషజ్వరము సం. వి. అ. పుం. మహిషము, దున్నపోతు. (మహిషమునకు జ్వరము విషమువలెఁ బ్రాణాంతకమైనది.)

విషణ్ణుఁడు సం. విణ. (అ. ఆ. అ.) విషాదమునొందినవాఁడు, దుఃఖితుఁడు, క్రుంగినవాఁడు.

విషదంత(క)ము సం. వి. అ. పుం. సర్పము, పాము.

విషదము సం. వి. అ. పుం. 1. నీరదము, మేఘము, మబ్బు. 2. శుక్లవర్ణము, తెలుపు.
న. అన్నభేది.

విషదర్శనమృత్యుకము సం. వి. అ. పుం. చకోరము, పక్షివిశేషము.

విషదిగ్ధము సం. విశే. (అ. అ. అ.) విషముతోఁ బూయఁబడినది.

విషద్రుమము సం. వి. అ. పుం. 1. విషవృక్షము, విషపుఁజెట్టు. 2. ముసిఁడిచెట్టు.

విషధరనిలయము సం. వి. అ. పుం. నాగలోకము, పాతాలము.

విషధరము సం. వి. అ. పుం. 1. సర్పము, పాము. 2. మేఘము, మబ్బు.

విషపుచ్ఛము సం. వి. అ. పుం. తేలు, వృశ్చికము.

విషపుష్పకము సం. వి. అ. పుం. రోగవిశేషము, విషపువ్వులు తినుటవలనఁ గలిగిన రోగము.

విషపుష్పము సం. వి. అ. న. నీలోత్పలము, నల్లకలువ.

విషప్రయోగము సం. వి. అ. పుం. విషము పెట్టుట.

విషమకర్ణము సం. వి. అ. పుం. 1. (గణిత) సమానముగాలేని కర్ణములు (ఎదురుగానుండు రెండు మూలలు కలుపు గీఁతలు) గల చతుష్కోణము. 2. సమకోణముగాఁ జేయఁబడిన త్రిభుజము యొక్క కర్ణము, ఎదురుగానుండెడి రెండుమూలలు కలుపు గీఁత.

విషమకర్మము సం. వి. న్. న. (గణిత) రెండు సంఖ్యల వర్గముల భేదమును, ఆ సంఖ్యల మొత్తమైనను భేదమైనను దెలిసినచో, ఆ సంఖ్యలను కనిపట్టు పద్ధతి.

విషమచతురస్రము సం. వి. అ. పు. సమముకాని నలుప్రక్కలుగల న్యాసము.
(ఇట్లే: విషమచతుర్భుజము)

విషమచ్ఛదము సం. వి. అ. పుం. సప్తపర్ణము, ఏడాకులయరఁటి. (వృ. వి.)

విషమజ్వరము సం. వి. అ. పు. నడుమనడుమ తగ్గుచు హెచ్చుచుండెడి జ్వరము.

విషమత్రిభుజము సం. వి. అ. పుం. (గణిత) సమానముకాని మూఁడుభుజములుగల న్యాసము.

విషమదారి మి. వి. వృక్షవిశేషము.
సీ. వెలఁగ విషమదారి వెట్టికుందెన మంచికుందెన కలబంద గువ్వగుత్తి. హంస. 4. 10.

విషమనయనుఁడు సం. వి. అ. పుం. విషమాక్షుఁడు. (ఇట్లే విషమనేత్రుఁడు, విషమలోచనుఁడు, విషమాక్షుఁడు. మొ.)

విషమము సం. విశే. (అ. అ. అ.) 1. సమముకానిది, మిట్టపల్లములు గలది. 2. సమానముకానిది, హెచ్చుతగ్గులు కలది. 3. బేసియైనది, అయుగ్మము. 4. కఠినమైనది, దుర్బోధము, సులభముగా బోధపడనిది. 5. దుర్గమము, పోవుటకుఁ గష్టమైనది. 6. ముదుకనైనది 7. వంకరయైనది. 8. బాధాకరమైనది, శ్రమము గలిగించునది. 9. తీవ్రమైనది. 10. అపాయకరమైనది, భయంకరమైనది. 11. ప్రతికూలమైనది. 12. అసాధారణమైనది, సాటిలేనిది. 13. కుటిలమైనది, కుత్సితమైనది. 14. దుష్టము, చెడ్డది. 15. భిన్నము, వేఱైనది.
వి. అ. న. 1. మిట్టపల్లము లుండుట. 2. బేసియగుట. 3. దుర్గమప్రదేశము, కొండకోనమొ. 4. కష్టస్థితి 5. విషమప్రదేశము, నిమ్నోన్నతమైన నేల. 6. విషమాలంకారము, అరాలంకారము 7. వృత్తభేదము.

విషమవిభాగము సం. వి. అ. పుం. హెచ్చుతక్కువలుగఁ బంచిపెట్టుట.

విషమశరుఁడు సం. వి. అ. పుం. బేసి బాణములు గలవాఁడు, మన్మథుఁడు.
(ఇట్లే: విషమబాణుఁడు, విషమాయుధుఁడు మొ)

విషమశిష్టము సం. వి. అ. న. అనుచితమైన శాసనము, పనికిమాలినయాజ్ఞ.

విషమశీలుఁడు సం. విశే. (అ. అ. అ) ప్రతికూలస్వభావముగలవాఁడు, వికటమయిన స్వభావము కలవాఁడు, చిఱచిఱలాడెడువాఁడు.

విషమస్థుఁడు సం. విశే. (అ. అ. అ.) 1. మిట్టపల్లములుగలచోట నున్నవాఁడు. 2. కష్టములో నున్నవాఁడు, అపాయస్థితిలో నున్నవాఁడు.

విషమించే సం. అ. క్రి. అపాయము తెచ్చు.
సీ. పలికతో మేల మెప్పుడు విషమించుఁబడుచుతో నవ్వివ భంగపఱుచు. నీతిసీ. శ. 52.

సీ. రాకేందుముఖ నీవు నేకరూపముదాల్చి విష
మింప వేల యోవిషమశరుఁడ. భాను. 3. 56.

విషమితము సం. విణ. (అ. ఆ. అ.) 1. విషమముగాఁ జేయఁబడినది, మిట్టపల్లములు గలదిగాఁ జేయఁబడినది, వంకరగాఁ జేయఁబడినది 2. ముడిచికొనునట్లు చేయఁబడినది, సంకుచితముగా చేయఁబడినది. 3. కష్టమగునట్లు చేయఁబడినది.

విషము సం. వి. అ. పుం. న. గరళము, వత్సనాభి.
వ. 1. నీరు, జలము. 2. తామరతూఁడు, 3. గోపరసము, బాలెంతబోళము.

విషమృత్యువు సం. వి. ఉ. పుం. ఒకానొక పక్షి, చకోరము.

విషమేషువు సం. వి. ఉ. పుం.=విషమశరుఁడు.

విషయకము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఒక వస్తువునకు సంబంధించినది. 2. (సమాసాంతమున) ఒకదానినిగూర్చి చెప్పునది, ఒకయంశము విషయముగాఁ గలది.
(ఉదా: దానవిషయక గ్రంథము.)

విషయగ్రామము సం. వి. అ. పుం. ఇంద్రియార్థముల సమూహము, శబ్దాది విషయముల సమూహము.

విషయాభిరతి సం. వి. ఇ. స్త్రీ. ఇంద్రియార్థములయందాసక్తి, ఐహికానందములయందలి కోరిక.
(ఇస్లే: విషయనిరతి, విషయాసక్తి మొ.)

విషయప్రసంగము సం. వి. అ. పుం. విషయాభిరతి.

విషయము సం. వి. అ. పుం. 1. ఇంద్రియార్థము, ఇంద్రియగోచరమగుశబ్దాదికము, భోగసాధనము. 2. లౌకికార్థము, వ్యాపారము. 3. ఇంద్రియానందము. 4. పదార్థము, వస్తువు. 5 లక్ష్యవస్తువు, లక్ష్యము. 6. తిరిగెడిచోటు, సంచరింపవీలగు ప్రదేశము. 7. పని, కృత్యము, ప్రధానకార్యము. 8. ప్రస్తావము, ప్రకరణము, సంగతి. 9 వివరింపఁదగిన యంశము, (మీమాంస) అధికరణమందలి యైదంశములలో మొదటిది (శ్లో. విషయోవిశయశ్చైవ పూర్వ పక్షస్తథోత్తరం, నిర్ణయశ్చేతి సిద్ధాంతశ్శాస్త్రేధికరణం స్మృతమ్) 10. స్థానము, ప్రదేశము. 11. దేశము, గ్రామ సమూహము, మండలము. 12. శరణము, రక్షకస్థానము, నీడపట్టు. 13. వీర్యము, శుక్రము. 14. మతసంస్కారము, కర్మము. 15. అయిదుసంఖ్య. 16. (అలం) ఆరోపాశ్రయము.
ఉదా: అజ్ఞానతిమిరము, ఇట తిమిరత్వారోపమున కాశ్రయ మజ్ఞానము.

విషయసుఖము సం. వి అ. పుం. భోగ్యవస్తువులవలనఁ గలిగెడి యానందము, ఇంద్రియానందము.

విషయాత్మకుఁడు సం. విణ (అ. ఆ. అ.) భోగవస్తువులయందే మనస్సు గలవాఁడు, భోగపరుఁడు, ఇంద్రియసుఖము గోరువాఁడు,

విషయాభిలాషము సం. వి. అ. పుం. విషయాభిరతి.

విషయాసక్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) ఇంద్రియసుఖములందాసక్తి గలవాఁడు, ఐహికసుఖములను గోరువాఁడు. (ఇస్లే : విషయనిరతుఁడు.)

విషయి సం విణ. (న్. ఈ. న్.) విషయాసక్తుఁడు, భోగలాలసుఁడు.
వి న్ పుం. 1. లోకజ్ఞుఁడు, లోకజ్ఞానముగలవాఁడు. 2. రాజు. 3. మన్మథుఁడు. 4 ఇంద్రియ సుఖాసక్తుఁడైన మనుష్యుఁడు, భోగి.
న. 1. జ్ఞానేంద్రియము, త్వగాది. 2. జ్ఞానము, ఎఱుక.

విషయించు సం. స. క్రి. 1. ఉద్దేశించు.
సీ విద్వజ్జనులు నిన్ను విషయించి వత్తురు ... నైష. 6. 110.
2 రమించు, మైథునముచేయు.
క. ... వినుము చంద్రరేఖా, శశకమువలె నిన్నుఁ జేతఁబట్టి యెవరినిన్, విషయింపనీయ గట్టిగ మృషగాదని వలికె ... చంద్ర. వి. 3. 153.
ఉ. బండరువారి పాపికిని బైటి పసారమెకాని యందులో, పుండట యెల్లవంకఁ జెడి పోదుఁగదా విషయింపఁబోయినన్. క్రీడా. పీఠి. 53. పా.

విషయీకరించు సం. స. క్రి. విషయముగాఁజేయు, తెలిసికొను.
వ. స్వస్వరూప పరమాత్మస్వరూపంబుల విషయీకరింప నెఱుఁగమి సహజానంద ముఖుఁడయి... (కవిక. 5. 100.)

విషయైషి సం. విశ. (న్. జీ. న్.) భోగములు గోరువాఁడు, ఇంద్రియసుఖము గోరువాఁడు.

విషయోపసేవ సం. వి. ఆ. స్త్రీ. విషయాభిరతి.

విషవిద్య సం. వి. ఆ. స్త్రీ. విషము పోఁగొట్టు విద్య, విషప్రతిక్రియ.

విషవృక్షన్యాయము సం. వి. అ. పుం. చూ. న్యాయము.

విషవృక్షము సం. వి. అ. పుం. విషముగల చెట్టు, ముసిఁడిచెట్టు.

విషవేగము సం. వి. అ. పుం. విషముయొక్క తీవ్రప్రసారము.

విషశూకము సం. వి. అ. పుం. కందురీఁగ.

విషశృంగి సం. వి. న్. పుం. = విషశూకము.

విషసూచకము సం. వి. అ. పుం. చకోరము.

విషసృ(క్క)క్వము సం. వి. న్. పుం. కందురీఁగ.

విషహంత్రి సం. వి. ఈ. స్త్రీ. తెల్లదింటెన. (వృ. వి.)

విషహృదయుఁడు సం. విశ. (అ. ఆ. అ) విషముగల మనస్సు వాఁడు, ద్వేషబుద్ధిగలవాఁడు.

విషహ్యము సం. విశ. (అ. ఆ. అ.) 1. సహింపఁదగినది, ఓర్వఁదగినది. 2 నిశ్చయింపసాధ్యమైనది. 3. సాధ్యమైనది.

విషాంకురము సం వి అ. పుం. 1. ఈఁటె. 2. కొనను విషము పూసిన బాణము.

విషాంతకము సం. విశ (అ. ఆ అ.) విషమును బోఁగొట్టునది, విషమునకు విరుగుడైనది.

విషాంతకుఁడు సం. వి. అ. పుం. శివుఁడు

విషాక్తము సం. విశ. (అ. ఆ. అ) విషముఁ బూయఁబడినది.

విషాణము సం. వి. అ. పుం. న. 1. ఎద్దు మొదలగువాని కొమ్ము. 2. ఏనుఁగుదంతము. 3. పంది (అడవిపంది) కోఱ, వరాహదంష్ట్ర. 4. చెంగల్వకోస్టు (వృ. వి.)

విషాణి సం. విశ (న్. నీ. న్.) విషాణములుకలది. వి. న్. పుం. 1. కొమ్ములుగల జంతువు, దంతములుగల జంతువు. 2. ఏనుఁగు. 3. ఎద్దు. 4. వరాహము.

విషాదము సం. వి. అ. పుం. 1. దుఃఖము, చింత. 2. ఆశాభంగము, ఆశలుడుగుట, నిరాశ. 3. దౌర్బల్యము, కృశత్వము. 4. తెలివిలేమి, స్మృతిలేమి.

విషాది సం. విశ. (న్. నీ. న్.) దుఃఖముగలవాఁడు, దుఃఖితుఁడు.

విషాదించు సం. అ. క్రి. ఖేదపడు.

క. శిరమున రక్తము వెడలఁగ, బొరలెడు తన
విభునిఁ జూచి పొడమిన వగతోఁ, బరుషధ్వని
వాపోవుచు, గరము విషాదించు క్రౌంచిఁ గను
గొని కరుణన్. భా. రా. బాల. 7.

విషాపహము సం. విశ. (అ. ఆ. అ.) విషమును బోఁగొట్టునది, విషమునకు విరుగుడైనది.

విషారము సం. వి. అ. పుం. పాము, సర్పము.

విషాలువు సం. విశ. (ఉ.) విషముగలది.

విషాస్య సం. వి. ఆ. స్త్రీ. నల్లజీడి (వృ. వి.)

విషాస్యము సం. వి. అ. పుం. పాము, సర్పము. (ఇట్లే : విషాననము.)

విషువత్తు సం. వి. త్., న్. 1. విషువము, సమరాత్రిందినకాలము, 2. యజ్ఞమున నడిమి దినము. (విల్యమ్సు.)

విషువచ్ఛాయ సం. వి. ఆ. స్త్రీ. నీడగడియారపు ముల్లుయొక్క మధ్యాహ్నపునీడ, వేళ తెలిసికొనుటకై యుపయోగపడు మధ్యాహ్నపు నీడ.

విషువ(ద్ది)దినము సం. వి. అ. న. రేయుంబవలును సమప్రమాణముగా నుండెడి దినము, సమమయిన రాత్రి దిన ప్రమాణముగల దినము.

విషువద్రేఖ సం. ఆ. స్త్రీ. భూగోళముమీఁద సరిగా మధ్యను తూర్పు పడమరల కుండెడు రేఖ.

విషువము సం. వి. అ. పుం. మేషతులారాసుల ప్రథమాంశము, రాత్రిం దివాభాగములు సమప్రమాణములుగా నుండెడి యంశము, సమరాత్రిందిన కాలము.

విషువ(త్సం)సంక్రాంతి సం. వి. ఇ. స్త్రీ. తులామేష రాసులలో నొకదానియందు సూర్యుఁడు ప్రవేశించుట.

విషూచిక సం. వి. ఆ స్త్రీ. విరేచనముల జబ్బు, బేది రోగము, కలరా.

విష్కందము సం. వి. అ. పుం. 1. చెదరుట. 2. వెడలిపోవుట.

విష్కంభ(క)ము నం. వి. అ. పుం. 1. విఘ్నము, అడ్డంకి. 2. తలుపుగడియ, అడ్డుగట్టి. 3. ఇంటికి మూలాధారమైన దూలము. 4. స్తంభము, రాడు. 5. వృక్షము. 6. రూపకాంగభేదము, (నాటకముల యందు రెండంకములకు నడుమ నొకటిలేక రెండు పాత్రములు ప్రవేశించి నాటక కథావస్తువును-జరిగిన దానిని రాఁబోవుదానిని – సంగ్రహముగా సభ్యులకుఁ దెలియఁజేయు భాగము) 7. ఒక వలయముయొక్క మధ్యరేఖ, వ్యాసరేఖ 8. యోగులభ్యసించెడి బంధ విశేషము. 9. విస్తారము, వెడల్పు. 10. జ్యోతిశ్శాస్త్ర సంబంధమైన యిరువదియేడు యోగములలో మొదటిది.

విష్కంభి నం. వి. న్. పుం. తలుపుగడియ.

విష్కంభితము నం. విశే. (అ. ఆ. అ.) అడ్డుపెట్టఁబడినది, విఘ్నము గలిగింపఁబడినది.

విష్కిరము నం. వి. అ. పుం. 1. చిమ్ముట, వెదజల్లుట. 2. చీల్చుట. 3. పక్షి. 4. కోడిపుంజు, కోడిజాతిలోఁ జేరినపక్షి.

విష్టంభము నం. వి. అ. పుం. 1. దృఢముగా ఆనుకొనుట. 2. విఘ్నము, అడ్డంకి, నిరోధము. 3. మూత్రనిరోధము, మలనిరోధము. 4. పక్షవాతము. 5. నిలుచుట, ఆగుట. 6. పాదన్యాసము, అడుగుపెట్టుట.

విష్టంభి నం. విశే. (న్. నీ. న్.) 1. అడ్డగించునది, నిరోధించునది. 2. స్తంభింపఁజేయునది, మొద్దుబాఱఁ జేయునది.

విష్టపము నం. వి. అ. పుం., న. జగత్తు, భువనము.

విష్టపహారి నం. విశే. (న్. ణీ. న్.) లోకరంజకుఁడు, ప్రపంచమును రంజింపఁ జేయువాఁడు.

విష్టబ్ధము నం. విశే. (అ. ఆ. అ.) 1. గట్టిగా అదుమఁబడినది. 2. ఆశ్రయమీయఁబడినది, బలపఱుపఁబడినది. 3. విఘ్నితము, అడ్డగింపఁబడినది. 4. స్తంభింపఁజేయఁబడినది.

విష్టరము నం. వి. అ. పుం. 1. (పీఁట, బల్ల మొదలైన) ఆసనము. 2. యజ్ఞమునందు 'బ్రహ్మ'కిచ్చెడి పీఠము. 3. దర్భలతో వల్లిన చాప, కుశాసనము. 4. కుశముష్టి, పిడికెడు కుశము. 5. చెట్టు.

విష్టరశ్రవుఁడు నం. వి. స్. పుం. విష్ణుదేవుఁడు.

విష్టి నం. వి. ఇ. స్త్రీ. 1. వ్యాప్తి, వ్యాపించుట. 2. ఉద్యోగము, పని. 3. జీతము, కూలి. 4. వెట్టి, జీతములేనిపని. 5. పంపుట. 6. నరకనివాసము. 7. (జ్యోతి) పంచాంగములలోని కరణములలో నొకటి. (భద్రకరణము.)

విష్ఠ నం. వి. ఆ. స్త్రీ. 1. మలము, పురీషము 2. ఉదరము, కడుపు.

విష్ఠలము నం. వి. అ. న. దూరప్రదేశము.

విష్ఠించు నం. అ. క్రి. విష్ఠచేయు, పెరుగు, మలవిసర్జనముచేయు. (శ. ర., బ్రౌ.)

విష్ణుక్రాంత నం. వి. ఆ. స్త్రీ. నల్లదింటెన. (వృ. వి.)

విష్ణుగుప్తుఁడు నం. వి. అ. పుం. చాణక్యుని మఱియొక పేరు.

విష్ణుచక్రము మల్ల బంధవిశేషము.

వ. నరనామధేయంబులగు గతులును, విష్ణుచక్రంబును, రామబాణంబును, నాగబంధంబును ... మల్లుపు. 3. 68.

విష్ణుదైవత్యము నం. విశే. (అ. ఆ. అ.) విష్ణువు అధిష్ఠానదేవతఁగలది.

వి. అ. న. శ్రవణనక్షత్రము.

విష్ణుపదము నం. వి. అ. న. 1. ఆకాశము, మిన్ను. 2. క్షీరసాగరము. 3. గయాక్షేత్రమునఁ బూజింపఁబడెడి విష్ణుదేవునిపాదము. 4. పద్మము, తామరపువ్వు.

విష్ణుపది నం. వి. ఈ. స్త్రీ. 1. గంగానది. 2. వృషభ, సింహ, వృశ్చిక, కుంభ రాసులలో సూర్యుని ప్రవేశము.

విష్ణుపురాణము నం. వి. అ. న. పదునెనిమిది మహాపురాణములలో నొకటి.

విష్ణుమాయ నం. వి. ఆ. స్త్రీ. 1. అనాదియైన యవిద్య. 2. దుర్గాదేవి.

విష్ణురథము నం. వి. అ. పుం. గరుత్మంతుఁడు. (ఇట్లే: విష్ణువాహ్యము.)

విష్ణురాతుఁడు నం. వి. అ. పుం. పరీక్షిత్తు. (ఒకానొక రాజు.)

విష్ణువల్లభ నం. వి. ఆ. స్త్రీ. 1. లక్ష్మి. 2. తులసి.

విష్ణువు నం. వి. ఉ. పుం. 1. అంతటను వ్యాపించువాఁడు, వెన్నుఁడు, త్రిమూర్తులలో రెండపవాఁడు. (ఇతఁడు సత్వగుణప్రధానుఁడై లోకస్థితికర్తయై తనపని నిర్వహింప ననేకావతారములెత్తినవాఁడు.) 2. అగ్ని. 3. పుణ్యపురుషుఁడు. 4. విష్ణుస్మృతి రచించిన యొకానొక ముని. 5. అష్టవసువులలో నొకఁడు. 6. శ్రవణనక్షత్రము.

విష్పందము నం. వి. అ. పుం. అదరుట, ధాతువులు కొట్టుకొనుట, గుండెలు కొట్టుకొనుట.

విష్ఫారము నం. వి. అ. పుం. 1. టంకారము, వింటినారిధ్వని 2. కంపము, వణఁకు,

విష్యందము నం. వి. అ. పుం. కారుట, బొట్లు బొట్లుగాఁబడుట.

విష్యము నం. విశే. (అ. ఆ. అ.) విషముచేఁ జంపఁదగినది.

విష్వక్సేనప్రియ నం. వి. అ. స్త్రీ విష్ణుప్రియ, లక్ష్మి.

విష్వక్సేనుఁడు నం. వి. అ. పుం. 1. విష్ణువు. 2. విష్ణుదేవుని ప్రధానపరిచారకులలో నొకఁడు.

విష్వణము నం. వి. అ. న. భోజనము. తినుట.

విష్వద్ర్యం(ద్ర్య)చము నం. విశే. (చ్. ద్రిచీ. చ్.) అంతటను వ్యాపించినది, సర్వవ్యాపకమైనది.

విష్వాణము నం. వి. అ. పుం. = విష్వణము.

విసంకటము నం. విశే. (అ. ఆ. అ.) భయంకరము, ఘోరమైనది.

వి. అ. పుం. 1. సింహము. 2. ఇంగుదీవృక్షము, గారచెట్టు.

విసంగతము నం. విశే. (అ. ఆ. అ.) సంగతముకానిది, పొసఁగనిది, ఇంపుగాలేనిది.

విసంచుచేయు స. క్రి. చెఱుచు, ధ్వస్తముచేయు. (క. విసంచిసు. = 1. ముక్కలగు. 2. బలహీనమగు.)

గీ. అలసవలితంబులైన కటాక్షవీక్షణాంచలంబులు యువధైర్యకంచుకములు, చించి చీకాకుపఱచి విసంచుజేసె, రామవర్తనకేళి విరామవేళ. వైజ. 1. 131.

విసంధి నం. వి. ఇ. పుం. పద్యమునందలి పదముల కొండొంటితో సంధి (కూడిక) లేకుండుట. (కావ్యదోషములలోనొకటి.)

విసంయుక్తము నం. విశే. (అ. ఆ. అ.) విడిపోయినది.

విసంయోగము నం. వి. అ. పుం. విడిపోవుట.

విసంవాదము నం. వి. అ. పుం. 1. వియోగము. 2. మోసము. 3. మాటతప్పుట. 4. పరస్పర విరుద్ధముగా నుండుట. 5. వ్యతిరేకము.

విసంవాది నం. విశే. (న్. నీ. న్.) 1. అసంగతము, పరస్పర విరుద్ధమైనది. 2. భిన్నము, వ్యతిరేకమైనది. 3. వివాదపడునది, కలహించునది 4. అసత్యము నిజముకానిది 5. వంచకము, మోసపుచ్చునది. 6. ఆజ్ఞాభంగము చేయునది.

విసంష్ఠులము నం. విశే. (అ. ఆ. అ.) 1. చంచలము, కలఁతనొందినది. 2. సమయము కానిది, విషమైనది.

విసదారి వి. (నం. విషధారి.) సర్పము, పాము.

గీ. అలి నిరాచారులేయుండు నలువప్రోలు, బలసి విసదారులుండు పెంజిలువప్రోలు, కూడు నిదురయు నెపుడు జేకూఱకుండు, వేలుపులప్రోలు న మ్మేటి వీటి కెనయ. అచ్చ. రా. బాల. 31.

విసనకఱ్ఱ వి. (విసన + కఱ్ఱ) వీవన, తాళవృంతము.

ఆ. కప్ర... వలపు, గ్రమ్ము పూల విసనకఱ్ఱచే వీచుచు ... నీలా. 3. 32.

సీ. విపైఎగొడుగులువిసనకఱ్ఱలు ప్రబం. 1. 57.

విసపరి విశే. దుష్టుఁడు, దుష్టురాలు.

ద్వి. పాపజాతులు విసపరులు వెడ్డరులు, మాటలమంచులు మందులమార్లు ... పండితా. పురా. 116. పొ.

విసపాల వి. (విసము + పాల) ఓషధీవిశేషము, ఒకానొక మందుచెట్టు. (శ. ర.)

విసపాలవిత్తు విశే (విసపాల + విత్తు) నాశకుఁడు, (ఇది యొకతిట్టు).

ద్వి. పదవిహీనుఁడు జగత్ప్రాణభక్షకుఁడు, వెదకి యీ విసపాలవిత్తు నేమందు. హరిశ్చ. ఉ. 2038.

సీ. దరిచేసి చెడుగొట్టు బెరికి దగాకోరు విసపాలవిత్తు చల్వసము దగులు ... హంస 5. 113.

విసపుమేఁతరి వి. (విసము + మేఁత + అరి) శివుఁడు.

వ. విసపుమేఁతరైయె తిరిగి యిచ్చుట యను నన్నట్లు యుండును. మృ. వి. 1. 22.

విసపుమ్రాను(ఁకు) వి. (విసము+మ్రాను.) విష వృక్షము.

ఆ... అందు విసపుమ్రాఁకులైయున్న చెఱుకుగురే, ద్రిమ్మరుల నడంచి తమ్మికంటి...నీలా. 1. 80.

విసబొద్ది వి. (విసము+బొద్ది) పాఠ, ఒకానొకచెట్టు.

సీ... విసబొద్ది యనఁగను వెలయుఁ బాఠ. ఆం భా. 2. 54.

సీ. సహదేవి జుట్టువు చలిపిండి చిటిముటి పెన్నేరు విసబొద్ది పిండిదొండ. హంస. 4. 10.

విసమాలుచే(ల్చు) న. క్రి. రూపుమాపు.

ద్వి. వసదులన్నియు వచ్చి వందరలాడి, వెసజిన ప్రతిమల విసమాల్తు నిదియ. బస. పు. 6. 574.

విసము వి. (సం. విషం.) 1. గరళము

చం. ... పయోజగర్భుఁడు సుధాసధారలు రెంటిలో విసంబులు చిలికించి చేసెనొకొ బొల్పెసలారఁగ దీని నేత్రముల్. నైష. 3. 116.

సీ....ముఖరాగమును గళంబున విసంబు. వసు. 3. 123.

(వ బ ల క భేదమున బిసమని యర్థాంతరము.)

సీ. ఎడనెడ విసముగ్రక్కెడు పాములను మెడఁ గూర్పఁజెల్లునె మీకుఁగొమ్మలార. నీలా. 3. 34.

2. నీరు.

సీ. మించు చూపుచునె నమ్మించి నిల్కడయేది విస మొసంగెడు మబ్బుఁ గొనరనేల. యయా. 1. 28.

(ఇది రెండర్థములకు నుదాహరణము.)

జ : విసపాల, విసపాలవిత్తు, విసపుమేఁతరి, విసపు మ్రాను, విసబొద్ది.

విసరణము సం. వి. అ. న. ప్రసరణము.

విసరము సం. వి. అ. పుం. 1. వెడలుట. 2. ప్రసరించుట, వ్యాపించుట. 3. సమూహము, మంద, గుంపు. 4. రాశి, ప్రోవు.

విసరియాడు = విసరు న. క్రి. (విసరి+ఆడు.) ఆడించు.

ద్వి. విమపీథిఁ దోఁకలు విసరియాడుచును, గురు వులు వాలుచు గునిసియాడుచును. రం. రా. యు. (శ. ర.)

విసరు న. క్రి. (సం. విసృ.) 1. ఆడించు.

క. తల విసరి వెల దగఁగ బో,యలకించలదయ్య... భార. అను. 2. 270.

2. త్రిప్పు.

గీ...పట్టి కోదండదండంబు పరిఘుగాఁగ, విసరు చును వచ్చె వేఱొండు వేలుపుఱోదు. పారి. 4. 70.

క. గద విసరివైచె నరకుఁడు ... ఉ. హరి. 1. 166.

వ. పుడమిపతి పెడవిసరు విసరి ... మనుచ. 4 115.

3. రువ్వు,

గీ. తప్పులేకుండ నేల నెత్తమ్మి మొగడ, విసరి వక్షఃప్రదేశంబు వ్రేటుగొంటి. హర. 1. 27.

గీ. విరహితతిమీఁది కోపానమరుఁడు దివియ, వేగమై పైఁడియొఱతోన విసరఁ గుట్లు, దునిసిబైటికి నసిథార దోఁచెననఁగ ... అము. 5.24.

వ. అప్పువ్వుదండఁ గ్రమ్మనఁ గ్రమ్మఱించివిసరి... హర. 6. 16.

4. ఖుజించు.

సీ. తల్లియిచ్చిన చల్ది తగ బిహ్మా వచ్చిన వెనుకఁ జూడక వేగ విసరగలవు. సిం. నార. 38.

5. వీజనముచేయు, విసనకఱ్ఱ నాడించి గాలి ప్రస రించునట్లు చేయు.

సీ. ఇల్లిల్లుదిరుగ నొక్కింతబ్బు శిఖ యత్నైనే నింటిలోఁ బూరి యిడి విసరక, రాఁజదు... అము. 4. 127.

గీ. అనుచు వెతనొందు జనకుని యానసంబుఁ, జూచి యడలూన భాషించె సుందరాంగి, శాంతిమై రాఁజఁబెట్టిన పావకంబు, వీవనం బునఁ జైపయి విసరినట్లు. కృ. శకుం. 3. 103.

గీ...బహుళ నిజదేహ లేపన పరిమళములు, సోడు ముట్టంగ నొక్కతె సురటి విసరె. వరాహ. 9. 139.

6. చూర్ణముచేయు.

ఉదా : కందులువిసరు, పిండివిసరు, మొ.

అ. క్రి. 1. వీచు.

క. .... పఱదు లఱచె నుల్కలువడె, నెఱిచెడి సుర గాలి విసరె నిలువక పెలుచన్. ఉ. హరి. 2. 24.

క. ... స, మ్మృగ్గంధవహము తనువుల, మొగ్గ చెమటలాఱ విసర ముదితాత్మకులై. వరాహ. 7. 56.

2. కురియు.

సీ విసరునో శృంగార సత్సృష్టి కొప్పునఁ దొలఁకునో యమృతంబు పలుకులందు నిరం. 4 81

వి. 1. వీచుట.

వ. .... పెల్లడరు నిట్టూర్పుగాడ్పు విసరులన్‌గసరెత్తి ... మనుచ. 3. 8.

2. ఆడించుట.

సీ. తోరంపుటూర్పులఁ దొడరి పాతాళముదాఁకంగ సాగరౌఘములు గలఁగ, వికటంపు కెంటుకల విసరున నుపాంగు తుప్పెందంబు దూ పడంగ. హరి. ఉ. 5. 161.

3. దెబ్బ, పోటు.

క. అసురుసురని సొలయున్ రాజసురేంద్రుఁడు మలయపవను చలికసరునకున్, బిసరుహశరు శరవిసరు పు, మసురునకుం దడిసి కినలముల విసరువకున్. కవిరా. 5. 265.

4. రువ్వుట.

వ. ... పుడమిపతి పెడవిసరు విసరి ... మనుచ. 4. 115.

5. మల్లవిద్యావిశేషము.

వ. ... ఝాటు మొదలగు పదునాలుగువిసరులు. ప్రబంధ. 78.

జః విసరియాడు, విసరుజాయి.

విసరుజాయి వి. (విసరు+జాయి) తిరుగలి. (త్రొ., వా)

విసర్గము నం వి. అ. పుం. 1. త్రోసిపుచ్చుట. నిరాసము. 2. ఉద్యోగాదులనుండి తొలఁగించుట. 3. పరిత్యాగము, విడిచిపెట్టుట. 4. ఈవి, దానము. 5. కాఱుట, స్రవించుట. 6. సృష్టి, సృజనము. 7. (మల) విసర్జనము 8. ఎడఁబాసిపోవుట. 9. మోక్షము. 10. దీప్తి, కాంతి. 11. విసర్జనీయము, రెండుసున్నలు గుర్తుగాఁగలవర్ణము. 12. సూర్యుని దక్షిణదిగ్గమనము, దక్షిణాయనము. 13. మేఢ్రము, మగగుఱి. 14. ప్రళయము.

విసర్జనము నం. వి. అ న. 1. స్రవింపఁజేయుట, కార్చుట. 2. దానము, ఈవి. 3. వట్టిదిగాఁజేయుట. 4. పరిత్యజించుట, వదలివేయుట. 5 ఉద్యోగమునుండి తొలఁగించుట. 6. దేవతనుద్వాసనముచేయుట, పూజాంతమున యథాస్థానమునకుఁ బంపుట. . వృషోత్సర్జనము, కొన్నిసమయములయందు వృషభమును యిథేచ్ఛము విడుచుట.

విసర్జనీయము నం. విశే. (అ. ఆ అ) 1. విడువదగినది. 2 ఈయఁదగినది. 3. పరిత్యజింపఁదగినది. 4. స్రవింపఁజేయఁదగినది.

వి. అ పుం విసర్గము, రెండు నెఱసున్నలు గుర్తుగాఁగల వర్ణము.

విసర్జించె నం. స. క్రి. విడుచు.

వ. .... పద్యపూరణంబులకు నాదికారణంబులైన సంస్కృతాంధ్రభాషలంగల జల్లులు విసర్జించి... (వరాహ. 1 9.)

విసర్జితము నం. విశే (అ. ఆ. అ.) 1. ఇయ్యఁబడినది, దత్తమైనది 2 విడిచిపెట్టబడినది, పరిత్యక్తము. 3. పంపఁబడినది, ప్రేషితము. 4. ఉద్యోగాదులనుండి తొలఁగింపఁబడినది. 5. ప్రసరింపఁజేయఁబడినది.

విసర్పఘ్నము నం. వి. అ. న. మైనము.

విసర్పణము నం. వి. అ. న. ప్రాఁకుట, జేరుగుట. 2. వ్యాపించుట, ప్రసరించుట.

విసర్పము నం. వి. అ పుం. 1. ప్రాఁకుట, జేరుగుట. 2. వ్యాపించుట, ప్రసరించుట. 3. ఆకస్మికమైన కర్మఫలము. 4. చర్మరోగ విశేషము.

విసర్పి నం. వి. ఇ. స్త్రీ చర్మరోగవిశేషము.

విసర్పిక నం. వి. అ. స్త్రీ. =విసర్పి.

విసవిస వి గాలివీచుట, కత్తి మొ త్రిప్పుట, నవ్వుట, నడచుట, ఊఁదుట, కోయుట మున్నగువానియందలి ధ్వని కనుకరణము.

(క) గాలివీచుటయందు.

సీ. ఉసురు లూడాడ విసవిస విసరి ముసరి, దొసఁగు
లెసఁగించు సురుగాడ్పు తుటుముడాడి, కడలి
తద్దయు గడగడ వడకుదాని, వేల్పురాకన్నెఁ
గాంచి రావెలఁదు లపుడు. రసిక. 4.47.

సీ. ప్రళయ వాతూల మంబర మావరించుచు విస
విస నమితమై విసరసాగె. వేం. మా. 1. 46.

(చ) కత్తి మొ. త్రిప్పుటయందు.

వ. అసదృశంబులగు ముసలంబులు కర బిసరు
హంబుల విసవిసం ద్రిప్పి ... (అని. 4. 76.)

(ఛ) నవ్వుటయందు.

వ. విసవిస నగు మొగము మెఱుంగులు దశదిశలం
బసలు కొలుప ... (భాగ. 8. 286.)

వ. వింతవింత వలపుగొలుపు పొలుపుగల కళావతీ
విమలవదనకమలంబులఁ జేరంజని తదీయ నాసా
చంపక ప్రసూనవాసనానిలంబు లొయ్యనం
బొరయ వెఱచి యసమకుసుమరస విసరంబులు
వెసమెసవి విసవిస నగుచు. భామా. 1. 1. 53.

(జ) నడచుటయందు.

క. అని పలికి కలికి తొయ్యలి, తనుసంతాపంబు
వాపఁదలఁచి విసవిసన్, జనిబిస విసరముఁ జిగు
రులు, ననలుం బుపొళ్లుఁ దెచ్చి నైపుణి మెఱ
యన్. రాజ. 3. 107.

(ఝ) ఊఁదుటయందు.

ద్వి. వెసఁబుటంబులఁ బెట్టి విసవిస నూఁద ... నవ
నాథ. 5. 211. పొ. 21. పం.

(ఞ) కోయుటయందు.

గీ. ... చంపకాశోకవాం బెక్కు సొంపుమీఱు,
కుసుమ విసరంబు విసవిసఁ గోయుచుండ ....
ధర్మ. 3. 164.

విశే. (సం. విసరః) ప్రసరించునది, సాఁగునది.

చ. వసుమతి వేయిపాదములవానికిఁ బుట్టిన చాయ
పట్టికిన్, విసవిస గాదు కాలొకటి ... వైష.
8. 72.

విసారము సం. వి. అ. పుం. 1. వ్యాపించుట, ప్రస
రించుట. 2. ప్రాఁకుట, జరుగుట. 3. చేఁప.
న. 1. కొయ్య. 2. కలప.

విసారి సం. విశే. (న్. త్రి. న్.) 1. వ్యాపించునది.
2. ప్రాఁకునది, జరుగునది.
వి. న్. పుం. చేఁప.

ఈ. స్త్రీ. వాతావరణము, వాయుమండలము.

విసికించు స. క్రి. (√ విసుకు.) విసిగించు.

క. పసగా జీతము పెట్టక, పసచేత నుపాయము
నను బని గొను బంటున్, విసికింపక తగులబ్ధము,
పొసఁగగ దళమాంశ మిచ్చి పుచ్చఁగవల
యున్. విజ్ఞా. 2. 37.

విసిపలక వి. పరుండెడు పెద్దబల్ల.

సీ. పలక యనంగను ఫలకమౌ శయ్యార్థఫలక
మొప్పును విసిపలక యనఁగ ... ఆం. భా.
2. 166.

విసిమాలు అ. క్రి. (√ విసుకు.) మిక్కిలి విసుగు.

వ. విప్రవాటంబులఁ బ్రతిగేహంబును పరిభ్రమించి
విసివి విసిమాలి వేసరి యారటఁ బొందిసొలసి
జూఁకించి తూలి దూఁపటిలి ... భీమ. 2. 101.

ఉ. మానక వేఁడివేఁడి విసిమాలుచు ... షో. 4.
(శ. ర.)

విసుకు వి. విసుగు, విసువు.

ఆ. అట్టు లేసియేసి యలపును విసుకును, వెఱఁగుఁ
బొడమి రాచవేల్పు వేఁడు, నేయఁ దెలియ
లేక చిన్నఁబోవుచు బిగి, యుడిగి మోమువంచి
యూరకుండె. అచ్చ. రా. యు. 5. 52.

జ. విసికించు. విసిమాలు.

విసుగు వి విసువు, నిర్వేదము, వేసరుట.

గీ. వింటఁ గొని వ్రేయవ్రేయఁగ విసుగుఁపుట్టె ...
హర. 7. 81.

విసుఁగు అ. క్రి. వేసరు, విసువునొందు, నిర్వేదము
నొందు.

పంచచామరము. ఇసీ యిసీ మొగంబుచూడ
కిల్లు వెల్వరించినన్, వెస న్విసింగి పోవు పిగ్గు
వీసమంతలేదు నీ, దెసం బనత్ ఘటించె దేర
త్రిమ్మరీ మఱిట్లు వచ్చి సారె సారె నన్నుఁ
గెర్లఁ జేయరాక పొమ్మిఁకన్. విప్ర.
4. 58.

(ఇచ్చట మాత్రము సబిందుకముగనున్నది.)

విసుమానము వి. (సం. విస్మయః) ఆశ్చర్యము.

క. అసమానదీప్తితో న, వ్వసుధాధర మవుడు
జాళువాకుందనపుం, బసిఁడి పెనురాశి యగు
చున్, విసుమాన మొనర్చె సిద్ధవిభునకు మిగు
లన్. పరమ. 1. 182.

ద్వి. విసుమాన మంది యవ్వేళ దేవేంద్రుఁ, డస మాన భీతిచే నందంద వడఁకి. ద్వి. పరమ. 2. 51. పా.

విశే. ఆశ్చర్యకరము, వింతయైనది.

ఉ. మానవకోటి నిట్టి విసుమానపుఁ బీనుఁగులైన వారి నెందైనను గంటిమే ... భార. విరా. 3. 7.

క. విసుమానమతని తేజో,రసపూరము నెగసె బ్రహ్మరంధ్రము మోవన్. కాశీ. 4. 178.

ఎగుడుదిగుడైనది.

సీ. విసుమానములుగాఁగ, పసతోడఁ జెనవెట్టి గెట్టెంబుగాఁ బ్రేవుఁ జుట్టినాఁడు. మనుచ. 4. 73.

విసురూపము సం. వి. అ. న. వికృతరూపము, వికృతాకారము.

ద్వి. వసుధ నానాసస్యవతియై ఫలించు, విసు రూప మగువాఁడు వెదకిన లేఁడు. రం. రా. ఉ. 133. పా. 23. పం.

విసువాసము వి. (సం. విశ్వాసః) నమ్మకము. (చూ. విసువాసి.)

విసువాసి విశే. (విశ్వాసీ.) నమ్మకముకలవాఁడు.

సీ. విసువాసి యనఁగను వెలయు విశ్వాసి ... ఆం. భా. 3. 10.

విసువు = విసుగు అ. క్రి. నిర్వేదమొందు, వేసరి.

సీ. మనలిరో కౌరవుల్ విసువక వైరంబు, గావించు పాపస్వభావు లెటిఁగి, క్రందునఁ జంపిరో ... (భార. ఆది. 7. 207.)

మ. ...కుసుమంబుల్ కబరీభరంబు చెవియాకుల్ మంగళాలంకృతుల్, విసు వొక్కింతయు లేక దాల్పవలయున్వివిన్ ... కాశీ. 272.

వి. నిర్వేదము.

మ. విసు వౌచున్నది కాలయాపనకు నువ్విళ్లూ రెడున్ భావముల్ ... (నైష. 8. 52.)

జ : విసువుకొను.

విసువుకొను అ. క్రి. (విసువు + కొను) నిర్వేదము నొందు.

గీ. సఖులు గావించు నుచితోపచారములకుఁ, జెలులు ధైర్యంబు దెలిపెడు పలుకులకును, మనసు గొలుపక హా దైవమా యటంచు, విసువుకొనుచున్న నవ్వేలవెలఁదిఁ జూచి. కవిరా. 3. 160.

విసూచిక సం. వి. ఆ. స్త్రీ. విషూచి.

విసూరణ సం. వి. ఆ. స్త్రీ. దుఃఖము.

విసూరణము సం. వి. అ. న. = విసూరణ.

విసూరిత సం. వి. ఆ. స్త్రీ. జ్వరము.

విసూరితము సం. వి. అ. న. పశ్చాత్తాపము, దుఃఖము.

విసృజనము సం. వి. అ. న. విడుచుట. (ఇది క్లేశ సాధ్యము.)

క. భూవర సస్యములను వి,స్థావిసృజన మొప్ప దంద్రు చారిత్రవిదుల్ ... భార. అను. 4.88.

విసృతము సం. విశే. (అ. అ. అ.) 1. వ్యాపించినది, విస్తీర్ణము. 2. చాఁపఁబడినది, చాఁగినది. 3. పలుకఁబడినది, ఉచ్చరింపఁబడినది. (విల్యమ్సు.)

విసృత్వరము సం. విశే. (అ. ఈ. అ.) 1. వ్యాపించునది. 2. ప్రాఁకునది, ఇటునటుజరుగునది.

విసృమరము సం. విశే. (అ. ఆ. అ.) ప్రాఁకునది, నెమ్మదిగా జరుగునది.

విసృష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రేరితము, ప్రసరింపఁ జేయఁబడినది. 2. విసరఁబడినది, ప్రయోగింపఁబడినది. (బాణాది) 3. సృజింపఁబడినది, నిర్మితము. 4. స్రవింపఁజేయఁబడినది, కార్పఁబడినది. 5, ప్రేషితము, పంపఁబడినది. 6. తొలగింపఁబడినది, ఉద్యోగాదులనుండి త్రోసివుచ్చఁబడినది. 7. దత్తము, ఈయఁబడినది. 8. పరిత్యక్తము, విడిచిపెట్టఁబడినది.

విసృష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. చాఁచుట, ప్రసరింపఁ జేయుట. 2. పరిత్యజించుట, విడిచి వైచుట. 3. ఈవి, దానము.

విస్తర వి. భోజనముచేసెడియాకు.

సీ. నికట కాననభూములకు నేఁగి మఱ్ఱియా,కులు దెచ్చి విస్తరల్ గూర్చి కూర్చి. శుక. 4. 108.

విస్తరము సం. వి. అ. పుం. 1. విస్తరించుట, వ్యాపించుట, వ్యాప్తి. 2. వివరము, అతి సూక్ష్మ విషయములను దెలుపుట. 3. బాహుళ్యము, అధిక్యము, శబ్దవైపుల్యము. 4. సమూహము, మొత్తము. 5. పాము, పడుక. 6. ఆసనము, పీఁట. 7. ప్రేమతో బ్రతిమాలుట.

విస్తరి=విస్తర వి. భోజనము చేసెడియాకు.

క. అనుమాటలు చెవి నిడ క్రా,యవ యిట్లని
పలుకుఁ దన్మృగాక్షీమణితోఁ, జనుమనుచుఁ
ద్రోయవిస్తరి, చినిఁగెడు నన్నట్లు వలపు చెడ్డది
సుమీ్మ. శుక. 2. 475.

సీ. విస్తళ్లుగుట్టి కోవెలనంబి వాకిటఁ గసవూడ్చి
లంజెల కాళ్లు పిసికి. (వేణు. శ. 41.)

విస్తరించు సం. స. క్రి. 1. సవిశేషముగ చెప్పు.

గీ. ... విస్తరింతు నైమిత్తిక విధులు మఱియు,నాదు
వాక్యములెల్ల మనస్కరింపు. మార్కం.
8, 170.

ఆ. ... విష్ణు దానియందు నిరతిశయస, మాద
రంబు గలదు నాదు చిత్తంబున, వినుము తద్వి
ధంబు విస్తరింతు. భార. శాం. 5. 21.

2. విస్తరిల్లఁజేయు.

ఆ. ... ఎంతకడిఁదియైన నిది యేను దీర్చి యీ,
విప్రునకుఁ బ్రియంబు విస్తరింతు. భార. ఆది.
6. 243.

విస్తరిల్లు(లు) సం. అ. క్రి. 1. అతిశయించు, మిక్కుటమగు.

సీ. అప్సరోవనితల యాటలు విలసిల్లె వెనఁబుష్ప
వర్షంబు విస్తరిల్లె ... మార్కం. 8. 168.

ఆ. ... వివిధతూర్య వేణు వీణారవంబును, విస్త
రిల్లె విపుల విభవయుక్తి. భార. ఆది. 7. 282.

2. వ్యాపించు.

గీ. ... ఆత్మబుద్ధి యనంగ నల్పాంతరంపు, వస్తు
వులు బుద్ధి యిన్నింట విస్తరిలుట. భార. శాం.
5. 168.

3. ప్రసిద్ధినొందు.

ఆ. ఘనత నశ్వదానగజదానదీక్షాగు,రుండునాఁగ
నవని రూఢికెక్కి,నట్టి మేటితాతయల్లూరి యన
మార,విభుఁడు పాకనాఁట విస్తరిల్లె. వి. 1.52.

విస్తారము సం. వి. అ. పుం. 1. వ్యాపించుట, విస్తరించుట, విరివియగుట. 2. వైశాల్యము, వెడల్పు, 3. ఆధిక్యము, వైపుల్యము. 4. వివరము, సూక్ష్మ విషయము. 5. వలయాకారవస్తువు మధ్య వ్యాసము. 6. చిన్నచెట్టు. పొద. 7. లేఁతచిగుళ్ళతోనున్న కొమ్మ. 8. శబ్దవిస్తృతి.

సీ. తగువారిఁ గాంచి యత్యద్భుతంబగు భవజ్జనకు
తెఱంగు విస్తారముప్ప,జెప్పిన వారలు ...
భార. అశ్వ. 3. 206.

(విస్తరమనుట న్యాయ్యము.)

విస్తారించు సం. అ. క్రి. విరివిచెందించు, విస్తరిల్లఁజేయు.

శా. నీరేజాంచితలోచనాయ హరయే నీలాంబు
దాంగాయ మా,యారాత్రించర ఖండనాయ
విభవే హర్యక్షవక్త్రాయ తా,ర్క్ష్యారూఢాయ
యటంచుఁ గూర్తురు నిరీహావిశ్వవిశ్రాంతి వి,స్తా
రింపన్ మనజస్తతంబులు గమున్ శార్దూల
విక్రీడితన్. (అప్పక. 4. 243. పొ.)

విస్తీర్ణపర్ణము సం. వి. అ. న. మానకము, ఒకవిధమగు దుంపజాతి. (వృ. వి.)

విస్తీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యాపించినది. 2. వెడలుపైనది. 3. విశాలము, విరివియైనది, పెద్దది

విస్తు వి. 1. ఆశ్చర్యము. 2. దుర్గంధము.(గ్రా.,వా.)

ద్వి. సాముసేయుచు మల్ల చఱచుచుఁ గోల,
వేమారుచూచుచు విస్తు కంపెసఁగ, బనసలు
చెప్పుచు బ్రమసి పాఱుచును (శ. ర. పా) పవ
నాథ 3. 208. పా, 18. పం.

విస్తృతము సం. విశే. (అ. ఆ. అ) 1. వ్యాపించినది, విస్తరిల్లినది. 2. వెడలుపయినది. 3. పెద్దది, విశాలము, విరివియైనది. 4. బహుళమైనది, సమృద్ధిగానున్నది, హెంపైనది.

విస్తృతి సం. వి. ఇ. స్త్రీ. 1. విస్తారము, విస్తరము, వ్యాప్తి. 2. వైశాల్యము, విరివి, ఆధిక్యము. 3. గుండ్రని వస్తువుయొక్క చుట్టుకొలత.

విస్పష్టము సం. విశే. (అ ఆ. అ.) 1. మిక్కిలి స్పష్టమైనది, విశదమైనది,బాగుగాఁ దెలిసినది 2 ప్రత్యక్షమైనది, అందరకుఁ దెలియవచ్చునది.

విస్ఫారము సం. వి. అ పుం. 1. కంపము, వణఁకు, అదరుట. 2. టంకారము, వింటినారి చప్పుడు, ధనుష్టంకారము.

విస్ఫారితము సం. విశే. (అ. ఆ. అ.) 1. చలింపఁజేయఁబడినది, కదలఁబడినది. 2. వణఁకినది, కంపమొందినది. 3. టంకారము గలదిగాఁజేయఁబడినది. 4. వ్యాపింపఁజేయఁబడినది, పెద్దదిగాఁజేయఁబడినది. 5. స్పష్టపఱుపఁబడినది, ప్రత్యక్షపఱుపఁబడినది. 6. స్పష్టమైనది,ప్రత్యక్షమైనది,విశదీకృతము.

విస్ఫురించు నం. అ. క్రి. ప్రకాశించు.

మాలిని. ... తేజో, వినరపిహితమూర్తుల్ విస్ఫురింప న్మునీంద్రా. (మార్కం. 1. 125.)

విస్ఫురితము నం. విశే. (అ. ఆ. అ.) 1. అదరినది, వణకినది, కంపించినది. 2. ఉబ్బినది, పెద్దదైనది.

విస్ఫులింగము నం. వి. అ. పుం. 1. అగ్నికణము, మిడుగురు. 2. ఒకవిధమైన విషము.

విస్ఫూర్జథువు నం. వి. అ. పుం. 1. అఱపు, గర్జనము, బొబ్బరింత. 2. పిడుగుచప్పుడు, వజ్రనిర్ఘోషము. 3. పిడుగువలె హఠాత్తుగాఁ దటస్థమైన విషయము. 4. తరంగముల మ్రోఁత, తరంగములపొంగు.

విస్ఫూర్జితము నం. వి. అ. న. 1. అఱపు, బొబ్బరింత. 2. దొర్లుట. 3. ఫలితము, పర్యవసానము.

విస్ఫోట నం. వి. ఆ. స్త్రీ. 1. పొక్కు, మొటిమ, కురుపు. 2. మసూరిక, అమ్మవారి జబ్బు. (మసూచికము.)

విస్ఫోటము నం. వి. అ. పుం. = విస్ఫోట.

విస్మయంగదము నం. విశే. (అ. ఆ. అ.) ఆశ్చర్యము గలిగించునది, అద్భుతపఱుచునది.

విస్మయపడు మి. అ. క్రి. ఆశ్చర్యపడు.

గీ. మిన్న మిడుగురులై రెండు మెఱచుచున్న, మెఱుఁగు లొక పుట్టలోనున్న నెఱుఁగ కేను, బుట్ట గ్రొపిపించి యా రెంటిపొడవుఁ గాన, కుడిగి వచ్చితి విస్మయపడి మనమున. భార. అర. 3. 178.

విస్మయము నం. వి. అ. పుం. 1. ఆశ్చర్యము, వింత. 2. అద్భుతరసము. (నవరసములలో నొకటి.) 3. గర్వము. 4. సంశయము.

విస్మయముపడు = **విస్మయపడు** అ. క్రి. ఆశ్చర్యపడు.

చ. ... ప, మనయము విస్మయంబుపడు నంతటిలోఁ దిగిచెన్నరేంద్ర థ,ల్లన విఱుగంగ ... హరి. పూ. 8. 46.

విస్మయాకులుఁడు నం. విశే. (అ. ఆ. అ.) ఆశ్చర్యము నొందినవాఁడు

ఇశ్లే: విస్మయావిష్టుఁడు, విస్మయాన్వితుఁడు.

విస్మరణము నం. వి. అ. న. మఱచుట, మఱవు, విస్మృతి.

విస్మాపనము నం. విశే. (అ.న.అ.) అద్భుతపఱచునది.

వి. అ పుం. 1. మాయ, మోసము, వంచన.

న. 1. ఆశ్చర్యము గలిగించుట. 2. అద్భుతవస్తువు.

విస్మాపనుఁడు నం. వి. అ. పుం. మన్మథుఁడు.

విస్మితము నం. విశే (అ. ఆ. అ.) 1. ఆశ్చర్యపడినది, అద్భుతపడినది. 2. తత్తరపడినది. 3. గర్వించినది. గర్వపడినది.

విస్మితి నం. వి. ఇ. స్త్రీ. ఆశ్చర్యము, అద్భుతము.

విస్మృతము నం. విశే. (అ. ఆ. అ.) మఱవఁబడినది.

విస్మృతి నం. వి. ఆ. స్త్రీ. మఱపు, విస్మరణము.

విస్మేరము నం. విశే. (అ. ఆ. అ.) ఆశ్చర్యపడినది, అద్భుతపడినది.

విస్రంభము నం. వి. అ. పుం. 1. విశ్వాసము, నమ్మిక. 2. పరిచయము, చనవు.

విస్రంస నం. వి. ఆ. స్త్రీ. 1. పడిపోవుట, పతనము. 2. స్రవించుట, కాఱుట. 3. దుర్బలత, అశక్తి, బలములేమి.

విస్రంసనము నం. విశే. (అ. ఆ. అ.) 1. పడఁగొట్టునది, రాల్చునది. 2. వదులుచేయునది, సడలించునది.

వి. అ. న. 1. పతనము, పడుట. 2. స్రవించుట, కాఱుట. 3. వదులు చేయుట, సడలించుట. 4. విరేచనకారియగు మందు, భేదిమందు.

విస్రంసము నం. వి. అ. పుం. = విస్రంస.

విస్రగ్రంథి నం. వి. ఇ. పుం. హరిదలము.

విస్రబ్ధము నం. విశే. (అ. ఆ. అ.) 1. నమ్మినది, విశ్వసించినది. 2. పరిచయముగలది, చనవుగలది.

విస్రము నం. వి. అ. న. 1. పచ్చిమాంసపు వాసన. 2. పచ్చివాసన 3. కమరుకంపు. (వాచ.)

విస్రవము నం. వి. అ. పుం. స్రవించుట, కాఱుట.

విస్రస నం వి. అ. స్త్రీ. 1. దౌర్బల్యము, అశక్తి, ఓపికలేమి. 2. ముదిమి, ముసలితనము.

విస్రస్తము నం. విశే. (అ. ఆ. అ.) 1. సడలినది, వదులయినది. 2. దుర్బలము, దార్ఢ్యము లేనిది.

విస్రావణము నం. వి. అ. న. 1. రక్తముకాఱుట. 2. కాఱుట, బొట్టులుబొట్టులుగాఁ బడుట. 3. బట్టీనుండి దింపఁబడిన యొకవిధమగుమద్యము.

విస్రావము నం. వి. అ. పుం = విస్రవము.

విస్రుతి సం. వి. ఇ. స్త్రీ. కాఱుట, స్రవించుట. బొట్లుబొట్లుగాఁబడుట.

విస్వరము సం. విణ. (అ. ఆ. అ.) పొసఁగనిది, సరిపడనిది.

విస్సందు వి. మల్లబంధవిశేషము.

వ. విష్ణుచక్రంబును రామబాణంబును నాగబంధంబును దొలకరిమెఱుపును వల్లిమత్తునువిస్సందును హస్తాభరణంబును బదఖండనంబును నురిత్రాఁడును లోబిత్తరియు వెలిబిత్తరియు సర్పాంకుశంబులును. మొదలుగాఁగల పదిరెండు గాయమానంబులు. ప్రబంధ. 1. 78.

వ. నాగబంధంబును దొలకరి మెఱుపును విస్సందు నురిత్రాడును ... మల్లుపు, ?. 69.

విహంగమ సం. వి. ఆ. స్త్రీ. కావడిబ్రద్ద

విహంగ(మ)ము సం. వి. అ. పుం. పక్షి, పిట్ట.

విహంగము సం. వి. అ. పుం. 1. పక్షి, పిట్ట. 2. మేఘము, మబ్బు. 3. బాణము, అమ్ము. 4. (సూర్యాది) గ్రహము.

విహంగముఁడు సం. వి. అ. పుం. సూర్యుఁడు.

విహంగిక సం. వి. ఆ. స్త్రీ. కావడబ్రద్ద.

విహగము సం. వి. అ. పుం. 1. పక్షి. 2. మేఘము, మబ్బు. 3. బాణము. 4. (సూర్యాది) గ్రహము

విహగరాజు సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు, గరుడి.

విహగుఁడు సం. వి. అ. పుం. 1. సూర్యుఁడు. 2. చంద్రుఁడు.

విహగేంద్రుఁడు సం. వి. అ. పుం. గరుత్మంతుఁడు, పక్షిరాజు.

ఇట్లే: విహగేశ్వరుఁడు.

విహతము సం. విణ. (అ. ఆ. అ.) 1. చంపఁబడినది, కొట్టఁబడినది. 2. గాయపఱుపఁబడినది. 3. ఎదిరింపఁబడినది, అడ్డుపెట్టఁబడినది.

వి. అ. పుం. జైనదేవాలయము.

విహతి సం. వి. ఇ. పుం. మిత్రము, సహచరుఁడు. (విల్యమ్సు).

స్త్రీ. 1. చంపుట, కొట్టుట 2. దెబ్బ, క్షతి. 3. భంగము, తప్పుట. 4. ఓడుట, అపజయము.

విహననము సం. వి. అ. న. 1. చంపుట, కొట్టుట. 2. హానిచేయుట, అపాయము చేయుట. 3. అడ్డంకి, విఘాతము. 4. వింటి వంటి దూదేకునట్టి పనిముట్టు.

విహరణము సం. వి. అ. న. 1. నివారించుట, తొలఁగించుట. 2. చల్లగాలిలోఁ దిరుగుట, షికారు చేయుట, వినోద సంచారము. 3. వినోదము, వేడుక.

విహరము సం. వి. అ. పుం. 1. తీసివేయుట, తొలఁగించుట. 2. విడిపోవుట, కూడికలేమి. 3. మార్పు.

విహరించు సం. అ. క్రి. స్వేచ్ఛగా సంచరించు.

క... విప్రవరుఁడు మునిజనములు పూజనము లొనరింప ఖేచరు, లనుమోదింప విహరించె నప్రతిహతుఁడై. భార. శాం. 5. 381.

వ. ... అపూర్వ కావ్యరచనా కుతూహలమధు విహంబు విహరించుచున్న సమయంబున ... మార్కం. 1. 11.

స. క్రి. ప్రణయించు, ప్రజ్వలింపఁజేయు.

క. విను గార్హపత్యమును న, య్యనలము విహరింపఁబడి ... (భార. ఆది. 4. 86.)

సీ. అగ్నిహోత్రమునకు నగ్నులు విహరింపు మని పంచి యభిషేచనార్థ మరుగ ... భార. ఆది. 1. 128.

విహర్త సం. విణ. (ఋ. స్త్రీ. ఋ.) 1. విహరించువాఁడు, వినోద సంచారము చేయువాఁడు. 2. అపహరించువాఁడు, దొంగిలించువాఁడు

వి. ఋ. పుం. దొంగ, తస్కరుఁడు.

విహసనము సం. వి. అ. న. చిఱునవ్వు, మందహాసము.

విహసించు సం. స. క్రి. నవ్వు, ఎగతాళిచేయు.

సీ. హరినైన గంగాలహరినైన విహసించు ... కృ. శకుం. 1. 5.

విహసితము సం. వి. అ. న. = విహసనము.

విహస్తుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. చేతులు లేనివాఁడు. 2. చేయూఁత (సహాయము) లేనివాఁడు. 3. వ్యాకులుఁడు, కలఁతనొందినవాఁడు. 4. అశక్తుఁడు, అసమర్థుఁడు. 5. చదువరి, విద్యావంతుఁడు.

విహాపితము సం. విణ (అ. ఆ. అ.) 1. విడిపింపఁబడినది. 2. బలాత్కారమున విడిచిపెట్టింపఁబడినది.

వి. అ. న. ఈవి, దానము.

విహాయసము సం. వి. స్. పుం., న., అ. పుం. ఆకాశము;

పుం. పక్షి.

విహాయితము సం. వి. అ. న. ఈవి, దానము. (శ. ర.)

విహారగృహము సం. వి. అ. న. క్రీడామందిరము, లీలాగృహము.

విహారదాసి సం. వి. ఈ. స్త్రీ. బ్రహ్మచారిణి, సన్న్యాసిని.

విహారము సం. వి. అ. పుం. 1. తీసివేయుట, తొలఁగించుట, నివారించుట. 2. వేడుకగాఁ దిరుగుట, వినోదసంచారము. 3. ఆట, క్రీడ, వినోదము. 4. చేయికాలు మొదలగువాని కదలిక. 5. ఉద్యానవనము. 6. స్కంధము, మూపు. 7. బౌద్ధదేవాలయము, మఠము. 8. దేవళము, గుడి. 9. వర్ణముల యుచ్చారణ స్థానములను బాగుగా విప్పుట, పలుకుటకై చక్కఁగాఁ దెఱచుట. 10. విస్తరింపఁజేయుట, విప్పుట. 11. ఇంద్రుని ప్రాసాదము, వైజయంతము. 12. ప్రాసాదము, రాజగృహము. 13. ఒకజాతి పక్షి.

విహారి సం. విశే. (న్. జీ. న్.) 1. విహరించునది, వినోదించునది. 2. వ్యాపించునది. 3. మిక్కిలి చక్కనిది.

విహారిక సం. వి. ఆ. స్త్రీ. సన్న్యాసుల మఠము.

విహాసము సం. వి. అ. పుం. = విహసనము.

విహితము సం. విశే. (అ. ఆ. అ.) 1. చేయఁబడినది, ఆచరింపఁబడినది. 2. ఏర్పఱుపఁబడినది, స్థిరపఱుపఁబడినది. 3. విధింపఁబడినది, శాసింపఁబడినది, ఆజ్ఞాపింపఁబడినది. 4. కూర్పఁబడినది, నిర్మింపఁబడి...ది. 5. ఉంచఁబడినది. 6. సంపన్నము, సహితము, ...డినది. 7. చేయ సర్హమైనది. 8. పంచిపెట్టఁబడి...

...న. ఆజ్ఞ, శాసనము.

...వి. ఇ. స్త్రీ. 1. చేయుట, ఆచరించుట. ...టు.

... వి. స్నేహితుఁడు.

...కేలకు విహితుల యిండ్ల కేఁగి, పెరిమెఁదా...రకుండుట పెద్దతనము, గలదె యడుగుట

కంటె బలులుకదనము, యాచనాంతం హిగౌర వమ్మన వధూటి. (కుచేల. 1. 107.)

విహీనము సం. విశే. (అ. ఆ. అ.) 1. విడువఁబడినది, త్యజింపఁబడినది, త్యక్తము. 2. శూన్యమైనది. 3. అధమము, తక్కువది.

విహృతము సం. విశే. (అ. ఆ. అ.) 1. క్రీడించినది, విహరించినది, ఆడినది. 2. వ్యాపించినది.

— వి. అ. న. 1. స్త్రీల శృంగారచేష్టావిశేషము. 2. ఆట, క్రీడ.

విహృతి సం. వి. ఇ. స్త్రీ. 1. నివారణము, తీసివైచుట. 2. ఆట, వినోదము. 3. వ్యాప్తి, వ్యాపనము.

విహేఠకుఁడు సం. వి. అ. పుం. 1. హానిచేయు మనుష్యుఁడు. అపాయము కలిగించువాఁడు, తిట్టెడు పురుషుఁడు.

విహేఠనము సం. వి. అ. న. 1. హానిచేయుట, అపాయముకలిగించుట. 2. నూఱుట, పొడిచేయుట. 3. బాధపెట్టుట. 4. నొప్పి, బాధ, దుఃఖము.

విహేఠము సం. వి. అ. పుం. 1. గాయము, హాని. 2. బాధపెట్టుట, హింసించుట.

విహ్వలపడు మి. అ. క్రి. భయాదులచేత అవయవముల స్వాధీనత తప్పు.

చ. ... భూపతి వేల్ప్రాల వి,హ్వలపడఁబోక కైక గురు నానతిఁ జేకొనుమయ్య రాఘవా.

క. అన దండమిడి తదాజ్ఞన్, ననదండగతిన్ శిరంబునన్ దాల్చిధరా,వనమునకై రఘువీరుఁడు... చంపూరా. 4. 35.

విహ్వలము సం. విశే. (అ. ఆ. అ.) ద్రవరూపమైనది, కరఁగినది.

విహ్వలించు సం. అ. క్రి. 1. క్షోభించు, వ్యాకులపడు.

వ. దాన న వ్వేధ విహ్వలించి ...

గీ. అధికవిస్వరంబైన యయ్యార్త నాద,మునకు మందలోపలఁగల జనములెల్ల, మేలుకని రట మున్న యబ్బాలు నేడుప, విని యశోదయు మేల్కని విహ్వలించి. హరి. పూ. 5. 152.

2. అలయు, అవయవములు స్వాధీనముతప్పు.

గీ. ... మఱియు నాభామ భాను, వేడిమికి నోర్వ కెంతయు విహ్వలించి. మార్కం. 5. 330.

విహ్వలుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. క్షోభపడిన వాఁడు, వ్యాకులపడినవాఁడు. 2. భయపడిన వాఁడు, 3. స్మృతితప్పినవాఁడు. 4. బాధనొందిన వాఁడు, దుఃఖపడినవాఁడు. 5. అధైర్యపడిన వాఁడు.

వీ

వీంఖ సం. వి అ. స్త్రీ. 1. గతి. 2. ఒక అశ్వగతి విశేషము. 3. నృత్యము. 4. కూడిక, కూడలి.

వీంగు=వీఁగు అ. క్రి. 1. విజృంభించు.

ఉ. వీంగు నపార సత్త్వగుణ విస్ఫురణం బర మేశ్వ రోరువా, మాంగమునందు మున్నుదయమై ... కు. సం. 1. 4.

2. ఉత్సహించు.

ద్వి. చాంగుభళా యను శబ్దముల్ మ్రోయ, వీంగుచుఁ బురజనుల్ విభ్రాంతులుగను. పండితా. మహిమ. 2. 95. పా.

వీఁక వి. (√ వీఁగు.) 1. ఉత్సాహము, పూనిక.

ఉ. ఆఁకలి నీరువట్టు శ్రమ మంగవిపాటన మూర్తి జార్తి విన్, సోఁకకయుండ విద్యలొగి సొంపుగ నీ కుపదేశమిచ్చెదన్, దేఁకువ వారిపూరమున దిగ్గన శుద్ధియొనర్చి రమ్మనన్, వీఁక రఘూద్వ హుండును బవిత్రజలంబుల వార్చి వచ్చినన్. (భా. రా. బాల. 212.)

శా... భోజనోత్తరమువం దాస్థానమై యుండి యజ్ఞాఁకంబెట్టక చెప్పెద నృకలవృత్తాంతంబు నుం దేటగా, వీఁకన్... కాశీ. 7. 173.

2. పరాక్రమము.

సీ. వీఁకతోఁ గడుఁబూచు మ్రాఁకుల విఱుపును వల్మీకమాత్ర పర్వతము నెత్తి...భార. సభా. 2. 41.

క. తాఁకినఁ బొగడం దగియెడు, వీఁకం బవిద్రోణు బాణవృతుఁ జేయ ...భార. ద్రోణ 1. 201.

సీ. వీఁకతోడ విరాటవీర ఖేటనమున ధీరుఁ బ్రబలంబ దై తేయుఁ జంపె... ఉ. హ. 1. 8.

3. బలము.

సీ. కోరెఫలార్థులై వారల యెక్కిన మ్రాఁకుల మొదళుల వీఁకఁ బట్టి, వడిఁ గదల్చు ... భార. ఆది. 5. 166.

4. గర్వము.

ఉ. ఉ వ్వను మ్రోఁతతో నెదురెఱుంగని వీఁకఁ బరాక్రమించుచో, న వ్విహగంబు తద్ఘనత రారుణ దారుణ నేత్రరోచులన్, నివ్వెఱగంది కాల్కొనఁగ నేరక మేదినిఁగూలె... భోజరా. 3. 200.

ఉ. పూపమిటారి చన్నుఁగవ పోఁకల వీఁకలఁ జౌకనేయు ... దశా. 7. 213.

5. సాహసము.

క. .... జ్యాకలితశరాసనుఁడై, వీఁకను సైనికులఁ దిట్టి విభుతో ననియెన్. మనుచ 4. 62.

6. విజృంభణము, వ్యాప్తి.

మ. ... పద్మాకరం బంచుఁ ద,త్కమలామోద సుగంధిమారుతము వీఁకన్ మున్నెలింగించినన్. భార. ఆది. 6. 172.

తే. మతకరిమెకంబు చేకొని మరులువట్టి, ధరణిఁ బోనోమిన త్రిశంకు తనయుకులము, వాఁడగుట వీఁక నాచేత నేఁడు రాముఁ, డింతిఁ గోల్పోవ మారీచు మృగ మొనర్తు. చంపూరా. 5. 57.

చ. మొకరిపిసాళి తుమ్మెదల మూఁకకు గందవు గాలి రాకకున్, మకరపతాకు డాకకును మామిడి మోఁకకు చంద్రు కాకకున్, ఖికముల వీఁకకున్ సిరులఁ జేర్చిన యామిని యూఁచు నూఁకకున్ .... రుక్మా. 3. 154.

7. ఔదార్యము.

ఆ. రాకురాకు మనెడి రట్టడితనములు, పోకుపోకు మనెడి పొగరువగలు, పొడువుపొడువు మనె[...] బెడిదఁపుబీరముల్ విడువువిడువు మనెడి వీ[...] లెనఁగ. (విజ. వి. 3. 150.)

8. ఔన్నత్యము.

శా. గర్వోద్రిక్తతరంగ సంఘముల వీఁకన్ [...] రిణ్యాపగా, వార్వేణుల్ దనయుత్తరంపుఁ దెసఁ జర్వంగా ... పాండు. 5. 31.

సీ. తిలకించు భామల బలుచింతయును బోలె విస్తీర్ణమై యొమ్ము వీఁకఁదనర .... శశాం. 2.61.

9. వంగుట.

వ. భారంబువలన వీఁకలుగల కోరకావళ్లు మోచు
కొని యొండొరులతోడం బంతంబు లాడుచు...
వి. పు. 7. 147.

10. విహారము.

రగడ. లేమ లేమరువములు నీకవలీల లీలల
వీఁకలో జన ... వసు. 3. 149.

11. దైన్యము.

శా. అనయంబున్ శమవంతుఁడై వినుత శిష్టాచార
మార్గంబులన్, గను పుణ్యాత్ముఁడు దుర్గతు
ల్గడచి ప్రజ్ఞాహర్మ్య సంరూఢుఁడై, కనుచుం
డుం బటుమోహపంక జలమగ్నంబైన లోకంబు
వీఁక నధోభాగమునందు డింది కడుదుఃఖం
బొందఁగా నవ్వుచున్. భార. అర. 5. 50.

12. యుద్ధమునుండి పాఱుట.

క. కలనైన వీఁకెఱుంగక, కలనైన న్నెఱయు
వెంపుగల ముక్కంటి ... యయా. 1. 128.
(శ. ర. పా. వీఁగెఱుంగక, ముద్రి. పా.)

13. సామ్యము.

చ. ... పరుల వీఁకను నుండియు మిత్రభావమున్,
బొరయుటయున్ సుహృజ్జనుల పోలికగల్గియు
శత్రుతాగుణస్ఫురణ మొకప్డు చంపుటయుఁ
జూతుముగాదె ధరిత్రి నెల్లెడన్. (భార. శాం.
3. 227.)
(శ. ర. పా. అరులు వీరన, ముద్రి. పా.)

14. ప్రభావము.

శా. నోఁకన్ వచ్చు శిలీముఖంబుల నడంచున్ రాజ
హంసాళి న, ట్లాఁకం బెట్టు ననంత రత్నరుచి
వోనాడుం దపశ్శ్రీలకున్, ప్రేఁకంబై వెల
యున్ ఘనోదయముచే విహారు ని పద్మ
ముల్, వీఁకం జిత్రచరిత్ర పాత్రములుగా వే
ధాత్రి నూహింపఁగాన్. వసు. 5. 100.

15. విధము.

గీ. ఱల్లు బూఁచిన యేపున మల్లివిరుల, వీఁకవెలి
దమ్మి ఱేకులఁ జోఁక నిండఁ, బండువెన్నెలలెల్ల
యఖండ రుచులఁ,గంజజాతాండ ఖండంబుఁ
గలయఁ బర్వె. ఘటికా. 2. 145.

గీ. తోఁక ద్రొక్కిన భుజగేంద్రు వీఁక పటలు,
గుదిచి పెఱికిన సింగంబు కొదమమాడ్కిఁ, దండ
తాడవకుపితో గ్రపుండరీక, భంగిఁ గృష్ణుండు
రోషించి పలికెవిట్లు. చిత్రభా. 6. 165.

విణ. పొడుగయినది.

ద్వి. ... వీఁకకాళ్లును నడ్డి వీఁపును దనర ...బస.
పు. 3. 1117.

వీఁకఁదనంబు వి. (వీఁక+తనము), ఉత్సాహము.

శా. ... వీఁకఁదనంబుతోన పదశబ్దం బల్లబుట్టించి
నన్. దశకు. 7. 106.

వీఁకవిల్లు వి. ఒకవిధమైన విల్లు.

గీ. గసగసలు వీఁకవిండ్లు నోగ చిలుకలును, సింగ
ములు పులిపిల్లలు జింక లేడు,గములు మానిసి
కోఁతులు కాఱుపోఁతు, లేడికదుపులు పులి
జున్ను పాడిపసులు. ప్రబంధ. 35.

వీఁగబాఱు అ. క్రి. (వీఁగన్+పాఱు, స్వార్థమున)
యుద్ధమునుండి పాఱు.

క. నిజబలము వీఁగఁబాఱిన, భుజబల మలరఁగ
విదర్భభూవరుఁడు మహో,గజమబ్బినిఁ జొచ్చిన
గతి, విజిగీష విదేహసైన్యవితతిఁ గలంచెన్.
విక్ర. 4. 100.

చ. విను పలుమాటలేల యల వేలుపుమూఁకల
లోన నేనియున్, వెనుకకు వీఁగఁబాఱ కోక
వీరుఁడు పైఁపఁగలాఁడె యల్కచూ, పినకులఁ
డించుకంత సమపేక్షిత సంగరకేళియై నిగు
డ్చిన బటుఘోరసాయక విజృంభణ మన్యులఁ
గోర్వ నెట్లగున్. రాఘవ. 4. 89.

వీఁగారు అ. క్రి. (వీఁగు+ఆరు, స్వార్థమున) నిక్క.

సీ. వీఁగారు చనుఁగవ క్రేగున గాఁ దీఁగవడు
వసివాళులు వాడుచుండు ... కు. సం. 8. 9.

వీఁగు అ. క్రి. (క. బీగు. త. వింగు.) 1. ఉత్స
హించు.

సీ. ఎల్లవిభాగించి యిచ్చినం దమతమవృత్తుల
నుండక వీఁగి పాండు, ధృతరాష్ట్రు నంద
నుల్ .... భార. ఆది. 3. 5.

శా. ఏ కాంతామణియందు వీఁగి కనెనో
యేకాంతుఁ డీకాంతునిన్ ... భాగ. 10.
ఉ. 30.

2. నిక్క.

గీ. ఒక్కనతి వెలికిఱియాఁద నొప్పెఁ గురులు,
వీఁగు చన్నులు వలరాచవేఁటకాఁడు, కోక
ములఁ బట్ట నొడ్డు వాగురలు వాని, డాకొనఁగ
బెట్టు దీము పిట్టలు ననంగ. వరాహ. 3. 103.

గీ. హస్తముల వీఁగు చనుదోయి యడఁచి
కొనుచు .... హర. 3. 92.

ఉ. ... దీని లతాంతము ల్సరుల్గా రచియించి
నించుఁ గుతుకంబున వీఁగు మెఱుంగు క్రొవ్వె
దన్. పారి. 4. 8.

3. యుద్ధమునుండి పాఱు.

ఉ. ... సమరభీతి జనించి యతండు దాళఁగాఁ,
జాలక వీఁగిపోయిన నిశాచరులార్చిరి సంభ్ర
మంబునన్. ఉ. రా. 8. 21.

మ. తమి మందేహులతోడఁ బోరి యనుఁడంతన్
వీఁగి తన్ జేర న,స్తమహీభృన్మణి వెన్కవేసి
కొని మిత్త్రిప్రేమ రక్తప్రవాహముగా, బోరె
ననంగ ... (సారంగ. 2. 159.)

సీ. ముఱిచెడి దురమున విఱుగుటయును వీఁగి పిఱు
దఁజేరినవారిఁ జెఱుచుటయును. అచ్చ. రా.
బాల. 45.

4. భయపడిపాఱు.

(వేఁగుఁజుక్క.) సీ. సకుటుంబముగ వీఁగి చరమ
శైలముఁజేరు తుహినాంశు దుముదారుదొర
యనంగ .... మనుచ. 3. 54.

గీ. వచ్చి గిబ్బలఁ గూల్చునో వానివలన, వీఁగి
యేఁగున్ ... నీలా. 2. 74.

సీ. వెన్నాడి తత్సేన వీఁగఁదోలుటకును బృథురక్త
మున నుబ్బు పెన్నసాఱి ... రామ. 259.

5. చలించు.

మ. ... హరిద్గజంబు లదిరెన్ సర్వావ్యయేశుఁడు
న్నిట్టలమై యూర్వక వీఁగెఁ గూర్మపతి వ్రీడం
బొందె .... (భా. రా. యు. 2182.)

మ. ... ఖరరక్షోహర్త బ్రహ్మాస్త్రమున్, ఘటి
యించెన్ దనవింట మింటఁ గల మూఁకల్వీఁగె
నూఁగెన్ సముత్కటశైలంబులు ... దశా.
8. 110.

ఆ. ఘోరశరలవృష్టి గురియించె నొడలు వీఁగించి
యతఁడు ... (కళా. 6. 68.)

6. తొలఁగు, అపసరిల్లు.

పీ. లేచి నీల్గుచు జారసాఁచె నేనియుఁ జక్రవాళాచ
లేంద్ర మవ్వలకి వీఁగు. ఉ. రా. 2. 196.

7. వెనుదీయు.

మ. పని గానేర దటంచుఁ బూనక వెఱం బ్రాపింతు
రెంతే జడుల్, పనికిన్ మేకొని విఘ్నలేశము
జనింపన్ మధ్యముల్ వీఁగి యంతనె చాలింతు
రనేక విఘ్నతతు లుత్పన్నంబులైనన్ ఘనుల్,
పని సాధింతురు ... మల్ల. నీతిశ. 72.

8. ఒదిగియుండు.

ఉ. ఓహరిసాహరిం బ్రథమ మొల్కెడుధారలగాడ్పు
తేటవాల్గా హాతి నీడ్చి వీఁగు ప్రజలం గలఁ
పన్ ... ఆము. 4. 93.

9. శిథిలమగు.

సీ. దంట గుడారు క్రిందటి వెల్లువల నీరు ప్రాయి
వీఁగఁగొట్టిన పూట నిట్టు. రా. వి. 2. 69.

10. ప్రసిద్ధికెక్కు.

ద్వి. బసవగీతలతాప్రభాసవేల్లిత న,రసమనఃకల్ప
కరాజితుం డనఁగ, వీఁగుచుఁ జేటలవేమయ్య
భువిని, దాఁ గాక మఱియు మేదరులు గొంద
ఱటు .... పండితా. పురా. 162.

11. విసరు, వీచు.

సీ. లలితంపు మెట్లఁగేళాకూళి కవ్వల, జలయంత్ర
ముల వీఁగు చలువగాడ్పు. కువల. 4. 144.

వ. క్రి. విడుచు.

గొడ్డువీఁగు = గొడ్డ్రాలితనము విడుచు.

ఆ. వె. గొడ్డువీఁగి కనియెఁ గొడుకు నెంతయు
మూర్తిమంతు నెలఁతలందు మహితభాగ్య,
యొక్కతియ యశోద యుర్విపై ననుచు ...
హరి. పూ. 5. 165.

గీ. ... ఎన్నఁడైనేండ్లైన నాళేండ్లైన, బిడ్డలను
గంద్రు కన్నియల్ గొడ్డువీఁగి. దశా. 10.107.

సీ. కని ప్రాచి గొడ్డువీఁగంగ రత్నమువంటి పుత్త్రి
సంతానంబు పుట్టె ననఁగ. రామా. 2. 106.

వీఁడు సం.(క. ఇవను. త. ఇదన్.) ఈ అనుకబ్దమునకు
మహదర్థక ప్రథమైకవచనము.) ఈ పురుషుఁడు.
బ. వీరు, వీరలు, వీండ్రు.

గీ. వీఁడె కృతహస్తుఁ డఖిలాస్త్రవిద్యలందు ...
భార. ఆది. 6. 18.

శా. తండ్రీ సారెకు ఉవ్వు నాగ్రహముమీఁదం
గన్నదే గాతిగా. గుండ్రాడాలంగొని చాయగాక
యిది నాకుం దల్లియే యెన్నడున్, వీండ్రం
జూచిన జాడ నన్ను యమునన్ వీకింపదు ...
వరాహ. 5. 93.

చ. ... అమ్మహో,పురుషునిపాలికిం బతులువో వఁగ
వీరలతోన యేను శె,చ్చెరఁ జని ... భార.
ఉద్యో. 3. 112.

వీరువారకన = వీరును వారును అనకుండగా.

ద్వి. ధారుణీప్రజలకు దయ యొప్పఁజేసి, వీరు
వారన కతి విశ్రుతకీర్తి, నమచిత్తుఁడై ధర్మ
చరితంబుఁ బూని ... రం. రా. బాల. 83.
పొ. 7. పం.

వీఁడుగో అవ్య. (వీఁడు+గో.) 1. ఎదుటనున్న పురు
షుని నిర్దేశించుటయం దుపయోగింపఁబడును.

ఉ. ... ఉపేంద్రుని ముందటఁబెట్టి వీఁడుగో
గుఱ్ఱపుదొంగ చిక్కె నమకొన్న ప్రతిజ్ఞ ఫలించె
నావుడున్ .... జై. భా. 3 114.

("వీఁడిగో" శ. ర. పా.)

చూ. ఇగో = ఇదిగో. (శ. ర.)

2. నిశ్చయముగ నితఁడే యను నర్థమిచ్చును.

చ. విరులశరంబునుం జెఱకువిల్లును బూనఁడుగాని
వీఁడుగో, మరుఁడు మరాళయానలకు మాన
వతీ వచనంబులకు పల్లవా,ధరలకు జెల్ల దింక...
పి. శకుం. 2. 92.

వీకము సం. వి. అ. పుం. 1. గాలి. 2 పక్షి. 3. మనస్సు.

వీకాశము సం. వి. అ. పుం. 1. ఏకాంతస్థలము, విజన
ప్రదేశము. 2. ప్రకాశము, దీప్తి.

వీకు 1. పరాక్రమము.

ఉ. .... ఆతత మత్స్యయంత్రమున్, వీకున నట్టు
లేసిన నువిక్రము నాతఁడు గోరుఁ జూడఁగన్.
భార. ఆది. 7. 228.

ఉ. ... వీకునఁ దాఁకియుఁ బోరి రాజిదే,వానుర
వీరు లార్వ సమమై విసమాతుఁడు గుంజ
రాతుఁడున్. కు. సం. 12. 796.

2. ఉత్సాహము, పూనిక.

ఉ. వీకున నశ్వమేధములు వేయొనరించిన ధర్మ
శీలుఁ డి,క్ష్వాకుకులోద్భవుండు బలవంతుఁడనంత
యశుం డవార్యవీ,ర్యాకరుఁ డుత్తముండు
యువనాశ్వుఁడు ... భార. అర. 3. 200.

క. ఆ కపిరాల్ప ఫలంబులు, వీకునఁ గొనివచ్చి
యిచ్చి విమలాబ్జముఖీ, యీ కాననలలో మృగము
ల,నేకంబులు గలవు మనకు నేలాతడయన్.
భోజరా. 5. 242.

3. ఔద్ధత్యము, గర్వము.

సీ. అంతఃకరణతతి కాటపట్టనఁజాలు వినయ సమూ
హంబు వీకు దఱిచి. కు. సం. 12. 999.

సీ. ... ఉగ్ర, అ. యోధవరులు గుఱిసి రురువడి
శస్త్రాస్త్ర,వృష్టి నమరవరులు వీకుదఱఁక ...
కు. సం. 12. 808.

వ. నాఁడునాఁటికిన్ కాటించి వేఁటకాండ్రదనె
ఱెంగి మేపు మేపుల చమత్కారంబుల విరాక
రించి వీకునన్ దిరిగితిరిగి యీఁశ దీర్చుకొను
నవియును .... (మనుచ. 4 27.)

వీక్ష సం. వి. ఆ. స్త్రీ. చూచుట, నిదానించి చూచుట.

వీక్షణ సం. వి. ఆ. స్త్రీ. చూచుట, చూపు, దృష్టి.

వీక్షణము సం. వి. అ. న. 1. చూచుట, చూపు,
దృష్టి. 2. కన్ను, నేత్రము.

వీక్షము సం. వి. అ. న. 1. దృశ్యపదార్థము, చూడఁ
బడువస్తువు. 2. ఆశ్చర్యము, అద్భుతము.
పుం. చూచుట, నిదానించి చూచుట.

వీక్షించు సం. న. క్రి. చూడు, కనుఁగొను.

గీ. పక్షిపక్షంబు వీక్షించి రాక్షసుండు గిట్టఖడ్గంబు
వైచిన బిట్టు నెగసి ... మార్కం. 1. 88.

ద్వి. అఖిలశాస్త్రంబుల నయోగ్యగిచంద్రు, ముఖ
మున ద్రావిడామోదవాక్యముల, రాజిల్ల
వీక్షింప రమణయై ... తముదామె చెలంగి
నర్తన మాడఁదొడఁగె. ద్వి. పరమ. 3. 164, పొ.

వీక్షితము సం. వి. అ. న. చూపు, దృష్టి.

వీక్ష్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. చూడఁదగినది.
2. ప్రత్యక్షము, కవఁబడునది.
వి. అ. పుం. గుఱ్ఱము.
న. 1. దృశ్యపదార్థము. 2. ఆశ్చర్యము, వింత.

వీక్ష్యుఁడు సం. వి. అ. పుం. నటుఁడు, నర్తకుఁడు.

వీచి సం. వి. ఇ. పుం; ఇ, ఈ. స్త్రీ. 1. తరంగము. 2. అనాలోచనము. (ఆ. ని.) 3. సుఖము. 4. అవకాశము, విశ్రాంతి, తెఱపి 5. కిరణము 6. కొంచెము, కొద్ది.

వీచీమాలి సం. వి. న్. పుం. సముద్రము.

వీచు అ. క్రి. 1. (గాలి) విసరు, ప్రసరించు.

మ. వివిధామోదవిమిశ్రితానిల మొగిన్ వీచెన్ ... ఉర్వీం గౌరి జన్మించినన్ కు. సం. 3 273.

ఉ. ... వీచెంగలశాబ్ధిమీఁగడల జిడ్డెఱిఁగించెడు కమ్మగాడ్పు ... ఆము 4. 10.

సీ. ప్రథమ హాలానలప్రథమానకీలలై వీచెఁ గ్రూర కటాక్షవీక్షణములు ... కవిక. 3. 18.

2. విసరు, గాలిని ప్రసరింపఁజేయు, గాలి వచ్చునట్టుచేయు.

గీ .. చారుహాటకమయగరుచ్చామరముల, వీతు నతనికి వైశాఖవేళలందు. నైష, 2. 51.

ఆ. వె... వలపు, గ్రమ్ము పూల విసనకఱ్ఱచే వీచుచు ... నీలా. 3. 32.

స. క్రి. 1. (పురికొల్పుటకై చేయి) విసరు, ఆడించు.

గీ. ఏచి దుర్యోధనుండు చే వీచి యెలుఁగు, సూపి పురికొల్ప నెతయు నేపు మిగిలి ... భార. భీష్మ. 2 28.

శా. ... పౌండ్రకవిభుం డాత్మీయులం జూచిచే, వీచెం ద్రోయుఁడు కోటమేడలు పడ న్వైయుండు .... ఉ. హరి. 3. 32.

చ. .... గోత్ర భీకరముగ బాహులెత్తి తమ కంబున సేనకుఁ జేయివీచినన్. పారి. 5. 14.

2. గిరగిరత్రిప్పు, త్రిప్పు.

ఉ. వాతసుతుండు వీచె శతవారము లుద్ధతచండవాత సంఘాతవివర్తమానతృణఖండసముండగుచుండ మాగధున్ భార. సభా. 1. 208.

క. దొనపై గొనయముపై నో,లిన వడినెడ తెగక యంగుళీయకఖచితో, ర్వనుపమవర రత్నోజ్జ్వల, వినుతద్యుతు లెసఁగెఁ గొరవి వీచినభంగిన్. (కు. సం. 12. 939.)

సీ. కడకాళ్లఁ బట్టి ఘీంకారంబు సేయంగ వీచి నల్గడఁ బాఱవైచి వైచి ... చిత్రభా. 8. 37.

క ఆదండ జడలదండను, వేదండఁ జెలంగఁ జెరివి వేదండగతిన్, వేదండముచే వీచుచు, నాదండ ధరాధిపోలె నాడుచు వచ్చెన్. వి. పు. 1. 136.

చ. జగడపుఁగూటిస త్తరువు సారెకుఁ గోరుచు వీరివారినిన్, దగిలెడు తందనాలఁజడదారి పొరింపొరిఁ గుంచె వీచుచున్. కళా. 3. 197.

3 చలింపఁజేయు, ఆడించు.

వ. ... దుర్గాధిపతులేమేమయని త్రోపుత్రోపాడుచు వీచు వీచోపులచ్ఛమ్ముల గు కౌముదీ గుచ్ఛమ్ముల సంతరింప ... మనుచ. 5. 71.

సీ. వీచోపు గుమివీచువిధమున ననువెల్ల జల్లుల మెకములు సఖులఁ దిరుగ. ఉ. రా. 4 32.

సీ. సురటివీచులపుట్టుదొర మెక్కురానే స్తి జంగిలియెఱుకు మా సంగడీఁడు. ప్రబంధ. 160.

ద్వి. తావుల కొండనెత్తావి వీవలలు, వీవ వీవన లొయ్య వీవ నాచెంత. ద్వి. పరమ 3.193.పా.

వీచోపు వి. (వీచు+చోపు.) వింజామరము. (ఇది ప్రయోగములందుఁ దఱచు బహువచనాంతముగఁ గానవచ్చుచున్నది.)

సీ. కలఁది గాడుపుతేఁడు కాను కంపిన తెల్లవీచోపు లిద్దఱు వెలఁదు లిడఁగ ... యయా. 1. 26.

క. పూఁచిన రసాలభూజము, సూచితిఁ జంద్రాతపంబు సొచ్చితి నిన్నన్, నీచేతి కదళిదళముల, వీచోపులగాలి మంటి వీరుఁడఁగానే. ద్వా. 5. 145.

సీ. వెలయు నిట్టూర్పులు వీచోపుగములుగా వినుతులు కాహళధ్వనులు గాఁగ. ప్రబంధ. 3

వీచోపులిడు అ. క్రి. (వీచోపులు+ఇడు.) వింజామరలతో విసరు.

సీ. వెనుకదిక్కుననుండి కనకభూషలు మ్రోయ సూర్యుండు శశియు వీచోపు లిడిరి ... కాశీ. 4. 296.

సీ. కమ్రకంకణఝుణత్కార సంకులముగా సుందరీజనము వీచోపు లిడఁగ ... కవిక. 5. 3.

వీజము సం. వి. అ. న. = బీజము.

వీజనము సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱని పెద్దబాతు. 2. నెమిలివంటి యొకవిధమైనపక్షి.

న. 1. విసనకఱ్ఱతో విసరుట. 1. విసనకఱ్ఱ. 3. వస్తువు, పదార్థము.

వీట సం. వి. అ. స్త్రీ. 1. బంతియాటకు సాధనః
2. బంతి, కందుకము, మొదండము.
చ. ... దుష్కరముగ నూతిలోఁ బడిన కాంచన వీటఁ గొనంగ నేరక ... భార. ఆది. 5. 210.
2. బాలుర క్రీడాసాధన విశేషము, గూటుబిళ్ల, (విల్యమ్సు.)

వీటతటము విణ. = వీటతాటము. (శ. ర., చి ని.)

వీటతాటము విణ. = విటతటము, భిన్నము, భగ్నము (తాఱుమాఱు. అని శ. ర.)
క. కొమ్ములఁ గ్రుమ్మియుఁ బాదత, లమ్ములఁ జమరియును గరములం బటిపటియై, యిమ్మె డలఁగఁ దిగిచియు వర, దమ్ముల నేనుఁగులు వీటతాటము సేసెన్. భార. ద్రోణ. 1. 275.
సీ. కోటలు వెస వీటతాటముల్ గావించి పరిఖలు పూడ్చి వప్రములు ద్రొబ్బి ... భాగ. 10. ఉ. 838.
ఉ. కొమ్ములనూఁది కుడ్యములఁ గూలఁగఁ ద్రోచియుఁ గేల వీటతా, టమ్ముగ నీవలావలఁ బడన్ సదనంబులు వైచియున్ మహో, గ్రమ్ముగడాసియున్న కరిఁ గన్గొని గుండెలు జల్ల వంగ వ, స్త్రమ్ములుఁ గుంచియల్ విడిచి తల్లడ మెక్కుడుగా వడంకుచున్. కేయూర 2 103.

వీటతాటనము విణ. = విటతాటనము. (శ. ర.)

వీటి సం. వి. ఇ., ఈ. స్త్రీ. 1. తములపాకులతీఁగ, తాంబూలవల్లి. 2. సజ్జిత తాంబూలము; వక్కలు సున్నము మున్నగు పరికరములతో గూడిన తాంబూలము. 3. ముడి, గ్రంథి, పోకముడి, పది. 4. అవికెముడి.

వీటి వి. (త. వీడల్.) కొల్ల, దోఁపుడు. (శ. ర, బ్రౌ.) (చూ. వీటిఁబోవు.)

వీటిఁగలుపు (వీటి + కలుపు.) (సంధిని వర్ణాగమము.) నష్టము కావించు, విడిచివైచు.
సీ. అక్రాంతజంగ మార్చాశ్రద్ధ వర్తిలు వేద విద్విజపూజ వీటఁగలుపు ... ఆము. 4. 43.

వీటిక సం. వి. అ. స్త్రీ. = వీటి.

వీటిది వి. (వీడు + అది) వెదురుగెడమీఁద ఆఁడునది, దొమ్మరిది.
ఆ. వె. వీటిదాని పొందు విడువఁజాలక ...వేమన. 354.

వీటిపట్టు వి. (వీడు + పట్టు) నగరము, పట్టణస్థానము.
గీ... కూరగాయ కట్టియ విల్చుకొనఁగవలసి, యునికి వ్రేపల్లెవీటిపట్టునకు దొరసె. హరి. పూ. 6. 5.
2. వాసస్థానము
గీ. అన్నపూర్ణావిశాలాక్షి కనుఁగుఁజెలియ, విశ్వనాథుని కందంపు వీటిపట్టు లింగములకెల్ల గని ముక్తి లేమ నెలవు, కాశికాక్షేత్ర మాశ్రితకల్ప తరువు. (సురాభాం. 22.)

వీటిప్రోగు విణ (వీటి + ప్రోగు.) మిక్కిలి దుర్వ్యయము చేయువాఁడు.
గీ. నిగమశర్మాభిదానంబు నేతిబీఱ, కాయయును బోలె నయథార్థ గాథఁ దాలచి, వైదికాచార దూరప్రవర్తనముల, వీట విహరించుచుండు న వ్వీటిప్రోగు. (పాండు. 3. 13.)

వీటిఁబాఱు అ. క్రి. (వీటి + పాఱు.) వ్యర్థముగాఁ బరువెత్తు.
చ. గజపతి వచ్చెనంచు నొక గంధగజంబు గుఱించి యెక్కఁ డక్కజపడి పల్కిన న్వెఱచి కానన భూమికి వీటిఁబాఱి దా, రిజడత నిద్రలోఁ గలవరింప నిజోక్తియ నేర్చి కీరము, ల్గజపతి వచ్చె నా విని కలగుడు రీతని శత్రులందునున్. (నైష. (6. 133.)

వీటిఁబుచ్చు స. క్రి. (వీటిఁబోవు.) 1. చెఱుచు, నశింపజేయు.
ఉ. కయ్యము సేయ నే నని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ సేసి నీ, వియ్యెడఁ దప్పితేని జగమే మను నించుక సేపు పోరులన్, డయ్యుటదప్పె నాపయిఁ గడంగిన భీష్మునిపాటు సూతు రా, వయ్య రథంబుమీఁది కిటులాశ్రిత మానము వీటిఁ బుత్తురే. భార. భీష్మ. 3 269.
ఉ. ... సంగ్రామము లోన దానవనికాయము నెల్లను వీటిఁబుచ్చినన్, దీమస మెల్లఁ దక్కి తన డెందములోపల నుమ్మలించుచున్. మైరా. 1. 1. 139.
గీ విబుధనాథుండు మానంబు వీటిఁ బుచ్చి, కొలువవచ్చెద నన్నను నిలువరాదె. దశా. 2. 114.

2. నష్టపఱుచు, త్యజించు.

ఉ ... చారుకులాభిమానమును సన్నుతధర్మము వీటిఁబుత్తురే .... భా. రా. అర. 2. 247.

సీ. ఇహపరసామగ్రి నీయఁజాలెడునట్టి విధి దేవ తార్చన వీటిఁబుచ్చె. శివరా. 2. 102.

చ. శ్రుతులు పరిత్యజించి విధిచోదితకర్మము లుజ్జగించి దు,వ్రతములు గట్టిపెట్టి గరువంపుఁ దపంబులు వీటిఁబుచ్చి స,త్క్రతువుల యాన మాని సతతంబును దన్నె కొల్వుఁ డంచు నా, క్షితిపతి చాటఁగాఁబనిచె సింధు పరీతమహీతలం బునన్. (వి. పు. 2. 103.)

3. వ్యర్థముచేయు.

వ. ... కులవృద్ధు లుపదేశించు బుద్ధులు వినక వీటింబుచ్చి విచ్చలవిడి నిచ్చట వెచ్చంబులు సేయం ... విక్ర. 2. 188.

సీ. విట్టవీఁగి ధనంబు వీటఁబుచ్చితి నమజన్ములు నామీఁదఁ జలమువూని, ధరణీశుతోఁ జెప్పి దండుగ తొంబదివేలరూపాయలు వేగఁగొనిరి. చంద్ర. వి. 1. 17.

ఉ. యోగి విలాసరేఖ వలవోం దెడు నీయనయందు నంగనా,భోగవశాత్ముఁడై నిజ తపోమహిమంబులు వీటఁబుచ్చి ల,జాగరిమల్ దొఱంగు టలు చాలక యీతఁడు దొంగకూటి కే,లా గునఁ జొచ్చెఁ దాఁ దల పొలంబుల నిల్చెనె సాదురేఁగివన్. విప్ర. 5. 41.

వీటిఁబోవు అ. క్రి. (వీటి + పోవు) 1. చెడు, నశించు.

క. ... ధైర్యము మానంబుమ వీటిఁబోవఁ బాఱెను, జననాయక నీమఱంది పరివారు వగన్. భార. ద్రోణ. 1. 363.

గీ. వీరె ఖచరాది ధైర్యముల్ వీటిఁబోవఁ, జను చునున్నారు నముచిసూదనుని సభకు, నిపుడు నీ పాలి కందరు నేఁగుదేరఁ, బొడఁగనఁగ రాక నిలిచె గర్వూరతిలక. కకు. 2. 74.

2. దూషితమగు.

చ. కల యనరాదు రాములకుఁ గాములకూటము లెన్నిచందముల్, గల వవి యన్నియున్ వెలసెఁ గన్నెతికం బిటు వీటిఁబోయెఁ బెద్దల కును బెద్దయై తవరు తండ్రికిఁ దక్కువపాటు దెచ్చితిన్ ... హరి. ఉ. 7. 91.

ఉ. ... సాహసముం బరాక్రమము సత్కుల జత్వము వీటిఁబోవదే. (దశా. 2. 191.)

3. వ్యర్థమగు.

గీ. పటి కీపని తనచెల్మి వీటిపోవ, నిన్నగదవమ్మ వింతవన్నియలవంచు, సురటులంతలఁ బల్లటి జోడు లనిపె, నింతలోనన యీగర్వమేలవచ్చె. కువల. 5. 48.

చ. అతఁడును నేఁగి దాది యొద లాదటఁజొచ్చి యథోచితంబుగా, నతివకు నప్పటప్పటికి సాన్పపపుత్త్రిని రూపవైభవో,న్నతి వినిపించు చుండ మదినాటుదు నుండఁగ దానిచిత్త ము,య్యతనునిచేత నోటుపడి యాటలు బాటలు వీటిపోవఁగన్. భోజరా. 5. 229.

వీడఁబడు అ. క్రి. విడువఁబడు. (వీడన్ + పడు.) వేఱుగాను డు.

క. వీడఁబడిన గుల్ఫంబులఁ, గూడఁగ సంధించిపట్టి గుదమలవడఁగాఁ, బీడించినఁ గూర్మాసన, మీడితమతి నెఱుఁగుదురు యమీంద్రులు దీనిన్. సీతారా. 1. 102.

వీడనాడు స. క్రి. (వీడన్ + ఆడు.) విడనాడు,విడుచు.

గీ. పుట్టినిలు డించి య త్తయిల్ మెట్టినట్టి, కోడలి తెఱంగు చెఱకుచేన్ వీడనాడి, బందెదొడ్డికిఁ జను కోడె చందమొంద, నువవనము బాసి తనయింటి కువిద చనియె. రా. వి. 3. 142.

సీ. తపనుఁడు మార్గభేదము వీడనాడఁడే లీలనిందు వసింపలేఁడుగాక. (విప్ర. 2. 65.)

సీ. ముచ్చలై నాథుండు మోవిబల్మోన నొక్క వెల యాలినా యంచు వీడనాడు. శకాం. 4. 31.

వీదలి వి. తృణవిశేషము.

చ. ...వెనుతరు ప్రొల్ల బూదియును వీదలి పిచ్చుక బియ్య మెంద్రయున్. (ప్రబంధ. 200.)

వీడాకు వి. (వీడు + ఆకు.) విడియాకు, వేర్పాటు, సూచించు పత్త్రము.

సీ. వీడాకు నవచక్రవిహగదంపతులకు, పాయ పొన్నము దేవపటలమునకు. హ. వరాహ 2. 28. పు.

వీడియము వి. (సం. వీటికా.) = విడెము, తాంబూలము, తములము.

సీ. విచ్చేయుఁడు విశ్రాంతి వీడియం బందుకోఁ జంగమస్వామి నా సదనమునకు. కాళ. 1. 35.

సీ. వీడియం బెడలించి విధురత్నకనకాలు కాంచి తాంబులపు పుక్కిలించి యుమిసి. పాండు. 1. 198.

మ. పలుకుం దొయ్యలి మౌళికాంతి కెనయా భాగాలు నయ్యింతిచెక్కులఁ బోలుం దెలనాకులయ్యవిద పల్కుల్వంటి కర్పూరంపుఁ బల్కులతోఁ గూడిన వీడియం బొసఁగె నాకుం బద్మనాభార్చనా, కలనాపావనహస్తకంకణ ఝణత్కారంబు తోరంబుగన్. పాండు. 1. 29.

ఆ. కంఠె తాళిబొట్టు కమ్మలు కడియంబు లొక్కవన్నె చీర యొకటి రెండు, వీడియములె కాని విభవముల్ గలిగియు, వల్లకుండు దైత్యవరపురంధ్రి. (దశా. 4. 58.)

వీడు అ. క్రి. (త. వీడు.) 1. వీడిపోవు.

సీ. వీడిన పెన్నెఱివేణి విచిత్రనవీనాభ్రశైలి కమ్మవిరులు గురియ. (హరి. పూ. 3. 128.)

గీ. చెలువయొక్కర్తు గట్టినచీర వీడి,పడఁగఁ జనుదెంచె ... (కు. సం. 8. 65.)

చ. అన విని మానినీతిలక మప్పుడు మే యలదోఁప నిక్కి,డిలకచపంక్తిఁ బల్మరు ముడి న్వీడదోఁపుచే ... (పారి. 1. 124.)

2. విచ్చిపోవు, ఊడు.

మ. బలమెల్లన్ వెనుచిక్క నొక్కరుఁడు శుంభద్బాహుదర్పంబునన్, దలుపుల్వీడఁగఁ దన్ని ... దశా. 4. 100.

వ. ... మగఱాల కోరుతలుపులు వీడన్‌దన్ని ... ఉ. రా. 3. 22.

3. జారిపోవు.

గీ. కళవసంబుడ జలకమండలువు వీడ, జడలు మహి జీరఁ జేజపసరము జాఱ, దర్భముడి వ్రేల ధ్యానతత్వంబు పోలఁ,గడిగి నిలుచుండి యాగ్రహాగ్రహముఁ జెంది. కువల. 2. 35.

4. పొదలు, వర్ధిల్లు.

క. వాడక వ్రాలక తెవులులఁ, గూడక తగనెల్ల గెలుకొని నవకములై, చూడఁగ భద్రములగుచును, వీడెన్ సస్యంబు లిడుమవీడెం బ్రజకున్. భాగ. 10. పూ. 757.

(ఇవి నాలుగై దర్థముల కుదాహరణము.)

ఉ. చేడియనామధేయము శుచిస్మితి యా చిగురాకుఁబోఁడికిన్, బ్రీడయుఁ గేశభారమును వృత్తపయోధరము ల్నితంబమున్, బాడబునెమ్మనంబు రతిభావము వోఁడవ నాఁడు నాటికిన్, వీడఁగఁజొచ్చె బాల్యమును వీడఁగఁ జొచ్చెఁ దదీయచింతతో. కాశీ. 3. 211.

(నాలుగైదర్థములకిది యుదాహరణము.)

5. శిథిలమగు, తగ్గు వఱించు.

క. వీడు చదివించె నయ్యెడ, వీడని వేడుక బలారి... వసు. 6. 35.

దండకము. ఈశాను ఘోర న్మహాసేన నా గానన వ్యూహసన్నాహము ల్వీడ వెన్నాడి బాణాసుర స్ఫార బాహాసహస్రచ్ఛిదాకేళిమై వాలిలోకంబుఁ బాలింపవే. (పారి. 3. 88.)

6. విశదమగు, స్పష్టమగు.

క. అని వీడఁగఁ బల్కిన వ, మ్మనుజాధముఁ డంతఁ బోక మదనోన్మాదం,బునఁ దన్నునెదిరి నెఱుఁగక, వనితకు నిట్లనియెఁ గారవంపుఁ బలుకులన్. భార. విరా. 2. 51.

స. క్రి. 1. విడిచిపెట్టు.

చ. కపటపు మాయజోగియగు ఖండశశాంకధరుండు వృద్ధవేషపుఁ దనరూపు వీడి వెలిచక్కన యుండఁగ ... హర. 2. 70.

మ. జనరాడ్దివ్యవివాహవైభవము మించన్ రేయిరేరాజు నిం,చిన జ్యోత్స్నంబు వితానతారకసుమశ్రేణుల్ నెఱుల్ వీడఁగా ... వసు. 6. 41.

సీ. ... జోడన వీడి యచ్చో నిబ్బరపుఁ బర్వునె దాఁటఁదొడఁగె గంధర్వకులము, దశా. 2. 60.

2. విడిచిపోవు.

గీ. అవయవంబులు గైసేఁత లభిలషించెఁ, జెవులు సంభోగవార్తల చవులుమరిఁగె, జనవరాత్మజకంతను శైశవంబు, వీడి క్రొత్తగఁ బ్రాయంబు గూడునపుడు. కవిక. 3. 14.

గీ. ... అలుతఁ, బ్రాడుఁగట్టక పొగనెల్లఁ దఱిమి యొడల, వ్రేలు వలరాచబలుబూచి వీఁగలదె. నీలా. 1. 103.

వి. దే. (క. బీడు. త. వీడు. బ. వీడులు, వీళులు, వీళ్లు.)

1. పట్టణము.

శా. వేమాఱు న్మలయానిలుం డదరి యావీటం బ్రసూనాన్వితా, రామంబుల్ వెసముట్టియందలి యలివ్రాతంబు బోఁజోపి. విక్ర. 1. 96.

ఉ. ... బలసూదను వీటికిఁ గొండవీటికిన్. ఆము. 1. 37.

చ. ఇలఁ గల వీళ్లు సూడ మన మేటికిఁ బోవలెఁ బోయినన్ వని, న్నిలువఁ బనేమి ... విజ. 2. 59.

2. ఇల్లు, గృహము.

సీ. వీడుఁ దని వీడు వెల్వడివచ్చి ఖాండిక్యుఁ డా రాజుఁ గనుగొని యాదరమున .... ఆము. 3. 60.

గీ. ఎదురుగా వచ్చి జనక నరేంద్రుఁ డంత, నేముఁ గులమీఁద సంధించి మానవేంద్రుఁ, బురికిఁ దోడ్తెచ్చి తన సహోదరునివీడు, విడిది గావించి యులుప లెక్కుడుగ నొసఁగి. దశా. 7. 228.

3. పాళెము, స్కంధావారము, దండు విడియు చోటు.

ఆ. వీడు పాడుగాన విశ్రాంతి కయ్యెడ, మనము మసలవలదు మంగళార్థ,ముగ శుచిప్రదేశమున కేఁగి యచ్చోట, నుచితవర్తన,ముల నుండ వలయు. భార. శల్య. 2. 350.

సీ. వాహనంబులు డిగ్గువారుమఁ బన్నులు విడుచు వారును దమవీడు లెఱుఁగఁ, దమతమ చిహ్నముల్ దవరఁగఁ గట్టించువారు ... కు. సం. 11. 600.

ఆ. విడియుశారు మఱియు వీడెత్తువారునై, నేల యీనినట్లు నిండఁబడిరి. భా. రా. యు. 284.

4. సేన, దండు.

ఉ. ... పాండవకోటి కెప్పుడుం, జేటు దలంచియే బలువు సేసితి వైరము నాకు నింక వీ,వీటికి వారి వీటికిని వెక్కసమయ్యెడు కయ్యమొప్పగున్. భార. భీష్మ. 3. 59.

సీ. ఈ రెండు వీళుల తారతమ్యంబులు నెఱుఁగుదు, పోరైన నెవ్వరోర్తు,రు...భార. ఉద్యో. 2. 304.

గీ. రెండు వీళ్ళ జనంబులు రేలు వివిధ, హృద్య సంగీతములను సాహిత్యమధుర, లలిత గోష్ఠి వినోదంబులను బ్రమోద, భరితులై ప్రొద్దు పుత్తురు భరతముఖ్య. భార. భీష్మ. 2. 343.

సీ. వీటికి సమరస మాటోప మొదవ నాభీల శంఖము దన్రమోల మ్రోయ. భార. కర్ణ. 1. 60.

5. పథిక జనసమూహము, సమూహము, గుంపు.

క. నడపించి పంచవటమున, విడియించెను వీడు చోరవీరులు గని యె,క్కడు ధనములు గల వీ ము,క్కడి ప్రజలో లేరు దీనిఁ గావఁగ యోధుల్. భార. మౌ. 180.

క. బృందారక పథమునఁ దిగి, యిందీవరపత్ర నేత్ర యిరువంకల వా,రుం దమకతమక యిటురా, యిందనఁగా రెండువీళ్ల యెడమున విడిసెన్. హర. 6. 101.

చ. గురుసతిఁగూడు రట్టుపకుఁ గొంకనిమోడు ... చిత్రగతి మిన్నులఁ బాఱెడు మాయలాడు పె,న్నిరులను పోడు కాలుకొని యేర్చు వెలుంగుల వీడు వీడువో. వరాహ. 4. 24.

6. దొమ్మరులగుంపు.

గీ. నేఁటి ప్రొద్దున దొమ్మరివీటితోడ, కాశికాపురి కరుగంగఁ గాంచినాఁడ ... చెన్నబ. 2. 317.

గీ. ... తండ్రిఁ బిలిపించి వార్తయంతయును దెలిపి, వీడు దరలింపు మిప్పుడ వీడననిన. చెన్నబ. 2. 304.

7. కటకము.

గీ ... మంత్రు లాప్తులు దొరలు సంబంధి జనులు, వీడు చదివించి రెంతయు వేడ్క మెఱయ. చంద్రా. 6. 50.

క. వీడు చదివించె నయ్యెడ, వీడని వేడుక బలారి ... వసు. 6. 35.

8. సామ్యము.

సీ. అతివ వక్షస్స్థితి నంద మొందుట జేసి, వీణె కాయలు కొంత వీడువచ్చు. ముకుందవి. 2. 99.

విశే. విశదమైనది.

ద్వి. మాడలు బహువిధ మణిభూషణములు, వీడంచు వన్నెల వెలయు పుట్టములు. నవనాథ. 2. 108. పా. 2. పం.

వీడుకొను = వీడ్కొను స. క్రి. (వీడు+కొను.)

1. పోయివచ్చెదనని విన్నవించివిడుచు.

గీ. వ్రజనివాసుల నెల్లను వరుసతోడ, వీడుకొని తన్ను నందలు వేడ్కననుప, మధుర కేతెంచె వ్రజములో మరిగి తాల్చి,యున్న వేషంబ యెంతయు నొప్పు నొసఁగ. హరి ఉ. 2. 93.

క. గురునకు శిష్యుఁడు నిచ్చలు. పరిచర్య యొనర్చి భక్తిపరుఁడై విద్యల్, గఱవఁదగుఁ గఱచి దడముగ, గురుదక్షిణయిచ్చి వీడుకొనఁగావలయున్. (విజ్ఞా. 2. 85.)

గీ. పెక్కుతెఁగులఁ బొగడి సంప్రీతి నెఱపి, వీడుకొని పార్వతియుఁ దాను వృషవరాధి, రూఢుఁడై వెండిమలకు వాఁడు చనియె ... పరమ 1. 173.

2. విడుచు, త్యజించు.

గీ. ... విష్ణుఁ బొడఁగంటి భవములు వీడుకొంటి. ఉ. హరి. 2, 146.

క. గజభుజగాదుల దెసఁ గల, గుజిబిజికింగాక వీడుకొన్నది వోలెన్, భజియించి నిలిచె వలపటి, భుజమున విశ్వేశ్వరునకు భూసతి ప్రీతిన్. కావ్యా. 5. 46.

గీ. అఖిల మోహినియైన య య్యలరుఁబోణి, శైశవము వీడుకొన్నది సందుగాఁగ, నమదివంబును రాజనందనులమీఁద, వేఁటలాడుచునున్నాఁడు విషమశరుఁడు. నైష. 3 26.

వీడుకొలుపు(ల్పు) = వీడ్కొలుపు స. క్రి. (√ వీడుకొను) 1. పోయిరమ్మని సెలవిచ్చి పంపు.

ఆ. అనిన నట్లకాకయని సంజయుని వీడు, కొలిపి కొంతప్రొద్దు కురువిభుండు, కార్య చింత మునిఁగి కంచుకి నొక్కరుఁ, బిలిచి వేగవిదురు బిలువు మనియె. భార. ఉద్యో. 2. 16.

క. నారదుని మాధవుఁడు సత్కారంబున వీడుకొలుపగా నతఁడు హృదంభోరుహమునఁ గృష్ణునకును, వారక మ్రొక్కుచును వెస దివంబున కరిగెన్. (భాగ. 10. 679.)

గీ. శారదానందగురుఁడు సుజ్ఞానపరుఁడు, వీడుకొలుపంగఁ జని నందవిభుని గాంచి. విక్ర. 3. 57.

క. చనుదెంచె కలహభోజన,ముని రుక్మిణి వీడుకొల్ప .... పారి. 2. 15.

2. మీఁదికి నెట్టు, పైకిఁద్రోయు.

గీ. సహజసౌజన్య సౌజన్య శంకరునకుఁ, బొసఁగ వడ్డించెఁ దత్కాలపుణ్యభిక్ష, సాదరోర్మ్యాలకూలకషంబులైన, వీఁగుబాలిండ్లు పయ్యెద వీడుకొలుప. (హర. 5. 48.)

3 విడిచిపెట్టించు.

సీ. నారికేళాపీట నవపుష్పకుహళికావితతి కన్నెఱికంబు వీడుకొలిపి ...గీ... పొలసె నధ్వ పరిశ్రాంతి పొడవడంగ. మౌనివరుపైఁ గుమారవనానిలములు (భీమ. 2. 62.)

4. వదలు, విడుచు, త్యజించు.

గీ. ఎల్ల కాలంబు నుండెద నిచట నేను. మొదలి మామామ యారామపదమునందు, వెండి గుబ్బలిపై వేడ్క వీడుకొలిపి, మేరువగ రాజుపైఁ జాల మెచ్చు వదలి. భీమ 6. 11.

వ. పురందరాది బృందారకుల వీడుకొలిపి శతానందుండు ... (హర. 3 19)

వీడుకోలు వి. (√ వీడుకొను) (బ. వీడుకోళులు, వీడుకోళ్లు.) 1. వీడుకొనుట, పోవననుమతించుట.

గీ. కట్ట నిప్పించుకొని తాను గట్టనిచ్చి, చుట్టములకును లాతిరాజులకుఁ గరము, నెయ్యమును గారవంబును నెఱయఁ బ్రీతి, సాలగలిగించి తగ వీడుకో లొనర్చె. హరి. ఉ. 3. 172.

సీ. వెలయ వియ్యాలంది వీడుకోళ్లు గుడిచి నరఁబువుల్ ముడిచిన నాపసాని. కళా. 7. 85.

గీ. అంత వసుదేవుఁ డాదియౌ యాదవులకు, విందులును వీడుకోలును వింతవింత, ప్రియములును జేసి పనిచెఁ గేకయవిభుండు, ముదిత శ్రుతకీర్తియును దాను వితతకీర్తి. ముకుంద. 3.303.

2. విడుపు, విసర్జనము.

సీ. దైతేయమదవతీధమ్మిల్లములతోడ విరులనెత్తావికి వీడుకోలు. (ఉ. హరి. 3. 147.)

సీ. అనుపమంబైన నీఘనతరక్రోధంబు వీరుల ధైర్యంబు వీడుకోలు. భా. రా. యు. 1390.

మ. తలపోఁతల్ దలలెత్తఁ దాల్మి సడలెందావంబు దీపించెఁ జేఁతలు డిందెన్, ధృతివీడుకోలు గొనియెన్ .... విక్ర. 4. 154.

3. చావు, మరణము.

క. వాఁడల్ల వాఁడె పోయెడు, నేఁడతనికి వీడుకోలు నిజముగ నీ వా,పోడిమి చూచెద వే నొక, నాఁడా నిట నిల్చిచూడు నరవర తిలకా. భోజ. రా. 4. 54.

వీడుకోలుచేయు స. క్రి. (వీడుకోలు+చేయు.) విడిచిపెట్టు, విసర్జించు.

క. ... వృథా, బద్ధంబు లఱచు జైనుని, సిద్ధాంతము వీడుకోలుచేయు మటన్నన్. ప్రబోధ 3. 50.

వీడు(లు)చదువు అ. క్రి. (పెండ్లి పందిరిలోఁ బురోహితుఁడు) కట్నములు చదువు.

మ. పరమేశానపయోజసంభవులు దిక్పాలుర్ ప్రియంబొప్పఁగాఁ, బరమాహ్లాదము మీఱ నొండొరులు పైపై నిచ్చు పట్టాంశుకా,భరణ శ్రేణులు కేలఁ గైకొని సభాభాగంబునన్ నిల్చి సు,స్వరుఁడై దేవగురుండు వీడుచదివెన్ సర్వాగమస్ఫూర్తులన్. దశా. 5. 77.

వీడుచే=వీడ్చు స. క్రి. (√ వీడు.) వీడఁజేయు, విప్పు.

ఉ. విక్కి ప్రసూనముల్ గురియు వేనలి వీడిచి కొప్పువెట్టుచోఁ, జొక్కులఁ బెట్టి భూవరుని చూపులఁ గోమలి బాహుమూలముల్. నైష. 7. 194.

వీడుజోడాడు అ. క్రి. (వీడు+జోడు+ఆడు.)

1. మాఱు మలయు, ప్రతిఘటించు.

గీ. మానికంబునఁ బుట్టిన మదచకోర,నేత్రపుంభావమునఁదన నేర్పుచూప, సౌఖ్యజలరాశిఁ దేలుచుఁ జతురశీతి, బంధముల వీడుజోడాడెఁ బార్థివుండు. వరాహ. 4. 162.

ఉ. కూడిరి యొండొరుల్ దొరసి కుంతల కాంతులొనంగి వీడుజో,డాడిరి క్రేళ్లుదాఁటెడు మదాళులతో ... రామా. 1. 206.

గీ. గగనగంగాతరంగసంగతములైన, శీకరము లీనగేంద్రశిఖరసీమ, దిక్కులతో వీడుజోడాడు దిక్కులనెడు, ముదిత లొగిఁజల్లు తెలిమొల్ల మొగ్గ లనఁగ. (ఘటికా. 2. 61.)

2. పెనగొను.

ద్వి. వెలవెలపాటును విహ్వలత్వంబు, వెలపుమ ములపును వీడుజోడాడ. రం. రా. అయో. 96 పా. 17. పం.

ద్వి. మడువులు పసులకాల్మడికుప్ప చలచెఁ, దోడు వుఁదొట్రును గడుదూరంబులయ్యె. వీడుజోడాడెడు విటమిజాలములు, మోడులయైపోయె నోడులుసేయ. అమక. 1. 44. పా. 24. పం.

3. సరిపోలు, సామ్యమునొందు.

వ. ... జడనిధిలో వడయాడుచుండిన యోడలతో వీడుజోడాడు రథంబులును ... ఉ. హరి. 4. 218.

సీ. విదియచందురుతోడ వీడుజోడాడెడు రమణీయ దంష్ట్రాంకురములవాఁడు ... పి. శకుం. 1. 5.

వీడుజోడు విశ. = విజ్జోడు. (శ. ర.)

వీడుదోడు వి. (వీడు+తోడు.) అంపునట్టి తోడు, సాగనంపు సహాయుఁడు.

సీ. పాథోధి రాధేయ పారిజాతములకు వీడుదోఁ డెవ్వని వితరణంబు. (వి. పు. 1. 43.)

(ఇట సాదృశ్యద్యోతకము.)

వీడు(ఁబ)పట్టు వి. (√వీడు.) 1 వాసస్థానము, ఉనికిపట్టు.

సీ. ... వెలుఁగొందు రేయెండ వీడుపట్టిది యని రాజితంబగు పద్మరాగరుచులు ... కు. సం. 3. 261.

గీ. వీఁడఁచే శౌర్యములకెల్ల వీడుపట్టు, వీఁడఁచే ధర్మములకెల్లఁ దోడఁబుట్టు, వీఁడె సాక్షాత్కరించిన విష్ణుమూర్తి, వీనిఁ గనుకంటె శుభములు వేఱు కలవె. సీతావి. 1. 42.

వ. ... అ మ్మహీవరు నాదరంబు వడసి వీడుఁ బట్టున కరగిన ... భార. శాం. 2. 364.

2. బస, విడిది.

చ. అఱయక పంపుసేయుచు మహాశ్రమ భూములు వీడుపట్టుగా, లలవఁ దగన్ సుమంత్రుఁడును లక్ష్మణుఁడున్ గొనిపోయి రిమ్ముల‌న్. నిర్వ. 9. 4.

గీ. వీడుపట్టుగ మందారవిపినవీథి, దివ్య సౌధంబు నందుఁ బ్రతిష్ఠఁ జేసి, గారవించె యంత కుమారు కంటెఁ, బాండురాజతనూజు నాఖండలుండు. హర. 7. 117.

క. ఎదురుకొని వీడుఁబట్లకు, ముదమారఁగఁదాన యనిచి ... (భార. అశ్వ. 4. 136.)

3. శిబిరము, స్కంధావారము, దండు విడియు చోటు.

ద్వి. పనివారి నందఱఁ బరఁగ నుచితపుఁ, బలుకుల నాడఁబడఁ బఱిచి వీడ్కొల్పి, వీడుఁబట్టుకుఁ బోయి విశ్రాంతుఁడగుచు. పల్నాటి.45.(బ్రౌ.)

వీడుప(వ)డు అ. క్రి. (√ వీడు.) (వీడు+పడు.)

1. తాఱుమాఱగు, మాఱుపడు.

వ. అని బేలువెట్టి కూఁతురుం దానును జరుద్వయంబు వీడుపడ నుపయోగించి నిజగృహంబులకుం జనిరంత. (వి పు. 6. 131.)

గీ. ఒక్క వనిత గర్భంబు వేఱొక్కవనిత, గర్భమునయందుఁ బెట్టు నొక్కరుఁడు పూచి,పట్టియాడఁగ వచ్చినయట్టి పలుకు,వీడువడఁ జేయుఁ బరివర్తి విను మునీంద్ర. మార్కం, 4. 92.

2. భేదపడు, వేర్పడు.

క. ఎలనాఁగలు మఱి తమలో,పల నృత్తాగములు వీడుపడ నాడుచుఁ గ్రొ,న్నెలదాలుచు వేలుపు క్రియఁ, గొలిచి మగుడి యేఁగునపుడు గుడిలో మూలన్. ద్వా 8. 168.

3. తడఁబడు.

సీ. భద్రేభములు వీడుపడఁ దాఁకఁ గోల్కొని గుండెలు వగులంగఁ గ్రుమ్మి క్రుమ్మి విక్ర. 4. 111.

సీ. బోఁటికిఁ దోఁచినఁ బోలియుఁ బేకున యను వెగడునఁ జెయ్వులు వీడువడఁగ భార. విరా. 2. 70.

వీడుపాటు=వీడ్పాటు వి. (√ వీడుపడు.) 1. మాఱుపాటు, వ్యత్యయము.

సీ. నృపతి లేమను గేళినిపుణతనొఱయుచో వెడగుతో చెయ్వుల వీడుపాటు. నిర్వ. 8. 80.

మ. తన ము న్నాడిన మాటయున్ నిజముగాఁ దన్మానికిం బ్రీతిగా, మనుజుండున్ నెలవో నెలం బురుషుఁడై మాసాంతరంబైనఁ గా,మినియై యీగతి వీడుపాటమర భూమిందాన రక్షించుఁ బో,మ్మనివన్ వచ్చె వసిష్ఠుఁడామమనుతుం డారీతి రాజ్యస్థుఁడై. భాగ. 9. 30.

మనుజుఁడు=మనువుకొడుకు.

(మనుజేంద్రుండు నెలన్ నెలం బురుషుఁడై, శ. ర. పా.)

సీ. కాంత కంతట వంతతకంతుకేళి, వివిధ సంకల్ప వాసన పవలు రేలు, తనరు పులకలు కలవరింతలును మాట, వీడుపాటులు చెలులకు వెఱఁ గొనర్ప. (కళా. 6. 215.)

2. విడుపు, విడుదల, విమోచనము.

సీ. సుతులు పుట్టిరయేని సతులకు మృత్యువువాలాయమై వెంటవచ్చెనేని, బ్రహ్మచేతను వీడుపాటేమియును లేకయుండునే సదుపాయ మొకటి లేదె ... భాగ. 10. పూ. 38.

వీడువిడియు అ. క్రి. దండుదిగు. శిబిరమేర్పఱచుకొను.

వ. ఇట్లు సన్నద్ధులై వెలి వీడువిడిసి తమకు ననురక్తులైన రాజులపాలికిం దగు దూతలం బుచ్చిరి ... (భార. ఉద్యో. 1. 50.)

గీ. అతులితోత్సాహమున వేఁటలాడి యాడి, కడఁగి యచ్చోటనే వీడువిడిసెఁగావఁ, గర్ణయుగమునఁ దత్కన్యకాప్రలాప, కలకలధ్వను లాలించి జలదరించి ... శుక. 1. 386.

వీడె=వీడెము వి. (సం. వీటీ.) తాంబూలము.

క. ననుపగు నలి గానము విని, వనదేవత గరము మెచ్చి వానికి నొసఁగం, జనఁ బైఁడుల వీడెలు పుచ్చిన విధమునఁ బొన్న లెలమిఁ జెలువుగఁ బూచెన్. (కు. సం. 4. 452.)

పైఁడుల వీడెలు=సువర్ణముతోఁ గూడిన తాంబూలములు.

వీడెత్తు అ. క్రి. (వీడు+ఎత్తు) దండువెడలించు.

గీ. రాజు వీడెత్తి చేనినఁ దారకభటాలి, యంబరాభోగనిజశిబిరాంగణమునఁ, గాలుకొల్పిన పావకజ్వాల లనఁగఁ, బ్రాచిఁ గముపట్టె నవ సాంధ్యరాగరుచులు. (పారి. 2. 65.)

వీడెము = వీడియము, వీడ్యము వి. (సం. వీటీ) తాంబూలము.

సీ. దైత్యావరోధనదయితాధరములతో సొబగు వీడెములకుఁ జుక్కయెదురు. ఉ. హరి. 3. 147.

సీ. వీడెంపు బలుకెంపు విరిసి వెన్నెలగాయ వరి గింజ నొకటఁ బల్వరుసఁ దోమ ... ఆము. 1. 60.

క. వీడెము సేయని వోరును ... బూడిద కిరవైన పాడుబొందర సుమతీ. (సు. శ. 99.)

వీడ్కొను = వీడుకొను స. క్రి. 1. పోయివచ్చెదనని విన్నవించి విడుచు.

క. ...మనము ప్రశాంతిం, బనుపడఁగఁ బ్రీతి వీడ్కొని, చనివర్తిల్లెను వితృష్ణః రణిఁగుమారా. (భార శాం. 5. 379.)

ఉ. వేడ్కఁ బ్రణామపూర్వముగ విశ్వజగజ్జనకుల్ జనార్దనున్. వీడ్కొని యా జనార్దనుఁడు వేగమ కూడఁగరా నరాతు లీ, మాడ్కి మహోద్ధతిం జెనయ మా వశమాయన జోడు గైదువుం, బాడ్కకిఁ దోఁప శౌరియనుజుం డరిగెం దుర గాధిరూఢుఁడై. ఉ. హరి. 4. 171.

మ. వినతుల్ సేసె దశాననుండు మమతన్ వేమాఱు దీవించు న, జ్జననిన్ వీడ్కొని కుంభకర్ణుఁడు కనిష్ఠభ్రాతయున్ వెంట రాఁ, జని ... (ఉ. రా. 2. 157.)

2. విడుచు, త్యజించు, విడిచిపెట్టు.

క. ఆ నినద మల్లనల్లన, వీనులు సోఁకిన సమాధి వీడ్కొని జలద,ధ్వానమున నలరు శిఖగతి, నానందము నొంది సూచె హరి నరగంటన్. వా రా 4. 84

చ. అపుడు విలంబమానమయి యంబరకోణ తటాం తరంబునం, దపముని మండలంబు బెడిదంబగు వేఁడిమి నొయ్య వీడ్కొనెన్ .... శివరా. 3. 28,

చ. విపదపహర్తయైన రఘువీరునకుం దురవస్థ రాదు నీ, విపుడు దలంకి యొండొకటి యెన్నక మిన్నకయుండు మమ్మ యి, వ్విపినమునందు నొంటి నిను వీడ్కొనరాదని పల్కి నల్కి దో, నపువచనంబులాడ నవి సైఁపక వచ్చితి దేవ నావుడున్. రామా. 5. 220.

క. అలతిర్యగన్వయాగ్రణి, వలన నశేషంబుఁ దెలిసి వారక యతిమం, జులగతి వీడ్కొని రాజిలు, బలవద్రాగానువృత్తి భజియించె వెసన్. హ. వ. 2. 59 (ఇది పై రెండర్థములకు నుదాహ రణము.)

3. తప్పించుకొను.

మ. ... నిదాఘాంశునా, వలి వీడ్కొన్నతమంబు గాంచి వనిలో వర్తించు మంచోయనన్. వసు. 1. 139.

వీడ్కొలుపు(లుప్పు) = వీడుకొలుపు స. క్రి. పోయి రమ్మని సెలవిచ్చి పంపు; పంపు.

క. పూఁబోణులకును విటులకు, వేఁబోకలఁ దలరు సొంపు వీడ్కొలుపుఁ బుతిన్, లేఁబోకఁ బోఁక తోఁటల, పూఁబాళల కమ్మతావిఁ బొదవిన గాడ్పుల్. భీమ. 1. 95.

ద్వి. రేపు మాన్చెద నింత వ్రేఁగును మీకు, నని మహీప్రజలెల్ల నాదరం బెసఁగఁ, జనుఁడని వీడ్కొల్పె జననాథుఁడంత.. హరిశ్చ. పూర్వ 530.

మ. ... మ మ్మాశపన్నులం బ్రోవ నా, యమతుల్ నీకెదురే జయింపఁగదవయ్యా యన్న లేన వ్వుడా, యమరుల్వీడ్కొలుపుచు వారి వీడ్కొలిపి దైత్యచ్ఛేదనోద్యోగియై. ఉ. రా. 1. 78.

క. కుందుచుఁ జారుల మఱియుం, గొందఱ వీడ్కొల్పి భానుకులవీరుల పెం,పుం దెంపును గపి వీరుల, చందంబును దెలిసి తాల్మిఁ జని యల నుండై. (రా. మా. 7. 208.)

2. విడుచు, త్యజించు.

చ. ధరణిధరేంద్రనందన యుదగ్రతపోమహనీయ వేదనా, భర మఖలంబు వీడ్కొలిపి భావమునం బరితోషమందుచున్. హర. 4. 36.

3. త్రోయు.

వ. ... విబుధనిర్ఝరిణీపాథఃపూరంబునఁ బయోధరవీథీచక్రంబు వీడ్కొలుపుచు ... కాశీ. 6. 175.

వీడ్కోలు=వీడుకోలు వి. 1. వీడుకొనుట, పోవ ననుమతి.

మ. ... మునివంశోత్తమునంఘ్రిపద్మము శిరం బుంజేర్చి వీడ్కోలతం, డొనరింపన్ జనియెన్ బురంబునకు నిత్యోద్భాసితైశ్వర్యుఁడై. నృసిం. 2. 43.

క. తల్లియుఁ దండ్రియు వెఱఁగునఁ, బల్లవడన్ వారికడకుఁ బోయి తడయఁగా, నొల్లక పయనపు వీడ్కోలెల్లం దనయిచ్చ నడపియేత్తెర వెడలెన్. భార. ఉద్యో. 4. 162.

2. విసర్జనము, విడుపు.

మ. ... చెక్కులు ఫాలంబు చెమర్పఁబైటకొంద వీడ్కోల్ జెంద బంగారుగాజులు టోకియ్యఁగ నూర్పులెచ్చఁదఱ లచ్చో నిక్కఁ దాళస్థిన్, దలయంచెన్ గనుదోయి సొక్క లోకకాంతామౌళి మంగాంబకున్. ప్రబంధ. 570.

విడు. విడిపించువాఁడు.

సీ. జలజగర్భుని చదువులచెఱ వీడ్కోలు...వరాహ. 5. 59.

వీడ్చు=వీడుచు స. క్రి. (√ వీడు.) 1. విప్పు, విడఁజేయు.

క. తెఱవ యొకతె నిద్రింపఁగ, నెఱిఁగట్టిన విలువ వీడ్చి నేగుట తెలుం, గఱపించి నీ కుమారుఁడు, వెఱచుచు నది పఱవ నగియె విహితమె సాధ్వీ. (భాగ. 10. పూ. 324.)

మ. కని సత్కారరమణీయుతంబుగ నమస్కారంబు గావించి భామినిశాటాహృతకుండలద్వయము నాత్మస్వర్ణచేలాగ్రబం,ధనముంవీడ్చి యొసంగ నందుకొని మోదంబంది యానందనం,దను దీవించుచుఁ జెంగటన్నిలిపెఁ జింతారత్న పీఠంబునన్. పారి. 3. 25.

చ. వెరవున జంటరై కముడి వీడ్చుటకుం గరకంకణంబులుం, హరువుగ మోవి యానుటకు ... (శృంగారరసమంజరి. 2. 6.)

2. దొంగిలించు, ఒరులమూటలనువిప్పి వానిలోని వస్తువులు హరించు.

చ. వెలయఁగ సొమ్ముతోడ ముడివీడ్చులఁ బట్టిన జటవ్రేలితోఁ, గలయఁగ బెద్దవ్రేల్నఱికి క్రమ్మఱ వీడ్చినఁ గాలుఁజేయునుం, జలమఱఁ దున్న మూఁడవగుసారి సహింపక యూరెఱుంగఁగాఁ, దలఁ దెగవ్రేసి చంపుటుచితంబగు నాయకులైనవారికిన్. విజ్ఞా. ప్రా. కాం. 95.

వీడ్పాటు=వీడుపాటు వి. (√ వీడు.) వ్యత్యయము, అకటవికటము.

క. లింగంబుల వచనంబుల, భంగులు హీనాధికతలపాటియు వీడ్పాటుం గదిరిన మవమకు నిం, పుంగలుగంజేయు నంద్రు బుధులుచితోక్తిన్. కావ్యా. 5. 10.

సీ. కొనఁడు నానాసేవకుల సేవ లెవ్వియుఁ గొనిన వీడ్పాటుగాఁ బనులు పనుచు. ప్రభా. 2. 108.

వ. ... అప్పుడు తమ సుముఖానత్తి మణిస్తంభ నామధేయంబులు స్త్రీత్వంబుల వెంబడిన వీడ్పాటుగా సంకేతంబులు చేసికొనిరి ... కళా. 5. 107.

వీడ్యము=వీడియము, వీడెము వి. (శ. వీశేయవు. త. వీడైయం.) తాంబూలము.

సీ. వీనుల నరసోఁకు వీడ్యంపుఁదావుల పలుకరింపుల మేను పులకరింప. (అని. 3. 95.)

ఉ. దూరముపోయి యెండఁబడి దూపిలివచ్చిన ప్రాణనాథునిన్, ద్వారకవాటగేహళులదాఁక నెదుర్కొని తీర్థమార్చి యాహారము పెట్టి వీడ్యము సమర్పణచేసి విహారశయ్యపై, నూరువులొత్తి చిత్తమున కుబ్బొనరించుట ధర్మమింతికిన్. కాశీ. 2. 81.

ద్వి. భూతి వీడ్యంబు లొప్పుగ నివేదించి ... పండితా. పురా. 168.

వీడ్వడు=వీడుపడు అ. క్రి. మాఱుపడు.

క. చరువులు నమ్మనిచెప్పిన, తరువులు వీడ్వడితె సుతకుఁ దల్లికి ... భార. అను. 1. 111.

గీ. పతియు భరియించుఁగావున భర్తయయ్యె, భామ భరియింపఁబడుఁగాన భార్యయయ్యెఁ, బరఁగనవి మనయందు వీడ్వడియె నిన్ను, నేన యెల్లకాలము భరియింతుఁగాన భార. ఆది. 227.

క. ధరణీవరాహలక్ష్మణుఁ, డరి లక్ష్మి వహింప వచ్చునప్పుడు నగరీ,తరుణుల తొడవులువీడ్వడఁ, బోరిఁదొడిగెడు కౌతుకంబు పొల్పగుఁ జూడన్. (కావ్యా. 1. 80)

2. తడఁబడు.

చ. తడఁబడె దివ్యబాణముల తంత్రము మంత్రముఁ దప్పెడుం గడున్, వడఁకెడుఁ జాపదండము మనంబును నాకు వశంబుగాదు వీ,డ్వడియెడుఁ జెయ్వు లంగము గడంకదొలంకెడు ... భార. భీష్మ. 3. 351.

ద్వి. పలుకులు వీడ్వడ భావంబు వెడల, తలఁపులు గరగంగఁ దన్మయత్వమున ... ద్వి. భాగ. 2. 29. పా.

3. భేదపడు.

గీ. పొడయు వీడయుఁబోలె వీడ్వడక మెలఁగి, యుబల కంటికిఱెప్పవై యరయవమ్మ. విక్ర. 4. 198.

సీ. వికచాబ్జములతోడ వీడ్వడు కన్నుల కడలు దైవాఱెడు కరుణఁదెలుపు. భాగ. 6. 353.

(ఇట ప్రతిఘటించు అని భావము.)

4. బంధమునుండి తొలఁగు, తప్పుకొను.

ఉ. నా సుతుఁ డింద్రజిత్తు కదనంబునఁ బన్నగ పాశబద్ధులం, జేసిన నిర్జరాదులకుఁ జెల్లదు వీడ్వడనట్టి కట్టులుం, బాసి పరాక్రమించెదరు పంక్తిరథాత్మజులు ... భా. రా. యు. 1058.

5. విడిపోవు, శిథిలమగు.

సీ. ఆమయాగ్రణి రాజయక్ష్మధాతువులు వీడ్వడి తాఱఁ బెదవులు దడుపుకొనియె. జై. భా. 8. 17.

వీణ సం. వి. ఆ. స్త్రీ. 1. వీణియ, తంత్రీవాద్య విశేషము. 2. విద్యుత్తు, మెఱపు. (మే. ని.)

వీణము = వీణాము వి. సన్నవస్త్రము, పలిపము, అంశుకము. (శ. ర.)

వీణాదండము సం. వి. అ. పుం. వీణెకు వెనుకవైపున నుండెడి కఱ్ఱ, ప్రవాళము.

వీణాము = వీణము వి. వస్త్రము, అంశుకము

క. పన్నీట జలకమాడెను, నున్నని వీణాము గట్టెను విఱులు దుఱిమెన్ ... జై. భా. 3. 11.

వీణాస్యుఁడు సం. వి. అ. పుం. నారదుఁడు.

వీణి సం. వి. న్. పుం. వైణికుఁడు, వీణవాయించువాఁడు.

వీణి(ణె)య వి. కస్తూరిమృగము యొక్క కస్తూరి యుండెడు బొడ్డుకాయ.

వ. కస్తూరి వీణెయలును బల్లి గడ్డలును ... భల్లా. శి. (శ. ర.)

చ. ... మంచిచొ,క్కపుఁ గపురంపు గిన్నియలు కస్తూరి వీణెలు రాశిగాఁగఁ గొం,డపొడవు దెచ్చి వైచి రచటన్. విజ. వి. 2. 90.

వీణి(ణె)య వి. (సం. వీణా) విపంచి, వాద్యవిశేషము.

క. పణాయత లోచన న,ప్రాణాయత చిత్రగాత్ర పాంచాలికయై, వాణియ యీ రూపోయన, వీణియ వాయించె నొగిఁ బ్రవీణత మెఱయన్. వైజ. 1. 118.

ఉ. వీణియ మ్రుట్టుటల్ మిగుల వింతలు పెంపులు చిల్కబోధతో, రాణ దలిర్పఁ బల్కుట కరంబపురూపము ... కళా. 6. 217.

ఉ. .... చేవడి వీణ మీటుటలు చిక్కొడలించుటలున్ సరింబడన్. ఆము. 1. 62.

వీణెకాయ వి. (వీణె + కాయ) వీణకుఁ గట్టెడు తుంబీఫలము.

సీ. అతివ వక్షస్థితి నందమొందుటఁ జేసి వీణెకాయలు కొంత వీడు వచ్చు ... ముకుంద. 2. 102.

వీణెపిల్లి వి. (వీణె + పిల్లి) కస్తూరి మృగము. (చి. ని.)

వీతంసము సం. వి. అ పుం. 1. మృగములను, పక్షులను బట్టుకొనుట కుపయోగించు త్రాడు, వల మొదలగునది. 2. పెంపుడు జంతువులనుంచెడు పంజరము, బోను మొదలగునవి. 3. ఆట కేర్పఱిచినచోటు (ఆ. ని.)

వీతనము సం. వి. అ. పుం. కంఠముయొక్క పార్శ్వభాగము, కంధరాపార్శ్వము.

వీతము సం. విణ. (అ. ఆ. అ.) 1. పోయినది, గతమైనది. 2. విడిచిపోయినది, వెడలిపోయినది, 3. నిర్బంధములేనిది, స్వేచ్ఛగా నున్నది. 4. తొలఁగింపఁబడినది, వినాయింపఁ బడినది. 5. అంగీకరింపఁ బడినది, ఒప్పుకొనఁ బడినది. 6. మచ్చికచేయఁబడినది, శాంతమైనది. 7. శూన్యమైనది, లేనిది. 8. కోరఁ బడినది, అభిలషింపఁ బడినది. 9. ధరింపఁ బడినది.

వి. అ. పుం. యుద్ధానర్హమైన, లేక, యుద్ధమునకు సిద్ధముచేయని గుఱ్ఱము, లేక యేనుఁగు,

వి. అ. న. ఏనుఁగు నంకుశముతోఁ బొడుచుట, మడమతోఁ దన్నుట.

వీతశోకము సం. వి. అ. పుం. అశోకవృక్షము

వీతసూత్రము సం. వి. అ. న. పవిత్ర సూత్రము, జన్నిదము,

వీతి సం. వి. ఇ. పుం. గుఱ్ఱము.

స్త్రీ. 1. గమనము, గతి, పరుగెత్తుట. 2. పుట్టించుట, ఉద్భవింపఁజేయుట. 3. (సుఖాది) అనుభవము. 4. తినుట. 5. దీప్తి, ప్రకాశము. 6. శుభ్రముచేయుట, శుద్ధి.

వీతిహోత్రుఁడు సం. వి. అ. పుం. 1. అగ్నిదేవుఁడు. 2. సూర్యుఁడు.

వీతెంచు అ. క్రి. (వీచు + ఎంచు) 1. విసరుచు వచ్చు.

క. అని యాదమఱచి పలుకఁగ, వెనుక దెసంజల్ల గాలి వీతెంచిన గ్రక్కున నులికిపడి పదంపడి, హనుమంతుని దిక్కు చూచి యవ్విభుఁడనియెన్. రామా. 7. 46.

దండకము .... ఉద్వేల శైత్యంబుతో గంధవద్గంధవాహోర్భకశ్రేణి వీతెంచె. దశా. 4. 232.

2. శ్రవణగోచరమగు, వినవచ్చు.

ఆ. కర్ణకర్ణ వచ్చి కావు మనాథుల, మైతి మను నెలుంగు లగ్గలముగ, బలములోన నెల్లఁగలయంగ వీతెంచె, నార్తి దెల్లముగ జనాధినాథ. భార. ద్రోణ. 1. 18.

శా. వీతెంచెన్ మధుమాస లక్ష్మి తరుణీహిందోళరాగధ్వనుల్, వీతెంచెన్ బటుమీనకేతనముతో విల్లంది పూఁదేరిపైఁ, దోతెంచెం దలిరాకుఁగైదువుల ... పి. శకుం. 2. 121.

గీ. విపిన వీథుల వీతెంచెఁ గుపితమదన, సమద భుజనతసుమ ధనుష్టాంకృతములు ... మను. 6.29.

వీథి సం. వి. ఈ. ఇ. స్త్రీ. 1. రథ్య, బాట, త్రోవ. 2. శ్రేణి, పంక్తి. 3. అంగడి, దుకాణము. 4. ఇంటి ముందటి వైపు దర్ధశము, డాబా. 5. రూపకవిశేషము, దశవిధ రూపకములలో నొకటి.

వీథిక సం. వి. ఆ. స్త్రీ. 1. వీథి, బాట. 2 చిత్రకుడ్యము, చిత్తరువు వ్రాసిన దీర్ఘ పటము.

వీధ్రము సం. విణ. (అ. ఆ. అ.) శుభ్రమైనది.

వి. అ. న. 1. ఆకాశము. 2. గాలి. 3. అగ్ని.

వీది వి. (సం. వీథీ.) వాడ, వీథి.

క. తదనంతరంబ రాముఁడు, మొదలగు యాదవులకెల్ల మోదము వెలుఁగున్, మది మొలవఁ జక్రధరుపై, వదలక విరువీదిఁ బుష్పవర్షము గురిసెన్. ఉ. హరి. 1. 122.

లయగ్రాహి. వీదులను గన్మఱువు వేదుల మరుత్తరుల పాదుల సరోవర తటాదుల మణిప్రాసాదములఁ గేలిగిరిపాదములఁ దద్గతపయోదముల బంధుగృహ భేదములఁ గాంచెన్. రామా. 6. 111.

ద్వి. వేడుక మది గొదవించు వీదులును, నీడలు దోఁచు మాణిక్యవేదులును ... ద్వి. హరిశ్చ. పూ. 111.

వీనాహము సం. వి. అ. పుం. కప్పు.

వీని(నె)య = వీణియ వి. విణ.

వ. కన్నియలన్ను చూపం బూఁదేనియలాని వీనియలయందుం బాడు నేర్పులకు మెచ్చి ... యయా. 4. 13.

(శ. ర. పా. "తీనియల యందుం బాడు" ముద్రి. పా.)

వీను వి. √విను. కర్ణము, చెవి.

చ. మునిపతి వచ్చి పూనొసఁగి మోదముతోడ భవత్ప్రియాంగనన్, వినుతి యొనర్పఁగా వినివ వీనుల మా చవిగాని మాటలన్, వినవలనెంగదా ... పారి. 1. 128.

క. ఆ నెలఁతయు నపలుకులు, వీనుల కెడఁజేసి వాని విశ్రవు సుతుఁగాఁ, దానెఱిఁగి హీనుఁడనక య, హీనత నాతిథ్య మొసఁగి యిట్లని పలికెన్. ఉ. రా. 3. 108.

సీ. నిక్క వీనులతోడ నెక్క సక్కెములాడు కరణి నున్నవి వీని ఘనభుజములు ... మను. 2. 36.

వీనుల తేనె చెవులకింపు, శ్రోత్రానందము.

ఉ. వీనుల తేనెయై కురియ వింతగఁ గావ్యరసంబు గ్రోలి య,మ్మానవకోటికిం .... నృసిం. పీఠి. 1. 7.

వీనులపండువు శ్రోత్రానందము.

గీ. మత్తకోకిల నివ్వన మధుర కీర, భాషణంబులు వీనుల పండువగుచుఁ, దనరుఁ దత్పురి యుపవ నాంతరములందు ... విక్ర. 1. 93.

వీనులు చిల్లులు వోవుట శ్రుతి కటువుగాఁ బలుకుట వలన చెవులు తూఁటువడుట, శ్రుతి కటువుగా నుండుట.

వీనులు చిల్లులువోవ నా పొల్లుమాటలు వల్లించిన ఫలమేమి ?

వీనులవిందు శ్రోత్రానందము, కర్ణోత్సవము, చెవుల కింపు.

క. కందువ మాటలు సామెత, లందముగాఁ గూర్చిచెప్ప నది తెలుఁగునకుం, బొందైరుచియై వీనుల, విందై మఱి కానిపించు విబుధుల మదికిన్. మొ. రా. పీఠి. 18.

ఉ. .... చుక్కరా, జోడు మొగంబు వారల యశోధనులన్ బగదాయ చూడ్కికిన్, వేడుక గొల్పరే వినివ వీనులవిందులు గావె తత్కథల్. రామా. 7. 189

వీనులకు విందు వి. కర్ణోత్సవము, శ్రోత్రానందము.

సీ. కడిఁది విల్లునియు చప్పుడు వీనులకు విందు సేయు నెప్పుడటంచు సీత దలఁప ... ఉ. రా. 1. 88.

వీనుమిగులు అ. క్రి. (వీను + మిగులు) ప్రసిద్ధికెక్కు.

సీ. అర్థంబు కాశీపురాణాంగణంబునయందు నానా ప్రకారమై వీను మిగులు ... కాశీ. 2. 49.

వీనులకంటి వి (వీను+కన్ను) సర్పము, చతుశ్శ్రవము.

ఉ. వీనులకంటి తొయ్యలియొ వేలుపువెలందియొ జక్కిమోరలేఁ, జానయొ ... అచ్చ. రా. బాల. 144.

ఉ ... వీనులకంటి ఆన్నిదము వ్రేలెడు బొజ్జయుఁ గల్గుగుజ్జు వాఁ, డేనొనరించు కావ్యమున కెప్పుడవిఘ్నము సేయుఁగావుతన్. శుకచ. 1. 14.

వీనులచూపు వి. (వీనులు + చూపు) చతుశ్శ్రవము, సర్పము.

ఉ. వీనుల చూపు పెండెముఁ దవిల్చిన మంచము కోడికైదువుం, బూనిన ప్రాఁత వేల్పుఁ గని పోకులఁ బోయిన వెన్నుఁ డిట్లనున్ ఉ. హరి. 2. 172.

వీనెగాజులు వి. బ. బాలక్రీడా విశేషము.

సీ. వీనెగాజులు పోతుటీనె గుత్తంబులు నాల్గు కంబాలాట నట్టకోతి ... హంస. 3. 146.

వీపు వి. (ఇది సానుస్వారమని శ. ర.; ఈ క్రింది ప్రయోగములు నిరనుస్వార మనుటకు నిర్ధారకములు.) పృష్ఠభాగము, వెన్ను.

క. ఆపన్నగ ముఖ్యులఁదన, వీపునఁ బెట్టికొని పఱచి విపినములు మహీ, ద్వీపములు గిరులు నిఖిల ది, శాపాల పురములుఁ జూపెఁ జనవారలకున్. భార. ఆది. 2. 44.

క. వీ పెక్కిరమ్ము లంకా, ద్వీపముతోఁ గూడనైన దేవీ నిను నే, నేపునఁగొనిపోనోపుదు, నీపతికడ కబ్ధిగడచి నిమిషములోనన్. భా. రా. సుం. 305.

సీ. వృద్ధకచ్ఛపరాజు వీపంఘ్రి పీఠంబు సుతతతంగిణి వెల్లి శిరసుపాగ .... హర. 5. 19.

వీపుగానరాడాఁగుట వెన్ను కనఁబడునట్లు డాఁగుకొనుట. (రహస్యముగా దాఁచికొన యత్నించియు దానిన బయలుపఱచుట.)

ఉ. తాఁ గడు వేగిరించెఁ గద తద్గతి నీవు నెఱుంగ సిగ్గునన్, లోఁగుచు నింతముండి యిఁక లోనుగ నొల్లక పట్టఁబట్టఁగా, నేఁగుచుఁ గోరు నీబలిమి నీప్సిత సిద్ధిగ వీపుగానరా, డాఁగుట దీనిపేరు నిబిడంబిది బాలికకెల్ల నాత్మలోన్. ప్రభా. 5. 17.

వీపుగోల వి. (వీపు+కోల) వెన్నున మోఁదెడు బెత్తము.

ద్వి. మొగి బౌద్ధసమయుల ముక్కుపైఁ గత్తి,
యొగిని నార్హత సమయుల వీపుగోల. పండితా.
వాద 173. పా.

వీపు వ్రేయు = వెన్నునఁ జఱచు.

క. అని బెట్టిదంబు లాడుచు, జనపతి చూడంగ
సురుచి సవతికొడుకుఁ జయ్యన రెట్ట బట్టి
పొమ్మని, వెనుకకుఁ బడఁద్రోసి వీపు వ్రేసెన్
బెలుచన్. వి. పు. 2. 15.

వీప్స సం. వి. అ. స్త్రీ. 1. వ్యాప్తి, అంతటను వ్యాపించుట. 2. ద్విరుక్తి, చెప్పినది మఱలఁ జెప్పుట.

సీ... వీప్సయో కాని పూవిలుకాని సఖునకు
నామ్రేడితమొ కాని యబ్ధిజునకు ... కాశీ.
4. 191.

(బుధుని వర్ణనము. ఇట వీప్స అనఁగా ప్రతిబింబము. అని అర్థము.)

వీయను అ. క్రి. (వీ+అను) అంగీకరించు, ఒప్పుకొను.

గీ. అరిగి తండ్రికిఁ బ్రణమిల్లి యతఁడు కమ్మ,
వచ్చుటలు దెల్పి తేజీదువాలినోలి, నలసి
యున్నాఁడ నీవేఁగు మనుచు ననుప, నగు
మొగంబున వీయని వగరు వెడలి. కువల.
4. 212.

వీయపురాలు వి. (వీయము+ఆలు) వియ్యపురాలు, కోడలి తల్లి, అల్లుని తల్లి, కొడుకు అత్త, కూఁతురి అత్త.

ఉ. వీయపురాల వైతి గదవేయిపు; దత్తవు తొంటి
వావినో, తోయజనేత్రుఁ గాంచిన వధూమణి నీ
సుతఁ బెండ్లియాడఁగా, నాయము నా కుమా
రునకు నర్మిలి హత్తఁగ వత్త వావిచే, నాయువు
గల్గువాఁడవు నటంద్రు శుభంబగు దీన నెంత
యున్. విజ. వి. 3. 126.

వీయమందు అ. క్రి. (వీయము+అందు) సంబంధము చేయు.

ఉ. ఈ వనజాత బంధుకులుఁడీ నిమివంశ్యుని తోడి
బాంధవ శ్రీవ చలింపఁ జూచుట శచీధవుఁ
డీశుఁడు వీయమంది న,స్తై వెలయించు. చం.
రా. 3. 108.

వీయము = **వియ్యము** వి. వైవాహిక సంబంధము.

సీ. ఒండొరువుల తోడ నొప్పిదంబుగ వీయమందు
వారుగ నిశ్చయంబు చేసి ... దశకు. 7. 69.

వీర సం. వి. అ. స్త్రీ. 1. వీరుని భార్య. 2. మగఁడును, బిడ్డలును గల స్త్రీ. 3. మురయనెడి సుగంధ ద్రవ్యము. 4. మద్యము. 5. కలబంద. (వృ. వి.) 6. అరఁటిచెట్టు. (వృ. వి.) 7. ఉసిరికచెట్టు (వృ. వి.) 8. కారుకొల్లి. (వృ. వి.)

వీరంధరము సం. వి. అ. పుం. 1. నెమిలి. 2. మృగములతోఁ బోరాటము. 3. చర్మకవచము; తోలు చొక్కాయి.

వీరకత్తి(త్తె)య వి. (వీరము+కత్తియ) వియ్యపురాలు, జాయాపతుల తల్లులయందొకతె కొకతె వీరకత్తియ యగును. అల్లుని తల్లియేని, కోడలి తల్లి.

గీ. కూరిమిని వీరకానికి వీరకత్తి,యకును దొలు
వేల్పు గొంగ యన్నకును మఱియు ... నీలా.
3. 87.

వీరకము సం. వి. అ. పుం. కరవీరము, గన్నేరు. (వృ. వి.)

వీరకాఁడు వి. (వీరము+కాఁడు) వియ్యంకుఁడు, భార్యాభర్తల తండ్రులు ఒకనికొకఁడు వీరకాఁడగును. అల్లుని తండ్రియేని, కోడలి తండ్రియేని వీరకాఁడగును.

గీ. అంతఁ గొడుకులఁ గోడండ్ర వందలముల.
నునిచికొని వీరకానిఁ దోడ్కొని చెలఁగుచుఁ,
బంతితేరుల దొరత్రోవపట్టి యరుగు, చున్నచో
నబ్బురం బొప్పనొక్క యెడను. అచ్చ. రా.
బాల. 1. 198. (చూ. నీలా 3. 87.)

వీరణము వి. డంగురము, చర్మవాద్య విశేషము.

సీ. క్రొక్కాఱు మెఱుఁగు లుక్కున స్రుక్కఁగాఁ
జేయు వెలఁదుకల్. బంగారు వీరణములు ...
యయా. 4. 158.

గీ. సన్న వీరణముల మ్రోఁత శంఖ కాహళార్భటీ
ఢక్కికా హుడుక్కారవములు ... రా. వి.
2. 49.

వీరణము సం. వి. అ. న. వట్టివేరు. (వృ. వి.)

వీరణయురుమ వి. (వీరణము+ఉరుమ; వృత్తి నివర్ణలోపము) చర్మవాద్య విశేషము.

వ. డోలు గౌరు గుమ్మెత తమ్మెట వీరణ యురుమ యొంటికంటి యురుమ ... హంస. 3. 29.

వీరతరము సం. వి. అ. పుం. బాణము.
న. వట్టివేరు. (వృ. వి.)

వీరతరువు సం. వి. ఉ. పుం. 1. ఒకవిధమగు మారేడుచెట్టు, బిల్వభేదము. (వృ. వి.) 2. అర్జున వృక్షము. (వృ. వి.)

వీరతాంబూలము సం. వి. అ. న. వీరత్వము చూపుటకుఁ బ్రతిజ్ఞ చేసి పుచ్చుకొన్న తాంబూలము.
ద్వి. పొంగుచు వీరతాంబూలంబు గొనుచు ....బస. పు. 7. 896.

వీరతాయెతు మి. వి. వీరులు బిరుదుగా కట్టుకొను తాయెత్తు. క. మగజాతి వీర తాయెతు... చంద్ర. (శ. ర.)

వీరపట్టము సం. వి. అ. పుం. వీరులు ధరించెడి యొక విధమైన వేషము.

వీరపానము సం. వి. అ. న. యుద్ధమునకుఁ బూర్వముద్రేకము కలిగించుటకుఁ గాని, యుద్ధానంతరము ఖేదమును బాపుకొనుటకుఁ గాని యుద్ధభటులు త్రాగెడి మద్యము.

వీరప్రసవ సం. వి. ఆ. స్త్రీ. వీరప్రసువు.

వీరప్రసవిని సం. వి. ఈ. స్త్రీ. వీరప్రసువు.

వీరప్రసువు సం. వి. ఉ. స్త్రీ. 1. వీరునిగన్న తల్లి, వీరమాత. 2. మగశిశువును గన్నతల్లి.

వీరభద్రపళ్లెరము మి. వి. (వీరభద్రుఁడు+పళ్లెరము) వీరభద్రునకు నైవేద్య మొసఁగెడు పెద్ద పళ్లెము.
సీ... భౌమవారపు వీరభద్ర పళ్లెరమిడు గృహదైవతంబు లిట్టింకు లింక ... ఆము. 4. 43.
వీరభద్రపళ్లెర మిడుట, ఒకానొక శైవార్చనము.

వీరభద్రము సం. వి. అ. పుం. 1. అశ్వమేధ యాగమునకు పనికివచ్చు గుఱ్ఱము. 2. వట్టివేరు. (వృ. వి.)

వీరభద్రుఁడు సం. వి. అ. పుం. 1. శివునిచేఁ దనభటుల నుండి సృజింపఁబడిన యొక మహావీరుఁడు. 2. ప్రసిద్ధ వీరుఁడు.

వీరమద్దియలు=వీరమద్దెలు వి. బ. (సం. వీరమధ్యమ్) స్త్రీలు కాలి పెద్దవ్రేలిని ధరించెడు భూషణ విశేషము.
చ. తరుణుల వీరమద్దియల తాఁకునఁ జిందఱవందఱైన క్రొ, న్నరుగులతోడ శైవలము నాలుకొనంగ నితంబపంక్తిపైఁ, బొరలుఁ దరంగ రాజి విరి పూవులు వీడిన కుంతలంబులం, బరఁగు పదంబులం దెఱఁగి పైఁబడ వేర్చు విటాళి కైవడిన్. ఉ. హరి. 5. 64.
గీ. వెలఁది మట్టెలు పిల్లాండ్లు వీరమద్దియలును నందెలు మొలనూళ్లు నంగుళీయ, కంకణాంగద హార తాటంక ముఖ సమస్త భూషణములు దాల్చె మార్చిమార్చి. ప్రభా. 4. 138.
సీ. మద్దెలు పిల్లాండ్లు మఱి వీరమద్దియ లిలమిఁ దొడంగెఁ దొయ్యలి యొకర్తు ... యయా. 4. 89.

వీరమద్దెల మి. వి. వాద్యవిశేషము.
గీ. సమరసంగీత వివిధ వాద్యములతోన, కలయ విడిదిలో వీరమద్దెలలు సులిసె ... కు. సం. 11. 51.

వీరమద్దెలు వీరమద్దియలు.

వీరమలహరి వి. వాద్యవిశేషము.
సీ. వేలుపుఁ బూఁబోండ్ల గేలిసేయు నొయారి చెలువలు దగ వీర మలహరులను ... యయా. 4. 153.

వీరము వి. (సం. వీరః) బీరము, శౌర్యము.
చ. గురుని యుపేక్షఁ జేసి తనకున్ సమరోద్ధతి సెల్ల దాని నీ, వెరవిఁడి గానలేఁడు దన వీరము శాఁ గొని విఱ్ఱవీఁగెడున్ ... భార. ద్రో. 2. 49.
క. సైరంధ్రి సెప్పె నీ దగు, వీరమ్మును దెంపు లావు వెరవును మాకున్ ... భార. విరా. 4. 34.

వీరము సం. వి. అ. పుం. 1 శృంగారాది నవరసములలో నొకటి (ఇది దానవీరము, ధర్మవీరము దయావీరము, యుద్ధవీరము అని చతుర్విధము)
శా. వీరం బాఁడుఁదనంబు నొందెననఁగా ...హరి. ఉ. 4. 15.
2. అగ్ని, యాగ సంబంధియైన యగ్ని. 3. అర్జున వృక్షము. (వృ. వి.) 4. కరవీరము, గన్నేరు. (వృ. వి.)

వ. 1. కర్కాటశృంగి. (వృ. వి.) 2. కిక్కెస. (వృ. వి.) 3. తామరదుంప. 4. మిరియము.

వీరముద్దియ = వీరముద్దె వి. (సం. వీరముద్రికా) స్త్రీలు కాలి పెద్దవ్రేలిని ధరించెడు భూషణ విశేషము.

వ. మట్టియలు వీరముద్దియలు పాయ వట్టంబులాదిగాఁగ యలంకారముల నలరించిరి. నైష. 6. 44.

సీ. తళుకుఁ బిల్లాండ్లు బొబ్బిలి కాయలును మట్టియలు వీరముద్దెలు నందియలును ... కళా. 7. 66.

వీరముద్రిక సం. వి. అ. స్త్రీ. వీరముద్దియ.

వీరముష్టి సం. వి. ఇ. పుం. కోమట్లను యాచించుకొని జీవించెడు ఒకతెగ భిక్షుకుఁడు. (శ. ర., వా.)

వీరరజము వీరరజస్సు, సిందూరము.

వీరరజస్సు సం. వి. స్. న. సిందూరము.

వీరరాహుత్తుఁడు వి. (సం. వి. అ. పుం.) శూరుఁడైన రౌతు.

సీ. వీరరాహుత్తుల శూరతఁ బొలియించి తురగ సంఘంబుల ద్రుంచి వైచి ... పరమ. 4. 159.

వీరరేణువు సం. వి. ఉ. పుం. భీమసేనుఁడు. (త్రి.ని.)

వీరపట్టము మి. వి. వీరులు ధరించు బిరుదు చిహ్నము.

ద్వి. భసితంపుఁ దిలకముల్ నాసికంబులును, వెస తోడి వడపులు వీరపట్టములు .... పండితా. పర్వ. 362. పా.

వీరవతి సం. వి. ఈ. స్త్రీ. జీవత్ పతిపుత్త్రి స్త్రీ. పతియుఁ బుత్త్రిలు బ్రతికియుండిన స్త్రీ.

వీరవిప్లావకుఁడు సం. వి. అ. పుం. తక్కువ జాతి వారినుండి సంపాదించిన ద్రవ్యముతో యజ్ఞము చేయు బ్రాహ్మణుఁడు.

వీరవృక్షము సం. వి. అ.పుం అర్జునవృక్షము.(వృ వి.) 2. నల్లజీడిచెట్టు. (వృ. వి.)

వీరసువు సం. వి. ఉ. స్త్రీ. 1. వీరమాత. 2. పుత్త్రుని గన్న తల్లి,

వీరసేనుఁడు సం. వి. అ. పుం. నలచక్రవర్తి తండ్రి.

వీరసైన్యము సం. వి. అ. న. వెల్లుల్లి. (వృ. వి)

వీరస్కంధము సం. వి. అ. పుం. ఎనుఁబోతు.

వీరహుఁడు సం. వి. న్. పుం. నిత్యాగ్నిహోత్రమును మానివేసిన బ్రాహ్మణుఁడు.

వీరాణము వి. వీరణము. (శ. ర.)

వీరామ్లము సం. వి. అ. పుం. ఆమ్లవేతసము, ఎఱ్ఱ గోఁగు, పుల్లగోఁగు. (వృ. వి.)

వీరాశంసనము సం. వి. అ. న. 1. భయంకరమైన యుద్ధభూమి. 2 కావలి యుండుట. 3. నిరాధారమైన యాశ. (విల్యమ్సు.)

వీరాసనము సం. వి. అ. న. 1. యోగులు మున్నగువారు కూర్చుండెడి తీరులలో నొకటి. 2. ఒక తొడమీఁద రెండవపాదమునుంచి, మఱియొక తొడక్రింద మఱియొకపాదమునుంచి కూర్చుండుట.

వీరిఁడి వి. అవివేకి, మూర్ఖుఁడు, ప్రాచీనరూపము వీఱిఁడి.

క. కూరలు పెరుగును మెసవెడు, వీరిఁడికఁట మోక్షపదవి వినరా వేమా. వేమ. 3. 222.

విశే. వివేకరహితము, మూర్ఖము.

ఉ. వీరిఁడి మాటలేల వినవే యలవాఁడెకళింద కన్యకా, తీరమునన్ వసించి ... రాజ చ. 3. 52.

వీరుఁడు సం. విశే. (అ. అ. అ.) 1. వీరరస ప్రధానుఁడగు నాయకుఁడు. (దాన, దయా, ధర్మ యుద్ధ వీరులు అని నాల్గు తెఱఁగుల వీరులు) 2 ధైర్యము గలవాఁడు. 3. శౌర్యము గలవాఁడు. 4. శ్రేష్ఠుఁడు. 5. కులాచార సంపన్నుఁడు.

వి. అ. పుం. 1. యోధుఁడు. 2. నటుఁడు. 3. సూర్యుఁడు. 4. భర్త. 5. పుత్రుఁడు. 6 జిన దేవుఁడు. 7. విష్ణుమూర్తి.

వీరుధ సం. వి. అ. స్త్రీ వీరుధము.

వీరుధము సం. వి. ధ్. స్త్రీ. 1. విశేషముగా నల్లుకొనెడి తీఁగ. 2. పొద, గుల్మము. 3. కొమ్మ, చిగురుఁగొమ్మ. 4. నఱికిన తర్వాత చిగిర్చినచెట్టు.

వీరువారు స. బ. (వీరును + వారును) సామాన్యులు.

వ. ... గానలోభంబున వచ్చుటింతియ కాని మఱి వీరువారునుం బలెఁ బట్టణంబుల నెట్టుకొని యిట్టు నట్టు మహిమలు పచరించువాఁము కాము. కళా. 3. 41.

వీరేశుఁడు (వీరేశ్వరుఁడు) సం. వి. అ. పుం. 1. కాశీపురమునఁగల శివుని యర్చావతార భేదము. 2. వీరులలో శ్రేష్ఠుఁడు.

వీర్యము సం. వి. అ. న. 1. వీరధర్మము, శౌర్యము, పరాక్రమము. 2. బలము. 3. పుంస్త్వము. 4. ధైర్యము. 5. శక్తి, సామర్థ్యము (తపోవీర్యము). 6. మందుయొక్క మంచిగుణము. 7. శుక్లము, రేతస్సు.

వీఱిండితనము వి. అవివేకత, బుద్ధిహీనత.

ఉ. ... ఏ, నొండొకరుండనే పలుక కూరక నేరక యుండఁజేయు వీఱిండితనంబుచేత నిసిఱింతలు వాతెడఁ జిత్తమిప్పుడున్. ఉ. హరి. 4. 149.

వీఱఁడి విణ. 1. అవివేకి, బుద్ధిలేనివాఁడు, లేనిది

ఉ. ... వీఱఁడియైన మానిసికి వెండి వివేకము గల్గ నేర్పునే ... భార. ఉద్యో. 3. 107.

(వేఱఁడి. శ. ర. పా.)

ఉ. వీండె ఖలుండు దశుఁడను వీఱఁడిపాఱుఁడు... కు. సం. 2. 84.

2. వెట్టిది.

చ. వినమె యొఱంగియున్ మఱియు వీఱఁడి మాటలు వేయు నేటికిన్ భార. కర్ణ. 2. 84.

ఉ. వీఱఁడి చూపులున్ గుఱుచవీపును ... దశకు. 10. 67.

ఉ. .... క్రూరుఁడు మారుఁడేనియుం, వీరము మీఱ నేయఁ డొకపెట్టున నెట్టనఁ బోవనట్టి యా, వీఱఁడిజీవ మేటికని వేమరు వేమరు వేచుచుండఁగన్ కృ. శకుం. 2. 211.

వీలు = వ్రీలు అ. క్రి. 1. చీలు, పగులు.

ఉ. కూలఁబడెం దిశల్ కుధరకూటము లుర్వికి రాలె నేల పాతాళముదాఁక వీలెజలద ప్రకరోదరముల్ చిరింగె ... రామా. 3. 61.

2. తగ్గు, క్షీణించు.

రగడ....వీలకోఱ పమరె నరవిందములఁ గుందముల, లీలఁ దళుకొత్తఁగ మిళిందములడెందముల.... రాఘ. 2. 6.

ఉ. నెట్టన రేయినిం బగలు నేరమివెట్టునటంచు వేలుపుల్, వెట్టియఁ గొట్టముల్ చలుప వీల నిచే బలువొప్ప నొక్కఁడున్, బట్టము గట్టుకొన్న వృషపర్వుని కూఁతుర .... యయా. 3. 75.

3. తూలియాడు.

చ. కనుఁగవ వక్త్రపూరములు గ్రమ్మఁగ వీడిన కాకపక్షమున్, వెనుకకు వీల దైన్యరస వేదన నిల్వఁగలేక యేడ్చుచున్ .... వి. పు. 2. 16.

4. ఉపయోగపడు, పనికివచ్చు.

ఉ. వేలక కాలజిహ్వముఖవీరులు మున్న కుశాకుగాహతిం, గూలిరిరక్తధారలు బుగుల్కొన లక్ష్మణుమ్రోల .... (జై. భా. 6. 197.)

వి. అనుకూల్యము.

ద్వి కాఁపుగేస్తులబోఁజ గడితఱ లేజు, ధూపవాపవ మేలుతొడవుల వీలు. ద్వి. తి. సా 1. 3 పా. 8. పం.

విణ. అనుకూలము. వ్యావ. ఆ పని వీలుగా లేదు.

వీలుకొను అ. క్రి. (వీలు+కొను) అనుకూల్యము నొందు, అతిశయించు.

గీ. తమ్ముఁ బెడఁబాసి వసుధాసుధాకరాస్య, క్రొత్తవలపంటి నవవింటి కొమరువంటి, నీటుకాఁడైన యల తిప్పన్నపతిఁ జేర, విరహాగరిమంబు తమయందు వీలుకొనఁగ. కువల. 1. 81.

వీలుపడు అ. క్రి. (వీలు+పడు) అనుకూలమగు, సరిపడు.

వ్యావ. ఆ కార్యము చక్కఁజేయుటకుఁ బ్రయత్నించితిని గాని యది వీలుపడదయ్యెను.

వీవధము సం. వి. అ. పుం. 1. కావిడి. 2. భారము, బరువు. 3. పెద్దవరి. (వ్య. వి.) 4. బాట, మార్గము.

వీవధికుఁడు సం. వి. అ. పుం. 1. కావటివాఁడు, కావడిమోయువాఁడు 2. చిల్లర సరకుల నమ్మువాఁడు, సామాన్యవర్తకుఁడు.

వీవన వి. (√ వీఁచు) విసనకఱ్ఱ.

గీ. అనుచు వెతనొందు జనకుని యాననంబుఁ, జూచి యడలూన భాషించె సుందరాంగి, బాఁతిమై జాఁజపెట్టిన పావకంబు, వీవనం జఁబైపయి విసరినట్లు. కృ. శకుం. 3. 103.

సీ. నిద్దంపు నెత్తంపు గద్దియల్ సవరించి వలివాలి గాడ్పు వీవనలు వైచి. అచ్చ. రా. అయో. 104.

సీ. ఘనరతి శ్రమజాత ఘర్మాంబు లార్పంగ వలివకు వీవన వగుదుగాదె. భా. రా. కిష్కిం. 59.

వీవని=వీఁగని క్షీణింపని, పూర్ణమయిన.

వీవలి వి. (√ వీఁచు.) గాలి, వాయువు.

చ. విటపసమృద్ధభూజముల వీవలులన్ విరులన్ మరందలి, ట్పటలి వియత్ప్రదేశమునఁ బఱులు వారిమరాళ మండలం బెటువలె... వేం. పంచ. 2. 174.

చ. అల వగరాదిమౌళిసరసాగ్రణులెంచఁ జరించు చల్లవీ,వలి తను భృంగకోటి గొలువన్ విట నేతయవంగ సొంపుమై, నలరెడి ప్రద్మి తతుల యందవుఁదావులు సెంది యుబ్బుచుం, గులు కుఁజిగుర్చుఁ గన్నెలతకూనల మేల్వలపూని చొక్కుచున్. (చంద్రి. 1. 106.)

ద్వి. .... కువలయేక్షణలు, తావుల కొండ రెత్తావి వీవలలు, వీవవీవనలొయ్య వీవ నాచెంత. ద్వి. పరమ. 3 193. పా.

వీవలిచెలి వి. (వీవలి+చెలి.) అగ్ని, వాయుసఖుఁడు.

క. వీవలిచెలి వనిచిన ము,క్తావళితో విభుని వక్ష మలరారెన్ దా,రావిసర ప్రతిఫలన, శ్రీవిలసిత కనకధరణి భృత్తటిపోల్కన్. చంద్రి 6 41.

వీసబడి వి (వీసము+బడి) గ్రామమునందు భాగ ప్రకారము గలిగిన భూస్వాతంత్ర్యము (శ ర., వా.)

వీసమంత విశే. (వీసము+అంత) మిక్కిలి కొంచము.

పంచచామరము. ఇవీయుసీ మొగంబుసూడ కిల్లు వెల్వరించినవ్, వెస న్విసింగిపోవు సిగ్గు వీసమంత లేదు.... విప్ర. 4. 59.

ద్వి. వెదకుచు నొక్కచో వీసమంతయును, నాసక్తి లేక సాయంగేహులగుచు, భాసిల్లుచుండిరి ... (పరమ. ద్వి. 1. 42. పా.)

ఆ. కుకవికీటములకు సుకవి కావ్యములోన, నెమక వీసమంత నెరసులేదు. ప్రబోధ. 1. 30.

వీసము వి. 1. రూకలోఁ బదునారవభాగము.

గీ. గ్రహణసంక్రమణాదుల రాచేనగరఁ, గాసు వీసంబు వెడలమి గ్రాసమునకు, నాఁడిపెట్టిరి క్షేత్రంబులందుఁ గొన్ని .... మనుచ. 3 129

చ. వెలుపలవడ్డి కిచ్చినను వీసము వచ్చును నట్టు లారెనో ... శుక. 2. 579.

వ. ...మదాంధుండనై యల్పవిద్యాలబ్ధి విడువ ముడువ వేసరని వీసంబుగల రెడ్డియుంబోలె... ఆము. 7. 4.

2. ఒకదానిలోఁ బదునాఱవభాగము, మిక్కిలి తక్కువ భాగము.

వ. ... పోంక మోపున వీసాలు 2. ... కొలుచు ఖండివీసాలు (ద. శా. 935.)

సీ. మనరాజుతోడ ధీమంతు లూహామొనర్చి చెప్పిన వీసంబు తప్పకగునె. రా. వి. 2. 11

గీ. జాలతను కాంతితో సాటి పోల గోరి, పృథ్వి నతల ప్రవేశంబు పెక్కుమార్లు, చేసి యొఅపుఁ బడెఁగాని, వీసమైనఁ, బోలఁగాఁ జాలదయ్యె జాంబూనదంబు. రసి. 2. 105.

గీ. ... వీసమంతటి మాత్రంబు వెలితి ప్రష్ట. కాశీ. 6. 277.

వీసరపడు అ. క్రి (వీసర+పడు) వెలితిపడు, కొఱఁతపడు, వీసరవోవు. (శ. ర.)

వీసరపుచ్చు స. క్రి. (√ వీసరపోవు) వెలితి పడఁజేయు.

ఉ. సత్యవతీతనూభవన్నృశంసత భీష్మునిఁ గుంభజన్ము నాదిత్యకుమారు నూరక వధించితి రాజ్యమావిభూతి కౌ,ద్ధత్యము తోడుతన్ సమరధర్మము వీసరపుచ్చి వంచనా,కృత్యజమైన యీనిబిడకిల్బిష మేమిటఁ బాపికొందునో ... (జై. భా. 1. 56)

వ. వదనమదిరామోదంబునం దదీయ దుర్వాసన వీసరపుచ్చం గర్ణంబునఁ బిసపిసనసమశర మంత్రంబు చెప్పి. (ప్రబోధ. 3. 51)

వీసరపో(వో)వు అ క్రి. వెడలిపడు, తగ్గు

ఆ. ఈఁగకాలియంతయేనియు వీసర,పోవకుండ ధర్మమునను నడచి,రయ్య దొంటిరాజుల క్రోధకామ ప్ర,యుక్తదండధరణ మొప్పగాక. (భార. శాం. 2. 335.)

మ. ... పాంచాలిమానంబు వీ.సరపోకుండఁగఁ గాచినట్టి హరికిన్ సర్వంసహాభర్తకున్, గరుణావార్ధికిఁ గృష్ణమూర్తికి నమస్కారంబు గావించెదన్. శేష. 4. 70.

సీ. కోరి లీలాగేహకుడ్యభాగంబుల వ్రాయుదు రమ్మహీశ్వరునిమూర్తి, వ్రాసిక న్యాత్వగౌరవము వీసరవోవ దర్శింతు రనురాగతరళ దృష్టి. నైష. 1. 70.

వ. ... అప్పువ్వుదండ గ్రక్కునఁ గ్రమ్మఱించివిపరి కేసరంబులు వీసరవోవ, మకరందంబు చిందఁ బోరలు విఱుగం బుప్పొడి సడలం ... హర. 6. 16.

ఉ. నీ సుగుణత్వమున్ దెలుపు నేర్పును నెచ్చెలు లెల్లఁ జెప్పఁగా, వీసరవోని మోహమున వీనుల విందుగ విందు ... (సాఁరంగ. 2. 56.)

సీ. విధిమార్గ మొక్కింత వీసరవోకుండ, నర్ఘ్య పాద్యాదిక్రియాకలాప, మాచరించి ... హర. 4. 55.

వీసర(ము) వి. (వీవము + అర.) వెలితి, కొఱఁత. చూ: వీసరపోవు.

వీసె(సియు) వి. ఉన్మానవిశేషము, నలువది పలములు. (శ. ర., వా.)

వీసెలు వి. బ. భక్ష్యవిశేషము.

వ. కుడుములు దోసెలు వీసెలు రొట్టెలు .... ఆది గాఁగల భక్ష్యంబులు. హంస. 1. 105.

వు

వు అవ. 1. ఉదంతములైన నామపదముల మీఁదను గోశబ్దముమీఁదను ప్రథమైకవచనమున వచ్చు ప్రత్యయము.

ఉదా: విష్ణువు, ధేనువు, మధువు, గోవు మొ.

2. ఉదంతనామపదములమీఁది ప్రథమా బహువచనాది ప్రత్యయములకు వికల్పముగను, గోశబ్దమునకు నిత్యముగాను వచ్చు నాగమము.

ఉదా. తరు(వు)లు, మొ. గోవులు. గురు(వు)లు, బాహు(వు)లు.

3. ధాతువులపై వచ్చు మధ్యమ పురుషైక వచన ప్రత్యయము. ఇ, ఈ, ఐలమీఁద నున్నప్పుడు దీని యుత్వ మికారమగును. కొన్నియెడల ఈ ప్రత్యయము లోపింపను వచ్చును.

క. ఎదురున్నరూపు వలుకఁగఁ, దుదిఁగటకటఁబడవు నీవు ... భార. ఉద్యో. 1. 363.

సీ. భావధ్వనివ్యంగ్య సేవధిగాఁగఁ జెపితివి సత్యావధూ ప్రీణనంబు. (ఆము. 1. 13.)

క. మమ్మెఱుఁగుదెదిరి నెఱుఁగుదు .... భార. ఉద్యో. 3. 34.

క. ఆవిభు నవంతరంబ ధ,రావలయము బూని తీవు ... ఆము. 1. 33.

4. ప్రథమాంతమయిన యుష్మద్విశేషణమునకు వికల్పముగవచ్చు నంత్యాగమము.

క. బాలసఖుండవు నాకును ... భార. ఉద్యో. 1. 378.

చ. సుగుణవు పుట్టినింటికిని బొచ్చినయింటికిఁ దేజ మెక్కఁగాఁ, దగుచరితంబునన్ నడచుధన్యవు. (భార. ఉద్యో. 3. 203.)

వుపూర్షవు సం. విణ. (ఉ.) వరింప నిచ్ఛగించినవాఁడు, ఎన్నుకొనఁగోరినవాఁడు.

వూ

వూర్ణము సం. విణ. (అ. ఆ. అ.) వరింపఁబడినది, ఎన్నుకొనఁబడినది.

వృ

వృంతము సం. వి. అ. న. 1. ఆకు, పువ్వు మొదలగువాని తొడిమ. 2. జోరీకొమ్ము. 3. చూచుకము, చేను మొన.

వృంతాకము సం. వి. అ. పుం. వంగచెట్టు. న. వంగకాయ.

వృంతాకి సం. వి. ఈ. స్త్రీ. వంగచెట్టు.

వృంతిక సం. వి. అ. స్త్రీ. చిన్నకాఁడ.

వృకదంశము సం. వి. అ. పుం. కుక్క.

వృకధూపము సం. వి. అ. పుం. 1. కర్పూరతైలము. 2. అనేక వస్తువులు కలసిన పరిమళ ద్రవ్యము.

వృకధూర్తము సం. వి. అ. పుం. సృగాలము, నక్క.

వృకము 1. తోఁడేలు. 2. సివంగి. 3. నక్క, సృగాలము. 4. కాకి. 5. గుడ్లగూబ. 6. కర్పూరతైలము. 7. అనేకసుగంధద్రవ్యములు గలసిన వస్తువు. 8. అగిసెచెట్టు. 9. జఠరాగ్ని. 10. నాఁగలి.

వృకారాతి సం. వి. ఇ. పుం. కుక్క.
ఇశ్లేః వృకారి.

వృకుఁడు సం. వి. అ. పుం. 1. దోఁచుకొనువాఁడు, దొంగ. 2. క్షత్రియుఁడు. 3. వృకాసురుఁడు.

వృకోదరుఁడు సం. వి. అ. పుం. 1. బ్రహ్మ. 2. భీముఁడు, కుంతీసుతమధ్యముఁడు.

వృక్క సం. వి. ఆ. స్త్రీ. 1. హృదయము, గుండె. 2. మూత్రపిండము, మూత్రముచేరెడు కడుపులో నుండు మాంసగ్రంథి.

వృక్కము సం. వి. అ. పుం. = వృక్క.

వృక్ణము సం. విశ. (అ. ఆ. అ.) 1. ఖండింపఁబడినది, నఱకఁబడినది. 2. చీల్పఁబడినది. 3. పగులఁగొట్టఁబడినది.

వృక్తము సం. విశ. (అ. ఆ. అ.) 1. శుభ్రముచేయఁబడినది. 2. పఱవఁబడినది, వ్యాపింపఁజేయఁబడినది.

వృక్షకము సం. వి. అ. పుం. 1. చిన్నచెట్టు, మొక్క. 2. చెట్టు, వృక్షము. 3. కుటజము, కొడిసెచెట్టు.

వృక్షకుక్కుటము సం. వి. అ. పుం. అడవికోడి.

వృక్షచరము సం. వి. అ. పుం. శాఖామృగము, క్రోఁతి.

వృక్షచ్ఛాయ సం. వి. ఆ. స్త్రీ. చెట్టునీడ.

వృక్షచ్ఛాయము సం. వి. అ. న. పెక్కుచెట్ల నీడ, దట్టమైన నీడ.

వృక్షధూపము సం. వి. అ. పుం. 1. కర్పూరతైలము. 2. దేవదారువృక్షము.

వృక్షనాథము సం. వి. అ. పుం. రావిచెట్టు.

వృక్షభిదము సం. వి. ద్. స్త్రీ. గొడ్డలి.

వృక్షభేది సం. వి. న్. పుం. 1. గండ్రగొడ్డలి. 2. ఉలి.

వృక్షమర్కటిక సం. వి. ఆ. స్త్రీ. ఉడుత.

వృక్షము సం. వి. అ. పుం. చెట్టు.

వృక్షరుహ సం. వి. ఆ. స్త్రీ. 1. బదనిక. 2. లతావిశేషము.

వృక్షవాటి సం. వి. ఈ. స్త్రీ. ఉపవనము, చెట్లతోఁపు.

వృక్షవాటిక సం. వి. ఆ. స్త్రీ. = వృక్షవాటి.

వృక్షశాయిక సం. వి. ఆ. స్త్రీ. ఉడుత.

21

వృక్షాంఘ్రి సం. వి. ఇ. పుం. వృక్షమూలము, చెట్టువేరు.

వృక్షాదనము సం. వి. అ. పుం. 1. వడ్రంగి, యులి, విదారణము. 2. గండ్రగొడ్డలి. 3. రావిచెట్టు. 4. ప్రియాలవృక్షము.

వృక్షాదని సం. వి. ఈ. స్త్రీ. బదనిక.

వృక్షామ్లము సం. వి. అ. పుం. 1. మారేడుచెట్టు. న. చింతపండు.

వృక్షాశ్రయి సం. వి. న్. పుం. 1. ఒకజాతి చిన్న గుడ్లగూబ. 2. పక్షి.

వృక్షోత్పలము సం. వి. అ. పుం. కర్ణికారము, కొండగోఁగుచెట్టు.

వృజనము సం. విశ. (అ. ఆ. అ.) 1. కుటిలము, వంకరయైనది. 2. నశ్వరము, నశించు స్వభావము గలది.
వి. అ. పుం. 1. వెంట్రుక. 2. ఉంగరములవలెఁ జుట్టుకొనిన జుట్టు, అరాత కేశము.
న. 1. పాపము. 2. దుఃఖము. 3. ఆకాశము. 4. కంచెవేయఁబడిన పొలము. 5. బలము. 6. యుద్ధము, పోరు.

వృజినము సం. విశ. (అ. ఆ. అ.) 1. వంకరయైనది, వక్రము 2 దుష్టము, చెడ్డది, పాపముగలది.
వి అ పుం. 1. వెంట్రుక, ఉంగరమువలెజుట్టుకొనిన జుట్టు.
పుం, న. బాధ.
న. 1. పాపము. 2. ఎఱ్ఱనితోలు.

వృజినుఁడు సం. వి. అ. పుం. దుర్మార్గుఁడు, దుష్టుఁడు.

వృతము సం. విశ. (అ. ఆ. అ) 1. వరింపఁబడినది, ఎన్నుకొనఁబడినది. 2. ఆచ్ఛాదింపఁబడినది, కప్పఁబడినది. 3. దాఁచఁబడినది. 4. ఆవరింపఁబడినది, ఆవరణచేయఁబడినది. 5. అంగీకరింపబడినది, ఒప్పుకొనఁబడినది. 6. అద్దెకుఁ దీసికొనఁబడినది. 7. చెఱుపఁబడినది. 8. సేవింపఁబడినది. 9. మార్పుగలుగఁజేయఁబడినది. 10. వలయాకారము గలది, వర్తులము.

వృతి సం. వి. ఇ. స్త్రీ. 1. వరించుట, ఎన్నుకొనుట. 2. దాఁచుట, కప్పుట. 3. అడుగుట, వేఁడికొనుట. 4. ప్రార్థన. 5. ఆవరించుట, చుట్టువాఱుట. 6. ఆవరణము, కంచె, ప్రాకారము.

వృతింకరము సం. విణ. (అ. ఈ. అ.) ఆవరించునది, చుట్టువాఱునది.

వి. అ. పుం. వికంకతము, కానరేను. (వృ. వి.)

వృత్తకర్కటి సం. వి. ఈ. స్త్రీ. కర్బూజ. (వృ. వి.)

వృత్తగంధి సం. వి. ఇ. న. (వృత్తముయొక్క లేశముగలది.) ఒక విధమగు గద్యము.

శ్లో. భవత్యుత్కలికా ప్రాయం సమాసాఢ్యం దృఢాక్షరం, వృత్తైకదేశసంబంధాత్ వృత్త గంధి పునః స్మృతమ్. (వాచ.)

వృత్తచూడుఁడు సం. విణ. (అ. ఆ. అ.) కేశఖండన సంస్కారము జరిగినవాఁడు. (ఇట్లే : వృత్తచౌలుఁడు.)

వృత్తతండులము సం. వి. అ. పుం. యావనాళము, జొన్న. (వృ. వి.)

వృత్తపుష్పము సం. వి. అ. పుం. 1. వానీరము, ప్రబ్బలిచెట్టు. 2. శిరీషవృక్షము, దిరిసెన చెట్టు. 3. కదంబచెట్టు, కడిమిచెట్టు. 4. కుబ్జకము, గులాబి చెట్టు. 5. ముద్గరము, పుష్పవృక్ష విశేషము.

వృత్తఫలము సం. వి. అ. పుం. 1. రేఁగుచెట్టు. 2. దాడిమ వృక్షము.

న. మిరియము.

వృత్తబీజము సం. వి. అ. పుం. 1. కంది. (వృ. వి.) 2. బెండ. (వృ. వి.)

వృత్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఉన్నది, స్థితము. 2. సంభవించినది, తటస్థమైనది. 3. ముగిసినది, సమాప్తమైనది. 4. చేయఁబడినది, ఆచరింపఁబడినది. 5. కడచినది, అతీతము (కాలము). 6. గుండ్రమైనది, వలయాకారమైనది. 7. చేనిపోయినది. 8. దృఢమైనది. 9. పఠింపఁబడినది, చదువఁబడినది. 13. పుట్టినది, ఉద్భవించినది. 11. ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధికెక్కినది. 12. ఆవరింపఁబడినది, కప్పఁబడినది. 13. వెనుకకు దిరిగినది, మరలినది.

వి. అ. పుం. తాఁబేలు

న. 1. సంగతి, వృత్తాంతము. 2. చరిత్రము. 3. వర్తమానము. 4. జీవనపద్ధతి. 5. ప్రవర్తనము, నడవడి (సద్వృత్తము, దుర్వృత్తము.) 6. పూర్వాచారము. 7. వలయము. 8. పద్యభేదము.

వృత్తాంతము సం. వి. అ. పుం. 1. సంగతి, జరిగిన పని, 2. వర్తమానము. 3. చరిత్రము, కథ. 4. విషయము, ప్రసంగము. 5. విధము, రకము. 6. పద్ధతి, ప్రకారము. 7. అవసరము, తఱి. 8. స్థితి, అవస్థ. 9. మొత్తము, వెరసి, సముదాయము. 10. విశ్రాంతి, తెరపి. 11. ఏకాంత స్థితి. 12. గుణము, స్వభావము.

వృత్తానుపూర్వము సం. విణ. (అ. ఆ. అ.) ఆఁదోళగాను గుండ్రముగా నున్నది.

వృత్తానువర్తి సం. విణ. (న్. నీ. న్.) విధేయుఁడు, చెప్పినట్లు చేయువాఁడు.

వృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ఉనికి, ఉండుట. 2. నివసించుట. 3. బ్రదుకు, జీవనము. 4. అవస్థ, స్థితి. 5. వ్యాపారము, పని. 6. పద్ధతి. 7. స్వభావము, నైజము. 8. వ్యాపారము, ఉద్యోగము, జీవన పద్ధతి. 9. జీవిక. 10. వేతనము, కూలి. 11. (వేదాంత) అంతఃకరణ పరిణామము. 12. సత్ప్రవర్తనము, మంచి నడవడి, ప్రవర్తనము, నడవడి. 13. వ్యాఖ్య, టిప్పణి. 14. చుట్టుతిరుగుట. 15. పరిధి, వర్తులము యొక్క కైవారము. 16. (వ్యాక) సమాసాది. (కృత్తు, తద్ధితము, సమాసము, ఏకశేషము, సనాద్యంతధాతువు అని పంచవిధములు.) 17. శబ్దశక్తి (అభిధ, లక్షణ, వ్యంజన అని త్రివిధము.) 18. కావ్యరచనా విశేషము, కైశిక్యాది. (కైశికి, ఆరభటి, భారతి, సాత్వతి అని చతుర్విధము) 19. వంశపారంపర్యమున వచ్చు మాన్యము. 20. ఆలోచన, అభిప్రాయము.

వృత్తికర్షితుఁడు సం. విణ. (అ. ఆ. అ.) జీవిక (జీవనాధారము) లేక బాధపడెడివాఁడు.

వృత్తిచ్ఛేదము సం. వి. అ. పుం. జీవిక చెడఁగొట్టుట, జీవనాధారము పోఁగొట్టుట.

వృత్తిస్థము సం. వి. అ. పుం. తొండ, ఊసరవిల్లి.

వృత్తిస్థుఁడు సం. విణ. (అ. ఆ. అ.) 1. వృత్తిలో నున్నవాఁడు, మంచిస్థితి యందున్న వాఁడు. 2. మంచి నడవడిగలవాఁడు.

వృత్తౌజ(స, స్క)ము సం. విశే. స్. 1. బలము గలది. 2. బీజశక్తి నశింపనిది.

వృత్త్యనుప్రాసము సం. వి. అ. పుం. ఒక విధమైన శబ్దాలంకారము. (ఒకటి గాని, రెండు గాని మూఁడుగాని వర్ణములు పద్యమున మరల మరల వచ్చినచో వృత్త్యనుప్రాసము.)

ఉ. చొక్కపుటుక్కు ద్రిక్కులసి స్రుక్కక పెక్కున నక్కజంపుట, స్నెక్కక ... కావ్యా. 6. 16.

వృత్త్యుపాయము సం. వి అ. పుం. జీవనోపాయము, జీవనాధారము.

వృత్రము సం. వి. అ. పుం. 1. మేఘము. 2. చీకటి, 3. ధ్వని. 4. చక్రము. 5. పర్వత విశేషము. (మే. ని.)

వృత్రశత్రువు సం. వి. ఉ. పుం. ఇంద్రుఁడు.

వృత్రద్వి(ట్టు)షుఁడు సం. వి. ష్. పుం. ఇంద్రుఁడు, వృత్రశత్రువు.

వృత్రహుఁడు సం. వి. న్. పుం. 1. వృత్రాసురునిఁ జంపినవాఁడు, ఇంద్రుఁడు.

వృత్రుఁడు సం. వి. అ. పుం. 1. ఇంద్రునిచేఁ జంపఁబడిన యొక రాక్షసుఁడు. 2. శత్రువు.

వృథపుచ్చు స. క్రి. (√వృథపోవు.) వ్యర్థపఱుచు, నిరాశ చెందించు.

క. ఇచ్చునది ధనము పాత్రున, కచ్చుగ నోరు వేఁడ కుండునది యభిముఖులై, వచ్చిన యాశార్థుల వృథ,పుచ్చక చేయునది సర్వభూతప్రీతిన్.(భార. ఆది. 3. 304.)

సీ. అంగదనర్థించినట్టి యభ్యాగతు వృథపుచ్చ కొకజాడఁ బ్రీతిఁదనిపి. విజ్ఞా. ప్రా కాం. 140.

వృథపోవు అ. క్రి. (వృథ+పోవు) వ్యర్థమగు.

ఆ. వినుఁడు పడుచులార వృథపోదు నామాట ... వరాహ. 11. 80.

వృథా సం. అవ్య. (దీనికి తెనుఁగువ హ్రస్వాంత రూపము గానవచ్చుచున్నది. చూ: వృథపుచ్చు, వృథపోవు.) 1. వ్యర్థముగా, నిష్ప్రయోజనముగా. నిరుపయోగముగా. 2. అనావశ్యకముగా. 3. తప్పుగా, అనర్హముగా.

(ఇది విశేషణార్థమందును బ్రయుక్తమగును.)

ద్వి. బలియులై తమదృష్టిఁబడువారినెల్ల, జలజసంభవ వృథా చంపుచున్నారు. రం. రా. బాల. 40. పా. 1. పం.

చ. తరుణుల కౌఁగిట న్ననుచు తమ్ము వృథావిరులెత్తిచేసె మో,పరులుగఁ జైత్రుఁడంచు. ఆము. 5. 126.

శా. ఏలాచేసితి దుష్ప్రతిజ్ఞ యిఁకఁ జండీశాన కోదండ మీ, బాలుం డెక్కిడఁజాలకుండిన వృథా పంపింపఁగా నేర్తునే,... దశా. 7. 195.

వృథాకథ సం. వి. అ. స్త్రీ. వ్యర్థసంభాషణము.

వృథాట్య సం. వి. ఆ. స్త్రీ. వ్యర్థముగాఁ దిరుగుట.

వృథామతి సం. విశే. (ఇ.) మూఢబుద్ధి గలవాఁడు.

వృథామాంసము సం. వి. అ. న. దేవతోద్దేశముగాని పితృదేవతోద్దేశముగాని లేకయే చంపఁబడినజంతువు యొక్క మాంసము.

వృద్ధ సం. వి. ఆ. స్త్రీ. 1. ముసలిది, వృద్ధురాలు. 2. వంశస్థురాలు, వంశములోనిది.

వృద్ధకాకము సం. వి. అ. పుం. మాలకాకి, కాకోలము.

వృద్ధదారువు సం. వి. ఉ. న. సముద్రపాల. (వృ. వి.)

వృద్ధనాభి సం. విశే. (ఇ). తుందిలుఁడు, పెద్ద బొజ్జవాఁడు.

వృద్ధము సం. విశే. (అ ఆ. అ.) 1. పెరిఁగినది, వృద్ధి పొందినది, పూర్తిగాఁ బెరిఁగినది. 2. గొప్పది, విరివియైనది. 3. రాశియైనది, ప్రోగయినది.

వి. అ. న. 1. సాంబ్రాణి. 2. (వ్యాక) మొదటి యచ్చు వృద్ధిసంజ్ఞ గల పదము,

(ఆ, ఐ, ఔ ఇవి వృద్ధిసంజ్ఞ గలవి.)

వృద్ధరాజము సం. వి. అ పుం. ఒకజాతి గోఁగు. (వృ. వి.)

వృద్ధవాహనము సం. వి. అ. పుం. మామిడిచెట్టు.

వృద్ధశ్ర వ(వసు)ఁడు సం. వి. స్. పుం. ఇంద్రుఁడు.

వృద్ధసూత్రకము సం. వి. అ. న. ఇంద్రతూలకము, గాలిలో నెగిరెడి దూదితోఁగూడిన ఒకజాతి విత్తు.

వృద్ధాంగులి సం. వి. ఇ. స్త్రీ. 1. బొటనవ్రేలు. 2. పెద్దవ్రేలు.

వృద్ధాచారము సం. వి. అ. పుం. పూర్వాచారము, చిరకాలమునుండి నిలిచియున్న యాచారము.

వృద్ధి సం. వి. ఇ. స్త్రీ. 1. పెరుఁగుట, అధికమగుట (తపోవృద్ధి, జ్ఞానవృద్ధి మొ.) 2. హెచ్చుగుట (చంద్రకళలయొక్క వృద్ధి) 3. ఐశ్వర్యము (అభివృద్ధి, సమృద్ధి.) 4. జయము, మంచిస్థితి. 5. ధనము, సొత్తు

వృద్ధిజీవిక సం. వి. ఆ. స్త్రీ. వడ్డివలన జీవించుట.

వృద్ధిపత్త్రము సం. వి. అ. న. శస్త్రచికిత్సకుపయోగించు రెండువైపులను వాఁడిగల యొకవిధమగు కత్తి.

వృద్ధిమంతము సం. విశే. (త్. మతీ. త్.) 1. వృద్ధిగలది, పెరిఁగినది. 2. ధనవంతము, ఐశ్వర్యముగలది. 3. అభివృద్ధిలోనున్నది.

వృద్ధిశ్రాద్ధము సం. వి. అ. న. పుత్రజననము మొదలగు శుభసమయములయందుఁ పితృదేవతల నుద్దేశించి చేయఁబడు శ్రాద్ధము, నాందీశ్రాద్ధము.

వృద్ధు=వృద్ధుఁడు సం. విశే. (అ. ఆ. అ.) వృద్ధుడు, ముసలివాఁడు, జ్ఞానవృద్ధుఁడు, వయోవృద్ధుఁడు.

క. వృద్ధని జాత్యంధుండని, బుద్ధివిహీనుఁడని
నిన్నుఁ బుత్రుఁడు బలద,ర్పోద్ధతుఁడై మెచ్చఁ
డసం,బద్ధంబులె కాని వినఁడు పలికిన పలుకుల్.
(భార. అర. 1. 388.)

సీ. ఈతని వృద్ధని యెఱిఁగి పూజించితే వసుదేవుఁ
డుండంగ వసుమతీశ. భార. సభా. 2. 11.

ఆ. వృద్ధు వచ్చునపుడు వినుబాలు ప్రాణంబులెగ
యఁజూచు ... (భార. అను. 4. 101,)

వృద్ధు(ఁడు) సం. విశే. (అ. ఆ. అ.) 1. పూర్తిగాఁ బెరిఁగినవాఁడు. 2. వయసుచేఁ బెద్దవాఁడు, జ్యేష్ఠుఁడు. 3. (సమాసాంతమున) పెద్దయైనవాఁడు, (వయోవృద్ధుఁడు, జ్ఞానవృద్ధుఁడు, ఆగమవృద్ధుఁడు, ధర్మవృద్ధుఁడు మొ.) 4. బుద్ధిమంతుఁడు, చదువరి, విద్యావంతుఁడు.

వి. ఆ. పుం. ముసలివాఁడు. 2. గౌరవముగలవాఁడు. 3. జ్ఞాని, సంజ్ఞాని. 4. వంశస్థుఁడు, వంశములోనివాఁడు.

వృద్ధోక్షము సం. వి. అ. పుం. ముసలియెద్దు.

వృద్ధ్యాజీవి సం. వి. న్. పుం. వృద్ధ్యాజీవుఁడు.

వృద్ధ్యాజీవుఁడు సం. వి. అ. పుం. వడ్డీవలన బ్రదుకు మనుష్యుఁడు, వార్ధుషికుఁడు.

వృధసానుఁడు సం. వి. అ. పుం. మనుష్యుఁడు. (సి. కౌ.)

వృధసానువు సం. వి. ఉ. పుం. 1. మనుష్యుఁడు. 2. ఆకు, పత్రము. 3. పని, కార్యము.

వృశము సం. వి. అ. పుం. 1. ఎలుక. 2. వాసకము, అడ్డరసము. (వ్య. వి.)

న. అల్లము.

వృశ్చికము సం. వి. అ. పుం. 1. తేలు. 2. (జ్యోతి) రాశిచక్రమున వృశ్చికరాశి, వృశ్చికలగ్నము. 3. ఎంద్రకాయ, పీఁత. 4. శతపది, జెఱ్ఱి. 5. ఒకజాతి పేఁడపురుగు. 6. గొంగళి పురుగు. 7. వృశ్చికమాసము. (సూర్యుఁడు వృశ్చిక రాశియందుండెడి మాసము.) 8. గలిజేరు. (వ్య. వి.) 9. బ్రమంగచెట్టు.

వృషణకచ్ఛువు సం. వి. ఉ. స్త్రీ. అండ కోశము మీఁదఁ బుట్టిన వ్రణము.

వృషణము సం. విశే. (అ. ఆ. అ.) 1. నీరు చిలుకరించునది, నీరు చల్లునది, బలము గలిగించునది. 2. బలాఢ్యమైనది, దృఢమైనది. 3. వీర్యాన్వితము, పరాక్రమవంతము.

వి. అ. పుం. అండకోశము.

వృషణశ్వము సం. విశే. (అ. ఆ. అ.) సామర్థ్యము కలది, శక్తిమంతము.

వి. అ. పుం. ఇంద్రుని యశ్వము.

వృషదంశ(క)ము సం. వి. అ. పుం. పిల్లి, మార్జాలము.

వృషధ్వజుఁడు సం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. గణపతి. 3. ధార్మికుఁడు, పుణ్యపురుషుఁడు.

వృషనాశనుఁడు సం. వి. అ. పుం. శ్రీకృష్ణుఁడు. (వృషభరూపమును ధరించిన 'అరిష్టుఁ'డను రాక్షసుని నశింపఁజేసిన వాఁడు.) (ఇట్లే : వృషాంతకుఁడు మొ.)

వృషపతి సం. వి. ఇ. పుం. 1. శివుఁడు. 2. ఆఁబోతు, స్వేచ్ఛగాఁ దిరుగవిడువఁబడిన యెద్దు.

వృషపర్వుఁడు సం. వి. న్. పుం. 1. శివుఁడు. 2. ఒకానొక రాక్షసుఁడు. (ఈతని కూఁతురగు శర్మిష్ఠను యయాతి పెండ్లాడెను.)

వృషభధ్వజుఁడు సం. వి. అ. పుం. = శివుఁడు.

వృషభము సం. వి. అ. పుం. 1. ఎద్దు. 2. మగజంతువు. (ఆ. ని.) 3. జ్యోతి) వృషభరాశి. (రాశిచక్రములో రెండవది.) 4. ఋషభ మనెడు మూలిక. 5. కర్ణరంధ్రము. 6. ఏనుఁగు చెవి. (ఆ. ని)

విశే. అ. పుం. శ్రేష్ఠము. (ఈ యర్థమున సమాసోత్తరపదముగానే యుండును.)

వృషభాస సం. వి. ఆ. స్త్రీ. అమరావతి, స్వర్గరాజధాని.

వృషభి నం. వి. ఈ. స్త్రీ. 1. విధవ, వితంతువు, 2. దూలగొండి. (వృ. వి.) కండూర. (వృ. వి.)

వృషము నం. వి. అ. పుం. 1. వృషభము. 2. (జ్యోతి) వృషభరాశి. 3. ఎలుక. 4. ధర్మము 5. నీతి, న్యాయము. 6. ఋషభమను మూలిక. 7. అడ్డ సరము. (వృ. వి.) 8. ముఖ్యమైన పాచిక. 9. సారె.

న. నెమిలి పింఛము.

విశే. అ. పుం. (సమాసాంతమున) శ్రేష్ఠము.

నం. వి. న్. పుం. 1. వృషభము. 2. (జ్యోతి) వృషభరాశి. 3. బుడ్డకొట్టని గుఱ్ఱము, గుఱ్ఱము. 4. బాధ, దుఃఖము.

విశే. న్. పుం. (సమాసాంతమున) శ్రేష్ఠము,

వృషయము నం. వి. అ. పుం. 1. నివాసము, గృహము. 2. రక్షకస్థానము, శరణ్యము.

వృషలము నం. వి. అ. పుం. 1. గుఱ్ఱము. 2. వెల్లుల్లి. (వృ. వి.)

వృషలి నం. వి. ఈ. స్త్రీ. 1. పెండ్లి కాకుండఁగనే రజస్వలయైన కన్నె. 2. ఋతుమతి, ముట్టుది. 3. గొడ్రాలు, వంధ్య, 4. ప్రాణము లేకుండఁ బుట్టిన శిశువును గన్నతల్లి, మృత ప్రసువు. 5. శూద్ర స్త్రీ, శూద్రుని భార్య.

వృషలీపతి నం. వి. ఇ. పుం. శూద్ర స్త్రీ యొక్క మగఁడు.

వృషలీసేవనము నం. వి. అ. న. శూద్రస్త్రీని రతి యందుఁ గొందుట.

వృషలుఁడు నం. వి. అ. పుం. 1 శూద్రుఁడు. 2. పాపాత్ముఁడు, అధార్మికుఁడు. 3. నటుఁడు. 4. జాతి బహిష్కృతుఁడు, వెలివేయఁబడినవాఁడు. 5. చంద్రగుప్తుఁడు అను నొక రాజు. (ఇది చాణక్యునిచే వాఁడబడెడి పేరు.) 6. తనకు విధింపఁబడిన కర్మము విడుచుటచేత వర్ణభ్రష్టుఁడైన బ్రహ్మ క్షత్రియ వైశ్యులలో నొకఁడు. (ఆ. ని.)

వృషలోచనము నం. వి. అ. పుం. ఎలుక, మూషికము.

వృషవాహనుఁడు నం. వి. అ. పుం. శివుఁడు.

వృషస్కంధుఁడు నం. విశే. (అ. ఆ. అ.) ఎద్దుమూపు రమువంటి మూఁపులు గలవాఁడు, బలసిన మూఁపులు గలవాఁడు.

వృషస్యంతి నం. వి. ఈ. స్త్రీ. 1. కాముకి, మైథునేచ్ఛగలస్త్రీ. 2. ఎదావు, ఆఁబోతును జేర సమయమైన యావు. 3. కపికచ్ఛువు, దూలగొండి. (వృ. వి.)

వృషాంకము నం. వి. అ. పుం. నల్లజీడి చెట్టు.

వృషాంకుఁడు నం. వి. అ. పుం. 1. శివుఁడు. 2. ధర్మనిష్ఠగల పురుషుఁడు, పుణ్యాత్ముఁడు. 3. నపుంసకుఁడు.

వృషాకపాయి నం. వి. ఈ. స్త్రీ. 1. లక్ష్మి. 2. గౌరి. 3. శచి. 4. అగ్నిభార్యయగు స్వాహాదేవి. సూర్యుని భార్యయగు ఉష. 6. ఇంద్రునితల్లి. 7. శతావరి (వృ. వి.), పిల్లి తేగలు (వృ. వి.) జీవంతి (వృ. వి.), తిప్పతీఁగ. (వృ. వి.)

వృషాకపి నం. వి. ఇ. పుం. 1. శివుఁడు. 2. విష్ణువు 3. ఇంద్రుఁడు. 4. అగ్ని. 5. సూర్యుఁడు.

వృషాహారము నం. వి. అ. పుం. వృషదంశకము, పిల్లి.

వృషి నం. వి. న్. పుం. నెమిలి, మయూరము.

ఈ. స్త్రీ. బృసి, యతులు కూర్చుండెడి కుశాసనము.

వృషుఁడు నం. వి. అ. పుం. 1. మన్మథుఁడు. 2. కామశాస్త్రమందుఁ జెప్పఁబడిన నాలుగు జాతుల పురుషులలో నొకఁడు. 3. శత్రువు. 4. కర్ణుఁడు. 5. విష్ణువు.

విశే. (అ. ఆ. అ.) 1. బలాఢ్యుఁడు, బలముగలవాఁడు. 2. క్రీడాశీలుఁడు, ఆటలాడు స్వభావము గలవాఁడు.

వి. న్. పుం. 1. ఇంద్రుఁడు. 2. కర్ణుఁడు. 3. అగ్నిదేవుఁడు.

వృషోత్సర్గము నం. వి. అ. పుం. ఆఁబోతు నచ్చుపోసి స్వేచ్ఛగాఁదిరుగ విడుచుట.

వృషోత్సర్జనము నం. వి. అ. న. = వృషోత్సర్గము.

వృష్టము నం. విశే. (అ. ఆ. అ.) 1. వర్షించినది. 2. వర్షించుచున్నది.

వృష్టి నం వి. ఈ. స్త్రీ. వర్షము, వాన.

వృష్టిజీవనము నం. విశే. (అ. ఆ అ.) వర్షాధారమైన పంటలు గలది, దేవ మాతృకము. (దేశము.)

వి. అ. పుం. చాతకపక్షి.

వృష్టిభువు నం. వి. ఊ. పుం. కప్ప, వర్షాభువు, భేకము.

వృష్ణిమంతము సం. విశ. (త్. మతీ త్.) వర్షములు గలది.

వి. త్. పుం. మేఘము.

వృష్ణి సం. విశ. (ఇ) 1. మతాంతరము నవలంబించిన వాఁడు 2. కోపము గలవాఁడు, తీక్ష్ణ స్వభావము గలవాఁడు.

వి.న్.పుం. 1.మేఘము.2. పొట్టేలు, 3. కిరణము.4. 4.వృషభము. 5.కృష్ణునివంశమునఁ బ్రాచీన పురుషుఁడు, ఒక యాదవుఁడు. 6 కృష్ణుఁడు. 7. ఇంద్రుఁడు. 8. అగ్ని 9. వాయువు, గాలి. 10. పావంఁడుఁడు.

వృష్ణిగర్భుఁడు సం. వి. అ. పుం. కృష్ణుఁడు.

వృష్య సం. వి. అ. స్త్రీ. 1. ఉసిరిక. (వృ. వి) 2. శతావరి, పిల్లితేగలు. (వృ. వి.) 3. ఋషభమనెడి యోషధి.

వృష్యము సం. విశ. (అ ఆ. అ.) 1. కురియఁదగినది. 2. వీర్యవృద్ధిని గలిగించునది. (ఔషధము.)

వి. అ. పుం. మాషము, మినుము,

న. వాజీకరణము, కామోద్దీపనము చేయుట.

వె

వెంగడము విశ. వ్యత్యస్తము, తాఱుమాఱయినది.

క. అంగజహరుని ప్రసాదమువం గలుగుచు వచ్చె మతుఁడు నాఁడాదిగ మా, వంగడమున నది యిప్పుడు, వెంగడమై కూఁతు రుద్భవించె న్నాకున్. (విజ. వి. 2. 8.)

వెంగలి = వెకలి విశ. (క. బెంగళి.) 1. మూర్ఖుఁడు, అవివేకి.

క. గంగాతనయుఁడు దెగినను, సంగరమున కుత్సహింపఁజనునే తమకున్, వెంగలు లని యప్పుడు దెలి,యంగా వెలిఁగితి సుయోధనాదుల గృష్ణా. (భార. శల్య. 1. 351.)

చ. ... కుంభజుఁడు బాలుని నొక్కరుఁ జంచలాత్ము వెం,గలిఁ గడుఁబెద్దజేయుచుఁ బొగడ్తకుఁ జొచ్చె నితండు నొంపగాఁ,దలఁపఁడు వీనిఁ బార్థునకుఁ దాఁగుడుఁగూర్చుట యెంత ద్రుళ్ళివన్. (భార. ద్రో. 2. 45.)

రగడ. వెంగలిదతునిఁ గూడినకతమున విజ్ఞానము చెడి పశులమైతిమి. (వరాహ. 5. 122.)

2. వెట్టివాఁడు, అమాయకుఁడు.

ద్వి. కటకటా యిట్టి వెంగలిరాజు గలఁడె, మటుమాయతపసియే మరులుకొలిపినను... అమ్మెదఁ గడమకై యాలిఁ గొం డనెడు. ద్వి. హరిశ్చ. ఉ. 409.

గీ. మగువఁ గోల్పోయి కడు నిడుమలఁ గలంగు, నలఁతిదొరఁ గొల్వఁ గడఁగు వెంగలుఁగలరె. అచ్చ. రా. సుం. 154.

3. మూఢుఁడు, జడుఁడు.

క. ... లింగాకృతిశివుఁ గొలువని, వెంగలిమానవులకంటె వెడఁగులు గలరే. శివసా. 254.

క. నింగియు నేలయుఁ దానై, పొంగిన హాలాహలంబుఁ బోరిమార్చి శహన్, వెంగలుల మమ్ముఁ గావుము, గంగారంగత్తరంగకలితజటాంగా. వీర. 3. 231.

ద్వి. పొంగి చిచ్చుటుకంగఁబోవుచుఁ జీర,కొంగోనరించు పెన్వెంగలి యట్లు. బస. పు. 3. 97. పా. 1140. పం.

4. వ్యర్థము, యుక్తిలేనిది.

సీ. ఎవ్వరితోనైన నెలుఁగెత్తి యొక్కింత పనిలేని వెంగలి పలుకు వలుకు. భార. విరా. 2. 250.

వెంగలితనము వి. (వెంగలి + తనము.) 1. అవివేకము, మూర్ఖత.

క. కొం గేటికి విడువుము మును, ముంగలి వెడలంగ వెలుతు ముగ్ధుఁడ నీ కీ,వెంగలితనమెట్లొదవె న,నంగ వికృతినూప నర్మమా నాయెదురన్. (భోజరా. 4. 228.)

2. వెట్టితనము.

సీ. వెర విట్టి తెఱఁ గిది వెంగలితన మని యెల్ల వాఁడును దనయెఱిఁగినట్టి, తెఱఁగున నిజకార్య దృష్టియ కయికొను ... భార. సౌప్తి. 1. 45.

వెంగలివిత్తు విశ. మూర్ఖాగ్రేసరుఁడు, వెట్టి.

క. వెంగలివిత్తయి తిరుగుచుఁ, గంగారై చెడకముక్తిఁ గాంక్షించు నతం, డంగనలతోడ విడువని, సంగడములు వదలవలయు జలజాతముఖీ. భాగ. 9. 583.

వ. అవ్వెంగలివిత్తు లఱచు పీఱిఁడి యఱపులకు వంకలొ త్తి మాఱు సెప్పుటయు నొప్పక. భార. ఉద్యో. 3. 235.

వెంగలివిత్తులు = వెట్టికాయలు.

వెంగలీఁడు వి. (వెంగలి + ఈఁడు, స్వార్థమున) వెంగలి, అమాయకుఁడు.

గీ. అబ్ధిసంభవ యితఁడువో హాలహలపు, విషము పుక్కిటఁ దాల్చిన వెంగలీఁడు, కాశీ. 5. 116.

వెంగెమాడు స. క్రి. (√ వెంగెము.) = వెంగెములాడు, వ్యంగ్యార్థము వచ్చునట్టు మాటలాడు, పరిహాసముచేయు.

చ. తరుణికి వెంగెమాడవలెఁ దప్పక కాంతునిఁ గన్నచోటులన్, విరసముగాదు చిత్తభవవిభ్రమ మంత్రము దీనికై వినుం, బరుసములాడితిం బదరిపట్టకు మెగ్గులు వేంకటేశ్వరా. తాళ్ళపాక వారి శృంగారవృత్తశతకము. 101.

వెంగెము వి. (సం. వ్యంగ్యమ్.) వ్యంజనచేతఁ దెలియఁదగిన యర్థము, ధ్వన్యర్థము.

సీ. మచ్చరించినవాఁడు మంచిమాటాడిన వెంగమై తోఁచును వెగటుపోవ, ... (నీతి. 76.)

వెంగెములాడు స. క్రి. (√ వెంగెము.) = వెంగెమాడు, వ్యంగ్యార్థము వచ్చునట్లు మాటలాడు, ఎగతాళిచేయు.

ద్వి. వెలఁది వెన్నెలసోగ వెంగెంబులాడఁ, దులకించు బొమ్మంచుదుప్పటి గప్పి. ద్వి. పరమ. 4. 315. పా.

వెంచ వి. (క. వెంచ = సరస్సు.) మడుగు, హ్రదము.

చ. ఎలమిన పూరిమేసి సెలయేఱులనీరులు ద్రాగి మేలివెంచల నెలమావిజొంపముల చల్లనినీడల నిల్చి ... (కు. సం. 6. 707.)

చ. ... ముందటిగిరిపొంత గొంత యెడదవ్వుల రేగడవెంచలోపలన్.

ఆ. నాల్గుకాళ్ళు రొంపి నాఁటిన ... ధేనువుఁ. బొడఁగని ... (ద్వా. 10. 38., 39.)

వెంజామర మి. వి. (త. వెణ్ణామర—వెల్ల + చామర.) తెల్లనిచామరము, వింజామరము. వీరశ్రీభీమేశ్వర మహాదేవరకు ఉత్తరాయన సంక్రంతి నిమిత్తమున నిచ్చినక(ం)నకదణ్డముల వెంజామర 1ట్టి ... ద. శా. 4. 1252.

... పహిణ్డినీరు వఱడినకొ(ము)లవెంజామరలు 2 .... ద. శా. 4. 1190.

... పహిండికాయలతోడి వెంజామరలు 2 ... ద.శా. 4. 975.

వెంట వి. 1. కార్యము, పని.

చ. వరుఁడొకవెంట నెన్నఁడు ప్రవాసగతుండగు నాఁటగోలె న,ప్పురుషుఁడు వచ్చునంతకును ... (భార. అను. 4. 359.)

ఉ. ఈతని చందముం దెలుప నిట్టిది యక్కటవైరులుగ్రులై, నాతలపై సభన్మచరణం బిడిపోయిరి గాక యల్పమే, యీతెఱఁగేమి సేయుదును దీర్ఘబలంబున నీనికారమున్, వే తొలఁగింతుఁ ద్రోవఁ గను వెంటకుఁ జూడుఁడు మీ రుపాయమున్. హరి. ఉ. 8. 16.

గీ. నయము కెడ యీక యెల్ల వెంటలను దెలుచు, మాట పరుసదనంబు కుమారచంద్ర. పి. శకుం. 4. 167.

2. విషయము.

చ. ఒకరునిచేతి ప్రోవును దదున్నతిప్రాపునుగాంచి యెల్ల వెం,టకును గొఱంతలేక పొగడందగు సంపద నొంది ... భార. ఉద్యో. 2. 77.

ద్వి. నీవు రాజ్యముసేయ నిఖలభూజనులు, నే వెంటనే భయ మెఱుఁగరు గాన, నిన్నిచెప్పితి మీకు నిక్లేను వెఱవ, న న్నింక మన్నించి నా మాట వినుఁడు. రం. రా. ఉ. 134. పా. 28. పం.

ఉ. ... విదిశాపురి మించు నందు వే,వెంటఁ గొఱంతలేని పృథివీసురుఁ డొక్కఁడు సోమశర్మ పే,రింట నెసంగు ... శుక. 2. 144.

3. కారణము, హేతువు.

చ. వినతకు దాస్యమొందె నొకవెంటఁ దదీయ నిరాసహేతువై, యనఘవిచార నాకు నమృతాహరణంబు విధేయ మయ్యె ... భార. ఆది. 1. 251.

క. వలసినయప్పుడు మరణము, గలిగింపఁడు పాపజాతి కాలుఁడు గర్వాంధుల వెంట నెప్పుడొరకదు, బలుగావలియై నిశాటభామినులు నికిన్. (భా. రా. సుంద. 246.)

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA D. PRI. Acc. No.

ద్వి. ఏవెంటనో మాకు నింత నిగ్రహము, గావించె
నిప్పు డాగంధవాహుండు. రం. రా. ఉ. 94.
పా. 23. పం.

4. దారి, మార్గము.

క. కనుగ్రమసిన తెరువరి తన, కనపాయంబైన
మార్గమరసి తగనెఱిం,గిన వారు సెప్పఁగాఁ
గై,కొననికరణిఁ దగినవెంటకుం జొరవకటా.
(భార. ఉద్యో. 2. 280.)

క. రెంటను వేఁ బావనుఁడను, వింటిరె మునులార
మీ పవిత్రాంఘ్రులు న, న్నంటుట మదీయ
మూర్ధము,వెంటంగా నభ్రగంగ వెల్లివిరియు
టన్. హర 4. 57.

మ. తమలోఁబుట్టినవిద్య గప్పికొనుడుం దమ్మాల
సంసారవి,భ్రమములై కొందఱు దేలుచున్ గలఁ
గుచుం బల్వెంటన్ దైవయో,గమువందే వర
మేశుఁ గెల్చి ఘనులై కైవల్య సంప్రాప్తులై ...
(భాగ. 8. 721.)

5. ద్వారము.

చ. పురిఁబరిఘోరగినికరముల్ జలసూత్రము వెంట
సౌధమం,దిరములఁ జొచ్చి యందుఁ దరుణీతను
గంధము కాలిపంకెలై, నెరయఁగనిల్చి కేకిర
మణీవిహృతు లెన్నడవట్టి త్రొబ్బఁగా, నరిగి తదీ
యభూతిఁగొనియాడు నిజాప్తులు మూఁగి
యూకొనవన్. (కువల. 1. 76.)

6. విధము, రీతి.

ఉ. వీరలు పెద్దద్రవ్యకోక వెంటనొడఁబడి తేటి
కాంతులై ... (భార. ఉద్యో. 1. 341.)

ఉ. ఏవెంటనయిన విఘ్నము, గావింపుము భానుఁ
డుదయగతుఁ డగునేనిన్, జీవింపఁడు విమతుం
డది, గావున నాకోర్కి దీరఁగాఁదలకొనుమా.
(భా. రా. యు. 1617.)

శా. ... వేఁ, డీవత్సార్భకులన్ భుజంగపతి హింసిం
పంగ నీ బాలకుం, డేవెంటన్ బ్రదికించె మే
లనుచు ... (భాగ. 10. 486.)

ద్వి. శంభుశ్వేతుండు ప్రసన్నుగాఁ బడసె, గావున
హితులగు కాంతలబుద్ధు, లేవెంట హితమె కా
కేల యొం డగునె. పండితా. పురా. 120.

7. వెనుక భాగము.

గీ. బ్రహ్మచారులు వెంటరా బ్రాహ్మణుండు,
వచ్చునింటికిఁ బ్రజ దన్ను మెచ్చిచూడ. మనుచ.
1. 54.

సీ. వనిత యెవ్వతె హత్తుకొనువా వీని వటంచు
వెంటనే బుడుతల వేగఁబనుతు ... కువల.
4. 180.

8. వేఁట.

శా. ఘంటాకర్ణుఁడ నేమ నాయనుజుఁ డీకాలాంత
కుం డేము ము,క్కంటింగొల్తుము కిన్నరేశు
పనికై కైలాసశైలంబునన్, జంటన్వచ్చిన
సారమేయములు నీ సైన్యంబులున్నావె యే,
వెం,టంబోయితిమేమి కాఅడవిలో వేఁటాడరే
యెవ్వరున్. ఉ. హరి. 2. 140.

9. ఉపాయము.

గీ. ... వృత్రాసురుండు, పుట్టె నతనికిఁ దైజస
స్ఫూర్తిగలుగ, సప్తమునులనుబంపి తత్సంధిఁ
జేసి, వేలుపఱేఁడొక్కవెంట నవ్విప్రుఁజంపె.
(మార్క. 1. 11. 9.)

10. స్థలము, చోటు.

క. ఇవ్విధమున ఘోరంబగు, నవ్విపినాంతరము
సొచ్చి యరుగఁగఁ జాముల్, గ్రొవ్వున
మ్రోఁగుచు నాతని, వెవ్వెంటన్ దామెయగుచు
నెగురుచుఁ బట్టెన్. ద్వా. 8. 101.

క. కావున వివేకహీనుల, క్రోవం బోవలదు వారి
తోడిచెలిమి దా, వేవెంటనైన నాపద, గావింపక
పోదు సుమతికలితుల కైనన్. కేయూర. 3. 283.

అవ్య. క్రి. 1. అవిలంబముగా.

ఉ. వంచనవేల్పు లెంకి కిటు వచ్చి యుపాంతము
నందు ముందటం, గంచము వెట్టుకొన్నయది
కర్బురయుగ్మము మాఱువెట్ట నేతెంచుచు నున్న
వాఁడు మనదేవర విష్ణుఁడు వెంట వీరి నూ,చిం
చుటమే లుబ్ధారసము చెప్పెడు వోయకమున్న
శారికిన్. హర. 6. 125.

క. ఆవేళ రైభ్యవసు వసు,ధావరు లాంగిరసుచే
యథాసముచితపూ,జావిధులు వడసి వందితు,లై
వెంటం జనిరి దివికి వఘగిరి పలికిన్. వరాహ.
2. 9.

2. వెంబడి.

ఆ. మౌనులచట వారి మార్గంబుఁ గానక, వెదకి
వెదకి యల్లవిపినభూమి, పాపటయును బోలెఁ
జూపట్టు నొక తప్పుత్రోవ వెంట నంటిపోవు
చవల. (వాల్మీ. 2. 82.)

చ. అరవెదఁగాక యువ్వడుగు నాగడ మంచు
వసించె నంగణాంతరమున గోడమాటువడి
దతుఁ డెఱుంగకయుండె వాని సుందరి పని
వెంటన ద్దెనకుఁ దాఁ జనుదేర నిజేచ్ఛనాత్మ
మందిరముననుండి యావెలఁదిదిక్కునకుం జని
యంత దతుఁడున్. కేయూర. 2. 23.

వెంటఁబట్టు అ. క్రి. (వెంటన్ + పట్టు.) వెనుకకుఁ
బోవు.

క. త దవసరంబున బోదులు, పదివేవురు వెంటఁ
బెట్టి బాగై రాఁగాఁ, బోదివెలువడి రథ్యం
బులఁ, గదలించిరి ఘూసరోమకదళీరోముల్.
కళ. 5. 156.

వెంటఁబడు స. క్రి. 1. వెంబడించు.

క. మింటిసిక వేల్పు మిక్కిలి, కంటిసెకన్ నొచ్చి
పుట్టుగావక పోఁకున్, వెంటఁబడి మరుఁడు
వాలుం, గంటి రాఁ దగునె యెంతగండము గడ
చెన్. యయా. 5, 138.

చ. ... ఆమరధరణీరుహప్రసవమాల్యసుగంధభరా
నుయాతబంభరనికరంబు వెంటఁబడి బంట్ల
తెఱంగున నంటి కొల్వఁగన్. జాహ్నవి. 1.128.

2. తఱుము, తొందరపెట్టు.

గీ. ఇట్లు వర్తింప నొక్కనాఁ డిరులు గవియ, వేళఁ
గార్యాంతరావేశ వెంటఁబడఁగ, నింటివారికిఁ
జెప్పక యేగెఁ జపలమగఁడు పొరుగూరికై
బుద్ధిమంతుఁ డగుట. శుక. 3. 487.

వెంటఁబెట్టుకొను స. క్రి. కూడనుంచుకొను.

మ. సుగుణాంభోధుల మంత్రిపుంగవుల నచ్చోనుంచి
యం చన్మతిన్, దగువారిం దన వెంటఁబెట్టు
కొని రత్న స్యందనారూఢుఁడై, ... చేరె
నాఘనుఁడు వాల్మీకాశ్రమ స్థానమున్. ఉ.
రా. 7. 156.

వెంటనంటు స. క్రి. (వెంటన్ + అంటు) వెనుదగులు,
వెంబడించు.

సీ. హరిహయ వాహనాహంకారము హరించి వేఁడి
వేలుపుజాడ వెంటనంటి ... వసు. 4. 12.

మ. చిరునవ్వుల్ దళుకొత్తు నెమ్మొగములన్ శ్రీ
చూర్ణపున్ రేఖడా, లొఅపా తిరమణి పట్టె
లుల్లసిల శిష్యుల్ వెంటనంటంగ శ్రీహమనారి
స్మరణంబు లుప్పతిల దాసోహమ్మనటం చొండొ
రుల్, సరగన్ వైష్ణవులేగుదెంచి రచటన్
సౌశీల్య సంపన్నులై. ఇందు 5. 62.

క ... గురుతరమగు సురుచిరత, త్వరి మళముల
వెంటనంటి పాయక చనుచున్. శుక 5. 88.

వెంటము వి. వేడుక, కుతూహలము. (చి. ని.,
శ. ర.)

వెంటాడించు వ. క్రి. 1. వెన్నాడు, వెంబడించు.

శా. కంటింగంటి వటంచు నార్చి శతశృంగ
ఙ్మాధరాగ్రంబునన్, వెంటాడించి కరాళకీల
పటలద్వేశాశ్రయార్చిశ్ఛటా, లుంటాక ప్రతి
ఘాతరారుణదృగాలోకంబు సంధిల్లఁగా,
లంటం ద్రొక్కి లులాయదానవుని వక్షోగ్రంబు
శూలంబునన్. వరాహ. 11. 111.

2. త్వరపెట్టు, తఱుము.

క. ఒగ్గములు ద్రవ్విపడుమని, యొగ్గెదు పెనుఁ
దెరల వలల నురలు మృగములన్, డగ్గఱి
చంపెడు వేడుక, వెగ్గలమై చిత్తమందు వెంటా
డింపన్. భాగ. 1. 454.

వెంటాడు స. క్రి. (వెంట + ఆడు.) వెంబడించు.

సీ. గొరవంకపై డేగఁ గొనివేయనది దానిఁ
దఱుమ వెంటాడి తత్తడిని నూకి, ... చంద్రా.
4. 99.

మ. హతిమూర్చాంతమునన్ రథాధిపతు లాత్మ
నూనసూతాళిసంగతి నిందించిన వర్తితాశ్వు
లయి సంగ్రామంబునందే రథస్థితపాళిన్ శుతు
లై రో ప్రాకృమయసందృష్టధ్వజంబైన గర్విత
తాదృగ్రథనాయక వ్రజమునే వెంటాడి శిష్టా
ధ్యతన్. (రఘు. 4. 107.)

వెంటి వి. మెలిపెట్టిన గడ్డి, కసవుపిరి. చి.ని., శ. ర.,
బ్రౌ., వా.)

చ ... ఋణముంగొని పెట్టక పాయఁద్రోచు
దుర్జనుఁ బురివెంట్లు చుట్టి పరుషంబునఁ
గొల్వఁగలేదు వీథులన్. (రుక్మా. 2. 9.)
(ముద్రి. పా. వరివెంట్లు. చి. ని. పా.)

వెంటిగొను అ. క్రి. (వెంటి+కొను) పిరిగొను.
లయగ్రాహి...గంటి వడఁ దాఁచుచు మగంటిమి దలిర్పన్, వెంటిగొనఁగానులిచి మింటి కెగయన్వ యిచి ... భా. రా. యు. 1420.

వెంట్రువ వి. ఒకజాతి ముంగిస, బభ్రువు.
గీ. వెంట్రు వనఁగను బభ్రువు వెలయు నకవ.ఆం. భా. 2. 86.

వెండి[1] వి. (క. బెళ్ళి. త. వెళ్ళి.) రజతము, పంచ లోహములలో నొకటి. (నిత్యైకవచనము)
సీ ... వెండిటెడ్డెనలపై వెలచి తెచ్చినపైఁడి పళ్ళెంబు లాయత్తపఱుచువారు ... నైష 6. 108.
సీ. వెన్నెల జరియుడ్డ వెండితీఁగెలఁబోలు యజ్ఞో పవీతంబు లలుత నమర... విక్ర. 7. 148.
గీ. ... వెండిమీ లెక్కు వెండ్రుకవిల్లు వోలె. ఆము. 4. 177.
(ఆయ్యాది విశేషణముగాఁ గూడఁ జెప్పనగును ఉదా : వెండిగిన్నె.)

వెండి[2] అవ్య. 1. పునరర్థకము, మఱి (ఇది "ఉను" వర్ణకాంతము నగును.)
క. మాయయ్యకుఁ జాయక పని, సేయుచు దీవించి ప్రియము సేయుచునుండున్, మీయయ్య వెండి మహిమలు, నాయొద్దన పలుక నీకు నానయు లేదే. భార. ఆది. 3. 137.
క. మండెడు బలు నారసమున, గుండియ వగులంగ వేసి కూల్చితి దీనిన్, వెండి ప్రయోజన మేదీ, రండాసుత! దీనిపై శరము నిగి డింపన్. హర. 7. 54.
ఆ. వెండియొక్క పండు విప్రుఁ డెప్పుడో తెచ్చి, తనకు, నీక యమ్ముకొనియె! ననుచు. విక్ర. 3. 20.
క. పాండవహితుఁడగు విదురుఁడు, వెండియు జను దెంచి, కార్య విధులందు సహాయుండయ్యె నతనితోడ హితుండయి మంతనము సేయఁ దొడఁగె న్విభుఁడున్. భార. అర. 1. 72.
2. అనంతరార్థకము, పిమ్మట.
గీ. అట్లు కావున నవ్విబుధారిఁ దునిమి, వెండి చనుము తపంబుగావించు పనికి. హరి. పూ. 2. 25.
ఉ ... విముక్తికన్యకన్, డాసెద నంచు నెమ్మన మునం బ్రమదంబు వహించి వెండియున్. విక్ర. 2. 189.
చ. ఒకమరి బుడ్డగింప విలయోదకముల్ పయి కుబ్బి చిప్ప ప్రవచ్చుకొని మహాభ్రవీథిఁ జన సూకరతన్ మెయి వెంచి వెండి క్రిందికిఁ గయి వ్రాలు తత్సలిలనిర్మలధార ... ఆము. 4. 21.
క. పడఁతికిఁ గన్యాధర్మం, బెడలినఁ గొఱయగునె వెండి యెవ్వారికైనం, గడివోయిన పువ్వులు మఱి, ముడుచునె రసికుఁడగువాఁ డమోఘ వివేకా. భోజరా. 4. 224.
3. కింత్వర్థకము, ఇఁక నేమన్న.
సీ.... గీ... సోమయాజుల మెన్ని మాళ్లాము శ్వపచఖగకులుల మెన్ని మారులుగాముపాము గాముఅము నెన్నిమాఱులుగాము వెండి, కంస రిపుభక్తుల మొకండెకాముగాని. ఆము. 6. 61.

వెండిక అవ్య. పునరర్థకము, మఱి.
ఉ. వెక్కెడి రూపులున్ విఱిగి వెండిక వెండిక వ్రాలు రూపులున్ ... కు. సం. 11. 699.

వెండికొండ వి. (వెండి+కొండ) కైలాస పర్వతము, రజతశైలము.
సీ... ధవళకేతన రుచులుఁ, ఛత్రముల రుచులుఁ, జామరంబులరుచు లొక్కసారినిగిడి, మెండుకొని వెండికొండపై నిండ నా ప్రచండభుజదండుఁ డాతఁడు దండు విడిసె. ఉ. రా. 2. 331.
ఉ...తురంగ వాహుఁడై, సంగతినేగె విత్తపతి శంకరు కొండకు వెండికొండకున్. వీర. 3. 83.

వెండిగుండు వి. (వెండి+గుండు) 1. కైలాస పర్వతము, రజతశైలము. (శ. ర.) 2. వెండి గుండు వలె నుండుటచేఁ కుక్క కియ్యఁబడిన పేరు.
చ. పులియఁడు బూచిగాఁ డసురపోతులరా జను మంతిగాఁడు చెంగలువసివంగి భైరవుఁడు గత్తెరసంపఁగి వెండిగుండు మల్లెలగుది .... మనుచ. 4. 32.
సీ ... విష్ణుప్రసాదంబు వెండిగుండుల పరిపచ్చి మిరెము వెట్టిపుచ్చుకాయు ... పి. శకుం. 1. 108.

3. బ. ధాన్యవిశేషము.

వ. రాయమెచ్చులు యేరుమల్లెలు మునిమనోహరాలు వెండి గుండ్లు బొంత మడములు ... కూటికుప్పలు కాలు సంపెఁగలు ... ప్రబంధ. 112.

వెండిగుబ్బలి వి. (వెండి+గుబ్బలి) రజతాచలము, కైలాసము.

సీ. వెండిగుబ్బలిపై వేడ్క వీడుకొలిప, మేరు నగ రాజుపైఁ జాల మెచ్చువదలి .... భీమ. 6 11.

సీ. ... విన్నుత్రొమ్ముడివాఁడు వెండిగుబ్బలిగూడె మేలువాఁ డుడివోని మేలువాఁడు ... అచ్చ రా. బాల. 13.

వెండీఁడు వి. సూత్రధారుఁడు, బొమ్మలాడించు వాఁడు.

ద్వి. ప్రకటిత కపటనాటకసూత్రములను, వికృతి ప్రకృతు లార్చు వెండీఁడు నతఁడ. బస. పు. 4. 70.

వెండ్రుక వి. 1. కేశము, శిరోరుహము.

సీ. కలికువెండ్రుకలలోఁ బఱచు మందాకిని సుకుమారదేహంబు స్రుక్కఁజాఱ ... హర. 7.79.

సీ. ... జుంజువెండ్రుక లెత్తి చుట్టినలేదీఁగపన్నగాధీశ్వరు పగిది మెఱయ. విక్ర. 2. 128.

ఉ. ... ఎలదేఁటి దాఁటులన్, బమ్మెరవోవఁ దోలుఁ దెగఁబారెడువెండ్రుకలు,...మనుచ. 3. 6.

సీ. ... వెండ్రుక నెఱినెఱిక నాఁగఁ దనరుఁ గేశము ... (ఆం భా. 2. 145.)

2. రోమము.

ఉ. తండ్రులు మీరు మీకు నయతత్వముఁ జెప్పెద మన్న మమ్ము నే,మంత్రు జనంబులూఱడు బృహస్పతి మీయెడనేమ లేనిచో, వెండ్రుక యంతమోసమును వేచి దురంబున కెత్తివచ్చునా, పౌండ్రుఁడు ... ఉ. హరి. 2. 101.

నిడువెండ్రుకవెట్టు = అ. క్రి. జలదరించుట.

క. గడగడవడఁకెడు మేన,న్నిడువెండ్రుకవెట్ట నెదుర నిదుర జలింపన్, మెడమడచు నావులించుం, దడఁబడుఁ బడఁబోవు నిలుచు ధరఁ గూర్చుండున్. (ఉ. హరి. 6. 96.)

వెండ్రుకవిల్లు వి. బొ. గుజ్జుపుతోఁక వెండ్రుకలతోఁ గట్టిన ధమరాకారమగు వాద్యవిశేషము. (దీనిని దాసరివాండ్రు వాయింతురు. దీనిని 'కామాచి' అందురు.)

గీ. వృష్టితఱి నిడ్డ జెనఁద్రావఁ గ్రిందిమండి, తేట నదినీటఁ దనవెంటఁ దేలు మీల, తళుకుతోనాఁచులత దోఁచె వెలికి జమిడి, వెండిమీ లెక్కు వెండ్రుకవిల్లువోలె. ఆము. 4. 177.

వెందగు(వు)లు న. క్రి. (వెన్ను+తగులు.) అనుగమించు, వెంటనంటు.

ద్వి. అచ్చుగ నిటురాఁగ నతఁడు వెదంగిలి, వచ్చుచు నిందులకు వసుధేశ వినుము. రం. రా. బాల. 12. పా. 2. పం.

ద్వి. తలలు వీడఁగ నాయుధంబులు విడిచి, వలనేది పాఱెడువారి వెందవిలి, పటుశిలీ ముఖముల పాలు సేయుచును. రం, రా. ఉ 16. పా. 7. పం

వెందు వి. తమకు వశపడుటకై తుమ్మెదలు మధ్య నుంచి పాడెడు పురుగు.

చ. చెవుడు పడంగ నల్గడలఁ జేరుచు నన్నొకవెందు చేసి మీ, రివియనియంచు బుజ్జనములిన్నియు నెన్నఁగ వేల ... కు. సం 8 676.

వెంపర వి. 1. పీడనము 2. హింస. 3. భేదనము. (శ. ర.) (చూ. వెంపరలాడు)

వెంపరచేయు దే. స. క్రి. హింసించు.

సీ. పాదంబు లిసుకలోఁ బాతి వెంపరసేసి పటు సాయకముల పాల్పఱిత మనుచు. దశకు. 2. 71.

వెంపరలాడు స. క్రి. (వెంపరలు+ఆడు) 1. భేదించు.

వ. తామరల పరంపరల వెంపరలాడి తుండంబుల తండంబులు పొడవులెత్తి ఘూత్కారంబులుచేసి. ప్రబంధ. 1. 186.

సీ. ... చెవి దార్చి విని చీమ చిటు కన్న నొకసారి నెలవి వెంపరలాడుఁ జిట్టలెల్ల ...మనుచ. 4. 17.

2. బాధించు, పీడించు.

చ. మఱి పనిలేదె వేసరవు మాటికి నిక్కడ నుండ నోయి చే, లెఱుఁగని కూన దుర్జయనరేంద్ర శిఖామణి వీఁడె వచ్చె నే, వెఱపును లేక వేలుపుల వెంపరలాడుచు నాలకింప మా, మొఱలు తదీయధాటి నిను ముట్టఁజూచి నిమిషంబు నిల్పినన్. వరాహ. 3. 34.

చ. అని కొనియాడి చేడియ నొయ్యారపురాశిని జేసి నట్టి యవ్వనజజుచేతికిన్ బిరుదు వై వగవచ్చుఁ గదయ్య దీని ప్రాపున ముదమొందు కెందలిరు బొందళపుందొర చూచువారలన్, వెనుకొని పూవుటంపరల వెంపరలాడకు మన్న మాను నే. కుశల. 4. 154.

(వెంపరలాడు-ముద్రి. పా.)

3. హింసించు.

చ. చలమునఁ దాన యోగిజనసంఘము వెంపరలాడఁ జూని పూములుకులు వింటఁ గూర్చి తటి ముక్కలఁ దీర్చి తదీయసార మగ్గలముగఁ గ్రోలఁగా సమరుగాలముల న్మరుఁ డేయ వ్రేటుచాయల నలరెన్ బలాశముకులాంతము లంటుక మూఁగు తుమ్మెదల్. చంద్రా. 4. 85.

చ. ... సేవలఁ బెక్కుభంగులన్, బొడవడఁగించి మండి బలుమూఁకల వెంపరలాడుచుండె ... జై. భా. 6. 177.

ఉ. ... పూవింటియతండు నన్నినిసి వెంపరలాడక మున్నెయల్ల వాల్గంటిమనోజ్ఞసంగమ సుఖస్థితి యేగతిఁ గల్గుఁ జెప్పవే. రాజ. చ. 3. 77.

వెంపరులువెట్టు స. క్రి. (వెంపరులు + పెట్టు.) భేదించు.

వ. .... ఆ శత్రారి సేనానక్రాకరంబుఁ జొచ్చి శోధించి కలంచి కలగుండుసేసి మట్టిమల్లాడి వెరఁజి వెంపరులువెట్టి వచ్చిపోయిన తెరువెఱుంగ రాక ... (పి. శకుం. 3. 126.)

వెంపలి వి. బాణపుంఖ, ఒకజాతి. (వృ. వి.)

(బ. వెంపళ్ళు, వెంపలులు. దీనిభేదములు: తెల్ల వెంపలి, ములువెంపలి మొ॥)

తే. వీరరససారసాకారవిహరణంబు, విష్ణునకునొప్పు నతనితో విగ్రహింప, దొరకొనిన వచ్చు మనకు మద్దులు మునింగి, పాఱ వెంపళ్లు తమ కెంత బంటి యనుట. ఉ. హరి. 4. 124.

వెంబట్టు వి. (వెల్ల + పట్టు.) తెల్లనిపట్టు.

క. బిట్టెగసి మీఁదఁ గెలఁకులఁ, జుట్టి సితచ్ఛద సమూహిమడియుట గడుఁ గ్రొవ్వట్టు సరోవర లక్ష్మికిఁ, గట్టినవెంబట్టు మేలుకట్టుంబోలెన్. (కు. సం. 10. 386.)

వెంబడి వి. (వెన్ + పడి.) 1. వరుస, క్రమము.

వ ... అప్పుడు తమ సుముఖాన త్రిమణి స్తంభనామధేయంబులు స్త్రీత్వ పురుషత్వంబుల వెంబడిన వీడ్వాటుగా సంకేతంబులు చేసికొనిరి ... కళా. 5. 103.

చ. దినముల వెంబడిన్ జడనిధిన్ మునుగ్రోలిన నీరు ... ఆము. 4. 86.

2. ప్రకారము, రీతి.

వ. ... పిదపఁ జాళ్ళ వెంబడిం బంచుకొని ... మనుచ. 4. 60.

ఆ. తగదు మిగుల నిచటఁ దడయఁగ సంకేతి,తంబగుసమయంబు దప్పకుండ, నేఁ దిరిగి యరిగెద నీవు నా వెంబడి, నడువవలయుఁ దాల్మి వదల నీక. రాఘవ. 4. 19. (రామాయణార్థమున.)

అవ్య. ద్రు. 1. అనుసారముగా, వెంట.

ఉ.... దంతపు మెట్లవెంబడిం, జే వడి వీణ మీటుటలు ... ఆము. 1. 62.

తే. అంతట విసివి యతఁ డాలతాంగి బిల్చి, నా తలంపు వెంబడి నీవు నడచె దనుచుఁ. బలికి తిది యేమి చెపుమ నీ భంగు లిపుడు. కళా. 6. 65.

చ. తన హృదయంబు వెంబడిన తప్పక ఘోటకమంత నంత నే, పనుపడ నిల్పి ముందఱకుఁ జాటి కెలంకులకుం దొలంగి తా, వెనుకకు నేఁగు దెంచి కడువేడ్క యొనర్పఁగ బంతియాడ నెమ్మిని గనకంపుఁగోల నడిమింట నె త్రిమ్మరఁ దారి కొట్టుచున్. ప్రభా. 2. 29.

తే. విప్రువెంబడిఁ బడి నీవు వేడ్కఁ జనిన ...దశకు. 3. 35.

ఆ. తగదు మిగుల నిచటఁ దడయఁగ సంకేతి,తంబగుసమయంబు దప్పకుండ, నేఁ దిరిగి యరిగెద నీవు నా వెంబడి, నడువవలయుఁ దాల్మి వడల నీక. రాఘవ. 4. 19. (భారతార్థమున.)

సీ. ... నిద్రిశద్రుచ్ఛాయ నిలువక జరుగ వెంబడి నధ్వగపంక్తి పొరలు వెట్టె ... ఆము. 2. 46.

సీ... ఒకటికి నెలవియ్య నుటికి చీకటి దాక బనులగాపరుల వెంబడిన పోదు. హంస. 3. 142.

వెంబడించు స. క్రి. (√ వెంబడి.) అనుగమించు, వెనుకొను.

మహాస్రగ్ధర ... విదళించున్ వెంబడించున్ విసువకసురులన్ విష్ణుఁ డీరీతిఁ ద్రుంచున్. ఉ. రా. 2. 838.

వ... వివిధ రాష్ట్రనివాసులు ... శ్రీరాముని వెంబడించిరి. ... ఉ. రా. 8. 268.

వెంబడు అ. క్రి. (వెన్ + పడు) 1. వెంబడించు.

చ. జనవరమౌళి కొంతవడి పాహిణి నివ్వెఱగంది చూడఁజో, డన రవగాలు చూపుచు హుటాహుటినేగి పరాకు వీరు వీ, రని తముఁ దెల్పనందఱు రయంబున వెంబడవాగె నల్లియొ, య్యనఁ గనుమూసి కన్దెఱచునంతటిలో ముని సీమఁ జేరఁగన్. (కువల. 2. 58.)

2. కామించు, వలచు.

సీ. ... పరకళత్రముల వెంబడఁ దలంచిననాఁడ ప్రజ్ఞా విలాసంబు పదటఁగలసె .... శివరా. 3. 62.

వెంబర విశే. 1. దుష్టుఁడు, దుష్టము

చ. కలిగినవానిఁ బ్రాఁబలుకుఁగమ్మని యూర్పుల వాని యొందు నే,వెలుఁగును గాని పెన్వెలుఁగు వెంబడినిం జనువాని నంతటన్, వెలసిన వానిని గ్గనని వెంబరపుట్టువు జాతిపుట్టువుం,బలె గతి గానలేడు యతిమానస హంసక కంసహింసకా. పాండు. 2. 71.

2. అవివేకి, మూఢుఁడు.

ద్వి. అమృతంబు గుక్కల కందిచ్చి పులిసి, నంబలిఁ ద్రావఁగా నాశించునట్టి, వెంబర గాని వివేకిగా డెందు. ప్రభులింగ. 3. ఆ. 92 పొ. 10. పం.

వెంబరవిత్తు విశే. (వెంబర + విత్తు) మూఢాగ్రేసరుఁడు.

మ. మరుద్రూ రాత్రుభయాప్తిఁ గుంజము పొరన్ మత్తాళిమల్లాతిదు, స్తరహల్లోహలశబ్ద మందడర సంతాపించి చూతంబు డా,య రటత్కోకిల పఙ్క్తులాడ వెతనేయన్ నిల్వ శంకించి వెం,బర విత్తై వలువంకల న్మని వరాపస్మారలోలాత్ముఁడై. సమీర. 3. 233.

వెకలి విశే. (సం. వికలః.) 1. మూఢుఁడు.

ద్వి. సకలోన్నతుండనై సడిగన్న నన్ను, వెకలియై తమతండ్రి వెడలంగఁ ద్రోవ, యతి హీనసత్త్వుఁడై యడవులలోన, బతిమాలి ఫలములం బర్ణాశనముల, వికృతాంగుఁడై తపోవృత్తిమైనున్న, యొక పేదమానవుఁడోపునే చెనక. రం. రా. సుం. 251. పొ. 14. పం.

సీ. వీథిలోఁ బొడగన్న వృద్ధుల నరికట్టి వెకలియై పలుమాఱు వెక్కిరించు ... ఉ. రా. 7. 828.

సీ. పట్టు పాఱు మటంచుఁ బారావతంబును వెకలినై నే నేల విడువఁబోతి .... సారంగ. 2.145.

2. ఉన్మత్తుఁడు.

సీ. ... వెకలియై తిరుగ నేవేళను రతికేళి కళలు దేరెడు మోము కళలుదేరె ... ప్రబం. 1.755.

3. ఆసక్తురాలు, ఆసక్తము.

గీ. ... వనిత చిన్నారి పొన్నారి వయసువాని, విప్రనందనుఁ గన్నంత వెకలియగుచు. పాండు. 3. 62.

సీ ... లీలఁ గర్పూరతాంబూల మర్పణఁజేసె వెకలి మాటలతోడి యొక పిసాళి. ప్రబోధ. 5. 59.

వ. ... పుపొవెళ్ల మప్పతిల్లు నెత్తావులకు వెకలులై యాడు మొకరితుమ్మెదలు .... మనుచ. 3.28.

4. అర్థము లేనిది.

సీ... వేడుకకై వను వెకలి నవ్వులు మీఁఱ నటనఁ జూపట్టఁ బల్కుటయు లేక ... వాల్మీకి. 1.33.

వి. వెఱ్ఱిది, అర్థము కానిది.

ఉ. వచ్చి పురంబువాకిట రువారపుఁగోడెతనంబు తోడఁ, గన్నిచ్చకు వచ్చుచేడియల నెచ్చరికించుచు ధూర్తకోటితో, మచ్చరికించుచున్ వెకలి మాటలు మాయపుఁ గూచిమారపుం, బచ్చలు చూచుచున్ సెలవి పాఱఁగ నవ్వుచుఁ గేకరించుచున్. విక్ర. 8. 8.

వెకలితనము వి. (వెకలి + తనము) అవివేకము, మూఢత్వము.

చ. అకట తదీయసత్కళల నాదటఁ గన్గొని మెచ్చి పారితో,షికముగ నిచ్చు నెమ్మనము చేడియరో మరలంగవచ్చునే, వెకలితనంబుచే నిటుల వేదవఁబొందఁగ నంచు నెచ్చెలుల్, పకపకనవ్వి కేరడపుఁ బల్కులు పల్కఁగ నెట్టకేలకున్. చంద్రా. 2. 145.

వెకలిపడు అ. క్రి. (వెకలి+పడు) అవివేకము నొందు.

క. ఒక చెలిపై భ్రమపడి యా, సకి పిలువక యున్న మోహసంగతమతియై, వెకలిపడుచుంటి వదియు న్నమకురున్ వగవంగపలదు మనుజాధీశా. (సానందో. 5. 148)

వెకిరింత వి. వెక్కిరించుట.

క. ... దీపము లేనిరతుల్ సుఖ,లోపము లవి చీఁకటింటిలో వెకిరింతల్. (వైజ. 3. 26)

వెక్క వి. వేఁడిమి.

క. అక్కెండి యారెలుంగై, చెక్కులు సెమరించి నెఱులు చిక్కులువడి కాల్పొక్కి వసివాడి యూర్పుల, వెక్కం గెమ్మోవి కమలి వికలాంగముతోన్. సారంగ. 3. 242.

సీ. తరుణరంభాగర్భదళతాళవృంతంబుపై గాలి వెక్కన పలుకఁబాఱె ... నైష. 2. 119.

ఆ. వేఁడి వెచ్చ వెక్క వెట్ట వెచ్చన యన నుష్ణ సంజ్ఞ దగు ... (అం. భా. 1. 89.)

వెక్కఁబెట్టు స. క్రి. (వెక్కన్+పెట్టు.) పైకి నిగుడించు.

తే. వెట్టినీ రానుకతమున వెడలునట్టి, చొక్కుఁబోఁ దట్టి యొకకన్ను వెక్కఁబెట్టి, దడిగఱవఁబోవు వేఁపిచందమునఁబట్టి, పరుసమెచ్చఁగ నూరుజప్రముఖుఁ బలికె. శుక. 3. 32.

వెక్కలి=వెకలి.

ద్వి. ... ఆ విప్రుఁ, కడఁ గూడి చదువు వెక్కలి బ్రహ్మచారులు ... నవ. 3. భా (శ. ర.)

వెక్కసపడు అ. క్రి (వెక్కసము+పడు)

1. సహింపలేనిస్థితి నొందు.

క. ఎక్కడివెలుఁ గిది యివ్విభుఁ, డొక్కఁడ యిటు చొచ్చెనెట్లొకో తెలి గనుచున్, వెక్కసపడియెడు మా కతఁ, డొక్క ముహూర్తమున మగుడ నొయ్యనఁదోచెన్. హరి. ఉ. 5. 87.

వ. ఇవ్విధంబున విరోధివర్గం బుక్కుదక్కి వెక్కసపడి చూచుచుండ ... భార. విరా. 5. 2.

తే. ... ఓకాంత, యిచటికస్తోకభుజబలాఢ్యుఁ, డొకరాజు వచ్చి నీయాత్మభవునిఁ, దునిమె నెఱుఁగ మతండు వోయినపథంబు.

క. ఇక్కరణిఁ జెప్పినన్ విని, వెక్కసపడి వనమునందు విహరింపఁగ ... భా. రా. అర. 1. 131.

2. వింతపడు, ఆశ్చర్యపడు.

ఉ. కయ్యము గల్గినట్లయిన గంధగజప్రకరంబు కుంభముల్, వ్రయ్యఁదురంగ పంక్తులు ధరం బడఁ దేరిగముల్ బడల్పడన్, డయ్యమికీవు వెక్కసపడన్ గదపండువు సేయునాకు ... (భార. ఉద్యో 3. 67.)

ద్వి. మ్రొక్కుచులోకంబు వెక్కసపడఁగ ... బస. పురా. 134. పొ. 11. పం.

వెక్కసపాటు వి. (√ వెక్కసపడు.) సహింపలేని స్థితి నొందుట.

ఉ. వెక్కసపాటు భీతియును విహ్వలభావము నొంది యిట్లనున్ ... భార. విరా. 5. 112.

మ. ... ఈ,రసతో నొంచుఁ బరాభవించుఁ గలఁచున్ రౌద్రంబుతోఁ దాఁకు వెక్కసపాటొందఁగ వ్రచ్చుఁ జించుఁ బొడుచున్ గారించుఁ దూలించు ... భా. రా. యు. 1974.

ద్వి. అక్కటా యిది యెంతయన్యాయ మనుచు, వెక్కసపాటున విధిని దిట్టుచును, నరపతి దూషించి నాతి నిందించి, పురమార్గమున వారు పోయి రా ప్రొద్దు. ద్వి. శ. సా. 2. 885. పం.

వెక్కసమందు అ. క్రి. (వెక్కసము+అందు.)

1. సహింపలేని స్థితినొందు.

చ ... జనుల్ వెఱఁగుపడంగ ఖేచరులు వెక్కసమందఁగ శత్రుకోటికిన్, వెఱపావరించు వార్త ... భార. అశ్వ. 3. 157.

ద్వి. ఎగిఁగి యాకసమున కెగసి వేగమునఁ, గలకు రక్కసులు వెక్కసమంది చూడఁ, గపులెల్ల మ్రొక్కనుత్కటసంభ్రమమునఁ, గపిరాజు వచ్చి రాఘవునకు మ్రొక్కె. రం. రా. యు. 339. పొ. 29. పం.

ఉ. చెక్కిటఁ జేయిచేర్చుకొని చింతిలు నుస్సురటంచుఁ జూపులన్, వెక్కసమఁదు లేమ తొలవింబొడఁగట్టినయట్ల నుండఁగా, నక్కునఁ జేర్పఁబోవు భ్రమమంది వెసం దలయూచునంతలోఁ, బక్కునవవ్వు నింలిపయి బాలి నృపాలకమౌళి కన్నతన్. హంస. 1. 72.

2. ఆశ్చర్యపడు.

ఉ. ఎక్కడనుండి యెక్కడకు నేఁగెడివో యిది యొక్క కాంతరూ, పెక్కుడు పెంపు సొంపు మన కేర్పడుమన్నతి దా వినీతయై, స్రుక్కుచు నీచభామినుల చొప్పునఁ బల్కెడుఁ గౌరులుం గడున్, వెక్కసమంది చూచెదరు వేగమ తోడ్కొని రండు నెమ్మితోన్. (భార. విరా. 1. 308.)

ద్వి. వెక్కసంబందంగ వేయిమాడలును, జక్కఁగ నెన్నితిఁ జౌకముల్ ద్రోచి. బస. పురా. 120. పొ. 10. పం.

వెక్కసము వి. సహింపరానిస్థితి, దుస్సహత్వము.

క. ఇక్కైక్కనడి రక్కసునకు వెక్కసమునఁ దొడరు జముని వీరభటులతో, నుక్కున మార్కొని పోరఁగ, నొక్కరుఁడుం గలుగఁ డసుర యోధులలోనన్. ఉ. రా. 2. 336.

2. లోకువ, చులకన.

క. మనసిచ్చినఁ దన కోడరు, చనువిచ్చినఁ బ్రజలు వెక్కసము సేయుదురౌ, టను పతి మనసీయక కడుఁ, జనువీయక మెలపవలయు సమ్ముఖచరులన్. కవిక. 2. 18.

3. వింత, ఆశ్చర్యము. (చూ. వెక్కసపడు.)

4. అధికము.

ద్వి. అక్కఱ గండఁడై యపుడప్పటికి, వెక్కసంబున నూర్లు వేలు నపిఁచ్చి... ద్వి. హరిశ్చ. ఉ. 478 పం.

5. బ. దుస్సహవచనములు.

ద్వి. .... నేడు నీకల్ల నానిజము, గానక యేల వెక్కసము లాడెదవు. ద్వి. సారం. 1. 32 పొ. 17 పం.

విణ. 1. దుస్సహము.

సీ. ... రాధేయబాహులే యాదితేయజులకు వెక్కసం బెవ్వని విక్రమంబు ... వి. పు 1.46.

సీ. మెచ్చి యాచెలువంబు మిక్కిలి చూడ్కికి వెక్కసం బయి తోఁప వెఱఁగుపాటు ... కళా. 7. 68.

2. దుర్లభము.

ఆ. ధేనుకాదులైన దానవు లీతాళ, వనములోన నున్న వారు దీనిఁ, జొచ్చి వాసవాది సురగణంబులకైన, వెక్కసంబు బ్రదికి వెడలి చనుట. (వి. పు 7. 194)

3. మిక్కుటము, అధికము.

చ. కొందరి వసంతకాలమునఁ గోయిల గోల్చిన భంగి నేడ్చిన, బిసరుహనేత్ర కొండచటిఁ బెద్దయెలుంగున వెక్కివెక్కి వెక్కసమగు మన్యువేగమునఁ గాటుకకన్నుల నీరుసోనలై, యుసికికాయలంతలు పయోధరముల్ దిగువాఱు నట్లుగన్. కాశీ. 5. 167.

మ. రసికుండౌ రఘునాథ కీర్తినతి యౌరా! తొల్త వాగ్బంధముల్, రసవాదంబును రాజవశ్యవిధి నేరంబోలుఁ గాకున్న వెక్కసపుం బ్రౌఢి వహించి శేషఫణిమూఁగం జేయఁ దారాద్రి నుల్లసముల్వల్కఁగ ఛత్రచామర మహోలత్కుల్గవన్ శక్యమే. విజ. పీఠి. 18.

వెక్కసి విణ. (వెక్కసము+ఇ.) 1. దుస్సహుఁడు, దుస్సహము, దుస్సహురాలు.

ఉ. మక్కువ నేను గేగె బదమా యను మా యను వెల్ల రోయు నీ, వెక్కసిచెంచు సింగములవేఁటల వేఁటలలీలఁ ద్రుంచుచున్. చంద్రా. 2. 50.

ఉ. అంతట నొక్కనాఁ డల ధనాధిపుఁ డశ్వము వాగె వెక్కసిన్, రంతులుమీఱ నెక్కి పెను రౌతన జోడన చెల్వుఁ జూపుచున్ ... కువల. 4. 199.

గీ. ఘనుల మునులను మన్నించి ఖరులకు ఖర, దూషణుల భీషణాంబకాదులను గూర్చి, యొక్క రక్కసి వెక్కసై సొక్కుదాని, ముక్కుచెవులకుఁ గల నిక్కు చక్కుచేసి. సీతా. వి 1. 10.

2. హింసకురాలు, హింసకుఁడు.

మ. ... తద్ధ్వానంబు ఘోరంబుగా, విని గో గోపక గోపికానికరముల్ విభ్రాంతిమై నిట్టుమేల్కని చూడం జనుదెంచి రర్భకుల కెల్లన్ వెక్కసిన్. రక్కసిన్. వి. పు. 7. 120.

వెక్కసించు అ. క్రి. (√ వెక్కసము.) 1. అధికము గఁగమపడు. (దుస్సహమగు, అని శ. ర.)

సీ ... ఆ. నాకు వెక్కసించు నా యీమ హైశ్వర్య, మింకఁ జరులకైన నేమిచెప్ప, ... కవిక. 5.9.

2. అతిశయించు.

మయూరసారి వృత్తము వెక్కసించె శైలవిక్ర మంబు లొక్కి రేఫజంబులుగ్రగంబుల్ చక్కఁగా మయూరసారికొప్పున్, నిక్క మంబు జాతనేత్ర శౌరి. అపఎక. 4. 171. 211 పా.

వెక్కించే స. క్రి. (√ వెక్కు.) ఉబ్బించు, స్థూలము కావించు.

ద్వి. తొలుకోడి కనువిచ్చి నిలిచి మై వెంచి, ... ముక్కున నీకెలు జక్కొలిపి కడుపు, వెక్కించి మెడ సాచి నిక్కి మిన్నూచి. పండితా. పురా. 88. పా.

వెక్కిరించే స. క్రి. (సం. వికృ.) అపహాస్యముచేయు.

ఉ. ... నిన్నఁబుట్టి తా, నెన్నఁడు బ్రాఁతియయ్యె మటిదొన్నఁడు నేర్చెను వెక్కిరింపఁగాన్. (కు. సం. 10. 510.)

ఆ. చేతికొండ యొకనిచే నిచ్చి తలనున్న, కొండ దొంతి కుదురుకొన వమర్చి, మగుడ నడుగ వాఁడు వగచరుల్ నగ వానిఁ, గిక్కురించి పోయి వెక్కిరించు. భా. రా. యు. 267.

గీ. వీథిలోఁ బొడగన్న వృద్ధుల నరికట్టి వెకలియై పలుమాఱు వెక్కిరించు. ఉ. రా. 7. 328.

అ. క్రి. 1. వికారచేష్టలుచేయు.

సీ. కనుఁగొని తత్పురోగమ భూమిరుహశాఖ లెక్కి యూఁచుచుఁ జాల వెక్కిరించు ... భాగ. 10. స్కం. ఉత్త. 544.

సీ. ... తే. వెట్టి యనరాదు పైఁబడి వెక్కిరించు, గామి డనరాదు మొగమున గంటు వెట్టు. శుక. 3. 21.

2. ఇతరుల వేషభాషా చేష్టల నమకరించుచు హాస్యము కావించు.

చ. ... తెలిలో కథచొప్పున బొమ్మలాడఁగా, నొకకడ హాస్యవుం బ్రతిమ లుండవె పెక్కులు వెక్కిరించుచున్. అని. 1. 12.

వెక్కిరింత వి. (√ వెక్కిరించు). (శ. ర.) (చూ. వెక్కిరింతలాడు.)

వెక్కిరింతలాడు స. క్రి. (వెక్కిరింతలు + అడు.) ఎగతాళిచేయు, పరిహసించు.

సీ. అలదుర్గ యెక్కిరింతల వెక్కిరింతలాడెడు రీతి సాలుకల్ వెడలఁ జూచు ... కవిరా. 2. 83.

వెక్కిలి = ఎక్కిలి (సం. హిక్కా. త. విక్కమ్.)

బ. వెక్కిళ్లు.

సీ... గీ... తనరారు హిక్కకు నామ మగుచు, వెక్కనంగ వెక్కిలి యన వేదవేద్య. అం. భా. 1. 140.

వెక్కు అ. క్రి. (సం. హిక్కా. త. వెక్కమ్.)

1. వెక్కిలి విడుచు, ఎక్కిళ్లు విడుచు. ?

వ. ... మోపెట్ట నశక్యంబయిన ముక్కునెడి వెక్కన వారలం జూచి... భార. ఆది. 7.178.

సీ. చివు రెల్లఁగసి నొత్తి తొవరాకు గుత్తుక డెక్కొని కోయిల వెక్కుచుండు ... కు. సం. 5. 641.

ద్వి. అక్కిలి పరపక యరగన్ను గొనక, వెక్కక వీఁగక వెడగురు వడక ... పండితా. దీక్షా. 61. పా.

2. ఏడ్చునపుడు వెక్కిలి ధ్వనివలె ధ్వనించు.

క. ద్రోవదియు సుభద్రయు శోకావేశం బడర మోము లశ్రులఁ దోఁగం గా వెక్కి వెక్కి యేడ్చిరి ... భార. ఆశ్ర. 1. 163.

ఆ. మిక్కుటంపు జాలిఁ బెక్కు దెఱంగుల, వెక్కి వెక్కి యేడ్చి స్రుక్కి సొక్కి, పొలసుదిండి తీర్పరులు బుజ్జగింప వ,తండు గొంతదిట మెదం గుదిర్చి. అ. రా.యు. 361.

3. వెగచు, దుఃఖించు, రోదనధ్వనిచేయు.

క. ఒక్కింతకాలము వారిని, నెక్కువయగు కాలము వారి నెనయుదు రోలిం, దక్కువ కులజునిఁ గవియన్, వెక్కుదు రిచ్చలను గొలది వేశ్యలు జగతిన్. విజ్ఞా. ప్రా. కాం. 115.

క. ఒక్కట భయశోకంబుల, వెక్కుచు మెయిఁగల విలాసవిభ్రమలతుమ్మల్, దక్కుటయును నొక యొఱపైఁ, నెక్కొన ధరణీశునెదుర నిలచి వినీతిన్. (మనుచ. 4. 69.)

ఉ. ... ఎక్కడఁ జొచ్చువాఁడ నిఁక నెవ్వరిఁ జంపిననేమి యంచుఁ దా, వెక్కుచు లక్ష్మణుండు పలవింపఁగ ... దశా. 8. 140.

వి. వెక్కిలి, వెక్కిలి. బ. వెక్కిళ్లు.

తే. ... ఊర్పు లెడ తెగుఁ గన్నుల నొందు వికృతి వెక్కు పుట్టును నాలుక వెగడు గదురు. మార్కం. 34.

సీ... కోరకతతులపై జేరి యానక్తిచే నవి పీల్చి యాపోవ కవలికేఁగి, కుసుము మొక్కటి యబ్బె వెన మూఁగి మధువాన నక్కొండు టనుజేసి వెక్కు వుట్ట, నించుకించుక త్రాగ చంచువు పద నొంద నా తృప్తిఁ గ్రోలఁబోవందు లేమి,... (భోజసుతా. 3. 22.)

సీ. వెక్కులు పెక్కులై వెతలఁ బెట్టుచునుండు శ్వానంబుఁ బుట్టుచు గాసిఁ బెట్టు ... శివధర్మో. 6. 47.

విశ. సన్నద్ధము, సిద్ధపఱుపఁబడినది.

ఉ. క్రేవల వేఁటకాండ్రు దమకింపగ డింపల వెక్కు శాకులం, బోవుచుమాంస భేదముని బోనము లాయితమైనదాఁక నా,యావిధు లాచరించి యవి యన్నియు దేవరకెక్కు నట్టి సంభావన సేసి తారు మఱి బంతులు పాగి భుజించుచుండఁగన్. కకు. 1. 117.

అ. క్రి. ఎక్కు. రూ. (సం. హిక్కా.) 1. వెక్కిళ్లు విడుచుట. 2. ఏడ్చునపుడు ఎక్కిళ్లవలె ధ్వని చేయు.

తే. వేఁడియశ్రులు నిగుడంగ వెక్కివెక్కి యేడ్వఁ దొడఁగె లతాంగి. .... శృం. నై. 4. 87,

వెక్కుమీఱు క్రి. (వెక్కు+మీఱు) వెక్కిలి విడుచు, వెక్కు.

చ. వివశత నొంది మేను నిడువెంద్రుక వెట్టఁగ వెక్కు మీఱి క,న్గవఁ దెఱవంగ రాక పొరిఁ గంపము నొందుచు నిశ్వసించుచున్ ... హరి. ఉ. 8. 110,

వెక్కురు విశ. (√ వెక్కు. సం. వికారీ.) వికారము గలవాఁడు, వికృతము.

క. ఎక్కడి సుతు లెక్కడి సతు, లెక్కడి సంపదలు మాయ లిన్నియు ధర్మం, బొక్కటి నిజమని యెఱుఁగని, వెక్కురులకు సుకృతి భోగ విభవముగలదే. కుచేల. 1. 62.

ద్వి. కడఁగి పేరడవులఁ గాయపండేరి, కుడిచి వర్తించు వెక్కురు తాపసులకుఁ, బొడల కళా సంబో బూదిబొక్కణమొ, జడలో రుద్రా తలో సంపదలేల? హరిశ్చ. పూర్వ. 1484.

క. చొక్కపు రక్కసికులమున, వెక్కురు జన్మించి నాఁడు విష్ణునియందున్, నిక్కపు మక్కువ విడువం, డెక్కడి సుతుఁ గంటి రాక్షసేశ్వర వెఱ్ఱిన్. భాగ. 7. 254.

క. నిక్కము మొనలిపి రెండవ, యక్కరమున కరిగృహంబు నందుండిన యా, వెక్కురు కబ్బం బొడయనిఁ, జిక్కువడఁగఁ జేయుఁ బగరచే రణభూమిన్. అప్పక. 1. 348.

సీ. వెక్కురు నాఁగను వికృతంబు విలసిల్లు ...ఆం. భా. 1. 182.

వెగచు అ. క్రి. ఏడ్చునపుడు వెక్కిలివలె ధ్వనించు.

ఆ. విడువవయ్య తండ్రి తడయక వచ్చెద, వీఁడె నన్నుఁ జూచి వెగచివెగచి, కొడుకువద్ద వెగడు వడి యేడ్చుచున్నాఁడు ... మార్కం. 1. 215.

ద్వి. వెడలు నిట్టూర్పులు వెగచుకుత్తికయు, బడలిన మేనును బగిలినమోము. ద్వి. హరిశ్చ. 2083. పం.

క. వగచిన చిత్తము నలఁదురి ... వెగచిన కంఠ మునుడుగక, నెగసిన నిశ్వాసతతియు నీరజముఖికిన్. కు సం. 5. 587.

2. వెక్కు, ఏడ్చు:

సీ. కాటుక నెఱయంగఁ గన్నులు నులుముచు వెడలు కన్నీటితో వెగచువాని ... భాగ. 10. 372.

వెగటు వి. రోఁత, వైరస్యము.

సీ. విబుధ ధామముమీఁద వెగటుగల్గినఁగాని వన జారి మిముఁజేరి చెనక వెఱచు. కువల. 2.15.

సీ. భవ్యకలఎక సాదప పరిష్కృతాత్మీయ విపిన ఖేలనముల వెగటుఁబూని ... హరిశ్చ. నల. 2. 18.

ఆ. పరుల పంచఁ జేరి బ్రతికి పలా వృత్తిమెత్తలంగు కోకిలమ్మునకుఁ బో,సంగుఁగాక యుంటఁ జక్కెరద్దినిమని, వెగటు చిలుక నీకుఁ దగునె చిలుక. రసిక. 4. 172.

విశ. అనిష్టము,

శా. నీ రమ్యాకృతి నెమ్మదిం దలఁపుచున్నిద్రా విహారంబు లాహారంబు న్వెగడై మనోభవ శర వ్యాకీర ధారావాహినిన్ ... కన్యారత్నంబు ప్రసూన తల్పమునఁ దాసాత్రిన్ వెసన్ దూలెడిన్. ఇందు. 2. 177.

క. ఆమె యఁట నన్ను బిలిమిన్, గామించునఁట యొడఁబడక క్రమ్మఱ నేరా, స్వామికి వెగటుగ ననునఁట, యా మాటకె యాజ్ఞవెట్టు నఁట విభుఁ డహహా. సారంగ. 2. 21.

2. విరసము.

క. అని యది యాడిన మాటలు, విని జంగమ మూర్తి మదికి వెగటుగఁ దోఁపన్ ... చెన్న. 2. 32.

తే. అయ్యలార మీ కెల్ల నే మనిన మాట, వెగటు కాదుగదా .... పరమ. 3. 37.

3. వెక్కసము.

సీ. మును మ్రింగి వెగటైన వనతమస్తతి గ్రక్కు ఘన విరోచన మయూఖములనంగ ... చంద్రి. 4. 34.

వెగడందు=వెగడొందు అ. క్రి. (వెగడు+అందు.) వైలక్ష్యమును బొందు.

వ. వారును దత్కృత్యాదర్శనంబున వెగడందిన వారు గావున. ఉ. హరి. 3. 185.

వెగడు వి. 1. చలనము, తల్లడము.

చ. ఒకరుఁడ తాను భీతి వెగడొందెడు రెండవ వన్ను వెట్ట కేలకుఁ దగఁదేర్చునప్పుడు బలంబుతోఁ గురు రాజు నూడ ... భార. విరా. 5. 336.

తే. రోదనధ్వను లెసఁగంగ రుక్మిణియును, సత్యభామయు నప్పుడా సవ్యసాచి, కడకు నేతెంచి పుడమిపైఁ బడిరి వనట, వెల్లి మునిఁగి యుల్లంబులు వెగడునొంద. భార. మౌస. 102.

2. తడఁబాటు.

చ. ... పుష్కరపత్ర నిభంబులైన లోచనముల మూర్తి దెల్పఁగ ససంభ్రమతం జనుదెంచె వల్లవ,ల్లవ వెడ భీతిదోఁప జనులన్ వెగడయ్యెడు దృష్టిఁ జూచుచున్. భార. విరా. 1. 276.

క. భగదత్తు నేనుఁ గడరిన, వెగడునఁ బాండవుల మొనలు విఱుగుటయు ... భార. భీష్మ. 3. 35.

3. భయము.

సీ. బోటికిఁ దోఁచినఁ బోలియుఁ దేకువయను వెగడునఁ జెయ్యువలు వీడుపడఁగ ... భార. విరా. 2. 70.

చ. అనుటయు నాతఁ డాత్మ వెగడంతయుఁ బాయఁ బ్రబోధ లక్ష్మి గ్రమ్మనఁ దలయెత్త నాద్యుననమాను సనాతను వాసుదేవుఁ డాఁగని ... హరి. ఉ. 9. 108.

4. దుఃఖము.

ఉ. నావుడు మూర్ఛవచ్చిన మనంబునకున్ ధృతి యూఁత యిచ్చి పం,క్తావన వారిఁ బోఁ బనిచి పార్థివ ముఖ్యుఁడు దల్లడంబునన్, డావు కొవంగ లేక తనతమ్ముల నప్పుడ పిల్వఁ బంచి నా,నావిధ చింత ముట్టికొనినన్ వెగడందుచు నాత్రమూర్తియై. నిర్వ. 8. 109.

వెగడుపడు అ. క్రి. (వెగడు+పడు) 1. తల్లడపడు.

ఆ. ... కొడుకు దద్ద వెగడుపడి యేడ్చుచున్నాఁడు, బుజ్జగింతుననుచు ... మార్కం. 1. 215.

సీ. సకలాంగ భసిత కంచుకమున విషపుచ్ఛ విషధరాదుల భీతి వెగడుపడక ... కాశీ. 1. 71.

ఆ. ... సదసులోని విప్రజనుల మీఁద, వెగడు పడఁగఁ బాటి వెఱపింతము ... భార. 2. 160.

2. తొట్రుపడు, తడఁబడు.

వ. అట్టి యవక్ర విక్రమ పరాక్రమంబునకు వెగడుపడి బాణుండు వేట మొగంబువడి సేయునది లేక విన్ననై యున్నయెడ ... భాగ. 10. ఉ. 423.

3. భయపడు.

వ. హిరణ్యాక మందరకులు బహిర్నిర్గమనం బొనర్చి వెగటు పడ యున్న మృగంబు నూఱడించి యాతిథ్యం బొనరించి. వేం. పంచ. 2. 179.

వెగడుపఱచు స. క్రి. (√ వెగడుపడు.) వెగడు పడఁ జేయు, తల్లడపఱుచు.

క. అతఁడందఱ విశిఖంబులు, వితథమ్ములు సేసి వారి వెగడుపఱిచి యుద్ధతి సైంధవుపోఁ డెడ, కతిఁ యమునఁ దేరు నడుపు వాసమయమునన్. భార. ద్రో. 2. 98.

తే. ... మగుడఁ జదువుఁ జెప్పఁదలఁచె.

క. తలఁచి యదియపు డొకింతయుఁ, దొలుతటి తరువాయి మఱియుఁ దోఁచక మఱియు,వ్వల నరసిన శ్రుతిశబ్దము, పలుకునకున్ రాక వెగడు పఱచినఁ గలఁకన్. పర. 1. 113.

2. తడఁబడఁ జేయు, విశ్రాంతి నొందించు.

తే. ఇట్లు గృహరాజి కేలి తా నేకరత్న, వివిధ రుచి వైభవంబులు వెగడు పఱుప ... వసు. 4. 73.

వెగడొందు=వెగడందు అ. క్రి. (వెగడు + ఒందు.)

1. తల్లడపడు, చలించు.

సీ. విబుధారి కినుకకు వెగడొందు తెలఁగువ వన రాశికరము ఘూర్ణనము నొందె .... నృసిం. 2. 107.

సీ. వెగడొంది రవితేరి నొగలఁ గట్టినయట్టి వాహంబు లశ్వలు వైచుకొనియె ... విక్ర. 4. 50.

2. తడఁబడు.

క. వగముట్టికొనినఁ జిత్తము, వెగడొందఁగ మేను గలయ ... భార. విరా. 2. 308.

3. భయము.

క. వెగడొంది యిట్లు పలుకఁగ, నగునే ... భార. విరా. 4. 66.

గీ. విఱిగి పాఱినఁ బోనీక వెన్నడించు, హలధరునిఁ జూచి వెగడొంది యబ్ధిలోన, నుఱికి ... ఉ. హరి. 3. 107.

వెగవెగ వి. శీఘ్రముగా నడచుటయందగు ధ్వని కనుకరణము; గబగబ.

సీ. వేగుఁ జూచెదమంచు వెగవెగఁ జనుదెంచి దూర మేఁగుచు బొదల్ దూఱువారు....కృష్ణ.3.46.

వెగ్గము వి. పంతము.

ద్వి. ఒకతోఁటలో నితఁడున్న మాయక్క, వెకలియై తనుఁజూచి వెగ్గంబులాడి, లలితంబులైన విలాసముల్ చూపి, వలపింపఁగలనె యీ వటు వేషధారి, నని ... ద్వి. పరమ. 4 336. పా.

వెగ్గలమాడు అ. క్రి. (వెగ్గలము+ఆడు) అధికముగా వంచరించు.

ఉ. ... తరుమరంద సరస్సరవింద గోష్ఠికిన్, వెగ్గలమాడు తేంట్లు ... అము. 5. 122.

వెగ్గలము విశ. (క. వెగ్గళు.) అధికము.

ఉ. వెగ్గలమైన మోపుగడు వీఁకన యెత్తఁగఁబోయి ముందటన్, బ్రుగ్గతిలం బడెన్... హర.1.21.

క. ... పెనఁదెరల వలలనురలు మృగములన్, డగ్గఱి చంపెడువేడుక, వెగ్గలమై చిత్తమందు వెంటాడింపన్. భాగ. 1. 454.

క. సలసలమను కలశజు వెగ్గలపుం గినుక యను నెపటఁ గల వడివడి నొదలయంటి చూచుకొనియే, నిలువెడలితి నా క్షణంబ యెత్తివ భీతిన్. పాండు. 5. 207.

సీ. ... గీ. జలజనాభుండు కోదండ చతురుఁడగుచు, గుఱ్ఱములతోడ సారథిఁ గూలవేసి, వారెనయుఁ జక్రరక్షకద్వయముఁ ద్రుంచి, కల్లు బిల్లులుచేసి వెగ్గలము నవ్వె. ఉ. హరి. 3. 99.

గీ. బాల్యమున నుండి యౌవన ప్రాయమైన, యపుడుఁదన భార్యయందు నయ్యం బొకింత గావఁడయ్యెను వేము వెగ్గలము పెరుగఁ, గలదె మాధుర్యగుణము తిక్తంబుగాక. జై. భా.4.86.

వెగ్గలించె స. క్రి. (√ వెగ్గలము.), త్రోసిపుచ్చు.

ఉ. మన్ననచేసి మీరు బహుమానముతో ననునేలినారు నేఁ, గన్నది దెల్పకుండిన నఘంబగుఁ గాదని వెగ్గలింప కీ, విన్నతి మూలకింపుము ... సారంగ. 2. 6.

వెగ్గలీఁడు విశ. (వెగ్గలము + ఈఁడు.) అధికుఁడు, గొప్పవాఁడు.

సీ. అబ్ధిసంభవ యితఁడు నీ బోలబోలను నిషకము బుక్కటఁ దాల్చిన వెగ్గలీఁడు ... కాశీ. 5.110.

(శ. ర. సా. వెంగలీఁడు సమ్మతిలా.)

వెచ్చ వి. వేఁడిమి, తాపము.

సీ. వలరాచరాచ వాఁడలిగాయ కమవెచ్చఁ గగఁ గిన యల కవికరపుఁ దోపు ... ముకుంద. 2.9.

చ. ... వెచ్చలం, గరికిరి తాపతాంగతులఁ గప్పిగ రొంపులు నందయాఱఁగన్. అము. 2. 67.

2. జ్వరము.

సీ. ...పెక్కు నా వేఁకివా వెచ్చయగుపుగఁడు జ్వర మొప్పు .... ఆం. భా. 2. 128.

3. కాఁక, తాపము.

చ.... అబ్ధిరాడ్విరహభరంబున నౌ్రఢము వెచ్చకు శాంతి యొనర్పవాహినీ, తరుణులు మేన దట్టముగఁ దాల్చిన ముత్తెపుఁ జేరులోయనన్. ఆము. 2. 51.

విశే. 1. ఉష్ణము, వేఁడియైనది. (వృత్తియందు వికల్పముగ నిగాగమము.)

ఉ. వెచ్చని కన్నునీరదర వీడిన వేనలితోడఁ జెల్వనాఁపుచ్చి తనూజులం బనవ ... భార. ఆను 1. 299.

సీ. ... గీ. తేట నలివెచ్చ నీరునఁ దీర్థమాడి ... హర. 2. 107.

చ. తెలి నులి వెచ్చ యోగిరముఁ దియ్యని చేరులుఁ దిమ్మనంబులున్ ... ఆము. 2. 81.

2. తీక్ష్ణము, అసహ్యము.

చ. వలచుట జాలిలోనఁ దలవంపగునే కదయింక దాఁచఁగాఁ, గలిగెడిదేమి నా ననుపుకాండ్రను దొల్లిఁటివారి వీథిలోఁ,బలఁ గనివంత వెచ్చ వగు బాటున కోరిచి యన్నదమ్ములం, బిలిచిన రీతిఁ బిల్వ వలపించెఁ జమీ యతఁ డంబుజాననా. కువల. 4. 181.

క్రి. విశే. వేఁడిగా.

తరలము. సమరశూరులు పాండవుల్ జితశత్రులున్నతచిత్తులుత్తములు వారలతోడి వైరము ధర్మయుక్తిఁ గరంబ యుక్తము ప్రజాక్షయకారణం బని తద్దయున్ భయమందుచున్, విమనుఁడై పడియుండె హాయని వెచ్చనూర్పుచు విన్ననై. భార. సభా. 2. 310.

వెచ్చఁబడు అ. క్రి. (వెచ్చన్+పడు) వేఁడి కలదగు.

(వ్యవ.) స్నానమునకునీళ్లింకను వెచ్చఁబడలేదు.

వెచ్చఁబెట్టు స. క్రి. (వెచ్చన్+పెట్టు) వేఁడిమి కలిగించు.

(వ్యవ.) నేయి వెచ్చఁబెట్టుము.

వెచ్చకాఁడు (వెచ్చము+కాఁడు) విటుఁడు. (బ. వ.) వెచ్చకాండ్రు.

వ. ... ఈ ధనంబుల నేమి యయ్యెడు నయ్యయ్యో, ఈ వెచ్చకాఁ డెచ్చటికేఁగిన నేమి?... నా చేసిన దురితం బెంత కాలంబు నరకంబుల మండినను దరుగునే, పడచి కుడుచు పడఁతికంటెఁ బాపిని యున్నదే యని విచారించు ... జాహ్నవీ. 4. 41.

సీ. ...గీ. సురల యాఁకటికూడు ముచ్చులకు గీఁడు, దిక్కులకుఁ జేఁడు వెలుఁగుల యిక్క జోడు, లచ్చి సైదోడు రేఁబోటి వెచ్చకాఁడు, చంద్రుఁ డలరారె సత్కళా సాంద్రుఁడగుచు. కవిజ. 3. 79.

విశే. మిక్కిలి వ్యయము చేయువాఁడు. (శ. ర.)

వెచ్చన వి. వేడిమి, ఉష్ణము.

అ. వేఁడి వెచ్చ వెక్క వెట్ట వెచ్చనయన, నుష్ణసంజ్ఞ తగు .... ఆం. భా. 1. 47.

విశే. ఉష్ణముగలది, వేడియైనది.

సీ. తొలుదొల్త నుదయాద్రి శిలఁదాఁకి తీండ్రించు నసిలోహమున వెచ్చనై జనించె ... ఆము. 1. 36.

క్రి. విశే. ద్రు. వేఁడిగా, వెచ్చగా.

ఉ. ... చెలిఁగని వెచ్చనూర్పుచున్. ఆము. 5. 89.

వెచ్చపడు అ. క్రి. (వెచ్చము+పడు) వ్యయమగు.

క. కడు మేటయైన దొరచేఁ, బడినది మీసొమ్ము వెచ్చ పడనోపిన నీ, కడగొంత దివ్వవచ్చున్... పరమ. 5. 57.

ద్వి. చేతివిత్తము మున్ను చెనటయై పోయె, పలు తెఱంగుల వెచ్చపడి ... నవనాథ. 5. 211. పా. 19. పం.

వెచ్చపఱుచు (√ వెచ్చపడు.) స. క్రి. వ్యయము చేయు.

గీ. ... పచ్చపైకంబు నిందలో వెచ్చపఱుప, నెన్ని చెప్పినమాట లింకేటికనిన ... హరిశ్చ. 4. 199.

వెచ్చపెట్టు స. క్రి. (వెచ్చ+పెట్టు) 1. వెచ్చించు, వ్యయముచేయు.

క. కట్టక కుడువక యొరులకుఁ, బెట్టక తమతండ్రి కూడఁ బెట్టిన సిరిఁ ... దనయిచ్చ వెచ్చపెట్ట దలంచెన్. విక్ర. 2. 163.

ద్వి. పలోకో కౌసల్య యెదనుబ్బి యుబ్బి, వేల సంఖ్యధనంబు వెచ్చపెట్టెడిని ... ర. రా. అయో. 88. పా. 28. పం.

తే. మాద్రి మీరు విరూపవేద్రాద్రిరాజు, దాన ధారార్థ మఖిలప్రధాన నదుఁ, వెచ్చపెట్టుటఁ దలఁచి యోవిబుధ తటిని, తరుణ శశిమౌళి జడలలో దాఁగియుండు. పాండు. 1. 72.

2. విడుచు.

చ. హరిపక పూజసం దొలఁగి యంత్యజుఁ గొల్చు కులాభిమానముల్, వరగుర వెచ్చపెట్టి హరి చందన కీర్తులు వీటఁబుచ్చి ... హరిశ్చ. 5. 92.

3. చెఱుచు, పాడుచేయు.

చ. .... మాయ నింద్రియాధిక మతియైనవాఁడు దన తెంపునఁ జిత్తము వెచ్చపెట్టి పాతకములఁ గూలతున్నె ... భాగ. 6. 517.

4. ఉపయోగించు, అనుభవించు.

శా. ఏలా వేయును విన్నవింపఁగఁ ద్రిలోకేశా మహేంద్రాదిది, కావలై శ్వర్యము వెచ్చపెట్టు కొను మింకన్ సృష్టి నష్టంబగున్ ... వరాహ. 10. 18.

అ. వలసినట్లు దివ్యవస్తువులెల్ల నా, యిచ్చవచ్చి నట్లు వెచ్చపెట్టి .... ప్రభా. 1. 85.
("నా యిచ్చ ననుభవించి వెచ్చపెట్టి" అను పాఠాంతరమున "వెచ్చపెట్టు = వ్యయపఱచు, వెచ్చించు" అని యర్థము.)

వెచ్చపోవు అ. క్రి. (వెచ్చము + పోవు) 1. వ్యయమగు, తఱుగు.

చ. తన ధన మించుకంతయు వృథా వ్యయమైనది లేదు వైష్ణవార్చనలకు వెచ్చపోయినది సర్వము ... పరమ. 4. 148.

సీ. కళ వెచ్చపోని నిర్మల చంద్రబింబంబు పరభృతంబంటని సరసకీలము ... రామా. 4. 64.

2. నశించు, చచ్చు.

ఉ. ... ఆలిని బిడ్డల న్విడిచి యాకటి చిచ్చున వెచ్చపోవు వారేలిక బంటు వాసి యొకయించుక లేక కృశించువారునై, తూలె జనంబు మీన శని దోషము దాఁకి నిరస్త సస్యమై ... కాళ. 3. 153.

వెచ్చము వి. (వి. సం. విసర్జనమ్) 1. వ్యయము.

గీ. వెచ్చమన్న దానంబఁట వేఁడువాఁడ, ధీశ్వరుండఁట తాము పతివ్రతలఁట .... క్షేత్ర. 6. 90.

క. ఈ మెటు వెచ్చము చేసిన, నామేరు మహాద్రి యంత యర్థంబైనన్; వే మొదలికి మోసంబగు ... విక్ర. 2. 167.

క. ఎచ్చోగజ ఘోటక్రియ, తచ్చగ్రాణ సుభట జీవిత ద్విజసురవూ, జోచ్చ నిజభోగములకగు, వెచ్చము వెచ్చంబుగాదు విత్తంబునకున్. ఆము. 4. 262.

2. ఇంటి వాడకమునకుఁ గావలసిన చిల్లర సరకుల యప్పు.

ఉ. వెచ్చము వెట్టుమన్నఁ బదివేలకు నుద్దరు వాల్లరు .... పి. శకుం. 1. 78.

సీ. బచ్చుయి వెచ్చంబు లిచ్చురొక్కపు దొరదళవాయియై కొల్చు చిలువ తాల్పు ... అచ్చ. రా. సుం. 41.

3. ఇంటి వాడకమునకుఁ గావలసిన చిల్లర సరకు.

క. ఎల్లుండి సమారాధన, చిల్లర వెచ్చములు గొనఁగ శీఘ్రమెయిది యీ, పల్లియ సంతకుఁ జని ... శుక. 2. 183.

వెచ్చించు స. క్రి. (√ వెచ్చము.) వ్యయపఱుచు.

సీ. అశ్వగో మహిష రూప్య సువర్ణ వస్త్రంబు లెన్ని వెచ్చించిన నేమిఫలము ... భీమ. 4. 32.

క. ఐనను బతికార్యము తన ప్రాణము వెచ్చించియైన భటునకుఁ జేయంగా నగు ... ప్రబోధ. 3. 69.

వెచ్చు అ. క్రి. 1. క్రాఁగు, తప్తమగు.

ఉ. వెచ్చెన మిన్నభంబు పరిపీత శరార్చుల దైత్య సైన్యముల్, విచ్చె ... కకు. 2. 123.

గీ. ... అట్లు సిద్ధుఁడరుగ నమ్ముగ్ధ మృతిఁబొందె, విరహవహ్నిచేత వెచ్చివెచ్చి భోజరా. 3. 70.

ద్వి. పాముచే నీవు లోఁబడియుండు టెఱింగి, వేమాఱు శోకాగ్ని వెచ్చుచుండితిమి. ద్వి భాగ. 2. 23. హ.

సీ...గీ. వెచ్చెనవఁగం దె ననఁగను వేఁగె ననఁగఁ, గమలె ననఁగను నేకార్థములుగ. ఆం. భా. 3. 99.

2. సంతాపము నొందు, పరితపించు.

క. అచ్చపు వెన్నెలచేఁ గడు, వెచ్చుటలును మాన మెదలి వెడవిల్తునిచే, నొచ్చుటలును బ్రియుఁ జుచ్చిని, ముచ్చటలును విప్రలంభమునఁ జెపఁ దగున్. కావ్యా. 3. 123. వ.

ఉ. మచ్చిక రెట్టిగాఁగ దన మందిరమొంది యభీష్ట వస్తువుల్, నెచ్చెలు లెల్లఁ బొంది సుఖలీలఁ జరింపఁగఁ జేయలేమికిన్, వెచ్చరి యూరుప నించుకొని విన్నఁదనంబును బొంది నెవ్వగన్, వెచ్చినయట్లు సజ్జనుఁడు వేఱొక దుర్దశచేత నొచ్చునే. కేయూర. 3. 274.

సీ. కుడువ వేడుక పుట్టి కడియు నోటికిఁ బోని వేదన వెడవెడ వెచ్చివెచ్చి ... వాసిష్ఠ. 1. 124.

3. కాలు, దగ్ధమగు.

వ ... అలాట లోచను లోచనంబు చిచ్చున నతండును వెచ్చి నిన్నుఁ గూడెనే ... హర. 3. 91.

ఉ. చిత్తజవైరి ఫాల శిఖచే జగ మెల్లను వెచ్చఁ జూచెనో, యిత్తెఱఁగంటి పట్టమున కే నిటులుండక యుండ నెవ్వఁడే, నెత్తులు వెచ్చెనో... వాల్మీకి. 3. 7.

4. మండు, జ్వలించు.

ద్వి. వేఁడి వేలుపుడిగి వెచ్చి ద్వీపంబు, తీడేర్చ జేతి ... ద్వి. హరిశ్చ. పూ. 1157.

వి. వేఁడిమి.

కం ... ముచ్చిచ్చునను వెచ్చనుర ... అము. 3. 28.

వెజ్జరికము వి. (వెజ్జ+అరికము) వైద్యము.

క. వేరని వెజ్జరికము దా, వేరుతు నని రాజ పురుషునికినితరునికిన్, జూరాదు లిడిన దుర్జ్ఞ, నారసికొనవలయు నుత్తమాధమ విధులన్. విజ్ఞా. 2. 67.

వెజ్జు వి. (సం. వైద్యః.) వైద్యుఁడు, భిషక్కు.

ఆ. ఇన్ని సంకటముల నిబ్బంగి నెంతయు, నొగులు చిత్తవృత్తి నొవ్వదీరఁ, వెజ్జ వీవకావె ... భార. ఉద్యో. 3. 26.

శా ... వేరం బెత్తిన భాత చెయ్ది యిడుపన్ వెజ్జెవ్వఁ డూహింపఁగన్. దశకు. 2. 89.

ద్వి. వెజ్జులు వచ్చిన వేగ మాన్పెదరు, లజ్జింపనేఁటికి లతాంగి నీకు ... రం. రా. అయో. 92. పా. 10. పం. (104 5. నవ్య. పం.)

ద్వి. మందు వెట్టఁగ లేము మనఁ జేయలేము, వెరశ నంపఁగ. లేము వెజ్జుఁ దేలేము ... ద్వి. హరిశ్చ. ఉ. 1933.

వెజ్జుఁదనము వి. (వెజ్జు+తనము) వైద్యత్వము. వైద్యుఁడయి యుండుట.

గీ ... కడవనాడకు చాలు నీ గొడవయేల, వెజ్జుఁ దనమేల యని మది లజ్జవొడమి. మనుచ. 5. 13.

వెజ్జురాలు వి. (వెజ్జు+ఆలు.) వైద్యముచేయు స్త్రీ.

గీ. అనుచు వారలు పలుకంగ నాతుణమున, జయను విజయను దోడ్కొని జవన గతిని, వెజ్జు రాంద్రును మీరు నా బిడ్డచెంతఁ, బదిలముగ నుండుఁడీ యంచు వనముఁ జేరి. పార్వ. 4. 167.

మ. ... ఉగ్రదశ వక్త్రిభృచ్ఛిరోభారమున్, శమ మొందింపఁగ వెజ్జురాలయిన కాంతన్ భక్తి భావించెదన్. చంద్రా. 1. 2.

వెటాక్ర(టకా)రము వి. ఎత్తిపొడుపు.

శా. కాని మ్మెంత ప్రయోజనం బనుచు వెటాక్రరంబుగాఁ బల్కు, నాభానోత్తంసముఁ జూచి ... రంగా. 2. 45.

వెట్ట వి. 1. వేడిమి.

గీ. అట్టి వేసవి బెడిదంబు వెట్టకతన, నేల నందందు విరిసిన నెఱియలందు ... వాల్మీకి. 2. 70.

(మార్తాండుఁడు) గీ. త్వష్ట కన్యక సంజ్ఞ నుద్వాహమయ్యె. న వ్విలాసిని యమ యమునాహ్వయములు, గలుగు కొడుకును గూఁతును గనియెఁ గని ని, జేశ్వరుని మేనివెట్ట సహింప లేక. వరాహ. 5. 89.

సీ. ... జిగి దొండ పండంచుఁ జేరవచ్చిన చిల్క బలువెట్ట దిగులొంది పరువు లిడఁగ ... ఇందు. 3. 28.

2. వేసవికాలము, వెట్టకారు.

చ. సరియగు నిట్టి వెట్టలను సర్వము నంచు ... అము. 2. 47.

3. తాపము.

ఆ. ... కాంత నామధేయ మెంతయుఁ గైకొని, చిలుక నీకు వెట్టసేయఁదగునే ... కవిజ. 2. 50.

గీ. ... పేకగేస్తుల కొంపలు బిట్టుగాతెఁ, బజల వెట్టలు వడినింకఁ జాతెనపుడు. అచ్చ. రా. కిష్కిం. 67.

విణ. వేఁడి, ఉష్ణము.

గీ. వెట్టదివసముల మడుఁగుల మట్టి గలఁచ, బుడ బుడధ్వని వెడలు బుద్బుదములందుఁ, జిలుప చిలుపని సేకుల జిడ్డుదేలు ... మనుచ. 4. 17.

సీ. రే రాచ గేదంగి రేకు క్రొవ్వెదతోడ వెట్ట కన్ జేగురు బొట్టుతోడ. పాంచాలీ. 3. 77.

ఉ. వెట్టగ మందమారుతము వీవఁగఁ దోడనె వ్రోలెఁబై విరుల్, మిట్టిపడంగ ... సారంగ 2. 168.

చ. పరిసర చంపక ప్రసవ పంక్తులఁ బుట్టినవెట్ట. వావవల్, గరళములై పయిం బొరయగాసిలి వచ్చు మదాళి నీ పరం పరలు భవత్పదాబ్జము లపై నొలసెన్ ... ఉ. రా. 6. 43.

వెట్టకాలము మి. వి. వేసవికాలము, గ్రీష్మర్తువు.

వ. ఇట్టి బెట్టిదంపు వెట్టకాలంబున గట్టుపట్టి యిట్టిట్టవరాని తీరంబునఁ బంచాగ్ని మధ్యంబున నుండి ... మృత్యుం. 2. 45.

వెట్టచెవులతపసి (వెట్ట + చెవులు + తపసి.) ఉగ్రశ్రవసుఁడు.

గీ. విను నిరాహారి యెండ్ల కన్వెట్ట చెవుల, తపసి రాయఁడు ... నీలా. 2. 2.

వెట్టము వి. శత్రువు

సీ. కలువల చుట్టంబుఁ గలువల వెట్టంబుఁ దన రెండు కన్నులై తనరు వాని ...ద్వా. 2. 168.

వెట్టి వి. (సం. విష్టిః) ప్రతిఫలము లేక చేయుపని.

సీ. ఏరాజు రాజులనెల్ల జయించి మున్ వెట్టికిఁ బట్టె దోర్విక్రమముల ... మార్కం. పు. 35.

క. అట్టి ఘనపుణ్యవాహిని, నట్టంటనె యున్న యది ... వెట్టగదే భూమిఁ దిరుగు విడువు డురాశల్. భోజరా. 6. 302.

సీ. పలుక గల్గిన జాలుఁ బనులు సేయించును వెట్టిమైఁ జదలేటి పట్టిసైన ... యయా. 1. 13.

వెట్టిగొను స. క్రి. (సం. విష్టి) (వెట్ట+కొను) ప్రతిఫలమీయకయే పని చేయించు.

శా. ... వాలాయంబున మమ్ము వెట్టిగొనుచున్ వర్తింపుచున్నారు మీ, రాలన్యం బొనరించినన్ బ్రదుక శక్యంబెట్లు మాబోంట్లకున్. భీమ. 4. 119.

చ. మదమున నింద్రుఁ డాదిగ సమస్త నిలింపుల వెట్టిగొన్న వా,డెదుర మృగాక్షి నీవకట హీన పరాక్రము రాముగిముఁ జెప్పెదవు ... భా. రా. అర. 2. 105.

వెట్టిజవరాలు వి. ప్రతిఫలమును గోరకయే వచ్చి పని చేయు స్త్రీ.

సీ. ... గీ. పేరుగల యట్టి జన్నంపుఁ బైరుఁజాఁప, వెట్టి జవరాండ్ర కిరుగోరు వెట్టు కావు, లట్టి యచ్చరజాతిలో మొట్ట మొదలి, పేరు గలదాన మేనక పేరుదాన. చంద్రా. 3. 101.

వెట్టివాఁడు వి. గ్రామమునందు దినబత్తెము లేక వెట్టి పని చేయువాఁడు.

సీ. వెట్టివానికి నేల విమల విచారంబు పరదూషకున కేల పరముచింత ... నీతి శ. 3.

వెట్టీఁడు విణ. (వెట్టి+ఈఁడు) ప్రతిఫలము లేక చేయువాఁడు, వెట్టిచేయువాఁడు. (శ. ర.)

వెడ విణ. 1. అల్పము, కొంచము.

ఆ. వేగజాము గలుగ వెడనిద్రఁ బొందుదు ... భార. అర. 5. 308.

చ...ససంభ్రమతం జనుదెంచె నల్లన, ల్లన వెడభీతి దోపఁజనులన్ వెగడయ్యెడు దృష్టిఁ జూచుచున్. భార. విరా. 1. 276.

ఉ. ... నెన్నడు మొకించుక గౌరవమందెఁ గోరికల్, నెక్కొన నిక్కెనారు వెడనిద్ర కనుంగవఁ జేరె నింతికిన్. చంద్రా. 1. 100.

చ. వెడనగ వంకురింపఁ బృథివీ వరసూనుఁడు పల్కె ... సారంగ. 2. 64.

2. తుచ్ఛము.

క. జడమతులైన జనంబుల, వెడమాటలు మానవి నిదియ వెరవు ... నిర్వ. 8. 119.

క. ఈ వెడమాయల నిప్పుడుఁ, బో విడువవు .... భార. శాం. 6. 184.

ఉ. ... అదియొప్పని లాగయి మీకుఁ దోఁచినఁ, బొంఁడెటకైనఁ దక్కఁ వెడబుద్ధులఁ బోయిన నే నవశ్యమున్, దండన సేయుదున్ ... పరమ. 2. 64.

క. వెడ దెరువు లిచటఁ జెల్లవు, పుడమివహాహా దొంగలానఁ బొడిచినఁ గోకల్, విడుతురె ... కళా. 3. 204.

3. వికృతము.

క. వెడగోఁతల నెత్తురోలుకఁ, బడఁద్రోచినఁ వచ్చి కుక్క పదువు వెనుకకున్, జడిసెఁ గబళింప నొల్లక ... భార. శాం. 3. 508.

క. బుడబుడ నెత్తురు గ్రక్కును, వెడరూపము గాల్చి గ్రుడ్లు వెలికుబుక ... భాగ. 3. 701.

సీ. తొడగులు సడలి కుత్తుక వెండి మిక్కిలి వెడ రూపులై పడ్డ వీరభటులు ... జై. భా. 2.78.

4. వ్యర్థము, వట్టిది.

ఉ. ఆవల వచ్చు నాపదల కన్నిటి కోర్చి లతాంగిఁ గూర్చి కాఁకి వెడమాటల న్మనలఁ దెన్ని విధంబులఁ జూపి చెప్పినన్ ... భార. విరా. 2. 78.

క. మీకును మీపతి యానతి, మాకును మా భర్త యాజ్ఞ మన్నింప దగున్, వాకోవాక్యమ్ముల వెడ, వాకాట్లం బల్పుజంబు వలవదు సేయన్. శివరా. 4. 70.

చ. హృదయము లెప్పుడుం గదియకే తలచౌ వెడ కౌఁగిలింతలన్, గదిరెకు మేలు కార్యములఁ గల్గక మాటల యందె కల్గు పెన్నదురులు వట్టి శైత్యములు చాల ఘనంబయి ముందు వేసవిన్, బొదలఁగ నిల్చెనంపతుల పొందుల నార్యుల పొందు కైవడిన్. ఆము. 2, 62.

5. అసత్యము, కల్ల.

సీ. వన్నె లుపచరించి కమ్మ సన్నలుచేసి వెడ మాటలను బ్రేమ గడలు కొలిపి. ప్రబోధ. 1. 75.

సీ. వెడత్రోవ మును జెప్పి వడివన్వఁ దిరుగు నధ్వగుల కొలఁది యపత్రపయు మరల ... ఆము. 4. 163.

ఉ. అతని పాలికేఁగి వినయంబునఁ జాగిలి మ్రొక్కి దీనతా, న్వితయుఁ బోలెఁ గొంత వెడ తొంకుపల బాష్పకణంబు లశీకం, జాతముల న్వెడలుచు టయు ... పరమ. 3. 205.

ఉ. ముంగిట నాడు పుత్రుఁ డతిమోదముతో ... చిలుగంతులతో వెడయేడుపుతోడ, డాయంగ.. ముద్దుమో, ముంగమియార ముద్దిడుట ముజ్జగ మేలుటగాక యుండునే. కవిక. 1. 40.

6. కృత్రిమము, తెచ్చిపెట్టుకొన్నది.

క. అడలడఁచి నెమ్మనంబున, వెడతెలివొడఁ గూర్చి ... నిర్వ. 8. 131.

సీ. వెలవెలనై చాల వెడనవ్వు వహియించి మురిపెంబు దఱిగిన మోమువాని ... ఉ. రా. 6. 205.

7. పిచ్చి.

క. కడతలఁపు లుడిగి సంధికి, నొడఁబడు మిది యెన్న... భార. కర్ణ. 3. 273.

8. నిర్హేతుకము. నిష్కారణము.

క. ...కరుణారహిత, త్వమునఁ దొలు మేన వెడ పగ, నమేయ నరవధము సేసినట్టి దురాత్ముల్. భార. అను. 5. 109.

9. వింత, ఆశ్చర్యము.

ఉ. దేవ! సురాధినాథ భవదీయ మనోబ్జమునందు వింతగా, నీవిధిఁ జింతిలంగఁ గత మెయ్యది? నేఁడు తపోనిమిత్త మెం,దే వెడవార్తగ లైనొ.. కవిక. 6. 49.

క్రి. విశే. 1. అల్పముగా, కొంచముగా.

క. చని వెడ వికసిల్లెడు నా,నన పద్మముతోడ ... భార. విరా. 2. 330.

సీ. వెడవాడు లీలారవిందయుగ్మము మాడ్కి సుదతి నీ కనుఁగవ సోలమందె ... నిర్వ.8.86.

సీ. .... విరళమై పక్షతి ద్వితయంబు వెడజాఱు జంచులోఁ కించుకాఱుచితముగ ... నైష. 1.98.

ఉ. ... చ, స్నేవల జాఱు కొంగు సవరించుచు వీడిన కొప్పుఁ బల్మరుం, జేవెడ దోపుచుం బలికెఁ జెందొవ చూపులు క్రేళ్లు దాఁటఁగన్. పారి. 4. 57.

2. వదలుగా.

సీ. చిట్రెవేలి పూసపై ఘటియిల్లు వెడపట్టుచిమ్ముల సురియ డా లుమ్మమ్మరముగ ... ఆము. 7.14.

వి. 1. ఇంచుక కాలము.

చ. అడరు నవాంబు ధారలు జటాటవిలోఁబడి విభ్రమించి వె,ల్వడి చను దెంచి రాలుగొని పక్ష్మములన్ వెడనిల్చి మోవిపైఁ,బడి .... కు. సం. 6. 767.

2. చెఱకు (ఈయర్థము మన్మథ ధనుస్సందర్భమునందే కనఁబడుచున్నది. 'పుష్పము" అని (శ్రౌ. ని.)

క. ఏణాక్షి నపుడు వెడనిం, గాణింగొని యలరుఁ దూపు గమిఁ జక్కెర యే, బాణముగాఁ గలిగిన కం, థాణపు దొరపింజ పింజ గాడఁగ నేసెన్. విజ. వి. 1. 62. (123.)

Phrase–(1) వెడ విలుకాఁడు = ఇక్షుధన్వుఁడు, మన్మథుడు.

చ. వెడవిలుకానికిం జెఱకు విల్లును గల్వలకోరి కోరికల్, గడలు కొనంగ నామనియుఁ గల్వల రాయఁడు నిచ్చి మన్నవం, బడయుడు వాని కెక్కుడుగ మౌర్వులు తామును గాన్కతెచ్చె నా,బడిబడి గంధలుబ్ధ మధుపమ్ములు రాఁజను దెంచెఁ దెమ్మెరల్. విజ. వి. 1. 211.

చ. వెడ విలుకాఁడు నెమ్మనము వేములుగేదఁగి తేకు వంకిణిం, బొడువఁగ మేను పాముపునఁ బొందక నిన్నభయ ప్రదానమే, నడిగెదనంచు రాఁగలిననైయిటు వెన్నెలవేఁడి వెన్కొనన్, గొడుగుల నీడ వచ్చితిఁ జకోరవిలోచన యేమి చెప్పుదున్. రామా. 6. 146.

(2) వెడవిలుతు(ల్తు)డు = ఇక్షు ధన్వుఁడు, మన్మథుఁడు.

క. వెడవిలుతు కీర్తిజాలము, వడుపునఁ జంద్రాతపంబు వాలుటయును .... భా. రా.యు. 38.

క. వెడవిల్తుఁడలరు వింటను, గడువడి విరితూపు లేర్చి కదియింపుచు న,పుడఁతిన్ రాచందురునిన్, గుడియెడమల నేసియేసి కో యని యార్చెన్. యయా. 5. 111.

(3) వెడవింటివాఁడు = ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

ఉ. ఆ కమలాక్షి యింపున దృగంచల మించుక మూసి హర్ష బా,ష్పాంకుల కోణశోణరుచు లగ్రమునం జనఁజూచు చూపు తీ,రై కనుపట్టెఁ దమ్మరసముట్టు కొనన్ వెడవింటివాఁడు క్రో,ధైక ధురీణతం గలచి యేసిన సింగిణి కోలయో యనన్. మనుచ. 3. 90.

(4) వెడవింటిజోదు = మన్మథుఁడు.

క. వడి వేలవేల సిరసులు, గడఁగి జెడంగయిరి కుంతికాంచిన కొడుకుల్, వెడవింటి జోదు మెరవడిఁ, గడిగిన నారాచ పంచకంబో యనఁగన్. పాంచాలీ. 4. 14.

(5) వెడవింటిదొర = మన్మథుఁడు.

సీ. వెడవింటి దొర దాడివెడల నుత్సాహించుఁ జిలుకపైకములు విందులకుఁ దిరుగు...చంద్రా. 4. 141.

(6) వెడవింటితేఁడు = మన్మథుఁడు.

క. వెడవింటి తేని నేనియుఁ, గడకంటనె యేలు కొనఁగఁ గలవెల నవలా, పడకింటిలోన వింతగు, కడకంటఁ జరింతె నన్నుఁగాదని యవలన్. ప్రభు. 1. 737.

(7) వెడవింటిబోయ = ఇక్షుధన్వుఁడు, మన్మథుఁడు.

తరళము. పగలుమీఱఁగఁ బాంథకోటుల బాధ పెట్టుచు నుండు నీ, తొగతగుల్ వెడవింటి బోయకుఁ దోడువచ్చిన వాఁడవో ... విజ. వి. 3. 64.

(8) వెడవింటి బలుదంట = మన్మథుఁడు.

సీ. వెడవింటి బలుదంటఁ బొడసూపఁ గానీక ... నీలా. 1. 42.

వెడఁగు విశే. 1. వివేకము లేనివాఁడు; వివేకము లేనిది.

ఆ. భ్రమ విమోహ లోభ భయ పరిభూతనై, కొడుకు విడువనంత వెడఁగ నయ్యె. భార.ఆది. 6. 280.

క. మది ధృతిలేని వెడంగుల, మతిఁగలపిన సుమతికిం బ్రమాదము వచ్చున్, మతిఁ గలపిన మతిమంతుఁడు, సితచ్ఛదోత్కరము చేతఁ జెడ్డవిధమునన్. కేయూర. 3. 75.

క. ఓ వెఱ్ఱులార! యేటికి, నీ వెడఁగు విచారములు సహింపఁగ రాదా, యేవారికైన మేలా, చావులతర్కితములుగ్ర సంగ్రామములన్. భీమ. 4. 52.

ద్వి. గుడికేఁగి మీకింకఁ గొలువనేలనిన, వెడఁగు ప్రశ్నకు మీరు వినుడుత్తరంబు. బస. పు. 6. 182. పా. 832. పం.

2. వికృతము.

ద్వి. నీరాడి ముదుక వన్నియ మూరకుఱుచ, చీరలు వెడఁగు కుచ్చెలు వెట్టి కట్టి ... అ. మ. క. 1. 23. పా. 26. పం.

వి. 1. అవివేకము.

క. కార్యము తెలియఁగిట్టితి నీ. వార్యకరితమునకు జొచ్చి యాడెదు నీ కా, దుర్యోధను నవినయ మని, వార్యం బని యెఱుఁగరామి వలనో వెడఁగో. భార. ఉద్యో. 1. 818.

చ. కడు వనుఁ గన్నతల్లి కెవ గానల రామునిఁ గన్నతండ్రిగా, ముదుగని బత్తితోఁ గొలుచు చుండెడు తన్ను వెడంగుఁ బూని కా, అడవుల లోపలం గలకులాడిన దోసవు పంటయంతయుం, గుడిచితి వంచు నా మఱఁది కుఱ్ఱకు నిక్క మెఱుఁగఁ బల్కుమా. అచ్చ. రా. సుం. 90.

2. వికారము.

క. అని పలుకు పార్థు పలుకులు, విని పలుకక యున్న మనుజ విభు దెసఁ గోపించిన తన మది వెడఁగుడుపుచు, ననిలసుతుం డిట్టులనియె నాతని తోడన్. భార. శాం. 1. 114.

వెడఁగుఁదనము వి. (వెడఁగు+తనము.) అవివేకముఁ

చ. ... విచార విదూరుఁడు భీష్ముఁ డెంతయున్, వెడఁగుఁదవంబునం బనిచె వృద్ధుల బుద్ధులు సంచలింపవే. భార. సభా. 2. 9.

సీ ... ఒడికంపుఁ జేతల యొఱపెఱింగిన వింత పిడాపటు పనిగల వెడఁగుఁదనము ... కావ్యా. 2. 41.

వెడఁగుపడు (వెడఁగు+పడు.) అ. క్రి. 1. అవివేకము నొందు.

గీ. ... మేదుర మోహాంధకారమున వెడంగు పడఁడు సంసార నిస్సంగ సిద్ధిఁ, బొందుఁ గాల క్రమమున నప్పురుషవరుఁడు. భార. అశ్వ. 1. 195.

2. కలఁత నొందు.

సీ. గీ. ... అడరి కోర్కులు చిట్టు ముట్టాడ వెడఁగు పడిన యుల్లంబు పట్టునఁ బఱుప దనకు, వశముగాకున్న నెంతయు వంతఁ బొందు ... భార. విరా. 2. 292.

3. జడత్వము నొందు, మ్రాన్పడు.

క. వెడఁగుపడి యచటఁ బెద్దయు, వడి విలిచి తలం చుకొని యవశ్యంబును నిప్పు డితనిఁ దెగఁ జూడక చొప్పడునే యావిప్రశిశువు ప్రాణం బనుచున్. నిర్వ. 10. 78.

4. వికారము నొందు.

వ. కొమరారు దోరెపుఁ ద్రాళ్ళతోడన్ దిరుగుడుల వెడంగువడి వడి దప్పునట్లు త్రాళ్ళంగట్టువడి పొట్టలదురగ నిక్కి పరిసెనంబులు వేయు నవి యను ... మనుచ. 4. 23.

వెడఁగుపఱుచు స. క్రి. వెడఁగు పడఁ జేయు, వికారము నొందించు.

వ. ... ఎండతాఁకును రేయింటి యలజడియు నప్పటి యాఁకలియు నొడళ్ళు డిల్లపడం జేసి నను మొగంబులు వెడంగు పఱిచినను బొలివోని పౌరుషంబుల నయ్యిరువాఁగును గడంగి కల యన్ బెరసి పెనంగి ... భార. ద్రో. 5. 286.

వెడఁగుపాటు వి. (√వెడఁగుపడు) వెడఁగుపడుట, నిశ్చేష్టత నొందుట.

చ. బలిమిఁ దదీయు లప్పుడు సభాముని ముఖ్యుల రెట్టఁబట్టి యాతలఁ బడవైచుచుం దమకుఁ దామె యవారణఁ దత్తె దానవంబులు గొని కూరుచుండిరి తపోధనులున్ సురలు న్వెడంగు పాటొలయఁగ గ్రుక్కు మిక్కు మనకుండి రొదుంగుచు నక్కడక్కడన్. ప్రభా. 1. 82.

వెడఁగురుపడు అ. క్రి. (వెడఁగురు+పడు.) మాన్పడు, జడత్వము నొందు.

సీ. ... మాకు నీవూన్కి సమ్మతమేము దీనికి నీతోడివారము నీవు దప్పి, యున్న వాఁడవు నిద్రయును లేక యున్నేని వెడఁగురుపడియెదీ యడవిలోన. భార. సౌ. 1. 60.

(వ్రాఁత ప్రతిపా. 'ఎడగర' అపముద్రి.)

చ. ఉడుగక కన్ను నీరఁ గడు వొప్పఱి చాయలు చెడ్డ కన్నులున్, వెడఁగురు వడ్డమోముఁ బటు వేదనఁ గందిన యంతరంగమున్ ... హరి. పూ. 8. 155.

ద్వి. అక్కిలి పఱపక యఱగన్నుఁ గొనక వెక్కుక వీఁగక వెడఁగురు పడక ... పండితా. దీక్షా. 61. పొ.

వెడఁద విశే. 1. విశాలము.

క. వెడఁద యురంబును నన్నువ, కడుపును దృఢ కఠిన తనువు గల యాతనికిం, దడర ... భార. ఆది. 7. 222.

సీ. వేయి గుఱ్ఱములూఁపినిన వెడఁద యరద మర్థితో నెక్కి ... హరి. పూ. 4. 85.

గీ. సిడము నడిమికి వెనఁ ద్రుంచె వెడందఁ, వాతి దొడ్డతూపునఁ గురుసేన దొంగలింప ... భార. భీష్మ. 2. 49.

ఉ. విచ్చిన కమ్మదమ్ములకు విందులు పెట్టు వెడంద కన్నులున్. పాండు. 4. 49.

2. స్థూలము.

గీ. పిఱుఁదుఁ బిక్కలుఁ జెక్కులు చెడఁగుఁ దొడలు, వెడఁద యొడలును జన్నులు వెంద్రు కిడను, సందులేకుఁడ బలియుట ... హంస. 3. 133.

వెడఁదమోముమెకము వి. పంచాస్యము, సింహము.

సీ. వెడఁదమోము మెకంబు వడవులడాఁగించి ... నీలా. 1. 42.

వెడఁదవాతియమ్ము వి. (వెడఁద + వాయి + అమ్ము.) బాణవిశేషము, విశాలమైన వాయిగల బాణము.

వ. సురనదీసూనుండు వెరవుగల వనపాలకుఁడు శాకఫలంబులు దిగఁద్రోచు చందంబున మెఱుంగు లడరు వెడందవాతియమ్ముల నమ్మ హీశుల తలలు డొల్ల నేయుచు ... భార భీష్మ. 3. 63.

ఆ. అన్ని వెడఁదవాతియమ్ము లద్భుతముగ, నొక్కముష్టిఁ దొడిగి .... భార. విరా. 5.146.

వెడఁబడు=వెడలఁబడు అ. క్రి. (వెడలన్...పడు. వృత్తి నివర్ణవిశారము.) బయటఁబడు.

ద్వి. కడుపులోననె చచ్చి క్రచ్చఱఁగ్రేవు, వెడల కున్నను చూలు వెడఁబడకున్న, మసలక వెడ లంగ మందులువెట్టి, పసరంబు ప్రాణంబు పస నుగాఁ గాచు. నవనాథ. 1. 40. పొ. 10. పం.

వెడగఱవడు అ. క్రి. (వెడగఱ+పడు.) జడత్వము నొందు, (లేక) కాంతిహీనమగు.

చ. ఉడుగకకన్ను నీరఁ గడునొప్పు చాయలు చెడ్డ కన్నులున్, వెడగఱ వడ్డమోముఁ బటువేతనఁ గందిన యంతరంగమున్ ... హరి.పూ.8.155.

వెడచఱచు=వెఱచఱచు అ. క్రి. భయపడు.

క. ఎఱకల గాడ్పున నొగి వెడ, చఱవఁగ వడివిచి యతని శాతనఖములం, జుఱజుఱఁ జీరియు ముక్కునఁ, గఱచియు నొప్పించె వాఁడు గరు వలిసుతుఁడున్. భా. రా. యుద్ధ. 1704.

క. వడి నెగసి వాలములఁగొని, వెడచఱవంబఱచి దొంగ వీఁడు మనకు లోఁ,బడియె ననుచుఁ బిడి కిళ్లం, బడఁబొడిచిరి .... భా. రా. యు. 203.

లయవిభాతి. వెడచఱువ మొత్తియును దడఁ బడఁగ నొత్తియును ... భాగ. 10.ఉత్త.787

వెడతపసి వి. (వెడఁగు+ తపసి.) అవివేకతపస్వి.

గీ. వెడతపసినాలె నెద గొడ్డు వీఁగి కన్న, రాము నెడఁబాపు వతినిష్ఠురంపుఁ బలుకు, లలుకు తన వంటి పెనుదంట చేతఁగాని, మఘమునాచిన్ని పాఁపడే మనుచువాఁడు. చంపూరా. 2. 68.

వెడతుఱు వి. ఒకానొక చెట్టు. (వృ. వి.) (చూ. వెడ తుఱుపల్లి=వెణుతురుమిల్లి.) పి. శా. శ. 1024. Ep. Ind. 5.

వెడదప్పు దే. వి. స్వల్పదోషము.

సీ. బ్రాహ్మణ జనముల రాజులు పూజింతు రటు గాన్న వేను విప్రార్పవంబు, సేయుదు విప్రుని చేతన యిల్లెటి వెడదప్పువన యొండు వెరవు నాకు, దురితఁబు వాపంగ దొరకొనదు ... భార. అశ్వ. 3. 99.

వెడదారి వి. (వెడ+దారి) అపమార్గము.

సీ. జడదారి యొయ్యారి వెడదారితిరువో వడుగు నెత్తమ్మి దుమ్మిడియొ నితఁడు ... బహు. 4. 82.

వెడనగవు వి. మందహాసము.

క. .... మృదులకల భాషలఁ దొక్కు తైడు వెడ నగవులతోఁ, జిత్తభవుం డార్వ ననలు చిదుము నెపమునన్. మనుచ. 6. 80.

వెడపాడు అ. క్రి. బొత్తిగా పాడు.

సీ. వెడలించె నెవ్వాఁడు వెడపాడు బావిలో నూసర
వెల్లియై యున్న నృగుని... అప్పక. 4. 341.

వెడపేరు వి. తుచ్ఛపు పేరు.

చ. అని మునినాథచంద్రుఁడు దయారస ముప్ప
తిలంగఁ బల్కిన, న్విని యలివేణి తానిదియె
వేళయిఁక న్మఱి వీనిఁ దక్కఁగాఁ, బెనఁగక
యున్న నన్ను వెడపేరునఁ బిల్తురు లోకు
లంచుఁ... విప్ర. 3. 74.

వెడపోక వి. తుచ్ఛమగు నడువడి.

ఉ. పొట్టలు క్రొవ్వి కొన్ని వెడపోకల నట్టెలుచేసి
యిట్టటున్ గట్టిడులై నృపుల్ తెరువు గట్టరె
నారలఁ బొట్టుపొట్టుగాఁ, గొట్టక తూపులఁ
గదుపు కొట్టక ... చంద్రాంగ. 6. 65.

వెడమబ్బు వి. అల్పమేఘము.

సీ. అలరు వెల్తురులేని వెడమబ్బులు హిమాద్రి లేని
మంచులు వార్ధి లేని సుధలు ... నరసభూ.
5. 135.

వెడము వి. ఎడము.

సీ. వెడము వెట్టకరాని ప్రియుఁ గూరుపమవి రంభ
కిచ్చకమ్ములు పల్కి తెమ్మవిటుల... శ్రీరంగ.
10. 58.

వెడయేడ్పు దే. వి. కృత్రిమ రోదనము.

గీ. ఎదురుగాఁ బోయి వెడయేడ్పు లేడ్చిహారి,
తోడనిట్లని పలుకు మీ తోయజాక్షి ... దశకు.
5. 92.

వెడలఁగొట్టు (వెడలన్ + కొట్టు.) స. క్రి. వెడలించు,
పోనడఁచు.

ఉ. గొట్టుతనానఁ దన్ వెడలఁగొట్టిన దిట్టను రట్ట
డంచుఁ దోఁ,బుట్టువనౌట నొందనక పోయితి..
ఉ. రా. 2. 309.

వెడలఁబడు అ. క్రి. (వెడలన్ + పడు) స్వార్థమున
పడు.) 1. వెడలు, బయలుదేరు.

క. మించిన పనులకు నేరము, లెంచం బనిలేదు సీత
నెక్కటి నటులన్, గొంచు న్వెడలంబడి యే,
తెంచితిగా చాల నుస్థితిన్నిలు మింకన్. రామా.
7. 63.

2. వెలుపలఁ బడు, ఉద్ధరింపఁబడు.

గీ. హా సరోజాక్ష గోత్ర దుఃఖార్ణవమున, మునిఁగి
యున్నాఁడఁ జేయార్పు కొనఁగ లేక, నీ
కృపాదృష్టి పేరోడగాక యున్న, వెడలఁ బడు
టెట్లు మఖము గావించుటెట్లు. జై. భా.
1. 106.

వెడలబాఁటు వి. (√ వెడలఁ బడు.) వెడలఁబడుట.

చ. భువన భయంకరంబులగు పోరులఁ దమ్ముల
తోడఁ గూడ నీ,వు వెడలఁబాటు లెస్సయల
వుంజలము న్వెలయించు చోట ధ,ర్మువున
కొకింతయుం దొలఁగఁ ద్రొక్కమి యెంతయు
మేలు... భార. శాం. 1. 4.

వెడలఁబాఱు అ. క్రి. (వెడలన్ + పాఱు) వెడలు.

సీ. అడ్డకట్టఁగ నీక యల కేకరాఁతులు వెడల లజ
పొరఁజించి వెడలఁబాఱె ... చంద్రా. 5. 27.

వెడలఁబెట్టు స. క్రి. (వెడలన్ + పెట్టు) వెడలఁజేయు,
వెలివుచ్చు.

సీ. తోఁక నూరక మేను నోఁకఁగ నులివెట్టు
వెడవెడ నాలుక వెడలఁబెట్టు ... భాగ. 10.
ఉ. 544.

వెడలఁబోసికొను స. క్రి. చెప్పుకొను, ప్రకటించు
కొను.

చ. వెత వెడలంగఁబోసికొన వేఱొక నెచ్చెలిఁగాన
మిన్ దిశా,పతులకు నంతయుం దెలియఁ జాటు
టకై గమకించునో సుమీ, యతివయనన్ ....
రామా. 6. 132.

వెడలనాడు స. క్రి. (వెడలన్ + ఆడు.) 1. వెల్లడి
చేయు, వెలిఁబుచ్చు.

క. నీ యంగన కపటా చా,రాయతము మాకు
వెడలనాడుట తగదే, మీ యున్న రాత్రులంద
త,దీయ వ్యాపార మేము తెలిసితి మెల్లన్.
కేయూర. 3. 231.

2. తూలఁ బలుకు, ప్రేలు.

ద్వి. విను మీఁదెఱుఁగక వెడల నాడెదవు ... బస.
పు. 4. 50. పం.

వెడలించు స. క్రి. (√ వెడలు) 1. పాయఁజేయు,
తొలఁగించు.

క. వడవడ వడఁకుచుఁ గ్రమ్మఱ, నడుగులపై
బ్రాలి యో మహామతి యే నెక్కడఁ గర్మ
శేష మెక్కడ, వెడలింపఁగదయ్య దురిత విష
నిధి వలనన్. భోజరా. 3. 87.

గీ. ... గంధవహుఁడు, పతుల పయ్యెద వెడ
లించి చన్నుఁగవకుఁ, దప్పునేసియు దైత్య
చిత్తంబు వడసి. హర. 3. 4.

చ. పొలుపుగ గొల్లక్రొందలిరుఁ బోఁడుల కుల్కు
మిటారి గబ్బి గుబ్బలు బలువెన్న ముద్దలని
భావమునందల పోసిదాసి కంచెల వెడలించి
మాటికిని జేతుల నొక్కుచు హాంతకారియై,
యలఁతిగ నవ్వు వెన్నుఁడు దయామతి మాకు
బ్రసన్నుఁ డయ్యెడున్. రసి. 1. 3.

2. వెడలఁ జేయు, పైకి రావించు.

క. డయ్యఁ దిరిగించి దేవుఁ, డొయ్యన వెడలించె
నోరి యూర్పున నమ్మై, నయ్యమి వర్యుఁడు
వెలువడి, యియ్యనఁ గనుఁ గొనియెఁ దొంటి
యేకార్ణవమున్. హరి. ఉ. 9. 109.

గీ. కుంభసంభవుఁ డబ్ధితోఁ గూడఁ గ్రోలి, తజ్జ
లముతోడ వెడలింపఁ దలఁపఁడేని ... శృ.
నై. 2. 123.

ద్వి. ఎడనెడ బొక్కలనిడిన బాలకుల, వెడలించి
భక్షించు బేతాళతతులు ... హరిశ్చ. ఉత్త.
1630.

3. వీడఁజేయు, విడుచునట్లు చేయు.

గీ. ... ఎల్ల తెఱఁగు పనులు నారాత్రిలోఁ దీర్చి
ప్రొద్దు, పొడుపునకు మున్న వెడలించెఁ బురము
సకల, జనములను జీవధనముల సరకు వతఁడు.
భార. మౌస. 174.

4. వెడలఁగొట్టు.

మ. ... ధనగుప్తుం డొనరింపఁ బూనిన మహా
ధౌర్త్యంబు సర్వంబుఁ గాంచి నిజేచ్ఛం జను
మంచుఁ గంచి వెడలించెం గిన్కతో నల్లునిన్.
విక్ర. 7. 180.

5. ప్రవహింపఁ జేయు.

గీ. వెన్నెలరముబ్బి వెడలించె దీర్ఘికా మంద
సౌగంధిక మధునదంబు.... మనుచ. 6. 29.

వెడలిచేను అ. క్రి. (వెడలు+చను) వెడలి పోవు.

క. పెద్దపులి వెడలిచనె నని... దశా. 4. 40.

వెడలు అ. క్రి. 1. బయలుదేఱు. (రూ. వెలలు.)

క. వేగుటయు సత్వరంబుగ, నా గాంగేయుండు
మించి యనికి నడచినన్, సాగర తరంగముల
గతి, వేగమ తరతరమ మొనలు వెడలఁ దొడం
గెన్. భార. భీష్మ. 2. 167.

సీ. ... దైవ సైన్యంబు లీరీతిఁ దరతరంబ, వెడలి
మొనలేర్పరించి యుద్వేలవృత్తి. పారి. 5. 2.

తే. వలయు సవరణతోడ భూవల్లభుండు,
వెడలె వేఁటకు మృగయా ప్రవీణులైన, శబర
నాయకులుభయపార్శ్వములఁ గొలువ ...
విక్ర. 2. 131.

2. బైటవచ్చు.

ఆ. ... మూఁకలెల్ల జుట్టుముట్టినపుడు, వెడలునట్టి
తెరవు వినదానికేమి నా, చొచ్చు నేర్పు బల్కువుఁ
జూడు మధిప. భార. ద్రోణ. 2. 5.

గీ. దేవదేవ రక్షింపవె దివ్యమూర్తి, యనుచుఁ
బలుకు న వ్విప్రుని యార్తభంగి, చూచునప్పుడు
మురవైరి చూడ్కి కేల, వెడలె నాకునుఁ గన్నీరు
వేయునేల. ఉ. హరి. 2. 9.

తే. అబ్ధితో గూడ మునుగ్రోలు నౌర్వవహ్ని, యుద
రబిలమున నొకచోట నుండియుండి, జటిల వరు
నకుఁ గద్రూజ కటకకటక. విరహతాప విషం
బువ వెడలెనపుడు. పాండు. 1. 121.

3. వెళ్లు, కడచు.

తే. తపము గావింప వెడలె వత్సర సహస్రములు
మహాదేవుఁ డంత నా భూమిధర కు, మారి
గౌరి ననుగ్రహింపంగఁ దలచి.... వరాహ. 6. 16.

క. చావుఁ దలపోసి మానవుఁ, డేవగ దుష్కీర్తి
వారయకే దినములు పొం,దై వెడలునట్లు నడ
వఁగ, దైవంబామీఁద మేలుతాన ఘటించున్.
మనుచ. 4. 107.

తే. ... పాండు బహుళక్షపా పరంపరలు వెడల,
కిండిలో నేఁదు ముల్లరెయ్యె నిందుముఖికి.
ఆము. 5. 84.

4. సంచరించు, ప్రయాణముచేయు.

చ. ఎడపక మున్ను మింటిపయి నే తగులంబును
లేక మూకతన్, వెడలెడుచో ... ఆము. 4. 85

5. వ్యాపించు.

తే. మెడలు దునిమిన మీఁదికి వెడలు రుధిర, ధారలు మదాంధ పరిపంథి వీరభటక.బంధములు విల్పెఁజెక్కులు వగలు బిరుదు, బంట్లు పట్టించు కొను దివ్వె పోఁలు లనఁగ. వరాహ. 5. 28.

సీ. ... తే. వెడలు పేరెంచకును శరద్వృతముడిగి, వార్షికమె యొక్క ... ఆము. 4. 181.

చ. అడఁకువ మీకు నేమి యెడనతయమౌననుట విన్నబంబుగాఁ, గొడిదెఁడు దానతోయ మడుగుం దిగ దమ్ములు ముజ్జగంబులన్, వెడలు కోలం దిరై మగుణ విక్రమ హంస పరాగయుక్తిచేఁ, గడలు కొనంగఁజేయు నలకైతవ వామను విన్ను నెన్నెదన్. చంద్రాంగ. 1. 78.

6. తొలఁగు.

క. ... మనమున నాటిన మాటలు, వినుమెన్ని యుపాయములను వెడలునె యధిపా. భార. ఉద్యో. 2. 62.

సీ. ఏమార్గమునఁ జేసి యీ దుష్టసంసార దుఃఖంబు వెడలు .... వాసిష్ఠ. 1. 171.

7. పోవు, నశించు.

గీ. విష్ణుమూర్తులు కడ చన్న వేళలందు, నజుని మూర్తులు విబుధులు వెడలు నపుడు, కలదె నీకు నపాయంబు కాలకంఠ ... శివరా. 1. 105.

వ. క్రి. దాఁటు, లంఘించు. అతిక్రమించు.

ఆ. మడపి రకట జలధి వెడలి సన్నవుఁగ్రయ్య, మునిఁగి రూపడంగు జనులమాడ్కి ... భార. సౌప్తి. 2. 17.

సీ. గ్రహరాజు వాటెడు ఘంటాపథముదాఁటి చుక్కలు వొడతెంచు చక్కి వెడలి ... శృం. నై. 7. 87.

వి. బయలు.

ద్వి. వడతి కాళ్ళను జల్లివగ్గంబు గట్టి, వెడలికి వీడిపించెఁ దొడఁగి వాచిరువ, కులపతి యని యెడు కూరిమితేక ... పండితా.పురా.88.పా.

వెదలుచే(ల్చు) స. క్రి. (√వెడలు.) వెడలఁజేయు.

చ. అడలున నెంతయు న్గలఁగి యగ్గలికం గుడిచేయి సాఁచి మై, వడఁకెడు కొమ్మ కేలు చెలువంబుగఁ బట్టి యయాతినూతిలో, వెడలిచి యప్పుడమ్మ గువ వేనలికన్నులు మోము చెక్కులున్, మెడ చనుదోయి నెన్నడుము మేను విలుందునుగాంచి వేడుకన్. యయా. 3. 451.

క. వికసించు తమ్మినుండు మధుకరావళి వెడలి వెలుఁగు దొరగవఁ గాసారకలావంతుఁడు మునుగొంచక మ్రింగి వెడల్చు నినుప కురిపెణ మనఁగన్. రా. వి. 3. 31.

సీ. కుబుసంబు విడిచిన కొదమ నాగము తేవదొవ వెడల్చిన పువ్వుఁదూపు సరణి ... పరమ. 2. 31.

వెదలుపు(ల్పు) వి. వైశాల్యము.

చ. వెడలువు గల్గు నోటులోత వేయి ధరించి వియ న్నదీ జలం, బడరఁగఁ బుక్కిలించి రయమారఁగఁ దెచ్చి మహానలంబుపై, నెడపడకుండఁ జల్లనది ... హరి. ఉ. 8. 72.

క. ఆమడ నర వెడలుపు మూఁడామడ నిడివి యును గలిగి యతి రమ్యంబై, రామ ఘటకర్ణ పటు నిద్రామందిర మలరు మృదులతలను తతులతోన్. ఉ. రా. 2. 293.

వ. అదియును నూటుయో జన బల వెడల్పు మాటయేఁబది యోజనంబుల నిడువును ... భార. సభా. 1. 62.

సీ. రేఖలేరపడఁగ వర్థిలి వెడల్పయి రెమ్మ పసరు వాటుచు నిక్కఁ బసరుకప్పు ... మనుచ.6.27.

సీ. కంఠహారము దాఁగి గంగడో లుదయించె వెడ లుపు నిడువునై మెడ పొసంగె... కకు.4.159.

వెదవాదము మి, వి, వ్యర్థవాదము.

మ. గడు సొక్కొక్కఁడు నిత్య దూష్యలనుచున్ గంజాతులన్ రోయ నీ. వెడవాదంబుల కేమి వామదికి భావింపన్ సతిం బోల నివ్వడమిం గామిత వస్తువుల్ బరహితంబుంబోలు పుణ్యం బులే, దడరన్ ... మల్లభూ. 2. 35.

వెదవెద విశ. అతి సూక్ష్మము, అత్యల్పము, మిక్కిలి చిన్నది. (ఇది "వెడ" యొక్క ఆమ్రేడిత రూపము.)

సీ. వెడవెడ నూఁగారి వింతయై యేర్పడు దేరని వళులతో నారు నిగుడ ... భార.విరా.1.245.

చ. వెడవెడ కొండ లిడగునె వెంకట భర్త వసించు కొండకున్ సుద. 5. 64.

సీ. కుంభి కుంభముఁబోలు కుచకుంభ భరమున
వెడవెడ నడుములు వీఁగియాడ ... వీర.
3. 155.

క్రి. విశ. 1. మిక్కిలి యల్పముగా, కొంచము
కొంచముగా. (ఇది ప్రయోగములందు ద్రుత
ప్రకృతికముగాను, కళగాను గూడఁ గనవచ్చు
చున్నది. నిర్ధారక ప్రయోగము కనపడలేదు.
కాని కళయని. శ. ర.)

సీ. అదట నుపకరణావలి వెడవెడ యాదరించుట
రాగ మడరఁ దొడరి ... భార. విరా.
2. 238.

ద్వి. వెడవెడఁ దన కచ్చ వీడంగఁ జాఱి, వడి
మోము వగులంగ వాటంబు దాఁక ... ద్వి.
హరిశ్చ ఉత్త. 1108.

వ. ... మునివర్యులకు నృపవర్యుండు నమస్క
రించి వీడ్కొని విడిదలకు నరిగి మజ్జనాది
కృత్యంబులు వెడవెడం దీర్చి శకుంతలావ
లోకంబునకు లోకలోచనుం గనుంగొను
చున్నడు. పి. శకుం. 3. 146.

చ. వెడ వెడయేనుఁ దొల్లి యిది వింటి నముంగని
కుంతి యెంతయుం, జెడనది వైచిపోయె ...
భార. ఉద్యో. 4. 83.

2. బిగ్గఱగా.

వ. .... ధనుర్జ్యాయ నిష్ఠ్యూతంబులగు శరవ్రాతం
బులు వెడవెడ వార్చుచు పగఱ మొగంబులఁ
బ్రవేశించి పెడతల వెడలుచు .... కళా.
8. 110.

గీ. అనుచు వాలోయ కరశరాసన కఠోర, గుణ
విరావప్రతిధ్వని కుధర గుహల, వెడల వెడ
వెడ వార్చుచుఁ బిడుగు తునక, వంటి నారాచ
మున వదరంట నేయ. వరాహ. 7. 80.

చ. వెడవెడ వార్చుచున్ దిశలు బీటలువాఱ నదల్చి
రుద్రుపై, నడచిన నమ్మహారథుఁడు నవ్వుచు
భూతపిశాచ కోటిఁ జూచుచుఁ జని వేయఁ
జొచ్చె ... వరాహ. 5. 112.

3. మిక్కిలి వికారముగా.

సీ. లోఁక మూరక మేను సోఁకఁగ నులివెట్టు వెడ
వెడవెడ నాలుక వెడలఁ బెట్టు భాగ. 10.
ఉ. 544.

4. తఱచుగా.

క. వెడవెడఁ బొడమెడి యూర్పులు, ల్తుడుములు
తుడుములుగ వెడలదొడవులు నడలన్, ముడి
బొమ్మ జంకెన చూపులఁ, బడఁతుల వదరించి
కోప పరవశయగుచున్. చంద్రా. 2. 146.

5. అశ్రద్ధగా.

క. వెడవెడ యపవలుకులు చెవి,నిడి కొండొక సేపు
చింత యొనకరంబున పాలపడి యూరకుండి...
భార. శాం. 1. 56.

ఆ. మగడు చన్న దెసకు మనసును జనియున్నఁ,
జెయ్వు వెఱఁగు పడినఁ జెవులు సొరని, వృద్ధ
వనిత కథలు వెడవెడ నూఁకొంచు, నుండె నగఱ
నాగిలి యుత్పలాక్షి. విక్ర. 6. 113.

6. మృదువుగా.

గీ. ... వేగ వెడవెడ తడియొత్తి....అము. 5. 89.

7. అధికముగా.

గీ. మస్తకము వాంచి యుసురని మౌనముద్ర,
నేల బొటవ్రేల వ్రాయుచు నిలిచి కొంత,సేపు
వెడవెడ చింతించి శిరసొకింత, యెత్తి
సన్నంపు జెలుఁగుతో నిట్టులనియె. మనుచ.
3. 97.

8. మెల్ల మెల్లగా.

సీ. బడిబడిఁ గమ్మ పుపొడి నిప్పుకలు చల్లి వెడ
వెడగా గాలి నుడిసెనేవి... రాజ. చ. 3. 80.

చ. వెడవెడఁ గన్నుమూయుఁ బలవించుఁ గమంగవ
విచ్చు ... యయా. 5. 113.

సీ. ... పచ్చరా కట్నంబు వచ్చిక పట్టవి వెడవెడ
మునివ్రేళ్ల నడఁచిపోవు ... దశా. 1. 272.

9. దృఢముగా, గట్టిగా.

క. ... ప్లవంగుని మెడఁగడు, వెడవెడ బిగియించె
గ్రుడ్లు వెలికుఱుకంగన్. భాగ. 10. ఉ. 556.

వెడ్డరి విశ. (వెడ్డు + అరి[3]) వంచకురాలు.

ద్వి. పాపజాతులు విసపరులు వెడ్డరులు, మాటల
ముచ్చులు మందులమార్లు ... పండితా.పురా.
116. పా.

వెడ్డు విశ. కపటముతోఁ గూడినది.

ఆ. పాఱిపోయి వచ్చి బడిపొచ్చి యీ వెడ్డు, నిద్ర
వోవఁ గృష్ణ నీకుఁ దగునె ... పద్మ. 9. 272.

('ఆ. పాఱిపోయివచ్చి పడనొచ్చి యీగుహ' అని చి. ని. పా.)

ద్వి. వెడ్డుమాటలెకాని వేలుపులకవ్వ, దొడ్డవాఁడవుర భాద్రూఁ కలిఁదీర్ప ... ద్వి. శ. పా. 1. ఆ. 30. పా. 1. పం.

వి. వంచన.

సీ. ముమ్మ్వసుపాలితధనము వెడ్డునఁ గొన్న తరుణిమేదెప్పెటెడు వెరవు గొఱలి...దశకు. 5. 88.

వెడ్డుకొలుపు స. క్రి. పీడించు.

సీ. అతిమాత్ర మాయాస మనుభవించును గాక విటజనంబుల నేల వెడ్డుకొలిపె ... క్రీడా. 287.

వెడ్డు(పె)వెట్టు స. క్రి. (వెడ్డు+పెట్టు) వంచించు.

చ. అనవుఁడు మున్న యిట్లులనరైతిరి వోవఁగ నీను మిమ్ము నెం,దుమ గడువెడ్డువెట్టితి... భార. శా. 6. 301.

క. ధనముగలదు పుత్త్రిలు తే,రని యాసంబూపి యొరుని యాత్మజుఁ దానే,ర్పన వెడ్డువెట్టితగఁ తే,కొనె నేనియుఁ గృత్రిమంపుఁ గొడు కాతనికిన్. విజ్ఞా. ఆచా. కాం. 122.

తే. ఇట్టిగతిఁ జెల్వ నుమ వెడ్డువెట్టునొక్కొ, పెట్ట దది దా సృజించిన బిడ్డగాన, బొంకగుచు నంత కదియ త్రోపు వడు నొక్కొ, పడదబుఁడు చెప్పెనని వినఁబడియెఁ గాన. ప్రభా. 3. 10.

వెణఁద=వెడఁద విణ. విశాలము.

వ... అనంగ ధ్వజ పట కఠోర పాఠీనచ్ఛాయా దాయాదంబులైన వెణఁద కన్నులు తలచుట్టునుం బలిసి పొలయ ... భీమ. 2. 110.

ఉ. వంద సుతుం గనుంగొని వెణంద కనుంగవనించె బాష్పములే ... శృంగార రసాల వాలము. 2. (శ. ర.)

వెణుతురు=వెలుతురు వి. కరీరము, క్రకరము. (వృ. వి.)

సీ. కోరింద నలతుమ్మ గొటికె కోడారెయు వెణుతు రూఁడంగ దంతి వెర్రినిమ్మ ... హంస. 4. 9.

సీ. వెణుతు రవంగము వెలయుఁగరీరంబు ... ఆం. భా. 2. 53.

వెన్నాఁడు అ. క్రి. (వెన్ను^{2}+అడు.) వెంబడించు, వెంటనంటు.

సీ. పదములు దొట్రిలఁ బరువులెత్తెడివారి ననుకర్త వృత్తి వెన్నాడి చనదు ... వసు. 1. 56.

సీ. వెన్నాడి తత్సేన వీఁగఁదోలుటకును బృథురక్తమున నుబ్బు పెన్నసాటి ... రామ. 259.

మ. ... మాయావి యన్వాడు ... పాతాళము సొచ్చినన్ విడువకాశాఖా మృగాధీశుఁడా,తని వెన్నాడి ననున్ రసాతల బిలద్వారస్థితుం జేయుచున్ ... చం. రా. 6. 23.

వెన్నిచ్చు అ. క్రి. (వెన్ను^{2}+ఇచ్చు.) 1. వెనుదీయు, వెనుకకు మఱలు.

మ. నరుఁ డాఖిల పరాక్రముం డగుడు దైన్యం బంది వెన్నిచ్చి విచ్చి,రి వారందఱు దివ్య సంఘము నుతించం ... భార. కర్ణ. 3. 313.

2. (యుద్ధరంగమునుండి) పాఱిపోవు.

సీ. వెన్నీక రణములో విగతాసులగువారు వివిధాధ్వరములు గావించువారు ..., వరాహ. 10. 113.

సీ. ఇలఁగు భృత్తులకు వెన్నీని కూర్మిపతులు గోత్ర వర్గము బల్మిఁ గూల్ప నింద్రులు ... బిల్హ. 1. 30.

క. దగగొట్టి కలనఁబెట్టిన, మగఁటిమి వెన్నిచ్చి పాఱు మాళవ నృపతిన్, మగధపతి యట్టి తఱి నా,ళుగతిన్ వెన్నాడి కోటఁజొరఁదోలి వడిన్. రా. వి. 5. 16.

3. వెనుక దిరిగి పాఱు.

సీ. ... పగఱకు వెన్నిచ్చి పఱవక సంగర క్షోణిఁ గూలిన మహాశూరులకును ... దశా. 4. 95.

వెన్ను^{1}=వెను దే. అవా. 1. వీపు, పృష్ఠభాగము. (రతిదేవి.)

గీ. మెటిసి క్రొవ్వేణి వెంటిపై నెఱసిపొలయ, నడలు దరికొని వావిరి నఱచుచుండె ... కు. సం. 5. 565.

వ. మనుజపతి యమజులుం దానును వెన్నదన్నై. విందానువిందులుం గాంభోజుండును, శూరసేనుండును బుచ్చంబైరి ... భార. భీష్మ. 2.96.

వి. పృష్ఠభాగము.

గీ. ఉట్టిపడి త్రొక్కి గతిఁ దెల్ప మురగవైరి, వెన్ను వెన్నునఁ గొని విన్నువీథి కెగసె ... బహు. 3. 4.

సీ. జరఠ కచ్ఛప కులేశ్వరు వెన్నుగానరా జగతికి మిన్నేఱు దిగినచోటు ... మనుచ. 2. 7.

వి. 2. ఇంటివడి కొప్పు.

వ. ... పాడిల్లునుం బోలె వెన్నొఱగి ... కవిక. 4. 113.

వెన్ను[2] = ఎన్ను వి. వరి మొదలగువాని యెన్ను. కణిశము.

ఆ. ఉత్తముని కడుపున నోగు జన్మించిన వాఁడు చెఱుచు వాని వంశమెల్ల, చెఱకు వెన్నుపుట్టి చెఱుపదా తీపెల్ల ... వేమ. 2. భా. 2.

గీ. కలమ గర్భంబులా మహోత్పల దళాళి, పిక్కలకు నోడి తద్దయుఁ బీఁకెపాటి, వెన్నుచూపి తృణంబూని యెన్నరాని ... రసిక. 2. 101.

వెన్నుఁడు వి. (సం. విష్ణువు.) విష్ణుదేవుఁడు, కృష్ణుఁడు.

క. నరనాథ సమర్పిత మగు, విరవాదుల తండ యొప్పె వెన్నుని పాదాం, బురుహంబున నంగుటమున, నురలిన యాకాశగంగ కుపమానంబై ... నైష. 8. 115.

గీ. వెన్నునకు నస్మదాదుల మెన్నదైన, నపకృతి యొనర్పము ... ఉ. రా. 2. 23.

ఉ. వెన్నుఁడు ప్రీతిఁ జెప్పిన సవిస్తర వాక్పవిచయంబు తోడఁ బో,వన్న కుమార యిట్లయిన నాయువు శ్రీయును నీకుఁ గల్గు ... భార. ఉద్యో. 3. 348.

క. వెన్నుఁడు నవ్విభు దవ్వుల, గన్నంతన నిజ సమాధి కవితాసనమున్, గ్రన్నన విడిచి యెదురు సని, సన్నత మౌళియయి భక్తిసంభరిత గతిన్. హరి. ఉ. 6. 32.

క. ఎన్ని తెఱంగుల ముందఱ, విన్నను మురవైరి మహిమ ... నా, వెన్నుఁడు గైలాసమునకుఁ, జన్ ... గు శివునిఁ గన్న చందముఁ జెపుమా. ఉ. హ ... 67.

వెన్నుకేళాకూళి వి. (వెన్నుఁడు + కేళాకూళి) పాల సముద్రము.

ఆ. వె. పిన్నశౌరి యశము వెన్ను కేళాకూళి, విన్నవాఁకఁ బలుకు వెలఁదిఁ బుడుకు, కొడుకు రిక్కఱేని నొడలి చూపాడయని ... రామ. 197.

వెన్నుఁగాడి వి. (వెన్ను + గాడి) వెన్నెల, ఇంటి నడుకొప్పు ద్రామను. (శ. ర. పా.)

వెన్నుగుదియ వి. (వెన్ను + గుదియ) వీపుపై కొట్టుట కుపయోగించు కఱ్ఱ.

తే. గీ. మందులాడి చెడుగు మానిసి ఘాతంబు, పిసిఁడి బిచ్చగాండ్ల వెన్ను గుదియ ... చెన్న. 2. 24.

వెన్నుచూచు స. క్రి. (వెన్ను + చూచు) పాఱఁదోలు.

వ. నిర్జరులం దర్జించి, కిన్నరుల వెన్నుచూచి. హరి, 3. 9.

వెన్నుచూ(సూ)పు అ. క్రి. (వెన్ను + చూపు) వెన్నిచ్చి వెనుక మఱలు.

సీ. మురియ వైవగవచ్చు మొన దారసించిన శూరత్వమున వెన్ను చూపఁ డనుచు ... పాండు. 1. 63.

గీ. కలమ గర్భంబు లా మహోత్పల దళాళి, పిక్కలకు నోడి తద్దయుఁ బీఁకెపాటి, వెన్ను చూపి తృణంబూని యెన్నరాని, నావఁదల నంచుచుండె ననారతంబు. రసిక. 1. 101.

(వెనుఁగనఁ బఱుచు అనియర్థాంతరము.)

సీ. చనునె శత్రువుల వెంట మునుదాన తగిలి యవ్వీరులు నెగువంగ వెన్ను నూపి, పఱచుట ... హరి. ఉ. 2. 3.

పంచచామరము. అలంతులయ్య కూర్మి మస్తకాదులైన జోదుల, బ్బలారి వెన్నుసూపి వారపాచినాఁడ కాని నేఁ, డలంఘ్య బాహుశక్తిఁ దావకాజిలోన నుంచుఁ బి,చ్చలించి తెల్పెఁ దత్కథల్ వచః ప్రయోగ చాతురిన్. కకు. 2. 126.

వెన్నుదన్ను = వెనుదన్ను స. క్రి. (వెన్ను + తన్ను)

1. వెంబడించు, అనుసరించు.

సీ. చిన్ని వెన్నెల కందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ బొడమిన చెలువ తోఁబుట్టు మాకు ..., మనుచ. 2. 43.

చ. మొవలు గలంగినం గని సముద్ధత వత్తినదల్చి
వెన్నుద,న్ని నిలిచె దానవేశ్వరుఁడు ... నిర్వ.
3. 13.

మ. గడఘోఁజు వ్వెనుదన్ని నిల్వ విలుమూఁక
న్వెంబడిన్ గాఁపుగా. నడవన్...చంద్రా. 6.73

ఉ. ఆ హరి వెన్నుదన్ని కుసుమాయుధ సాత్యకి
సాంబ సారణుల్, బాహుబలంబు మీఱఁగఁ
గృపాణ శరాసన సాయకాది సన్నాహము
తోడ నిల్చి ... చిత్రభా. 8. 12.

సీ. ధారాధరము వెన్నుదన్ని పుట్టిన చాయనున్నదీ
బింబాధరోష్ఠి వేణి ... విజ. వి. 2. 106.

(ఇట ఔపమ్య ద్యోతకము)

2. తిరస్కరించు.

వ. వెన్నడుముల విన్ను వెన్నుదన్ని ... మనుచ.
5. 101.

అ. క్రి. వెనుక నిలుచు.

ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణ సుతుం
డును కర్ణుఁడున్ బలు,త్రాణ పరాయణత్వమున
దర్పసముజ్జ్వల భంగి మల్ల స,ద్బాణ పరంపరల్
గురియఁ బార్థివుఁడున్ వెనుదన్ని చూడ న,క్షీణ
జవంబునంగవియు సేనకు మార్కొన నగ్గ
లించితే. భార. విరా. 5. 278.

వ. ... వెన్నుదన్ని చూచు నవసరంబున ... ఉ.
హరి. 3. 66. (శ. ర. ప్రా.)

వెన్నునడుగు విష్ణుపదము, ఆకాశము.

గీ. ... జక్కవలు వెన్ను, నడుగు వట్టుక మొటి
వేయఁ దొడఁగె నపుడు. అచ్చ. రా. అయో. 15.

వెన్నువిఱుగు అ. క్రి. ధైర్యము కోల్పోవు.

వ. ఇట్లు జంభాసురుండు ... పడినం దారకుండు
వెన్ను విఱిగి పడి నిశ్చేష్టితుండై యున్న ...
కుమా. సం. 12. 857.

వెన్నునమ్మెట వెన్నుపైని కొట్టుట కుపయోగించు
నమ్మెట.

చ. మద మొదవంగ మూషక కుమార సమూ
హము వెన్నునమ్మెకై, మొదవిన వాల
మార్చుచు ... భోజరా. 4. 20.

వెన్నున(చే)ఱచు న. క్రి. (వెన్ను + చఱచు) వెంబ
డించి తఱుము. (అనూరు వర్ణనము.)

సీ. జంకించి పర పృథగ్జన కోటి చందానఁ గఱకు
చీకటి వెన్ను నఱచు వాఁడు ... కాశీ. 3.234.

వెన్నుసొచ్చు న. క్రి. (వెన్ను + చొచ్చు) వెనుక.
జేరు, శరణొందు.

సీ. విప్రులఁ జుట్టల వెన్నుసొచ్చి యట్టివారిని గొలి
చిన వారిఁ బ్రజల, హర్షంబుతోఁ గాచి
యన్యాయ ముడుపుచు ... ద్వా. 7.

వెన్నెక్కు అ. క్రి. (వెన్ను + ఎక్కు) గర్వించు.

ద్వి. నిన్ను నీ వెలుఁగక వెన్నెక్కి క్రొవ్వి
కన్నులఁ గానక కలకంఠ మూర్తి, నొడలు
గల్గగఁ జూచి మొరునిగాఁ జూచి ... పండితా.
పురా. 95.

వెన్నెముక వి. (వెన్ను + ఎముక.) వీపు నడిమి
యెముక. (శ. ర. పా.)

వెన్నెల¹ వి. (వెల్ల + నెల.) 1. చంద్రిక. (చందు
రుని) తెల్లని కాంతి.

చ. .... చందురు మనుసోగ వెన్నెలలతోఁ దులఁ
దూఁగెడు తద్గుణంబులన్. నైష. 1. 50.

చ. వలిమల యల్లువాఁడు తలవాఁక ధరించిన
పూవుగుత్తి వేల్పు,ల గమిజీవగఱ్ఱ యుడివోవని
చల్వల కెంకి వెన్నెలల్, మొలచిన పాదు ...
పారి. పీఠి. 6.

2. వెన్నెల వంటి కాంతి.

ఉ. ... నా సఖ, నీ కనుదోయి వెన్నెలలు నిండక
కోర్కులు నాకు నిండునే. ఉ. హరి. 1. 62.

సీ. పిడెంపు బలుకెంపు విరిసి వెన్నెలగాయ పరిగింజ
నొకటఁ బల్వరుస ... ఆము. 1. 60.

3. ఒక విధమైన యాట.

ఉ. అల చిమ్మన చీఁకటి చూట మొట్టియా వె,న్నెల
లాట మెట్టినటు విన్నలమెన్ మును మున్ని
లాస్థలిన్ ... ముకుంద. 3. 53.

వెన్నెలకందు = శ్వేతచందురుఁడు.

సీ. చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ బొడ
మిన చెలువ తోఁబుట్టుమాకు ... మను. 2.43.

వ్యావ. అడవిగాయు వెన్నెల నిష్ఫలము.

క. అతివల హృదయము లాఁగసి, రతికలనద్దేల్పలేని
రట్టడిరూపున్, జతురతయు జవ్వనంబును, విత
యచుమీ యడవిఁ గాయు వెన్నెల రీతిన్.
శశాం. 3. 78.

ఇల్లే: కానఁగాచిన వెన్నెల.

వెన్నెల[2] వి. నతివిశేషము; వందనభేదము.

సీ. జోహారు నీకు మంజులకీర రుకాక చిన్నివెన్నెల నీకు జిత్తజన్మ ... ఇందు. 3. 87.

వ. శ్వేతగిరి యందలి సింహాలోచనునకు వెన్నెల ధర్మపురియందలి యోగానందునకుఁ గొల్వు మ్రొక్కి .... ప్రబంధ. 1. 880.

వెన్నెలకుప్పలు వి. బ. బాల్యక్రీడావిశేషము.

సీ. దాఁగిలి మ్రుచ్చులాటలు గచ్చకాయలు వెన్నెల కుప్పలు తన్ను బిల్ల ... కాశ. 3. 33.

తే. గీ. అనపుఁ గప్పురపుం గుప్పలవనినుంతుఁ, గూర్మి నను పేర్మి వెన్నెల కుప్పలాడు .... శా. వి. 2. 23.

సీ. రమణీయగతిఁ జకోర కుమారికలు గుంపు గొని యాడు వెన్నెల కుప్పలనఁగ .... పి. శకుం. 2. 183.

వెన్నెలకూన వి. బాలికా క్రీడావిశేషాలు.

సీ. చేతుల కణఁగవీ చెలువ చెక్కు లటంచు వెన్నెల కూనకు నన్ను బిలరు ... పార్వ. 2. 21.

వెన్నెలకోలు వి. నమస్కారము, వందనము.

రగడ. విష్ణుపురంబున విలసిల్లు మహావిష్ణు స్వామికి వెన్నెలకోలవి ... హంస. 4. 213.

వెన్నెలగీము వి. (వెన్నెల+గీము.) చంద్రుఁడు.

సీ. కటిక చీకటికి నగ్గంబైన రే వన్నెలాఁడి వెన్నెల గీము, గూడుచెల్ల ... ఉ. రా. 5. 160.

వెన్నెలగుత్తి వి. (వెన్నెల+గుత్తి.) చంద్రుఁడు.

వ. తెల్లని దివిరాజ, సుడివాలు కేలునఁ దనరిన యొడయ, కాకరా వెన్నెలగుత్తి కన్దోయి మన్నిడడ ... ప్రబంధ. 216.

వెన్నెలపాపఁడు వి. (వెన్నెం+పాపఁడు.) చంద్రుఁడు.

సీ. వెలఁదిరో యీతడే వెన్నెలపాపని పువ్వుగాఁ దురిమిన పుట్టుభోగి ... వీర. 3. 157.

వెన్నెలపులుఁగము వి. (వెన్నెల[1]+పులుఁగము.) క్రీడావిశేషము.

వ. సరస సల్లాపంబుల వల్లభులంగూడి వెన్నెల పులుగంబులాడు ప్రీడావతులును ... వరాహ. 4. 155.

వెన్నెలపులు(ల్గు)గు వి. వెన్నెలకు సంతోషించెడి పక్షి విశేషము, చకోరము.

గీ. పొసఁగరే యింతి వెన్నెల పులుఁగుగములఁ, బెనుచుటకు మేత నించియుంచిన వెడంద ... అచ్చ. రా. అయో. 18.

సీ. వెడఁద గూడులనుండి వెన్నెల పులుఁగులు తెమలె నా నేత్రాంచలములు తెలుక ... ప్రబంధ. 290.

చ. స్ఫురిత నవోత్పల ద్యుతులు చొప్పడ యామిని కామినీ ధవ, స్మరహార మూర్తియై తదుము మూర్ఛిల వెన్నెలపుల్గు వేలుపుం, దొరల కొసంగఁబూని ... కృ. శకుం. 2. 194.

వెన్నెలప్రోవు వి. (వెన్నెల[1]+ప్రోవు) వెన్నెలలో బాలురు కుప్పలుగా నిసుక పోసియాడునాట.

సీ. మురిపెంపు నగవులు ముద్దు లేఁజెక్కులఁ బొద లుచు వెన్నెల ప్రోవు లాడ ... 1. 85.

వెన్నెలబచ్చె వి. (వెన్నెల+బచ్చె) చంద్రుఁడు.

వ. మీ మొగంబుల మిల మిలలు గిలుబాడ వచ్చెఁ జుమీ వెన్నెల బచ్చుమ్రుచ్చు ... వసు. 4. 23.

వెన్నెలబొమ్మ వి. (వెన్నెల[1]+బొమ్మ) వెన్నెలతో చేసిన బొమ్మ.

సీ. నడపాడ నేర్చిన నవకంపు లత లనఁ బోలు పొందు వెన్నెల బొమ్మలనఁగ ... ధనాభి. 2. 23. పం.

వెన్నెలరా వి. (వెన్నెల[1]+రా) చంద్రకాంతమణి.

ఉ ... బలు వెన్నెలరాల సరాల జాలురాఁ జిన్నెలఁ జూడముట్టి .. ముకుంద. 3. 53.

వెన్నెలరాచఱా వి. (వెన్నెల[1]+రాచ+ఱా) చంద్రకాంతమణి.

ఉ. వెన్నెల రాచఱా చలువ విప్పుటరంగులఁ జే జాళువా, కిన్నరలూని ... అచ్చ. రా. బాల. 120.

వెన్నెలరాయఁడు వి. (వెన్నెల[1] + రాయఁడు) చంద్రుఁడు.

చ. విను రతనంపు వంగడపు వెన్నెలరాయని మర్త్య పేరినన్ ... . అచ్చ. రా. యు. 256. (సూర్యవంశ శ్రేష్ఠుఁడని భావము.)

వెన్నెలతేఁడు వి. (వెన్నెల[1]+తేఁడు) చంద్రుఁడు.

చ. వికట జటా కుడుంగమున వెన్నెలతేని ధరించి ... పొడనూపె భీమనా,యకుఁడు ... భీమ. 5. 53.

క. వేగుట గనరాకుండిన, వేగ మఱలి వచ్చి తపసి వెన్నెలతేఁడ, ట్లాగడముగ మెలఁగెడు మము, బాగుగఁ బొడఁగాంచి యెదను బాయని కిను కిన్. అచ్చ. రా. బా. 147.

వెన్నెలవంక వి. (వెన్నెల¹ + వంక) వెన్నెలవాఁక, తెల్లని కాంతిగల నది, ఆకాశగంగ.

సీ. నెలవంకతోడి వెన్నెలవంక గలమేటి నెలవంక రహితాంశునియతిఁ దెగడి ... నరస. 4. 68.

వెన్నెలవాఱు అ. క్రి. స్వచ్ఛకాంతి గలదియగు.

ఉ. ప్రన్ననిపాదముల్ చిలుక వాలిన గందెడు మేనుదీఁగెయున్, వెన్నెలవాఱు నెమ్మొగము నిద్దపు ముద్దు మెఱుంగుఁజెక్కులున్... రాజశే, 2. 176.

వెన్నెలవిరిదాల్పు వి. (వెన్నెల¹ + విరి + దాల్పు.) ఈశ్వరుఁడు, శివుఁడు.

సీ. ... వెన్నెల విరిదాల్పు వేలుపు భువనమోహన సర్వమంగళా వాప్తుఁడగుట ... దశా. 4. 15.

వెన్నెలసోఁగ వి. (వెన్నెల¹ + సోగ.) స్వచ్ఛమైన కాంతిగల దీర్ఘ వస్తువు.

ద్వి. విన్నుపైఁ గ్రొమ్మించు వెన్నెలసోగ, యున్న కైవడి సిరి యురమునఁజెలగ ... ద్వి. పరమ. 1. 35.

వెన్పడు అ. క్రి. రూ. వెనుబడు, దుఃఖపడు.

చ. పడితిమి కుక్కలుంబడని పాటులు దుర్భరమైన వృత్తి వెన్పడితిమి గర్భ యాచకుల భంగి దరిద్రత నట్టుకొంచు తోఁబడితిమి ... హర. 3. 15.

ఉ... ఏ క్రియన్, వారిధిఁద్రచ్చువార ముద్భవంబుగ దానికిఁ గవ్వమెద్ది యా, ధారము దాని కెద్ది యని తద్దయు వెన్పడి యున్నన్ ... భార ఆది. 2. 9.

వెన్పాటు = వెనుఁబాటు వి. (√ వెన్పడు) దుఃఖము.

ఎ. గీ. తలఁకు పుట్టెఁగొంకు గొలఁదికి మీఱె వెన్పాటు దోఁచె ముట్టుపాటు దొడరె ... భార. విరా. 2. 106.

వెన్వెన్క వి. (వెనుక + వెనుక) మిక్కిలి వెనుక భాగము.

దండకము... శాద్భశ ప్రేమ మున్మునుగాఁ దీయఁగాఁ ఘోరమౌ దృష్టి వెన్వెన్కకుం ద్రోయ .... దశా. 4. 232.

వెప్పు వి. (√ వెచ్చు) వేఁడిమి.

వ. ఉప్పు వెప్పునుం గల యప్పిశిత ఖండంబులు... మనుచ. 4. 60.

వెమ్మ అ. క్రి. (త. వెంబు) తప్తమగు.

ఉ. ఏవి దినంబుతోఁర జను లెయ్యవియో విను నిద్ర యెట్టిదో, వేవుట యెప్పుడో యకట వెమ్మ మనంబున కెద్ది మందో యే, త్రోవలఁ బోయెనో తలఁపు తోడన చెయ్వు లెఱుంగ నేను బాఁ కీ వెరవేఁకి మాన్పఁ గమలేక్షణ యచ్చితి నీవు నాజనై. హరి. ఉ. 7. 170.

సీ. ఉమ్మలికమ్మున వెమ్మ నంగజవహ్ని దురుపిల్లు నుల్లంబు మరులుకొనఁగ ... పరముఁ డెన్న డొక్కొ ప్రత్యక్షమై తనరూపు శైలసుతకుఁ జూపు నెలమి ... కు. సం. 5. 634.

ఉ. ..., నొచ్చనియూర్పు నించుచును వేదనఁ బొందుచుఁ గన్ను మోడ్చుచున్, వెచ్చుచు సెజ్జపైఁ దనువు వెమ్మఁగ వేఁచుచు నీల్గి లేచు చున్. కేయూర. 3. 343.

వెయి = వెయ్యి, వేయి వే. న. సహస్రము, పది నూఱులు, అనేకము.

ఉయ్యగ్రాహి. ఏన్ను మఱలోన వెయికన్నుల పురందరుఁడు, సన్నుతగతిం దలఁప వెన్నుని సుతుండున్, జెన్నులు వెసం దలఁకి యున్నఁ గని. పీర. 2. 21.

ఉ. ..., నీ చతురత్వ మింతయిన నిర్జర భర్తకు నేదియాయ లే, చూచితి మెందులేదు వెయి చూపులె యెక్కువటంచు ... దశా. 4. 120.

ద్వి. వీఁడె సుషేణుండు వెయికోట్ల కపులు, వాఁడిమిఁ దన్నుఁ గొల్వఁగ నున్నవాఁడు. రం. రా. యు. 331. పో. 4. వం.

గీ. కోరికల కంటె సాహస్ర గుణిత ఫలముఁ, బొరసి యవ్విభు వెయినోళ్ళఁ బొగడువారు, గాని మిన్నక యుండెడు మానవుండు, మందు నకునైన లేఁడు తన్మఖమునందు. విక్ర. 5. 124

వెయ్యార్లు న. (వెయ్యి + ఆఱు.) అసంఖ్యము.

శా. .... అ.యార్య మీతండ్రి గడింప లేరుగద
వెయ్యార్లైన్నఁడుం జాలు ... శుక. 3 277.

వెయ్యి న. వేయి.

క. అయ్యన్న దానవైఖరి, నయ్యన్నకు సాటి
నృపతు లవనిం గలరే, వెయ్యన్న ఘటోత్కచు
గ, న్నయ్యన్నకు మేటియౌ మహామహుఁ
డతఁడే. ఇందు. 1. 78.

వెయ్యను = వేయి మాటలు చెప్పు

శా. వెయ్యేలా యటులైన ధాత నిపుడే వేనోళ్ళఁ
గీర్తింపనే ... ఉ. రా. 4. 185.

ఉ. వెయ్యన నేల రంగ పృథివీవర జాగ్రత నొంది
యుండుమే, తియ్యము నెయ్యమైన మనుదీరిత
నీతి గ్రహింపు .... రంగా 2. 183.

వెర = వెర(గు) వి. 1. ఆశ్చర్యము.

సీ. వెర బొంత గానెన వేసి మూసిన యట్టి యరల
వెట్టియ మూసి నట్టె యుండె ... కుచేల 5. 37.

2. భయము.

చ. గొరగొర లాడుచున్ బుడమి గ్రుచ్చుచు బల్విర
తోడ నోరగా, బిరిఁదికిఁ జూచుచున్ గడుపు
వేఁగున వంకరగాఁగఁ బోవుచున్ ... చెన్న.
2. 20.

చ. కరులిల వ్రాల శంబర నికాయము దూలఁ
దరతు లోకముల్, వెరఁ బరువంద మత్తకదళీ
చయముల్ బెగడొంద గండకోత్కరములు
స్రుక్క ఋతు సముదాయము నెవ్వగఁ జిక్కఁ
గీశముల్, తరుతతి నీఁగ సూకర కులంబులు
డాఁగ మహోద్భుతంబుగాన్. చంద్రి. 2. 26.

వెరఁగు = వెఱఁగు వి. 1. ఆశ్చర్యము.

క. వెరఁగయ్యెడు నే నిపు డీ, తరుణి గుణంబులు
నుతింపఁ దాను విరక్తిన్, స్థిరుఁ డట్లయుండి
తోడనె, విరహార్తుఁడనై తి ననుట వివరింపఁ జెలీ.
ప్రబా. 4. 47.

2. నిశ్చేష్టత.

చూ: వెరఁగుపడు.

ఆ. అంతలోఁ ప్రదీప్తమైన యకుపిత శక్తిని
గరంబు మూర్ఛ మునిఁగినట్టి, రాకొమరుఁడు
లేచి రణమత్తుఁడయ్యె గూల్చిన యతండు
వెరఁగునను మునుంగు. రాఘ. 4. 186.

వెరఁగుపడు అ. క్రి. (వెరఁగు + పడు.) నిశ్చేష్టత
నొందు.

క. ఒక్కింత తడవు చేష్టలు, దక్కకనంబడియె జిత్ర
తనువును బోలెన్, మిక్కిలిఁ గమనీయత సతి,
దక్క కురు స్తంభ సంగతత్వము కతనన్.

వ. అప్పుడు ప్రభావతికిఁ బ్రద్యుమ్నుం డిట్లనియె.

చ. వెరఁగు పడంగ నేల యలివేణి భవత్పతిఁ గానె
యేను నీ, విరసత మాన్ప లే కపుడు వేఁగుచు
నంతటిలోఁ బ్రయోజనాం, తరమతి నేఁగి
నేఁటికిని దాని ప్రసంగము లేమివచ్చితిన్, దిరిగి
వసించితి న్వెనుక దిక్కున నీవిధ మెల్లఁ జూచు
చున్. ప్రభా. 5. 180.

వెరఁజాడు స. క్రి. (వెరఁజు + ఆడు. స్వార్థమున.)
కొల్లగొట్టు

ఆ. ఉవిద నీకుఁ దెలియదో కాని యేయింట, నైనఁ
జొచ్చి యెప్పుడైన వచ్చి, వెదకి వెదకి వెన్న
వెరఁ జాడుచున్నాఁడు, నీ సుతుండు మమ్ము
నిలువనీక. వి. పు. 3. 128.

2. (వెరఁజి + ఆడు.) ప్రోవుచేసి యెత్తు.

గీ. పూని తమతమ కొనివచ్చు భూరుహములఁ,
కాయగపరెల్ల వెరఁజాడి ఊయిఅప్ప, దెచ్చు
వానికి నోరూర దించు .. భా. రా. యు. 265.

వెరఁజు స క్రి. 1. కొల్లగొట్టు.

సీ జనని యుగ్గునఁ దృప్తి సనక విన్నటిదాఁక
వెరఁజితి వ్రేపల్లె వెన్నలెల్ల ... జై. భా. 3. 53.

గీ. దూర పరదేశివని పంచఁ జేరి రాత్రి, వేళ యిలు
సొచ్చి ధనమెల్ల వెరఁజువారు ... దశా. 10. 105.

ద్వి. ... రేపును మాపు వచ్చి, బాధించి యింటి
లోపలి వెల్ల మరులు, బోధించి వెరఁజి గొంపోవు
చున్నారు ... ద్వి. పరమ. 3. 206. పా.

2 కొట్టు.

వ ... ఆ శక్రారి సేనా నక్రాకరంబుఁ జొచ్చి
శోధించి కలంచి కలగుండుసేసి మట్టి మల్లాడి
వెరఁజి వెంపరులు వెట్టి ... పి. శకుం. 3. 126.

మ. ... అంత్రశ్రేణిఁ గివ్కన్ వెరంజు సిత
క్రూర భవన్నభావకులు ప్రోచున్ మర్త్య
పంచాననా. అము. 4. 22.

సీ. విలయంబు నొందించు విపినంబు పందుల వెరఁజి
వెంపరలాడు హరిణములను ... పి. శకుం. 2. 12.

3. ప్రోగుచేసి యెత్తు.

రగడ. గురువెంద నదె గిలుబు కొనియెఁబయ్యెర దొంగ, విరులఁ గరికుంభ కుచవెరఁజు మైయర గ్రుంగ ... మనుచ. 3. 84.

వ. ఏమఱించి వచ్చి కాఁగుచున్న కాఁగుల మీఁది మీఁగడలు మెల్లమెల్లనె పుడుక వెరఁజి యారగించియును ... వి. పు 7. 126

4. కనుపెట్టు, కాచియుండు.

సీ. వేన మన్నిఁడ నీవీకాన వెరఁజుము గైత నీవాజాడ గనఁగఁ జూపు ... ప్రబంధ. 183

5. గట్టిగా పట్టుకొను.

చ. బరవసమొప్ప గాలి తడఁబాటు మెయిన్ గవిఁ దూఱి యొక్క కుర్కురము తమంబులో వెరఁజి కోఁబలచేఁ గబళించి పొట్ట పెం,జెరనుడునుంచుఁ దెచ్చి కని చేవదొఱంగక త్రుంచివై చె... మనుచ. 4. 52.

వెరవరి విశే. (వెరవు+అరి) 1. ఉపాయశాలి.

చ. వెరవరిగాక వీఁడు కురువీరులకుం బొడసూపువాఁడె యచ్చెరువొక భ్రామనిపేర నిటసేరఁగ వచ్చుచున్నవాఁడు ... భార. విరా. 4. 81.

ద్వి. వెరవరులై మేష వృషణముల్ దెచ్చి, సురలు సంధించిరి సురలోక పతికి ... రం. రా. బాల. 50. పా. 28. పం.

సీ. సకల విద్యా విచక్షణత మించినయట్టి వెరవరి సైరంధ్రి వెంటరాఁగ ... రాజశే. 3. 201.

2. జీవనోపాయజ్ఞుఁడు.

సీ. ధనమెంత దఱుగునో యనఁ డింత వెచ్చమా వడ్డికానుల వెరవరికిఁ గలికి ... రా. వి. 1. 35.

వెరవిఁడి విశే. (వెరవు+ఇఁడి) 1. ఉపాయహీనుఁడు.

క. మఱవక యేఁడులు పూఁడులు, గొరికిన నామొదలు మృదువగునె నీకేలా, వెఱివిఁడి చందము పుట్టెన్, దఱి దీనికి వెరవుఁ జెప్పెదన్ వినుమర్థిన్. వేం. పంచ. 4. 544.

క. తరుణీ విరహాతురుఁ డగు, నరనాథ తనూజు మంత్రి నందనుఁ గని యా, నరపతి సుదక్షిణా యని, వెరవిఁడియై పలుకఁదొడఁగె వీడని కాఁకన్. సుద. 5. 4.

క. గురుజను లెఱుఁగక యుండను, వెరవిఁడియై మినుకు గట్టి వెళ్ళి చనువునన్, వరియింపఁ దగిన పురుషుఁడు, పరిణయమగునేని నదియు పైశాచ మగున్. విజ్ఞా. ఆచా. 101.

2. తెలివిలేనివాఁడు, మూఢుఁడు.

క. అరులకు సిరియిచ్చెదనను, వెరవిఁడియుంగలఁడె దీని విడువుము ... భార. శల్య. 2. 76.

క. ఉరు బాహు బలము గల్గియు, వెరవిఁడనై తేరకాని విధమున నకటా, కరుణ యెదలోనఁ దలఁపక, దురమున జమువాత నిన్నుఁ ద్రోచితి పుత్రా. భా. రా. యు. 1385.

వెరవు వి. 1. ఉపాయము.

క. వెరవును లావును గలిగిన, పురుషులు లే రెట్లు లోకమున... భార. శాం. 3. 31.

ద్వి. ధరణీశ మీకు సంతాన సంప్రాప్తి, వెరవైన కథ మున్ను విన్నాఁడ నేను ... రం. రా. బా. 11. పా. 7. పం.

ఉ. ... రా,మావని నాథు తమ్ములకు నట్టి యపౌరుషవృత్తి మేలె మీ, రీ వెరవాదరింపఁ దగునే యనినన్ మునులెల్ల నవ్వుచున్. నిర్వ. 10. 10.

క. ...ఎట్టి వెరవుననైనన్, క్షితి పులకరి జయము ధనోన్నతియుఁ బ్రజానీతి రక్షణము ధర్మంబుల్. ఆము. 3. 35.

2. నేర్పు, చాతుర్యము.

సీ. ... కీర్తి ధనార్జన క్రీడనంబు.

ఆ. గలిగి జనుల నేలఁగాని యెన్నండును, నొరులఁ గొల్చి తిరుగ వెరవులేని, యట్టి నీవు విరటునెట్టి చందంబున, ననుచరించువాఁడ వధిప చెపుమ. భార. విరా. 1. 67.

గీ... అఖిల మోహనమూర్తిగా నరుఁబోఁడిఁ, బంచబాణుండు తాన నిర్మించెఁగాక, వేదజడుఁడైన యజునకు వెరవుగలదె విక్ర. 7. 44

క. పైవచ్చు క్రూరజంతుఁ, జే వెరవున నేయుచెందు సిగ్గే చెపుమా .... హర 7. 57.

3. రీతి, విధము.

గీ. నగరు వెరవునఁబురుకుత్సు సరణి నలుని రమణ నర్జున క్రియఁ బురూరవుని చందమున ... విక్ర. 269.

క. సిరితామో కాలొడ్డిన, కరణినిఁ బై కొనుచు నేనె కదియఁగ నను నీ, వెరవున విడనాడుచు నొక, తిరిపవుఁ జెలిపట్టిఁ జేరఁ దివి రెదవేమీ. యయా. 2. 73. (శ. ర. పా.)

4. ధర్మము.
గీ. మేలుగల నాఁడు మురియుచు మెసవనేర్చి, గొడవ లొదవెడు తఱిఁబోవ విడువఁదగునె, తలఁపనుసురుల యొడయఁడై తనరు మగని, వెరవెఱింగిన నాడెంపు వెంఁదుకలకు అచ్చ రా. అయో 71.

5. అనుకూల్యము.
సీ. మాతలేశ్వరు నొక్క మణికందరంబున విశ్రామ ముండంగ వెరవుసేసి ... హర. 5. 40.

6. ద్వారము.
వ. పక్వాన్న గంథంబు గాలివెరవున నాఘ్రాణించి ... కాశీ. 4. 120.
గాలి వెరవునన్ = గాలిద్వారా.

విశ. 1. శక్తము, సమర్థము.
క. పావన గుణానుభావము, భావర భావింపనెట్టి పరమ నదులు నీ, కావేరికి సదృశంబులు, గావేరికినైనఁ బొగడఁగా వెరవగునే. కళా. 2. 18‥.
ద్వి. పొరి భూతకోట్లను బుట్టింపఁ బెంప, విరి యింప నొక్కఁడె వెరవైనవాఁడు .. రం. రా. ఉ. 103. పా. 10. పం.

2. యుక్తము.
ఆ. వానులానితోడ వాట్లినితోఁడను, బూతుతోడఁ దిండిపోతుతోడ, నటమటీనితోడనడయరితోడను, వెలకునెత్తమాడ వెరవుగాదు. ఉ హరి. 3. 112.
మ. ... వరవైతాళిక వంది బృంద జయ జీవస్ఫార శబ్దంబులున్, వెరవై పేర్చి చెలంగ వెల్వడియె సంప్రీతిన్ నిజావాసమున్. హరి. ఉ. 4. 117.
క. పరపగు మోహార మేర్పను, వెరవగుచో నెల్లి నేఁడు విడిసెన మధురా, పురమున ... ఉ. హరి. 4. 168

3. అధీనము
క. గరుడునిపై శార్ఙ్గ ధను, ర్ధరుఁడగు విష్ణుండు మేరు తటిఁబొలుచు తటిత్పరివృత జలదము బోలుట, వెరవ దను జరాజ హంస వితతి యితని కిన్. నిర్వ 3. 5. (శ.ర.)(విరియ ముద్రి.పా.)

వెరవుపడు[1] అ. క్రి. (వెరవు+పడు) వశమగు, అధీనమగు.
వ. అప్పాటం బ్రతివచనంబునఁ బాటిల్లు చీకటి తప్పు కప్పి వుచ్చ వెరవు పడకుండునట్లుగా బ్రకాశించిన .... హర. 5. 57.

వెరవుపఁడు[2] అ. క్రి. (వెరవు+పడు) అనుకూలమగు.
గీ... అపుడు గాని మా తండ్రి యున్నట్టి చోటు, నరసి సంధించు కొనుటకు వెరవు పడదు. కళా. 6. 154.

వెరసి వి. అంకెలను గలుపఁగాఁ దేలిన మొత్తపు లెక్క.
ద్వి. ... చదువు లెక్కలు వెరసి చెప్పకుండ బస. పు. 6. 783. పం.

వెరసి(సు)మాట పర్యవసానము, చివరకుఁ దేలిన సంగతి.
వ. అన్నియుం జెప్పనేల వెరసి మాట యొకటి గలదని యిట్లనియె ... కళా. 78.
క. తగ వెరసు మాట చెప్పెద, మగువలసంచల కటాక్ష మార్గణ జాలం, బు గెలువఁ దాఁకినఁ దాఁకవె, జగతిం గోవిదుల మతులుఁ జదువులుఁ దెలువుల్. ప్రబోధ. 1. 47.

వెరసు వి. అంకెలు లోనగు వాని పంక్తి
చ. హరిదనధిక్షమా రమణులాతుర గాలినుదుళ్ల పట్టములో, తరువుల రాయసంబుల విధంబునఁ గన్గొని శ్వేతదిమాన వేశ్వరునకుఁ దెచ్చియిచ్చిన సువస్తు పరంపర లెక్కఁ గూడు పెన్వెరసుల రీతిఁ దత్పవన వీతిఖురాంకము లుండు నుర్వ రన్. వరాహ. 12. 60.
ద్వి. స్వర్గంబు గరసు మోక్షంబుల వెరసు, శివ యోగుల కిరవు సిద్ధుల వెరవు ... పండితా. పర్వ. 313.

వెరసుబడి వి. (√వెరసు) అంకెలపంక్తి, అంకమాలిక.
క. విను మీతని సేనం గల, వనచరభట సంఖ్య వర్గ వర్గములెల్లం, బెనురాశి సేసి కవిలెం, జన వ్రాసిన వెరసుబడి నిశాచర నాథా. భా. రా. యు. 364.

వెరళించే స. క్రి. చెలఁగించు, విజృంభింపఁజేయు. (ప్రయోగాంతరము కన్పడ లేదు. ఇంకను విచార్యము.)

గీ. చికిలి లోపలనే చీమ చిటుకుమన్నఁ, గనకవన
కూయు ఒకదారి కవల కడన, మరుని వెర
లించు మల్లెంటు విరుల కడన, బదుకయిలు
మాని విరహతాపంబుఁ బూని. కువల. 5. 38.

వెఱ వి. (త. వెఱు.) 1. భయము.

క. చెఱువు వడుమ విసినను బెను, వెఱ మెకములు
బెదరినను వివేకనిధి యు, క్కఱటి బహుళ సైన్య
మఱి ముఱిఁ, బఱచిన నా గంగరాదు బలి
యుర కైవన్. భార. శాం. 3. 16.

చ. వెఱ మెరలేని యట్టి బలు వీరుఁడు కృష్ణ
కుమారుఁ డొక్కచేఁ, జఱచి ... భాగ. 10.
పూ. 662.

శా. పుట్టంబుట్టఁగఁ దల్లిదండ్రు లడవిన్ బోఁ
ద్రోచిరీ వైఖరిన్, బొట్టుంగట్టిన ప్రాణ నాయ
కుఁడు పో పొమ్మంచు నోనాడెడిన్, గట్టా
కోయిల పిల్ల చందమున బల్గాసిన్ వెఱంగొంటి
న, న్నిట్టట్టుం గికురింపఁ జూచెదవో కుయ్యా
లింపవే శ్రీహరీ. కృ. శకుం. 3. 164.

2. ఆశ్చర్యము.

గీ. నేను మొదలుగ నొండొండ నెవఁగునంప, వెల్లి
వఱపియు వస్త్రముల్ వెలయఁజేసి, కాన
మొక్కని వందుఁ దాకదు దగులదు, ఱిచ్చవడి
నిలిచితిమి వెఱ ముచ్చముడిఁగి. హరి.ఉ. 5.67.

గీ. అనఘ మణికంథరుం డట్లు తనదు తపము,
విఘ్న మొందించుకొనుటకు వెఱ పొడమెడుఁ,
దిరుగఁ దపమొనరింపంగ దొరకొనిరొనొ,
యిపుడు రంభతో నున్నాఁడొ యెఱుగ
వలయు. కళా. 3. 47.

గీ. దిగధి పాలుర నెల్లఁ దో డ్తెరఁ బనిచి, వారు
దాను రహస్య విచారణపరత, నుండి వెఱతోడి
భయమునను దిలగొనుచుఁ, బలికె గిప్పతిఁ జూచి
యాబల విభేది. కవిక. 7. 97.

3. నిశ్చేష్టత

మ. పనిగా నేర దటంచుఁ బూనక వెఱం బ్రాపింతు
రెంతేజడుల్, పనికిన్ మేకొని విఘ్నలేశము
జనింపన్ మధ్యముల్ వీఁగి యం,తనె చాలిం
తురు ... మల్లి. నీతి. 72.

వెఱఁగందు అ. క్రి. (వెఱఁగు+అందు.) ఆశ్చర్య
పడు.

క. ఈ జనపదమున కధిపతి, యే జనపతి యో
మునీంద్ర యిదికృతయుగ వ ద్భాగ్రిజితమని
వెఱఁగందెదు, నాజి తనూభవునితోడ యతి
వరుఁ డనియెన్. చం. రా. 2. 96.

గీ. చిత్తజాతుండు కనుమాయ చేసినాఁడొ, మన
మనంబుల విభ్రాంతి మట్టుకొనెనొ, కమలలో
చన పరితాప గౌరవంబు, యనుచు వెఱగంది
మదిఁగుంది యబ్జముఖులు విక్ర. 1. 138.

వెఱఁగు = వెరఁగు వి. (క. బెఱగు. త. వెరళ్.)
ఆశ్చర్యము, వింత.

క. తదనంతరంబ రాముఁడు, మొదలగు యాదవుల
కెల్ల మోదము వెఱఁగున్, మదిమొలవఁ జక్ర
ధరుపై, వదలక వినువీథిఁ బుష్పవర్ష ముగురి
సెన్. ఉ. హరి. 1. 122.

ఉ. .... వాసియు వన్నెయుం దగవు వైభవముం
జలముల్వివేకమున్, బో సవతుల్ భజించుటకుఁ
బో వెఱఁగయ్యెడు నేమిచెప్పుదున్. పారి. 1.92.

క. ... నతఁడా, రూపం బెడఁబాసి ఖేచరులు
వెఱఁగందన్. మనుచ. 4. 116.

2. అద్భుతకృత్యము, వింతపని.

క. శ్రీ విశ్వ విభుఁడు చేసిన, యా వెఱఁగుల కలుగ
వలయు నలిగిన పిదపన్, భావింప నతఁడు
ధీరుఁడు, వావిరి నను దేరఁడతను వడిఁ బడ
వలయున్. కావ్యా. 1. 104.

ద్వి. వెఱఁగైన యా రంగ విభు మహామహిమ,
మఱి వేల్పులకు నవాఙ్మానస గోచరము ...
ద్వి. పరమ. 5. 407. పా.

వెఱఁగొందు అ. క్రి. (వెఱఁగు+ఒందు.) ఆశ్చర్య
పడు.

సీ. విక్రమార్కుని నైన వెఱఁగొందఁగాఁ జేయు
జండ తరాభీల సాహసములు ... విక్ర. 1.87.

వెఱఁగుపడు అ. క్రి. (వెఱగు+పడు) 1. ఆశ్చర్య
పడు.

క. వెఱఁగు పడి హర్ష రాగము, దఱిఁగిన వెల
వెల్లనై వదనములు వ్రాలం, దెఱఁగేది ఱిచ్చ
వడి ర, త్తఱిఁ దత్పరిజనము లెల్లఁ దద్దయు
వంతన్. భార. అర. 7. 158.

గీ. నేఁటితోఁ జావె రాక్షసానీకమునకు, వీర
హోమంబుచే నీవు వేల్వఁబెద్ద, వెఱఁగు పడఁ
జేసి లోకైక విజయహేతు, వరములొందుటఁ
జాల స్తుత్య వరకుమార. ఉ. రా. 2.214.

వ. కౌతుకాంకురంబు కరఁగు పడ వెఱఁగుపడి...
మనుచ. 6. 79.

2. నిశ్చేష్టత నొందు.

చూ: వెఱఁగుపాటు.

వెఱఁగుపఱుచు అ. క్రి. (√వెఱఁగు పడు.) ఆశ్చ
ర్యము నొందఁజేయు.

వ. కంచు మించుగన్ బఱచుట గగన చరుల
వెఱఁగు పఱిచి ... మనుచ. 4. 115.

వెఱఁగుపాటు వి. (√వెఱఁగు పడు.) 1. నిశ్చేష్టత.

గీ. దారికమ్మునులెల్లఁ జిత్తమున భయము, విస్మ
యంబును బెనఁగొన వెఱఁగు పాటు, గదిరి
చిత్రరూపంబులఁ గరణి నుండ .... భార. అను.
4. 400.

ఆ. ... వెఱఁగు పాటు దనికె నెఱనాడె నొవ్వ
నె,వ్వగలు వగల నీనె దిగులు వొదివె...భార.
విరా. 2. 106.

క. అబ్బెఁ దగులబాధ మని మది, మబ్బెడుతో నంత
రాయ మొనఁ గూడుటయున్. బ్రబ్బికొను
వెఱఁగు పాటది, నిబ్బరపు విషాదమునఁగ
నెగడుం జూడన్. కావ్యా. 1. 73.

2. అబ్బురపాటు, ఆశ్చర్యము.

ఆ. వెఱఁగు పాటు తోడి వెఱపు నాకస్మిక, సమ్మ
దంబు మానసంబు నొలయ ... హరి. ఉ.
3 188.

చ. ... గురు శిష్యులు కౌరవ సేనలోని భూ,పతి
సుతకోటికిన్ వెఱఁగుపా టొనరించిరి ...భార.
విరా. 5. 126.

వెఱచేఱుచు అ. క్రి. (వెఱ+చఱుచు) భయపడు

క. వెఱచఱవ నింతకంటెం, దఱుచుగ బాణంబు
లేసి తడయక పగఱం, జెఱుతుననిఱుసుము
చల్లుచు, గ్రుమ్మఱుక ధనంజయుఁడు రణజయో
న్నతుఁ డరిగెన్. భార. సభా. 2. 305.

వ. ఇట్లు క్రేడించి గాంగేయుడించి గాండీవి దన
యరదంబు రయంబున.

క. పఱపి రథికులను సూతుల, నఱకిన బ్రమోదుపడి
యుండె నానారథముల్, వెఱచఱచిరి కురు
వీరులు. పఱిపఱియై మనబలంబు భయముం
బొందెన్. భార. భీష్మ. 2. 38.

లయవిభాతి. తఱిమి వెసరక్కసుల వెఱచఱువఁ
బట్టుకొని, పఱిపఱిగ వేతలలు నుఱిపి ... భా.
రా. యు. 1437.

వెఱచు అ. క్రి. 1. భయపడు.

క. రవిసుత పార్థుల ఘోరా, హవమునకును
వెఱచుచున్న యది కుంతి. .... భార. ఆది.
6. 41.

చ. పరమున కేను దాసుఁడని పల్కఁగఁ బ్రాపుఁడఁ
గాను మత్పుతన్, హరునకు నిత్తునా వెఱవ
నయ్యె .... కు. సం. 3. 970.

చ. వెఱచితి రాఁగదే యనిన వెండిక దాపగఁ
దీర్తు నీవు నా, వెఱపెటులున్న నీ రథిక వీరులు
వాపెదరు ... భార. ఉద్యో. 4. 139.

ఆ. పాపఁడనక వెఱక పాపని మొదలింటి, పోక
లెల్లఁ దలచి పొగడఁ దొడఁగె ... భాగ.
10. 116.

వెఱక = వెఱవక.

క. .... విహంగంబులు రుతముల, నవని సుతను
వెఱకు వెఱకు మన్నంట్లుండెన్. భా. రా,
అర. 2. 150.

వెఱకు = వెఱవకు.

గీ. ... అని జయంబిచ్చి తన గదా హతికి వెఱని,
మనికి ధనపతి దయచేసె ... సమీర. 2. 183.

వెఱని = వెఱవని.

ఇది 'వెఱచు' ధా యొక్క వ్యతిరేకార్థక విశే
షణము.

2. జంకు, సంకోచించు.

గీ అదియుఁగాక మరుత్తుండు యజ్ఞవేళ, నుచిత
దక్షిణ లర్పించి యున్నధనము, గొల్ల విడిచిన
బ్రాహ్మణు లెల్లఁదనిసి, విడిచి రర్థంబు దీనికై
వెఱవవలదు. జై. భా. 1. 73.

సీ. హీర కుట్టిమ భూము లిసుక నేల లటంచు
గట్టిగా నడుగులు పెట్ట వెఱచు .... దశా.
1. 272.

క. ... పన్నిన భయమున బేడిస, లెన్నఁడు జల దుర్గభూమి లేమఁ వెఱచున్. హరిశ్చ. 2. 90.

3. నమ్రతగా నుండు.

క. ... విను కావునఁ బలికిఁ బ్రజలు వెఱచుట యొప్పున్. భార. శాం. 2. 261.

వెఱచుకొను అ. క్రి. (వెఱచు + కొను, స్వార్థమున) భయపడు.

ఆ. ... వెఱపించఁబోయి వెఱచుకొన్న చాయ యయ్యె. కృష్ణ. 3. 43.

వెఱపరి విశే. (వెఱపు + అరి³) భయము కలవాఁడు, భయము కలది.

సీ. ... భయశీలుఁడౌ వెఱపరి .... ఆం. భా. 3. 9.

వెఱపాటు వి. (వెఱపు + పాటు) భయము.

ద్వి. నిరవైన పతి మీఁది నెయ్యంబు దలఁచు, వెఱ గందిచింతించు వెఱపాటునొందు ... రం. రా. ఉ. 122. పొ. 3. పం.

క. ఏ వరము నొల్లదేవా, దేవర కరుణాకటాక్ష దృష్టి యునిచి నా, కావరముచేత వచ్చిన,యీ వెఱ పాటుడిపి బ్రోవవే యని పలుకన్. శ్రీకం. మా. 4. 83.

వెఱపించు స. క్రి. (√ వెఱచు) భయపెట్టు.

ఆ. ... వెగడు పడఁగఁ బాఱి వెఱపింత మొజ్జలు తత్ప్రయోగ విధులు దప్పిపఱవ. భార. ఆది. 2. 130.

క. సమరంబు గలుగు ననుమను, మము వెఱ పింపంగవలదు మాధవ .... భార. ఉద్యో. 3. 43.

ఉ. బేలవుగావె నీవు వెఱపించెదు వీరిని వారిఁబోలె వన్నన్న .... రాఘవ. 4. 10.

వెఱపిఁడి వి. (వెఱపు + ఇఁడి) నిర్భయుఁడు, భయము లేనివాఁడు, భయములేనిది.

వ. .... వెఱపిఁడి తలపికొన్న విధంబున శిబి రంబు చొచ్చి .... విక్ర. 4. 98.

వెఱపు వి. (√ వెఱచు) భయము.

క. కలవు పయిఁ గలవు వొరయుచు, వెఱపు పయిన్ వెఱపు దోఁప విడువని యిడుముల్, దొలఁగమి పైన్ ... భార. శాం. 4. 72.

మ. .... కరకంఠుం దరుణేందు శేఖరుని షట్కా లంబు బూజించు నెం,దలు భక్తుల్ దనువేఁడి నం బ్రమదమున్ చాతుర్యమున్ భక్తియున్, వెఱపుం గల్గి తదీప్సితార్థములు గావించు న్ని రాలస్యతన్. హర. 1. 11., దశా. 2. 338.

వెఱపెక్కు అ. క్రి. (వెఱపు + ఎక్కు) భయపడు.

చ. ... చొప్పుడునే నినుబోఁటి కాప్తిఁ జెప్పిన క్రియఁ జెప్పినీవు వెఱపించిన నే వెఱపెక్కు వాఁడనే. భార. కర్ణ. 2. 38.

వెఱబొమ్మ వి. (వెఱపు + బొమ్మ) పక్ష్యాదులకు భీతి కలుగుటకు భీకరాకారముగఁ గట్టెడు బొమ్మ.

క. నెఱవగు సంపద గలిగిన, నెఱిదానం గుడువఁ గట్ట నేరని మనుజుం, డఱిముఱిఁ జేరికిఁగట్టిన, వెఱబొమ్మయె కాఁడె యెన్ని విధములఁ జూడన్. విక్ర 2. 179.

ద్వి. వీఁ డొక్క వెఱబొమ్మ విప్రపుత్త్రకము. పీడించి వీరి నొప్పించుచున్నాఁడు ... ద్వి. హరిశ్చ. ఉ. 932. పం.

వెఱవెఱపాటు వి. (వెఱ + వెఱ + పాటు) నిశ్చేష్టత.

ద్వి. వెఱవెఱ పాటును విహ్వలత్వంబు, వెఱపును మఱపును వీడి తోడాడ ... రం. రా. అయో. 96. పొ. 17. పం.

వెఱవేఁకి వి. (వెఱ + వేఁకి) 1. భయజ్వరము.

గీ. ఏను నామాట పద్యంబుగా నొనర్చి, వ్రాసి నిలిపితి నంత నెవ్వారలైన, మ్రొక్క జను దెంచి కాంచివిదిక్కు పడుచు, వెడలి మఱిజూడ రిట వెరవేఁకిపట్టె. ద్వా. 4. 70.

ద్వి. నన్నెఱింగెదు గాక నాపేరు తెలియ, విన్న మిత్తికి నైన వెఱవేఁకి వచ్చు ... ద్వి. హరిశ్చ. ఉ. 1194. పం.

సీ. మొన్నఁ బారాశర్య ముని యోటరాఁ గూఁత లెగయించి వెఱవేఁకి యెత్తఁజేసె ... కువల. 2. 80.

2. సంతాపము, జ్వరము.

ఉ. ఏపి దినంబులో రజను లెయ్యవియో విను నిద్ర యెట్టిదో, వేపుట యెప్పుడో యలఁతవెమ్ముటనం బున కెద్ది మందో యే, త్రోవలఁ బోయెనో తలఁపు తోఁడన చెయ్వు లెఱుంగ నేను నా, కి వెఱవేఁకి మాన్పఁ గమలేక్షణ యబ్బితి నీవు వెజ్జవై. హరి. ఉ. 7. 170.

(ఇందలి 'వెఱ' శబ్దము సాధురేఫ ఘటితము విర
హార్థకము ప్రత్యేక ప్రయోగము లేనిది అని
శ. ర.)

వెఱసొచ్చు అ. క్రి. (వెఱ + చొచ్చు.) భయపడు.

సీ. ... పశువుఁ జేయ, విప్రులు పట్టరా వెఱసొచ్చి
మొఱఁగెడు గవయంబు చాడ్పునఁ గర్ణ భీతి
నుల్ల మనుకుచు నుండుచు... భార. కర్ణ 3. 33.

క. ఇటులఁ దమిహెచ్చి మారుఁడు, పటలం బెట్టంగ
నొచ్చి సడి వటు నిటుఁ జెం,దుటకు వెఱసొచ్చి
రతిసం, ఘటనార్థము మిగుల వేగు కాలము
నందున్. హంస. 3. 156.

వెఱగాయలాటలు వి. బ. బాలక్రీడావిశేషము.

గీ. దాయముల నాడు వామనగాయ లాడు, బాట
లను బాడు వెఱగాయ లాటలాడు, మున్ను
మున్నగ దాఁగుడు మూఁతలాడు, నా సుశీల
జగన్మోహనాంగి యగుచు. బ్రహ్మో. 3. 27.

వెఱ్ఱి వి. (క. త. మ. వెఱి.) 1. పిచ్చి, ఉన్మాదము.

ఉ. వైదిక కర్మదాతి జనవత్సల నీ మదిఁ బట్టు
కొన్న యు,న్మాదము హీన మానవు మనంబునఁ
బుట్టిన వెఱ్ఱివోలె న,పాయ్యదులఁ దీర్పుటొప్పదు...
భార. శాం. 1. 101.

గీ. ... అమెయు వెఱ్ఱి పట్టె నేమొ, యనుచు
నాభాగె కాలింప ... శుక. 2. 456.

2. అవివేకము.

క. జడలు ధరియించి యడవుల, నిడుమలఁబడి
కాయ గసరులే మెసఁగెడు పెన్, బడుగు నినుఁ
గవయఁదగునా, విడువిడు నీకేలపట్టె వెఱ్ఱిఁ
లతాంగి. రామా. 6. 152.

చ. తనకిది దక్కెనంచుఁ బ్రమదంబునఁ బంక్తి
ముఖుండు మీన కేతుని చిగురాకులూఁకుమదిఁ
దూరినఁ దాలిమి మాలి చేరఁగాఁ, జని యిది
యేమి వెఱ్ఱి యెఱ జవ్వనమున్ బొలిపోవ
విష్ణుఁడం,చునె కలకాలమున్ దపసి చొప్పున
దాఁటెదు వృద్ధకాంతవై. ఉ. రా. 3. 115.

విశే. 1. వివేకము లేనివాఁడు, వివేకము లేనిది.

ఉ. ఇమ్మనది వెఱ్ఱి వీనిఁ బరమేశ్వరుఁగాఁ గొని
యాడె ... భార. సభా. 2. 39.

క. నీ వడవి కరుగ నొడఁబడి, నీ వెనుకన వచ్చు
నప్పుడు నిందింతురు మ,మ్మీ వెఱ్ఱు లితని
మాన్పం,గా వలఁతులు గాకయని జగజ్జనులధిపా.
భార. శాం. 1. 66.

ఆ. విను పతివ్రత లగు వెలఁదుల దిక్కు రా, వెఱ్ఱి
యేయను ర్వ్య విభుఁడు నీకు, వలవదతని మీఁది
వైరస్య మనుకూల, వృత్తి బోలునయ్యావి
ప్రియంబు. హరి. ఉ 9. 73.

మ. వలదమ్మా యిటువంటి కానిపని యో
వామాక్షి యీ వెఱ్ఱిబు,ద్ధులు నీకేల ఘటిల్లె
నమ్మ తెగువన్ దుర్వ్యాపలిట్లాడి యీ,కొల
నాకేటికిఁ గట్టెదమ్మ ... సారంగ. 2. 102.

2. పిచ్చివాఁడు, ఉన్మత్తుఁడు, పిచ్చిది.

సీ. వెఱ్ఱులు దొలుమేన వెడ్డున సాధు జనము మోస
పుచ్చి ధనంబు గొన్న జనులు ... భార. అను.
5. 105.

ఉ. ... నీ, చందము నందముం గనిన జవ్వని
యెవ్వని వెఱ్ఱిఁ జేయదే ... మనుచ. 3. 63.

3. వికృతము.

గీ. ... త్రోటి నిర్వంకఁ బతు, తులను నివురుచు
వెఱ్ఱి చూపుల మరంబుఁ, గెలఁకుల గనులం
గొనుచుఁ గానఁ గేకులుండె. ఆము. 4. 181.

వెఱ్ఱికుందెన వి. (√వెఱ్ఱి.) వృక్షవిశేషము. (వృ. వి.)

సీ. వెలగ విషము దారి వెఱ్ఱి కుందెన మంచి కుందెన
కలబంద గువ్వ గుత్తి .... హంస. 4. 10.

వెఱ్ఱిగొను అ. క్రి. (వెఱ్ఱి + కొను) అవివేకము
నొందు.

గీ. ఏల ప్రేసల్లె పెద్దవారిట్లు వెఱ్ఱి, గొనిరి కృష్ణుఁ
బోనిచ్చినఁ గ్రూరులైన, రక్కసులు లోనుగాఁ
జేయు క్రందులెల్ల, నుడుపఁ దమకు దిక్కైన
వాఁడొరుఁడు గలఁడె. హరి. పూ. 8. 181.

వెఱ్ఱిగొలుపు స. క్రి. (√వెఱ్ఱిగొను.) అవివేకము
నొందించు, మోహపెట్టు.

క. ప్రకృతి గుణంబులఁ గొని బహు, వికృత రూప
ముల నట్లు వెఱ్ఱి గొలిపెనే, సకలంకుడ ...
భార. శాం. 6. 51.

వెఱ్ఱిచిక్కి వి (వెఱ్ఱి + చిక్కి) వృక్షవిశేషము. (వృ. వి.)
ఒకజాతి యడవిచెట్టు.

సీ. గోగు పొగడముబు గోరంటలును బెద్దవెలమ
సుంకేసరి వెఱ్ఱిచిక్కి ... హంస. 4. 11.

వెఱ్ఱిచెఱకు వి. (వెఱ్ఱి+చెఱకు.) ఇక్షు విశేషము, అడవిచెఱకు. (వృ. వి.)

ఆ. వెఱ్ఱిచెఱకుఁ గోలవింటి బద్దకు మల్లె, తీవె నారిఁజేసి భావ భవుఁడు, పఱచుపువ్వు బోండ్ల చెఱచోటులతో మెత్త, విరుల తూఁపులేసి మరులు కొలిపె. వైజ. 2. 35.

ఆ. వెఱ్ఱిచెఱకు నందు విలసిల్లు ముత్యంబు, పొరలు ప్రేంఖణంబు పువ్వుచాయ, నది సమస్త భూత లాధీశ కామినీ, వశ్య కరము ధరణి వలయము నను. రత్న. 40.

సీ. రసదాళి చెఱకుతోఁ బ్రతివెఱ్ఱి చెఱకైనఁ జాన వాతెఱ ప్రతి చక్కెరగును...చంద్రా. 4.105.

వెఱ్ఱిజిల్లేడు వి. (వెఱ్ఱి+జిల్లేడు.) రాజార్కము, ఒక జాతి జిల్లేడు. (వృ. వి.) (శ. ర.)

వెఱ్ఱితనము వి. (వెఱ్ఱి+తనము.) అవివేకము, తెలివి తక్కువ తనము.

సీ. బాహు బలాఢ్యుల బలవిహీనుల క్రియ వెకలంగ నడిచిన వెఱ్ఱితనము .... భార. ఉద్యో. 1.876.

మ. మఱ్ఱితవోలె మా పడుచు మార్మసలన్ జలికింపఁ బూని నీ, వెఱ్ఱితనాలు మానవని వేడ్కనిటాడఁగ నింటనుండి తాఁ, జిఱ్ఱునఁ గోపగించుకొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ, వెఱ్ఱియగారు మంచిగురువే దొరికెన్ జదువెట్లు చెప్పునో. వైజ. 4. 12.

గీ. ... దైవకృతంబులకును, విఱ్ఱవీఁగుట వ్రేఁగుట వెఱ్ఱితనము. దశా. 2. 418.

వెఱ్ఱినారువ వి. (వెఱ్ఱి+నారువ) అరణ్య వృక్ష విశేషము, ఒకజాతి యడవి చెట్టు. (వృ. వి.)

సీ. వేరు పనసగుత్తి వెఱ్ఱి నారువ రేల పనస కరక కొమ్మి పలుక రేణి ... హంస. 4. 11.

వెఱ్ఱినిమ్మ వి. (వెఱ్ఱి+నిమ్మ) అరణ్య జంబీరము, అడవినిమ్మ.

సీ. కోరింద నలతుమ్మ గొటికె కోదారయ వెణుతు రూడుంగ దంతి వెఱ్ఱినిమ్మ ... హంస. 4. 9.

వెఱ్ఱినీరు వి. (వెఱ్ఱి+నీరు) వెఱ్ఱి యెత్తించు నీరు, మద్యము, కల్లు.

గీ. వెఱ్ఱినీరాను కతమున వెడలునట్టి, చొక్కుఁ బోదట్టి యొకకమ్మ వెక్కఁబెట్టి, దడి గఱవఁ బోవు వేఁపి చందమునఁ బట్టి; పరున మెచ్చఁగ నూరుజ ప్రముఖుఁ బలికె. శుక. 3. 32.

గీ. మేరమీఱిన గొఱియల మేఁక గముల, గొఱియపోతుల నఱికి ప్రోగులుగ నిడ్డ, వెగ్గలపుఁ బచ్చి నంజుళ్లు వెఱ్ఱినీళ్లు, దొరవాత్తుగ నిడఁగడు పార మెసఁగె. అచ్చ. రా. యు. 231.

వెఱ్ఱిపాల వి. (వెఱ్ఱి+పాల) అరణ్య వృక్ష విశేషము, అడవి పాలచెట్టు.

వెఱ్ఱిపాలాకు ఆరిక బియ్యము పిట్టున ఎలుక కాటు మానును. (చి. కి చి. ని.)

వెఱ్ఱిపుచ్చ వి. (వెఱ్ఱి+పుచ్చ) చేఁదిపుచ్చ. (వృ. వి.)

గీ. పాపరయు వెఱ్ఱి పుచ్చయు బత్రపుష్ప, వల్లరీ ఫల మూలంబులుల్ల పిల్ల, గ్రహణమునఁ దెచ్చి చూర్ణంబుగా నొనర్చి, నీళ్లతో నీయవిషము లన్నియును దీఱు. (చి. కి. చి. ని.)

వెఱ్ఱిబాగులు వి. (వెఱ్ఱి+బాగులు) తెలివిలేని స్త్రీ. (గ్రా.) తెలివిలేనివాఁడు, వివేకము లేనివాఁడు. (శ. ర. పా.)

వెఱ్ఱిబిల్ల వి. (వెఱ్ఱి+బిల్ల) అరణ్య వృక్ష విశేషము, ఒక జాతి యడవి చెట్టు.

సీ. పులిదింత మోదుగు ములుమోదుగును వెల్లి పుల్ల వెలగ వెఱ్ఱి బిల్లశిల్ల ... హంస. 4. 11.

వెఱ్ఱిబీఱ వి. (వెఱ్ఱి+బీఱ) చేఁది బీర. (వృ. వి.)

గీ. ముసిని వెఱ్ఱిబీఱ ముష్టి యుమ్మెత్తల, విత్తనములఁ దెముడు వేళ్ల భాను, మూలములును దైలమున దించి చమరిన, సర్వ వాతములును శాంతి నొందు. (చి. కి. చి ని.)

వెఱ్ఱిమొల్ల వి. (వెఱ్ఱి+మొల్ల) అడవిమల్లె. (చి. ని.)

వెఱ్ఱివాఁడు విఠ. (వెఱ్ఱి+వాఁడు) 1. వివేకము లేని వాఁడు.

చ. విడువక నీవు పట్టవము వీథుల వీథుల వెఱ్ఱి వాఁడవై, చెడుగులఁ గూడి ధూర్తములు సేయ మహీరమణుం డెఱింగెనే, విడుచును సోమయాజి మను వృత్తులు చేకొనునెల్ల వెంటలన్, తెడుదుము గాదె నీకతవఁ జీరయుఁ గూడును లేక పుత్రకా. కాశీ. 4. 93.

2. ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు. (శ. ర. పా.)

వెఱ్ఱిసెనగ వి. (వెఱ్ఱి+సెనగ) ఒక జాతి చిన్న చెట్టు, చిన్న మొక్క.

సీసమాలిక. ... కామ జిలుగు మెట్ట దామరవెట్టి సెనగ జంచిరము కాచి నల్లకాచి ... హంస. 4. 10.

వెట్టిసొట్టి వి. (వెట్టి+సొట్టి) తుంబీ భేదము, చేఁతి సొఱ.

చ. నిలువక వచ్చి వచ్చి ధరణిం జిఱు పెంచికలున్ వసుంధరం, గలసిన గోడలుం జివికి గంపలఁ గాచిన వెట్టిసొట్టితీ, వలు చిగిరెంత గంటగమి వాతులుగప్పిన పూడు పాంతరల్ ... వేం. పంచ. 1. 467.

వెల వి. (క. బెలె. త. విలై.) 1. కొనువస్తువున కిచ్చెడు విలువ మూల్యము, క్రయధనము.

క. ఇలకు వెలగా హిరణ్యం, బలఘుమతీ మాకు నొసఁగు మనుటయు ... భార. ఆశ్వ. 4. 189.

గీ. జీవహింస యెన్నండును జేయననఘ, యొరులు సంపి తెచ్చిన మాంస మొనర విలిచి, తగిన వెల కమ్మి బ్రతుకుదు ... భార. అర. 5. 33.

ద్వి. ఏ మేడ దేశంబు లేటుట లేడ, భూమికి వెల యిమ్మి భూమీశమాకు .... రం. రా. బాల. 16. పా. 14. పం.

వ. ... తపస్వులకు నూటువురకుం బ్రోలునాంటి బబ్బుర వాఁడు పన్నస్రలు దగువెలకు విలిచి కొని ... ద. శా. 1281. 9.

సీ. విలువనా జిట్టనా వెలయన రోయన వెలయుచు నుండును విక్రయంబు.... ఆం. భా. 2. 287.

2. పందెము.

ఆ. వాదులానితోడ వాట్లీనితోడను, బూతుతోడఁ దిండిపోతుతోడ, నటమటీనితోడ నడియరితోడను, వెలకు నెత్తమాడ వెరవుగాదు. ఉ. హరి. 3. 112.

వెలఁగ వి. (క. బెళల, త. విళవు.) కపిత్థము, వృక్ష విశేషము.

చ. ... త.త్పదములఁ దోకయున్ బిగయఁబట్టి చెలంగి వెలగ బ్రమానితోఁ, బదియఁగ నొక్క పెట్టుగొని చంపెఁ గుమారుఁడు వేఁగ రక్కసున్. భాగ. 10. పూ. 435.

సీ. వెలఁగపండులు పుల్లవెలఁగ పండులు మోవి పండ్లు నంకెనపండ్లు బిలుసుపండ్లు ... కాళ. 3. 99.

ఆ. పిలికి పూలు బూతపిల్లు లేనికకొమ్మ, లలరుఁ దేనె పెద్ద వెలఁగపండ్లు, వెదురుఁ బ్రాలు జాతి పదనికల్ గసగసాల్, జల్లి మెకపుఁ జాలుఁ జాలుపప్పు. యయా. 1. 31.

వెలఁగొను స. క్రి. (వెలన్+కొను) వెలయిచ్చికొను, విలిచికొను.

ఉ. ఆసలఁ బెట్టి యేచు వసువంచు వచింపఁగ నేల సంతతో, ద్భాసి నిజాభిజాత్యమునఁ దద్వసువున్ వెలగొన్న మోహనం,వాస పదంబు దారమణి వారక కుక్షిమతిం జనించె ... వసు. 4. 111.

(ఇట వశము చేసికొన్న అని భావము.)

మధురగతి రగడ. వేలుపుఁ జేడెల వెలఁగొను వేశ్యలు, శ్రీలఁ గుబేరుని జెనకెడు వైశ్యులు ... కుచేల. 1. 23.

(ఇట పోలు అని భావము.)

వెలఁది విశ. (త. వెళిదు) 1. నిర్మలము.

గీ. ... కుప్పతిలు చుట్టుఁగొండపైఁ గొవలుసాఁగి, వెలఁది వెన్నెల తెల్లడ వెల్లివిరిసె, శ్రీరం. 2. 258.

ద్వి. సలలిత శశి కాంత చంద్రశాలలును, వెలఁది ముత్యంబులు వెలయు వాకిలులు ... ద్వి. హరిశ్చ. పూ. 178.

సీ. ఓలి నన్నింటి సద్యోఘృతంబులు నించి వెలఁది పట్టున వర్తులలవరించి ...

గీ. ... యందముగ నివాలించి రయ్యవని పతికిఁ, జారు కంకణ ఝుణఝుణాత్కార మెసఁగ ... భోజరా. 2. 96.

2. తెల్లనిది, ధవళము.

గీ. చలువ లందిచ్చె నొక చెల్వ వెలఁది నవ్వు,లుత్తరీయము లందుచే నొడియ మూల్య. భూష ణంబులఁ గైసేసె పొలఁతి యొకతె ... దశా. 6. 27.

ఆ. చెలువ యొకతె చలువ వలువచేఁ దడియొత్తు, మగువ యొకతె సొగసు సిగయొనర్చు, వెలఁది చందనంబు వెలఁది యొక్కర్తుమై, నలఁద నొకతె ధూపములరఁజేయ. ఇందు. 5. 26.

ద్వి. దళుకొత్తు వెడఁద డెందము మీఁద జినుగు, వెలఁది జన్నిదములు విలసిల్లుచుండ ... ద్వి. పరమ. 3. 244. పా. 12. పం.

3. మేలైనది.

సీ. నవసమాగమమునఁ జవులు వక్కాణించి మించఁ జాలు వెలంది మిన్నగములు ... వసు. 6. 72.

(నారీ రత్నముల సముదాయములు అని యర్థాంతరము.)

క. సిగఁజుట్టె విరులొక్క, సిగతామయనితంబ వెలఁది కస్తురి నొక్క వెలఁది యలదె...సారంగ. 2. 192.

4. ప్రసన్నము, సంతోషభరితము.

చ. ... పైపయి నద్భుత ప్రగుంభనము మనంబునం బెనుపఁ బల్కె ననుంగు వెలంది పల్కులన్. హ. న. 2. 102.

(నలపక్షమున ప్రియసఖి వచనములతో అని యర్థము.)

5. విశదము, స్పష్టము.

ద్వి. వలనొప్పఁగాఁ బోయి వచ్చిన తెఱఁగు, వెలఁదిగా నంతయు వినిపింపఁగోరి ... నవ. 2. 65. పా. 6. పు.

వి. 1. చక్కని యాఁడుది, ఆఁడుది; భార్య.

గీ. వెలఁది సంకల్ప సోపాన వితతియందు. నతఁడు మాడంగ సంచరింతవారహంబు...నైష. 2. 87.

క. ... శైవ శరాసన మెక్కిడి, యా వెలఁదిం బెండ్లియాడు మా రఘురామా. రామా. 4. 61.

సీ. ... ఎలవాగ కోమలి యింతి చెలువ చెలి వెలఁదుక మెలఁతుక వెలఁది మెలఁత. ఆం. భా. 2. 104.

గీ. వెలఁది జూదంబు పానంబు వేఁటపలుకు, ప్రల్లదంబును దండంబుఁ బరుసఁదనము, సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ముసేఁత, యనెడు సప్తవ్యసనములఁ జనదుతగుల. భార. ఉద్యో. 2. 44,

సీ. వెలఁదులు పదియాఱువేవురలో నన్న సరిలేదు సౌభాగ్య గరిమ నీకు ... పారి. 1. 58.

గీ. చిత్రకారుఁడా తెఱఁగెల్లఁ జెప్ప విభుఁడు, వెలఁది తోడమచ్చ యేకాంతవేళఁ జూచి .... విక్ర. 3. 57.

ఆ. ... వేయు వత్సరములు వెలఁదితో రమియించి ... దశా. 3. 62.

2. ధాళధళ్యము, తళతళ కాంతి.

గీ. ఈ వెలంది యొడల్ పైఁడిలో వెలంది, యీ నెలంత లలాటంబు లేనెలంత, యీసుపాణి రదశ్రేణి యేసుపాణి, యీబిడారు మృగమద శ్రీబిడారు. విజ. వి. 1. 130.

వెలఁదిమిన్న వి. స్త్రీరత్నము, శ్రేష్ఠురాలైన యాఁడుది.

వ. ... వేఁడివేల్పు వెలంది మిన్న వేనలి నలవరించుకొన్న సన్నజాజి విరుల సరుల సిరులం గడలుకొని ... ఉ. రా. 4. 163.

వెలఁదుక వి. (వెలఁది+ఉక. స్వార్థమున.) స్త్రీ, ఆఁడుది.

క. ... సౌరభమాలా, కలిత మధుమత్త మధుకర, విలసనమున నొప్పు వనము వెలఁదుక పొచ్చెన్. మార్కం. 1. 24.

సీ ... అనయమ్ముఁ జెఱయిమ్ములను ద్రిమ్మరుచునుండు చలి వెలుంగు వనుంగుఁ దెలియలేనయె ...

గీ. ఇవ్వెలందుక కనితవ యాడుచేడె లందఱును డెందముల నుబ్బి యాడుకొనఁగ...నీలా. 1. 52.

వెలఁబెట్టు స. క్రి. వెలయిచ్చికొను.

క. కలిగిరిజో యిది మనకును, వెలఁబెట్టని భృత్యులనుచు వెలఁదియుఁ దానుం, గలకల నవ్వుచు నాట్యము, సలిపిరి కరడమరుతాళసహితము గాఁగన్. ప్రబోధ. 3. 53.

(వెలఁబెట్టని భృత్యులు = వెట్టి నౌకరులు.)

వెలకుఁజూపు స. క్రి. (వెలకున్+చూపు.) అమ్మఁ జూపు, విక్రయింపనెంచు.

సీ. వెలకుఁ జూపవు పొన్న విరియంతగోప్యమా యది యరంటులలోయ నయ్యోఁజుమ్మ ... కవిరా. 1. 81.

వెలకెక్కించు స. క్రి. (వెలకెక్కు.) ప్రసిద్ధినొందించు.

క. ఆ రాక్షసుఁ దునుమాడక, పోరాదు పురంబునకును బోరాటమహో, ధారాట రథ మదద్విప వీరాటన పాటవంబు వెలకెక్కించున్. మా. 5. 78.

వెలకెక్కు అ. క్రి. (వెలకు+ఎక్కు.) ప్రసిద్ధిచెందు. చూ: వెలకెక్కించు.

వెలగఱవుసేయు అమూల్యమగు.

గీ. ... వెలఁ గఱవుసేయు కౌశేయములు గలు గఁగ, మానమైనట్టి మైనమై మానవేల. సారంగ. 2. 188.

వెలచాన వి. (వెల+చాన.) రోవెలఁది, వేశ్య.

గీ. అప్పురంబునఁ గామ సేనాభిధాన, యైన వెల చాన మీఱు జయైక తాన ... శుక. 310.

వెలచు స. క్రి. శుభ్రపఱుచు, తోము.

సీ. వెండి యొడ్డెవలపై వెలచి తెచ్చిన పైఁడి పళ్లెంబు లాయత్త పఱచవరు ... నైష 6. 108.

(ఇది సానుస్వారమని చి. ని., బ్రౌ.; నిరనుస్వారమని శ. ర. నిర్ధారక ప్రయోగము లభింపలేదు కనుక నిరనుస్వారముగా గ్రహింపఁబడినది.)

సీ. పువ్వోడికంటె బువ్వోడిలోనఁ బొంటలించి వెల చిన చెంగల్వ విరులకంటె... పి. శకుం. 4. 146.

సీ. విరహుల మర్మముల్ విదళింపఁ గరసాన వెల. చిన మరునస్త్ర గుళికయనఁగ ... శివలీలా విలాసము. 1.

వెలచెలువ వి. (వెల+చెలువ.) వెలచాన, రోవెలంది, వేశ్య.

వ. నిలింప పతి కొలువు వెలచెలువల చెలువంబులు మెచ్చుని మెచ్చు లాఁడులు. ఉ. రా. 5. 248.

వెలడు=వెడలు అ. క్రి. నిర్గమించు, పైకివచ్చు, బయలుదేఱు.

క. వెలడు నెడఁ దెలివితోన,గ్నులువలపల నుడియు శిఖలఁ గొమరుగు ... భార.శాం.3.14.

తరువోజ. వెలడు నిట్టూర్పుల వెస నుచ్చలించు వెలుపునఁ గలుగు నెవ్విఁగుచందోయి... కు. సం. 5. 588.

వెలతలిరుఁబోఁడి వి. (వెల+తలిరుఁబోఁడి.) వేశ్య, రోవెలఁది.

గీ. సంభవించెఁ గొచాకచి సంగరంబు, చక్కఁగా వేగ దిక్కుల జాట సేఁడు, దండహాతు లొద వెను వెలతలిరుఁబోండ్ల, తల్లులకుఁ దూర్పు తెల తెలల్ బాయునపుడు. రా. వి. 1. 77.

వెలన=వెల్లన వి. తెల్లఁదనము. చూ: వెలనగు.

వెలనగు అ. క్రి. (వెలన+అగు.) వివర్ణమగు. కాంతి రహితమగు.

సీ. పాత్రావలోకనోపాయంబునకు నైన వెలనైన దీపంబు వెలుఁగఁజేసె ... కాశీ. 4. 133.

వెలనాఁ(ల్నా)డు వి. దేశవిశేషము.

క. వెలనాఁడు వేఁగినాఁడును, బులుగుల నాడ్వా కనాఁడు పొత్తపి నాఁడున్, గల మురికినాఁడు రేనాఁ, డలయక గముఁగొంటి నచటి యబలలఁ గంటిన్. హంస. 1. 53.

వెలనేస్తకాఁడు వి. (వెల+నేస్తకాఁడు.) విటుఁడు, బొజుఁగు.

గీ. చాపపైనుండి యుచిత సల్లాపగరిమ, నుబుసుఁబోకల నొకకొంత యూరడించి, వెలలఁబన్నెడు తనకూళ తలఁపు సేఁడు, గానతేఁడని వెలనేస్త కానిఁ జూచి. ప్రబంధ. 726.

వెలపడంతి వి. భోగముచాన.

గీ. ముకుర వీక్షావిధానంబు మొదలులేక, వెల పడంతికిఁ గారాదు విటునిఁ గవయ ... క్రీడా. 1. 186.

వెలపెట్టు అ క్రి. (వెల+పెట్టు)

వ. ... భీమపథనం దన వనమునకుం జంగ కాయలకు వెలపెట్టిన గన్ధ(హ)స్తిమాడలు ఇరువది 20 ... దశా. 1211. 15.

వెలపొలఁతి వి. (వెల+పొలఁతి,) రోవెలఁది, వేశ్య.

ఆ మమత మూఢవిటులు భ్రమతురింతియ కాక వెలపొలంతి కెందు వలపు గలదె. వైజ. 2.76.

వెలపోయు స. క్రి. వెలగానిచ్చు.

గీ. పదుచు పని చేసితివి రేఁగుబండ్లకొఱకు, ముత్తియంబులు వెలపోయు ములుచగలఁడె ... జై. భా. 5. 58.

చ. మనగొని రేఁగుఁబండ్లకును మౌక్తికముల్ వెలవోసినట్లు దుర్వ్యసనముఁ జెంది కావ్యము దురాత్ముల కిచ్చితి మోసపోతి ... దా. శ. 7.

వెలమ[1] వి. బ. శూద్ర జాతిలో నొక యవాంతర శాఖ; ఆ శాఖకుఁ జెందినవారు.

వ. ... అందు (శూద్ర వంశమునందు)ఁ బద్మనాయకులన వెలమలనఁ గమ్మలన సరిసర్లన నొంటర్లన బహుప్రకార శాఖోపశాఖా భిన్నంబులైన మార్గంబులన్ ... భీమ. 1. 31.

(వీరు మహాశూరులు; మిగుల జాత్రవంతులు.)

గీ. వరలుకరు లోక రెండువేలరసిచూడ, రాజులును వెలమలుం గ్రమ్మ ప్రజలు ఘనులు, గలుగు రాయలతోఁ బోరి గెలువ మనకు, వశమె యైన ఖుదా యున్న వాఁ డటంచు. కృష్ణ. 3. 26.

క. హరమౌళి హీర మచ్యుత, చరణాబ్జ మరంద ధార జాహ్నవి లోకేశ్వరి తమ సోదరి యౌనట, పురి వెలమల భాగ్యమహిమ పొగడఁగ వశమే. పాండు. 1. 112.

(ఇట శూద్ర సామాన్యపదము.)

వెలమ[2] వి. ధనము, వృత్తివిశేషము.

వ. ఇప్పకప్పుర ముద్దిగద్దగోరు గోరంట వెలమ యులిమిరి మూఁగ వేఁగిస మొదలుగఁ బెక్కు తెలుంగుల మ్రాఁకులు ... పి. శకుం. 2. 14.

వెలమఁడు వి. (వెలమ[1]+వాఁడు.) వెలమ తెగకు సంబంధించినవాఁడు.

ద్వి. పరమేశ్వరుఁడు తనదాసలోఁతరయ, నరుదెంచి వెలమఁడై యరి యప్పనంబు ... బస. పు. 4. 877. పం.

క. ధనవంతుఁడై న శతహాలి, యను వెలమని మీఁద లేని యన్యాయపథం, బొనరించి ... దశకు. 3. 148.

వెలమనూళ్లు వి. బ. తెలిక జాతిలో నొక భేదము.

ఈ జాతిలోని భేదాంతరములు.

పత్తిపాలు, నరియూళ్లు, కుముదాళ్లు, మజ్జూళ్లు, పోవండ్లు, స్రావకులు, ఉంద్రూళ్లు, అనుమగొండ్లు, అడ్డనూళ్లు.

వేశా. శ. A. D. 1086. Ep. Ind. 6.

వెలమనంది వి. కాకజంఘ, నేలవేములోని భేదము. (వృ. వి.)

సీ. వెలమనంది చివికి వెలమనఁ జాఁ గాక జంగాభిధానంబు చనును ... ఆం. భా. 2. 66.

వెలమిటారి వి. (వెల+మిటారి) వేశ్య, పణ్య స్త్రీ.

గీ. విటుల తబ్బిబ్బులకుఁ గేరు వెలమిటారి, నగవు నేలివడాలు ... శలిగి చౌదంతి పోడమె వా జలనిధి యందు. దశా. 2. 228.

వెలయబ్బురము విశే. (వెల+అబ్బురము) మిక్కిలి వెల గలది, అమూల్యము.

సీ. వెలయబ్బురవుఁ గ్రొత్త విడి కెంపు రవగుబ్బ గలశాలి జిగివాటి గలసి వెలయ ... ఇందు. 5. 37.

వెలయాట వి. (వెల+ఆట) 1. సురతక్రీడ, రతి.

గీ. అఁగరాగఁబు దమ వెలయాటనంత, రంగరాగంబు నొనఁగెడు నప్పురంబు, గట్టివాలు పడంతులు వంతుచేతి, గట్టివాలున కొప్పింతు రెట్టివాని కవిశ. 1. 1. 22.

2. ద్యూతక్రీడ, జూదము.

గీ. ... పెద్ద వెలయాటఁ దెగ గెలిపించువారు. దశకు. 5. 36.

వెలయాలు వి. జొ. (వెల+ఆలు; బ. వెలయాండ్రు, వెలయాండ్రురు.) రో వెలఁది, వేశ్య.

క. వెలఁదియు ధరణీ విభుఁడును, వెలయాలును దాసిఁగూడి విమలాకృతులై, వెలువడిరి యగ్గిగుండము, జలరుహషండమున నుండి చనుదెంచు గతిన్. విక్ర. 6. 133.

చ. ... బలారి కొల్వులోఁ, గల వెలయాండ్రకెల్లను శిఖామణి వివేకదా...ఉ. రా. 4. 213.

క. ఇల... వెలయాండ్రుర కలుపు మగల విడుపున సతులన్. కు. సం. 8. 165.

ఉ. ఆ మహితాత్ముఁ డొక్క వెలయాలికి మిక్కిలి తాను గూర్పువాఁడై, మమత నెమ్మలంగుచు ... విప్ర. 4. 42.

యొడఁబడక క్రమ్మఱి వేరా, స్వామికి వెగటుగ ననునఁట, యా మాటకె యాజ్ఞ వెట్టునఁట

సీ. శవ్యకలపక పాదప పరిష్కృతాత్మీయ విపిన ఖేలనముల వెగటుఁబూని ... హరిశ్చ. నల. 2. 18.

6. కృత్రిమము, తెచ్చిపెట్టుకొన్నది.

వెలయించు స. క్రి. (√వెలయు.) 1. బయలుపఱచు, ప్రకటించు.

క. నా పురుషత్వము గైకొని, వేపోయి దశార్ణపతికి వెలయించిన మీ, యాపదలు దొలఁగి చనఁబోడ, నూపుము పదినాళ్ల యంత మూన్నృత మొసపన్. భార. ఉద్యో. 4. 337.

ఉ. అక్కట యుగ్రసేనుని మహాత్మునిఁ బల్కుట సంగరంబునం, దెక్కుడు పౌరుషంబు వెలయించుటయే పలుకందలంచితివ్, ప్రుక్కక నన్నుఁ బల్కుము విరోధి నొకండన కాన నీకు నీ. యుక్కివ మెన్ని చందముల నోర్వక పోవునె వేయు నేటికిన్. హరి. ఉ. 30.

క. జనని సతీత్వము వంశం,బున విమలత్వమును దనదు భుజవీర్యము నా,తనయుం డిటు వెలయించునె, యని ప్రార్థనంబు కాఁగఁ బ్రాణచ్యుతుఁడై. మార్కం. 3. 27.

2. ప్రసిద్ధి కెక్కఁజేయు.

గీ. తన మహత్త్వంబు భూషింపఁ దాను వారి, పేరు వెలయింపఁ జాలు గంభీరమహిమ... హరి. పూ. 1. 22.

3. ప్రకాశింపఁజేయు.

మ. మహి మున్నాగముఖాసనుండు సృజియింపం గుండలీంద్రుండు ద,న్మహనీయ స్థితి మూలమై నిలువ శ్రీనాథుండు ప్రోవన్ మహా,మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపు వాటించు నీ, బహుళాంధ్రోక్తిమయ ప్రపంచమునఁ దత్త్వాపగల్భ్య మూహించెదన్. వసు. 1. 10.

క. వెలయించు నట్టి యొకమణి, వెలుఁగారం గొనుము ... ఆము. 4. 283.

4. కావించు.

ఉ. ఈ యిల ధర్మరక్ష వెలయింప జనించిన యట్టి యాది నా,రాయణ మూర్తి వీవు ... విక్ర. 2. 64.

5. వ్యాపింపఁ జేయు.

క. ఆజ్ఞ వెలయించె దిక్కుల ... విక్ర. 4. 10.

6. కప్పు, ఆచ్ఛాదించు.

సీ. బ్రాహ్మి సంపాదించె భసితాంగరాగంబు మాహేశి రుద్రాక్షమాలఁ గూర్చె, కౌమారి వెలయించె గజచర్మ చేలంబు వైష్ణవి తోలు దువ్వలువ మడిచె ... హం. 4. 87.

7. పావనము చేయు, పవిత్రీకరించు.

క. కావున విను పాత్రము మే,లై విహితాచరణ సౌమ్యమగుదానముభా,త్రీ వరదాత్రాదాతలఁ, దా వెలయించు భువన త్రితయ రంజకతన్. భార. శాం. 1. 334.

8. ఉల్లాసము నొందించు, సంతోషపఱచు.

శా. దంతా ఘట్టిత రాజతాచలచల ద్గ్రావ స్వయం గ్రాహమున్. కంతుద్వేషికిఁ గూర్చి శైలజకుఁ దద్గంగా ఝురాచాంతి న,త్యంతామోదము మున్నుగా నిడి కుమారాగ్రేసరుండై పిత్రు, స్వాంతంబుల్ వెలయింపఁ జాలు నిభ రాడ్వక్త్రుం బ్రశంసించెదన్. వసు. 1. 7.

సీ...గీ. తన సహజ లక్షణములలో నెనసియుండ, నా సరోలక్ష్మి గర్భచిహ్నములు దాల్చెఁ, బరిణయము లేక కన్య గర్భమున కిట్లు, గాక వెలయింపవచ్చునె లోకములను. నర. 1. 63.

వెలయింతి వి. (వెల+ఇంతి.) వారకాంత, పణ్యస్త్రీ.

చ. సతతము బ్రహ్మ శర్వ సుర సంయమిముఖ్యుల నాత్మ సామి వెలయింతిని మోహితఁ జేయలేక ప్రా,కృత జనులట్ల తాను దవగిన్నె నొసంగెను బంటుకోసమై... వైజ. 4. 5.

మ...మాకలవి లాభ స్పృహన్, సువిలాసంబగు మేనొసంగు వెలయింతుల్ భోగ్యలే జ్ఞాన క,ల్పవనీవల్లి కుఠారముల్ సురభిమల్లా... భూ. 2. 58.

(ఇట్లే: వెలయువిద, వెల యొప్పులాఁడి మొ.)

వెలయు అ. క్రి. (సం. విలస్.) 1. ప్రసిద్ధికెక్కు.

క. కడిఁది పగలు నేఁ దెప్పఁగఁ, గడవంగా నీఁదఁ దలఁచు కౌరవనాథుం, డెడుఁ గాక యంచు నిత్తఱి, విడువ దగునె యతని వలవ వెలసిన వాఁడన్. భార. ఉద్యో. 4. 65.

తే. ఒవరఁ దండ్రిచే లక్ష్మిఁ గైకొను సతండు, తండ్రిచేఁ గ్లేశములఁ బాసి తనరు సతఁడు, తండ్రిచేతన వెలయు నతఁడు మదీయ, కులమునందును లేకుండ వలయుఁ దండ్రి... మార్కం. 8. 220.

2. ప్రకాశించు.

(లక్ష్మివాక్యము) క... మ,త్తుష్టి కర చరితులగుటఁ ద్రివిష్టప నదులకడ నిలిచి వెలసెద ననియెన్... భార. శాం. 5. 13.

సీ...గీ. వెలయు నెవ్వాని యభిరామ విమలకీర్తి... వైష. 1. 37.

3. కలుగు, పుట్టు.

క. నలు గుణములు దమయంతికి, నలునకు దమయంతి గుణగణంబులు జను లిమ్ముగఁ బొగడుట నిరువురకును, వెలసె మనోభవ వికార విభ్రమ మెదలన్. భార. అర. 2. 10.

సీ. క్రొక్కారు మెఱుఁగులుఁ జుక్కల యొఱపును గలసి యిమ్ముగ వడయి వెలసె నొక్కొ ... భా. రా. అర. 2. 25.

ఆ. ఇట్టి తలపు లుడుగి యింటికిఁ జనిసుఖం, బుండుమని పురోహితుండు వలుక, విని మనంబులోన వెలసిన వైరాగ్య, మగ్గలింపఁ బల్కితతని తోడ. జాహ్నవి. 4. 53.

4. వ్యాపించు.

తే. అతివ విను రంభకును గల యట్టి భయము, నాకుఁ గల్గుటఁ దత్కథ నీకుఁ జెప్పఁ, గూడదట్లయ్యు మిక్కిలి కువలయమున. వెలయఁగలదది వెలయు బ్రోవలను గలుగు. కళా. 1. 99.

5. బయలుపడు.

తే. వెలసి భాషింప సిప్పుడు వెరవుగాదు, తపనుఁడుదయించి క్రుంకునందాఁక సైచి, రాత్రి వచ్చిన కార్యంబు రాము సతికి, విన్నవించెదఁ గాక నే వెరవు తోడ. భా. రా. సుం. 164.

6. ఆవిర్భవించు, అవతరించు.

క. ... నెట్టుకొనవలసి నిలిచిన, ఘట్టాంబికఁ గొల్వఁ గలుగుఁ గామితఫలముల్. భీమ. 1. 101.

7. ఒప్పు.

తే....పుడమి లోపల మిథిల నాఁ బ్రోలు వెలయు. నీలా. 1. 26.

మ. తతయుక్తిన్ ఘన శబ్దముల్ వెలయ...దశా. 1. 4.

8. ఉండు.

చ. కలదు గదా మధారసము కంజదళాతులముద్దు పల్కులన్, వెలయుఁగదా హాలాహలము వీరల చిత్తమునందు ... భర్తృ. 2. 60.

సీ. ....గీ... నలువరాణి మదాత్మలో వెలయు గాక. మను. 1. 5.

క. వినునది నీ కొరు లెఱిఁగించిన మద్వృత్తాంత మేన చెప్పుటకు మనం, బనుమాన మెనయు నైనను, విను చెప్పెద నేన తక్క వెలయ రిటనొరుల్. పి. శకుం. 1. 186.

9. సఫలమగు.

గీ. అత్తలోదరి రఘుసూను నంతికమున, కనుపమ విలాసగరిమతో నరుగునపుడు, వల సువంద మహానంద మలరబల్కె, నిలువు మెలనాగ నీ కోర్కె వెలసె ననుచు. ఇందు. 5. 164.

10. పవిత్రమగు, పావనమగు.

గీ. ధర్మమార్గ ముల్లంఘింపఁ దగదుగాన, వలసె నిష్కృతి కులమెల్ల వెలసె నీక,తమున సుర ముని పితృ తర్పణములు సేయు, మరిగి బాహుదా పుణ్యతోయముల ననఘ. భార. శాం. 1. 163.

క. ఎల్ల జగంబులు నేలిన, హల్లక హితజూటుఁడల్లుఁ డయ్యెడు నట నా,యిల్లు వెలసె లోకంబులఁ, దల్లి రుద్రాణి యెట్టి ధన్యుఁడ నొక్కో. వరాహ. 6. 82.

11. అతిశయించు.

క. తొలు ప్రాయపు మగ కొదమల, తలఁపుల తమకములు మిగులఁ దను నెదురుకొనన్, జంజాతి జవ్వనము గడు, వెలసెఁ బ్రతిక్షణము వింత వింతగ నంతన్. కళా. 1. 28. (135.)

వి॥. 1. అతిశయించు.

సీ. ... గీ. .... వెలయు వేడుక వాహ్యాళి వెడలి వచ్చె. నమర నాయకుఁ గాంచి సంయమి వరుండు. దశా. 2. 19.

2. ప్రసన్నమగు, నిర్మలమగు.

క. కురిసె సుర పుష్పవర్షము, హరిపై నప్సరసలాడి రాతోద్యంబుల్, మొరసెను ఖస్వర్ణంబై, బెరసెన్ బవనంబు దెసలు వెలసెన్ గలయన్. హరి. పూ. 6. 93.

వెలయెక్కు అ. క్రి. (వెల+ఎక్కు) విలువకెక్కు అధిక మూల్యమగు.

క. నేరుపరి పోహణించిన, హారము వెలయెక్కు లీల నతిశయముగ ... ప్రబోధ. చం. 1. 27.

వెలయెసఁగు అ. క్రి. (వెల+ఎసఁగు) విలువకెక్కు, అధిక మూల్యమగు.

గీ. చూపులకు వేడ్కలొనరించు సొబగువెలయు, వెలయొసఁగు జాళువా వ్రాఁతో కలిమి వెన్న, గన్న సైకపు దుప్పటి కలలువాఱ, నలరు వల రేని చెల్వ్వాసె హవుసుఁ బూని. ఇందు. 5. 27.

వెలరారు అ. క్రి. (వెలరు+ఆరు.) తెల్లనగు.

సీ. జలధర ప్రకరంబు వలవలనై తోఁచె వెలరారి దిక్కులు విశదమయ్యె ... పద్మ. 9. 226.

వెలరు¹ వి. తెల్లన, పాండిమము.

తే. వెలయు కీర్తిప్రతాపాధ్యు నిన్నుఁ దలఁప, యశము శౌర్యంబు గలిగిన ట్లలరు వెలరు, గాకయును నను మత్రేపుఁ గాంత నేలు, విర హమున కోర్వదను వ్యంగ్య విభవమలరు. వరస. 2. 142.

వెలరు² = వెలలు అ. క్రి. వెడలు, బయలుదేఱు. (ఈ రూపము కుమారసంభవముననే కానవచ్చు చున్నది)

గీ. తమ ముఖంబులు...వెల్లనై పద్మ షండంబు వెలరి చనియె. కు. సం. 9. 286.

మ. తలుకొత్తెన్ దరహాస మానవము నందట్టూర్చి పోమేను ముత్తవలకల్ గ్రక్కునఁ బర్వె లోల వయనాంభోజాత పత్రంబులన్, వెలరెన్ భోరవసమ్మదాశ్రు జలముద్వేగంబు రాగం బుగా, నెలమిం జిత్తము తత్క్షణంబ రతిశాత్మే శావతారంబునన్. కు. సం. 9. 247.

సీ. అలికలభములు ... మలయానిలాహతి వెలరిన పుప్పొడిఁ బోదివి మేనుల వింత పూఁతగాఁగ. కు. సం. 825.

వెలరువాఱు అ. క్రి. (వెలరు+పాఱు) 1. తెల్లనగు.

సీ. ఉదరస్థుఁ డగు బాలు నుజ్జ్వల కాంతి దావెలిఁ జేర్చవన మేను వెలరువాఱె ... నృసింహపు. 3. 131.

2. వెలవెలఁబోవు, వివర్ణమగు.

సీ. ... ఆ. వెలరువాఱు దీవియల వల్లనల్లార్చు. నోర్ణ గండ్లయుంద (జొచ్చి ముడిసి, తిరిగి వేగుఁ బోక తెమ్మెర వెలడఁగ, కొనలవంక లొత్తు ననలఁబ్రోచు. భా. ఉద్యో.2. 112.

ఇనుఁడు తనదీప్తి తనచేత నిచ్చి పోయి,మఱవ కెతెంచి నిజరుచి మగుడఁ గొనినఁ, దెలివి చెడి తెల్లనై రను పలుకు జగతి, నిలుపుగతి దీప కలి కలు వెలరువాఱె. కు. సం. 8. 166.

వెలరుపోవు అ. క్రి. (వెలరు¹+పోవు) వెలవెలఁ బోవు, వివర్ణమగు.

సీ. ఉద్యానములు వాపికోదకంబులు లేక వృథ వాటంబులు వెలరుపోయె .... కాశీ. 5. 267.

వెలలు = వెలరు² అ. క్రి. 1. వెడలు, బయలుదేఱు.

చ. ... ఇంద్రు వీటవాకిలి తలుపుల్ ప్రగాఢ పరి కీలిత ముష్టిహతిం బిగిల్చి వే వెలలుము కయ్య మిమ్మని సవేగ సముద్ధత సింహనాద సంకలితము గాఁగఁ బిల్చుటయుఁ గ్రక్కున వెల్వడి యెన్ మహేంద్రుఁడున్. హరి ఉ. 4. 16.

క. తెలిమొగము వందు లోలాతుల పొలపం బమరు నా చకోరముల తులామల శశిబింబ ములోఁబడి, వెలలక చెలరారుచుండు విధమున సతికిన్. కు. సం. 3. 309.

చ. చిలుకలు పల్కునో చెవులు చిల్లులు వోవఁగ నంచు నెప్పుడున్, వెలలఁడు వందనోపవన వీథు లకై .... నైష. 4. 24.

2. చొచ్చు, ప్రవేశించు.

సీ. నలుగు వెట్ట నురంబుకుఁ బూప చన్నులు బలిసి క్రిక్కిరియఁ జే వెలల దవుడు...కకుత్. 3. 70.

3. అతిక్రమించు, కడచు.

క. ఇలువాడి ముగ్గులిడి కూరలు గూర్లమరించి యేల రాఁడాయెనొకో, వెలలిం బ్రొద్దని యట నీ, చెలియలు నేఁ డెదురుఁ జూచు సేవించుట కున్. వే. పంచ. 4. 56.

వెలలుచు = వెడలుచు న. క్రి. (√ వెలలు.) వెడలఁ జేయు. (శ. ర.)

వెలవ వి. (సం. విలేపీ.) కాఁపుడుగంజి.

సీ. యవలు వగ్గుగ ధేను నివహానఁ ద్రొక్కించి వెల వయ తెలఁగు మాకలన కాఁచి ... భార. అను. 3. 48.

వెల(లు)వడము వి. సస్యవిశేషము.

ద్వి. వెలువడం బుడివోయె వెరఁగయ్యె వరగ ... విష్ణు. పూ. 3. 2. (శ.ర.)

వి. ధాన్య విశేషము.

వ. గంధసరులు మద్దిగంద్రలు రేఖాములు కాంభోదులు మదనసరులు జలమబుడతలు వెలవడాలు మల్లెశ్రీగంధులు కుసుమ పూతాజనాలు ... ప్రబంధ. 112.

సీ. మండి గంద్రలు నాగమల్లెలు తీఁగమల్లెలు కృష్ణనీలాలు వెలువడాలు... హంస. 4. 128.

వెలవెల (సం. వలక్షా.) విశే. వివర్ణము. (వృత్తి యందు నిగాగమము విశేషముగా నగు.)

క. వెలవెలని మోముతో మఱి, యెలుగోఁదఁగ గురునిఁ జూచి ... వేం. పంచ. 1. 221.

వి. నవ్వుటయం దగు ననుకరణము.

క. ననుడింపు మన్న మాటలు, విని యదియును గంప దింపి వెలవెల నగుచున్ ... వాసిష్ఠ 2. 228.

వెలవెట్టు స. క్రి. (వెల+పెట్టు.) 1. మూల్యమిచ్చు, విలువ నొసఁగు.

చ. అనవుడు బోయ యిట్లను శుకాంగనతో నడలంగ నేల నీ, తనయులఁ జంప నేను బిసితంబులు ప్రాతియె వాకు వీనిఁ గై,కొని వెలవెట్టువారి కడకుం జని యమ్ముదువిల్చి వారునుం, బెనుతురు గాని వీనిశోక పీడయొనర్పరు నమ్ము మెమ్మదిన్. కేయూర. 4. 67.

క. వెలవెట్టి వేల కైకొన, వలదే కద యుంటఁ బౌర వనితల చీరల్, గలుఁగఁగనందులలోపల, వలసిన యటువంటి వింత వన్నెలు చూపున్. శుక. 3. 107.

అ. క్రి. మూల్యవంతమగు, విలువగలదగు.

చ. పలుకగ నెన్నసైన రఘునాథ నృపాలుఁడు గల్గఁగా మహీస్థలి నిఖలైక ధర్మములుఁ దామర తంపరలై చెలంగెఁ గోల్లలుగ నశేష సజ్జనకులంబు సుఖంబగనెన్ సమస్త విద్యలుఁ గనచెల్లఁ బాసి మొలపై వెలవెట్టె సభాంతరంబులన్. విజ. వి. పీఠి. 19.

వ. ... భీమనథ నందనవనమునకుం జంగ కాయలకు వెలవెట్టిన గన్ధ(హ)స్తి మాడలు ఇరువది ... దా. శా. 1211. 15.

వెలవెలఁది వి. (వెల+వెలఁది.) పణ్యస్త్రీ, వేశ్య.

గీ. విటులతో మాటలాడెడు వెలవెలఁదు, లన్య వేశ్యలకుఁ గొలందులా జయింప ... నిరం. 1. 50.

గీ. మనసు గొలుపక హో దైవమా యటంచు, విసువు కొనుచున్న యవ్వెలవెలఁదిఁ జూచి. కవిరాజ. 3. 160.

(ఇట దేవతల వారకాంత యగు నూర్వశి.)

వెలవెలఁబాఱు అ. క్రి. (వెలవెల+పాఱు.) తెల్లఁబోవు, వివర్ణమగు.

క. బలుచేవయుఁ బోయిన వెల, వెలఁబాఱుచు నీదు యోధవీరులు పొలిసెం, బొలిసె నదె భీష్ముఁ డనుచును, కలఁగంబడి యఱ్ఱులెత్తి కనుఁగొనుచుండన్. భార. భీష్మ. 3. 266.

సీ. విమతుల మోములు వెలవెలఁ బాఱంగ విమలాస్య మోము వెల్వెలుకఁ బాఱె ... భాగ. 10. పూ. 71.

చ. వెలవెలఁబాఱు మోముపయి విన్నఁదనంబు దొలంకుచుండఁగన్ ... యయా. 4. 138.

వెలవెలఁబోవు అ. క్రి. (వెలవెల+పోవు.) వైవర్ణ్యము నొందు, తెల్లఁబోవు.

చ. వెలవెలఁబోవు మోమునను విప్రకుమారకుఁ డార యెవ్వరుఁ, దలఁపరు తొల్లి యీ తలఁపు ధారుణిలోపల నిట్టి గుఱ్ఱముల్, గలుగునె ... దశా. 6. 13.

సీ. పగనైనఁ జెల్వఁ గోల్పడని రాజులు శరంబులు చన్న వెలవెలఁబోని ఘనులు ... వసు. 1. 97.

వెలవెలన = వెలవెల్లన వి. (√వెలవెల.) వెలవెలపాటు, వైవర్ణ్యము.

చూ: వెలవెల నగు.

వెలవెలనగు అ. క్రి. (వెలవెలన+అగు) వెలవెలఁబోవు, వివర్ణమగు.

క. కల గంటినో భ్రమసితినో, జలజేక్షణ మాయయో నిజంబో యని తజ్జల మధ్యంబు మిక్కిలి, వెలవెలనగు మోనిఁజూచి వికవిక నయెన్. వరాహ. 9. 107.

తే. దితి కపోలతలంబులు తెల్లవాఱె, కెమ్మోము వెలవెల నయ్యెఁ దోడ, పంచి నేమొ రుచియు సాత్వ్యము ననుగాక సైరి గలదె యేకడ సవత్ని. దశా. 3. 104.

సీ. వెలవెలనై, చాల వెడనవ్వు వహియించి మురి పెంబు విరిగిన మోమువాని ... ఉ.రా.6.205.

వెలవెల్లనగు అ. క్రి. (వెలవెలన + అగు.) వెలవెలఁ బోవు.

క. ఆననములు వెలవెల్లం,గా నశ లోదవినది మీకు ... భార. ద్రోణ. 2. 233.

సీ. నిత్య స్వతంత్రావి నిరతిఁ జెన్నగు మోము వేఁదుకష్టత వెలవెల్ల నగుట ... హరి. ఉ. 10. 243.

వెలవెలపాటు వి. (√వెలవెల.) వైవర్ణ్యము, వెలవెల పోవుట.

వ. ... చుంబనంబిడంబోయి కెంగేల నదరంట వాటువడు కాముకుల వెలవెల పాటు కూటువం గోటికిఁ బడగలెత్తి ... మనుచ. 3. 23.

వ. ... నీ మనం బెఱింగియే కదా మునుమున్న యతని మాటలు మానలేవంటి మని మూదలించి నం గించినవనతాననయై నెమ్మొగంబు వెలవెల పాటు లేనగవున నడంచి ... ఆము. 5. 71.

వెలహెచ్చు విశే. (వెల + హెచ్చు) అధికమూల్యము, మిక్కిలి విలువగలది.

ఉ. ... కంబురా, నన్నపు గందపున్వలపు చక్కని మై వెలహెచ్చు జాళువా, వన్నె మెఱుంగు రంగునునువల్వ చెఱంగు దురంగలింపఁగన్. ఇందు. 5. 103.

వెలారించు = వెలారుచు స. క్రి. 1. బయలుపఱుచు.

వ. ... ఇంతపట్టును వెలారింతు నీ మాటలు మఱవకుండుము ... భార. ద్రోణ. 4. 290.

2. వెడలించు, పోఁజేయు.

సీ. ... ఏను, గదిసియుఁ గ్రమ్మఱఁ గరిపురంబు నకుఁ బోనిత్తునే ధృతరాష్ట్రుఁ డింక వగలఁ,

ఆ. బొగులువాఁడు గాక పోఁడిమితోమండు, వాఁడె వీఁడు మనల నాలి పఱుపఁ, దొల్లి పడిన పాటులెల్ల వెలారింతు నధిపనీమనమున హర్ష మెసఁగ. భార. శల్య. 2. 242.

అ. క్రి. సంచరించు, తిరుగు.

సీ. పుడమి నంతక వామమునఁ జేర్చు వైళంబు రేలు వెలారించు బేలతనము ... కృ. శకుం. 1. 56.

వెలార్చు(రుచే) = వెలారించే స. క్రి. 1. వెడలించు.

సీ. జము దూతలట్ల ప్రాణములు వెలార్పంగనీ ద్రుపదాత్మజుఁ డెన్నఁడేని ... భార. భీష్మ. 3. 405.

మ. వనితా నీపతి తోడఁ గూడవలతేన్ వారేల వీరేల నీకని నన్నా యనిరుద్ధుఁ డున్నయెడ కెత్తైనవ్వెలార్తేనిఁ బో,యిర నాకంటు కులాభిమానఘనుఁడై యేయూరికే త్రోవయం, చనుమానించినఁ ద్రోవనన్ గొఱవిఃజేయం జూచెదే క్రమ్మఱన్. ఉ హరి. 5. 161.

సీ. ... తే ...గానసుధ వెలార్చు...ఆము. 5. 67.

ఉ. దోసము పెద్దలే దనక ధూర్జటి నిష్ఠుర కంఠ హుంక్రియా భ్యాసము మైనదల్చి యనయ స్థితిఁ గాశి వెలార్చె నిక నే, నారి నంయమీంద్రుల వనాథత నేమెయిఁ జూతు దను వ్యాటి సదనుండు ప్రేమ ఘటియింపక తాకు నుపేక్ష సేసినన్. భీమ. 3. 11.

2. బయలు పఱుచు.

మ. ... వివిధాస్త్ర ధారలు సమిద్భూమిన్ వెలార్చున్ బ్రభా,వతి తీవ్రద్యుతి ... ఉ. హరి. 1. 15.

క. నకనకని నడుము నక్కులు, చకచకల వెలార్చు తొడలుఁ జక్కని తొగలన్, వికవిక నగు తెలి గన్నులు, వికచకమల వదన కొనరె వేడుకమీఱన్. ప్రబం. 1. 490.

ఉ. ... నా మనసు పాతగలించి వెలార్చినట్టి యా, మాటలు మూఁడు నుంకువగ మానవ నాయక నీకు దక్కితిన్. విక్ర. 8. 104.

వెలి[1] వి. (త. వెళి.) 1. బయలు, వెలుపల.

క. నగళుల లోపలి మాటలు, దగునే వెలి నుగ్గడింపఁ దన కేర్పడ నొం,డు గడం బుట్టినఁ బలివిన, నగు పని చెప్పెడిదిగాక యాతని తోడన్. భార. విరా. 1. 130.

సీ. పొదఁడూఱు నొక మేటి పూరేటి వెలికిఁబోఁ దోలి కైకొనె నొక్క తోఁచిగాఁడు... మనుచ. 4. 58.

సీ. ఎల తుమ్మెదల దిమ్మ వెలిఁజిమ్మ చెలువమ్ము గలవేణి కొకవింత నలుపుమీఱె...పారి. 1.58

2. శరీర బహిర్భాగము, బహిర్భాగము, వెలుపలి ప్రదేశము ...

క. వెలి శుచియై మఱి తీర్థంబులు సొచ్చుట మేలు నియమములు దీర్చి తగన్ ... భార. అను. 5. 185.

గీ. ఆ రమాకాంత రూపరేఖాతిశయముఁ, గాంచు హరి కప్పు డంతరంగంబు నిండి, వెలికిఁ గ్రమ్మిన యనురాగ జలమనంగ. స్వేద మానంద బాష్పముల్ చెలువమయ్యె. దశా. 2. 263.

గీ. వేయు గడవల జలమున వెలి గడిగిన గలుగునే శుద్ధి వారుణీ కలశమునకు ... కాశీ. 3. 34.

3. బాహ్యప్రదేశము. (బయలుపాటు. శ. ర.)

క. తలలోపల నాలుక పూ,సలలో దారంబు పాలఁ జల్లిన నీరుం, బలె వెలి యెఱుఁగక మన,సులు గలసి యభేదమునఁ గాఁపుకడ నతఁడుండెన్. పాండు. 3. 58.

వ. వెలిమఱచిన వలరాచ తపసుల పోలికన్...పారి. 2. 52.

4. బహిష్కారము.

క. చదువులు పెక్కులు చదివియు, మదిమది మయి నుండి నేఁడు మలహరు వెలిగా,నిది యెల వీడఁ దొణఁగెను, మదిలోపల నణఁచు బెదరు మదిలోఁ గదురన్. వీర. 1. 103.

విశే. 1. బాహ్యము, వెలుపలిది.

క. చారు మన స్సమ్మద రస, పూరము వెలివేర్చు నట్లు పొలఁతికి ... భార. ఆది. 620.

గీ. .... నృపతి వెలి యంతిపురముగా నెన్న మెలఁగ ... వలఁతు లప్పద్మముఖులు. ఆము. 1. 60.

చ. ... చనిచని ముందటన్ వెలి హజారము వెల్వడి వచ్చుచున్న ... దశా. 1. 163.

2. వర్జితము, లేనిది.

క. లలితాంగి శయన మొక్కఁడు, వెలిగా ... భార. ఆది. 3 176.

క. రవి శశి తారలు వెలిగా, దివియున్నను ముందుఁ గాని తెల్లంబునఁ బౌ,రవ వంశము లేకుండుట, భువి నెందును లేదు కాలములు దగ మూటన్. హరి. ఉ. 8. 13.

సీ. సౌరభము లేని యట్టి పుష్పంబు పోలె, గంధుఁ గోయిల వెలియైన కావపోలె ... నైష. 2. 24.

ఉ. జీవులు మృత్యువన్న వెఱఁజెందుదు రుగ్ర విరోధి మృత్యువే, కావునఁ దద్భయంబు వెలిగాఁ బ్రదుకన్ వరమీయవే కృపన్ ... ఉ. రా. 2. 183.

3. పరకీయము, ఇతరులది.

క. సురగరుడోరగ విద్యా,ధర పురవర సతులతోడ దనుజేశ్వరు కిం,కరులు రమింతురు దోషా,చరులకు వెలి లోపు గలదె చతురాననుఁడా. కు.సం. 4. 374.

వెలి[2] విశే. (సం. వలక్షః.) తెల్లనిది, ధవళము.

సీ. వక్షస్థలంబున వనమాల గ్రాలంగ వెలిమావు గెడల వాగెలు ధరించి, నొగలపై హరి యొప్ప ... భార. ఉద్యో. 4. 125.

లయవిభాతి. నగవు నిగుడన్ గురుల పొగరు మగుడన్ నయన యుగళి వెలి దామరల మగలై డా లెగయ ... మనుచ. 4. 117.

గీ. ... వెలితపారంబు మించ దువ్వలువ గపిప ... ఆము. 4. 58.

వి. తెలుపు (శ. ర.)

వెలికడలి వి. (వెలి[2]+కడలి.) క్షీరసముద్రము.

క. ఆ వెలికడలి నగు పరి,ఖా వారిధిఁ దత్పురంబుఁ గని చతురుండై, రావణపురి యా మీఁదటఁ, గావించెనొ కాక విశ్వకర్ముకు వగునే. రా. వి. 1. 63.

వెలికత్తెర నేల వి. కంకరమన్ను కలిసిన భూమి. (శ. ర. వెలిగత్తెర నేల. బ్రౌ.)

వెలికి వి. ఒకానొక చిన్న మొక్క, గాడిద గడపర. (వృ. వి.)

సీ. పొదలుఁ బిండీతకమ్ము గాడిదగడప చాగరాడి వెలికి యటంచన ... ఆం. భా. 265.

వెలికిలఁబడు అ. క్రి. (వెలికిలన్+పడు.) ఉత్తానమగు, వీపు క్రిందగునట్లు పడు.

చ. లలన జలంబులో వెలికిలం బడి యొక్క తె యీదఁగాఁ ద,దీయలలదురోజహారము లొయ్యారము మీఱ సమీరి తార స,చ్చలిత సమస్త చక్రముఖ సక్త బిసాంకురముల్ బలెన్ ... ఇందు. 3. 58.

క. కొలువారఁ బొసఁగి సురగవి, వెలికిలఁబడుఁ గలవితరువు వేఁడిన మణి యా,కులపడి వండ్లిగిలించును, వలువుగ నిరుబోలఁ గలవె నరసింహనృపా. నరస. 2. 84.

వ. ఇట్లు కుకుటాసనస్థుండై యుండి రెండు చేతులను మెడను బట్టుకొని కూర్మము వలె వెలికిలఁ బడియున్న నది కూర్మాసనంబగు ... వేం. మా 3. 84.

వెలికిలు అ. క్రి. 1. వెలికిలఁ బడు.

చ. వలపలి కాల ముష్కనను వాత సుధాగస ముప్పతిల్ల గాఁ, వెలికిల వైచి మట్టె రణవీర శిఖామణి వీరభద్రుఁడు ... కాశీ. 7. 83.

గీ. ఒక్కసతి వెలికిలి యీఁద నొప్పెఁ గురులు, వీఁగుఁజన్నులు నలరాచ వేఁటకాఁడు, కోకములఁ బట్ట నొడ్డు వాగురులు వానిఁ, డాకొనఁగఁ బెట్టు దీము పిట్టలు ననంగ వరాహ. 8. 103.

2. వీఁపు క్రిందుగాఁ బరుండు.

చ వెలికిలి సెజ్జమీఁదఁ గడు విప్పగు కన్నులచాయ లొప్పఁ జెక్కిలి గిలికించి ప్రేతలు నగింపఁగ నుండుట యాదిగాఁగ ... హరి. పూ. 8. 134.

వెలికి(లు)ల్లు అ. క్రి. 1. ఉత్తానమగు, మీఁది ముఖమగు.

క. వెలికిలఁ జరణతలంబులు, దల మీఁదను జేర్చి ధరణితలమున నిలుపం, గలిగెడువట్లుగఁ గరములు, నల పశ్చిమ మెత్తఁ డిట్టిభాసన మయ్యెన్. సీతారా. 1. 115.

2. వీపు క్రిందగు నట్లు పడు.

సీ. వెలికిల్లఁ బెట్టె నుత్పలగంధి యొక్కర్తు కప్పగర్భ గృహోప కంఠమునను ... శివరా. 2. 71.

వెలిగట్టు వి. (వెలి^{2} + గట్టు.) రజతాద్రి, వెండికొండ.

సీ. చలిగొండ వెలిగట్టు చాయలగిలు బాడికొండెంపుఁ దపసిఁ గై కొనక చెలఁగి.

గీ పాపరాయఁడు నెగడె నీప్రాంతమందు ... చిత్రభా 5. 10.

వెలిగడ వి. (వెలి^{1} + కడ.) మెట్టనేల. (శ. ర., బ్రౌ.)

వెలిగారము వి. (వెలి^{2} + కారము.) టంకణము, బంగారమునకు కాంతిని గలుగఁ జేసెడి యొక దినుసు తెల్లని యుప్పు. (శ. ర.)

వెలిగించు స. క్రి. (√వెలుఁగు.) 1. ప్రకాశింపఁ జేయు, వెలుగఁ జేయు.

క. అపరిచ్ఛిన్నావ్యయని, త్యపరంజ్యోతిర్మయుండనై శశిహుతభు,క్తపనాదుల వెలిఁగించుచుం నెపుడంతట నొక్కరీతి నేను వెలుఁగుదున్. సీతారా. 2. 80.

చ. ... రామ భాస్కరుం,...తపస్వి మానసాబ్జములలరించి వేల్పుఁగవ జక్కవలన్ వెలిఁగించి లోకశు,క్రమము లడంచి ... ఉ. రా 1. 128.

మ. ... మించు వెలిఁగింప న్మబ్బులన్ వెల్లిపై. అము. 4. 88.

2. చెల్లించు, చెల్లఁ జేయు.

సీ. ఉక్కడఁగించుచు దిక్కులఁ దన యాజ్ఞ వెలిగించుచును విప్ర కులము నెల్లఁ బ్రోచుచు ... భార. ఆది. 1. 7.

3. వ్యాపింపఁ జేయు.

ఉ. ... లో,కాంచితుఁడైనవాఁడు నిఖిలాగమ పుంజము నేర్పడన్ విభా,గించి జగంబులందు వెలిఁగించి ... భార. ఆది. 3. 47.

4. ప్రసిద్ధి కెక్కఁ జేయు.

మధ్యా. వీని మీరెఱుఁగరె భార్గవకులము వెలిఁగించువాని ... భార. ఆది. 7. 137.

వెలిగిడ్డి వి. (వెలి^{2} + గిడ్డి.) కామధేనువు.

క. వెలిగిడ్డి వింటి వెలి,కిలఁ బడు తొడుకనఁగఁ బరగు ఖేచరగవి ... అం. భా. 1. 57.

వెలిగుల్ల వి. (వెలి^{2} + గుల్ల.) శంఖము.

క. నలువకు నెలవగు తమ్మియు, వలిపెంబగు పచ్చపట్టు వలయపు టలుగున్, వెలిగుల్లయు వనమాలయు, గలిమియు మానికము మేనఁ గలిగిన వేల్పున్. ద్వా. 4 148.

వెలిగొండ[1] వి. (వెలి^{1} + కొండ.) దూరమందున్న పర్వతము. (శ ర)

వెలిగొండ[2] వి. (వెలి^{2} + కొండ.) వెండికొండ, రజతాద్రి.

వెలిగొడుగు వి. (వెలి^{2} + గొడుగు) శ్వేతచ్ఛత్రము.

వ. అతని వెలిగొడుగుల పడగల చెడంగుల నుడుగని కలిమిం దొడరి ... ఉ రా. 4. 163.

వెలిగారు వి. (వెలి^{2} + గారు.) ఐరావతము, ఇంద్రుని యేనుఁగు.

ఉ. పోటున వ్రేటునం దిరిగి బోరగిలం బడియున్న
దానవుం, గాటుక కొండనెత్తు వెలిగారు తెఱం
గున నెత్తి .... ఉ. హరి. 4. 268.

వెలిగ్రుక్క వి. (వెలి¹+గ్రుక్క.) మణితము, రతి
కూజితము.

వెలిచవి వి. (వెలి¹+చవి.) జారత్వము, అంకు
తనము.

చ. వలపుల యిక్కలంజియల నమ్మినరో వెలపంట
జక్కవల్, తలఁపని కీడు కాని యవదాయము
క్రొవ్విరి తమ్మిమల్లిచ్చికన్, వెలిచవిగోరు దుండ
గవు వేడుక కత్తెల నోమునోఁత గూ,బల మణి
హారంబు జారులకుఁ బండువ చీకటి వర్వె నుర్వ
రన్. కవిక. 4. 86.

గీ. ... తవులు కోర్కెలచే వెలి చవుల కరుగ,
సందు గావక కుందు వయ్యిందువదన. శుక.
2. 504.

సీ. వెలిచవుల్ మరగిన వెలఁదికిఁ బతిభంగి గళిత
దంతునకు శమ్కలిక భంగి ... రామలిం. 27.

వెలిచామలు వి. బ. (వెలి²+చామలు.) ధాన్యవిశే
షము.

సీ. జడకొఱ్ఱ కొఱ్ఱలు చామలు వెలిచామ కుట్టారి
కారికె కొండబరిగె ... హంస. 4. 127.

వెలిచూడ్కి వి. (వెలి¹+చూడ్కి.) బాహ్యదృష్టి,
వెలుపలి చూపు. (వ్యతి. లోచూడ్కి.)

సీ. వెలిచూడ్కిలో లక్ష్య మలఁతి బాహిరముగా
మునుకొన్న శాంభవీ ముద్రవాని .... కృ.
శతకం 3. 73.

వెలిచె(ల్చె) వి. ఒకజాతిపిట్ట, వర్తకపక్షి.

సీ. వెలిచె కాటుకపిట్ట బెళవ వామనపాతు పసిరిక
లకుముకి పావురాయి ... పార్వ. 6. 77.

చ. చిలుకలుఁ బావురంబులను జెన్నుగ హంసలఁ
జక్ర యుగ్మమున్. వెలిచెల నాదిగాఁ గలుగు
వింత పులుంగుల బెంచి మిక్కిలిన్, గలికిగఁ
జేసి ... ధనా. 3. 77.

ద్వి. వెలిచె లావుక యాది వేర్వేఱు జాతి, పులుఁ
గుల నన్నిఁటిఁ బోరిపుచ్చి తనిసి ... హరిశ్చ.
పూ. 631.

వెట్టి యొక్కెడ మఱి కాటు లాడనిడు ...
భల్లా. 3. (శ. ర.)

వెలిచెట్టు వి. (వెలి²+చెట్టు) కల్పవృక్షము.

శా. అర్ణోరాశిఁ దృణీకరించి వెలిచెట్టట్టిట్టు గావించి
దృక్కర్ణ స్వర్ణపదాంగద ప్రియసఖున్ గద్దించి
యుద్దామ సంపూర్ణోదారత నీడుజోడు గనఁడీ
భూలోక చింతామణిం, గర్ణుం గంటివె వర్ణ
నీయుఁ డబలా కర్ణాంత నేత్రోత్పలా. పాంచా.
2. 23.

వెలిచేను వి. (వెలి¹+చేను.) మెట్టచేను.

7 ... ఆ రామేశ్వరునికి దధ్యంన్న అవసరానకు
కాడారంభం వెలిపొలం కోలపాటి చేను ఖ 4
అక్షరాలాను కోలపాటి నాలుగుపుట్లు వెలిచేనున్
యీ తథా. ద. శా. 4. 801.

వెలిచంద్ర వి. (వెలి² + చంద్ర.) తెల్లచంద్ర,
కదరము. (వ్య. వి.) (శ. ర.)

వెలితి వి. న్యూనత, కొఱఁత.

గీ. సప్త సంతానములు నాకు సంభవించె, నొక
ప్రబంధంబు వెలితిగా సుకృత గరిమ, నా వెలితి
మాన నాపేర నంకితముగ, శివపురాణంబు
తెనుఁగుగాఁ జేయు మొకటి. భీమ. 1. 24.

ద్వి. విధవతనమునకు వెలితి వొమ్మనక, విధి లేదు
నతి సెడ్డ విధి యుంతె యనక ... పండితా.
దీక్షా. 43. పొ.

క. తలఁపులు సమకూరెం గద, వెలితేమియు లేక
యుంక వేంచేయఁదగున్ ... యయా. 5. 148.

2. విరళత, తఱుచుఁదనము లేమి.

ద్వి. వెలితి గానఁగరాని విమల పూరములఁ,
బొలుచు వీచులరాలు పుప్పొళ్ల జడియు ...
రం. రా. ఉ. 116. పొ. 21. పం.

విశ. 1. తక్కువైనది, న్యూనము.

గీ. ఒడలు నొలియించి యదువీరుఁ డొడిసిపట్టఁ,
యమ్మహోశక్తిఁ గ్రమ్మఱ నతని వైచె, మరము
గాడఁగ భూపతుల్ తిరిగి చూడ, వేగ నదిచేసె
నించుక వెలితిచావు. ఉ. హరి. 3. 76.

గీ. తాంబనూఱును తాంబరి తామ్మిదియును, జలజ
ములు పూజచేసెను శార్ఙ్గపాణి, వేయిటికి నొక్క
పద్మంబు వెలితియైన, సహాహ నియమంబునకు
భంగ మయ్యెననుచు. భీమ. 6. 64.

గీ. ఏమి చెప్పెడుదాన మీరిక్షకలేవు, సకల విద్యలు భూసుర సమితి కెల్ల,నజున కెనవత్తు రన్నింటి నకట మీర, లల ముకుందుని కన్న నే వెలితి చెపుడు. రాజ. చ. 3. 20.

2. పూర్ణము కానిది, నిండనిది.

గీ. బహుసహస్ర సంఖ్యలు గల పసులకెల్ల, నిడుపు దగిన యిమ్మెయ్యది యిచట ననకుఁ,డెనసి త్రైలోక్యమును వచ్చెనేని నిమ్ము, గలదు వెండియు వెలితియ కాఁగ నుండు. హరి. పూ. 7. 182.

క. నిండార జలముఁ ద్రావియు, వెండియు వెండియును గడుపు వెలితిగఁ బైపై, నొండొండ క్రోలి జలరుహ, షండంబులతోడఁ గ్రీడ సల్పుచునుండన్. వాల్మీ 1. 86.

3. తఱచుఁదనము లేనిది. (శ. ర.)

వెలితిపడు అ. క్రి. (వెలితి + పడు.) తక్కువగు, తగ్గు.

గీ. ప్రతిదినము దక్షవాటీ పురంబునందు, మలయవేలావనీ మందమారుతంబు, గంధసారలతా కుడుంగముల మెలఁగు, చిలువ లేములు సేవింప వెలితిపడుచు. భీమ. 1. 87.

వెలితి(ది)ప్ప వి. (వెలి^{2}+తిప్ప.) రజతగిరి, కైలాసము.

సీ. వెలిదిప్ప ముక్కంటిమల వెండికొండనాఁ గైలాస పర్వతాఖ్యలు చెలంగు .. అం. సం. స్థా. 1,

వెలితుమ్మ వి. (వెలి^{2}+తుమ్మ) తెల్లతుమ్మ, విట్ఖదిరము. (వృ. వి.) (శ. ర.)

వెలిదమ్మి వి (వెలి^{2}+తమ్మి) వెల్ల దామర, పుండరీకము.

సీ. ఉత్కంఠ రమసంబు నొఱపు గీటడఁగించి వెలిదమ్మి తుటుములఁ జులకఁజూచి ... పె. శకుం. 1. 43.

ఉ... వెలిదమ్మి ఛావికిం, జెంగట నుల్లసిల్లు తులసీ వన సీమ శుభాంగి ... ఆము. 5. 4.

గీ.... తెలిదమ్మి వెలిదమ్మి వెల్లదమ్మి, తెల్లదమ్మి యనఁగను దేజరిల్లుఁ బుండరీకంబు ... ఆం. భా. 1. 164,

వెలిదుక్కి వి. (వెలి^{1}+దుక్కి.) నీళ్లుకట్టక వాన తడిచే దున్నుట. (శ. ర.)

వెలిద్రొబ్బు స. క్రి. (వెలి^{1}+ద్రొబ్బు.) వెలికిఁ ద్రోయు, బయటికిత్రోయు.

సీ. వలుఁద శూలముతోడ నలిసుబ్బు నలమబ్బు వెలిద్రొబ్బు గరళ భృద్గళముతోడ ... ఉ. రా, 1. 260.

వెలిపట్టు వి. (వెలి^{2}+పట్టు) తెల్లని పట్టు వస్త్రము.

గీ ఎఱిఁగి యమ్మేటి తాముసుంగిడిన జిలుఁగుఁ, జలువ వెలిపట్టు దొలగించి సరగలేచి, సరభసంబున నట్టహాసంబు సేయ, వింశతి భుజుండు భీతిల్లి వివశుఁడయ్యె. ఉ. రా 5. 56.

వ. సన్న వలిపెంబులును వెలిపట్టులును హొంబట్టులును పులిగోరుపట్టులును ... ద్వా. 3. 206.

వెలిపట్టు జీబులు వి. బ. (వెలిపట్టు+జీబులు.) వస్త్రవిశేషము.

సీ సంపంగి కావులు చందురు కావులు వెలిపట్టు జీబులు వేటచాళ్లు ... ప్రబంధ. 2. 72.

వెలిపము = వలిపము వి. సన్నని తెల్లని వస్త్రము.

సీ. వెన్నెల పొరవంటి వెలిపంబు చెంగావి జిలుఁగు పావడ మీఁద నలవరించి ... యయా. 2. 88.

(శ. ర. పా. వెలిపట్టు వలిపంబు జిలుఁగుఁ బావడ మీఁద ... ముద్రి. పా.)

ప్రయోగాంతరము లభింపలేదు.

వెలిపారము వి. అయోధ్యాపుర ప్రాకారాదికము.

మ. తలపై నన్ను ధరించి భూవరుఁడయోధ్యా ప్రాగ్దిశా ప్రాంగణ, స్థలి యందున్ సరయూతటంబునఁ బ్రతిష్ఠానంబు శ్రీరంగమున్ వెలిపారం బనఁగా నయోధ్య భవనావిర్భావమున్ గోపురం,బులు ప్రాకారము లాయతించె సురశిలుపల్ వచ్చి నిర్మింపఁగన్. శ్రీరం. మా 2. 117.

వెలిపాఱు అ. క్రి. (వెలి + పాఱు.) పైకిపోవు.

ద్వి. అటుల పైఁబడు గయాళి ప్రోయాలి, వటుద్రోచిగుండె ఝల్లని వెలిపాఱ, హో పరమేశ మహాదేవ యనుచు, భూపనూనుఁడు సొమ్మఁ బొంది వే తెలిసి ... ద్వి. తి. పా. 1. 15. పా. 28. పం.

వెలిపించే స. క్రి. (√వెలి[1].) వెలివఱచు, బయటకు రప్పించు.

సీ. భగదత్త తనయుండు బాహు గర్వంబున బాల్యసిద్ధంబగు లౌల్యమునను, బురి నిర్గమించి యత్తురగంబు వెలిపించి కొనిపోవఁ గాంచి ... భార. అశ్వ. 4. 21.

వెలిపుచ్చే వి. (వెలి[2]+పుచ్చే.) తెల్ల పుచ్చ.

క. భూకాంత నీరువట్టుకుఁ, గాక వదన మిలుకరింపఁ గాన్పించిన పండ్లో కాకన వెలిపుచ్చలు, లోకములోఁ గాచె నిట్లు లోఁబడె జనముల్. వరాహ. 10. 30.

వెలిపుచ్చే స. క్రి. (వెలి1+పుచ్చు.) బయటఁబెట్టు.

క. జనపతి యెవ్వరినైనను, మనుపఁ జెఱుపఁ బూని యునికి మదిఁ దెలియ నెఱింగెన యేనిఁ దాను వెలిపుచ్చునె మునుమున్నెట్టి పాల నుండును దానిన్. భార. విరా. 1. 134.

వ. తన యంతర్గతంబును సకలంబు నాకు వెలిపుచ్చ సిగ్గుపడి పద్యత్రయంబుగా రచించి యొక్క కేతకీపత్త్రంబున లిఖించి ... కేయూర. 4. 142.

వెలిపె(వె)ట్టు స. క్రి. (వెలి[1]+పెట్టు,) బహిష్కరించు, సంఘమునుండి దూరముచేయు.

సీ. వెలిపెట్టిరే బాడబులు పరాశరుఁ బట్టి దాశకన్యాకేళిఁ దప్పుసేసి ... మనుచ. 2. 73.

గీ. ఏమి గుడువంగ వచ్చినారిండ్లు విడిచి, హరుని వెలివెట్టినట్టి యీ యాగమునకు...కాశీ. 7. 66.

సీ. .... తెలి మెట్టదమ్ముల వెలివెట్టఁగాఁ జాలు శ్రవణాంత కాంత నేత్రముల వాని ... దశా. 3. 27.

వెలిపొలము వి. (వెలి[1]+పొలము.) మెట్టచేను.

శి. ... ఆ రామేశ్వరదేవునికి దధ్యంన్న అవసరానకు కాడారంభం వెలిపొలం కోలపాటి చేను ఖ 4 అక్షరాలాను కోలపాటి నాలుగుపుట్లు వెలిచేనున్ యీ తథా. ద. శా. 4. 801.

వెలిఁబడు అ. క్రి. (వెలిన్[1]+పడు) సంఘమునుండి బహిష్కృతుఁ డగు,

సీ.... గీ. తనరు వెలిఁబడ్డవాఁ డనఁగను బహిష్కృతుండు ... ఆం. భా. 3. 12.

వెలిఁబర్వు అ. క్రి. (వెలిన్+పర్వు.) బయటకు ప్రసరించు.

ఉ. ... మది నాఁటిన పంచసాయకా, నూనలతాంత కోరక సముత్కరముల్ వెలిఁబర్వెనోయనన్. వసు. 5. 88.

వెలిబిత్తరి వి. (వెలి[1]+బిత్తరి,) కాయమాన భేదము, మల్లబంధ విశేషము.

వ. విష్ణుచక్రంబును రామబాణంబును నాగబంధంబును తొలంకరి మెఱుపును, అల్లిమత్తును విస్సందు హస్తాశరణంబును పదఖండనంబును నురిత్రాడును లోబిత్తరియు వెలిబిత్తరియు సర్వాంకుశంబును మొదలుగాఁ గల పదిరెండు గాయమానంబులును. ప్రబంధ. 78.

వ. పదఖండనంబును లోబిత్తరి వెలిబిత్తరి సర్వాంకుశంబు అల్లిమత్తును. మల్లు. పు. 368.

వెలిబూది వి. (వెలి[2]+బూది.) తెల్లనివిభూతి.

సీ. శ్రీకాళహస్తి గౌరీపతి స్తోత్రముల్ పెట్టిన వెలిబూది పెండెకట్లు ... కాళ. 4. 103.

సీ. అలసాత్త్వికము మేన నంతట నిండెనాఁ బొలుపైన వెలిబూది పూఁత దనర ... ఇందు 1. 161.

వెలిమల వి. (వెలి[2]+మల) కైలాసపర్వతము వెండికొండ.

లయవిభాతి. మొలను బులితోలు వెలిమలను బలుప్రోలు వలిఁ జిలుకు తలజాలు మెయిఁగులుకు జవరాలున్, గలిగి కడు మేలు పజకెలమి నిడిమేలుగని చెలఁగి జగమేలుచును వెలుఁగు నెఱవేల్పా ... అచ్చ. రా. బాల. 2. 16.

వెలిమాడు వి. (వెలి[1]+మాడు.) విదేశముల కంపఁబడు ధాన్యాదికము. (శ. ర.)

వెలిమావు వి. (వెలి[2]+మావు.) ఇంద్రుని తెల్లగుఱ్ఱము, ఉచ్చైశ్శ్రవము, తెల్లగుఱ్ఱము.

సీ. వరుసలు పెట్టి దువాళింప సుడివడి వెలిమావు మోపదు వెనుక కాలు ... వరాహ. 10. 15.

సీ. మిగులుఁ గుప్పసము పన్నగలోక భర్తకు వేయొక్క వెలిమావు వేల్పు దొరకు...రామా. 1. 47.

వ. వర్మంబులుసించుచు నొకళ్ళొకళ్ళ వెలిమావులం డగలం దాఁక నేయుచుం జేరి పోరుసమయంబున ... భార. భీష్మ. 2. 42.

వెలిమావుజోదు వి. (వెలిమావు+జోదు.) ఇంద్రుఁడు.
వ. మేచాయలు వెలిమావు జోదున కెటిఁగించు పై మెఱుంగులును ... అచ్చ. మా. 2. 31. పొ.

వెలిమిడి = వెల్మిడి వి. (వెలి²+మిడుఁగు.)
1. విభూతి, భస్మము
సీ. వెలిమిడి నలికంబు చెలువంగఁ బోవుచు తెలుపార మైనిండ నలఁదికొనుచు... కు. సం. 8 66.
2. బూడిద.
క. ఆ మాటలు విని రోగ, గ్రామణి గోపించి కుడికరంబుల రెంటన్, దామోదరు నురము పయిన్, వేములు మిడుఁగులులతోడి వెలిమిడి చల్లెన్. ఉ. హరి. 6. 86.
ఆ. నీరు నెత్రు గనిన నిడివగు నాయువు, మంటగంట పసిఁడి పంటగంట, తెలుపులెల్ల మేలుగల లోన వెలిమిడి, యెనుక ప్రత్తి లవణముముక దక్క. ద్వా. 8. 73.

వెలిమొట్ట వి. (వెలి²+మొట్ట.) మత్స్యవిశేషము.
సీ. బేడసంబుల నిచ్చె వేడుకకాండ్రకు గెండెలబలు దుండగీల, కిచ్చె, వెలిమొట్టలను దండువలతలార్లకు నిచ్చె కొడిశల పరిహాసకులకు నిచ్చె... ద్వా. 1. 240.

వెలిమ్రాను వి. (వెలి²+మ్రాను.) కల్పవృక్షము, దేవతరువు. (శ. ర.)

వెలిమొన వి. (వెలి¹+మొన.) మల్లవిద్యావిశేషము, పండ్రెండు మొనలలో నొకటి.
వ. లోమొన వెలిమొన యుసిమొన ముమ్మొన చతురమొన సరిశాళంపుమొన యాదిగాఁగల పదిరెండు మొనల నారితేరి ... హంస. 1. 206.
వ. లోమొన వెలిమొన యుసిమొన చదురుమొన పుణ్యంపుమొన పాపంపుమొన చాటడుగుమొన దాటడుగుమొన కదలుమొన యరమీటుమొన నెరమీటుమొన సరిశాళంపుమొన అను పదిరెండు మొనలు. ప్రబంధ. 78.

వెలియగు అ. క్రి. (వెలి¹+అగు.) 1. బహిష్కృతమగు.
క. చలముకొని యిట్లు వడయఁగ, వలయువె రాజ్యంబు దీన వచ్చిన కలిమిం, గలుగునె పెంపును బేరును, వెలియైతిమి లోకమునకు వేయును నేలా. భార. ద్రోణ. 5. 352.
2. లోఁబడకయుండు.
క. ఇల నెవ్వడు తనయాజ్ఞకు, వెలియై వర్తించు వేదవిప్రుని నైనన్, దలఁద్రెవ్వ నేసిచంపుఁడు, తొలఁగక మీరనుచుఁ బల్కె దుష్టభటాలిన్. వి. పు. 2. 105.

వెలియాకు వి. (వెలి²+ఆకు) తెలనాకు, తమలపాకు, నాగవల్లిదళము.
సీ. విమలాలతాతన్వి వెలియాకు మడుపుతో తడుగుఁ బాయక వెంటనంటి నడువ ... దశా. 3. 144.
సీ. కడఁకతో వెలియాకు కుడుపు లెమ్మెను జేతి నొసఁగెడు తొయ్యలిఁ గసరెదేమి ... నీలా. 3. 88.

వెలియార్చు = వెలార్చు స. క్రి. బయలుపఱచు.
సీ. మగరాల మొగముట్టు నిగనిగల్ వెలియార్చు హురుమంజి ముత్తెంపు సరిపెణీలు ... చంద్రా. 2. 68.

వెలియావు వి. (వెలి²+ఆవు,) కామధేనువు.
సీ. జోగుల వెలియావె నోయగంబుల ప్రోవ కనికరంబుల తావ కావుకావు ... అచ్చ. రా. యు. 48.

వెలియు = వెలుచు² అ. క్రి. 1. వాన కురిసి నిలుచు.
ఆ. అచట నిలుచునంత నవ్వాన వెలియఁగ నొకఁడు వచ్చె వాని యొద్దకేను ... ద్వా. 3. 84.
గీ. తెలియ నింతయు వర్షంబు వెలియదాయె ... విప్ర. 3. 67.
క. పెనువాన యింతట న్వెలి, సిన నేగతిఁబోదురిత్త చేతుల తోడన్ ... శుక. 3. 254.
2. రంగుచెడు, చాయతగ్గు.
(వ్యావ.) ఆ చీర వెలిసి పోయినది.
(ఈ యర్థమునఁ దఱుచుగా దీనికి 'పోవు' అను ప్రయుక్తము)

వెలియునికి వి. (వెలి¹+ఉనికి.) ప్రవాసము, పరదేశములో నుండుట. (శ. ర.)

వెలియొనర్చు స. క్రి. (వెలి¹+ఒనర్చు.) బహిష్కరించు, వెలివేయు.

సీ. ... కలువల చెలికాని వెలియొనర్చి ... నీలా. 1. 42.

వెలివాడ వి. (వెలి[1] + వాడ.) చండాలవాటిక, మాలపల్లె.

సీ. వెలివాడఁ బనిక్రొత్త మలకడాల్గొని నూనె యిడి తంగెడాకు గట్టెడు తహతహ ... ఆము. 7. 7.

వ. అని విస్తృత నిమేషంబు గీలించి ముకుళిత పక్ష్మాంచలంబును జిహ్మ తరతరళశాతోదరంబును నగు వీక్షణంబున నవ్వెలివాడ వ్రీడావతి నీక్షించుచు. శివరా. 3. 39.

ద్వి. తవిలి యీ వెలివాడ తలిరాకుఁ బోండ్ల, మన్నించి సకల సామ్రాజ్య భోగములఁ, జెన్నొందు ... ద్వి. హరిశ్చ. పూ. 1342. పం.

వెలివాడచేడియ వి. (వెలివాడ + చేడియ.) చండాల స్త్రీ.

వ. ఇవ్విధంబునఁ బాడిన నవ్వెలివాడ చేడియల నిరుపమాన గాన విశేషంబులకుఁ బరితోషంబు నొంది హరిశ్చంద్ర ధరిత్రీ వల్లభుండుల్లంబున సంతసిల్లి ... హరిశ్చ. 2. 108.

వెలివాఁడు వి. (వెలి[1] + వాఁడు.) చండాలుఁడు.

చ. ... మదిం, బసయొక యింతలేక పెఱ ప్రాణులనుం బొరిగొంచు నెప్డు దుర్వ్యసనతఁ గూరి యున్న వెలివాండ్రుగ పల్లియఁ జేరి యయ్యెడన్. భార. శాం. 3. 284.

చ. నిలచినఁ గొంత సేపటికి నీలగళాపరమూర్తియైన య, య్యనఘుఁడు మౌనవృత్తి విడి యతులు విప్పి కనంగ నంత లోపలఁ దిరుగంగ మ్రొక్కి వెలివాఁడ మనుష్యుఁడ పెద్దయాఖ్యుఁడన్, ఖలుఁడను నన్ను శిష్యునిగఁ గైకొని వేగఁ గృతార్థుఁ జేయవే. చెన్న. 5. 217.

వెలివాడవాఁడు వి. (వెలివాడ + వాఁడు.) చండాలుఁడు, మాలవాఁడు.

సీ. ప్రార్థింప నున్నాఁడు పాదాగ్రముల వ్రాలి వెలివాడవాఁడు తక్విప్రకులుని ... కాశీ. 7. 240

వెలివాలు వి. (వెలి + పాలు) వేఁటాడెడి తావుల బయట చుట్టు పాటించెడు పోఁగు.

క. వెలివాలును గాలరులును, వలలుఁ దెరలు దీమములును వడిఁదీరిన కుక్కలు నారె గోలలును మం,డుల క్రోవులు వేటకారడంబుఁ బెనుపఁగన్. ఉ. హరి. 4. 22.

వెలివిడుచు స. క్రి. (వెలి[1] + విడుచు.) వ్యయపెట్టు, వెచ్చించు ...

క. కలిమికిని దగిన కొలఁదిని, సెలవుగ వెలివిడువ కున్నె నిలుపెక్కసిదొఁ, గలయఁగ నిండిన చెఱువున, కలుఁగించుక లేకయున్న యాఁగని భంగిన్. ద్వా. 2. 156.

వెలివిరియు = వెల్లివిరియు అ. క్రి. (వెలి[1] + విరియు.)

1. బయలుపడు.

క. వెలు వెలుకఁబాఱె దేహము, అలసత నడుపులను జెయ్యులందును దోఁచెన్, వెలివిరిసె నాభి జఠరము, కలకంఠికిఁ బొడవుదోఁచి కానఁగ వచ్చెన్.

వ. ... కూర్మి లజ్జావశంవదయై వెలివిరియంగానీక ... ఆము. 5. 55.

వ మానసంబులోనన పూనియుండి యిప్పటి నీదుండగంబు వలనఁ గలిగి వెలివెరియనిచ్చితి... కళా. 1. 81.

2. ఉబుకు.

చ. ... భీష్మ నందనున్, బలిసి భవత్తనూజులు మనంబులు నిండి ముదంబు మోమునన్, వెలివిరియంగ నేఁగిరి నవీన విభూతి నివాస భూమికిన్. భార. భీష్మ. 3. 275.

3. పొంగు.

క. వెలివిరిసి వచ్చు జలనిధి, పొలుపునదోఁతెంచు ధర్మపుత్రుని బలుగోత్తల నిలువరింపనీ వొక, చెలియలికట్టవయి మమ్ముఁ జేకొను మిచటన్. భార. భీష్మ. 2. 244.

4. వ్యాపించు.

క.... భూమిలో వెలి, విరిసె నధర్మంబు యోగ విధ్వంసకమై. దశకు. 11. 111.

వెలివిసరు అ. క్రి. (వెలి[1] + విసరు.) 1. పైకి ప్రసరించు.

క ... విరిసెత్తా, వి సరంబులు దిగిచి వలపు వెలి విసరంగన్. సారంగ. 2. 82.

(మోహము బయలుపడు అని యర్థాంతరము)

గీ....వెలి విసరదయ్యె దైత్యేంద్ర విభునియూర్పు. దశా. 4. 27.

2. బయలుపడు.

క. విరసము నెఱసాహసమున్, బొరిగొన నెట్లు భయసైన్యములు పోరన్ ర, క్తరసతరసములు గదురఁగ, శరనిధి సత్త్వములు వెలివిసరిరాఁ దొడఁగెన్. వేం. పంచ. 4 14.

క. ఆ చిత్ర ఫలక మెవ్వరు. చూచిన వెలివిసరి యవుడు నుత్పొడునది నీ, వే చూచుటేను జూచుట, యో చంచలనయన యింతయు నెఱుఁగుదువే. ప్రభా 1. 136.

వెలి వెలి విశే. పైపై, బాహ్యము.

('వెలి' యొక్క ఆమ్రేడిత రూపము.)

సీ. వెలివెలి వస్తువుల్ విడిచెఁబో నరుఁడు గర్మిష్ఠ తంగాదె శరీర యాత్ర, నడపువాఁడది మోక్ష ణంబు గానేరదు శారీర సౌఖ్య సంసక్తి వదలి... భార. శాం. 1. 85.

వెలివేయు స. క్రి. (వెలి[1]+వేయు.) బహిష్కరించు, సంఘమునుండి దూరముగాఁ జేయు.

ద్వి. వెంగలిగా మిమ్ము వెలివేసె నొకఁడు ... భల్లాణ. 2. భా. (శ. ర.)

వెలిపోవు అ. క్రి. (వెలి[1]+పోవు.) పైకిఁబోవు.

సీ. విభుమూర్తి యేమియు వెలిపోవఁగానీక తన కన్నుఁగవఁ బ్రాఁదవికొనఁగనిచ్చు ... దశకు, 4. 64.

క. అనుటయు రెండవ పక్షం, బనిమిషవర తప్ప డెట్టి యర్థమును దగు,ల్కొనఁ దివియక వెలిపో వి,చ్చునె బుధుఁడూహించి చేయు సుకవిత్వం బుల్. ప్రభా. 2. 5,

వెలిసల్పు(లుపు) స. క్రి. (వెలి[1]+సలుపు) బయలు పఱుచు.

సీ. వెలిసల్పనీక యుచ్చెలువ మీ మాతామహుండు చాపంబున నునిచె...దశకు. 3. 85.

వెలిసె వి. ఇంటి చూరు యొక్క లోపలి భాగము. (వా.)

వెలు వి. వృత్తియందు 'వెలి' శబ్దమునకు వచ్చెడి యాదేశము.

ఉదా : వెలుపల, వెలువడు మొ.

వెలుఁగారు అ. క్రి (వెలుఁగు+ఆరు.) ప్రజ్వలించు.

క. ...వాసవపౌత్రుం, డారూఢ తేజఁడై వెలుఁగా రెను హుతవహ్ని క్రియ రణాంగణవేదిన్... భార. భీష్మ. 2. 176.

వెలుఁగు అ. క్రి. 1. ప్రకాశించు.

చ. ...శిఖాచయంబులన్, వెలిఁగెడి దానిఁగాంచి రరవింద నిభానన లమ్మహోదధిన్. భార. ఆది. 2. 28.

గీ. గగనమున నుండి డిగ్గి సత్కార యుక్తి, వెలిఁగె హిమపర్వతాంతర స్థలమునందు, నిర్మలంబైన నిధిలోని నీడఁదోఁచు. నిఁదుబింబంబులను బోలి ఋషిగణంబు. హర. 4. 52.

గీ. వివిధ మాణిక్య దీపముల్ వెలుఁగుచుండ.... దశా. 1. 262.

2. జ్వలించు, మండు.

ఆ....హవ్యవాహు తొంటియట్ల వెలుంగఁగ, వలయు గురుఁడు సూచి యెలమిఁబొంద. మార్క. 7. 57.

3. ఒప్పు, శోభిల్లు.

చ. అనదృశ తారమౌక్తిక సముంచిత నాయక రత్నమై సముం,జన రుచి పుంజమై తనకుచం బుల మీఁద వెలుఁగు హారమున్, బిసరుహ హస్త పుచ్చికొని పెట్టెఁ బ్రియఁబునఁజేరిపాతే నమః, ప్రసవ శరాసనాయ యని పల్కుచు భూపతి కంధరంబునన్. కేయూర. 4. 138.

గీ. పుడమి తిలకఁడుల న్యాయమున వెలుంగ... మనుచ. 2.7.

క. అని మఱియుఁ బెక్కుకోర్కులు, దనమది బై కొనఁగ వెలఁది దరకోర్కుల నాఁగివయట్ల యోర్చి శెలఁగం, గననీక వెలుంగుచుండెఁ గన్నియ యంతన్. కవిక. 3. 84.

4. ప్రసిద్ధి కెక్కు.

ఆ... వీని వలనఁగులము వెలుఁగునంతను నెడ్ల, జాహ్నవీసుతుండు సంతసిల్లి. భార. ఆది. 5. 15.

సీ. రాజరంజన రీతి రసికతామహిమల సుమతియై వెలుఁగంగ సుమతిగోరు...విక్ర. 1. 167.

5. ప్రతిఫలించు.

వ. చందమామ గుటికలు గ్రోలు మందయానల చెక్కుల వెలుంగు వలివెలుంగుం జూపి. వసు. 4. 23.

6. ఉద్రేకించు, విజృంభించు.

వ. హింసా కర్మంబులు వర్జించి కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యంబులు వెలుఁగనీయక యత్యంత విరక్తుండవై శాంతాకారంబునఁ బ్రవర్తింపుము. కుచేల. 3. 107.

వి. 1. ప్రకాశము.

సీ. తన వెలుంగొగి నిరంజన దృష్టికినె లక్ష్యమై యుండునయ్యు నిఁతంత కాదు ... ఆము. 4. 200.

2. కిరణము.

క. అని యొడఁబడ బల్కుచుఁ దోఁ, డ్కొని వచ్చినఁ బాన్పుఁ జేరి గురుకుచ దనపైఁ, గనకనఁ గన లెడు వెలుఁగులఁ, గనికరమఱి మండు చంద్రు గనికర మలుకన్. మనుచ. 3. 35.

గీ. ....వే వెలుంగుల దొరజోడు రేవెలుంగు. ఆము. 1. 18.

మ. తళుకుం బ్రొద్దు వెలుంగు క్రొంబసిఁడి నిద్దాచో పుదుం గట్టియున్...చంద్రా. 1. 40.

3. ఎండ.

సీ. నిడుద త్రాళ్లూని బయల నెప్పుడుఁ దిరుగుచుఁ, బొసఁగ ముప్పొద్దు ముప్వేసములఁ జెలఁగుచు, వెలుఁగు లెల్లెడఁ గాచుచు వలరు నిర్ల, వేఁట కాఁడవ్వ డెంతయుఁ దేటమీఱె. అచ్చ. రా. అయో. 42.

వెలుఁగుచు స. క్రి. (√వెలుఁగు. ఇది తగులుచు వంటిది.) వెలుఁగఁ జేయు, ప్రకాశింపఁ జేయు.

సీ. విలసితాంతర్జ్యోతి వెలిఁగించి తనువెల్లఁగయ లోఁగాల్చి చిత్కళ వెలిఁగించి ... చెన్న. 3. 383.

వెలుఁగు(ల)దొర వి. (వెలుఁగు+దొర.) సూర్యుఁడు.

క. వికసించు తమ్మినుండు మధుకరావళి వెడలె వెలుఁగు దొరఁగనఁగా సారకళావంతుఁడు మునుగొం, చక్రమింగ వెడల్పు నినుప సరిపెణ మవఁగన్. రా. వి. 3. 30.

వ. వేలుపు సామియో వెలుఁగుల దొరయో జంట మోముల దంటయో యిట్లుంటగాక మానిసులీ తేజ బూనుదురే యనందగియె. అచ్చ. భా. 4. 61.

వెలుఁగురా వి. (వెలుఁగు+రా.) సూర్యుఁడు.

గీ. కాని మఱి యెందు నేనియుఁ గల్గనీక, నేల యేలెను దద్దయు నేర్పుమీఱ, వెలుఁగురా వంగ డపు పాల వెల్లినిండు, చలి వెలుంగైన యా రాచజడల మెకము. అచ్చ. రా. బాల. 47.

వెలుఁగుల యిక్క వి. (వెలుఁగులు + ఇక్క.) సూర్యుఁడు.

గీ. సురల యాఁకటికూఁడు ముచ్చులకుఁ గీడు, రిక్కలకు ఱేఁడు వెలుఁగుల యిక్కజోడు.... కవిజ. 3. 78.

(వెలుఁగుల యిక్కజోడు = చంద్రుఁడు.)

వెలుఁగులఱేఁడు వి. (వెలుఁగులు + ఱేఁడు.) సూర్యుఁడు.

మత్తకోకిల. మేరువాయన మానసోత్తర మే వెలుంగుల ఱేనికిం, దేరుగాను లాటలాడఁగ దిద్దెఁ బెద్ద తనానకున్ ... కళ. 1. 114.

వెలుఁగొందు అ. క్రి. (వెలుఁగు + ఒందు.)

1. ప్రకాశించు.

చ. గరుడ పతాకతోడి రథకల్పన మొప్పఁగఁ జక్ర మాదిగాఁ, బరగిన కైదువుల్ వితత బాహు వులన్ వెలుఁగొంద దివ్యతా, స్ఫురితశరీరుఁడై సకల భూత భయంకర విక్రముండు పంకరుహ దళేక్షణుం డడరెఁ గంపముఁ బొందఁగ సర్వ సైన్యముల్. హరి. ఉ. 2. 21.

క. జలవసుధాంబర పవన, జ్వలనంబుల కంటెఁ బా నజస్రంబు వెలిన్, వెలుఁగొందు నాత్మ యుండఁగ... ఆము. 3. 68.

గీ. తన యసంబెల్ల కడల, వెలుఁగ వెలుఁగొందు రాచ వేల్పు ఱేఁడు నీలా. 1. 45.

2. జ్వరిల్లు, మండు.

వ. నలము గూఢ యత్నమున వ య్యొడకుం నివచ్చి దానిఁ జయ్యన వెలుఁగొందఁ జేయు టయు... శార. విశా. 2. 355.

తరళము. కలుముల న్వెలుఁగొందినయచ్చటి కాఁపుఁ బెద్దలు తద్దయున్.... నీలా. 1. 38.

వెలుక వి. (వెలి[2]+ఉక. స్వార్థమున) తెల్లన, ధవళ వర్ణము.

చూ : వెలుకఁ బాఱు.

వెలుకన విశ. (√ వెలుక.) తెల్లనిది, ధవళము

క. అతని వదాన్యత్వము విన, మతి ప్రియమగు నేని వినుము మందారము సంతతమును సంతానముదా, నతనికి రాక వెలుకనై తల వాంచెన్. ద్వా. 11. 112.

గీ. అష్టమదముల ఝురీ పూరితాద్రు లనఁగ, మీఱు దంతులఁ దనదు సజ్జారమునకు, రావుగా యను భీతి నైరావతంబు, వెలుకనై యుండె నప్పురిఁ దరమె పొగడ. శ్రీరం మా 10. 58.

వి. తెలుపు, ధవళవర్ణము.

వెలుకఁబాఱు అ. క్రి. (వెలుక+పాఱు.)

1. తెల్లబడు.

క. మును మాయ మ్రింగి దమఘోం, ద్రుని యుగము నగల్చికొనుచు దుగ్ధంగతి పీఁపున వెడలి శశ్వ యెగసెను, విను వీథికి నుడుగణంబు వెలుకం బాఱెన్. భార. ద్రో. 5. 232.

క. అలపొడువు గట్టునగరున్, వెలువడు రాజునకు మ్రోల వేళానతి మెచ్చుల కుచ్చుఁబట్టి వైచిన, వెలిపావడ యనఁగఁ దూర్పు వెలుకం బాఱెన్. కువల. 4. 15.

సీ. తనుఁబాసి శశిదవ్వు చనిన నెవ్వగఁ బోలెఁ దొలిదిక్కు జవరాలు వెలుకఁబాఱె ... మనుచ. 5. 40.

2. వెలవెలఁబోవు.

సీ. ఉరుకీర్తి యగు మూర్తి యుదరంబులోఁ జాలు నిలిచియుండుట మేను వెలుకఁబాఱె ... పి. శకుం. 4. 56.

చ. ఎరువుల సొమ్ము సత్యమగునే యని వెల్వెల వచ్చె వహ్నినాఁ, బరిగళితద్యుతిన్ వెలుకఁ బాఱె నిశాంత నిశాంత దీపముల్ ... వేం. పంచ. 4. 278.

వెలుగు వి. కంచె, పశువులు మున్నగునవి చొరకుండ చేనిచుట్టును కంపచే నేర్పఱిచిన యావరణము.

గీ వేయిచేతులిచ్చి వెట్టిఁజేసిన శూలి, బాణుఁ జెఱుపఁ దలఁచి ఖండనంబు, గలుగఁ జేసెనింక వెలుగుచే న్మేసినఁ, గాచువార లెందుఁగలరె జగతి. ఉ. హరి. 5. 42.

సీ. చీమలు ప్రాకీడ్వఁ జివికిన వెలుగుపట్టునఁబండి యెండి క్రుంగిన గునుకుల ... ఆము. 6. 18.

(దీనిని శ. ర. నిర్బంధుకముగను, చి ని. నబిందుక ముగను గ్రహించినవి. ఈ క్రింది ప్రయోగ ములు నబిందుకములు.)

వ వలుదెసలం బొడవుగా నమర్చిన బలితంపుములు వెలుంగులం గరంబు జతనంబులై యొప్పు పెను దొడ్లన్. హరి. పూ. 5, 142.

చ. ఘటకుఁడు పంపఁగా నరిగి కంప వెలుంగు తలంగఁ ద్రోచి యుద్భటగతి బుద్ధిసారుఁడటు దారునఁగర్కరికా ఫలాళిఁ జూఁపుటయు... శుక. 2. 423.

వెలుచే(లచె) వి. సర్పము, పాము.

చ.. వె,ల్చల క్రియఁగానరాని గతు లన్మయిమైఁ బెనఁచున్...మనుచ. 3. 62. (శ. ర. పా.)

(...'చి,ల్వల క్రియ'—ముద్రి. పా.)

వెలుచు[1] = వెల్చు, వెలలుచు. స. క్రి. (√వెలి[1]) త్రోలు.

క. నలి భగదత్తుఁడు గదువుల, వెలుచు పసుల వానియట్ల విలసద్గతి న,బ్బలము నెగవ... భార. ద్రో. 1. 382.

చ. గెలిచిన నేఁడువాఁడు రణకేళిఁ బురందరుఁ దద్గజేంద్రమున్, వెలిచినవాఁడు దేవతల వెట్టికిఁ బట్టినవాఁడు ధూర్జటిన్, విలిచిన వాఁడు భక్తిమయ విత్తమునన్ ధరనేకవీరుఁడై, నిలిచిన వాఁడు శౌర్యమున నీ జనకుండు భయం బిదేటికిన్. ఉ. హరి 5. 88.

గీ. మడుఁగులకు నల్లదార్చుచు నడునుగలుగు, కొలఁదిఁ బట్టంగ నగునని వెలిచి వెలిచి... భా. రా. అర. 2. 51.

2. వెడలఁజేయు, స్రవింపఁజేయు.

చ. వెలిచిన కన్నునీరు జడి వెచ్చని చన్నుల మీఁది వేఁడియుఁ దొలకరి ఘర్మతోయములతోఁగల సెన్...ఉ. హరి. 5. 112.

3. ఋజువుచేయు, స్థిరీకరించు.

క. ఇంత గొనియె నీతఁడని, పంతముగాఁ దెలిపి వాని పై వెలువక తా, గ్రంతలు దూఱెడి పెనపరి, యంతకు నిమమడి ధనంబు నరువంగ వలయున్. విజ్ఞా. 3. 44.

4. (నూలు) తోఁడు. (శ. ర.)

వెలుచు²=వెలియు అ. క్రి. వానకురిసి నిలుచు. (చి. ని., బ్రౌ.)

మ. ఎడ వెలైనను లేక పెక్కు దినముల్ హేరాళమై వర్షముల్, జడిగాఁ బట్టి తటాలవంగ వెలిచెన్ .... హర. 2. 25.

క. జడిగొన్నవాన నేమం, దడిసితి నాలో నొకింత దడవున కా నె,వ్వడి పడలె వడఁగె నుఱుముల్, నిడిమించులు మానె వెలుఁగు నిలిచెన్ వెలిచెన్. వేం. పంచ. 3. 106.

సీ. ఆ దివములను వర్షాత్యయోచితముగా దళమైన వానలు వెలుచునంతఁ, దెల్లవాఱిన యట్టి తెఱఁగున నావేళ దనమేళనం బెల్లజనులు వొగడ ... ద్వా. 7. 83.

వెలుడు అ. క్రి. వెలువడు, బయలువెడలు.

క. వెలి శుచియై మఱి తీర్థం,బులు సొచ్చుట మేలు నియమములు దీర్చి తగన్, వెలుడినయెడ దేవార్చన,ములు విప్రార్చనలవశ్యమును గృత్యంబుల్. భార. అను. 5. 185.

వెలుతురు=వెల్తురు వి. (√వెలుఁగు.) 1. ప్రకాశము, వెలుఁగు.

సీ. వెలుతురీయక జాలు విరిదేనియల సోన వదలక కురియు పెన్వానగాఁగ ... యయా. 4. 4.

గీ. ... వెలయఁ బగలయ్యెఁ జీఁకటి వెలుతురయ్యె, నడవి యిల్లయ్యె ముఖమెంత తొడరు నొక్కొ. గంధ. 1. 144.

2. ఎండ.

క. వెలుతు రసలంటి యెండియు ... అము. 4. 182.

వెలుప(ల్వ)ల వి. శా. (వెలి¹+పల.) బహిః ప్రదేశము, బయలు.

క. ఈ పగిది మొసలి సలిలము, లోపలికిన్ దిగువఁ దా వెలువలికిఁ దిగువన్, బాపనిఁ గొంతదడవు మే,నా పుత్రిక తిగిచి తిగిచి నాఁటిన వగలన్. వరాహ. 6. 28.

గీ ... ఇమ్మహాతీర్థములు వేద విశ్రుతములు, వెలుపలను లోపలను నుండుఁ దలిరుబోఁడి. కాశీ. 2. 117.

సీ. ఆ యింటి గృహిణి నాయకుఁడు భుజించిన పసిఁడి పళ్లెరము వెల్వలికిఁ దెచ్చి, వెలచుచో... పరమ. 4. 186.

విణ వెలియైనది, బాహ్యము.

క. ఈతడు దా వెలుపలయై, యేతెఱఁగున నైన వారి యేపడఁచిపరా,భూతులఁ జేయుదునని ప్ర,ఖ్యాత జవహయాధిరూఢుఁడై పురివెడలెన్. కళా. 8. 154.

వెలుపలనుండు=బహిష్ఠయగు, ఋతుమతి యగు. (వ్యవ.) ఆమె నిన్ననే వెలుపల నున్నది.

వెలుప(ల్వ)లించు స. క్రి. (√వెలుపల.) వెలిపఱుచు. (శ. ర.)

వెలుపించు స. క్రి. (√వెలుపు.) వెలుపుచేయు, వెడలుపించు.

ఉ. పెట్టమ బట్టి ఱెక్క వెలుపించి కనంబడునట్టు గాఁగ న,ట్టిట్టొక రెండు మాఱులు పయిన్ సురటింబలెఁ జేతఁ ద్రిప్పుచున్ ... సారంగ. 1. 126.

వెలువు¹ వి. వెడలువు, విస్తారము.

తరువోజ. వెలడు నిట్టూర్పుల వెస నుచ్చలించు, వెలువునఁ గలుగు నెవ్వీఁగు చందోయి .... కు. సం. 5. 588.

సీ. చెలరేఁగి వలరాచ వెలువుల పెనుకతల్ విని పించినప్పు డూకొనెడి దారి ... కువల. 5. 35. వప్పురిఁ దరమె పొగడ. శ్రీరం. మా. 10. 58.

చ. పరిణత గంధశాలి వన పంక్తులు గంధవహోమ ధూత బం,ధురకణి శంఖలై వెలువు దూకొనఁ జాలు నిజాలవాల మం,దరవికచారుణోత్పల శిశాన నవ ప్రమదాలి మాలికా, సురుచిర గీత మాధురికిఁ జొక్కితలల్ గదలించెనో యనన్. శ్రీరం. 4. 1014.

విణ. వెడలుపైనది, విస్తృతము.

ద్వి వెలిసె వానలు గాడుప విడిదశెప నెండ, విర విరనై కాసె వెలుపటెయ్యె దెసలు... ద్వి. భాగ. 2. 82.

వెలుపు² వి. (√ వెలుచు²) వానకురిసి నిలుచుట,(వాన) వెలియుట.

వ. ఎడవెలుపు లేని పూఁదేనియ జడిం దోఁగియ సమకాల పర్జన్య కాలశంక మత్తిల్లి నృత్తంబు సేయు మత్తకేకి కేకల కోడు భుజంగ కుటుంబం బులును. కేయూర. 4. 50.

వ. ఇవ్విధంబున నిరువదియొక్క వాసరంబులు వెలుపులేక పాము ప్రేలఁ గట్టినభంగి... ఁగురిసి యిరువది రెండవ దివసంబున. హర. 2. 83.

వెలుపుడు వి. నూలు తోడుట.

గీ. తంతు నిస్సరణంబుగఁ దనరుచుండు వెలుపు డన... ఆం. భా. 2. 286.

వెలుమనూళ్లు వి. బ. తెలిక జాతిలో నొకభేదము.

(ఈ జాతిలోని భేదాంతరములు : వత్తిపాలు, నరి యూళ్లు, కుముడాళ్లు, మబ్బూళ్లు, పోవండ్లు, స్రావకులు, ఉంద్రూళ్లు, అనుమగొండ్లు, అడ్డ నూళ్లు.)

వెలుములు వి. బ. భూషణములు.

ఉ. ధీ నిరవద్య హృద్య విరతిన్ హారితో భరితో త్సవంబులన్, బూను కడాని బొమ్మ కలుముల్ వెలుముల్ గల ముద్దుగుమ్మ స,న్మౌని మనో విహారిణి రమారమణీ మణి భూరిసూరి స,న్మాన ముఁ గూర్పుఁగాత గరిమన్ నెఱి మంజుల మైన మత్కృతిన్. కృ. శకుం. పీఠి. 1. 2.

గీ. చెవుల వెలుములు కుఱుప్రాఁత చెవులబాగు, వడిగె ప్రోగులు మెలిగొన్న పచ్చడములు, వమర గుమిగూడి జాలరు లరుగు దెంచి, రలరు మొగములతోఁ ద్రాటి వలలు గొనుచు. వేం. పంచ. 1. 803.

వెలువడము వి. సస్యవిశేషము.

ద్వి. వెలువడం బుండ వోఁదయి వెలఁగయ్యె వరగ... విష్ణు. పూ. 3. ఆ. (శ. ర.)

బ. ధాన్య విశేషము.

సీ. మంది గంత్రలు నాగ మల్లెలు తీఁగెమల్లెలు కృష్ణనీలాలు వెలువడాలు...హంప 4. 128.

వెలువడు అ. క్రి. (వెలి¹ + పడు.) (వృత్తిని వర్ణ వికారము.) 1. బయలుపడు, బయటికి వచ్చు.

క. నలుఁదొల్లి యాక్రమించిన, కలి కర్కోటక విషంబు గ్రక్కుచు నొడలన్, వెలువడ నలునకు విహితాం,జలియై తన్నెఱుఁగఁ జెప్పఁజంచలుఁ డగుచున్. భార. అర. 2. 178.

క. విలసిల్లుచు నుండఁగ ము,చ్చిలిపట్టి కుమారు నోరఁ జీర దుఱిమి వెం,గలులగు క్రూరులు గొందఱు, వెలువడఁ గొని పోయి యొక్క విపినములోనన్. భార. ద్రో. 2. 182.

ఆ. వేల్పుగట్టు గవుల వెలువడి వడదేఱఁ, జదలు వాఁక నీట జలకమాడి...పారి. 4. 44.

2. వెడలు, బయలుదేరు.

క. నలుఁడును ధరణీ రాజ్యము, దలఁగఁగ పర్వంబు నపహృతంబైనఁ గడుం, దలరి దమయంతిఁదో డ్కొని, వెలువడియె నశేష రాజ్య విభవచ్యుతుఁడై. భార. అర. 2. 64.

చ. అలఘు వినూత్నరత్న కనకాంచిత భూషణ దీప్తులొప్పఁగా, వెలువడె నున్మద ద్విరద బృందము... విక్ర. 4. 81.

గీ. తపఁదిది యని వారలు తమనివాస, మొరు లెఱుఁగకుండ వెలువడి యరిగిరంత ... కళా. 6. 154.

3. తొలఁగు, అపసరిల్లు.

చ...మిత్రు నతఁడయో,జ్వల వసుఁజేయ మిత్రవసు సంపదకైన ఘనావరోధమున్, వెలువడఁజేయ నేర్తురు మణీ విపణీతపనీయ రాశి పే,శల రుచి కోటికోటి విలసద్ధ్వజ కోటఁబురీకిరాటకుల్. వసు. 1. 88.

వెలువరించు = వెల్వరించు. స. క్రి. (√ వెలువడు.)

1. వెడలఁగొట్టు, వెలువడఁజేయు.

ఆ. వృద్ధు కొడుకు పలుకు విని క్రూరుఁడై పాప, బుద్ధిఁజేసి మిమ్ము భూతలంబు, వెలువరించి రాజ్య విభవంబుగొని యిప్పు, డలుక నెడ... చిత్తుఁ డయ్యెనొక్కొ. భార. అ... 208.

వ. వానింబట్టి కట్టింపు మొండె... పట్టింపుము... కున్న నరణ్యంబులు సొర... ...రింపు. ... పూ. 6. 127.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA D.P.R.I. Acc. No.

2. బయలుదేఱఁదీయు.

గీ. ...ప్రొద్దు వొడవక ముందర పురజనప్రయుక్తముగాఁ బురి వెలువరించితిఁ గడంగి. భార. మౌ. 200.

3. బయలు పఱుచు, వెలువడఁ జేయు.

వ. ఒక్కింత సేపు పలుకు వెలువరింపఁ జాలకయూరకుండి యెట్టకేల కెలుంగు దెచ్చుకొని. భార. శల్య. 2. 10.

సీ. కటివార్త వెడలి యంతట దైత్యకాంతల కలవరింతలు వింత వెలువరించె...సమీర. 3. 76.

4. పోఁగొట్టు, తొలఁగించు.

సీ. ...పరమ దైన్యమున కోర్చి కొలిచి మాత్స్యుని పాలనున్న దుఃఖంబును ద్రోహులఁ గనుపుఁ గొట్టి. వెలువరించెదవని తలఁచి కృష్ణుని నిశ్చయంబూఁది ధర్మంబయగుటఁ దెలిసి...భార. శాం. 1. 120.

వెలువఱుచు స. క్రి. (√ వెలువడు.) వెలువరించు. (శ. ర.)

వెలువెలుక వి. (వెలుక + వెలుక.) మిక్కిలి తెల్లన, అధిక ధావళ్యము.

చూ : వెలు వెలుకఁ బాఱు.

వెలువెలుకఁబాఱు = వెల్వెలుకఁబాఱు అ. క్రి. (వెలువెలుక + పాఱు.) మిక్కిలి తెల్లనగు.

క. వెలువెలుకఁ బాఱె దేహము, అలసత నడుపులను జెయ్యులందును దోఁచెన్, వెలివిరిసె నాభిజఠరము, కలకంఠికిఁ బొడవు దోఁచికానఁగ వచ్చెన్. రుక్మాం. 1, 141.

వెల్కఁబాఱు = వెలుకఁబాఱు అ. క్రి. తెల్లబడు.

గీ. అనిమిషుల దృష్టు మిఱుమిట్లు గొనఁగ భుజగపతియుఁగూర్మంబు సంకట పడఁగఁ దరణికిరణములు వెల్కఁబాఱ దిక్కరులు బెదర, నొప్పెనత్తొలితాఁకు మహోగ్రముగుచు. భార. శల్య. 2. 255.

ద్వి. అమృతాన్న రుచిలోన నడఁగక వెలికి, గమనించెనన దేహకళ వెల్కఁబాఱె. రం. రా. బా. 18. పొ. 24. పం (శ. ర. పా,)

వెల్కిలు = వెలికిలు అ. క్రి. వీఁపు క్రిందగు.

ద్వి. హో తాత హో మామ యనుచు మోచేతులూఁతగా వెనుకకు నొఱఁగి వెల్కిలను, బడి పొఱలుకొని గుండె బలువిడినడిచి, పడె ... నవ. 3. 217. పొ. 2 పం.

వెల్గ = వెలఁగ వి. కపిత్థము. (వృ. వి)

చ. ఒక శుకియుండు నత్తరువు నొద్దన చిక్కని వెల్గమాని యందు ....కేయూర. 4. 62.

సీ. పులిచింత మోదుగు ములుమోదుగును వెల్గపుల్లవెలఁగ వెట్టి బిల్లచిల్ల...హంస. 4. 11.

వెల్గు = వెలుఁగు అ. క్రి. ప్రకాశించు.

గీ. అతి మహత్త్వంబుచే వెల్గు నట్టిశక్తి, నలరు... ఆము. 3. 82.

దండకము ...మేత్తెల్వితో లోని వెల్గుం గనుంగొంచు.... నీలా. 2. 41.

వెల్గొందు = వెలుఁగొందు అ. క్రి. (వెల్గు + ఒందు.) ప్రకాశించు.

మ. సమన్వితమై యోగి మనోనురాగ పదమై వెల్గొందు నీ దేహము.. భాగ. 4. 181.

వెల్గొడుగు వి. (వెలి[2] + గొడుగు.) శ్వేతచ్ఛత్రము.

మ. ధనువుం గేతువుఁ ద్రుంచి సారథిని రథ్యవ్రాతముం గూల్చి యేఁపునఁ బాంచాలతనూజు వెల్గొడుగు సొంపుం జిఁపిగావించి... భార. ద్రో. 5. 130.

వెల్చు = వెలుచు స. క్రి. 1. తోలు.

చ. విరటుని గోవులన్ మరల వెల్చి ముదంబున నీదు తమ్మునిన్, బొరిగొనఁ బార్థుఁ డాఁకకెట పోయితి నాఁడు...భార. కర్ణ. 2. 82.

గీ. దక్షునల్లుండ్రమెడల సూత్రములు గట్టి, యూపములు సూత్రములతోడ నుద్దిచేసి, దామెనలు గూర్చి నడిపించెఁ దరతరంబ, వీరభద్రుండు పశువుల వెల్చునట్లు. కాశీ. 7. 88.

ఉ. అడ్డము వచ్చి కేలుపు పుఱియాఁగెడు నవ్విన్నటు లావరించి మా, యొడ్డనముల్ దెరల్చి హరియద్ధతి జూపిన గొల్ల వెల్చునన్, దొడ్డికిఁబాఱునా పసులతో సరిదై పురిఁబాసి యాంధ్రనున్, బిడ్డల వెంటఁబెట్టుకొని భీతిలి చేరితి ముర్వి క్రిందటన్. ఉ. రా. 2. 221.

2. వెడలించు.

[library stamp]

ఉ. తేరటు దోలి యడ్డపడి తీవ్రశరంబుల నబ్బలంబు
దు, ర్వార రయంబు మాన్చి పశు వర్గము
నిద్దెస వెల్చెనార్చుచున్.. భార. విరా. 5. 88.

3. (నూలు) తోడు.

సీ. నేఁతయు నింగియుఁ దాలముల్వాయింప నేలఁ
దెన్నుండిచే వెలవు...కు. సం. 8. 135.

వెత్తి=వెలితి వి. న్యూనత, కొఱఁత

ఉ. దేవర సుప్రసాద శుభదృష్టి సుధా విరసంబు
నాపయిన్, వావిరి వెల్లిగొల్పతి మనంబున
కింకొక వెత్తిగల్గునే, దేవకులేశ యైవను మదీయ
మనీష నితాంత భక్తి నే, త్రోవల నెమ్మెయిం
దొలఁగఁ ద్రొక్కక నిన్ను భజింపఁజేయవే
హరి ఉ. 5. 251.

గీ. అసుర విభుఁజూచి మునినాథుఁ డాట విడిచి
వెడలెనని వెత్తిరాకుండఁ బుడమి ఱేఁడు, తెలిసి
గద గొన్న రిపుశక్తి దిగిచివైచి, మఱియుఱఁగి
క్రమ్మఱం దేటి యురకనిలిచి. కకు. 2.147.

వి॥ న్యూనము, తక్కువైనది.

గీ. కేవలము మంచినడకైన గీసవెత్తి, రెండు
జాములు నిటమూరకుండ నేల...భీమ. 3. 46.

ఉ తామసవృత్తి లేదు సతతంబును నుగ్రుఁడు
గాఁడు పౌరుషం, బేమియు వెత్తిగాదు పారి.
పీఠి. 8.

వెత్తిసేయు స. క్రి. (వెత్తి+చేయు.) తక్కువ
పఱుచు.

పీ. విక్రమాధిఃతను వెత్తిసేయుటె కాదు వా
క్ప్రౌఢిఁ గేరుఁ బార్వతికుమారు ... చెన్న.
పీఠ. 85.

వెల్తురు=వెలుతురు వి. ప్రకాశము.

సీ. చినుకు వెల్తురు మబ్బుచే వడ్డపాటింత వోకార్చు
రేరాచ రేక యవఁగ...రా. వి. 4. 118.

వెల్పట్టు వి. (వెలి[1]+పట్టు.) పై భాగము, బయలు.

ఉ. చుట్టి బిగించిపట్టి పురసూదన యీ గరళాగ్నిఁ
గంధరా, ఘట్టమునందు నిలుపమదిగాక దిగంబడ
విచ్చితేని లో,బట్టున నున్న లోకముల భస్మము
సేయు వెళార్చితేని వె,ల్పట్టున నున్న లోక
ముల భస్మము సేయు నిజంబు చెప్పితిన్. భీమ.
4. 68.

వెల్పు వి. తెల్లఁదనము.

చ. తమమను నీలవర్ణ పరిధానము వీడఁగఁ బూర్వ
శైల శృంగములను నున్నత స్తనయుగంబు
దనరఁ చకోర బంధు వర్గము ముదమొందఁగా
నిజముఖ ద్యుతి వెల్పుగ నిందు గర్భ చిహ్నము
లభిరామమయ్యె...కు. సం. 8. 105.

వెల్పెట్టు స. క్రి. (వెలి[1]+పెట్టు.) అవమానించు.

క. మనరాజు విదూషకుఁ గొని, మన మేఖల
మోసపుచ్చె మనమిపుడా బ్రాపని మాఱుసేత
యిదియొక, పనియే వెల్పెట్టవలదె పార్థివ
తిలకున్. కేయూర. 4. 165.

వెల్మడి=వెలిమిడి వి. 1. విభూతి.

సీ. కాళరాత్రి స్తవాగ్ర కృతావకాశమైయురము
వెల్మిడి పూఁతయొప్పు వెనుప ... పాండు.
5. 136.

2. బూడిద, భస్మము.

చ. విలయ కృశానుకీలముల వేఁడిమి బోఁడిమి
మాలి వెల్మడిన్, గలసిన భూతధాత్రి...మనుచ.
2. 10.

చ....టకిలింతలు పొడసూపె వెల్మడిఁదినన్ మన
సయ్యెఁ బయోజ గంధికిన్. పి. శకుం. 3. 57.

వెల్ల విశే. (సం. వలక్షః) తెల్లనిది, ధవళము.

మ...అందఱు విహారాపేక్షులై డిగ్గి రయ్యము
నా భూమికి వెండి వెల్లినుకపెల్లై యున్న
మార్గంబునన్. హరి. పూ. 6. 85.

(కర్మధారయంబున నిగాగమంబు వైకల్పికము).
(సముద్ర వర్ణనము.)

సీ. రాజశేఖరుని గారాబంపుఁ బూఁదోఁట విపుళా
మహాదేవి వెల్లచేల...చిత్ర. భా. 5. 5.

వి. సున్నము.

ద్వి. మల్లెమొగ్గల వైవ మదనుని వేఁడి, వెల్లఁగాఁ
జేసితి దెల్లంబుగానె...బస. పు. 6. 276.

వెల్లఁకి వి. గడ్డ, దుంప.

(ఇది వేరు శబ్ద పూర్వకముగానే ప్రయోగములఁ
గానవచ్చుచున్నది.)

ఉ. పాయక వేరు వెల్లఁకియుఁ బండులు నొండులు
గూరగాయలుం. గోయుచు ... కు. సం.
6. 682.

సీ. వేరు వెల్లఁకి కాయగూర బండని కోరకుద
రాగ్ని గాడ్పుచే నుజ్జగించు....పాండు. 2. 28.

ద్వి. వినుమాకు నలమును వేరు వెల్లంకి, దినియెడి
వానినే దేవర యండ్రు...రం.రా.యు. 286.
పా. 8. పం.

చ. ఒసఁగిన చిక్కుమారు లవియొల్లక పల్కిరి
మాకుఁ గాయలుఁ, గసురులు వేళ్లు వెల్లఁకులుఁ
గాక సముజ్జ్వల భూషణంబులుం, బసిఁడియు
నేల...నిర్వ. 10. 122.

వెల్లఁదనము 1. తెల్లదనము, వెలవెలపాటు.

ఉ. యామవతీకళత్రు నుదయావసరంబున గంటెఁ
బాండిమ, శ్రీ మునుఁ దోఁచెఁ దూర్పుదెస
సిద్ధము కృష్ణుఁడు పారిజాతమున్, భామినికై
హరించునని పాయని సెవ్వగ నింద్రరాజ్య
ల,క్ష్మీ ముఖమండలంబున వసించిన వెల్లదనంబు
కైవడిన్. పారి. 2. 38.

సీ. దైన్యంబు తలపోఁతఁ దలకొన్నఁ జెలువ కాన
నమున వెల్లఁదనంబు గదిరె ... భార. విరా.
2. 106.

క. ఉల్లము గలఁగఁగ మొగమున, వెల్లదనం
బొలయఁ దాల్మి వీడఁగఁ గడున్, దల్లడ
మందుచు...భా. రా. అయో. 68.

సీ. తళుకుఁ జెక్కులు వెల్లఁదనము మెల్లనఁదాల్చెఁ
గనరాని కటమరల్ పెనుపు నొందె...చంద్రా.
1. 88.

2. స్వచ్ఛత, నిర్మలత్వము.

ఉ. చల్లని సౌమ్యదృష్టియుఁ బ్రసాదము మాధు
రియున్ వివేకమున్, వెల్లఁదనంబు మౌగ్ధ్య
మును నిర్మలినత్వముఁ జూడవచ్చివన్ ...భీమ.
2. 134.

చ. శిరముగ జైత్రయాత్ర చనుదెంచిన నిన్గని
యాకుభృత్తు విర్ఘరములఁ బాద్యమిచ్చి రవి
సంజ్వలితార్కమణీ విభా వరం, వరల నివాళి
సేసి వనభవ్య కుశాది విహంగమోక్తివై, ఖరి
నుతినలెపడిన్ రజత కాంతుల వెల్లఁదనంబుఁ
జూపుచున్. ఉ. రా. 3. 64.

3. దైన్యము.

క. తలగొఱిగి విడిచిపెట్టిన, దులుపుకొనుచు వెల్లఁ
దనము దుఃఖము సిగ్గున్, గలపఁగ బీరము
లావును, బోలిపోయి విదర్భరాజ పుత్రుఁడు
మరలెన్. పద్మ 10. 34.

వెల్లఁబాటు వి. (వెల్ల+పాటు,) తెల్లనగుట.

ఆ. దళలు తుదకు వచ్చి తలలల్ల నల్లన, వణఁక
వణఁక నపుడు వార్ధకంబు, తేటపడు విభాతి
దీపంబులకు మేనఁ, బలితమనఁగ వెల్లఁబాటు
తోఁచె. కవిక. 4. 186.

వెల్లఁబాఱు అ. క్రి. (వెల్ల+పాఱు.) తెల్లపడు,
వెలవెలఁబోవు.

మ. వడుమొయ్యెయ్యనఁ దోరమయ్యెఁ దనరెన్
నాభీతలం బంగముల్, జడనొందెన్ బలిసెం
గుచద్వయము వెల్లంబాఱె మైదీఁగయు గ్గడువై
కోర్కులు మూఁగె వస్తువులపైఁ గన్గొనలం
దంద్ర యె,క్కుడు దోఁచెం గమనీయ దౌహృద
పరిశోభం బునం బొల్తికిన్. హరి. ఉ. 3. 180.

శా. లేవే భోజనమేటికొల్ల విటు లేవే మేన బల్సొ
మ్ములీ, వేవిం బూనవు వెల్లఁబాఱె మొగ మేమీ
రాజుతో నల్గినావో వామాక్షిరో యంచు నర్మ
రస గర్భోక్తుల్ చెలుల్ పల్కఁగా, వేవిళ్లం
బొరలెన్ లతాంగి పతికిన్ వేడ్కల్ కొనల్
సాగఁగన్. సారంగ. 1. 84.

ఆ. అంత విజయపాలుఁ డతిభీత చిత్తుఁడై, వెల్లఁ
బాఱు మొఱఁగి భల్లుకంబు...విక్ర. 3. 100.

వెల్లగజము మి. వి. (వెల్ల+గజము.) ఐరావతము.

సీ. దివిజేంద్ర వజ్రముద్రిక డాలొరసె వెల్లగజము
సిందూరంపుఁ గటములందు...సమీర. 1. 67.

వెల్లగిసె వి. (వెల్ల+అగిసె.) ఒక విధమగు పైరు.

సీ. గోధుమ పెదనువ్వు కులునువ్వు తెలినువ్వు
కుసుమ వెల్లగిసేయు గోగు జనుము.. హంస.
4. 127.

వెల్లగుముడు వి. (వెల్ల+గుముడు.) ఒక విధమైన
చెఱకు.
చూ : గుముడు.

వెల్లగౌరు వి. (వెల్ల+గౌరు.) ఐరావతము, తెల్లని
యేనుఁగు.

సీ. వింటి తెర్వరి మేటి వెల్లగౌరును నిక్కు చెవుల
కీలని సెక్క చెలఁగు చెల్ల.. ఉ. రా. 5. 208.

గీ. విజయలక్ష్మీ సమేతుఁడై వెల్లగాను, నెక్కి అమర విభుఁడు... దశా. 2. 443.

వెల్లచేఱపు వి. (వెల్ల + చఱపు.) సన్నపుఁ బూఁత. (శ. ర.)

వెల్లజిగిపుల్గు వి. (వెల్ల + జిగి + పుల్గు.) హంస, శ్వేతగరుత్తు.

మ. అని ప్రార్థించు దివాటకోటిఁ గని యాహా యెంత కార్యంబు వచ్చె నిలింపాగ్రణి కంచు ధాత కరుణాస్ఫీతాత్ముఁడై లేచి కొల్వున నున్నందఱుఁ గొల్వ వెల్లజిగిపుల్గుం దేజిపై నెక్కి గ్రక్కున లంకాపురి కేఁగెఁ జారణ ముఖుల్ గైవారముల్ సేయఁగన్. ఉ. రా. 5. 12.

వెల్లతేనుఁగు వి. (వెల్ల + ఏనుఁగు. వ్యత్తినివర్ణాగమము.) ఐరావతము, తెల్లనియేనుఁగు.

గీ. వెల్లతేనుఁగు నెక్కి శ్రీవెల్ల మెఱయు...వచ్చు నమరనాయకుఁగాంచి.... దశా. 2. 18.

వెల్లదీవి వి. (వెల్ల + దీవి.) శ్వేతద్వీపము.

గీ.... వెల్లదీవియుఁ బోని యస్వీడు సొచ్చి. ఆము. 6. 64.

వెల్లన వి. తెలుపు, ధావళ్యము, వెలవెలఁ బాటు, వివర్ణత.

చూ : వెల్లనగు.

వెల్లనగు అ. క్రి. (వెల్లన + అగు.) తెల్లనగు, తెల్లపడు, వెలవెలఁ బోవు.

సీ..... వేలువరాయని తేకి వెల్లనయ్యె ... ఉ. రా. 1. 68.

క. తల్లడపడి యరదముడిగి, విల్లును నమ్ములును విడిచి వెల్లనగుచు మేనెల్లఁ జెమరఁగ నూరుపులు, పెల్లుగ నమ్మనుజపతువు పెలుచం బలిచెన్. భార. అర. 6. 244.

గీ. వెల్లనై యున్న నత్తెలంగెల్ల నెఱిఁగి, రాచ చిన్నెలు సడలించి రఘువు కొలపు, సామి వెలి నార చీరలు జడలుదాల్చి, తపసి రూపూని యచటికిఁ దరలివచ్చె. అచ్చ. రా. అయో. 58.

(దీని ఆమ్రేడిత రూపము వెల్లవెల్లన.)

వ.... వాహినులు చిక్కువడి చిందఱవందఱై మత చెడి మల్లామడియై యేపుదెగి యవురు సవురై యనువు దప్పియదవదయై యంతంత విచ్చి యరవరలై పాఱలేక పలపలనై వెఱఁగుపడి వెల్లవెల్లనై చిదుముడిపడి చెల్లాచెదరై పొడవడంగి ప్రోవున నొక్కండై పోవిడిచి ..ఉ. హరి. 1. 148.

వెల్లమొదవు వి. (వెల్ల + మొదవు.) తెల్లనియావు, కామధేనువు.

ఉ...క్షీరోదధిఁ బోలు వెల్లమొద వొక్కటి గన్పడఁజూచి మొక్కుచున్. ఉ. రా. 3. 388.

వెల్లయెలుక వి. (వెల్ల + ఎలుక) తెల్లయెలుక.

గీ ఉడుము గరిమిడి కొక్కుదందడియు వెల్ల యెలుక కల్లెక్క తఱచును నేమి చెప్ప ... మనుచ. 4. 25.

వెల్లవారువము వి. (వెల్ల + వారువము.) ఉచ్చైశ్శ్రవము, వెలిమావు.

గీ.... పొడమె, వెల్లవారువ మా పాలవెల్లియందు. దశా. 2. 226.

వెల్లవాఱు అ. క్రి. (వెల్ల + పాఱు) వెల్లనగు, వెలవెలఁబోవు.

క. ఱిచ్చవడి వెల్లవాఱుచు, ముచ్చ ముడిఁగి మూర్ఛ తన్ను ముంచికొనంగా, వచ్చిన ధైర్యం బూఁతగ, నచ్చేడియ నిల్చుటప్పు డద్భుత మయ్యెన్. కేయూర. 4. 188.

వెల్లవేయు అ. క్రి. (వెల్ల + వేయు) (గోడలకు) సున్నము పూయు.

(వ్యవ.) వారి క్రొత్తయింటికి వెల్ల వేసినారు.

వెల్లవోవు అ. క్రి. (వెల్ల + పోవు) తెల్లపడు.

ద్వి. వెల్లవోవని పండు వెదురులు చూచి ద్వి. పరమ. 2. 66. పొ.

వెల్లాటకత్తి(త్తె)య వి. (వెల్లాటకము + కత్తియ.)

1. వేశ్య.

గీ. మునుపు నే దాని కొసఁగిన కనకపాత్ర, తెచ్చితివి దేవదేవికిఁ దిరుగనిమ్మ, ఎందు వెల్లాటకత్తియ కిచ్చినట్టి, సొమ్ము మగుడంగఁ గొనుటయే సుగుడితనము. విప్ర. 5. 78.

2. జార స్త్రీ.

గీ. నీ జనని పుణ్యజన వర్ణనీయ సాధ్వి. నీ జనకుఁ డెన్న నభిమాన నియత ధనుఁడు, నీ వగరు పోతుటీఁగకు నిలువరాని, దయ్యు వెల్లాటకత్తెవి కాటయరిది. శుక. 1. 316.

వెల్లాటకము వి. (వెం+ఆటకము) ప్రసిద్ధి.

గీ. సంభవించిరి గంధర్వజాతి ననినఁ, గలితనం బేల వెల్లాటకంబు సేయ...భీమ. 1. 88.

(శ. ర. పా. 'పెన్నాటకము' ముద్రి. పా.)

వెల్లాపుఁగత్తె వి. స్వైరిణి.

శాఁ...ఘనాళుల్ మింట వర్తిల్లఁగా, దూషించున్ జెలఁగున్ దళుక్కనఁ దటిత్తుల్ దోఁచివట్టెల్లె వెల్లాపున్ గత్తె చరింపుచున్ సురభి మల్లా... మల్లభూ. 2. 84.

వెల్లి[1]**=వెల్లిక** వి. (త. వెళ్ళం.) 1. ప్రవాహము.

క. అని యూరడిల్లఁ బలికిన, విని యాతఁడు సంత సంబు వెల్లిం దేలెన్... భార. శాం. 1. 262.

సీ కలాపాంతవేళ నేకటకంబు మునుఁగదు నింగితో రాయు మున్నీటి వెల్లి ... కాశీ. 3. 103.

క. అల్లారు బెల్లమై గలు, గల్లున నందియలు మొరయఁగా వేడుక పెన్, వెల్ల మునిఁగించె ధరణీ, వల్లభనందనుఁడు చూచువారల చూడ్కుల్. రాజన. 2 5.

2. పరంపర.

క. కవిసినఁ గడఁగి యేనును, గవియించితి నంప వెల్లిఁ గడుఁ గ్రూరత ... భార. ఉద్యో. 4. 34ʼ.

ఆ. కడలి యాకసంబు పుడమియుఁ దలుముగ, నంప వెల్లి పొదువఁ బొంపు మీఱి, యంధకుండు గొండ యల్లుఁడుఁ దార్కొని, యడరునట్లు ప్రేటులాడు నెడల. అచ్చ. రా. యు. 348.

వెల్లిఁ గలిపిన చింతపండు=ప్రవాహములోఁ గలిపిన చింతపండు; నిష్ఫలము.

గీ. మాటిమాటికిఁ జేసిన మందులెల్లఁ, జెల్లెఁబో వెల్లిఁ గలిపిన చింతపండు, నీట వ్రాసిన వ్రాలునై నెరయ వఱదఁ, బోవు గాకేమి నెత్తురు పుట్టనేల. కాశ. ?. 111.

వెల్లి[2] వి. (క. బెళ్ళ త వెళ్ళై.) తెలుపు, శుక్లవర్ణము.

విశే. తెల్లనిది, ధవళము, శుక్లము.

చూ : వెల్లి మెకము.

వెల్లిఁజల్లు స. క్రి. (వెల్లిన్[1] + చల్లు.) చెఱుచు, పాడుచేయు.

వ. తల్లిమాట యించుకంతయు విననొల్లక ప్రల్లదులై యెల్లధనంబు వెల్లిఁజల్లి బంధు జనంబులు నిందింప నాతతాయులై చిత్త విభ్రాంతిం దిరుగుచు. జాహ్నవి. 3. 12.

వెల్లిఁబోవు అ. క్రి. (వెల్లిన్ + పోవు.) వ్యర్థమగు, నిష్ఫలమగు.

సీ. పార్వతీపతిచేతఁ బడసిన దివ్యాస్త్ర భూరి సంపద వెల్లిఁ బోయెనన్న...ఉ. హరి. 4. 300.

సీ. మానక గుపిఎంచు మదన కోదండంబు నిష్ఠురతను దన్ను నేలఁ గలయ, నెప్పుడు జంకించు హృజ్జాత శింజిని గారవంబునఁదన్ను గాలిఁబోవ, నూరక విరఁబడు మారనారాచంబు దుండగంబునఁ దన్ను ధూళిఁగలయ, పనిలేని పని మిట్టిపడు మనోజపతాక, ప్రల్లదంబునఁ దన్ను వెల్లిఁ బోవ. వరాహ. 4. 21.

(ప్రవాహమునఁ బడిపోవువని యర్థాంతరము.)

వెల్లిక=వెల్లి[1] వి. ప్రవాహము.

శా. ఆ జాబిల్లి వెలుంగు వెల్లికలడాయన్ లేక రాకానిశా, రాజశ్రీ సఖమైన మోమునఁ బటాగ్రం బొత్తి యెత్తెత్తి యా, రాజీవానన యేడ్చె ...వసు. 4. 52.

వెల్లికిలు అ. క్రి. వీఁపుక్రిందగు.

మ. తరుణీరత్న మొకర్తు వెల్లికిల నీఁదన్ గుచ్చిచన్ బిందియల్, గరమొప్పెన్ ... ఘటికా. 2. 121.

వెల్లిగొను అ. క్రి. (వెల్లి[1]+కొను.) 1. ప్రవహించు

ఉ. ఆ లలితస్మితాస్య లలితామల కోమల చంచలాల సాలోల విశాల సంస్ఫురిత లోచన దృష్టి. రస ప్రవాహమం, దోలిన పర్వి వెల్లిగొని యొక్కటఁ గ్రక్కున ముంచి ... కు. సం. 5. 513.

మ....వైరిపేరురు ముగ్రోద్ధతిఁ జీరి నెత్తురులు సర్వోర్వి నభోవిక్రటి, పరిణాహంబుల నెల్ల వెల్లిగొనఁ బైపైఁ జల్లి ప్రేవుం బోదుల్ గర మాటోపముతో నతండు పారి నాకర్షించె హర్షించుచున్. హరి. పూ. 4. 87.

శా. ఆమోదాశ్రు ఝరంబు వెల్లిగొన ... నైష. 5. 137.

2. వ్యాపించు, పచరించు.

గీ. శిరసు మకుటంబు సోఁకఁ జిత్తరువు గోలున, గల్లముం గుండలద్యుతి వెల్లిగొనఁగఁ, గలికి తెలిసోగ కన్నులం గరుణ చిలుక, జనవరుని ప్రేమ శౌరి సాక్షాత్కరించె. కవిక. 6. 180.

3. పరంపరగా వెడలు.

ఉ. తీఁగను మ్రోత మ్రోఁగుచును తెక్కలి పాములువోలె శౌరిచే, సింగిణి వింట వెల్లిగొను చిత్రశరంబులు సూతునొంచి...పారి. 5. 16.

ఉ. పెల్లగు నమ్మహోరవము పేర్చ సరోజభవాండ భాండముల్, చిల్లులువోఁ బ్రచండ గతి సేన ధరాస్థలి యూనెనో యన, న్వెల్లిగొనంగ నేర్పఱచి నిర్భయతన్ నటించె ... శాశ. చ. 2. 71.

4. మునుఁగు, మగ్నమగు.

సీ. పుష్కలావర్త కాంభోధరంబుల వృష్టి విశ్వ ప్రపంచంబు వెల్లిగొనగ ..శివరాత్రి. 1. 51.

5. అతిశయించు.

క. తల్లియుఁ దండ్రియు బ్రముదము, వెల్లిగొనఁగఁ గౌఁగిలించి వేదీవనలీ, నుల్లమునర ... హరి. పూ. 7. 63.

వెల్లిగొలు(ల్పు)పు. స. క్రి. (వెల్లిగొను.)

1. ప్రవహింపఁజేయు.

గీ. ఇట్లు శత్రుంతపునిఁ ద్రుంచి యివ్విధమున, నొక్కఁ డొక్కఁడ తలపడు టుడుపఁదలఁచి, వివిధ బాణపరంపర వెల్లిగొలిపె...భార. విరా. 5. 78.

ఉ. పూచిన యొక్కపోఁక నను బోదియఁజేరి విలోకనప్రభా, వీచికలం దదీయ పదవీ కల శాంబుధి వెల్లిగొల్పుచున్... మనుచ 2. 28.

2. పరంపరగా వెడలించు.

సీ. సాత్యకి యత్యుగ్ర శరముల విందానువిందుల వెసఁ బరి వితతతనులఁ, జేయంగ నతనిపై నా యవంతీశులు వివిధాస్త్ర జాలంబు వెల్లిగొలిపి, విలుద్రెవ్వ రథహయంబులు నొవ్వ సారథి దలరఁ బ్రస్ఫుటశక్తి కలనఁ జూప ... హరి. ఉ. 2. 51.

శా. ....పౌలస్త్యుఁడున్, భల్లంబుల్ వడి వెల్లిగొల్పి సమర ప్రారంభవేల్లద్ధను, ర్వల్లీ జ్యాఘన నాదమేదుర నభో రంధ్రంబుగా ... భా. రా. యు. 1480.

3. వ్యాపింపఁ జేయు.

సీ. కొమరు వెన్నెల వెల్లిగొలుపు కట్టాణి ముక్తి కముల గంఠమాలికలు వైచి ... వరాహ. 8 111.

వ. మరాళంబులు ... రోదోంతరం బంతయు నెంతయుం గలయ మలయు తను యశఃపుఁ దెలిదళుకుఁ జిలికి యది మున్నయజుంపుఁ గలయంపి చెలువ నలవరింప నందుఁ గుందనంపు రంగవల్లి కామతల్లికల యుల్లాసంబు వెల్లిగొలుపు గురుదంత కాంతి వల్లరులచేత నతిశయిల్లుచు.... ప్రభా. 2. 105.

అ. క్రి. ఆనందము సేయు.

గీ. ఉల్లమునకును జూడ్కికి వెల్లిగొలుపు, నా వరదు మోమునందు మనంబుఁ జేర్తు, ననుచు గీత రూపములుగా నాకు కవిత, నుతుల రచియించి పాడుచు నతఁడు కొలిచె. కళా. 2.144.

వెల్లితల వి. (వెల్లి[1]+తల.) ప్రవాహ పురోభాగము, ప్రవాహమునకు ముందటి భాగము.

గీ. గ్రామ నికటంబు గాక దూరంబు గాక, చౌటి పొర గాక చిట్టూట చోటు గాక, వెల్లితలగాక క్రిఁ జెదల్ వేరుపురువు, రాతిపోటును లేని చారాటి నేల. విప్ర. 2. 18.

వెల్లిదొట్టు అ. క్రి. (వెల్లి[1]+తొట్టు.) అతిశయించు.

ఉ. ఎవ్వరమాట మమ్మెఱుఁగ నీదు యథాకథిత స్వరూపమై, యెవ్వఁడ మాట విన్నెఱుఁగ నీదను భావ్యతఁ దోఁచియైనఁ దా, నెవ్వరిదాటఁ దన్నెఱుఁగ నీదు ధ్రువంబ వెల్లిదొట్టు నీ, ద్రెవ్వని మాయలో మునిఁగి తేలెదు మీలము గామె యీశ్వరా. కవిక. 6. 182

వెల్లిపొడుచు అ. క్రి. (వెల్లి+పొడుచు.) 1. ప్రవహించు.

సీ. గంగ యాతని మఖాగారంబుపై వెల్లివొడిచినవల్గి యద్భుత తపస్వియగు నమ్మహాత్మున్ దయ్యమర తరంగిణిఁ గనుఁగొని ... హరి. పూ. 8. 90.

(సువర్ణముఖరి) వ. ఖిల్ల వల్లభుల పల్లియలపై వెల్లివొడిచినం దల్లడపడ. కాళ. 1. 142.

2. ఉప్పొంగు.

వ. పొంగి చింతాసాగరంబు వేగిరంబ వెల్లివొడిచె ననన్. మనుచ. 3. 9.

వెల్లిమెకము వి. (వెల్లి + మెకము) సింహము.

ఉ. వచ్చి యిదేమి చెప్ప కిటు వచ్చితి వప్పుడు కాలు పోతుతోఁ, బొచ్చెపు బొల్లివెల్లి మెకముల్ దమ బెబ్బులిఁ గూడి గూడెముల్, సొచ్చితివంగ తెంచులోక చొప్పున నూర్గురు వోయిరన్న వాఁ, డచ్చెరుపాటు సిగ్గు నొలయన్ వినుచుం దల వ్రేల వైచినన్. కళు. 4. 59.

వెల్లివడు అ. క్రి. (వెల్లి[1] + వడు.) ప్రవాహమగు.

శా. ... కన్నీరు మున్నీరై వెల్లివడంగఁ గాలి కుసిలో నించాపుచున్ గూరిమిన్. వేం. పంచ. 1 255.

వెల్లివాఱు అ. క్రి. (వెల్లి + పాఱు.) ఎడతెగక ప్రవహించు, అతిశయించు.

గీ. పాడి దప్పిరి నృపతులు బలసెఁ గొంచె, మడఁగె చాలిమి మాత్సర్య మతిశయిల్లెఁ, జెల్లె దయ పాతకంబులు వెల్లివాఱె, గ్రమ్మె దుర్వ్యసనంబులు దిమ్మురేఁగె. వరాహ. 7. 31.

క. సముదాత్త మీనసంచారమువఁ దొలంకుచును ముఖ సరస్సున లావణ్యము వెల్లివాఱఁ గ్రేవల, సమరించిన పిల్లకాలఁకుఱంగన వీనుల్. కళా. 7. 128.

వెల్లివిరి విశ. (√వెల్లి[1].) వెల్లడియైనది, ప్రకటితము.

క. జలశైల బిందువయి నా, మెలఁకువ వెల్లివిరియైన మేలగునే నిర్మల చరితుఁ డఖిన కాణుం, డలుగఁడె ప్రాణముల కింత యపరాధమునన్. ఉ హరి. 5. 198. (వీరేశ.పా.)

గీ. వెల్లివిరిగాఁగ భూజను లెల్ల నెఱుఁగ ... దశకు. 6. 82.

క. ముల్లోకంబుల జనములు, రోళ్లన్ రోకండ్లఁ బాడ రోయక మఱియున్, వెల్లివిరి గాఁగఁ దిరిగిన, గళ్లకు నయగారి మెలఁతుకం గొని పోయెన్. వరాహ. 7. 22.

వెల్లివిరియు అ. క్రి. (వెల్లి[1] + విరియు.) 1. ప్రవహించు.

క. ... మదీయ మూర్ధము, వెంటంగా నభ్రగంగ వెల్లివిరియుటన్. హర. 4. 57.

గీ. పిడుగువడ్డ తెఱంగునఁ బుడమిఁ ద్రెళ్ళి, సొమ్మగొని కొంతవడికి లోనుమ్మలికల, వెచ్చనూర్చుచుఁ దెప్పిరి వెల్లివిరియ, వేఁడి కన్నీరు గొనగోళ్లఁ దోఁడుకొనుచు. అచ్చ. రా. యు. 360.

2. ఉప్పొంగు.

గీ. పెరిఁగి పాండవాంబుధి వెల్లి విరిసినపుడు, నిలువ నిమ్మగు దీవిగా నిన్నుఁ దలఁచి... భార. భీష్మ. 1. 53. (ప్రవహించు అని శ. ర.)

వ. ... ఆనంద ప్రవాహంబుల్లంబున వెల్లివిరిసిన కతంబున ... కాశీ. 1. 100.

3. వ్యాపించు.

సీ. చనుకట్టు విపఁ జుట్టును ఘన స్తనకాంతి జల్లించి యురముపై వెల్లివిరియ ... వైజ. 1. 131.

చ. ... అచ్చెరువుగఁ బోయి వెల్లివిరిసెం గపివాహిని లంకచుట్టుమున్. భా. రా. యు. 495.

వ. జగదండ కర్పరంబునఁ గుంటువడి మగుడు వేగం బడరఁ బుడమికి డిగి వలుగడల వెల్లివిరిసి పెల్లగుచుం జాలుకొని యిద్దరులు నేరుపడునుద్దవిడి నేఱుబడి వెడలి ... చం. రా. 3. 25.

4. వెల్లడియగు, ప్రకటితమగు.

ఆ. నీ కడింది లావు నేనెఱుంగనె వాలి, తోఁకఁ జుట్టి కడలిఁ ద్రోయుటయును, జెఱను బెట్టి వేయి చేతుల యొకిమీఁడు, విడుచుటయును జగము వెల్లివిరిసె. అచ్చ. రా. యు. 500.

5. వృద్ధిపొందు, అతిశయించు.

వ. ఇట్టి మాయావులున్న చోట సత్యంబు మూలఁబడి కల్ల వెల్లివిరియుఁ బింగళకుండును మదోత్కటంబు వడువునఁగు మంత్రి మంత్రయంత్రంబుశం దగులు వాఁడుగాఁడె. వేం.పంచ.1.530.

6. చెదరిపోవు.

వ. ... జీవనంబులు విడిచి విమల జ్ఞానవశంబున ముక్తులగు పురుష రత్నంబుల చెన్నున నన్ను వదలి మిన్ను విడిచి వాయువశంబులై. వెల్లి విరిసి చను మేఘంబులును ... భాగ. 10. పూ. 764.

వెల్లివిరిసేయు స. క్రి. (వెల్లివిరి + చేయు.) ప్రకటించు.

క. వనితల పురుషుల యెడఁ బుట్టిన యది వెల్లి విరిసేఁత డిమ్మరి తన మెట్టి నికృష్టుండై నను... భార. శాం. 6. 208.

వ. కంఠగతప్రాణంబు లగుజంతువులకుం గాలకంఠుండు గరుణా వశంవదుండై కర్ణోపకంఠంబుఁ జేరి యుపదేశించు తారక బ్రహ్మ మంత్రరాజంబు మంతనంబున విని యెఱుంగుటం జేసి మధు మదోల్లాసంబున నది వెల్లివిరిసేయుచున్న వియోయన విందిందిరంబులు మంద్ర స్వరంబున ఝుంకారంబుసేయు. కాశీ. 2. 44.

గీ. ప్రౌఢ గోపాంగనలు తమ ప్రాంతవలపు, వెల్లి విరిఁజేసి రిందిరావల్లభునకు...వై.భా. 3. 76.

వెల్లివీఁగు అ. క్రి. (వెల్లి¹ + వీఁగు.) అతిశయించు, మిక్కుటమగు.

ఉ. ఆ సమయంబునన్ మదనుఁ డగ్గలికం గలికాముఖంబులై, భాసిలు తూపులన్ హృదయ పద్మము లక్ష్యము సేసి యేసినన్, గాపిలి కాశికుండు తమకంబునఁ దన్ గనుసన్నచేసి యు, ల్లాసము వెల్లివీఁగ సఖులన్ నిలువన్నియమించి గ్రక్కునన్. కృ. శకుం. 2. 124.

వెల్లిసూపు అ. క్రి. (వెల్లి¹ + చూపు.) ప్రవహించు.

క. హరిగిరి జల మనమున న,త్యురురాగ రసంబు నిండి యుత్కటమై త,త్పురి మీఁద వెల్లిసూపిన, పరుసునఁ గాశ్మీర వారి పొరలఁ గప్పెన్. కు. సం. 9. 255.

వెల్లుల్లి వి. (వెల్ల + ఉల్లి.) తెల్ల ఉల్లిగడ్డ, లశునము.

సీ. పగిలి బీటలువాఱి తగదె త్తెఁ గుబుసంబుతో రంపు వెల్లుల్లి తునుకలట్ల...భీమ. 4. 130.

సీ. ఉటజాంగణమునఁ గావునిచిరి తవుటితో వెల్లుల్లి పొగయిచ్చి వితిహోత్రు.. వి. శకుం 4. 63.

వెల్లువ వి. 1. ప్రవాహము.

క...ఆతఁ డతని యరదము, మునుఁగంగాఁ జేసె బాణముల వెల్లువలన్.

క. ఆ వెల్లువ శరజీవ్యాలఁ, ద్రావి ధనంజయ మహాగ్ని దరికొని కవియం,గా వెగడొందెదు కురుబల, దావము శాంతవుఁ డంబుదము క్రియఁగాచెన్. భార. భీష్మ. 2. 44. 45.

సీ. అమృతంబు వెల్లువయని నిలింపాదులు మును కొని దోసిళ్ళ ముంచిక్రోల ... ఇట్టలంబుగ వెన్నెల నిట్ల నొడిచె. విక్ర. 6. 69.

చ. ఉడుగక తేరు చన్న దెస నూనిన చూడ్కులు గగ్గెలంకులన్, విడువక పాఱు నశ్రువుల వెల్లువ లూఱట లేని యూర్పులున్...గలిగి కుందెదు జానకిఁగాంచి కూరిమిన్. ఉ. రా. 6. 309.

2. వాహిని, సేన.

చ. అలఘుమతిన్ మహా వనచరావళి దెబ్బది రెండు వెల్లువల్, గొలువఁగ నేగి వారినిధిఁ గొండల చేతను గట్టిలంకపై, బలువిడిసేవతో విడిసి బాహుపరాక్రములైన దైత్యులంగల హాములోఁ గులక్షయముగా నొనరించె మహానుభావుఁడై. వి. పు. 5. 325.

ఉ. కొమ్మ మెకంపు వెల్లువలు గొల్వఁగ వేగిరమేఁగుదెంచి నంద్రమ్ము కడన్ దగన్విడిసి రావణు తమ్ముఁడు జేరవచ్చినన్, రమ్మని ... యయా. 3. 28.

3. పరంపర.

క. బడలు వడి యసురబలములు, పొడవడఁగెన్విభుని బాణముల వెల్లువలన్...కవిక 2. 207.

సీ. చెక్కుటద్దములందు జిగి వెల్లువలు చిందు రమణీయమణి కుండలములతోడ...మనుచ. 3. 71.

4. బృందము, మంద.

క. ఉల్లములు గలఁగి మొదవుల, వెల్లువలన్నియును లేచి విచ్చలవిడితో, జెల్లా చెదరై పాఱెను, జెల్లుగనంటే యటంచు బెబ్బులి గాలిన్. భాగ. 9. 36.

5. ఇటిక గోడల యింటిచూరు. (శ. ర., వా.)

వెల్లువగట్టు = వెల్లువపెట్టు అ. క్రి. (వెల్లువ + కట్టు.)

1. ధారారూపముగా స్రవించు.

సీ. కలయ వెల్లువగట్టి జలజల ప్రవహించు శశి
కాంతకాంత నిర్ఝరము జలము ... మనుచ. 5. 88,

ఉ. .... చెక్కులన్, వెల్లువ గట్ట నశ్రువులు వెల్వెలఁ
బోవ మొగంబు .... దశా. 5. 128.

2. మడుఁగు కట్టు.

సీ. నీళ్ళు వెల్లువగట్ట నికటాగ్రహార ధరాసురుల్
నారికేరములు గొట్ట ... శుక. 3. 438.

చ. వికచ సరోజ మధ్యమున వెల్లువగట్టు మరంద
బృందముల్, ప్రకట వినోదకేళి నొక పంకజ
గంధి విదిల్చె .... భాను. 2. 60.

వెల్లువపెట్టు = వెల్లువకట్టు అ. క్రి. ధారారూపముగా
స్రవించు.

చ. కనఁ గలిగె న్విలాసములు కమ్మని చక్కెర
లొల్కు పల్కులున్, వినఁగలిగెన్ సుధారసము
వెల్లువపెట్టెడు మోవియాన నింపున నును జెక్కు
టద్దములు ముద్దుగొనన్ ... దశా. 2. 308.

వెల్లెకి వి. వృక్షవిశేషము, ఒకానొక చెట్టు.

వెల్లెడ్లు వి. బ. (వెల్ల + ఎడ్లు.) తెల్లని యాడుపశు
వులు. (మేకలు, గొఱ్ఱెలు, మొ. ఈ యర్థము
ప్రాచీన శాసనములందే కానవచ్చుచున్నది. చూ.
ఎద్దు.)

చేబ్రోలు. శా...5 ... వెలనాంటి గొంకయ శ్రీ
మూలస్థాన మహాదేవరకు మాఘమాసమున
పున్నమయు సుక్రవారమున సోమగ్రహణ నిమి
త్తమున నఖణ్డవర్తిన్ దివియ యొక్కంటికిం
బెట్టిన వెల్లెడ్ల యెంభదియు ఇనిమిత్తమునన
వీర శ్రీ కుమారస్వామి దేవరకు నఖణ్డవర్తిన్
దివియలు రెంటికిం బెట్టిన వెల్లెడ్లు నూఱును వీరం
జేకొని ... ద శా 9. 109.

1. స్వస్తి శ్రీ శకవర్షంబులు 1073 గ్గు నేంటి
ఉత్తరాయణ సంక్రాన్తి నాండు బోంప్పి
చెఱ్ఱువల ప్రోలినాయకు కొడుకు మల్లినాయకు
ముదిపెలిచేతన్న 2. బోయుణ్డు తమతల్లి దండ్రు
లకు ధర్మువుగా కొట్యదొన త్రిభువన మల్లి
శ్రీ కేశవదేవరకు అఖణ్డదీపమునకు బెట్టిన
వెల్లెడ్లు పంళ్ళుయేను పెద్దనన్నె బోయిని
కొడుకు పిన్నవన్నె వీనింజేకొని ... ద. శా.
6. కొణిదెన. 636-(2.)

వెల్వ వి. సంఖ్యావిశేషము? ఒకానొక లెక్క?

చ. మలయ నగంబు నుండి పలుమాఱును రామునిఁ
జేరుకొంచు వెల్వలు దశసంఖ్య దన్నుఁ గొలు
వంగ రణోచిత ఘోరవాక్యముల్, సలుపుచు
వార్పుటంబుల దిశావలయంబులు దల్లడిల్లఁగాఁ,
జెలఁగుచు వచ్చెనప్పుడు సుషేణుఁడు భాను
సుతుండు మెచ్చఁగన్. సీతావి. 2. 32.

వెల్వడము = వెలువడము వి. సస్యవిశేషము.

సీ. బడఁతి నిన్నంటి వెల్వడము కోర్కి ఫలించెనన
రాజభోగమే యతిశయిల్లు ... రసిక. 1. 48.

వెల్వడు = వెలువడు అ. క్రి. 1 (క) నిర్గమించు,
బయలుపడు, బయటపడు.

సీ... అతిక్రమింప, కుండగఁ బోక యెట్లొడఁ గూడు
నిన్నాగభవన మెప్పాట వెల్వడఁగఁ బోలు.
భార. ఆది. 1. 114.

సీ. వారిపూరంబు వెల్వడి వచ్చి రుద్రుండు యజ్ఞ
కోలాహలం బాలకించి... వరాహ. 7. 88.

చ. ఉవిద తదుక్తికంత చెవి యొగ్గక పోఁ బెనఁగ
న్విభుండు కేల్దవిలిచి చుట్టు నించుక యెడన్
భుజముల్ వలగొల్పి పొమ్మనన్, సువదన
వెల్వడం దిరుగ శ్రోణి భుజస్తన వేణికాభర,
శ్రవణ కపోలముల్ వతిని సారెకు సోఁకుచుఁ
దేల్చె నింపులన్. ప్రభా. 5. 41.

(చ.) బయటకు వచ్చు.

ఉ. విప్రకులుండ వెల్వడుము వేగమ నీవును నీ
నిషాదియున్... భార. ఆది. 2. 63.

చ. అనుపమ దివ్య శస్త్రధరులైన యమర్త్యుల
కాహవంబులో. మొనయక కాలకేయులు సము
ద్రముఁ జొచ్చి దివంబులెల్ల నవ్వనధి నడంగి
యుండి బలవంతులు వెల్వడి రాత్రు లెల్ల
భూజనులకు బాధ సేయుచు భృశం
బుగ నుండిరి క్రూరచిత్తులై. భార. అర. 3.8.

చ. ఇలుకలనైన వెల్వడని యీలువుటాండ్రకుఁ
దాఁపికత్తెవై.... ఆము. 5. 70.

2. బయలుదేఱు, వెడలు.

మ. ...వరవైతాళిక వందిబృంద జయ జీవస్థార
శబ్దంబులున్, వెరవై పేర్చి చెలంగ వెల్వడియె
సంప్రీతి న్నిజావాసమున్. హరి. ఉ. 4. 117.

మ. కలుచం గోళబిలంబు వెల్వడి యదః ఖడ్గాహిపై వచ్చుచో... నైష. 5. 157.

సీ. విడుఁడని వీడు వెల్వడి వచ్చి ఖాండిక్యుఁ డారాజుఁ గనుఁగొని గారవమున... ఆము. 3.60.

3. గాంభీర్యము విడుచు.

క. బలవంతుఁడుఁ బగవాఁడును, ఖలుఁడనఁగాఁ జాలువాఁడుఁ గనటోక్తులఁ దాఁ, గలయఁగ వచ్చిన వెల్వడి, కలవికొనిర యేనిఁ గీడుగాకుండ దిలన్. కేయూర. 3. 7.

వెల్వరించు=వెలువరించు, వెలువఱుచు స. క్రి.

1. వెలువడఁజేయు, బయలుపడఁజేయు.

(ఒక శాసనమునందు శకటరేఫ యుక్తముగా గాన వచ్చుచున్నది.)

ఉ. నిగ్రహ మేది నన్ను ధరణీవరకూపము వెల్వరించు వాఁడు... భార. ఆది. 3. 160.

గీ. ఒక్కఁడడుగెత్తి గొరక వేయుచును డాఁచి, నట్టలిగి తెంకిగసి వీఁకఁ బట్టుటయును, మృగయులందఱుఁ జని వెల్వరించి నిశిత, కాండములఁ జెండి రొక పెద్ద కాఱుపోతు. మనుచ. 4.43.

2. బయలుదేఱఁజేయు.

మ....వేడ్క నన్ను జెలువొందన్ బ్రీతిఁ గైసేసి యంత నిజావాసము వెల్వరించిన నరేంద్రా వచ్చి నేనిచ్చటన్. మార్క. 8. 181.

3. బయటికిఁ బోఁజేయు. వెడల నడఁచు.

పంచచామరము. ఇసీ యిసీ మొగంబు సూడ సిల్లు వెల్వరించినన్, వెసన్విసింగి పోవు సిగ్గు పీసమంత లేదు నీ, దెసం బవల్ ఘటించె దేర త్రిమ్మరీ మఱిట్లు వచ్చి పారె పారె నన్నుఁ గెర్లఁజేయ రాక పొమ్మికన్. విప్ర. 4. 58.

మధ్యాక్కర... గలతాన పతులును రాజు పట్టంబు గట్టిన పతియు నలియం బయ్యాఱల వెల్వరించిన నశ్వమేధంబు ఫలంబు... యుద్ధ. బెజ. శాస.

వెల్వఱ(ఱు)చు=వెలువఱుచు స. క్రి. వెలువడఁజేయు, బయలుపఱుచు.

సీ....ఎన్ని నేర్పులనైనఁ బట్టదీగంటి వెల్వఱచుటకును, గీ. దతవు మల్లాడ మీకింకఁ దగదు... పరమ. 5. 23.

వెల్వుచ్చు=వెలిపుచ్చు స. క్రి. (వెలి+పుచ్చు.) బయలు సేయు.

ఉ. వచ్చి తదీయ మందిరము వర్తనలెల్ల నెఱింగి యక్కటా, సచ్చరితంబు గల్గు పతి చాడ్పున ముద్దఱికంబు చూపుచు, న్నమ్మచ్చిలి రాత్రు లీ బఱభి మూఁడుజగంబులు మ్రింగుచుండె, వెల్వుచ్చక యున్న వా కొడుకు కోదఁ డెఱుంగునె దీని చెయ్దిముల్. కేయూర. 3. 223.

వెల్వెల=వెలవెల.

చూ : వెల్వెలఁబాఱు.

వెల్వెలఁజేయు స. క్రి. (వెల్వెల+చేయు) వెల వెలఁ బోఁజేయు, తెల్లఁబోఁజేయు.

చ. విఱిగినఁజూచి నివ్వెఱఁగు వెల్వెలఁజేయఁగ కుత్థుఁ డేటు నేమఱక యిదేమొకో కులిశ మంత్రము తప్పు గొడంగినాఁడనో ... కకు. 5. 130.

వెల్వెలఁబాఱు అ. క్రి. (వెల్వెల+పాఱు.) 1. వెల వెలఁ బోవు, వివర్ణమగు.

సీ. అని యుల్లసము దోఁప నాదు మాటలకు వెల్వెలఁ బాఱుచును దైత్యవిభు తనూజ, కలఁగి రహస్య భంగ భయంబుచేతఁ బ్రత్యుత్తరం బేమియుఁ దోఁపకునికి, నిట్టటు గ్రుక్కుచున్నట్టిలా గరసి ... ప్రభా. 5. 33.

సీ ప్రాలేయ కిరణ బింబంబు వెల్వెలఁబాఱి యస్తాచలంబుపై నత్తమిల్ల ... కాశీ. 1. 122.

మ.... మోము వెల్వెలఁ బాఱన్ దనుఁగన్న తండ్రి గనిపల్కంబల్కు దొట్రిల్లఁగన్. ఉ రా. 1. 191.

2. తెల్లపడు, వెల్లనగు.

ఉ. ... ముచ్చట నూనెనల్ల చను ముక్కులు వెల్వెలఁబాఱు చెక్కులున్. ఉ. హరి. 4. 9.

మ. ఇనుఁ డస్త్రాద్రికిఁ బోవఁ గొల్లగొని నేఁడే తేర నద్దీప్తినంజన సంబంధజ బాంధవంబున రతి శ్రాంతాంగనా నేత్రకోణ ని కాయంబుల డాఁచి తద్ధవళిమన్ దాఁబూనెనో చొప్పు మార్పవనన్ వెల్వెలఁబాఱె దీపకళికావ్రాతంబు శాతోదరీ మనుచ. 3. 56.

సీ. అమృతంబు దొలఁకున ట్లమరంగ వెల్వెలఁ బాఱు ముఖేందు బింబంబు తోడ ... కళా. 3. 146.

వెల్వెలఁబోవు అ. క్రి. (వెల్వెల+పోవు) 1. వివర్ణమగు.

చ. కుల మపకీర్తిఁ జెంద జనకుండును వెల్వెలఁ బోవ బాంధవా, వలి దలవంప...ఉ.రా. 1. 180.

ఉ. ... చెక్కులన్, వెల్లువ కట్ట వశ్రువులు వెల్వెలఁ బోవ మొగంబు... దశా. 5. 128.

2. తగ్గు, క్షీణించు.

సీ. ... ఖండ విజ్ఞాన శతసత్ర శతుల.

గీ. తెలివి వెల్వెలఁబోవ నిర్మల మవళ్ళ, కోర తృష్ణానలంబు చల్లార నంత, ననితరముగ హృదాకాశమున వెలుంగు, మండితా ఖండ చిచ్చంద్ర మండలంబు. సీతారా. 1. 147.

వెల్వెలన వి. (వెలన + వెలన.) మిక్కిలి తెలుపు, అధిక ధావళ్యము.

చూ: వెల్వెలనగు.

వెల్వెలనగు అ. క్రి. (√వెల్వెలన.) వెలవెలఁబోవు, తెల్లఁబోవు.

క. కావున నీవును వగ వక, భావమ్మున సంతసిల్లి పనుపు కుమారిన్, నావుడు వెల్వెల నగుచున్, దేవేరియు ముద్దుకూఁతు దీనత తోడన్. చంద్రా. 6. 55.

చ. త్రిదశుల కేమి చేటో యని దీనత వెల్వెల నౌ పురింధిరా, సుదతి వివర్ణ భావ మనుచుం గన నయ్యెడు నాదు చూడ్కికిన్...ఉ.రా. 4. 262.

వెల్వెలుకఁబాఱు అ. క్రి. (వెల్వెలుక + పాఱు,) మిక్కిలి వెల్లఁబాఱు, మిక్కిలి తెల్ల వడు.

సీ. విమతుల మోములు వెలవెలఁ బాఱంగ విమలాస్య మోము వెల్వెలుక బాఱె ... భాగ. 10. పూ. 71.

సీ. అలమి నెమ్మది మున్న యతివ లేనవ్వుచేఁ బలె నొడతెల్ల వెల్వెలుకఁబాఱె...యయా. 5. 92.

వెల్వెల్ల విశే. (వెల్ల + వెల్ల.) మిగుల వివర్ణము.

మ. ... కురు భూనాయకు సేన ... న, త్వరతన్ నల్గడఁ బాఱె నవ్విభుఁడు గర్వం బేది వెల్వెల్ల గన్. భార. శల్య. 1. 302.

శా. ... ఈ రాత్రి నీ, వింధ్యారణ్యమునందు వర్తిలి తగన్ వెల్వెల్లగా వేగినన్. భా. రా. బాల 261.

[illegible] వి. (√వెల్వెల్ల.) మిక్కిలి వైవర్ణ్యము.

శా. తాపంబుం బెడఁబాపి దుర్దమ విషాదంబుం దిగం ద్రావి నిర్వ్యాపారత్వముఁ బోవఁద్రోచి వగలుద్వాసించి వెల్వెల్లఁ బా, టే పొంతన్ మెలఁగంగ నీక మదికం దెల్లం దెగం బుచ్చఁగా, నీ పెంపార్య జనంబు మెచ్చుధృతి కున్మేషంబు గావింపవే. నిర్వ. 9. 78.

వెల్పొడుచు అ. క్రి. (వెల్లి+పొడుచు.) పొంగు.

సీ. పదపల్లవంబునఁ బ్రకటిల్లు చద లేఱు కడలెత్తి ధాత్రి వెల్పొడిచి పాఱ ... కాశీ 5. 112.

వెళలు=**వెళ్లు** అ. క్రి. వెడలు.

సీ. దడదడ మన గుండె తాళి బొట్టదర గుబ్బలిపట్టి పడుక యిల్వెళల దయ్యె ... కువల. 2. 115.

వెళుకు వి. (సం. విలాసః.) విలాసము.

సీ. చిత్తిరము కులుకు బెడఁగు వెళుకు గునుపు.... హాయ లనఁగ విలాస మొప్పుచుండు. అం. భా. 1. 139.

వెళువు=**వెలుపు** వి. వెడలుపు.

సీ వెడఁద వెన్నుదుటిపై వెడురాకు వెళుపుతోదిద్ది తీర్చిన పట్టె తిరుమణియును ... వై జ. 2. 136.

సీ. అల జేష్ఠ కిరవగు వెళుపు మొగంబును బోడ కంత తలకాయ కుడితిగూనఁ, బోలెడు బొజ్జయు ... చంద. వి. 1. 90.

వెళ్లఁగొట్టు స. క్రి. (వెళ్ళన్+కొట్టు.) పోవునట్లు చేయు, విడిపించు.

గీ. పరధరాధిపు భార్యకుఁ బట్టినట్టి, భూతముల వెళ్ళఁగొట్ట భూభుజుఁడు మెచ్చి, దన పరిష్కార వస్త్రము లిదనకొసంగి, యంపకము సేయఁ దనయింటి కరుగుదెంచి. హంస. 3. 104.

వెళ్ళఁగ్రక్కు స. క్రి. (వెళ్ళన్+క్రక్కు.) వెడలఁ గ్రక్కు, బయటికిఁ బ్రసరింపఁజేయు.

సీ. సుడిగాడ్పు శేరి నల్పుట్టుఁ జట్టలు వెట్టెఁ గడిఁది మంటలు వెళ్ళఁగ్రక్కె నక్క ... ఉ. రా. 6. 235.

వెళ్లఁజల్లు స. క్రి. (వెళ్లన్+చల్లు.) పాఱఁజల్లు.

మ. ... మణిప్రాప్తిక, న్ని నముద్రంబులు వెళ్ళఁ జల్లఁ దలచున్ మేఘానురూపంబుగన్. దశా. 3. 172.

వెళ్లఁదన్ను స. క్రి. (వెళ్ళన్+తన్ను.) వెళ్లఁగొట్టు, తఱిమివేయు.

గీ. ... వెడలించె రొప్పె, వీచెఁ దటి మెను దోలెను వెళ్ళఁదన్నె, నవఁగ నుచ్చాటనముఁ జేసె ననఁ దగుభవ. ఆం. భా. 3. 119.

వెళ్ళఁబడు అ. క్రి. (వెళ్లన్+పడు.) 1. (కష్టము నుండి) బయటపడు.

క. బడలితి నెంతయు నేనుం, బడుచులు నేఁడెల్ల వెళ్ళఁ బడుదుము దానిం, బొడగంటి వేని నీకుం, గడుపుణ్యము చూపుమనినఁ గరుణాపరతన్. వరాహ. 12. 35.

2. (పశ్వాదులు,) ప్రసవించు.

(వ్యవ.) నిన్నరాత్రి మా బఱ్ఱె వెళ్ళఁబడినది.

వెళ్ళఁబెట్టు స. క్రి. (వెళ్ళన్+పెట్టు.) పైకి ప్రసరింపఁ జేయు.

సీ. వెళ్ళఁబెట్టునో పూర్ణ విధుకాంతి మొగమున దిగఁబాఱునో పైఁడి తెలివి మేన....నిరం.4.91.

వెళ్లఁబొడుచు స. క్రి. (వెళ్లన్+పొడుచు.) ఈవల నుండి యావలకు దూసిపోవునట్లు పొడుచు.

గీ. ఒకఁడు కుంతానఁ బగవాని యురము గ్రుమ్మ, వెంటనే యాతఁ డీఁటెచే వెళ్ళఁబొడువ, వెలసె నిద్దఱు నిల్చిన నిలువు కదన, కాళికై కావడించిన కాను కనఁగ. కువల. 2: 176.

వెళ్ళనాడు అ. క్రి. (వెళ్ళన్+ఆడు) స్పష్టముగాఁ జెప్పు.

చూ: వెళ్ళనాడించు.

వెళ్ళనాడించు స. క్రి. (√ వెళ్ళనాడు.) స్పష్టముగాఁ బలికించు.

వ. తాను మాట పట్టు పుచ్చుకొని తన కార్య రహస్యంబుఁ దెలుపుటయుం దెలిపి యేను మీదాన నగుట మీచేత వెళ్ళనాడించుకొని మీ కుపకారం బెక్కించి విడుచుటకు వచ్చినదని చెప్పి ... ప్రభా. 4. 31.

వెళ్ళించు స. క్రి. (√వెళ్ళు.) 1. వెడలఁజేయు, వెడలఁగ్రక్కు.

మ. ఇనుఁ డజ్ఞానమునన్ భుజించిన జుగుప్సంబైన యన్నంబు స,య్యాన వెళ్ళించి పవిత్రుఁడైన గతి ... భాగ. 4. 92.

2. పోఁజేయు, తీర్చుకొను.

ద్వి ఇల్లు సేరిన మీఁద నీ పగ యెల్ల, వెళ్ళింప కున్నవే విప్రుండ నటవె ... ద్వి. హరిశ్చ ఉ. 990. పం.

వెళ్ళు=వెడలు, వెలలు అ. క్రి. 1. బయలువెడలు.

శా. లావణ్యాంబులు నాభికూపమున వెళ్లందోడ ముద్భుజవ, ద్భావ క్షేత్రమునందు వంచు ఘట యంత్రంబో యనంగా జప,వ్యావృత్త స్పటికాక్షదామకము హస్తాబ్జంబునం దాల్చు వా,ణీ వామేక్షణ నారసింహునికి సంధించున్ వచో వైఖరుల్. వరాహ. 1. 6.

ద్వి. తివిరి పుట్టలువెళ్లి తిరిగె సర్పములు ... ద్వి. హరిశ్చ. 1846.

ఉ ...జల్లిదపున్ వరాహములు భద్రగజంబులమీఁద నాదికోఁ, జెల్లుగ నెక్కువాని కొన వెండ్రుక యొక్కటి రెమ్మ తీసినన్, జల్లున వెళ్ళుఁబో చమురు చిమ్మన గ్రోవిని జిమ్ము కైవడిన్. సారంగ 1. 71.

2. బయలుదేరు.

చ. సమధిక బాహు శౌర్యజిత చండవిరోధులు వెళ్లి రున్నత,క్షమ ... భాగ. 10. ఉ. 844.

శా. కల్లెంబుల్ సవరింప కళ్వముల నెక్కంబూను రాహుత్తులున్. బల్లెంబుల్ గొని యర్ధభోజనము లజ్జన్ లేచు యోధాగ్రణుల్, కల్లన్ బల్కుచు నొంటిఁ బంచలనగళ్ళన్ వెళ్లు భూవల్లభుల్, బల్లింపం దలపోయు కూటమి దొరల్ జవ్వాడి చవ్వాడికిన్. రా. వి. 50. 4.

మ. ...కుయివెంటన్ వెళ్లు కూన్యోరు కూ,వ వితానంబన ... అము. 2. 48.

3. పోవు.

మ. ఘనతాపంబు హరింప నోప మనుచుం గానీ క్రియా ద్వేష మేఁ,చినఁ గానీ హృదయేశుఁ జన్నులపయిం జిత్రింపఁగా నీతమున్, వనజాక్షుల్ నిరసింపఁగాఁ జనుట హైన్యంబించు మున్మున్న వె,ళ్లిన రీతిం బడుఁ బ్రేలి మౌక్తిక మణుల్ మెట్టించి దూరంబునన్. వరాహ. 4. 35.

చ. ఉరమున నేగుఁ గుండలి పయోధర ధారల
నాను నెప్పుడున్, గిరులు కరుల్ రజో విహ్వృ
తికిం జను వెళ్లఁడు వేల కూర్మ శేఖరుఁ డిది
మేల చాల జనకల్పిత సౌఖ్య మటంచు ధారుణీ,
తరుణి సిరంగరాయ వసుధావరుఁ జేరెఁగుమార
మన్మథున్. వసు. 1. 72.

ఉ. విన్నన నేఁగు తామరల విందుకి లాతవు నీడ
లెప్పుడున్, వెన్నెల రాచఱాలఁ గని వెళ్లక నీళ్ల
మునింగి యున్న వీ, మన్ను లటంచుఁ జెంచెతలు
మాటికి నమ్ముల నేసి నాటమిన్, మిన్నక సిగ్గు
నవ్ గదలి మెల్లనఁబోవుదు రిండ్ల పట్లకున్.
యయా. 2. 39.

4. కడచు, అతిక్రమించు.

ఉ. ఇంక శరీరవాయువు ఫనేశ్వరుఁ డైన విధంబు
చెప్పెదం, బంకరుహ ప్రసూతికిఁ బ్రపంచ విని
ర్మితి వేళ వెళ్లనా,తంక విధాయి తీవ్ర సికతల్
వెదచల్లుచు నూర్పుగాడ్పు కూ,లంకష సప్త
సాగర జలంబులు తువ్వరఁగాఁగ రువ్వఁగన్,
వరాహ. 7. 7.

సీ. పురుడు వెళ్లక మున్న పూతన విషదిగ్ధ కుచ
దుగ్ధముల నెల్లఁ గ్రోలి చంపె ... చిత్ర. భా.
5. 172.

5. పుట్టు, మొలచు.

క. మానిని యెఱుఁగవు గాకీ,ఱ్మనాయకు వ్రతము
మాన్పఁగా నీతరమా, పనుఁగకు కొమ్ము వెళ్లిన,
నే బాఁటను మగుడఁ ద్రోయ నెవ్వండోపున్.
రుక్మాం. 5. 123.

6. పైకి వచ్చు.

చ. మొలక లోకింత గానఁబడి మోసులు మెల్లన
వెళ్లి పోగలై, నెలకొని వ్రేళ్లు గోళ్ళను జనించి
చో కారములై మిటారి కెం,దలి రుకు బొమ్మ
కట్టి ... సారంగ. 3. 257.

చ.... ఆ యనృతోదరి రాజుచేత నుం,డిన బెడి
దంపుఁ జాయల పిడెం బొరవెళ్ల జరీన దూసి
గొ,బ్బున మెడమీఁదఁ బెట్టుకొన... సారంగ.
2. 233.

వెవ్వెఱలాడు అ. క్రి. వెవె యని యధిక్షేపించు.

ద్వి. కన్ను లార్పుచుఁ జెవుల్ గత్తరించుచును.
వెవ్వెఱలాడుచు వెక్కిరించుచును... పండితా.
పర్వ. 371. పా.

వెస వి. (సం. వాజః) వేగము.

వ. మనము వెసగల కాలరుల వేగంబ పుచ్చి. భార.
ఉద్యో. 1. 37.

ఉ. వాయుజుమై వెసన్ బెకలి, వాయుగతింజని
కూలెసాలముల్. సమీర. 2. 58.

చ. ... ఎ, క్కుడు వెస రాహు మస్తకము గొన్న
సుదర్శన దేవుఁ గొల్చెదన్. ఆము. 1. 9.

క్రి. విశ. క్రమ. శీఘ్రముగా, వేగముగా.

శా. వేమాఱు న్మలయానిలుం డడరి యా వీటం
బ్రసూనాన్వితా, రామంబుల్ వెసముట్టి
యందలి యలివ్రాతంబుఁ బోఁజోపి ... విక్ర.
1. 86.

ఉ. ఆ దనుజాపహర్తయు భుజార్గళముల్ వెసఁ
జాచి యంచితా, మోద వికాసవన్నయన
ముగ్ధ సరోరుహ పంక్తిఁ బూజల, త్యాదర లీలఁ
జేయునమరాధిపుఁ గౌగిటఁ జేర్చె ... పారి.
3. 6.

మ. పవనాశ్వంబు హరింపఁగా ముని జటా పాళిం
జగత్ప్రాణ మూ,ర్తి వరోధించి తదశ్వముం
గొనియె నీరే ప్రొద్దు దాని న్మెడన్, దవులం
గట్టి ఖవీధి త్రిప్పి వడి నాతం డబ్ధిఁ ద్రోయింప
వీ,ని వెసన్ వచ్చెనొ కాక రాకెటుల దీంద్రించు
న్మృగాంకంబునన్. చంద్రా. 5. 87.

వెసనము వి. (సం. వ్యసనం). వ్యసనము, కామక్రోధా
దుల వలన కలుగు దోషము.

క. తన కంటికిఁ బ్రియమయ్యెడు, ఘను నొక్కని
వెంటనంటి కౌతుక మొప్పన్, మనసంటి కౌఁగి
లింపక, చన దింటికి దాని బల్వెసన మేమందున్.
హంస. 1. 218.

గీ. కంతు మాయల నుమ్మెత్త కాయఁ దినిన, వెఱ్ఱి
తెఱఁగున వెసనంపు వెఱపువొడమి, చికిలి నెల
వన్నె కాండ్రకు నివము లెత్త, వెసనిచరియించు
వీఁట నా హేమరేఖ. హంస. 1. 220.

వెసల వి. వంటపాత్రము, పాత్రము.

క. వడ్డింపఁగ నెంగిలి దోడిఁ, బడ్డ వెసల వంటకంబు
పాయ నిడఁ దగున్, వడ్డించు నతని సోఁకిన,
వడ్డింపక డించి వార్చి వడ్డింపఁ దగున్. విజ్ఞా.
1. 78.

క. వెస లలనామణి బంగరు, వెస లల దోఁతరలు డించి వినయము మదికిం, బొసఁగఁగఁ గంకణ రవములు, బొసఁగఁగ నారసి రసాన్నములు వడ్డింపన్. 2. 152.

సీ, ... పాటించి యా గడపకు వెలపట, బొదికిల్లఁ దవుడు నిప్పును బ్రత్తిగింజలు నిడి యడ్డముగఁ జిట్టు బడిసి వైచి, వేపరెమ్మల పీఁల్లు వెసల లోపల నుంచి గావులు పురిటింటఁ గట్టి చేసి. ద్వా 3. 45.

సీ. వెసలలో మూనాళ్ల వెన్నలుండఁగ నాఁడు కాఁచి డించిన నెయ్యిఁ గరఁగఁ బెట్టు...శుక. 561.

సీ. ఏమిరా తాఁజెడ్డకోమటి వెనకయ్య చేతికి వెసల యిచ్చిన విధమున, మమ్ము మీ మతముఁ గైకొమ్మని చెప్పెదు ప్రాణికి మీ మతం బర్హ మగునె, స్వర్గవైభవము విసర్జించి యెవ్వఁడు జన దూష్యమైన పైశాచ వృత్తి, నీవలెఁ దాల్చురా నిర్భాగ్య...ప్రబోధ. 8.29.

సా: తాఁజెడ్డ కోమటి వెనకయ్య చేతికి వెసల యిచ్చు=తాను చెడి యితరునిఁ గూడఁ జెఱచుట.

వే

వే1 న. వేయి, సహస్రము; అనేకము, పెక్కు.

సీ. విష్ణు నామంబులు వేయును నిత్యంబు వినినఁ బఠించిన మనుజుఁ డిహము, నందు ... భార. అను. 5. 326.

క. వేసేతుల నిడుపగు బాణాసనము గుణస్వనోగ్ర మగునట్లుగ నుల్లాసమునఁ ద్రిప్పుచును ... హరి. పూ. 4. 86.

(బాణాసురుఁ డీశ్వరునితో.) శా. దేవా కయ్యము తోడి వేడుక మదిం దట్టాడు మర్త్యుండు వే, త్రోవం జేతుల తీఁట పుతునని కోరున్ దానవుం డైన నా,కివే చేతులు చేసితీ కనిమి తిం కెట్లోర్తు(న్) ... ఉ. హరి. 5. 21.

క....పతిస్నేహము కామినులకు బలవం,తము పెలనెయ్యములు వేయుఁ దత్సదృశములే. భార. ఆది. 6. 190.

క. కలిగె నొక జాంబవతి వెన్నెలవడఁ బడెదేల వలపు నీతలవేగెన్, బులియకు వే సవతులుగల, పొలఁతులచే పాటువడక పోరాదనినన్. ఉ.హరి. 3. 115.

శా. ... ఈ కంథచే, వేలకుల్ కనకంబురాలు విద్రుపన్ విశ్వంభరా ధీశ్వరా. విక్ర. 2. 7.

(దీని యామ్రేడితరూపము ('వేవేలు'.)

క. ఏవేళఁ జూచి నందన, శ్రీవాకిటఁ బగటివేళ శివయోగివరుల్, వేవేల సంఖ్యలుండెదరు ... హర. 2. 38.

వేవెలుంగులదొర. వి (వేయి+వెలుంగులు+దొర.) సహస్ర కిరణుఁడు, సూర్యుఁడు.

సీ....తే.... వేవెలుంగులదొర జోడు రేవెలుంగు. ఆము. 1. 19.

వే2 క్రి. విశే. (సం. వేగః.) 1. వేగముగ, త్వరగా.

ఉ. వెండియు నేఁడు బాణములు వే తొడిధర్మజు నొవ్వనేయ ... భార. భీష్మ. 3. 40.

ఉ. టరొపక యింత లేని వికచోత్పల లోచన చిత్త వీథిఁ జల్లారపఁగ నీల నీరద శుభాంగుఁడు వే సనుదెంచె ... పారి. 1. 112.

చ. చతురతఁ జెపిప యప్పుర మొసంగఁగ వేచని యాడి రమ్మనన్. ఉ. రా. 2. 224.

2. శీఘ్రముగా, వెంటనే.

క. ప్రముచ్చుల మూఢత్వమునం, బచ్చి నరకవాసమునకుఁ జనిన తనయు నేఁ,దెచ్చెద మగుడఁగ వే నీ, కిచ్చెద వగపుడుగు మింక నేనియు నధిపా. భార. ద్రోణ. 2. 219.

క. ... ఈ యర్భకుపై, వే పడిన ఖలులు దహనుని, వైపున శలభములు పగిదిఁ బడిరి ధరిత్రిన్. భాగ. 10. పూ. 462.

మ. ... పెలుచున్ గంటు పుటుక్కునం దునిసి వే పృథ్విం బడెం జాలె ... ఆము. 4. 3.

మ. ధర కెంధూళులు కృష్ణరాయల చమూధాటి గతిన్ వింధ్య గహ్వరముల్ దూఱఁగఁ జూచి తారచటఁ గాపై యుండుటం జాల నచ్చెరువై యెల్లని వింత చీకటులు వచ్చెంజూడరే యంచు వే,నొరిదిం జూతురు వీర రుద్రగజరాట్చుద్ధాంత ముగ్ధాంగనల్. మను. 1. 39.

వేంకటము సం. వి. అ. పుం. పర్వత విశేషము, ఒకా నొక పర్వతము, తిరుమల.

వేంకటాచలము సం. వి. అ. పుం. తిరుపతి కొండ.

క. శ్రీ నయన కువల యుగళా, నూనజ్యోత్స్నా యితస్మితోజ్జ్వల ముఖుడై, త్యానీత సురశ్రీపు వ, రా నయనక్రమణ వేంకటాచల రమణా. అము. 2. 1.

వేంకటేశుఁడు సం. వి. అ. పుం. 1 తిరుమలకుఁ బ్రభు వగు విష్ణుని యర్చావతారము, వేంకటరమణ మూర్తి.

సీ. ... గీ. ఇల్లు విడనాడి శ్రీ వేంకటేశుఁడుండు, పర్వతశ్రేష్ఠమున కధో భాగమునను, దనరు చుండెడు కపిల తీర్థంబుచెంతఁ, జేరి స్నానంబు చేసి త త్తరమునను. వేం. మా. 1. 169.

2. వేదాంత దేశికుఁడను విశిష్టాద్వైత మతప్రవక్త కుని మఱియొక పేరు.

వ. .... మఱియు హయవదన పదారాధకుండై వేంకటేశుం డను నింకొక్క మనిషి ... అము. 6. 66.

వేంకి = వేఁకి వి. జ్వరము.

ద్వి. చిచ్చుకు వేంకియు సీతుకుఁ జలియు, వచ్చిన మాన్పంగ వచ్చునే యనఘ ... నవ. 4 133. పా. 20. పం.

వేంచేపు వి. (దేవతలు, ప్రభువులు మొ. వారి) ప్రవే శము.

సీ. హరికి భూమికి నీళ కధికన్యలకు నూతనాంబరా భరణంబు లర్పణములు, చేసి శృంగారముల్ చేసి హాటకరత్న దీధితు లొప్పిన తిరుచయందు, వేంచేపు చేయించి వివిధ మంగళవాద్యములు ఘనభోంతరఁబు నెసంగ... వేం. మా.2.112.

మ. ... దరాం చన్మురజానకాథి రవముల్ చెన్నొందఁదిర్వీథులన్. క. వేంచేపుచేసి వేశ్యా, పంచానన మధ్య లాడ బ్రాహ్మణవర్గం, బంచిత వేదధ్వనితోఁ, జంచద్గతి నడువనిల్పి జనపతి యంతన్. భార్గవ పురాణ. 5. 232.

వేంచేయు = విజయంచేయు అ. క్రి. 1. (దేవతలు, ప్రభువులు మొ. వారు) వచ్చు.

సీ. వింధ్య వాసినిగల వేంచేసి సీపుత్త్రి నేను సింహా కృతి నెక్కఁ దేని, గొనిపోయి చాఁచితి...ననియె. దశకు. 12. 25.

గీ. ఆకసంబున వేంచేయు హరికి సిద్ధ,సాధ్య చారణ గంధర్వ సంయమీంద్ర, వివిధ సంస్తుతుల్ చెవుల పండువులు చేసె, జయజయా రావములతోడ సకల దిశల. ఉ. హరి. 6. 17.

క. వేంచేయుము నాయింటికిఁ, బంచ శరాకార యనుచు ... భాగ. 10. పూ. 1278.

2. (దేవతలు, ప్రభువులు మొ. వారు) వెళ్ళు, పోవు.

మ. నలునిం బంచి నగంబులం బరపుగా నా మీఁదఁ గట్టించ వే, వెలయన్ సేతువు లంక కా తెరువు వన్ వేంచేయవే ... రామా. 7. 020.

గీ. శివుఁడు మంథానగిరి తుంగ శృంగవీథిఁ, జెలువు మీఱంగ స్వారి వేంచేయు నపుడు ... ఉ. రా. 1. 260.

క. జననాయకుఁ డంతట నతి, వినయతఁ దిరు మాళిగలకు వేంచేసెద రో, యని కేల్మోగుచుచు వైష్ణవ, జనులన్ వీడ్కొలిపి చనియె జలకంబు లకున్. పరమ. 3. 51.

3. (దేవతలు, ప్రభువులు మొ॥ వారు) కూర్చుండు.

గీ. ఉరగ రిపు వాహనమున నొక్కొక్క వేళ, వేడ్క వేంచేసి మెఱయుఁ దిర్వీథులందు, ... విట్ఠలయ్య. పాండు. 4. 134.

4. (దేవతలు, ప్రభువులు మొ॥వారు) వసించు.

సీ. పీఠంబుపైఁ దీర్థ పెరుమాళ్లు వేంచేసి యున్న వా రపచార మోసఁగల్లు ... విప్ర. 3. 77.

వ. ఔద్దాలక ఋష్యాశ్రమంబున వేంచేసి యున్న వాఁడు. శేష. 4. ఆ (శ. ర.)

వేంౘ్రపడు అ. క్రి. (వేంౘ్రము + పడు.) కోపించు.

సీ. తల్లికిఁ గలదైన దయలేదు నా మీదఁ దండ్రి యెప్పుడు చూచి వేంౘ్రపడును ... హంస. 3. 150.

వేంౘ్రము వి. వేఁడిమి.

క. జడనుం దాపము నిద్రయు, నిడువేంౘ్రము తోడ నెగయు నిట్టూర్పులు సం,దడిగొని పడి గొని మదిలోఁ, జిడి ముడిపడి కన్నుఁ గవయుఁ జిడిముడి వడగాన్. ఉ. హరి. 6. 78.

క. ...ఎటువలె, వే వచ్చితి రిటకు నెండ వేంౘ్రము చూపన్. మత. 2. 23.

విశే. 1. అత్యుష్ణము, మిక్కిలి వేఁడిమియైనది.
ద్వి. తండ్రి వాక్యములకై దారుణ శిఖల, వేంద్ర
మౌ నగ్నిలో విపధి లోనైనఁ, బడియెద విష
మైన భక్షించువాఁడ ... రం. రా. అయో.
96. పు. 23. పం.
సీ. తిలకింప ద్వాదశార్కుల కన్న వేంద్రమై జల
జారి పండు వెన్నెలలు గాయ... దశా. 3. 44.
2. తీక్ష్ణము, వాఁడియైనది.
క. ఉంద్రా యధాధమనీ, తండ్రింగని తాఁకుకొంటిఁ
దగఁగాకున్నన్. వేంద్రం బగు కత్తి నిఁకన్,
జీంద్రంబునఁ బట్టి నిన్ను ఛేదింతు సుమీ.
అహల్యా. 1. 97.
3. పరుషము.
క. వేంద్రముగఁ దిట్టుటయు జవ,రాంద్రెవ్వరు
మున్నెఱుఁగని యంగద యొదవన్, గుంద్రాతి
రూపుఁ గైకొని, తండ్రీ పెక్కేఁడు లిందుఁ
దరలక యుంటిన్. అచ్చ. రా. బాల. 148.
4. శౌర్యవంతము.
శా. వాంద్రుడున్ వీంద్రుడును రాజులే యనుచు గర్వ
ప్రౌఢితో యాదవుల్, వేంద్రంబైన బలంబుతో
మధురకున్ వేవచ్చి ... భాగ. 10. పూ.1522.

వేంపమ్రాను వి. (వేము+మ్రాను.) ఒకానొక చెట్టు,
నింబము.

వేఁకటి=వ్రేఁకటి వి. గర్భము, చూలు.
మ. ... కాంత యొ,క్కట సంత్రాసమునొందుఁ
జన్నుఁగవ యాకంపింపఁగా నిండు వేఁ,కటి
భారంబునఁ జేసి ... కాశీ. 4. 213.
సీ. గొంతి మూఁడవపట్టి కోడలి నిండు వేఁకటిఁ
గాచినట్టి చేకత్తివాఁడు ... రా. వి. 2. 71.
క. ... వేఁకటి యగు లంజపడుపు విడువని
బ్రతుకుం, బ్రాఁకొన్న నూతి యుదకము,
మేఁకల పాడియును రోఁత మేదిని సుమతీ. సు.
శ. 10.

వేఁకరము వి. ఉపద్రవము. (శ. ర.)

వేఁకరి=ఏఁకరి వి. (వ్రేఁకము+అరి.) కిరాతులలో
నొక తెగకుఁ జెందినవాఁడు.
గీ. .... కోయచెంచు, పరికి యేనాది యేఁకరి పట్ర
యెఱుకు, వేఁకరి యెసకరి యనఁదగ్భేదము
లుగఁ, బొల్చును ... ఆం. భా. 2. 289.

వేఁకి (క. బేగె. త. వెక్కై.) వి. 1. జ్వరము.
క. బలదేవు మేను సోఁకిన, వెలిమిడిచే వేఁకి సఱచి
విటతాటముగా, నిలుగుటతో మూలుగుటతో,
నలమటతో నావులింత లంతంతకుఁగాన్. ఉ.
హరి. 6. 77.
గీ. ... వేఁకి దలచూపె దాహ మావిర్భవించె.
కాశీ. 3. 121.
సీ. ... విస్మృతియును నంధతయు వేఁకియు వవంగ,
నట్లు ప్రమాదజలైన యూరుజలకు రయమునఁ
దగుఁ బ్రతిక్రియ లొనర్చ. మార్క. 3. 327.
2. వేఁడిమి.
తే. రుచిర శశికాంత రచిత సరోవరంబు, నెలఁత
సొచ్చిన మెయి వేఁకి నీరులెల్ల, నింక వదనేందు
రుచి శిలలెల్లఁ గరఁగి, నిండెఁ దోడ్తోనఁ గొల
నతమందు వినుప. కు. సం. 5. 596.
క. మలయానిలునకుఁ గదళీ, దళముల వీచిరొక
వేఁకి దనుకఁగ నా మై, నలమెదు మలయజ
కర్దమ, మలఁదిరొకో యుడుకులేవ నమృ
తాంశుపయిన్. కు. సం. 5. 640.
3. అగ్ని.
క. చక్కని ప్రకోష్ఠ పీడన, మిక్కలి కమ వేఁకి
నుఱికె మినుమినుకు మవన్ ... హర. 8. 74.

వేఁగఁబడు అ. క్రి. (వేఁగన్+పడు – స్వార్థము న.)
వేఁగు, పరితాపము నొందు.
గీ. నమ్మఁ దగదు మొదల నమ్మి తారాత్మ కార్య
మున కొరులఁ బనిచి యందు వార, లరయ
సేసి రేని యడియాల మెఱుఁగక, వేఁగఁబడుట
యెల్ల వెఱ్ఱితనము. కేయూర. 3. 184.

వేఁగారు అ. క్రి. (వేఁగు+ఆరు.) భారమగు. బరు
వగు.
ద్వి. వేఁగారు గుబ్బల వ్రేఁకంబుతోడ, లేఁగౌను
దీవియ లివలివ లాడ ... ద్వి. పరమ. 2. 56.
పా. 11. పం.

వేఁగి¹ వి. (సం. వ్యాఘ్రః.) 1. పులి.
సీ. ... వేఁగి నావ్యాళి మెసఁగు. ఆం. భా. 2.82.
2.=వేఁగి దేశవిశేషము, ఆంధ్రదేశములో నంత
ర్భాగము.
సీ. అటసాగి జమ్మిలోయఁ బడి వేఁగి దహించె ...
ఆము. 1. 36.

వేఁగి^{2} = వేఁగిస వి. పీతసాలము, ఒకజాతి మద్దిచెట్టు. (వృ. వి.)

సీ. .... వేఁగి వేఁగిస యవ వెలయుఁ బీత,సాలాఖ్యగా ... ఆం. భా. 2. 47.

ఆ. ... వేఁగి వేము మొదలుగాఁ గల వ్రాఁకులఁ, గావనగఁచు నొక్క కానవెలయు. వేం. పంచ. 4. 5&2.

సీ. ... దేవ,దారు గుమ్ముడుమోవి తపసియుఁ గుమ్మర పొల్క గుగ్గిలమెట్టి పొల్క వేఁగి. హంస. 4. 11.

వేఁగినాఁడు వి. (వేఁగి^{1} + నాఁడు) వేఁగిదేశము.

క. వెలనాఁడు వేఁగినాఁడును, బులుఁగుల నాఁడ్వాకనాఁడు పొత్తపినాఁడున్, గల మురికినాఁడు రేనాఁ,డలయక గనుఁగొంటి నచటి యబలలఁ గంటిన్. హంస. 1. 58.

వేఁగిస = వేఁగి^{2} వి. పీతసాలము, ఒకానొక చెట్టు. (వృ. వి.)

వ. ఇప్పకప్పుర మద్ది గద్దగోరు గోరంట వెలమయులిమిరి మూఁగ వేఁగిస మొదలుగఁ బెక్కు తెఱంగుల వ్రాఁకులు...పి. శకుం 2. 14.

వేఁగు = వ్రేఁగు అ. క్రి. 1. (కాయధాన్యము మొ॥) తప్తమగు, భర్జితమగు.

(వ్యవ.) కందులు సరిగా వేఁగక పప్పు బాగుగా లేదు.

2. తపించు, తాపము నొందు.

సీ. తొల్లి దాక్షాయణితోఁ బాసి శంభుండు విరహసంతాపాగ్ని వేఁగుచుండె...కాశీ. 4. 248.

3. పరితపించు, దుఃఖపడు.

ఉ.....విశాల నరేశ్వరుండు పు,త్రోద్భవ కౌతుకానుభవ మొక్కటి లేమికి వేఁగి వాక్యసం,పద్భుజగేంద్ర సన్నిభుల బ్రాహ్మణులం బిలిపించి వారితోన్. వరాహ. 2. 80.

సీ....అనయముఁ బ్రతి,

ఆ. వె. కోటిలేనినాడు కొమరుత కిప్పాటు, వలనె నకట యిది యవార్య మనుచు, వేఁగె వాని చావు వినియంత జిష్ణుండు, ఖండితారి పంక్తికంధరుండు. రాఘవ. 4. 143.

ద్వి. రాముని సతి దశరథరాజు కోడ,లిముమ్మగ జనక మహీపాలుపుత్రి, వివిధ సంకటముల వేఁగుచున్నదియు...రం. రా. అయో. 139. పా. 11. పం.

4. కాలము గడపు.

చ...బానలను గ్రమ్మనఁ గూలఁగఁ ద్రోచెనుట్టులు, న్వైన నులుమాడె నేమిగతి వేఁగుదు నెక్కడఁ జొత్తుఁ జెప్పుమా. హరి. పూ. 5. 214.

5. కాలు, దగ్ధమగు.

ఉ. ఏల మృగాక్షి నాకులుకు లేఁటికి నమ్మవు కూలి కొండరా, చూలి వివాహమైన యెడశోభన మంగళ వృత్తి నున్నచో, వేలుపు లెల్ల వంగజుఁడు వేఁగుటఁ జెప్పినఁ గామునిచ్చునా. నీలగకాంకుఁ డీవిధము నిక్కమటంచు సభంబు మ్రోయఁగన్. వీర. 2. 155.

6. చచ్చు, నశించు.

ఆ. దారుణాత్మకుండు తారక దైత్యుండు వేఁగు వనుచుఁ జెప్పి వీడుకొలిపె...వీర. 2. 70.

7. క్షీణించు.

సీ. మానుషంబులు గ్రాఁగి మత్సరంబులు వేఁగి వెచ్చువారును మూఁక విచ్చువారు.. వరాహ. 3. 47.

వి. భారము, బరువు.

చ. గొరగొర లాడుచుం బుడమి గ్రుచ్చుచు బల్వెరతోడ నొరగాఁ, బిఁదిక్కిఁ జూచుచుం గడుపు వేఁగున వంకర గాఁగఁ బోవుచున్ ... చెన్న. 2. 20.

వేఁచిపోఁత వి. (√ వేఁచిపోయు.) వేఁగించుట, తపింపఁజేయుట.

క. వారలకు వగ్రగణ్యం, దైరవి సంవర్త సమయ హవ్యవహ శిఖా,దారుణ కరముల భువనము, లిరేడును వేఁచిపోఁత నెటిఁగి సభయులై. వరాహ. 6. 103.

వేఁచిపోయు స. క్రి. (వేఁచు + పోయు) వేఁగఁజేయు, తపింపఁజేయు.

చూ : వేఁచిపోఁత.

వేఁచే స. క్రి. (√ వేఁగు.) 1. వేఁగఁజేయు, భర్జించు.

గీ. బిట్టుగాలిన పెనములఁ బెట్టివేఁప, మిట్టిపడి యుట్టెమూర్ఛిల్లునట్టివాఁ...ఉ. రా. 3. 328.

సీ. ఒనర వేఁపఁగ నెందు సెనఁగ లెత్తఁగఁబోవు నూరకేఁ బొమ్మన్న నులుకుఁ జెందు ... శుక. 2. 208.

2. తపింపఁ జేయు.

ఉ. పూఁత పసిండి వంటి వలపుం బచరించు కులంబు నీతికిన్, లేఁతగదమ్మ యిత్తెఱఁగు లేమ సురాంగన లెల్లనిట్టినీ, చేఁతకు మెత్తురమ్మ దయ సేయక తిన్నని మేను వెన్నెలన్, వేఁతురటమ్మ యింత కనువేఁదుఱు నెల్లు నటమ్మ యింతికిన్. మనుచ. 3. 33.

ఉ....మున్ను వారి ను,ద్వేజక తీవ్ర తేజమున వేఁచిన సాహసిగావ వేగ నం,భోజ విరోధి సేరెఁ బరభూధర కందర కోటరాంతమున్. వసు. 6. 40.

ఉ...దురంత నిరంతర తాప మెంతయున్, మెండయి సర్వ జంతువుల మేనులు వేఁచఁ దొడంగె నత్తరిన్. ఇందు. 3. 95.

3. పరితపింపఁ జేయు.

మ...ప్రాణసఖవై సాంసీ తుదన్ యుక్తమే, విరసంబైన వచః ప్రపంచనముచే వేఁపంగ నిందాకనిన్, సరసత్వంబునఁ బ్రౌఢవంచు మదిలోఁ జాలంగ నే నమ్మితిన్. ప్రభా. 3. 97.

వేఁట వి. (క. బేఁటె. త., మ. వేట్టై.) 1. మృగయ, అడవిలో మృగ పక్షులను సంహరించుట. (ఇది మృగముల వేఁట, పదువేఁగ, గంటవేఁట. తెర వేఁట సివంగి వేఁట మొదలగు పలు విధములు గలది.)

చూ: గంటవేఁట, పక్షులఁవేఁట రెండు విధములు- పాదివేఁట, విడివేఁట.

ఉ. వేఁటకి నొప్పుఁగాక రజనీచరు వీ డెటులైన నల్లిపో, దాఁటు కవాటముల్ విఱుఁగఁ దాఁచుచుఁ జేతుల తీఁటవోవ మైఁ,తీఁటలు వుచ్చి రక్కసులఁ దీరు [illegible] ముఁడొనర్చు నున్న పె, వ్వేఁటకు రావణా మృగ బృందముఁ దార్చు టటంచు నార్చి [illegible]. రా. యు. 455.

గీ....లగుడు సాళ్వ [illegible] సిగలోనుగను గల్గు, వేఁట వులుఁగుల విడిచిన వింటికెగసి. యయా. 2.23.

తే. వెలఁది జూదంబు పానంబు వేఁటపలుకు, ప్రల్లిదంబును దండంబుఁ బరుసఁదనము, సొమ్ము నిష్ప్రయోజనముగ నమ్ము సేత,యనెడు సప్తవ్యసనములఁ జనదు తగుల. భార. ఉద్యో. 2. 44.

2. మేఁకపోతు, దేవతకు బలి యిచ్చుటకై యేర్పఱుపఁబడిన మేఁకపోతు.

గీ. శశము పిశితంబు పక్షి మాంసంబు పంది, యామిషము వేఁట పలలంబు నధికమైన, తృప్తి యొనరించు నొగిఁ బితృదేవతలకు, నెలమి నాలుగు నేను నాఱేడు నెలల. మార్కం. 3. 200.

ఉ...ఈ, వెక్కసి చెంచుసింగముల వేఁటుల వేఁటల తీఁటఁ ద్రుంచుచున్. చంద్రా. 2. 50.

మ. కొలిచెం గాటమ రాజులన్ నతులు చేకూర్చెన్ మహా వీర్లకున్, బొలమున్ రాజుల నెంత భక్తి పరతం బూజించె నాగంగకున్, వెలయన్ వేఁటలు బోనమున్ సిడులు గావించెన్ సుతోత్పత్తికై, చెలి యాలాగున నల్ప దైవము కృపన్ సిద్ధించెఁ దద్వాంఛయున్. హంస.291.

3. తగరు. పొట్టేలు.

గీ. వేఁట యవ మేష మృగయలు వెలయుచుండు ... అం. భా. 3. 58.

వేఁటకరి వి (√వేఁట.) వేఁటకాఁడు.

క. ... అధిపుకై పట్టిరి తె,ఖ్ఖలి మహిష మెలుఁగుఁ గిటిఁ,డెలు మొదలగు వానిఁగొన్నిఁటిని వేఁటకరుల్. మనుచ. 4. 50.

వేఁటకాఁడు వి. (వేఁట+కాఁడు.) మృగయుఁడు, వేఁటాడువాఁడు.

బః వేఁటకాఱు, వేఁటకాండ్రు, వేఁటకాండ్రురు.

ఆ. వె. నల్లగ్రోల నిచ్చి మెల్లనె చివ్వంగి, నోరి జింకఁ దివియు నేరుపొదవు, వేఁటకాఁడు నోలె ... ఆము. 4. 193.

ఆ. వేఁటకాఱు ముట్టి వెనుకొనఁగా శ్వేత, నగము చఱికిఁ దారు నమిలి వోలె ...

వ. అప్పు డనిలసుతుని వేఁటకాఱులు మాంసభారంబులతోడఁ బరిశ్రాంతులై ... భార. శల్య. 2. 36.

ఆ. దాని వాడ వారు తవిలి చంపించిరి. కుక్క నంతఁ గనిసి కుక్క వేఁట, కాంట్రడు రందఱేఁగి కత సవిస్తారంబు. నృపతితోడఁ జెప్ప నృపతి యలిగి. కేయూర. 2. 114.

విఱ. సంహారకుఁడు, నశింపఁ జేయువాఁడు.

తే. నిడుద త్రాళ్ళూని బయల నెప్పుడుఁ దిరుగుచుఁ, బొసఁగ మువొద్దు ముప్వేపములఁ జెలఁగుచు, వెలుఁగు లెల్లెడఁ గాఁచుచు నలరు నిర్ల వేఁటకాఁ డప్పుడెంతయుఁ దేటమీఱె. అచ్చ రా అయో. 42.

లోకోక్తి. - వేఁటకాఁడు మెత్త నగునపుడు లేఁడి మూఁడు కాళ్ళను నడుచుట.

అధికారి యసమర్థుఁడైన సేవకులు స్వేచ్ఛగాఁ బ్రవర్తింతురనుట.

తే. పౌరుషంబున దురకలఁ బాఱఁదఱుము, వేఁట కాఁడిల మెత్తనౌ వేళ లేడి, మూఁడు కాళ్ళను నడుచు నిర్మూలితాంహ .... సిం. నార. శ. 9.

వేఁటకుక్క వి. (వేఁట + కుక్క.) వేఁటాడుటయందు నేర్పుగల కుక్క, విశ్వకద్రువు. (శ. ర., బ్రౌ.)

వేఁటగిరి వి. (√ వేఁట.) వేఁటాడి జీవించెడి బోయె, వ్యాధుఁడు.

క. ... వేఁటగిరుల్ వేఁటకరుల్, వేఁటమరుల్ దొరకు విడివడి యఁతన్. రా. వి. 3. 57. (శ. ర. పా.)

(వేటసిరు త్రీటకరుల్, వేఁటమరుల్ దొరకుఁ గొలువ నిడివడి యంతన్. ముద్రి. పా.

వేఁటచాళ్లు వి. ఒక దినుసు వస్త్రములు.

సీ. సంపంగి కావులు చందురు కావులు వెలివట్టు జీబులు వేఁటచాళ్ళు ... ప్రబంధ. 272.

వ. వరకంచులును బొమ్మంచులును ముయ్యంచులును వేఁటచాళ్ళును నిండు వన్నెలును సుర వన్నెలును ... ద్వి. 3. 206.

వేఁటపట్టు వి. (వేఁట + పట్టు,) మృగయాస్థానము, వేఁటాడుచోటు.

చ. తలఁపుల తిట్ట భావముల తావక మాపల పుట్టినిల్లు గో,ర్కుల నెలవీడు వల్వగల కూట మవస్థల జన్మదేశ ము,మ్మలికల వెంట వేదనలమందు మనోభవు వేఁటపట్టుమూర్ఛల సహావానమన్వి రహా సంతతతాపము వొందెఁ బార్వతిన్. కు. సం. 5. 584.

వేఁటపల్లె వి. (వేఁట + పల్లె.) బోయగూడెము, పక్కణము.

సీ. వింధ్యాద్రి నడుమ నిర్వింధ్యాతటంబునఁ గానలో నొక్క పక్కణము గలదు, పింగాక్షుఁ డనియెడు పేరివాఁడా వేఁట పల్లె యేలెడు భిల్ల పరివృఢుండు .... కాశీ, 4. 60.

వేఁటపిట్ట వి. (వేఁట + పిట్ట.) దీమపు పిట్ట,పక్షులను పట్టుకొనుటకై వేఁటగానిచేఁ బెంపబడు పక్షి. (శ. ర,)

వేఁటమ్ముమ్మ వి. (వేఁట + అమ్ము.) వేఁటకుఁ బనికివచ్చు బాణము.

సీ. కంగు కఁగుననేలఁ గై దప్పుగాఁ బడు వేఁటమ్ము లేఱక దాఁటిదాఁటి ... మనుచ. 4. 103.

వేఁటయిఱ్ఱి వి. (వేఁట + ఇఱ్ఱి.) ఇఱ్ఱులను వేఁటాడుటకై పెంచఁబడిన యిఱ్ఱి. (లేడి.)

గీ. కొమ్ముటురులఁ గాలి గుండులు చిలుమోర, లఱుత గవ్వదండ లలఁతిగంట, లమరసారెఁ బెదవు లల్లార్చి గురగుర, మనుచు వేఁట యిఱ్ఱు లరుగుదెంచె. చంద్ర, 2. 22,

వేఁటరి వి. (వేఁట + అరి[3]) వేఁటకాఁడు.

చ. ... నృపాల నందనుం, డలరుచు వేఁటకై చన రయంబున వేఁటరు లెల్ల నత్తరిన్. ఇందు. 2. 57.

ఉ. ఆతమగంబుపై నరవరాగ్రణి సమ్ముఖవర్తి మానవ, వ్రాతముతోడ నెక్కి నిడు వాలిక తూఁపులు చాపతండమున్, జేతులఁ బూని వేఁటరులఁ జీరి మృగంబులఁ జోపఁబంపి ని,ర్భీత కిరాతులన్ వలల క్రేవల గొందఱనిల్పెఁ జాలువగన్. చిత్రభా. 3. 137.

వేఁటలాడు = వేఁటాడు స. క్రి. (వేఁటలు + ఆడు.)

1. వధించు, చంపు.

ఉ. ఓ వరవర్య రాముఁ డసురోత్కరమున్ మును వేఁటలాడుచుం, దా నచటన్ వసించుట శ్రుతంబగు రామ వియత్పురంబనన్ ... పరమ.5.74.

2. వయు, (బాణములను) ప్రయోగించు.

తే. అనుదినంబును రాజనందనులమీఁద, వేఁట లాడుచు నున్నాఁడు విషమశరుఁడు ... నైష. 3. 26

వేఁటలుపట్టు స. క్రి. (√ వేఁట.) మేఁకపోతులు పొట్టేళ్లు మొదలగు వానిని బలియిచ్చు.

తే. గీ. తల్లిదండ్రులు దాను సద్దైవమునకుఁ, బ్రణతు లొనరించి వేఁటలుపట్టి పిదపఁ, బక్కణము లోని శబర దంపతులతోడ, నన్నపానాదు లొనరించు నవసరమున. కాళ. 3. 40.

వేఁటాడు స. క్రి. (వేఁట+ఆడు.) 1. అడవియందు వలలు దీములు మొదలగువాని నొగ్గి మృగములను పక్షులను వధించు.

వ. పొలంబులన్ బులుఁగులన్ జోపుచు డేగ వేఁటకాండ్రు వేఱువడి వేఁటాడన్ దొడంగి రందు. మనుచ. 4. 55.

2. వధించు, సంహరించు.

క. మీఁటుగల రాజ రథికుల, నాఁటికి వేవుర వధింతు వరుశరములు నో. నాఁటి పడవైచు వంతకు, వేఁటాడెదఁ బ్రతిబలంబు వీరుల నెల్లన్ భార. ఉద్యో. 4. 407.

3. పోఁగొట్టు, నశింపఁజేయు.

ఆ. వేఁడివేలు పివము వేఁటాడుపోటరి, ప్రొద్దు తూర్పుమలను బొడమె నపుడు...నీలా. 3.45.

వేఁడి¹ వి. 1. ఉష్ణత, వేఁడిమి.

గీ. వేఁడియెల్ల నుడిపి విబుధారి కినుకమై, భీతి పాత్రుఁ జేసి వీతిహోత్రు....నృసిం. . 118.

క. వేసవి వేఁడి సహింపక, వేసరు జీవులకు నెల్ల విశ్రాంతికర, శ్రీ సంపాదనకరమై, యాస న్నంబయ్యె నంబుదాగమ మంతన్. విక్ర. 4. 26

తే...కందువాఁల నిట్టూర్పు గాడ్పు వేఁడి, ముకురములు చారు మోహనమూర్తి యనఁగ, బంఁగు దమయంతిచేతి దర్పణము దక్క. నైష. 1.70

2. సంతాపము, విరహ సంతాపము.

సీ...తన పరిపాలనంబునఁ బరమసుఖులఁ,

ఆ...గానొనర్చువాఁడు గా నస్పృశించిన, వాఁడ నేను మీకు వేఁడి దాఁకు,నట్లుగాఁ జరింప(ను) ... భార. ఆశ్ర. 1. 93.

గీ. కుచ్చితం బింత యెఱుఁగద మ్మచ్చెకంటి, కంటి విఖ్యాతి నాతిఁగై కొంటి పనుచు, నచటి జూటలునసగొంటు లతని వేఁడి, వేఁడిమీఁదనె క్రోచిరి వెట్టిరేఁచి. బహు 5. 108.

3. తేజము, ప్రతాపము.

క. అపరిమిత మైన నీ యుగ్రపు వేఁడిం బ్రాణులెల్లఁ గ్రాఁగెడుఁ దేజం, బుపసంహరింపు సృష్టికి, విపరీతము పుట్టకుండ విశ్వమయాత్మా. మార్క. 6. 84.

చ. దనుజ బలంబుపై నడరి తచ్ఛిఖ వేఁడిన కాననేర్చు చెన్నున నలిరేఁగి కాల్పఁగఁ గమంగొని యంతకు మున్నె వచ్చియ,య్యని తెఱఁగెల్లఁ జూచు చతురాస్య గిరీశ సురేశ ముఖ్యులం,యిట్ల నుచు రోష శక్తి నుతియించిరి యెంచిరి రాఘవేంద్రునిన్. ఉ. రా. 3 355.

క. వీఁడే దిలీప భూపతి, వాఁడితనంబునను కాన వచ్చునె మరుచేఁ, బోఁడిమి యతి యున్నప్పుడె, వేఁడి మెయిం బట్టి తెత్తు వేల్పులు బెగడన్. సుద. 5. 6.

4. తీక్ష్ణత.

ఆ. సప్తహయుఁడు మూర్తి సప్తకంబు ధరించి, కరము వేఁడి మిగులు కరములొప్ప, నదనదీ జలములు నుదధిజలంబులుఁ, బీల్చి జగములెల్లఁ బ్రేల్చుఁ గడఁగి. భార. అర. 4. 243.

మ. తమ భోగార్థ పదార్థ సంతతుల నిత్తన్వంగి కేళీవనిన్, రమణుల్ దానును జూఱలాడె నిదిగో రాజీవ బాణాయటంచు మదాళివ్రజ కీ కోకిలము లచ్చో పెచ్చు నుచ్చైస్స్వనం, బమరన్ మ్రోఁగెడి నాఁదదీయ రవమొప్పారెన్ గడున్ వేఁడిమై ఇందు. 3. 73.

విశ. 1. వెచ్చనిది, ఉష్ణము.

సీ. ఉడివోని వేఁడి నిట్టూర్పు గాడుపుల బల్విడలఁ గె జిగిమోవి వాడువాఱ...నీలా. 2. 83.

ఆ. భామలార రండు నా ముద్దు తనయుండు, వేఁడివేఁడి యనుచు వేఁడివేఁడి, వేఁడి వేఁడి నీరు వెడఁద కాటుక కంటి, కొలుకులందమాటి కొలుకుచుండ. పారంగ. 3. 79.

2. తీక్ష్ణము, ఉగ్రము.

సీ. ఆయుధ ప్రభఁ గాంచి యలఁగు భీరువుఁబూను వాఁడి ముమ్మోనముల వేఁడియలుఁగు...పాండు 1. 101.

గీ. చూచి యా దివ్యపురుషుండు నూచు వేఁడి, చూపులకు జంకెలకుఁ జెంత సుడియ వెఱచి... ఉ. రా. 4. 11.

3. పరుషము, కర్ణకఠోరము.

ఆ....అట్టిజెట్టి నిన్ని,దినము లట్లు దొడరి పెనఁగియు నీచేత, నేఁడు వినఁగ వలసె వేఁడి పలుకు. భార. భీష్మ. 3. 177.

క.... భరతునిఁ బట్టము, నిలకుం గట్టుటయు రాము నీరేడబ్దంబులు కానకుఁ బొమ్మనుటయు, నిలు వేల్పులు సాక్షిగాఁగ నిక్లే రెండున్.

ఉ. వేఁడిన వేఁడిమాట నృపవీరుడు సైఁపక కర్ణ రంధ్రముల్, సూఁడిన భంగిఁ దాఁకుటయు... భా. రా. అయో. 19.

4. దుఃఖకరము, సంతాపకరము.

చ. అలఘుఁడు వాలి రామ వసుధాధిపు ఘోర శిలీముఖంబుచే, నిలిగిన వేఁడిమాట వినియెం తయు నుల్ల ముఖల్ల నంగఁ గొందలవడి తార.... భా. రా. కిష్కిం. 266.

ద్వి. ఎడపక నను విక్రయించి చెల్లింపు. కడఁబడుఁ గొంతైనఁ గౌశికు ఋణము...మదిరాక్షి యీ వేఁడి మాట నా చెవులఁ, గదియించి పాపంబు గట్టుకోఁ దగునె. ద్వి. హరిశ్చ. ఉత్త. 217.

వేఁడి³(డీ) వ. (వేఁడు² + ఇ) ఎక్కడ నున్నవాఁడు. (రూ. ఏఁడి, ఏఁడీ.)

ఉ. పోఁడిగ నేఁడునుం గలఁడు పొమ్మను దానుని జిహ్వనుండి యో, వేఁడి రమావిభుం డనెడి వీఱిఁడి దైత్యుని దృష్టి నుండియో, వాఁడిది వ్రేయనింక నని నావిరిఁ గంబమునందు నుండి యో, నాఁడటు లుద్భవించుట యనందగు సర్వగతాత్ముఁడల్పుఁడే. భోజరా. 174.

ఎ గీ. పాదఘట్టన మేదినీ భాగమగల, గండ్ర గొడ్డలి భుజమున గ్రాలవేఁడి, వేఁడి రాముఁ డటంచును విలయరుద్ర రౌద్రమున వచ్చె భార్గవ రాముఁడపుడు. దశా. 7. 298.

క. పార్థుఁడు వేఁడీ పొదువుఁడుఁ, బార్థుఁడయెట వోయెదింకఁ బార్థుఁడ రావే...భార. ద్రోణ. 3, 46.

ఆ. అచటి జనులనడిగె నయ్యొ వేఁడీయని,గద్గదిక నెలుంగు గడలు కొనఁగ ... భార. ఆశ్ర. 2. 31.

వేఁడించు స క్రి. (√ వేఁడు.) వేఁడఁజేయు, ప్రార్థించునట్లు చేయు.

సీ...గీ. ఏ ఘనునినైన వేఁడించు నీకుభాంగి, తనువు బంగార మేమొ యే ధన్యునైన, మరులుఁ జెందించు నిది మరు మాయయేమొ, యనుచుఁ జూచిన జనములు వినుతిసేయు. బిల్హ. 1. 53.

వేఁడికంటి వి. (వేఁడి + కన్ను.) శివుఁడు, ఉగ్రాక్షుఁడు.

ఉ. తొంగలి పువ్వుఁ దేనియలఁ దూకొని మత్తిలి తుమ్మెదల్ పయిన్, బొంగుచు వ్రాల నొప్పె నఁగు పూచిన పొన్నఁ గడంగి కాంచి మున్, మ్రింగిన యా విసంబు వెసమీఁదికిఁ బిచ్చిలు వేఁడి కంటి యా, జంగమటంచు మ్రొక్కెనొక చావ నెలంతలు చూచి నవ్వఁగన్. యయా. 415.

వేఁడి(డు)కొను స. క్రి. (వేఁడు + కొను.-స్వార్థమున.) 1. యాచించు.

క. వేఁడికొని కృపణులై కను,పోఁడిమి యదియేఁ రాజపుత్రులు దమమై, వాఁడిమి దప్పిన నిప్పులు, వేఁడిమి చెడినట్లు జనులు వినియులుకు దురే. భార. ఉద్యో 3.197.

2. ప్రార్థించు.

తే. వేఁడికొనియెదఁ జికురాకు బోఁడినిన్ను ... నైష. 3. 129.

సీ. కపురంపు విడెమిచ్చు కలికి ముచ్చటవిన వేడ్కయై మాటాడ వేఁడుకొనుచు ... ఉ. రా. 4. 48.

వేఁడికోలు వి. (√ వేఁడుకొను) యాచించుట.

మత్త. వేఁడు టెంతయుఁ గష్టమైనను వేఱులేని సుహృజ్జనున్, వేఁడికోలుచితంబు కావున వేడ్కతోఁ జని సోమకున్, వేఁడినన్ ... భార. ఆది. 5. 218.

వేఁడిమి వి. (√ వేఁడి) 1. ఉష్ణత, తాపము.

క. ... రాజపుత్త్రులు దమమై, వాఁడిమి దప్పిన నిప్పులు, వేఁడిమి చెడినట్లు జనులు వినియులు కుదురే. భార. ఉద్యో.3. 197.

చ. విలయకృశానుకీలముల వేఁడిమిఁ బోఁడిమి వేఁ
మారి ... మనుచ. 2. 10.

2. సంతాపము.

క. ... ఏ, నేఁడు వధింతును నెవ్వఁగ, వేఁడిమి
బడఁజాలఁ గొక్క వెఱవు దలఁచితిన్. భార.
శాంతి. 1. 50.

3. ప్రతాపము,

క. వీఁ డొకఁడు కురుబలంబున, వాఁడి మగండ
నంగఁ జాలు వాఁడిబ్బంగిం, బోఁడిమి నెకియెను
ద్రోణుల, వేఁడిమి యిట మనకు మునుము విక్ర
మమునకున్. భార. విరా. 5. 110.

ఉ. ... నీ, వేఁడిమిఁజూపి యూథపుల విత్తడఁగం
దునుమాడి ... భా. రా. యుద్ధ. 733.

4. తీక్ష్ణత, కఱకుఁదనము.

క. వేఁడి బ్రాహ్మణుచేతం, బోఁడిమి నెకియేను
జిక్కి పోవకయుండన్, వేఁడిమి మెఱయు శరం
బుల, వాడిమి సొంపెల్లఁ జూపవలయుం
జుమ్మీ. భార. ద్రోణ. 1. 232.

5. చుఱుకుఁదనము.

ఉ. ... నీ, వేఁడిమి సూపి రూపడంపు వీనిఁ బురం
దరపుత్రి యంతతో, బోఁడిమి మాలు
నాతఁడు ప్రభూత జయోన్నతి నిల్పు నీకడన్.
భార. కర్ణ. 1. 68.

క. మూఁడవ విల్లెత్త నదియుఁ, బోఁడిమి చెడిపోవ
నసుర పొలుపరి యలుకన్, వాఁడిమి యెసఁ
గఁగ నొక గద, వేఁడిమితోఁ వైచె వృష్ణి విభు
సతి మీఁదన్. హరి. ఉ. 4. 157.

విణ. కఠినము.

ద్వి. వేఁడిమి హృదయ మివిప్రున కెట్టు, వీఁడు
కొండికవాఁడు విపిన భూములకుఁ, గనికరింపక
పంపఁగా నెట్లువచ్చు, ననక కృపాహీనుఁడై
నిన్నుఁ బంపె... ద్వి హరిశ్చ. ఉత్త.1861. పం.

వేఁడిమికన్దొర వి. (వేఁడిమి+కన్ను+దొర,) శివుఁడు,
ఉగ్రాక్షుఁడు.

క. ఱేఁడుల రాయఁడ వినుమి, వ్వాఁడిమగ
లయ్యమునకు వచ్చినచో న,వ్వేఁడిమి కన్దొర
నైవన్, బోఁడిమితో గెలుచుటకును బోలుదురు
సుమీ. అచ్చ రా. కిష్కిం. 75,

వేఁడివెలుఁగు వి. (వేఁడి+వెలుఁగు.) ఉష్ణకిరణుఁడు,
సూర్యుఁడు.

ఉ. వేఁడిననట్లకాక పృథివిం జిరకాల మభీష్ట సౌఖ్య
ముల్, పోఁడిగ మీరు గాంచి మఱి పొందుఁడు
మద్గతియంచుఁ జెప్పియున్, వేఁడి వెలుఁగు
లోలిఁ బదివేల సహస్రములున్న భంగి నె
వ్వాఁడు వెలుంగునట్టి బుధవత్సలుఁ డేఁగె
నదృశ్యమూర్తియై. భోజ. రా. 351.

క. కడకడలి వేఁడి వెలుంగను, జడదారి వడి
న్మనుంగఁ జనిజేగురు ప్రచ్చడ మాఱఁగట్టె దరి
ననఁ, బడమట నెఱసంజనిండె బలువుగ మఱి
యున్. యయా 2. 69.

వేఁడివేలుపు(ల్పు) వి. (వేఁడి+వేలుపు.) 1. ఉష్ణ
కరుఁడు, సూర్యుఁడు.

ద్వి. వేఁడివేలుపుడిగి వెచ్చిద్వీపంబు, నీఁడేర్పు రీతి
నింతింతనరాని, పటురౌద్ర రేఖ చొప్పడ...
ద్వి హరిశ్చ. పూ. 1157.

ఆ. వె. తొగల యెకురుచుక్క మొగురు వేల్పుల
యిక్క, జగము విందు తమ్మి ముగుదపొందు,
కాఁడు వేఁడి వేల్పుగాముల యెకిమీఁడు,
తూర్పు కొండమీఁదఁ దోఁచెనంత. అచ్చ. రా.
అయో. 41.

చ. ఉదిరి పసిండి చాయగల యొప్పుల కుప్పలు
వేఁడి వేలుపుం, గొదమలు దావపావకుని
కుఱ్ఱలు చిచ్చఱకంటి నెచ్చెలుల్ ... వానర
వీరు లొక్కటన్, బొదివిరి లంకచుట్టునను
భూగగనంబులు నిండ వార్చుచున్. రామా.
7. 180.

2. అగ్నిదేవుఁడు, జ్వలనుఁడు.

ఉ. ... వేఁడి వేలుపనా, నొప్పెడు కప్పుఁద్రోవ
దోఁయున్ వలి ప్రక్క హాసఁతికాచలం, బుపవ
తిలంగురాశముల నొందెడు పానుపల క్రింద
వర్తిల్లున్. సమీర. 2. 105.

సీ. జేజేయనుచు మ్రొక్కు జేజేల రాయఁడు వేఁడి
కోలని చూచు వేఁడివేలుప ... దశా. 1. 238.

గీ. వేఁడివేలుపన కెనయగు వాఁడి ముల్కి, యొకటి
సింగాణిఁ గూర్చి యేయుడుఁ గడింది, మిఱ
నదివాని పెన్పొర దూఱిచనిన, వల్లతోఁ దోఁగి
కడు సొమ్మసిల్లి తెలిసి. అచ్చ. రా. యు. 348.

వేఁడు[1] స. క్రి. (వేఁడు.) 1. యాచించు.

మత్త. వేఁడు టెంతయుఁ గష్టమైనను వేఱులేని సువ్యాజ్జనుల్, వేఁడికో లుచితంబ ... భార. ఆది. 5. 218.

క. పదునాలుగు లోకంబులు, సుదరస్థములుగ జరించు చుండెడు లక్ష్మీ, హృదయేశుఁడు నిను వేఁడఁగ, బ్రదికితి నీ బ్రదుకు బ్రదుకు బలి భూపాలా. విక్ర. 2. 150.

చ. ... నిన్ను దేవతా, విసరమ యాచకత్వమున వేఁడఁగ వచ్చుట ... నైష 3. 69.

2. ప్రార్థించు.

ఉ. వీరకుమార యేను నిను వేఁడెదఁ బ్రార్థన సల్పుమయ్య పెం,పార మఖం బొనరఁగఁ బ్రియంపడి దక్షిణలేమి వచ్చితిన్ ... మార్క. 3. 8.

చ...కొల్వున కేఁగుదెంచి మన్ననఁ బ్రజవిన్న పంబులు వినంగదవయ్య నృపాల వేఁడెదన్. విక్ర. 3. 44.

గీ. పోయి సేవింప లేకున్న పుణ్యతీర్థ, మహిమ వినుటయు నఖిల కల్మషహరంబ, కావ వేఁడెద ననిన నమ్మౌనివర్యుఁ, డాదరాయత్త చిత్తుఁ డై యతని కనియె. మనుచ. 1. 69.

3. కోరు, అడుగు.

గీ ఇట్లు ప్రత్యక్షమై నీ యభీష్ట మెద్ది, వేఁడు మిచ్చెద ననిన న వ్విప్రవరుఁడు...విక్ర. 3. 5.

క. వారించి నీకు నెయ్యది, కోరిక యేతెంచినాఁడ గురుదక్షిణ యా, భూరమణ వేఁడు మనుటయు ...ఆము. 3. 54.

శా...దేవాపి సంజ్ఞావంతుఁడు సబాంధవుండగుచుని, శ్శంకన్ వనున్వేఁడు వాఁడై ... మనుచ. 6. 43.

రగడ. ననలు వేఁడిన మొఱఁగి తప్పుదు నాలి నాలి కుచంబు ముట్టకు...పారి. 4. 16.

4. తలఁచు.

ఆ. ఎక్కుడైన రవము నెసకంపు టుబ్బున, బొదలు చున్నవారు ముదముకతన, నెదిరి తమ్ము నించు కేనియు నెఱుగరు, శిరు క్రొవ్విచావ వేఁడి రకట. భార. ద్రో. 1. 2?5.

మ. లయకాలంబునఁ బ్రాణి జాతమున నాలస్యం బుమై మ్రింగ వేఁ,డి యుదగ్రోద్ధతిఁ దోఁచు దండధరు మాడ్కిన్ వచ్చు దుర్వార ని. శ్చయు నా శాత్రవుఁ జూచి...హరి. ఉ. 1. 151.

గీ. వెదకి కానక వాఁడు నా హృదయ మెఱుఁగ, వేఁడి దాగెనొ యని బహిర్వేదిఁ జూచి ... శుక. 3. 305.

వేఁడు[2] న. ఎవఁడు. (బ. వేరు.)

గీ. నిలిచి చారుల రావించి యిలయు దివియు, ముంచు కపివీర సేనల మించు గాంచి, వీరిలో ముఖ్యు లెవ్వారు వేఁడు రాముఁ,డతని యను జన్మఁ డెట్టివాఁడనుచుఁ బలుక. రామా. 3. 192. (శ. ర.)

ద్వి. సారంగధర నీదు చక్కఁదనంబు, వేరికిఁ దగు వని ప్రియము లాడుచును ... ద్వి శ. సా. 1. 480. పం.

వేఁత=వ్రేఁత వి. (√వేయు.) 1. వేయుట.

2. దెబ్బ, హతి.

మ...వసుధాత్రీ భృన్నఖాగ్రంబు వేఁ,తకు బిట్టో ర్చిన గట్టు దా వెఱచునే దంభోళి భృత్కేలి కిన్. వసు. 5. 7.

3. ఇది కొన్ని ధాతువుల కనుప్రయుక్త మగు చుండును.

సీ. గడ్డంబు వపనంబుఁ గావించు మంగలి కొఱఁత వెట్టునె తల గొఱిగివేఁత...రామ. శ. 99.

వేఁదుఱిది విశ. (వేఁదుఱు+ఇది.) వెఱ్ఱిది, పిచ్చి యెత్తినది.

ఉ. వా విధి పల్కెఁ బంట చెలి నన్నిటు వేఁదుఱి దానిఁజేసి నీ. వివగ లీ వినోదగతు లేటికిఁ జూపెదు లేటయయ్యో. మృ. వి. 3. 29.

వేఁదుఱు వి. 1. ఉన్మాదము, పిచ్చి.

ఉ. వేఁదుఱు గొన్న మానవుని వేమఱుగంటియు బిట్టు గాల్చియున్, మోఁదియు నీటఁద్రొక్కి యును మున్కొని తీరఁగడంగు వెజ్జున,ట్లేఁ దఁగ నిన్ని చందముల నీతనిఁదీర్చుటకై పెనం గితిన్ ...నృసిం. 5. 12

గీ....విజయ పాలునితోడ నుచితభంగి మాటలాడిన వేఁదురు మాననోవు....విక్ర. 3. 108.

ద్వి. తొలుత వేఁదుఱుగన్న దుష్టమర్కటము, సొలయక భూతంబు సోకిన రీతి.... ద్వి. హరిశ్చ. పూ. 1484. పం.

2. అవివేకము.

క. విను కొడుకు గొన్న వేఁదుఱు, కొని కొట్టిన తిండికాఁడు కుటిలుం డతఁడా, జనపతి తండము ధర్మజు, నసుపమ శీలంబు నెఱుఁగు దది యెట్లుండెన్. భార. ఉద్యో. 1. 56.

క. విను నాతండ్రికిఁ బుట్టిన, పెను వేఁదుఱు నీకుఁ బుట్టి పీతాంబరునిన్, వినుతించి కొలువఁగా వల, దని పలికెద వకట యెంత యజ్ఞానివొకో. వి. పు. 2. 290.

3. పిశాచము.

క. నావుడు మురారి నవ్వుచు, నా వేఁదుఱు నూఱడించి యనుచితము మహీ, దేవునిఁ జంపుట యనుచుం, గైవెక్కిన వానిమేను కరమున నిమెరెన్. ఉ. హరి. 2. 150.

విశే. 1, ఉన్మత్తుఁడు, పిచ్చివాఁడు.

ఉ. వ్రేఁకని బండివానికిని విప్రునికిం బతికి న్వివాది కిన్, వ్రేఁకని మోపువానికిని వృద్ధునకుం గడుఁ జిన్న బిడ్డకున్, వ్రేఁకటి యాఁడు మానిసికి వేఁదుఱు వానికిఁ దెవ్లుగొంటుకుం, దేఁకువతోఁ దొలంగునది తెల్లముగా నెదురేఁగు దెంచినన్. విజ్ఞా. 2. 16.

వ. అతఁడు మరలి చూచి పైధూళి సల్లియు నుమిసియు వేఁదుఱు చందంబు భావింప నా భూవల్లభుండు... భార. అశ్వ. 1. 43,

2. వివేకహీనుఁడు.

సీ. విజయుండు నచ్చునే వేఁదుఱులార యింద్రుని చేతనైన నీతనికి నొక్క ప్రియము సేయంగఁ గోరి... భార. అశ్వ. 4. 82.

ఆ. పరుల మర్మమెత్తి పలుకనివా రవ్య, భామిములకు నాస పడని వారుఁ, దలఁచి చూడ దేవతా సమానులనంగ, వినవె నీతి యేల వేఁదుఱైతి. సారంగ. 3. 89.

క. కులసతి నమ్మెడు వేఁదుఱు, గలదే యని పరిహాసింపఁ గావలదు నా. పలుకులువిని ననుఁ గృపతో, వెలయఁగ రక్షింపరయ్య వేఁడెద మిమ్మున్. హరిశ్చ. 4. 79.

వేఁదుఱుకొను అ. క్రి. (వేఁదుఱు + కొను.) పిచ్చి యెత్తు.

చ. అఱువుడు కుప్పసంబమర నొఁదలఁ దాలిక లైన వెంట్రుకల్, తఱుచుగఁ దూలి యాడ దవు దవ్వులఁ గన్గొని సారమేయముల్, మొఱుగఁగఁ బౌర బాలకులు మూఁకలు గట్టి పిఱుంద రాఁగ వేఁ,దుఱుకొని వచ్చు వాని క్రియఁ దూఁగుచు వచ్చె నొకండు భిక్షుకున్. భోజ. రా. 3. 42.

వేఁదుఱులు వి. బ. అకారణ హాసములు, పిచ్చి నవ్వులు.

గీ. అద్యతన రాజ విభవంబు లపహసించు, తెఱఁగు దోఁప నలంతి వేఁదుఱులు నవ్వఁ, గాశ్యపర్షి మనంబునఁ గౌతుకంబు, సంతతంబు జనింప శాకుంతలుండు. శకుం. 4. 64.

వేఁదుఱెత్తు అ. క్రి. ఉన్మాదము పట్టు, పిచ్చిపట్టు.

వ...అన్నాగవాసంబు నాగరక విలోకనంబునం జెలరేఁగి మొగంబులు బిగించుకొని వేఁదుఱెత్తిన గతిని...ఆము. 4. 35.

వేఁపి వి. (√వేఁగు.) కుక్క, వేఁటకుక్క.

ఉ. .... ఆమిషబుద్ధి వేఁపి యమరాలయ మూల్యముఁ గాదు చాల్చిన,ట్లామఘవారి యాత్మపురి కాశ్రమధారణి నుండి తెచ్చి దు,ష్కామత నిల్పినట్టి మహికన్యను జూచె వధూపిశాకృతిన్. చం. రా. 7. 33.

క. బొఱియవడ వేఁపు లొకకట్టిఁ, గఱచి వఱచి కూల్చినపుడు ... శుక. 1. 178.

వేఁపికాఁడు విశే. (వేఁపి + కాఁడు) కుక్కలచే వేఁటాడువాఁడు.

ఉ. అత్తటి వేఁపికాండ్రు యమునాంబు తరంగ పరంపరాకృతిన్, ముత్తరమైన సూకర సముత్కరముం గని ... మనుచ. 4. 40.

వేఁపు = వ్రేఁపు వి. (√వేఁగు.) వేఁచుట, వేఁపుడు. (శ. ర.)

వేఁపుడు = వ్రేఁపుడు వి. (√వేఁగు.) 1. వేఁచుట, భర్జనము, వేఁచినకూర.

మ. ... తాలిదపు సొంపున్ నింపు వంకాయ వేఁ,పుడు గమ్మఁదనమందు కందయును పుంబొ ట్లత్తురుటంబైన చి,క్కుడు జట్టల్ మొదలైన శాకములు నొల్కుం బప్పు వడ్డింపఁగన్. రా. వి. 2. 100.

2. వేఁచెడు చట్టి, బాణలి. (శ. ర.)
విణ. వేఁచినది.
క. అందందఁ దిరుగఁబోఁత బు,గం దింపఁగ గుడము నిగుడఁ గమ్మని నేతం, బొందుగ వేఁచిన వేఁపుడుఁ, గందముకుందాదులకు నొకతె వడ్డించెన్. బహు. 4. 13.
గీ. ఎడమ దెస దొడ్డుగా వైచి యేకులెల్లఁ, గెలవఁ బలువగ వేఁపుడు గింజ లునిచి, చేవ పీఁటల మీఁద నాసీనలైన, వారలై .... శుక. 3.420.

వేఁబోఁక = వేగుఁబోఁక వి. బొ. (వేఁగు+పోఁక.) వేకువ, ప్రభాతము.
క. పూఁబోణులకును విటులకు, వేఁబోకలఁ దలరు సొంపు వీడ్కోలువుఁ బరిచ్, వేఁబోకఁ బోక తోఁటల, బూబాళల కమ్మతావిఁ బొదలిన గాడ్పుల్. భీమ. 1. 95.
సీ. తరుణులుఁ బతులు వాతాయవంబుల నల్లఁ బొలయు వేఁబోకటి మలయ పవను .... భార. విరా. 2. 238.

వేకటుఁడు సం. వి. అ. పుం. 1. హాస్యగాఁడు, విదూషకుఁడు. 2. స్వర్ణకారుఁడు, అగసాలి. 3. పడుచు వాఁడు, తరుణుఁడు.

వేకువ వి. (√ వేగు.) ప్రభాతము, తెల్లవాఱుజాము.
క. ... త,జ్జననీ జనకులు బహువిధ, వినతులఁ గొనియాడి రంత వేకువ యయ్యెన్. భార. ఉద్యో. 4. 390.
చ. ... గుబ్బనఁ బతి దివ్య భవ్య మణిపాదుక లంఘ్రుల సంఘటించి య,క్కనకపురంబు చొచ్చి తమకంబున నన్నిసి పుచ్చి వేకువన్. విక్ర. 2. 105.
గీ. కమ్మ కస్తురి గుళికలు తమ్మిలేమ, నిదుర మంపునఁ బుక్కిట నించి మేలు, కాంచి వేకువ నుమిసె నాఁగమల ముకుళ, కోటరంబుల నెల దేటి కొదమ లెగసె. పారి. 2. 68.

వేగ వి. (సం. వేగః.) 1. త్వర, వేగిరపాటు.
మ. .... అ, ధృతరాష్ట్రుం డవినీతి సేసినను సంధం పంగ రాదంచు వే,గ తెగంబాఱకు .... భార. ఉద్యో. 3. 25.
సీ. నెఱి దప్పి సలిల మన్వేషించుచును వేగవచ్చుచో నొకచోట ... భాగ. 10. ఉ. 454.
2. వేగము, వడి.
సీ. కుండలమ్ములు వేగ కొనిరమ్ము నాలవ నాఁటికి నని పూని నన్నుఁ బనిచె ... భార. ఆది 1.114.
ద్వి. బాణాధి రాజుపై పరగు నాదివ్య, బాణంబు సంధించి బలు వేగ దివియ ... రం. రా. ఉ. కాం. 147. పొ. 5. పం.
మ. ... వా,విరి బ్రహ్మాస్త్రము నిన్న రేశ్వరునిపై వేగం బ్రయోగింపు సు,స్థిరలీలన్ భుమకూరునీకు, జయలక్ష్మీ నిత్య సాంగత్యముల్. విక్ర. 4.123.
క్రి. విణ. (క. బేగ.) దీని యామ్రేడితరూపము వేవేగ = త్వరితముగ.
చ. ... అ, యత ధనువెత్తిసూతు తల యక్కురుఘస్మరుఁ డేసె డొల్ల వే,గ తొలఁగ నీడ్చెఁ దేరు దురగంబులు మూఁక గలంగి సొంపఱన్. భార. శల్య. 1. 241.
చ. మసలక యామిషంబు గొని మార్గము పట్టిన తుచ్ఛసైన్యముల్, వెసఁజని ముట్టి గోధనము వేగ మరల్తము గాక ... భార. విరా. 4. 57.
క. మామా యన్నియుఁ దెచ్చితి, తేమానమి దేల వేగ దీపము వలదా, యాముదము దెమ్ము పొమ్మన, నా మంద విచారుఁడప్పు డంగడి కరిగెన్. శుక. 3. 190.
క. ... వేవేగ నయోధ్యనేల వెంచేయుఁదగన్. భా. రా. కిష్కిం. 493.
మ. నవరత్నోజ్జ్వల దివ్య పుష్పక విమానం బెక్కి వేవేగ వి,శ్రవసుం జేరి నమస్కరించి .... ఉ. రా. 2. 245.

వేగంటి వి. (వే+కన్ను.) సహస్రాక్షుఁడు, దేవేంద్రుఁడు.
సీ. వేగంటి తేరి కావిమెఱుంగు పరుగ వీవలిఁ బాయఁజేయు నుజ్జ్వల రథముల ... చంద్రి. 6. 85.
గీ. దీనిఁ గనుఁగొన్న వేగంటి దేవరకును, వెచ్చ నిట్టూర్పు పుక్కిట వెడలకున్నె ... రామా. 6. 104.
వ. కంసారి మునుపు సారి వెడలిన దారిని దుము దారిగా వేగంటి దునేదారి రాజసమ్మునగు మీస రమ్మునఁ దచ్ఛుభ వాసరమ్మున వచ్చునప్పు డప్పుడవాళ్లేతెంచి. ప్రబంధ. 605.

వేగంటి నగరి మి. వి. (వేగంటి+నగరి.) ఇంద్రుని రాజధాని, స్వర్గము.

గీ. కంటిమో వింటిమో యిటువంటి వాలు, గంటి ధర యందె కాదు వేగంటి నగరిఁ, గలుగు తెలి గంటి తెలిగంటిగములనైన ... దశా. 7.212.

వేగంటివే(లుపు)ల్పు వి. (వేఁగంటి+వేల్పు) సహస్రాక్షుఁడు, ఇంద్రుఁడు.

గీ. రమ్య గాంధర్వ విద్యాధర గురుబుధ కవి ప్రతతితోడ వేగంటి వేల్పుజాడ, సకల సామంత బాంధవ సమితి తోడ, నవ్యమౌక్తిక సింహాస నమునఁ దెలఁగె. ఇందు. 5. 5.

వేగన్నులతఁడు వి. (వే+కన్నులు+అతఁడు.) సహస్రాక్షుఁడు, ఇంద్రుఁడు.

గీ. చేరి జేజేలు మఱి జడదారిగములు, నచ్చరలు గొల్వ వేగన్నులతని మొదలి, రాచనెల వేలిఁ బేర్మి నే రాజు తండ్రి. యతఁడు గొనియాడ నెగడె యయాతి పుడమి. యయా. 1. 19.

వేగన్నులదొర వి. (వే+కన్నులు+దొర.) సహస్రాక్షుఁడు. ఇంద్రుఁడు.

క. వేగరులు వేగ వేగమె, వేగన్నుల దొరను గాంచి విన్నప మనుచున్...మల్లపు. 2. 5.

వేగపడు అ. క్రి. (వేగ+పడు.) తొందరపడు, త్వరపడు.

అ. వేగపడకు మనుజ విభుచేతి బలుపును, జాతు గాక యనిన శూరరేఖ, నగుచు మంత్రి వరుల మొగములు గనుఁగొని, యిట్టులనియెదాన వేశ్వరుండు. నిర్వ. 7. 29.

క...తును సంభావించు నెడనాతఁ డప్పుడుఁ, బాంచాలిం జూపి వేగపడి యిట్లనియెన్. భార. విరా. 2. 39.

క...తముఁ దారెఱుఁగుట వేగప,డమి దాలిమి నిడుపు గలుగుటయు లేని ప్రభుత్వముగలదె... భార. ఉద్యో. 2. 27.

గీ. చలము శోభిల్లు నొండొరు సమయఁ జేయ, వేగపడి పెల్లు నొంచుచో వ్రేటుఁ బోటు, నాటు నగపాటు నొండొరు లోటుపడక, దారుణం బుగఁ బోరి రవ్వీరవరులు. భా. రా. అర. 2. 137.

వేగపాటు వి. (√వేగపడు.) తొందర పడుట, వేగిర పడుట.

చ. వలదని యెంత సెప్పినను వారిరివైకడు వేగ పాటు మైఁ బలుములు నెల్లెడం దొడరఁ బా తెసు భార. విరా. 2. 260.

క. వాలిం గనుఁగొని రఘు భూ.పాలాగ్రణియపుడు వేగపాటునఁ జాలన్, బోలంగ ధర్మార్థ సమే, తాలాపముల నిటు లనియె నాతని తోడన్. భా. రా. కిష్కిం. 251.

గీ....వేగ పాటెల యతఁడు నీ విభుఁడగుటకు, నర్చవాదుల నివ్విటి హారి భజింపు ... ఆము. 5. 82.

వేగము సం. వి. అ. పుం. 1. తాఁకు, దెబ్బ. 2. వడి, త్వర. 3. క్షోభము, అలజడి. 4. ఉద్రేకము, ఉగ్రత. 5. ప్రవాహము. 6. ఉత్సాహము. 7. బలము, శక్తి. 8. (విషాది) ప్రసరణము. (విషాదులు) దేహమున వ్యాపించుట. 9. అతిత్వర, తొందర. 10. బాణప్రసారము, అమ్ముల వడి. 11. కామము. 12. లోపల నున్న యుద్రేకమును వెలువఱుచుట. 13. సంతోషము, ఉల్లాసము. 14. మలవిసర్జనము. 15. పురుషుని వీర్యము, శుక్రము.

ఉ. విప్రకులుండ! వెల్వడుము వేగము నీవును నీ నిషాదియున్... భార. ఆది. 2. 63.

వేగరి వి. (వేగు+అరి[3].) చారుఁడు, వృత్తాంతము దెలుపువాఁడు; తెల్పునది.

క. అట వేగరులగు వారలు, పటురయమున నేఁగు దెంచి పంక్తిముఖున కచ్చటి రాము కార్య గతులు,తృటమున నెఱిఁగించి రతఁడు తల్లడ మందన్. భా. రా. యు. 1610.

చ. వెలువడి త్రోవకున్ భగిని వేగరిగాఁ బదునాల్గు వేల జోదులు పదునాల్గు చేరువలతో మును కోనని కేఁగుదేఁ... చం. రా. 5. 43.

క. కనుఁగొని నివ్వెఱ పడి చేయ్యన మగుడి దశాస్యుఁ జేరి యంజలి బంధం, బొనరించి నిలిచి దేవర, వినుఁడొక వింతయని యనిరి వేగరులంతన్. ఉ. రా. 3. 223.

వేగలము వి. సంక్షోభము, కలఁత.

క. ఈ గతినందఱు యజ న,చ్ఛాగముఁ గుర్కు-
రముఁ జేసి చనుచుండంగా, నాగరిక మేది
విప్రుఁడు, వేగలమున నిలిచి భ్రాంతి వికలుం
డగుచున్. వేం. పంచ. 3. 147.

వేగవాహి సం. విశే. (న్. నీ. న్.) వేగము గలది. వడిగలది.

వేగసరము సం. వి. అ. పుం. వేసడము, కంచర గాడిద.

విశే. (అ. ఈ. అ.) వేగముగాఁ బోవునది.

వేగాలము వి. (క. వేగాల్య.) వేగము.

చంద్రాంగద ముద్రితా ముద్రిత ప్రతులలో నీ పాఠమే కానవచ్చుచున్నది. వేం. పంచ. ప్రతుల యందుమ వేగల మను పాఠము కనఁబడు చున్నది గ్రంథాంతర సంవాదము లేదు. సందర్భానుసారముగ నీ యర్థము చెపఁబడి నది.

సీ. ఈ తళుక్కు వేగాల మెన్న శక్యమె పుల్గునొడి సెల వేసిన ట్లొడిసి పట్టి...చంద్రా. 2. 77.

వేగా(గ)లము వి. వేగము.

క. ఈగతి నందఱు యజన,చ్ఛాగముఁ గుర్కు-
రముఁ జేసి చనుచుండంగా, నాగరిక మేది
విప్రుఁడు వేగలమున నిలిచి భ్రాంతి వికలుండగు
చున్. వేం. పంచ. 3. 147.

(ఇంకను విచార్యము.)

వేగి సం. విశే. (న్ నీ. న్.) వేగము గలది, వడిగలది.

వి. న్. పుం. 1. వార్తావహుఁడు, సమాచారము తెచ్చువాఁడు 2. డేఁగ, శ్యేనము.

వేగించే అ. క్రి. (√వేగు.) జాగరణముచేయు, మేలుకొని యుండు.

ఉ. కొంచక నీవు మద్యములఁ గ్రోలితి వాత్మ
గలంగె నాకు వే,గించిన వాఁడ వీవు కనుకెం
పులు నాకుఁ బెలంగె నన్ను వం.చించిన నీవె
పూఁబొదల (శ్రీ) ఫలముం గనుఁగొంటి వయ్య
యో, పంచశరుండు నా పయిని బాణము వైచె
నిదేమి చెప్పుమా. గంధ. 52.

గీ. అనుచు నటవచ్చి చేలిపను లొనరఁ జేసి,యలసి
వేగింపఁ జాలక యతివలెల్లఁ, గన్నుదమ్ములు
మోడ్చ నక్కలికి యంతఁ, దనదు దండకు రాజు
రాఁదలఁచి లేచి. యయా. 5. 116.

గీ. చేరి యవ్వారి యగు బాష్పవారి ధార,అరుణ
రుచి కన్నుదామర లాని నిదుర, మాన్పరే
యెల్ల వెతఁజెంద మనుజనాథుఁ, డలఁతనట్టులె
వేగించి రనుజులెల్ల. ఉ. రా. 6. 225.

స క్రి. 1. (కాలము.) కడవఁజేయు, కడుపు, పుచ్చు.

ద్వి. ఆ రాత్రి వేగించి యమ్మఱునాఁడు, యా
రనుణులఁ గన్న యచటి కేతేర ... రం. రా.
బాల. 13. పా. 19. పం.

వ. ఓ యవ్వ కుశలంబున నున్న దానవే నిక్కము
ష్యంబైన యీ శక్తి స్థానంబునఁ జిర కాలం
బునంబట్టి యెట్టు వేగించుచున్న దానవు...కళా.
3. 115.

2. సహించు, ఓర్చు.

ద్వి. శశిముఖ యైన కౌసల్య సంపదల, విఱ్ఱవీఁగఁగ
సరి వెలఁదివై యుఁడి, వెఱ్ఱిదానవె యెట్లు
వేగించెదీవు ... రం. రా. అయో. 90. పా.
3. పం.

క. వేగింపరాని వేదన, వేగింపఁగ నంత ప్రొద్దు
వేగియు సఖికిన్, వేగక,యుండెను దైవని, యో
గంబున నంతఁ బతి వియోగము కతనన్. విక్ర.
6. 114.

ద్వి. కొంచె పట్టుటకునై కొంచని యంచ,
యంచఁబో నీకు వే యళివేణి, పట్టినఁ గడునెగ్గు
పుట్టిన నిచట, నెట్టు వేగించెద మిఁకనైన నీవు,
కవకవ నగకు జక్కవ కవబెదరు ... అ.మ.క.
2. 115. పా. 17. పం.

3. చేయు, నిర్వహించు.

గీ. ఎట్లు వేగింతు సంసార మిచటనుండి, యేల నినుఁ
బాసి యొంటి నాకిచటనుండఁ, గలుగనిమ్ము
పెక్కండ్రు బంధులును నాకు, బంధువు గలండె
నాకు నీపాఁటి వాఁడు. శివ.రా. 3. 125.

వేగితము సం. విశే. (అ. ఆ. అ.) త్వరపెట్టఁబడినది.

వేగిని సం. వి. ఈ. స్త్రీ. నది; ఏఱు.

వేగిరకత్తె విశే. (వేగిరము+కత్తె.) వేగిరపాటుకలది, త్వరపడునది.

గీ. ఎంత వేగిరకత్తెవే యింతి కాన, మా మగువఁ గొల్వ వచ్చితిమో మిటారి, యేరిఁ బోలుదు కొలిచిన వారిలోన, సుదతి యాకార గరి మంబు చూచి పలుకు. కువల. 4. 167.

ఉ. .... వీరిఁ గటాక్షములందె యేలఁజాల్, వేగిర కత్తె వీవుచిత లీలఁ దలంతువా వేళ యెంతువో?... విజ. వి. 3. 204.

వేగిరకాఁడు విశ. (వేగిరము + కాఁడు.) వేగిరపాటు కలవాఁడు, త్వరపడువాఁడు.

ఉ. వేగిర కాఁడు మన్మథుఁడు వెన్కను ముందును జూడఁడంతకున్, వేగిరకాఁడు నీ విభుఁడు వీరిఁ గటాక్షము లందె యేలఁ జా,ల్వేగిరకత్తె వీవు... విజ. వి. 7. 204.

వేగిరపడు అ. క్రి (వేగిరము + పడు.) తొందరపడు, త్వరపడు.

గీ. నన్ను గిల్పిష పరుఁడను నిన్ను జనకు, కడకుఁ బుచ్చెద వేగిర పడక నిలుము ... భార. కర్ణ. 2. 331.

చ. అరుగుట సెప్పిరా కతల నాఁకలి దీర్చెద నన్నఁ జాల వే,గిరపడు చున్కి నీయుదర గేహము సొచ్చితిఁ జక్క వచ్చితిన్ ... భా.రా. సుం. 50.

వ. అంత నరుణ కిరణుం డన్వర్థాభిధానుండగుచు వచ్చిన వేగిరపడి వాయునందనుండు సుయో ధను నేఁడ సమయింతు నను సంరంభంబున. భార. భీష్మ. 2. 396.

వేగిరపఱుచు స. క్రి. (√వేగిరపడు.) త్వరపఱుచు, తొందరపెట్టు.

క. రాఁ బనుపుఁడు పార్వతికులఁ, దేఁబనుపుఁడు తెలుఁగు పఱిచి తేరిట నఱువం,గాఁ బనుపుఁడు జయభేరిన్, వేఁ బనుపుఁడు కర్మకరుల వేగిర పఱుపన్. కృ శకుం. 1. 49.

వేగిరపాటు వి. (√వేగిరపడు.) తొందర.

ఉ. ఉల్లము శంకితం బగుచు నుండఁగ వేగిరపాటు మేలె ... భార. ఉద్యో. 1. 165.

ఉ. ... అయోధ్య మా భరతుఁ డేలఁగ నే నియ మించి దేహముం, దక్కెడు వాఁడనైతి క్షమచిత స్థితి వేగిరపాటు లొప్పునే. భా.శా.యు. 490.

ద్వి. యాగ దీక్షితునకు నలుగంగఁ దగునె, వేగిర పాటేల విజ్ఞాని కనిన, ననుజుఁడ తవలోన వని శంబు మండి, కనలెడు శత్రుండుగాదె కోపంబు ... రం. రా. ఉ. 131. పా. 5. పం.

వేగిరపెట్టు స. క్రి. (వేగిరము + పెట్టు.) త్వరపెట్టు, తొందరపడఁ జేయు.

వ. ప్రతీహారి ససంభ్రమ గతిం జని భూవల్లభునకుం బ్రణమిల్లి భూమింజయ ప్రవేశంబు తెలుంగు విన్నవించిన నా రథిక సారథులం జూచు వేడ్క మనంబు వేగిరపెట్టెడు న య్యిరువుర నియ్యో డకుం జయ్యనఁ దోడితెమ్మను విభుని పలుకులు విని ... భార. విరా. 5. 267.

వేగిరము వి. (సం. వేగః.) 1. వేగము.

క. వెరవు మెయిఁదాన కతిపయ, పరిజన సహి తముగ నరిఁగె బటుతురగగతి, స్ఫురణాను మోదలీలా, భరితుఁడగుచు వేగిరంపుఁ బయ నములఁ దగన్. భార. ఉద్యో. 1. 63.

చ. మునుకొని కోవిద స్థపతి ముఖ్యులు శిల్పము లుద్యమింప, న,ప్పని తన వేగిరంపుఁ బ్రియభావ నకుం దగియుండ కుండినన్ ... హరి.ఉ.2.150.

క. హరితేజము హరి కాంతియు, హరి విభవము హరి భయంకరాకృతి హరివే,గిరము హరి విక్ర మంబును, హరియను పేరిటికి లక్ష్మినాపా దింపన్. ఉ. హరి. 6. 22.

2. తొందర.

చ. విను మొక మాట రాత్రి చర వేగిర మేటికి ... ఆము. 6. 28.

చ. ... ఎం,దును గొరలేక నీకు నిదె దుస్సహ కర్ణ నిపాత సూచియై, వినఁబడు గుండె దిగ్గురవ వేగి రమేల దురంబ కోరికన్. రాఘ. 4. 112.

క. మదిరాక్షుల నమ్మకు నయ,విదుఁడవు గద వేగి రంబు వెరవరిఁ జెఱుచున్, బదరకు మీ లెస్స పదిం,బదిగ విచారించి సేయ మంచిది సుమ్మి. సారంగ. 2. 260.

క్రి: విశే. త్వరితముగ.

గీ. కెలని వాకిళ్లు రెండు వేగిరము మూసి, నడిమి వాకిలిఁ దెఱవ నెన్నండు నేర్చు... కాశీ.2.121.

ఆ. మురిసి మురిసి రాలె మునివ్రేళ్ళు వడుముక్కు, చదుకఁ బడియెఁ జీము జాలుకొనియెఁ, దనువు మీఁద ముసరె దోన దోన నీఁగలు, వేగిరంబె పెద్ద రోగమునకు. వరాహ. 9. 79.

వ. చింతా సాగరంబు వేగిరంబ వెల్లి వొడిచెననన్... మనుచ. 3. 9.

వేగిరించు అ. క్రి. (√వేగిరము.) వేగిరపడు, తొందరపడు.

శా. నీకున్నాకు వలంక్రియా కలనముల్ నెమ్మిం బ్రయోగించి యుత్సేకం బిమ్మెయి నావహించుట రయన్ సిద్ధంబు కార్యార్థులై, నాకావాసులు వేగిరించెదరు నానావైరి భూనాయకా, నీక ధ్వంసమొనర్చి మాన్పవలయున్ వేగంబు భూభారమున్. హరి ఉ. 1. 75.

ఆ. ... అల కన్న తండ్రియు, వెరవుమాలి యిటుల వేగిరించె. సారంగ. 3. 186.

క. పూఁట వగు కార్యగతు లొక, నాఁటన్ మఱి నాఁటఁగనెడు నయ కార్యములో, క్కేటం జేయుట మేలగుఁ, గోటలపై వేగిరింపకుము వేనై వన్. రా. వి. 2. 36.

ఆ. తామసించి చేయఁదగదెట్టి కార్యంబు. వేగిరింప నదియు విషమ మగును, పచ్చికాయఁ దెచ్చి పడవేయ ఫలమౌనె ... వేమ. 1. 26.

వేగు¹(వు) అ. క్రి. 1. తెల్లవాఱు, ప్రభాతమగు.

క. వేగుటయు సత్వరంబుగ, నా గాంగేయుండు మించి యనికి న్నడచినన్, సాగర తరంగముల గతి, వేగమ తరతరమ మొనలు వెడలఁ దొడంగెన్. భార. భీష్మ. 2. 167.

సీ.... వేగునంతకుఁ జేసె జాగరంబు. కాశీ. 4. 133.

ద్వి. ఆరాత్రి వేగంగ వందిత స్తోత్ర, పారీణులగు పుణ్య పాఠకుల్ వచ్చి, వీరపుంగవ రామ విజయాభిరామ భూరి విక్రమ న్నిత్యమేల్కనుము.. రం. రా. ఉ. 108. పొ. 11. పం.

మ. వరుసన్ శుక్రుఁడు నాఁడు వేగఁదన చెల్వం జూచి యీ కన్నెకున్, దొరయౌ రూపును బ్రాయమున్ గలిగి చెన్నుం గల్గు పీ నేలతేఁ, దరుదై కల్గెఁ దలంచినట్ల యొడసేయం బోలునే యింక నేర్పరులౌ కొమ్మలఁ బంపుమా తగు పనుల్ గావింపఁ రాణింపఁగన్ ... యయా. 4. 84.

సీ. గీ.... వేగెవాఁగను దెలవాఱె నాఁగతేలే, నవఁగ నేకార్థములు గాఁగఁ దనరు వభవ. ఆం. భా. 3. 99.

2. ఉదయించు, పుట్టు, కలుగు.

ద్వి. ఇల జీవులకునెల్ల నిదె వేగెఁ బ్రొద్దు...ద్వి. హరిశ్చ. ఉ. 1155. పం.

క. కలిగె నొక జాంబవతి వె, న్నెల వడఁబడె దేల వలపు నీతల వేగెన్, బొలియకు వేస తులుగల, పొలఁతులచే పాటువడక పోరాదని యెన్. ఉ. హరి. 3. 115.

ఉ... ఇట్టివి నీతల వేగనే చెలీ. ఆము. 5 56.

పి. తలనే వేగెనా = నీయందే గలదా? అని యర్థము.

క. వల పెక్కడ లేదా యీ, యలికుంతల తలనె వేగెనా యేఁచకిఁకన్, జలిశాలఁ ద్రోఁచి విడువుము, చెలిమిక్కలి మనసు పేద శీతల పాదా. విజ. వి. 3. 50.

3. (కాలము) కడచు.

వ. అనిన విని యశోదాదేవి వేర్వేఱ నమానయించి.

క. మీ నేగులెల్ల వచ్చెద, వేసరకుఁడు మీరు లేక వేగునె మాకుం, జేసెం జేయఁడు బాలకుఁ, డాసురపుం బనులు నిజము లనియెదరు బలే. హరి. పూ. 5. 230.

వ. నీవు కైటభారిం బాడిన నేఁటిపాట ఫలంబు సజలంబుగా నాకిచ్చితేని బీభత్సకుత్సార్హంబగు నీ జన్మంబు వేగు. ఆము. 6. 59.

చ. అలఘు విపన్మహార్ణవము నట్లు తరించి పునర్మహోర్ధతిన్, వెలిగెడు వారిఁదద్రజని వేగ భయంకర లీలఁ దాఁకి పెంపలరఁగ.... రాఘవ. 4. 213.

4. శుభోదయ మగు.

ఉ. కంసుని బాధలంబడు జగంబుల కింతటి వేగుఁ గాతఁ దద్వంశము వేగ వేగుటయు ... హరి. పూ. 9. 83.

క. ఈగతి న త్తఱిఁ దెలతెల, వేఁగిన గంధర్వ పతికి వేగుట విని తా, రాగమున కేఁగి కాంచిరి, రాగమ్మునఁ గొలిచి మను పురాతన ఖచరుల్. మనుచ. 5. 41.

5. బాధపడు, క్లేశము నొందు,

చూ : వేచు.

ద్వి. నా నిమిత్తంబున నారీలలామ, కీ నీచ దుర్దశ నిటు వేగ వలసె .... ద్వి. హరిశ్చ. 1707.

ఉ. అల్పవు బుద్ధి నీక్రియ మహాక్రతు తంత్రముఁ బన్నగాధిపా, కల్పనిఁ బాయఁబెట్టి కనుగానక దక్షుఁడు చేయఁజొచ్చి యా, వేల్పులు దాను దుర్దశల వేగె మహాప్రళయాగ్ని రుద్రువిం, బోలఁగ వచ్చునట్టి పటు భూరి విభుండగు వీరభద్రుచేన్. భీమ 2.9.

వేఁగు[2] వి. 1. రాజకీయ సమాచారము.

క. మాకంటె వాఁడు మునుపుగ, నే కార్యము నేయఁగలఁడో యెఱుఁగము మీరల్, జోకగఁ దత్పరి మెలఁగుచు, నాకేదొక పనికి వేగు నడపగవలయున్. ప్రభా. 1. 114.

చ. అపుడు తమంబు చొవ్వు దెలియన్ సమయోచిత వేషధారియై, తపనుని యాజ్ఞఁగైకొని ముదంబున వేగున కేగుదెంచు దూ,త పగిదిఁ జూడ నొప్పె నుదితంబయి తూర్పున వేగుఁజుక్క యా, నెపముననో తదాఖ్య ధరణిం బ్రతిపాదిత మౌట దానికిన్. కవిరా. 5. 217.

క. కింకరుల చేత వంతన్, లంకకు వేగంపె నందిన వ్వాని యంకా,పొంకాలు దరిగొనంగ ని,రంకుశ సాహస సమర్థుఁ డగు దశముఖుఁడున్. రామా. 7. 49.

2. చారుఁడు.

సీ. పరిమిత పరిచార పరిగతుఁడని తన వేగులు చెప్పిన వివిధయాన, పాత్రముల్సమకట్టి ... దశకు. 11. 22.

గీ. అరులకడ నిజభూమియం దనుజ తనుజ, బాంధవామాత్య మిత్త్రులఁ బారవేష,ధరుల వేగులఁ గాఁబెట్ట ధరణిపునకు, వలయు నొండొరు నెఱుఁగని వారిఁగాఁగ. భా. శాంతి. 2. 279.

వేగుఁజుక్క వి. (వేగు[1] + చుక్క.) శుక్ర నక్షత్రము, వేకువజామున పొడుచు నక్షత్రము.

గీ. ఉదయగిరి మీఁదఁ గోపురంబుండి నిగుడ, నహిత రవి రశ్మిచే బద్ధుఁడగుచుఁ దోడి, బలఁగమైనట్టి చుక్కల వలసత్రోవఁ, జూపనేతెంచె నన వేగుఁజుక్క పొడిచె. మనుచ. 3. 54.

చ. ...ఒంటిమైబయటనుండక పొమ్మని వేగుఁ దెల్ప వ,చ్చిన గతి వేగుఁజుక్క పొడిచెం జనె రాజును బశ్చిమాద్రికిన్. సారంగ. 2. 185.

క. కనుఁగొంటివె యది చక్కన్, మనసిజనృప కీర్తి రుచి సహజపు మొక్కన్, మినుకుల కులముల యిక్కన్, విను చిక్కం జొక్క మైన వేగుం జుక్కన్. శుక. 2. 268.

వేగుఁబోక = వేఁబోక వి. జా. (వేగు[1] + పోక.) ప్రభాతము, ప్రత్యూషము, తెల్లవాఱుజాము.

ఆ. వెలరు వాఱు దీవియల నల్ల నల్లార్చ, సోర్ణ గండ్లయందుఁ జొచ్చి నుడిసి, తిరిగి వేగుఁబోక తెమ్మెర వెలదీఁగ, కొవల వంకలొత్తుననలఁ బ్రోచు భార. ఉద్యో. 2. 112.

క. వేగుం బోకల మేల్కని, భాగవతోద్గీయమాన భగవద్గీతా, రాగంబులు విని మదిను,ద్వేగంబు వహించుఁ జేదుదిన్న విధమునన్ ... నైష. 7. 129.

చ. ...ఇం,ద్రియముల పండువయ్యెను సతీపతి కోటికి వేగుఁ బోకటన్. కవిక. 4. 188.

క. ఈ రేయి వేగుఁబోకటఁ, జారాయణ యేమి చెప్ప జనులెన్నడు నె,వ్వారును నెచ్చటఁ గానఁగ, నేరని చోద్యంబు గంటి నిక్కము వినుమా, కేయూర. 4. 29.

వేగుజాము వి. (వేగు[1] + జాము.) తెల్లవాఱుజాము. సూర్యోదయమునకు ముందు పదున్నర గడియల కాలము.

ఆ. వేగుజాము గలుగ వెడనిద్రఁ బొందదు.. భార. అర. 5. 308.

ఉ. కుప్పసముల్ వదల్చి వలి గుబ్బల నొత్తిరిహత్తి వేగుజా,మిప్ప లలర్చ గాడ్పుల కథీశు...అము. 5. 104.

మ. అకటా యేమని దూఱుదాన మిము వాథా వేగు జామయ్యె...కళా. 4. 112

వేగుపాటు వి. (వేగు[1] + పాటు.) వేఁబోక, ప్రభాతము.

ఉ. ఇమ్ములఁ బశ్చిమాంబునిధి కేఁగు నెడందగ వారకన్ మయూఖమ్ములనెన్ని కుంచితముగా నొనరించిన ప్రేళ్ళరక్తిలోఁ, గ్రమ్మఁగఁ బ్రాక్ప్రవృద్ధ రవి రశ్ములఁ బద్మిని వేగుపాటునం, గ్రమ్మఱ లెక్కబెట్టె ననఁగా వికసించె సహస్ర పత్రముల్. వేం. పంచ. 4. 316.

వేగురు = వేవురు న. బ. వేయిమంది, సహస్ర సంఖ్య గలవారు. అనేకులు, పెక్కండ్రు.

వ...పదుండ్రు నూర్గురు వేగురు లక్షకోటి సంఖ్యాకులుం గూడికొని...దశా. 2. 162.

గీ. ఆతని కూఁతురు శర్మిష్ఠ యనఁగ నొప్పు, గూర్మి సకియలు వేగురు గొల్వనెపుడు, నా చెలియఁ గూడి యీ కొమ్మ యాడుకొనుచు, నరమరలు లేని చెలుముల వనఁగి పెనఁగి. యయా. 3. 50

వ...అఖల దేశాల వెలికి వేగురున్ను చేయించ్చిన ధమ్మకము. దశా. 4. 774.

వేగురుఁజుక్క వి. (వేగు¹+చుక్క.) వేగుఁజుక్క. 'సంధిని వర్ణాగమము.'

మ. పొడమె న్వేగురుఁ జుక్క కాల ఫణ భృద్భోగోల్లస ద్రత్నమై...పారి. 2. 53.

క. రక్కసుల గురువు గురునకు, వెక్కసమగు మతికి నిరవు వెరవుల కెల్ల, న్దిక్కు నుతికెక్కు వేగురుఁ, జుక్కదివి న్వీటులు గడుసు జుక్కనఁ బొడిచెన్, వి. ప్ర. 3. 47.

ఉ. చుక్కల ఱేఁడు తూర్పుదెస జొదుతనుంగురు సంగరార్థమై, యుక్కన దారసిల్లునని యుక్కశమంపిన రీతి వేగురుం, జుక్క సురేంద్ర దిక్కునను శోభిలె...శశాం. 4. 126.

వేగు(ల)వాఁడు వి. (√వేగు.) రాజ్య సమాచారము తెల్పువాఁడు, చారుఁడు.

క. మొదల నొక వేగువానిం, గదలరయఁగ బనిచి పిదపఁ గార్యము సేయం, బదిలమని పలికె శరభుఁడు, పడపడి మైందుండు నట్లు పలికెఁ బలుకుఁడుస్. భా. రా. యు. 172.

ద్వి. పదపడియుదు రాజుపై దినవాథుఁ, డదెవచ్చెనని చెప్ప నరుదెంచు రీతి, వేగువాఁడును బోలె వేగురుఁజుక్క, బాగుగా బొడిచినఁ బలపల వేగె...ద్వి. హరిశ్చ. పూ. 547.

గీ...మహనీయ వైభవ మెసక మెసఁగ, వఱలు నరపతి మందిర ద్వారభూమి, సేర వరిగి యా వేగుల వారు ప్రీతి. భార. విరా. 3. 74.

ద్వి. వేగులవారిచే విన్న వార్తలకు, వేగ నిస్సాణంబు వ్రేయంగఁ బనిచి ... రం. రా. యు. 335. పొ. 29. పం.

వేచ నం. వి. అ. స్త్రీ. జీతము, కూలి.

వేచేందము(లు) వి. (వేయి+చందములు.)

ద్వి. వేచందములఁ గృపా వివశుఁడై యీవఁగాచిన పిదపఁ గుక్కల కిచ్చినట్లు...ద్వి. పరమ. 2. 61. పొ.

వేచు¹ న. క్రి. ఎదురుచూచు, ప్రతీక్షించు.

చ. విమమరిఁ జంపనుం జెలుప వేచుట లెస్సప్రతాప భాషణం, బున వెడ నుల్లి కుట్టులను బొంకుల వానిఁ గలంగఁ జేసి రేఁ, చినఁ దనపూఁవుదప్పు ...భార. శాం. 3. 20.

సీ. ధార్తరాష్ట్రులు మాతతనయ సౌబలులును జెఱుపన వేతురు చిన్న నన్న...భార. విరా. 1. 47.

క. ఈ చందమువఁ దెఱపులు, వేచియుఁ బయిఁ బూఁచిలాంచి వేసియుఁ బైపైఁ, ద్రోచుకుధిరమునఁ దడిసిరి, పూచిన మోదువుల తోధఁ బుట్టువు లగుచున్. ఉ. హరి. 3. 63.

వేఁచు² న. క్రి. (√వేగు.) బాధపెట్టు, క్లేశము నొందించు. (ఈ యర్థమునం దిది నిరనుస్వారమనుటకు ఈ క్రింది భారత ప్రయోగము నిర్ధారకము.)

ఉ. కీచక కోటిచేత నొక కీడును బొందక వచ్చితమ్ముని, న్వేచిన దుర్మదుఁడు ఃమునిఁ గొలువం జనెనమ్మ యంత బో, కేచిన నూతులీ యొడలికింత యసాయ మొనర్తురమ్మ వే, కాచి విరోధులం దునుమఁగానిటు మట్టుదురమ్మ నీ పతుల్. భార. విరా. 3. 44.

శ్లో॥ దష్ట్వా సైరంధ్రి ముక్తాసి దిష్ట్యాసి పునరాగతా, దిష్ట్యా వినిహతా స్సూతా యేత్వాం క్లిశ్యన్త్యనాగసం. సం. భార. విరా. 28. 28.

ఉ. కాఁక నెదిర్చి సంగరముఖంబున హెచ్చిన రాజ వంశముం, గూఁకటి వేళ్లతోఁ బెఱికి గోత్ర వధంబును జేసినట్టి యా, ప్రేఁకపుఁ గీడుగాక ప్రజ వేచఁ దలంచిన గోరుచుట్టుపై, రోఁకటి పోటు చందముగ రోసి జనుల్ నముఁ జూచి తిట్టరే. జై. భా, 1. 64.

వేచేంగులపాగ వి (వేయి + చుంగులు + పాగ.) సహస్రఫణుఁడు, వేయి పడగలు గల వాఁడు, శేషుఁడు. (ఆప్ర. శ. ర.)

వేటు = ప్రేటు వి. (√ వేయు.) 1. దెబ్బ, హతి.

మ. మద దంతావళ దంతముల్ నఱకు నమ్మాత్రవంతు లుద్భ్రాంతతన్, బెదరం బల్లము గుజ్జమున్ రవుతునున్ వేటారు తుండెంబులై, చెద రంగా...వ్రిక. 6. 79.

క. ఒకయే టొక పో టొక వేటొక యాటొక ముట్టిపాలు నొందక తం,డక్కడ పుటలుమాన్పె నొక్కం, డకలుష దివ్యాస్త్ర తతుల నదియట్లుం డెన్. కకు. 2. 104.

ద్వి. అరుదుగా రౌతుల హయముఁ బల్లమును, దురమున వేటాఱు తునియలు గాఁగ...హరిశ్చ. పూ. 182.

2. వైచుట, వేయుట.

సీ...అచ్చులోన నే యచ్చైచనఁ గైకొని మాట లాడిన యట్లు వేటు గలుగఁ, దలపు గతి వచ్చు గోరిన దాయమనఁగ, శకుని జూదము దీని యచ్చౌక యనఁగ, గెలుపు వాయది కాయొద్దు గెలువనేర్చి, యెల్లఁ బిడికిళ్ళ విడిపించి యేన కొందు. ద్వా. 10. 88.

వేటుగజ్జెలు వి. బ. (వేటు + గజ్జెలు.) నాట్యమందు కాళ్ళకు కట్టుకొను గజ్జెలు.

గీ. వేటు గజ్జెలు మద్దెలల్ వీణచెంగు, మురళి సారంగ తిత్తి కిన్నెర రబాబు, శంఖతాళాది వాద్యముల్ సరసరీతి, పాటశ్రుతిఁ గూడి నాద మేర్పాటుచేయ. మల్హుపు. 4. 64.

వేట్లాడు అ. క్రి. (వేట్లు + ఆడు.) దెబ్బలాడు, కొట్లాడు.

వ. తలంకక బింకంబున నంకంబునకుఁ జంకించక వేట్లాడ నగ్గలిక డగ్గరు నవియును. (ఇది చకోర విహార వర్ణనము.) ఘటికా. 2 146.

వేడ సం. వి. ఆ. స్త్రీ. ఓడ, పడవ.

వేడబము వి. (సం. విడంబః.) 1. వంచన, మోసము.

మ. కని యద్దేవుని తోడ వేడబమునం గప్పంబు గార్యంబుగా, నముఁ బుత్తెంచుటఁ జెప్పనోడితి... ఉ. హరి. 4. 182.

మ. తలఁపుల్ చిచ్చులు మాట లుజ్జ్వల సుధాధారల్ విభుండైన పువ్విలుతున్ మెచ్చర యన్యులన్ వలతురే విశ్వాసమున్ లేదు క్రూరలు తోడుం బతినైనఁ జంపుదు రధర్మల్ నిర్దయల్ చంచలల్, వెలయాం డ్రెక్కడ వారి వేడబములా వేదాంత సూక్తంబులే. భాగ. 9. 417.

ఆ. వేడ్క మీఱఁగాను విప్రులు చూడంగ, వచ్చి చక్రియజ్ఞ వాటిలోన, జేరి ద్విజుల నడుమ సిరి తోడఁ గూర్చుండి, విడెము సేయుచుండె వేడ బమున. వేం. మా. 1. 139., కాశీ. 6. 89.

2. మాయ, కపట ప్రవర్తనము.

ఆ. విలయ కాలమందు విశ్వంబు నీ పెద్ద,కడుపు లోన దాఁచు కడిమి మేటి, నటుఁడ వీవు నేఁడు నాగర్భజుఁడ వౌట, పరమపురుష వేడబంబు గాదె. భాగ. 10. పూ. 129.

చ. సబలు నశక్తుఁ జేయుదు వశక్తు బలాఢ్యునిఁ జేయు దజ్ఞునిన్, విబుధు నొనర్తు నవ్విబుధునిన్ జడుఁగా నొనరింతు వెల్లెఱుం,గబడు భవత్ప్రభావ మజకంతుహరాదు లెఱుంగలేరు వే,డబములు గాక వైహిక జడత్వము లున్నవె నీకు రాఘవా. ఉ. రా. 5. 229.

3. నడవడి, ప్రవర్తనము.

గీ. తపమునకు విఘ్నకరియంచుఁ దలఁపఁడర్కుఁ, డొలయు వర్షావధూటి పయోధరముల, వేయి కరముల నింపె నవ్వేడబమున, నపుడ కాంతించె నతని మహాతపంబు. కృ. శకుం. 1. 39.

4. వేషము.

సీ. అస్త్రంబు ధరియించు నఁట తపస్వియు నై యిట్టి వేడబము లెయ్యెడలఁ గలవె ... కాశీ. 7. 46.

చ ప్రబలతర ప్రభుత్వమున భాసిలు ఫాదుషహో యొసంగఁగా, నిబిడ తమ ప్రభావమున నేర్పు మెయిం గొనినాము గాని సా. హెబు నవుబత్తు దీని నెవరేని యెఱుంగక యుండ దొంగ వే, డబమునఁ దెచ్చికొంటిమె తడం బడకిట్టు లనంగ న్యాయమే. రంగా. 2 216.

విశ. మనోజ్ఞము, చక్కనిది.

సీ. ఈ వేడబపు మొల్ల పూవు క్రొం బొదరింటఁ జాన యుంచుక సేపు సంచరించె, నీ నిగారంపు ద్రాక్షాలత నికాయ శాయమానాతరంబుల కడ నొకింత సేపు నాశిక పత్త్రాక్షి సేదఁ దీర్చు కొనియెఁ గన్గొన రమ్మ యో కొమ్మలార. రసిక. 4. 43.

వేడము = వేలము వి. మండలాగ్రము, ఖడ్గము.

చ. ... వేఁడి వేలుపుం, గొదమలు దార పావ కుని కుఱ్ఱలు చిచ్చఱకంటి నెచ్చెలుల్, తుది జము వేడముల్ పిడుగు తున్కలు వానర వీరు లొక్కటన్. రామా. 7. 180. (శ. ర. సా.) (తుదజము వేఁడుముల్, అని ముద్రిపా.)

నం. వి. అ. న. రంధ్రములు లేని గట్టి మంచి గంధపు చెక్క.

వేడించు నం. క్రి. పరివేష్టించు, ముట్టడించు.

ద్వి. అదె కపి సేనతో నా రాఘవుండు, విడిసినాఁ డీలంక వేడించి యింకఁ, గడిమి నెన్నఁడు చూపఁ గలవాఁడ వీవు ... రం. రా. యు. 848. పొ. 29. పం.

ద్వి. అక్షీణబలకరి హరి రాజరాజ, దక్షౌహిణులు పదునైదు నెన్మిదియు, కూడికొల్వఁగ వచ్చి కుటిలుఁడై మధుర, వేడింప విని క్రొవ్వి వేడింపకున్న, గాదని బలుఁడు సంగత రమా బలుఁడు ... అ. మ. క. 3.170. పొ. 18 పం.

ద్వి. తవిలి యా వనదేవతలు వనశ్రీకి, సవరించు దీపికా స్తంభంబు లనఁగ, మొగశిరో మాణిక్య ముల పాఁపఱేలు, తగిలి వేడించు చందనములు గడచి .... ద్వి. పరమ. 5. 371. పొ.

అ. క్రి. వ్యాపించు, ప్రసరించు

ద్వి. చనిన పిమ్మట నల సౌధు దామములు, తన కొప్పునం ఋూని తన కొప్పుతోడ, మించులు జలదంబు మీఁద వేడించు, సంచున నొసపరి సవతుగాఁ జుట్టి ... ద్వి. పరమ. 5. 381. పొ.

ద్వి. చినుకు సోయగమున జీవరత్నములు, మెలఁ గెడు జాడఁ భ్రామినుకు వజ్రములు, తులకింప జలజల తూర్పెత్తినట్టి, మెలపున వలపుఁ దెమ్మెరలు వేడించు, నలువున ... ద్వి. పరమ. 3. 170. పొ.

న. క్రి. చుట్టివచ్చు.

ద్వి. చటుల మృగాళిపై శార్దూల ములుకు ఘటన నాఁబోతుఁ గడిమి వేడించి, మల్లడి గొన నొక్క మఱి మల్లరముల, దల్లుపల్ గొమ్ము లుద్ధతి నొల్లగిల్ల ... అ.మ.క. 5.26 పొ.4.పం.

వేడుక = వేడ్క వి. (√వేడు.) 1. కుతూహలము, ఉబలాటము.

సీ. మునిదత్తకుగు మంత్రమున గోఁతి కన్నియ నాఁడు వేడుక దినవాథుఁ దనకుఁ, బ్రత్యక్ష ముగఁ జేసి పడయుట. భార. శాం. 1.16.

క. వేడుకపుట్టిన జూదం, బాడునె ధర్మజుఁడు ... భార. ఉద్యో. 1. 24.

క. నా మోహము నా వేడుక, నా మానము నా ప్రియంబు నా తగులము నా, ప్రేమమ్మును నా తెగువయు, ఛామము బొందంగ నూరక యె పోవుడునే. హర. 7. 131.

గీ. తెలియ నానతి యిమ్ము సందియము దీఱ, వినఁగ వేడుకయయ్యె నవిస్తరముగ ... పారి. 1. 36.

2. అభిలాష, కాంక్ష.

ఉ ... లక్ష్మి గనుగందని వేడుకఁ గృష్ణరాయనిం, జేరునకాక వావినెక్కఁ జెందునె సోదరుఁడైన రుద్రునిన్. ఆము. 1. 38.

క. అనఘా యిది యెంతటి పని, విను నా దెస నీకు నింత వేడుక గలదేఁ, గనుదెఱచి చక్కఁ జూడుము, మనలో మనకింత గలదె ... భోజ. 4. 235.

సీ. ... కుముద బాంధవుని తోడఁ.

గీ. దోడు నీడయి క్రీడించు వేడుకలర ... దశా. 1. 45.

3. సంతోషము.

గీ. సహజ కరుణా కటాక్ష వీక్షణ విశేష, దీపితాశేష ధనకృతార్థీ కృతార్థి, కలితచాటు సుధాపూర్ణ కర్ణుఁడగుచు, నిండువేడుకతోఁగొలువుండు నపుడు. విక్ర. 1. 106.

చ. విశదముగా నెఱింగి కడువేడుకఁ బొంగి సుమాలి యయ్యెడన్...ఉ. రా. 2. 211.

శా... శ్రీ వారిమణిఁ బోలు వేంకమ వరించె న్వేడుకల్ మీఱఁగన్. దశా. 1. 55.

4. వినోదము.

ఉ. లేమ యొకర్తు వేడుక వశీక వశీకరణంబు జాతిగా, భూమియ దాను బన్నుకొని ... నైష. 3. 98.

ద్వి వేడుక జట్టి గావించి నాపూన్కి వీడనాడకు... ద్వి. హరిశ్చ. ఉత్త. 1485.

వ... వేడుకకుం జూడవచ్చిన... అము. 4. 35.

5. ఉత్సవము, సంతోషకరమగు కార్యము.

ఉ. వేడుక నిట్లగణ్యరుచి విభ్రమ ధన్యయ గేంద్ర కన్యరాఁ, జూడఁ దలంచి నిల్చిరి వసుక్షితిపాల పురీ పురంధ్రికల్ ...వసు. 6. 64.

క. అని మధుర వచన రచనల, దనుజేంద్రుని నలరఁజేసి తగ మజ్జన భోజన విధులతండు వేడుక, లొనరింపఁగఁ దృప్తిఁ బొందియుండెడు వేళన్. విక్ర. 2. 152.

6. విలాసము.

సీ. పెనిమిటి గలదాన నని కాటుక ధరింప వేడుకలా యంచు విఱిచి కట్టు...శుక. 2. 115.

మ. బలి దైత్యేశ్వర కంటె యీ గిరిదరీ భాగంబుల న్వేడుకల్, పొలయం గ్రీడలు సల్పు కిన్నరవతుల్...దశా. 2. 153.

7. అవలీల, హేల.

మ. కొనిరొం గంచుకముల్ సముద్భట పటద్ఘోటీ భట ప్రౌఢిఁ గై, కొనియె న్వేడుకఁ జీడికోటయహిత క్షోణీశులల్లాత...కాశీ. 1. 33.

వేడుక(ల)క త్తి(త్తె)యు. వి. (√వేడుక.) 1. వేశ్య.

చ. విను మది నాకలోకమున వేడుక కత్తియ దాని దానవి, జనన విధాన మొక్క మునిశాపము చెంది మహోదయంబునన్, అనునది ... కకు. 4. 141.

గీ... కలికి వేడుకకత్తె శ్రీ కామకోటి, గనయు నేకామ్రనాథునిఁ గరిగిరీశు. కాశీ. 3. 107.

ఉ. వేడుక కత్తెనంచు రతివింతల నిన్ ప్రేమ యుంపఁ జూతునో, మోడి వహింతునో భువన మోహన నేనని కాకయేల పెండ్లాడితి వంచు. రాధా మాధవ సంవాదము. 2. 29.

2. వ్యభిచారిణీ, జారిణి.

ఆ. వారి వాదు సూచి వారింపఁగా వచ్చి, యేర్పరింపలేక యెల్ల మునులు, నమర వరుల నడుగనా వేడుకల కత్తె, యెఱుఁగుఁ గాని యితరులెఱుఁగ రనిరి. భాగ. 9. 380.

వేడుకకాఁడు విజ. (వేడుక + కాఁడు) 1. కౌతుకవంతుఁడు, ఉబలాటము కలవాఁడు.

క. పాఱెడు నీరెడ ద్రెవ్వగ, దాఱ బెడదమైన యెండ దనుకఁ గని పురంబాఱె మడువంత వేడుక, కాఱులు జాలరులు పొంచి క్రిందు కొనంగన్. భార. శాం. 3. 192.

2. కాంక్ష కలవాఁడు, అపేక్ష కలవాఁడు.

క. కయ్యంబుల వేడుక కాఁడయ్యున్నత కలహ కేళికా కాంక్షకుఁడై, నెయ్యమున వచ్చె నారదుఁ, డయ్యెడ దివినుండి వారి నభిదర్శింపన్. రాఘవ. 2. 78.

3. విలాసవంతుఁడు.

గీ. దండ కూకంబు కలలోనఁ దరుణిఁ గూర్చుఁ. గాంత కలలోన దండకూకంబునునుచు, చెట్టవేడుక కాఁడో రత్నేశ్వరుండు, జంపతులఁ జేయుదాఁకను జేలము కొనియె. కాశీ. 6. 172.

4. క్రీడాసక్తుఁడు.

ఉ. నెత్తము మీఁద గౌతుకము నిర్భరమై జ... యించె నిప్డు మా, చిత్తములందు నీవు గడు... జిత్రపు జూదరి వాత్మలోన నుద్వృత్తుఁడు సీరపాణి కడు వేడుక కాఁడతనిన్ జయింతు వే, మి త్తజి మమ్మొకింత గదియింపు మొనర్పు... తత్ప్రసంగమున్. హరి. ఉ. 3. 227.

ఉ. తోడి కుమారులున్ సఖులు దూరము వంద... కారవిందముల్, మోడిచి ఫాలభాగము... మోపి నమస్కృతు లాచరింపఁగా, నాడు... నుండెగాని ముని కంజలి సేయఁగ నేరఁడయె... న, వ్వేడుకకాఁడు పుట్టదొక వేళ వివేకము... దొడ్డవారికిన్. కాశీ. 6. 5.

5. వినోదకరుఁడు.

క. ఆడెడు వారల కిచ్చును, పాడెడు వారలకు నిచ్చు బట్లకు నిచ్చున్, బాడబ వరులకు నిచ్చును, వేడుకకాండ్రకు నిచ్చు వివిధార్థంబుల్. విక్ర. 2. 164.

క. సంగడి లోకము లన్నియు, మ్రింగుచుఁ గ్రక్కుచును బయల మెలఁగించుచును,ప్పొంగెడు వేడుక కాఁడటు, మ్రింగుడు వడె బకుని చేత మీఁదెఱిఁగి నృపా. భాగ. 10. పూ. 446.

వి. 1. ఉపపతి, జారుఁడు.

వ.....మంత్రి నందనుండు జార చోరవిటధూర్త వర్గంబులం గూడి వేడుక కాఁడై పుణ్యస్త్రీల నిలువరునఁ జెఱుచు చున్న వాఁడు...శివరా. 3. 18.

క...విను మే వగనైన నీదు వేడుక కానిం, గొని తెచ్చెద మచ్చాతురిఁ, గనవే నేఁడనుచుఁ బల్కి గ్రక్కున వెడలెన్. శశాం. 4. 45.

2. విటుఁడు.

మ. ఒక యేకాదశి నాఁటిరేయి సముల్లై యున్నట్టి రోవెట్టు వే,డుక కాం డ్రెవ్వరు రామిఁ బల్లవుఁ డొకండున్ లేక లోఁగ్రాఁగి శ,య్యాకడన్ నిల్వ సహింప కిల్వెడలి యాతాయాతరీతిన్మనో, వికలత్వంబున వాడవాడల విటాన్వేషంబు గావించుచున్. వై జ. 2. 89.

ఉ. వేడుకకాండ్రకై తిరుగు వేశ్యల నాడిన జాడ నన్ను ని, ట్లాడఁగఁ జాడియానె ... ఉ. రా. 4. 204.

వేడుకచేయు అ. క్రి. (వేడుక+చేయు.) కుతూహలపడు.

సీ. గంగానదీ విలోకన మాత్ర వాఙ్మనః కాయ సంభవమైన కలుషమణఁగు, వినిన వేడుక చేసి నను గనుంగొనినఁ జే నంటిన మునిఁగిన నవఘ చరిత...జాహ్నవీ. 1. 26.

వేడుకజూదము వి. (వేడుక+జూదము.) వినోదము నకై యాడు జూదము.

వ్యావ. బలరాముఁడు రుక్మితో వేడుక జూదమాడె నందురు.

వేడుకపడు అ. క్రి. (√వేడుక.) కుతూహలపడు, ఉబలాటపడు.

క. నమ నీతఁడు వేడుకపడి, కొనివచ్చెను వీని తోడి గోష్ఠికి దగులై, యునికి తగ దితనికొక మే, లొవరించి యథేచ్ఛఁ జనుట యుక్తము నాకున్. భోజరా. 2. 112,

క. వచ్చితి రథంబు దెచ్చితి, విచ్చేయు మటన్న సీత వేడుక పడుచున్, బొచ్చెంబు లేని కృప సెల, విచ్చెద పతి యనఘ పోదమే వనములకున్. ఉ. రా. 6. 280.

న. క్రి. కోరు, అపేక్షించు.

ఆ. విష్ణుఁ జూడ నీవు వేడుక పడితి నా,కైన సజున కైన నరిది విష్ణు, దర్శనంబు ... భార. శాం. 2. 245.

వేడుకసలుపు అ. క్రి. (వేడుక+చలుపు.) క్రీడించు, భోగించు.

క. కావువఁ బర కాంతా రతి, ధర్మ మార్గ గతి దప్పక యి,చ్ఛావృత్తి నాత్మ భామినితో వేడుక సలుపవలయు దురిత విదూరా. వి. పు. 4.224.

వేడెము వి. (క. వేడె.) 1. అశ్వగతి విశేషము, గుఱ్ఱముల మండలాకార గతి.

శా. ...గోత్ర ధరాధరేంద్రములు వ్రీలన్ లీలమై వేడెముల్, దోలున్ ధేయని యక్ష కిన్నర పురుస్తోమంబు లాటాడగన్. రాజ. చ. 2.29.

చ. పతి యల తేజినెక్కి నరపాలురు గొల్వ హాయాధి రోహ పాం,డితి సరిదాఁట్లు జోడవలు నిబ్బరమున్ రవగాలు వేడెముల్, జతనము మీఱఁజూపి ... చంద్రా. 2. 70.

సీ. గడగడ వడఁకి వల్గడ గడల్ విడచి కకావికలై పోయె గడల పౌఁజు, చేతి క్రోవులు వైచి భీతిఁ జైవులుజారె బగ్గము పాడై తుపాకి మూక, కేడెముల్ విడి మాని వేడెముల్ పంచ బంగాళమై పాఱె గుఱాల వారు ... రా. వి. 5. 15.

2. మండలగతి, చుట్టు తిరుగుట.

సీ. పద్మాలయోదర ప్రౌఢ సారసవీథి నంచల వేడెంబు లరసి కొనుచు ... వసు. 6. 97.

క. దాడింబ పండ్లకై వెస. వేడెంబులు బెట్టెఁ జిలుక విరిబోఁణీ నీ,కోడె చనుగుబ్బ కవకై, వేడుకఁబడి తిరుగు నమరవిభు మదిఁబోలెన్. అహ. 2. 96.

సీ. ధమ్మిల్ల సురతరు స్తబక వాసన కళుల్ జుమ్మని చుట్టు వేడెమ్ము గొనఁగ. ఘటికా. 2. 97.

వేడెవెట్టు స. క్రి. (వేడెము+పెట్టు.) పరివేష్టించు, ముట్టడించు, చుట్టుముట్టు.

ఆ. చౌకళింప కుండఁ జతురంగ బలముల, సొరిది వేడెవెట్టి చుంచు బిగియఁబట్టి, చదివి నొసలి పట్టిక మీఁదఁ గ,న్పట్టి మెఱయు బిరుదపద్య మపుడు. జై. భా. 7. 147.

పరివేష్టింపఁ జేయు. (శ. ర.)

వేడెవెట్టించే స. క్రి. (√వేడెవెట్టు.) పరివేష్టించు, చుట్టుకొను.

వ. లంకకుఁ జని విడిసి వేడెవెట్టించి లగ్గలు పట్టించిన ... భాగ. 9. 289.

వేడెంపుగట్టు వి. (వేడెము+గట్టు.) చక్రవాళపర్వతము.

శా. కేళీలోలుఁడనై భుజాంగదముగాఁ గీలింతునో కాక డా, కాలం బెట్టుదునో నిజాంక కటకా కారంబునన్ గ్రాలఁగా, వ్రేలం ద్రిప్పుదునో యెఱుంగఁ బడ నవ్వేడెంపు గట్టైతెదన్ ... రామా. 7. 65.

వేడ్క=వేడుక వి. 1. సంతోషము. (దీని యామ్రేడిత రూపము వేవేడ్క.)

గీ. ... బహు భక్ష్య భోజ్య లేహ్య, చోష్య పానీయముల మధుసూదనుండు, సారెఁగొని యాడుచును వేడ్క నారగించె. పారి. 2. 19.

గీ. ... జన్నయ సిద్ధమంత్రి, కొలువు గూర్చుండి వను వేడ్కఁ బిలువఁ బంచి ... విక్ర. 1. 19.

గీ. జానకీ నాథ సురలిట్లు శార్ఙ్గిచేత, నభయ దానంబుఁ గొని వేడ్క నరిగి, రంత ... ఉ. రా 2. 2.

మ. ఎలమిం దుమ్మెద మ్రోఁత వాసె రవళై యింపొంద మత్తిల్లు కో,వెల సీ కారుల కూఁక సాట లమరన్ వేవేడ్కతో నాలిగా,డ్పుల పేరం గల నట్టువుల్ గఱపఁ గోపుల్ నూపులేఁ దీవ పా,త్రల కయ్యామని పూవు ముత్తైపుసరుల్ దాల్పంగ నిచ్చెఁగడున్. యయా. 4. 12.

2. కుతూహలము.

మత్త. వేఁడికోలుచితంబె కావున వేడ్కతోఁ జని సోమకున్ ... భార. ఆది. 5. 218.

ఆ. అతఁడు చిఱుతనాఁడె యాచార్య కులమున, వేడ్క వేదశాస్త్ర విద్య లభ్యసించుచుండ ... ఆము. 4. 41.

సీ. గీ. ... మేనకాదేవి కుదయించె మేలు వేడ్క. హర. 8. 20.

3. అపేక్ష, కోరిక.

ఆ. శాలకేళి మీఁది భరము గ్రమంబున, విడువఁ గళల యందు వేడ్క సొనిపి, నయముతోడ నర్తనంబుల శిక్షింపు, నెంత కేడుగడయు నీవ కాదె. భార. విరా. 1. 251.

క. ఒదవెడు తృష పెల్లిదమున, వదనము వఱువట్లు వట్టె వానిత రాజ,న్నదిరా రనమానఁగ నా, హృదయంబున వేడ్క యెసక మెసఁగెడుఁ దరుణీ. భార. విరా. 2. 88.

4. వినోదము.

క. కలిమికి భోగము లకదా, ఫలమని తను మెఱసి బయలు పడ తెల్లుగ వి,చ్చలవిడి భోగింపక వే,డ్కలు సలుపఁగ వలయు ఛటుఁ డడంకువ తోడన్. భార. విరా. 1. 140.

సీ. వేడ్కకై మానుషీ విగ్రహంబు ధరించి విహరించు తొలుకారు వేళవోలె ... శివరా. 3. 31.

5. ఉత్సవము.

గీ. ... గొల్లవారింటి వేడ్కఁ గన్గొనఁగవలయు. నీలా. 3. 46.

వేడ్కకత్తె వి. (వేడ్క+కత్తె) విలాసవతియగు స్త్రీ.

సీ. ఘనుఁడైన జమదగ్ని మునినాథు కూరిమి వెలయించు పెనుఁబాక వేడ్కకత్తె. క్రీడా. 1. 129.

వేడ్కకాఁడు వి. జారుఁడు.

ద్వి. చను వేడ్కకాఁడు దోసం బెఱుఁగఁడెందు, వని యాడుమాట నీయఃదేను గంటి ... పండితా. పురా. 116. పా.

సీ. తొలు మామ యగు దక్షు నెలదోఁట నడుచక్కి విహరణం బొనరించు వేడ్కకాఁడు ... భీమ. 3. 36.

వేడ్కపడు అ. క్రి. (వేడ్క + పడు.) వేడుకపడు, కుతూహల పడు.

గీ. వేడ్కపడె నెమ్మనంబులో విబుధ రాజు, భోజ కన్యా స్వయంవరంబునకుఁ బోవ ... నైష. 3. 33.

క. అతని సదాశివమూర్తి, ప్రతిమాన విలాసు వేడ్క పడి పరమ పతివ్రతలకు నగ్రేసర పార్వతి నైతము కంటి కెప్ప వాల్పకచూచెన్. వరాహ. 6. 57.

స. క్రి. అపేక్షించు.

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెదు నాసవ మర్థిఁదేరగా... భార. విరా. 2 88.

వేడ్కసేయు స. క్రి. (వేడ్క + చేయు.) అపేక్షించు.

చ...పూని యొకటింగడతేర్పఁ గడంగ లేక యెల్లిదులగు వారికేఁటికి సలిల విహారము వేడ్కసేయఁగన్. ఉ. రా. 3. 7.

వేణ(ణ్ణ) సం. వి. అ. స్త్రీ. నదీ విశేషము, కృష్ణా నది యొక్క యుపనది.

వేణి సం. వి. ఈ. స్త్రీ. సొగసుగా నల్లిన జడ.

సీ...జడలు గట్టియు నింత సక్కనైనది వేణి దీర్పిన నెరులెంత ప్రోడి యగునొ ... కు. సం. 7. 833.

1 జట. 2 అలంకార శూన్యమైన జేడకట్టు, ప్రేలాడెడి జుట్టు. 3. ప్రవాహము. 4. గంగా యమునా సరస్సుల సంగమస్థానము, ప్రయాగ క్షేత్రము.

వేణిక సం. వి. అ. స్త్రీ. 1. అల్లిన జడ. 2. ఎడతెగని ప్రవాహము, ప్రవాహము.

వేణీబంధము సం. వి. అ. పుం. జేడగా నల్లిన జుట్టు.

వేణీవేధని సం. వి. ఈ. స్త్రీ. జలగ, జలూక.

వేణీవేథిని సం. వి. ఈ. స్త్రీ. దువ్వెన, కంకతిక.

వేణీసంహారము సం. వి. అ. పుం. 1. జుట్టు జేడగా నల్లుట, జుట్టు ముడివైచుట. 2. భట్ట నారాయణ రచితమగు నొక నాటకము.

వేణుఁడు సం. వి. అ. పుం. 1. సంకీర్ణ జాతి వాఁడు. వీనికి మురజాది వాదనము వృత్తి. 2. వేనుఁడు. స్వాయంభువ మను వంశమునఁ బుట్టిన 'అంగరాజు' పుత్రుఁడును, పృథు చక్రవర్తి దండ్రియు నగు నొకరాజు. ఇతఁడు వర్ణసంకర కారకుఁడు.

వేణుకము సం. వి. అ. న. వెదురు పిడిగల యంకుశము.

వేణుకర్కరము సం. వి. అ. పుం. కరవీరము, గన్నేరు. (వృ. వి.)

వేణుజము సం. వి. అ. పుం. వెదురు బియ్యము. ఇట్లే : వేణుయవము. మొ॥

విశ. (అ. ఆ. అ.) వెదురునందు బుట్టినది, దండము. మొ॥

వేణుధ్మఁడు సం. వి. అ. పుం. పిల్లనగ్రోవి యూఁదు వాఁడు.

వేణునము సం. వి. అ. న. మరేచము, మిరియము.

వేణునిస్రుతి సం. వి. ఇ. స్త్రీ. ఇక్షువు, చెఱుకు. (వృ. వి.)

వేణువాదుఁ(దకు)డు సం. వి. అ. పుం. పిల్లనగ్రోవి యూఁదువాఁడు.

వేణువు సం. వి. ఉ. పుం. 1. వెదురు. 2. వెల్లు 3. పిల్లనగ్రోవి.

వేతనము సం. వి. అ. న. 1. జీతము, భృతి, కూలి. 2. జీవిక, జీవనాధారము. 3. వెండి-రజతము.

వేతనానపాకర్మము సం. వి. న్. న. 1. ఇచ్చెద మనిన జీతము, కూలి మొదలగునవి యియ్యకుండుట. 2. జీతము, కూలి మొదలగునవి యియ్య నందులకై తెచ్చెడి అభియోగము.

వేతనానపక్రియ సం. వి. అ. స్త్రీ. వేతనాదానము.

వేతని సం. విశ (న్. నీ. న్.) జీతము గలవాఁడు, జీతము పుచ్చుకొనుచున్నవాఁడు.

వేతము సం. వి. అ. పుం. బెత్తము, వేత్రము.

వేతలలపాము వి. (వేయి + తలలు + పాము.) శేషుఁడు, అనంతుఁడు.

చ. జగములు గ్రుంక వే నెలయుఁ జాయ మగండును చేటదప్పరే, పగులదె నేల వేతలల పాము దలంకదె తిప్పలుర్ల వే,పగ లికు తెల్లెడన్ గవియఁ బర్వవె సంద్రము లింకఁబాఱవే, రగులదె నల్వగ్రుడ్డు గమి రాముని కించుక కీడు గల్గినన్. అచ్చ. రా. అర. 48.

వేతసము నం. వి. అ. పుం. 1. పేము, రెల్లు, 2. ప్రబ్బలి. 3. దబ్బచెట్టు. (వ్య. వి.)

వేతసి నం. వి. ఈ. స్త్రీ. పేము.

వేతసుఁడు నం. వి. అ. పుం. అగ్ని, (అ. ని.)

వేతస్వంతము నం. విశే. (త్. స్వతీ. త్) రెల్లుతో నిండినది. రెల్లు కలది (దేశము.)

వేతాలుఁడు నం. వి. అ. పుం. 1. ఒక జాతి పిశాచము, శవము నాశ్రయించియుండు భూతము. 2. ద్వార పాలకుఁడు.

వేత్త నం. వి. ఇ. పుం. 1. తెలిసినవాఁడు జ్ఞాని. 2. ఋషి. 3. భర్త, పెనిమిటి. 4. పొందినవాఁడు, సంపాదించినవాఁడు.

వేత్రకీయము నం. విశే. (అ. ఆ అ.) పేముతో నిండి నది. (దేశము.)

వి. అ. పుం. వేత్ర సమూహము.

వేత్రధరుఁడు నం. వి. అ. పుం. 1. ద్వారపాలకుఁడు. 2. అధికారికి ముందు వెండి బెత్తము పట్టుకొని పోవువాఁడు, వేత్రహస్తుఁడు, కట్టిక.

వేత్రము నం. వి. అ. పుం. 1. పేము. (వ్య. వి.) 2. చేతికఱ్ఱ, ద్వారపాలకుని చేతి కఱ్ఱ.

వేత్రయష్టి నం. వి. ఇ. స్త్రీ. పేప బెత్తము.

వేత్రవతి నం. వి. ఈ. స్త్రీ. 1. ద్వారపాలకురాలు. 2 మాళవ దేశమందలి యొక నది.

వేత్రాసనము నం. వి. అ. న. పేము కుర్చీ.

వేత్రి నం. వి. న్. పుం. 1. ద్వారపాలకుఁడు, కావలి వాఁడు. 2. వేత్రహస్తుఁడు, కట్టిక.

వేద(త)ండము నం. వి. అ. పుం. ఏనుఁగు.

వేదగర్భుఁడు నం. వి. అ. పుం. 1 బ్రహ్మదేవుఁడు. 2. వేదము చదివిన బ్రాహ్మణుఁడు 3 విష్ణువు.

వేదజ్ఞుఁడు నం. వి. అ. పుం. వేదవేత్తయైన ద్విజుఁడు.

వేదదృష్టము నం. విశే. (అ. ఆ. అ.) వేదములయం దుఁ జూడఁబడినది, వేదవిహితమైనది.

వేదన నం. వి. అ. స్త్రీ. 1. జ్ఞానము, తెలివి. 2. సుఖ దుఃఖానుభవము. 3. బాధ, యాతన. 4. సంపద, ఆస్తి,ధనము. 5. వివాహము, పెండ్లి. 6 ఇచ్చుట. వితరణము.

వేదనము నం. వి. అ. న. వేదన.

వేదని నం. వి. ఈ. స్త్రీ. స్పర్శజ్ఞానము గలది. స్పర్శేం ద్రియము.

వేదనిందకుఁడు నం. వి. అ. పుం. వేదములు నిందించు వాఁడు 1. నాస్తికుఁడు. 2. బౌద్ధాది మతస్థుఁడు.

వేదపారగుఁడు నం. వి. అ. పుం. వేదము తుదముట్టఁ జదివిన ద్విజుఁడు.

ఇట్లే: వేదాంతగుఁడు.

వేదపుగనివేల్పు మి. వి. (వేదము+గని+వేల్పు) వేదములకు గనియైన దేవుఁడు, బ్రహ్మ.

చ. కృప దిలకింపఁ జెంపఁ బరికింపఁ గలాఁడువ యించునంచు వే,దపుగనివేల్పు సెపిఎనఁ బదం పడి నిన్నుఁ దలంపఁ జొప్ప డెన్ ... ఉ. హరి. 2. 197.

వేదమాత నం. వి. ఋ. స్త్రీ. గాయత్రి.

వేదము నం. వి. అ. పుం. 1. జ్ఞానము, తెలివి. 2 ప్రాఁజెనుపు. శ్రుతి. (ఇది ఋగ్వేదము. యజు ర్వేదము, సామవేదము, అథర్వవేదము అని చతు ర్విధము.) 3. దర్భ గడ్డిమోపు 4. మేడిచెట్టు యజ్ఞాంగము 5. వివరణము, వ్యాఖ్యానము. 6. ఛందస్సు.

వేదవాక్యము నం. వి. అ. న. వేదమునందలి వాక్యము.

వేద(దా)వాసుఁడు నం. వి. అ. పుం. వేదాధ్యయ నము, తదర్థావబోధము, తదుక్తా చరణ ప్రచా రణములును గల ద్విజుఁడు.

వేదవిదుఁడు నం. వి. అ. పుం. 1. వేదములు బాగుగాఁ దెలిసిన ద్విజుఁడు, వేదవేత్త. 2. విష్ణువు

వేదవిహితము నం. విశే. (అ. ఆ. అ.) వేదములచే విధింపఁబడినది, వేదములందుఁ జెప్పఁబడినది.

వేదవ్యాసము నం. వి. అ. పుం. ఋగ్యజురాది భేద ములచే వేదమును విభజించుట.

క. అనుటయు లెస్సగఁ దలఁచితి, విను మొక కీటం బునకును వేదవ్యాసం,బున లోకహిత మొన ర్చిన, మునికి నయిన సత్కథనము మునినుత చరితా. భార. అను. 4. 814.

వేదవ్యాసుఁడు సం. వి. అ. పుం. పరాశరమునికి సత్యవతి యందుఁ బుట్టిన మహర్షి, ద్వైపాయనుఁడు. (ఇతఁడే వేదమును నాలుగు భాగములుగా విభజించినవాఁడు, అష్టాదశ మహాపురాణములను, భారత సంహితను రచించినవాఁడు.)

వేదసన్న్యాసము సం. వి. అ. పుం. వేదోక్త కర్మముల విడుచుట.

వేదాంగము సం. వి. అ. న. వేదమున కవయవము. (వేదము యొక్క సరియగు నుచ్చారణము, నర్థము, మంత్రోపయోగము మొదలగు వానినిఁ దెల్పునది. శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము—అని వేదాంగము లాఱు.)

వేదాంతజ్ఞుఁడు సం. వి. అ. పుం. ఉపనిషత్తుల (యర్థము) నెఱింగిన జనుఁడు, జ్ఞాని.

వేదాంతము సం. వి. అ. పుం. (పరబ్రహ్మ ప్రతిపాదక మగు వేదము యొక్క తుదిభాగము.) 1. ఉపనిషత్తు. 2. షడ్దర్శనములలో నొకటి. ఉత్తర మీమాంసా శాస్త్రము.

వేదాంతి సం. వి. న్. పుం. వేదాంతశాస్త్రము నెఱింగిన జనుఁడు.

వేదాగ్రణి సం వి. ఈ స్త్రీ సరస్వతి.

వేదాది సం వి. ఇ. పుం. న ఓంకారము, ప్రణవము.

వేదాధిపుఁడు సం వి. అ. పుం. 1. వేదాధిష్ఠానదేవత: ఋగ్వేదమునకు-బృహస్పతి, యజుర్వేదమునకు —శుక్రుఁడు, సామవేదమునకు-అంగారకుఁడు, అథర్వవేదమునకు-బుధుఁడును అధిపతులు. 2 విష్ణువు.

వేదాభ్యాసము సం. వి. అ పుం. 1. వేదము చదువుట, వేదాధ్యయనము. 2. వేదమును జదువుట, తదర్థము నెఱుంగుట, తద్విహిత కర్మముల నాచరించుట, తన్మంత్రములఁ జపించుట, శిష్యులకు బోధించుట. 3. ప్రణవమును జపించుట.

వేదారము సం. వి అ. పుం. తొండ, ఊసరవెల్లి.

వేది సం. విశే. (న్. నీ. న్.) 1. తెలిసినవాఁడు. 2 పెండ్లాడినవాఁడు.

వి. న్. పుం 1. జ్ఞాని. 2 ఉపాధ్యాయుఁడు 3. పండితుఁడు. 4. బ్రహ్మదేవుఁడు.

ఇ పుం. విద్వాంసుఁడు, పండితుఁడు, జ్ఞాని.

ఇ. ఈ. స్త్రీ. 1. యజ్ఞవేదిక-యజ్ఞమునకై యేర్పఱుపఁబడిన వేదిక-(తిన్నె.) 2. మధ్యభాగము సన్నముగా నుండునట్లు వేయఁబడిన యొక విధమగు తిన్నె. 3. రాజగృహము యొక్కగాని, దేవాలయముయొక్క గాని యావరణలోఁ జదరముగా నేర్పఱచిన యరుగు. 4. ముద్రిక, ముద్దుటుంగరము. 5. సరస్వతి.

వేదించె సం. అ. క్రి. వేదనపడు, నొచ్చు.

క. ఆ దురవస్థకు నోర్వక, యో దైవమ మరణమేల యొసఁగవె యనుచున్, వేదించు నృపతివద్దకు, నాదర మతి నారదుఁడు రయమ్మున వచ్చెన్. భోజరా. 6. 171.

వేదిక సం. వి. అ. స్త్రీ. 1. యజ్ఞవేదిక, యజ్ఞము నిమిత్త మేర్పఱుపఁబడిన తిన్నె. 2 మంగళ కార్యములకై యింటి ముంగిటఁ జదరముగా, నెత్తుగా వేసిన తిన్నె. 3. ఆసనము, పీఠము.

వేదిజ సం. వి. అ. స్త్రీ. ద్రౌపది.

వేదిత సం. విశే. (ఋ. త్రీ. ఋ) 1. తెలిసినవాఁడు. 2. బుద్ధిమంతుఁడు, చదువుకొన్న వాఁడు.)

వేదితము సం. విశే. (అ. ఆ అ) తెలుపఁబడినది.

వేదు వి. 1. దుర్గంధము.

ఆ. వెగటు వేదునాఁగ వికట గంధం బొప్పు ... ఆం. భా. 1. 109.

2. గంధము.

క. ఆ దండ జడలదండను, వేదండఁ జెలంగఁ జెరివి వేదండ గతిన్, వేదండముచే ప్రీచుచు, నాదండధరారి బోలె నాడువచ్చెన్ వి.పు.1.136.

3 వైరస్యము, వెగటు. (శ.ర.)

4. వి. వెగటుమాటలు.

ఉ వేదులు పల్కనన్నదర ప్రేయఁగఁజాలుచెద విందునంతయం, బేదలు లేరు ... సారం 3.56.

విశే. దుస్సహము, వెక్కసము.

ఉ. వేదన మించు నీ విరహ వేదన తాళఁగఁజాలఁ గంతునిన్, సాదన రాదుగా తనదు సాదన చూపఁ దొడంగె గాడ్పు దా,నీదన వచ్చునే మెదల నీదనలాకృతి వేఁడి సూపుచున్, బోదనఁ జెల్లు నాకడకుఁ బోదనయంబు శుకంబు ప్రేలుచున్. సారం. 2. 125.

వేదోక్తము సం. విశే. (అ. ఆ. అ.) వేదములయందుఁ జెప్పఁబడినది.
ఇట్లే: వేదోదితము. మొ.

వేద్యము సం. విశే. (అ. ఆ. అ.) 1. తెలియఁ దగినది. 2. బోధింపఁదగినది. 3. పెండ్లాడఁదగినది.

వేధ సం. వి. స్. పుం. 1. సృష్టికర్త, బ్రహ్మదేవుఁడు. 2. బ్రహ్మ వెనుక సృష్టి కావించు ప్రజాపతి. (దక్షుఁడు, కశ్యపుఁడు. మొ) 3. శివుఁడు. 4. విష్ణువు. 5. సూర్యుఁడు. 6. తెల్ల జిల్లేడు. (వృ వి.) 7. పండితుఁడు. 8. పురోహితుఁడు. 9. కవి.

వేధకము సం. వి. అ. పుం. 1. నరకభేదము. 2. కర్పూరము.
న. ఎన్నులోనున్న వరిగింజ, కంకెలోనున్న ధాన్యము.

వేధనము సం. వి. అ. న. 1. గ్రుచ్చుట, కుట్టుట. 2. తూర్చుట, చొరఁజేయుట. 3. ఉత్తదిగాఁ జేయుట, శూన్యముగాఁజేయుట. 4. కన్నము చేయుట. 5. కన్నముయొక్క లోఁతు.

వేధని సం. వి. ఈ. స్త్రీ. 1. ఏనుఁగు చెవిమీఁదఁ బొడిచెడి సాధనము. 2. రత్నములు మొదలగు వానికి తొలివేసెడి సూదివంటి పనిముట్టు 3. లోఁతు.

వేధనిక సం వి. అ. స్త్రీ. రత్నములు మొదలగు వానికి రంధ్రము చేసెడి సూదివంటి సాధనము.

వేధము సం. వి. అ. పుం. 1. గ్రుచ్చుట, కుట్టుట, తొలివేయుట, రంధ్రము చేయుట. 2. గాయము చేయుట, గాయము 3. రంధ్రము, బిలము. 4. (బిలము యొక్క) లోఁతు. 5. కాల పరిమాణ విశేషము.

వేధసము సం. వి. అ. న. కరతలము, అఱచేయి.

వేధి సం. విశే. (న్. జీ. న్.) 1. గ్రుచ్చునది, కుట్టునది. 2. తొలివేయునది, రంధ్రము చేయునది. 3. లక్ష్యమును భేదించునది.

వేధించు సం. స. క్రి. 1. బాధించు. 2. ఆకర్షించు.
సం. విధ్. బాధించు.
శా. ... భావివేళ మహిషున్ వేధించి సర్వామర, స్తోమత్రాసము మాన్పఁ బంపువడి ... వరాహ. 12. 50.

వేధితము సం. విశే. (అ ఆ. అ.) 1. గ్రుచ్చఁబడినది, కుట్టఁబడినది. 2. తొలివేయఁబడినది, రంధ్రము చేయఁబడినది.

వేధిని సం. వి. ఈ. స్త్రీ. జలగ, జలూక.

వేధ్యము సం. వి. అ. న. లక్ష్యము, గురి.

వేనలి వి. (సం వేణీ.) 1. జడ, వేణి.
మానిని. ఆనన లీల సుధాకర బింబ నవాంబురుహంబుల చెల్వగుటన్, వేనలిఁ గృష్ణభుజంగ కలాపి సవిస్తర భాసురమై చనుటన్ ... కు. సం. 7. 840.
ఉ. చిక్కు ప్రసూనముల్ గురియు వేనలి వీడిచి కొప్పువెట్టుచోఁ, జొక్కులఁ బెట్టె భూవరుని చూపులఁ గోమలి బాహు మూలముల్ ... నైష. 7. 194.
క. ధరణి భరణ దీక్షకు వా,విరిఁ బూనిన గెలుపు లచ్చి వేనలి లీ-న్, బరగు కరాళ భవచ్ఛుభ,కరనందక మద్ధి కన్యకా చిత్తేశా. ప్రబంధ. 142.
2. సిగ, జుట్టు.
సీ. వేనలి కప్పు పర్విన మీఁదు నీల దుకూలంబు మేల్కట్టు కొమరు వడయ ... భార. విరా. 1. 308.
సీ. నిడుద వేనలి నూనె ముడివీడఁ జిగురాకుఁ బొదఁదూఱుఁ గార్చిచ్చుఁ గదియు కరణి ... మనుచ. 3. 31.
సీ. డంబారు నెమ్మి పించెంబు లిచ్చుటఁ గన్న నన బోఁడి నీదు వేనలియె తలఁచి ... నీలా. 3. 106.
3. కొప్పు, ధమ్మిల్లము.
మ. చెలువల్ గ్రొందలు హేమకుంభములతోఁ జేసే నొసంగన్వి ని,ర్మల దోర్మూల రుచుల్వెలింబొరయఁ దోరంబైన చన్దోయి సం, దొలయన్వేనలి జాఱ ... పారి. 2. 11.
చ. విరి సరి వేనలిన్ గళభువిన్ మణివల్లరి యంఘ్రి వజ్రపున్, సరిసణినాఁ ద్రిలోకియను చానకు .... చం. రా. 3. 9.
సీ. చాన వేనలితోడ సరిగాక యొడలి చూపుల దొరతనము లొప్పారి గలచె ... నీలా. 2. 20.

వేనవేలు న. బ. (వేలు+వేలు.) పెక్కువేలు, అనేకములు (హల్లు పరమగునపుడు దీని తుది యుకారమునకు వికల్పముగ లోపము.)

గీ. విబుధ యువతులు సొక్కింప వేనవేలు, వర్షములు నరుఁడుండు దివంబునందు ... హరి. ఉ. 10. 234.

గీ. వేనవేల్యోజనంబుల విరివి నొప్పు, లక్షకోటి శిలాకీలాలంకృతంబు ... కాశీ. 4. 294.

గీ. ... వేనవేల్సత్యములు వల్కి వినకయున్న ... ఆము. 6. 42.

గీ. అబ్జనాభుని తూగుటుయ్యాలు గంటె, వేనవేలు పయోరాశి వీచి ఘటలు ... భీమ. 3. 52.

ద్వి. వేనవే ల్విధముల వేదాంతములకుఁ, గానంగ జాలని ఘన లింగమూర్తి ... పండితా. దీక్షా. 52.

వేనోళ్లు వి. బ. (వేయి+నోళ్లు) సహస్ర ముఖములు.

గీ. అత్త మామలు మక్కువ నాదరింప, మగఁడు నీమిఁదఁ జాల ప్రేమంబు నెఱపఁ, జల్ల దనముగ మిగుల వర్ధిల్లు మెపుడు, సకల జనములు వేనోళ్ల సన్నుతింప. ఇందు. 2. 82.

వేనోళ్లచిలువ వి. వేయి నోరులు గల సర్పము, శేషాహి.

గీ. పొసఁగి యున్నట్టి పొన్నారిఁ బొగడఁ దరమె, నలువకైనను వేనోళ్ల చిలువకైన ... ప్రబంధ. 296.

వేన్నీరు వి. (వేఁడి+నీరు.) బ. వేన్నీళ్లు. వేన్నీళులు, వేన్నీరులు-ఉష్ణోదకము.

గీ. అరయ నుపహాతి వాటిల్లి నట్టిచోట, నాజ్య తైలాభ్యుపేత భాండానకులకు, నేళ్ళనీళుల నొండె వేన్నీళ్ళ నొండె, గడువజాతఁదోమిన నొండెఁ గలుగు శుద్ధి. మార్క. 8. 254.

గీ. వట్టి కూడును వేన్నీళ్లు పెట్టి యెట్లు, గలుగు పిడ్యంబు లిప్పించి వలఁతియైన, వెజ్జు నెనరించి యరయించె విప్ర సుతుని, కఁట వ త్తిడుకొని సైరిక ప్రభుఁడు. పాండు. 3. 56.

సీ. దివముఁ జన్నీళ్లు మజ్జనమాడఁ జలిదాఁకు నీకంచు వేన్నీళ్ళు నెమ్మిగాఁచు ... వైజ. 3. 51.

క. ఒడలంటఁ గాళ్లు పిసుకం, గడివెఁడు వేన్నీళ్ళు నీయఁ గంచము పెట్టన్...శుక. 3. 344.

సీ. అలఁదు నలుంగు దేహమున వేన్నీళ్లార్చుఁ దడియొత్తు మెత్తని ధవళ వస్త్రమున... కాశీ. 4. 11.

వేపథువు సం. వి. ఉ. పుం. కంపము, వణఁకు, ఒకానొక సాత్త్వికభావము.

వేపనము సం. వి. అ. న. కంపము, వణఁకుట.

వేపారి వి. (సం. వ్యాపారి.) మధ్య మతస్థుఁడైన ఉద్యోగస్థుఁడు.

క. నిలువంగి యొంత మెలికల, తలపాగ ఖలీతి కాలుతావి మెయిం బూఁతలు పోఁగులంఘ్రి రథులు, వెలయఁగ వేపారి మీఱి వెలఁదుక కడకున్. హంస. 3. 99.

వేపారికుడుకలు వి. స్త్రీభూష.

వేబరము విశ. శూన్యము.

గీ ... సంపద లుబ్బెనేని, వేబరము కాదె బిడ్డలు లేని బ్రతుకు, ఉ. హరి. 2. 16.

వేమము సం. వి. అ. న. సాలీలు నేఁత సరిదట్టెడు పలక, వాయ దండము.

వేమఱు = వేమాఱు క్రి. విశ. పలుమాఱు.

ఉ. వేమఱు శత్రునిం బరిభవించుట రిత్తకు రిత్త వైరముం, దా మదిఁ బెట్టికోలు సుఖతంత్రము గాదు... భార. శాం. 3. 22.

ఉ. విష్ణుని మూల తత్త్వమును వేమఱు నయ్యయి జన్మకర్మ న, ర్తిష్ణుత లాదరించుటలు దేవకికిన్ వసుదేవుకున్ ధరన్, గృష్ణుఁ డనంగఁబుట్టి... హరి. ఉ. 8. 304.

చ ....సింహ భూధర, ప్రభు తిరునాళ్ళకుండిగు సుప్రకరంబు కళింగ మేదినీ, విభునపకీర్తి కజ్జలము వేమఱుఁ బెట్టి పఠించు నిచ్చలున్. మనుచ. 1. 89.

వేమాఱు = వేమఱు విశ. క్రి. (వేయి+మాఱులు.) మాటిమాటికి.

క. మీఱిన మౌనుల కినుకకు, మాఱలుగకయున్న మీ సమగ్రతను వేమాఱుఁ గొనియాడఁగాఁ దగు, గీఱునె సాత్వికుల బుద్ధిఁగిల్బిష చయముల్. నృసిం. 1. 95.

శా. ...పటీరగిరి వన్యామంద వాతూలముల్,
వేమారుం గల శీతనూభవు వధూవేణీ ధరాతః
ప్రమా, నామోద ప్రగహాయాళువుల్ పోలనె దక్షా
రామ మధ్యంబునన్. భీమ. 5. 94.

సీ. కామ శాస్త్రంబులు వేమారు నియతిమైఁ జదువకుండిన పుష్పశరుని యాన ... విక్ర. 1. 98.

వేము వి. (త. వేంబు.) వేపచెట్టు, నింబము (వృ. వి) దీని భేదములు : కరివేము, తురకవేము.

క. గురివెంద వేము వడరిన, పరుసున ... దశకు. 7. 44.

వ. వెలఁగల మొలగల బీరల గారల వేములఁ బ్రేముల... పి. శకుం. 2 14.

ఆ. అనఁగ వనఁగ రాగ మతిశయిల్లుచు నుండుఁ, దినఁగఁ దినఁగ వేము తియనుండు, సాధక మునఁ బనులు సమకూరు ధరలోన .... వేమన. 1. 93.

వేములఁ గలుపు = విడిచి పెట్టు.

ద్వి. సోములు గీములు వేములఁ గలిపి, నీ మర్వు సొచ్చితి నిఖిలంబు నెఱుఁగ ... బస. పు. 1. 356. పం.

వేయంచేలకైదువు వి. (వేయి + అంచుల + కైదువు) సహస్రారము, విష్ణుచక్రము.

ఉ. అంచులు నూట నుగ్గ నిబిడానల కీలలు గ్రక్కు కొంచు నే, తెంచు రయంబు చూచి పరతెమ్మిక నెన్నఁడు విష్ణుచక్రమా, యంచు నతండు భక్తి వశుఁడై నగుచుండఁగఁ దక్షిణంబు వే, యంచుల కైదు వద్దుపడి యాప్చ పవింబడఁ గొట్టెఁగొట్టి నన్. కకు. 5. 203.

వే(యి)యంచులవాలు వి. విష్ణుచక్రము, సహస్రారము.

సీ. వేయి యంచుల వాలు ప్రమోయుచుద్ధతిడాయు వపుతు పైకొనిన శయజ్వరంబు ... ఉ. రా. 2 214.

వేయి = వే బ. వేలు. న. ఔ. పదినూఱులు, సహస్రము, అనేకము, పెక్కు. (బ. వేలు. హల్లు పరమగునపు 'డుత్వ' లోపము.)

క. న్యాయార్జిత మగు నన్నము, వేయిటికిఁ బెట్ట వలయు...భార. అను. 4. 271.

ద్వి. మున్నీటి మొలనూలి ముదితతో వేయి, కన్నుల మేటి సంగడివారు దాను...అ. మ. క. 1. 11 పా. 12. పం.

గీ. వెలఁది మిన్నలు పదియారులు వేలుగొలువ... ఉ రా 1. 44.

క. ముదిమియుఁ దెవులును నెఱుఁగక, పదివేల్ సంవత్సరములు బ్రతుకుదురు ప్రజల్ ... వరాహ. 10. 152.

క. ...పలుకులు వేయేల యధిక బలశౌర్యనిధీ. నైష. 2 16.

ఉ... వేయి విధంబులందుఁ బదివేవురు పెద్దలు సత్ప్రబంధముల్, పాయక చెప్పిరిట్లు...విక్ర. 1. 12

వేయగుపాలు = సహస్రాంశము, వేయవవంతు.

చ. పుడమి ధనంబు నాకము విభూతియుఁ జేరెవ యేని నల్లన, వ్వేడు నభిమన్యు నెమ్మొగము వేయగు పాలును బోల నేర్చునే ... భార. ద్రోణ. 2 145.

వేయించు స. క్రి. (√వేయు.) 1. వేయునట్లు చేయు, వడవైచునట్లు చేయు.

క. కొలఁదిగన కెట్టివారుం, బెలుచన దవుదవ్వు లందు బెదరించియు మూ,లల వేయించి కొనం గాఁ, దలఁచెదరిది కాల గుణమొ దైవ ఘట నయో. రాఘవ. 4. 93.

2. ప్రతిష్ఠించు, నెలకొలుపు

సీ. వేయించె శీతల చ్ఛాయానపాయాభి రామ ద్రుమావృతారామ సమితి .. ఘటికా 1.48.

3. మ్రోగింపఁ జేయు.

గీ. మించి ప్రస్థాన భేరి వేయించి దండు, వెడలి రసురులు జేజేల వీటి మీఁద...ఉ. రా. 2. 23.

వ. బ్రహ్మాండ భాండంబు లదరఁ బ్రస్థానభేరి వేయించి వందిజనకై వారంబును మాగధ మంజుల గానంబును ... మై. 3. 58.

వేయిక(గ)న్నులవాఁడు వి. (√వేయి.) సహస్రాక్షుఁడు, దేవేంద్రుఁడు.

సీ. వేయి కన్నులవాఁడు విమల వస్త్రనుఁడైన ... విక్ర. 3. 11.

ఇట్లే: వేయి కన్నులవేల్పు.

V.R. NARLA MEMORIAL LIBRARY D.R.I. Acc. No.

గీ వేయికన్నుల వేల్పుతో విగ్రహించి, వనిత యింకేమి గానున్న వాఁడొ మఱుఁడు ... నైష. 4. 23.

గీ. వెలయు వల వేయి గన్నుల వేల్పువోలెఁ, జెంపుతో నిచ్చ కడలేని సొంపు మెఱయఁ, పుడమి నాతోడి సవతిగా నడపవయ్య. యయా. 4. 56.

వేయిచేతులఱేఁడు వి. (వేయి+చేతులు+ఱేఁడు.)

1. సహస్ర కిరణుఁడు, సూర్యుఁడు.

గీ. వేయి చేతుల ఱేఁడు వెలుఁగుల యెకిమీఁడు ... ఆ. సం. దేవ. 16.

2. కార్తవీర్యార్జునుఁడు.

సీ. నినుగెల్వఁగాని వాఁడి నొవరెడి వేయిచేతుల ఱేనిఁ గెడపిన బలియు గెలిచె ... అచ్చ. రా. సుం. 157.

వేయిచేతుల యెకిమీఁడు వి. (వేయి+చేతులు+యెకిమీఁడు.) సహస్రబాహుఁడు, కార్తవీర్యార్జునుఁడు.

ఆ. ... చెఱనుబెట్టి వేయి చేతుల యెకిమీఁడు, విడుచుటయును జయము వెల్లి విరిసె. అచ్చ. రా. యు. 500.

వేయిచేతులవాఁడు వి. (వేయి+చేతులు+వాఁడు.) సహస్రబాహుఁడు, కార్తవీర్యార్జునుఁడు,

సీ. అడుగిడి త్రైలోక్య మాక్రమించుట యొక్క- వేయిచేతులవాని వేయు టొక్క...సిం. నార. 17.

వేయిచేతులసామి వి. (వేయి+చేతులు + సామి) సూర్యుఁడు, సహస్రకరుఁడు.

గీ. ఇపుడు నీ దొడ్డతన మీవె యెఱిఁగికొనుచు, వదరి మీవంగడంబున కొడయఁడైన, వేయి చేతుల సామిని వేడుకొనుము ... అచ్చ. రా. యు. 528.

వేయిమోములవాఁడు వి. (వేయి + మోములు+ వాఁడు.) శేషుఁడు, సహస్ర ముఖుఁడు.

సీ. వేయి మోములవాఁడు విషముక్తుఁడైనను బ్రతియగు నీకు భూ భరణ శక్తి ... విక్ర. 6. 11.

వేయివేలు వి. (వేయి+వేలు.) పదిలక్షలు.

మత్తకోకిల. నేయఁ జాలును దేనెయుం గుడునిండి పాతెడు వేయిలున్, వేయివేలు దలిరఎ జొప్పెడు విప్రభోజనమున్ ... హరి. పూ. 7. 152.

వేయు స. క్రి. 1. క్రింద పడవైచు, పడవైచు

సీ. ఆయుధంబులు వేసి హుంకారములు రోసి మ్రొక్కువారును బుట్ట లెక్కువారు, సాహసంబులు మాని సత్రాసములు పూని పఱచువారును వ్రేళ్లు గఱచువారు ... వరాహ. 3.47.

చ. ... పెనంగి లా, వెకలఁగఁ బట్టి వేయుటకు నెత్తెనం జను మల్లుపోరువన్. ఆము. 2. 9.

సీ. అమర తిర్యగ్జాతు లందైన వేయక వరజన్మ మేల యందఁగ నౌవర్చె ... హంస. ౯. 281.

(ఇట 'పుట్టించు' అని భావము.)

2. ఉంచు, నిక్షేపించు.

ఉ. చేసె ననేక యాగములు జీవన సౌఖ్యము నెమ్మనంబువన్, రోసె వివస్వదాహ్వయ తనూజునిపై నిజరాజ్య భారమున్, వేసె వివేక నిష్ఠుర లవిత్రముచే నఘపాశ బంధముల్గోసె... వరాహ 2. 37.

3. ఉంచు, పెట్టు, చొనుపు.

సీ. కడవటఁ జుట్టాల గరితల పైఁటలోఁ జెయివేసి యేమేమొ చేసె ననుచు ...

గీ. కృష్ణకథ లందు నిటువంటి వెల్ల వినఁడు... శుక. 2. 547.

గీ. చంద్ర భీత ఘనధ్వాంత సంచయమున, కభయ మొసఁగి వేణీభరంబను నెపమునఁ, దన వెనుక వేడికొన్నది తరుణి మొగము .. ప్రభా. 2. 67.

(వెనుక వేసికొను = ఒకని కభయమిచ్చి వానిని దనవెనుక నుంచుకొని వాని పక్షమునఁ దాను పోరాడుటకు సిద్ధపడు.)

4. తోఁట-మొ. ప్రతిష్ఠించు, మొక్క - మొ. నాఁటు.

సీ. ... సకల మార్గంబులఁ జల్లగా వనములు వేయించెనే మంత్రి వేడ్కమీఱ ... దశా 1.51.

మ. అలమాకందము కుండ దింపఁదగు నియ్యాంట్లొక్కచో వేయఁగా, వలె సంపంగికిఁ ద్రవ్వాటం బిడవలెన్ ... వానిఁ జూచి రెలబాగల్ విప్ర నారాయణున్. విప్ర. 2. 69.

5. మూయు.
గీ. చూచెఁ గనుఱెప్ప వేయక సోమయాజి ... కాశీ. 4. 99.
ఉ. ... సవుల కస్తనిఱై కనుఱెప్ప వేయక, కాక్కంత మహాభిలాషఁ దటకాపడి చూచెఁ గుమార శేఖరున్. సారంగ. 2. 37.
చ. ఇవుడు గదా తపంబు ఫలియించె నటంచు మహానురక్తి భావపరత రేఁబవళ్లు తలవాకిలి వేసిన యట్టు లుండ ... శుక. 2. 218.
6. తెగఁగొట్టు, నఱుకు, ఖండించు.
గీ. సుప్తుఁ డగుచుండి వానరుఁ జూచి నన్నుఁ, డాయ వచ్చిన జీవుల వేయు ఖడ్గధారఁ దునియంగ వని చెప్పి కూరె నిద్రఁ, గపియుఁ బవిపూని భూపతిఁ గాచి యుండె. కేయూర. 3. 199.
క. ధరయెల్లను గశ్యపునకు, నరవరమును ధారవోసి నాఁడఁ జరింతున్, బోరిఁ బోరి మహేంద్ర శిఖరిన్, శరణము వేయకుము సుకృత శాలివి తలఁపన్. రామా. 4. 145.
7. (బాణమును) ప్రయోగించు.
మ. కడుగోపించి దశాననుం డతని వక్షఃపీఠమున్ జొచ్చి పో,యెడు నట్టుగ్ర శరంబు వేయుటయు ... ఉ. రా. 3. 51.
8. కొట్టు, ప్రహరించు.
మ. గాండీవంబునఁ బూన్చి వేయఁ దొడఁగె న్గాండీవి గంగాధరున్ ... హర. 7. 77.
9. పందెము వైచు, పాచికను దొరలించు.
సీ. సవలయ ధ్వనిగాఁగ సారె వేయు నదల్పు యతినైన గుండె ఝల్లునఁ గలంప ... పాత్రముల్ నెత్తమాడు. ఆము. 1. 59.
10. ఎగురవైచు.
సీ. చూపి వేసిన డేగ చోపి లేపినపుల్గు మీఁదుగా మీఁదనే మిగిసి పడఁగ...కళా. 4. 98.
11. వఱచు, ఒగ్గు.
గీ. వృక్షశాఖాంచలంబుపై వ్రేలుచున్న, కోటి సంఖ్యల నీర్కావి గోవణములు, విఘ్న మృగములఁ బట్టంగ వేసినట్టి, చీరతెరలను సంస్మృతిఁ జిగురు గొల్పు. కాశీ. 2. 55.

మ...భూరమణు లత్యంత ప్రమోదమ్మునన్, గవఁగాఁ బల్లకిలోన నిందుమతి శృంగారాంగ సంపత్కళల్, దనరం బంగరుతళ్కు పావడలు చెంత న్నెచ్చెలుల్ వేయఁగన్. ఇదు, 5. 107.
12. విసరు, ప్రక్షేపించు.
చ. వసుల వధించియున్ మునల వర్గములంబడ మోఁది వాలుకల్, మసలక వేసి వంచియును మందుల తిత్తులు గాల్చి వైచియున్...రా. వి. 5. 30.
13. (వింజామరము-మొ.) విసరు, వీచు.
క. దురముం గమఁగొనియెడు నిర్జర వరులకు వేయు చామరంబులవలె నంబరమున నాడె శిలీముఖ, పరిఖండిత విమతకేతు పటపల్లవముల్. వరాహ. 5. 57.
14. కప్పు, ఆచ్ఛాదించు.
చ. భయపడి లేచి వేయదురు పాటునఁ గట్టియుఁ గట్టుకున్న నీవియు నెలవంక చన్మొనల వేసియు వేయని పైఁటకొంగు...సారంగ. 3. 154.
15. ధరించు.
ద్వి. మహిమ తోడను భూతి మైనిండ నలఁది, యరుదైన రుద్రాక్ష హారముల్వేసి ... ద్వి.నల. 1. 13.
16. తొడుగు, ధరింపఁజేయు.
చ. భళిభళి మెచ్చవచ్చు, నిఁక బ్రహ్మ దీని సృజించినప్పుడే, వెలయఁగఁ జేతికిన్ బిరుదు వేయఁగ వచ్చును...దశా. 2. 305
17. (సిగ) ముడుచు.
సీ. మందుల ముడిత్రాట మలఁచి వేసిన సిగ పొల్పు గానఁగనీని బొడిమికంబు ... దశా. 1. 260.
18. తాంబూలము నమలు.
క. సోగలగు వెండిఱేకుల, లాగునఁ దెలనాకు మడిఁచి లలన యొసంగన్. బాగాలు వేసికొని తన, బాగాలున్నట్టి మేడ పజ్జకు నేఁగెన్. సారంగ. 2. 194.
19. మ్రోగించు, కొట్టు, తముకువేయు, తముకు వాయించు.

సీ. తమకు వేసిన వెన్కఁదాఁ జరించినఁ బట్టియును పకుండఁ దలార్ల కొసఁగి యొసఁగి ... శుక. 4. 111.

20. గణించు.

సీ. జనుల కర్మశరీర సంఖ్యలెల్ల దినాంతకము వేసి లిఖయించు కరణికులను...దశా. 1. 264.

వేరకము సం. వి. అ. పుం. కర్పూరము.

వేరము¹ = **వేరిమి** వి. (సం. వైరం.) 1. విరోధము. పగ.

ఉ. వీరును పాండుపుత్రులును వేరము దక్కిపొసంగి మన్కికై, పోతమాడి యేనటులు బుద్ధులు సెప్పిన భంగియున్ .... భార. ఉద్యో. 4. 3.

శా. వేరంబెత్తిన శాత చెయ్ది యుడుపన్ వెజ్జైవ్వఁ డూహింపఁగన్... దశకు. 2. 89.

క. వారిరువురు. దమలోపల, వేరము గొని రాజ్య కాంత విజిగీషువులై ...జము. 3. 15.

2. వేగము.

సీ.....వైరవేగములగు వేరమనఁగ .... ఆం. భా. 3. 48.

వేరము² సం. వి. అ. పుం. న. 1. శరీరము. 2. కుంకుమ పువ్వు. 3. వంగచెట్టు (వృ. వి.)

వేరిమి = **వేరము** వి. విరోధము, పగ. (ఇది నేరిమి వంటిది.)

ఉ. వేరిమి ధర్మజుం బరిభవించిన ద్రోహులు వధ్యులన్న నెవ్వారికిఁ బోలదే ... భార. ఉద్యో. 3. 74.

('వేరమి' అని శ. ర. = గ్రహించిది.)

వేరు¹ వి. బ. వేరులు, వేళులు, వేళ్ళు. (క. బేరు త. వేర్.) వృక్షలతాదుల మూలములు.

ఉ. పాయక వేరు వెల్లఁకియుఁ బండులు నొండులుఁ గూరగాయలుం, గోయుచు...కు. సం. 6. 692.

సీ. వానలు సరవితో వర్షించె సస్యముల్ వేళ్ళ గొల్చుగ విఱ్ఱవీఁగి పండె ... మనుచ. 6. 121.

చ....కలవ ములుండ...తృష్ణలోఁ, దలకొన వంగి మున్ జలముఁ ద్రావెడు క్రిందటి వేళ్ళు మీఁదట, న్నిలిపి...ఆము. 1. 67.

వేరు² న. బ. వేఁడునకు బహువచన రూపము, ఎవతు.

మ. పరకాంతన్ మదిలోన నైవఁ దలఁపంబాపంబు దుఃఖంబువన్, బరివాదంబును నొంది ఘోర నరక ప్రాప్తవ్యథల్ పెక్కు వత్సరముల్ చెందుదు రట్టి యన్య వనితా సంభోగ దోషంబు దా, నరనాథో త్తమయింత యంతయని యెన్న న్వచ్చునే వేరికిన్. వి. పు. 4. 223.

వేరుపనస వి. (వేరు¹ + పనస.) వేళ్ళయందుఁ బండ్లు పండెడు పనస. (వృ. వి.)

సీ. పరిపాకమున వేరు పనసపండుల తావి యిందిందిరములకు విందు సేయ...భీమ. 2. 54.

సీ. పొదరుఁ బొన్నలరాలు పుప్పొడి యిసుముపైఁ బగిలి యొప్పెడు వేరుపనస పంటి. నీటి కాల్వలఁ ద్రోచి...చంద్రికా. 2. 20.

సీ. వేరుపనస గుత్తి వెట్టినారువ రేల పనస కరక కొమ్మ పలుక రేణి...హంస 4. 11.

వేరుపురుగు(వు) వి. (వేరు¹ + పురుగు.) 1. కృమి విశేషము, వృక్షలతాదుల మూలమునఁబుట్టి వానిని నశింపఁజేయు పురుగు.

ఆ. వేరుపురుగు చేరి వృక్షంబు జెఱుచును, చీడ పురుగు చేరి చెట్టుఁ జెఱుచు, కుత్సితుఁడు చేరి గుణవంతుఁ జెఱుచురా ...వేమన. 1. 17.

గీ. గ్రామ నికటంబు గాక దూరంబు గాక, చౌటి పొరగాక చిట్టూట చోటుగాక. వెల్లి తలగాక క్రిఁ జెదల్వేరు పురువు, రాతిపోటును లేని బారాటినేల. విప్ర. 2. 18.

2. నాశకము, నాశకుఁడు.

ద్వి. బలుగాలియును జండభాను రశ్మియును, బొలయ లోఁగెడు మత్తపోవనంబునకు...భూప కీటము వేరు పురుగవై తీవు ... ద్వి. హరిశ్చ. పూ. 1222.

వేరువాఱు అ. క్రి. (వేరు¹ + పాఱు.) వేరుదిగు, నాఁటుకొను.

ఉ. నీటను దేమయెక్కి పసినిల్పి యొకించుక వాడు దేఱి యప్పాటున వేరువాఱి ధృతి పాటవ మొప్ప నతఁడొనర్పు నప్పాటునఁ జెన్నుమీఱి పరిపాటిగఁ గెంజిగు రక్కడక్కడవ్, మోటిక లెత్తి క్రొవ్విరులు మొగ్గలు వెగ్గలమయ్యె నెయ్యెడన్. విప్ర. 2. 23.

చ. క్షితి నుదయంబుఁ జెంది బలిగీమునకున్ వడి
వేరువాఱి యు,న్నతమగు రూపుఁ బూనిగగన
స్థలిలోఁ గొని యచ్చుటం దరు, ప్రతతి చెలంగు
... చం. రా. 2. 82.

వేరువి(ర్వి)త్తు వి॰ (√వేరు[1].) సమూలముగ నశింపఁ
జేయువాఁడు; నశింపఁ జేయునది.

క. అనిన విని నవ్వి నాతో, వని సేఁతకుఁ దెంపు
సేసి యడరెడు రథికుం, గనుట యది నాకుఁ
బండువు,వినవే మీకెల్ల వేరువిత్తని నన్నున్.
భార. ద్రో. 4. 259.

గీ. విరహి జనముల పాలింటి వేరువిత్తు, దురితముల
కేల వాఁయోడుఁ దహివకరుఁడు ... పి.
శకుం. 3. 182.

సీ ...నోరి, వాకట్టు మందు గర్వలతాలవాలంబు
విషయ కృత్యంబుల వేరువిత్తు ... రాజ. చ.
2. 21.

ద్వి. చివురుఁబోఁడులు తపశ్శీల వృత్తులకు, వివరిం
పఁగా వేరువిత్తులు గారె ... ద్వి. పరమ.
2. 61. పొ.

(వైరాగ్యము.)

సీ. బలవదంతర్విరోధులకును వేర్విత్తు శ్రేయో
వధూటికి జీవగఱ్ఱ...విప్ర. 1. 84.

వేరీ స. (వేరు2+ఈ.) ఏరీ, ఎక్కడ నున్నారు.

క. ఆ వచ్చిన వారలు వే,రీ వేరీ యనుచు పాఱెఁ
బ్రియ సుత నడుగుం, ఠావెతఁ బడు వారిని
మీ,రే వారుం గనరె యనుచు నితరులఁబలుకున్.
పర. 5. 146.

వేర్పడు = వేఱుపడు అ॰ క్రి. భేదపడు, ఏకీభ
వింపకుండు.

క.... ఈ, పురుషులు గూడిన సృష్టికి, వెరువరులది
సంఘటిలదు వేర్పడిరేనిన్. భార. శాం. 5. 61.

మ.... నాభియు న్నిర్విషం,బును దోఁబుట్టువు
లయ్యు వేర్పడ గుణంబు లూన్పఁగాఁజూడమే.
ఆము. 2. 67.

వేర్పఱచు = వేఱుపఱుచు స. క్రి. (√వేర్పడు.)
(వేఱు+పఱచు.) వేఱుపడఁ జేయు, వేఱుచేయు,
ఎడఁ బెట్టు.

సీ. జను నవిశ్వాసంబు గమఁగొని మెలఁగుట విశ్వ
సనీయుని వేర్పఱచుట...వలదు పతికి.. ఆము.
4. 252.

ఉ. ఇందునిఁ గందువేర్పఱిచి యిందునిచే సతిమోము
చేసి యా,కందును గుంతలంబులుగఁ గంజభవుం
డొనరించె...విక్ర. 8. 84.

చ. తిరుపతి కొప్పు లందముగఁ దీర్చిన బూడిద
బొట్లు మంచి వే,ర్పఱచిన మించువట్టి రుదు
రక్కల పేరులు. గావికోకలున్, హర శివ
శబ్దము ల్దగ మృగాంక కళాధరు గేహ పీమ
కే,గిరి గుడిమేళము లొప్పదలఁ గిన్నర కంఠియు
చాని తల్లియున్ శుక. 3. 91.

వేర్పాటు వి. (√వేర్పడు.) 1. భేదము.

క. ప్రకృతికి నాకును నుదకము,నకు మత్స్యంబు
నకుఁ బోలె నైసర్గికమై, ప్రకటంబైనది వేర్పా,
టకట యహంకారవశత నదియే నంటిన్.
భార శాం. 6. 50.

సీ. ద్వేష్యంబు ప్రియమను వేర్పాటు లేదు భూత
ముల యందెల్లను సముఁడ .... భార. శాం.
4. 242.

2. విరోధము.

సీ...... అడవికేఁగి, తాపస వాక్యామృతములు
వీనులఁ గ్రోలి చెలిమి వేర్పాటను చిరమర
లకుఁ, జొరక.. భార. శాం. 1. 58.

వేర్వాయు అ. క్రి. (వేరు[1]+పాయు.) మొదలూడు.

గీ. పండ్లు వేర్వాసి కదలు చూపక యమున్న...
కాశీ. 3 84.

వేఱగు అ. క్రి. (వేఱు+అగు.) 1. తొలఁగు,
దూరమగు.

ఉ...వేఱగుం, దాను బ్రకాశసంపదకు ... భార.
శాం. 5. 560.

2. మఱియొక విధమగు, మాఱు.

క. ఉల్లము వేఱైన మరు, ద్వల్లభుఁ గని రంభ
యపుడు దప్పకరామా, పల్లవ కర ముఖవీణా,
వెల్లితతాన ప్రతాన వినిమయ ఫణితిన్. కవిక.
6. 48.

వేఱడము వి. (√వేఱు.[1]) భేదము.

క...మాయి, శీర్మయిల్లని వేఱడ మిటు, సేయుదు
రే యిది సఖత్వ శీలము తెలఁగే. మార్క.
3. 60.

క. ఒక నాఁడై నను మాతోఁ. నొక యాలోచనముఁ
జేయ కూరక మో,మెత్తి కొనక పోదురు మీ
రాం,ద్రకు మగలకు నిట్టి వేఱడంబులు గలవే.
భోజరా. 6. 128.

వేఱఁడి=వీఱఁడి విశ. (వేఱు+ఇఁడి.) అవివేకి.
గీ. అడవిఁ గూరలు దుంపలు గుడుచుచుండు, కూళ
మానిసిక మ్మద్దరాలి నోలిఁ. దగులఁ గట్టిన
వేఱఁడి తమ్మిచూలి, చెయ్యులకు నెద్ది యిఁక
గుటి సేయవచ్చు. అచ్చ. రా. అర. 30.

వేఱఁడించే స. క్రి. (√వేఱఁడి.) అవివేకమునఁ
జెలుచు.
మ.... పేరు న.క్కజపుం జెలువును వేఱఁడింపఁడు
గదా కర్ణుండు దీనాకృతిన్. భార. కర్ణ. 1.36,

వేఱఁడితనము వి. అవివేకము.
క. నీతైన వలుని తోడన, యాజె మదీయోగ్ర
రోష మవనీశ్వర నీ, వేఱఁడి తనమున వచ్చిన,
కాటియ పడకేల పోవఁగా వగు నీకున్.
మార్క. 7. 238.

వేఱిమి వి. (√వేఱు¹,) భేదము.
చ. వానిది గాక జన్మమను వాంము నీ రమణీ
లలామ య,యో్యొ వగుబాటుగా నతని యొద్దకు
నెచ్చెలిఁ బంచి పంచినం, దానిటురాక వేఱిమి
యొవర్చునో నావల పంచు నించు విల్, కానికి
లోంగి నెమ్మదిఁ దలంచుకొమన్ వలపించె
నెవ్వఁడో. కువల. 3. 38,

వేఱు¹ వి. (క. బేఱ్; త. వేఱు; మ. వేఱు.)
1. భేదము, అన్యత.
మత్తకోకిల. వేఁడు కెంతయుఁ గష్టమైనను వేఱు
లేని సుహృజ్జనున్ .... భార. ఆది. 5. 218.
గీ. వినుము సత్త్వాది గుణముల ననఘ యాత్మ,
తత్త్వమున లీనములఁజేయఁ దన్మయత్వ, దర్శ
నము దాన నవి మహోదధి నడంగు, నేఱు
లట్టుల రూపఱు వేఱులేక. భార. శాం.4.356.
సీ. ... మాలోన నిట్లు.
గీ. వేఱు లేకుంట తెలియక కాఱులాడు, పశు
పాతులు నరక కూపానఁ గూలుదురు ...
వరాహ. 10. 78.
గీ. అర్థ శశిభూషణుండు స్వయంప్రభుడుఁ, డున్న
తుండు నిత్యోర్జిత జ్యోతి యతని, సంతతా
నంద శక్తియా నరసిజాక్షి, విశ్వ జనయిత్రి
వారికి వేఱులేదు. కాశీ. 5. 99.
2. భేదోపాయము
సీ. ... కొలలు నవలఁ,జతురుపాయంబుల సంజ్ఞ
యై మంచీగ వేఱుకొట్టన నాల్గు వేఱువేఱ.
ఆం. భా. 2. 190.

వేఱు² క్రి. విశ. ప్రత్యేకముగా. (దీని యామ్రేడిత
రూపము వేఱువేఱు, వేర్వేఱు.)
వ. నీ చిత్తంబున వర్తించు మా కృతార్థత్వంబు
వేఱ వర్ణింపనేల ... హర 4 45.
సీ. ఇమ్ములై మరుహజారమ్ములై పొదలుఁడఁ
బూజవికెలు వేఱ పూన వలదు...వసు.1.141.
వేఱు వేఱు.
గీ. విఘ్న రాజేశ్వరులఁ జూడు వేఱువేఱ ...
కాశీ. 5. 179.
అ. ... కనుమలందు నిలువ. వేఱువేఱ యేర్చి
విలుమందిఁ బనిచి ... ఆము. 3. 27.
వేర్వేఱు.
మ. ... తదాస్థానంబులోఁ జారకుల్, వినుత
ప్రౌఢి వసుంధరాధి పతులన్ వేర్వేఱ కీర్తిం
చుచో ... నైష. 1. 72.
ద్వి. ... వారిఁ, గొమరార భూషించుకొలకు
భూషాంబ,నములు జలములుఁ జూర్ణములు
మాలికలు, వేర్వేఱఁ బూని సవిస్మయాకృతుల,
పర్విన యచ్చర పడఁతు లేమూఱు ... ద్వి.
పరమ. 12. పొ.

వేఱు³ స. వి. అన్యము, ఇతరము, (క.బేఱ్, త.వేఱు,
మ. వేఱు.)
అ. ... అలిగి బకుఁడు, పీనిబాగు సూడవేఱంచు
డాసిన, తరువుఁ బెటికికొనుచు ... భార. ఆది.
6. 292.
ఉ. ఆఱు రసంబులం జవులయందుల క్రొత్తలు
పుట్ట నిచ్చలున్, వేఱొక భంగిఁ బాకములు
విన్నను వొప్పఁగఁ జేపిచేసి ... భార. విరా.
1. 77.
గీ. అతివ యతఁడొండు కోదండ మందికొన్న
నలకె వేఱ విల్లెత్తిన విలుగనేసె .... ఉ. హరి.
1. 165.

మ. సుకి వాల్గాలువుకన్న వేఱు కలరే చుట్టంబు లేవంకలన్ ... నీలా. 1. 95.

వేఱుప(వ)డు = వేర్పడు అ. క్రి. (వేఱు + పడు.)

1. వేఱగు, విడిపోవు.

ఆ. అలిమాటలు విని యన్న దమ్ములఁ బాసి, వేఱుపడెడు వాఁడు వెఱ్ఱివాఁడు. వేమ. 2. 133.

వ. పొలంబులన్ బులుగులన్ జోవుచు డేగ వేఁట కాండ్రు వేఱు పడి వేఁటాడన్ దొడంగిరి .... మనుచ. 4. 55.

2. దూరమగు.

క. నాకం బెట వలినాసన, లోకం బెట నిఖలమౌని లోకేశ్వర యీ, లోకములలోన భవదవ, లోకమునకు వేఱు వడిన లోకముగలదే. కకు. 2. 52.

వేఱుపాటు = వేర్పాటు వి. (√ వెఱుపడు.) వేఱగు.

వేఱుపెట్టు స. క్రి. (వేఱు[2] + పెట్టు.) వేఱుచేయు, అన్యులఁగాఁ జేయు.

ఆ. ఏక నిశ్చయమున నిట యేగుదెంచితి, మనఘ నీవు నేము నధిపు పనికి, నిట్టి మమ్ము వేఱుపెట్టి యొక్కటి కార్య, మాచరించువాఁడ వగుట దగునె. భార. సౌప్తి. 1. 33.

వేఱుపోవు అ. క్రి. (వేఱు[1] + పోవు.) వేఱుపడు (శ. ర. వా.)

వేఱుబందము వి. (√ వేఱు.) భేదము, వేఱుపాటు, పక్షపాతము. (చి. ని; శ. ర; బ్రౌ; వా.)

వేఱువాయు అ. క్రి. (వేఱు[1] + వాయు.) వేఱుపడు.

క. పలువురు యువతులుఁ బుత్రులు, పలువురుఁగలి యతఁడు వేఱువాయఁ దలఁచివన్, అలనలుఁ బుత్రులుఁ దావను, తలకొని మెయిపాలు గొనుట ధర్మంబెందున్. విజ్ఞా. వ్య. 124.

వేఱుసేయు అ. క్రి. (వేఱు[1] + చేయు.) భేదము నొందు.

క. పాంచాల రాజపుత్రియు, నంచితముగ నిమ్నఁ బొందు నార్వుర తరుణన్, సంచిత పుణ్యుఁడ వీ వాక, యుంచు యును వేఱుసేయకే తెమ్మెలమిన్. భార. ఉద్యో. 4. 31.

గీ. క్రమము దప్పక యుండ నా రాజ వరుఁడు, సకల లౌకిక వైదికాచార సరణిఁ, బ్రియ ముతో విప్రవరునకుఁ బెండ్లి సేసె, వేఱు సేయక ... విక్ర. 1. 160.

ఉ. వానిదవంధ్య జీవనము వానిది జన్మము వేఱు సేయకె, వ్వాని గృహాంతరంబున భవాదృశ యోగి జనంబు పావన, స్నాన విధాన్న పానములఁ సంతస మందుచుఁ బోవు నిచ్చలున్ ... మనుచ. 1. 63.

ఆ. శంభు వేఱు సేసి సాగింప వచ్చునే, క్రియలు వెఱ్ఱి వేలయయిలి సెపుమ ... కాశీ. 7. 72.

వేల వి. (త. వేలై.) దాస్యము.

చ. అనుపమ రూప యౌవన మహాగుణ వైభవలీల నెవ్వరిం, గనుఁగొని మెచ్చకున్న వర కన్యక గల్గిన దానిఁ జెప్పు నీ, వనిచిన వాని వేల గొని పైఁబడఁ జేసెద .... కు. సం. 4. 399.

సీ. హరిఁ దెత్తుమే నీకు నమ్మడు పడియుండ ... దేవేంద్రుఁ దెత్తుమే నీవేల గొనియుండ ... కు. సం. 6. 674.

ఉ. దండుగు లిచ్చి వేలగొని దానిపయిం జెలిచ్చి ... కు. సం. 10. 528.

సం. వి. ఆ. స్త్రీ. 1. చెలియలి కట్ట. 2. కాలము, సమయము. 3. అదను, తఱి, యుక్తసమయము. 4. తెఱపి, విశ్రాంతి. 5. సముద్ర జల ప్రవాహము. 6. సముద్రతీరము. 7. మేర, హద్దు. 8. వాక్కు. 9. రోగము. 10. అనాయాస మరణము. 11. బంక, జిగురు. 12. అనురాగము. 13. ఈశ్వర భోజనము. (మే. ని.) 14. కాలవిశేషము, హోర. (ఒక గంట కాలము.)

శ్లో. చతుర్వింశతి వేలాభి రహోరాత్రం ప్రచక్షతే. (వాచ.)

వేలము[1] వి. (సం. వేలా.) 1. శిబిరము, స్కంధావారము, దండు విడియు చోటు.

ద్వి. అప్పుడు సుగ్రీవుఁ డాదిగాఁ గపులు, చెప్పను లెల్ల శ్రీరాముతోడఁ, జెప్పి వేలమునకుఁ జెచ్చెర వేఁగి, యొప్పెడు సుఖనిద్ర నుండి యారాత్రి, గడపుటయును ... రం. రా. యు 314. పా. 22. పం.

చ. వెనుక నృపాలురంగపుల వేలము చొచ్చివధి ను మున్న య, జ్జనకజఁ ద్రుంతుఁగాక ... తాప. 8. 183.

చ. ... బోరనఁ గటకంబు వెల్వడి నృపాత్మజు వేలముఁ జొచ్చి ... దశకు. 4. 22.

2. విడిది, బస.

గీ. అమృత కుంభంబుఁ గైకొని యసుర వరులు, వేఱ యొకచోట వేలంబు విడిసియుండ, రి ... హర. 6. 93.

ద్వి. గూడారములు దెరల్గొల్లెనల్ బన్ని, వేరముల్ దవ్వుక విడిసె నుత్సుకత ... పండితా. పర్వ. 350. పొ; పండితా. పర్వ. 386. పొ.

3. సేన, సైన్యము.

ఉ. ... నికేంద్రన్మూలము లంద నాతప సమూహము పేరిటి యిర్లవేలముల్. వసు. 4. 5.

చ. ... చక్కని వని వేడ్క వేలముడిగన్ ఘటియించె జనేంద్రుఁ డయ్యెడన్. చంద్రి. 1. 168.

(జలచరములు.)

ద్వి. గాలంబునకు నైనఁ గలఁగక క్రొవ్వి, దూలంబుల ననతి స్థూలంబులగుచు, వేలంబు విడిసిన విధమున నెరసి, వాలంబు లల్లార్చి వారి విహార, శీలంబులై విరసించి యొండొంటి నాలంబులై డాయు నప్పరంబులును ... నవ. 5. 238. పొ. 28. పం.

4. గుంపు, సమూహము.

చ. ... ఓ వయస్య యీ, విడువని వేలమై కురియు వెన్నెల చిచ్చువ కేమిసేయుదున్. కవిక. 4. 146.

క. వెడఁగుఁదనంబున నీళ్లన్నడు మడఁచిన రెండుగాని వలువున బలిభిన్నృడు లెందు వేలు గారని, విడువని వేలంబు చాటు వేదాంతంబుల్. వరాహ. 9. 57.

5. (త. వేలై.) దాస్యము.

సీ. విడువని వేలంబు నుడిగంబులు గొనంగ నిచ్చలు నిద్రలే దచ్చరలకు ... వరాహ. 10. 15.

6. వేగము.

సీ. వేగంబు పాళెంబు వెలయు వేల మనంగ ... ఆం. భా. 3. 48.

క. ఈ లీల వెండి మలకడఁ, జాళెముడిగి వేల ముడిగి పరిసరవర కంకేళీ పనసాళిఘన, కేళీవన దర్శనేచ్ఛ గిటికొన మెలఁగెన్. ఉ.రా. 4. 147.

7. మండలాగ్రము, ఖడ్గము, కత్తి.

చ. చలిమిరి గాడ్పుచే నెగసి సన్నపు సుళ్ళగు చాకసంపు మంద్రల వికసిల్లెఁ బుప్పొడులు దట్టముగా మఱఁగ్రమ్మ కూర్మిచేఁ, గలిగి విరాలిఁ గుందు తెలఁగంటి నెలంతల మీఁదఁ జొన్పు పూ, విలుతుని పైఁడి చుట్టలుఁగు వేలములుం బలె సొంపు పెంపునన్. యయా. 4. 10.

వేలము² = ఏలము¹ హిం. వి. అమ్మకటలో నొక విధము, విక్రయ భేదము.

సం. వి అ. న. ఉద్యానము, చిన్నతోట.

వేలముపట్టు వి. (వేలము¹+పట్టు) శిబిర ప్రదేశము.

చ. చిలుకలు కమ్మ దెమ్మెరలు శీతమయూఖుఁడు దేఁటు లాదిగాఁగల వనవిల్తుసాధన నికాయము వేలము పట్టనంగ నాకులమటుగాన దాని విడ గొట్టక తృట్టైక దొట్ట వీతరాగుల మని విట్టివీఁగెదరు కొందఱు బోడలు నావగండలై. పాండు. 5. 182.

వేలాటము వి. చెర్లాటము,

ద్వి. తరులతో నతి శోభితంబగు నందు, హరిణముల్ పులులు వేలాటంబు లాడు, ముంగుల కెలుకలు ముద్దులు పెట్టు ... ప్రభు. 4. 130. పొ. 6. పం.

వేలార్చు స. క్రి. కుమ్మరించు.

గీ. ఘన పయోధర పదవి నక్షత్ర మాలికా రుచులు పర్వశ్యామ యొకర్తు చంద్ర, కలశిఁ బూని నవామృతమ్ములఁ జకోర, చపలనయనకు వేలార్చు సమ్మదమున. చంద్రి. 6. 19.

వేలిమి = వేల్మి వి. (√ వేలుచే.) 1. హోమము.

ఉ. వేలిమియన్ సురార్చనయు విప్రసపర్యయుఁ జిక్కె ... మనుచ. 2. 53.

క. తాలిమి మీఱఁగ నెప్పటి, మాలిమితో దేవగురుఁడు మంత్రము దెలుపన్. వేలిమిచేసె ... దశా. 5. 75. ఆం. భా. 2. 171.

2. హోమకుండము.

వ. ... అతని వధంబునకై పాంచాల విభుని వేలిమింబుట్టిన వాఁడగుట నప్పార్షతుండు ... భార. ద్రోణ. 5. 321.

సీ. ... అగ్నయే స్వాహా యటంచు వేలిమియందు నొకఁడైన నాహుతి నొసఁగఁబోఁడు ... దశా. 1. 257.

3. అగ్ని.

సీ. నెత్తంబు క్రిందటి నెత్తమ్మి కెంపుజూఁగని పెంపు
వేలిమి కన్నుగాఁగ ... యయా. 2. 36.

వేలిమికట్టి(ట్టె)య వి. (వేలిమి+కట్టియ.) సమిధ.

సీ. విటకచా కృషికి విసువు నొక్క లతాంగి వేలిమి
కట్టియ ల్విఱిచి తెచ్చు ... కవిక. 6. 95.

వేలిమిబొట్టు వి. (వేలిమి+బొట్టు) హోమకుండ
మందలి భస్మముతోఁ బెట్టుకొనిన బొట్టు, రక్ష.

సీ. తూలాడు సిగయును వ్రేలు మాఱటగోఁచి
వేలిమి బొట్టును వ్రేళ్లదర్భ, దనర ... భాగ.
10. ఉ. 1253.

సీ. నొసటి వేలిమిబొట్టు మసి మీఁద మృగనాభి
తిలకంబు బటువుగాఁ దీర్చవచ్చు ... రామా.
2. 110.

వేలిమియొజ్జ వి. (వేలిమి+ఒజ్జ.) పురోహితుఁడు.

సీ. మానితంబైన హోమద్రవ్యములు గొని వేలిమి
యొజ్జయై వేధ రాఁగ...కు. సం. 9. 227.

వేలు=వ్రేలు అ. క్రి. వ్రేలాడు.

గీ. చులకఁ గాల్పట్టి యీడ్చినఁ జూరువట్టి, వేలు
దురు గాక తనవారి విడుతురెట్లు ... కాశీ.
5. 293.

ద్వి. ఉడుపంక్తి చెదరె సూర్యుని వేగ మడరె,
వడఁకె శేషుఁడు ధరావలయంబు వేలె ... ద్వి.
పరమ. 2. 115. పా.

వి. బొ. అంగుళి.

సీ....... వేల్ వ్రేలన నంగుళియగు...సాం. ని.
మాన. 17.

సీ.... వేల్ వేలునా నంగుళీ సంజ్ఞ లెసంగు... వెంక.
మాన. 39.

సీ. వాలు డాలును ముగ్గు చేలు ప్రాలుమ వేల్పు
చాలు మేలును గల వేలివాఁడ ... ప్రబంధ.
224.

వేలుచే=వేల్చు స. క్రి. (అగ్నిహోత్రము నందు
అజ్యాది హవిస్సులను) హోమము చేయు.

ఆ. ధర్మనఁగరమున ధర్మజుచేఁ జచ్చి, పొలిచెఁ
జూడ మద్ర భూవిభుండు, విధియుతంబుగాఁగ
వేలిచి విడిచిన, వాఱియున్న యగ్నిననుకరించి
భార. శల్య. 1. 287.

ఉ....ధర్మరాజులో, డాలి మహోగ్రవాగ్నిఁ దన
తాలిమి నాహుతిగాఁ గ్రమంబునన్, వేలుచు
చున్నవాఁడభినివిష్టనుభైక ఫలాభి కాంక్షియై
నైష. 4. 35.

ద్వి. ఓలి శివాగ్ని కాహుతులుగా నిట్లు, వేలుచు
నిదియ తా విధి దీనికనుచు...పండితా. పురా.
109. పా.

వేలుపించే స. క్రి. (√ వేలుచే.) హోమము
చేయించు.

ద్వి. సవరని గంధపు సమిధ లమర్చి, జాతిముత్తి
యపు లాజలు వేలుపించి ... ద్వి. పరమ.
5. 380. పా.

వేలుపు=వేల్పు వి. (√వేలుచే) 1. దేవత.

సీ. తొలి వేలుపుల వేలుపుల పనుల్ గొనుతేఁడు
...మనుచ. 5. 47.

వ... అక్కక్క మ్రొక్కవే మనపాలి వేలుపని బుజ్జ
గించియు...అము. 4. 35.

2. దేవతా స్త్రీ.

చూ : వేల్పు.

3 జోస్యము.

ద్వి. అహికంబులఁ బెట్టి యప్పులు వార,వృద్ధి
కొసంగుదు వేలుపు చెప్పు, పద్ధతి నేర్తు...నవ.
3. 153. పా. 18. పం.

వేలుపుఁ గత్తళాని వి. (వేలుపు + కత్తళాని.) దేవ
తాశ్వము, ఉచ్చైశ్శ్రవము.

ఉ. ఉప సుధర్మాస్థాని నున్న వేలుపుఁ గత్తళానికిఁ
బట్టు తలాట మనఁగ.... వరాహ. 4. 155.

వేలుపుఁగమ్మరి=వేల్పుఁగమ్మరి వి. (వేలుపు +
కమ్మరి.) దేవశిల్పి, విశ్వకర్మ.

క. వేలుపుఁ గమ్మరి ప్రొద్దుం, బోలె నలుఁగు
గమిని మేను బొరిఁబొరిఁ దునియల్, వ్రీలంగ
సావవట్టిన, పోలిక....అచ్చ. బా. 5. 90.

వేలుపుఁజాన వి. (వేలుపు+చాన.) అప్సర స్త్రీ.

క. ఆడిరి వేలుపుఁ జానలు, పాడిరి గంధర్వ సతులు
ప్రమదం బెసఁగన్, బ్రోడలగు మింటి తెరువు
చేడియ లటు రలరు సేసలు వేడ్కన్. జాహ్న
1. 138.

వేలుపుఁజెట్టు వి. (వేలుపు+ చెట్టు.) కల్పవృక్షము,
దేవతరువు. (శ. ర.)

వేలుపుఁజేడె వి. (వేలుపు + చేడె.) దేవతా స్త్రీ, అచ్చెర.
మధురగతి రగడ. వేలుపుఁ జేడెల వెలఁగొను వేశ్యలు, శ్రీలఁగుబేరునిఁ జెనకెడు వేశ్యలు... కుచేల. 1. 28.

వేలుపుఁదిప్ప వి. (వేలుపు+తిప్ప.) మేరుపర్వతము.
ఉ. చెప్పెడి దేమి నవ్వుచు రచించిన మాటలు రాము బాణముల్, దప్పిఁ దప్పఁ డాశ్రిత కలాపము ముంగిట నున్న వేలుపుం దిప్ప వివేక శాలి యువతీ జన చిత్త విమోహన దర్పకుం, డప్పన మంత్రి వానిఁ దరమా నుతియింప నిలింప కోటికిన్. రాజ. చ. 1. 35.

వేలుపుఁదెరువు వి. (వేలుపు+తెరువు.) సుర పథము, ఆకాశము. (శ. ర.)

వేలుపుఁదేజి వి. (వేలుపు+తేజి.) ఉచ్చైశ్శ్రవము.
సీ. అనికి వేలుపుఁదేజి నలరుకైజామోర అల్లార్పు చేఁ జీరు హాయకులముల....చంద్రి. 6. 85.

వేలుపుఁద్రోవ వి. (వేలుపు+త్రోవ.) ఆకాశము.
క...మల్లియు, విరులకఁగారిక్క లెసఁగె వేలుపుఁ ద్రోవన్...నీలా. 3 6.

వేలుపుఁబెద్ద వి. (వేలుపు + పెద్ద.) సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మదేవుఁడు.
ఉ. బుద్ధుల ప్రోడ నాల్గు మొగముల్గల విశ్రుత మూర్తి తమ్మిపూ, గద్దియ మీఁద నుండి త్రిజగంబులు నేలుచు నుండు వేలుపుం, బెద్ద వచోవధూటి వలపించివ సర్వగుణైక శాలియు,ద్యద్దయఁ బ్రోచుఁ గాత సుగుణాంబుధిఁ దిమ్మయ మంత్రియప్పనిన్. రాజ. చ. 1. 3.
క. తద్దయుఁ బొగడెద వేలుపుఁ, బెద్దయవన్ జగములెల్లఁ బెంచుచుఁ బల్కు,మ్మద్దియతో నెఱతామర, గద్దియఁ గొలువుండు నల్మొగంబుల ప్రోడన్. నీలా. 1. 5.

వేలుపుఁబొన్న వి. (వేలుపు+పొన్న.) సురపొన్న. (వృ. వి.)
వ. బలు వేలుపుఁ బొన్నలం దొలఁగఁ ద్రోయు మిన్నేఁటి నీటి వరదపోటున ... అచ్చ. భా. 2. 31. పా.

వేలుపు గమికాఁడు = వేల్పుగమికాఁడు వి. (వేలుపు + గమికాఁడు.) 1. కుమారస్వామి (శ. ర.) 2. బ్రహ్మదేవుఁడు, సురజ్యేష్ఠుఁడు.
వ. అంతలోన నజీవుండు సజీవుండైన తెఱంగున నెనిమిది కన్నులుగల వేలుపుగమికాఁడు తేఱి తెప్పిఱి కాలుఁగేలుఁ గదలించి కన్నులు విచ్చి చూడ సమర్థుండై ...భాగ. 10. పూ. 542.

వేలుపుగాణ = వేల్పుగాణ వి. (వేలుపు + గాణ.) గంధర్వుఁడు. (శ. ర.)

వేలుపుగిడ్డి = వేల్పుగిడ్డి వి (వేలుపు+గిడ్డి) కామధేనువు, దేవతల గోవు.
ఉ. వేలుపు గిడ్డియుం బరుసవేదియుఁ గల్పకుజంబుఁ దోడఁగా ... భీమ. 2. 1[illegible]9.

వేలుపు జక్కెర వి. (వేలుపు+జక్కెర.) ఆకాశ గంగ, సురదీర్ఘిక, స్వర్ణది.
క. జేక్కుల దొర చెలికానికిఁ, గొక్కుహుమాజోదు నయ్యెకుం జొక్కపు లేఁ, జుక్కల తేనిని వేలుపు, జెక్కెర నౌదలను దాల్చు జగవేలుపనకున్. అచ్చ. రా. బాల, 21.

వేలుపుజడదారి వి. (వేలుపు+జడదారి.) సుర మౌని, నారదుఁడు.
సీ. వేలుపు జడదారి విందారగించుచో నానఁద బాష్పంబు లడ్డపడును .... ఉ. హరి. 6. 139.

వేలుపుటిల్లు వి. (వేలుపు+ఇల్లు.) మేరుపర్వతము.
ఉ. వేలుపుటిల్లు విల్లు వెడవీకల పోకల నారి రెఁడుచేఁదోల వెలుంగు తూపెచటఁ దోలివఁ బాఱని తేరుమాటలై, గ్రాలెడు తేజులెవ్వనికిఁ గల్గునతండు చళుక్య విశ్వ భూ,పాలు మహంబునం బర విభంజనుఁడై విహరించుచుండెడిన్. కావ్యా. 5. 98.

వేలుపు టేఱు = వేల్పు టేఱు వి. బొ. సురదీర్ఘిక, ఆకాశగంగ.
ఉ. వేలుపుటేఱుఁ గప్పురము వెన్నెల లంచలు ముత్తియంబులుం, బోలును మంచు నద్దములుఁ బయ్యెర మేపుడు బేఁడు గల్వ రా, జాలును రేవెలుంగు మగజాలును టెక్కలుఁ దమ్మి చూలి యిల్లాలును బోడుగాఁగఁ దనరారు ననంబునఁ గేరు దయ్యమా. అచ్చ. రా. బాల. 214.

ఉ. ... కీలు జాఱువా, మేలిపసిండి బొమ్మచను
మిట్టలకున్ దెలిచల్వ సైరిణీ, చేలచెఱంగులై
యదటఁ జెల్వగు వేలుపు టేటిపెందెరల్.
ఉ. రా. 1. 58.

వేలుపు(ల్పు)బొజ్జ వి. (వేలుపు+ఒజ్జ.) సురాచార్యుఁడు, బృహస్పతి, (శ. ర.)

వేలుపుటొడయఁడు = వేల్పుటొడయఁడు వి. (వేలుపు+ఒడయుడు,) దేవేంద్రుఁడు.

సీ. మును గౌతముఁడు నాఁగ నొనరు పంట
వలంతి జేజే నిరాహారి సింగమునకు, గాఱాబు
టిల్లాలిఁ జే రహల్యయటంచు రోకనాఁడు
వేలుపుటొడయఁ డెమ్మె, ననుఁగోడి పుంజు
రూపునఁ జేరి నఖరేయి తఱి నిట్టెవరిఁ
బొంది యఱచుటయును... అచ్చ. రా బాల.
146.

వేలుపుదాయ = వేల్పుదాయ వి. (వేలుపు+దాయ.) సురద్విషుఁడు, అసురుఁడు.
చూ: వేల్పుదాయ.

వేలుపుబానిస = వేల్పుబానిస వి. (వేలుపు + బానిస.) వేశ్య. (శ. ర.)

వేలుపుమానికము = వేల్పుమానికము వి. (వేలుపు+ మానికము.) చింతామణి.

క. దాన సమగ్రత వేలుపు, మానికమును బోలు
ననుచు మహనీయమణిన్, గానుక యిచ్చి
నరేంద్రుని, వేనోళ్లం బ్రస్తుతించి వీడ్కొని చని
యెన్. విక్ర. 2. 257.

వేలుపుమావు = వేల్పుమావు వి. (వేలుపు+మావు.) ఉచ్చైశ్శ్రవము, దేవాశ్వము.

సీ. వింట టివ్వన నేఁగు వివిధాశ్వ కంధరల్ దగిరి
వేలుపు మావు నెలుఁగు బూన ... చంద్రా.
6 92.

వేలుపుమిన్న వి. (వేలుపు+మిన్న.) దేవతాశ్రేష్ఠుఁడు.

సీ. ... వేలుపు మిన్నల వివిధ భూషణ కాంతి
శుక్ర చాప స్ఫూర్తి నవదరింప ... దశా. 1.
265.

వేలుపు ముద్దరాలు = వేల్పు ముద్దరాలు వి. (వేలుపు+ ముద్దరాలు.) దేవతాస్త్రీ.

క. ఈ విధమున నయ్యిరువురు, భావజ తంత్రైక
పరత బహుకాలము సౌఖ్యావహ లీలల
నుండంగా వేలుపు ముద్దరాలు గర్భము
దాల్చెన్. మనుచ. 3. 118.

వేలుపు(న్మొ)మొదవు వి. (వేలుపు+మొదవు.) కామధేనువు, దేవతల యావు.

క. ... కోర్కులు, బొలుపొదవఁగఁ బిదుకు
వేలుపు నొ్మదవునకున్. నీలా. 1. 21.

వేలుపురాచిల్కు = వేలురాచిల్కు(లుకు) వి. (వేలుపు + రా + చిల్కు.) ఐంద్రాస్త్రము, ఇంద్రుఁ డధిదేవతగాఁ గల అస్త్రము.

సీ. రాచూలి వేలుపు రాచిల్కు నిగిడించి యా
చెయ్యి దెగవైచి యపుడె సాము, నెల ముల్కి
దోయి నిచ్చలముగాఁ బఱగించి కాళ్లు రెండును
ద్రుంచి ... అచ్చ. రా. యు. 248.

వేలుపురాపురువు వి. (వేలుపు + రా + పురువు.) ఇంద్రగోపము, ఆరుద్ర పురుగు.

ఉ. ... జడిగొన్న మంకెనన్, విప్పుగఁ జేయునట్లు
దగె వేలుపురాపురువుంగముల్ దఱిన్. అచ్చ.
భా. 3. 51.

వేలుపుఱేడు వి. (వేలుపు+ఱేఁడు.) ఇంద్రుఁడు.

ఉ. .... వేలుపు ఱేని గెల్చు టొక విక్రమమే బలి
దైత్య వల్లభా. దశా. 2. 423.

ఉ. ... జాబిలి రాల మేడలో, వేలుపుఱేఁడు నవ్వ
యును వెన్నుఁడు గొల్వఁగ ... నీలా. 1. 1.
శ్లే: వేలుపుచేలిక, వేలుపురాయఁడు. మొ.

వేలుపుచెట్టు వి. (√వేలుపు.) కల్పవృక్షము.

శా. ఏఁడీ పేదలపాలి వేలుపులచెట్టు ... అచ్చ.
రా. అయో. 88.

వేలుపులదారి వి. (√వేలుపు.) ఆకాశము.

చ. తడయక వచ్చె వేలుపుల దారిని బాముఱవేఁట
కాఁ డొగిన్ ... అచ్చ. రా. యు. 162.

వేలుపులపెద్ద వి. (√వేలుపు.) బ్రహ్మ, సురశ్రేష్ఠుఁడు.

సీ. కెందమ్మి గద్దె యెక్కిన వేలుపుల పెద్ద పలుకుఁ
బూఁబోఁడికిఁ బ్రాణపదము ... దశా. 2. 62.

వేలుపులపెద్ద కొమరుఁడు (√వేలుపు.) నారద మహాముని.

క. అని పుట్టఁ బుట్టువునకుం, గొనకొని వేలుపుల పెద్ద కొమరుఁ డెఱింగిం, చిన నాలకించి యతఁ డా,యన నవ్వలి కతయుఁ దెలుపుఁడని వేడుట యున్. అచ్చ. రా. బాల. 213.

వేలుపుల ప్రోలు వి. (√వేలుపు.) అమరావతి, స్వర్గ పట్టణము.

గీ. కూడు నిదురయు నెపుడుం జేకూఱకుండు, వేలుపుల ప్రోలు నమ్మేటి వీటికెనయె...అచ్చ. రా. బాల. 31.

వేలుపువడ్రంగి వి. (వేలుపు+వడ్రంగి.) విశ్వకర్మ, దేవశిల్పి.

క. వేలుపు వడ్రఁగి పెట్టిన, కీటనఁ బలుకాట మాట క్రియ గనుపట్టుం, గాలోచితముగఁదద్ది, వ్యాల యంత్ర ప్రతిమల కనురూపముగన్. కళా. 2. 10.

వేలుపువెలఁది వి. (వేలుపు+వెలఁది.) దేవతా స్త్రీ. అప్సరస స్త్రీ.

క. అని యాన గలుగఁ బలికిన, విని వేలుపు వెలఁది మోము వికసిల్లంగాఁ, దనచేతి చెఱఁగు బిగియన్, బెనచుచుఁదలవాంచి నగవు బెరయఁగఁ బలికెన్. మనుచ. 3. 106.

వేలుపుసాని=వేల్పు(ల)సాని వి. (వేలుపు+సాని.) 1. జోస్యము చెప్పు స్త్రీ, సోదెచెప్పు నాఁడుది, దైవజ్ఞ.

సీ...తగు దైవజ్ఞ సోదెకత్తె, యనఁగ వేలుపు సాని యన...ఆం. భా. 2 110.

వేల్చు స. క్రి. అగ్నిహోత్రమందు ఆజ్యాదికము సమర్పించు, హోమము చేయు.

ఆ...ప్రయోగ దక్షుఁడగ్ని, ముఖము సేసి వేల్వ మొనసి వివాహోప, కరణ వస్తుచయము గాచి యుండె. భార. ఆది 7. 167.

గీ. హృదయ వేదికయందు సమిద్ధ మూర్తి, వెలుఁగుచుండు తేజమునందు వేల్చుఁ బ్రాణ, ములను యాజి యట్లంతరమున నొనర్చు, యాగమున వీతకల్మషుఁడై వెలుంగు. భార. శాం. 5. 149.

సీ. రేపు సూర్యుండును మాపు చుక్కలుఁ దోఁచు నంతదాఁకను జపమాచరించి, యటుమీఁద నాత్మ గృహ్యాను రూపంబుగా విహితముగ నగ్ని వేల్వవలయు...విజ్ఞా. 1. 63.

ఉ. పంకజనేత్ర గౌతముని పంపున లాజలు దోయిలించి భూ,మాంకుని యందు వేల్చె దరహాసము ఱెప్పలలోన దాఁచుచున్...నైష. 6. 102.

ఆ. అనిన సాహసాంకుఁ డంబిక నెమ్మేని, ప్రముదితాత్మఁ జేయఁ బ్రతిన పట్టి, మధు నిషిక్తమైన మాలూర సత్ఫల, వితతిఁ దాను నట్ల వేల్వఁ దొణఁగె. విక్ర. 5. 78.

2. కాల్చు, తగులఁ బెట్టు.

గీ. అతని ముఖ గహ్వరంబుల నద్భుతముగ, నుగ్ర దహన శిఖావళు లుద్భవించి, వేల్పు మూఁకల నరికట్టి వేల్వఁ దొడఁగె, నంత నెంతయు సంభ్రాంతు లగుచు సురలు. భార. అర. 5. 218.

గీ. మాడుగులు వేల్చె నొడ్డాది మసి యొనర్చె... ఆము. 1. 86.

3. భర్జించు

వ. పర సంతాపకారి కటుక వచనుండగు కుటిల బుద్ధిని నింగలంబున వేల్వఁడు ... కాశీ. 3. 154.

వేల్పించు స. క్రి. (వేల్చు.) హోమము చేయించు.

క. వేలుపుల ఱేఁడు గురుచే, వేడిమి వేల్పించి బలిమి వెలయఁగ...భాగ. 9. 505.

క. పోలఁ దొలి మినుకు దెఱఁగున, వేల్పించిన పిదప రాచ విరివింటి దొరన్, వేల్పులకున్ మ్రొక్కించిరి...యయా. 4. 113.

వేల్పు¹=వేలుపు వి. (√వేలుచే.) 1. దేవత.

క...పొలుపుగ ధర్మం, దలఁపుము మఱి యాతఁడె వేల్పులలోపలఁ బెద్ద ధర్మవున సత్యమునన్. భార. ఆది. 5. 92.

క...వేంకటపతి యిష్టమయిన వేల్పగుటఁ...ఆము. 1. 16.

క. వీఁడే దిలీప భూపతి, వాఁడి తపంబున నె కాన వచ్చునె మరుచేఁ, బోఁడిమి యఱియున్నప్పుడె, వేఁడె మెయింబట్టి తెత్తు వేల్పులు బెగడన్. సుధ. 5. 6.

ఉ...ఈశుమం,త్రంబున వేల్పు ప్రేల్చె ... దశకు. 7. 121.

వేల్పు²=వ్రేల్పు వి. (√వేలు.) వ్రేల వేయుట.

గీ. ముదిసి ముప్పునఁ బెండ్లికై మొగము వేల్పు,
దగవు గాదని రాఁడయ్యెఁ దాతవేల్పు...నైష.
4. 129.

వేల్పుఁగన్నియ వి. (వేల్పు¹+కన్నియ.) దేవతా స్త్రీ.

సీ. మురిమి యెన్నఁడు లేని కొదమ ప్రాయఁపుఁ
జెన్ను నేప్పలు వేలుఁగన్నియల కమరు...
ఉ. రా. 4. 90.

వేల్పుఁగమ్మరి=వేలుపుఁ గమ్మరి వి. (వేల్పు¹+కమ్మరి) దేవశిల్పి, విశ్వకర్మ.

ద్వి. బొమ్మర వోయి వేల్పుల మూఁక వేల్పుఁ,
గమ్మరిఁ బిలిచి యక్కజము చూచితివే...ద్వి.
పరమ. 1. 27. పొ.

వేల్పుఁగలువకంటి వి. (వేల్పు¹ + కలువకంటి) దేవతా స్త్రీ.

వ. వేల్పుఁగలువ కంటులు క్రొమ్ముద్దులు వీడ...
ఉ రా. 3. 78.

వేల్పుఁగొండ వి. (వేల్పు¹+కొండ) వేలుపు కొండ, మేరుపర్వతము.

గీ కొండ మరధనమని వేల్పుఁ గొండ మహిమకిఁ,
దెచ్చి దానంబు లొనరించు తెఱఁగుదనర,
నాశ్రితుల కర్థమొసఁగెఁ బెదప్పవిభుని, భార్య
కొండమ్మ తనదు సంపద వెలయ. ఇందుః
1. 70.

వేల్పుఁజెట్టు వి. (వేల్పు¹+చెట్టు,) కల్ప వృక్షము, సురతరువు.

వ. వేల్పుఁజెట్టు పూదండల దండితనంబున...
ఉ. రా. 4. 163.

వేల్పుఁ(లుపుఁ)దపసి వి. (వేల్పు¹ + తపసి.) దేవ ఋషి, నారదముని.

గీ. వినుము వాల్మీకిఁ జూచి యవ్వేల్పుఁ దపసి,
పల్కె రా చందమామ లప్పగిదిఁ బంప, కడ
మెలంగఁగ వద్దరి గట్టుమీఁద, నుండి కన్గొని
ప్రొద్దు కుట్టుండు దలఁకి. అచ్చ రా. కిష్కిం. 2,

వేల్పుఁ(లుపుఁ)దెరవు వి. (వేలుపు¹ + తెరవు.) సురవర్త్మము, ఆకాశము.

క. పొంగుచు వరదముపైఁ బొలఁతిం గూరిమి
మునిచి వేల్పు తెరవునఁ బఱచెన్, బంగరు
పిచ్చికఁ గొంచున్, నింగికి సాళువపుఁ బులుఁగు
నెగయు తెఱఁగునన్. అచ్చ. రా. అర. 62.

వేల్పుఁ(లుపుఁ)దెఱవ వి. (వేల్పు+తెఱవ.) దేవతా స్త్రీ.

గీ. కలికి చూపులఁ జనువంబుగా నొనర్చి, తిల
కమునఁ బూవులొక వేల్పుఁ దెఱవగొనె...వి.
శకు. 2. 138.

వేల్పుఁదొయ్యలి వి. (వేల్పు¹ + తొయ్యలి,) అప్సర స్త్రీ, అచ్చెర.

చ. ... పెన్నిధిగతిన్ ప్రతికిన్ బొడకట్టె వేల్పుఁ
దొ,య్యలి చిఱుసాన బట్టిన యనంగుని మోహన
బాణమో యనన్. మనుచ. 6. 31.

వేల్పుఁబెద్ద వి. (వేల్పు+పెద్ద.) సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మదేవుఁడు.

మ. పురుషుం డంచుఁ బరేశ్వరుం డనుచు వేల్పుం
బెద్ద యంచున్ ... ఉ. రా. 1. 280.

రగడ. చిలువరాయఁడు ప్రొద్దు చూలియు జింక
తాల్పును వేల్పుఁబెద్దయు...అచ్చ.రా.యు.64.

వేల్పుఁబెద్దన=వేల్పుఁబెద్ద వి. సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మ.

క. మనసున సిగ్గును వెఱపుం, బెనఁగొని నిండార
వేల్పుఁ బెద్దన యపు డ,ల్లన నేలమీఁద నొలి
కిన, తన శుక్లము వామపాద తలమునఁ బమ
రెన్. జాహ్నవి. 1. 165.

వేల్పుకూఁటికుండ వి. (వేల్పు+కూఁడు+కుండ.) అమృత కలశము.

సీ. కొని పోవు నావేల్పు కూఁటికుండ సువర్ణుఁడీ
తేనె మావియుం బెఱిఁగెనేని...రా. వి.3.83.

వేల్పుగట్టు వి. (వేల్పు¹+గట్టు,) మేరుపర్వతము.

ఆ. అంత వేల్పుగట్టు వలవి మీఱఁగ నొక్కొ,
దెసలఁ జూచు నిచ్చ దివుటనొక్కొ, విన్న
దాఁట నొక్కొ గన్నదిపొడవున, నిక్కుమంచు
గొండఁ కెక్కె నతఁడు. అచ్చ. భా.2.26. పొ.

వేల్పు(లుపు)గాణ వి. (వేల్పు+గాణ.) 1. దేవ గాయని, అప్సర స్త్రీ.

వ. వేల్పుగాణలు పాడు లక్ష్మీ నారాయణుల
కల్యాణంపుఁ బాటలన్ ... మనుచ. 5. 71.

2. గంధర్వుఁడు.

చూ: వేల్పుగాణ తూపు.

వేల్పుఁగాణతూపు వి. (వేల్పుగాణ + తూపు.) గంధర్వాస్త్రము.

గీ. మయుఁడు దబ్బర మీఱవేమమునఁ జేసి, యిడిన ముల్కిగడంక నీరేనుతలల, తోడి వేలువు సిమ్మినఁ దోవ వేల్పు, గాణతూపేసిదార దానిఁ గ్రమ్మరించె. అచ్చ. రా. యు, 381.

వేల్పు(లుపు)గిడ్డి వి. (వేల్పు[1] + గిడ్డి.) కామధేనువు.

సీ. దొడ్డఁ బెట్టిన వేల్పుగిడ్డి కాఁపు ... మనుచ. 1. 66.

వేల్పు(లుపు)గుబ్బలి వి. (వేల్పు[1] + గుబ్బలి.) మేరుపర్వతము.

ఉ. ముందు పసిండి తమ్మి జలు మొగ్గలమొగ్గర మావరించు మేల్, చిందెడు వేల్పుగుబ్బలి వజీరుని జీరు వధఃకరింపఁగాఁ, గ్రొందలిరాకు రాకు దొరకున్ దొరకించు భవంబు చెల్లరే, చందన గంధి చన్నుఁగవ చంద్రుఁడొ యింద్రుఁడొ యా యుపేంద్రుఁడో. కృ.శకుం. 2. 12.

వేల్పు(లుపు)గొంగ వి. (వేలుప + గొంగ.) దేవద్వేషి, రాక్షసుఁడు.

గీ. వేలుపగొంగయుఁ గడలేని వేడ్కతోడ, నపుడె తవదీవి కేఁగి నెయ్యమున నింటి, చెంత పూఁదోఁటలోన నచ్చెలువ నునిచి, కఱకు రాకాసి కొమ్మలఁ గాపువెట్టె. అచ్చ. రా.అర. 77.

వేల్పుజడదారి = వేలుపుజడదారి వి. నారదుఁడు, సురమౌని.

గీ. వినుము కత వేలుపజడదారి విన్నచూలి, మేపరుల పట్టు పుట్టవు మేటితపసిఁ, గాంచి యిట్లను నంత నగ్గట్టు మీఁద దరలి రాఁగవుల వలికి దాటి చనుచు. అచ్చ. రా. అర. 2.

వేల్పు(లుపు)టావు వి. (వేలుప[1] + ఆవు. కామధేనువు.

సీ. వేదాది విద్యలు విశ్రమించిన తావు విబుధకోటులపాలి వేలుపటావు ... రాజ. చ. 3. 7.

శా. హేల్యన్ మెచ్చి కొమాళ్లు దున్నఁగఁ దదీయ శ్రాంతి యెంతో మన,శ్శల్యంబై కనిపింపలం పటపటెన్ సంతాన బావలశ్య మాంగల్యం బొందియు వేలుపటావనఁగ నింకం బుత్రశోకంబు కౌసల్యా దేవికి నేకపుత్రకుఁ దరించన్ శక్యమా యక్కటా. చం. రా. 4. 94.

వేల్పు(లుపు)టూరు వి. (వేలుప[1] + ఊరు.) దేవపురి, అమరావతి.

ద్వి. ధారుణీ స్థలి సంపదలచేత వేలుప,టూరు గేలించు కోడూరు నా వెలయు ... ద్వి.పరమ. 3. 168. పా.

వేల్పు(లుపు)టేనిక వి. (వేలుప[1] + ఏనిక,) ఐరావతము.

సీ. వేలుప టేనికలయ్యెఁ బోలప నేనుఁగులెల్లఁ గొండలన్నియు వెండి కొండలయ్యె ... అచ్చ. రా. అయో. 20.

వేల్పుటేఱు = వేలుపుటేఱు వి. బొ. (వేలుప[1] + ఏఱు.) దేవనది, ఆకాశగంగ.

మ. కినుకం బుట్టిన యట్టి మౌని హృదయక్లేశంబు శాంతంబుగా, ముని శిష్య ప్రకరంబుతోడ గమనౌన్ముఖ్యంబునన్ ముచ్చటల్, తనియం జెప్పుచు వేలుపటేటి నికటస్థానంబు నందుండఁగాఁ, వనజాతాప్తుని మండలంబుదిగి రెన్వారాశి దిక్సీమకున్. భీమ. 2. 23.

ద్వి. శ్రమము దీరఁగ నిల్చి జననాథ తిలకుఁ,డటఁ జని ముందట నా వేలుపటేటి, తటమున ... ద్వి. హరిశ్చ ఉ. 47. పం.

వేల్పు(లుపు)టొడయఁడు వి. (వేలుప[1] + ఒడయఁడు.) దేవేంద్రుఁడు

ఉ. అత్తఱి జోగి వేలుపటొడయండెద నాతని మెచ్చి కూర్మితో, నెత్తి కవుంగిలించుకొని హెచ్చగ వేలుపులెల్ల సొంపు దల్కొత్తఁగఁ జేరి వ్రేలుముల నోరెపుఁ బాళ్లుగొనంగ గిత్తరా, నత్తడి హేఁడెదం దనియఁ దవ్వక జన్న మొనర్చి యంతటన్. అచ్చ. రా. బాల. 126.

వేల్పు(లుపు)డిగ్గియ వి. (వేలుప[1] + డిగ్గియ.) సురదీర్ఘిక, గంగానది.

క. వేఁకిమి యగ్గి బిగల్దగు, వేలుపుడిగ్గియ మునింగి వెలుపడు నమరీ,జాలము తిన్నని పెన్నెఱి, వాలుఁగురుల కగరు ధూపవైఖరి యగుచున్. కువల. 2. 67.

వేల్పుడు వి. (√వేల్పు.) పూజ.

గీ. ... క్రూర మృగంబులఁ గార్ముక ప్రముక్త
నారాచములఁ గూల్చి భక్తితోడ, జనకునకు
వేల్పుడొనరించి సకలలోక,సమ్మతము లగు
కార్యములఁ సల్పుచుండ. అధ్యా. బాల 13. పా.

వేల్పుఁ(లుపు)దపసి వి. (వేల్పు¹+తపసి.) దేవ ఋషి, నారదముని.

గీ. వినుము వాల్మీకిఁ జూచి యవ్వేల్పుఁ దపసి,
పల్కె రా చందమామ లన్పగిదిఁ బంప, కత
మెలంగఁగ నద్దరి గట్టుమీఁద నుండి కన్గొని
ప్రొద్దు కుఱ్ఱండు దలఁకి. అచ్చ. రా. కిష్కిం 2.

వేల్పు(లుపు)దొర వి. (వేల్పు¹ + దొర) దేవేంద్రుండు.

సీ. మిగులఁ గుసుమసము పన్నగ లోకభర్తకు
వేఱొక్క వెరిమావు వేల్పుదొరకు ... రామా. 1. 47.

గీ. సూర నిభుఁడైన పింగలి సూరవిభుని, దొరయఁ
బోఁ డొరుఁడల వేల్పుదొరయకాని... ప్రభా. 1. 26.

వేల్పు(లుపు)దొరగౌరు వి. (వేల్పుదొర + గౌరు) ఐరావతము.

చ. కనఁదగు తెల్లమానికపుఁ గప్పుల నొప్పెడు
చప్పరాలలోఁ, దన పాడవైన నీడఁగని తాళక
యేనుఁగటంచుఁ గొమ్ములన్, జెవకఁగ వచ్చి
కోటపయిఁ జేసిన ముత్తెపు సింగపుంగమిన్,
గనుఁగొని పాలువేల్పుదొర గౌరతఁ డాదల
మ స్తరింపగన్. యయా. 1. 6.

వేల్పు(లుపు)దొరమానికము వి. (వేల్పుదొర+మానికము.)

గీ...కోట, కొమ్మలం బాడు తెఱగంటి కొమ్మలి
డెడు, వేల్పుదొరమానికములు నవ్వీటఁ దనరు.
నీలా. 1. 31.

వేల్పు(లుపు)దొరవిల్లు వి. బొ. (వేల్పుదొర+విల్లు.) ఇంద్ర ధనుస్సు.

వ. కొంత వడికి మెల్లన వల్లుట తునకలగు వేల్పుదొరవిల్లు నీ వెండికొండ తుదల బలువన్నె రతనంబుల...అచ్చ. భా. 2. 30. పొ.

వేల్పు(లుపు)ప్రోయాలు వి. (వేల్పు¹+ప్రోయాలు) దేవతా స్త్రీ, అచ్చర.

ఉ. హాళి సువర్ణ వేత్రకరు లంతకమున్న పరాకు
దేవ నీ, పాలి కవంగ రాజ్యరమ భంగి వెలుం
గుచు వచ్చె వేల్పు ప్రోయాలు...పె. శకుం.
1. 224.

వేల్పు(లుపు)ప్రోలు వి. (వేల్పు+ప్రోలు.) స్వర్గము

ఆ. అపుడు ముసలి వేల్పు టతివయై తనతోంటి
కతయు వచటనున్న కల్లతపసి, తెఱఁగు నతని
తోడ నెఱిఁగించి పసిఁడి తే,రెక్కి వేల్పు ప్రోలి
కేఁగె నంత. అచ్చ. రా. యు. 418.

వేల్పుఁ(లుపు)బడవాలు వి. (వేల్పు¹ + పడవాలు. కుమారస్వామి, దేవతల సేనానాయకుఁడు.

గీ. తపసి యుల్లాంధ్ర చెలువంబు దలఁచి తలఁచి,
మున్ను ముచ్చిచ్చును విరాళి గొన్న చోటు,
కనుపపులు వేల్పుఁ బడవాలుఁ గన్నచోటు,
హర్ష మునఁజూచి ప్రవరాఖ్యుఁ డాత్మలోన.
మనుచ. 2. 9.

సీ. అలవేల్పుఁ బడవాలు నలరు బొందొగడాలు
ఖాసిల్లు కెందమ్మి కేసరాలు...ఇందు. 1. 130.

వేల్పు(లుపు)బాస వి. (వేల్పు¹+బాస.) దేవభాష. సంస్కృతము.

ఆ. పుట్టఁ బుట్టవట్టి దిట్టయు దీనిని, బోడమినట్టి
పున్నెములగనియును, మొదలుగాఁగఁ గబ్బ
ములు వేల్పుబాసను, గూర్చినట్టి వారిఁగోరి
తలఁతు. నీలా. 1. 8.

వేల్పు(లుపు)బువ్వ వి. (వేల్పు¹ + బువ్వ.) చంద్రుఁడు, అమృతము.

గీ. భోగముల కండ యలవేల్పు బువ్వదండ, పతి
తులకు బొండ పేదలపైఁడికుండ, తమము
రేయెండ విబుధామృతంపుటుండ, కొండ
మాత్రంబె తిమ్మనవఁ దుండుకొండ. రా. వి.
1. 31.

వేల్పు(లుపు)బోనము = **వేల్పుల బోనము** వి. (వేల్పు¹+బోనము.) 1. అమృతము.

సీ. నెలదాలుపు నోవళంబులకునై వేల్పుబోనమ్ము
దెచ్చిన వారు నమ్మునవాఁడు...రా. వి. 1. 71.

2. చంద్రుఁడు.

చ. నెల...జా,బిలి చలివెల్గు చందురుఁడు వెన్నెల రాయఁడు చందమామ రే,పొలఁతి మగండు వేలుపుల బోనము...చంద్రుఁడగు మహేశ్వరా. ఆం. భా. 1. 77.

వేల్పు(లుపు) మన్నీఁడు వి. (వేలుపు¹+మన్నీఁడు.) దేవేంద్రుఁడు.

గీ. పగలు రేలును పౌలస్త్య భటులొనర్చు, దుడుకుచే వేలుపు మన్నీని కొడుకుఁ గుఱ్ఱి, కక్కటక్కట పూవ శక్యంబె వజ్ర,ధరున కిటువంటి యంబేద దొరతనంబు. చం. రా, 2. 25.

సీ. వేలుపు మన్నీనికై వెఱచి పెన్బొదలలో నొదుగు కాటుక కొండ కొదమలనఁగ ...యయా. 2 12.

ఇట్లే : వేలుపు మన్నెవాఁడు.

వ. తలంపు ఱామిన్న గద్దియపై నెలకొన్న వేలుపు మన్నె వాని చెన్నున నున్నతిఁ గని... ఉ. రా. 6. 159.

వేల్పు(లుపు)మల వి. (వేలుపు¹+మల.) మేరు పర్వతము.

చ. కదలి దశాననుండు లయకాల ఘనాఘన గర్జిత భ్రమ, ప్రద భట సింహ గర్జవలపార గుహా కుహరంబులానిసన్, బదులుగ మ్రోయు వేలుపుమల పజ్జకుఁబోయెఁ దదీయ పాదముల్, చిదురుపలై ధరం గలయఁ జేయుచు సేనలు గొల్వ నుద్ధతిన్. ఉ. రా. 4. 256.

వేల్పుమల వింటిదేవర వి. శివుఁడు, మేరు ధన్వుఁడు.

గీ. ఎపుడుఁ బాయకయున్న మిన్నేఱు దనరఁ, బేర్మి గొండల ఱేఁడను పేరుమెఱయ, వేలుపు మల వింటి దేవర పోలుపు దాల్చు, జన్నపుం దీని విడిమట్టు చలువగట్టు. యయా. 2. 36.

వేల్పు(లుపు)మిన్న వి. (వేలుపు¹ + మిన్న) సుర జ్యేష్ఠుఁడు, బ్రహ్మదేవుఁడు.

సీ. సృష్టికర్త నటంచుఁ జెలఁగి నిన్ సృజియించి విడిచెనో మీ యన్న వేలుపు మిన్న ... ఇందు. 4. 49.

వేల్పు(లుపు)రాతోఁట వి. (వేలుపు¹ + రాచ + తోఁట.) నందనవనము

సీ. విహరించు నొకపూఁట వేలుపురాతోఁటలఁ బొదలు గొజ్జెఁగ పూవుఁ బొదలయందు...ఉ. రా. 3. 100.

వేల్పు(లుపు)రాయఁడు వి. (వేల్పు¹+రాయఁడు.) దేవేంద్రుఁడు.

సీ. పౌరుషంబున మించి పౌలోమి నెదనుంచి యలరెడు వేలుపు రాయని విలాస,ము....ఉ. రా. 6. 159.

వేల్పు(లుపు)రారాణి వి. (వేలుపు+రాచ+రాణి.) శచీదేవి, ఇంద్రాణి.

గీ. వేలుపురారాణి సుతునకు వేడ్కసేయ, సంతరించిన వజ్ర పంజరమునందుఁ, దేజరిల్లెడు శారికా రాజమనఁగ, చంద్రబింబాంతరాళ లాంఛనము దనరె. భాను. 3 17.

వేల్పు(లుపు)రాజాయి వి. (వేలుపు + రాచ + జాయి.) ఇంద్రనీలము.

ఉ. ... వేల్పు,రాజాల జయించు వేనలి తెఱంగు హొరంగవురయ్య ... రసిక. 3. 55.

వేల్పుల గమికాఁడు వి. (వేలుపులు+గమికాఁడు.) ఇంద్రుఁడు.

ద్వి. నీరధి సురనర నికరశైలాధి, ధారిణియై నయాధారిణి వగచి, కనలి వేలుపులగమికాని చెంగటికిఁ, జని యింద్రునిఁ జూచి వెచ్చని యూరుపు తోడ. అ. మ. క. 1. 11. పొ. 3. పం.

వేల్పులదొర వి. (వేలుపులు+దొర.) ఇంద్రుఁడు.

చూ: వేల్పుల దొరవాలు.

వేల్పుల దొరవాలు వి. (వేలుపులదొర + వాలు.) వజ్రాయుధము.

సీ. వెన్నుని యన్నన్న వేలుపుల దొరవాలు వలపది మోముల నలరుసామి ...

గీ...... గెబ్బు...యశము. రామ. 213.

వేల్పుల బువ్వ వి. (వేలుపుల+బువ్వ.) 1. అమృతము.

సీ. బొడ్డున వెన్నుని బొడ్డు బిడ్డని మెప్పు వలన వేలుపుల బువ్వ గలిగియుండు .... అచ్చ. రా. యు. 553.

2. చంద్రుఁడు.

మ. అలరుం బున్నమరేలు మేల్ హొయలుచే నవ్వీటిగాటంపు క్రొ,న్నెలజా మేకల నాడు చేడియలు పూన్కిన్ జెంతఁ గనఁబట్టు వే,ల్పుల బువ్వం బెలి నిల్పుటద్దమని కేలుం దమ్ములం బట్ట ని,మ్ములఁ గందంబెను గాకయందుఁ గలదే మున్నిట్టియున్ మట్టియున్. అచ్చ రా. బాల. 35.

వేల్పుల బోనము వి. (వేల్పులు + బోనము.) అమృతము.

సీ. విన్న కేళాకూళి వేల్పులబోనము తడవుల నిడుపడు పుడుకు దొడుకు ... అచ్చ. రా. యు 692.

వేల్పుల వెజ్జు వి. (వేల్పు[1]లు + వెజ్జు.) దేవవైద్యుఁడు అశ్వినీదేవతలలో నొకఁడు.

సీ. సుఖ భోక్తృల యజీర్తి మానఁగా వేల్పుల వెజ్జు మందులసారె వెదకసాగె ... దశా. 8 69.

వేల్పులేగిడ్డా వి. (వేల్పు + లేఁత + గిడ్డి + రా) కామధేను శ్రేష్ఠము.

శా. దొడ్డా యీ కులమంచు నెంచఁ దగు సాధుస్తుత్య వంశంబునం, బొడ్డత్నంబునఁ దేజరిల్లు జననంబుం బొందినన్ వేల్పు లే, గిడ్డా పోష్య జనాలి కీమెయను సత్కీర్తిం బ్రదీపించినన్, గొడ్డాలైన వధూటి అన్నమ్మది పేరొ్క నిపఁబలం బిమ్మహిన్. వైజ. 1. 63.

వేల్పువెలచాన వి. (వేల్పు + వెలచాన) అప్సర స్త్రీ. దేవవేశ్య.

ఉ. చక్కని దంచు వేల్పు వెలచావల కన్నను నాటఁబాట బెం,పెక్క నటంచు ... ఉ. హరిశ్చ. 4. 117.

వేల్పువెలఁది వి. (వేల్పు + వెలఁది.) దేవతా స్త్రీ, అప్సర స్త్రీ.

ఉ. వీనుల కంటి తొయ్యలియొ వేల్పువెలందియొ జక్కిమోర లేఁ, జానయొ పక్కిరా చెలియొ జక్కుల వంగడపుం బడంతియో ... అచ్చ. రా. బాల. 144.

వేల్పువేల్పు వి. (వేల్పు + వేల్పు.) దేవదేవుఁడు.

ద్వి. భువన మోహనమూర్తిఁ బుండరీకాక్షు, నా వేల్పువేల్పు అపారపక మఱియు, సేవించి... ద్వి. పరమ. 2. 125.

వేల్పు(ల)సాని=వేలుపుసాని వి. (వేల్పులు + సాని.) 1 అప్సర స్త్రీ, రంభ.

క...... సరభసమున వచ్చు వేల్పుసానిం గాంచెన్, భా. రా. 4. 187.

2. జోస్యము చెప్పు స్త్రీ, సోదె చెప్పు వాఁడుది.

చ. మన చరితంబుఁ జెప్పెను సమస్తము వేల్పులసాని చెప్పినట్ల నిజముగాఁగ... కళా. 3. 185.

వేల్మి=వేలిమి వి. (√ వేల్చు.) హోమము.

గీ. ... సమియు వాలర్కశాక మంచితము వండ, నిల్మ కుందున కర్పించి వేల్మి దీర్చి ... ఆము. 4. 190.

ద్వి. చదువును సంధ్యయు జపమును వేల్మి, మొదలు ముట్టఁగఁ బోయి మోటనై బడలి ... ద్వి. హరిశ్చ. 1252.

క. శ్రీ కాళేశ్వరు సన్నిధి, నేకాంతము వేల్మి యాగియు శ్రాద్ధం, బేకైకము...భీమ. 3. 118.

వేల్మిబొట్టు=వేలిమిబొట్టు వి. (వేల్మి + బొట్టు.) హోమకుండము నందలి భస్మముతోఁ బెట్టికొనిన బొట్టు, రక్ష.

మ. గొనబై దండములందుఁ గ్రొం బసుపు నిగ్గుల్ దేఱు కాపీన బంధనము లుమ్మంజులు వేల్మిబొట్లుఁ గడు నందంబొందఁ గృష్ణాజినంబునఁ గీలించిన జన్నిదంబులు మనోమోదంబు సంధింపఁగా, ఘనతం బొల్చు సమిత్కుశా హరణ రింఖత్ బ్రహ్మచారోఘముల్. విప్ర. 1. 70.

వేల్లనము సం. వి. అ. న. 1. కంపము, వణఁకుట, కదలుట. 2. (గుఱ్ఱములు మొదలగునవి భూమిపై) దొర్లుట, లుంఠనము.

వేల్లము సం. వి. అ. పుం. 1. చలనము, కదలిక. 2. కంపము, వణకు. 3 వాయువిళంగము.

వేల్లహలుఁడు సం. వి. అ. పుం. చెడునడత గలవాఁడు, పోకిరి.

వేల్లి సం. వి. ఇ. స్త్రీ. వల్లి, తీఁగ, లత.

వేల్లితనము సం. విణ. (అ. ఆ. అ.) 1. వడఁకునది, కంపించునది. 2. వక్రము, వంకరయైనది.

వి. అ. న. 1. గమనము, చలనము, కదలిక. 2. కంపము, వణఁకు.

వేళ వి. సమయము, కాలము, వాఁడు.

వేళము క్రి. విశ. శీఘ్రముగ, త్వరితముగ.

గీ. ఒసఁగి మొద పేర్పులోఁ గాఁగుచున్న యాల॰ పాలు వడ్డించుటయు మౌనిపాలవేళ, మవలి వారల చేతికి నందియిచ్చు వడువున భుజించె వడు విపుర్వంటకంబు. పాండు. 4. 174.

క. వేళంబె నలిల విహరణ, కేళిరతిందేలి యా మృగీలోకనతా, చాల ముదముంది యొండొరు, కేలూరుచు రథసమునఁ గేరుచు నగుచున్. ప్రబంధ. 268.

సీ. వేళంబుగా నభోవీధి దువాలించు గిబ్బతేజీకి నా కృత్తివాస...నిరం. 3. 12.

వేళవాళి మి. వి. (వెళ + వాళి.) జీవిత కాలమున కయిన నిర్ణయము.

ద్వి. చోళ వాళిక కాక వేళవాళికిని, వత్తురే యన్య దైవంబుల యిండ్లఁ, జొత్తురే...బస. పు. 6. 693. పం.

ద్వి. చోళవాళిక కాక క్షోణీతలేశ, వేళవాళికి గర్తవే యట్టులనిన, స్వార్థ జంగమ పూజ నార్థమై యర్థమర్థ సంఘటనార్థ మది నీదు సేవ....పండితా. మహిమ. 297. పొ. 11. సం.

వేళాకోళము వి. 1. పరిహాసము.

వ. తద్వృత్తాంతంబంతయు నడిగిన భృంగి యిట్ల నియె : నమ్మా నాకేల, నేనేమి జెప్పిన వేళా కోళంబయి తోఁచుఁ బరిహాసకుని దేలుకొడిచె నటన్న సామెత...మృ వి 3. 95.

2. చిక్కు (శ. ర.)

విశ. చిక్కులు పడినది.

క. వేళాకోళపుఁ దిగెలుఁ, బేలి లుఁ గళాసము లను జీబుజడలుఁ దాఁ, దాలుచు పెట్లొకొ మింటన్, లీలాహరిఁ దోలి నింత నేరవరి యయ్యున్. కళా. 2. 72.

వేళావుళి వి (సంగీ) రాగ విశేషము.

వ వసంతంబు మాళవి బంగాళి భాట దేవక్రియ మేఘరంజి వేళావుళి మలహరి జాళి...మత్స్య పురాణము 5. 54.

ద్వి. సారంగ నాట గుజ్జరి మేఘరంజి వేళావుళియు ...బస. పు. 3. 946. సం.

వేవిలి[1] విశ. దున్నినది.

క. దేవార్చనా నిమిత్తము, దావేళొక తోఁట వేయఁ దలఁచి యతండా. తావు గృహస్థుల చేతన్, వేవిలి సుక్షేత్ర భూమి విలువకుఁ గొని యెన్. వై జ. 1. 83.

వేవిలి[2] వి. (బ. వేవిలులు, వేవిళులు, వేవిళ్లు.) పొలము.

సీ. సస్యకై దార్యమాళ్వన్నటాఖుర పుటీత్రుటితమై వేవిలి దుక్కిగాఁగ...రావి. 2. 67.

క. భావంబునఁ బుత్రావి, ర్భావము గాంక్షించు పరమ పావనకాళ్లీ,లావతికిఁ గోర్కె పంటల, వేవిళ్ల నొప్పు మీఱి వేవిళ్ల నురెన్. పరమ. 2. 169.

వేవిళ్లులు(ళులు) వి.బ పదైనఁ దినవలయు నని గర్భవతికిఁ గలుగు కోరికలు, భక్షణ వస్తు వాంఛాతిశయ రూప గర్భలక్షణ విశేషము.

గీ. అమరెఁ బుప్పొడి దిప్పలై యంత నంత,మెట్ట దామరపాకుల మీఁద,జాజి, పైఁడి చూలాలి వేవిళ్లు వాయఁదోఁట, కలిమి చెలివెట్టుకల వంట కంబు లనఁగ. యయా. 4. 9.

శా. ఆవామేక్షణ దైవయోగమున గర్భాధానముం బొందినన్, వేవిళ్ల య్యె నరోచికంబు వొడమెన్ వెల్లందనం బాస్య రా,జీవ వ్యాపకమయ్యె... కాశ. 4 7.

ఉ. మెచ్చితి వేఁడి కొమ్మనుడు మిత్రసహుండు కుమారుఁ గోరె నీ, కిచ్చితి నంచు నచ్యుతుఁడు నేఁగె ధరామరుఁ డాత్మకాంతకుం, జెచ్చెరఁ దోఁచు వేవిళులు చెప్పఁగఁ బల్లెఱు వచ్చు నోటితో, ముచ్చట నూనె వల్ల చనుముక్కులు వెల్వెలఁ బాఱు చెక్కులున్. ఉ. హరి. 4. 9.

ఉ. చిట్టుము లంకురించె జిగి చెక్కులఁ దెలుపెక్కెఁ గోరికల్, మట్టు దొలంగె నెన్నడల మాంద్యవిధంబు చెలంగెఁ గూర్కులోఁ, బెట్టుగ మించె నెన్నడుము పెద్దతనంబు వహించె వేవిళుల్, దట్టములై జనించె నిటు తామరసాక్షికి నాఁడు నాఁటికిన్. ఇందు. 2. 135. పర. 2. 169.

వేవు^{1} = వేగు^{1} అ. క్రి. తెల్లవాఱు, ప్రభాతమగు.

క. వేవిన యంతకు వలువురు, జావంకంబులనుఁ గోలె సైన్యము హోహో, రావములతోడఁ జూడఁగ, దీవన వడయంగఁ దూర్పు తెల తెల వాఱెన్. ఉ. హరి. 3. 84.

క. కావున నీ వీ రాతిరి, వేవెడు నీలోనఁ బోయి వెన నౌషధముల్, దేవః యు... భా. రా. యు. 1094.

ఉ. వేవిన మేడపై వలభి వేణికఁ జంట వహించి విప్పఁగాఁ, బూవులు...అము. 1. 69.

వేవు^{2} = వేగు^{2} వి. రాజ్య సమాచారము.

సీ. జడనిధి బంధించి కడచి వత్తురు మార్తురీ వార్త యరయంగ వేవులేద, రాజు లేమఱియున్న రాజనీతిస్థితి ప్రసచివు లేమఱియుండు టుచిత మగునే...భా. రా. యు. 291.

వేవుజాము వి (వేవు^{1} + జాము.) వేకువజాము, వేగు జాము, తెల్లవాఱు జాము.

ద్వి. వేవుజామున నేఁగి వేఱొక్క రేవు, గావించి యుదుకుచు ఘట్టనల్ సేసి...బస. పు. 4. 14. పం.

వేవురు = వేగురు న బ. (వేయి శబ్దమునకు మహన్మహత్యర్థక బహువచన రూపము.) వేయిమంది, సహస్ర సంఖ్యగల వారు, అనేకులు, పెక్కండ్రు.

ఉ వీరుఁడు ధర్మజుండు పదివేవురు విప్రుల కొప్పఁ జాయసా, హారము భక్తి బెట్టి ... భార. సభా. 1. 14.

ఉ. వేవురు చంద్రులొలిఁ బదివేవురు సూర్యులు లక్ష పావకుల్, ప్రోవయి యున్న యట్టిదగు భూరి తరం బగు తేజము...హరి. ఉ. 9. 197.

క. ఆవేళం బదునాలుగు, వేవురు గొలువంగ వేఁట వెంబడి నొక భిల్లావని పతి వచ్చుచు...వరాహ. 8. 67.

చ. విరటుఁడు చూచుచుండ నిను వేవుర ముందట నట్లు ద్రోవ... భార. విరా. 2. 257.

క. వేవురఁదోలెడు వాని మహావీర్య గుణాఢ్యు నొక్క యాత్మజుఁ బడయం,గా వలతునపేత గుణుల్, వేవురు సుతులయ్యునొందు విఫలము గాదే. భార. ఆర. 2. 350.

చ....త,న్వరునిగఁ గోరువారి లలనామణులం బది యారు వేవురం, బరిణయమయ్యె ... పారి. 1. 67.

వేవెలుఁగు వి. (వే + వెలుఁగు.) వేయి కిరణములు గలవాఁడు, సహస్రాంశువు, సూర్యుఁడు.

చ. తిరముగ వింట వేవెలుఁగు దేవునిఁ గన్గొని వట్టి యాస ని,బ్బరముగ నేఁగి చేఁగడిమిఁ బట్టిన లావరి నేల చెల్వ కూతురి చలువంపు జేనియెద తుందుడు కెల్లను దీర్చినట్టి యా,కరువలివట్టి నాదుమదిఁ గల్గిన కోరికలెల్ల నీవుతన్. బహు. 1. 8.

వేవెలుంగుల దొర వి. (వే + వెలుఁగులు + దొర.) సహస్రాంశువు, సూర్యుఁడు.

గీ. వే వెలుంగుల దొర జోడు రేవెలుంగు... మనుచ. 1. 13.

ఇల్లే : వేవెలుఁగుల వేల్పు.

క. ఆవేళ దివిజ కానన, దావాగ్ని నళ స్వరోభి ధాముఁడు రక్షో, దేవుఁడొక మహారథమున, వేవెలుఁగుల వేల్పు కంటె వెలుఁగుచు నుండెన్. కకు. 2. 94.

వేవే క్రి. విఱ. వే యను దాని యామ్రేడిత రూపము. మిక్కిలి శీఘ్రముగా, అతి శీఘ్రముగా.

క. ఆ యస్త్రము వలన మహా, సాయకములు శత సహస్ర సంఖ్యంబులు వే,వే యుప్పతిల్లి పొదివెన్, తైత్రియంబక మగు రథం బుదగ్రసహస్రాంత్రిన్. హరి ఉ. 8. 137.

క. ఆ వసుధాధిప నందను, వేవే దోఁడ్తెమ్ము మాధవీ గృహమునకున్ ...దశకు. 7. 74.

క. కావేరి దరులు గట్టఁగ, వేవే పల్లవుఁడు దనదు వెట్టికి రామిన్,దావాని నుదుటి కనువోం,గా వడిఁ గరికాల విభుఁడు గాలందుడిచెన్. ద. శా. 628; 1146. శ.

వేవేగ వి. (వేగ + వేగ.) అతిత్వర, అతివేగము.

క. వడముడి యరిగిన తెరు వే,ర్పడఁ గనివేవేగ రథము పఱపెం గదియన్ ... భార. భీష్మ. 2. 369.

గీ. పిలువఁ బంపుము వేవేగఁ బెండ్లికొడుకు ... నైష. 6. 36.

శా...ఈమానాయకుల్, వేవేగ న్వినయంబుతోడ నిజతన్వీ మౌళి రత్నాది నానా వస్తువ్రజ మంపి నన్...కళా. 8. 116.

వేవేలు న. బ. (వే+వేయి.) పెక్కువేలు, వేనవేలు, అనేకములు.

గీ. వేదములు నాల్గు వేవేల నిధులఁ బొగడ... నైష. 3. 129.

గీ. పఱపు టంగడివీథు లేరఁబఱచి కొంచె, పాటిన డగని నెక్కి యా పాలెమెల్ల, విడియ నియమించి తిరిగి వేవేలు దివ్వటీల వెలుఁగున సంగీత మేల మమర, కువల. 2. 85.

శా. కావేరీనది మున్నుగా నదుల సంఖ్యల్ విశ్వ విశ్వంభరన్, వేవే లెవ్వరు గ్రుంకిన దలఁచి నన్, విన్నన్ మహాపాతక, గ్రావవ్రాతము వజ్రపాత హతి భగ్నంబౌ గతిన్ బోవుటల్, శ్రీవిష్ణుస్థల వాసనేవనగదా ... శ్రీరం. మా. 2. 6.

వేశంతము సం. వి. అ. పుం. 1. చిన్న సరస్సు, పల్వలము, నీటిగుంట. 2. అగ్ని.

వేశదానము సం. వి. అ. పుం. ప్రొద్దు తిరుగుడు పువ్వు.

వేశనము సం. వి. అ. న. 1. ప్రవేశించుట, ప్రవేశము. 2. ఇల్లు.

వేశనారి సం. వి. ఈ. స్త్రీ. వేశ్య.

వేశము సం. వి. అ. పుం. 1. ప్రవేశము. చొచ్చుట. 2. మార్గము. 3. గృహము, ఇల్లు, 4. వేశ్యాగృహము. 5. వేషము. 6. వస్త్రభూషణాదులచే రూపాంతరము నొందుట, మాఱువేషము. 7. కూలి, జీతము.

వేశ(శ్వ)రము సం. వి. అ. పుం. వేసడము, కంచర గాడిద.

వేశ(స)వాసము సం. వి. అ. పుం. వేశ్యా నివాసము, వేశ్యలుండు తావు.

వేశ్మకర్మము సం. వి. న్. న. ఇల్లుకట్టుట, గృహనిర్మాణము.

వేశ్మభువి సం. వి. ఊ. స్త్రీ. నివేశన స్థలము, ఇల్లు కట్టఁదగిన ప్రదేశము.

వేశ్మము సం. వి. న్. న. ఇల్లు, గృహము, నివాసస్థానము.

వేశ్య సం. వి. ఆ. స్త్రీ. భోగముది, పణ్యాంగన.

వేశ్యము సం. వి. అ. న. వేశ్యాగృహము, వేశ్యానివాసము.

వేశ్యాచార్యుఁడు సం. వి. అ. పుం. 1. వేశ్యలగురువు 2. కుంటెనకాఁడు.

వేశ్యాపణము సం. వి. అ. పుం. వేశ్యకిచ్చెడి సొమ్ము.

వేశ్యాశ్రయము సం. వి. అ. పుం. వేశ్యలవాడ, భోగమువారి వీధి.

వేషణము సం. వి. అ. న. స్వాధీన పఱచుకొనుట, భుక్త పఱచుకొనుట.

పుం. 1. కసివెంద (వృ. వి.) 2. చేఁతిపొట్ల. (వృ. వి.) 3. ధాన్యము. (వృ. వి.)

వేష(శ)ధారి సం. విణ. (న్. ఈ. న్.) మాఱు వేషమువాఁడు,

వి. న్. పుం. 1. వంచకుఁడు, కపట సన్యాసి. 2. నటుఁడు, నాటకమున వేషము వేయువాఁడు.

వేషము సం. వి. అ. పుం. 1. వస్త్రభూషణాద్యలంకారము.

గీ. తగిన వేషంబు దనుఁదాన పొగడు కొనమి, నొచ్చియును గీడు పలుకమి యిచ్చి పగవ, కునికి దనకెంత వడవక యున్నఁ బథము, దప్పకుండుట నడవడి కొప్పు సేయు. భార. ఉద్యో. 2. 45.

2. వస్త్ర భూషణాదుల చేత నయిన యొప్పిదము, చక్కఁదనము. 3. వస్త్రాలంకారాదులచే మాఱు రూపము నొందుట. 4. వేశ్యాశ్రయము, భోగమువారి వీథి.

వేష్టకము సం. వి. అ. పుం. 1. ఆవరణము, కంచె, వెలుగు. 2. గుమ్మడికాయ, కూష్మాండము.

న. 1. తలపాగ, శిరోవేష్టనము. 2. ఉత్తరీయము. పైబట్ట. 3. చెట్టుబంక. 4. కర్పూర తైలము.

వేష్టనకము సం. వి. అ. పుం. రతిబంధ విశేషము.

వేష్టనము సం. వి. అ. న. 1. ఆవరించుట, వలపైపులఁ జుట్టుకొనుట. 2. చుట్టుకొనుట, చుట్టఁ బెట్టుకొనుట. 3. కప్పు, మూఁత. 4. తలపాగ. శిరోవేష్టనము. 5. ఆవరణము, కంచె, వెలుగు. 6. ఒడ్డాణము, నడికట్టు. 7. బంధము, కట్టు. 8. కర్ణశష్కులి, చెవి. 9. గుగ్గులు వృక్షము, గుగ్గిలము, 10. గ్రహించుట, పట్టుకొనుట.

వేష్టము[1] వి. డేగలలో నొకజాతి.

సీ. వలచేత మణిముద్రికల కాంతి దిశలందు
మొనయ వేష్టవు డేగ ముష్టిఁబట్టి ... ప్రబంధ.
238.

వేష్టము[2] సం. వి. అ. పుం. 1. ఆవరణము వేయుట.
2. ఆవరణము, కంచె. 3. తలపాగ, శిరోవేష్ట
నము. 4. చెట్టుబంక. 5. కర్పూర తైలము.

వేష్టసారము సం. వి. అ. పుం. కర్పూర తైలము.

వేష్టవంశము సం. వి. అ. పుం. ఒకజాతి వెదురు.

వేష్టించు సం. స. క్రి. 1. చుట్టుకొను, చుట్టువాఱు
వేడించు.

క. .. మునులును వేష్టింప భూతములు విను
తింపన్. భార. శాం. 4. 452.

గీ. ఆ విధాత మునీంద్రులు దేవతలును. దన్ను
వేష్టింప వచ్చె సత్వరముగాఁగ ... భార. శాం.
6. 444.

2. పరివేష్టించు, చుట్టివచ్చు.

మ. ... విషధరుల్ వేష్టింపఁ గాలూఁదవో ...
వసుచ. 3. 30.

వేష్టితము సం. విశే. (అ. ఆ. అ.) 1. చుట్టు వాఱు
కొనఁ బడినది. ఆవరింపఁ బడినది. 2. మూయఁ
బడినది. 3. అఁపఁబడినది, అడ్డుపెట్టఁబడినది.
4. ముట్టడింపఁ బడినది.

వి. అ. న. చుట్టుముట్టుట, ఆవరించుట.

వేష్టువ వి. (సం. వేష్టనం.) ధోవతి.

సీ. నీ పుట్టగోచియు నీ కావివేష్టువ ల్వార
కాంతకుఁ గట్టు చీరె తానె ... వైజ. 108.

సీ. పెన్నులి త్రాటఁ గీల్కొన్న కాపీనంబు విత
తంబు నీర్కావి వేష్టువలును . వైజ. 2. 5.

వేష్ప(ష్ప)ము సం. వి. అ. పుం. జలము, నీరు.

వేసఁగి = **వేసవి** వి. (సం. వైశాఖః.) 1. ఉష్ణ
కాలము, గ్రీష్మర్తువు.

ఉ. వేసఁగి వెట్టఁగ్రాఁగి పృథివీతల మంతయు
వేఁడి మంగలం,బై సెకలీనఁ బ్రాణి నివ
హంబులు లాజలు వోలెఁ బ్రేలఁగా ... వైజ.
1. 99.

వేసగాఁడు విశే. (వేసము + కాఁడు. అన్యుల వేష
ములను ధరించువాఁడు. (గ్రా.)

స్త్రీలు మున్నగువారి వేషములు వేయువాఁడు
(శ. ర.)

వేసట వి. (√ వేసరు.) శ్రమము, అలయిక, అలసట.

ఉ. వేసటలేక భీమ పృథివీపతి నందన యాన
నాంబుజో,ల్లాస విరక్తి ముద్ర పదిలంబుగఁ
గన్గొని ... నైష. 5. 163.

క. ఈ సరణి ధరణి పతియు వి,లాసవతీమణులు
బహుకళా నిపుణతలన్, వేసటలేక లతాంత
శ,రాసన సుఖవార్ధి నోలలాడుచు నుండన్.
వరాహ. 4. 66.

క. ఇటు లెండకు వానకు ను,త్కట తరమగు చలికి
వెఱక కంపింపక వే,సటఁ బడక కుంభకర్ణుఁడు,
పటునిష్ఠ ఘటించెఁ దపము పదివేలేడుల్. ఉ.
రా. 2. 162.

క. అలపున్ సొలుపున్ వేసట, తలఁపున్ జన్మొనల
నలువు తను మధ్యమునన్, బలుపున్ మై తెలు
పున్ జెలి, పొలుపున్ గాంచి గుసగుసలఁ
బోవుచు గాంతల్. ఉ. హరిశ్చ. 2. 92. సం.

వేసటపడు అ. క్రి. (వేసట + పడు.) శ్రమమునొందు,
అలయికఁ జెందు.

చ. ... నన్ను మ,న్నుటకు గురుండ వీవెయని
చొచ్చితి నీ యిలుగాన నింక వే,సట పడనీక నా
కనులు చల్లన నిన్ గనఁజేయు మ్రొక్కెదన్.
చెన్నబ. 871.

వేసడము[1] వి. శ్యేనవిశేషము, ఒకజాతి డేగ.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లడుగు గిద్దు, జాలె
జలకట్టె కణుజు వేసడము బైరి, కురుజు వారిణ
యను డేగ కొలము సాళు, వముల .... పి.
శకుం. 1. 110.

గీ. కఱకు టంగ్రముల నిఱికించి గజ్జె గదలఁ, గఱికి
నెఱినెఱి కోలెమ్ముకయును విఱుగ, నిఱిచె
వఁడిగైజు నొక పెద్ద వేసడంబు....మనుచ.4.58.

క. బలువైన వేసడంబులు. జలకట్టెలు నోరణ
ములు సాళ్వంబులు గి,డ్డులు మొదలుగఁగల విడి
వేఁ,టల పులుగులు పదనుతో మిటారింపంగన్.
యయా. 1. 40.

వేసడము[2] వి. (సం. వేసరః.) కంచరగాడిద, అశ్వ
తరము.

ఆ. హారుల వేసడములఁ గరులను నెక్కి ... భాగ. 10. ఉ. 677.

సీ. బలు వేసడములపైఁ బండ్లపైఁ బ్రబలోష్ట్రపంక్తిపై ముందుగా బరువులేఁగ ... ఉ. రా. 3. 186.

విశే. సంకరజాతిది.

గీ. ఉవిద యధరామృతము గ్రోలుచున్న నాకుఁ, జాన విఘ్నంబుగా మోసెఁ బాపజాతి, జాతి చండాలమైన వేసడపుఁ గోడి...క్రీడా. 1. 59.

ఉ. కత్తులతిత్తిఁ దెమ్మనినఁ గావక నాకిది యొంటికత్తి నీ,వి త్తటి నేలయిచ్చితిది యేమి పరాకున నున్నదానవో, తొత్తుల తొత్త వేసడమ దూల పిసాచి యటంచు ... నా. పంచ. 1. °00.

వేస్దము వి. ఒకజాతి డేగ.

గీ. వేస్దమును దళుకాదిగ వేఱవేఱ, యొప్పు డేగల జత గూర్చుకుండుటయును ... ప్రబంధ. 191.

చూ : తళుకు². (సూ. ని.)

వేసదారి వి. (సం. వేషధారి.) మాయలమారి.

గీ. ఓసి పాపాత్మురాల నీ వేసదారి, గాయకపు సుద్దులెల్ల నాకాశవాణి, తెలుప వినవచ్చి .... సారం. 3. 204.

వేషమన్నీఁడు వి. కొండజాతులలో ఒక తెగవాఁడు.

సీ. వేసమన్నీఁడ నీవెకాన వెరఁజుముగై తనీవా జాడ గనఁగఁ జూపు ... ప్రబంధ. 193.

వేసము వి. (సం. వేషః. క. వేసవు.) 1. వేషము.

సీ. కొకిబికి వేసంపు గూని మూఁపుల మీఁద మూఁడు పంగల యీఁటె మోపినాఁడు ... మనుచ. 4. 73.

సీ. సతబాప వాల్దంట కతలానిపాటు వేసముగొన్న బోయ మాజాతిపెద్ద ... ప్రబంధ. 160.

క. చేసిన నాతఁడు తొల్లిఁటి, దోసంబులఁ బాపి మొగిలు త్రోవను జేజే, వేసంబున నరుగుచు రా,కాసుల దొర సన్నదారి క్రన్నదఁ దెలిపెన్. అచ్చ. రా. ఆర. 119.

2. నటనము, లేనిసిగు మొ. అభినయించుట.

క. వేసాలఁ బోకు రపీ్మ, పూసజ్జకుఁ బ్రొద్దుపోయెఁ బలియుట చాలున్, వాసవనందన కుసుమశ,రాసన కేళీ కలా విహారంబులకున్. హర. 7. 153.

సీ. ... ఓసి లేవే మల్లి వేసాలు వేయకు మగవార లెఱుఁగవి మర్మ మెద్ది ... శుక. ?. 422.

వేసరము సం. వి. అ. పుం. కంచరగాడిద, అశ్వతరము. (శ. ర)

వేసరి విశే. (√వేసరు.) శ్రమపెట్టువాఁడు, అలయించువాఁడు.

ఉ. పున్నమ వన్నె శంభు తలపువ్వు ముకుందుని చూపు దట్టపు, న్వెన్నెల దుంప జక్కవల వేసరి చీకటి మూఁకవిప్పు వా,రాన్నిధి యుబ్బు కాముర లరాయిడి వేలుపుల పంట మింటిపైఁ, దిన్నని పూర్వ చంద్రికలు దిక్కులకు న్వెదజల్లు చుండఁగన్. వి. పు. 7. 274.

వేసరించు స. క్రి. (√వేసరు.) వేసరఁజేయు, విసిగించు, శ్రమ కలిగించు.

ఉ. హోము హిరణ్య దానములఁ బుచ్చుకొనంగ ధనంబు లేమియుం, దేము స వంచనంబులుగ దీవన లిచ్చుచు వేసరింపఁగా ... భాగ. 1. 463.

ద్వి. తనయుఁడ వలదంచుఁ దగు బుద్ధిచెప్ప, వెనుకఁ బల్మాఱు నిట్లు వేసరించుటయు ... రం. రా. ఉ. 87. పొ. 7. పం.

వేసరిల్లు(లు) అ. క్రి. (√వేసరు.) 1. విసుగుకొను.

గీ. తపమేల విచార మతండె యితఁడు, విడువ కేవేళఁ బవళించి వేసరిల్లి, యుబుసు పోకల వనవీథి నబలఁ గూడి, మెలఁగు చున్నాఁడు శ్రీరంగ నిలయవాసి శ్రీరం మా. 5. 66.

2. శ్రమపడు.

గీ. అంధకారంబు గాఢ మోహాంధకార, మొక్క మొగి వెలిలోఁ గ్రమ్మి పిక్కటిలఁగ, రేవుదప్పి చరించెడి నావ కరణి, పీడు కలయంగఁ దిరుగుచు వేసరిలఁగ. చెన్న. 2. 292.

3. చింతించు.

గీ. అనుచుఁ దేటపడిన యా వ్రాఁతఁ గనుఁగొని, వ్రాఁత యిట్టులయ్యె వసుధలోన, నమ్మఁగూడ దెంత నమ్మినవారల, మోసమయ్యె ననుచు వేసరిలుచు. కృష్ణ. 3. 109.

వేసరు = వేసారు అ. క్రి. (క. బేసఱు.) 1. విసుగుఁ జెందు.

గీ. ఉత్తమ క్షత్రియులనెల్ల నుగ్రవృత్తి, నేఁడు పది నాళు లేని నా నిశిత శర చయములఁ గూల్చితి వేసరి నట్టులయ్యె, మేనితోడి పొత్తింకిట మాను టొప్పు. భార. భీష్మ. 3. 364.

(కొందఱు దీనిని శకటరేఫముతో ప్రయోగించిరి. వా. రా. 1. 13.)

చ. హరి నరయన్ గురుం డనుప నత్తఱి సాగరు లుర్విరోసి వేసరి ధరఁ ద్రవ్వి త్రవ్వి బలి సద్మ గులై హరిబుద్ధి దక్కి చిక్కర ముని ముచ్చ టంచు గమకింపులచేఁ గపిలుం గెరల్చి తద్గురుతర కోపదీపమునకున్ శలభాకృతిఁ జెంది రంద ఱున్. చం. రా. 3. 14.

క. కఱకిది నీరసమని వేసఱ కల్లన వినుఁడు తుద రసాయనమగుఁ దాఁ, జెఱకుఁ దుదనుండి నమ లిన, తెఱఁగున మదికింపుఁ దనుపుఁ దీపున్ జూపున్. వా. రా. 1 13.

2. శ్రమపడు.

క. సరస కవి విట విదూషక, పరిహాసక గాయకాది పరి జనములు వేసరుట వయి మేలుదూఁకెడు, తురగము నడదూఁగఁ గాంతి దొలుఁకాడంగన్. నిర్వ. 7. 25.

గీ. సోయగపుఁ జిత్రరూపంబుఁ జూచుచోట, వేసరు విలోచనంబులు వికృతదైత్య, లక్ష్యమీక్షించు టలు మొక్కలంపుగెలుపు, గైకొనియె సత్య భామ సంగ్రామ సీమ. ఉ. హరి. 1. 161.

ఉ. ... పరమేశ్వర నన్నలయింపఁ బూని యే, దిక్కున డాగితో యడవిఁ ద్రిమ్మర వేసరి నాఁడ నాఁకటన్, జిక్కితి దప్పి స్రుక్కితిని నేనొక పల్కఁకనైనఁ బల్కవే. చెన్న. 3. 69

3. నొచ్చు, బాధపడు.

క. వేసవి వేఁడి సహింపక, వేసరు జీవులకు నెల్ల విశ్రాంతి కర, శ్రీ సంపాదన కరమై, యానన్నం బయ్యె నంబుదాగమ మంతన్. విక్ర. 4. 26.

సీ. విరితీఁగ సోఁకి వేసరు బాలయెట్టులీ కాఱు పూఁ బొదరిండ్లు దూఱనోపె ... రసిక. 4. 44.

వ. ... కుటుంభరిత్వమున తుద్జామిలై తిరిగి తిరిగి వేసరి యొసరిలిన దాసరిగుంపు ...ఆము. 4. 35.

4. చింతిల్లు, విచారము నొందు.

క. మీ నేగులెల్ల నచ్చెడ, వేసరకుఁడు మీరు లేక వేగునె మాకున్, జేసెన్ జేయఁడు బాలకుఁ, డా సురపుం బనులు నిజము లనియెదరు బలే. హరి. పూ. 5. 230.

క. ఈ సామర్థ్యము నీ కర, వీసంబును లేదు మగుడి వెసఁజను మనినన్, వేసరిన భంగి భోజుం, డా సింహాసన ముడిగి గృహంబున కరిగెన్. ద్వా. 10. 29.

సీ. వేసరు నెడఁబాఱు లాసామిఁ గన్గొని యొడ యఁడ వినుమొక యడవిలోన ... అచ్చ. రా. బాల. 54.

వేసవి = వేసఁగి వి. గ్రీష్మఋతువు, ఎండకాలము.

చ. అవియని గండశైలమన నంఘ్రుల తోడన యెండకున్న భూ, భవమన నింకి బీఁట గిలఁ బాఱని యేఱన మస్తకం బొగిన్, బవులని మార్గి సంఘమనఁ బట్టదు లోకములోన నిట్టి వేసవి గలదయ్య నా నఖిల సాధ్వసమయ్యె నిదాఘ ముగ్రమై. కు. సం. 6. 794.

క. వేసవియందును సులభము, ఘాసము గోవు లకు ... హరి. పూ. 6. 28.

క. వేసవివేఁడి సహింపక, వేసరు జీవులకునెల్ల విశ్రాంత కర, శ్రీ సంపాదన కరమై, యా సన్నంబయ్యె నంబుదాగమ మంతన్. విక్ర. 4. 26.

వేస(శ)వారము నం. వి. అ. పుం. ఆవ, మిరియము, ధనియము, అల్లము. మున్నగు సంబారపు దినుసులు గలిసిన యొకానొక రుచ్యపదార్థము.

(ఇది ఆఁకలి పుట్టించును)

వేసారికొను అ. క్రి. (వేసారు + కొను. స్వార్థమున)

గీ. విటుల మఱియును వంచించు విధముఁ జూచి,
యమ్మునీంద్రుండు కడుఁ బేద యగుటఁ జూచి,
తల్లి వేసారి కొనెడు చందంబుఁ జూచి, సఖులు
ముడుగుళ్ళఁ బోయెడు సరణిఁ జూచి. విప్ర.
4. 16.

వేసారు = వేసరు అ. క్రి. 1. అలయు, శ్రమచెందు.

క. ఆ సుఖమతి తరుణ వయః శ్రీ సంగతి నరుల
విటులఁ జేరి రతులకున్, వేసారక యుసికొలుపఁ
గఁ, దా సుఖపడి వచ్చునట్టి ధన్యులలోనన్.
హంస. 4. 38.

సీ. మోపరి యెంతైన మోవ వేసారఁడు సొరిది
నా దాయమే చూచుఁ గాని... వీతి. శ. 47.

2. విసుగు.

ఉ. ఈరలు ప్రేమమీఱ సుతనిచ్చ తెఱంగది విక్క
మైన సంసారము రోసి బంధుజన సంఘముఁ
బాయుచు వచ్చియుండి వేసారక యెందుఁ
బోయెద నిజంబుగఁ దల్లియు దండ్రి వివేకా,
గారవమొప్ప నెంచి కలకాలము నిచ్చట నే
వసించెదన్. ఉ. హరిశ్చ. 2. 76.

ఉ. తీరని కౌఁగిలింత లెడ త్రెవ్వని కోరిక లంగ
కంబులన్, బేరిన చెమ్మటల్ మఱుఁగు బెట్టని
కూరుము లొండొకళ్లు వేసారని జిట్టకంబులును
శయ్య సమోవరి సంగమంబులన్, నూరట
యైన నెమ్మనము లొక్కటియైనది యెంచి
వెండియున్. ప్రబంధ. 671.

3. బాధపడు, నొచ్చు.

మ. జడుఁ డజ్ఞానమునన్ సుఖంబనుచు సంసారాంధ
కారంబులోఁ, బడి దుఃఖంబుల వెంబడిం బడి
సుఖంపన్లేక వేసారి నీ, యడుగుల్ చిత్తములోఁ
దలంచి నతి సేయన్...దశా. 1. 216.

వేసికొను స. క్రి. (√వేయు.) అన్యాయముగాఁ
దీసికొను, అపహరించు.

క. అరుదెంచి పలికె నిట్లని, గురువుల సతి నెట్లు
వేసికొంటివి నీకున్, వరుసా కటకట దోషాకర
యీ పాతకము సేయఁగాఁ గాదుసుమీ.
వరాహ. 7. 25.

వేస్టరిము[1] = వేసడము[1] వి. ఒకజాతి డేగ.

గీ. వారణంబును జలకట్టె బైరిగిద్దు, చంచడము
సాళువము శని శరము మించు, వేస్టరిమును
తళు కాదిగ వేర వేర, నొప్పు డేగల జతకూర్చు
కుండుటయును. ప్రబంధ: 191.

వేస్టరిము[2] = వేసడము[2] = వేస్టము వి. ఒకజాతి డేగ.
(శ. ర.)
చూ : తళుకు[2]. (సూ. ని.)

వేహత్తు సం వి. త్. స్త్రీ. గర్భధారణ మైన వెనుక
ఆఁబోతెక్కఁగా ఈచుకొని పోయిన యావు.
గర్భోపఘాతిని.

వేహారము సం. వి. అ. పుం. దేశవిశేషము. నేఁడు
'బీహార్' అనఁబడు దేశము.

వై

వైకక్షము సం. వి. అ. న. 1. యజ్ఞోపవీతము వలె
ధరింపఁబడిన పుష్పమాల, ఎడమ బుజము మీఁద
నుండి కుడిచేతిక్రిందికి వ్రేలునట్లు వేసికొనఁబడిన
పూలదండ. 2. ఉత్తరీయము, పైబట్ట.

వైకక్ష(క్షి)కము సం. వి. అ. న. యజ్ఞోపవీతమువలె
నెడమ బుజముమీఁద నుండి కుడిచేతి క్రిందికి వ్రేలు
నట్లు వేసికొనఁబడిన పూలదండ.

వైకటికుఁడు సం. వి. అ. పుం. స్వర్ణకారుఁడు,
కంసాలి.

వైకర్తనుఁడు సం. వి. అ. పుం. సూర్యపుత్త్రుఁడు.
1. సుగ్రీవుఁడు. 2. కర్ణుఁడు.

వైకల్పము సం. వి. అ. న. 1. వికల్ప భావము,
పక్షాంతర ప్రాప్తమగుట. 2. ద్వ్యర్థి : రెండర్థము
లిచ్చుట. 3. అనిశ్చయము, నిశ్చయము లేమి.

వైకల్పికము సం. విణ. (అ. ఈ. అ.) 1. వికల్ప
ముగాఁ బ్రాప్తించునది, పక్షాంతర ప్రాప్తమైనది.
2. రెండర్థములు గలది. 3. సందేహాస్పదమైనది,
నిశ్చితము కానిది.

వైకల్యము సం. వి. అ. న. 1. లోపము, తక్కువ
యగుట. 2. అవయవ లోపము. 3. అసమర్థత,
శక్తి లేమి. 4. క్షోభము. కలఁత. 5. లేకపోవుట,
అభావము. 6. దౌర్బల్యము. శరీరదార్ఢ్యము లేమి.

వైకుంఠ చతుర్దశి సం. వి. ఈ. స్త్రీ. కార్తిక శుక్ల
చతుర్దశి.

వైకుంఠము సం. వి. అ. పుం. 1. తులసి. (వృ. వి) న. 1. విష్ణులోకము, 2 అభ్రకము.

వైకుంఠుఁడు సం. వి. అ. పుం. 1. విష్ణువు 2. ఇంద్రుఁడు.

వైకృతము సం. విశే. (అ. ఈ. అ.) 1. మాఱినది. 2. సవరింపఁబడినది, దిద్దఁబడినది.

వి. అ. న. 1. మార్పు, సవరణ, 2. అసహ్యపడుట, రోఁత, బీభత్సము, 3. స్థితి, రూపు మొదలగునవి మాఱుట, అంగవికారము. 4. దుశ్శకునము, రాఁబోవు కీడును సూచించునది.

వైకృతికము సం. విశే. (అ. ఈ. అ.) 1. మాఱినది, లేక మార్పఁబడినది, దిద్దఁబడినది. 2 (సాంఖ్యమతమున.) వికృతి సంబంధమైనది.

వైకృత వివర్తనము సం. వి. అ. పుం. దుఃఖస్థితి, కష్టస్థితి.

వైకృత్యము సం. వి. అ. న. 1. మారుపు, వికారము. 2. కష్టస్థితి. 3. రోఁత. 4. దుశ్శకునము.

వైక్రాంతము సం. వి. అ. న. పుష్యరాగమును బోలు నొకానొక తక్కువజాతి రత్నము.

వైక్లవ(బ)ము సం. వి. అ. న. 1. క్షోభము. కలఁత, తడఁబాటు. 2. అల్లరి, గడబిడ. 3. దుఃఖము, బాధ, వ్యసనము.

వైక్లవ్య(బ్య)ము సం వి. అ. న. వైక్లవము.

వైఖరి[1] సం. వి. ఈ. స్త్రీ. 1. అర్థబోధకమగు కంఠాది స్థానములం దుచ్చరింపఁబడు ధ్వని విశేషము. "వైఖరీ శబ్దనిష్పత్తిః." 2. వాక్శక్తి, మాటదిట్టతనము. 3. వాక్కు.

వైఖరి[2] సం. వి. ఈ. స్త్రీ. విధము, రీతి. (ఈ యర్థము తెనుఁగునందే కలదు.)

సీ. కమఠ రూపము నేన కైకొంటి ననెడు వైఖరి బోరగిలు పీఁపుగానరాగ .... దాశరథి వంశశరధి సుధాకరుండు కేశవ విలాస భాగాత్మ శైశవము...రామా. 3. 137.

సీ. చంద్రమతీ నాథు చందాన నలుని వైఖరిఁ బురుకుత్సుని గతిఁ బురూరవుని మాడ్కి... శుక. 1. 10.

సీ. మున్ను బంగారు పెంపు వహించు దేహమే వైఖరి నుండు మేల్వాలును నందు...నిర. 2.10.

వైఖానసము సం విశే. (అ. ఈ అ.) 1. వానప్రస్థుల సంబంధమైనది, వానప్రస్థు లాచరింప వలసినది

వైఖానసుఁడు సం. వి. అ. పుం. 1. వానప్రస్థుఁడు, తృతీయాశ్రమమున నున్న ద్విజుఁడు. 2. వైఖానస సూత్రానుసారమున విష్ణ్వాలయముల యందు బూజచేసెడి యర్చకుఁడు, నంబి.

వైగుణ్యము సం వి. అ. న. 1. గుణములు లేకపోవుట. 2. సుగుణములు లేమి, దోషము. 3. గుణభేదము, వివిధ గుణములు గలిగి యుండుట, వ్యతిరేకము. 4. హైన్యము, తక్కువతనము. 5 నేరుపు లేమి, చాతుర్యము లేకుండుట.

వైఘ సం. వి. ఆ. స్త్రీ. దక్షిణ మధుర దరినున్న నదీ విశేషము.

క.....మధు,రా విభవము చూడవచ్చి శ్రాంతిమెయి న్నామ,పా వైఘ నీటఁగృతసం,ధ్యా విధియై ... ఆము. 2. 72.

వైచక్షణ్యము సం. వి. అ. న. నేరుపు, నైపుణ్యము, విచక్షణత.

వైచిత్త్యము సం. వి. అ. న. 1. విగత చిత్తత, మనస్సు లేమి. 2. దుఃఖము, విచారము, మానసిక క్షోభ.

వైచిత్ర్యము సం. వి. అ. న. విచిత్రత. 1. భేదము, విశేషము. 2. నానారూపత్వము, పలువిధములగుట. 3. క్రొత్తఁదనము, వింతయగుట 4. మనమునకు నాటుట, (వాచ్య వైచిత్ర్యము.) 5. అద్భుతము, ఆశ్చర్యము.

వైచే=వయిచే స. క్రి. 1. విసరివేయు, విక్షేపించు.

సీ. వృత్రుపై గీర్వాణ విభుండమున్ వజ్రంబు వైచిన వది వాని వజ్రకరివ, పటుమస్తకంబునఁ బడి...భార. ఆది. 7. 51.

క. ఎడఁ జొచ్చి చిత్రసేనుఁడు, వడముడిపై నేయనతఁడు వైచెం గోపం, బడరఁగ గదనది యుగ్రవుఁ, బిడుగు క్రియన్ మెఱసి పఱచె బిట్టుగఁ జదలన్. భార. భీష్మ. 3. 57.

సీ....గవఱలుంకించి వైవ....ప్రాంతముల్ నెత్తమాడు...ఆము. 1. 59.

2. పడవేయు.

 వైచే=వయిచే

సీ....అప్పొలఁతి వారి, నల్లన పుట్టిన యప్పుడ కొనిపోయి నిర్దయమై గంగ నీరిలోన, వైచిన నెఱిఁగియ వ్యాసమతీ నాథుండు...భార. ఆది. 4. 150.

సీ. వంతఁ జానువుమీఁద వైచె మేను ఘృతాచి... నైష. 3. 36.

మ. హరిజుం డోరి నిశాట వైచితివి నాఁడంభోనిధి న్నన్ను ఘో,ర రణాంభోనిధి వైతు నిన్ను నిదె వే రమ్మంచుఁ జీరెన్...భాగ. 10, 17.

సీ. శ్రమ బుర్బురత్తురంగమ నాసికా గళత్పంకంబు వైచు కర్దమముగాఁగ...మనుచ. 1. 42.

3. ఉంచు, పెట్టు, ధరింపఁజేయు.

సీ...మా గురులపై మరగ శవము, వైచుట విని యల్గి వారి తనూజుండు...భార. ఆది. 2. 180.

ఉ...బేరురంబులం, గ్రాలఁగ లీలమైదివిజ కాంతలు వైచిన పుష్పమాలికల్...నైష. 3. 10.

సీ. వక్షస్స్థలంబున వైచిన నవకంపుఁ దులసి దండకు వాడు డోఁపకుండ ...హర. 6. 65.

చ. వలిపము గట్టి హారములు వైచి పటీరము మై వలంది జాదులు నెఱి కొప్పునం దుఱిమి త్రోవనె పోయితి మేని...పారి. 2. 51.

4. కొట్టు.

క. అదియు వృథయైనఁ బార్థుఁడు, వదలక వృక్ష ములు శాలవైచెను రణ దు,ర్మదు వనచరు వవియెల్లం, దదంగముల నడఁగె నద్భుతంబుగ నంతన్. భార. అర. 1. 317.

గీ. ఆ యదూద్వహు వైవంగ నది వెరవున, నొడిసి పట్టి యా బలియుఁ డత్యుగ్రలీల, మగుడ నత నిన వైచె నమ్మగధ పతియు, నొలసి వేగయా లోవన తెలిసి నిలిచి. హరి. ఉ. 1. 130.

సీ....గదాదండంబు బిరబిరఁ ద్రిప్పి యా నురవ రేణ్యు, కరిని వైచిన నది సుర సుర గ్రుక్కుచు ...దశా. 2. 427.

5. ప్రయోగించు, ఏయు.

శా....అతఁడు సముద్యత్త్రోకధుఁడై శక్తి వై,చెం గంపింపక త్రుంచెఁ భాత విభుఁడున్ శీఘ్రంబ మాద్రీసుతో,త్తుంగ స్యందన మెక్క నొంచెను ....భార. భీష్మ. 3. 61.

సీ....నృపాలుం డిషి, కాస్త్రంబు మంత్రించి యలుక వైవ, నదియు వెన్నడి నస్త్రమై తోల నక్కాకి త్రిజగంబు గ్రుమ్మరి ... భా. రా. అయో. 164.

గీ. పెల్లు శరములు వైచె దర్పించి మరుఁడు... కళా. 4. 97.

6. ఎగుర వేయు.

ద్వి. నవరత్న మెగసి పోవైచిన పొడవు, ధనము రాశిగఁబోసి దాన మిచ్చినను ... హరిశ్చ. పూ. 460.

7. పాఱవేయు.

గీ. రవిక బిగియింతు నదియును నవల వైచి, కుంకుమపుఁబూత చిమచిమ గొనెడు చిన్ని, పచ్చికొవగోటి తాఁకులు రచ్చసేయ, గుబ్బ యరగానరాఁ బైటకొంగు వైతు. కువల. 4. 188.

క. కులుకు నెఱవంక కన్నొమ, సొలువుల నీ యింతి వాలు చూపులఁ జూడన్, వలరాజు వంటి వాఁడును, విలునమ్ములు వైచి దాన వృత్తికిఁ జొరఁడే. శశాం. 3. 46.

గీ. వానిలోపల నొక్క పర్వతము వచ్చి, తాను గొలువున్న కేళి సౌధమునఁ బడినఁ, బగిలి పైఁ బడఁ జేతులఁ బట్టి యవల, వైచి వెల్వడివచ్చి నిశాచరుండు. దశా. 1. 287.

8. వదులు, విడుచు.

ఆ. పసులు మరలె శత్రు బలములు పీనుంగు, పెంటలయ్యె రాజుఁ బెద్ద దొరలుఁ, జీర లొలువఁ బడిరి సిగ్గఱి బిరుదులు, వైచి రింక మగుడ వలదె మనకు. భార. విరా. 5. 222.

చ....సాహిణీలు మా,వులఁ బఱవంగ వైచి నెలపు ల్వైప నాకుచుఁ బోయె...ఆము. 3. 22.

సీ. పూరేళ్లపైఁ జెల్లు పొదలు చంచడపు డేగలు వైచి నెవ్వడి బిలుకు మార్చి...రసిక. 1. 115.

9. తొలగించు.

సీ. వలిప చేలము నుంగు వైచి వేములు సూచి హో కంటిఁ గంటి నే ననెడు వారు ... సారంగ. 1. 123.

10. వీజనముచేయు.

చ. మగువలు భూమి పాలురకు మాటికి మాటికి వైచు కుంచెల, న్నెగడిన మారుతౌఘములు... నైష. 4. 132.

చ. అతులిత భక్తిఁ బూర్వదిశయందున నుగ్ర హయవ్వధూటి దాఁ, గుతుకము మీఱఁగాఁ బసిఁడి కుంచియ వైచుచు గొల్వుసేయు సంతతమును హస్తకంకణ ఝణత్కరణ క్వణనంబు లవ్విభున్, జతన పరాకుస్వామియను శబ్దము లాగున నెచ్చరించుచున్. కళా. 8. 236.

క. వినయమునఁ బూర్వదిశయం, దనుగ్రహాయను సతి యొకతె యనవరతంబున్, గవకంపుఁ గుంచెఁ గైకొని, వనరుహ దళలోచనునకు వైచుచు నుండున్. పరమ. 1. 85.

11. (ఉల్లబము) వేయు, ఎత్తిపట్టు.

మ. ... సుభటోద్యత్ఖడ్గ కాంతిచ్ఛటల్, వలిపెంపుం దెలిచల్వ పావడలు వైవందుందుభుల్ మ్రోయం గన్. దశా. 2. 67.

12. ఆచ్ఛాదించు, కప్పు.

గీ. పచ్చి కొనగోటి తాఁకులు రచ్చసేయ. గుబ్బ యరగానరాఁ బైట కొంగువైతు ... కువల. 4. 188.

సీ. దృష్టి తాఁకు నటంచుఁ దెరవైచె నని యెంచు బహురత్న భూషణ ప్రభలుగాంచి .... దశా. 2. 275.

13. (కనుఱెప్ప) మూయు.

గీ. ... ఎంచి ఱెప్ప, వైవకీక్షించె దైతేయ వల్లభుండు. ఆము. 1. 59.

14. కట్టు, నిర్మించు.

చ. కడఁక యెలర్ప దొడ్లకును గ్రంపలు వైచియు నొక్కనాఁటిలోఁ, వడరఁగఁ బ్రాఁత కాఁపు లయి రక్కడ గోపకుటుంబులందఱున్ ... హరి. పూ. 6. 25.

సీ. గొనబైన తట్టు పున్గనను గోడలు వైచి మంచి గందంపుఁ గంబములు నిల్పి ... దశా. 8. 39.

15. (అంకె) వేయు.

సీ. అలవోకవలె ఖణిల్లని అంకెవైచిన రోదసీ కుహురంబు భేదిలంగ ... భాగ. 10. ఉ. 408.

16. అదుము, నొక్కు.

చ. అని మత నొప్పగించిన హలాయుధుఁడెంతయుఁ బ్రేమమీఱఁ దధ్వనిత గళంబుపై హలము వైచి యొకించుక వైచునంతలో, ముసుపొడ వైన యమ్మున్నదిత ముద్దుగ వల్లభు నంత మాత్రమై, తనరె ... దశా. 9. 99.

17. అడ్డము పెట్టు.

క. బాలురు గాన వివేకము, చాలదొ బిసబిసన నెందుఁ జనియెదరంచున్, గోలలు వైచిరి శత ధృతి, బాలుర ముందరను ద్వారపాలకులలుకన్. దశా. 3. 126.

18. నిలుపు, ఉంచు, కాఁపురముపెట్టు.

చ. నిను నలచేత మంచుకొని నేఁబది మాళ్ళకుఁ గొన్న తొత్తుమ, ద్వనిత కలంచెనేని పెదవాడదె వైవనె యింత యేటికిన్ ... శుక. 3. 137.

19. ముడుచు.

ఉ. జ్యామ్రమణుం గనుంగొనఁగ గాటపువేడుకఁ జాఱుదెంచె నొయ్యారి యొకర్తు మున్ జలక మాడుచు వైచిన కీలుగంటుచా, సారెకు జంఘులం బెనఁగ సవ్యకరంబునఁ బాయఁబట్టి శృంగారరసంపు గిండిగల కాముని యూడెవుఁ గత్తెయో యనన్ కళా. 8. 142.

చ. కలయఁగ దువ్వుచున్ హొయలుగా సిగవైచి మెఱుంగు ముత్యముం, గులికెడు బాసికంబుఁ దగఁ గుట్టిరు మాలువు గట్టి రంతటన్...కువల. 5. 91.

20. పన్ను. ఒడ్డు.

క. వలత్రాళ్లు వైచి యయ్యెడఁ, బలుమాఱును దటిమి ... నీలా. 2. 65.

21. ఇది కొన్ని సకర్మకముల మీఁద స్వార్థమునను, అకర్మకముల మీఁదణ్యర్థమునను ప్రయుక్తమగును.

ఉదా : పడవైచు, పాఱవైచు మొ

ఉ. దాని నెఱింగి యెంతయు నుదగ్రత నా బక వైరి గ్రక్కునన్, వాని నడంగఁ బట్టి పడవైచి మహోగ్రత నాక్రమించె ..భార విరా.2.350.

చ. ... సాంధ్య నవదీప్తి రసంబు హరించి పాఱ వైచిన వెలిదూదియో యనఁగ శీతకరుం డుద యించె నత్తఱిన్. పారి. 2. 43.

చ. ... దండవుఁ గోలలమున్న మాఱుగోఁ, చులు
వెసఁ బుచ్చివైచి కడుసొంపులుగాఁ బొగ
డించుకోఁ జుమీ, తలఁపఁగ నిప్పుడింత తెగు
దారుల మైతిమి భద్రనావుడున్. ప్రభా. 1.102.

సీ. చిత్రంబుగఁ దదీయ సూత్రంబు లైదును
ఘోరాసిచేఁ ద్రెవ్వఁ గోసివైచి...విక్ర. 2. 44.

వైచేకొను స. క్రి. (వైచు+కొను. స్వార్థమున.)
1. ఉంచుకొను.

చ. నినుఁ దన చంకవైచుకొని నీరనిధాన చతుష్ట
యంబునన్, జని చని సాంధ్యకృత్యములు
సల్పెడు నంతకుఁ ద్రిప్పితెచ్చి పొం,పున నట
వైచికొంకురులు పోయిన నీ మెయి చక్క
నొక్క పో,వనిచిన వాలివందమఁడ నంగదుఁడన్
దశకంఠ వింటివే. రామా. 1. 25.

2. కప్పుకొను.

వ. మదన కదనంబున సదమదంబు లగు నంగంబు
లనంగ దట్టంబులు మాఱ్పడవైచుకొని. వసు.
4. 28.

3. కావించుకొను, చేసికొను.

సీ. వెగడొంది రవితేరి నొగలఁ గట్టినయట్టి
వాహంబులణకలు వైచుకొనియె...విక్ర. 4. 50.

వైజననము సం. వి. అ. పుం. బిడ్డను గనునెల, సూతి
మాసము, గర్భధారణము యొక్క తుది నెల.

వైజయంతము సం. వి. అ. పుం. 1. ఇంద్రుని ప్రాసా
దము. 2. ఇంద్ర ధ్వజము, ఇంద్రుని టెక్కెము.
3. ధ్వజము, టెక్కెము. 4. ఇల్లు. 5. నెల్లి చెట్టు.

వైజయంతి సం. వి. ఈ. స్త్రీ. 1. ధ్వజము, టెక్కెము,
జెండా, పతాక. 2. పూలదండ, సరము. 3. వన
మాల, విష్ణువు ధరించు పూలదండ.

వైజయంతిక సం. వి. ఆ. స్త్రీ. 1. టెక్కెము,
ధ్వజము, జెండా. 2. ఒక విధమైన ముత్యాల
హారము.

వైజయంతికుఁడు సం. వి. అ. పుం. ధ్వజధరుఁడు,
టెక్కెము పట్టుకొనెడి వాఁడు.

వైజయంతుఁడు సం. వి. అ. పుం. ఇంద్రుఁడు.

వైజాతి = వయిజాతి వి. ఒకానొక తెగ కోమటిజాతి.
ప. రాజిత విప్రాంగనకును, రాజునకుం బుట్టినతఁడు
రథసూతుఁడు వి,భ్రాజిత విప్రాంగనకును, వై
జాతికిఁ బుట్టినతఁడు వ్యవహారియగున్. విజ్ఞా.
1. 133.

వ. ...అవ్వీటి మేటి సాలె యగసాలె పటు సాలె
వానె వైజాతి సాఁతు వేతుల కొమిరెలు ...
అము. 4. 35.

వైజాతి తొండ వి. ఊసరవెల్లి.

సీ. చెల్లు సెల్లముల కీఢింప నిచ్చిన సొమ్ము మగుడ
నీలేని కోమటి గులామ, చేపేఁత విశ్వసించిన
వారి వెచ్చనచ్చములఁ గీడ్పఱచు వైజాతి
తొండ, తెగి గంటిలేని పోటుగ నొడ్లయద్దల
గిద్దలఁ బొడుచు వేగివబిగాది ... వేం. పంచ.
1. 763.

వైజాత్యము సం. వి. అ. న. 1. విజాతిత్వము, వేఁఱు
జాతి దగుట. 2. వర్ణ భేదము, జాతి భేదము.
3. అపూర్వత, వింతయగుట. 4. జాతి నుండి బహిష్క
రింపఁ బడుట, వెలియగుట. 5. దుర్నీతి, చెడు
నడత.

వైజికము సం విశే. (అ. ఆ. అ.) బైజికము.

వైజ్ఞానికుఁడు సం విశే. (అ. ఈ. అ.) నేర్పరి,
నిపుణుఁడు.

వైడము క్రి. విశే. వైశము. శీఘ్రముగ.

ద్వి. ఊడిగంబులు సేయు నుత్పలాతులను, వైడంబ
పంపి యవ్వనితకు ముందు, బంగారు మేడ చప్ప
రముతోఁ గూడ,శృంగార మొనరించి చిగు
రాకుఁ బోఁడిఁ, బిలువ నంపిన మాత్ర...ప్రభు.
2.68. పా. 6, పం. (శ. ర. పా.)

వైడూర్యము సం. వి. అ. న. విదూర దేశమునందుఁ
బుట్టిన రత్నము, పిల్లికన్నతనము.

వైణవము సం. విశే. (అ. ఈ. అ.) వెదురుతో జేయఁ
బడినది, వెదురునుండి పుట్టినది.

వి. అ. పుం. వెదురుకఱ్ఱ, వేణుదండము.

న. వెదురుబియ్యము, వేణుఫలము.

వైణవికుఁడు సం. వి. అ. పుం. వేణువువాయించు
వాఁడు, పిల్లనగ్రోవి యూఁదువాఁడు.

వైణవుఁడు సం. వి. అ. పుం. తట్టలల్లుట మొదలగు
వెదురుపని చేయువాఁడు, మేదరి.

వైణికుఁడు సం. వి. అ. పుం. వీణ వాయించు
వాఁడు.

వైణుఁడు సం. వి. అ. పుం. వెదురుపని చేయువాఁడు, మేదరి.

వైణుకము = **వేణుకము** సం. వి. అ. న. ఏనుఁగులను నడుపుట కుపయోగ పడు వెదురు పిడిగల యంకుశము.

వైణుకుఁడు సం. వి. అ. పుం. వేణువు వాయించువాఁడు. పిల్లనగ్రోవి యూఁదువాఁడు.

వైతండికుఁడు సం. వి. అ. పుం. 1. కలహశీలుఁడు, వితండవాదము చేయు మనుష్యుఁడు. 2. తప్పుడు స్వభావము గలవాఁడు.

వైతంసికుఁడు సం. వి. అ. పుం. మాంసమమ్మికొని బ్రదుకువాఁడు.

వైతథ్యము సం. వి. అ. న. అసత్యము, నిజముకామి.

వైతనికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) వేతనముచే జీవించువాఁడు 1. జీతము తీసికొని పనిచేసి పొట్ట పోసుకొనువాఁడు. 2. కూలిపనిచేసి బ్రదుకువాఁడు. వి. అ. పుం. 1. జీతగాఁడు. 2. కూలివాఁడు.

వైతరణి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. నరకమందుండెడి యేఱు 2. కలింగ దేశమునందలి యొక నది.

వైతసము సం. విశే. (అ. ఈ. అ.) 1. వేతససంబంధి, పేమునకు సంబంధించినది. 2. వేతసమువలె నుండునది. (ప్రబల శత్రువునకు లొంగియుండుట.)

వైతానము సం. విశే. (అ. ఈ. అ.) యజ్ఞసంబంధి. వి. అ. న. 1. యాగ సంబంధమైన క్రియ. 2. యాగహోమము.

వైతానికము సం. విశే. (అ. ఈ. అ.) యజ్ఞసంబంధి. న. వి. అ. పుం. శ్రౌతవిధిచే అగ్నిని స్థాపించుట.

వైతాలికుఁడు సం. వి. అ. పుం. 1. స్తోత్రపాఠకుఁడు, బట్టువాఁడు. 2. గారడివాఁడు, వేతాలోపాసన చేయు మాంత్రికుఁడు. 3. వేతాలుని భటుఁడు.

వైత్రకము సం. విశే. (అ. ఈ. అ.) వేత్రసంబంధమైనది, పేముతో సంబంధించినది, వేత్రముతోఁ జేయఁబడినది.

వైత్రకీయము సం. విశే. (అ. ఆ. అ.) వేత్రసంబంధి, పేముతో సంబంధించినది, వేత్రముతోఁ జేయఁబడినది.
వి. అ. న. ఏకచక్రపురము.
ఉ. .... చెచ్చెరం, బోఁడిగ వైత్రకీయమున భూసురులాదిగ వచ్చి చూచిరి...భార. ఆది. 6 303.

వైదగ్ధి సం. వి. ఈ. స్త్రీ. వైదగ్ధ్యము

వైద(గ్ధ)గ్ధ్యము సం. వి. అ. న. 1. నేర్పు, నైపుణ్యము, పనివానితనము 2. చక్కఁదనము. 3. ఉపాయము, యుక్తి. 4. చమత్కారము.

వైదర్భము సం. వి. అ. పుం. ఇగురునందలి పుండు. న. వాక్కులు కౌటిల్యము, మాటలందలి వక్రభావము.

వైదర్భి సం. వి. ఈ. స్త్రీ. 1. దమయంతి. 2. రుక్మిణి. 3. లోపాముద్ర. 4. కావ్యరచనా భేదము.

వైదర్భుఁడు సం. వి. అ. పుం. విదర్భదేశపు రాజు.

వైదలము సం. విశే. (అ. ఈ. అ.) వెదురుతోఁ జేయఁబడినది, పేముతోఁ జేయఁబడినది.
వి. అ. పుం. 1. ఒక విధమైన రొట్టె, పిష్టకభేదము. 2 కాయ ధాన్యముతో సంబంధించిన శాకము.
న. 1. సన్న్యాసి భిక్షపాత్ర. 2. తట్ట, బుట్ట మొదలగు వెదురుపాత్రము, వెదురుతోఁ జేసిన తొట్టి మొదలయిన యాసనము.

వైదికపాఠకుఁడు సం. వి. అ. పుం. వేదమునందలి జ్ఞానము గలవాఁడు, వేదములయందుఁ గొంచమే తెలిసిన ద్విజుఁడు.

వైదికము సం. విశే. (అ. ఈ. అ.) వేదవిహితము.
వి. అ. న. వేదవిహిత శ్రాద్ధాది కర్మ.
గీ. నాకతంబునఁ బోలిసిరి నందనులును, జెలులుఁ జుట్టంబులును సహోయులును ధైర్య. మెట్లు కలుగు వైదికముల కెట్లు మననుగోలుపు ... భార. స్త్రీ. 1. 12.

వైదికుఁడు సం. వి. అ. పుం. వేదాధ్యయనాధ్యాపనములయందు నియుక్తుఁడైన బ్రాహ్మణుఁడు.
క. భీరుఁడు శూరుఁడు జడుఁడు వి,శారదుఁ డబలాత్మకుండు సబలుం డనవే, దేరినయిన మృత్యువు దు,ర్వారంబై యపహరించు వైదికవర్యా. భార. శాం. 4. 24.

వైదుషి సం. వి. ఈ. స్త్రీ పాండిత్యము.

వైదుష్యము సం. వి. అ. న. వైదుషి.

వైదూర్యము సం. విశే. (అ. ఈ. ర్యా. అ.) విదూరదేశము నుండి తీసికొని రాఁబడినది, విదూరదేశమునఁ బుట్టినది.

వి. అ. న. పిల్లికంటి చాయఁగల రత్నవిశేషము, విదూర గిరియందుఁ బుట్టినది.

వైదేశికము నం. విణ. (అ. ఈ. అ.) పరదేశ సంబంధమైనది.

వైదేశికుఁడు నం. వి. అ. పుం. పరదేశస్థుఁడు, ఇతర దేశ వాస్తవ్యుఁడు

వైదేహ(హి)కుఁడు నం. వి. అ. పుం. 1. వణిజుఁడు, వర్తకుఁడు. 2. బ్రాహ్మణస్త్రీ యందు వైశ్యునికిఁ బుట్టిన సంకర జాతివాఁడు.

వైదేహి నం. వి. ఈ. స్త్రీ. 1. సీత. 2. వర్తకుని భార్య. 3. ఒకవిధమైన గోరోచనము. 4. పసుపు. 5. ఆవ. 6. పిప్పలి.

వైదేహుఁడు నం. వి. అ. పుం. 1. విదేహదేశపు రాజు, విదేహ దేశ నివాసి. 3. వైశ్యుఁడు, వర్తకుఁడు. 4. బ్రాహ్మణ స్త్రీ యందు వైశ్యునికిఁ బుట్టిన సంకీర్ణ జాతివాఁడు. 5. అంతఃపురపుఁ గావలి వాఁడు, కంచుకి.

వైద్యకము నం. వి. అ. న. వైద్యశాస్త్రము, ఆయుర్వేదము.

వైద్యక్రియ నం. వి. అ. స్త్రీ. వైద్య వృత్తి, చికిత్స చేయుట.

వైద్యనాథుఁడు పుం. వి. 1. ధన్వంతరి. 2. శివుఁడు.

వైద్యము[1] నం. విణ. (అ. ఈ. అ.) 1. వేదసంబంధమైనది. 2. వైద్యసంబంధమైనది.

వైద్యము[2] నం. వి. అ. న. 1. రోగచికిత్స, మందు.

మ. పవిసంగంబునఁ దాప మొందిన శచీప్రాణేశు
కెంగేలికిం, జివురుం గైదువు జోదు వైద్య
ముపదేశించెన్ రహస్యంబుగా ... నైష. 1. 34.

2. రోగ చికిత్సా శాస్త్రము.

గీ. కాయ బాలగ్రహోర్ధ్వాంగకములు నాల్గు,
శల్యదంష్ట్రి జరావృష సంజ్ఞ నాల్గు, నైన
యష్టాంగకము తావులారఁ గల్గు, వైద్య మెని
మిది నెలల సర్వమును నేర్చి. మనుచ. 5. 15.

వై(ద్యకుఁ)ద్యుఁడు నం. వి. అ. పుం 1 విద్వాంసుఁడు, పండితుఁడు 2. వెజ్జు, మందులిచ్చువాఁడు, భిషజుఁడు. 3. బ్రాహ్మణునకు వైశ్య స్త్రీయందుఁ బుట్టిన సంకీర్ణ జాతివాఁడు 4. (వైశ్యస్త్రీయందు శూద్రునకు బుట్టిన యధమ సంకీర్ణ జాతిలోని వాఁడు.

వైద్యుతము నం. విణ. (అ. ఈ. అ.) వైద్యుత్సంబంధి, విద్యుత్తునుండి పుట్టినది, మెఱపునుండి పుట్టినది.

వైధము నం. విణ. (అ. ఈ. అ.) 1. విధిననుసరించినది. 2. ధర్మశాస్త్రానుసారి, న్యాయ్యమైనది.

వైధర్మ్యము నం. వి. అ. న. 1. విరుద్ధ ధర్మములు గలిగియుండుట, సమాన ధర్మములు లేమి, భేదము. 2. గుణభేదము, శీలభేదము. 3. కృత్యభేదము. 4. వ్యతిరేకము. 5. అధర్మము, అన్యాయము. 6. భిన్న మతావలంబనము.

వైధవేయుఁడు నం. వి. అ. పుం. విధవాపుత్రుఁడు, ముండ కొడుకు.

వైధవ్యము నం. వి. అ. న. విధవాత్వము, ముండమోపితనము.

వైధాత్రుఁడు నం. వి. అ. పుం. బ్రహ్మపుత్రుఁడు, సనత్కుమారకుఁడు.

వైధుర్యము నం. వి. అ. న. 1. నష్టపోవుట. 2. క్షోభము, కలఁత, కదలిక, కంపము.

వైధృతి నం. వి ఇ. స్త్రీ. వైధృతము.

వైధృతము నం. వి. అ. న. (జ్యోతి) ఇరువదియేడు యోగములలో నొకటి (ఇది మిక్కిలి యశుభ కరముగా నెంచఁబడినది.)

వైధేయము నం. విణ. (అ. ఈ. అ.) 1. విధివిహితమైనది, విధి ననుసరించినది. 2. తెలివిలేనిది, మూర్ఖము.

వైధేయుఁడు నం. వి. అ. పుం. మూర్ఖుఁడు, తెలివిలేని వాఁడు.

వైనతేయుఁడు నం. వి. అ. పుం. 1. గరుత్మంతుఁడు. 2. అనూరుఁడు.

వైనము = వయినము వి. (నం. వ్యాఖ్యానము. క. వైణవు.) 1. వివరణము.

వ్యవ: నీవు వచ్చిన పని వైనముగాఁ దెలుపుము.

2. ఉపాయము.

క. పురహరుఁ డంతట నగ్గిరి, వరతటమునఁ దపము
సేయ వచ్చె నిజేచ్ఛన్, గిరి యతనికి సుత
నచ్చుటఁ, బరిచర్యకు నిలిపె మంచి వైనము
దొరికెన్. పార్వ. 2. 111. 112.

3. కారణము. (శ.ర., బ్రౌ.)

4. క్రమము. (శ. ర.)
5. విధము. (శ. ర.)

వైనయికము సం. విణ. (అ. ఈ. అ.) 1. వినయము నకు సంబంధించినది, మంచి నడవడికి సంబంధించినది. 2. యుక్తతను (మితిమించని నడవడిని) బల పఱచునది.
వి. అ. పుం. యుద్ధరథము, యుద్ధమున నుపయో గించు యానము.

వైనాయకము సం. విణ. (అ. ఈ. అ.) వినాయక సంబంధి, వినాయకునికి సంబంధించినది.

వైనాయికము సం. వి. అ. పుం. బౌద్ధమత సిద్ధాం తము.

వైనాయికుఁడు సం. వి. అ. పుం. బౌద్ధమత సిద్ధాంత మనుసరించినవాఁడు, బౌద్ధమతస్థుఁడు.

వైనాశికము సం. వి. అ. పుం. 1. సాలెపురుగు. 2. బౌద్ధుల సిద్ధాంతము.
న. (జ్యోతి.) ఒకని జన్మనక్షత్రము నుండి యిరు వది మూఁడవ నక్షత్రము.
విణ. (అ. ఈ. అ.) 1. క్షణికము, క్షణకాలముండు నది. 2. పరతంత్రము, పరాధీనమైనది.

వైనాశికుఁడు సం. వి. అ. పుం. 1. బానిసవాఁడు, దాసుఁడు. 2. జ్యోతిశ్శాస్త్రవేత్త. 3. బౌద్ధమత స్థుఁడు.

వైనీతకము సం. వి. అ. పుం. న. పలువురు మోయఁ దగిన యందలము మున్నగు యానము.

వైపరీత్యము సం. వి. అ. న. 1. వ్యతిరేకము, విప ర్యయము. 2. పరస్పర విరుద్ధస్థితి.

వైపించు స. క్రి. (√వైచు.) వైవఁజేయు.
వ. సముద్రంబున వైపించియు మీఁదఁ బర్వతంబులు ద్రోపించియు ... పద్మ. 7. 90.

వైపు = వయిపు వి. 1. ఉపాయము.
క. ఆ రాక్షసు పట్టణ మెవ్వారికిఁ దదనుజ్ఞ లేక వైరమునఁ జొరం, గా రాదఁట ప్రద్యుమ్నుఁడ, వారణఁ దఱపరముఁ జొచ్చువైపు వినుమికన్. ప్రభా. 2. 26.
సీ. కావున తత్కర్మ కలనకు వరియింపవలయు నాతనిఁ దెచ్చు వైపుఁ జూడు... రాఘవ. 1 53.
చ. విరిగిన వైరులం దలిమి వేగమె వారల సీమ లెల్ల సుస్థిరమతి నాక్రమింప వలదే యనుడా నెఱమంత్రి బల్కె భూవర యిది వేళగాదు పౌరవం జననిచ్చి కెలంకులందు సత్వరులగు శాత్రవుల్ గదియ వైపు దొరంగదె యెంత వారికిన్. కృష్ణ. 3. 50

2. ఒడుపు. లక్ష్యము.
సీ. వైపు దప్పిన మహా కోపంబుతోడన పోయె నవైతం బాత్మఁ బూని దాయ ... కాశీ. 6. 294.
గీ. వైపు దప్పిన చేతుల వాఁడు మొద్దు, వ్రేళ్ళ వంకర కొంకర కాళ్ళవాఁడు, కుఱుచవాఁడు వికారపు గూని వీఁపువాఁడు కాలిన కొఱడు భావమున వెడలె. వరాహ. 2. 45.

3. విధము.
వ. భుజాబల ధురంధరుం డగు నయ్యుగంధరుండు వీతిహోత్రుని వైపున సమిన్మధ్యంబున విజృం భించి ప్రబలతర వారిధర నికాయంబుగతిఁ బ్రబలతర వారిధర నికాయంబుచెదర ... చంద్రా. 6. 93.
గీ. ... మింటఁ, జిల్కబాఱిన వైపున జింకదాటు, పగిది బంతి యెగయుదారి పాపములకు, సరవి యంతర పల్లటి వరుస బిరుదు, పాత్రవలె నాడ గల చిత్రపత్రమునకు. ప్రబంధ. 181.

4. వాసి, అతిశయము.
గీ. చంద్రు సైదోడు పూఁబోడి జళుకు తళుకు, వాలు గన్నుల బెళుకుల వైపు మాపు, వాలు గన్నుల వలపింప వలయు ననియె ... దశా. 1. 212.

5. పార్శ్వము, ప్రక్క, పక్షము.
ఉదా: కుడివైపు, ఎడమవైపు.
వ్యవ : ఆ పెళ్ళికి రెండువైపుల వారు కలసి నూఱు గురుకంటె ఎక్కువ లేరు.

వైపుకాఁడు విణ. (వైపు + కాఁడు) ఉపాయము కల వాఁడు, ఉపాయశాలి.
గీ. ... బంగల యాసవంబు, వడిచికొని తెచ్చు చున్నట్టి వైపు కాఁడు. మరా. 57. (శ. ర. పా.)

వైపుల్యము సం. వి. అ. న. 1. వైశాల్యము, విస్తృతి, విరివి. 2. సమృద్ధి, బాహుల్యము.

వైఫల్యము నం. వి. అ. న. వ్యర్థమగుట, నిష్ఫలత, విఫలమగుట.

వైబోధికుఁడు నం. వి. అ. న. 1. కావలివాడు. 2. రాత్రిఁ గంటవాయించి (కొట్టి వేళ దెలుపుచు జనుల మేలుకొలుపువాఁడు, గస్తు తిరుగువాఁడు.

వైభవము నం. వి. అ. న. 1. ఐశ్వర్యము, సంపద. 2. ప్రభుత్వము, మహిమ, గొప్పతనము.

వైభాషికము నం. విశ. (అ. ఈ. అ.) విభాషగావచ్చునది, పక్షాంతరమునఁ బ్రాప్తమగునది.

వైభ్రాజము నం. వి. అ. న. దేశలోకమునందలి యొక యుద్యానము.

వైమత్యము నం. వి. అ. న. 1. అభిప్రాయభేదము, అనంగీకారము. 2. అనిష్టము, ఒప్పమి, ఇష్టము లేమి.

వైమనస్యము నం. వి. అ. న. 1. మనస్సు చెదరుట, విమనస్కత. 2. చింత, విచారము. 3. మనస్పర్థ. 4. రోగము, జబ్బు.

వైమాత్ర నం. వి. ఆ. స్త్రీ. సవతితల్లి కూఁతురు.

వైమాత్రి నం. వి. ఈ. స్త్రీ. వైమాత్ర.
ఇట్లే: వైమాత్రేయి.

వైమాత్రుఁడు నం. వి. అ. పుం. సవతి తల్లి కొడుకు.
ఇట్లే: వైమాత్రేయుఁడు.

వైమానికుఁడు నం. విశ. (అ. ఈ. అ.) విమానము మీఁద దిరుగువాఁడు, విమానమునం దున్నవాఁడు.

వైమాలము = వయిమాలము విశ. అధికము.
ఉ. శ్రీలఁ జనకన్యనాథుఁ డొనరించెను నేఁడని గారవించుచో, బాలకు లేఁత నవ్వధర పల్లవకాంతి నలంకరించె వైమాలపు సిగ్గు చూపులకు మాటుగఁ దోఁచెఁ గుచోత్తరీయమున్, గేలొడి కంబు సేసెఁ దిలకించిరి నెచ్చెలులట్టి చేష్టలన్. కావ్యా. 5. 62.

వైముఖ్యము నం. వి. అ. న. 1. విముఖత, విముఖుఁడగుట, పెడముఖము పెట్టుట, వెనుకకుఁ దిరుగుట. 2. అనిష్టము, ఇచ్చలేమి, వినుగు.

వైమేయము నం. వి. అ. పుం వినిమయము, వస్తువుల మార్పు.

వైయగ్ర(గ్ర్య)ము నం. వి. అ. న. 1. వ్యగ్రత, క్షోభము, కలఁత. 2. తదేకాయత్తత, తన్మయమగుట.

వైయధికరణ్యము నం. వి. ఆ. న. సమానాధికరణము కామి, భిన్నమయిన యాశ్రయములు కలిగి యుండుట.

వైయర్థ్యము నం. వి. అ. న. వ్యర్థత, నిరుపయోగమగుట.

వైయాకరణుఁడు నం. విశ. (అ. ఈ అ.) వ్యాకరణము చేదివినవాఁడు.
వి. అ. పుం. వ్యాకరణశాస్త్రవేత్త, వ్యాకరణ పండితుఁడు.

వైయాఘ్రము నం. విశ. (అ. ఈ. అ) 1. వ్యాఘ్రమును బోలియున్నది. 2. వ్యాఘ్రచర్మముతో గప్పఁబడినది.
వి. అ. పుం. వ్యాఘ్రచర్మముతోఁ గప్పఁబడిన రథము.

వైయాత్యము నం. వి. అ. న. 1. దిట్టతనము, నిర్లజ్జత, సిగ్గులేమి. 2. మోటతనము.

వైయాసికము నం. విశ. (అ. ఈ. అ.) వ్యాసప్రోక్తము, వ్యాసునిచేఁ జెప్పఁబడినది, వ్యాసవిరచితము.

వైయాసికుఁడు నం. వి. అ. పుం. వ్యాసుని పుత్రుఁడు, శుకయోగి.

వైరంగికుఁడు నం. వి. అ. పుం. కామాది వికారములను జయించిన సన్న్యాసి, బైరాగి.

వైరక(కా)రుఁడు నం. విశ. (అ. ఈ. అ.) విరోధము కల్గించువాఁడు, కలహకారుఁడు.
వి. అ పుం. శత్రువు, పగవాఁడు.

వైరక్త(క్త్య)ము నం. వి. అ. న. 1. విరక్తి, వైరాగ్యము, ప్రాపంచిక విషయములతో సంబంధము వదలుట. 2. అసంతుష్టి.

వైర నిర్యాతనము నం వి. అ. న. పగ తీర్చుకొనుట.
ఇట్లే: వైర ప్రతీకారము, వైరానృణ్యము మొ.

వైరపడు మి. అ. క్రి. (వైరము + పడు) విరోధపడు, పగగొను.
గీ. ఈ సముద్రుఁడు నాతోడ నెట్లు వైర, పడ సమర్థుఁడు తెలియక పలికితబల .... నా. పంచ. 1. 424.

వైరప్రతిక్రియ నం వి. ఆ. స్త్రీ. వైరనిర్యాతనము.
ఇట్లే: వైర యాతన. మొ.

వైరము సం. వి. అ. న. 1. శత్రుత్వము, పగ, విరోధము. 2. ద్వేషము, కపి. 3. వీరత్వము, పరాక్రమము.

వైరల్యము సం. వి. అ. న. 1. వికలమగుట, అరుదుగా నుండుట, దుర్లభత. 2. వదులు, బిగువులేమి. 3. సౌకుమార్యము, సున్నితమగుట.

వైరవులు=వయిరవులు వి. కట్టెనిప్పు, అంగారము.
సీ. నిప్పింగలము మల్లె నిప్పుక వైరాలు వైరవు లనఁగ నంగార మొప్పు ... ఆం. భా. 2.242.

వైరశుద్ధి సం. వి. ఇ. స్త్రీ. వైర నిర్యాతము, పగ తీర్చుకొనుట.

వైరసాధనము సం. వి. అ. న. వైరనిర్యాతనము.

వైరాగ(గ్య)ము సం. వి. అ. న. 1. విరక్తి, ప్రాపంచిక విషయములతో సంబంధము వదలుకొనుట, విషయవాంఛలు లేకునికి. 2. అసంతుష్టి. 3. వైమనస్యము. 4. చింత, దుఃఖము.

వైరాగికుఁడు సం. వి. అ. పుం. వైరాగ్యము గల సన్న్యాసి.

వైరాజము సం. విశ. (అ. ఈ. అ.) విరాట్పురుష సంబంధి, బ్రహ్మ సంబంధమైనది.

వైరాటము సం. విశ. (అ. ఈ. అ.) విరాటసంబంధి, విరటుని సంబంధమైనది.
వి. అ. పుం. ఇంద్రగోపము, ఆరుద్రపురుగు.

వైరానుబంధి సం. విశ. (న్. నీ. న్.) విరోధము తెచ్చేవాఁడు, కలహకారుఁడు.
వి. న్. పుం. 1. వాఁడి మయూఖము, వేఁడియైన సూర్యకిరణము. 2. విష్ణువు.

వైరాలు=వయిరాలు వి. వైరవులు, కట్టెనిప్పు.
సీ. నిప్పింగలము మల్లె నిప్పుక వైరాలు వైరవు లనఁగ నంగార మొప్పు .... ఆం. భా. 2 242.

వైరి సం. విశ. (న్. నీ. న్.) పగ గలవాఁడు, శత్రుత్వము గలవాఁడు.
వి. న్. పు. 1. పగవాఁడు, శత్రువు. 2. వీరుఁడు, పరాక్రమశాలి.

వైరించు సం. అ. క్రి. పగగొను.
సీ. వైరింప జమునంత వానినేనియుఁ బోర నదరంటగాఁ ద్రేయుటతని బిరుదు ... భల్లా. 4. (శ. ర.)

వైరూప్యము సం. వి. అ. న. 1. విరూపమగుట, అనురూపము కామి, తగియుండమి, అంగవికారము, కురూపి యగుట. 2. రూపభేదము, వేఱు రూపము నొందుట.

వైరోచని సం వి. ఇ. పుం. వైరోచనుఁడు.

వైరోచనుఁడు సం. వి. అ. పుం. 1. విరోచనుని పుత్త్రుఁడు, బలిచక్రవర్తి. 2. అగ్నిపుత్త్రుఁడు. 3. సూర్యుని పుత్త్రుఁడు.

వైరోద్ధారము సం. వి. అ. పుం. వైరనిర్యాతనము.

వైలక్షణ్యము సం. వి. అ. న. విలక్షణత.
1. వైశిష్ట్యము, ప్రత్యేకత, అపూర్వత. 2. వ్యతిరేకము, ప్రాతికూల్యము. 3. భేదము, వ్యత్యాసము.

వైలక్ష్యము సం. వి. అ. న. 1. కలఁత, క్షోభము. 2. స్వభావ సిద్ధము కాకుంట, నైసర్గికము కామి. 3. లజ్జ, సిగ్గు. 4. చిహ్నము లేమి, గుఱుతు లేకుండుట.

వైళ వి. శ్యేనవిశేషము, ఒకవిధమగు డేగ. (శ, ర.)

వైళము=వయిళము వి. 1. విధము.
క. బాలుఁడు తన బాలుండవి, బాలామణి తనదు ధర్మపత్నియని మహీ, పాలుం డెఱిఁగియు నెఱుఁగని, వైళంబునఁ బలికె లోకవాద చలితుఁడై. కృ శకుం. 3. 131.
2. సమయము.
సీ. తోఁకచుక్కలఁ బోలు తోరంపుఁ దెలికన్నులా వైళమున సిగ్గు నతకరింప .. క్రీడా. 137.
విశ. శీఘ్రము, సత్వరము.
క. అపుడు జడదారి ఱేఁడు, ల్లపుదామర నలరి వారలఁ దోడ్కొని వై,ళపు నడకలతోఁ దన జన్న పుట్టిల్లల యరు దోఁపునకుఁ బరతెంచెన్. అచ్చరా. బాల. 116.
ఉ. నాదెసఁగామునమ్ములకు నాఁటుట వైళమ సిగ్గుఁ జిత్తమున్, వాదులు వెట్టుకొన్న యవి... ఉ. హరి. 5. 129.
సీ. పుడమి నంతక నాముమునఁ జేర్చు వైళంబు రేలు వెలారించు జేలతనము ... కృ. శకుం. పీఠిక. 1. 56.

వైవధికుఁడు నం. వి. అ. పుం. 1. చిల్లర సరకులను కావడిలోఁ బెట్టుకొని వీథులలోఁ దిరుగుచు నమ్ము కొనెడి వర్తకుఁడు. 2. కావడి మోయువాఁడు, కావడివాఁడు.

వైవర్ణ్యము నం. వి. అ. న. 1. వివర్ణత, వర్ణము మాఱుట, రంగు మాయుట. 2. జాతిభ్రష్టత, జాతి నుండి తొలఁగుట.

వైవర్తము నం. వి. అ. పుం. సంపూర్ణముగా (సమూలముగా) మాఱుట.

వైవస్వతి నం వి. ఈ. స్త్రీ. 1. దక్షిణ దిక్కు, యమునానది.

వైవస్వతుఁడు నం.వి.అ.పుం. 1. పదునలువురు మనువులలో నొకఁడు, ఏడవ మనువు, ఇప్పటి మనువు. 2. యముఁడు. 3. అగ్ని. 4. ఏకాదశ రుద్రులలో నొకఁడు. 5. శని. (గ్రహము).

వైవాహికము నం. విణ. (అ. ఈ. అ.) వివాహ సంబంధమైనది, వివాహమునకుఁ దగినది.

వి. పుం. అ. న. వివాహము, పెండ్లి.

వైవాహికుఁడు నం. వి. అ. పుం. వియ్యంకుఁడు, సంబంధి. 1. కోడలి తండ్రి. 2. అల్లుని తండ్రి.

వైశంపాయనుఁడు నం. వి. అ. పుం సుప్రసిద్ధుఁడయిన వేదవ్యాసుని శిష్యుఁడు. (జనమేజయ మహారాజునకు మహాభారత సంహితను వినిపించిన ఋషి.)

వైశద్యము నం. వి. అ. న. 1. పరిశుభ్రత 2. స్పష్టత, తేటఁదనము. 3. తెలుపు, ధావళ్యము. 4. శాంతత (మనస్సు యొక్క) ప్రసన్నత.

వైశసము నం. వి. అ. న. 1. నాశము, ధ్వంసము. 2. బాధ, దుఃఖము, కష్టము.

వైశస్త్రము నం. వి. అ. న. శస్త్రములేమి. విశస్త్రతి, ఆత్మరక్షణ సాధనములేమి.

వైశాఖము నం. వి. అ. పుం. 1. చాంద్రమాన మాసములలో రెండవది. 2. మంథ దండము, కవ్వము. 3. బార్హస్పత్యమానమున నొకానొక సంవత్సరము న. వేఁటాడుటలో నొకవిధమైన యొడుపు.

వైశాఖి నం. వి. ఈ. స్త్రీ. వైశాఖ శుక్ల పౌర్ణమాసి, వైశాఖ మాసమందలి పున్నమ.

వైశారద్యము నం. వి. అ. న. నేర్పు, దక్షత, నైపుణ్యము.

వైశికము నం. విణ. (అ. ఈ. అ.) వేశ్యలచే నభ్యసింపఁ బడినది.

వి. అ. న. వేశ్యాధర్మము.

వైశికుఁడు నం. వి. అ. పుం. వేశ్యలతో సహవాసము చేయు పురుషుఁడు; కామశాస్త్రమునఁ జెప్పఁబడిన యొక జాతి నాయకుఁడు.

వైశిష్ట్యము నం. వి. అ. న. 1. భేదము, తారతమ్యము 2. వైలక్షణ్యము, ప్రత్యేక గుణము, విశేషగుణము. 3. శ్రేష్ఠత, ఉత్తమత్వము. 4. విశేషగుణములతోఁ గూడియుండుట, ప్రత్యేక గుణములు కలిగియుండుట.

వైశేషికము నం. విణ. (అ. ఈ. అ.) 1. విశేష గుణములకు సంబంధించినవి. 2. కాణాద సిద్ధాంతము. నకు సంబంధించినది.

వి. అ. న. షడ్దర్శనములలో నొకటియగు కాణాద సిద్ధాంతము.

వైశేషికుఁడు నం. వి. అ. పుం. వైశేషిక సిద్ధాంతము నెఱింగినవాఁడు; కాణాద శాస్త్రపండితుఁడు.

వైశేష్యము నం. వి. అ. న. 1. వైశిష్ట్యము. 2. భేదము. 3. శ్రేష్ఠత, ఉత్తమత్వము.

వైశ్యుఁడు నం. వి. అ. పుం. కోమటి, ద్విజులలో నొకఁడు. (ఇతనికి వాణిజ్యము, వ్యవసాయమును వృత్తులుగా నుండెడివి.)

వైశ్రవణాలయము నం. వి. అ. పుం. 1. కుబేరుని నివాసస్థలము. 2. వటవృక్షము, మఱ్ఱిచెట్టు. (వాచ.)

వైశ్రవణుఁడు నం. వి. అ. పుం. 1. కుబేరుఁడు. 2. రావణుఁడు.

వైశ్వదేవము నం. విణ. (అ. ఈ. అ.) విశ్వదేవతల సంబంధమైనది.

వి. అ. న. 1. విశ్వేదేవత కిచ్చెడి బలి. 2. భోజనమునకుఁ బూర్వమున సమస్త దేవతల నుద్దేశించి యగ్నియందు హోమము చేయుట.

వైశ్వదేవి నం. వి. ఈ. స్త్రీ. మాఘ మాసమునఁ గృష్ణపక్షమందలి యష్టమి.

వైశ్వానరము నం. విణ. (అ. ఈ. అ.) సర్వజనులకు సంబంధించినది, సర్వజన సాధారణమైనది.

వి. అ. పుం. 1. జాఠరాగ్ని. 2. (వేదాంత) సమష్టి జ్ఞానము. 3. చిత్రకము, చిత్రమూలము, (వృ.వి.)

వైశ్వానరుఁడు సం. వి. అ. పుం. 1. అగ్నిహోత్రుఁడు. 2. పరమాత్మ.

వైశ్వాసికము సం. విణ. (అ. ఈ. అ.) విశ్వసనీయము. విశ్వసింపఁదగినది. నమ్మఁదగినది.

వైషమ్యము సం. వి. అ. న. 1. విషమత్వము, హెచ్చు తగ్గులుగా నుండుట. 2. మిట్టపల్లములుగా నుండుట, సమముగా లేకుండుట, కఱకుఁదనము, పరుషత. 3. అన్యాయము. 4. కష్టము, దుఃఖము. 5. ఏకాంతముగా నుండుట, ఒంటరితనము.

వైషయికము సం. విణ. (అ. ఈ. అ.) 1. భోగ్యవస్తువులకు సంబంధించినది. 2. విషయములవలన, భోగ్యవస్తువులవలనఁ గలిగినది. (సుఖాది.)

వైషయికుఁడు సం. వి, అ. పుం. విషయలోలుఁడు, ఇంద్రియసుఖములం దాసక్తిగల పురుషుఁడు.

వైషువతము సం. విణ. (అ.ఈ.అ.) విషువత్సంబంధి, సమరాత్రి దినకాల సంబంధమైనది.

వైష్టుతము సం. వి. అ. న. సర్యాభస్మము, హోమ సంబంధమైన భస్మము.

వైష్ణవపురాణము సం. వి. అ. న. పదునెనిమిది మహాపురాణములలో నొకటి, విష్ణుపురాణము.

వైష్ణవము సం. విణ. (అ. ఈ. అ) 1. విష్ణుసంబంధి. 2 విష్ణుదేవు నుపాసన చేయునది, విష్ణునిఁ బూజించునది.

వి. అ. పుం. 1. శైవ శాక్త వైష్ణవములను మూఁడు మతములలో నొకటి. 2. శ్రవణ నక్షత్రము.

న. విష్ణులోకము, వైకుంఠము.

వైష్ణవి సం. వి. ఈ. స్త్రీ. విష్ణుశక్తి.

వైసర వి. మల్లయుద్ధ విశేషము.

వ. నయన పు పారువలి వరాకడ యే కసర వైసర ఝుంపు పిక్కు కరలాఘవంబు మొదలగు వితమ్ము లెఱింగి. ప్రబంధ. 78.

వైసరము వి. హెచ్చరిక పదము.

వ. బెత్తలు సిస్తుగా మోచి నిబ్బడుగు ముద్దుంది యంగాల జడుపు వైసరం బొరడి యడుగులో జతనము. ప్రబంధ. 605.

వైసారిణము సం. వి. అ. పుం. చేఁప, మత్స్యము.

వైసిక = వయిసిక వి. కపటము.

గీ. ఉల్లము గరంగ వైసిక పల్లటిలఁగ, ధైర్య మెడలంగ మంత్ర తంత్రములు మఱచి ... షోడ. 2.

వైహాళి వి. (సం. వాహ్యాళిః) విహారము.

ఉ. .... బంధు మిత్రాదులు గొల్వ వైహాళికి నంచిత వైభవలీలఁ బోవుచో ...దశకు.7.157.

వైహాయసము సం. విణ. (అ. ఈ. అ.) ఆకాశమునం దున్నది.

వైహార్యము సం. విణ. (అ. ఆ. అ.) విహరింపఁ దగినది, క్రీడింపఁ దగినది. బావమఱఁదితోఁ గాని, భార్య బంధువులతోఁ గాని వేళాకోళముగాఁ బలుకఁ దగినది.

వైహాసికుఁడు సం. వి. అ. పుం. 1. హాస్యగాఁడు. 2. నటుఁడు.

వో

వోంటము సం. వి. అ. పుం. కాఁడ, తొడిమ.

వోద్రము సం. వి. అ. పుం. 1. ఒకజాతి పాము. 2. ఒకజాతి చేఁప.

వోద్ర సం. వి. ఈ. స్త్రీ. పరిమాణ విశేషము, పణములో నాల్గవ వంతు.

వోఢ సం. వి. ఋ. పుం. 1. బరువు మోయువాఁడు, మోతగాఁడు. 2. నేత, నాయకుఁడు. 3. భర్త, పెనిమిటి. 4. వృషభము, ఎద్దు. 5. సారథి. 6. బండిలాగు గుఱ్ఱము, రథాశ్వము.

వోదము సం. విణ. (అ. ఆ. అ.) చెమ్మగానున్నది, తడిగా నున్నది.

వోదాలము సం. వి. అ. పుం. మత్స్యవిశేషము, ఒకజాతి చేఁప.

వోరకుఁడు సం. వి. అ. పుం. వ్రాయసకాఁడు, లేఖకుఁడు.

వోరటము సం. వి. అ. పుం. కుందము, మొల్ల. (వృ. వి.)

వోలకుఁడు సం. వి. అ. పుం. వ్రాయసకాఁడు, లేఖకుఁడు.

వోలము సం. వి. అ. పుం. గోపరసము, బాలెంత బోళము.

వోల్లాహము సం. వి. అ. పుం. తెల్లని జూలు, తెల్లని తోఁక వెండ్రుకలు గల గుఱ్ఱము.

వ్యా

వ్యంగము సం. వి. అ. పుం. 1. కప్ప. 2. చెక్కిలిపై బయలుదేఱెడి మచ్చలు, మాఁగు. 3. ముఖరోగ విశేషము.

విణ. కొవటి.

వ్యంగ్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. వ్యంజనా వృత్తిచేఁ దెలుపఁ బడినది, ధ్వనిచే సూచింపఁ బడినది. (యర్థము.) 2. సూచింపఁబడినది, తోఁపింపఁ బడినది. (అర్థము.)

వి. అ. న. సూచితార్థము, వ్యంగ్యార్థము. (వాచ్యలక్ష్యవ్యంగ్యములలో మూఁడవది.)

వ్యంగుఁడు సం. విణ. (అ. ఆ. ఈ. అ.) 1. దేహము లేనివాఁడు, అశరీరి. 2. అవయవము లేనివాఁడు, వికలాంగుఁడు.

వి. అ. పుం. కుంటివాఁడు.

వ్యంగులము సం. వి. అ. న. అంగులములో నఱువది యవ వంతు, అతిసూక్ష్మ పరిమాణము.

వ్యంగ్యోక్తి సం. వి. ఇ. స్త్రీ. గూఢముగాఁ జెప్పుట, సూచన.

వ్యంజకము సం. విణ. (అ. జ్. కా. అ.) 1. స్పష్ట పఱుచునది, స్పష్టముగాఁ దెలుపునది. అర్థమును తోఁపించునది, ధ్వనింపఁ జేయునది. (వాచక లాక్షణికములు కానిది—పదము.)

వి. అ పుం. అభినయము. మానసిక భావమును హస్తాది చాలనముచేఁ దెలుపుట.

వ్యంజన సం. వి. అ. స్త్రీ. 1. శబ్దశక్తి విశేషము, అర్థాంతరమును స్ఫురింప జేయు శబ్ద శక్తి. 2. వేళాకోళము, ఎగతాళి. 3. సూచన.

వ్యంజనము సం. వి. అ. న. 1. విశదపఱుచుట, స్పష్టము చేయుట. 2. గుఱుతు, చిహ్నము. 3. జ్ఞప్తికితెచ్చుట. 4. మాఱువేషము. 5. హల్వర్ణము, హల్లు. 6. స్త్రీ పురుషుల గుఱి. (లింగము, యోని.) 7. లాంఛనము, చిహ్నము. 8. రజస్వలా చిహ్నము. 9. శ్మశ్రువు, గడ్డము. 10. అవయవము, అంగము. 11. కూర, పులుసు మొ॥గు భోజనోప కరములు. (అ) సంబారము, పోపువస్తువులు, 12. అభిధాలక్షణా వ్యంజనములను శబ్ద శక్తులలో మూడవది. 13. దినము. 14. మఱుగుచోటు, రహస్య స్థలము.

వ్యంజనావృత్తి సం. వి. ఇ. స్త్రీ. శబ్దశక్తి విశేషము, వ్యంజన, ధ్వని,

వ్యంజితము సం. విణ. (అ. ఆ. అ.) 1. విశద పరుపఁ బడినది. 2. ప్రత్యేకపఱుపఁ బడినది. 3. స్ఫురింపఁ జేయబడినది, సూచింపఁ బడినది.

వ్యంసకము సం. వి. అ. పుం. (ఇది సమాసోత్తర పదముగానేఁ బ్రయోగింపఁ బడును.) ధూర్తము, టక్కరి, మోసము చేయునది. (జంతువు) మయూర వ్యంసకము.

వ్యంసకుఁడు సం. వి. అ. పుం. ధూర్తుఁడు, మోసగాఁడు, వంచకుఁడు.

వ్యంసనము సం. వి. అ. న. 1. మోసపుచ్చుట, వంచించుట, 2. వంచిపెట్టుట.

వ్యక్తగణితము సం. వి. అ. న. అంకగణితము.

వ్యక్తదృష్టార్థుఁడు సం. వి. అ. పుం. సాక్షి, కన్నులారఁ జూచినతఁడు.

వ్యక్తము సం. విణ. (అ. ఆ. అ.) 1. విశదమైనది, స్పష్టమైనది. 2. స్పష్టపఱుపఁబడినది, వెల్లడింపఁ బడినది. 3. వృద్ధినొందినది, ప్రకాశితము. 4. ప్రత్యేక పఱుపఁ బడినది, భేదపఱుపఁబడినది. 5. ప్రత్యేక వ్యక్తికి సంబంధించినది.

వి. అ. న. 1. వ్యక్తపఱుపఁ బడిన పదార్థము. 2. సృజింపఁబడిన వస్తువు.

వ్యక్తి సం. వి. ఇ. స్త్రీ. 1, స్పష్టమగుట, ప్రకాశము, గోచరమగుట. 2. దృశ్యరూపము, స్ఫుటత్వము. 3. సూక్ష్మ భేదము తెలిసి కొనుట, భేదజ్ఞానము. 4. స్వాభావిక స్థితి, సత్యస్వరూపము. 5. ప్రత్యేకత. (వ్య. జాతి.) 6. (వ్యాక.) లింగము. 7. పద రూప వికారము, లింగ విభక్త్యాదుల వలన పదమునకుఁ గలుగు మారుపు. (విల్యమ్సు.)

వ్యక్తుఁడు సం. వి. అ. పుం. విష్ణువు.

విణ. విద్యావంతుఁడు, చదువుకొనిన వాఁడు.

వ్యగ్రుఁడు నం. విశే. (అ. ఆ. అ.) 1. వేగిరపడు వాఁడు, తొందరపడువాఁడు. 2. కలఁత నొందిన వాఁడు, వ్యాకులత నొందినవాఁడు. 3. (ఒకదాని యందు) మనస్సు తగిలినవాఁడు, మిక్కిలి యాసక్తి గలవాఁడు.

వి. అ. పుం. విష్ణుదేవుఁడు.

వ్యజనము నం. వి. అ. న. తాళవృంతము, విసనకఱ్ఱ.

వ్యడంబక(న)ము నం. వి. అ. పుం. ఆముదపుఁ జెట్టు. (వృ. వి.)

వ్యతికరము నం. విశే. (అ. ఆ. అ.) 1. పరస్పర మైనది, అన్యోన్యమైనది. 2. వ్యాపించునది. 3. అంటియున్నది, చేరియున్నది.

వి. అ. పుం 1, సాంకర్యము, కలయిక. 2. సంధి, కలియుట. 3. ఒకదానిపైఁగొట్టుట. 4. నిరోధము, అడ్డంకి. 5. సందర్భపడిన విషయము, తటస్థించిన కార్యము. 6. తఱి, అదను. 7. కష్టదశ, దుర్దశ. 8. పరస్పర సంబంధము. 9. వస్తువుల వినిమయము–ఒక వస్తువు నిచ్చి వేఱొకదానిం బుచ్చుకొనుట. 10. ఒకటి విడిచి యొకటిగా నుండుట.

వ్యతికీర్ణము నం. విశే. (అ. ఆ. అ.) 1. మిశ్రము చేయఁబడినది, కలుపఁబడినది. 2. కూడినది, ఏకీభవించినది.

వ్యతిక్రమము నం. వి. అ. పుం. 1. మంచి మార్గము నుండి తొలఁగుట. 2. అతిక్రమించుట, ఉల్లంఘనము, ఆచరింపక పోవుట. 3. అశ్రద్ధచేయుట, అలక్ష్యభావము, ఉపేక్ష. 4. వ్యతిరేకము, ప్రాతికూల్యము. 5. పాపము, వ్యసనము, దోషము. 6. దురదృష్టము.

వ్యతిక్రాంతము నం. విశే. (అ. ఆ. అ.) 1. అతిక్రమింపఁబడినది, ఉల్లంఘింపఁబడినది. 2. ఉపేక్షితము, అశ్రద్ధ చేయఁబడినది. 3. ప్రతికూలము, విరుద్ధము. 4. కడచినది, గతించినది. (కాలము.)

వ్యతిరిక్తము నం. విశే. (అ. ఆ. అ.) 1. భిన్నమైనది, వేఱయినది. 2. మించినది, అతిశయించినది. 3. ఉపసంహరింపఁ బడినది, మరలించుకొనఁబడినది. 4. వినాయింపఁ బడినది, తపింపఁబడినది.

వ్యతిరేకము నం. వి. అ. పుం. 1. భేదము. 2. ఎడఁబాటు, విడిపోవుట. 3. బహిష్కరించుట, వినాయించుట. 4. మించుట, అతిశయించుట. 5. వ్యత్యాసము, సామ్యములేమి. 6. (తర్క) యుక్తి సరిపడకుండుట. (అన్వయ వ్యతిరేకములలో రెండవది.)

చూ : వ్యతిరేక వ్యాప్తి.

7. (అలం) అర్థాలంకారములలో నొకటి. (ఉపమానము కంటె ఉపమేయ మెక్కువదిగా వర్ణించుట.)

వ్యతిరేకవ్యాప్తి నం. వి. ఇ. స్త్రీ. (తర్క) యుక్తి నిలువఁబడుతుండుట. ఇది యన్వయమునకు వ్యతిరిక్తము. సాధ్యము లేనిచోట హేతువును లేకపోవుట. (యత్ర సాధ్యాభావస్తత్ర హేత్వభావ ఇతి వ్యతి రేకవ్యాప్తి)

వ్యతిరేకి నం. విశే. (న్. జీ. న్.) 1. భిన్నము. వేఱైనది. 2. మించినది, అతిశయించినది. 3. చేరకుండునది, అభావమును దెల్పునది.

చూ : వ్యతిరేక వ్యాప్తి.

వ్యతిషంగము నం. వి. అ. పుం. 1. పరస్పర సంబంధము. 2. అన్యోన్యమేలనము, ఒండొంటితోఁ గలియుట. 3, కలయిక, కూడిక. 4. రెంటిని కలిపి కట్టుట.

వ్యతిషక్తము నం. విశే. (అ. ఆ. అ.) 1. పరస్పర మిలితము, ఒకదానితో నొకటి కలిసి యున్నది. 2. సంకీర్ణము, మిశ్రమైనది.

వ్యతి(తీ)హారము నం. వి. అ. పుం. 1. ద్రవ్య వినిమయము, వస్తువులు మార్చుకొనుట. 2. పరస్పరత, ఒండొరు లొక విధ మగు పనిని చేయుట. దెబ్బకు మాఱు దెబ్బ కొట్టుట. తిట్టునకు మాఱు తిట్టు తిట్టుట.

వ్యతీతము నం. విశే. (అ. ఆ. అ.) 1. గతించినది, కడచినది. 2. చచ్చినది, మృతిచెందినది. 3. విడువఁబడినది, త్యజింపఁబడినది. 4. నిర్లక్ష్యము చేయఁబడినది, ఉపేక్షింపఁబడినది.

వ్యతీపాత(ము) సం. వి. అ. పుం. 1. మహోత్పాతము, సర్వనాశనము, మహాప్రళయము. 2. సూచింపఁబడు మహోపద్రవము. 3. అగౌరవము, నిర్లక్ష్యభావము. 4. విష్కంభాది యోగములలోఁ బదునేడవది. 5. పూర్ణిమా సోమవారముల కలయిక, సోమవారమునఁ బున్నమ యగుట. (అమావాస్యా రవివారముల కూడిక యని వాచ.)

తే. పరఁగ సంక్రమణ వ్యతీపాతలందు, సకల భక్తిని వినునట్టి సజ్జనులకు... భాగ. 4. 333.

6. కార్యాచరణమున కశుభముగా నెంచఁబడిన సూర్య చంద్రుల కలయిక.

వ్యత్యయము సం. వి. అ. పుం. 1. దాఁటుట, ఉల్లంఘించుట. 2. వ్యతిరేకము, ప్రతికూలత. 3. వ్యస్తముగా నుండుట, తడఁబాటు. 4. మార్చుకొనుట, ఒకదాని నిచ్చి వేఱొకటి పుచ్చుకొనుట. 5. విఘాతము, అవరోధము, అడ్డంకి.

వ్యత్యస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. ప్రతికూలము. విరుద్ధము. 2. వ్యతిరేకమైనది, ఎదిరియైనది. 3. పరస్పర సంబంధము లేనిది, అసంగతము. 4. అడ్డముగాఁ దిరిగినది, అడ్డముగా నున్నది.

వ్యత్యాసము సం. వి. అ. పుం. 1. విపర్యయము. 2. వ్యతిరేకము.

వ్యథ సం. వి. ఆ. స్త్రీ. 1. బాధ, దుఃఖము, కష్టము. 2. భయము, వెఱపు, 3. కలత, క్షోభము. 4. రోగము, జబ్బు.

వ్యథనము సం. వి. అ. న. బాధించుట, బాధపెట్టుట, నొప్పించుట.

వ్యథము సం. వి. అ. పుం. 1. గ్రుచ్చుట, కుట్టుట. 2. గాయపఱచుట. 3. రంధ్రము చేయుట, బెజ్జము చేయుట, తొలివేయుట. 4. గాయము, క్షతి.

వ్యథితము సం. విశే. (అ. ఆ. అ.) 1. బాధింపఁబడినది, నొప్పింపఁ బడినది. 2. భయపడినది, బెదరినది. 3. క్షుబ్ధము, కలఁత నొందినది.

వ్యధికరణము సం. విశే. (అ. ఆ. అ.) 1. భిన్నమయిన (వేఱయిన) యాశ్రయము కలది. 2. పూర్వోత్తర పదములు భిన్న విభక్తులతో నుండు సమాసము, (క) తత్పురుషము--రాజపుత్రుఁడు, చోరభయము మొ॥ (చ) బహుర్వీహిః - చంద్రమౌళి, చక్రపాణి, శరజన్మ మొ॥

(వ్యతి. సమానాధి కరణము.)

వ్యధ్వము సం. వి. అ. పుం. చెడుదారి, తప్పుత్రోవ.

వ్యపగతము సం. విశే. (అ. ఆ. అ.) 1. పోయినది. 2. తొలఁగిపోయినది, నివృత్తమైనది. 3. శూన్యమైనది, రహితమైనది.

వ్యపత్రపుఁడు సం. విశే. (అ ఆ. అ.) సిగ్గులేనివాఁడు, నిర్లజ్జుఁడు.

వ్యపదిష్టము సం. విశే. (అ. ఆ. అ.) 1. పేర్కొనఁబడినది, పేరుతోఁ బిలువఁబడినది. 2. చూపఁబడినది, తెలుపఁబడినది 3. మిషపెట్టఁబడినది.

వ్యపదేశము సం. వి. అ. పుం. 1. తెలియఁ బఱచుట, ఎఱిఁగించుట. 2. పేర్కొనుట. 3. పేరు, సంజ్ఞ. 4. కుటుంబము, వంగడము; తెగ, జాతి 5. ప్రఖ్యాతి, ప్రసిద్ధి. 6. తంత్రము, కపటోపాయము 7. మోసము, వంచన. 8. భావము దాఁచుట.

వ్యపదేష్ట సం. వి. ఋ. పుం. వంచకుఁడు, మోసగాఁడు.

వ్యపరోపణము సం. వి. అ. న. 1. నిర్మూలించుట, పెల్లగించుట. 2. నివారించుట, తొలఁగించుట. 3. త్రుంచుట, ఖండించుట.

వ్యపాకృతి సం. వి. ఇ. స్త్రీ. 1. నిరాకరణము, త్రోసివేయుట. 2. స్వీకరింపకుండుట, గ్రహింపకుండుట. 3. కప్పిపుచ్చుట.

వ్యపాయము సం. వి. అ. పుం. సమాప్తి, ముగింపు

వ్యపాశ్రయము సం. వి. అ పుం. 1. ఆశ్రయము, ఆధారము. 2. నిరీక్షణము, ఎదురు చూచుట 3. ఆశ్రయము (శరణము)గాఁ గొనుట, నమ్మియుండుట. 4. మతాంతరము నవలంబించుట. (విల్యమ్సు.)

వ్యపేతము సం. విశే. (అ. ఆ. అ.) 1. విడిపోయినది, వియుక్తము. 2. పోయినది, విడిచిపోయినది, లేనిది, శూన్యమైనది. ఈ యర్థమున తఱుచు సమాస పూర్వ పదముగా నుండును.

ఉదా : వ్యపేత హర్షుఁడు మొ॥

3. విరుద్ధము, ప్రతికూలము, భిన్నము, వేఱు.

వ్యపేక్ష సం. వి అ స్త్రీ 1 ఎక్కువ యాస, నిరీక్షణము, ఎదురు చూచుట. 2. ఆలోచన, తలంపు. 3. పరస్పర సంబంధము. 4. అన్యోన్యాశ్రయము, ఒక దాని నాశ్రయించి యొకటి యుండుట. 5. ఉపయోగము. 6. (వ్యాక.) స్వార్థపర్యవసితము లగు పదములకు ఆకాంక్షాదులచే నగు పరస్పరాన్వయము. 7. రెండు సూత్రముల పరస్పరోపయోగము. (ఆ. ని.)

వ్యపేక్షణము సం. వి. అ. న. ఎదురుచూచుట, నిరీక్షించుట.

వ్యపేక్షుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. ఎదురుచూచేవాఁడు, నిరీక్షించువాఁడు. 2. అవ్యాసక్తి గలవాఁడు, శ్రద్ధాళుఁడు 3. ఆలోచించువాఁడు, తలఁచువాఁడు.

వ్యపోఢము సం. విశ. (అ. ఆ. అ.) 1. తొలఁగింపఁబడినది, త్రోసివేయఁ బడినది. 2. వ్యతిరేకమైనది. 3. కనఁబఱుపఁ బడినది, నష్టపఱుపఁ బడినది.

వ్యపోహము సం. వి. అ. పుం. త్రోసివేయుట, తొలఁగించుట.

వ్యభిచరించు సం. అ. క్రి. తప్పి చరించు.

సీ. పతిభక్తి యుడిగి సంతతమును దమ యిచ్చ వచ్చిన తెరవుల వ్యభిచరించి...వి. పు. 8.302.

2. అంకుపోవు. (శ. ర.)

వ్యభిచారము సం. వి. అ. పుం 1. మంచి మార్గము నుండి తొలఁగుట. 2. ఉల్లంఘించుట, అతిక్రమించుట. 3. అపరాధము, దోషము, తప్పు. 4. విడిపోవుట. 5. అంకుతనము, పరస్త్రీ సంగమము. (స్త్రీలకుఁ బరపురుష సంగమము.) 6. (వ్యాక.) ఒకసూత్రమొకచోట వర్తింపకుండుట, 7. (తర్క.) సాధ్యము లేని తావున హేతు వుండుట. (హేతోః స్సాధ్యాభావవద్వృత్తిత్వం వ్యభిచారః.)

వ్యభిచారి సం. విశ (న్. జీ. న్.) 1. మంచి త్రోవ నుండి తొలఁగినది. 2. క్రమము తప్పినది. 3. అసత్యమైనది, నిజముకానిది. 4. వ్యభిచరించువాఁడు, పరస్త్రీని బొందువాఁడు. 5. కాముకుఁడు, విషయాసక్తుఁడు, 6. అంకుటాలు. 7 ప్రసిద్ధార్థమును విడిచినది-గౌణార్థముఁ గలది. (పదము.)

వి. న్. పుం. వ్యభిచారి భావము.

వ్యభిచారిభావము సం. వి. అ. పుం. రసోత్పాదనమునకు సహకారి యగు భావము.

(ఇవి రసోత్పాదనమునకు ముఖ్య సాధనములు కాకపోయినను రస పోషకములు. ఇవి ముప్పది మూఁడు, ముప్పది నాలుగని కొందఱు.)

వ్యయ సం. వి. అ. నం. ఒక సంవత్సరము.

వ్యయము సం. విశ. (అ. ఆ. అ.) నశ్వరము, నశించు స్వభావము గలది.

వి. అ. పుం. 1. నాశము, నష్టి. 2. వెచ్చించుట, పరిత్యాగము. 3. విఘాతము, అడ్డంకి, విఘ్నము. 4. క్షయము, తఱుగు, భ్రంశము. 5. వెచ్చముఁ గర్చు

వ్యయనము సం. వి. అ. న. 1. వ్యయపఱచుట, వెచ్చించుట. 2. వ్యర్థపుచ్చుట, పాడుచేయుట.

వ్యయపరాఙ్ముఖుఁడు సం. విశ. (అ. ఆ. ఈ అ.) లోభి, పిసినారి, కర్చుపెట్టనివాఁడు.

వ్యయవాదికాఁడు మి. వి. (వ్యయము + వాది + కాఁడు.) వెచ్చము సేయువాఁడు, వ్యయశీలుఁడు.

సీ. ఎల్లభక్తులను గొల్లగా వేఁడిన వరములీఁగల వ్యయవాదికాఁడు, సచరాచర ప్రపంచమ్మును బాలించు రాచటీకము కాణాచికాఁడు, మిక్కిలి కనుమంట మింటఁబాఱు పుకాలు భస్మంబు చేసిన పంతగాఁడు ... వరాహ. 11. 14.

వ్యయశీలుఁడు సం. విశ. (అ. ఆ. అ.) కర్చుపెట్టు స్వభావము గలవాఁడు, అతి వ్యయము చేయువాఁడు.

వ్యయించు సం. న. క్రి. వ్యయముచేయు, వెచ్చము చేయు, వెచ్చించు. (శ. ర.)

చ. ... పరార్థమై తనూ, ధనము వ్యయింపఁ గల్గుట కదా జననైక ఫలంబెఱింగితి. హ. 2. 78.

వ్యయితము నం. విశే. (అ. ఆ. అ.) వెచ్చింపఁబడినది, ఖర్చుపెట్టఁబడినది. 2. వ్యర్థముచేయఁబడినది.

వ్యర్థము నం. విశే. (అ. ఆ. అ.) నిష్ప్రయోజనము, పనికి మాలినది. 2. నిష్ఫలము, లాభములేనిది. 3. అర్థము లేనిది.

వ్యళీకము నం వి. అ. న. 1. అప్రియము. 2. అకార్యము. 3. అచ్చెరువుపాటు 4. అసత్యము. 5. బాధ. 6. సిగ్గు. 7 మోసపుచ్చుట. 8 మన్మథావేశముచేఁ జేయఁబడిన కామినీ జనాపరాధము.

వ్యవకలనము నం. వి. అ. న. 1. విడదీయుట. విభజించుట. 2. (గణిత) తీసివేత.
(వ్యతి. సంకలనము)

వ్యవకలితము నం. విశే. (అ. ఆ. అ.) విడదీయఁబడినది, విభజింపఁ బడినది. (గణిత) తీసివేయఁ బడినది.

వ్యవక్రోశము నం. వి. అ. న. 1. ఒకనినొకఁడు తిట్టుకొనుట. 2. నింద, దూఱు.

వ్యవచ్ఛేదము నం. వి. అ. పుం. 1. ఛేదించుట, నఱుకుట. 2. వేఱుపఱుచుట, విభాగించుట. 3. వేర్వేరు భాగములుగాఁ గోసివేయుట. 4. ప్రత్యేకపఱుచుట, విశేషపఱుచుట. 5. భేదపఱుచుట. 6. భేదము, వ్యత్యాసము. 7. నిర్ణయము. 8. (బాణాదులను) ప్రయోగించుట. 9 గ్రంథముయొక్క భాగము, పరిచ్ఛేదము.

వ్యవధ నం. వి. అ. స్త్రీ. 1. ఒక వస్తువును మఱుగుపఱుచు వస్తువు, (కప్పు, తెర, గోడ. మొ.) 2. మఱుగు, చాటు.

వ్యవధానము నం. వి. అ. న. 1. నడుమ వచ్చుట, అడ్డుగా నుండుట 2. అడ్డు, నిరోధము. 3. కనఁబడమి, మఱుగగుట. 4. తెరగోడ మొ. అడ్డు. 5, ఆచ్ఛాదనము, కప్పు. 6. అవకాశము, తెఱపి. 7. (వ్యాక.) (అక్షరము) నడుమ నుండుట.

వ్యవధాయకము నం. విశే. (అ. యికా. అ.) 1. నడుమ వచ్చునది, అవరోధకము, విఘ్నము చేయునది. 2. అడ్డుగానుండునది, మఱుఁగు పఱుచునది. 3. నడుమనున్నది, మధ్యనున్నది.

వ్యవధి నం. వి. ఇ. పుం. వ్యవధానము.

వ్యవసాయము నం. వి. అ. పుం. 1. యత్నము, పూనిక, ఉద్యమము. 2. దృఢ నిశ్చయము. 3. పని, కృత్యము. 4. చేఁత, ఆచరణము. 5. వ్యాపారము, ఉద్యోగము, వర్తకము. 6. వృత్తి, జీవనాధారము, బ్రదుకుఁదెరవు. 7. ప్రవర్తనము. నడవడి. 8. యుక్తి, ఉపాయము, పన్నుగడ 9. డంబము, బడాయికొట్టుట. 10. కృషి, సేద్యము. (ఈయర్థము తెలుఁగు గ్రంథములందె కానవచ్చుచున్నది.)

వ్యవసాయి నం. విశే. (న్. నీ. న్.) 1. పూనిక గలవాఁడు, పాటుపడువాఁడు. 2. అభినివేశము గలవాఁడు, దృఢనిశ్చయుఁడు. 3. చేయువాఁడు, ఆచరించువాఁడు. 4. వృత్తిలోఁ బ్రవేశించిన వాఁడు.

వి. న్. పుం. 1. వర్తకుఁడు, బేహారి, వణిజుఁడు.

వ్యవసితము నం. విశే. (అ. ఆ. అ.) 1. యత్నింపఁబడినది 2. అవలంబింపఁ బడినది, పూనుకొనినది. 3. నిశ్చయింపఁబడినది, స్థిరపఱుపఁ బడినది. 4. పన్నఁబడినది, ఆలోచింపఁ బడినది. 5. పూనికగలది, దృఢనిశ్చయము గలది. 6. బలముగలది, శక్తిగలది. 7. వంచింపఁ బడినది, మోసపుచ్చఁ బడినది.

వి. అ. న. నిశ్చయము.

వ్యవస్థ నం. వి. ఆ. స్త్రీ. 1. ఏర్పాటు, కట్టుబాటు. (వర్ణాశ్రమ వ్యవస్థ.) 2. నిర్ణయము; 3. స్థైర్యము, నిలుకడ. 4. సాపేక్షమైన స్థితి, ఒక దానితో సంబంధించి యుండుట 5. శాసనము, చట్టము, శాస్త్ర మర్యాద, సందిగ్ధాంశములయందు పరస్పర విరుద్ధ శాస్త్రవాక్యములు గల చోట్ల వానిని సరిపుచ్చి వ్రాయఁబడిన నిర్ణయము. 6. అంగీకారము, ఒడంబడిక. 7. స్థితి, వస్తువుల స్థితి. 8. విభజనము.

వ్యవస్థానము నం. వి. అ. న. వ్యవస్థ.

వ్యవస్థాపకుఁడు నం విశే. (అ. ఇకా. అ.) 1. ఏర్పాటు చేయువాఁడు, క్రయమును బెట్టువాఁడు, సరిపుచ్చువాఁడు. 2. న్యాయ్యమైన అభిప్రాయ మిచ్చువాఁడు 3. పని నడిపించు వాఁడు, కార్యనిర్వాహకుఁడు.

వ్యవస్థాపనము సం. వి. అ. న. 1. ఏర్పాటుచేయుట, కట్టుబాటు గావించుట. 2. నిశ్చయించుట. 3. నిలుపుట, ఉంచుట.

వ్యవస్థాపితము సం. విశే. (అ. ఆ. అ.) 1. ఏర్పాటు చేయఁబడినది, ఏర్పఱుపఁ బడినది. 2. స్థిరపఱుపఁ బడినది. 3. నిలుపఁ బడినది, ఉంచఁబడినది.

వ్యవస్థితము సం. విశే. (అ. అ. అ.) 1. క్రమ పద్ధతిలో నుంచఁ బడినది, ఏర్పఱుపఁ బడినది. 2. స్థిరపఱుపఁ బడినది. 3. నిశ్చయింపఁ బడినది, చేష్టముచే నిర్ణయింపఁ బడినది. 4. ప్రక్కగా నున్నది. వేఱు చేయఁబడినది. 5. ఎత్తివ్రాయఁ బడినది. 6. (ఒక దానిని) ఆనుకొని యున్నది, (ఒక దానిపైని) ఆధారపడి యున్నది.

వ్యవస్థిత విభాష సం. వి. అ. స్త్రీ. (వ్యాక.) కొన్ని చోట్లనే ప్రవర్తించునట్లు నిర్ణయింపఁబడిన వికల్పము.

వ్యవస్థితి సం. వి. ఇ. స్త్రీ. వ్యవస్థానము.

వ్యవహర్త సం. వి. ఋ. పుం. 1. కార్యనిర్వాహకుఁడు, పని నెఱవేర్చువాఁడు, 2. వ్యాజ్యెము వేయువాఁడు, వాది. 3. న్యాయాధికారి, తీర్పు చెప్పువాఁడు. 4. భాగస్వామి.

వ్యవహారకుఁడు సం. వి. అ. పుం. వ్యాపారము చేయువాఁడు, వణిజుఁడు, వర్తకుఁడు.

వ్యవహారజ్ఞుఁడు సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యవహారము తెలిసినవాఁడు. 2. వ్యవహారార్హమైన వయసు గలవాఁడు. 3. న్యాయ సంబంధమైన వ్యాపార మెఱిగినవాఁడు.

వ్యవహార దర్శనము సం. వి. అ. న. వ్యాజ్యెము విచారించుట, న్యాయ సంబంధమైన వ్యవహారమును బరిశీలించుట.

వ్యవహారపదము సం. వి. అ. న. వ్యవహార విషయము.

వ్యవహార పాదము సం. వి. అ. పుం. 1. పూర్వపక్షము = (వ్యాజ్యెము) అభియోగము తెచ్చుట; ఉత్తరపక్షము = ప్రతివాదము, (ప్రతివాది చెప్పు సమాధానము.) క్రియాపాదము = వాఙ్మూలముగా గాని, వ్రాతమూలముగా గాని సాక్ష్యము పుచ్చుకొనుట; నిర్ణయపాదము = నిర్ణయించుట—(తీర్పు) అను న్యాయసంబంధమైన వ్యవహార స్థితులలో నొకటి. 2 నిర్ణయపాదము, తీర్పు చెప్పుట.

వ్యవహార మాతృక సం. వి. అ. స్త్రీ. 1. వ్యవహారము నిర్ణయించుటకు న్యాయాధికారులు చేయు క్రియాకలాపము. 2. న్యాయ పరిపాలనమునకు సంబంధించిన పని. (ముప్పది మంది సభ్యులు గల) న్యాయసభకు సంబంధించిన విషయము

వ్యవహార మార్గము సం. వి. అ. పుం. వ్యవహార విషయము.

వ్యవహారము సం. వి. అ. పుం. 1. నడవడి, ప్రవర్తనము. 2. పని, కార్యము. 3. వృత్తి, జీవిక. 4. వ్యాపారము 5. వాణిజ్యము, వర్తకము, బేహారము. 6. వడ్డి వ్యాపారము, ఎక్కువ వడ్డికి సొమ్మిచ్చుట. 7. ఆచారము, వాడుక. 8. సంబంధము. 9. వ్యాజ్యెము విచారించుట. 10. తగవు, అభియోగము, వ్యాజ్యెము వేయుట, దావా చేయుట, 11. వ్యాజ్యెము తెచ్చుట కధికారము. 12. సహాసనము, సహభోజనము మొ॥ (వాచ.)

వ్యవహార విధి సం. వి. ఇ. పుం. న్యాయశాసనము, ధర్మశాస్త్రము.

వ్యవహార విషయము సం. వి. అ. పుం. తగవునకుఁ దగిన విషయము, వ్యాజ్యెము తీసికొని రాఁదగిన యంశము.

వ్యవహార స్థానము సం. వి. అ. పుం. వ్యవహార విషయము.

వ్యవహారాంగము సం. వి. అ. న. న్యాయస్మృతి యొక్కయు, శిక్షాస్మృతి యొక్కయు శరీరము.

వ్యవహారాభిశస్తుఁడు సం. విశే. (అ. ఆ. అ.) నేరము మోపఁబడిన వాఁడు, దోషిగా నెంచఁ బడిన వాఁడు.

వ్యవహారి సం. విణ. (న్. ఈ. న్.) స్త్రీ. రూ. వ్యవహారిణి. 1. వ్యవహారము జరుపువాఁడు. 2. వ్యాపారము చేయువాఁడు. 3. పని చేయువాఁడు. 4. వాడుకగా నున్నది, ఆచార ప్రాప్తమైనది.

వి. న్. పుం. వణిజుఁడు, బేహారి.

వ్యవహారిక సం. వి. ఆ. స్త్రీ. 1. వాడుక, ఆచారము. 2. చీఁపురుకట్ట. 3. ఇంగుదీ వృక్షము (వృ. వి.)

వ్యవహారికము సం. విణ. (అ. ఆ. అ.) 1. వ్యాపార సంబంధమైనది. 2. పనిలోఁ బెట్టఁబడినది, ఆవరణములో నుంచఁబడినది. 3. న్యాయసంబంధమైనది. 4. వ్యాజ్యెముతో సంబంధించినది. 5. వాడుకలో నున్నది, ఆచారమై యున్నది.

వ్యవహార్యము సం. విణ. (అ. ఆ. అ.) 1. ఆచారమై యున్నది. 2. అభియోగము తీసికొని రాఁదగినది.

వ్యవహితము సం. విణ. (అ. ఆ. అ.) 1. వేఱుగా నుంచఁబడినది. 2. తెఱ మొదలగు వానిచే మఱుఁగు పఱుపఁబడినది. 3. ఆటంక పఱుపఁబడినది, విఘ్నము చేయఁబడినది. 4. దాఁచఁబడినది. 5. దూరముగా నున్నది. 6. దూరస్థము. చేయఁబడినది, ఆచరింపఁబడినది. 7. త్యజింపఁ బడినది, విడువఁ బడినది. 8. మించినది, అతిశయించినది. 9. విరుద్ధము, ప్రతికూలమైనది.

వ్యవహృతి సం. వి. ఇ. స్త్రీ. 1. అలవాటు, అభ్యాసము, వాడుక. 2. ఆచరణ, చేఁత.

వ్యవాయము సం. వి. అ. పుం. 1. విడిపోవుట, భాగములుగా వేర్పడుట. 2. కరఁగుట. 3. ఆచ్ఛాదనము, కప్పు, మఱుగు. 4. మధ్యవర్తనము, వ్యవధానము, ఎడము. 5. విఘ్నము, అడ్డు 6. మైథునము, రతి. 7. పవిత్రత, పరిశుద్ధి.

న. తేజస్సు, ప్రకాశము.

వ్యవాయి సం. విణ. (న్. ఈ. న్.) 1. భాగములుగా విడినది, విడిపోయినది. 2. విషయములం దత్యాసక్తి కలది, మైథునేచ్ఛ గలది.

వి. న్. పుం. 1. ఇంద్రియసుఖము కోరువాఁడు, విషయాసక్తుఁడు. 2. వీర్యవృద్ధికరమైన మందు.

వ్యలీకము సం. విణ. (అ. ఆ. అ.) 1. అసత్యమైనది, నిజము కానిది. 2. అనిష్టము, అప్రియమైనది, కష్టము తోఁపించునది. 3 చేయఁదగనిది, అకార్యము 4 అసత్యము కానిది, సత్యమైనది.

వి. అ. న. 1. అనిష్ట పదార్థము. 2. బాధ, దుఃఖము, వ్యథ. 3. అపరాధము, తప్పు, అనుచిత కార్యము. 4. మోసము, వంచన. 5. అసత్యము. 6. వ్యతిరేకము, ప్రాతికూల్యము. 7. గతి విపర్యయము. (వాచ.)

వ్యష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రత్యేకముగ నుండుట, ఒంటరితనము, భిన్న వ్యక్తిత్వము (వ్యతి:సమష్టి.) 2. (వేదాంత.) భిన్నాభిన్న దేహములతోఁ గూర్పఁబడిన మొత్తము.

వ్యసనము సం. వి. అ. న. 1. త్రోసివేయుట. 2. విభజించుట. 3. ఉల్లంఘనము, మాఱుట. 4. నాశము, భ్రంశము, పతనము. 5. కష్టము, దుఃఖము, ఉపద్రవము 6. ఆపద. 7. సూర్యచంద్రాదుల యస్తమయము, క్రుంకుట. 8. దురభ్యాసము, చెడ్డ యలవాటు. (జూదము, పానము మొ.) 9. అత్యాసక్తి. 10. మితిమీఱిన యభ్యాసము, అమితాభ్యాసము. 11. దోషము. 12. అసమర్థత, శక్తిలేమి. 13. నిష్ఫల యత్నము. 14. ప్రత్యేకత, ఒంటరితనము.

వ్యసన ప్రహారి సం. విణ. (న్. ఈ. న్.) 1. కష్టదశలో శత్రువును గొట్టెడు వాఁడు. 2. హాని కలిగించువాఁడు, శ్రమపెట్టువాఁడు.

వ్యసనాతిభారము సం. వి. అ. పుం. దుర్భరమైన యాపత్తు, దుఃఖాతిశయము.

వ్యసని సం. విణ. (న్. ఈ. న్.) 1. వ్యసనము గలవాఁడు, దురభ్యాసము గలవాఁడు. 2. దురదృష్టవంతుఁడు. (సమాసాంతమున.) మిక్కిలి యాసక్తి గలవాఁడు, తత్పరత గలవాఁడు.

వ్యసువు సం. విణ. (ఉ.) ప్రాణము పోయినవాఁడు.

వ్యస్తపదము సం. వి. అ. న. 1. అభియోగమున (వ్యాజ్యెమున) నిర్ణయింప వీలులేని వాదము. 2. విడిమాట, సమస్తము కాని పదము.

వ్యస్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. త్రోసివేయఁబడినది. 2. చెదిరినది, రేగినది. 3. చెదరగొట్టఁబడినది. 4. విడదీయఁబడినది, విభజింపఁబడినది. 5. మొత్తము వస్తువులలో నొక్కొక్కటి, భిన్నము. 6. విడిగా మున్నది, సమస్తము కానిది. (పదము.) 7. నానా ప్రకారమైనది, భిన్న భిన్న విధమైనది. 8. తీసివేయఁబడినది. 9. కలఁత నొందినది, తొట్రుపడినది. 10. క్రమము తప్పినది, వ్యతిక్రమము. 11. విపరీతము, తలక్రిందైనది. 12. రెండు సంఖ్యలకు గల సంబంధము, తలక్రిందైనది, లేక విలోమమైనది 13. వ్యాపించినది.

వ్యస్తారము సం. వి. అ. పుం. ఏనుఁగు కుంభస్థలము నుండి మదము కాఱుట, మదస్రావము.

వ్యా

వ్యాకరణము సం. వి. అ. న. 1. (వాక్యము మొదలగు వానిని) విడఁదీయుట. 2. శబ్దనిష్పత్తినిఁ దెలుపు శాస్త్రము, శబ్దశాస్త్రము, వేదాంగములలో నొకటి. 3. వివరణము, వ్యాఖ్యానము చేయుట. 4. (వేదాంత) నామరూపములచే జగద్వికాసనము.

వ్యాకారము సం. వి. అ. పుం. 1. రూపము మాఱుట. 2. అంగ వికారము.

వ్యాకీర్ణము సం. విశే. (అ. ఆ. అ.) చిమ్మఁబడినది, నలువైపుల విసరివేయఁ బడినది.
వి. అ. న. (వ్యాక.) విభక్తుల విపర్యయము.

వ్యాకూతి సం. వి. ఇ. స్త్రీ. వంచన, మోసము.

వ్యాకులితము సం. విశే (అ ఆ అ.) క్షుబ్ధము, కలత నొందినది.

వ్యాకులము సం. విశే. (అ. ఆ. అ.) 1. క్షోభపడినది, కలఁత నొందినది. 2. భయపడినది, బెదరినది. 3. పూర్ణముగా నిండినది, లోఁగినది, లోనైనది. 4. తత్పరము, మిక్కిలి యాసక్తిగలది. 5. కదులునది, చలించునది. 6. రోగాదులచేఁ గర్తవ్యము నెఱుఁగనిది.

వ్యాకృతము సం విశే. (అ. ఆ. అ.) 1. విడఁదీయఁబడినది. (వాక్యము. మొ.) 2 వివరింపఁబడినది, వ్యాఖ్యాతము. 3. కురూపము, అంగవికారము గలది.

వ్యాకృతి సం. వి ఇ. స్త్రీ. 1. (వాక్యములను) విడఁదీయుట. 2 వివరణము, వ్యాఖ్యానము. 3. రూపముమాపు. 4. వ్యాకరణ శాస్త్రము.

వ్యాకోశ(ష)ము సం. విశే. (అ. ఆ. అ. 1. వికసించినది, వి[illegible]. 2. వృద్ధిపొందినది, పెంపొందినది.

వ్యాక్షిప్తము సం. విశే. (అ. ఆ. అ) 1. చిమ్మఁబడినది, విసరివేయఁబడినది. 2. ముక్కలయినది, ఖండములైనది, విఱిగినది, చెదరినది. (మనసు.)

వ్యాక్షేపము సం. వి. అ. పుం. 1. విసరి వేయుట, ఇటునటు చిమ్ముట. 2. విఘాతము, అడ్డంకి. 3. విలంబము, ఆలస్యము. 4. (మనస్సు) చెదరుట, కలవరపాటు.

వ్యాక్షోభము సం. వి. అ. పుం. క్షోభము, కలత,

వ్యాఖ్య సం. వి. ఆ. స్త్రీ. 1. వివరణము, టిప్పణము. 2. కథనము, చెప్పుట.

వ్యాఖ్యాత సం. విశే. (ఋ. త్రి. ఋ.) వ్యాఖ్యానము చేయువాఁడు, వివరించువాఁడు, విప్పిచెప్పువాఁడు.

వ్యాఖ్యాతము సం. విశే. (అ. ఆ. అ.) వ్యాఖ్యానము చేయఁబడినది, వివరింపఁ బడినది, విప్పిచెప్పఁ బడినది. 2. చెప్పఁబడినది, కథితము.

వ్యాఖ్యానము సం. వి. అ. న. 1. కథనము, చెప్పుట. 2. ఉపన్యాసము. 3. వివరణము, సందర్భాదులతోఁ గూడ అర్థమును విశదపఱచుట. (ఇది యైదు లక్షణములు గలది :)

శ్లో॥ పదచ్ఛేదః పదార్థోక్తి ర్విగ్రహో వాక్యయోజనా, ఆక్షేపశ్చ సమాధానం వ్యాఖ్యానం పంచలక్షణమ్)

వ్యాఘట్టనము సం. వి. అ. న. 1. మథించుట, త్రచ్చుట 2. రాపిడి, ఘర్షణము.

వ్యాఘాతకము సం. విశే. (అ. ఆ. అ.) 1. తాఁకునది, 2. ఎదిరించునది, ప్రతిఘటించునది, అడ్డగించునది.

వ్యాఘాతము నం. వి. అ. పుం. 1. తాఁకుట, కొట్టుట. 2. దెబ్బ. 3. విఘ్నము, అంతరాయము. 4. ప్రతిబంధము, అడ్డు. 5. వ్యతిరేకము. 6. ఉల్లంఘనము, చెప్పినట్లు చేయమి. 7. (జ్యోతి) విష్కంభాది యోగములలో నొకటి. 8. అర్థాలంకార విశేషము.

గీ. ఒకఁడొకటి చేత నొకపని, యకలంకతఁజేయ దాని నాహేతువుచే, నొకఁడు మఱివే తె చేయఁగఁ, బ్రకట వ్యాఘాతము .... నరస. 5. 210

వ్యాఘ్రదలము నం. వి. అ. పుం. 1. ఆముదపుఁజెట్టు.

వ్యాఘ్రనఖము నం. వి. అ. పుం. న. పెద్దపులి గోరు, పులిగోరు. 2. నఖమను సుగంధ ద్రవ్య విశేషము. 3. నఖక్షతము, గోటిగీఱు.

వ్యాఘ్రనాయకము నం. వి. అ. పుం. సృగాలము, నక్క.

వ్యాఘ్రపా(త్తు)దము నం. వి. అ. పుం. ద్. పుం. పుల్ల వెలఁగ. (వృ. వి.)

వ్యాఘ్రపాదుఁడు నం. విశే. (అ. ఆ. అ.) ద్. పెద్ద పులి పాదము వంటి పాదములు గలవాఁడు.

వి. అ. పుం. ఒకానొక ముని, (వాచ.)

వ్యాఘ్రపుచ్ఛము నం. వి. అ. పుం. ఆముదపుఁ జెట్టు.

వ్యాఘ్రము నం. వి. అ. పుం. 1. పెద్దపులి. 2. (సమాసోత్తర పదమైనపుడు) స్వజాతి శ్రేష్ఠము.

ఉదా : పురుష వ్యాఘ్రము,

3. రక్తైరండము. ఎఱ్ఱాముదపుఁజెట్టు. 4. కానుగ, కరంజము. (వృ. వి.)

వ్యాఘ్రశునము నం. వి. న్. పుం. పెద్దపులిని బోలిన కుక్క.

వ్యాఘ్రాటము నం. వి. అ. పుం. భరద్వాజ పక్షి.

వ్యాఘ్రాస్యము నం. వి. అ. పుం. మార్జాలము, పిల్లి.

వ్యాఘ్రి నం. వి. ఈ. స్త్రీ. ఆఁడుపులి, వాఁకుడు. (వృ. వి.)

వ్యాజనింద నం. వి. ఆ. స్త్రీ. 1. అన్యాపదేశముగా నిందించుట. 2. అర్థాలంకార విశేషము. (ఒక నింద చే వేఱొక నింద వ్యక్తమగుట.

శ్లో. నిందాయా నిందయా వ్యక్తి ర్వ్యాజనిందేతి గీయతే.)

వ్యాజము నం. వి. అ. పుం. 1. కపటము, వంచన, మోసము. 2. తన పనికై యొకటి చెప్పి ఒకటి చేయుట, అపదేశము. 3. నటనము, లేనిది తెచ్చి పెట్టుకొనుట. 4. తంత్రము, పన్నుగడ. 5. దుర్మార్గత, చెడ్డతనము.

వ్యాజస్తుతి నం. వి. ఇ. స్త్రీ. 1. కపటస్తుతి, పైకి స్తుతించునట్లు నటించుట. 2. అర్థాలంకార విశేషము. "స్తుతిచే నిందయు, నిందచే స్తుతియు గలుగునట్లు చెప్పుట."

వ్యాజోక్తి నం.వి. ఇ. స్త్రీ. 1. కపటముగాఁ జెప్పుట. 2. సూచన. 3. ఒకానొక యర్థాలంకారము, వేఱు హేతువును జెప్పి నిజస్థితిని గపిపుచ్చుట.

వ్యాడ(ళ)ము నం. వి. అ. పుం. 1. క్రూరమృగము–పెద్దపులి మున్నగు మాంస భక్షక జంతువు. 2.పాము.

వ్యాడి నం. వి. ఇ. పుం. 1. వ్యాకరణ శాస్త్రమున సంగ్రహ మను గ్రంథమును రచించిన వైయాకరణ శ్రేష్ఠుఁడు. 2. ఒకానొక ముని.

వ్యాడు(ళు)ఁడు నం. విశే. (అ. ఆ. అ.) 1. దుర్మార్గుఁడు, 2. మోసగాఁడు, వంచకుఁడు.

వి. అ. పుం. ఇంద్రుఁడు.

వ్యాత్తము నం. విశే. (అ. ఆ. అ.) తెఱవఁబడినది, విస్తృతమైనది.

వి. అ. న. తెఱచిన నోరు.

వ్యాత్యుక్షీ నం. వి. ఈ. స్త్రీ. జలక్రీడా విశేషము, ఒకరిపై నొకరు నీరు చల్లుకొనుచు నీటిలో నాడుట.

వ్యాదానము నం. వి. అ. న. తెఱచుట, విస్తరింపఁ జేయుట

వ్యాధ భీతము నం. వి. అ. పుం. మృగము, లేడి.

వ్యాధామ(వ)ము నం. వి. అ. పుం. వజ్రాయుధము, ఇంద్రుని యాయుధము.

వ్యాధి నం. విశే. (న్. నీ. న్.) గ్రుచ్చుకొనునది, గాయపఱుచునది.

నం. వి. ఇ పుం. 1. రోగము, జబ్బు, తెగులు. 2. కుష్ఠరోగము.

వ్యాధితుఁడు నం. విశ. (అ. ఆ. అ.) రోగము గల వాఁడు, రోగి, జబ్బుచేసినవాఁడు.

వ్యాధుఁడు నం. వి. అ పుం. 1. వేఁటగాఁడు, బోయ వాఁడు, కిరాతుఁడు 2. సంకరజాతి పురుషుఁడు. విశ (అ. ఆ. అ.) దుష్టుఁడు, చెడ్డవాఁడు.

వ్యాధూతము నం. విశ. (అ. ఆ. అ.) కంపింపఁ జేయఁబడినది, కంపితము, చలింపఁజేయఁ బడినది.

వ్యానతము నం. వి. అ. న. రతిబంధ విశేషము.

వ్యానము నం. వి. అ. పుం. ప్రాణాదివాయువు లయి దింటిలో నొకటి. (ఇది సర్వశరీరమును వ్యాపించి యుండును.)

వ్యాపకము నం. విశ. (అ. వికా. అ.) 1. వ్యాపించు నది, అంతటను బ్రసరించునది. 2. (న్యాయ.) వాదాంశము అన్నియుఁ గలది. 3. నిత్యసంబం ధము గలది, ఎప్పుడును విడువకుండునది. 4. వ్యాప్యము కంటె అధిక దేశమందుండునది. 5. ఆచ్ఛాదనము, సహజగుణము.

వి. అ పుం. స్వాభావిక గుణము, సహజ గుణము.

వ్యాపత్తి నం. వి. ఇ. స్త్రీ. 1. నాశనము. 2. ఆపద, కష్టము. 3. మరణము.

వ్యాపత్తు నం. వి. ద్. స్త్రీ. 1. కష్టము, ఆపద, దుర్దశ. 2. నాశము. 3. మరణము, చావు.

వ్యాపనము నం. వి. అ. న. 1. వ్యాపించుట, అంత టను బ్రసరించుట. 2. కప్పుట, ఆచ్ఛాదించుట.

వ్యాపన్నము నం. విశ (అ. ఆ అ.) 1. చెడినది, పాడైనది. 2. తప్పిపోయినది. 3. ఆపద నొంది నది, దుర్దశలో నున్నది. 4 చచ్చినది, మృతినొంది నది.

వ్యాపరించు నం. అ. క్రి. ప్రవర్తించు, వర్తించు.

సీ. తన పదాబ్జములపైఁ దరుణి నిశ్చలమైన చూపులు తేటులై వ్యాపరింప ... తపతీ. 5. 15.

వ్యాపాదకము నం. విశ. (అ. ఆ. అ.) హింసించేనది, చంపునది.

వ్యాపాదనము నం. వి. అ. పుం. 1 చంపుట, హింసిం చుట 2. నాశము, ధ్వంసము. 3. దుష్టభావము, ద్రోహ చింతనము, పరుల కనిష్టమును గోరుట.

వ్యాపాదితము నం. విశ. (అ. ఆ. అ.) 1. చంపఁ బడినది, నశింపఁ జేయఁబడినది. 2. చెఱుపఁ బడి నది, పాడు చేయఁబడినది, కీడు కలిగింపఁ బడినది.

వ్యాపారము నం. వి అ. పుం. 1. పని, వ్యవహారము, కార్యము.

క. ఆ పురవర మణిలో గుణ,దీపక నామమున భూమి దేవుండలరుం, జూపట్టి వేదశాస్త్ర, వ్యాపారము చేత రెండవ విధాతయనన్. హంస. 1. 150.

2. వృత్తి, జీవిక. 3. వాణిజ్యము, వర్తకము. 4. (బాణాముల) ప్రయోగము. 5. ఆచ రించుట, పనిచేయుట. 6. ప్రయత్నము. 7. అభ్యాసము, నేర్పుట.

వ్యాపారి నం. విశ. (న్. జి. న్.) 1. వ్యాపారము చేయువాఁడు, వర్తకుఁడు, వణిజుఁడు. 2. అభ్య సించువాఁడు, అలవఱుచు కొనువాఁడు.

వ్యాపారితము నం. విశ. (అ. ఆ. అ.) 1. పని గలిగి యున్నది, నియమింపఁబడినది. 2. ఉంచఁబడినది, స్థిరము చేయఁబడినది.

వ్యాపి నం. విశ. (న్. నీ. న్.) 1. (సమాసాంతమున) వ్యాపించునది, నిండునది. 2. అంతటను నిండునది, సర్వ వ్యాపకము. 3. కప్పునది, ఆచ్ఛాదించునది.

వి. న్. పుం. 1. విష్ణువు. 2. వ్యాపించు గుణము.

వ్యాపించు నం. స. క్రి. పర్వు, అలముకొను.

వ... నేత్రాది పంచద్వార ప్రవిష్టుండై సర్వంబును వ్యాపించు...మార్కం. 1. 89.

వ్యాపృతము నం. విశ. (అ. ఆ అ.) 1. పనిలో నున్నది, వ్యాపారము గలది, పని గలిగినది. 2. ఉంచబడినది, దృఢముగా నిలుపఁ బడినది.

వ్యాపృతి నం వి. ఇ. స్త్రీ. 1. వ్యాపారము, పని, కార్యము. 2. ఆచరించుట. 3. ప్రయత్నము, పూనిక. 4. వృత్తి, జీవిక, 5. అభ్యాసము,

వ్యాపృతుఁడు సం. వి. అ. పుం. ఉద్యోగస్థుఁడు మంత్రి.

వ్యాప్తము సం. విశే. (అ. ఆ. అ.) 1. వ్యాపించునది, ప్రసరించునది, క్రమ్మినది. 2 అంతటను వ్యాపించునది. 3. నిండినది 4. చుట్టి వాఱినది, ఆవరించినది. 5. ఉంచఁబడినది, కూర్పఁబడినది. 6. సంపాదింపఁ బడినది, పొందఁబడినది. 7. అంతర్గతము, ఇమిడి యున్నది. 8. విడువకుండునది. 9. ప్రసిద్ధమైనది. 10. చేఁపఁబడినది; విస్తృతము.

వ్యాప్తి సం. వి. ఇ. స్త్రీ. 1. వ్యాపించుట, ప్రసరించుట. 2. (తర్క.) ఎప్పుడును విడువకుండుట, నియత సాహచర్యము. ('ఎక్కడెక్కడ పొగ యుండునో అక్కడక్కడ యగ్ని యుండును,' అనెడి సాహచర్య నియమము వ్యాప్తి.) 3. సర్వ సామాన్య సూత్రము, సామాన్య నియమము. 4. నిండుట, సమృద్ధి. 5. సంపాదనము, లబ్ధి. లాభము. 6. సర్వవ్యాపకత్వము. అంతటను నిండి యుండుట, అష్టవిభూతులలో నొకటి. 7. పని, కృత్యము.

మ...మా యిండ్లలో, సకల వ్యాప్తులు డించి... భాగ. 10. 986.

వ్యాప్యత్వము సం. వి. అ. న. ఎప్పుడును విడువకుండుట, నిత్యసంబంధము.

వ్యాప్యము సం. విశే. (అ ఆ. అ.) 1. వ్యాపింపఁదగినది. 2. వ్యాపించినది. 3. అల్ప దేశవృత్తి' కొంత ప్రదేశమందు మాత్ర ముండునది.

వి. అ. న. 1. (తర్క.) అనుమితి సాధనము. 2, సాధనము. 3. ఓషధీ విశేషము.

వ్యాభ్యుక్షీ సం. వి. ఈ. స్త్రీ. వ్యాత్యుక్షీ.

వ్యామనము సం. వి. అ. న. వ్యామము.

వ్యామము సం. వి. అ. పుం. అడ్డముగాఁ జాఁపఁబడిన చేతుల నడిమి కొలత, బార.

వ్యామిశ్రము సం. విశే. (అ. ఆ. అ.) కలసి పోయినది. [illegible]శ్రమైనది.

వ్యామోహము సం. వి. అ. పుం. 1. అత్యంత మోహము, మిక్కుటంపు ప్రేమ. 2. కలఁత, క్షోభము.

వ్యాయతము సం. విశే. (అ. ఆ. అ.) 1. పొడవైనది, దీర్ఘమైనది. 2. విశాలమైనది, విరివియైనది. 3. వ్యాపారము గలది, పని గలది. 4. వినీతమైనది, అలవఱుపఁ బడినది, 5. దృఢమైనది, బలము గలది. 6. లోఁతైనది.

వి. అ. న. దైర్ఘ్యము, పొడువు

వ్యాయామము సం. వి. అ. పుం. 1. చేచుట 2. శరీర పరిశ్రమము, ఒడలి కష్టము. 3. మార్గాయాసము. 4. ప్రయత్నము. 5. పోరు, యుద్ధము. 6. పని, వ్యాపారము, వృత్తి, జీవిక. 7. కష్టము. 8. వ్యామము, బార.

వ్యాయామి సం. విశే. (న్. నీ. న్.) దేహపరిశ్రమము చేయువాఁడు.

వ్యాయామికుఁడు సం. విశే. (అ. ఈ. అ.) దేహ పరిశ్రమము చేయువాఁడు.

వ్యాయోగము సం. వి. అ. పుం. ఏకాంకమగు రూపక విశేషము.

ఉదా : నరకాసుర వ్యాయోగము.

వ్యాలంబము సం. వి. అ. పుం. ఒక జాతి, ఆముదపుఁ జెట్టు.

వ్యాలకము సం. వి. అ. పుం. దుష్టగజము, చెడ్డ యేనుఁగు.

వ్యాలగ్రాహి సం. వి. న్. పుం. పాములను బట్టుకొనెడి యొక జాతివాఁడు, పాములవాఁడు.

వ్యాలగ్రాహుఁడు సం. వి. అ. పుం. వ్యాలగ్రాహి.

వ్యాలము సం. విశే. (అ. ఆ అ) 1. దుష్టము, లొంగనిది 2. చెడ్డది. 3. క్రూరమైనది.

వి. అ. పుం. 1. దుష్టగజము. 2. క్రూరజంతువు, ఇతర జంతువులను జంపి తిను జంతువు. 3. పులి. 4. పాము.

వ్యాలమృగము సం. వి. అ. పుం. 1. క్రూరజంతువు. 2. వేఁట కుపయోగపడు చిఱుతపులి.

వ్యాలీనము సం. విణ. (అ ఆ. అ.) సాంద్రము, దట్టమైనది.

వ్యాలుఁడు సం. వి. అ. పుం. 1. రాజు. 2 శఠుఁడు, దుర్మార్గుఁడు. 3. విష్ణువు

వ్యాలోలము సం. విణ. (అ. ఆ. అ.) 1. చలించునది, కదలునది. 2. రేఁగినది, వీడినది, (కేశపాశము.)

వ్యావక్రోశి సం. వి. ఈ. స్త్రీ. పరస్పర నింద, ఒండొరులు నిందించు కొనుట.

ఇట్లే : వ్యావభాషి.

వ్యావర్తకము సం. విణ. (అ. ర్తికా. అ.) 1. పరివేష్టించునది, చుట్టు వాఱునది. 2 ఇతరమునకుఁ జెందకుండ నియమించునది. వేఱుపఱుచునది. (ప్రత్యేక లక్షణము.) 3. ఒకదాని నుండి మరలునది. 4. గుండ్రముగాఁ దిరుగునది.

వ్యావర్తనము సం. వి. అ. న. 1. చుట్టువాఱుట, పరివేష్టనము 2. గుండ్రముగాఁ దిరుగుట. 3. మడత.

వ్యావర్తము సం. వి. అ. పుం. 1. చుట్టు వాఱుట, పరివేష్టించుట. 2. గుండ్రముగాఁ దిరుగుట. 3. నాభి కంటకము, ఉఱుకు బొడ్డు.

వ్యావర్ణించు సం. వ. క్రి. వర్ణించు.

వ. తదంశావతారంబుగా వ్యావర్ణించి నా చెప్పం బూనిన దివ్య కథాసూత్రం బెట్టిదనిన ... కు. సం. 1. 67.

వ్యావల్గితము సం. విణ. (అ. ఆ అ.) కదలినది, తొట్రుపడినది.

వ్యావహారి సం. వి. ఈ. స్త్రీ. పరస్పర హరణము, ఒండొరు లిచ్చి పుచ్చుకొనుట.

వ్యావహారికము సం. విణ. (అ. ఈ. అ.) 1. వ్యవహార సంబంధమైనది. 2. న్యాయసంబంధమైనది 3 వాడుకయైనది, ఆచారములో నున్నది 4. మాయా ప్రపంచ సంబంధమైనది.

వ్యతి : పారమార్థికము.

వి. అ. న. 1. ఆచారము, వాడుక. 2. వ్యాపారము. (విల్సన్సు.)

వ్యావహారికుఁడు సం. వి. అ. పుం వ్యవహార విషయములను దెలుపువాఁడు, మంత్రి.

వ్యావహాసి సం వి. ఈ. స్త్రీ పరస్పర పరిహాసము, ఒకరి నొకరు వేళాకోళము చేసికొనుట.

వ్యావృతి సం. వి. ఇ. స్త్రీ. కప్పుట, ఆచ్ఛాదించుట.

వ్యావృతము సం. విణ. (అ. ఆ అ.) 1. కప్పఁబడినది, ఆవరింపఁ బడినది. 2. ఆటంకపఱుపఁ బడినది. 3. తెఱవఁబడినది 4. తొలగింపఁబడినది, బహిష్కరింపఁ బడినది.

వ్యావృత్తము సం. విణ. (అ ఆ. అ) 1. మరలినది, నివృత్తము. 2. విడఁదీయఁ బడినది. 3. వేఱైనది, భిన్నము. 4. లేనిది, కనఁబడనిది. 5. గుండ్రముగాఁ దిరుగునది. 6. చుట్టువాఱు కొనినది. పరివేష్టించినది, 7. మానుకొనినది, చాలించినది. 8. ఆవృతము, కప్పఁబడినది.

వ్యావృత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ఆచ్ఛాదించుట, కప్పుట. 2. విడఁదీయుట, వేఱుచేయుట 3. కనఁబడమి, నష్టి, లేమి. 4. చుట్టువాఱుకొనుట. 5 తిరుగుట, భ్రమణము. 6 మరలుట, స్తుతి, పొగడ్త.

వ్యాసంగము సం. వి. అ. పుం. 1. మిక్కిలియు నంటియుండుట. 2. ఏకాయత్తత, తత్పరత. 3. దీక్షగాఁ జేదువుట. 4. శ్రద్ధ, ఆసక్తి. 5. ఎడఁబాటు. 6. కలఁత, క్షోభము. 7. సంకలనము, కూడిక.

వ్యాసము సం. వి. అ. పుం. 1. భాగములుగాఁ బంచి పెట్టుట. 2. సమాసము విడఁదీయుట, విగ్రహవాక్యము. 3. భేదము, వేఱగుట. 4. వ్యాపించుట. 5. వైశాల్యము, విరివి. 6. వలయాకారమగు వస్తువు, నడిమి కొలత. 7. పరిమాణ విశేషము. 8. ఉచ్చారణము నందలి దోషము. 9. గ్రంథాంతరముల నుండి యెత్తివ్రాయుట, కూర్చుట.

వ్యాసక్తము సం విణ. (అ. ఆ. అ.) 1. దృఢముగా నంటియున్నది, సంలగ్నము. 2. తత్పరము, తదేకాయత్తము, ఒకదానియందే దృష్టిగలది. 3. విడఁదీయఁ బడినది, వేఱుచేయఁ బడినది 4. కలఁత నొందినది.

వ్యాసిద్ధుఁడు సం. విశ. (అ. ఆ. అ.) 1. నిషేధింపఁబడినవాఁడు, బహిష్కరింపఁబడినవాఁడు. 2. రాజాజ్ఞచే నిరోధింపఁబడినవాఁడు.

వ్యాసుఁడు గ్రంథాంతరముల నుండి సంగ్రహించి వ్రాయునతఁడు, కూర్పరి 2. పురాణ, బ్రహ్మసూత్రాది గ్రంథములు రచించిన మహర్షి, పరాశర పుత్రుఁడైన మహర్షి, పౌరాణికుఁడగు బ్రాహ్మణుఁడు.

వ్యాసేధము సం. వి. అ. పుం. నిషేధము, బహిష్కారము, తొలఁగించుట.

వ్యాహతము సం. విశ. (అ. ఆ. అ.) 1. నిరోధింపఁబడినది, అడ్డగింపఁబడినది. 2. కొట్టఁబడినది. 3. భంగపఱుపఁబడినది. 4. కలఁత నొందినది, తఱఁబడినది.

వ్యాహతార్థము సం. వి. అ. స్త్రీ. వాక్య రచనయందలి దోషవిశేషము.

వ్యాహృతము సం. విశ. (అ. ఆ. అ.) 1. పలుకఁబడినది, ఉచ్చరింపఁబడినది. 2. తినఁబడినది, భక్షింపఁబడినది.

వి. అ. న. పలుకుట, మాటాడుట.

వ్యాహృతి సం. వి. ఇ. స్త్రీ. 1. ఉచ్చారణము. 2. సంధ్యావందనాది సమయమున ద్విజులచే నుచ్చరింపఁబడెడి ఊర్ధ్వలోక నామసంకీర్తన రూపమగు మంత్రవిశేషము.

వ్యాహరణము సం. వి. అ. న. 1. ఉచ్చారణము. 2. కథనము, చెప్పుట.

వ్యాహారము సం. వి. అ. పుం. 1. ఉక్తి, వాక్కు, పదము. 2. వాక్యము. 3. కంఠస్వరము. 4. హాస్యము, చమత్కార సంభాషణము.

వ్యు

వ్యుత్క్రమము సం. వి. అ. పుం. 1. మంచి మార్గము నతిక్రమించుట, సన్మార్గము నుండి తొలఁగుట. 2. అక్రమము, క్రమవైపరీత్యము. 3. సంభ్రమము, తత్తరపాటు.

వ్యుత్క్రాంతము సం. విశ. (అ. ఆ. అ.) 1. సన్మార్గము నుండి తొలఁగినది, హద్దు మీఱి వర్తించునది. 2. విడిచిపోయినది. 3. అశ్రద్ధ చేయఁబడినది, ఉపేక్షితము.

వ్యుత్థానము సం. వి. అ. న. 1. అధికోత్సాహము, మిక్కుటమగు చుఱుకుఁదనము. 2. ఎదిరించుట, ప్రతిఘటించుట. 3. తన యిష్టమువచ్చినట్లు చేయుట. 4. ప్రతికూలముగాఁ జేయుట. 5. (యోగ.) ధ్యాన సంపూర్ణత. 6. నృత్యవిశేషము, నాట్యము 7. గజోత్థాపనము, ఏనుఁగును లేచునట్లు చేయుట.

వ్యుత్థితి సం. వి. ఇ. స్త్రీ. వ్యుత్థానము.

వ్యుత్పత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. ఉత్పత్తి, పుట్టుక. 2. శాస్త్రజన్యమయిన శబ్దార్థజ్ఞానము వలనఁ గలిగెడు సంస్కార విశేషము. 3. శబ్దములకుఁ గల యర్థావబోధక శక్తి, అర్థమును దెలుపు శక్తి. 3. నైపుణ్యము, నేర్పు. 4. వైదుష్యము, పాండిత్యము.

వ్యుత్పన్నము సం. విశ. (అ. ఆ. అ.) 1. పుట్టినది. 2. వ్యుత్పత్తిచే నేర్పడినది. (శబ్దరూపము.) 3. వ్యుత్పత్తి గలది. (పదము.) 4. సంపూర్ణమైనది.

(వ్యతి: అవ్యుత్పన్నము.) 5. నైపుణ్యముగలది.

వ్యుదస్తము సం. విశ. (అ. ఆ. అ.) త్రోసివేయఁబడినది, నిషేధింపఁబడినది.

వ్యుదాసము సం. వి. అ. పుం. 1. త్రోసివేయుట, నివారించుట 2. (వ్యాక.) నిషేధించుట. 3. నిషేధము, బహిష్కారము. 4. ఉపేక్ష. 5. చంపుట.

వ్యుష్టము సం. విశ. (అ. ఆ. అ.) 1 తగులఁబెట్టఁబడినది, దగ్ధము. 2. పర్యుషితము, పదనుతప్పినది, ప్రాఁచిదైనది, ప్రభాతమైనది, వేకువదైనది. 3. స్వచ్ఛము, పరిశుభ్రమైనది. 4. నివసించినది. 5. దాఁటినది, అతిక్రమించినది.

వి. అ. న. వేకువ, ప్రభాతము, కాలము. 2. దివాభాగము, పగలు. 3. ఫలితము, పర్యవసానము.

వ్యుష్టి సం. వి. ఇ. స్త్రీ. 1. వేకువ, ప్రభాతము. 2. సమృద్ధి. 3. స్తుతి, పొగడ్త. 4. ఫలితము, పర్యవసానము.

వ్యూ

వ్యూఢము సం. విణ. (అ. ఆ. అ.) 1. విశాలమైనది, పృథులము. 2. సంహతము, దృఢమైనది. 3. వ్యూహములు పన్ని నిలుపఁబడినది. (సేన.) 4. క్రమరహితము. 5. పెండ్లాడఁబడినది.

వ్యూతము సం. విణ (అ. ఆ. అ.) దారములతోఁ గూర్పఁబడినది. కుట్టఁబడినది.

వ్యూతి సం. వి. ఇ. స్త్రీ. 1. నేఁత, కుట్టు. 2. నేఁతకూలి.

వ్యూహ = **వ్యూహము** సం. వి. ఆ. స్త్రీ. ఒక విధముగా నిలుపఁబడిన సేన, వ్యూహము.

లయగ్రాహి ఆ హారతమూజుఁడు...పెక్కుల్, వ్యూహాలు బయల్పడి హతాహతిఁ జనన్... కు. సం. 12. 951.

వ్యూహనము సం. వి. అ. న. 1. సేనలను బలు విధములుగా నేర్పఱిచి నిలుపుట. 2. శరీరావయవముల నిర్మాణము.

వ్యూహపార్ష్ణి సం. వి. ఇ. స్త్రీ. వ్యూహములుగా నేర్పడి యున్న సేనయొక్క వెనుక భాగము.

వ్యూహము సం. వి. అ. పుం. 1. యోధుల సన్నివేశ విశేషము, యుద్ధము కొఱకు సైన్యములను శకటాద్యాకారములు గలుగునట్లు నిలుపుట, శకట వ్యూహము, శ్యేన వ్యూహము, పద్మవ్యూహము. మొ॥ 2. సేన. 3. సంఘము, గుంపు. 4. భాగము, అంశము. 5. శరీరము. 6. నిర్మాణము. 7. హేతువాదము, తర్కము. 8. విభజించుట, పంచిపెట్టుట.

వ్యృద్ధి సం. వి. ఇ. స్త్రీ. అభివృద్ధి లేమి.

వ్యో

వ్యోకారుఁడు సం. వి. అ. పుం. లోహకారుఁడు, కమ్మరి.

వ్యోమ కేశి సం. వి. న్. పుం. శివుఁడు.

వ్యోమ కేశుఁడు సం. వి. అ. పుం. శివుఁడు.

వ్యోమచారి సం. వి. న్. పుం. 1. వేలుపు, దేవర. 2. పక్షి. 3. ముని. 4. గ్రహనక్షత్రాదికము.

వ్యోమధూమము సం. వి. అ. పుం. మేఘము, మబ్బు.

వ్యోమ మంజరము సం. వి. అ. న. టెక్కెము, ధ్వజము.

ఇట్లే : వ్యోమ మండలము.

వ్యోమము సం. వి. న్. న. 1. ఆకాశము. 2. జలము. 3. సూర్య దేవాలయము. 4. అభ్రకము.

వ్యోమముద్గరము సం. వి. అ. పుం. గాలి దెబ్బ, గాలి పెట్టు.

వ్యోమయానము సం. వి. అ. న. విమానము, దేవయానము.

వ్యోమ సదుఁడు సం. వి. ద్. పుం. 1. వేలుపు, దేవత. 2. గంధర్వుఁడు. 3. ఆత్మ.

వ్యోమ స్పృశము సం. విణ. (శ్.) ఆకాశము నంటునది, మిక్కిలి యెత్తైనది.

వ్యోమోదకము సం. వి. అ. న. వర్షోదకము, వాననీరు.

వ్యోషము సం. వి. అ. న. సొంటి, పిప్పలి, మిరియాలు, త్రికటుకములు.

వ్ర

వ్రంత[1] = వంత[1] వి. 1. ఏఱు.

మ. అలుకం బేర్చి హలం బధోముఖముగా నచ్చోటికిం జాఁచి త,త్సలిలౌఘం బొక వ్రంతయై తనకునై సర్వంబు నొండొండ యి,మ్ముల రావింపఁ దొడంగె భూరిభయ సమ్మోహంబునన్ ధాత్రి య,గ్గలపుం గంపము నొంద ... హరి. ఉ. 2. 85.

ఉ. అంతట గోపమార్జక రయంబునఁ గాళ్ళను బట్టి వాని నత్యంత బలంబున న్విసరి యంబర వీథికి వైచె వైచినం, గ్రొంతుక క్రిందుగా నిచటి కొండపయిం బడె నాటనుండియున్, వ్రంతలు గట్టి పాఱు రుధిరంబు వినిస్రుతి గైరికాకృతిన్. ఖోజరా. 5. 262.

2. పల్లము, గోయి,

సీ. మడుపులు పసుల కాల్మడిఁ బ్రుచ్చెదొరు గండి వ్రంతలు పెను రొంపి వ్రంతలయ్యె ... హరి. పూ. 6, 5.

చ. కదిపిన భీతి వానరులు కన్కనిఁ బాఱియు గహ్వరంబులం, దొదిఁగియు వాఁగు వ్రంతఁ బడియుండియు...భా. రా. యు. 912.

వ్రంత^1 = వంత^2 వి. (√వ్రందు.) మనోవ్యథ.

గీ ఎట్టి ఘట్టములను నెట్టి యాపదలను, నెట్టి తీఱముల ను ముట్టఁబడిన, వ్రంతలెల్లఁ బాయ నింతులఁ బ్రజలను, నొనరఁ జూడఁగనిన జనుల కెందు. భార. ఆది. 4. 84. (చి. ని. పా.)

గీ. వ్రంత దురపిల్లి వెన్నెల వగచి వగచి, గంధవతి పట్టి యొక భంగిఁ గన్ను మోడ్చె ... భీమ. 2. 46. (చి. ని. పా.)

ఆ నీవు వ్రంత చూచి నీవారలందఱు, దీనులయి వీరిఁ దేర్పవలదె ... భార. ద్రో. 2. 259. (చి. ని. పా.)

గీ. అనుచు నప్పొలంతి నాగడంబున నాడ, నాలకించి యొడయఁ డలుక పూని, యిట్టులట్టు లనుచు నేమియు మాఱాడ, నోడి వ్రంత నూరకుండె వంత **అచ్చ.** రా. అయో. 36.

వ్రందు అ. క్రి. 1. సంతాపించు.

సీ. దేవి యుపేక్షయ చూపె యీ యమకునిప్పాటు వచ్చుట యని వ్రందువారు ... భార. విరా. 2. 146.

2. తప్తమగు.

మ. అమరాధీశుఁడు రోహణాచల సముద్య ద్రత్నముల్ చెక్కి రమ్యసువర్ణాద్రిని మౌళిఁజేయఁ బరభూషావాప్తికై పాల దృగ్వసుధాభృన్ముఖ లోహముల్ పుటములై వ్రందన్ మణి ప్రాప్తికన్ని సముద్రంబులు వెళ్ళఁజల్లఁ దలచున్ మోహానురూపంబుగన్. దశా. 2. 172.

వ్రక్క వి. (√వ్రచ్చు.) ఖండము, ముక్క, తునుక.

క. ఎదిరిందమ యట్టుల కా, మదిఁ దలఁచినఁ బొనఁగుఁ గాక మాకుం గుడిమిం, డిదె మీరు వ్రక్కగొనుఁ డని, చదురడిచిన మనసు పొందు **చక్కంబడునే.** **భార.** ఉద్యో. 1. 312.

ఉ. ఈ దనుజుండు కోరిక వహింపని రంభను బల్మిఁ బట్టి నట్టాడట నింక నొప్పని మృగాతుల బల్మిని బట్టెనేని న మ్మోదము దీఱనంత శిరముల్ పదియున్ బదినూఱు వ్రక్కలై, మేదిని గూలుఁగావుత నిమేషములో భువనంబు మెచ్చఁగన్. **ఉ.** రా. 4. 235.

వ్రక్కలగు అ. క్రి. (వ్రక్కలు + అగు) బ్రద్దలగు, పగులు, భేదిల్లు.

సీ. దిక్కుంభి కుంభముల్ వ్రక్కలై ముక్తాఫలములు పైకెగయ వాలమునఁ గొట్టు...దశా. 1. 225.

వ్రక్కలు చే(సే)యు స. క్రి. (వ్రక్కలు + చేయు) ఛేదించు, నఱకు, ఖండించు.

చ. అతిశిత చక్రధార నరకాసురు వ్రక్కలుచేసి ... ఉ. హరి. 1. 177.

ఉ. చుక్కల రాణి వాసముల సోయగపుం జను దోయి త్రెక్కునం, జిక్కన యైన యక్కు యదుసింహుడు బాణ పరంపరాహతిన్, వ్రక్కలు సేయఁగాఱు రుధిరంబునఁ దోఁగుచు.. పారి. 5. 10.

వ్రక్కలించు స. క్రి. (√వ్రక్క.) 1. భేదించు, పగుల్చు.

ఆ. ... పదయుగములు నఱకి ప్రక్కలోలి, వ్రక్కలించి మేను చెక్కి వక్షస్థలి, పటుతరాస్త్రతతులఁ బగులవేసి. **భా. రా. యు. 1954.**

క. విను కడుపు వ్రక్కలించుచుఁ, జనుదేరఁగ బోలి బడ్డ సరగనె కడకన్, సను బ్రతికింపఁగ సంజీ, వనిఁ జెప్పితిఁ గచున కపుడు వదలని కూర్మిన్. యయా. 3. 140.

సీ. గంభీర తరగాభిగర్త విభ్రమముల వ్రక్కలింతురు జలావర్తశోభ ... భీమ. 1. 91.

(ఇట 'జయించు' అని భావము.)

ఉ. చిక్కితి వెందుఁ బోయెదవు శ్రీహరి యంచు మృగేంద్ర వాహముం, జక్కగఁ బైకి నూకి రభసంబున శూలము పూని జక్కి యౌ, పక్కిని వ్రక్కలింపఁ గని పక్కున శూలము నాఁచి త్రుంచె నా,చక్కని కాలనేమి తల చక్రధరుండు సురాళి మెచ్చఁగన్. దశా. 2. 401.

వ్రక్కలింత వి. (√వ్రక్క.) భేదనము, చీల్చుట.

సీ. తత్తడి డెక్క గుద్దలి వ్రక్కలింతల నెగసిన దుమ్ము మిన్నెల్లఁ గప్ప ... అచ్చ. రా. యు. 184.

వ్రక్కలువా(ల్చా)పు స. క్రి. (√వ్రక్కలువాయు.) భేదించు, పగుల్చు.

సీ. బ్రహ్మాండ కుతారకర్పరము వ్రక్కలువాపి యావ ణంబు లందంద చించి ... శివరా. 1. 97.

క. ఊపిరి వెడలక కడుపున, నాపొదవినఁ బాము ప్రాణ వాతంబులు సం,తాపించి శిరము వ్రక్కలు, వాపికొనుచు వెడలి చనియెఁ బలు ఘోషముతోన్. భాగ. 10. పూ. 480.

మ. ... చ, య్యన రా నిమ్నగ నగర్వ దుర్విషహ బాహాశక్తి మున్ రాక్షసాం,గనచే నందదుకైన యయ్యెడలు వ్రక్కల్ వాపెదం గ్రమ్మఱన్. హరి. ఉ. 1. 15.

వ్రక్క(లు)వాయు అ. క్రి. (వ్రక్క+పాయు.) తెగు, ఖండిత మగు.

ఆ. త్రొక్కియున్న తీఁగె వ్రక్క వాసిన జాఱి, పడియె గారి వాని మొదలి మీఁదఁ, దత్పదాబ్జ యుగము దాఁకి శాపము వీడి, వచ్చెఁ బాణి పాద వనరుహములు భోజరా. 5. 195.

వ్రక్కవాఱు=వ్రక్కలువాఱు (శ. ర.)

వ్రక్కలువాఱు=వ్రక్కవాఱు అ. క్రి. (వ్రక్కలు+పాఱు.) ముక్కలగు, తునకలగు.

క. ఋతుమతియై యుండిన కుల,సతిఁ గవయక వేఱె యొందు జలజాననతో, రతి సల్పిన భ్రూణఘ్నుఁ, బ్రతుఁ జెఱఁబడఁ ద్రోయలేదు వ్రక్కలు వాఱన్. రుక్మా. 2 35.

చ. గునగున వచ్చి లావరులఁ గొమ్మల వ్రక్కలు వాఱఁ జీఱుచున్ ... విక్ర. 2. 129.

వ్రచ్చు స. క్రి. (సం. వ్రశ్చ) (√వ్రయ్యు.) 1. భేదించు. చీల్చు.

ఉ. వచ్చిన నీవ చూడఁగ నవార్య బలోన్నతిఁ జేసి వారలన్, వ్రచ్చి వధింతుగాక ... భార. ఆది. 6. 199.

ఉ. ... ఘోటక, వ్రాతము నొంచి మైమఱవు వ్రచ్చి శరంబులు మేనఁగ్రుచ్చి ... భార. భీష్మ. 1. 316.

ఉ. ద్వారక సొచ్చెనేనియును వారక యుగ్రతఁ గట్టి పట్టి య,వ్వారిధి దుర్గ మంతయును వ్రచ్చి విరోధి సబాంధవమ్ముగాఁ, బోరవధించి రుక్మిణిఁ బ్రభూత విభూతిఁ దలిర్పఁ దెత్తు ... హరి. ఉ. 3. 100.

గీ. వ్రత్త మొకని కడుపు వ్రయ్యంగ నందులోఁ, బసిఁడి లేకయున్నఁ బరుని బ్రతికి, యరుగ నిత్తముండి నకైన నితరుని, వ్రత్త మిదియె కార్య వృత్త మనుచు. కేయూర. 3. 326.

2. నఱకు, ఛేదించు, ఖండించు.

ఉ. ... పె,న్వాలుగవై మహార్ణవమునం దొలుఁ బల్కులు దొంగరక్కసున్, వాలిక వంకవాఁడి గటి వ్రచ్చి వెనన్నిగమాలిఁ దమ్మిపూ,చూలికిఁ దెచ్చి యీవె త్రిదశుల్ గొనియాడ మురాసురాంతకా. పారి. 3. 28.

ఉ. అచ్చటి ద్వారపాలకుల నందఱ వ్రమ్మఁదగఁ జేసి వీటిలోఁ, జొచ్చి రణేచ్ఛ రావణ సూను లెఱింగి యథంగురక్రుధన్, వచ్చి విరోధి సైనికుల వాలిక తూపుల ఖడ్గధారలన్, వ్రచ్చి రథాశ్వదంతి భటవర్గముతో వెనఁ జేర్చి యార్చినన్. ఉ. రా. 3. 391.

ఆ. తన తలఁచిన యట్లు మనుజ శార్దూలున,వార్యమన్యు విక్రృత వదనుఁ గాఁగ, నవయవములు వ్రచ్చి యచ్ఛమ్మునకుఁ జాఱ, నడఁచె వాఁడు పిడుగు నట్ల మ్రోయ. రాఘవ. 4. 199.

3. ఊడఁ బెఱుకు, పెకలించు.

ఉ. ... నెమ్మదిన్, వచ్చిరె కర్ణనందనుఁడు నామనుమండును నంచుమేనిముల్, వ్రచ్చి వెడంద గాయములు పాణితలంబున నంటి చూచుచున్, జై. భా. 3. 7.

4. హింసించు, నశింపఁజేయు.

క. విత్తము సంసృతి పటలము, వ్రత్తము కామాది వైరి వర్గంబులనేఁ, డిత్తము చిత్తము హరికిని, జొత్తము నిర్వాణ పదము శుభమగు మనకున్. భాగ. 7. 249.

5. పిసుకు.

సీ. వలుదలై మెఱయు పార్వణపు ముద్దల వంటి వలి గుబ్బ లెన్నఁడు వ్రచ్చికొందు ... శుక. 2. 481.

వ్రచ్చుకొను స. క్రి. (వ్రచ్చు+కొను. స్వార్థమున.) చీల్చు, ఛేదించు.

చ. ఒక మరి బుద్ధగింప విలయోదకముల్ పయి కుబ్బి చిప్ప వ్ర,చ్చుకొని మహాప్రవీథిఁజన... ఆము. 4. 21.

వ్రజకిశోరుఁడు సం. వి. అ. పుం. గొల్ల పిల్ల వాఁడు, శ్రీకృష్ణుఁడు.

వ్రజకుండు సం. వి. అ. పుం. భిక్షువు, సన్న్యాసి.

వ్రజనము సం. వి. అ. న. 1. సంచరించుట, తిరుగుట, దేశసంచారము. 2. దేశభ్రష్టత, దేశము విడిచి పోవుట.

వ్రజనాథుఁడు సం. వి. అ. పుం. కృష్ణుఁడు.
ఇట్లే : వ్రజవరుఁడు, వ్రజమోహనుఁడు, వ్రజవల్లభుఁడు. మొ॥

వ్రజము సం. వి. అ. పుం. 1. సమూహము, గుంపు, మొత్తము. 2. గొల్లపల్లె. 3. గోష్ఠము, గోశాల. 4. నివాసము, ఉనికిపట్టు. 5. మార్గము. 6. మేఘము. 7. మథురాపుర సమీపమందున్న దేశవిశేషము, గోకులము.

అ. న. సంచారము, తిరుగుట.

వ్రజాంగన సం. వి. ఆ. స్త్రీ. గొల్లత, గొల్లపడుచు. గోపిక.

వ్రజాజిరము సం. వి. అ. న. గోష్ఠము, గోశాల.

వ్రజ్య సం. వి. ఆ. స్త్రీ. 1. భిక్షువుగాఁ దిరుగుట, పర్యటనము. 2. దాడి వెడలుట, 3. గుంపు, సమూహము, తెగ. 4. రంగస్థలము.

వ్రణము[1] సం. వి. అ. పుం. న. 1. గాయము, దెబ్బ. 2. కురుపు, పుండు. 3, పగులు, బీట.

వ్రణము[2] సం. వి. అ. న. 1. దోషము, తప్పు.

మ. ...హరికిన్ మర్యాద లేదంచు దూషణమున్ జేయఁగ వాని దూషణముఁ గంసధ్వంసి యాలించి యే, వ్రణమున్ న్యాయెడ లెదు నింద గలిగెన్ వారించు చేరితియో. భాగ. 10. ఉ. 58.

వ్రణకృత్తు సం. విశే. (త్.) 1. గాయపఱుచునది. 2. ఈఁణింపఁ జేయునది.

వి. త్. పుం. నల్లజీడి చెట్టు.

వ్రణహము సం. వి. అ. పుం. ఆముదపుఁ జెట్టు.

వ్రణారి సం వి. ఇ. పుం. గోపరసము, బాలెంత బోళము,

వ్రణితము సం. విశే. (అ. ఆ. అ.) గాయపఱుపఁబడినది.

వ్రతచర్య సం. వి. అ. స్త్రీ. వ్రతము చేయుట, వ్రతాచరణము.

వ్రతచర్యుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మచారి.

వ్రతతి సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1. లత, తీగ. 2. వ్యాప్తి, వ్యాపించుట.

వ్రతపారణ సం. వి. అ. స్త్రీ. ఉపవాసానంతర భోజనము.

వ్రతపారణము సం. వి. అ. న. వ్రతపారణ.

వ్రతప్రతిష్ఠ సం. వి. అ. స్త్రీ. వ్రతాచరణము, తా నవలంబించిన వ్రతము కొనసాగించుట.

వ్రతభంగము సం. వి. అ. పుం. 1. వ్రతము చెడుట. 2. ప్రతిజ్ఞా భంగము, అన్నమాట తప్పుట.

వ్రతభిక్ష సం. వి. అ. స్త్రీ. ఉపనయనమున కంగము గాఁ జేయు భిక్ష.

వ్రతము సం. వి. అ. పుం. 1. నోము, పుణ్య సాధనముగాఁ బురాణములందుఁ జెప్పఁ బడిన వ్రతము. 2. శపథము, ప్రతిజ్ఞ.

ఉదా : సత్యవ్రతుఁడు దృఢవ్రతుఁడు. మొ॥

3. భక్తికి స్థానమగు పదార్థము.

ఉదా : పతివ్రత, దేవవ్రతుఁడు, పితృవ్రతుఁడు. మొ॥

4. జీవన పద్ధతి, ప్రవర్తనము, నడవడి. 5. శాసనము. 6. యజ్ఞము. 7. పని, కార్యము. 8. వేద విహితక్రియ, సంస్కారము. 9. యుక్తి, పన్నుగడ.

వ్రతముచెడ్డ సుఖము దక్కకుండు కాని పనిచేసినను ఫలము గలుగకపోవు.

సీ. తురకల యీడునందు ముదంబు గగ్లెనో భక్తనిత్యోత్సవ పరత మాని...

గీ. వాండ్రు దుర్మార్గు లయ్యెయో వ్రతము చెడ్డ, సుఖము దక్కదు వడి ఢిల్లి చొరఁగఁదోలు... సిం. నార. 8.

వ్రతస్నాతకుఁడు సం. వి. అ. పుం. బ్రహ్మచర్యము పూర్ణము గావించిన ద్విజుఁడు.

వ్రతాదేశము సం. వి. అ. పుం. (ద్విజుల) బాలురకుపనయన సంస్కారము చేయుట.

వ్రతి సం.. విశే. (న్ నీ. న్.) వ్రతము గలవాఁడు, తపోనియమము గలవాఁడు. భక్తుఁడు.

వి. న్. పుం. 1. బ్రహ్మచారి. 2. సన్న్యాసి. 3. యజమానుఁడు, యజ్ఞము చేయువాఁడు.

వ్రతోపవాసము సం. వి. అ. పుం. వ్రతనిమిత్తమైన భోజనాభావము.

వ్రప్పు వి. (√వ్రయ్యు.) పరియ, బ్రద్ద, చీలిక.

సీ. తలఁ బడ్డ గుదియ వ్రప్పులఁ గాఁత మసియిడి యంబలి గంజిండ్ల నడుగువారు... ఆము. 6. 85.

వ్రయించు సం. స. క్రి. వ్యయము చేయు, వెచ్చించు.

సీ. బంగారు తలుపులు పాయంగ ఘట్టించి లావణ్యవిత్త మేలా వ్రయించె, లావణ్య విత్త మేలా వ్రయించును గాక... క్రీడా. 2. 87.

సీ. ముదల వెట్టక పీసమును వ్రయింపఁగరాదు కోపించెనని మదిఁ గుందరాదు...

క. ఇంచుకయు నే వ్రయింపక, సంచితముగ ధనము విభుఁడు సామల కొసఁగెన్ ... రుక్మాంగ. 4. 83. 105.

వ్రయ్య వి. (√వ్రయ్యు.) వ్రక్క, బ్రద్ద, ఖండము.

సీ. ... పమ్మిన కృష్ణు కీరమ్ములు వాగడుచునున్న నీ నాలుక యొక్కఁడయున్, ...

ఆ. వ్రయ్యవలయు నూఱు వ్రయ్యలుగాఁగ న,ట్లయినఁగాని చాల వతనిఁ బొగడ ... భార. సభా. 2. 41.

గీ. దివిజపతి నీకు నిచ్చిన తీవ్రశక్తి, చేతఁ గవ్వడి వడునని చూతువేని, వాసుదేవునిచే నది వ్రయ్యలయ్యెఁ, దునియలయ్యెను బొడియయ్యె నొరఁగు ధరణి. భార. ఉద్యో. 2. 272.

సీ. విమల హేమాకృతి నమరు మహాండమై కరమొప్పఁ దద్భూరి గర్భమూర్తి, యై యుండి బహువత్సరాత్మకం బగు కాలమేగిన నది యవియించు కొనుచు, బుట్టె నజుఁడు క్రిందటి వ్రయ్య భువియు మీఁది, వ్రయ్య దివియును నడుమంబరంబుఁ జేసి, దిశలు కాలంబు మనను బుద్ధియును వాక్కు, గామరోష రత్యాది సర్గము నొనర్చె. హరి. పూ. 1. 53.

శా. అయ్యంబంచుఁ దదార్య దంపతుల నెయ్యంబొప్ప సేవించుచున్, వ్రయ్యల్‌గా సకలాఘముల్ హరి వినిర్మాల్యంబు ధమ్మిల్ల స్రావయ్యం బొంద .... ఘటికా. 2. 23.

వ్రయ్యఁబుచ్చు స.క్రి. (√వ్రయ్యఁబోవు.) వ్రయ్యఁబోవఁజేయు, భేదించు, బయలుపఱుచు.

సీ. కడలేని ప్రేమంబు గప్పెద మంటిమా పుల కాంకురంబులు పులుగు చెప్పు, బెడిదంపు వెగడుపాటడఁచెదమంటిమా వైవర్ణ్యభావంబు వ్రయ్యఁబుచ్చు ... వరాహ. 4. 18.

వ్రయ్యఁబడు అ.క్రి. (వ్రయ్యన్+పడు. స్వార్థమున.) వ్రయ్య, భేదిల్లు.

శా. ... తదుద్భూత ధ్వనుల్ దాఁకిలోఁ, కాలో కాద్రి గుహాల్ ప్రతిధ్వను లొనంగంబోయి వ్రయ్యంబడన్. రామా. 8. 72.

వ్రయ్య(లు)వాఱు అ. క్రి. (వ్రయ్య+పాఱు.) భేదిల్లు, తునియలగు.

ద్వి. విప్రుండవై యిట్టు విపుల కోపమున, నీ ప్రాణి నొప్పింప నేలనా కనక, తక్కక నీకుక్క తల వ్రయ్యవాఱ, మొక్కలంబుగ నీకు మోదంగఁ దగునె ... రం. రా. ఉ. 135. పొ. 2. పం.

వ్రయ్యలు వాపు స. క్రి. (√వ్రయ్యలు వాయు.) చీల్చు, భేదించు, పగుల్చు.

సీ. గోరఁ బోఁజిననూడ్కిఁ గొన్నింటిఁ జక్కపాఁ బాలుగా వ్రయ్యలు వాపి వాపి ... భార. విరా. 5. 35.

వ. పాద జాను జంఘోరు కటి మధ్యోదరాంస కర్ణ నయనంబులు వేఱువేఱు భాగంబులుగా వ్రయ్యలు వాపి యార్చిన .. భాగ. 10. ఉ. 7. 42.

వ్రయ్యలు వాయు అ. క్రి. (వ్రయ్యలు+పాయు.) భేదిల్లు, పగులు.

చూ: వ్రయ్యలు వాపు.

వ్రయ్యు అ. క్రి. (సం. వ్రశ్చ్.) బ్రద్దలగు, భేదిల్లు, పగులు.

క. సునిశిత తుండహతిని వ్రస్సిన పర్ణపుటంబు వాసి చెదరుచు నృప నందను వీర్యము యమునానది, వన మధ్యము నందు వాయు వశమున బడియెన్. భార. ఆది. 3. 30.

సీ. శ్రవణ పుటంబులు వ్రయ్యంగఁ దాఁకి సంక్షోభంబు గావించె గుణము మ్రోత ... భార. విరా. 4. 180.

గీ. రాలు నాకుల తాకున వ్రస్సి యొడళు, లవనిఁ గూలంగఁ గుక్కలు గవిసి కఱవ.... మార్కం. 2. 69.

క. ఇయ్యకొని నగరు గట్టుచు, నయ్యెడ నొక చేవ దూల మది పలకలుగా, వ్రయ్యుటకు నాడ నాడను, జయ్యనఁ గీలములు గాడఁ జఱిచిన పిదపన్. పంచ. నా. 1. 88.

వ్రశ్చనము సం. వి. అ. పుం. 1. చిన్న అంపము. 2. లోహకారుఁ డుపయోగించెడి యాకుఱాయి. 3. చెట్టు గంటు (నఱకు) నుండి స్రవించు రసము, జిగురు.

న. 1. ఛేదనము, నఱకుట. 2. నఱకు, గంటు.

వ్రా

వ్రాఁకుడు=వాఁకుడు వి. కంటకారి. (వృ. వి.) (శ. ర.)

వ్రాఁత వి. (√వ్రాయు.) 1. లిపి, లేఖనము, బ్రహ్మ లిపి.

సీ. ... వ్రాలునా వ్రాఁతనా లిపియొప్పు ...‚ ఆం. భా. 2. 187.

ఉ. ఆ సరసీ తటాంతిక శిలాక్షర పంక్తిఁ బఠించి చూచి యీ, వ్రాసిన వ్రాఁత యుజ్జయిని రాజ్యము చేరుటఁ జాటి చెప్ప ... విక్ర. 2.55.

క. హా ధాత వ్రాఁతయని శర, బాధం గలఁగఁ గనువారి పజ్జకుఁ జనియెన్ .... రాఘవ.1.28.

క. మనసు విలుపఁ జాలక కడు,వునఁ బుట్టిన దోస మునకుఁ బొగులుచు వేఁడం, జనుదేర నానఁ బెట్టితి, పనిలేఁదిక వాని వ్రాఁత ఫలమిటు లుండెన్. సారంగ. 3. 77.

2. రేఖ.

ద్వి. పసిబిడ్డ వాఁడు నీ పాద పద్మముల, వెనఁగు వ్రాఁతలు జూచి యెఱిఁగిన వారు, యెన్నిక మీఱ ననేక కాలంబు, చెన్నొంద మునుసని చెప్పిరి కాని ... నవ. 2. 99. పొ. శి. పం.

క. అజ్ఞానంబున వారున క,వజ్ఞ దలఁచి యతని నొసలి వ్రాఁత ఫలమునన్, యజ్ఞము సేసెను సురల య,మజ్ఞంబర వృద్ధి కప్పనులు సమ కొనునే. భీమ. 2. 8.

3. వస్త్రాదుల యంచుల యందు వేసిన చిత్రము, నకిషీ.

సీ. పసిఁడి వ్రాఁత చెఱంగు మిసిమి దొఁపఁజెలంగు నరుణాంశుకోత్తరీయంబుతోడ.. మను. 3. 71.

సీ. అవర దిక్సతి కట్టినట్టి సాగరమను పుట్టంబుతుది వ్రాఁత మొగడ యనఁగ... ప్రభా. 1. 54.

మ. చెఱుఁగు ల్వ్రాత పసిండి వ్రాఁత మిసిమిం జిత్రాతి చిత్రంబులై...వసు. 5. 94.

4. చిత్ర లేఖనము, చిత్తరువు వ్రాయుట.

ఉ...నీ, శెచ్చెలితోడు సుమ్మి సభ నిక్కము చెప్పుము వ్రాఁత నేర్పుగా, కిచ్చెలువంబు గల్గు ఘనుఁ డెక్కడనే నొకడుండెనేని ... ప్రభా. 1. 144.

వ్రాఁతకాఁడు వి. (వ్రాఁత + కాఁడు.) వ్రాయు వాఁడు.

సీ. తళుకు బంగారు టెక్కలి వారువము జోడు బ్రతుకుఁ బ్రొద్దుల లెక్క వ్రాఁతకాఁడు... దశా. 2. 62.

సీ...లిపి కారకుండొప్పు లేకరియన వ్రాఁతకాఁడ నఁగను...ఆం. భా. 2. 187.

వ్రాఁతచావడి వి. (వ్రాఁత+చావడి.) వ్రాసెడిచోటు, గ్రంథకుటి. (శ. ర.)

వ్రాఁతపని వి. (వ్రాఁత + పని.) వస్త్రాదులయందు వ్రాసెడి చిత్రపుఁ బని, నకిషీపని.

గీ. పికిలి పూబంతి దంతపుఁ బిడికడాని, పోఁత యొరవంక మొలవంక పొంకపఱచి, తమ్మిడో దుమ్మి జోడు పాదనల హరువు, వ్రాఁతపని దుప్పటీ వలివాటు వైచి. కువల. 2. 4.

చ. మినుకు కడాని వ్రాఁతపని మేలరిగల్ పయిపై నటింపఁగన్...దశా. 7. 28.

వ. చౌసీతి బంధపు వ్రాఁతపని ప్రతిమల చుట్టంచు చందురుకావి దుప్పటి బంగరు చెఱంగుల వలె వాటులును...ప్రబంధ. 78.

వ్రాఁతబల్ల వి. (వ్రాఁత+బల్ల.) వ్రాయసకాండ్రు కాగితము లుంచుకొని వ్రాసికొనెడి నాలుగు కాళ్ల బల్ల. (వా. శ. ర.)

వ్రాఁతసాకిరి వి. (వ్రాఁత + సాకిరి.) పత్రములు వ్రాసికొను వానిచే రప్పింపఁ బడి పత్రము నందు సంతకము చేసిన సాక్షి. (శ. ర.)

వ్రాజము నం. వి. అ. పుం. గమనము, నడక.

వ్రాతము నం. వి. అ. పుం. గుంపు, సమూహము, మొత్తము.

వ. 1. శరీరశ్రమము, పాటుపడుట. 2. దిన భృత్యము, రోజు కూలి. 3. తాత్కాలికోద్యోగము.

వ్రాతీనుఁడు నం. విశే. (అ. ఆ. అ.) 1. రోజు కూలి వలన బ్రదుకువాఁడు, 2. సంఘజీవి, సంఘము వలన బ్రదుకువాఁడు. 3. త్రిమ్మరుల గుంపునకు సంబంధించినవాఁడు. (విల్యమ్సు.)

వ్రాత్య నం. వి. అ. స్త్రీ. జాతి భ్రష్టుని కూఁతురు.

వ్రాత్యస్తోమము నం. వి. అ. పుం. విధి విహితము లయిన సంస్కారముల నాచరింపక పోవుట చేతఁ బోయిన యధికారమును మరల గలిగించు కొను టకై చేయు యజ్ఞ విశేషము.

వ్రాత్యుఁడు నం. వి. అ. పుం. 1. ఉపనయనాది సంస్కారములు లేని ద్విజుఁడు, జాతి భ్రష్టుఁడైన ద్విజుఁడు. 2. నీచపురుషుఁడు. 3. శూద్రునకు క్షత్రియ స్త్రీయందు బుట్టిన పురుషుఁడు.

వ్రాయసము వి. (√వ్రాయు.) 1. వ్రాఁత. (శ. ర.)
2. ఉత్తరము, జాబు.
ఆ. కూర్మి నతని నెదురుకొని కౌఁగిలించి యే, కాంత మండపమున నధివసించి. యటఁగుశలంబు నేమ మరయుచుఁ దండ్రి, వ్రాయసముఁ జూచి భక్తినంది యందు. జై. భా. 8. 82.
3. ఆజ్ఞాపత్రము.
మ. విభవేంద్రుండు విరూరి శాసన మహావిఖ్యాతి రామానుజ, ప్రభు వేదాద్రి లిఖించు వ్రాయసము లౌరా పెద్ద సంగావనీ, విభుచిత్తంబు నెఱింగి గఁటమురవల్ విద్యావధూ నూపుర, ప్రభవప్రౌఢ ఝుళం ఝుళారభటి సౌభాగ్యంబు దీపింపగన్. పాండు. 1. 81.

వ్రాయసకాఁడు వి. (వ్రాయసము+కాఁడు,) లేకరి, వ్రాఁతకాఁడు.
సీ...లిపికారకుఁ డొప్పు లేకరి యన వ్రాఁతకాఁడ నఁగను వ్రాయసకాఁడనంగ...ఆం. భా. 2. 187.

వ్రాయి వి. (వ్రాయు. బ. వ్రాలు.) 1. అక్షరము, వర్ణము.
క. సుకుమారము శ్రుతి సుఖదము, నకళంకము నైన వర్ణమాద్యక్షర సృష్టికి రెండవ వ్రాయి సుమీ, సుకర ప్రాసంబనంగ సులభము కృతులన్. కావ్యా. 7. 74.
గీ. సకల జగదింద్ర జాలంబు నెఱపు మాయి, యమ్ములకు నెల్ల మొదలియచ్చైన వ్రాయి, కొలుచు వారల పాలిఁటి తలఁపురాయి, రావణానుజ దాయి శ్రీరంగ శాయి. వాల్మి. 2. 81.
సీ అణి ముత్తెముల సోయగము మించిన వ్రాలు వరుసతో నిరుగేల వ్రాయనేర్చె ... విక్ర. 1. 50.
సీ. అల చుక్క లనియెడి వలరాజు గెలుపు వ్రాల్దెలియఁ బూసిన మషీ లేప మనఁగ...పారి. 2 34.
2. రేఖ, గీత.
ఉత్సాహ. చేతి వ్రాలు చూచి యిది యశేష రాజ్య విభవ భోగాతిశయము గలిగి యలరు ననియు ...కళా. 6. 198.

వ్రాయించు స. క్రి. (√వ్రాయు.) 1. లిఖింపఁజేయు. వ్రాయునట్లు చేయు.
క. మించుతమిఁ గణజముల్ దెలుపించుచుఁ గైజీతములకు వేర్వేరన్ వ్రాయించుచు నెల కొలువునకుం బంచి యిడుచు మందుగుండు బాణము లెల్లన్. కువల 2. 5.
2. చిత్రింపఁజేయు.
గీ. మగని మగువను వ్రాయించి మదిఁ దలంచు, నిషధ రాజును దన్నుఁగా నీరజాక్షి ... నైష. 1. 74.
క. వనిత చతుర్జాతి వయో, వనజాక్షుల బంధ వైభవము భద్రుని దత్తుని గూచి మారుఁ బాంచాలుని వ్రాయించెన్ గృహంబు లోపలి గోడన్. కాళ. 4. 15.

వ్రాయు స. క్రి. 1. లిఖించు.
చ. శతధృతి వ్రాసినట్టి లిపిజాల మనర్థము గాని యట్లుగా ... నైష. 1. 55.
గీ. వ్రాయ నేర్చిననాఁడె సద్వర్ణసమితి, వర్థినర్థులు ప్రబల వ్రాయంగ నేర్చె ... విక్ర. 1. 49.
గీ. సకల సీమంతినీ లోక సమితిశాయి, భాగ్యవర్ణావళులు వ్రాసెఁ బద్మగర్భుఁ, డనఁగ .... ఆము. 5. 10.
2. గీయు.
శా. ఈ లాతంబున వ్రాయఁ బట్టణము లో నీ సాదుకల్ మెట్టఁగా, నేలోకంబున నేగ సులభంబు... విక్ర. 2. 7.
3. చిత్రించు, (రంగుతో) బొమ్మవేయు.
గీ ఒరగి రతిదేవి పాలిండ్ల నొత్తగిలిన, యించు విలుకాని వ్రాసినారిడుపు నందు ... నైష. 7. 150.
చ. వనిత కుచద్వయంబు పయి వ్రాసిన కుంకుమ పత్రభంగముల్ ... పారి. 1. 113.

చ. అదిమొద లీ వధూటి విరులంటదు కస్తురి గీరు
బొట్టు పెట్టదు పువుఁదోట డాయదు పటంబులు
వ్రాయదు వీణచెంతఁ జేరదు నెనరైన
చిల్కను గరంబున దాలిచి ముద్దటంచుఁ దాఁ,
గదియదు కంజకాండ కరకార్ముక కర్మహతా
హతాంగియై. కువల. 3. 78.

4. రాయు, సంఘర్షణము చేయు.

క. నేల బదాంగుళి వ్రాయుచు, బాలామణి నిల్చెఁ
దలిమ పర్యంతమునన్ ... నైష. 7. 164.

ఎ. గీ. ... నాగకన్యలతోడి కలహ,మునకుఁ గాల్
ద్రవ్వెదవొ లేక బొటనవ్రేలఁ, బుడమి వ్రాసెద
విదియేల పువ్వుఁబోఁడి. దశా. 2. 324.

వ్రాయఁగా రానిది = బూతు.

గీ. జపము పన్నంపు చెలుఁగును జరుపు పతనిఁ,
జేరి వేఱొక వికచ రాజీవనేత్ర, మొగము
మొగమునఁ జేరిచి నగవులొలుక, వ్రాయఁ
గా రాని పలుకులు పలికెనపుడు. చిత్రభా.
3. 30.

వ్రాలు[1] వి. 1. సంతకము.

గీ. వ్రాసి నాతండు తుదిఁ దన వ్రాలు పెట్ట, నమ్మఁ
గల పత్ర మిదియంద్రు నాగరికులు .... విజ్ఞా.
3. 109.

సీ. కలుగు విద్వజ్జనంబుల నెల్లఁబట్టి తెప్పించి
యత్యాగ్రహ భీమకర్ముఁడై, 'శివాత్పరతరం
నాస్తి' యటంచును వ్రాలు పెట్టించు ...పరమ.
5. 350.

(1072.) దా. శా. 1102.

(1072.) దా. శా 1104.

2. అక్షరములు. (వ్రాయి శబ్దమునకు బహువచన
రూపము.)

ఆ. నీటి వ్రాలకరణి నేటికి దోడ్తోన, సృష్టి నష్ట
మయ్యెఁ గష్టమనుచు ... వరాహ. 11. 22.

గీ. వెలసె నుభయాన్వయంబులు వృద్ధిఁబొంద
వ్రాలుఁ బ్రాలును గల మంత్రి ప్రోలమంత్రి...
భీమ. 1. 45.

3. రేఖలు.

క. అఱచేత వ్రాలు గను నత్తఱిఁ బడె నొక
యంపకత్తె ... ఆము. 6. 74.

క. అఱచేతి వ్రాలుచూచిన, దొరయొందును లేని
దొడ్డ దొరఁ జేకొని .... నీలా. 1. 87.

వ్రాలు[2] అ. క్రి. 1. పక్షి మొదలగునవి క్రిందికిదిగు.

ఉ. .... పురవరోపవనంబులు. సొచ్చి యిచ్చఁ బూ,
గుత్తుల వ్రాలి తేనియలు కుత్తుక బంటిగఁ
గ్రోలి లీలమై, నొత్తిలి మ్రోయుచింపు దళు
కొత్తుచు మందు మదాలి దంపతుల్. విక్ర.
1. 94.

సీ. ఘనసాను శృంగ శృంగాటకంబులఁ గాంచి
యమరులు హేమాద్రి యనుచు వ్రాల ...
మనుచ. 3. 11.

ద్వి. పిండావన్న శేషముల్ ప్రిదుకల మెసఁగి,
యొండొండ వ్రాలుచు నున్న ఘూకములు ....
ద్వి. హరిశ్చ. ఉ. 1642.

2. దుముకు, ఉఱుకు.

ఉ వాఁడును గంటిఁ బోకుమని వ్రాలె మహిన్
విటపాళి నుగ్గుగా ... ఆము 6. 21.

3. పడు.

ఉ. క్రంగన ఘంటపైఁ గోడపు వ్రాలుట యెన్నఁడో
నాఁటమండియున్, సంగరముం గరంబుగ మనం
బున భావన నేయనైరి .... మహీపతుల్. నైష.
3. 25.

సీ. ముడి విప్ప నడుగుఁ దమ్ములపైనె వ్రాలు
పెన్నెఱులు దేంట్లగుట సందియము గలదె ...
ఆము. 2. 30.

సీ. పై మిన్ను వ్రాలినఁ బదరని ధైర్యంబుఁ గట
కటా కలఁచి చీకాకుచేసె .... చంద్రా. 4. 96.

గీ. మును గళావంతుఁ డానతిచ్చిన సుభాషితము లిఖించిన చీటి దోర్దండచండ, మండలాగ్రంపు టొఱలోన మాటి యుండెఁ, గాన నది నేల వ్రాలుటఁ గని యతండు. శుక. 1. 121.

4. కూలు.

ఉ. వాలిక దొడ్డ నారసము వజ్రము శైలముఁ దాఁకు నాకృతిన్, ఫాలము మీఁదఁ దాఁకిన నిభంబు వెసంబడి కొమ్ము లూఁతగా, వ్రాలుడు వర్ధచంద్ర రుచిర ప్రదరంబునఁ ద్రుంచె బాణ వి, ద్యాలసితుండు గ్రీడి భగదత్తుని కంఠ మకుంఠితోద్ధతిన్. భార ద్రోణ. 1. 358.

చ. ఘనశర వేదనల్ బలియఁగా వనకుంభిని వ్రాలి యున్న య మ్మునిని యుగళంబు దొట్రుపడ... రాఘవ 1. 27.

ద్వి. చావుతో సరిపోల్పఁజను మూర్ఛ నొంది, భూవర పుత్రుఁడు భూమిపై వ్రాలె ... ద్వి. హరిశ్చ. ఉ. 1820. పం.

5. ఒఱగు.

ఉ. వెట్టన యాపగాసుతుఁడు నేలకు వ్రాలెనవంగ విన్నవా, కట్టఁడి వీనులేమి విను కాఱియ కోర్వవు .. భార. భీష్మ. 1. 65.

గీ... తల్లడిల్లి, వారలందఱుఁ దలలటు వ్రాలవైవ, నింద్రజితుఁ డంత తండ్రితో నిట్టులనియె భా. రా. యు. 201.

గీ. పూల పానుపుపై వ్రాలి వాలుఁగంటి ... నీలా. 2. 33.

6. వంగు.

గీ. వరసి వ్రాలిన బొమలెత్తి పరమవృద్ధు....హర. 2. 48.

ఉ....పాంథ్యవారి భృత్కాదళముల్ దమోదళ యుతంబులునై గొల పండి వ్రాలెఁ బూర్ణెందుని పేరఁ బ్రాచి..పారి. 2. 41.

క. వ్రాలిన ఱెప్పలు వెతఁగై, వ్రాలిన హృదయాంబుజంబు వసుమతి మీఁదన్, వ్రాలిన చూపులు...సారంగ. 2. 255.

7 పక్షపాతము వహించు.

క. కావునఁ గౌరవ పాండవు, లీ వసుధకునై పెనంగు టెగ్గే దైవం, బేవంక వ్రాలె వారిక, పోవుంగా కిది నరేంద్ర పొగులకు మింకన్. భార. భీష్మ. 1. 43.

సీ. దేవల సప్తగోదావరీ తీరైక వాసుండు మన వంక వ్రాలెఁ జువ్వె...భీమ. 3. 215.

8. నమస్కరించు.

సీ. అనఘ నేఁ దురగంబు గొనివచ్చు నందాఁక నంగ రక్షకుఁడవై యధిపుఁ గాచి...

గీ. యుండుమని మాద్రి పుత్రుల నుపచరించి, ద్రౌపదికిఁ జెప్పి మఱియును దానవారి, యదుగులకు వ్రాలి యద్దేవు ననుమతమున, నరిగె ననుమోదమున యౌవనాశ్వ పురికి. జై. భా.

ఉ...నొవల్ తదంఘ్రులం, దుండరొదన్ మహా గిరులు హోరనఁ బ్రస్తుతి వ్రాలి ... అము. 6. 47.

9. క్రుంకు.

సీ, అతి దరిద్రాణ దేహద్యుతి ప్రాణమై ప్రాలేయ కిరణ బింబంబు వ్రాలె...నైష. 8. 5.

గీ. పూదెయనఁ గ్రుంకు కడలిలోఁ బ్రొద్దు వ్రాలె ...నీలా. 3. 3.

ఉ. కూళతనంబునం బ్రభులకుం దను మర్దన మాచరించుచున్, వ్రాలుడు ప్రొద్దుతోడ గృహ వాటికిఁ జేరునతండు నిత్యమున్ ... శుక. 2. 363.

10. అతిశయించు.

క. ఆలోఁ గర్ణుని చేతం, దూలని చతురంగములను దొరలను ధరణీ, పాలమన మొనలఁ గావను వ్రాలిన దర్పమున మెఱయు వడముడిఁ దక్కన్. భార. కర్ణ. 2. 45.

ఉ. తారకు డన్మహాసురుఁడు తామరసాసన దత్తమైన దు,ర్వార వరానుభావమున వ్రాలి త్రిలోకము నేలుచుండు...హర. 3. 3.

క. వాలి నిరాతంక మహా, కేలిని వారింపఁగరుణ క్రేఁగంట నిడన్, వ్రాలిన వారని మీకడ, కేలిన వాఁ డనిచె నను మహీవరులారా. చంపూరా. 6. 17.

11. విజృంభించు.

ఉ. చిచ్చఱ కన్ను మూసికొని చేతిత్రిశూలము డాఁచి లీలమై, వచ్చిన రుద్రుచందమున వ్రాలుదు పీవరిలోన పోర్వఁగా, వచ్చునె విన్న నెట్టి మగవారికి...భార. భీష్మ. 3. 300.

సీ. పెనుగొండ కడ వ్రాలి పిక్కళ్లు మొదలైన ప్రతిపక్షులను హతాహతముచేసి ... జై. భా. 1. 45.

12. వ్యాపించు

సీ. కదలి కరళ్ళ రాయిడిఁ గిడ్పడి తటాంత వనరాజిమై నంటి వ్రాలె ననఁగ...వసు 5. 36.

క. మేలిమి సంధ్యారాగము, వ్రాలిన చీఁకటియుఁ గలసి వరుణుని వంకన్, నీలముఁ గెంపును నతికిన, పోలికఁ జూపట్టె నటనభోమణి తలఁగన్. మొ. రా. అయో. 7.

13. ప్రకాశించు.

సీ. వలుద చీఁకట్లలో వ్రాలు చుక్కలు వోలె వేణీభరమ్ములో విరులు వ్రేల...ఉ. హరి. 5. 276.

14. ప్రసరించు.

సీ. పైపై మహాశ్చర్య పర్యుత్సుకంబులై తన మీఁద నృపుల నేత్రములు వ్రాల ... నైష. 4. 134.

క.... వసుమతి మీఁదన్, వ్రాలిన చూవులు ... సారంగ. 2. 256.

15, సంభవించు.

గీ. రాజు లేని కతంబున రాష్ట్రములకు, నన్నిటికి బాధగా ధరిత్ర్యంతరమున, వ్రాలె నలువది యేడులవగ్రహంబు...కాశీ. 5. 268.

16 ప్రసిద్ధి కెక్కు.

ఉ...బోరిలో, వాడిమిఁ గొంతకాల మిలవ్రాలుట లావరి యాట...ఆము. 6. 21.

గీ. వ్యసన సప్తక మెప్పుడొపఁ దవి యెఱిఁగి వాని వర్ణించి ధరనెల్ల వ్రాలియేలి, సార్వభౌమత్వమందె వజ్జనవిభుండు ... కేయూర. 4. 203.

17. తగ్గు, క్షీణించు.

క. పొంగుచు మూఁడు జగంబులు రంగెనఁగఁగ నేలుచుండి వ్రాలని బలుశ్రీ, వింగేరెడు నీకిపుడా, బంగరు చిటిపాప చెలిమి పాటింపలదే. అ. రా. అర. 32.

18. మూర్ఛిల్లు.

సీ. అరదంబుపై వ్రాలి యాలోన దెలిసి తన్నేసి వాతనిఁ బడనేయువారు .... భార. విరా. 3. 169.

19. చచ్చు, మృతినొందు.

సీ. ఘనభేరికా ధ్వనుల్ విని గుండియలు వ్రేల వ్రాలు మల్కాలకు గోలీలు సేసె. వసు. 1. 46.

సీ. భర్తృ జామాతృ సౌభ్రాత్రాదు లాజిలో వ్రాలుట కొలలు విబ్బ్రల కతన ... రంగా. 3. 236.

వ్రాలుచు (ల్చు) స. క్రి. (√వ్రాలు.) వ్రాలఁజేయు, క్రిందికి దించు.

ఉ. వాసవుఁ డొయ్య నొయ్య నల వ్రాలిచె జెప్పలు వేయుఁ గన్నులున్ ... నైష. 7. 48.

గీ అనిన విని యును వ్రాల్చె పక్ష్మాంచలములు, జాల ... నైష. 5. 101.

ఉ. ... నృపాలు రొండొరుల్, జెప్పలు వ్రాల్చి కొంతయు మఱిన్ దనివారక చూడ నంతన, యొప్పుల కుప్ప మెప్పగు శుభోదయ వైభవ లీల రంజిలన్ ఇందు 5 98.

2. పడఁజేయు.

ఆ. పుత్ర, నిమ్మవంప వ్రాల్చి నేనేర ననియొ నీ. విట్టు క్రిందు మీఁదు నెఱుఁగకునికి. భాగ. పూ. 10. 877.

సీ. వాలాగ్రమున గిరుల్ ప్రాల్చె నీతనిధైర్య సంపద కిఁక నెవ్వి సాటి యనుచు ... ఉ. రా. 1. 8.

3. కూలుచు.

సీ. ... వడిఁగల తేజీలఁ బుడమి ప్రాల్చి ... ఉ. రా. 4. 350.

4. వంగఁజేయు, వంచు. (మేరువును ధనువుఁగాఁ జేసి వంచినాఁడు.)

సీ. బర్హిర్ముఖార్థమై పర్వతేశు నితండు దాల్చి నాఁడితండు ప్రాల్చినాఁడు ... ఉ. హ. 180.

గీ. ప్రాల్చె నెమ్మోము లజ్జాభరంబు పేర్చి ... హర. 3. 81.

5. తొలఁగఁ జేయు, తొలఁగించు.

మాలిని. ... నీ, యన్నకు మృత్యువై నన్ను నెఱుంగవె ప్రాణము లిప్పుడు ప్రాల్చెద నం,చున్నత శాత కృపాణముఁ ద్రిప్పుచు ... మార్క. 1.37.

క. నవలా కుచరేఖలకున్, నవలాకుచ రేఖ లీడు నకు రాకున్నే, యవనీ జనములు మఱి గా, రవ మెడలఁగ వీపుతోలు ప్రాల్పకయున్నన్. చంద్రా. 2. 124.

ప్రాలించు న. క్రి. (√ప్రాలు.) ప్రాలఁజేయు, వాలించు.

సీ. పాలిండ్ల దనువెడ ప్రాలింపఁ జెన్నొందు ననదుఁ గాఁ దీఁగె యల్లాడు చుండ .... భార. విరా. 4. 26.

ప్రాసి ప్రాయక అనమా. క్రి. సగము ప్రాయుచునే, ప్రాయుట పూర్తి కాకుండఁగనే.

సీ. ... కులశైల తనయ చెక్కులయందు మకరికల్ ప్రాసి ప్రాయక వచ్చె వాసుదేవుఁ,డు ...దశా. 7. 10.

ప్రి

ప్రిక్కు వి. కలుగు, విరియుట యందలి ధ్వని కనుకరణము.

ద్వి. ప్రక్కలై మేనెల్ల ప్రిక్కున విరియ... బస. పు. 7. 415. పం.

ప్రీ

ప్రీడ సం. వి. అ. స్త్రీ. 1. లజ్జ, సిగ్గు. 2. అడఁకువ, వినయము.

ప్రీడనము సం. వి. అ. న. 1. లజ్జ 2. అడఁకువ.

ప్రీడము సం. వి. అ. పుం. ప్రీడ.

ప్రీడితము సం. విశే. (అ. ఆ. అ.) సిగ్గుపడినది.

ప్రీలు అ. క్రి. బ్రద్దలగు, భేదిల్లు.

క. ఒదవిన కినుకం గొదగాని, గదగొని హాలధరుఁడు రథము కండ్లును నొగలుఁ, జదిపి పతాకయు సారథి. విదారణము చేసి మిన్ను ప్రీలఁగ నార్చెన్. ఉ. హరి. 4. 246.

చ. చటుల కృపీట సంస్థిత రసాస్థలి ప్రీలకయుండ గార యిచ్చుటకును బోలె ... మనుచ. 6.108.

మ. కని యత్యుద్ధతి శంఖ మొత్తుటయు ..., విని యోగంబులు దప్పె భూత చయముల్ ప్రీలెన్ దిశా భాగముల్. హర. 7. 157.

ఉ. మాళవ మాగధుల్ వలపు మార్గణ మొక్కటి పెక్కురూపులై, ప్రాలిన వాజి రాజి మహి ప్రాలె రథధ్వజ పాళి నుగ్గులై, ప్రేలె భట చ్ఛటాంగములు ప్రీలె మదావళ దంత కుంభముల్, గూలె .... రా. వి. 7. 10.

2. నశించు. చెడు.

శా. ఆలో మాయ ఘటించి యా దితినుతుం డాభీల కాలానల, జ్వాలో దగ్ర విషంబుగ్రక్కుచు ఫణ వ్యాకీర్ణ రత్నప్రభల్, క్రాలన్ గ్రూర భుజంగమై యరుగు దేరంజూచి యమ్మాయ వే,ప్రీలం జేసె మునీంద్ర సూచిత మహా విద్యా ప్రభావంబునన్. రాజ. చ. 2. 80.

క. వాలంపతాఁకువకు ధృతి, వ్రీలఁగ హాహాత యనుచు వెలువడు తన్మహార్త్యాలాపమునకు. వా జన, పాల కులోత్తంసు గుండె భగ్గునఁ గలఁగెన్. రాఘ. 1. 22.

వ్రీలి(లు)పడు అ. క్రి. (√వ్రీలు.) సత్వహీనమగు, దౌర్బల్యము నొందు.

క. అనల సుతుఁ డనల కణములు, పెనఁగొన నమరారి దూత వ్రీలి పడంగాఁ, గనుఁగొని...కు. సం. 10. 540.

వ్రీల్చు(లుచు) స. క్రి. (√వ్రీలు.) చీలుచు, బ్రద్దలు చేయు.

వ. ... మిమ్ము వాలుకలు గోయక సెలవులు వ్రీల్పక ప్రాణంబులు గొనక యెట్లు సైరింప వచ్చు ... నైష. 7. 88.

వ్రీళ=వీడ సం. వి. అ స్త్రీ. లజ్జ, సిగ్గు.

శా. .... బాలా రత్నము కేళికాకుతుక సామర్థ్య క్రియా దూరిత, వ్రీళా సూచక సానురాగ వికస ద్వీక్షారుచుల్ మీఱఁగా ... దశా. క. 66.

వ్రీహి సం. వి. ఇ. పుం. 1. వరిధాన్యము (వడ్లు.) 2. ధాన్యపు గింజ, వడ్లగింజ.

వ్రీహికాంచనము సం. వి. అ. న. ధాన్య విశేషము, ఒక విధమగు కాయధాన్యము, మసూరము.

వ్రీహిరాజికము సం. వి. అ. న. కంగువు, కొఱ ధాన్యము.

వ్రీహ్యాగారము సం. వి. అ. న. ధాన్యపుకొట్టు.

వ్రే

వ్రే వి. గొల్లకులము, ఆ కులమునకుఁ జెందినవాఁడు.

ద్వి. వెరవునఁ బాలించు వ్రేఁడు నతఁడ ... బస. పు. 4. 69. పం.

గీ. వీఁడెపో వ్రేల గీముల వెన్న జున్ను, గములు గొల్లఁగ మెక్కిన గండిదొంగ ... నీలా. 3. 52.

వ్రేఁకటము వి. వ్రేకము, భారము.

ఉ. పెన్నలి వ్రేలఁగాఁ బిఱిఁది వ్రేఁకట మొయ్యనఁ గ్రింది కీడ్వఁగాఁ, జన్నుల మీఁదఁ గ్రిక్కిఱిసి సందెటి దండలు పొంత నిక్కఁగాఁ, సన్నపుఁ గౌనుదీఁగ గడు సన్నముగా ముని వ్రేళ్ళ నిలిపతాఁ, జొన్నలు గోసెఁ జేతులను బొప్పిక యొప్పెడు కొమ్మ కొమ్మలన్. ద్వా. 3 184.

వ్రేఁకటి=వేఁకటి వి. (వ్రేఁగు+కట్టు) గర్భము, చూలు. (సంధిని వర్ణలోప వర్ణాదేశములు.)

ఉ. వ్రేఁకని బండివానికిని విప్రునికిం బతికిన్ వివాదికిన్, వ్రేఁకని మోపువానికిని వృద్ధునకుం గడుఁ జిన్నబిడ్డకున్, వ్రేఁకటియాఁడు మానిసికి వేఁడుబు వానికి దవ్వుగొంటుకుం, దేఁకువతోఁ దొలంగు నది తెల్లముగా నెదురేగుతెంచినన్. విజ్ఞా. 2. 16.

ఉ. శాశ్వత కీర్తులన్ దిశలు సారణసేయఁ దలంచు సర్వభూ, మీశ్వర భామినీ జనము నెల్ల బమల్ గొన నిచ్చగించు నీ, విశ్వము నేలుకోఁ దివురు వ్రేఁకటి కోరుకులందు నాది గ.ర్భేశ్వరుఁ గుశిలోన ధరియించిన యట్టి మహానుభావతన్. పి. శకుం. 4. 67.

వ్రేఁకఁదనము వి. (వ్రేఁక+తనము వృత్తిని వర్ణవికారము) 1. గౌరవము, గొప్పతనము.

క. కని కొలువు సేసికొని మాలిని నాఁ జనిసాధ్వి యిది మలిమసవృత్తం, బున బొంతఁ బోవ దెన్నఁడు, నను వ్రేఁకఁ దనంబు దోఁచునట్లు చరింతున్. భార. విరా. 1. 166.

2. బరువు, భారము.

ఉ. ఒక్క శరాసనంబు దగ నున్నది యెక్కుడు లావు చూడ్కికిన్, వెక్కసమైన రూపమును వ్రేఁకఁ దనంబును గల్గి చేవమై, నెక్కుడదివ్వ నెవ్వరికి నేగతి మానముగాక ... భా. రా బాల. 300.

సీ. తారాచలము వేఁకఁదనమెంత వింశతి బాహుని చే నెత్తువడియె నట్టె ... కు. సం. 8. 248.

(ఇది 1. 2. అర్థముల కుదాహరణము.)

ద్రేఁక విణ. 1. భారవంతము, బరువైనది. (కర్మధారయమునందు దీనికి నిగాగమము నిత్యముగా నగును.)

వ. ... ద్రేఁగు లాఁగలేక మూఁగి వీఁగి ద్రేఁకలగు మ్రాఁకుల ప్రోకలకుఁ బేఁటలగు పెన్దోఁటలును... భాగ. 8. 447.

క. ...అతం, డాఁకగొనక యతని ధనువు, ద్రేఁకని ఖల్లమువఁ ద్రుంచి వెస డగ్గఱియన్. భా. ద్రోణ. 1. 201.

ఉ. వేనలి పాటపాట నర వెంద్రుకతోఁ దిలతండులాన్వయ, శ్రీ నటియింపఁ గై సడలి ద్రేఁకని చన్నులు పాలపంకలై, కావసి యార్పవాలుఁ దెలి కన్నులఁ గల్కితనంబు వీడ్కొనన్, మానిని హస్త మూఁది యొకమంజుల భాషిణి వచ్చె వీథికిన్. కాశీ. 7. 159, విజ్ఞా. 2. 16.

2. పెద్దది, అధికము.

ఉ. ఆఁక యొకింత లేక వివృతాస్యరటత్స్ఫుట వహ్నికీలముల్, దాఁక దిగంతముల్ గమియ దౌతలు దీటుచు వాఁడికిన్కఁ జే, రాఁకలి నీ జగత్త్రియము నాహుతిచేయఁ దలంచెనో యనన్, వీఁకఁ గడంగి కృత్య యొక ద్రేఁకని శూలముఁ గేలఁ దాల్చుచున్. నృసిం. 4.133.

సీ. ద్రేఁకని యలుక కలిఎంచి మంచము కోఁడు గౌగిలించుచొకమ్మ గాని వింత ... కువల. 5. 85.

చ. ... సర్వ భూ, జనములు సన్నుతింప విలసన్మతి బంధులు సంతసింప ద్రేఁ, కని విభవంబు పెంపెసఁగఁ గట్టె సుతున్ యువరాజ పట్టమున్. పి. శకుం. 4. 156.

సీ. కలదె యీ చందంబు చెలు లెవ్వరికి నృపోద్భవుల కానోపుదు రవయవముల, తీరునై ద్రేఁకని తేజంబుగడిఁదియై పొలుపారు దర్పంబుఁ బొల్పెఁ జూడ... హరి. పూ. 9. 5.

ద్రేఁకన వి. (√ద్రేఁక.) భారము.

చ...దృ, ష్టికిఁ గడు ద్రేఁకనై తనదు చెల్వులుఁ జుట్టలుఁ దాను సంతసం, బు కలిమి నేచి మిన్నడిచి పుణ్య పరావృతుఁడై వెలింగెడున్. భార. స్వ. 1. 25.

సీ....అత్యద్భుతంబు, నగు కృష్ణ దుష్కర వ్యాపార మాత్మకు ద్రేఁకనై వెలసిన విబుధనాథుఁ, డా త్రిదివమున... హరి. పూ. 7. 190.

గీ. నిడివి గాఁగ బ్రదుకు విడువంగ ముడువంగ, ద్రేఁకనైన కలిమి వృద్ధిఁ బొందు ... కాశీ. 6. 199.

ద్రేఁకము వి. భారము, బరువు.

ఉ. కాకర పండు వంటి జిగి గల్గిన మేలి పసిండి ధాత్రికిన్, ద్రేఁకము ద్రవ్వి పోసినను వేయి యుగంబులు చెల్లు ధాన్యముల్, కోఁకకుఁబట్టెడమిన్నను పోకొక కల్పము పట్టుఁజాడ్కి పే, రేఁకటి వీర వైశ్యపతు లిండ్లు గనుంగొనవొప్పు నప్పురిన్. రాజ. చ. 1. 50.

చ. చనుఁగవ ద్రేఁకమున్ జఘన చక్ర భరంబును మోవలేక...పారి 4. 24.

ఆ. కోర్కి ద్రేఁకమునను కులశైలమును బోలె, నిశ్చలత నతండు నిలిచెఁ గాక, భృకతపంబు వలనఁ గృకుఁ డతం డొకమంద, పవను చేత నెగసి పాఱఁడెట్లు. కవిక. 6. 40.

విణ 1. పెద్దది, గొప్పది.

ఉ. తాఁకినఁ జూచి వాఁ డతనిఁ దారసిలంగ రథంబు డోలి నీ, యాఁకకు నిల్వ దీ యరద మన్నఁ బిటిఁదికిఁ బోవఁగా నొగల్, దాఁకెడు దేవదంతిఁ బడఁ బాఁకె దురంబునఁ దొల్లి నావుడున్, ద్రేఁకపు నారసంబుల హరించె నతండు శతాంగ వేగమున్. రామా. 8. 168.

గీ. కౌను గడగడ వడఁక ద్రేఁకపుఁ బిఱుందు, భారమున నెన్నడలు తొట్రుపడఁ దటాక, మవని కన్యక వెలువడి యధిపుఁ గూడి, దరిని నిల్చిన సకియ లందఱును జేరి. ఉ. రా. 6. 114.

చ....యే, వెరవున నిల్చు దీని వగు ప్రేఁకపు
గుబ్బల ప్రేఁగునన్ జదల్, దొరసిన యట్టి
నెన్నడుము తోరపు నల్వ కడంక మెచ్చితిన్.
యయా. 4. 46.

2. అధికము. (ప్రేఁగు యొక్క రూపాంతరము)

వ. రక్కసి యొడయని బెడిదంబున కోర్చియతని
ప్రేఁకంబులైన మూఁకల నేలం గూల్చి యంత.
యయా. 3. 36.

3. దుర్భరము, దుస్సహము.

ఉ. కాఁక నెదిర్చి సంగర ముఖంబున హెచ్చిన
రాజ వంశమున్. గూఁకటి వేళ్ళతోఁ బెఱికి
గోత్ర వధంబును జేసినట్టి యా, ప్రేఁకపుఁ
గీడుగాక ప్రజవేఁచఁ దలంచిన గోరు చుట్టుపై,
రోఁకటిపోటు చందముగ రోసి జమల్ ననుఁ
బాచి కట్టరే. జై. భా. 1. 64.

ఉ. కానఁగ రాని దుఃఖములు గాంచఁగ వయ్యెడు
మత్త బంభరీ, గానము పూను నీ సురభికాల
మదేటికి ప్రేఁక మయ్యెనే...గంధ 1. 97.

ప్రేఁగడరు అ. క్రి. (ప్రేఁగు+అడరు.) భారపడు.

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము, తెఱచుచు ప్రేఁగ
డరి సొగసి త్రెళ్ళి వివశుఁడై, యఱచిన
నోడకుమని హరి, నెఱి నక్కఁగఁ ద్రోచియెత్తె
నెనయంగఁ గృపన్. భార. ఉద్యో. 3. 301.

ప్రేఁగడుపు వి. (ప్రేఁక+కడుపు.) స్థూలోదరము,
పెద్ద కడుపు.

చ...గారి ముందఱన్, గురువులు వాఱు ప్రేఁగ
డుపుఁ గుజ్జుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడిన్.
వీర. 1. 5.

ప్రేఁగు అ. క్రి. 1. తపించు.

చ. చెదరక వామనంబు వృషశేఖర నీయెడ నిల్చి
మన్మథ, ప్రదర పరంపరా నిహతి పాల్పడి
ప్రేఁగెడు...మనుచ. 6. 94.

సీ. తడవుల నుండియుఁ దపము సేయఁగఁ బూని
మణికంఠరుఁడు పాట మాని యునికి, మదవాన
ఖేదంబు వదలయింపఁగ లేక ప్రేఁగుచున్నవి
నాదు వీను లిపుడు...కళా. 2, 53.

గీ....దైవకృత్యంబులకును, విఙ్ఞవీఁగుట ప్రేఁగుట
వెఱ్ఱితనము...దశా. 2 418.

2. బాధపడు.

గీ. విశ్వ మందిర యిందిర వివిధ గతుల, వారిచే
నిట్లు మదిఁ గ్రాఁగి వగల ప్రేఁగి, విరహ శిఖ
నావఁ దరమె యే కరణినైన, నీ కరుణ లేక
యంచుఁ గన్నీరు నించు.. లక్ష్మివి. 4. 105.

వి. భారము, బరువు.

ఉ. ఎందును నెవ్వరుం బడని యెంతయుఁ గష్టము
పాటు వచ్చినం, గొందలమంది పాండువిభు
కోడలు దవ్వుల నున్న నన్ను గో,విందుఁడ
కావుమంచుఁ బలివిఁచుట యీఁగఁగ రాని
యప్పుఁ బో,లెందలపోయ ప్రేగయి చలింపక
యున్నది యెప్పుడున్ మదిన్. భార.
ఉద్యో. 2. 129.

క. రేలుం బగలును మొగమున, ప్రేఁలుచుఁ బతి
వాయకున్న ప్రేఁగునలో... అ,శ్వాలిక మొగ
మెత్తదు...కు. సం. క. 650.

విశే. 1. భారము కలది, బరువైనది.

ఉ. వేడుక వేల్పు దొయ్యలుల ప్రేఁగు చనుంగవ
మీఁద మన్మథ, క్రీడల వ్రాలి నిద్రల సుఖించి
ప్రభాతములందు.. హరి. ఉ. 10. 291.

2. దుస్సహము.

సీ. చూపతెల్లను దన రూపంబు చూడ్కికి ప్రేఁ
గైన నత్యంత విస్మయంబుఁ బొందుచుండ....
భార. విరా. 1. 211.

ప్రేఁగుఁదనము వి (ప్రేఁగు + తనము.) బరువు,
భారము.

వ. ఒక్క యింటి మచ్చెకంటి పంచాశద్వర్ష దేశీయ పలిత పాఠంబైన వేణికాభరంబు గైవడ ముదుసలి చక్రవాకంబులతో నెక సక్కెంబాడు వీఁగు చన్నుల వ్రేఁగుదనంబునఁ దన తనూవల్లి జలదరింప. భీమ, 2. 110.

వ్రేఁగుప(వ)డు అ. క్రి. (వ్రేఁగు+పడు) బరువెక్కు, ఇరువు కలవగు.

గీ. ఒంటొరుపుల లేఁజెమటలు నూని వ్రేఁగు, వడిన చాడ్పున నవయవ భంగులందుఁ, దగిలి మఱపునఁ దడయు... భార. విరా. 5. 195.

క. నీవ నిను నెఱుఁగకుండిన, నే వారికిఁ దెలుప వచ్చు నిట సకల జో,భావహ మగు నీ యుగ్రపు, భావమునకుఁ జాల వ్రేఁగు వడినవి జగముల్. హరి. ఉ. 8. 153.

మ. జగతీజంబుల శాఖలెక్కి మురళీ శబ్దామృత స్యందమున్, మిగులన్ వీనులఁ ద్రావి వ్రేఁగువడి నెమ్మిం గృష్ణు రూపంబు చి, త్తగమై యుండఁగ... భాగ. 10. పూ 790.

వ్రేఁచే = వేఁచే స. క్రి. (√వ్రేఁగు.) వేఁగఁజేయు. (శ. ర.)

వ్రేఁడు వి. గొల్లవాఁడు. (బ. వ్రేలు)

ఉ. రేపటి పూఁట నెన్నికొని వ్రేఁడు పసింగొని పోయి మేపి తా, మాపటి పూఁట నెన్నిన క్రమంబున నీఁదగుఁ జచ్చెనేనియుం, గోపరిపాలకుండు చెవిఁ గొమ్ము నిజంబుగఁ జూపి శుద్ధుఁ డౌఁ, జేపడి ముచ్చుకొన్న యెడఁ జెచ్చెరఁ జెప్పకయున్నఁ దప్పగున్. విజ్ఞా. 2. 10.

ఉ. వ్రేని తనూజుఁ డొక్కరుఁడు వీర్య సమగ్రుఁడ పోలె వచ్చి నా, పూనిన పూన్కి యంతయును బొంకగు నట్లుగఁ జేసె నేను నా. సేనయు దాడి వెట్టెద విశృంఖలతం బ్రతిపక్షువెంట మీ, రి నెఱికిన్ సహాయపడు టీప్సిత మేనిఁ గడంగుఁ డుక్కునన్. హరి. ఉ. 3. 99.

గీ. అకట యెచ్చోట నున్నవాఁ డతని తండ్రి, వేగ యెఱిఁగింపరే లావు వెరవు గలుగు, వ్రేలఁ విడిపింపఁ గలయట్టి విధము లెల్లఁ, జేయఁ దగవు రారే యని కూయుటయును, హరి. పూ. 7.28.

శా. ఆలాపించుచు వ్రేలు వ్రేఁతలుఁ బ్రభూతాశ్చర్యులై రందఱున్... భాగ. 10. 257.

వ్రేఁత వి. (√వ్రేయు.) 1. దెబ్బ.

క. ఆ సూర్యభాముఁ డీక్రియ, వ్రేసిన యప్పరిఘ దనుజవిభుఁ డధిక బలో,ల్లాసనమునఁ బుచ్చుకొని పొడి, నేసె నసురు లార్వ నతని శిరమొక వ్రేఁతన్. నిర్వ. 4. 56.

2. వ్రేయుట.

క. కొండొక నేపునకుఁ దెలిసి, చండ గదా దండమున నసహ్య క్రోధో,ద్దండత బలు వ్రేయఁగ నా,తం డా గద విఱుగఁ జేసెఁ దనగద వ్రేఁతన్. హరి. ఉ. 1. 129.

భోగినీ దండకము. తల్లి రాజుల్ బహు వ్యాజులే భోజులే చంచల చ్చిత్తులే మత్తులే వ్రేఁతకాయత్తులే నూతనాసక్తులే లోభ సంయుక్తులే దోష సంసిక్తులే...

వ్రేఁపు = వేఁపు వి. (√వ్రేఁగు.) వ్రేఁపుడు, వేగఁజేయుట. (శ. ర.)

వ్రేఁపుడు = వేఁపుడు (శ. ర.)

వ్రేటు వి. (√వ్రేయు.) 1. (కత్తి మొదలగు వానితో) కొట్టుట, వ్రేయుట.

గీ. పోరి రేటును వ్రేటును బోటు నొక్క,యలవిఁ జెలఁగంగ నుభయ సైన్యముల వారు... భార. భీష్మ. 3. 225.

గీ. చలము శోభిల్ల నొండొరు నమయఁజేయ, వేగపడి పెల్లునొంచుచో వ్రేటుఁ బోటు, నాటు నగపాటు నొండొరు బోటుపడక, దారుణంబుగఁ బోరి రవీర వరులు. భా. శా. ఆది. 2. 137.

సీ. వ్రేటున కనువైన రీతిమైఁ దమవాగె సన్న వెంబడిగ నశ్వములు మెలఁగ...కళా. 8. 68.

2. దెబ్బ.

గీ. అలుక యంతంత కెక్కఁగ హలధరుండు, విమతుఁ బోరిగొందు నింకొక్క వ్రేటువ్రేసి, యని తలంచుచుఁ దెను గద హస్తతలము, నంద మర్చి యుగ్రపు దృష్టి నతనిఁ జూడ. హరి. ఉ. 2. 62.

క. దగ్గఱి యేసిన శౌంద్రుఁడు, ద్రగ్గక గదఁ గొనుచు వ్రేటు పరగునఁ గొన్నన్, మొగ్గరము లోన నిరువుర, యగ్గలికలు మెఱసె గదలు నాకస మంటన్. ఉ. హరి. 3. 61.

చ. అన విని వ్రేటువడ్డ యురగాంగనయుం బలె నేయి వోయ భగ్గన దరికొన్న భీషణహుతాశన కీల యనంగ లేచి...పారి. 1. 82.

క. నావుడు వరి ఖాళించెద, నీవుండుట యెఱిఁగి కాదె యిది వ్రేటుగ నేఁ, గావించితిఁ బేరికిఁ దగ, లావించుక గలిగెనేని లటవటలేలా. ద్వా. 7. 29.

ఉ. పోటుల వాతఁబోవు భట పుంగవులన్ మది మెచ్చుచున్ వడిన్, వ్రేటులఁ గ్రీడసలిపి పృథివిం బడు వీరులఁ ద్రొక్కికొంచు నెచ్చోటుల నైన నగ్గలికఁ జొత్తురు నెత్తురు వట్టు సేయుచున్... భార. విరా. 3. 163.

వ్రేటుగొను వ. క్రి. (వ్రేటు+కొను.) కొట్టు.

క. అమ్మెయిన వైనతేయుని, గ్రమ్మన నొక వ్రేటుగొని తగం దిరుగు నెడన్, నెమ్మది నవ్వుచుఁ బ్రభుఁ డొక, యమ్మునఁ దునుమాడె నతని యాయుధ వరమున్. హరి. ఉ 4. 164.

గీ. తప్పులేకుండ నేల నెత్తమిమ్మ మొగడ, విసరి వక్షః ప్రదేశంబు వ్రేటుగొంటి... హర. 1. 27.

వ్రేటులాడు అ. క్రి. (వ్రేటులు+ఆడు.) దెబ్బలాడు, పోరాడు.

సీ. దళము దళంబుతోఁ దాఁకి యగ్గలికమై నీడఁ బోవక వ్రేటులాడు నెడలు ... భార. విరా. 3. 164.

సీ. ఇరుదెఱంగుల దండు లెరసి యుక్కున వ్రేటులాడుచోఁ జెలరేఁగి యడవి ద్రిమ్మరులు ... అచ్చ. రా. యు. 250.

వ్రేత వి. గొల్లది, గోపిక.

ఉ. వెన్నలు దిన్న తప్పునకు వ్రేతల మెచ్చుగ నాఁడు రోటితో, నిన్నటుగట్టి త్రోచిన యనీతి దలంచియొ నేఁడు నన్ను నో, వెన్నుఁడ యిట్లు నేసెదవు .... హరి. పూ. 7. 37.

క. రా తల్లి రమ్మ తండ్రీ, వ్రేతలు గోపకులు రండు వినుఁడీ గర్త, జ్ఞాతలమున నుండుఁడు గో, వ్రాతముతో మీరు మీకు వలసిన యెడలన్. భాగ. 10. పూ. 918.

మ. కినుకన్ వ్రేతలు వచ్చి కొల్లలిడియెన్ గృష్ణుండు పాల్వెన్నలం, చనినన్ ... దశా. 9. 196.

వ్రేఁతె వి. గోపిక, గొల్లది.

ద్వి. మెఱపుల యెడనెడ మేఘముల్ బోలుచు, తెఱఁగున శౌరి వ్రేతెల యెడనెడను దన మూర్తి యలర నాతరళ లోచనలు ... అ. మ. క. 2. 107. పా. 12. పం.

భుజంగ ప్రయాతము ... వ్రేవ్రేతలన్ బిల్లనం గ్రోవిఁ దేఁ జాలు ప్రోడా. అచ్చ. భా. 3. 56. పా.

వ్రేపల్లె(ల్లియ) వి. (వ్రే+పల్లె.) గొల్లపల్లె, ఘోషము.

మ. యదువంశంబున లోక రక్షణపరుండై పుట్టి వ్రేపల్లె నున్నద బాల్యంబు నటించి .... భార. ద్రో. 1. 97.

శా. గోపాలాంగన లెంత జాలిపడిరో కోపించిరో దూఱిరో, వ్రేపల్లెన్నిజ ధర్మగేహములలో విశ్రాంత చైతన్యలై ... భాగ. 10. పూ. 1432.

మ. ... కోపముతో యశోద యది యేరా కృష్ణ వ్రేపల్లెలో, నను పాల్వెన్నలు కొల్లపెట్టి తని యన్నన్ ... దశ. 9. 196.

వ్రేపాప వి. (వ్రే+పాప.) గొల్ల పిల్లఁడు.

దండకము. ఏఁపు దీపించు నీ ప్రోపు వ్రేపాపలం గ్రేఁపుల న్వైపరీత్యంబుగాఁ జూపి యా పద్మజుం డొక్కచోఁ డాఁచినన్. పారి. 3. 38.

వ్రేయించు స. క్రి. (√వ్రేయు) 1. మోయించు, మోయునట్లు చేయు.

గీ. ... అమ్మెయి గురునకుఁ బరిభవంబు, సేసి యిమ్మెయి బలుకంగఁ జేయునదియుఁ, గలదె యీ రాజు సన్నిధిఁ గాన బ్రతికి, తింకఁ బలికిన నోరు వ్రేయింతుఁ జుమ్మ. భార. ద్రో. 5. 365.

2. మ్రోగించు.

వ. ... నారాయణుండు మఱువాఁడు.

మ. కడఁకం బన్నఁగ నానతిచ్చెఁ జతురంగంబుల్ రణక్రీడకు, న్వెడలన్ డిండిమ దుందుభుల్గుభుల వన్ వ్రేయించి ... ఉ. హరి. 4. 212.

మ. అనినన్ భోజ మహీవిభుండు లయ కల్పాం తోగ్ర ధారధర స్తనితాఖిల పటుప్రయాణ ముఖ నిస్సాణంబు వ్రేయించినన్ ... జై. భా. 3. 56.

వ్రేయు = వేయు స. క్రి. 1. కొట్టు, ప్రహరించు.

క. ఈ యిరువురుఁ బంచినపని, సేయుదు రసె ధర్మజునకు జేకుఱని తలఁ, పే యది యతనిం దొడరుట, వేయేటికి జముని శిరము వ్రేయుట గాదే. భార. ఉద్యో 2. 122.

చ. విదిలిచియు న్నొగిల్చియును వ్రేసియుఁ ద్రుంచె నతండు వ్రేల్మిడిన్ .... హరి. ఉ. 10. 255.

సీ. ... ఘోరి శిరము, పుటియలుగా, రక్తపూర ముల్ గ్రక్కఁగ వేమాఱు సేలతో వ్రేసి వ్రేసి ... భా. రా. సుం. 402.

సీ. శిరములు మేనులఁ జేర్చి భావించి నిజాస్యముల్ వ్రేసికొంచఱచువారు ... భార. స్త్రీ. 2. 22.

2. నఱకు, ఖండించు.

క. ... ఏసియు డాసిన మృగముల నెగిచిభుజాసిన్, వ్రేసియుఁ జంపెను ... భార. ఆది. 4. 18.

ఉ. వారలు నా సుధర్మ విభు వధ్యశిలా స్థితుఁ జేసి ఘోర దు,ర్వార కుఠార ధార ననివారణ వేయఁగ నుత్సహించినన్ ... విక్ర. 7. 163.

సీ. కడి కండలుగ వీని కంఠంబు వ్రేయుండు గర సానఁ బట్టిన ఖడ్గధార ... కాశీ 3. 152.

3. చంపు.

శా. శీలా నిర్జిత సర్వజంతు వన బల్మిం జేరు కొన్నట్టి శా,ర్దూలం బొక్క జరన్మృగంబు నాకచో దుర్దాంతమై వ్రేసి త,త్కీలాలంబది మున్న గ్రోలి యుదరో ద్దీవ్య ద్బుభుక్షానల, జ్వాలల్ తన్నలపంగఁ దల్పె శితమాంసం బొంది భక్షింపఁగన్. కేయూర. 3. 114.

4. మ్రోఁగించు.

ఉ. .... దిగ్గన లేచి ప్రయాణ సంభ్రమ, శ్రీ వెల యంగ దుందుభులుఁ వ్రేయుఁ డటన్నను భృత్యు లబ్ధి సం,రావ విడంబి భాంకృతులు రంజిలఁ జేసిరి దిక్తటంబులన్. ఇందుఁ 1. 186.

5. తట్టు, చఱచు.

గీ. అనుచు నొఁడొరు చెయివ్రేసి యపహసింప, హరియుఁ గలకల నవ్వి ... ఉ. హరి 4.161.

6. ఉంచు, పెట్టు.

మ. ... నిల్పోపమింబై చెలం, గోడియం జేవిరి దమ్మి వ్రేయుటకునై యుంకించి జంకించినన్. పారి. 1. 129.

7. కట్టు.

చ. చోరఁబడి కాంచ ప్రాఁతలును చుట్టియుఁ గత్తులు వ్రేసి పందిటం, బెరయఁగఁ బట్టి చెక్కు గఱపించి గిరేరఁడ గీచి నిల్పి, కొ,క్కెరయగఁ

జూచి పందియవు టిక్కువ దిద్దుచుఁ జిక్కెవేసి సక్కి,రి మరివో యటంచును ఖళీపెళి పుంజులు దన్నులాడఁగన్. హంస. 3. 216.

8. పాలవైచు.

సీ. మత్సరగ్రస్త పామరుల కీఁదలఁచిన విడువక నొక మూల వ్రేతు రముచు ... ఘటికా. 1.15.

9. నాఁటు, పాఁతు.

గీ. కవుల పీఠంబు లానంద కానవమునఁ, జెట్టు వ్రేసిన చోట నక్షీణ పుణ్య :... కాశీ. 7. 9.

వ్రేఱేఁడు వి. (వ్రే + ఱేఁడు.) గొల్లల రాజు, శ్రీకృష్ణుఁడు.

గీ. జడల క్రొన్నెల మెడఁ బాప సరముఁ బొడలఁ, బొడల తోల్మైన వెలిమిడి పూఁతమించఁ, బొడమె వ్రేఱేని ముందటఁ బొడవు చూపఁ, బొడవులందెల్లఁ బొడువైన బోటువేల్పు. ఉ. హరి. 2. 171.

వ్రేలఁజూపు స. క్రి. (వ్రేలన్ + చూపు.) చూచిన వారందఱును నిందా గర్భముగా వీఁడిట్టివాఁడని వ్రేలితో నితరులకుఁ జూపు.

క. అతఁడు కళింగోద్భవుఁడగు, కతమున నో వ్రేలఁ జూపఁ గనుగందక యోగ్యతమ స్వీకారమునకు, నితరుండై యుండె ముని కులేశ్వరత వింతే. పాండు. 3. 17.

వ్రేలఁ జూపించుకొను = చూచిన వాఱందరు నితఁ డిట్టివాఁడని చేతితో చూపునట్లు ప్రవర్తించు.

సీ. ఎన్నండు నెచ్చోట నెవ్వారిచే వ్రేలఁ జూపించుకొనక ప్రస్తుతికి నెక్కి ... కళా. 3. 228.

వ్రేలఁబడు అ. క్రి. (వ్రేలన్ + పడు. స్వార్థమున.) వ్రేలాడు.

ఉ. నాలుక బంతి వ్రేలఁబడి నంజువఁదోఁగి.... మనుచ. 5. 50.

సీ. కొర్ల వ్రేసిన గ్రుచ్చుకొని వ్రేలఁబడు వారు నుప్పు రొంపులఁ గ్రుక్క నురియువారు ... కవిక. 5. 113.

వ్రేలాడు అ. క్రి. (వ్రేలి + ఆడు.) వ్రేలఁబడు.

గీ. చిక్కి వ్రేలాడు నరములు చేతిగోల, కుంటునడకయు నరచూపు కూఁత వినికి, తప్పువడఁ బెద్ద బ్రాహ్మణుఁడై సురేంద్రు, డడిగె దగ్గఱ రవమున నన్నమంత. శేష. 1. 128.

వ్రేలారుచు అ. క్రి. వ్రేళ్ళ నాడించు.

క. ఏలిన వాని ధనంబులు, బాలురు బంధువులుఁ దారు బ్రదికిన దినముల్, వేలారిచి తింద్రా తని, యోలముగని పిదప కీతి నొందుగుదు రాజిన్. భార. విరా. 4. 217.

వ్రేలిమి = వేలిమి వి. హోమము.

క. నాలుగు దివాలు విప్రజ, నాలు విధానాలు భోజనాలును మేలిన్, వ్రేలిమి గలుగఁగ ముదముల, వ్రేలి మిగుల నవల నాగ వ్రేలి మొనరవన్. ముకుంద. 3. 286.

వ్రేలిమిడి వి. (√వ్రేలు.) చిటిక, త్రుటి.

గీ... భావజాస్త్రిభి హతి మహాదేవుఁడొక్క, వ్రేలిమిడిఁ జెంపుపెడి కడు విరళి గొనియె. కు. సం. 5. 524.

సీ. హరిఁ దెత్తుమే...

గీ... ఎట్టివారికైన, నొరుల నొక వ్రేలిమిడిఁ దిరుల్ మరులుగొలిపి, దివియమే దేవి సీయట్టి దీము గలుగ. కు. సం. 6. 674.

వ్రేలిమి గావించు స. క్రి. (వ్రేలిమి + కావించు) (అగ్నికి) ఆహుతి సేయు, కాల్చు.

సీ. విడిముడి పట్టులు వ్రేలిమి గావించి మల్లె సాలలు బిట్టు మండఁజేసి... అచ్చ. రా. సుం. 177.

వ్రేలియాడు అ. క్రి. (వ్రేలి + ఆడు.) వ్రేలు, వ్రేలాడు.

ఉ...శా,ఖాపతి వ్రేలి యాడెడు మహాఫలముల్ ... నైష. 5. 79.

వ్రేలు = వేలు అ. క్రి. 1. వ్రేలాడు, లంబమానమగు.

ఆ. వివృత కేశభరము వ్రేలంగ ద్రౌపది సనితాను ... భార. సభా. 2. 301.

గీ. విపుల శాఖ నాయుధముల్ వ్రేలఁగట్టె ... భార. విరా. 1. 174.

V.R. NARLA MEMORIAL LIBRARY D.P.R.I. Acc. No. 2004

క. రేలుం బగలును మొగమున, వ్రేలుచుఁ బతి
వాయకున్న వ్రేఁగుననో...కు సం. 5. 650.

(మొగమున వ్రేలు = కనులకు కట్టినట్లుండు)

2. విడువక ఉండు.

ఉ. మాలని చేఁతనైన వినుమానిని దానములోలిఁ
గొందు దు, శ్శీలితచే దురన్నము భుజింతు నబ
ద్ధము లాడుచుందు నే, వేళల నేటి గట్టుకడ
వ్రేలుచుఁ జేతులు చాతుఁగానుకై, తాలిమి
రెండు మూడు విడుతల్ గుడుతుంబురిఁ జైత్ర
కాన్నముల్. జాహ్నవి. 4. 116.

గీ. సోఁకు మూఁకల గొంగ మెచ్చు గనుదాళి,
బొట్టు మూసికతోఁ గూర్చి పొసఁగవలుత,
ద్రాడు గట్టక సొగసెల్లఁ దలిమి యొడల,
వ్రేలు వలరాచ బలు బూచి వీడఁగలదె. నీలా.
1. 103.

3. మునుఁగు.

వ...భీమ మండలంబు దర్శింపుదము, సప్త గోదా
వరంబున నాడుదము, వృద్ధ గంగాజలంబుల
వ్రేలుదము, తుల్యభాగాతోయంబుల మునుఁగు
దము...భీమ. 6. 106.

(శ. ర. పా. 'జలంబులఁ దేలుదము' ముద్రి. పా.)

వి. బా. 1. అంగుళి.

(బ : వ్రేళులు, వ్రేళ్ళు, వ్రేలులు, వ్రేల్లులు.)

గీ. కుడుచు నెడ వాని పెనువ్రేలు కూటిలోన,
దునిసి పడియున్న వ్రేల్ పుచ్చి తోయజాక్షి....
భార. ఆది. 7. 256.

ఉ. దప్పి జనించె వ్రేళుల పుటంబులు పొక్కఁ
దొడంగె... భార. విరా. 1. 148.

గీ...వేణువుపై వ్రేళ్లు మార్చి మార్చి, మరులు
కొలిపితె.. అము. 5. 67.

సీ. వ్రేళ్లులు గఱవంగ వెర వల్వతించిరో నోరఁ
జేతులు గ్రుక్కి నొల్లునాఁడ...నిర్వ. 1. 40.

సీ. మేనమే నాత్మజా మానినీ రత్నంబుఁ గేలి
కురంగంబు గేలి వ్రేల...భీమ. 1. 79.

గీ. వ్రేళ్ళ మహనీయ రత్న ముద్రికలు దాల్చి,
పచ్చల కడెంబులును సరపణులు బూని ...
కవిజ. 3. 11.

2. అంగుళము, అంగుళ ప్రమాణము.

గీ. ఏసి గాండీవి కురుసేన నెగువ నతని, వారు
వెఱవక భీష్మునిఁ జేరి యొడల, వ్రేలెఁ డెడ
లేని యట్లుగ వివిధ భంగి, నిష్ఠురాస్త్ర శస్త్రము
లని నించి రధిప. భార. భీష్మ. 3. 411.

క. ఇనుమున నేఁబది పలములు, నెనిమిది వ్రేళ్ళా
యితముగ నేర్పడ గుండై, నునుపై యుండఁ
గఁ జేసిన, మనమున నిది మద్దునకుఁ బ్రమాణం
బయ్యె. విజ్ఞా. 3. 118.

వ్రేళ్ళకఱచు = తమ తప్పు నొప్పుకొనుటను
సూచించు.

సీ. సాహసంబులు మాని సంత్రాసములు బూని
పఱచు వారును వ్రేళ్ళు గఱచువారు ...
వరాహ. 3. 47.

వ్రేలు మడచి చెప్పు = లెక్కించి చెప్పు.

క...రాజ్యం. జెవిధిఁ గ్రమ్మఱు నావెర, వీవెరవని
వ్రేలు మడిగి యేర్పడఁ జెపుమా. అము. 3. 44.

వ్రేళ్ళ సందులను జాఱెడివారలు = సులభముగా
మోసపోవువారు, తెలివి తక్కువ వారు.

ఉ. ఏల బజాఱి అంతులివి యెవ్వరు మెత్తురు నోరి
లోపలన్, వ్రేలిడి నప్పుడున్ గఱవ నేరఁడు నీ
సుతుఁ డడ్డపాపగాఁ, డేలలితాంగి నీ వనక
యేరిక నందురె యాయెఁబొమ్ము చాల్పాలును
వ్రేళ్ళ సందులను జాఱెడు వారలు లేరిలెవ్వ
రున్. సారంగ. 3. 58.

వ్రేలుకాడు అ. క్రి. (వ్రేలుక + ఆడు.) వ్రేలాడు.
(శ. ర.)

వ్రేల్చు(లుచు) = వేలుచు స. క్రి. 1. హోమము
చేయు.

క. మనుజులలో నెవ్వఁడు దగ, దనవాఁడను
వాఁడు దుష్ట ధరణీశునకున్, దనకై వ్రేలిమి
వ్రేల్చెడు, జనుని తనువుగాల్చు వాయు సఖుఁడ
దయుండై ... భర్తృ. 1. 47.

మ. ... సముద్రగ జ్వాల మౌవహ్ని దు,ర్భరమై వ్రేల్చెడి హోతనైన నవ్పృశియింపం గాల్చుఁ గాదే ... మల్ల భూ. 1. 47.

2. దహించు, కాలుచు.

వ. కుసుమ శరు శరీర భసిత చూర్ణంబు శరీరంబునం దాల్చి నా మేను విభావసు నందు వ్రేల్చెద. హర. 3. 93.

3. వ్రేలఁజేయు.

ఉ. వెన్నెల రాశకై మొగము వ్రేల్చు చకోరము శంగి జారుఁ డో, కన్నులఁ గల్గు నిద్ర కడ కన్నులఁ గూర్పక యెప్పుడెప్డు వ,చ్చున్నను డాయునం చెదురు చూచు ... వేం. పంచ. 1. 257.

వ్రేలుచెవి వి. (వ్రేలు+చెవి.) చెవియొక్క వ్రేలాడు భాగము, తమ్మె.

శా. భామాయోజిత కుండలాభరణముల్ భామావలంబంబులై, భూమీ వల్లభ మూను వ్రేలు చెవులం బోల్పారె ... నైష. 6. 54.

వ్రేలుడు విశ. (√వ్రేలు.) వ్రేలాడునది, లంబమానము.

సీ. కరము వ్రేలుడులైన కర్ణపాశంబులఁ దోరంపు బోఁగులు దొడిగినారు ... నైష. 7. 63.

గీ. ... వ్రేలు డగు బొజ్జగల బూరగాలి వాని .... ఆము. 6. 19.

వ్రేలుఁగొ(ల్గొ)మ్మ వి. (వ్రేలు+కొమ్మ.) వ్రేలాడు కొమ్మ, లంబమాన శాఖ.

సీ. తన వ్రేలుఁ గొమ్మలు మునులకుఁ గల్పిత పర్ణశాలా కలాపములు గాఁగ .... కాశ. 3.198.

గీ. చింత వ్రేల్గొమ్మ వంచుక సిగనుగట్టి, విడిచియుఱికితి నయగారు మిడిశి కూయ ... హంస. 3. 144.

వ్రేల్మి=**వ్రేలిమి** వి. 1. హోమము.

సీ. నాల్గు కన్నుల వేల్పునకు వ్రేల్మి లెన్నేని జేసి మేలేమియు జెందకున్న ... అచ్చ. రా. బాల. 54.

2. యజ్ఞము, జన్నము.

గీ. అనుచు పనిచిన ప్రేముడి వాడ వచటు, గదలి వదలని వేడ్కలఁ బొదలివార, లరిగిరిమ్ముల కిమ్ములనంతబంతి, తేర్ల దొర వ్రేల్మి నెఱిఁగడ తేర్చియున్న. అచ్చ. రా. బాల. 73.

చ అన విని మేఘనాదుఁడను వట్టిదయేని మహాత్మవైరితో, నని యొనరింపఁగా వలసివప్పుడు వ్రేల్మి యొనర్చి హోమవ,హ్నిని జనియించు దివ్యరథ మెక్కినచో నమరత్వ మొందనిమ్మ... ఉ. రా. 5. 17.

వ్రేలుమి(ల్మి)డి (వ్రేలు+మిడుకు.) (వృత్తినివర్ణలోపాదులు.) చిటిక, త్రుటికాలము.

గీ. కెరలి నెత్తురు గ్రాలుచుఁ గేళి సలిపి, వ్రేలుమిడి నబ్బలము నెల్ల నేలఁ గలిపె ... మార్క. 6. 156

ద్వి. కడఁగి శ్వేతునకలు కాలుని వ్రేలు, మిడిలోనఁ జంపు చెన్నిమిదియవలలీల .... పండితా. వాద. 225.

చ. విజయుఁడు వారినెల్ల నొక వ్రేల్మిడిఁ ద్రుంచియు భీష్మసాయక, వ్రజము నడంచియున్ ... భార. విరా. 5. 174.

చ. ... ఏ, కొలఁదులఁ బోఁకకట్లు దలకొన్న హలాహలనుఁ డంతలోనఁ బూ,విలుతునిఁ జుట్టుముట్టుకొని వ్రేల్మిడిలో నొనరించె నీఱుగన్. హరి. ఉ. 6. 65.

క. వడి మృగరూపముఁ గైకొని, చెడిపాఱెడు యజ్ఞపురుషు శిరముఁ దెగన్ వ్రే,ల్మిడిలోన నేసి చంపెను, గడు వీరుఁడు వీరభద్ర గణనాథుఁ డజా. శివ. సా. 313., అం. భా. 3. 30.

వ్రేల్మిబొట్టు వి. (వ్రేల్మి+బొట్టు.) అగ్నిహోత్రభస్మముచే నొసట ధరియించు బొట్టు.

సీ. గీ. వ్రేలుసిక దూలు దర్భ పవిత్ర మొప్పఁ, బట్టె వర్ధనము వ్రేల్మిబొట్టు దనర, నల్లనల్లన బలియున్న యాగశాలఁ, జేర జనుదెంచెఁ గపటపుఁ జిన్నివడుగు. పద్మ. 7. 167.

వ్రేవంకనామము వి. (వ్రే+వంక+నామము.) గొల్లలు పెట్టుకొను వంకర నామము.

ద్వి. తలిరుఁ బోణుల మానధనములఁ దివియు, నలి నాస్త్రచోరు కన్నవుఁ గత్తి యనఁగ, యామినీ పతిదాల్చునట్టి వ్రేవంక, నామమో యనఁ దోఁచె నలినారి యపుడు. అ. మ. శ. 3. 144. పా. 8. పం.

వ్రేవాడ వి. (వ్రే+వాడ.) గొల్లపల్లి.

ద్వి. వేయేల వ్రేవాడ వెన్న ప్రముచ్చిలఁగ ... బస. పు. 6. 880. పం.

వ్రై

వ్రైహేయము సం. విశే. (అ. ఈ. అ.) 1. వరిపంటకుఁ దగినది. 2. వరిపైరు పెట్టినది, వరి చల్లిన క్షేత్రము

వి. అ. న. వరిపొలము, వరి పండుటకుఁ దగిన పొలము.

BC

BC
AOUA 105B154

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA105B154
పుస్తకం పేరు	సూర్యరాయాంధ్ర నిఘంటువు07
తారీఖు	34 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	501
పెద్ద సైజు పేజీలు	No
ఖాళీ పేజీలు	Ci 6,8,12,24 BC
లేని పేజీలు	No
తయారు చేసినది	[illegible]
పేజీలు విడదీసినది	vedavathi
స్కాన్ చేసినది	[illegible]
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good